చరిత్ర

భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700 -1707)

ఖండాలు : I - III

DRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

115058
27-H-05

రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య ఆర్. సోమారెడ్డి

సహ సంపాదకులు

ఆచార్య వి. రామకృష్ణారెడ్డి
కుమారి ఇ. సుధారాణి

రచయితలు

ఆచార్య పి. శ్రీరామశర్మ

ఆచార్య బి. మస్తానయ్య

ఆచార్య సి. హెచ్. ముత్యాలయ్యనాయుడు

శ్రీమతి ఆర్. వరలక్ష్మి

డా. ఐ. లక్ష్మి

ముఖ చిత్రం

చంద్ర

BRAOU

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. 115058
Date 27.4.2005
Call No. 954 CHA

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్.

ప్రథమ ముద్రణ : 1996 2002 2004

©1996 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ఉపయోగించదల్చుకుంటే, విశ్వవిద్యాలయ అనుమతిని పొందాలి. ఈ పుస్తకం సార్వత్రిక విశ్వవిద్యాలయ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో ఒక భాగం.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం. 46, జ్యూబిలీ హిల్స్, హైదరాబాద్ - 500033. ఆం.ప్ర.

Printed by : Siddeshwar Printers, Market Street, Secunderabad - 500 003.
Lr. No.962/Dr.BRAOU/DMP/PTG/F.No.38/JO.273/Dt: 7-09-2004 - 200 Copies.

పరిచయం

చరిత్రాధ్యయనంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ప్రగతి పరిశీలన, అంతర్భాగమై ఉండటం తోబాటు, నేడు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశ, సమాజ, మానవ సమూహాల నాగరికతా సంస్కృతుల పరిణామ క్రమంలో ఇవి కీలక, నిర్ణాయాంశాలుగా ఉన్నాయి. సామాజిక స్థిరత్వం, చలనం, పటిష్టత, ఆర్థిక సౌష్టవం, సంపన్నతను, కాంక్షితాలుగా, ప్రభావకాలుగా పేర్కొనొచ్చు. భారతదేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థలు అనాది నుండి నేటివరకు పరిణామాన్ని చెందుతూ, సాంప్రదాయికతను, నూతనత్వాన్ని మేళవించుకుంటూ వచ్చాయి. వీటి పరిపూర్ణ, స్పష్ట అవగాహన, పరిశీలన, భారతదేశ చరిత్రాధ్యయనంలో అత్యంతావశ్యకమనుటలో సంశయానికి తావు లేదు.

చరిత్రలో ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర పాఠ్యాంశాలను అధ్యయనం చేసే, డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు, **'భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)'** కోర్స్‌గా రూపొందించబడింది. క్రీ.శ. 700-1707 వరకు గల పది శతాబ్దాల సుదీర్ఘ చరిత్రలో, సాంఘిక ఆచారాలు, కట్టుబాట్లు, కుటుంబ వ్యవస్థ, కుల వ్యవస్థ, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, కళాసాహిత్య రంగాల్లో చోటుచేసుకున్న మార్పులు, ప్రగతిని వివరంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయాల వివరణ, భారతదేశ మధ్యయుగ చరిత్రపై, చక్కని అవగాహననివ్వడంలో తోడ్పడగలదని ఆశిస్తున్నాం.

ఈ కోర్స్‌లో మొత్తం ఐదు ఖండాలు, ఇరవై రెండు భాగాలున్నాయి. పఠనా సౌలభ్యం కోసం, దీన్ని రెండు పుస్తకాలుగా ముద్రించడమౌతూంది. మొదటి పుస్తకంలో, మొదటి మూడు ఖండాలకు సంబంధించిన పదకొండు భాగాలను చేర్చడం జరిగింది. దీనిలో, క్రీ.శ. 700-1526 వరకు గల పాలనా కాలంలో, సమాజం, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం ఇత్యాది రంగాల్లో సంభవించిన పరిణామాలను, వీటి అధ్యయనం ద్వారా మీరు గ్రహించగలరని భావిస్తున్నాం. రెండో పుస్తకంలో చివరి రెండు ఖండాలకు చెందిన పదకొండు భాగాలను పొందుపర్చడమైంది. వీటి ద్వారా, క్రీ.శ. 1200-1707 మధ్య కాలంలో, దక్కన్, దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఏర్పడ్డ సామాజికార్థిక పరిణామాలను, మీరు గ్రహించగలరని ఆశిస్తున్నాం.

అత్యంతావశ్యకత, ప్రాధాన్యతను కల్గిన **"భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700-1707)"** గురించి క్షుణ్ణంగా తెలుసుకునేందుకు, ఈ పాఠ్యభాగాలు తోడ్పడగలవని విశ్వవిద్యాలయం ఆశిస్తూంది.

BRAOU

BRAOU

విషయక్రమం

పుట సెం.

ఖండం - I : తొలి మధ్యయుగంలో సామాజిక, ఆర్థిక మార్పులు (క్రీ.శ.700 - 1200)

భాగం - 1 : భూదానాలు : వ్యావసాయిక వ్యవస్థా నిర్మాణంపై వాటి ప్రభావం ... 3

భాగం - 2 : సామాజిక చలనం : నూతన సమూహాల ఆవిర్భావం, వర్గీకరణ, కులాల పెరుగుదల, అస్పృశ్య కులాల బహుళీకరణ ... 22

భాగం - 3 : తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు ... 46

భాగం - 4 : భారతదేశ సముద్ర వ్యాపారం : దేశీయ, విదేశీయ వ్యాపారం... 61

భాగం - 5 : వ్యాపార సంఘాల పాత్ర, స్థితి : విదేశీ రచనల్లో తూర్పు, పశ్చిమ రేవుపట్టణాల జన జీవనం ... 74

ఖండం - II : క్రీ.శ. 1200-1500 మధ్యలో ఇండియా : ఐక్యతా పర్దుబాటు ప్రక్రియ

భాగం - 6 : తురుష్కుల-ఆఫ్ఘన్‌ల పాలన : పరదేశీయుల, మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనం, ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం ... 85

భాగం - 7 : కుటుంబం, వివాహం, స్త్రీల స్థానం ... 99

భాగం - 8 : భక్తి ఉద్యమకారుల బోధనలు : ప్రభావం ... 115

భాగం - 9 : సూఫీ ఉద్యమం ... 131

ఖండం - III : ఉత్తర భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు (క్రీ.శ. 1200 - 1526)

భాగం - 10 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ : జీవన పరిస్థితులు, గ్రామీణ జీవన ప్రమాణ స్థాయి ... 149

భాగం - 11 : పరిశ్రమలు : పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి, వాణిజ్యం ... 171

పాఠ్యప్రణాళిక

మాదిరి పరీక్షా పత్రం

అభ్యాసాలు

BRAOU

BRAOU

ఖండం-I : తొలి మధ్య యుగంలో సామాజిక, ఆర్థిక మార్పులు (క్రీ.శ. 700-1200)

ఈ ఖండంలో 1,2,3,4,5 భాగాలున్నాయి. ఒకటో భాగంలో వ్యవసాయ వ్యవస్థలో భూదానాల ద్వారా జరిగిన మార్పులు, ప్రత్యేకించి, భూస్వాముల పెరుగుదల, రైతాంగ పరిస్థితి విశ్లేషించబడినాయి.

రెండో భాగంలో సామాజిక చలనం, నూతన సామాజిక సమూహాల ఆవిర్భావం, కులాల పెరుగుదల, అస్పృశ్య కులాల బహుళీకరణ తెల్పబడ్డాయి.

మూడో భాగంలో తొలి మధ్యయుగపు ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణాలు వివరించబడినాయి. నాల్గో భాగంలో దేశీయ, విదేశీయ వ్యాపారాలు నడిచిన తీరు, ప్రత్యేకించి, దక్షిణ భారతదేశంలో సాగిన సముద్ర వ్యాపారాన్ని గూర్చి చర్చించడమైంది. చివరిదైన ఐదో భాగంలో వ్యాపార సంఘాలు, వాటి హోదా, విదేశీ యాత్రీకుల రచనల ద్వారా, తూర్పు, పశ్చిమ తీర రేవు పట్టణాల్లోని జనజీవనాన్ని గూర్చి తెలుస్తూన్న విషయాలు పరిశీలించబడినాయి.

BRAOU

BRAOU

భాగం-1 : భూదానాలు : వ్యావసాయిక వ్యవస్థా నిర్మాణంపై వాటి ప్రభావం

విషయక్రమం

1.0 : లక్ష్యాలు

1.1 : పరిచయం

1.2 : భూదానాలు : నైజం

1.3 : భూదానాలు జరిగిన క్రమం : పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణ

1.4 : భూస్వాముల పెరుగుదల : భూస్వామ్య వ్యవస్థా నిర్మాణం

1.5 : నైతాంగ పరిస్థితి

1.6 : సంగ్రహంగా

1.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

1.8 : ఉపయుక్త గ్రంధాలు

1.9 : అనుబంధం

BRAOU

1.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, మీరు మధ్య యుగంలో వ్యావసాయిక వ్యవస్థలో జరిగిన మార్పులు ఎట్టివో, వాటిలో భూదానాల పాత్ర ఎట్టిదో, తెలుసుకోగలగాలి. ఇంకా, భూదానాలు ఏవిధంగా చేయబడ్డాయి, వాటి ద్వారా భూస్వామ్య వ్యవస్థ ఏవిధంగా వర్ధీకరణ చెందింది, ఈ వర్ధీకరణ ద్వారా ఎలాంటి సమాజ నిర్మాణం జరిగిందో కూడా తెలుసుకోగల్గాలి.

1.1 : పరిచయం

మానవ సమాజ పరిణామ క్రమంలో విప్లవాత్మక ఘట్టం, వ్యవసాయం. మానవుడు ఆహారసేకరణ నుండి ఆహారోత్పత్తి దశకు చేరటమే, వ్యవసాయానికి నాంది. వ్యవసాయం మానవ సమాజ నాగరికతాభివృద్ధికి పునాది. తన అవసరాలకు మానవుడు ప్రకృతిని మల్చుకోవటానికి చేసిన ప్రయత్నమే వ్యవసాయం. వ్యవసాయం, మానవుడు ప్రకృతిపై తన ఆధిపత్యాన్ని నెలకొల్పుకోవటానికి చేసిన మొదటి యత్నం. అందుకే, ప్రముఖ చరిత్రకారుడు జార్జి దూబె ఈ రకంగా నిర్వచించాడు. "వ్యవసాయం మానవునికి, ప్రకృతికి మధ్య ఒక యుద్ధం".. ("Agriculture is a war between man and nature"*) వ్యవసాయం తోటే మానవ సమాజ చారిత్రక దశ ప్రారంభమౌతుంది.

*George Dubey, "Medieval Agriculture 900-1500" in Carlocipolla (ed) The Fantana Economic History of Europe - The Middle Ages.

వ్యవసాయానికి ముఖ్యమైనవి భూమి, మానవ శ్రమ, పనిముట్లు, విత్తనాలు. వీటిపై ఆధిపత్యాన్ని ఎవరు సంపాదిస్తే, ఆవర్గానికి సమాజ నిర్మాణంలో పైచేయి. ఈ ఆధిపత్యం దశల వారీగ చోటుచేసుకుంది. వ్యవసాయ పెరుగుదల నిల్వలకు, తర్వాత ఆస్తి, ఆస్తిహక్కుకు, ఆస్తి హక్కు సమాజ వర్గీకరణకు దారితీశాయి. మొదట కేవలం రెండు వర్గాలుగా, అంటే, భూస్వాములు, వ్యవసాయదారులుగా మొదలైన వర్గీకరణ, క్రమేపి మరింతగా విభజింపబడింది. అది ఒకరిపై ఒకరి ఆధిపత్యాన్ని పెంచుతూ, క్రమానుగత (hierarchical) ఆధిపత్యాన్ని నెలకొల్పింది. ఎప్పుడైతే సమాజంలో ఈరకమైన ఆధిపత్యం నెలకొల్పబడిందో, దాన్ని ఫ్యూడల్ (Feudal) దశ, లేక భూస్వామ్య దశ అని అంటారు.

ఈ భూస్వామ్య దశలో భూస్వాముల పెత్తనం క్రింద ఉత్పత్తి జరగడం, వారి క్రింద దున్నబడే భూమిపై వారికి సర్వ హక్కులు ఉండడం, ఆ భూమి పరిమాణం పెద్దది కావటంచేత, వారు రాజకీయాలలో ఆసక్తులు కావటంతో, వారు ఆ భూమిని ఇతరులకు దానం చేయటం ద్వారా, మరల ఇతరులచే దున్నించుకోవటం ద్వారా, భూమిపై క్రమానుగత ఆధిపత్యాన్ని నెలకొల్పారు. అది భూస్వాముల పెరుగుదలకు దారితీయటం, ఎక్కువ మంది భూమిపై పెత్తనం చేయటం వలన రైతులపై అదనపు భారం శిస్తు రూపంలో అన్యధా పడటం జరిగింది. ఈ విషయాలు మనకు తొలి మధ్య యుగంలో జరిగిన భూదానాల ద్వారా తెలుస్తున్నాయి.

1.2 : భూదానాలు : నైజం

వ్యవసాయానికై భూమిని దానం చేయడం, దాన్ని శాసన రూపంలో ధృవీకరించడాన్ని, భూదానాలుగా పేర్కొనొచ్చు. స్థిర వ్యవసాయం (Settled agriculture) పెరిగిన దశ నుండి, భూమిపై హక్కు, భూమిని ఆస్తిగా కలిగివుండటం జరిగింది. ఆర్థిక వ్యవస్థలో అతి కీలకమైన భూమిని దానం చేయడం ద్వారా, వ్యవసాయాన్ని పెంపొందించడమేకాక, దానం చేసిన వారు (దాతలు) సమాజంలో తమ ప్రాతినిధ్యాన్ని నెలకొల్పుకున్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమిని దానం చేసే పద్ధతి ముందు నుండి వున్నప్పటికి, తొలి మధ్యయుగంలో జరిగిన భూదానాల సంఖ్య, చేసిన తీరు, వాటి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. అంతకు పూర్వం లేని ఎన్నో హక్కులను భూమిపై ఇవ్వటం, ఈ సమయాన్నుండే జరిగింది. అవి, అనేక సామాజికాంశాలను మనకు తెలియజేస్తాయి. భూదాన శాసనాలు, లేక భూదానాల అధ్యయనం ద్వారా, మనకు వాటి దాతల పూర్వాపరాలు, వాటిని గ్రహించిన గ్రహీతల స్థితి, ఈ దానాల ద్వారా సమాజంలో జరిగిన మార్పులు తెలుస్తాయి.

భూదాన శాసనాల విశ్లేషణ ద్వారా, మనకు వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలు తెలుస్తాయి. ముఖ్యంగా, దానం చేసిన వారిని, తీసుకొన్న వారిని పరిశీలించినట్లయితే, ఆనాటి సమాజ వర్గీకరణ, వారి హక్కులు, బాధ్యతలు, పాలకులతో వారి సంబంధం, దాని నైజం వంటి అతి కీలకాంశాలు తెలియడమేకాక, నాటి సమాజంలో వచ్చిన మార్పులు, సమాజం ఏ స్థాయిలో ఉన్నది కూడా తెలుస్తుంది. ఈ విషయాల అధ్యయనం ద్వారా, ఆనాటి సమాజ నైజం స్థాయిని తెలుసుకోవచ్చు. దానాలు సహజంగా ఎక్కువ శాతం, పాలక వర్గాలచే చేయబడ్డాయి. ఇవి బ్రాహ్మణులకు, దేవాలయాలకు, బౌద్ధ, జైన ఆరామాలకు మతపరంగాను, రాష్ట్రోద్యోగులకు జీతభత్యాలుగాను, చేయబడ్డాయి. కాబట్టి, వీటిని మతపరమైన దానాలు (religious grants), లౌకిక దానాలు (Secular grants) గా విభజించొచ్చు.

BRAOU

దానాలతో ఇవ్వబడ్డ హక్కులను అధ్యయనం చేయడం ద్వారా, ఆనాటి వ్యవస్థ వర్గీకరణేకాక, రైతు స్థితి, వ్యవసాయ పద్ధతులు, శిస్తు పద్ధతి వంటి కీలకాంశాలు కూడా తెలుస్తాయి. ఈ భూదానాలు ప్రత్యక్షంగా వ్యవసాయాభివృద్ధికి, పరోక్షంగా పాలనాంశాలలో మార్పులకు, దారితీశాయి. ఈ భూదానాలు ఎనిమిదో శతాబ్దానికి ముందు ఏవిధంగా జరిగాయో ఒకసారి సంక్షిప్తంగా తెలుసుకొంటే, ఎనిమిదో శతాబ్దిలో వాటిలో వచ్చిన మార్పులు, అవి సమాజంలో తెచ్చిన పరిణామాలను తెలుసుకోవచ్చు. ముఖ్యంగా, భూదానాల ద్వారా పరిపాలనా యంత్రాంగం ఏవిధంగా వికేంద్రీకృతమైందో, పరిశీలిద్దాం.

1.3 : భూదానాలు జరిగిన క్రమం : పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణ

మౌర్యుల కాలంలో అంటే, క్రీ.పూ. ఒకటి, రెండు శతాబ్దాలలో, పదవీ విరమణ చేసిన గ్రామాధికారులకు, బ్రాహ్మణులకు ఈ దానాలు చేయబడేవి. ఇవి ఎటువంటి హక్కులను గ్రహీతలకు ఇచ్చేవి కావు. ఈ భూములను అమ్ముకొనటానికిగాని, తాకట్టుపెట్టటానికిగాని, ఇతరులకు ఇవ్వటానికిగాని వీలు లేదు. అదే విధంగా, రైతుకు కూడా కేవలం దున్ని, పండించటానికి మించి, మరే హక్కు లేదు. అప్పటి దానాలు కేవలం గ్రామాలను నెలకొల్పడానికి (Village settlements) చేయబడ్డాయి. గ్రామాలను నెలకొల్పడం ద్వారా, వ్యవసాయాభివృద్ధి జరిగింది. మౌర్యుల వ్యవస్థ కొంత వరకు కేంద్రీకృతమైన ఆర్థిక విధానానికై, గ్రామాల పెరుగుదలను పెంపొందించింది. తర్వాతి కాలంలో, పరిపాలనా వ్యవస్థ వికేంద్రీకృతమై, వ్యక్తుల (Private individuals) ద్వారా వ్యవసాయాన్ని పెంపొందించటానికి భూదానాలను చేపట్టింది. మనుధర్మశాస్త్రంలో, మొదట బాణంవేసిన వానికి, దానికి గురైన జంతువు ఏవిధంగా చెందుతుందో, అదే విధంగా మొదట భూమిని సాగులోనికి తెచ్చిన వ్యక్తికి, ఆ భూమి చెందుతుందని పేర్కొనడమైంది. ఇది, వ్యక్తుల ద్వారా భూమిని సాగులోనికి తేవటానికి చేసిన యత్నం. పెద్ద ఆధారాల్లో కూడా, వ్యక్తిగత రైతులు కష్టపడి భూమిని సాగులోనికి తెచ్చుకోవటం, పేర్కొనబడింది. ఈ రకంగా, వ్యక్తిగత రైతులు భూమిపై తమ హక్కును నెలకొల్పుకున్నారు. ఈ విధానంలో కూడా, వ్యవసాయాన్ని పెంపొందించటం జరిగింది.

BRAOU

భారతదేశంలో ప్రథమ భూదాన శాసనం శాతవాహనుల కాలానికి చెందింది. వేద యాగాలను నిర్వహించిన బ్రాహ్మణులకు, వీరు క్రీ.శ. ఒకటో శతాబ్ది నుండి గ్రామ దానాలను చేశారు. మొదట్లో వారు చేసిన దానాలు, కేవలం పన్నుల భారం లేకుండా చేయడానికి చేశారు. తర్వాత చేసిన దానాలను పరిపాలనా హక్కులతో చేశారు. ఈ రకమైన దానాలు మతపరంగా చేసినవైనప్పటికి, వ్యవసాయాభివృద్ధికై చేయబడ్డవే. పరిపాలన, ఆర్థిక సంబంధమైన హక్కులతో (administrative and fiscal rights) చేయబడ్డ భూదానాలు, శాతవాహనుల రాజ్యాధికారాన్ని వికేంద్రీకృతం చేయడానికి దోహదపడ్డాయి.

ఉత్తర భారతదేశంలో గుప్తుల కాలం నుండి చేయబడ్డ దానాలు, వ్యవస్థలో వచ్చిన మార్పులకు అద్దం పడతాయి. గుప్తుల కాలంలో చేయబడ్డ దానాలు, భూస్వామ్య వ్యవస్థను నెలకొల్పడానికి, క్రమానుగత అధిపత్యాన్ని నెలకొల్పడానికి దారితీశాయి.

గుప్తులు ఆర్థిక, పాలనా హక్కులతో, వివిధంగా దానాలను చేశారు. వీరు కూడా, బ్రాహ్మణులకు, దేవాలయాలకు, తమ దానాలను చేశారు. వీరి కాలం[illegible]నాలు రాజుల హక్కు (Royal prerogative) మాత్రమే. వీరి సామంతులు (Chiefs) [illegible]ద్దు ప్రాంతాలైన ఉత్తర ప్రదేశ్, బీహార్, బెంగాల్‌ల్లో, మొదట్లో ఎటువంటి [illegible] క్రమంగా, తర్వాతి

కాలంలో, ఆప్రాంతాల్లో సామంత దానాలు పేర్కొనబడ్డాయి. ఆరవ శతాబ్ది మధ్యకాలంలో గయా జిల్లాలో, కుమారామాత్య మహారాజనందననిచే, ఒక గ్రామ దానం చేయబడింది. అంతకు పూర్వం, ఈ దానాలు రాజుల హక్కు మాత్రమే.

మధ్య భారతంలో, వాకాటక పాలకుల సమయంలో విరివిగా భూదానాలు చేపట్టబడ్డాయి. వీరు కూడా మతపరంగా బ్రాహ్మణులకు ఈ దానాలను చేసేవారు. వాకాటక రెండవ ప్రవరసేనుని చెమ్మక్ తామ్ర శాసనం, వేయి బ్రాహ్మణులకు చేసిన గ్రామ దానాన్ని గురించిన వివరాలను అందిస్తోంది. గ్రహీతలైన బ్రాహ్మణులు, రాజుకు వ్యతిరేకంగా ఏవిధమైన చర్యకు, అంటే దొంగతనం, వ్యభిచర్యం, బ్రాహ్మణులను చంపటం, రాజుపై విషప్రయోగం వంటి చర్యలకు పూనుకొనరాదని, రాజుపై యుద్ధానికిగాని, ఇతర గ్రామాలకు పోని గాని, చేయరాదని నిర్దేశించడమైంది.

బ్రాహ్మణులకు చేయబడ్డ దానాలు, వారు శాంతిభద్రతలను కాపాడ్డానికి చేయబడ్డాయి. వర్ణాశ్రమ ధర్మం, రాజు ఎడల భక్తిని, వారు గ్రామవాసులకు బోధించేవారు. దాదాపు అర డజన్ దాకా స్థిర గ్రామ దానాలు (Settled villages), బ్రాహ్మణులకు చేయబడ్డవే. ఇవి సామంతులు మధ్య భారతదేశంలో చేసినవి. గ్రహీతలకు గ్రామవాసులపై పాలనాధికారాలు, ఆర్థికాధికారాలు, నిధినిక్షేపాలపై హక్కు, ఇంకా తప్పులు దండించే అధికారం కూడా యివ్వబడ్డాయి. గ్రహీతలకు అన్ని రకాల శిస్తులు, పన్నులు చెల్లించడమేకాక, వారి ఆజ్ఞలను పాటించాల్సిందిగా కూడా శాసనాలలో నిర్దేశించబడింది. స్కంద గుప్తుడు క్రీ.శ. 489లో చేసిన గ్రామ దానాలు కూడా, ఈ రకమైన అధికారాలతో చేసినట్లు కనబడుతుంది. ఈ సందర్భంగా, అగ్రహార దానాలు 'అక్షయనీవి' (Tenure) పద్ధతిలో చేయబడ్డట్లు చెప్పబడింది.

మధ్యభారతదేశంలో క్రీ.శ. 496-97 ప్రాంతంలో జరిగిన భూదాన శాసనం ప్రకారం, ఉచ్చ కల్ప మహారాజు అగ్రహార దానాన్ని దివిరుడనే లేఖకునికి (Scribe), అతని కుమారునికి, ఇద్దరు మనుమలకు, మతపరమైన కార్యకలాపాల నిమిత్తం చేశాడని, ఆగ్రామవాసులు భోగ, భాగ, కర, హిరణ్య మొదలైన పన్నులు వారికి చెల్లించి, వారి ఆజ్ఞ ప్రకారం నడచుకోవాలని పేర్కొంది. వీరికి మాత్రం శిక్షించే అధికారం లేదు.

ఈ దానాలు పన్ను హక్కుల (fiscal concessions) తో చేయబడ్డాయి. అవి గనుల మీద, ఉప్ప మీద కూడా హక్కులను ఇచ్చాయి. అంతేకాకుండా, యీ దానాలు శాశ్వతంగా పరిపాలనా హక్కులతో చేయబడ్డాయి. గ్రామవాసులైన వ్యవసాయదారులు, వృత్తిపనులవారు తమ పన్నులను గ్రహీతలకు కట్టడమేకాకుండా, వారి ఆజ్ఞలను కూడా పాటించాల్సి వచ్చేది. గ్రహీతలకు దొంగలను, ఇతర దోషులను శిక్షించే హక్కును కూడా ఇచ్చాయి. ఈ రకంగా క్రమేపి, గ్రహీతలకు ఆదాయ మార్గాల (revenue sources) పై, సర్వనిధి నిక్షేపాలపై అధికారం వచ్చింది. ఈ రకమైన అధికారాల నివ్వడం ద్వారా, రాజు అధికారం సన్నగిల్లింది. తద్వారా వికేంద్రీకరణకు దారితీసింది.

రాజుకు గల అధికారాలను ఇతరులకు బదిలీ చేయటం ద్వారా, వ్యవస్థ వికేంద్రీకరణ చెందడమే కాకుండా, అతని క్రింది అధికారులు, సామంతులు కూడా తమ తమ ప్రాంతాలలో ఆధిపత్యాన్ని కల్గి ఉండటం జరిగింది. రాజు [illegible]ంచే సేవా బలంపై ఆధారపడటం కూడా, భూస్వామ్య విధానానికి, తద్వారా వి[illegible]సింది.

BRAOU

ఏడవ శతాబ్దారంభంవరకు (A.D. 300 - 600), గుప్తుల కాలంలో జరిగిన ఆర్థిక మార్పుల్లో ముఖ్యాంశాలైన విదేశీ వ్యాపారం, ద్రవ్య ఆర్థిక వ్యవస్థ (money economy) కంటే కూడా, భూవ్యవస్థ (land organisation)లో వచ్చిన భూస్వామ్య విధానం, ప్రాంతీయంగా పెరిగిన ఉత్పత్తి విధానం, చాలా ఆసక్తిని కలిగించే అంశాలు. ఎందుకంటే, ఇవి భారతదేశంలో ఆ కాలంలో ఉత్పన్నమైన భూస్వామ్య విధానాన్ని తెలియజేస్తాయి.

తొలి మధ్యయుగం ఆదిలో ప్రారంభమైన భూదానాలు, క్రమేపి నాటి వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహించాయి.

బ్రాహ్మణులకు దానం చేయబడ్డ భూములను వారు తమంత తాము దున్నేవారు కాదు. వారు ఆ భూములను ఇతరులచే దున్నించుకొనేవారు. అదే విధంగా, దేవాలయాల భూములను, బౌద్ధారామాల భూములను కూడా ఇతరులు దున్నేవారు. మతపరంగా దానం చేయబడ్డ ఈ భూముల నుండి రాజ్య కోశాగారానికి ఆదాయం ఏమీ వచ్చేది కాదు. ఎందుకంటే, వాటిపై సేకరించే పన్ను (Rent) మొత్తం గ్రహీతకే చెందేది. కేవలం లౌకిక భూదానాల (Secular grants) నుండి రాజ్య కోశాగారానికి పంటలో $\frac{1}{6}$ వంతు చెల్లించబడేది.

రాజ్యపాలనలో ముఖ్యాంశాలుగా చెప్పబడ్డ సప్తాంగాలలో, శిస్తు విధానం, దండనాధికారం, చాలా ముఖ్యమైనవిగా పరిగణించబడ్డాయి. పీటిని బ్రాహ్మణులకు ఇవ్వటం ద్వారా, వ్యవస్థ వికేంద్రీకరణాన్ని చెందింది. వీరికి చేసిన దానాలు, శాశ్వతంగా 'ఆచంద్రతారార్కం'గా కూడా చేయబడ్డాయి.

1.4 : భూస్వాముల పెరుగుదల : భూస్వామ్య వ్యవస్థ నిర్మాణం

హర్షవర్ధనుని కాలంలో ఉన్నతోద్యోగులకు భూదానాలు భృత్యంగా చేయబడ్డాయి. అప్పటి ఆధారాలను బట్టి, దౌస్సాధసాధనిక, ప్రమాతారా, రాజస్థానీయ, ఉపారిక, విషయపతి అనబడే అధికారులకు, భూదానాలు చేయబడ్డట్టు తెలుస్తున్నది.

BRAOU

అధికారులకు జీతాలుగా కూడా, భూదానాలు చేయబడ్డాయి. "భోగిక", 'భోగపతి' అనే బిరుదులను బట్టి, అవి అధికారాన్ని చలాయించటం కంటే, భూమి శిస్తును అనుభవించటం కోసం చేయబడ్డట్టు, తెలుసుకోవచ్చు. అమాత్యులకు కూడా, ఈ 'భోగిక' అనే బిరుదు వాడ బడింది. ఈ దానాలు కూడా గ్రహీతలను వారి ప్రాంతాలలో శక్తివంతమైన అధిపతులుగా నిలబెట్టాయి.

హర్షచరిత్రలో ఒక గ్రామవాసులు 'భోగపతి'పై చేసిన ఆరోపణల ప్రసక్తి ఉంది. వారి పెత్తనం ఎంత కఠినంగానో ఉండబట్టి, అట్టి ఆరోపణలు గ్రంథాల కెక్కాయని తెలుసుకోవచ్చు.

హ్యూయాన్‌త్సాంగ్ ప్రకారం, పాలనాధికారులకు, మంత్రులకు, న్యాయ నిర్ణేతలకు, మిగతా ఉన్నతోద్యోగులకు భూదానాలను భృత్యంగా యిచ్చినట్లు తెలుస్తుంది.

దేవాలయాల నిర్వహణ కోసం చేయబడ్డ దానాలు కూడా, భూస్వాముల పెరుగుదలకు దారితీశాయి. క్రీ.శ. 512-13 ప్రాంతంలో మధ్య భారతదేశంలో జయనాధుని కొడుకు సార్వనాధుడు చేసిన గ్రామ దానం నాల్గు భాగాలుగా చేయబడింది. రెండు భాగాలు విష్ణునందునికి, ఒక భాగం వ్యాపారి శక్తి నాగునికి, ఇంకొక భాగం కుమార నాగస్కందనాగునికి చేయబడింది. ఈ దానం, ఉద్రాంగ, ఉపారిక

పన్నులతోసహా, చేయబడింది. ఈ గ్రామంలో ఎట్టి సేనలు అడుగు పెట్టరాదు. ఈ గ్రామంపై వచ్చే ఆదాయాన్ని దేవతారాధన, దేవాలయ మరమ్మత్తులకు వాడాల్సిందిగా, నిర్దేశించబడింది. ఈ రకమైన దానాలు, భూవిభజనకు (Fragmentation), భూస్వాముల పెరుగుదలకు, దారితీశాయి. ఈరకమైన దానాల ద్వారా స్వతంత్ర వ్యక్తులు (Private individuals) దేవాలయాల నిర్వాహకులుగా వ్యవహరించి, గ్రామ పాలన కూడా చేసేవారు.

క్రీ.శ. 750-1000 ప్రాంతంలో, పాల రాజుల కాలంలో, భూదానాలు ఇదేవిధంగా భూస్వాముల పెరుగుదలకు తోడ్పడ్డాయి. ఉత్తర బెంగాల్‌లో ధర్మపాలుడు నాల్గు గ్రామాలను శ్రీమన్నారాయణ గుడికి దానం చేశాడు. ఇవి, గుడికి సంబంధించిన బ్రాహ్మణులకు, పూజారులకు, ఇతర సిబ్బందికి చేయబడ్డాయి. ఈ దానాలు న్యాయనిర్ణయాధికారాలతో సహా, చేయబడ్డాయి. శాశ్వతంగా చేయబడ్డాయి. ఈ ధర్మపాలుడు నలందా ప్రాంతంలో మరో దానాన్ని, బౌద్ధ మతాధికారికి సర్వమాన్యంగా, న్యాయ నిర్ణయాధికారాలతో, ఏ రాజకీయాధికారి జోక్యం చేయకూడదంటూ, చేశాడు. అలాగే, దేవిపాలుడు చేసిన దానంలో, రైతులు (క్షేత్రకారులు) గ్రహీత ఆజ్ఞలను పాటించాల్సిందిగా పేర్కొనబడింది. ఇతడు నలందా మఠాని (monastery) కి కూడా, ఇదే విధంగా దానాలను చేశాడు.

దాన గ్రహీతలకు దశాపరాధదండ, లేక దశాపచార దండన, అంటే పది రకాల తప్పులను శిక్షించే అధికార మివ్వబడేది. ఈ రకమైన న్యాయనిర్ణయ దండనాధికారాలు ఎనిమిదవ శతాబ్ది మధ్య కాలం నుండి ఇవ్వబడ్డాయి. ఇవి, దానం ఇవ్వని భూములను కలుపుకోవటం, అధర్మంగా చంపటం, అసత్యం పలకటం, ఇతరుల భార్యలతో సంబంధం, దుర్భాషలాడటం, అన్ని రకాల తిట్లు తిట్టడం, ఇతరుల ఆస్తుల నాక్రమించటం, తప్పుడు వార్తలు, అబద్ధాన్ని ప్రచారం చేయటం వంటి, పది రకాల, కుటుంబం, ఆస్తి, వ్యక్తులకు చెందిన అపరాధాలను దండించే అధికారంతో కూడి ఉంటాయి.

BRAOU

ప్రతీహార రాజుల క్రింద కూడా అనేక భూదానాలు జరిగాయి. ఏవైనా తగవులవల్ల భూదానం అమలులో లేని సందర్భాలలో, తిరిగి దానం చేసే పద్ధతి కూడా ఉంది. క్రీ.శ. 836లో ఒక పాత అగ్రహార దానాన్ననుసరించి, కలంజార్ మండలంలో కన్యాకుబ్జ భుక్తిని మొదటి భోజదేవుడు తిరిగి దానం చేశాడు.

ప్రతీహార రాజుల సామంతులు (feudatories) కూడా, విరివిగా మతపరమైన భూదానాలను చేశారు. గ్రహీతలు, భూమధ్యవర్తులుగా (landed intermediaries) గా ఏర్పడ్డారు. గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాల్లో మతాధికారులు భూమధ్యవర్తులయ్యారు. వీరు పోలీస్, రెవిన్యూ అధికారాలను కల్గి ఉండేవారు. మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, కర్నాటక ప్రాంతాలను పాలించిన రాష్ట్రకూటులు, అధికంగా దేవాలయాలకు, బ్రాహ్మణులకు గ్రామ దానాలను చేశారు. వీరు పాల, ప్రతీహార రాజులకంటే, అధికంగా దానాలను చేశారు. క్రీ.శ. 753-54లో దంతిదుర్గరాజు స్థిరగ్రామాన్ని (Settled Village) ఒక బ్రాహ్మణునికి కొల్హాపూర్ ప్రాంతంలో దానమిచ్చాడు. ఈ దానం, అన్ని రకాల పన్నులను సేకరించే అధికారంతో చేయబడింది. భూమి పన్ను, అధికారులకు చేసే చెల్లింపులేకాక, దండించే అధికారం కూడా యివ్వబడింది. ఇదే విధంగా, నాసిక్ ప్రాంతంలో 806-7లో రెండవ గోవిందుడు ఒక గ్రామాన్ని రెవిన్యూ, న్యాయాధికారాలతో దానం చేశాడు. అంతేకాకుండా, నిర్బంధ శ్రమ (forcecd labour) ను తీసుకొనే అధికారంతో, ఎటువంటి రాజకీయ జోక్యం ఉండకుండా వుండేట్లు, దానం చేశాడు. ఈ దానాలు కూడా, భూస్వాముల పెరుగుదలకు, పాలనాధికార వికేంద్రీకరణకు దారితీశాయి.

క్రీ.శ. 871 లో అమోఘవర్షుడు కూడా ఇలాంటి దానాలను చేశాడు. క్రీ.శ. 915 లో మూడవ ఇంద్రుడు తన రాజ్యాధికారాన్ని స్వీకరించే సమయంలో, 400 గ్రామాలను పునఃదానం చేశాడు. అదే విధంగా, నాల్గవ గోవిందుడు 600 గ్రామాలను మత, విద్యాపరంగా, అగ్రహారాలుగా దానం చేశాడు. 800 గ్రామాలను దేవాలయాలకు దేవకుల దానాలుగా చేశాడు.

రాష్ట్రకూటుల క్రింది అధికారులైన సామంతులు, మండలీకులు మొదలైన వారు కూడా, ఇటు వంటి దానాలను చేశారు. సైన్యాధికారులకు కూడా భూమినే భృత్యంగా ఇచ్చేవారు. ప్రముఖ చరిత్ర కారుడు ఆల్టేకర్ ప్రకారం, రాష్ట్రకూట శాసనాలలో పేర్కొనబడ్డ గ్రామపతులు, వారి సైనిక సేవలకు గుర్తింపుగా, గ్రామాలను బహుమానం (Inam) గా కూడా పొందేవారు. ఆయన ప్రకారం, 'భోగకర' అంటే, పాలనాధికారులకు జీతంగా ఇచ్చే ద్రవ్య, లేక ధాన్యపు పన్ను. రాజుకు నమ్మకంగా చేసే సేవలు కూడా, బహుమానాలతో పురస్కరింపబడేవి. మంచి సేవలందించినవారికి, కొత్త ప్రాంతాలను (fiefs) నెలకొల్పి, దానం చేసేవారు. మొదటి అమోఘవర్షునికి నమ్మకమైన సేవలందించిన కారక్క అనే సేనానికి, నర్మద, తపతి నదుల మధ్య విశాలమైన భూభాగాన్ని దానంగా ఇచ్చాడు. వీరు తిరిగి వారి భూములను, తమ క్రింది వారికి ఇచ్చేవారు. రెండవ కారక్కకు చెందిన 750 గ్రామాలున్న భాగంలో, చంద్రగుప్తుడనే సేనాని ప్రచండుడనే సామంతుని క్రింద పనిచేసినట్లు తెలుస్తోంది. దీని ప్రకారం, కారక్కకు చెందిన భూభాగం ప్రచండునికి భూదానం (fief) గా ఇవ్వబడిందని చెప్పొచ్చు.

ప్రతీహార గ్రహీతలకు తమ భూమిని తిరిగి దున్నటం కోసమేకాక, వేరే వారిని దానినుండి తొలగించే హక్కుకూడా ఉన్నట్లు తెలుస్తూంది. రాజస్తాన్, మాల్వా, గుజరాత్ ప్రాంతాల్లో జరిగిన భూదానాల్లో, గ్రహీతలకు దున్నుకోవటానికి, వేరొకరితో దున్నించుకోవటానికి కూడా, హక్కు ఇవ్వబడింది. అదే విధంగా, వల్లభి ప్రాంతాన్ని పాలించిన మైత్రక పాలకులు, ఇంకా రాష్ట్రకూటులు కూడా, ఈ రకమైన దానాలను చేశారు. శిలాహారుల సైన్యాధికారులను గ్రామభోక్తిలంటారు. అంటే, గ్రామాలపై అధికారం గలవారు. ఆల్టేకర్ రైతులను తొలగించే అధికారం పేర్కొనబడలేదని, అయినప్పటికి తాత్కాలిక రైతులచే భూమిని దున్నించుకొనే పద్ధతి కలదని చెబుతాడు. ఎక్కడా, దున్నే భూమి నుండి రైతులను తొలగించిన ఆధారాలు లేవు.

దక్షిణ భారతదేశంలో పల్లవులు, చోళులు, చాళుక్యులు కూడా, గ్రామ దానాలను చేశారు. పల్లవ రాజులు వారి విజయాలకు గుర్తుగా, గ్రామాలకు గెలుపొందిన సేనానుల పేర్లు పెట్టి, బ్రాహ్మణులకు దానమిచ్చేవారు. బ్రాహ్మణులకు అగ్రహారాలు బ్రహ్మదేయ గ్రామాలను, దేవాలయాలకు దేవదాన గ్రామాలను దానంగా ఇచ్చేవారు. ఉత్తర భారత దేశంతో పోల్చిచూస్తే, ఇక్కడ దానాల అమల్లో, కొంత తేడా కన్పిస్తుంది.

తమిళనాడులో చోళుల కాలంలో (క్రీ.శ. 9-13 శతాబ్దాలు), అనేక గ్రామాలు బ్రాహ్మణులకు బ్రహ్మదేయ గ్రామాలుగా దానం చేయబడ్డాయి. ఇవి బ్రాహ్మణుల నివాస గ్రామాలు. వీరికి 'సభ' అనే పాలనాంగం ఉండేది. ఇది గ్రామ పాలన చేసేది. ఇతర గ్రామాలలో నివసించే ప్రజలకు (communities) 'ఉర్' అనే పాలనా సమితి ఉండేది. బ్రాహ్మణులకు దానం ద్వారా గ్రామం చెందేది. కాని, ఇతర గ్రామాలలో నివాసం, పూర్వం నుండే, అంటే ముందుగానే ఏర్పడింది. ఇక్కడి పాలనాంశాలు క్రమంగా ఏర్పడినాయి.

BRAOU

దేవాలయాలకు సంబంధించిన అంశాలను చూసే సంస్థను 'పరుదాయి' అనేవారు. నోబోరు కరాషిమా (Noboru Karashima) 'అల్లూరు' అనే బ్రాహ్మణేతర గ్రామాన్ని, 'ఈశానమంగళం' అనే బ్రాహ్మణ గ్రామాన్ని, శాసనాధారాల ద్వారా అధ్యయనం చేసి, ఈ క్రింది విధంగా వేర్కొన్నాడు:

"Most of the land in Allur was held by the members of Ur not individually, but in common. Some land was held, however, by individual persons in remuneration for their services for the villagers. Individual holding of land does not seem to have existed. The members of Ur who were land holders, appeared also as cultivators of their land, and therefore, the fundamental structure of the community of Allur seems not to have been stratified except to the extent that there were some agricultural labourers who were not members of Ur, and stratification of this kind seems to have been going on to some extent.

The interpretation that the Sabha was an organisation of land holders for the village administration is quite compatible with what we read in the inscriptions of Isanmangalam. Many of the lands in Isanmangalam were held individually - most likely by the members of Sabha or Parudai. Any way, individual land holdings did exist there. The land holders and the cultivators were apparently different from each other, and there existed, therefore, two strata in the community of Isanamangalam" (Noboru Karashima, **South Indian History and Society** - Studies from Inscriptions A.D. 850-1800 Oxford, 1984. p.12)

దక్షిణ భారతదేశంలో గ్రామ సంఘాలు (Village Communities) ప్రాంతీయ, స్వతంత్ర సంఘాలుగా వ్యవహరించేవి. అంటే, గ్రామానికి సంబంధించిన అనేక అధికారాలు ఈ సంఘాల కుండేవి. అవి, పన్నుల వసూలు, స్వల్ప నేరాలను శిక్షించడం వంటివి. ప్రజా దానాలకు ఇవి ధర్మకర్తలుగా ఉండేవి. భూదానాలను సేకరించి, వాటిపై వచ్చే ఆదాయాలతో, దాతలు నిర్దేశించిన పనులను నిర్వహించేవి. ఈ సంఘాలకు నిర్బంధ శ్రమను విధించే అధికారం కూడా వుంది. అంతేకాక, ప్రజాహిత కార్యకలాపాలు కూడా దీని బాధ్యతే. గ్రామ దానాలు చేసినప్పుడు గ్రహీతలకు ఈ అధికారాలు దానం చేయబడినట్లే. సర్వమాన్యాలుగా చేయబడ్డ దానాల్లో, గ్రహీతలు రాజ్యానికి ఎటువంటి పన్ను కట్టే అవసరంలేదు. కాని, వారు ప్రజలనుండి మాత్రం వసూలుచేసే వారు. అవి వారికి చెందేవి.

1.5 : రైతాంగ పరిస్థితి

వ్యవసాయ ఉత్పాదనలో అతి ముఖ్యమైన శ్రమ (labour)ను జతపర్చేది రైతులు. వీరి శ్రమ లేనిదే, ఉత్పాదన శూన్యం. కాని, సమాజంలో వీరి స్థితి అణగారి వున్నట్లు, మనకు వారిపై విధించిన పన్నులు, భూస్వామ్య వ్యవస్థతో కూడుకొన్న భూవిభజన (Sub-infeudation)ను బట్టి తెలుస్తోంది. గుప్తుల కాలంలో బానిసలను ఉత్పత్తి విధానంలో ఉపయోగించినట్లు కనబడును. ధర్మశాస్త్రవేత్త నారద బానిసలను సిబ్బందిగా వేర్కొన్నాడు.

ముందు చర్చించినట్లుగా, భూదాన గ్రహీతలు భూమిని వారనుభవించటానికి, ఇతరులతో దున్నించుకొనే అధికారం కల్గినవారే. అసలు గ్రహీతలకు, రైతుకు మధ్య కూడా మధ్యవ్యక్తులు (intermediaries) వున్నట్లు మనం తెలుసుకున్నాం. ఒక అధిపతి (Chief) ఇంకొక వ్యక్తికి, భూమిపై వచ్చే ఆదాయాన్ని

BRAOU

వసూలుచేసి, దున్నించే బాధ్యతను కూడా బదిలీ (transfer) చేసేవారు. అనేక మంది బ్రాహ్మణ గ్రహీతలు, తాము తమ భూములను దున్నించటానికి, వేరొకరికి బాడుగ (lease), ఇచ్చే పద్ధతి కూడా అమల్లో ఉండేది. అలాగే, రాజ్యోద్యోగులు కూడా తమ భూములను ఇతరులచే దున్నించే వారు. అంతేకాక, ఈ గ్రహీతలు తమతమ ప్రాంతాల్లో అనేక దానాల ద్వారా తిరిగి ఎందరో భూస్వాములను సృష్టించారు. ఈ విధంగా రైతు పండించే ఉత్పాదన మీద అనేకులు ఆధారపడటం జరిగింది. వీరందరూ అతనిపై పెత్తందారులే. రైతుకు తన శ్రమ, తన పనిముట్లపై అధికారం ఉండేది. అధికారం ఉండేది. కాని, భూమి అతనికి చెందదు. ఇటువంటి స్థితి, భూస్వాముల క్రింద భూములను దున్నే రైతుది. అంటే కౌలుదారు (tenant) ది.

భారతదేశంలో స్వతంత్ర రైతుల సంఖ్య కూడా తక్కువ కాదు. స్వతంత్ర రైతుల భూమి పరిమాణం, భూస్వాముల భూమి పరిమాణం కంటే తక్కువ. వారు తమ భూములను తమ కుటుంబ సభ్యుల శ్రమతో దున్నుకొనేవారు. వీరి స్థితి కొంత మెరుగు. వీరు అన్ని రకాల పన్నులను చెల్లించే వర్గం. అయితే, సాధారణంగా రైతు స్థితిని, అప్పటి కొన్ని పద్ధతులను (Practices) పరిశీలించటం ద్వారా తెలుసుకోవచ్చు.

బ్రాహ్మణ, ఇతర గ్రహీతలకు, తమ భూములలో నిర్బంధ శ్రమ 'విష్టి' (forced labour) ని వినియోగించుకొనే అధికారం కూడా ఉన్నట్లు, కొన్ని శాసనాలు తెలియజేస్తున్నాయి. కూలీలను, బానిసలను పర్యవేక్షించే అధికారులుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. వాత్సాయన 'కామసూత్రం' ప్రకారం, ఈ నిర్బంధ విష్టి అన్ని వర్గాల వ్యక్తులపై విధింపబడేది. రైతు స్త్రీలు కూడా ఈ విష్టికి గురి చేయబడ్డారు. వారు గ్రామపెద్ద ధాన్యాగారాన్ని నింపడం వంటి పనులు, అవసరమైన భూమి పనులను కూడా చేసేవారు. మతపరమైన భూదానాలలో కూడా రైతు స్థితి, దుస్థితే. నలందా వంటి ఆరామాల (monasteries) కు చేసిన దానాల్లో, భూమిని ఇతరులచే దున్నించి, బాడుగను (rent) వారివద్ద ఏజెంట్ల ద్వారా వసూలు చేసేవారు.

దున్నేవారితోసహా భూమిని దానం చేయటం, ఆరవ శతాబ్ది కాలం నుండి చూడొచ్చు. ఒరిస్సా, మధ్యభారత ప్రాంతంలో ఇటువంటి పద్ధతి అమల్లో ఉన్నట్లు కనపడుతుంది. కోరట్‌పూర్ ప్రాంతానికి చెందిన శాసనం, దానం చేయబడ్డ గ్రామవాసులు ఆగ్రామాన్ని విడనాల్సిన అవసరంలేదని చెప్తూంది. రైతులు దున్నే భూమిని విడనాడవలసిన అవసరం లేదని గుర్తించటం జరిగింది. అలాగే, మైత్రక, గుజరాత్ చాళుక్యుల శాసనాల్లో, భూమిని రైతులతో సహా దానమివ్వటం జరిగింది. ఇటువంటి దానాలు భారతదేశంలోని భూస్వామ్య వ్యవస్థ కొన్ని లక్షణాలను తెలియజేస్తాయి. రైతు భూమికి అనుబంధం (attach) కావటం, సేద్యబానిసత్వం (serfdom) గా గుర్తించబడింది. అంటే, భూమి చేతులు మారినప్పటికి, భూమిపై పనిచేసే రైతు మారనక్కరలేదు.

ఈ పద్ధతి దక్షిణ భారతదేశంలో మొదట అమల్లోకి వచ్చింది. మూడవ శతాబ్దానికి చెందిన పల్లవుల శాసన మొకటి, దుకాణదారులతో కూడా, బ్రాహ్మణ గ్రహీతకు భూమి దానం చేయబడ్డట్లు తెలియజేస్తుంది. ఇంకా, పాలుదార్లు (Share croppers) కూడా దానం చేయబడ్డ భూములకు అంటిపెట్టుకొని వుండేవారు. పాహియాన్ ఆరామాల (monasteries) కు, భూదానాలు, గృహాలు, తోటలు, పొలాలు, పాలివారు, పశువులతో సహా చేయడాన్ని, పేర్కొన్నాడు. గుజరాత్, మధ్యభారతం, ఒరిస్సాలలోని శాసనాలు, భూదానాలను రైతులతోసహా చేయటాన్ని పేర్కొంటున్నాయి.

BRAOU

సేద్యబానిసలు (Serfs) రెండు రకాలుగా కన్పడతారు. ఒకరు కేవలం దున్నే రైతులు, రెండో వర్గం కౌలుదార్లు. రెండో రకం రైతులు భూమిపై బాడుగను (rent) మాత్రం చెల్లించేవారు. ఈ రెండో రకం రైతుల సంఖ్య ఎక్కువగా ఉన్నది కాబట్టి, మనదేశ రైతుల స్థితి కొంతవరకు ఐరోపా రైతుల స్థితికి భిన్నంగా కన్పడుతుంది.

శాసనాధారాలనుబట్టి సేద్యబానిసత్వం (serfdom) మొదట సరిహద్దు ప్రాంతాల్లో (Peripheral areas) ప్రారంభమై, తదుపరి ఉత్తర భారత దేశంలోకి ప్రాకింది. ఎనిమిదవ శతాబ్ది కాలానికి సేద్యబానిసత్వం (serfdom) సర్వసామాన్యమైనట్లు, క్రీ.శ. 732 కు చెందిన చైనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది. ఈ ఆధారం ప్రకారం, రాజకుటుంబ సభ్యులు ఎవరి దానాలను వారు వ్యక్తిగతంగా చేసేవారు. దానాలు, పుణ్యాన్ని చేకూరుస్తాయనే నమ్మకంతో చేయబడేవి. వారి దానాలు, గుడి, గ్రామ నిర్మాణాలతో కూడి ఉండేవి. ఈ దానాలు రాజుప్రమేయం లేకుండా జరిగేవి. అంతేకాక, ఇక్కడ మానవుల అమ్మకం జరిగేది కాదని, కాబట్టి, ఆడ బానిసలు లేరని పేర్కొనబడింది. కాని, గ్రామాలలో నివసించేవారితో సహా గ్రామాదానాలు జరిగేవని పేర్కొనబడింది. ఈ రకంగా సేద్యబానిసత్వం అమల్లో వున్నట్లు కనపడుతూంది.

స్వతంత్ర రైతుల ప్రతిపత్తిని తెలియజేసే ముఖ్యాంశం, భూవిభజన. మనుస్మృతి, యాజ్ఞ వల్క్యస్మృతి ప్రకారం, భూవిభజన పేర్కొనబడలేదు. కాని నారద, బృహస్పతి స్మృతుల కాలానికి వారసత్వ చట్టం (inheritance law) ప్రకారం, భూవిభజన పేర్కొనబడింది. దీని నుండి, పెద్ద ఉమ్మడి కుటుంబాల విభజన, భూవిభజనకు దారితీసినట్లు తెలుస్తూంది. క్రమంగా, దానం చేయబడే భూమి పరిమాణం కూడా తగ్గుతూవచ్చింది.

క్రమంగా, శూద్రులు వ్యవసాయదారులు కావటం జరిగింది. మొదట పాలుదార్లు (share-croppers)గా, తర్వాత భూయజమానులు (owners)గా వారు అభివృద్ధి చెందారు. హ్యూయాన్ త్సాంగ్ శూద్రులను వ్యవసాయదారులుగా పేర్కొనడం జరిగింది. పదో శతాబ్దానికి చెందిన నరసింహ పురాణంలో కూడా, శూద్రులు వ్యవసాయదారులుగా చెప్పబడ్డారు. కూలీలుగా వున్నవారు, వ్యవసాయదారులుగా పెరగటం, చాలా ఆసక్తికరమైన విషయం.

బ్రాహ్మణులకు చేసిన దానాల్ని శూద్రులనుండి రక్షించుకోవలసిందిగా, ఒక శాసనంలో పేర్కొనబడింది. గయా జిల్లాకు చెందిన ఆరవ శతాబ్ది శాసనం, ఈ విషయాన్ని పేర్కొంది. వేరే శాసనాలలో ఇలాంటి ప్రసక్తి లేదు. బహుశా, మతపరంగా వారిని అదుపులో పెట్టి ఉండొచ్చు.

ఐరోపాలో స్వతంత్ర స్వయంప్రతిపత్తికల ఆర్థిక భాగాల పెరుగుదలతో, భూస్వామ్య విధానం ముడిపడివుంది. అదేవిధంగా, భూదానాల ద్వారా భారతదేశంలో అటువంటి వ్యవస్థ నెలకొల్పబడినట్లు, ప్రముఖ చరిత్రకారుడు ఆర్.యస్.శర్మ వివరిస్తాడు. అగ్రహారాలు, లేదా గ్రామాల దానాలను, ఐరోపాలోని భూస్వామ్య ఎస్టేట్ల (manors) తో పోల్చవచ్చని ఆయన అభిప్రాయం. దాన గ్రహీత అక్కడ ఇక్కడ కూడా నిర్బంధ శ్రమ (forced labour)ను వినియోగించే హక్కును కల్గివున్నాడని, రైతు స్త్రీల చేత పాలం పనులు, ఇంటి పనులను కూడా భూస్వాములు చేయించేవారని, కాకపోతే, ఐరోపాలో రైతు ఎక్కువ భాగం సమయాన్ని భూస్వాముల పొలాల్లో వినియోగిస్తే, ఇక్కడ రైతు తన భూమిపై ఎక్కువ సమయాన్ని వినియోగించుకొనేవాడు. కాని, అతని పంటలో చెప్పుకోదగ్గ భాగాన్ని, భూస్వాములే సొంతం చేసుకొనేవారు. స్వతంత్ర రైతులుగా జీవించిన వారి సంఖ్య

BRAOU

అధికం కావటం చేత, ఐరోపాలో కనబడినంతగా భూవిభజన (sub-infeudation) ఇక్కడ జరగలేదని, ఆయన అభిప్రాయం. అయితే అనేక పన్నులు, భూమిపై క్రమానుగత ఆధిపత్యం (hierarchical supremacy) రైతు అణగారినతనాన్ని సూచిస్తాయని, ఇది కూడా భూస్వామ్య విధానం మన దేశంలో వున్నట్లు తెలియజేస్తుందని, ఆర్.యస్.శర్మ పేర్కొన్నాడు. కాని, భారతదేశంలో భూస్వామ్య పద్ధతి ఉన్నదా? అనేదాన్ని ఒక సందేహంగా వెలిబుచ్చి, ఇక్కడ ఉత్పత్తి విధానం స్వతంత్ర రైతులతో ముడిపడివున్నదని, ఆచార్య హర్బన్స్ ముఖియా అభిప్రాయం. అంతేకాక, దక్షిణ భారతదేశంలో కూడా భూస్వామ్య విధానం లేదని, చోళ రాజ్యవ్యవస్థ ఆధారంగా ఇక్కడి రైతులు, మిగతా ఉత్పత్తిదారులు, శ్రేణులుగా ఏర్పడి, స్వతంత్రంగా వ్యవహరించేవారని, వారి బాగోగులను వారి శ్రేణులు చూసేవని, వాటిపై రాజుకు కేవలం నామమాత్ర (ritual) అధికారమేనని, పన్నులను వసూలుచేసి, అందించే అధికారం కూడా శ్రేణులదేకాబట్టి, ఇక్కడ ఖండపరమైన విధానం (Segmentary System) వున్నదని, ప్రముఖ చరిత్రకారుడు బర్టన్ స్టీన్ అభిప్రాయం. వీరి అభిప్రాయాన్ని, అనేకమంది చరిత్రకారులు త్రోసిపుచ్చారు. మధ్యయుగం రైతు స్థితిపై ఇంకా చర్చ కొనసాగుతూనే ఉంది.

1.6 : సంగ్రహంగా

ముఖ్యంగా ఈ భూదానాలు వ్యవసాయాన్ని పెంపొందించటానికి చేయబడ్డాయి. దక్షిణ భారత దేశంలో క్రొత్త భూములను సేద్యం లోనికి తీసుకరావటానికి (Land reclamation), ఈ భూదానాలు జరిగాయి. కర్ణాటక, ఆంధ్రలలో జరిగిన భూదానాలలో చాలావరకు, చెరువులు, బావులు, లేదా కాలువలు త్రవ్వించటానికి, గుడుల నిర్మాణానికి చేయబడ్డాయి. ఈ రకమైన దానాలు గ్రామ నిర్మాణాలకు దారితీశాయి. కొత్త భూములను సాగులోనికి తీసుకొచ్చే నిమిత్తం, బ్రాహ్మణులకు దానం చేసిన అగ్రహారాల్లో పూర్తిగా పన్నుల నుండి మినహాయింపులు ఇవ్వబడ్డాయి. బెంగాల్, మధ్యభారతదేశం (Central India), తదితర ప్రాంతాల్లో కూడా, వ్యవసాయాన్ని విస్తరించడానికి కొత్త గ్రామ నిర్మాణాలు భూదానాల ద్వారా జరిగాయి. కాని, గంగా మైదాన ప్రాంతంలో, గుజరాత్, మహారాష్ట్రల్లో, స్థిర గ్రామాలు, సేద్యంలో ఉన్న భూములు దానం చేయబడ్డాయి. ఈ పద్ధతి నదీ తీర ప్రాంతాల్లో, అన్ని ప్రదేశాల్లో అమల్లో ఉన్నట్లుంది. ప్రత్యేకంగా, బ్రాహ్మణులకు చిన్న దానాలు, రెవిన్యూ, ఆర్థిక, పాలనాధికారాలతో చేయబడ్డాయి. రానురాను దండనాధికారాలు, న్యాయనిర్ణయాధికారాలు కూడా, గ్రహీతలకు ఇవ్వబడ్డాయి. ఇవి పాలనా యంత్రాంగ వికేంద్రీకరణకు దారితీశాయి.

భూదానాలు వ్యవసాయ విస్తరణకేకాక, సామాజిక, రాజకీయ అవసరాలకు కూడా చేయబడ్డాయి. ఈ దాన గ్రహీతలు రాజుకు, రాజ్యానికి వ్యతిరేకమైన ఎట్టి పనులు చేయకూడదని శాసనాలు నిర్దేశిస్తున్నాయి. వీరికి దండనాధికారం, రాజు, రాజ్యవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టే విధంగా ఇవ్వబడింది.

గ్రహీతలు తమ భూములను తిరిగి ఇతరులకు ఇవ్వడం ద్వారా, భూవిభజన (sub- infeudation) కు, తద్వారా భూస్వాముల పెరుగుదలకు దారితీసి, భూస్వామ్య వ్యవస్థా నిర్మాణానికి తోడ్పడ్డాయి.

భూమిపై ఆధారపడ్డ వ్యక్తుల సంఖ్య పెరగటం వలన, రైతుపై అదనపు భారం పడ్డ వ్యక్తుల సంఖ్య పెరగటం వలన, రైతుపై అదనపు భారంగా అనేక పన్నులు విధింపబడ్డాయి. రైతులు రాజుకు, తమకు మధ్యగల మధ్యవ్యక్తుల (intermediaries) కు చెందిన భూమికి కట్టుబడి, భూమి శిస్తును, ధన లేక ధాన్య రూపంగాను, తమ శ్రమ రూపంలోనూ, రెండు విధాలుగా భూస్వాములకు దారపోస్తూ ఉండేవారు. వ్యవసాయోత్పత్తి ప్రాంతావసరాలకు తగినంత మాత్రం జరిగినప్పటికి,

BRAOU

అప్పటి వ్యాపారంలో వ్యవసాయ ఉత్పాదనల అమ్మకం, వ్యవసాయాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని, ఒత్తిడిని, సమాజం లోనికి తీసుకొచ్చింది.

1.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. భూదానాల నైజం, అవి జరిగిన క్రమాన్ని పరిశీలించండి.
2. భూస్వాముల పెరుగుదల, భూస్వామ్య వ్యవస్థా నిర్మాణాన్ని సమీక్షించండి.
3. తొలి మధ్య యుగ రైతాంగ పరిస్థితిని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త వ్యాఖ్యలను రాయండి.

1. భూస్వామ్య దశ అని దేనినంటారు?
2. భూదానాలు, పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణకెలా దారితీశాయి?
3. తొలి మధ్యయుగం నాటి సేద్య బానిస వ్యవస్థ స్వరూపస్వభావాలెట్టివి?

1.8 : ఉపయుక్త గ్రంధాలు

R.S. Sharma : **Indian Feudalism C. 300-1200**, 2nd ed, Delhi, 1980

Do : **Sudras in Ancient India**, Delhi, 3rd ed, 1990

Do : **Material culture and Social Formation in Ancient India**, New Delhi, 1983

Do : **Perspectives in Social and Economic History of Early India**, New Delhi, 1980

B.D. Chattopadhyaya : **Aspects of Rural Settlements and Rural Society in Early Medieval India**, Calcutta, 1990

Noboru Karashima : **South Indian History and Society Studies from Inscriptions**, A.D. 850-1800, oxford, 1984.

D.C. Sircar : "Land system and Feudalism in Ancient India" Calcutta, 1966

B.N.S. Yadava : "Secular Land Grants of the Post-Gupta period and some Aspects on the Growth of Feudal complex in Northern India." **Seminar on Land System, Calcutta, 1966**

Nilakanta Sastri, K.A. : **Studies in Chola History and Administration**, Madras, 1932

BRAOU

Do	:	**A History of South India from prehistoric times to the Fall of Vijayanagar,** 4th ed, Oxford, 1966
Do	:	**The Cholas, Madras University,** Madras, 1955
Spencer G.W.	:	"Religious Networks and Royal Influence in 11th Century South India". in the **Journal of the Economic and Social History of the Orient,** Vol XII, Part I, London, 1969.
D.D. Kosambi	:	**An Introduction to the Study of Indian History,** Bombay, 2nd ed, 1975
Do	:	**The Culture and Civilization of Ancient India in Historical outline,** 4th ed, Delhi, 1976.
Romila Thapar	:	**Ancient Indian Social History,** New Delhi, 1978
Do		**History of India,** Vol-I
Yazdani G. (ed)	:	**The Early History of the Deccan,** Vols. I & II Oxford, 1960
D.N. Jha	:	**Ancient India,** New Delhi, 1977
Altekar, A.S.	:	**The Rashtrakutas and their times,** Poona, 1934.
Stein Burton	:	"The Economic Function of Medieval South Indian Temple" in **The Journal of Asian Studies,** Vol. XIX, No. 2, California, 1960
Do	:	**Peasant, State and Society in South India.**
Fox Richard C.	:	**Realm and Region in Traditional India,** New Delhi, 1977
Do	:	**Kin, Clan, Raja & Rule,** Berkeley, 1971.

BRAOU

1.9 : అనుబంధం

An Analysis of Land Grants and their Value for Economic History

It is difficult to appreciate the potentialities of the land charters for the study of social and economic developments without analysing the contents of typical land grant. Generally a charter deals with the donor, the donee, the officers, the fiscal dues, the donated land or village, occasions for grants and the purpose of the grant. Towards the end, most grants provide imprecations, and many mention the names of the executors and writers. The details about the donor include his ancestry for several generations, usually five or six, and in many cases his lineage is traced back to the solar or the lunar dynasty. The grant recounts his conquests, never mentioning his defeats. He carries a good number of epithets, which indicate his political

Dr. BRAOU HYDERABAD
Acc. No: 115058
954 CHE

status, religious affiliation and some of his achievements, although in an exaggerated tone. He appears as a paragon of virtues, and occcasionally his accomplishments in art and literature are lauded. His benefactions in the cause of religion are highlighted. The grant also specifies the donor' s capital or the victory camp *(jayaskandhavara)* from where it is issued.

The antecedents of the donees or the beneficiaries are also given at some length. Since usually they happen to be brahmanas, they are identified by their *gotras* and *pravaras,* and generally their original home, the place from where they or their ancestors migrated, is signified. But, their family tree does not contain as many generations as that of the donors, although some of their reputed forefathers noted for their learning are duly noticed. The Vedic branch of learning to which they are wedded is mentioned, and their literary achievements and personal attributes are glorified. All these details together with the description of the land or village granted to them, provide good material for the study of the migration of the brahmanas and their settlements. We have quite a few grants in which the brahmana donees appear in hundreds and thousands.

The third important element in the land donation record is the list of officers, either with both proper names and functional designations or only with designations, who are informed of the land grant. The list is not exhaustive, but it generally follows some hierarchical order and enumerates most functionaries irrespective of their ranks. These state employees perform fiscal, scribal, military and administrative functions, which in many cases are overlapping. Nevertheless, designations throw light on the nature of the state organisation, and proper names on the role of the caste.

Taxes from which the donee or the donated land or village is granted exemptions, constitute an integral part of the contents of land grants. The list of taxes differs from area to area and from time to time. In some grants all fiscal dues are specified,but in others their listing contains the terms 'et cetra,' fixed [and] not fixed', 'proper [and] improper.' However, the object of particularising various dues, in cash, kind or labour for purposes of exemption is to transfer them to the beneficiary, who is also conceded several important political and administrative immunities. In other land grants,taxes and powers of administration are explicitly delegated in a positive manner. Some charters specifically transfer peasants and artisans living in a village and also cultivators occupying a piece of land; others give the beneficiary the right practically to evict the existing peasants and induct the new ones.

Generally, the list of taxes and immunities is linked with the description of the pieces of the donated land or the village, the location and identification of which form another important element in a land grant. The name of the village and the description of its physical situation may indicate whether it lies within a virgin, semi-virgin or settled area. Its boundaries, defined in many instances, may further enlighten us about its geographical and ecological background. More light is thrown on this subject when the agrarian resources such as crops, trees, tanks, pastures, etc., are mentioned. In addition to this, many land grants also name, sometimes in hierarchical order, the fiscal and administrative units in which the land/village is situated. The

Source : R.S. Sharma, *Perspectives in Social and Economic History of Early India,* New Delhi, 1983, pp. 218-227

BRAOU

village elders and various types of inhabitants, identified caste-wise, find place in many land grants. They may give us a good idea of the social configuration of the village. However, not much information is available about land distribution in a village. Only when a good many donees are introduced, the area allotted to each one of them is itemised, but such collective land grants, made generally to groups of brahmanas, do not show much of unequal distribution of land.

Occasions for grants of land or villeges are mentioned in the charters. These may be various kings of Vedic sacrifices described in the Srautasutras, on which numerous commentaries were written in medieval times. Many of these sacrifices were performed by improvised ksatriya princes to legitimatise their position and by the older ones to strengthen it and make it more prestigious. Performance of domestic sacrifices and sacraments *(samskaras)* could also be good occasions for land gifts. Visits to places of pilgrimage or *tirthas,* which became a common practice in early mediaeval times, were celebrated by the ruling chiefs through grants of land. In many cases sacrifices and pilgrimages were linked with victories in war, which provided another important opportinity for making gifts, partly as thanksgiving and partly as a means of consoldating the conquests.

The intentions behind the grant and the purpose for which it is made, are explicitly stated in many charters. It is very difficult to demarcate between motives and objectives. The donor grants land for his own spiritual welfare and also for that of his ancestors and family members; the acquisition and increase of the spiritual merit and reputation of the parents is frequently given as a ground for the grant. But, the donees are given land/village for performing certain religious rites- this is particularly the case with the temples–and for cultivating some branch of Vedic learning or running a religious- cum-educational institution called *agrahara.* The *agraharas* and *brahmadeyas* provided subsistence to brahmanas which is almost clearly. The grants made to temples, *mathas,* Buddhist monasteries and Jain *basadis* were meant to enable them to perform religious, educational and charitable functions. Although there were some instances of revocation, the grants do not ask the beneficiaries to perform these functions or face resumption. On the other hand, the successor princes are threatened with all kinds of calamities if they resume the grants. The political or social obligations of the beneficiaries towards the donors are hardly stated. According to some charters called *Kara-sasana,* the donees are asked to pay some taxes, and in other cases they are asked to shun treason or sedition against the king, but the latter condition is probably taken for granted and rarely laid down in the charter.

Most land grants bear the name of the writer and the executor, the latter is invariably an officer connected with war and peace, and is therefore called *sandhivigrahika.* The name of the literate artisan who incises the grant appears in many charters.

It is well known that land grants are exclusively epigraphic records inscribed on stone and copper-plates. Although the law-books of Gupta times indicate that grants were recorded on perishable material such as cloth and the bark of the birch tree, they have not survived down to our times. The earliest decipherable inscriptions, which were issued by Asoka, refer to the remission of land revenue in one instancee on religious grounds, but do not speak of any land grants although the practice is sanctioned by the *Arthasastra* of Kautilya. The first epigraphic

BRAOU

land grants were issued in the first century B.C by the Satavahanas in the Deccan, and not by their contemporaries Kusanas, who, as foreign rulers, had good grounds for rewarding their followers and Buddhist supporters with portions of the conquered territories. Epigraphic land grants were not altogether absent in nothern India in the first and second centuries A.D, but more grants were issued by the Satavahanas and the Iksavakus. The Deccan grants were followed on a good scale by those made by the Gupta feudatories in the fourth and fifth centuries in central India. Although only a few grants of the Gupta emperors are available, land was granted widely by Harsa and the rulers of numerous early medieval dynasties.

The value of these land grants, which have been published in the volumes of *CII, EI, Epigraphia Carnatica, South Indian Inscriptions, etc.,* is undoubtedly greater than that of the literary sources. In spite of the monumental work of P.V. Kane on the Dharmasastras, their dates can be fixed only within a margin of one or two centuries. But, from Gupta times onwards, land grants are generally assigned to a particular period, in which the range of difference would not be as wide as in the date of the legal literature.[1] Again, land grants can be assigned to a particular region, which cannot be done with certainty in regard to legal texts. Further, legal texts, regardless of differences of authors and chronology, repeat the conventional clauses on partition of property and boundary disputes, which makes it difficult to investigate changes in the land system. All this may not appear as a merit of land grants to students of modern history whose sources are practically fixed in time and place, but this certainly is of some help to those scholars who are interested in specific developments in early Indian economic life and not in describing it under conventional categories.

Nevertheless, as a source, land grants suffer from certain weaknesses. Genuine grants have to be distinguished from forged ones which were occasionally manufactured by clever brahmanas (sometimes described as *lampatah)* to acquire and increase their landed property. To give an air of authenticity, such grants follow the conventional pattern and produce the correct genealogy of the benefactors, but give wrong information about the name, area, and other details regarding land. Further, the problem of distinguishing the grain from the chaff is not altogether absent in land grants. Most grants follow the model draft, and their terminology does not always reveal the real state of affairs. Thus, the grants are made in perpetuity to last as long as the sun and the moon last, but we have cases of revocations and renewals under the Gurjara-Pratiharas.[2] Similarly, some officials and others, notified of grants in the inscriptions of Camba, seem to be practically those mentioned in Pala inscriptions of Camba, seem to be practically those mentioned in Pala inscriptions in the same order. Some Nepalese grants are also similar to the Pala grants. We have therefore to explain the nature of contact between the Himalayan states and eastern India; the similarity of drafts may have benn derived from a common source. We find common features in the languages of the Himalayan areas and those of Mithila, Bengal, Assam and Orissa, especially in respect of verb formations. Whether it is the list of officials or of dues, when we notice similarities between the grants of distant areas, it may be worthwhile to investigate how far the drafts were regional in character and how far

[1] In Orissa, however, the forms of epigraphic writing are bewildering, and it has not been possible to settle the beginning of the eras mentioned in its inscriptions.

[2] EI, XIX, no. 2, 11,.1.16.

BRAOU

they were considered authoritative in their respective areas. The eulogies of the king given in land grants do not throw much light on economic life, but the literal reproducion of the verses of the *Raghuvamsa* in a land grant of Assam shows that we should be on guard against such quotations in inscriptions from literature. Since in the beginning grants were made to brahmanas on a wide scale, the usual purpose specified in the grants is religious and spiritual. But, it appears incongrous when this object is set forth as the cause of grants to *kayastha* or other non-brahmana vassals and officials.[1] Thus, the declared intentions in grants may mislead us as to their real purpose, results, and implications.

As a source of economic history, land grants can be studied in two possible ways. We may ask major questions regarding agrarian expansion, self-sufficient economy, ownership of land, rate of productivity, relation between agriculture and crafts, fragmentation or consolidation of holdings, extent of the use of money economy, etc. Alternatively, we may attempt a thorough analysis of the available economic material in the land grants under well-known rubrics. In our opinion, the second process should precede and form the basis of the first. A detailed study would involve identification of villages granted and of the fiscal units in which they were situated. The topography of the villages may throw light on the founding of new settlements or on the process of social differentiation in the existing settlements. We might examine the multiple-village fiscal units introduced by the Rajputs. On the basis of the number of villages in some areas either in the days of Akbar or in modern times, it may be possible to obtain a rough idea of the proportion of villages held as grants by the brahmanas. Thus, in the Gahadavala kingdom, the chief priest Jagu Sarma and his son were granted villages in 18 out of 60 *patalas* into which the state was divided. Whether the land allotted was cultivated or virgin can also be known from the grants, although they do not describe the ways by which the virgin soil was brought under cultivation.

BRAOU

All grants enumerate the fiscal dues transferred to the donees. But, while the meanings assigned to such terms as *udranga* and *Uparikara* of Gupta times are not free from controversy, the terms *Pravanikara,*[2] *Vimsatiathuprastha,*[3] *Yamalikamballi,*[4] *Kumaragadianaka,*[5] *barabahe*[6] of Gahadavala grants still await explanation; perhaps they may be understood with the aid of the Apabhramsa literature of the time. Besides regional diffences in dues, we have to take into account the differences between cultivated and backward areas situated in the same region, and especially in such regions as Orissa and Assam. What is more important, a period-wise critical survey of the dues to be paid by the villages to the state may bring to light the main stages in the development of taxation system. The Gahadavala grants seem to mention nearly ten taxes, but only s study of the other grants can show whether the burden of taxes increased or decreased, whether oppression was individual or institutionalized, or whether the capacity to pay had increased.

---

1. ELXXIX, no. 26; XVI, no. 20; XX, no. 14c

2. Ibid , IX, no. 11 Plate 0, l. 22

3 Ibid, II, no. 29, Plate II, 11. 15-16

4. ibid IV, no. 11, Plate V, l. 29.

5. ibid II, no 29, Plate II. 11 20-21.

6. AI, XIV, 101-4.

Early medieval grants also transfer certain agrarian rights such as those to pastures, irrigation facilities, rivers, trees, hills, etc., to the beneficiaries, but we do not know whether these rights were enjoyed collectively by the villagers under royal aegis or whether they were purely royal privileges made over to the donees. This will lead us on to the ownership of land. So far, all discussions on this problem have been mainly theoretical, based on literary texts. Only a careful study of land grants can show how far ownership of land was collective, royal, and individual, how far these rights clashed and overlapped with one another and whether the practice underwent any change. So far as the brahmanas were concerned, the process of individual ownership of land was carried forward by successive land grants made to them. The basis of their right to land was the royal charter, which transferred to them the enjoyment of usufruct. But, since the grant was hereditary and exempt from taxes to the state, it mounted to the practical ownership of land. Region-wise charts of the donees prepared in chronological order can give us an idea of the relative numerical and economic strength of the brahmanas (individuals and in groups), *mathas,* temples, vassals, and civil and military officials, who were granted land. Cases of sub-infeudation may be compiled in separate charts, which can throw light on the various grades of intermediaries in the land system.

Land grants may be made to yield information on the organization of agricultural production. The transfer of whole villages implies the ransfer of peasants who paid a part of their produce, nowhere specified in grants, to intermediaries. But, some grants issued by the Candella and Oriya kings specify the transfer of peasants, artisans, traders, etc., to the donees[1] Such a practice was adopted to compel the artisans and peasants to run the self-sufficient economy of the villages, and reminds us of serfdom. From the sixth century A.D onwards many grants in western and central India empower the grantees not only to enjoy and cultivate the land but also to get it enjoyed and cultivated by others.[2] This would suggest that peasants did not control the source of production in the donated areas. But how wide and strong was the practice of serfdom, sharecropping and temporary peasantship has still to be found out from land grants.

BRAOU

The resources and products peculiar to various regions are mentioned in many grants. The Candella grants show that sugarcane, cotton, and hemp were important cash crops in central India. The Assamese grants refer to several useful trees such as Jammu, Bel, mango, red-silk-cotton tree, etc.[3] The Candella, the Gahadavala, and other grants specify salt and iron as the products of the land which is transferred. Moreover, mines and treasures, hidden and above the surface, are mentioned in many grants. Read along with lierary source, epigraphic records of grants can enable us to trace the extention of old products, the introduction of new ones, and the importance of areas depending on its proximity to mines, rivers, etc.

Right from the time of the Satavahana grants, which mention *nivartana* as a unit of land measurement, measurements are given in several Gupta and early medieval grants. What these measures mean in modern terms, whether they were introduced by the state or were purely local–we have yet to know. Some Bengal and Assam charters mention the measures of the land and the quantity of the produce together with its price. If we can establish their modern

[1] sa-karu-karsaka-vanig-vastavyam, EI. XXXII, no. 14, Plate I, 1.31.

[2] EI, XXXII, no. 14; Charater I, 11.32-33. This Candella grant also allows the grantee to dispose of the land by sale or gift.

[3] *Kamarupasasanavali,* ed. Dimbeswar Sarma, Gauhati, 1981, P. 70, lines 52-54; p. 77, lines 47-49.

equivalents, we may deduce from them not only the relative rate of productivity but also the purchasing powerrs of the people in the eleventh and twelfth centuries. Rough estimates of production in various regions can show whether there was a general increase in yield in early medieval times. The bigger question whether feudal economy released new forces of production can also be taken up in this connection. This may be linked up with an inquiry into technologocal developments. Land grants mention *arahattas* or Persian wheels introduced for irrigation purposes in Rajasthan and Gujarat. Land charters can provide some idea about the expansion of irrigation facilities, which included various methods of raising water from wells and the construction of wells and tanks in western India and other parts of the country. It is significant that the term *vapi* used frequently in inscriptions is connected with the verb root vap, which means to sow. *Vapi* is translated as a step well, but it may also mean a small tank. Land grants show that a large number of *vapis* was constructed in south Rajasthan and north Gujarat in C. AD 1000-1300[1].

Later grants can indicate the extent of the use of coins. Some grants of Orissa kings and Sena rulers give estimates of revenue assessment in terms of money, but we do not know whether collection was made in cash. The land grants of the Palas mention *saulkika* and *tarika* implying thereby that trade had not altogether disappeared. The Paramara, Caulukya, and Cahamana inscriptions refer to income from shops and sale of commodities in terms of *drammas*. The grants of Gujarat and Rajasthan show that in the eleventh and twelfth centuries the areas witnessed the begininings of those trading activities for which they became famous in subsequent times.

The land grants are also useful for the history and nature of towns in early medieval times. They mention many victory camps or temporary capitals called *Skandhavaras,* from which, they were issued. The Pala grants speak of as many as eight *Jayaskandhavaras,* which, unproductive by themselves, could not have been maintained without the productive activities of numerous artisans and peasants. In course of time, some of these, like the periodical markets called *hattas* in the grants, may have grown into towns. Grants can help the reconstruction of the economic activities of some towns, such as those of Siyadoni *pattana* near Gwalior. A study of the character of the towns mentioned in the land charters of the eleventh and twelfth centuries may enable us to examine the view that urbanization was introduced in India by the Turko-Afghans.

It is evident that land grants are important not only for the history of land system, but also for that of crops, crafts, trade, money economy, taxation, towns, irrigations, migration and settlements. In view of the growing interest in the economic history of India, it is essential to prepare a systematic list of land charters in regional and chronological order. Since numerous inscriptions from Gupta times onwards appear as land grants, in regard to north India the purpose can be served if D.R. Bhandarkar's *List of Brahmi Inscriptions in Nothern India,* now nearly 60 years old, is revised and brought up-to-date. But, we have far more land charters in the south.[2] What we need most for researchers and advaced students is a preparation of the analytical contents of all such charters on statistical lines.

రచయిత్రి : డా. వి. లక్ష్మి

---

[1] See V.K. Jain, "Trade and Traders in Western India (AD 1000-1300)" Ph. D. thesis submitted to the University of Delhi in 1981. This study contains a map showing the distribution of wells and tanks in western India in AD 1000-1300.

[2] Several volumes of south Indian inscriptions, including many land grants, have been prepared by T.V. Mahalingam, who has provided gists and translations in English, but these volumes are yet to be published by the Indian Council of Historical Research.

BRAOU

భాగం-2 : సామాజిక చలనం : నూతన సమూహాల ఆవిర్భావం, వర్గీకరణ, కులాల పెరుగుదల, అస్పృశ్య కులాల బహిష్కరణ

విషయక్రమం

2.0 : లక్ష్యాలు

2.1 : పరిచయం

2.2 : నూతన సమూహాల ఆవిర్భావం

2.3 : నూతన సమూహాల వర్గీకరణ

2.4 : కులాల పెరుగుదల

2.4.1 : కుల వ్యవస్థ నిర్మాణ సిద్ధాంతం, ఆచరణ

2.4.2 : కుల నిర్మాణం : విద్య

2.5 : అస్పృశ్య కులాల బహిష్కరణ

2.6 : సంగ్రహంగా

2.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

2.8 : ఉపయుక్త గ్రంథాలు

2.9 : అనుబంధం

BRAOU

2.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా తొలి మధ్యయుగంలో సామాజికపరమైన మార్పులు ఏవిధంగా జరిగాయో తెలుసుకోగల్గాలి. అంటే, మన సమాజంలో అతి కీలకమైన కుల వ్యవస్థలో, ఈ యుగంలో జరిగిన పరిణామాలను గ్రహించగలగాలి. ముఖ్యంగా కులాల పెరుగుదల, వాటి వర్గీకరణ, అస్పృశ్య కులాల బహిష్కరణ ఏవిధంగా జరిగిందీ, అవగతం చేసుకోగల్గాలి.

2.1 : పరిచయం

భారతదేశ సమాజంలో అత్యంత కీలకమైనది, ప్రపంచంలో మరే ఇతర దేశంలో కానరానిదీ, కుల వ్యవస్థ. ఇతర దేశ సమాజాలలో సామాజిక వర్గీకరణ వ్యక్తిపరంగా, ఆర్థికంగా వున్నప్పటికి, అది మన దేశంలో లాగా, సంస్కృతీపరంగా విభజింపబడలేదు. మన దేశంలో కుల వ్యవస్థ కేవలం ఆర్థికపరమైన విభజనకేకాక, సంస్కృతీపరంగా, సామాజికంగా కూడా విభజనను సూచిస్తూంది.

ఇతర దేశాల అధ్యయన క్రమాన్ని, ముఖ్యంగా పశ్చిమ దేశాల సామాజిక అధ్యయనాన్ని దృష్టిలో ఉంచుకొని, మన దేశ పరిస్థితులను అంచనా వేయాలంటే అడ్డు వచ్చేది, ప్రత్యేకంగా మనకు మాత్రం వర్తించేది, ఈ కుల వ్యవస్థ. ఆర్థికంగా, సంస్కృతిపరంగా కూడా, యీ వ్యవస్థ మన సామాజిక జీవనాన్ని నిర్దేశిస్తూంది.

ముఖ్యంగా, కుల వ్యవస్థ అధ్యయనమే మన సామాజిక అధ్యయనంగా చెప్పుకోవచ్చు. మిగతా అన్ని అంశాలకంటే, కుల వ్యవస్థ మన సామాజిక అధ్యయనానికి ఆధారం. అయితే, యీ కుల వ్యవస్థ అన్ని కాలాల్లో ఒకే విధంగా లేదు. ఇందులో అనేక మార్పులు జరిగాయి. ముఖ్యంగా, ప్రస్తుతం మనం అవలంబించే కుల వ్యవస్థ లక్షణాల ఆవిర్భావం, మధ్యయుగాలలో జరిగిందని చెప్పొచ్చు. సమాజంలో ఎక్కువ, తక్కువ (hierarchical) కులాలుగా విభజింపబడటం, అసమానతలు ఏర్పడటం, ప్రాచీన సమాజం నుండి మధ్య యుగం ప్రారంభమయ్యేటప్పటికి ఎక్కువైంది. ఈ మార్పు అనేక సాంఘిక దురాచారాలకు దారితీసింది. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, ప్రాచీన సమాజం నుండి ఉద్యమాలు చేపట్టబడ్డాయి. ప్రథమంగా అవి జైన, బౌద్ధ మతాల రూపాల్లో చేయబడ్డాయి. ఇలా అనేక ఉద్యమాలు అనేక రూపాలలో జరిగినప్పటికీ, ఆధునిక భారత దేశంలో కూడా అవలంబించబడుతున్నదీ మార్పు. ఇతర సామాజిక మార్పుల కనుగుణంగా మారుతున్నదే తప్ప, పతనం చెందిన ఈ కుల వ్యవస్థలో తొలి మధ్యయుగంలో జరిగిన మార్పులను తెలుసుకోవటం, అత్యంత ఆసక్తిదాయకం.

ప్రస్తుత భాగానికి వస్తే, ఇప్పటివరకు కుల వ్యవస్థపై అనేక అధ్యయనాలు జరిగాయి. ఈ విషయంపై చరిత్రకారులు, సమాజ శాస్త్రజ్ఞులు (Sociologists), మానవ శాస్త్రజ్ఞులు (Anthropologists) అనేక అధ్యయనాలను జరిపారు. ఇంకా అధ్యయనాలు జరుగుతూనే ఉన్నాయి. ఇది అత్యంత క్లిష్టమైనది, ఆసక్తిదాయకమైనదిను.

ప్రథమంగా కుల వ్యవస్థ, లేదా సామాజిక వర్గీకరణను, మన దేశంలో వేద కాలం నుండి గ్రహించొచ్చు. వేద కాలంలో వర్ణ విభజన జరిగింది. వర్ణ విభజన కేవలం సిద్ధాంతపరమైంది మాత్రమే. 'వర్ణ' అనే పదానికి రంగు అని అర్థం. మొదట్లో ఆర్యులు, అనార్యులుగా, శరీర ఛాయపై ఆధారపడ్డ, వర్ణ విభజన జరిగింది. ఆర్యులు తెల్లవారుగా, అనార్యులు నల్ల, లేదా చామన ఛాయవారుగా, వాఙ్మయాధారాలు తెలియజేస్తున్నాయి. అయితే, ఆర్యులు (సంస్కృత భాషను మాట్లాడేవారు మాత్రమే జాతి కాదు.) మన దేశానికి వలస వచ్చినప్పుడే వారిలో బ్రాహ్మణ (Priests), క్షత్రియ (Warrior), వైశ్య (Agriculturists and traders) అని, మూడు వర్ణాలుగా విభజన జరిగింది. ఈ వర్ణం, సాంఘిక సంస్కృతి భేదాలను తెలియజేయటం, అనార్యులను ఆర్య సమాజంలో కలుపుకోవటం ద్వారా జరిగింది.

తర్వాతి కాలంలో వర్ణం నాల్గు వర్ణాలుగా, సిద్ధాంత, వృత్తిపరంగా, సమాజ విభజనను తెలిపేదిగా, మార్పు చెందింది. ఈ మార్పు, ఆర్యేతరులను ఆర్య సమాజంలో కల్పుకునే క్రమంలో జరిగింది. క్రమేణా, వర్ణాలు జాతులుగా విభజింపబడ్డాయి. జాతి, వర్ణ పదాలు ఒకే అర్థాన్నిచ్చేవిగా మారాయి. అనేక జాతులు ఆర్య నాగరికతలో లీనమయ్యాయి. ఈ ప్రక్రియ, అనేక స్థాయిలలో జరిగింది.

2.2 : నూతన సమూహాల ఆవిర్భావం

నూతన సమూహాల ఆవిర్భావం రెండు విధాలుగా జరిగిందని చెప్పొచ్చు. ఒకటి, దేశీయ తెగలు (native tribes) ఆర్య పర్గీకరణలో లీనమవ్వటం ద్వారా, రెండోది విదేశీయులను ఈ క్రమంలో

BRAOU

ఇముడ్చుకోవటం ద్వారాను, జరిగింది. అనేక జాతులు నాగరిక సమాజ వర్గీకరణలో లీనమౌతూ, తమ సాంఘిక ఆచారాలను వారితోపాటు వ్యవస్థలో ఇమడ్చటం ద్వారా, నూతన సమూహాల ఆవిర్భావం జరిగింది.

జాతి ముఖ్య లక్షణం, పుట్టుకతో సంబంధించి ఉంది. ఇది తెగ పుట్టుక (Tribal origin) ను తెలియజేస్తుంది. అనేక జాతులు ఈ వర్ణ వ్యవస్థలో అనేక స్థాయిలలో లీనమై, సామాజిక వర్గీకరణకు దారితీశాయి. నాగరికత వ్యాప్తిలో భాగంగా, అనేక అనార్య జాతులు తమ ఆచారవ్యవహారాలను వీడకుండా, వ్యవస్థలో భాగంగా చేరినప్పుడు, ఒక కొత్త జాతి, లేదా కొత్త కులం ఆవిర్భవించేది. వారు వారి ప్రత్యేకతను (identity), అలవాట్లను కొనసాగించటం జరిగింది. ఈ కారణంగా, కులాన్ని జాతిగా పేర్కొనటం, జాతి పుట్టుకతో సంబంధించి వుండటంవల్ల, కులం పుట్టుకతో సంబంధించి ఉండడంగా జరిగింది. ఈ విధంగా, నూతన సమూహాల ఆవిర్భావం కులానికి దారితీసేదిగా, అన్ని కాలాల్లో జరిగింది.

మను స్మృతి (క్రీ.శ. 300), ఇంకా మిగిలిన ధర్మశాస్త్రాలు, అనేక స్థాయిలలో అన్ని ఆర్య, అనార్య, మ్లేచ్ఛ (Foreign) జాతులను, చతుర్వర్ణ విభజనలో కల్పటానికి సిద్ధాంతపరంగా కృషి చేశాయి. ముఖ్యంగా, తెగలను, అనార్యులను, మ్లేచ్ఛులను, అనేక వృత్తి పనివార్ల సమూహాలుగా, 'వ్రాత్య,' అంటే హీన (degraded) బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులుగా, వర్ణ సంకరం చెందినవారుగా చూపెట్టడమైంది. గ్రీకులు, శకులను 'అనిరవాసిత' శూద్రులుగా (pure Sudras) పతంజలి వంటి ధర్మశాస్త్ర వేత్తలు తెలియజేస్తే, మను వాళ్లను హీన (Degraded) క్షత్రియులుగా పేర్కొన్నాడు. ఈ విభజన ముఖ్యంగా, వారు అవలంబించిన వృత్తిని బట్టి, అప్పటి సమాజంలో వారి స్థాయిని బట్టి, వారు ఆర్యుల సంస్కృతిని ఎంత వరకు అవలంబించారన్న అంశాలపై ఆధారపడ్డం జరిగింది.

ఈ తొలి మధ్య యుగంలో హూణులు, గూర్జరులు రాజపుత్రులుగా కలుపుకోబడ్డారు. పరామర, ప్రతీహార, చాహమాన, చాళుక్య, కాలచూర మొదలగు రాజపుత్ర వంశాలన్నీ, ఈ విధంగా ఏర్పడ్డవే. ప్రతీహారులది గూర్జర జాతి. అయితే, కాలచూరులది టర్కిష్ పుట్టుకగా భావించబడుతోంది. వారు పాలకులు, యుద్ధ నిపుణులవటంచేత, క్రమంగా క్షత్రియ స్థాయిని అందుకొన్నారు. క్షత్రియ స్థాయి నుండి రాజపుత్రులుగా పేర్కొనబడ్డారు. 'రాజపుత్ర' అనే పదం, బయటి నుండి వచ్చి, పశ్చిమ భారత దేశాన్ని పాలించిన జాతుల వారికి వర్తిస్తుంది. తర్వాత వారి పుట్టుక (Origin) ను, అగ్ని కులజులుగా, యజ్ఞం చేయగా ఆవిర్భవించిన యజ్ఞ పురుషుని సంతతిగా, చెలామణీ (legitimise) చేసుకోవటం జరిగింది. రాజపుత్రుల పుట్టుక సిద్ధాంతాలు (Origin theories) చాలా ఆసక్తిదాయకంగా వుంటాయి. వారి వంశావళులను (lineages), సూర్య, చంద్ర వంశా (solar or lunar race)ల నుండి ఉపక్రమణిక (trace) చేస్తారు.

2.3 : నూతన సమూహాల వర్గీకరణ

అన్ని ధర్మశాస్త్రాలు పైన చెప్పిన విధంగా ఆర్యేతరులను ఆర్య సమాజంలో కల్పుకోవటం పై ఏకగ్రీవంగా ఉన్నప్పటికి, వారికిచ్చే స్థాయిలలో కొంత మార్పు కనబడుతుంది. ఆటవికులైన "మహిష్య" జాతిని మను స్మృతి గుర్తించక పోయినప్పటికి, యాజ్ఞవల్క్య స్మృతిలో వారికి స్థానమివ్వబడింది. యవనులు (Greeks), శకులు (Scythians) మొదలగు బయటి నుండి వచ్చిన వారిని (విదేశీయులను) పతంజలి అనిరవాసిత శూద్రులుగా పేర్కొంటే, మను వారిని హీన (degraded) క్షత్రియుల జాబితాలో

BRAOU

చేర్చాడు. రెండు విధాల వారి స్థానం ఒకటే. అదే జాబితాలో 'చినులు' 'లిచ్ఛవులు', 'ద్రవిడులు' కూడా చేర్చబడ్డారు. బ్రాహ్మణ తండ్రికి, క్షత్రియ తల్లికి కల్గిన సంతానానికి 'మూర్దాభిషిక్త' అని కొందరు, క్షత్రియులుగా ఇంకొందరు ధర్మశాస్త్రవేత్తలు, పేర్కొనటం జరిగింది.

2.4 : కులాల పెరుగుదల

తొలి మధ్యయుగంలో ఇతర ఏ కారణాల కంటే ఎక్కువగా, వృత్తిపరంగా కులాల పెరుగుదల జరిగిందని చెప్పొచ్చు. ఆధునిక యుగారంభానికి ముందు నుండి, అంటే 16, 17 శతాబ్దాల నుండి, వృత్తి ఏదైనప్పటికి, అంతకు పూర్వం ఏర్పడిన కుల విభజన కొనసాగటం కన్పడుతుంది. కనుక, తొలి మధ్య, మధ్యయుగాలలో జరిగిన కులాల పెరుగుదల, మన సమాజ వర్గీకరణలో కీలక పాత్ర వహించిందని చెప్పొచ్చు.

సిద్ధాంతపరంగా చెప్పబడ్డ నాలుగు వర్ణాలలో వచ్చిన వృత్తిపరమైన విభజన, ఈ కులాల పెరుగుదలకు దారితీసింది.

గుప్తుల కాలంలో 'కాయస్థ' అనే పదం, గణికుడు (accountant), లేదా లేఖకుడి (scribe)కి వాడబడేది. ఇది వృత్తిపరంగా ఇవ్వబడిన పేరు. వీరు దస్తావేజులను (documents) రాయటం, రికార్డులను భద్రపర్చడం (records maintain) వంటి పనులను చేసేవారు. పదకొండవ శతాబ్దం నుండి వారిని ప్రత్యేక కులంగా చూడటం జరిగింది. వారి పుట్టుక (origin) గూర్చి కొంత వివాదముంది. కొందరు వారిని క్షత్రియులని, మరికొందరు బ్రాహ్మణ, శూద్ర పుట్టుకకు చెందినవారని, పేర్కొనటం జరిగింది. పాలకులతో వారికి గల సంబంధం, వారిని సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉంచింది.

అనేక ఉప కులాలు సాంకేతిక నిపుణతను సాధించటం ద్వారా ఏర్పడ్డాయి. ఈ కాలపు బ్రాహ్మణీయ రచనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని, దానిని వృత్తిగా అవలంబించడాన్ని ఖండించాయి. మేధతీతి చేతి పనులను అధమ పనులుగా పేర్కొనటం జరిగింది. ఈ కాలపు మను భాష్యాల్లో (Commentaries on Manu), యాంత్రిక (మెకానికల్) పనిని చిన్న పాపంగా పరిగణించి, వంతెనలు (bridges and embankments)సహజంగా ఉన్న నదుల ప్రవాహాన్ని ఆపుతాయి కాబట్టి, పాపంగా పేర్కొన్నారు.

సాంకేతికపరమైన వృత్తిలో భాగమే, వైద్య వృత్తి. బెంగాల్‌లో వైద్య వృత్తిని అవలంబించిన వారు, ప్రత్యేకంగా వైద్య కులంగా ఏర్పడటం జరిగింది. వీరి స్థాయి సమాజంలో ఉన్నతమైనదే.

కొన్ని ఉప కులాలు తమ పుట్టుక (Origin) క్షత్రియ కులం నుండి జరిగినట్లు చెపుతాయి. అటువంటి కులం ఖత్రిలది. వీరు క్షత్రియులమని చెబుతూ వ్యాపారాన్ని పాటించటం, వారి కులంలో వ్యతిరేకతను తీసుకురాగా, వైశ్య స్థాయిని అంగీకరించారు. గూర్జరులు, జాట్‌లు, ఆహిర్లు, క్షత్రియ పుట్టుకగా (Origin) చెప్పకొన్నప్పటికి, వారి కుల స్థాయి తగ్గించబడింది. ఇలా, అనేక క్షత్రియ పుట్టుక (Origin)ను ఆపాదించు (Claim) కునే కులాలు, వ్యవసాయ, రైతు కులాలుగా కూడా తమ స్థానాన్ని అంగీకరించాల్సొచ్చింది.

మరో ముఖ్యమైన కులం కుటుంబినులది. వీరు వ్యవసాయ గృహస్థులు. గుప్తుల కాలంలో కాయస్థులు, శ్రేష్ఠిన్‌లు, సార్థవాహులు, కుళికులు, బెంగాల్‌లో ముఖ్య వర్గాలుగా వర్తించాయి.

BRAOU

ప్రముఖ నిబంధకారులైన యమ, శతతప ప్రకారం, బ్రాహ్మణుల పేర్లకు శర్మన్, దేవ అని, క్షత్రియులకు వర్మన్, త్రాత్రి అని, వైశ్యులకు గుప్త, దత్త, భూతి అని, శూద్రులకు దాస అని, చేర్చబడాలని చెప్పబడింది. మను స్మృతిలో కూడా ఇదేవిధంగా చెప్పబడింది. అయితే, ఇది అంత గట్టిగా ఆచరించబడలేదు. ఎందుకంటే, బ్రాహ్మణులు కూడా గుప్త అనే పదాన్ని పేరులో కల్గివుండటం, కొన్ని సందర్భాలలో జరిగింది. 10వ శతాబ్దానికి చెందిన పితవాసగుప్త శర్మన్ అనే బ్రాహ్మణుని పేరు తెలియజేస్తుంది.

కొడుకులు కుటుంబ వృత్తుల నవలంబించినప్పటికి, నాల్గు వర్ణాల వృత్తులను మాత్రమే చేపట్టడం జరగలేదు. బ్రాహ్మణులు వ్యవసాయం, వ్యాపారం, ప్రభుత్వోద్యోగం, కొన్ని సందర్భాలలో రాజులుగా, ఇంకా వాస్తు శాస్త్రజ్ఞులుగా కూడా వ్యవహరించారు. అయినప్పటికి, మతం, అధ్యయనానికి కట్టుబడిన బ్రాహ్మణుల సంఖ్య తక్కువేమీకాదు. వీరినే రాజులు, సామాన్యులు గౌరవించేవారు. వారి స్థితి సమాజంలో అగ్ర స్థానానికి చేరుకుంది. బ్రాహ్మణులు యుద్ధ నైపుణ్యాన్ని సంపాదించి, సైన్యాధ్యక్షులు, మంత్రులు, రాజులుగా కూడా వర్తించారు. అదే విధంగా, సమాజంలో గౌరవనీయ స్థానంలో వున్న క్షత్రియులు కూడా, వ్యాపారాన్ని అవలంబించటం జరిగింది. ఇది వైశ్య వృత్తిగా పరిగణనలో వున్నా, ఇతరులు కూడా దీన్ని చేపట్టడం జరిగింది. ఇండోర్‌లో ప్రముఖ నూనె వ్యాపార సంఘానికి ముఖ్య అధికారులు క్షత్రియులుగా చెప్పబడింది. రెండవ చంద్రగుప్తుని కాలంలో కొందరు వర్తకులు క్షత్రియులే. వీరు వృత్తి నవలంబించినా, బ్రాహ్మణుల వలె ద్విజులే. కనుక, వృత్తికంటే, పుట్టుకనిబట్టే కుల నిర్ణయం జరగటం గమనార్హం.

ముఖ్యంగా ఎక్కువ వర్గీకరణ చెందింది వృత్తి పనివారుల సమూహాలలోనే. కమ్మరులు, వడ్రంగులు, పశుల కావరులు (cattle-rearers), నూనెతీసేవారు, నేతపనివారు, మాలాకార్లు (garland makers) మొదలగువారు, విడివిడి కులాలుగా రూపొందారు. కొన్ని ప్రాంతాలలో వీరు వైశ్యులతోపాటు, ద్విజ స్థాయిని కల్గివున్నారు. కాని, మిగిలిన ప్రాంతాలలో శూద్రులుగా పరిగణింపబడ్డారు. వీరు వారి కులాలకు ప్రాధాన్యతనిచ్చినప్పటికి, అప్పడప్పడు వారి వృత్తిని మార్చిన సంఘటనలు కూడా వున్నాయి. గుజరాత్‌లోని లాట ప్రాంతానికి చెందిన సిల్క్ నేతపనివారు, మాల్వాలోని దాసపురలో స్థిరపడి, బాణధారులు (archers) గా, కథకులు (Story-tellers)గా, జ్యోతిష్కులు(astrologers) గా, యోధులుగా (warriors) గా ఉన్నట్లు కనపడుతోంది.

అన్నిటికంటే ముఖ్యమైన కులాల పెరుగుదల ఈ యుగంలో, శూద్రుల సాంఘిక స్థాయి పైకి పెరగటం ద్వారా జరిగింది. యాజ్ఞవల్క్యుడు, శూద్రులు వ్యాపారం, వ్యవసాయాన్ని చేపట్టవచ్చని రాశాడు. ఏడవ శతాబ్దంలో శూద్రులను వ్యవసాయదారులుగా హ్యూయాన్‌త్సాంగ్ పేర్కొన్నాడు. అదే విధంగా బ్రాహ్మణులు శూద్రుల భోజనాన్ని తినకూడదని చెప్పినప్పటికి, వారి రైతుల (farmers) దగ్గర, మంగలి (barber), పాలవాడు (milk-man), స్వంత మిత్రుని వద్ద, ఈ నిషేధం లేదని చెప్పారు. పదకొండవ శతాబ్ది నాటికి, ఆల్బెరూనీకి శూద్రుల, సైశ్యుల స్థాయిలో ఎక్కువ భేదం కన్పడలేదు. పూర్తిగా వ్యవసాయ ప్రధానమైన సమాజం ఏర్పడటం, తద్వారా రాజ్యాలు యుద్ధాల ద్వారా పెంపొందే క్రమంలో, అనేక జాతుల, కులాల ప్రజలను 'ఆర్య' సమాజ నిర్మాణంలో కల్పుకోవాల్సొచ్చింది. ఈ ప్రక్రియ నూతన కులాల ఆవిర్భావానికి దారితీసింది. అంతేకాకుండా, పెద్ద రాజ్యాల ఏర్పాటు, వ్యాపారాభివృద్ధి, నాణేల వితరణ, పట్టణాల పెరుగుదల, వృత్తి పనివారల పనికి ప్రోత్సాహం పెంపొందటానికి అవకాశమేర్పడింది. వృత్తి పనులలో వచ్చిన విభజన, శూద్రులలో విభిన్న కులాల పెరుగుదలకు దారితీసింది. అంతేకాక, ధర్మశాస్త్రాలు, ఇరవైనాల్గు సంకర వర్ణాలను కూడా

BRAOU

పేర్కొనటం, ఈ కులాల పెరుగుదలను సూచిస్తూంది. అనులోమ, ప్రతిలోమ వివాహాలు ఈ సంకర వర్ణాల ఆవిర్భావానికి దారితీశాయి. మను ఇలాంటి అరవైనాల్గు సంకర వర్ణాలను పేర్కొన్నాడు. అయితే, మను పేర్కొనే వర్ణాలను, సంకర వర్ణాలుగా కాక, అటవీ జాతులుగా, నూతన ప్రాంతాల ఆక్రమణలో కలిసిన ప్రదేశాల ప్రజలుగా, గమనించాలి.

ఆర్.యస్. శర్మగారు బ్రాహ్మణులకు చేసిన గ్రామ, భూదానాలు కూడా ఆటవిక జాతి ప్రజలను వర్ణక్రమంలో కల్పుకోవటానికి, వారిపై ఆధిపత్యం నెలకొల్పటానికి చేయబడ్డాయని తెల్పుతున్నారు. కనుక, నూతన జాతుల ప్రజలను వారివారి అలవాట్లు, వృత్తిని దృష్టిలో ఉంచుకొని, వారిని శూద్ర వర్ణంలో ఎక్కువగా కల్పుకోవటం జరిగింది. శూద్రులే ఉత్పత్తిదారులు, యోధులు (warriors) అవటం వలన, ఎక్కువ విభజన వారిలో జరిగింది. వ్యవసాయ కులాలు, వృత్తిపనివారల కులాలే కాక, అగ్ర వర్ణాలకు దగ్గరగా వుండి, అగ్ర శూద్రులుగా, యుద్ధం, పాలనాపరమైన వృత్తుల ద్వారా కూడా, విభజన జరిగింది.

ప్రముఖ దక్షిణ భారత చరిత్రకారుడు కె. ఎ. నీలకంఠ శాస్త్రి (K.A. Nilakanta Sastry, *A History of South India,* P. 34) ప్రకారం, దక్షిణ భారతదేశంలో ఎప్పటికప్పుడు సైనికావసరాలకు, గిరిజనులు, ఆటవిక జాతులను చేర్చుకోవటం జరిగేది. ఈ రకంగా సైన్యంలో చేరిన వారి సామాజిక స్థాయి, శూద్ర వర్ణంలో కల్పించబడింది. వారు ఆర్థికంగా, సామాజికంగా, వర్ణ వ్యవస్థలో ఒక స్థాయిని పొందారు. ఈ విధంగా చేరిన జాతులు తమ తమ స్థాయిని బట్టి, శూద్ర వర్ణంలో మరింత వర్గీకరణను (further gradation) తీసుకురావటం జరిగింది. ఇంతేకాక, యుద్ధాల ద్వారా రాజ్య విస్తీర్ణం జరిగినప్పుడు, అనేక మంది ఒక ప్రాంతాన్ని వదిలి, మరో ప్రాంతంలో స్థిరపడాల్సి వచ్చేది. అట్టి సందర్భాలలో వారు అవలంబించిన వృత్తి ద్వారా, కుల నిర్మాణంలో వారికి స్థాయి కల్పించబడేది. ఈ రకంగా, ఆర్థిక, సామాజిక మార్పులు కుల వ్యవస్థ విస్తీర్ణానికి దారితీశాయి. తమిళనాడులో శూద్ర కులంలో దక్షిణ, వామ కులాలుగా విభజన జరిగింది. అయితే, దీని పుట్టుపూర్వోత్తరాలు అంతగా తెలియవు. వారి మధ్య వివాదాలు కూడా ఎక్కువే.

మొదటి కులోత్తుంగుని కాలంలో, సంకర కులాలు అవలంబించాల్సిన వృత్తుల గురించి, శాసనాలలో పేర్కొనబడింది. ఒక గ్రామానికి చెందిన భట్టులు (బ్రాహ్మణులు) ధర్మశాస్త్రాలనుసరించి, అనులోమ వివాహం ద్వారా ఏర్పడిన రథకారులు, వాస్తు (architecture), రథాల నిర్మాణం, యజ్ఞాలకు కావాల్సిన వస్తువుల నిర్మాణం, గోపురాల నిర్మాణాన్ని, ఆచరించాలని చెప్పబడింది. (K.A. Nilakanta Sastri, *A History of South India.* p. 39.) కొన్ని సమయాలలో కులాల హక్కుల (Privileges)ను రాజు క్రమబద్ధం (regulate) చేయాల్సొచ్చేది. దక్షిణ కొంగు దేశానికి చెందిన రాతి తాపీలు (Stone masons) తమ గృహాలలో వేడుకలకు శంఖం ఊదటం, మద్దెల వాయించటం, గంధం వాడటం, వారి ఇళ్ళ గోడలకు పూత (plastering) వేసుకోవటం వంటివి చేసుకోవచ్చని, శాసనంలో తెలియజేయబడింది. (K. A. N. Sastri. *Ibid).* అలాగే, ఒక కొండోజ అనే మంగలి నదాశివ, రామరాయలను మెప్పించి, భూమి బాడుగ (land rent), నిర్బంధ చాకిరి (forced labour) తమ కులపు వారికి లేకుండా చేసుకొన్నట్లు, శాసనాల్లో చెప్పబడింది. వారి కత్తులు, కత్తెరలు, అద్దాలు మొదలగు పరికరాలు శాసనాలలో చెక్కబడ్డాయి.

పైన చెప్పబడిన అంశాలను బట్టి, రథకారులు తమ గృహాలలో జరిగే వేడుకల సందర్భాలలో ఉపయోగించే వాద్యాలు, గంధం వాడకం వంటివి కూడా, రాజు అనుమతిస్తేనే ఉపయోగించాలని,

BRAOU

వీటి గోడలకు పూత కూడా, వారు అంతకు పూర్వం లేకుండా బ్రతకాల్సి ఉండేదని తెలుస్తూంది. అంతకాకుండా, మంగలివారు నిర్బంధ చాకిరి (Forced labour)ని కూడా చేసేవారని, రాజు వారిని ఆ పని నుండి విముక్తి చేసిన సందర్భాలు కలవనీ తెలుస్తూంది.

భారతదేశం లోని ఉత్తర, దక్షిణ, మిగతా అన్ని ప్రాంతాలలో, కులాన్ని బట్టి ఆహార, వివాహ పద్ధతులుండేవి. కొత్తగా ఏర్పడ్డ కులాలు తమ తమ వృత్తులను బట్టి, వంశపారంపర్యంగా తమ జాతి కట్టుబాట్లను బట్టి, తమ జీవనాన్ని క్రమబద్ధం (regulate) చేసుకొన్నట్లు కనబడుతూంది. ఇది నేటి దాకా కొనసాగుతూనే ఉంది. కొంత కొత్తదనం, కొంత పాతదనంతో కూడుకొని, ఒకరిపై ఒకరి ఆధిపత్యంతో, ఈ కుల వ్యవస్థ కొనసాగుతోంది.

2.4.1 కుల వ్యవస్థ నిర్మాణ సిద్ధాంతం, ఆచరణ

వృత్తిలో నిపుణత (Specilization of labour) గ్రామాలలో ఉప కులాల పెరుగుదలకు దారితీసింది. గ్రామ ప్రజలు అష్టాదశ కులాలవారుగా చెప్పటం, శాసనాలలో కనబడుతూంది. ఈ రకమైన కులాల పెరుగుదల, ఏ కులానికి ఆకులం వృత్తిని కొనసాగించటం ద్వారా, ప్రత్యేక వ్యవస్థాపరమైన విధేయతల (Separate Organisational loyalties) ను తగ్గించింది. క్రమంగా, ఈ కులాలు ఒక రకమైన వేర్పాటుతనాన్ని (Exclusiveness) పాటించాయి. ఏ కులం పంచాయత్ ఆకులానికి, ఏ కుల ధర్మం ఆ కులానిది, చివరికి ఏకుల న్యాయం ఆ కులానిదిగా ఏర్పడింది.

బ్రాహ్మణులు ఎక్కువ ఒంటరితనాన్ని (aloofness) పాటించటం జరిగింది. బ్రాహ్మణ ధర్మశాస్త్రాలు కులాల నిర్మాణంలో వచ్చిన మార్పులను పేర్కొంటూ, ప్రాచీన ఆధారాలైన మను మొదలగు ధర్మశాస్త్రాలను పేర్కొంటూ, కుల నిర్మాణాన్ని ఎక్కువ స్వేచ్ఛానిరోధిత సంస్థగా (watertight organisation) చేయటానికి ప్రయత్నించాయి. ఈ ప్రయత్నంలో భాగంగా, మను ధర్మశాస్త్రం, యాజ్ఞవల్క్య స్మృతులపై అనేక భాష్యాలు (Commentaries) వెలువడ్డాయి. వాటిలో మేధతిథి, కుల్లుక (13వ శతాబ్ది) వంటి వారి రచనలకు ఎక్కువ ప్రాచుర్య మేర్పడింది. తిరిగి, ధర్మశాస్త్రాల చర్చ ద్వారా, అంతకు పూర్వమున్న అంశాలను అప్పటి పరిస్థితుల కనుగుణంగా మార్చటం జరిగింది.

అయితే, అప్పటి పరిస్థితులకు అనుకూలంగా, సంప్రదాయ రచనలకు విరుద్ధంగా కూడా, రచనలు సాగాయి. వాటిలో హేమచంద్ర (క్రీ.శ. 1089-1173) రచనలు ముఖ్యమైనవి. ఇతడు జైన మతావలంబి. తన రచనలలో సంప్రదాయాన్ని (orthodoxy) వ్యతిరేకిస్తూ, సామాజిక మార్పు ఒక మంచి పద్ధతిలో జరిగే విధంగా, శాసన నిర్మాణం (Legislation) జరగాలని సూచించాడు. బ్రాహ్మణులు తమకు తాము సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించుకొనే యత్నంలో, తమకంటే క్రింది కులాల నుండి వేర్పాటుతనాన్ని (aloofness) అవలంబించారు.

వైశ్యులు, క్షత్రియులు, బ్రాహ్మణులు చెప్పినట్లు కుల ధర్మానికి కట్టుబడ్డట్టు కనబడదు. అనేక మధ్య కులాలు ఈ కులాల కలయిక వల్ల ఏర్పడ్డట్టు కన్పడుతుంది. అయితే, ఆ కలయిక నూతన ఉప కులాల ఆవిర్భావానికి దారితీసింది. ఈ విధంగా, నాల్గు వర్ణాలలో విభజన అనేక ఉప కులాల పెరుగుదలకు దారితీసింది.

స్థూలం (Broad) గా, నాల్గు వర్ణాలలో విభజన, సిద్ధాంతపరంగా కన్పడినప్పటికీ, ఈ కులాలు అప్పటి సమాజ అవసరాలకు తగ్గట్టుగా రూపుదిద్దుకొని, తమ ప్రత్యేకతను నిలుపుకొన్నాయి.

BRAOU

విదేశీయులు కుల విభజన గూర్చి, ఏడు కులాలుగా ఉండటాన్ని పేర్కొనటం ఆసక్తికరం. అరబ్ రచయిత ఆల్ ఇద్రిసి (Al Idrisi) 12వ శతాబ్దంలో రాస్తూ, ఇండియాలో ప్రభువులు (Nobility), బ్రాహ్మణులు, సైనికులు (Soldiers), రైతులు (cultivators), చేతివనివారు (artisans), గాయకులు (singers), ఇంకా వినోదకు (entertainers)లను ప్రత్యేక ఏడు కులాలుగా పేర్కొన్నాడు.

దక్షిణ భారతదేశంలో కూడా వృత్తితో ముడిపడి కులాలు పెరిగినప్పటికి, పూర్తిగా, దృఢం (rigid) కాదు. నూతన ఆర్థిక మార్పుల కనుగుణంగా, కుల వ్యవస్థలో మార్పు జరిగింది. రెండు ముఖ్య లక్షణాలైన క్రమానుగతశ్రేణి (hierarchy), ఇతర కులాల వారితో వివాహ నిషేధం (endogamy), కులాన్ని అన్ని కాలాలలో అంటిపెట్టుకొని ఉన్నాయి.

మూడు, దక్షిణ భారత దేశంలో బౌద్ధ, జైన మతాల వ్యాప్తి, దక్షిణ భారతదేశంలో బ్రాహ్మణ సామాజిక వ్యవస్థ (Brahmanical social order) కు కొంత విఘాతాన్ని కల్గించినప్పటికి, తర్వాతి కాలంలో బ్రాహ్మణ సామాజిక వ్యవస్థ మరల రూపుదిద్దుకొంది. అయితే, అది ధర్మశాస్త్రాల ప్రకారంగా పూర్తిగా కొనసాగలేదు.

దశకుమార చరిత్రలో వింధ్యాటవీ ప్రాంతంలో బ్రాహ్మణులు బందిపోట్లుగా స్థావరాన్ని ఏర్పర్చుకొని, కిరాటులుగా వర్తించటం చెప్పబడింది. అయితే, బహుళంగా బ్రాహ్మణులు సమాజంలో గౌరవనీయ స్థానాన్ని పొందారు. ఇత్సింగ్ బ్రాహ్మణులు గౌరవనీయ కులమని, వారు ఓంటరిగా (aloof) గా ఉంటారని (They do not, when they meet in a place, associate with other three castes, and the mixed classes have still less intercourse with them")* పేర్కొన్నాడు.

వైశ్యుల స్థితి శూద్రుల కంటే ఎక్కువ మెరుగైనది కాదు. శూద్రులు తమ తమ వృత్తిపరంగా, ఆర్థిక స్థితిని బట్టి, ఉప కులాలుగా విభజింపబడినారు. ఇంకా వారు పాలనా యంత్రాంగంలో ముఖ్య పాత్ర వహించి, అగ్ర కులాలుగా చలామణి లోకి వచ్చారు. వారి కులాల పేర్లు కూడా, వారి వారి అధికారిక పదవుల ననుసరించి ఉన్నాయి. ఆంధ్రలో 'రెడ్డి' అనే పదం, కర్ణాటకలో 'గవుండ' అనే పదం, మొదటి గ్రామాధికారికి వర్తించి, క్రమేణా కులంగా ఏర్పడింది. దక్షిణ భారతదేశంలో మొదటి నుండి క్షత్రియ వర్ణం లేనందున, ఇక్కడ క్షత్రియేతరులు, ముఖ్యంగా శూద్రులకు, తొలి మధ్యయుగంలో పాలకులుగా వ్యవహరించే అవకాశం కల్గింది.

2.4.2 కుల నిర్మాణం : విద్య

కుల నిర్మాణం విద్యతో ముడిపడి వుంది. బ్రాహ్మణీయమైన సంస్కృత విద్య, మతపరమైన విద్యగా రూపొందింది. ఈ విద్యకు అగ్ర కులాలైన క్షత్రియ, వైశ్యులకు అర్హత కల్గినప్పటికి, ఎక్కువగా బ్రాహ్మణులకు మాత్రమే పరిమితమైంది. ఈ విద్యకు పాలకుల పోషణ, భూదానాల ద్వారా లభించింది.

పెద్ద గ్రామాలలో దేవాలయాలే విద్యాలయాలుగా వ్యవహరించాయి. ఈ దేవాలయాలకు భూదానాలు చేయబడేవి. ఉన్నత విద్యా సంస్థలుగా వైష్ణవ, శైవ మఠాలు వ్యవహరించేవి. వీటికి కూడా భూదానాలు చేయబడేవి. ఈ విద్య కేవలం జ్ఞాపక శక్తిని పెంపొందించేదిగా మాత్రమే వుంది. కానీ, తార్కికత (reasoning)ను పెంపొందించేదిగా లేదు. కనుకనే, అప్పటి గ్రంథకారులు సాంకేతిక విద్యను నిరసించటం జరిగింది.

* Foreign Notices, P. 113 taken from *Comprehensive History of India, Vol. III. Part II.*, P. 983.

వృత్తిపనివారు తమ తమ ప్రత్యేక విద్యలను కుటుంబంలో నేర్చుకొనటం, బాల్యం నుండే జరిగేది. ప్రామాణిక గ్రంథాల అధ్యయనాన్ని తమ శ్రేణులలో కల నిపుణుల వద్ద శిక్షకు (apprentice)లుగా నేర్చుకొనేవారు. ఈ విద్య వృత్తి పని అభివృద్ధికి మాత్రమే పరిమితమైంది.

బౌద్ధ మఠాలలో కూడా, విద్య మతపరంగా మారింది. ప్రాచీన బౌద్ధ విశ్వవిద్యాలయాలైన నలందా వంటి విశ్వవిద్యాలయాలు, తురుష్కుల చేతిలో విధ్వంసానికి గురికావటంతో, బౌద్ధ విద్యాలయాలు పతనం చెందాయి. పశ్చిమ భారతదేశంలో జైన విద్యాలయాలు వ్యాపారస్తుల పోషణలో ఉండేవి.

రాజకీయంగా భారతదేశం చిన్న చిన్న రాజ్యాలుగా విభజనకు గురికావటం, ఒక రకంగా ప్రాంతీయ, సంస్కృత భాషల అభివృద్ధికి దారితీసింది. ప్రాంతాయ భాషలలో అధ్యయనం, రచనలు క్రమేణా వూపందుకున్నాయి. అయినా, లౌకిక, సాంకేతిక విద్యలు అంతగా పోషణ పొందలేదు.

2.5 : అస్పృశ్య కులాల బహుళీకరణ

ఇప్పటి వరకూ చెప్పబడినదంతా, కుల సమాజం గురించి. ఈ సమాజానికి వెలుపల కొన్ని జాతుల వారిని ఉంచడం, వారిని అస్పృశ్యులుగా చూడటం జరిగింది. ఈ సమాజం వీరిని కుల విధానం వెలుపల ఉంచి, వీరిచే హీనమైన, మురికి పనులను చేయించేది. ఇది చాతుర్వర్ణ వ్యవస్థలో లేని వర్గం. ఇది పంచమ కులం.

అన్ని దేశాల నాగరికతలలోనూ, దోపిడి చేసే విధానాలు ఉండేవి. ముఖ్యంగా ప్రాచీన సమాజాలలో బానిస విధానం (Slavery) రోమ్, గ్రీక్ నాగరికతలలో అతి దారుణంగా ఉండేది. అలాగే బానిస విధానాని కంటే కొంచెం మెరుగ్గా, ఐరోపా దేశాలలో మధ్య యుగాలలో సేద్య బానిసత్వం (serfdom) ఉండేది. అయితే, కుల వ్యవస్థే కాక, మన దేశంలో ఎక్కడా లేని మరో దురాచారం, అంటరానితనం లేదా, అస్పృశ్యత కూడా పాటించబడింది. ఇది మానవ జాతికే కళంకప్రాయమైంది.

ఈ అస్పృశ్యత మన సమాజంలో ఎలా మొదలైంది? అస్పృశ్య కులాలలో విభజన, ఇత్యాది విషయాల గూర్చి, ఇప్పుడు తెలుసుకుందాం.

అస్పృశ్యత పుట్టుక గురించి రాస్తూ, వివేకానంద్ ఋ అది వేద కాలంలో లేనట్లు తెలియజేస్తున్నాడు. తర్వాతి కాలాల్లో అస్పృశ్యులుగా పేర్కొనబడ్డ చండాలురు, వేద కాలంలో ఒక ఆటవిక జాతిగా పేర్కొనబడటం జరిగింది. మరి వేద కాలానికి చెందిన వాజపనేయి సంహితలో పురుష మేధం కావింపబడిన నూట ఎనభైనాల్గు నుండి జాబితాలో, చండాలురు, నిషాదులు, పౌల్కస, కిరాట, పవుర్కాశ, వంటి జాతులు పేర్కొనబడ్డాయి. అయితే, ఉపనిషత్తుల కాలానికి వారి స్థితి దిగజారినట్లు తెలుస్తూంది. చాందోగ్యపనిషత్‌లో వారి పుట్టుక, మలినమైనదిగా చెప్పబడుతోంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులది రమణీయమైన పుట్టుక (రమణీయ గర్భం నుండి జన్మించిన) అని, చండాలురు 'కపూయామ్' అంటే మలినమైన గర్భం నుండి జన్మించారని చెప్పబడుతోంది. చండాలురు మొదలగు వారు శూద్రుల వలె, విశ్వపురుషుని పాదాల నుండి కూడా పుట్టలేదు. అయితే, ఉపనిషత్తుల కాలంలో, వారిని అస్పృశ్యులుగా పేర్కొనలేదు. మరో చాందోపనిషత్‌లో కూడా వారి స్థితి, సంస్కారపరం (internal)గా, సంస్కృతీపరంగా, సామాజికంగా, దైన్య స్థితిలో, అధమ స్థితిలో ఉన్నట్లు తెలుస్తూంది.

BRAOU

ధర్మసూత్రాలలో (బౌద్ధాయన, గౌతమ, వశిష్ఠ) బ్రాహ్మణుని చంపినా, లేదా బంగారాన్ని దొంగిలించినా, తర్వాతి జన్మలో బ్రాహ్మణుడే చండాలుడుగా పుడతాడని చెప్పబడింది. అంతేకాక, ధర్మశాస్త్రాల ప్రకారం బ్రాహ్మణ స్త్రీకి, శూద్ర పురుషునికి జన్మించిన సంతతి చండాలురని, వీరు కుక్కలతో, కాకులతో సమానులని పేర్కొనటం జరిగింది. ఆపస్తంబ ధర్మశాస్త్రంలో వీరిని పేర్కొనటం జరిగింది. ధర్మ సూత్రాలలో చండాలురను మైలపరచే వ్యక్తులుగా చూడటం జరిగింది. వారిని అంటుకుంటే వస్త్రాలతో స్నానం చేయాలని చెప్పబడింది. చండాలురతో మాట్లాడినా, చూసినా, అంటుకున్నా, మలినంగా భావించి, వాటికి శుద్ధి ప్రక్రియలు పేర్కొనబడ్డాయి. వీరితో ఏవిధమైన సంబంధమైనా, నిషేధింపబడింది. ఈ నిషేధాల ద్వారా వారిని దూరంగా ఉంచటం జరిగింది. గృహ్య సూత్రాలలో కూడా, చండాలురను నీచంగా చూడటం జరిగింది.

కౌటిల్య ధర్మశాస్త్రంలో చండాలుర నివాసాలు గ్రామాల బయట నిర్దేశింపబడ్డాయి. ఈ రకంగా వారు ఆర్య సమాజంలో కలవకుండా దూరంగా ఉంచబడ్డారు. ఆర్. యస్. శర్మగారి ప్రకారం, అస్పృశ్యత మౌర్య యుగానికి ముందు పుట్టింది. ధర్మశాస్త్రాల కాలంలో అంటరానితనం, అంటరాని జాతుల పెరుగుదల కన్పడుతూంది. 'అస్పృశ్య' అనే అంటరానితనాన్ని తెలియజేసే పదం, విష్ణు ధర్మశాస్త్రంలో ప్రథమంగా పేర్కొనటం జరిగింది.

మను పదిహేను హీన జాతులను అంటరానివారుగా పేర్కొన్నాడు. అంటరాని జాతులకు 'అంత్య', 'అంత్యజ', 'వాహ్య', 'హీన' అనే పదాలు వాడబడ్డాయి. ఈ పదాలు చండాల నిషాడ, వాహ్య, పాండు సోపాక, వైదేహ, సోపాత మొదలైన జాతులకు వాడబడ్డాయి.

మూడు, ఆరు శతాబ్దాల మధ్య కాలంలో అంటరానితనం, అంటరాని జాతుల పెరుగుదల జరిగినట్లు, వివేకానంద ఝా (Vivekanand Jha, "Chandala and the origin of untouchability" *IHR Vol. XIII Nos 1-2*, p1-36). తెలియజేస్తున్నాడు.

ధర్మశాస్త్రాల ప్రకారం (గౌతమ, బౌద్ధయాన, ఆపస్తంబ, మొదలైన) అంటరాని జాతులు ప్రతిలోమ వివాహాల ద్వారా పుట్టినట్లు, అంటే శూద్ర పురుషునికి, బ్రాహ్మణ స్త్రీకి జన్మించేవారు నిషాదులని, అదే విధంగా క్షత్రియ స్త్రీకి, శూద్ర పురుషునికి జన్మించినవారు క్షత్వలని పేర్కొనబడింది. అనులోమ వివాహాల ద్వారా కూడా, అంటే అగ్ర వర్ణ పురుషుడు, శూద్ర స్త్రీకి పుట్టిన సంతతి కూడా, సంకర వర్ణాలకు దారితీసినట్లు పేర్కొనబడింది. అయితే, ఆర్. యస్. శర్మగారి *(Sudras in Ancient India)* ప్రకారం, సంకర వర్ణాలుగా పేర్కొనబడ్డ కులాలు, ఆటవిక జాతులను వర్ణ క్రమంలో చేర్చుకోవటాన్ని తెలియజేస్తాయని, సంకర వర్ణాలు కావని చెప్తూ, ఈ జాతులు తమ తమ భాషలను కల్గి ఉండటం, దానికి తార్కాణంగా పేర్కొనడమైంది. అయితే, మిశ్రమ కులాలు గూడ లేకపోలేదని, వారు తెలియజేస్తున్నారు.

ముఖ్యంగా చండాలురు క్రూరులుగా, శవాలను దహనం చేసేవారిగా, ఉరితీసేవారిగా, కాటికాపరులుగా పేర్కొనడం జరిగింది. వారు చేసే పనులు క్రూరంగా, నీచంగా చూడబడి, వారి పట్ల ద్వేషాన్ని పెంచాయని, శవాలను దహనం చేయటాన్ని నీచంగా, అశుభ్రంగా చూడటం ద్వారా, అస్పృశ్యత పెరిగిందని చరిత్రకారులు చెప్తున్నారు. అయితే, ఆ అపరిశుభ్ర పనులు వారు చేయకపోతే, మిగిలిన వారికి శుభ్రత ఎక్కడది?

BRAOU

ధర్మశాస్త్రాలలో చండాల, నిషాద, వేణ, రథకార, పుక్కుస, క్షత్ర, మాగధ, కుక్కుటక, మాతంగ, ఉగ్ర మొదలగు వెనుకబడ్డ ఆటవిక జాతులను, మిశ్రమ కులాలుగా, అంత్యజులుగా పేర్కొనటం జరిగింది. అయితే చండాలురు ఉరితీసేవారిగా, కాటికాపరులుగా, విషాదులుగా, చేపలు పట్టేవారిగా, మేడ, ఆంధ్ర, మడ్గ, చుంచు జాతులు, లేక క్రూరమృగాలను వేటాడేవారుగా, క్షత్ర, ఉగ్ర, పుక్కుస జాతుల, లేక ఎలుకల వంటి జంతువులను వేటాడే వారిగా పేర్కొనటం, వారు వెనుకబడ్డ (aboriginal), లేక ఆటవిక జాతులవారని, వారు గ్రామాల బయట నివసించేటప్పుడు అవే పనులను చేసేవారని తెలుస్తూంది.

ఈ రకంగా అనేక వెనుకబడ్డ జాతుల (aboriginal tribes)ను అంత్యజులుగా చూడటం జరిగిందని చరిత్రకారులు పేర్కొంటున్నారు. వీరి సంఖ్య రానురాను పెరిగింది. అమరకోశంలో మహిషులనే నూతన జాతిని, అస్పృశ్యులుగా పేర్కొనటం జరిగింది. ఈ గ్రంధం ప్లవ, వాకిర్తి, జనాంగ మొదలగు వాటిని కూడా అస్పృశ్యులుగా పేర్కొంది. డొంబులనే ఆటవిక జాతి గుప్తుల కాలానంతరం అస్పృశ్యులయ్యారు. పరాశర, అత్తి, ప్రకారం, రజకులు, చర్మకారులు, నటులు, చురుడులు, కైవర్తులు, భిల్లులు, మేడలు, అంత్యజులుగా పేర్కొనబడ్డారు. (K.V. Rangaswami Aiyangar, 'Some Aspects of the Hindu View of Life According to the Dharma Sastra', quoted in R.S. Sharma, *Sudras in Ancient India*,p. 229) అయితే, వీరిలో అందరూ అస్పృశ్యులు కారు.

పాళి గ్రంధాలలో కూడా, చండాలురు, నిషాదులు, వేణ, రథకార, పుక్కుస జాతులను నీచకులాలుగా పేర్కొనటం జరిగింది. పాణిని, చండాలురు, మృతపులు, గ్రామాల బయట నివసించాలని ఆదేశించాడు. జాతక కథలలో కూడా చండాలురు నీచ మానవులుగా పేర్కొనటం జరిగింది. శబరులు, పులిందులు, ద్రవిడులు, కళింగులు, గవుడులు, గంధారులు మొదలగు జాతులతో, వీరిని పేర్కొనడం జరిగింది. అయితే, వీరందరూ అస్పృశ్యులు గారు.

బౌద్ధ గ్రంధాల ప్రకారం " A fool, should he become a human being after the lapse of a very long time comes into one of the low stock-candalas, nisadas, venas, rathakaras, pukkusas, he is reborn to a life of vagrancy, want, penury, scarcely getting food and drink, for his stomach or clothes to his back." (See R.S. Sharma, *Ibid*, p. 145), అంటే, పైన పేర్కొన్న జాతుల దైన్య స్థితిని ఈ గ్రంధాలు తెలియజేస్తున్నాయి.

ధర్మశాస్త్రాల ప్రకారం, చండాలురు మిగతావారు వదలివేసిన ఆహారాన్ని తీసుకోవాలని, శవాలపై వుంచబడే వస్త్రాలను ధరించాలని, వారు గ్రామాలలో, లేదా పట్టణాలలో సంచరించే ముందు, వారు వస్తున్నట్లు శబ్దం చేయాలని, అప్పుడు అగ్ర కులాలు వారికి దూరంగా తొలిగిపోతారని చెప్పబడింది.

చండాలుర దైన్య స్థితి, వారు చిరుగు గుడ్డలతో మురికిగా వుండి, ఇతరులు ఇచ్చే ఆహారం మీద ఆధారపడటంలో కన్పడుతుంది.

అస్పృశ్యులలో జరిగిన బహుళీకరణ, ధర్మశాస్త్రాల కాలం నుండి కొనసాగుతూనే వచ్చింది. ముందు, వేటాడే ఆటవిక జాతులు అస్పృశ్యులైతే, రానురాను నటకులు, దొమ్మరి వారు, లేక డొంబులు, మొదలగు జాతులు కూడా అస్పృశ్యులయ్యారు. హ్యూయాన్ త్సాంగ్ ప్రకారం, కసాయిలు, చేపలు పట్టే వారు, నటకులు, కాటికాపరులు, ఊడ్చేవారు, వారి నివాస స్థానాలను గ్రామాలకు, పట్టణాలకు దూరంగా నిర్దేశింపబడిన ప్రదేశాలలో కల్గివుండేవారని తెలియజేస్తున్నాడు. అల్బెరూని ఉత్తర, పశ్చిమ

BRAOU

భారతదేశ హిందువులు, ముస్లింలను అశుభ్రులుగా పరిగణించినట్లు తెల్పుతున్నాడు. అయితే, వారిని అంటరానివారిగా చూడ లేదు.

అయితే, ఈ అస్పృశ్యులు బౌద్ధంలో కూడా నీచంగా చూడబడ్డారు. బుద్ధుడు అంగుళిమాలి వంటి వారికి బౌద్ధంలో స్థానం కల్పించినా, బౌద్ధ గ్రంథాలలో అస్పృశ్యులను నీచ మానవులుగా పేర్కొనటం జరిగింది. సద్ధర్మ పుండరీక అనే గ్రంథంలో, మహావాస్తు అనే గ్రంథంలో, ఈ రకంగా చెప్పబడింది. "Buddha or the Bodhisatva shall have nothing to do with the candalas, Kankkitikas (poulterers), Samkarikas (pork-butchers), Saundikas (sellers and vendors of spirituous liquors), mamsabas (Butchers), manstikas (boxers), nata-nartakas (actors and dancers), hallas and mallas (wrestleres)". వారు అవలంబించిన వృత్తులను క్రూరతకు, అశుభ్రతకు తార్కాణంగా తీసుకొని, ఈ విధంగా చెప్పబడింది.

అయితే, ఈ విధంగా సభ్య సమాజానికి దూరంగా ఇతరుల శుభ్రత కోసం తాము అశుభ్రంగా జీవించిన అస్పృశ్యులు, తమ నిత్యావసరాలైన తిండి, గుడ్డలకు ఇతరుల నాశ్రయించాల్సి వుండేది.

అంటరాని వ్యక్తి కనపడినా, మాట్లాడినా మలినమే. ఉద్దేశపూర్వకంగా అతడు అగ్ర కుల వ్యక్తిని స్పృశిస్తే, అతనికి మరణ దండనే శిక్షగా విధించబడేది. అస్పృశ్యత కేవలం శుద్ధ, అశుద్ధ అనే సూత్రాలపైనే కాకుండా, ఆర్థికపరమైన అసమానతను అవకాశంగా చేసుకొని, స్వేచ్ఛగా మానవ శ్రమను దోచుకొన్న పద్ధతి. వీరు వ్యవసాయ కూలీలుగా వాడబడ్డారు.

2.6 : సంగ్రహంగా

కుల వ్యవస్థ మన సాంఘిక జీవనాన్ని విభజించి, క్రమానుగత ఆధిపత్యాన్ని (hierarchy) పటిష్టం చేసింది. ఎక్కువ కులాలు, తక్కువ కులాలుగా జరిగిన ఈ విభజన, అనేక దురాచారాలకు దారితీసింది.

తొలి వేద కాలంలో వున్న వర్ణ విభజన, కేవలం సిద్ధాంతపరమైంది మాత్రమే. తర్వాతి కాలంలో, ప్రతి వర్ణంలో అనేక జాతులు వారి వారి స్థాయిని బట్టి, కులాలుగా చేర్చబడ్డాయి. ఇది కులాల పెరుగుదలే కాకుండా, ఆర్థికాభివృద్ధి, పట్టణ నాగరికత, అనేక నూతన కులాల ఆవిర్భావానికి దారితీసింది. వర్ణాలు జాతులుగా, కులాలుగా మారాయి.

ప్రతి జాతి తన ప్రత్యేక లక్షణాలను, ఆచారవ్యవహారాలను అదే విధంగా పాటించటం ద్వారా, ఆ కుల సంస్కృతి ఏర్పడింది. ఏ జాతి ఆ జాతి లోనే వివాహం చేసుకోవటం ద్వారా, ఇది కొనసాగింది. అయితే, ఈ జాతులు కూడా ఎప్పుడూ ఒకే విధంగా లేవు. మారుతున్న సమాజ పరిస్థితుల కనుగుణంగా, ఈ జాతులలో ఉప కులాలు ప్రత్యేకమైన వృత్తులను అవలంబించడం ద్వారా ఏర్పడ్డాయి.

ధర్మశాస్త్రాలలో చెప్పిన ప్రకారం, కులం అంత దృఢం (rigid)గా లేదని మనం తెలుసుకున్నాం. వ్యత్యాసాలను అవలంబించినప్పటికి, మార్పు లేని వ్యవస్థను మాత్రం ఏర్పర్చ లేదు. అన్ని వర్ణాలలో విభజన, వారు అవలంబించిన వృత్తిని బట్టి ఏర్పడింది. అయితే, కేవలం వృత్తే కాకుండా, పుట్టుక కూడా కులాన్ని నిర్దేశించింది.

BRAOU

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు వచ్చినప్పటికి, అవి కేవలం కొన్ని మార్పులను తెచ్చాయికాని, పూర్తి వ్యవస్థను కూలద్రోయ లేదు. కుల వ్యవస్థలో ఒకసారి వచ్చిన మార్పులు కొనసాగుతూవచ్చి, ధర్మశాస్త్రాలలో చెప్పబడిన అంశాలు, ప్రామాణికంగా తొలి మధ్యయుగం దాకా భావింపబడ్డాయి. శూద్రులు రాజులైనప్పుడు కూడా, సిద్ధాంతపరంగా వారిని వర్ణాశ్రమ ధర్మాలను రక్షించే వారిగా చెప్పుకోవటం జరిగింది. అయితే, ప్రయోజనాత్మక నైపుణ్యత (functional specialisation) పాలనలో, ఉత్పాదనలో ఉన్న వర్ణాలలో, పెరుగుదలను తెచ్చింది. అయితే, ఉత్పాదనలో ఉన్న శూద్ర కులాలలో, ఉప కులాల ఏర్పాటు అన్ని వర్ణాల కంటే ఎక్కువగా జరిగింది.

భూమిపై హక్కునేర్పర్చుకున్న కులాలకు, శూద్రులలో కూడా అగ్ర కులాలుగా ఏర్పడే అవకాశం కల్గింది. తొలి మధ్యయుగంలో తిరిగి ధర్మశాస్త్రాలను అప్పటి వ్యవస్థకు అనుకూలంగా రాయటం, ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయటం, ఆ గ్రంథాలకు వారు కలగజేసిన ప్రాధాన్యతకు, అగ్ర కులాల శాసనబద్ధత (legitimacy)కు తార్కాణం. అయితే, కేవలం సిద్ధాంతాన్ననుసరించి కుల నిర్మాణం జరిగిందని చెప్పలేం. కాని, అన్ని కులాలు నాల్గు వర్ణాలలో ఉప కులాలుగా చూడబడ్డాయి. శూద్రులు క్షత్రియ స్థాయని చెప్పుకోవటం జరిగింది. అయితే, వారి పుట్టుక (origin) ద్వారా, కులాన్ని నిర్ధారించటం జరిగింది. కేవలం ఆర్థిక మార్పులు, అంటే వృత్తిపనులు మొదలైనవే కాక, నూతన సమూహాలు, అంటే విదేశీయులు, ఆటవిక జాతులు, కుల వ్యవస్థలో లీనం కావటం ద్వారా కూడా, కుల విభజన పెరిగి, కులాల సంఖ్య పెరిగింది.

కులాల పెరుగుదలతోపాటు, ఆర్థికంగా మెరుగైన కులం, సామాజికంగా ఉన్నత స్థాయిని అర్హతగా (claim) కోరటం జరిగింది.

గ్రామాలలో కూడా చేసే పనిని బట్టి, ఉప కులాలు ఏర్పడ్డాయి. గ్రామవాసులు సాంప్రదాయికంగా (traditional) అష్టాదశ ప్రజలుగా, అంటే పద్దెనిమిది కులాలుగా విభజింపబడినట్లు తెలుస్తూంది. అయితే, ఈ సంఖ్యను మించిన కులాలు ఉన్నట్లు, శాసనాలలో కన్పడుతూంది. బ్రాహ్మణులు ఎక్కువ వేర్పాటుతనాన్ని (aloofness) అవలంబించారు.

కుల వ్యవస్థ విద్యా వ్యవస్థతో ముడిపడి వుండేది. ఏ కుల విద్యను ఆ కులంవారు పాటించగా, సంస్కృత అధ్యయనం అగ్ర కులాలలో, ముఖ్యంగా బ్రాహ్మణులలో ప్రాచుర్యాన్ని పొందింది. సంస్కృత అధ్యయనంపై ఆధారపడి, ప్రాంతీయ భాషల అధ్యయనం సాగింది. సంస్కృత గ్రంథాలే అన్ని ప్రాంతాలకు ప్రామాణికమయ్యాయి. ఈ విద్యకు పాలకుల పోషణ లభించింది.

శూద్రులు అవలంబించిన సాంకేతిక విద్య, వారు చేసే శారీరక శ్రమ, తక్కువగా చూడబడ్డాయి. అయినప్పటికి, పాలకులకు దగ్గరైన, పాలనలో ఉన్న శూద్రుల స్థితి, వారి సామాజిక స్థాయిని పెంచేదిగా వుంది. అంతేకాక, ఆర్థికంగా తమ వృత్తుల ద్వారా ఉన్నతిలోకి వచ్చిన కులాల సామాజిక స్థాయి కూడా, మిగతా వారికంటే అగ్ర స్థాయిలో వుంది. ఈ రకంగా సామాజిక చలనం ఒకవైపు పైకి సాగితే, మరోవైపు అట్టడుగు వర్గాల స్థితి మరింత దిగజారింది.

అందరికంటే అధమ కులాల వారిని అంత్యజులనేవారు. వీరు అపవిత్ర ఐదో సామాజిక స్థాయి (impure fifth social grade) లో వుండేవారు. వర్ణ వ్యవస్థకు బయట వుండేవారు. వీరు అనేక వదిలివేయబడ్డ పనులను చేసేవారు. వీరి సామాజిక స్థాయి అందరికంటే హీనమైందిగా ఉండేది. వీరు గ్రామాలు, పట్టణాల బయట జీవించేవారు. ఫాహియాన్ గ్రామాల బయట జీవించేవారని

BRAOU

తెలియజేస్తున్నాడు. వారు గ్రామంలోకి, లేదా పట్టణంలోకి ప్రవేశించేటప్పుడు, కర్రతో శబ్దం చేసే వారని, అలా చేయటం ద్వారా, అగ్ర కులాలవారు వారిని తప్పుకొనేవారని తెలియజేస్తున్నాడు. హ్యూయాన్‌త్సాంగ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "కటికివారు, చేపలు పట్టేవారు, దొమ్మరులు, ఉరితీసేవాళ్ళు, పాకీవాళ్ళ నివాస స్థానాలు గ్రామాలకు, పట్టణాలకు దూరంగా నిర్దేశింపబడిన ప్రదేశాలలో ఉండేవి". ఆల్బెరూనీ ఉత్తర, పశ్చిమ భారతదేశ హిందువులు, ముస్లింలను అపవిత్రులు (impure) గా పరిగణించినట్లు తెల్పుతున్నాడు. కాని, ఈ విధంగా అన్ని ప్రాంతాలలో చూడ లేదు.

అదే విధంగా మనదేశంలో బానిస విధానం కూడా ఉన్నట్లు, కొందరు చరిత్రకారుల అభిప్రాయం. వారి సామాజిక స్థాయి అంత్యజుల కంటే మెరుగైనది. యుద్ధ ఖైదీలు, అప్పుతీర్చలేని వారు, బాకీ తీర్చలేని బానిసలుగా చేయబడేవారు. అతి దరిద్ర అవస్థలో ఉన్నవారు, తమని తాము బానిసలుగా అమ్ముకొనేవారు. కరువుకాటకాల సమయంలో ఈ విధంగా జరిగేది. బానిసల పిల్లలు బానిసలై, అప్పచేసిన వారి పిల్లలు కొన్ని సందర్భాలలో బాకీ చెల్లించి, స్వతంత్రులయ్యేవారు. యజమాని ప్రాణాల్ని రక్షించిన బానిస కూడా స్వతంత్రుడయ్యేవాడు. స్త్రీబానిస యజమానికి సంతానాన్ని ఇవ్వగలిగితే, స్వతంత్రస్త్రీ అయ్యేది. నారద స్మృతిలో బానిస స్వతంత్రుడయ్యే పద్ధతి వివరించబడింది.

2.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్య యుగంలో కులాల పెరుగుదల ఏవిధంగా జరిగిందో చర్చించండి.

2. అస్పృశ్య కులాల బహిష్కరణను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త వ్యాఖ్యలను రాయండి.

1. తొలి మధ్యయుగంలో సంభవించిన నూతన సమూహాల ఆవిర్భావం, వర్గీకరణలను వివరించండి.

2. కుల వ్యవస్థ నిర్మాణ సిద్ధాంతం, ఆచరణను చర్చించండి.

3. కుల నిర్మాణం విద్యతో ఎలా సంబంధాన్ని కల్గివుంది?

2.8 : ఉపయుక్త గ్రంథాలు

G.S. Ghurye : **Vedic India**, Bombay, 1979.

R.S. Sharma : **Sudras in Ancient India**, Delhi, 3rd ed., 1990

R.S. Sharma : **Material Culture and Social Formations**, Delhi, 1983

Romila Thapar : **From Lineage to State**, Bombay, 1984.

Bruce Lincoln : **Priests, Warriors and Cattle : A Study in the Ecology of Religions**, Berkeley, 1981.

BRAOU

Suvira Jaiswal : "Studies in early Indian Social History : Trends and possibilities" in **1 HR Vol VI. Nos. 1-2;** "Stratification in Rigvedic Society : Evidence and Paradigms in **HR Volume. XVI., Nos 1-2 pp. 1 to 34**

Aloka Parashar : "The Foreigner as the "Other" in Early India" **in IHR Vol. XVI, Nos. 1-2 pp 109-129.**

R.N. Nandi : "Archaeology and the Rgveda" **in 1HR, Vol. XVI; Nos 1-2, pp. 35-79**

Vivekanand Jha : "Chandala and the Origin of Untouchability" **in 1HR Vol. XIII; Nos. 1-2, pp. 1-36.**

R.C. Majumdar, K.K. Dasgupta (ed) : **A Comprehensive History of India,** Vol. III, part. II.

Irfan Habib : **Caste and Money in Indian History.**

Vivekanand Jha : "Stages in the History of Untouchables" in **1 HR Vol.II. No. 1 (1975)**

B.R. Ambedkar : **The Untouchables,** Delhi, 1948

A.L. Basham (ed), : **A Cultural History of India.**

A.L. Basham : **The Wonder that was India,** London, 1954

Romila Thapar : **A History of India, Vol. I, Oxford, 1975.**

Uma Chakravarti : **Social Dimensions of Early Buddhism.**

Suvira Jaiswal : "Caste in the Sociol-Economic Framework of Early India", Presidential Address, Section I, **Indian History Congress, 38th Session, Bhuvaneshwar, 1977**

Do : "Some Recent Theories of the Origin of Untouchability : A Historiographical Assessment," **Indian History Congress, 39th Session, Hyderabad, 1978.**

D.N. Jha : "Social Change in Ancient India" **Economic and Political Weekly, XIV No. 35,** September, 1979. pp 1499 -1500

Vivekanand Jha : "From Tribe to Untouchable: The Case of Nisadas," in **Indian Society Historical Probings** (ed) R.S. Sharma & V. Jha.

S.V. Ketkar : **The History of Caste in India,** New York , 1909

D.D. Kosambi : **The Culture and Civilization of Ancient India in its Historical Outline,** London, 1965.

R.C. Majumdar : **Corporate Life in Ancient India,** Calcutta, 1922

BRAOU

2.9 : అనుబంధం

PROLIFERATION OF SERVILE AND PEASANT CASTES

The later Vedic texts speak of four varnas, a few non-Aryan tribals such as the Nisadas and Andhras, and of about a dozen craft groups. All these find place in the *purusamedha* described in the Yajus texts. The object of this sacrifice was to establish some kind of rapport between the patriarchal 'Aryans' living on cattle-rearing and plough-agriculture and matrilineal non-Aryans engaged in hunting and hoe- cultivation. The *purusmedha* was evidently a religious mechanism for bringing the divergent orders, occupations and non-Aryan peopics under one umbrella. But, these tribes and occupations did not assume the characteristics of caste in the brahmanical sense. Another device introduced in later Vedic times to absorb the non-Aryan peoples in the brahmanical fold was the theory of the *vratya*. Vratyas, as later explained by Kautilya and Manu, were originally, dvijas who came to be regarded as 'second class citizens' because of their deviation from *vrata* or vow. The Magadhas, originally a people who settled down in Magadha, belonged to this category, and their king appears as a *vratya* ruler in later Vedic texts. But, the *vratya* also included many other peoples. It was a package term used by the brahmanas to cover such tribal people in the eastern zone as lived on hoe-cultivation, producing some kind of primitive maize called *gavedhuka*,[1] which served as their food and the fodder of their cattle. They seem to have been a matrilineal people. Rudra, the god of animals, was the god of the *vratyas*, who knew neither ploughing nor trading. The *vratyas* were possibly the black-and-red ware people who used microliths and some copper implements in the pre-iron age in estern U.P., Bihar and Bengal, and lived on fish and rice. However, their material equipment does not suggest large settlements in the thickly forested areas of the Ganga basin. Evidently the *vratya* people consisted of several tribes such as the Nisadas, Punjisthas and others, whose names are not mentioned. Members of a clan headed by its chief may have lived together for six generations, and at a time they may have numbered 200 [2]. A clan was collectively admitted to later Vedic peasant society through the ritual known as *vratyastoma* and gradually it settled down to plough agriculture and developed as a caste. Some names mentioned in Manu may look back to much earlier times, but all this is speculative.

With the establishment of a full-fledged agrarian economy based on iron-plough agriculture, the 'Aryan' society went on expanding through conquests, and the problem of tribal acculturation assumed important dimensions in Pre-Maurya times when we find at least sixteen large territorial kingdoms in northern India inhabited by the standard four orders and numerous new tribes. The spread of iron technology in eastern U.P. and Bihar, the beginnings of trade and commerce, the use of coins and the rise of towns in the Ganga basin naturally gave rise to many crafts, whose practitioners has to be given place in the brahmanical social framework. Hence, the Dharmasutras evolved the theory of the *anuloma* and *pratiloma*, namely, the mixed castes

[1] K.P. Chattopadhyaya, *The Ancient Indian Contacts and Migrations* (Calcutta, 1970), p. 28.

[2] Ibid., pp. 25-26

B.R.A.O.U

formed as a result of miscegenation between men of the higher varnas and women of the lower varnas and vice versa. The number of such castes arose gradually. The Dharmasutras mention twenty-four mixed castes, and Kautilya specifies sixteen; all of whom except *vratya* are common to the Dharmasutra list, which raises the total number of mixed castes to twenty-five. Obviously the list does not include all the crafts, twenty-eight of which are mentioned in the *Digha Nikaya* and eighteen of which seem to have been organized into guilds conventionally known as the *astadasa sreni* in early Pali texts [1]. The craft guilds did not develop into rigid castes so long as there was plentiful use of money, thriving towns meeting the needs of their rural hinterlands and vice versa, and expanding trade and commerce from about the fifth century B.C. to about the fifth century A.D. The economic setup made room for considerable mobility in the case of craftsmen and merchants for whom the taboos regarding food and marriage habits had to be relaxed.

But, when we come to Manu's tenth chapter, ascribable to late Gupta times, we have the remarkable spectacle of sixty-one mixed castes, most of them being the products of *pratiloma* or hypogamous unions. Later Hiuan Tsang notices so many mixed castes that he finds it difficult to describe them. Manu offers two explanations for their origin. First, he takes recourse to the *vratya* theory, which was modified in post-Vedic times. Baudhayana identifies *Vratya* with the *varnasamkara* and the third book of the *Arthasastra* of Kauitya roundly supports this view.[2] According to Kautilya, the *vratyas* are sons begotten by impure men of any of the four orders on a woman of lower caste.[3] Manu also characterises the *vratya* as mixed caste, but excludes the *sudras* from the process of producing the *vratyas*. In addition to assigning a mixed origin to the *vratya*, both Kautilya and Manu call him a deviant from the establishd religious practice. According to Manu, a twice-born *(dvijati)* produces on a similar woman *(savarna)*, those who do not observe *vrata (avratan)* and these people, who are not entitled to the sacred thread ceremony, are called *vratya*.[4] The *vratya* brahmana produces on a brahmana woman Bhurjakantaka, Avantya, Vatadhana, Puspadha and Saikha.[5] The progeny of the rajanya *vratya* from a ksatriya woman consist of the Jhallas, Mallas, Licchavis, Natas, Karanas, Khasas and Dravidas.[6] From the *vaisya Vratya* on a *vaisya* are produced Sudhnva, Acarya, Karusa, Vijanma, Maitra and Satvata.[7] Thus,

BRAOU

[1] The number eighteen is latter applied to *tirthas* (officers in the *Arthasastra of* Kautilya), *parihara* (immunities), *parvans* and *asksauhinis* in the *Mahabharata, to Puranas* and so on. Its multiple thirty-six appears in early medieval times to enumerate varnas.

[2] *AS* III. 7

[3] According to Kangle's translation of *AS* III. 7 vratyas are produced by impure men of three higher varnas on women of the same varna.

4. X. 20.

5. X. 21.

6. X. 22

7. X. 23

Manu enumerates in all eighteen *vratya* mixed castes. Although divided into three categories of brahmana, Ksatriya and vaisya, they are all reduced to the position of sudras in as much as they are not entitled to *upanayana,* and consequently Vedic studies. In addition to these *vratya* castes, Manu enumerates twelve ksatriya castes who were reduced to sudrahood on account of abandoning their rituals and lack of contact with the brahmanas [1]. These are Paundraka, Audra, Dravida, Kamboja, Yavana, Saka, Parada, Pahlava, Cina, Kirata, Darada and Khasa.[2] They are as good as *vratyas*, for they are also distingjuished by the lack of *Upanayana.* Since two mixed castes mentioned in the second list are also found in the first list, the total number of the *vratya* and semi-*vratya* castes comes to twenty-eight.

It is difficult to identify all the twenty-eight *jatis* ethnically, linguistically, geographically and occupationally. The Avantya (people of Avanti), and Vatadhana (mentioned as a people in the *Mahabharata)* definitely belong to the category of tribes and peoples, and at least the former lived in the Malwa area. The Satvata tribe also belonged to Western India, and if we identify the Maitra with the Maitraka, which is grammatically a diminutive of the former, the Maitra belonged to Valabhi situated in the Kathiawar region of Gujarat. The Mallas lived in earlier times in the foothills of the Himalayas, and in Gupta times the Licchavis had set up their rule in Nepal, where they made land grants to the brahmanas. The Jhallas may have been their neighbours, and were probably the remnants of a tribe. The title *Jhalla* is still prevalent, and we have a district called Jhalawar in Rajasthan. The Paundrakas belonged to North Bengal, the Audras to Orissa, and the Dravidas to South India, and all the three are mentioned by Manu in the same geographical order. Similarly, a set of foreign peoples-- the Yavana, Saka, Parada and Pahlava - is mentioned in a neat geographical and chronological order which also includes the borderline Kambojas; they all belonged to North-western India. We have another group of local and foreign peoples belonging to Northern and Eastern India. They are mixed together as Cina, Kirata, Darada and Khasa; many of these find place in the *Mahabharata* and the Khasas are also mentioned as a people in Pala inscriptions along with the Huna and Kulika. Karusa can be identified as a people of the forested area of Bihar covering the districtes of Sasaram and Palamau. All told, nineteen out of the twenty mixed castes of Manu appear to be indigenous or foreign tribes mostly living in the periphery of the Aryavarta or Brahmavarta which was the area of the Aryan culture according to Manu. Thus, the myth of the *vratyahood* or the status resulting from the loss of ritual was invented to facilitate the admission of local and foreign tribes as non-dvija members of society. However, these members enjoyed varying degrees of respectability as degraded brahmanas, ksatriyas, vaisyas and sudras.

Of the remaining nine *vratya* castes mentioned by Manu, bhurjakantaka, puspadha,[3] saikha and acarya seem to be degraded priests or followers of different religious sects which tended to crystallize into castes. Natas and karanas are occupational groups; sudhanva may have been a group of archers, while vijanma literally means an illegitimate child. Thus, the *vratya* theory

1. X. 43-44

2. Ibid

3. The bhurjakantaka may have something to do with the Bhojaa, first mentioned in the *Aitareya Brahmana.*

BRAOU

was used by Manu on a large scale to cover all categories-ethnic, occupational and territorial-which had been assimilated in brahmanical society as castes. It is likely that the tenth chapter of Manu, which theorises about the legitimisation of these peoples as castes, is a work of about the fifth century B.C. when all these tribes had been assimilated into brahmanical society.

The second explanation given by Manu for the origin of numerous castes is the extension of the theory of *anuloma* and *pratiloma,* an idea which also forms part of the *vratya* theory. More than thirty castes are accounted for by means of this theory. The origins of a good many of these are explained in the Dharmasutras, and in several cases the varnasamkara theory applied by Manu runs counter to them. The inconsistencies involved in accounting for the varnasamkara origin of the same caste in different ways by different lawgivers including Manu, have been brought out in an article.[1] They demonstrate that this theory was fictitious. Whether it is deviation from prescribed varna duties or the miscegenation between the varnas or both, the relentless logic of the four original varnas is being imposed on all the castes. But, it seems that many of the mixed castes had nothing to do with the four orders in either sense. The explanation has to be sought in certain historical processes.

The non-Sanskritic names of many of these mixed castes and their description as tribes or occupations at different places suggests that these were older tribes and occupations improvised into castes. We may possibly identify eighteen remnants of the older tribes in this Manu's list of mixed castes. These are: Abhira, Ahindaka, Ambastha, Andhra, Candala, Cuncu, Dasa, Kaivartta, Madgu, Madhuka, Magadha, Margava, Meda, Nisada, Pukkusa, Sairindhra, Vaidehaka, and Vena. The remaining thirteen, namely, avrata, ayogava, carmakara, dhigvana, kukkutata, karavara, karana, ksatta, maitreyak, pandusopaka, parasava, suta, svapaka, and ugra might indicate occupation.[2] Antyavasayin, though defined as a separate mixed caste in Vasistha and Manu, seems to have been an omnibus term applied to all the untouchables.

BRAOU

The total number of *vratya* and mixed castes mentioned by Manu comes to sixty-one, and,if we add the four broad orders, it comes to sixty-five. This list includes practically all the mixed castes mentioned in the Dharmasutras and the *Arthasastra* of Kautilya. These are ambastha, antyavasayin, ayogava bhrjjyakantha, candala, karana, ksatta, kukkutata, magadha, nisada, parasava, pukkusa or paulkasa, suta, svapaka, ugra, vaidehaka or vaideha, vena or vaina, and yavana. Dausmanta, dhivara, krta, kusilava, malusya, and murdhavasikta are the mixed castes who are mentioned in the earlier lists, but do not find place in Manu's catalogue, although nata in Manu may correspond to kusilya, but Baudhayana and Manu treat it as a generic term, and Manu places twenty-eight mixed castes in this category. However, the important thing to note is more than doubling of the mixed castes in Manu. In the earlier law-books altogether their number is twenty-five, but in the tenth chapter of Manu, it rises to over sixty. The lists in either case may not be exhaustive, but they unmistakably reflect the trend towards the multiplication of castes.

---

1. Vivekananda Jha, "Varnasamkara in the Dharmasutras : Theory and Practice." *Journal of the Economic and Social History of the Orient,* xiii (1970), 273-88.

2. The problem of occupational untouchables has been discussed by Vivekananda Jha in his Pina University Ph.D. thesis, Untouchables in Early India, Ch. III.

In post-Gupta times, the number of 'mixed' castes goes on steadily multiplying, and from the numerical point of view, Manu's list is not very much different from the one given in the tenth chapter of the Brahma khanda of the Brahmavaivarta Purana, attributable to the tenth century. The latter counts seventy-two mixed castes, of which many are common to Manu. However, the additional castes, mentioned in this Purana, comprise about fifty tribes and craft groups who do not appear in Manu.

It is obvious that we can neither accept Manu's explanation of the proliferation of castes, nor its further projection in later texts. Then how did this number increase? Since many of the mixed castes were originally tribes, we have to find out the circumstances under which they were made part of the caste system. As stated earlier, conquest and territorial expansion brought the caste or varna-based rulers into contact with the tribal, aboriginal people all over the country. Since the established values regarding property, social orders and patriarchal family were not shared by the tribal people who did not understand the language of the ruling class, by persisting in their old ways of life they created troubles for these rulers. Asoka had to face difficulties, and he tried to convert them to civilized life by propagating the principles of dharma among them. He claims to have achieved success, but we have no idea of its extent.

The society which received the tribals in pre-Manu times and the methods through which it assimilated them changed after the age of Manu. Although the earlier society was varna-divided, it was not sharply marked by unequal distribution of land leading to the establishment of strong private rights in it. Independent peasants formed the backbone of the society which was also served by a considerable amount of trade and commerce, a good many thriving towns and handicrafts, and a widespread use of metallic money. The tribals, therefore, were annexed to a four-tier society, and several of them were absorbed as ksatriyas and *vaisyas*. The *vratya* list of Manu does not speak of any specific sudra caste. On the other hand, it species twelve second-class Ksatriya castes (all of them being originally tribal peoples, foreign and indigenous) and six *vaisya* caste tribes. The number of the brahmana *vratya* castes is five, out of whom only two appear to be remnants of original tribes. It seems that the *vratya* theory meant for according recognition to tribals annexed to brahmanical society had started much earlier, and if Manu's *vratya* examples are taken as marking the climax of the old process, it would appear that most tribals were given place in the second and third strata of society, in other words as warriors and peasants.

The mechanism for absorbing tribals involved the support of brahmana priests and Buddhist monks who received gifts consisting of cash money supplemented by grants of pieces of land. This can be said on the basis of epigraphic evidence from Western Maharashtra and in the Sanchi and Bharhut areas. The nature of gift was determined by the medium of exchange prevalent in circa B.C. 200 - A.D. 500. The Buddhist missionaries, like the *dharmamahamatras* of Asoka, must have played an important part in propagating Buddhist social ethics among the tribal people. This ethic emphasised the values of patriarchal family, individual property, respect towards elders, monks, priests, etc, preservation of cattle wealth, and respect for ksatriyas and brahmanas, for according to the later Buddhist texts, the Buddha was born only in the two higher varnas. It was in this phase that a good portion of Maharashtra and Gujarat was acculturated,

BRAOU

and, because of the strength of the four-strata system, in these areas almost all the four orders came to be established.

Cash grants were supplemented by grant of pieces of land, mostly belonging to the royal demesne *(rajakam Khetam)* in Western Maharashtra where we have the earliest inscriptional evidence. Villages also began to be granted, but such grants transferred the royal revenues in the donated areas and not their ownership. In any case, in Gupta and post-Gupta times, the mechanism of gift-making changed materially. Cash endowments were replaced mainly by land endowments, and Buddhist receivers by brahmana beneficiaries.

Later rulers, instead of deputing *dharmamahamatras* or *antamahamatras,* adopted the practice of planting brahmanas in the tribal areas through land grants. Between the second and fifth centuries, brahmanas were granted land in good numbers in the Deccan– in Andhra Pradesh and Maharashtra. Land grants to brahmanas on a considerable scale appear in Madhya Pradesh in the fourth-fifth centuries, in Orissa in the fifth-seventh centuries, in West Bengal and Bangladesh during the same period, in Assam in the seventh century and in Himachal Pradesh and Nepal in the fifth-seventh centuries. To the sixth-seventh centuries belong an appreciable number of grants issued to brahmanas by the Maitraka princes of Valabhi in Gujarat. In short, in the fourth-seventh centuries, large-scale land grants were made to members of the priestly order in the outlying, peripheral, backward (and in some cases mountainous), and aboriginal areas such as Andhra Pradesh, Assam, Bengal, Gujarat, Himachal Pradesh, Madhya Pradesh, Maharashtra, and Nepal. In some cases, the number of landed beneficiaries was quite large. In the fifth century, 1000 brahmanas were endowed with land in one district by a charter by Pravarasen II.[1] In the seventh century, 205 brahmanas were granted land through a single charter in the wild tracts of the Tipperah district of Bangladesh. In the same century, 23 brahmanas in one case and 12 in another, received lands in the Cuttack area, and in the following century 200 brahmanas were given lands in the Balasore district of Orissa.[2]

BRAOU

Since the priestly beneficiaries were endowed with almost all the fiscal rights and privileges which were enjoyed by the kings, they were faced with the problem of collecting regular share of the produce, levying forced contributions such as food, fuel, grass, timber etc., and imposing forced labour called *visti* or *pida*. If necessary, they could lease their land and fiscal rights to others and replace one set of peasants by another. They had also the authority to punish offences against family and property. Although in many cases the villagers were instructed to carry out the orders of the beneficiaries and in some cases specifically transferred to them, these provisions in themselves would not help the brahmanas unless these were constantly enforced. But for enjoying all these fiscal and economic concessions and maintaining law and order, the brahmanas did not possess any administrative apparatus. In a way, they appeared as the enjoyers of a good portion of the produce, but did not have the coercive machinery to compel the peasants and artisans to produce. What they mainly possessed was the strength of refined rituals and the ability to propagate the varna ideology and convert the people to it. For various civil and criminal offences, the smrtis prescribe not only fines and pusnishments enforceable by

1. D.C. Sircar (ed), *Sel Inscr., I,* Bk. III, no. 62, ll. 19-20.

2. For more instances, see B.P. Mazumdar, "Collective Land grants in Early Medieval Inscriptions", *JAS, x (1968), 7-17.*

the government, but also elaborate penances *(prayascittas)*, which obviously were enforced by the brahmanas. But, these would not mean anything to the tribals who did not subscribe to the varna system and the values associated with it. The brahmanas, therefore, accelerated the age-old practice of converting the tribes into castes within their established social framework. This is the reason why the lists of Manu and of the late Puranas disclose a large number of mixed castes, all sudras, whose tribal origins can be detected without difficulty.

In backward areas the land grant economy led to the accession of numerous tribes as varnasamkara sudras; in settled areas it led to the loss of mobility at the lower levels. The loss of mobility was further caused by the decline of foreign trade. One of the reasons of the flourishing trade in the first two centuries of the Christian era was the establishment of stability over large areas on account of the Han, Kusana and Iranian (Arcasid) empires, all of which carried trade with one another and the Roman empire. The first three empires disappeared in the middle of the third century,[1] and decline set in the Roman empire a century later. Trade with the eastern Roman empire continued in a depleted form in Gupta times, for some Byzantine coins of the fifth- sixth centuries have been found in India. But, this trade sharply declined from the sixth century. One of the reasons was the acquisition of knowledge of silk by the Byzantium which ceased to depend for its silk on India from the seventh century. Even earlier, we have an indication of sharp fall in silk production in Western India, for in the middle of the fifth century, a guild of silk weavers migrated from the Nausari-Broach region, the hinterland of the Gujarat ports, to Mandasor in Malwa where they gave up their old vocation and proliferated into the occupations of archers, story-tellers, religious expounders (teachers), astrologers, warriors, and ascetics.[2] Obviously, all these trades were non-productive. On account of fall in demand for trade, similar things may have happened to other craft guilds engaged in petty commodity production.

BRAOU

Decline of trade in the Western world and Central Asia was not offset by trade with China and South-East Asia, which possibly in the third- fourth centuries, supplied gold to India in return for beryl, cotton fabrics and sugar. During the rule of the Wei dynasty (A.D. 220-265), the Chinese learnt from Indians the art of making from stone coloured glass which could be passed off as beryl.[3] Soon after the sixth century A.D., they learnt cotton cultivation and the manufacture of textiles from Central Asia and South-East Asia, where it was introduced through Indian contacts.[4] They also learnt the art of making sugar from Magadha in the reign of the Tang Emperor Tai-tsang (A.D. 627-649).[5] Hence, by the seventh century or so, China and South- East Asia ceased to depend on India for the supply of sugar, cotton goods and precious stones. This, therefore, undermined Indian trade in this direction. What India supplied later consisted mainly of perfumes and elephant tusks.

Commercial decline is also indicated by progressive decline in the pure gold content of the Gupta gold coins, as compared with those of the Kusanas. The Vasudeva coins have 118 grains of

1. Michael Loewe, "Aspects of World Trade in the First Seven Centuries of the Christian Era", JRAS, no, 2 (1971),77

2. *Sel. Inscr.*, i, BK. III, no 24, verses 16-19.

3. Tan Chang, "Ancient China's Quest for Indian Products", *The Sunday Statesman*, Magazine Section, 6 April 1969.

4. *Ibid*,

5.*Ibid.*

pure gold, the Candra Gupta-Kumaradevi coins 109, certain Samudra Gupta coins have 105- 04, other Samudra Gupta-Candra Gupta II coins have 99-98, the Archer coins of Kumara Gupta I have 92, the similar coins of Skanda Gupta have 79-67 grains.[1] Thus, by the middle of the fifth century, the pure gold content of the Gupta coins is reduced to almost half the gold content of the Kusana coins. By the end of the sixth century, gold coins almost disappear and become rare for about four hundred years. In Western India under the Sakas and Guptas, we have a good number of silver coins which were apparently used for trade in that area, but they practically disappear in post-Gupta times, All this must have meant a great setback to heavy commercial transactions.

Medium and petty transactions, especially internal, could be carried on through copper coins, but we have very few copper coins after Candra Gupta II. Imitations of Kusana copper coins have been found in certain parts of the country, but their number is limited as compared to those of the Kusanas. Paucity of coins, therefore, indicates substantial shrinkage of the internal market from the middle of the fifth century.

The decline of trade and petty commodity production is further underlined by the decay of urban settlements in Gupta times and their desertion in the post-Gupta period. Excavated urban sites in North India show a constant improvement in structures from about the fifth century. B.C. to about the third century A.D., the Kusana levels providing the most flourishing phase. In Pakistan, the Kusana phase is so thriving that it is called the golden age of that country. But, when we come to Gupta levels in Northern India, we notice that Kusana bricks are re-used in their buildings. In post-Gupta times most excavated sites were abandoned, for we have little or no signs of habitation. This is also attested by Hiuan Tsang. Although his observations are confined to the decay of the Buddhist towns, their number is considerable, and in many cases, his statement can be substantiated archaeologically.[2] The decay of towns, therefore, would mean less activity for crafts and commerce.

BRAOU

Coupled with the practice of land grants, the decay of trade created conditions for reversion from semi-commodity production to some kind of natural economy in which people were mainly attached to the lands, and all remunerations were made through land grants and grant in the share of produce. Although for acquiring lands the brahmanas moved from one place to the other, artisans and merchants did not have to move. Social intercourse in the form of marriage and interdining was confined to a small circumference, and it is prescribed that a brahmana should not give his daughter to a person who lives at a long distance. On account of loss of mobility, territorial and occupational, at the lower levels of society in a purely agrarian economy, guilds of artisans based on occupation tended to fossilize into castes. This may have been particularly true of the settled older areas.

---

1. Based on S.K. Maity; *Economic Life of North India in Gupta Period* (Calcutta, 1957), Appendix III, P. 202 and Table I (c) op p. 205 also see my "Indian Feudalism Retouched", *The Indian Historical Review*, i (1974), 322-23.

2. R.S. Sharma, "Decay of Gangetic Towns in Gupta and post-Gupta Times," *Journal of Indian History*, Golden Jubilee Volume, 1973, pp. 135-50.

The decline of crafts and commerce lessened the importance of traders and craftsmen, and hardened the attitude of landed classes - brahmanas and ksatriyas - towards them. Craftsmen working in bamboo and leather were placed in the category of untouchable castes. But, the basic factor that explains the increase in the number of mixed sudra castes, also operated in the case of the conversion of the tribal peoples and in the fossilization of craft occupation. It was the expansion of land grant economy, and the introduction of feudal localism in which everybody had to stick to his land, village, master or client. Clients and masters might change, but not their artisans and peasants. This changelessness, which was the result of a society which practically stopped petty commodity production, prepared the climate for the perpetuation and proliferation of castes.

It seems that in earlier times artisans sold their products in the market and were paid in cash. But, in the beginning of the sixth century, in addition to a share in the produce, land grants became an important mode of paying them. We have indirect indication of service grants in a sale deed recorded on a copper plate of A.D. 507 from Rajshahi district in Bangladesh. In defining the plots of land granted to brahmanas, the plots of land belonging to the neighbouring cultivators are mentioned in detail. This list also includes many artisans. We hear of the field belonging to kälaka,[1] which may be identical with kaulika or weaver. There is clear mention of the ground belonging to a carpenter, called Visnuvarddhaki,[2] and to a vaidya or physician[3]. We come across three plots of land each belonging to three persons whose names end in vilala,[4] who are thought to have been a mechanic caste like carpenter[5]. In addition to this, we also come across *ja (jo) lari- ksetra*[6] which may possibly belong to a weaver. Similarly, the term *vi (du) ggurika-ksetra*[7] might mean a field belonging to a *vagurikä* or a hunter. Although in some of these cases identification of artisans is doubtful, there is no doubt that service grants were given to artisans and others. This, coupled with the practice of remunerating their services in kind, would naturally make them attached to their plots of land, and make their movements difficult. It would hasten the process of the conversion of crafts into castes, and contribute to the growth of the *jajmani* system.

BRAOU

రచయిత్రి : డా. బి. లక్ష్మి

1. *Sel. Inscr.*, i., Bk. III, no. 37, line 25.

2. *Ibid.*, I. 19.

3. *Ibid.*, I. 22.

4. *Ibid.*, II. 19, 21-22,28.

5. *Ibid.*, p. 345, fn. 1.

6. *Ibid.*, I. 24.

7. *Ibid.*, I. 26.

భాగం-3 : తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు

విషయక్రమం

3.0 : లక్ష్యాలు

3.1 : పరిచయం

3.2 : వ్యవసాయ లక్షణాలు

3.2.1 : భూమిపై హక్కు, ఉత్పత్తి విధానం

3.2.2 : పన్నుల విధానం

3.2.3 : ఉత్పత్తి సంబంధాలు

3.2.4 : అదనపు ఉత్పత్తి వినియోగం

3.3 : వృత్తి పనులు : వృత్తి పనివారు

3.3.1 : ఉత్పత్తి విధానం : ఉత్పత్తి సంబంధాలు

3.3.2 : వృత్తి పనివార్ల సంఘాలు

3.3.3 : ఉత్పత్తి పంపిణీ విధానం

3.4 : వ్యాపార వాణిజ్యాలు

3.4.1 : వ్యాపారం క్షీణించిందా?

3.4.2 : వ్యాపార సంఘాలు

3.4.3 : పట్టణాల స్థితిగతులు

3.4.4 : వడ్డీ వ్యాపారం

3.5 : దేవాలయాలు : ఆర్థిక విధానంలో వాటి పాత్ర

3.6 : సంగ్రహంగా

3.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

3.8 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

3.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, తొలి మధ్యయుగంలో ఆర్థిక వ్యవస్థలో మార్పులు ఎలాంటివో తెలుసుకోగల్గాలి. వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలలో వచ్చిన మార్పులను గ్రహించగల్గాలి; వ్యాపార వాణిజ్యాల స్థితిని అంచనా వేయగల్గాలి. ఆనాటి ఆర్థిక వ్యవస్థ లక్షణాల అధ్యయనం ద్వారా, ఆనాటి సమాజ స్థాయిని పరిశీలించగల్గాలి.

3.1 : పరిచయం

సమాజ పరిణామ క్రమాన్ని అంచనా వేయటానికి ప్రథమంగా దృష్టిలో పెట్టుకొనే అంశం, ఆర్థిక విధానం. ఆర్థిక వ్యవస్థలో వచ్చే మార్పులు సమాజ పురోగతిని తెలియజేస్తాయి. ఆర్థిక మార్పులు సమాజంలో ఇతర అంశాలైన, అంటే సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రభావితం చేసి, తద్వారా సామాజిక మార్పుకి దారితీస్తాయి.

క్రీ.శ. 700-1200 కాలంలో భారతదేశ ఆర్థిక విధానంలో, ముఖ్యంగా వ్యవసాయం, వ్యాపారంలో చాలా కీలకమైన మార్పులు చోటుచేసుకొన్నట్లు, శాసన వాఙ్మయాధారాల ద్వారా తెలుస్తోంది. ఈ మార్పులు క్రమేణా సమాజంలో చోటుచేసుకొన్నాయి. అంతేగాక, ఉన్న మార్పులు ఒక దానితో మరో దానికి సంబంధంగా (related) జరిగాయి. ఈ మార్పులు సమాజాన్ని అంతకు ముందు కంటే ముందుకు నడిపించేవిగా జరిగాయి. ఆర్థిక వ్యవస్థలో తొలి మధ్యయుగంలో చోటుచేసుకొన్న మార్పులు, మధ్యయుగ నిర్మాణానికి నాందీగా పేర్కొనొచ్చు. అంటే, ఈ మార్పుల్ని భారతీయ సమాజాన్ని ప్రాచీన వ్యవస్థ నుండి మధ్యయుగ వ్యవస్థ పరిణామానికి దారితీసేవిగా పేర్కొనొచ్చు. (Transformation from ancient to medieval system).

ఈ కాలంలోని ఆర్థిక మార్పులు చాలా వివాదాస్పదమైన అధ్యయనాంశం. ఆనాటి వ్యవస్థను ఏవిధంగా లక్షణీకరణ (characterise) చేయాలనే దొక చర్చనీయాంశమైంది. కొందరు చరిత్రకారులు, ముఖ్యంగా డి.డి.కోశాంబి, ఆర్.యస్.శర్మ తమ సంచలనాత్మక రచనల (D.D. Kosambi : **An Introduction to the Study of Indian History; The Culture and Civilisation of Ancient India in Historical Outline;** R. S. Sharma, **Indian Feudalism**) ద్వారా, ఆనాటి ఆర్థిక విధానాన్ని భూస్వామ్య వ్యవస్థా నిర్మాణానికి దారితీసేదిగా పేర్కొంటే, హర్బన్స్ ముఖియా **(Was there Feudalism in Indian History?);** బర్టన్ స్టీన్ **(Peasant, State and Society in Medieval South India.)** వంటివారు, మధ్యయుగ వ్యవస్థ, భూస్వామ్యం కాదని, ఇది స్వతంత్ర రైతు వ్యవస్థని, పరిణామ భాగ (Segmentary) వ్యవస్థని, వరుసగా పేర్కొన్నారు.

మన సమాజ గమనాన్ని ఐరోపా సమాజ గమనంతో పోల్చి చూడటంతో, ఆధునిక చరిత్ర రచన వూపు నందుకొంది. ఐరోపాలో మధ్యయుగాల చరిత్ర అంటేనే, ఫ్యూడల్ వ్యవస్థ అధ్యయనమని అర్థం. భారతదేశంలో గుప్తుల, హర్షవర్ధనుని కాలం, ఫ్యూడల్ యుగారంభంగా పేర్కొనబడింది. అయితే, హెచ్.సి.రాయ్, **(Dynastic History of Northern India)** అనే గ్రంథంలో, క్రీ.శ. 916వ సంవత్సరాన్ని ప్రాచీన, మధ్యయుగాల విభజన సంవత్సరంగా పేర్కొన్నాడు. ఆయన ప్రకారం, "These may be called the ancient and medieval periods, but it would be perhaps more reasonable to call

BRAOU

them simply the Hindu period and the perod of Turks and Afghans." ఇదే పద్ధతిని మరికొందరు చరిత్రకారులు కూడా అవలంబించారు. ఈ రకంగా రాజకీయ మార్పుల ఆధారంగా చరిత్రను విభజించడం అంతగా ఆమోదనీయం కాదు. ఎందుకంటే, చరిత్రలో అనేక రాజ వంశాలు ఒకదాని వెనుక మరొకటి పరిపాలించడం జరిగింది. అందులో కొన్ని రాజ వంశాలనే విభజనకు ఆధారంగా ఎందుకు తీసుకోవాలని ప్రశ్నిస్తే, సరైన సమాధానం లేదు. కాబట్టి, ఈ పద్ధతి ఆమోదనీయం కాదు. అన్ని విధాల చరిత్ర విభజనకు (periodisation in History) అనుకూలమైనది, ఆర్థికపరమైన విభజన. ఆర్థికపరమైన మార్పుల నాధారంగా చరిత్ర విభజన చేయటం ద్వారా, సామాజికాభివృద్ధి స్థాయిని గ్రహించొచ్చు. అంతేకాక, ఆర్థికపరమైన మార్పులు సమాజంలో మిగిలిన అన్ని అంశాలను ప్రభావితం చేస్తాయి. అయితే, ఈ విభజన కూడా కొంతవరకు కొన్ని సమస్యలకు దారితీస్తుంది. అంటే, ఆర్థికపరమైన మార్పులు, భారతీయ సమాజమంతటా ఒకే విధంగా, ఒకే సమయంలో వుండక పోవచ్చు. ఎందుకంటే, ఒక ప్రాంతంలో అభివృద్ధి మరో ప్రాంతం కంటే ముందుకు వుంటుంది. దీనికి, ఆ ప్రాంతం లోని వనరుల ఉపలబ్ధి కారణం కావచ్చు. అయితే, ఆర్థికాభివృద్ధి ఏ ప్రాంతంలో ప్రారంభమైనా, మిగిలిన ప్రాంతాలకు సత్వరంగా వ్యాపిస్తుంది. ఈ రకంగా, ఆర్థికపరమైన మార్పులు, కాలాంతర్గతంలో సమాజాన్నంతటిని లక్షణీకరణ (characterise) చేయటానికి ఉపకరిస్తాయి. ప్రస్తుత భాగంలో ఆర్థికాంశాలైన వ్యవసాయం, వృత్తి పనులు, వాణిజ్య వ్యాపారాలలో, తొలి మధ్యయుగంలో వివిధమైన ప్రత్యేక లక్షణాలు కనిపిస్తాయో తెలుసుకుందాం.

3.2 : వ్యవసాయ లక్షణాలు

వ్యవసాయం మానవుడు ఆహారోత్పత్తి స్థాయిని చేరుకోవటాన్ని తెలియజేస్తుంది. ఇది చరిత్ర పూర్వ (Pre-historic) యుగంలో ప్రారంభమై, ప్రాచీన యుగంలో విస్తృతమైంది. ప్రాచీన సమాజం నుండి ఆధునిక సమాజం వరకూ, వ్యవసాయం ఆర్థికంగా ప్రధానమైన అంశం. అయితే, ప్రాచీన సమాజ వ్యవసాయ పద్ధతులు, ఉత్పత్తి సంబంధాలు, తొలి మధ్యయుగపు ఉత్పత్తి సంబంధాలకు, తేడా వుంది. దీనిక్కారణం, తొలి మధ్యయుగంలో వ్యవసాయంలో వచ్చిన మార్పులు. అందులో ముఖ్యమైన అంశం, వ్యవసాయ విస్తరణకు చేపట్టిన పద్ధతులు.

కొత్త భూములను సాగులోకి తేవడానికి, భూదానాలను చేయడం, తొలి మధ్యయుగంలో విరివిగా కొనసాగింది. ఈ భూదానాలు అనేక సామాజిక, ఆర్థిక మార్పులకు దారితీశాయి.

3.2.1 : భూమిపై హక్కు, ఉత్పత్తి విధానం

ఉత్పత్తి విధానాన్ని (production organisation) అధ్యయనం చేయడానికి ముఖ్యంగా దృష్టిలో ఉంచుకొనాల్సిన అంశాలు, భూమిపై హక్కు (ownership of land); సహజ వనరుల వినియోగ పద్ధతి, పన్నుల విధానం. ఈ అంశాల అధ్యయనం ద్వారా, ఆనాటి వ్యవస్థలో భూమి ఎవరి చేతుల్లో ఉన్నది, సహజ వనరులైన నీరు, వచ్చిక భూములపై హక్కులు, రైతుకు ఏవిధంగా వుండేవి, రైతు ఏ విధంగా పన్నులు చెల్లించాల్సి వచ్చేదనే ప్రశ్నలకు జవాబు తెలుస్తుంది.

భూదానాలను అధ్యయనం చేస్తూ, ఆచార్య ఆర్. యస్. శర్మ తన 'భారతదేశ భూస్వామ్య వ్యవస్థ' (Indian Feudalism) అనే సిద్ధాంత గ్రంధంలో, భూమిపై హక్కు పాలక వర్గానికే వున్నట్లు, రైతుకు కేవలం దున్నడానికి మాత్రమే హక్కు వున్నట్లు, తెలియజేశాడు. అయితే, దానం చేయబడని

BRAOU

ప్రదేశాలలో, స్వతంత్ర రైతు వర్గం కూడా వున్నదని, వారికి తమ భూమిని ఇష్టం వచ్చిన రీతిలో దున్నుకొనే హక్కు వున్నదని, కాని, వారు రాజ్యానికి (State) అనేక రకాల పన్నులను చెల్లించాల్సిన అవసరముండేదని కూడా పేర్కొన్నాడు.

దానాలు చేయబడ్డ భూములు కౌలుదార్ల (tenant farmers)కు కౌల్కుగా ఇవ్వబడేవి. మొదట్లో శాశ్వత కౌలు క్రింద వున్న రైతుల (tentants) స్థితి, రాను రాను తాత్కాలిక కౌలుదార్ల (tenants-at-will) స్థాయికి దిగజారింది. దీనిక్కారణం, భూదానాలతోపాటు, గ్రహీతలకు భూమిని వారికి యిష్టమైన వారికి ఇవ్వడానికి, దున్నించుకోవటానికి ఇచ్చిన అధికారం.

డి.డి. కోశాంబి, ఆర్.యస్. శర్మ ప్రకారం, తొలి మధ్య యుగపు వ్యవసాయం మౌలికంగా ఫ్యూడల్ స్వభావాన్ని (Nature) సంతరించుకొంది. భూమి వ్యక్తుల ఆస్తిగా రూపుదిద్దుకొంది. ప్రాచీన భారతదేశంలో భూమి సమాజం (communal), చక్రవర్తి యాజమాన్యం (Royal ownership) క్రింద వున్నట్లు చెప్పబడుతోంది. ముఖ్యంగా, భూదానాల ద్వారా, సమాజంలో భూమిపై వ్యక్తుల హక్కు పెరిగింది. భూస్వాముల సంఖ్య పెరిగింది. భూస్వాములలో అంతర్విభజన (Sub-infeudation) జరిగింది. ఈ పరిణామాలు రైతుల స్థితిలో మార్పుకు దారితీశాయి.

ప్రాచీన సమాజంలో గ్రామవాసులకు కొన్ని సామాజిక హక్కులు (communal rights) వుండేవి. సహజ వనరులైన నీరు, పచ్చిక భూములు, అటవీ వనరులపై, అందరికి హక్కు వుండేది. అయితే, బ్రాహ్మణులకు, దేవాలయాలకు, రాజోద్యోగులకు, ఇంకా ఇతరులకు, భూములను, ముఖ్యంగా గ్రామాలను దానం చేయడం వలన, అంతకు పూర్వం గ్రామవాసులకు ఉన్న సామాజిక సదుపాయాల (communal facilities) పై హక్కు, దానం గ్రహించిన వారికి బదిలీ (transfer) చేయబడేది. దీని వలన, ఇతరులు ఆ సదుపాయాలను (facilities) వినియోగించుకోవటానికి, పన్నులు చెల్లించాల్సి వచ్చేది. అయితే, ప్రాచీన సమాజంలో కూడా, రాజ్యానికి చెందిన వనరుల వినియోగంపై, ప్రజలు పన్నులు చెల్లించాల్సి వచ్చేది. ముఖ్యంగా, తొలి మధ్యయుగంలో సామాజిక హక్కులు (communal rights) ఏవైతే గ్రామవాసులకు ఉండేవో, వాటిని కోల్పోవడం జరిగింది. పచ్చిక భూముల వినియోగానికి, అటవీ వినియోగానికి, అంతకు పూర్వం లేని పన్నులు విధింపబడ్డాయి.

దక్షిణ భారతదేశంలో కూడా వ్యావసాయిక వ్యవస్థలో, తొలి మధ్యయుగంలో పైన చెప్పిన మార్పులు చోటుచేసుకొన్నాయి. ఎ. అప్పాదొరై తన 'దక్షిణ భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు (క్రీ.శ. 1000-1500)' **(Economic Conditions in South India (1000 - 1500 A.D.)** అనే గ్రంథంలో, భూమి వ్యక్తుల ఆస్తిగా రూపొందటం, భూదానాలు విరివిగా కొనసాగటం, భూదానాల ద్వారా వ్యవసాయం విస్తరించటాన్ని పేర్కొనడం జరిగింది.

ఇప్పటివరకు జరిగిన పరిశోధనల ప్రకారం, భూదానాలు, బ్రాహ్మణులకు, దేవాలయాలకు, ఇతరులకు 'అష్ట భోగ' హక్కులతో దానం చేయబడ్డాయి. ఈ అష్ట భోగాలు గ్రహీతలకు ప్రత్యేకం (exclusive) గా, భూమి, ఇతర వనరుల (resources) పై, హక్కులను కలగజేశాయి. నోబోరు కరాషిమా (Noboru Karashima) **(South Indian History and Society)** వంటి చరిత్రకారులు, దక్షిణ భారతదేశ భూస్వాములకు, ఐరోపీయ భూస్వాములకున్న అన్ని రకాల హక్కులున్నట్లు తెలియజేస్తున్నారు. భూస్వాముల అధికారాలు పెరగటం వల్ల, రైతు స్థితి అణగారి ఉన్నట్లు, ఆర్. యన్. నంది **(Growth of Rural Economy in Early Feudal India)** తెలియజేస్తున్నాడు. ఆయన ప్రకారం, ఆరవ

BRAOU

శతాబ్దాంతం, ఏడవ శతాబ్ది ప్రారంభం నుండి, దక్షిణ భారతదేశం ఫ్యూడల్ పద్ధతి లోకి రావటం కన్పడుతుంది. ఇక్కడ కూడా, దాస్యం (vassalization), అంతర్విభజన (sub-infeudation) ఎనిమిదో శతాబ్దం నుండి కన్పడుతుంది. ఇతర ఫ్యూడల్ లక్షణాలు కూడా, క్రమంగా చోటు చేసుకొన్నాయి. ఆయన మాటల్లో : "In Peninsular region, feudalization of the State can be traced from the close of the sixth and the beginning of the seventh century, though the early instances of ceremonial vassalization relate to higher officers of the State. Sub-infeudation of the lower rungs of administration followed soon afterwards with the earlier example going back to the first quarter of the eighth century. With the planning of warriors as land holders, and the creation of service tenements, the various characteristics of the feudal development began to manifest". అంతేకాకుండా, యుద్ధ వీరుల సంస్మరణార్థం ఏర్పర్చే వీరుల ప్రతిమలు (hero stones) కూడా, అంతర్విభజన (sub-infeudation) ను తెలియజేస్తాయని ఆయన అంటాడు.

వ్యవసాయం ప్రధాన ఆర్థికాంశంగా పెంపొందటం, సహజ ఆర్థిక వ్యవస్థ (natural economy) లక్షణంగా చూడబడుతోంది. ఈ రకమైన స్థితి తొలి మధ్యయుగ ఆర్థిక విధానంలో కనబడుతుంది. భూమికి ప్రాధాన్యం పెరిగినప్పుడు, భూదానాల ప్రాముఖ్యత కనబడుతుంది. భూదానాల ద్వారా అంతకు పూర్వం సాగులో లేని అనేక భూములు, సేద్యం లోకి తేబడ్డాయి.

పదో శతాబ్దాంతానికి గాని, వ్యవసాయ ఉత్పత్తి విధానంలో చెప్పుకోదగ్గ మార్పు కనబడదు. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదలకు, ఉత్పత్తి విధానంలో జరిగిన మార్పులు దోహదపడ్డాయి. ఇతర సాంకేతికాభివృద్ధి అంత గణనీయంగా లేకపోయినప్పటికి, నీటి పారుదల విధానంలో అభివృద్ధి, వ్యవసాయ భూముల విస్తరణకు దోహదపడింది. అనేక బావులు, కాలువల నిర్మాణం ద్వారా, కొత్త భూములను సాగు లోకి తేవడం జరిగింది. అయితే, భూమిపై హక్కు ఏవిధంగా వ్యక్తుల అధీనంలోకి వచ్చిందో, అదే విధంగా నీటి వనరులపై కూడా వ్యక్తుల ఆధిపత్యం నెలకొల్పబడింది. చెరువుల, బావుల నిర్మాణం వ్యక్తులచే చేపట్టబడటం, దీనిక్కారణం. ప్రభుత్వపరంగా ఈ పని జరగలేదు. రాజ కుటుంబీకులు కూడా, స్వతంత్రంగా చెరువుల నిర్మాణాన్ని చేపట్టారు. చెరువుల నిర్మాణం మతపరంగా పుణ్యంగా కూడా భావింపబడేది. ప్రతి భూదానం, ఒక చెరువు, దేవాలయ నిర్మాణంతో కలిపి, చేపట్టబడేది. ఎనిమిదో శతాబ్ది నుండి, ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాజ్య ప్రమేయం లేకుండా, చెరువుల, బావుల, కాలువల నిర్మాణం చేపట్టబడింది. వీటి నిర్వహణకూడా, ప్రైవేట్‌గానే సాగింది.

వ్యవసాయోత్పత్తిలో భూమి, నీరు తర్వాత, శ్రమ (labour), ఉత్పత్తిలో ముఖ్యమైన అంశం. వ్యవసాయోత్పాదనలో శ్రమించే రైతుల నుండి, రోడ్లు, చెరువుల నిర్మాణంలో, 'విష్టి' (forced labour) వినియోగం జరిగినట్లు, శాసనాలు, వాఙ్మయాధారాలు తెలియజేస్తున్నాయి. ప్రత్యేకంగా, అగ్రహారాలలో, దేవాలయాల భూములలో పనిచేసే రైతాంగం, రోడ్లు, చెరువుల నిర్మాణానికి తమ శ్రమను ధారపోయాల్సి వచ్చేది.

3.2.2 : పన్నుల విధానం

ఉత్పత్తిని, ఉత్పత్తి పంపిణీని ప్రభావితం చేసే అంశాలలో, పన్నుల విధాన మొకటి. భారతదేశ మంతటా ఈ కాలంలో పన్నుల సంఖ్య అధికమైంది. ముఖ్యంగా, రైతు నుండి అదనపు ఉత్పత్తినే

BRAOU

సేకరించేందుకు, భారతదేశంలో రకరకాల పన్నులను విధించే పద్ధతి చేపట్టబడింది. భూమిదున్నటం, నుండి, పంట కోసేవరకూ, రైతు అనేక రకాల పన్నులను చెల్లించాల్సి ఉండేది.

పన్నులు ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావంతో, మరీ భారం కావటం జరిగింది. భూస్వాముల పెరుగుదలతో, రైతుపై ఒత్తిడి పెరిగింది. అంతకు పూర్వం సమాజపరం (communal) గా వాడుకొనే అనేక వసతులు (facilities), ఈ కాలానికి వ్యక్తుల ఆధిపత్యం క్రిందికి రావటం వల్ల, ఆ సౌకర్యాలన్నిటిపైన ఇప్పుడు పన్నులను చెల్లించాల్సి వచ్చేది. వాటిలో పచ్చిక భూముల వినియోగంపైన, బావుల నీటి వినియోగం పైన కూడా, పన్ను చెల్లించాల్సి వుండేది. ఈ పన్నుల సంఖ్య, పేర్లు, ప్రాంతానికి, ప్రాంతానికి మార్పు చెందుతుండేవి. (different in different kingdoms).

భూదాన గ్రహీతలు పన్నును సేకరించే అధికారం (revenue rights), పాలనాధికారం (administrative right)ను, కల్గి వుండటం వలన, పన్నుల సేకరణలో వత్తిడి (force/coersion) కూడా వుండేది. ఘూర్జర ప్రతీహార శాసనంలో, దాదాపు అర డజన్ పన్నులు పేర్కొనబడ్డాయి. అవి : 'భాగ' (ఉత్పత్తిలో భాగం), 'ఖలభిక్షా' (imposition on threshing floor), 'ప్రస్థక', (అధికారులకు చెల్లింపులు); 'స్కంధక', 'మార్గగణక', 'అపుత్రకాధన' (సంతతి లేకపోతే పన్ను), 'నాస్తి'; 'భార్ట'; 'నిధి నిధాన' (నిధులపై పన్ను) ఇంకా, ఉచిత, అనుచిత చెల్లింపులు చెప్పబడ్డాయి. అలాగే, రాష్ట్రకూట శాసనాలలో, ఏడెనిమిది రకాల పన్నులు పేర్కొనబడ్డాయి. ప్రతి ప్రాంతంలోను, ప్రాంతీయావసరాలను బట్టి, చెల్లింపులు వుండేవి.

అయితే, దానం చేయబడని ప్రాంతాలలో రాజ్యాధికారులు పన్నులను సేకరించేవారు. పాల రాజుల శాసనాల ప్రకారం, రాజ కుటుంబం కోసం కొన్ని పన్నులు విధింపబడేవి. పన్నులను విధించడానికి, భూమి రకాన్ని (nature) బట్టి, అంటే, మెట్టభూమి, మాగాణి భూమి, బంజర భూమి అనే విభజనలు (categories) వాడబడినట్లు, ఆధారాల ద్వారా తెలుస్తోంది.

తూనికలు, కొలతలు కూడా, ప్రాంతీయంగా (స్థానికంగా) వుండేవి. ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కో విధమైన పద్ధతులు అవలంబించబడేవి. ఈ విషయమే, వ్యాపారాభివృద్ధికి అవరోధంగా పేర్కొనబడింది. అయితే, అన్ని ప్రాంతాలకు కొన్ని ప్రమాణాలుండటం వలన, కొంతవరకు దేశీయ వ్యాపారం వస్తుమార్పిడిని కల్గి వుండటంవలన, దేశీయ వ్యాపారానికిది అపరోధం కాలేదు. అయితే, వ్యాపార వస్తువులలో, ముఖ్యంగా దేశీయ వ్యాపారంలో వ్యవసాయ ఉత్పత్తులుండటం, ఆయా పంటలను పండించటానికి ప్రోత్సాహకరమవటం సహజం. ఇకపోతే, వ్యవసాయ సంబంధాలు ఏవిధంగా ఉన్నాయో గమనిద్దాం.

3.2.3 : ఉత్పత్తి సంబంధాలు

ఆనాటి ఉత్పత్తి సంబంధాలు రైతును అణగార్చే విధంగా ఉన్నాయి. భూస్వాముల పెరుగుదల భూమిపై ఒత్తిడిని పెంచింది. వ్యక్తిగత ఆస్థిగా భూమి, ఇతర సహజ వనరులు, కొందరి ఆధిపత్యం క్రింద ఉండటంతో, రైతు స్థితి దిగజారింది. దీనికి తోడుగా, పెరిగిన పన్నులు, సేకరణలో ఒత్తిడి, రైతు స్థితిని మరింత దిగజార్చాయి.

అయితే, మరో ప్రక్క స్వతంత్ర రైతు వర్గం నుండి కొందరు రైతులు భూస్వాములుగా అభివృద్ధి చెందటం కూడా జరిగింది. కాబట్టి, భూదానాలు జరిగిన ప్రదేశాల లోని రైతుల స్థితి కంటే, ఇతర

BRAOU

ప్రాంతాల్లో నివసించే రైతుల స్థితి మెరుగైంది. ఈ విషయాన్నే కరాషిమా (Karashima) తన గ్రంథం (South Indian History and Society) లో బ్రాహ్మణ గ్రామాలైన అగ్రహారాల రైతు స్థితికి, బ్రాహ్మణేతర గ్రామాలైన 'ఉర్' Ur)లలో రైతు స్థితికి, భేదం ఉన్నదని పేర్కొన్నాడు. 'ఉర్' (Ur) లో నివసించే రైతుకు, సమాజపర సదుపాయాలు (communal facilities) ఉండేవని, కనుక అతని స్థితి బ్రాహ్మణ గ్రామాలలో నివసించే రైతు స్థితి కంటే, మెరుగైందని పేర్కొన్నాడు.

3.2.4 : అదనపు ఉత్పత్తి వినియోగం

ఫ్యూడల్ వ్యవస్థ ముఖ్య లక్షణాలలో ఒకటి, అదనపు ఉత్పత్తి, ఉత్పత్తేతర వినియోగం (non-productive consumption) జరగటం. అంటే, విలాసాలపై అదనపు ఉత్పత్తి దుర్వినియోగం జరుగుతుంది. మధ్యయుగాలలో అదనపు ఉత్పత్తి, దేవాలయాల నిర్మాణానికి, విలాసాలకే కాక, చెరువుల, రోడ్ల నిర్మాణానికి కూడా వినియోగింపబడింది. అయితే, వీటి నిర్మాణంలో నిర్బంధ శ్రమ (forced labour) వినియోగం కూడా జరిగింది. ఇంకా, విలాసాలకు వినియోగింపబడింది. ఉత్పత్తి పెరుగుదలకు, క్రొత్త ఉత్పత్తి పద్ధతుల కోసం వినియోగింపబడలేదు. అందుకే, సాంకేతికంగా వ్యవసాయం ముందంజ వేయలేదు. కేవలం వ్యవసాయ భూముల విస్తరణ ద్వారానే ఉత్పత్తి పెంపొందించబడింది. ఇందులో భాగమే, చెరువుల వంటి నీటిపారుదల పద్ధతుల విస్తరణ.

ఇకపోతే, వ్యవసాయ ఉత్పాదనలు-- ముఖ్యంగా ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, ప్రత్తి, కొబ్బరి కాయలు, తమలపాకులు, వక్కలు, సుగంధద్రవ్యాలు మొదలగునవి-- వ్యాపార వస్తువులలో ముఖ్య భాగం కావటం, ఆయా ఉత్పాదనలను పెంపొందించే ఆవశ్యకతను కల్గించింది. అయితే, ఈ ఉత్పాదనలు ఆయా ప్రాంతాల భౌగోళిక, వాతావరణ పరిస్థితులపై ఆధారపడి వుండేవి.

ఐరోపాలో వ్యాపారం, వ్యవసాయోత్పాదన, వాణిజ్య పంటల సాగు (commercial crops cultivation)కు దారితీసింది. అక్కడ భూస్వాములు (feudal lords) రైతుపై వత్తిడి ఉపయోగించి, వారికి యిష్టమైన పంటలను పండించేట్లు చేసేవారు. ఈ విధమైన మార్పు మన దేశంలో అంతగా కనబడదు. ఎందుకంటే, ఇక్కడ రైతుకు భూమి నాణ్యత (suitability), వాతావరణం, ఏ పంట పండించాలనే అంశాన్ని నిర్ధారించేవి. అంతేకాక, ఏ పంట పండించాలన్నది, రైతు నిర్ణయంపై ఆధారపడేది. కనుక, ఇక్కడ వినియోగ పంటల ఉత్పత్తి, (consumer crops production) దెబ్బ తినలేదు.

3.3 : వృత్తి పనులు : వృత్తి పనివారు

తొలి మధ్యయుగ ఆర్థిక విధానంలో, వ్యవసాయం తర్వాతి స్థానం వృత్తిపనులదే. తొలి మధ్య యుగంలో వృత్తి పనివారు గ్రామ, పట్టణావసరాలను తీర్చడమే కాక, వ్యాపార నిమిత్తం కూడా ఉత్పత్తి చేసేవారు. వృత్తి పనుల ద్వారా నాగరికతాభివృద్ధి జరుగుతుంది.

ప్రాచీన సమాజం నుండి, వృత్తి పనివారు, సమాజంలో చాలా ముఖ్య పాత్ర వహించారు. వాత్సాయన కామసూత్రంలో, కంసాలి, వజ్రపు పనివారు, వస్త్రాలకు రంగువేసేవారు, మాలకార్లు (పూలమాలను అల్లేవారు), సుగంధ ద్రవ్యాలను (perfumes) తయారు చేసేవారు, మత్తు పానీయాలను అమ్మేవారు, చాకలివారు, మంగలివారు, పట్టణ వాసుల అవసరాలను తీర్చేవారుగా పేర్కొనబడ్డారు. ఈ గ్రంథం నుండి, బంగారు, వెండి పాత్రలను ధనికులు, ఇత్తడి, రాగి, ఇత్యాది లోహ పాత్రలను

BRAOU

సామాన్యులు, మట్టి, వెదురు, చెక్క, తోలు పాత్రలను వేద ప్రజలు వాడినట్లు తెలుస్తోంది. ఈ వస్తువులను కంసాలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చర్మకారులు తయారుచేసేవారు. గనుక, వీరు ప్రజా జీవనంలో ముఖ్యపాత్ర వహించారు. వీరు గృహోపకరణాలేకాక, ఉత్పాదనావసరాలైన పనిముట్లను కూడా వీరే తయారుచేసేవారు. దంతం పనివారు, శిల్పకారులు, కంసాలులు, అలంకరణ సామగ్రిని కూడా తయారుచేసేవారు. తీర ప్రాంతాలలో శంఖు వస్తువులు కూడా తయారుచేయబడేవి.

పశ్చిమోత్తర భారతదేశంలో కుట్టుపనివారు ప్రసిద్ధి కెక్కారు. ఇంకా, అతి ముఖ్యమైన నేతప నివారు, గణకులు (scribes), బొస్తరులు మొదలగు వృత్తిపనివారు, దేశ వ్యాప్తంగా వారి పనులలో ప్రసిద్ధి కెక్కారు.

3.3.1 : ఉత్పత్తి విధానం, ఉత్పత్తి సంబంధాలు

ఉత్పత్తి కులపరంగా, లేదా వంశపారంపర్యంగా కొనసాగింది. అయితే, చేతివృత్తి ఉత్పాదనల (craft items) వ్యాపారం పెరగటం, వృత్తి పనుల విస్తరణకు దారితీసింది. ఒక తరహా వస్తువులను ఉత్పాదన చేసే వారిలో నైపుణ్యత (specialization)ను బట్టి, ఆ కులం మరల శాఖలుగా విభజించబడేది. లోహ పనివాళ్లలో, వారుపయోగించే లోహాన్ని బట్టి, శాఖలుగా ఏర్పడితే, నేతపనివారు వారుపయోగించే ముడి పదార్థాన్ని బట్టి, ఉన్ని, ప్రత్తి, పట్టు పనివార్లుగా విభజింపబడ్డారు. ఈ విధంగా, వృత్తి పనులు కులాలు, శాఖల వారీగా చేపట్టబడ్డాయి.

ఉత్పాదనలో ముడి పదార్థాల లభ్యతను బట్టి, ఒక్కో ప్రాంతం ఒక్కో వృత్తి పనికి ప్రసిద్ధి కెక్కింది. వృత్తి ఉత్పాదనలలో కూడా, ఐరోపాలో లాగ, గృహ (domestic) లేదా, గృహోత్పత్తికి ముడి పదార్థాలనిచ్చే (putting out) విధానం, అంటే, వ్యాపారులు ముడి పదార్థాలను పనివారి (artisans) కిచ్చి, వారికి కావాల్సిన వస్తువులను ఆర్డర్ చేసి, తయారుచేయించుకొని, వారే ఆ వస్తువుల వ్యాపారాన్ని సాగించేవారు. ఇలాంటి పద్ధతి మన దగ్గర కనబడదు. ఇక్కడి పనివారు (artisans) ముడి పదార్థాల సేకరణ, వస్తు తయారీ, అనేక సందర్భాలలో వ్యాపారాన్ని, అన్నిటినీ వారి వారి సంఘాల ద్వారా సాగించేవారు.

కుటుంబపరంగా సాగినంత వరకు, వృత్తిపనిని పిల్లలు కుటుంబంలోని పెద్దల నుండి నేర్చుకొనేవారు. వారి విద్య, వృత్తి విద్యే.

3.3.2 : వృత్తిపనివార్ల సంఘాలు

వృత్తి పనివారు తమ పనిని బట్టి, శ్రేణులు (సంఘాలు)గా ఏర్పడేవారు. తొలి మధ్యయుగపు శాసనాలలో వృత్తిపనివార్ల సంఘాల గురించి అనేక ప్రస్తావన (references) లున్నాయి. ఇవి, వారు సాగించిన వృత్తిని బట్టి వేర్కొనబడ్డాయి. ముందు చెప్పబడినట్లుగా, వీరి సంఘాలు వృత్తిపనికి కావలసిన ముడి పదార్థాల నుండి తయారైన వస్తువుల అమ్మకం వరకూ, అన్ని కార్యకలాపాలను నిర్వహించేవి.

తొలి శాసనాలలో వృత్తి పనివారు, వ్యాపారులు, దేవాలయాలు, బౌద్ధ ఆరామాల నుండి ఋణ సహాయాలను పొందటం, సామాజిక జీవనాన్ని క్రమబద్ధం (organise) చేసేవి. ఒక వృత్తి ననుసరిం చేవారు ఒక సంఘంగా ఏర్పడేవారు. ఈ సంఘాలు బ్యాంక్‌లవలె పనిచేసేవి. అంతేకాకుండా, ప్రతి

BRAOU

సంఘానికి కొందరు ముఖ్యులతో కూడిన అధికార్లు (heads) వుండేవారు. వీరికి, పన్ను నేకరించి, రాజ్యానికి అందజేసే అధికారం కూడా వుంది. కొన్ని సందర్భాలలో ఈ సంఘాలు స్వతంత్రంగా (autonomons) గా వ్యవహరించినట్లు, చరిత్రకార్లు పేర్కొంటున్నారు. వారు వారి వృత్తిపరమైన, కులపరమైన వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించేవారు.

3.3.3 : ఉత్పత్తి పంపిణీ విధానం

వృత్తి పనివారు తయారుచేసిన వస్తువుల అమ్మకం, పట్టణాల లోని దుకాణాల ద్వారా, మార్కెట్ల ద్వారా జరిగేది. ఈ విక్రయంలో వారి సంఘాలు ప్రత్యక్షంగాను, కొన్ని సందర్భాలలో పరోక్షంగాను పాల్గొనేవి. ప్రాంతీయావసరాలకై ప్రత్యక్షంగాను, ఇతర ప్రాంతాలు, దేశాల వ్యాపారంలో పరోక్షంగాను పాల్గొనేవారు. అంటే, విదేశీ వ్యాపారంలో వారి వస్తువులు ఇతర వ్యాపారస్తుల ద్వారా విక్రయింపబడేవి. ఇలాంటి సందర్భాలలో వ్యాపారులు వారికి కావాల్సిన వస్తువులను ముందు సూచించే అవకాశముంది.

ఎనిమిది, పది శతాబ్దాలలో చేతిపనివారు (artisans) వ్యవసాయం, సైనిక సంబంధ విధుల (military functions) తో సహా నిర్వర్తించేవారని, మార్కెట్ ఆర్థిక వ్యవస్థ (economy) పెరగటం ద్వారా, పదకొండవ శతాబ్దానికి కేవలం వ్యాపార నిమిత్తం ఉత్పత్తి (commodity production)ని చేసేవారని, ఆర్. యన్. నంది (R.N. Nandi) తెలియజేస్తున్నాడు.

వీరి పని సమాజ నాగరికతాభివృద్ధికి తోడ్పడేదైనప్పటికీ, సామాజికంగా వీరి స్థాయి, అగ్ర కులాలకంటే తక్కువగా చూడబడింది.

BRAOU

3.4 : వ్యాపార వాణిజ్యాలు

ఎనిమిదో శతాబ్దం నుండి పదమూడో శతాబ్దందాకా, ఆర్థిక, సామాజిక మార్పులు క్రమేణా మధ్యయుగ లక్షణాలను పెంపొందించేవిగా జరిగాయి. వీటి ప్రభావం రాజకీయ స్థితిని కూడా ఫ్యూడల్ వ్యవస్థగా మార్చింది.

వ్యాపార వాణిజ్యాలలో, ఏడవ శతాబ్దం నుండి తొమ్మిదో శతాబ్దం వరకు ఒక దశగా, పదో శతాబ్దం నుండి పదమూడో శతాబ్దం వరకు ఇంకో దశగా, చరిత్రకారులు పేర్కొంటున్నారు. మొదటి దశను వ్యాపార క్షీణ దశగా, రెండో దశను అభివృద్ధి దశగా చూడటం జరిగింది. ఈ విషయాల్ని పరిశీలిద్దాం. రెండు దశలుగా ఐరోపా భూస్వామ్య (feudal) వ్యవస్థలో గమనించ (trace) బడ్డాయి. అయితే, భారతదేశానికి ఎంతవరకు వర్తిస్తాయి?

3.4.1 : వ్యాపారం క్షీణించిందా?

రోమన్ సామ్రాజ్యంతో మన ప్రాచీన విదేశీ వ్యాపారం ముడిపడి వుండేది. ఈ వ్యాపారం చాలా లాభదాయకంగా వుండేది. ఈ వ్యాపారం ద్వారానే మన దేశంలో ఎన్నో వెండి, బంగారు నిల్వలు ఏర్పడ్డాయి. (మన దేశంలో వెండి, బంగారు గనులు అతి తక్కువగా తవ్వబడ్డాయి.) అయితే, రోమ్ సామ్రాజ్య పతనం మన దేశ, విదేశీ వ్యాపారంపై ప్రభావాన్ని చూపెట్టింది. ఇస్లాం ఆవిర్భావం కూడా వ్యాపారంపై ప్రభావాన్ని వేసింది. ఈ కారణాలవల్ల, భారతదేశంలో వెండి, బంగారు నాణేల సంఖ్య తగ్గింది. నాణేలు ఎక్కువగా దొరకనందువల్ల, వాటి పరిమాణం తగ్గటం వల్ల,

ఎనిమిది, తొమ్మిది శతాబ్దాలలో వ్యాపారం క్షీణించిందని చరిత్రకారులు (ముఖ్యంగా ఆర్.యస్.శర్మ) పేర్కొన్నారు. ఇది పట్టణాల స్థితిని కూడా తగ్గించిందని వారి అభిప్రాయం.

అయితే, ఇప్పటి విదేశీ వ్యాపారం మరో మలుపు తిరిగింది. అరబ్ సామ్రాజ్య విస్తరణ పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికా ప్రాంతాలకు జరగటం ద్వారా, బంగారు గనుల ప్రాంతాలపై అరబ్బులకు ఆధిపత్యం దొరికింది. అంతేకాక, అరబ్బులు సముద్రయానులు (sea-faring) కావటం వలన, సముద్ర వ్యాపారంలో చాలా ప్రఖ్యాతి గాంచారు. ధనిక అరబ్బులకు భారతదేశ సుగంధద్రవ్యాలు, మసాల దినుసులు, దుస్తులపైగల మక్కువ, వదో శతాబ్దాని కల్లా, వారిని భారతదేశం తోటి, ఆగ్నేయ, ఆసియా దేశాలతోటి వ్యాపారాన్ని సాగించేట్లు చేసింది. ఈ వ్యాపారంలో అరబ్బుల పాత్ర ముఖ్యమైంది కావటం చేత, భారత వ్యాపారులు కేవలం మధ్య (intermediary) వ్యాపారస్తుల స్థాయికి దిగజారారు, కానీ, ఆగ్నేయ ఆసియా వ్యాపారంలో భారత వ్యాపారులు తమ ప్రాధాన్యతను నిల్పుకొన్నారు. రాజ్యం (State) కూడా వీరికి తమ యుద్ధాల ద్వారా వ్యాపార కేంద్రాలపై తమ ప్రోత్సాహాన్నందజేశారు.

దేశీయ వ్యాపారం కూడా ఈ కాలంలో అభివృద్ధి చెందింది. బంగారు, వెండి నాణేల వాడకం ఎక్కువ లేకపోయినా, ప్రాంతీయ తూనికలు, కొలతల వినియోగం, ప్రాంతీయ దేశీయ వ్యాపారాన్ని పెంపొందించాయి. దీనిక్కారణం, ఈ కాలంలో సామ్రాజ్యాలు కాకుండా, అనేక ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం. రాజకీయంగా విభజింపబడటంచేత, ప్రాంతీయంగా వ్యాపారం, ఇతర సాంస్కృతిక అభివృద్ధి జరిగింది. ప్రాంతీయ భాషలు, వాటిలో వాఙ్మయం అభివృద్ధి చెందింది. పాత పట్టణాల స్థానంలో, ప్రాంతీయంగా అనేక చిన్న పట్టణాల పెరుగుదల, నగరీకరణ ప్రక్రియ కొనసాగింపు (urbanisation process continuation) జరిగింది.

BRAOU

3.4.2 : వ్యాపార సంఘాలు

దక్షిణ భారత వ్యాపార సంఘాలలో రైతులు కూడా పాల్గొన్నట్లు చెప్పబడుతోంది. దీనిక్కారణం, వ్యాపార వస్తువులలో వ్యవసాయ ఉత్పత్తులుండటం. వ్యాపార సంఘాలలో దేశీయ, విదేశీయ అనే రెండు రకాల సంఘాలు ఉండేవి. దేశీయ వ్యాపారం చేసేవి, దేశీయ సంఘాలుగా, విదేశీ వ్యాపారాన్ని చేసే సంఘాలు విదేశీ, నానాదేశీ అని పిలువబడేవి. దేశీయ వ్యాపార సంఘాలలో చేతివనివారు (artisans) కూడా పాల్గొనేవారు. నేతవనివారు వారి వ్యాపార సంఘాన్ని కూడా కల్గివుండేవారు. అలాగే, సుగంధ వ్యాపారులు (Perfume traders), నూనె వ్యాపారులు మొదలగువారు, వారి వారి సంఘాలను కల్గివుండేవారు. కొందరు వ్యాపారులు కొన్ని వస్తువుల ప్రత్యేకులు (specialists) గా వ్యవహరించేవారు. వారిలో పోక వ్యాపారులు, పంచ లోహ బెహారులు మొదలగువారు ముఖ్యులు.

అయితే, ఉత్తర భారతదేశంలో ప్రాచీన సమాజంలో విస్తృతంగా వ్యవహరించిన వ్యాపార సంఘాలు, తొలి మధ్యయుగంలో ప్రాంతీయ వ్యాపారానికి పరిమితమయ్యాయి.

3.4.3 : పట్టణాల స్థితిగతులు

ఉత్తర భారతదేశంలో ముందుకంటే తగ్గుముఖంలో సాగిన వ్యాపారం, పట్టణాల స్థితిని దెబ్బ తీసిందని చరిత్రకారుల అభిప్రాయం. అరబ్ భౌగోళికుల ప్రకారం చైనాతో పోల్చిచూస్తే, భారత దేశంలో పట్టణాల సంఖ్య తక్కువ. అయితే, రేవు పట్టణాలుండటాన్ని వారు సూచిస్తున్నారు. రేవు

పట్టణాలు సముద్ర వ్యాపారం ద్వారా అభివృద్ధి చెందాయి. గుజరాత్, మలబార్, తమిళనాడులోని రేవు పట్టణాలు చాలా సంపదతో తులతూగేవి. ఈ సంపదకు సముద్ర వ్యాపారం, అరబ్బులు మొదలగు విదేశీయులు ఈ ప్రాంతాలలో నివసించటం కారణం.

అరబ్బులు దేబాల్ (సింధు ప్రాంతం) కాంబె, థానా, సొపార, కొలం (క్విలన్) మొదలగు రేవు పట్టణాలకు తమ నౌకలు చేరేవని, పేర్కొన్నారు.

ఆగ్నేయ ఆసియా (South-East Asia) తో జరిగిన వ్యాపారం కూడా, తీర ప్రాంతాల పట్టణాల స్థితిని మెరుగుపర్చింది.

3.4.4 : వడ్డీ వ్యాపారం

ఈ కాలంలో వడ్డీ వ్యాపారం ఎక్కువగా అభివృద్ధి చెందింది. వడ్డీ రేటు 15% నుండి 30% వరకు వుండేది. నాణేల సంఖ్య తక్కువ కావటం వల్ల, వడ్డీ రేటు అంత అధికంగా ఉండేది. వడ్డీ రేట్లు కులం మీద ఆధారపడి ఉండేవి. బ్రాహ్మణులకు తక్కువ, శూద్రులకు ఎక్కువ రేట్లు ఉండేవి.

3.5 : దేవాలయాలు : ఆర్థిక విధానంలో వాటి పాత్ర

దేవాలయాలు, ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, పెద్ద భూస్వాములు (landed magnates) గా కూడా వర్తించేవి. ముఖ్యంగా తమిళనాడు, కేరళలో, దేవాలయాలకు, అనేక గ్రామాలు దానం చేయబడేవి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలలో కూడా, కొన్ని పెద్ద దేవాలయాలు పెద్ద భూస్వాములు (landed magnates) గా వర్తించాయి. పెద్ద దేవాలయాలున్న ప్రదేశాలు పెద్ద పట్టణాలుగా అభివృద్ధి చెందటాన్ని ఆచార్య ఆర్. చంపకలక్ష్మి (Prof. R. Champakalakshmi) తన వ్యాసంలో పేర్కొన్నారు. త్రిపురాంతకం దేవాలయానికి దాదాపు మూడు వందల గ్రామాల దాకా వున్నట్లు తెలుస్తోంది. ఆచార్య డి. యన్. ఝా తన "Temples as Landed Magnates in Early Medieval South India, 700-1300 A.D." అనే వ్యాసంలో (R.S. Sharma ed. **Indian Society Historical Probings**), అనేక గ్రామాలు, దానం చేయబడ్డ దేవాలయాలు, అన్ని విధాల ఫ్యూడల్ భూస్వాములుగా వ్యవహరించినట్లు తెలియజేస్తున్నాడు. అదే విధంగా, జార్జ్. డబ్లుయు. స్పెన్సర్ (George W. Spencer) తన "Temple Money Lending and Livestock Redistribution in Early Tanjore" **(IESHR V September, 1968)** అనే వ్యాసంలో, తమిళనాడులో దేవాలయాలు, వడ్డీ వ్యాపారం, పశు సంపద వెంపకానికి తిరిగి పంచడం వంటి విషయాలపై, వివరాలను అందజేస్తున్నాడు. వర్తకులకు వాణిజ్య వ్యాపారాల నిమిత్తం డబ్బును అప్పుగా ఇవ్వడం, పశు సంపద, భూములను ఉత్పత్తి నిమిత్తం పంపిణీ చేయడం ద్వారా, దేవాలయాలు ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డాయి. కె. ఏ. నీలకంఠ శాస్త్రి ప్రకారం, దేవాలయాలు ఎందరికో జీవనోపాధిని కల్పించాయి (అంటే, Temples were large employers).

3.6 : సంగ్రహంగా

తొలి మధ్యయుగపు ఆర్థిక లక్షణాలు నాటి సామాజిక వ్యవస్థ మొత్తాన్ని నిర్దేశించేవిగా కన్పడుతున్నాయి. నాటి వ్యవస్థ పూర్తిగా ఐరోపా వలె ఫ్యూడల్ కాకపోయినప్పటికి, ఇక్కడి ఉత్పత్తి సంబంధాలు దోచుకునేవి (exploitative) గా ఉండటం; భూమిపై ఆధారపడి ఎక్కువ శాతం జీవించడం, అంటే సహజ ఆర్థిక వ్యవస్థ (natural economy) ఉండటం; భూస్వాములు (feudal lords) కూడా

BRAOU

ఐరోపాలోవలె పాలనాధికారం, పన్ను వసూలు చేసే అధికారాన్ని కల్గివుండటం; రైతు స్థితి అణగారి ఉండటం వంటి లక్షణాలు, భూస్వామ్య (feudal) విధానాన్ని పోలివున్నాయి. ఈ లక్షణాలు ముందుగా ఉత్తర భారతదేశంలో, క్రమంగా దక్షిణ భారతదేశంలో కన్పడతాయి.

ఈ వ్యవస్థలో రాజు సామంతులకు రెవిన్యూ, పాలనాధికారాన్ని ఉంచాడు. వారు తమ సైన్యాన్ని కూడా కల్గివుండేవారు. అనేక సందర్భాలలో వారు తమ నాణేలను కల్గివుండేవారు.

రాజు తన అధికారులకు (Royal officers) జీతాలుగా భూములను, వాటిపై రెవిన్యూను ఇచ్చేవాడు. ఏడో శతాబ్దం నుండి ఈ విధానం పెరిగింది.

వ్యవసాయాన్ని ఎక్కువగా శూద్రులు చేసేవారు. వీరిలో స్వతంత్ర రైతు వర్గం కూడా ఉంది. వీరు కాక, భూమిని కౌలుకు తీసుకొనే రైతులలో, శాశ్వత కౌలుదార్లు (permanent tenants), తాత్కాలిక కౌలుదార్లు (tenants-at-will), అని రెండు రకాలుగా ఉండేవారు. వీరు ఉత్పత్తిలో కొంత భాగం భూస్వాములకు, ఇంకా పన్నుల రూపంలో అధిక శాతాన్ని వైవారికి ఇచ్చేవారు.

భూస్వాములు (feudal lords) వసూలించే పన్నులలో కొంత భాగాన్ని రాజుకు చెల్లించి, మిగిలిన సంపదను వారే ఉంచుకొనేవారు. భూస్వాములు (feudal lords) మహాసామంత, సామంత, మహా మాండలిక, మాండలిక అని పిలువబడేవారు. వారిలో వరుస క్రమం (gradation) వుండేది. ఈ అంతస్థులు (hierarchy) కూడా భూస్వామ్య (feudal) లక్షణమే. వారి వారి భూసంపదను బట్టి, రాజుకు వారి విధేయతల (loyalties) ను బట్టి, వారి స్థాయి వుండేది. వీరి కింద రణక, ఠాకూర, భోక్త అనే భూస్వాములుండేవారు.

గ్రామాలు స్వయంప్రతిపత్తిని కల్గివున్నట్లు కొందరి చరిత్రకారుల అభిప్రాయం. అయితే, ఇది ఇతర ప్రదేశాలతో గ్రామానికి సంబంధం లేకుండా చేసేది కాదు. గ్రామాలలో ఉత్పాదన గ్రామావసరాలకే కాక, వ్యాపార నిమిత్తం కూడా కొన్ని ప్రాంతాలలో సాగింది. అదనపు ఉత్పత్తి రైతు నుండి భూస్వాముల చేతికి చేరేది. రైతుకు కేవలం తన కుటుంబ పోషణకు మాత్రమే సరిపోయేటంత ఉండేది. రైతు స్థితి అణగారి ఉండటంతో, అతనికి ఉత్పత్తి పెంచుకోవాలనే ఉత్సాహం ఉండేది కాదు.

పరిమితంగా సాగిన ఉత్పాదన వ్యాపారాన్ని వెనుకకు పడేసిందని, అందుకే నాణేల విడుదల తక్కువైందని, చరిత్రకారుల ఉద్దేశం. అంతేకాక, ప్రాంతీయ కొలతలు, తూనికలు కూడా వ్యాపారాన్ని తక్కువ స్థాయికి దించాయనే ఉద్దేశం కూడా ఉంది.

రాజులు, సామంతులు, ఇతర భూస్వాములు, ధనిక వర్గం తమ అదనపు సంపదను వ్యాపారంలో, లేదా ఇతర ఉత్పత్తి అభివృద్ధికై వినియోగించక పోవటంతో, వ్యవసాయేతర రంగం అంతగా అభివృద్ధిచెందలేదు. వీరు తమ సంపదను విలాసాలకు, దేవాలయాలు, పెద్ద భవన నిర్మాణాలకు వినియోగించారు. అయితే, భవన, దేవాలయ నిర్మాణాలు, వృత్తి పనివారికి ప్రోత్సాహకరం.

సామంతులు, భూస్వాముల పెరుగుదల, సంపద విభజనకు, రైతుపై ఒత్తిడికి దారితీశాయి. దేవాలయాలు కూడా అదనపు పన్నులను విధించాయి.

BRAOU

బ్రాహ్మణులకు భూదానాలు సర్వమాన్యాలుగా (tax-free) ఇవ్వబడేవి. అయినా వారి భూములపై పనిచేసే రైతులపై భారం తగ్గలేదు. కొందరు శూద్రులు నిర్బంధ శ్రమను(forced labour) కూడా చేయాల్సి వచ్చేది.

భూస్వాములకే పాలనాధికారముండేది. భూమి సంపదకు సంకేతమైంది. వ్యక్తి ఆస్తిగా రూపుదిద్దుకొంది.

దేశీయ వ్యాపారులు విదేశీ వ్యాపారంలో ప్రత్యక్షంగా కాక, పరోక్షంగా, అరబ్బుల రాకవల్ల, వారి ఆధిపత్యం (domination) వల్ల, పాల్గొనాల్సి వచ్చేది. అయితే, ఆగ్నేయ ఆసియా వ్యాపారం ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగింది. పదో శతాబ్దం నుండి తిరిగి వ్యాపారం పెద్ద ఎత్తున కొనసాగింది. అనేక పట్టణాలు అభివృద్ధిచెందాయి. వ్యాపారాభివృద్ధి వృత్తిపని వారి అభివృద్ధికి దారితీసింది. వారు దేశీయ అవసరాలకేకాక, విదేశీ వ్యాపారానిక్కూడా ఉత్పత్తిని కొనసాగించారు. వృత్తిలో నిపుణత పెరిగి శ్రమ విభజనతో, అనేక కులాల ఆవిర్భావం జరిగింది. ఈ రకంగా ఫ్యూడల్ లక్షణాలు భారతీయ వ్యవస్థకు అనుగుణంగా నెలకొన్నాయి.

అయితే, భారతదేశ మంతటా ఒకే రకమైన పద్ధతిలో ఆర్థికాంశాలు మార్పు చెందలేదు. కొన్ని ప్రాంతాలు మిగతా ప్రాంతాల కంటే ఎక్కువ అభివృద్ధి చెందటం, అన్ని దశలలో జరిగింది. అయితే, అభివృద్ధి చెందిన ప్రాంతాల ప్రభావంతో, ఇతర ప్రాంతాలు క్రమంగా అభివృద్ధిచెందటం జరిగింది. భౌగోళికంగా సహజ వనరులు సమానంగా విస్తరించలేదు కనుక, ఈ అసమానత తొలి మధ్య యుగంలో మరింత ప్రస్ఫుటమై, గోచరిస్తుంది. కనుక, కేవలం కొన్ని ప్రాతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, సాధారణీకరణ (generalisation)ను చేయటం జరుగుతుంది. అందుకే, సమాజ లక్షణాన్ని అధ్యయనం చేసేటప్పుడు ఆధిక్య లక్షణాల (dominant features) ను దృష్టిలో ఉంచుకోవటం జరుగుతుంది. ఎక్కువ ప్రాంతాలకు వర్తించే అంశాలను, ఆయుగ లక్షణాలుగా అంచనా వేయాలి.

అంతేకాకుండా, ఎనిమిది నుండి పదమూడో శతాబ్దం వరకు తొలి మధ్యయుగంగా పేర్కొనబడింది. కాని, తొలి మధ్యయుగ లక్షణాలు, ఆరు, ఏడు శతాబ్దాలలోనే మొదలయ్యాయి. సమాజం నిత్య చైతన్యంతో, ప్రతి సమయంలో ఏదో మార్పుకు దారితీసింది. ఆ మార్పులు సమాజాన్ని ముందుకు తీసుకుపోయేవి (progressive) గా ఉంటాయి.

తొలి మధ్యయుగం సహజ ఆర్థిక వ్యవస్థ (natural economy)గా ఉండటం- అంటే, వ్యవసాయ ప్రధానంగా వుండటం- అన్ని ప్రాంతాలకు వర్తిస్తుంది. ఆచార్య యన్. ఆర్. రే తన "The Medieval Factor in Indian History" అనే వ్యాసంలో, మధ్యయుగత్వం (medievalism) లో ప్రధానాంశంగా, సహజ ఆర్థిక వ్యవస్థ (natural economy) ను పేర్కొన్నాడు. ఐరోపా, మిగతా ప్రపంచమంతటికి, ఈ విషయం వర్తిస్తుంది. అన్ని మధ్యయుగ (medieval) సమాజాలు, వ్యవసాయ ప్రధానమైనవే. కానీ, వ్యాపారం విషయంలో, ఐరోపా, ఆసియాల మధ్య తేడా కన్పడుతుంది. కొందరు చరిత్రకారులు- ముఖ్యంగా ఆర్. యస్. శర్మ, ఇతరులు - ఐరోపాలోలాగ, భారత దేశంలో కూడా, వ్యాపార క్షీణత, పట్టణాల క్షీణత (decline of trade, decay of towns) క్రీ.శ. 600 నుండి 900 వరకున్నట్లు చూపెట్టారు. కానీ, యిటీవలి పరిశోధనలు క్రొత్త పట్టణాల ఆవిర్భావాన్ని, వ్యాపారం మరో మలుపు తిరిగి కొనసాగటంగా పేర్కొన్నాయి.

BRAOU

3.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగ వ్యవసాయ విధాన లక్షణాలను పేర్కొనండి.

2. వృత్తి పనులు, వాటి సంఘాల పని తీరును తెల్పండి.

3. తొలి మధ్యయుగపు వ్యాపార స్థితిగతులను విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థపై చరిత్రకారుల అభిప్రాయలెలా ఉన్నాయి?

2. తొలి మధ్యయుగపు పన్నుల విధానాన్ని వివరించండి.

3. తొలి మధ్యయుగపు ఆర్థిక విధానంలో దేవాలయాల పాత్ర ఎట్టిది?

3.8 : ఉపయుక్త గ్రంథాలు

R.N. Nandi : **Growth of Rural Economy in Early Feudal India**

Do : "Feudalisation of State in Medieval South India," in **Social Science Probings, Vol I. No. 1, March 1984,** pp.33-59

R.S. Sharma & D.N. Jha : "The Economic History of India up to A.D. 1200: Trends and Perspective" in the **Journal of the Economic and Social History of the Orient, Vol. XVII, 1974,** pp. 48-80

Appadurai A : **Economic Conditions in South India, 1000-1500 A.D. 2 Vols.**

Pandey. A.B. : **Early Medieval India**

Nilakanta Sastry K.A. : **Comprehensive History of India, Vol II.**

Ghoshal U.N. : **Glimpses of Ancient Indian History**

Adhya G.L. : **Early India - An Introductory Outline**

Thapar, Romila : **A History of India, Vol. I.**

Do : **Interpreting Early India.**

Sharma, R.S. : **Material Culture and Social Formations in Ancient India.**

Do : **Perspectives in Social and Economic History of Early India.**

BRAOU

Nilakanta Sastry	:	**History of South India**
Chattopadhyaya, B.D.	:	**Making of Early Medieval India**
Kosambi, D.D.	:	**An Introduction to Indian History**
Baden Powell	:	**Indian Village Community**
Jha, D.N.	:	**Ancient India : An Introductory Outline.**
Majumdar, R.C. (ed)	:	**Comprehensive History of India, Vol. III**

రచయిత్రి : డా. ఐ. లక్ష్మి

BRAOU

భాగం-4 : భారతదేశ సముద్ర వ్యాపారం : దేశీయ, విదేశీయ వ్యాపారం

విషయక్రమం

4.0 : లక్ష్యాలు

4.1 : పరిచయం

4.2 : దేశీయ వ్యాపారం : వ్యాపార వస్తువులు

4.2.1 : దేశీయ వ్యాపారం : రవాణా సౌకర్యాలు

4.2.2 : దేశీయ వ్యాపారం : వర్తక సంఘాలు

4.2.3 :దేశీయ వ్యాపారం : వితరణ పద్ధతి (మార్కెటింగ్)

4.3 : విదేశీయ వ్యాపారం : ఉత్తర ప్రాంతం

4.3.1 : విదేశీయ వ్యాపార వస్తువులు

4.3.2 : నౌకా నిర్మాణం

4.3.3 : నాణేల ఉపయోగం

4.3.4 : పట్టణాలు

4.4 : దక్షిణ భారత సముద్ర వ్యాపారం

4.4.1 : వ్యాపార వస్తువులు

4.4.2 : సముద్ర వ్యాపారం : ప్రభుత్వ పాత్ర

4.5 : సంగ్రహంగా

4.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

4.7 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

4.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, క్రీ.శ. 700-1200 మధ్య కాలంలో, భారతదేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో సముద్ర వ్యాపారం, దీని అంగాలుగా దేశీయ, విదేశీయ వ్యాపారాలెలా సాగాయో, తెలుసుకోగల్గాలి. వీటి కనుబంధంగా ఉన్న నౌకా నిర్మాణం, పట్టణాభివృద్ధి, నాణేల వాడకం లాంటి విషయాల గురించి కూడా సమాచారాన్ని గ్రహించగల్గాలి. నాటి సమాజాభివృద్ధికి ఈ వ్యాపార నిర్వహణ ఏవిధంగా దోహదపడిందనే విషయాన్ని కూడా గ్రహించగల్గాలి.

4.1 : పరిచయం

వర్తక వ్యాపారం సమాజంలో వ్యవసాయం తర్వాత అతి ముఖ్యమైన ఆర్థికాంశం. వర్తక వ్యాపార స్థాయిని బట్టి, సమాజ నాగరికతా స్థాయిని అంచనావేయొచ్చు. ఎందుకంటే, ఏయే వస్తువులు సమాజంలో గిరాకిలో ఉంటాయో పరికిస్తే, ఆవస్తువులను తయారుచేసే వారి స్థితిగతులనుండి, ఆ వస్తువులను కొనుగోలుచేసే స్థితిగతుల దాకా, అన్ని అంశాలను తెలుసుకోవచ్చు.

వ్యాపారం సామాజికావసరాల నుండే పుట్టింది. వ్యాపారానికి ముఖ్య కారణం, భౌగోళికంగా వనరులు ఒకే రకంగా లభ్యం కాకపోవటం. అంటే ఒక ప్రాంతంలో కొన్ని వస్తువులు ఎక్కువగా లభిస్తే, మరికొన్ని ప్రాంతాలలో ఇతర వస్తువులు లభించటం. రెండు ప్రాంతాల వాసులకు అన్ని వస్తువులను అందుబాటులోకి తేవటానికి, వ్యాపారం ఉపయోగపడుతుంది.

వ్యాపారం అతి ప్రాచీన సమాజాలలో వ్యవసాయ వస్తువుల మార్పిడిగా మొదలై, రాను రాను అనేక ఇతర, అంటే, వ్యవసాయేతర వస్తువుల (non-agricultural commodities) మార్పిడికి ; తదుపరి, అంటే, అధునిక పరిస్థితులలో సాంకేతిక వైజ్ఞానిక మార్పిడి దాకా పెరిగింది. వ్యాపారం అనేక ప్రాంతాల ప్రజల మధ్య ఆర్థికమైన సంబంధాలనే కాక, సాంస్కృతిక సంబంధాలను కూడా నెలకొల్పటానికి దారితీసింది. ఈ రకంగా సమాజంలో వ్యాపారం అతి ముఖ్యమైన ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడింది.

ప్రస్తుత భాగంలో, తొలి మధ్యయుగంలో వ్యాపారం, అంటే దేశీయ, విదేశీయ వ్యాపారం ఏ స్థాయిలో జరిగిందో తెలుసుకుందాం. ముఖ్యంగా, ఈ తొలి మధ్యయుగ కాలంలో, రెండు దశలుగా వ్యాపారాభివృద్ధిని గమనించొచ్చు. క్రీ.శ. 600-900 మధ్యకాలానికి చెందిన నాణేలు ఎక్కువగా దొరకక పోవటంపై ఆధారపడి, కొందరు చరిత్రకారులు, ముఖ్యంగా ఆర్. యస్. శర్మ వంటివారు, అప్పటి విదేశీయ వ్యాపారం క్షీణించినట్లు తెలియజేస్తున్నారు. అయితే, ఈ కాలంలో ఎక్కువగా ప్రాంతీయ తూనికలు, తూనికరాళ్లు ఉపయోగంలో ఉండటం, శాసనాల ద్వారా తెలుస్తోంది. కనుక, దేశీయ వ్యాపారం ప్రాంతీయ స్థాయిలో సాగినట్లు తెలుస్తుంది. అయితే, దేశీయ వ్యాపారానికి కూడా, ప్రతి ప్రాంతం తమ తూనికలు, తూనికరాళ్లను కల్గివుండటం ఒక అవరోధమనే ఉద్దేశాన్ని వ్యక్తపరుస్తూ, ఇంకా గ్రామాలలో జీవనం గ్రామావసరాలను తీర్చే విధంగా (self-sufficient) ఉంది కనుక, దేశీయ వ్యాపారం కూడా అభివృద్ధి కాలేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అయితే, ఈ అభిప్రాయాన్ని పూర్తిగా అంగీకరించలేం. విదేశీయ వ్యాపారం అంతకు పూర్వం ఉన్న స్థాయిలో ఉత్తర భారతదేశంలో కనబడకపోయినా, తూర్పు, దక్షిణ ప్రాంతాలలో విదేశీ వ్యాపారం ముమ్మరంగా సాగింది. అదే విధంగా ప్రాంతీయ తూనికలు, తూనికరాళ్లు కొన్ని సమాన ప్రమాణాలను కలిగి ఉండేవి. వ్యాపారంలో ఈ మార్పు అంతగా ఇబ్బందిపెట్టేది కాదు. క్రొత్తగా వెలువడ్డ పరిశోధనలు వ్యాపారంలో మార్పిడి (shift) ని తెలియజేస్తున్నాయి.

రెండో దశ వ్యాపారంలో, పదో శతాబ్దంలో అరబ్ దేశాలతో, చైనాతో జరిగిన వ్యాపారంపై ఆధారపడి, తిరిగి పుంజుకొన్న దశగా చూడబడింది. అయితే, ఈ విదేశీయ వ్యాపారం ఎనిమిది, తొమ్మిది శతాబ్దాలలోనే సాగింది. ఎనిమిది, తొమ్మిది, శతాబ్దాల స్థాయి కంటే, పది, పదకొండు శతాబ్దాలలో మరికొంత విస్తృతిని చూడొచ్చు. కాని, అంతకు పూర్వంది పూర్తిగా క్షీణ దశ మాత్రం కాదు. కాకపోతే, గుప్తుల కాలం వరకూ సాగిన వ్యాపారంతో పోలిస్తే, కొంత తగ్గుదల (set-back) అయినట్లు చూడొచ్చు. కాని, పూర్తిగా క్షీణ దశగా మాత్రం కాదు.

BRAOU

4.2 : దేశీయ వ్యాపారం : వ్యాపార వస్తువులు

దేశీయ వ్యాపారంలో వర్తకుడు, వాహకుడు (merchant and carrier) ఒకరే. వర్తకులే వారి పశువుల (వస్తువులు మోసే) స్వంతదారులు. వర్తకులు అనేక రకాల వస్తువుల వ్యాపారాన్ని చేసేవారు. తామే వస్తువులను సేకరించి, మార్కెట్‌కు చేరవేసి, అమ్మేవారు. కొన్ని సందర్భాలలో, వృత్తిపని వాళ్లు స్వయంగా వర్తకం చేసేవారు. ఈ వర్తకులకు తమ స్వంత రక్షక దళం కూడా వుండేది.

'మితాక్షర' ప్రకారం, వర్తకంలో వర్తకులకు భాగస్వామ్యం ఉండేది. ఇది, సమూహాలుగా వ్యాపారాన్ని సాగించే పద్ధతికి, తద్వారా వ్యాపార సంఘాలకు దారితీసింది.

దక్షిణ భారతదేశంలో నూకలు, ప్రత్తి, పసుపు, బెల్లం, తమలపాకులు, వక్కలు, మిరియాలు, ఉప్పు, ధాన్యాలు, బానిసలు, కర్పూరం, కస్తూరి, కుంకుమ పూవు, గంధపు చెక్క, ముత్యాలు, ఆవాలు, ఇంగువ, మందులు, నూలు వస్త్రాలు వివిధ రకాల విలువైన రాళ్ళు– అంటే కెంపులు, వజ్రాలు, మొదలగునవి- రాగి, తగరం వంటి లోహాలు, ఏనుగులు, వివిధ రకాల పళ్ళు, కూరగాయలు, కొబ్బరి కాయలు, ఇత్యాది వస్తువుల మారకం జరిగేది. ఈ వస్తువులు ఎక్కువగా వ్యవసాయ ఉత్పాదనలు.

కొన్ని వస్తువులను తూకం ద్వారా, కొన్ని వస్తువులను సంఖ్యా రూపంలో అమ్మేవారు.

ఉత్తర, దక్షిణ భారతదేశంలో, నూనె కొలత ద్వారా అమ్మబడేది. ద్రవ పదార్థాలు కొలత ద్వారా, ఘన పదార్థాలు బరువు ద్వారా, పెద్ద వస్తువులు, ఖరీదైన వాటిని సంఖ్యా రూపంలో అమ్మేవారు.

ఉత్తర భారతదేశంలో కూడా, ఉప్పు, పప్పు ధాన్యాలు, నూనెలు, గోధుమలు, బియ్యం, వస్త్రాల వంటివి నిత్యావసరాలుగా, నాటి అమ్మక కొనుగోళ్లలో నిల్చాయి. ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో, వాణిజ్య పంటలైన నీలిమందు, ప్రత్తి, చెఱకు, గ్రామాల వ్యాపారాన్ని పెంచినట్లు తెలుస్తూంది. బాగేల్‌ఖండ్‌లో ఆహార ధాన్యాలు, ఉప్పు, మిరియాలు, మద్యం, నూనె, ఆకులు, కూరగాయలను అమ్మేవారని తెలుస్తూంది.

కనుక, దేశీయ వ్యాపారం ఎక్కువగా నిత్యావసర వస్తువులలో జరిగినట్లు, అలంకరణ వస్తువులు, ఇతర విలువైన వృత్తిపనివారు తయారుచేసిన (craft items) వస్తువుల్లో వ్యాపారం, పట్టణాలలో జరిగేది.

రాజస్థాన్‌లో ముందున్న గుజ్జాలు, నూనె, ఉప్పు వ్యాపారం పెరిగింది. చాహమాన శాసనాల ప్రకారం, గుజ్జాల వర్తకుల, మహాజనుల, శ్రేష్ఠి, తైలికుల వ్యాపారం పెద్ద ఎత్తున జరిగేది. ముఖ్యంగా, గుర్రాలు, ఉప్పు వ్యాపారం శాంభల్ కాలువపై జరిగేది. ఈ వ్యాపారం రాజ్యానికి చాలా ఆదాయాన్నిచ్చేదిగా వున్నట్లు, శాసనాలు తెలియజేస్తున్నాయి. పదకొండో శతాబ్దం నుండి నిత్యావసర వస్తువుల వ్యాపారం, ప్రజల జీవన విధానాన్ని మార్చేటంత స్థాయిలో జరిగింది. చాహమాన శాసనాల ప్రకారం, రాజస్థాన్‌లో గోధుమలు, ముడ్డ, రబ్బర్ (resin), నూనె, తమలపాకులు, మసాల ద్రవ్యాలు, పప్పు ధాన్యాల అమ్మకం పెరిగినట్లు తెలుస్తూంది. అంతేకాక, కంచు, వస్త్రాల వ్యాపారస్తుల స్థితి పెరిగినట్లు

BRAOU

కూడా తెలుస్తూంది. చాహమాన శాసనాలు మార్వార్ ప్రాంతానికి చెందిన వర్తకుల గురించి, అనేక అంశాలను తెలియజేస్తున్నాయి. వీరినే తర్వాతి కాలంలో మార్వాడీలంటారు.

పరామర శాసనాలలో కూడా, దేశీయ వ్యాపారాభివృద్ధి కనిపిస్తుంది. వారి ఒక శాసనం ప్రకారం, రాజస్థాన్‌లోని అర్థూన అనే పట్టణంలో, పెద్ద ఎత్తున వ్యాపారం సాగినట్లు తెలుస్తూంది. ఇక్కడ ధాన్యాలు, ముఖ్యంగా బార్లీ, దారం, ప్రత్తి, బట్టలు, ఉప్పు, చర్కెర, నూనె ఇత్యాది నిత్యావసర వస్తువుల వ్యాపారం సాగింది.

4.2.1 : దేశీయ వ్యాపారం : రవాణా సౌకర్యాలు

దేశీయ వ్యాపారం ప్రాంతీయావసరాలను తీర్చేదిగా ఉండేది. దేశీయ వ్యాపారం ముఖ్యంగా పట్టణాలు, నగరాలలో, తీర ప్రాంతాలలో జరిగేది. దేశంలో పట్టణాలు, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి, రోడ్డు ద్వారా, నీటి ద్వారా (నదుల తీర ప్రాంతాలలో), రవాణా సౌకర్యాలను కలిగి ఉండేవి.

గ్రామాలలో కూడా వ్యాపారం సాగేది. అయితే, ఇది గుణాత్మకంగా (qualitative) కాకుండా, పరిమాణాత్మకం (quantitative) గా జరిగింది. ఈ కాలంలో జరిగిన గ్రామ దానాలు, ఆ గ్రామాల మార్కెట్లపై విధించిన పన్నులతో సహా, చేయబడేవి.

గ్రామం గాని, పట్టణం గాని, భూ, జల మార్గాల ద్వారా కలపబడి వుండేవి. అయితే, నదుల ద్వారా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి పట్టణాలలో జరిగిన దేశీయ వ్యాపార స్థాయి, మిగతా దేశీయ వ్యాపారాని కంటే పెద్దదిగా చెప్పబడుతోంది. అన్ని పట్టణాలు రోడ్ల ద్వారా కలపబడ్డాయి. ఏ ప్రాంతానికి అవసరమైన విధంగా, ఆ ప్రాంతంలో బండ్లు, గుఱ్ఱాలు, ఒంటెలు, ఏనుగులు రవాణాకు ఉపయోగపడేవి. అంతేకాక, కాలి నడకన కూడా, కొందరు వర్తకులు దగ్గర ప్రాంతాల మార్కెట్లకు తమ వస్తువులను తీసుకుపోయేవారు.

తూర్పు బీహార్‌లోని కజంగల అనే ప్రాంతం నుండి, దక్షిణ-పశ్చిమ బెంగాల్‌ను, ఒరిస్సాను కలుపుతూ, ఒక మార్గం వేర్కొనబడింది. అలాగే, ఇంకో మార్గం మాల్వా నుండి గుజరాత్‌కు, మరో మార్గం మాల్వా నుండి బీహార్‌కు, ఇంకోటి ఉత్తరప్రదేశ్‌లోని జలాం జిల్లాలోని కల్పి నుండి బీరార్‌కు ఉండేది.

అన్ని ప్రదేశాల నుండి దక్షిణ భారత పట్టణాలకు కూడా రహదార్లున్నట్లు, శాసనాలలో ఉంది. నీలకంఠ శాస్త్రి ప్రకారం, గ్రామవాసులు రహదార్ల నిర్మాణంలో తమ శ్రమదానాన్ని చేయాల్సున్నట్లు, ముఖ్య మార్గాల వెడల్పు ఇరవైనాల్గు అడుగులున్నట్లు, మిగతా మార్గాలు ఇంకా సన్నవని తెలుస్తోంది. తీర ప్రాంతంలో నిరంతరం నౌకాయానం జరిగేది. ముఖ్యంగా, కాంచీపురం, మదురై, మచిలీపట్టణం మొదలగు ప్రదేశాల నుండి వెళ్ళే ముఖ్యమైన మార్గాలు, ఉత్తర దక్షిణ ప్రాంతాలను కలుపుతూ, ఉజ్జయినీ నగరం మీదుగా సాగేవి. (K.A. Nilankanta Sastri, **A History of South India.**)

4.2.2 : దేశీయ వ్యాపారం : వర్తక సంఘాలు

వర్తకులు శ్రేణులుగా ఏర్పడేవారు. దక్షిణ భారతదేశంలో చెప్పుకొనే గొప్ప శ్రేణులు 'మణిగ్రామం', 'నానాదేశీ', 'స్వదేశీ', 'అయ్యావళె'. ప్రాంతీయ వ్యాపారులు 'నగరాలు'గా ఏర్పడేవారు. వీరు

BRAOU

ఆయా ప్రాంతాలకు పరిమితమైన వ్యాపారాన్ని చేసేవారు. కానీ, 'నానాదేశి' 'పరదేశి' సంఘాలు, ఇతర దేశాలతో వర్తక వ్యాపారాన్ని చేసేవారు. అదే విధంగా, 'అయ్యావళి' సంఘం మొత్తం దక్షిణ భారత వ్యాపారాన్ని నిర్వహించేది. దక్షిణ భారత శాసనాలలో తకువపాసియం (Takua-pa) (siam) తమిళ శాసనం పల్లవ రాజైన మూడవ నందివర్మ కాలంలో 'మణిగ్రామం' శ్రేణిని గూర్చి పేర్కొన్నది. దీనిలో, ఈ సంఘం బంగాళాఖాత తీర ప్రాంతానికి చెందినదిగా, ఇది అక్కడ గల విష్ణు ఆలయానికి చెందిన చెరువును నిర్వహించాల్సిందిగా పేర్కొంది.

అయ్యావళె, అయ్యన్నూరు వారు (Five hundred), దక్షిణ భారతదేశంలో ఒక గొప్ప వర్తక సంఘం. వీరికి రాజుల వలె ప్రశస్తి వుండేది. వీరు వీరబణంజు ధర్మాన్ని కాపాడే వారిగా శాసనాలు పేర్కొంటున్నాయి. వీర బలి, లేదా వీరబణంజంటే, ఉన్నత (noble) వర్తకుల ధర్మాన్ని పరిరక్షించేదిగా పేర్కొనబడింది. ఈ ధర్మం, 500ల వీర శాసనాలలో పేర్కొనబడింది. వీరికి వృషభ (bull) కేతనా (flag) లు చిహ్నాలుగా ఉండేవి. వీరు వాసుదేవ, ఖండాలి, ఇంకా మూలభద్ర, జిన దేవతలను పూజించేవారు.

ప్రముఖ చరిత్రకారుడు ఎ. అప్పాదొరై, **(Economic Conditions of South India)** ప్రకారం, చిల్లర (retail) అమ్మకం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి, సంచార (hawkers) వర్తకుల ద్వారా జరిగేది. ఈ విషయం, అయ్యావళి వర్తకులు తాము సంచార వర్తకుల (wandering merchants)మని చెప్పుకోవటం, అన్ని ప్రాంతాలను దర్శించే వ్యాపారుల సంతానంగా చెప్పుకోవటం ద్వారా తెలుస్తోంది. వారు గ్రామాలు, నగరాలు, పట్టణాలలో తమ విలువైన సామగ్రిని తమ సంచులలో పెట్టుకొని, భుజాలపై వేసుకొని, గాడిదలపై, ఎద్దులపై, బండ్లలో తీసుకొనిపోయి, వ్యాపారాన్ని సాగించినట్లు తెలుస్తోంది. వీరికి తమ స్వంత రక్షక దళం ఉండేది. ఉత్తర భారతదేశంలో కూడా, వ్యాపారులు తాము వ్యాపారంచేసే వస్తువు పేరుతో సంఘాన్ని కల్గివుండేవారు. నూనె వ్యాపారులు తైలికులుగా, దక్షిణ భారతంలో తెలికలుగా వ్యవహరింపబడుతున్నారు. ఉప్ప వ్యాపారులు 'నేమిక వాణిక' అని పిలువబడేవారు. ఇంకా సుగంధద్రవ్య వ్యాపారులని, వజ్రాల వ్యాపారులని పేర్కొనబడేవారు.

ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో వాణిజ్య పంటలైన నీలిమందు, ప్రత్తి, చెఱకు, గ్రామాల వ్యాపారాన్ని పెంచినట్లు తెలుస్తోంది. బాఘేల్‌ఖండ్‌లో కాలచూరి రాజుల పాలనలో, వర్తకం పెంపొందింది. ప్రతి గ్రామానికి, పట్టణానికి ఒక చెక్‌పోస్ట్ (toll house) ఉన్నట్లు పేర్కొనబడింది. సహజంగా ఆహార ధాన్యాలు, ఉప్ప, మిరియాలు, మద్యం, నూనె, ఆకులు, కూరగాయలు, ఇత్యాదులను ఇక్కడి మార్కెట్లలో అమ్మేవారు. ఏ వస్తువుల వ్యాపారాన్ని చేసే వర్తకులను ఆ వస్తువుల శ్రేష్టులు, లేదా వణికులుగా పేర్కొనబడేవారు. వ్యాపార సంఘాలు బ్యాంకుల వలె కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. వ్యాపారులు అప్పులీయడం, తీసుకోవటాన్ని వ్యాపార నిమిత్తం చేసేవారు.

గుజరాత్‌లో 'వణికు' లనే వ్యాపారులు, చాలా ధనిక వర్గంగా పేర్కొనబడింది. కోటీశ్వరులైన వాస్తుపాల, తేజపాల, జగదు అనే వర్తకులు, ప్రఖ్యాతి గాంచారు. (A.K. Majumdar, **The Chalukyas of Gujarat.**) వీరు దేశీయ, విదేశీయ వ్యాపారాలు రెండింటినీ నిర్వహించేవారు. 'పెదాయో' అనే వర్తకులు, ధాన్యాన్ని అమ్మేవారు. వీరి స్థితి గూడా బాగుండేది. 'జణక విక్రయకార' అనే వర్తకులు కూడా, ఉప్ప ధాన్యాలను అమ్మేవారు. అలాగే, ధాన్య విక్రేతలు, కాణాది విక్రేత వణిజులని పిలవబడేవారు.

BRAOU

4.2.3 : దేశీయ వ్యాపారం : వితరణ పద్ధతి (మార్కెటింగ్)

దేశీయ వ్యాపారం రెండు విధాలుగా జరిగేది. ఒకటి, పట్టణం, పరిసర ప్రాంతాలలో, రెండోది, దేశంలోని పలు ప్రాంతాలలో జరిగేది. క్రీ.శ. 1188కి చెందిన అరికేసరి శాసనం ప్రకారం, "దాసిశెట్టి అనే వర్తకుడు, తూర్పు ప్రాంతాలలో దొరికేవి పశ్చిమ ప్రాంతానికి, పశ్చిమ ప్రాంత వస్తువులను (ఉపయోగమైనవి) తూర్పు ప్రాంతానికి, అదే విధంగా ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు కొనిపోయేవాడు. ఇతడు పాండ్య రాజులకు, అవసరమైన వస్తువులను అందజేసేవాడు." (A. Appadorai, **Ibid.**) వస్తువులను వారం వారం - సామాన్యంగా శుక్రవారం, ఆదివారం- జరిగే సంతల ద్వారా, బజార్లలో అంగళ్ల ద్వారా, ఇంటింటికి తిరిగి అమ్మటం జరిగేది. వీరిని సంచార వర్తకులంటారు.

పైన చెప్పిన విధంగా సంతలేకాక, నిత్యముండే దుకాణాల ద్వారా కూడా, వర్తకం విరివిగా సాగింది. వరామరుల శాసనం ప్రకారం, నాసిక్‌లో దుకాణాలు, మూడు మిల్లులు ఉన్నట్లు తెలుస్తోంది.

వర్తకులు వారి అమ్మకాలపై వివిధ రకాల సుంకాలను చెల్లించేవారు. ఇవి ప్రాంతానికి, ప్రాంతానికి మారుతుండేవి.

చండేల (Chandela) రాజ్యంలో ఒక శ్రేష్ఠి కుటుంబం చేసిన దానాల ద్వారా, వర్తకులు ధనికులని గ్రహించొచ్చు. బఘేలఖండ్ (U.P.) రాజ్యం లోని ప్రతి గ్రామంలో, పట్టణంలో, చెక్‌పోస్ట్ (toll house) ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి, వర్తకులు పెద్ద ఎత్తున సుంకాలను చెల్లించినట్లనుకోవచ్చు.

గహద్వాల (U.P.) శాసనం ప్రకారం, చిల్లర (retail) వర్తకం చేసేవారు 'ప్రవణికర' అనే సుంకాన్ని చెల్లించేవారు. తూర్పు భారతదేశంలో 'తరిక' (Officer incharge of ferry dues or navy) అని, 'శౌల్కిక' (Collector of tolls) అనే సుంకాధికారులను పాల రాజుల శాసనాలు పేర్కొంటున్నాయి.

సేన రాజుల శాసనాలలో 'హట్టపతి' అనే మార్కెట్లను పర్యవేక్షించే (supervise) అధికారిని పేర్కొనడం జరిగింది. ప్రతి ప్రాంతంలోను, ఇటువంటి అధికారులుండేవారు.

BRAOU

4.3 : విదేశీయ వ్యాపారం : ఉత్తర ప్రాంతం

క్రీ.శ. 600-900 మధ్యకాలంలో విదేశీ వ్యాపారం సన్నగిల్లినట్లు, ప్రముఖ చరిత్రకారుడు ఆర్. యన్. శర్మ ప్రభృతులు తెలియజేస్తున్నారు. గుప్తుల కాలం వరకు రోమన్ సామ్రాజ్యంతో సాగిన వ్యాపారంతో పోలిస్తే, తర్వాతి కాలంలో పదో శతాబ్దం వరకు పెద్ద ఎత్తున విదేశీయ వ్యాపారం సాగ లేదు. అయితే, పదో శతాబ్దం నుండి వ్యాపారం ఊపందుకొంది.

అయితే, పదో శతాబ్దానికి పూర్వం దేశీయ వ్యాపారం ఏవిధంగా కొనసాగింది తెలుసుకొన్నాం. అంతేకాక, తీర ప్రాంతాలలో చెప్పుకోదగ్గ వ్యాపారం సాగింది. ఇది భారతదేశానికి, పారశీక సింధుశాఖ (పర్షియన్ గల్ఫ్), అరబ్ దేశాలతో, అరేబియన్ సముద్రం ద్వారా సాగింది. ఏడో శతాబ్దానికి చెందిన అరబ్ రచయితలు తమ గ్రంథాలలో పశ్చిమ రేవు పట్టణాలను పేర్కొన్నారు. అరబ్బులు, చైనీయులు, పశ్చిమ రేవు పట్టణాల్లో వ్యాపారాన్ని సాగించారు. అరబ్ రచయితల ప్రకారం, సముద్ర వ్యాపారం ఏడు, ఎనిమిది శతాబ్దాల నుండి భారీగా సాగినట్లు తెలుస్తూంది. ముఖ్యంగా, గుజరాత్, మలబార్, దక్షిణ (తమిళ) రేవు పట్టణాలలో వ్యాపారం విస్తృతంగా జరిగింది.

ఎనిమిది, తొమ్మిది శతాబ్దాలలో ఇస్లాం మత వ్యాప్తి, తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అంతకు పూర్వం కంటే దగ్గరకు తెచ్చింది. ఇస్లాం వ్యాప్తి ఆర్థికంగా, తాత్వికంగా, అనేక మార్గాలను, సంబంధాలను పెంపొందించింది. ఈ శతాబ్దాలలో అనేక మంది అరబ్ యాత్రికులు, భౌగోళిక శాస్త్రజ్ఞులు, చరిత్రకారులు, అప్పటి స్థితిగతులను తెలియజేస్తూ, గ్రంథాలను రచించారు. భారతదేశం ద్వారా అరబ్ భౌగోళికులు ప్రపంచానికి ఒక కేంద్రం ఉంటుందని, దాన్ని 'అరిన్' అంటే ఉజ్జయిని అని పేర్కొన్నారు. ఉజ్జయినిలో ఒక ఖగోళ పరిశోధనాలయమున్నట్లు తెలియజేస్తున్నారు. (Hitti, **History of the Arabs**, p. 384)

ఈ రేవు పట్టణాలలోని సంపదకు, వీరు చేసిన వ్యాపారం, ఇంకా అరబ్బులు, తదితర విదేశీయులు ఈ ప్రాంతంలో నివాసాలేర్పర్చుకోవటం కారణం. భారతదేశం, పశ్చిమ ఆసియా దేశాల మధ్య జరిగిన వ్యాపారంలో, అరబ్బులు ముఖ్య పాత్ర వహించారు. మత యుద్ధాల (Crusades) కారణంగా, అరబ్బులు తమ దృష్టిని భారతదేశం వైపు మరల్చటంతో, అరబ్బుల వ్యాపారం ఈ రేవు పట్టణాలలో ముఖ్య పాత్ర వహించింది. వీరు భారతీయులను పశ్చిమ వ్యాపారాన్నుండి తొలగించడానికి ప్రయాస పడ్డారు. చైనా, భారతదేశం మధ్య వ్యాపారాన్ని కూడా, ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా, వీరే ఆధిక్యతాయుతంగా చేపట్టారు. వీరి నౌకలు దేబాల్, కాంబె, థాన, సోపార, కొలం వంటి రేవు పట్టణాలకు, తరచూ వచ్చేవి. వీరి వ్యాపారంలో ముఖ్యంగా, తూర్పు ప్రాంతాలలో ఉత్పత్తి అయిన వస్తువులను పశ్చిమ ప్రాంతాలకు, పశ్చిమ ప్రాంతాల వస్తువులను తూర్పు ప్రాంతాలకు తీసుకవచ్చి, వారే అమ్మకం చేసేవారు. వీరికి భారత వర్తకులు తమ వస్తువులను వ్యాపారం కోసం అంచజేసేవారు. ఉత్తర భారతదేశంలో భూమార్గ వ్యాపారం, చైనా, మధ్య ఆసియా రాజ్యాలతో క్రమంగా తగ్గింది. దీనికి కారణం, మధ్య ఆసియా, పారశీక, పశ్చిమ ఆసియా వర్తకులు. పదమూడో శతాబ్దానికి ఈ వ్యాపారం మంగోల్ దండయాత్రలతో పూర్తిగా నశించిపోయింది.

BRAOU

4.3.1 : విదేశీయ వ్యాపార వస్తువులు

అంతకు పూర్వం, అంటే తొలి శతాబ్దాలలో జరిగిన వ్యాపారం, పది, పదకొండు శతాబ్దాలలో జరిగిన వ్యాపారం మధ్య, నైజంలో తేడా వుంది. ఈ తేడా, మనకు వ్యాపార వస్తువులను పరిశీలిస్తే తెలుస్తుంది. తొలి శతాబ్దాలలో అలంకరణ, ఆడంబర వస్తువులైన ఆభరణాలు, సుగంధద్రవ్యాలు, పట్టు వస్త్రాలు, సన్నని మూలు వస్త్రాలు (fine muslin), విలువైన ఆభరణ రాళ్లు (precious stones), ముత్యాలు ఉంటే, తదుపరి సముద్ర వ్యాపారంలో వైవస్తువులేకాక, వాటికి సున్నితమైన దుస్తులు, తోలు వస్తువులు, తోళ్లు, వివిధ రకాల వస్త్రాలు తోడయ్యాయి. చైనీయులు, అరబ్బుల ప్రకారం, చెఱకు, అల్లం, మాల్వా, గుజరాత్‌ల నుండి ఎగుమతి చేయబడేవి. ఈ వస్తువుల మారకం విరివిగా జరిగేది. ఇవి, అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీర్చేవి. నూలు వస్త్రాల ఎగుమతి అంతకు పూర్వం జరిగినా, తదుపరి వస్త్రాలలో రకాలు ఎక్కువ. ఈ వస్తువుల వ్యాపారం, చైనా నుండి బంగారం, వెండిని, మన దేశానికి తెచ్చింది. అందుకే, ఈ వ్యాపారంపై పన్నెండో శతాబ్దంలో చైనా ఆంక్షలను విధించింది. మలబార్, క్విలన్ నుండి జరిగే వ్యాపారంపై అనేక నిబంధనలను విధించింది.

వ్యాపారంలో ఈ తెరుగుదలకు కారణం, పది, పదకొండు శతాబ్దాలలో జరిగిన వాణిజ్య, పంటల ఉత్పత్తి. వీటిలో కొబ్బరికాయలు, చెఱకు, నక్కలున్నాయి. ఈ ఉత్పత్తులపై, ధన రూపంలో ఆదాయమున్నట్లు, సేన రాజుల శాసనాలలో తెలుస్తూంది. ఇవి దక్షిణ భారతదేశాన్నుండి దిగుమతి చేసుకోబడేవి. వీటి ఉత్పత్తిపై, రైతులు కొన్ని, క్రొత్త పన్నులను కూడా చెల్లించాల్సి వచ్చేది.

మధ్య పశ్చిమ ప్రాంతాలలో చెఱకు, ప్రత్తి, మల్బరి పెంపకం చాలా ప్రాధాన్యత గలది. ఈ ఉత్పత్తులు రైతులకు లాభాలను చేకూర్చాయి.

చక్కెర తయారి దేశీయ వర్తకులకు, ఉత్పత్తిదారులకు, ధన రూపంలో ఆదాయం పెరిగింది. చక్కెర మాల్వా, గుజరాత్‌లలో ఉత్పత్తై, ఎగుమతి చేయబడేది. చక్కెర మిల్లును (sugar-press) ఇక్షువి పీడన యంత్రమని పిల్చేవారు. (Hemachandra, Desinamamala). రాజస్థాన్‌లో కూడా, చెఱకును పండించేవారు.

ప్రత్తి, నూలు వస్త్రాల ఎగుమతి, రూహ్మి (బెంగాల్) అనే ప్రాంతం నుండి జరిగింది. ఈ వ్యాపారం ఏడో శతాబ్దం నుండి విస్తృతంగా సాగింది. మార్కోపోలో తన గ్రంధంలో, భారతదేశంలో ఉత్పత్తయ్యే వస్త్రాల నాణ్యతను మెచ్చుకున్నాడు. ఇతడు గుజరాత్‌లో విరివిగా ఉత్పత్తయ్యే నూలు వస్త్రాలను పేర్కొన్నాడు. అంతేకాక, ప్రత్తి చెట్లు ఇరవై సంవత్సరాలలో ఎంత ఎత్తు ఎదిగింది తెలియజేశాడు.

శుభ్రపర్చిన చర్మం, చర్మంతో చేసిన వస్తువులు, మధ్యప్రాచ్యం (Middle East) కు, చైనాకు, ఎగుమతయ్యేవి. కల్హణుని రాజతరంగిణిలో కాశ్మీరి చర్మకారుల ప్రస్తావన ఉంది. ఛక్రేశ్వరుడు తన గ్రంధంలో చర్మకారుల సంఘాన్ని ప్రస్తావించాడు. మార్కోపోలో గుజరాత్‌లో తయారయే ఎరుపు, నీలం చర్మ వస్తువులు చాలా అందమైనవని పేర్కొన్నాడు.

4.3.2 : నౌకా నిర్మాణం

విదేశీయ వ్యాపారంలో అభివృద్ధికి ముఖ్య కారణం, అప్పుడు నౌకా నిర్మాణంలో సాధించిన అభివృద్ధి (improvement). పదకొండవ శతాబ్దానికి చెందిన పరామర భోజుడు రాసిన **యుక్తికల్పతరు** అనే గ్రంధంలో, రకరకాల నౌకలు, వాటి నిర్మాణాన్ని తెలియజేశాడు. ఈ గ్రంధంలో, నౌకా నిర్మాణంలో చెక్కలను తాళ్ళతో కడితే మంచిదని, ఇనుప మేకులతో కలిపితే అయస్కాంత రాళ్ళకు తగులుతాయని చెప్పబడింది.

4.3.3 : నాణేల ఉపయోగం

పదో శతాబ్దం నుండి ఉత్తర భారతదేశంలో నాణేల వినియోగం పెరిగింది. ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్, మధ్య భారతదేశం, మాల్వా, గుజరాత్, రాజస్థాన్‌లలో ఎక్కువగా కన్పడుతూంది. బెంగాల్, బీహార్ ప్రాంతాల్లో కూడా నాణేల వినియోగం పెరిగింది. పశ్చిమ ప్రాంతంలో మాత్రం నాణేల వినియోగం విరివిగా సాగింది. గహద్వల రాజైన మదన పాలుడు (1102-11) మొదట నాణేలను ముద్రించాడు. ద్రమ్మ అనే నాణేలను, అతని కుమారుడు గోవింద చంద్రుడు (1112-55) ముద్రించాడు. బంగారు నాణేలను తిరిగి ముద్రించిన వారు కాలచూరి రాజులు. గాంగేయ దేవుడనే (1015-40) కాలచూరి రాజు బంగారు నాణేలను ముద్రించాడు.

తర్వాతి రాజులు ఈ పద్ధతిని కొనసాగించారు. రాజపుత్రులు కూడా అనేక నాణేలను ముద్రించారు. గుహిల రాజులు 2000 వెండి నాణేలను ముద్రించారు. ఇంకా, 791 రాగి నాణేలు ఒక చోట, 926 రాగి నాణేలు గ్వాలియర్ ప్రాంతంలో దొరికాయి. ఇవి నర్వార్ రాజులవి. ఈ రకంగా, అన్ని ప్రాంతాలలో నాణేల వాడకం పెరిగింది. ఈ పెరుగుదల వ్యాపార వాణిజ్యాల పెరుగుదలను

BRAOU

తెలియజేస్తూంది. బంగారు, వెండి నాణేలేకాక, పెక్కు సంఖ్యలో కంచు, రాగి నాణేలు విరివిగా వాడుకలో ఉండేవి.

4.3.4 : పట్టణాలు

చాహమాన రాజ్యంలో 131 పట్టణాలు, పరామర రాజ్యంలో 20 పట్టణాలు, చాళుక్య రాజ్యంలో ఎనిమిది పట్టణాలు, రేవు పట్టణాలతో సహా, ఆల్బెరూని ప్రకారం, 25 పట్టణాలున్నట్లు, పరిశోధనలు తెలియజేస్తున్నాయి. (R.S. Sharma, **Indian Feudalism P. 198**). ఇంకా, అనేక పట్టణాలు పేర్కొనబడ్డాయి. పట్టణాలు ముఖ్యంగా వ్యాపార పెరుగుదలను సూచిస్తున్నాయి. డామింగోపే కూడా, మొత్తం దేశంలో అనేక పట్టణాలు, నగరాలు, గ్రామాలు, ప్రజాబాహుళ్యంతో నిండి వున్నట్లు చెపుతున్నాడు. మాంటెకార్నివో (Montecornivo) కోరమాండల్ తీరం నగరాలతో విలసిల్లినట్లు పేర్కొన్నాడు. చౌ-జు-కువా (Chau-Ju-kua) అనే చైనా రచయిత, చోళ రాజ్యంలోని ముప్పై రెండు నగరాలను పేర్కొన్నాడు.

పట్టణాల అభివృద్ధి ఎప్పుడూ గ్రామాలలో ఉత్పాదన పెరుగుదలకు సంకేతం. గ్రామాలలోని అదనపు ఉత్పత్తి పట్టణావసరాలను తీర్చేది. పట్టణాలు ముఖ్యంగా వ్యాపారులు, పాలక వర్గం, వృత్తివనివాళ్ల సమూహాల నివాసం. దక్షిణ భారత పట్టణాల గురించి, మార్కోపోలో ఈ విధంగా చెప్పాడు: "In speaking of these kingdoms, we note only the capitals, there are great numbers of other cities and towns of which we shall say nothing, because it would make too long a story to speak of all". అదే విధంగా, తర్వాతి కాలానికి చెందిన నికిటిన్ ఈ విధంగా అన్నాడు: "Between the large towns, there were many small ones: three for each day, and occasionally four; so many kors, so many towns."

BRAOU

4.4 : దక్షిణ భారత సముద్ర వ్యాపారం

ఆగ్నేయాసియా దేశాలతో సముద్ర వ్యాపారం విస్తృతంగా సాగింది. ఆగ్నేయాసియా దేశాలతో భారతీయ వ్యాపారం, క్రీ.శ. తొలి శతాబ్దాల నుండి ఉంది. చైనీయ రికార్డుల (Chinese annals) ప్రకారం, ఐదు, ఆరు, ఏడు శతాబ్దాల కాలంలో, శ్రీలంక, భారతీయ వస్తువులు, అరేబియా, ఆఫ్రికా వస్తువులతోపాటు, పారశీక ఉత్పత్తులుగా చూడబడ్డాయి. చైనాకు ఇండియాతో నేరుగా వెళ్లే (direct) సముద్ర మార్గం, ఐదో శతాబ్దం నుండి వాడుకలో ఉంది. ఫాహియాన్ 200 మంది భారతీయ, శ్రీలంక వ్యాపారులతో బాటు, ఇండియాకు యాత్రికుడిగా వచ్చాడు. ఇత్సింగ్ ముప్పై ఏడు మంది వ్యాపారులు ఈ మార్గంలో ప్రయాణించడాన్ని పేర్కొన్నాడు. క్రీ.శ. 750లో కాంటన్‌లో బ్రాహ్మణ దేవాలయాలు, వ్యాపారులు ఉండేవారు. ఈ విధంగా ముందు నుండి దక్షిణ భారతదేశానికి, ఆగ్నేయాసియా దేశాలతో, మధ్య ఆసియా దేశాలతో వ్యాపార సంబంధాలున్నాయి.

తొమ్మిదో శతాబ్ది నుండి దక్షిణ ఆసియా దేశాలు సముద్ర వ్యాపారాన్ని పెంపొందించాయి. ఇది దేశానికి చాలా సంపదను సమకూర్చింది. టాంగ్ (T'ang) కాలంలో చైనా సామ్రాజ్యం, శ్రీవిజయ రాజ్యం శైలేంద్రుల క్రింద, అబ్బాసిడ్ ఖలీఫత్ సమయంలో బాగ్దాద్, ఈ వ్యాపారంతో లాభపడ్డాయి.

చైనాలో తొమ్మిదో శతాబ్ది రెండో భాగంలో, రాజకీయ ఇబ్బందులు కొంత వ్యాపారాన్ని దెబ్బతీశాయి. అయినా, చైనా నౌకలు మలయా, సుమత్రా రేవుల నుండి వస్తువులను కొనుగోలు చేశాయి. ఈ విధంగా, పెద్ద ఎత్తులో సముద్ర వ్యాపారానికి చైనా ప్రారంభం చేసింది. పన్నెండు, పదిహేను శతాబ్దాలలో చైనా నౌకలు పశ్చిమ రేవులకు తరచూ వచ్చేవి. పశ్చిమ భాగంలో 'సిరాఫ్' ముఖ్య రేవు పట్టణం. ఇది పారశీక సింధుశాఖ తూర్పు ప్రాంతంలో ఉంది. ఆ పట్టణం తరచూ చైనా, జావా, మలయా, ఇండియా వ్యాపారులను ఆకర్షించేది. ప్రతి భారతీయ వ్యాపారి వారివారి సరకులను ప్రత్యేకంగా ఉంచాలని పేర్కొనడం జరిగింది.

పదో శతాబ్దాంతానికి రాజకీయ పరిస్థితి ననుసరించి, చైనాలో శుంగ్ (Sung) ప్రభుత్వం విదేశీ వ్యాపారంలో ఆసక్తిని కనబర్చింది. ఈ సందర్భాన్ని వినియోగించుకోటానికి, చోళ రాజులు తమ ప్రతినిధులను చైనాకు పంపారు. రాజరాజ పాలనా కాలంలో, వ్యాపార ప్రతినిధులను చైనా 1015లో పంపటం జరిగింది. తర్వాత, మొదటి రాజేంద్రుడు కూడా పంపాడు. (1033). మూడో ప్రతినిధి మండలి 1077 లో పంపబడింది.

4.4.1 : వ్యాపార వస్తువులు

ఈ వ్యాపారంలో ఎక్కువ విలువైన వస్తువుల అమ్మకం జరిగేది. వాటిలో కర్పూరం, విలువైన ఆభరణాల రాళ్ళు (Precious stones), వెదురు, దంతం, కాగితం, నల్లగట్టిచెక్క (ebony) గంధపు చెక్క, సుగంధ ద్రవ్యాలు, పరిమళ ద్రవ్యాలు, మందులు, మూలికలు ఎగుమతి చేయబడేవి.

భారతదేశానికి గుర్రాలు అరేబియా నుండి దిగుమతి చేయబడేవి. చైనాకు నూలు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, మందులు, ఆభరణాలు, దంతం, రైనోసెరాస్ కొమ్ములు, నల్లగట్టిచెక్క (ebony), కాషాయరంగు (amber), కెంపులు, అనేక పరిమళ ద్రవ్యాలు ఎగుమతి చేయబడేవి. మొదట్లో ఈ వ్యాపారాన్ని చైనా సాగినిచ్చినా, క్రమంగా ఈ విలాస వస్తువుల దిగుమతి, చైనా ప్రభుత్వానికి నష్టంగా పరిణమించింది. అందుకై, వారు విలువైన లోహాలు, నాణేల దిగుమతి నంగీకరించలేదు. కోరమాండల్ రేవు (మాబార్, కూలం రేవులు) క్విలాన్ వర్తకం మీద కొన్ని ఆంక్షలను విధించింది. అయినా, ఈ వ్యాపారం పదమూడో శతాబ్దం వరకూ సాగింది.

4.4.2 : సముద్ర వ్యాపారం : ప్రభుత్వ పాత్ర

యూదు యాత్రికుడు బెంజమిన్ తుదేల చోళుల కాలంలో (1170) క్విలాన్‌లో జరిగిన వ్యాపారాన్ని గురించి ఈ విధంగా పేర్కొన్నాడు : " This nation is very trustworthy in matters of trade, and whenever foreign merchants enter their port, three secretaries of the king immediately report on board their vessels, write down their names and report them to him. The king there upon grants security for their property, which they may even leave in the open fields without any guard. One of the king's officers sits in the market, and receives goods that may have been found anywhere, and which he returns to those applicants who can minutely describe them. This custom is observed in the whole empire of this king." అంత శ్రద్ధతో విదేశీ వ్యాపారాన్ని రాజులు ప్రోత్సహించారు.

BRAOU

చోళ రాజులైన మొదటి రాజరాజు, అతని కుమారుడు రాజేంద్ర చోళుడు వ్యాపారాన్ని విస్తృతం చేసే విధంగా, తమ రాజ్య విస్తరణను చేశారు. కేరళ, శ్రీలంక, పాండ్యుల మధ్య వైరం ద్వారా, పశ్చిమ తీర ప్రాంత వ్యాపారాన్ని తమ క్రిందికి తెచ్చుకొన్నారు. అప్పటికే అరబ్బులు పశ్చిమ తీర ప్రాంతంపై తమ ఆధిపత్యాన్ని నెలకొల్పుకున్నారు. వారికి కేరళ పాలకుల సహాయం కూడా ఉంది. అయితే, చోళ రాజులు మలబార్‌ను తమ క్రిందికి తెచ్చుకోవటం ద్వారా, అరబ్బులను దెబ్బతీశారు. మొదటి రాజరాజు మాల్దీవ్ ద్వీపంపై నౌకా దండయాత్ర చేసి, అరబ్ వ్యాపారానికి మరో విఘాతాన్ని కల్గించాడు. అయితే, ప్రత్యక్షంగా అరబ్ వ్యాపారాన్ని తగ్గించలేకపోయినప్పటికి, అనూరాధపురంపై దాడి ద్వారా శ్రీలంకలో పెద్ద దెబ్బతీయడమైంది.

రాజేంద్ర చోళుడు సైనిక, నౌకా దళాలతో ఒకేసారిగా శ్రీ విజయ రాజ్యంపై దండయాత్ర చేసి, ఆ రాజ్యంలో తమ వ్యాపారస్థులకు ఇతరుల జోక్యం నుండి రక్షణను కల్పించాడు. ఈ విధంగా, చోళ రాజుల దండయాత్రలు వ్యాపారానికి ప్రోత్సాహాన్నిచ్చాయి.

పదో శతాబ్దానికల్లా, చైనా, శ్రీవిజయ, మలయా ద్వీపకల్పం. సుమత్రా రాజ్యాలతో, వ్యాపారాన్ని విస్తృతం చేశారు. చైనా నుండి శ్రీ విజయకు చేసే వ్యాపారం లాభసాటని, ఆప్రాంతాన్ని జయించి, దేశీయ వ్యాపారాలకు ప్రోద్బలాన్నిచ్చారు. ఇంత ఎక్కువగా రాజులు వ్యాపారుల కొరకు రక్షణను కల్పించారంటే, రాజులు కూడా వ్యాపారంలో భాగాన్ని కల్గివున్నట్లు గ్రహించొచ్చు. శ్రీ విజయను జయించటం ద్వారా చోళ రాజులకు మలక్కా జలసంధి (Straits of Molucca) తీర ప్రాంతాలపై ఆధిపత్యాన్ని సంపాదించారు. దీని వల్ల, భారతీయ నౌకలకు, వ్యాపారానికి, ప్రోత్సాహం లభించింది.

4.5 : సంగ్రహంగా

BRAOU

తొలి మధ్యయుగంలో దేశీయ, విదేశీయ వ్యాపారం విస్తృతంగా జరిగింది. కొన్ని ప్రాంతాల ప్రజలు ఎక్కువగా వ్యాపారంలో పాల్గొనడం జరిగింది. హ్యూయాన్‌త్సాంగ్ ప్రకారం, స్థానేశ్వర్ ప్రజల్లో ఎక్కువ శాతం వ్యాపారం చేసేవారు. దీనిక్కారణం, ఆ ప్రదేశం రవాణా సౌకర్యాలను కల్గి ఉండటం, ఉత్పాదన దృష్ట్యా ఎక్కువ ఉత్పాదనా ప్రాంతం కావటం. అంటే, ఆ వస్తువుల తయారీకి కావాల్సిన ముడి సరుకులు, ఆప్రాంతంలో లభ్యం కావటం కూడా, కారణం.

దేశీయ వ్యాపారం గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో జరిగేది. పట్టణాలు భూ, జల మార్గాల ద్వారా, ఒక దానితో ఒకటి కలుపబడేవి.

ఆనాటి శాసనాలలో, గ్రంథాలలో పేర్కొనబడ్డ సుంకాధికారులు, వ్యాపారంలో రాష్ట్రపు పాత్రను, వ్యాపార విస్తరణను తెలియజేస్తాయి. రాజ్యానికి వ్యాపారాన్నుండి మంచి ఆదాయమున్నట్లు తెలుస్తోంది.

తొమ్మిది, పది శతాబ్దాలలో విదేశీ వ్యాపారం ఊపందుకుంది. అరబ్బులు రేవు పట్టణాలలో భారతీయ వర్తకులకు, కేవలం మధ్యవర్తులుగా (middle men), అంటే, పలు ప్రాంతాలనుండి వర్తక వస్తువులను సేకరించి, తమకు అందించే పాత్రను, మాత్రమే మిగిల్చారు. పశ్చిమ ఆసియా, మధ్య ఆసియా దేశాలతో వారే వ్యాపారాన్ని సాగించారు. అయితే, ఆగ్నేయాసియా దేశాల వ్యాపారంలో, రాజ్య (State) ప్రోత్సాహంతో, దక్షిణదేశ వ్యాపారులు శ్రీవిజయ, శ్రీలంక, మలయ మొదలగు దేశాలతో వ్యాపారాన్ని విస్తృతంగా సాగించారు.

వ్యాపారం కేవలం ఆర్థికాభివృద్ధినేకాక, సాంస్కృతికంగా కూడా, దేశాల మధ్య సంబంధాన్ని పెంపొందించింది. భారతీయ సంస్కృతి చైనా, ఆగ్నేయాసియా దేశాలకు వ్యాప్తి చెందింది. అరబ్బులు అనేక గ్రంథాలను రచించారు. వాటిలో భారతీయుల భౌగోళిక పరిజ్ఞానాన్ని గ్రహించారు.

4.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగంలో దేశీయ వ్యాపార వివిధాంశాలను పరిశీలించండి.

2. విదేశీయ వ్యాపార భిన్నాంశాలను చర్చించండి.

3. దక్షిణ భారత సముద్ర వ్యాపారాభివృద్ధిని వివరించండి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త వ్యాఖ్యలను రాయండి.

1. తొలి మధ్యయుగ వ్యాపార దశలను పేర్కొనండి.

2. దేశీయ వ్యాపారంలో వర్తక శ్రేణుల పాత్రను సమీక్షించండి.

3. దక్షిణ భారత సముద్ర వ్యాపారంలో ప్రభుత్వ పాత్ర, ప్రభావాన్ని పరిశీలించండి.

4.7 : ఉపయుక్త గ్రంథాలు

Himanshu Prabha Ray : **The Winds of Change - Buddhism and the Early Maritime Links of South Asia**, Oxford University Press, New Delhi.

R.S. Sharma : **Indian Feudalism**, New Delhi, 1965

Romila Thapar : **A History of India**

A.L. Basham : **The Wonder that was India**

K.A. Nilkanta Sastry : **A History of South India**

L. Gopal : **The Economic Life of Nothern India**, (Varanasi, 1965)

R.C. Majumdar,et (ed) : **History and Culture of the Indian people.** Vol. IV & V

K.A. Nilakanta Sastry : **The Cholas**, Madras, 1955

A.Appadurai : **Economic Conditions of South India, 1000 - 1500 A.D. Vol. I**

Kennsth R. Hall : **Trade and Statecraft in the Age of Colas**, New Delhi, 1980

BRAOU

B.D. Chattopadhyaya : **The Making of Early Medieval India**, O.U. P. 1994

V.K. Jain : **Trade and Traders in Western India, (A.D. 1000-1300)**

Hitti : **History of the Arabs**, London, 1937

రచయిత్రి : డా. ఏ. లక్ష్మి

BRAOU

భాగం-5 : వ్యాపార సంఘాల పాత్ర, స్థితి : విదేశీ రచనల్లో తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల జన జీవనం

విషయక్రమం

5.0 : లక్ష్యాలు

5.1 : పరిచయం

5.2 : వ్యాపార సంఘాలు : పాత్ర, స్థితి

5.2.1 : వ్యాపార సంఘాలు : ఉత్పత్తి, పంపణీ విధానం

5.3 : వ్యాపార సంఘాలు : పాలనలో పాత్ర

5.4 : వ్యాపార సంఘాలు : సామాజిక స్థాయి

5.5 : విదేశీ రచనలు: తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల్లో జన జీవనం

5.6 : సంగ్రహంగా

5.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

5.8 : ఉపయుక్త గ్రంధాలు

BRAOU

5.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, తొలి మధ్యయుగంలో వ్యాపార సంఘాలు, వాటి ఉత్పత్తి, పంపిణీ విధానం, పాలనలో ఎటువంటి పాత్రను నిర్వహించాయో, గ్రహించగల్గాలి. నాటి సమాజంలో వ్యాపార సంఘాల స్థాయి, హోదాలను కూడా విశ్లేషించగల్గాలి. ఇవి కాకుండా, సమకాలీన విదేశీ రచనల ద్వారా, తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల్లో నాటి జన జీవనమెలా సాగిందనే విషయాన్ని కూడా అవగాహన చేసికోగల్గాలి.

5.1 : పరిచయం

భారతదేశ ఆర్థిక వ్యవస్థ అధ్యయనంలో, వ్యవసాయం తర్వాత అతి ముఖ్యమైన అంశం వ్యాపారమని తెలుసుకున్నాం. అయితే, ఈ వ్యాపారం ఏవిధంగా అభివృద్ధి చెందింది, ఏ విధంగా నిర్వహించబడింది, ఏ విధంగా జన జీవనాన్ని ప్రభావితం చేసిందనే విషయాలను ఈ భాగంలో తెలుసుకుందాం.

వ్యాపార చరిత్రలో ఒకటవ శతాబ్దం నుండి, గుప్తుల అనంతర కాలం, అంటే ఏడో శతాబ్దం వరకు, చాలా ముఖ్యమైన అధ్యాయం. మౌర్యుల కాలంలో రహదారుల నిర్మాణం చాలావరకు, వ్యాపారానికి

దోహదపడింది. అంతేకాకుండా, వారు ఇతర దేశాలతో పెట్టుకొన్న స్నేహ సంబంధాలు కూడా, వ్యాపారానికి ఉపయోగపడ్డాయి. మొదటి శతాబ్దంలో, అంటే క్రీ.శ. 46-47లో, గ్రీక్ నావికుడైన హిప్పాలస్ (Hippalus), ఋతుపవనాల (monsoon winds) ను కనుగొని, అది అరబ్ మహాసాగరం ద్వారా నౌకా యానానికి ఉపయోగపడేట్టు చేయటంతో, భారతీయ, పశ్చిమ ఆసియా రేవు పట్టణాల మధ్య దూరం తగ్గటం జరిగింది. ఈ అభివృద్ధి వ్యాపార చరిత్రలో చాలా ముఖ్యాంశం. అయితే, విదేశీ దండయాత్రలు భూమార్గాలను కొంతమేరకు అసురక్షితం చేశాయి. అయితే, కొన్ని నూతన మార్గాల ఆవిష్కారానికి కూడా దారితీశాయి. క్రీ.పూ. ఒకటో శతాబ్దంలో రోమన్ సామ్రాజ్య అవతరణకూడా, వ్యాపారానికి చాలా చేయూత నిచ్చింది.

ఈ వ్యాపారంలో ముఖ్యంగా విలాస వస్తువుల మార్పిడి జరిగింది. అంటే, ఆభరణాలు, వస్త్రాలు, ఖరీదైన ఆభరణ రాళ్లు (precious stones), సుగంధద్రవ్యాలు, మత్తుపానీయాలు, వరిమళ ద్రవ్యాల్లాంటివి. ఈ విదేశీ వ్యాపారం ద్రవ్య రూపంలో జరిగింది. ఇది భారతదేశానికి అనుకూలమైన వ్యాపారం (favourable balance of trade) అవటంతో, అనేక రోమన్ బంగారు, వెండి నాణేలు భారతదేశానికి రావటం జరిగింది. దేశీయ రాజులు కూడా, అనేక వెండి, బంగారం, రాగి లోహాల నాణేలను ముద్రించి, వ్యాపారానికి అనుకూల పరిస్థితులను ఏర్పర్చారు. ఈ రకమైన ద్రవ్య ఆర్థిక వ్యవస్థ (money economy), తూర్పు, పశ్చిమ తీరాలలో అనేక పట్టణాల ఆవిర్భావానికి దారితీసింది. ఒక గ్రీక్ నావికుడు రచించిన 'ది పెరిప్లస్ ఆఫ్ ది ఇరెత్రియన్ సీ" (The Periplus of the Erythrean Sea)లో ఈ విషయం చెప్పబడింది. ఈ వ్యాపారాభివృద్ధి వృత్తి పనులు, కళల అభివృద్ధికి దారితీసింది. తద్వారా, ఈ పనులు చేసే వారిలో నైపుణ్యం, విభజన ఏర్పడ్డాయి. రెండో శతాబ్దానికి చెందిన మహావాస్తు అనే బౌద్ధ గ్రంథం ప్రకారం, 36 కంటే ఎక్కువ రకాల వృత్తి పనుల వారు, రాజగృహపట్టణం (Rajgir) లో నివసించేవారు. మిళింద పన్హ (మిళింద ప్రశ్న) ప్రకారం, 75 రకాల వృత్తులలో 60 రకాలు వృత్తి పనులే. అనేక రకాల వస్త్రాలు, ఆభరణాలు, చెక్కదంతం, శంఖంతో చేయబడిన వస్తువులు చెప్పబడ్డాయి. హ్యూయాన్‌త్సాంగ్ 'కౌసేయ' అనే పట్టు వస్త్రాన్ని, 'క్షౌమ' అనే నేత (లినెన్) వస్త్రాన్ని, 'కంబల' అనే ఉన్ని వస్త్రాన్ని, ఇంకా మస్లిన్, కాలికో (fine cotton) వస్త్రాల్ని ప్రస్తావించాడు. అంతేకాక, పన్నెండో శతాబ్దానికి చెందిన మార్కోపోలో, వరంగల్ తివాసీలను, గుజరాత్ వస్త్రాల్ని చాలా అందమైనవిగా పేర్కొన్నాడు. ఈ అభివృద్ధి, వ్యాపారాన్ని, ఉత్పత్తిని శ్రేణులుగా, లేదా సంఘాలుగా కూర్చి, వారి వృత్తులను, ఉత్పత్తిని, ఉత్పత్తి పంపిణీని (Distribution of production), ఒక పద్ధతిలో నిర్దేశించి సాగేట్లు చేసింది. వ్యాపారాభివృద్ధి, వృత్తి పనివాళ్లు, వ్యాపారుల సంఘాల ఆవిర్భావానికి, వాటి ఉన్నతికి తోడ్పడింది. కానీ, ఈ అభివృద్ధి పంథా ఎనిమిది, తొమ్మిది శతాబ్దాలలో ఉత్తర దేశంలో కొంత కుంటుపడింది. దీనిక్కారణం, రోమన్ సామ్రాజ్య పతనం. అయితే, యిది పూర్తిగా వ్యాపారాన్ని దెబ్బతీసిందని భావించనక్కరలేదు. ఎందుకంటే, అదే కాలంలో, దక్షిణ భారతదేశం, తూర్పు భారతదేశంలో వ్యాపారాభివృద్ధి పొగింది.

5.2 : వ్యాపార సంఘాలు : పాత్ర, స్థితి

వ్యాపారస్థులు వస్తు ప్రత్యేకమైన సంఘాలుగా ఏర్పడి, వ్యాపారాన్ని సాగించటం, మన దేశంలో శకవర్షారంభం నుండి కన్పడుతుంది. స్మృతి గ్రంథాలలో, కలసి చేసే వ్యాపారం ఏ పద్ధతిలో సాగించాల్సింది తెలుపబడింది. వ్యాపార సంఘాలను 'శ్రేణి' అని పిల్చేవారు. మేధ తిథి 'శ్రేణి' అంటే, ఒకే వృత్తి, వ్యాపారం, ఉదాహరణకు, వడ్డీ వ్యాపారం (money lending), శంఖుల సేకరణ

Dr. BRAOU LIBRARY

(conch diving) ఇత్యాది వృత్తుల నాచరించే వారి కూడలిగా పేర్కొన్నాడు. అదే సంఘాన్ని, ఒక కులం, జాతి, ప్రదేశానికి చెందిన కూడలిగా కూడా నిర్వచించాడు. అయితే, అనేక సందర్భాలలో, కులంపై ఆధారపడి వృత్తి, లేదా (vice versa) వృత్తిపై ఆధారపడి కులం, తద్వారా సంఘం, లేదా శ్రేణి, ఏర్పడుతుంది. దేశీయ, విదేశీయ వ్యాపారంలో అనేక మంది పాల్గొనటం జరిగింది. హ్యూయాన్‌త్సాంగ్ థానేశ్వర్ ప్రజలు అధికంగా వ్యాపారం చేయటాన్ని పేర్కొన్నాడు.

వ్యాపార సంఘాలు అన్ని ప్రాంతాలలో వ్యాపించి ఉండేవి. కొన్ని చిన్న ప్రాంతాలకు పరిమితమైతే, కొన్ని సంఘాలు సంచార సంఘాలుగా (itinerant traders), తమ వ్యాపార కార్యక్రమాలను అనేక ప్రాంతాలకు, ఇతర దేశాలకు వ్యాపింప చేశాయి. కాబట్టి, కొన్ని సంఘాలను చిన్నవిగా, కొన్ని సంఘాలను పెద్దవిగా పేర్కొనొచ్చు. ప్రాంతీయ అవసరాలను ప్రాంతీయ సంఘాలు, పాలక వర్గాలు, ధనిక వర్గాల అవసరాలను పెద్ద సంఘాలు తీర్చేవి.

వ్యాపారం ధర్మశాస్త్రాల ప్రకారం వైశ్యుల వృత్తిగా పేర్కొన్నప్పటికి, ఇందులో ఇతర కులాలు కూడా పాల్గొనటం కనబడుతుంది. ముఖ్యంగా, ఉత్పత్తిదారులైన వృత్తిపని వారు సంఘాలుగా ఏర్పడి, వ్యాపారంలో పాల్గొనటం కనబడుతుంది. వారిలో నేతపనివారు, సాలెవారు, అంటే వస్త్రాలు నేసేవారి సంఘం, నూనె తీసే వారి సంఘం ముఖ్యమైనవి. యాజ్ఞవల్క్య స్మృతి ప్రకారం, పశుల కాపర్లు, వృత్తి పనివారు, జీతాలను తమ సంఘాల ద్వారా తీసుకొనవచ్చునని, ఈ సంఘాలకు 2, 3, లేక 5 మందితో కూడిన అధికార సమితి వుండినట్లు తెలుస్తోంది. వ్యాపారస్థులు తాము సాగించే వ్యాపార నైజాన్ని బట్టి, సంఘాలుగా ఏర్పడేవారు. వృత్తిపనివారు తయారు చేసిన సామగ్రి, ఇతర వస్తువుల అమ్మకాన్ని నిర్వహించే వ్యాపారులు, దేశం అన్ని ప్రాంతాలలో ఉండేవారు. వారి పేర్లు ఆ ప్రాంతాల కనుగుణంగా వుండేవి.

దక్షిణ భారతదేశంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి, అక్కడి, ఇక్కడి, అవసరాల కనుగుణంగా వస్తువులను స్వంతంగా రవాణా చేసుకొని, మార్కెట్లలో, దుకాణాలలో అమ్మే వర్తకులు, అనేక సంఘాలుగా ఏర్పడేవారు. ముఖ్యంగా, దక్షిణ భారతదేశ మంతటా వ్యాపారాన్ని సాగించిన సంఘాలలో, నానాదేశీ, పరదేశీ, అయ్యావళి 500, మణిగ్రామం వంటివి, పెద్ద సంఘాలు. ఇవికాక, అనేక ప్రాంతీయ వర్తక సంఘాలు, వృత్తి పనివారల సంఘాలుండేవి. వృత్తి పనివారిలో సాలెవారి సంఘం, అన్ని ప్రాంతాలలో కనబడుతుంది. అనాదిగా భారతదేశ వస్త్రాలు పేరెన్నిక గన్నవి. సాలెవారు, లేదా నేతపని వారు, తమ ఉత్పత్తులను తమ ప్రాంతాలలో కొంతవరకు వారే అమ్మకం చేసినా, ఇతర ప్రాంతాలలో వ్యాపార సంఘాలే అమ్మకం చేసేవి. అన్ని రకాల ఉత్పత్తుల్లో వ్యాపారంచేసే వర్తకులు, పెద్ద సంఘాలుగా ఏర్పడి, నానాదేశీ, పరదేశీ, అయ్యావళి 500, వంటి పేర్లతో, తమ దానాలను చేసేవారు. అయితే, ఇవి కాక, గందం వర్తకులు, తైలికులు, సాలెవారు, పంచలోహాలవారు, ఇత్యాది వృత్తి, లేక వ్యాపార సంఘాలవారు, ఆయావస్తువుల ప్రత్యేక సంఘాలుగా ఉండేవారు. ఇంతేకాక, ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో రకరకాల వస్తువుల వ్యాపారాన్ని చేసే వర్తకులు, ఆప్రాంత నికర సంఘాలుగా పేర్కొనబడేవి.

కొన్ని గ్రామాలు వర్తక గ్రామాలుగా కూడా, నెలకొల్పబడేవి. తమిళనాడులో మణి గ్రామం (వణిక గ్రామం), ఆంధ్రలో పెనుగొండ, ఇటువంటి వర్తక గ్రామాలే. అంతేకాక, కొన్ని పట్టణాల్లో వర్తకులే పాలకులుగా కూడా వర్తించారు. అయితే, వ్యాపార సంఘాలు అరబ్బుల రాకతో, కేవలం

BRAOU

దేశీయ వ్యాపారానికి పరిమితమయ్యాయి. అయితే, గుర్రాల వ్యాపారులు, నూనె వ్యాపారులు, వస్త్రాల వ్యాపారులు మొదలగువారు, వ్యాపార రంగంలో కొనసాగారు.

5.2.1 : వ్యాపార సంఘాలు : ఉత్పత్తి పంపిణీ విధానం

తొలి మధ్యయుగారంభంలో వృత్తివనివారల, వ్యాపారుల సంఘాలు తమ కార్యక్రమాల ద్వారా కేవలం ఆర్థిక పరంగానే కాక, సాంఘికంగా కూడా, చాలా ముఖ్యమైన పాత్ర వహించాయి. తొలి మధ్యయుగంలో ఉత్తర భారతదేశంలో ఒక డజన్‌కు పైగా వృత్తి పనివారల సంఘాలుండేవి. ఉత్పత్తిలో ఈ సంఘాల పాత్ర, ఉత్పత్తిని పెంచేదిగా ఉండేది. మధురానగరంలో అనేక వృత్తి పనివారల సంఘాలున్నట్లు, శాసనాలలో తెలుపబడుతోంది. పశ్చిమ దక్కన్ ప్రాంతంలోని గోవర్ధనపురంలో అనేక వృత్తి సంఘాలుండేవి.

ఈ సంఘాలు బ్యాంకుల వలె కూడా పనిచేసేవి. సంఘంలోని సభ్యులు తమ ధనాన్ని దాచుకోవటానికి, అవసర సమయంలో, ముఖ్యంగా ఉత్పత్తి కోసం, వ్యాపారం కోసం అప్పు తీసుకోవటానికి, ఈ సంఘాలు ఉపయోగపడేవి. ఉత్పత్తిని పెంచడానికి, ఈ సంఘాలు కార్మికులను కూడా పెట్టుకొనేవారు. యజమానులు, కూలీల మధ్య సంబంధం అంతగా తెలియజేయబడలేదు. అయితే, సిద్ధాంత ప్రకారం, బృహస్పతి స్మృతిలో, కూలివారికి వారు చేసిన ఉత్పాదనకు ధన రూపంలో కూలిగాని, వారు పనిచేసే భూములలోని పంటలో భాగం రూపంలోగాని, వారు తీసే ఉత్పాదనలో ముందుగా నిర్ణయించబడే పాలు రూపంలో గాని, చెల్లించవచ్చని తెలుస్తోంది. అంటే, అన్ని రకాల పనులకు కూలీలను ప్రాచీన సమాజంలోనే ఉపయోగించుకునే ఈ పద్ధతి, తర్వాతి కాలంలో కూడా కొనసాగింది. నారద స్మృతి ప్రకారం, యజమాని పని మొదట్లో, మధ్యలో, చివర, అంటే మూడు భాగాలుగా జీతాన్ని చెల్లించాల్సిందిగా తెలియజేయబడింది. జీతాన్ని నిర్ణయించని సందర్భాలలో, వారు చేసిన ఉత్పాదనలో లభించిన లాభంలో, భాగాన్ని చెల్లించాల్సిందిగా చెప్పబడింది. అయితే, వస్తువుల రవాణాలో నష్టం వాటిల్లితే, కూలి, లేదా జీతం కట్టుకోబడుతుంది. రాజువల్ల కాని, మరే యితర కారణంవల్ల కాని వాటిల్లిన నష్టాన్ని తప్పించి, మిగిలిన నష్టాల్ని కూలి వారు తమ పని ద్వారా పూరించాల్సి ఉంటుంది. పని చేయడానికి ఒప్పుకొని, చేయకపోతే, కూలి వారు రెట్టింపును చెల్లించాల్సి ఉంటుంది.మార్కెట్లకు వస్తువులు సంఘాల ద్వారా చేర్చబడేవి.

5.3 : వ్యాపార సంఘాలు : పాలనలో పాత్ర

వ్యాపార సంఘాలు ఆర్థికంగా ఉన్నతి చెందటం వలన, అవి పాలనా రంగంలో కూడా కీలక పాత్ర వహించాయి. అనేక పట్టణాల పాలనను వ్యాపార సంఘాలు నిర్వహించేవి. వారు పాలించిన నగరాలలో, వారు వారి నాణేలను, ముద్రలను, చిహ్నాలను కలిగి ఉండేవారు. తక్షశిలా నగర పాలనను వర్తక సంఘం నిర్వహించేది. కోశాంబి, త్రిపురి, మహిష్మతి, విదిష, ఎరాన్, మధ్యమిక, వారణాసి మొదలగు నగరాల పాలనను, వర్తక సంఘాలు నిర్వహించేవి. వీరు నగర పాలన, పారిశుధ్యం, వస్తువుల సేకరణ వంటి విధులను నిర్వర్తించేవారు.

గుప్తుల అనంతర కాలంలో వ్యాపారం కొంత తగ్గుముఖమైనట్లు భావించబడుతున్నప్పటికి, ఏడు, ఎనిమిది శతాబ్దాలకు చెందిన శాసనాల ప్రకారం, వ్యాపార సంఘాల వ్యాపారం కొనసాగినట్లు తెలుస్తోంది. శాసనాల ప్రకారం, ప్రభుత్వం ధరలు, తూనికరాళ్లు, తూనికలపై అధికారాన్ని కల్గివున్నప్పటికి,

BRAOU

వ్యాపార సంఘాలు చాలా స్వేచ్ఛను (autonomy) కల్గివున్నట్లు తెలుస్తోంది. వ్యాపారులు వారి కూలీలను వారిష్టానుసారం ఉపయోగించుకొనే అధికారాన్ని కల్గిఉండేవారు. వారికి నిర్బంధ చాకిరి (forced labour) ని పొందే అధికారముండేది. కమ్మరులు (blacksmiths), నేతపని వారు (weavers), సుంగలివారు, కుమ్మరులు, ఇతర వృత్తి పనివారు, వ్యాపారుల ఆదేశానుసారం నడిచేవారు. అయితే, ఒక వ్యాపార సంఘం మరో వ్యాపార సంఘంతో పోటీపడకూడదు. ఎందుకంటే, వారందరూ ఒకే మార్కెట్‌లో విక్రయం చేయాలి కనుక. అయితే, వృత్తి పనివార్ల వ్యాపార సంఘాలు వారు అమ్మే వస్తువులలో కొంత భాగాన్ని, పాలకులకు సగం ధరకే అమ్మాలి.

వ్యాపారులు రాజ్యానికి అనేక రకాల పన్నులను చెల్లించాల్సి ఉండేది. దీనికి బదులుగా, వ్యాపారులకు అనేక సౌకర్యాలు చేయబడేవి. వ్యాపార సంఘాల స్వేచ్ఛ, వాటి విషయాలకే పరిమితం. వాటి సభ్యులు, వాటి క్రింద పనిచేసేవారిపైన మాత్రమే, అధికారాన్ని కల్గి ఉండేవి.

5.4 : వ్యాపార సంఘాలు : సామాజిక స్థాయి

వ్యాపార సంఘంలో సభ్యత్వం సామాజిక స్థాయిని, సురక్షత (security)ను పెంచేదిగా ఉండేది. సంఘానికి ఒక నియమావళి (code of conduct), న్యాయం (law), ఉండేవి. సభ్యులు దాని ప్రకారం నడచుకోవాలి. అందులో, పనికి సంబంధించిన నియమాలు (rules), వస్తు నాణ్యత, దాని విలువ నిర్ణయం, తెలుపబడేవి. సంఘానికి అధికార సమితి, అధ్యక్షుడు ఉండేవారు. ఈ సమితి న్యాయస్థానంగా పనిచేసేది. సభ్యుల తగాదాలను, సమస్యలను తీర్చేవిధంగా, వ్యవహార చట్టం (customary law) అనుసరించబడేది. వీరి చట్టనిబంధనలను ప్రభుత్వం కూడా పరిగణనలోనికి తీసుకొనేది. బృహస్పతి స్మృతిలో, ఈ సంఘాల నిర్ణయాలను రాజు గౌరవించాలని తెలుపబడింది. వ్యాపారులు వారి సామాజిక, ఆర్థిక స్థాయి ఎదుగుదలను సూచించడానికి, దానాలను కూడా చేసేవారు. ఈ దానాలు వారికి ప్రాచుర్యాన్నిచ్చేవి. దక్షిణ భారతదేశంలో వృత్తి పనివారల సంఘాలు, ముఖ్యంగా నేతపనివారు, పంచలోహాల వారు (smiths), తమ ఆదాయాలనుండి దానాలను చేసేవారు. ఇదే విధంగా, ఇతర వృత్తుల వారు కూడా, సమిష్టి దానాలను చేసేవారు.

వృత్తి పనులు చేసే శూద్రులు, సంఘాల ద్వారా ఆర్థిక, సామాజిక స్థాయి పెరగటంతో, వైశ్యులకు దగ్గరవారయ్యారు. వీరు ఆంతరంగిక స్వేచ్ఛ (internal autonomy)ను కల్గి వుండేవారు. వృత్తి పనుల ద్వారా కులాలు పెరగటం, ప్రతి కులానికి ఆ కుల ధర్మం, న్యాయం ఉండటం, సభ్యులపై కట్టుబాట్లు పెరగటానికి దారితీసింది. సభ్యులు కుల ధర్మానికి విరుద్ధంగా ఏ పనైనా చేస్తే, బహిష్కరణకు గురయ్యేవారు. శాసనాలలో 'సమయానికి వెలి' అని చెప్పబడేది, ఈ శిక్షే.

ఎనిమిదో శతాబ్దంలో వర్తకులు అధిపతులు (managers) గాకూడా వర్తించే వారు. కొంకణ్‌కు చెందిన చాళుక్యరాజైన భోగశక్తి దేవాలయానికి చేసిన ఎనిమిది గ్రామాలు, కొంత ధన దానాన్ని అక్కడి వర్తకులు పర్యవేక్షించాలని, దానికై వారు సుంకాలు చెల్లించనక్కరలేదని చెప్పబడింది. వ్యాపారులకు కూడా బ్రాహ్మణుల వలె, తమ తమ ప్రాంతాలపై సమస్తాధికారాలుండేవి. బాదామి చాళుక్య యువరాజైన విక్రమాదిత్యుడు (క్రీ.వూ. 725) మహాజనులకు (బ్రాహ్మణ సంఘం) దానం చేసిన గ్రామాలలో నివసించే ప్రజలు, పన్నులు బ్రాహ్మణులకు చెల్లించాల్సిందిగా చెప్పబడింది. అయితే, వ్యాపార వృత్తి సంఘాలు వారి సంఘాలకే వారి పన్నులను చెల్లించాలని చెప్పబడింది. ఆ విధంగా, వ్యాపారులకు సంఘంలో ఉన్నత స్థానం కల్పించబడింది.

BRAOU

5.5 : విదేశీ రచనలు : తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల్లో జన జీవనం

దేశంలోని రేవు పట్టణాల్లో వ్యాపారం మొదటి శతాబ్దం నుండి ఆధునిక కాలం దాకా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. అయితే, వ్యాపార వస్తువులు, వ్యాపారాన్ని సాగించే వారిలో మార్పులు చోటు చేసుకున్నాయి.

తూర్పు భారతదేశంలో ముఖ్యమైన రేవు పట్టణం తామ్రలిప్తి. ఫాహియాన్ ఇక్కడి నుండి ఒక పెద్ద వర్తక నౌకలో శ్రీలంకకు, జావాకు, తదుపరి చైనాకు వెళ్ళాడు. అనేక మంది చైనా యాత్రీకులు ఈ మార్గాన్ననుసరించారు. అయితే, తర్వాతి యాత్రికులు మలయా ద్వీపకల్పాన్నుండి నేరుగా తామ్రలిప్తికి వచ్చారు. ఈ మార్గం ఇండియా, తూర్పు, దక్షిణ దేశాల మధ్య వ్యాపారానికి చాలా దోహదపడింది.

దేశ ఆగ్నేయ ప్రాంతంలో వ్యాపారంలో ముఖ్య పాత్ర వహించిన ప్రదేశం, కోరమాండల్ రేవు ప్రదేశం. **'కాస్మాస్ ఇండికో ప్లూస్టస్'** ('Cosmos Indicopleustes) ప్రకారం, ఆగ్నేయ, పశ్చిమ రేవు పట్టణాలలో వ్యాపారం బాగా అభివృద్ధి చెందినట్లు, శ్రీలంక మధ్యలో ఉండటంవల్ల అన్ని ప్రాంతాల నౌకలకు అనువుగా ఉండటం, ఆదేశానికి అది దోహదపడటం వేర్కొనబడింది. హ్యూయాన్‌త్సాంగ్ ప్రకారం, ఒరిస్సా సంపద అక్కడి సముద్ర వ్యాపారం వల్లనే వచ్చింది.

ఆబూ జైద్ (Abu zaid) (క్రీ.శ. 916) వివిధ వర్గాల ప్రజల గురించి ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "రాజులు బంగారం రాళ్ళు పొదిగిన చెవుల రింగులను ధరిస్తారు. మెడలో ఎరుపు, పచ్చరాళ్ళతో చేసిన ఆభరణాలు, ముత్యాలతో చేసిన అమూల్యమైన ఆభరణాలను ధరించేవారు. నిజానికి ముత్యాలు వారి ధనాగారంలో ముఖ్యమైన సంపద".

"సైనాధ్యక్షులు, పెద్ద అధికారులు కూడా, మెడలో ముత్యాల గొలుసులను ధరిస్తారు. వీరిని పల్లకీలలో మోసేవారు. వారి భుజాలపై బట్ట ఉంటుంది. వారి చేతిలో ఛత్రం ఉంటుంది. ఈ ఛత్రం వెదురు ఈకలతో చేయబడేది. దీన్ని ఎండ నుండి రక్షించుకోవటానికి వాడేవారు. వారి వెంట సేవకులు ఉంటారు".

భారతదేశంలో ఒక కులంవారు ఇద్దరు ఒక పళ్లెంలో తినరు; ఒక బల్లపైన కూడా తినరు. వీరు దాన్ని అంటు, అపవిత్రం (pollution and abomination) గా భావిస్తారు. వీరు సిరాఫ్ లో ముఖ్య వర్తకునింటికి విందుకొచ్చినప్పుడు, ఆతిధ్యమిచ్చే వ్యక్తి (host) అక్కడున్న వందమందికి ఒక్కొక్కరికి ఒక పళ్లెంను ఏర్పాటు చేశారు." (వీరు బ్రాహ్మణులు).

"వీరు కొబ్బరి ఆకులతో పళ్లేలు, చిన్న గిన్నెలను ప్రతి రోజు తమకోసం తయారు చేసుకొంటారు. వారు వీటిలో ఆహారాన్ని తీసుకొంటారు. భోజనం తర్వాత మిగిలిన పదార్థాలతో సహా, వారు ఈ పళ్లేలు, గిన్నెలను పారవేస్తారు. ఈ విధంగా రోజూ చేస్తారు."

అరబ్ రచయితలు, ఆకాలం ఇతర రచనలు, రాజులను సత్ క్షత్రియులుగా వేర్కొన్నారు. వీరిని బ్రాహ్మణులకంటే మిన్నగా గౌరవించేవారు.

BRAOU

ఆబూజైద్ ప్రకారం "రాజులు సభలో తమ స్త్రీలను తోడుగా ఉంచుకొంటారు. వీరు పరదా లేకుండా ఉంటారు. ఈ స్త్రీలకు కూడా, బంగారం, ఖరీదైన రాళ్ల (precious stones)తో చేసిన అనేక ఆభరణాలుంటాయి."

పశ్చిమ దేశాలతో సముద్ర వ్యాపారం పశ్చిమ రేవు పట్టణాల ద్వారా జరిగింది. ముఖ్యంగా గుజరాత్, కథియవార్ ప్రాంతంలోని రేవు పట్టణాలు ముఖ్య పాత్ర వహించాయి. ఈ ప్రాంతంలో ఎనిమిదో శతాబ్దం నుండి సముద్ర వ్యాపారం అరబ్బుల ద్వారా ఎక్కువగా సాగింది. భారతీయ వర్తకులు కేవలం మధ్యవ్యక్తులు (intermediaries) గా వర్తించారు. ఈ ప్రాంతంలో ముఖ్య రేవు పట్టణాలు, దేబాల్, (Devala near modern Karachi) బర్వస్ (Broach or Bhrigukachcha) వల్లభి, టామ (Tama to the north of Bombay.) ఇవి అరబ్ రచనల్లో పేర్కొనబడ్డాయి. అరబ్బులు సింద్ ప్రాంతాన్ని జయించిన తర్వాత చైనా నుండి, శ్రీలంక నుండి వర్తక సామగ్రిని సింద్ ప్రాంతంలోని రేవు పట్టణాలకు తెచ్చి, అక్కడి నుండి ముల్తాన్, టుర్కిస్తాన్, ఖురాసాన్‌కు తీసుకువెళ్ళేవారు.

పశ్చిమ రేవు పట్టణాలలోని ప్రజలు దేశీయులేకాక, విదేశీయులు కూడా. అరబ్బులు, పారశీకులు ఈ రేవు పట్టణాల్లో స్థిరనివాసాన్ని ఏర్పర్చుకొన్నారు. వీరు పశ్చిమ, మధ్య ఆసియా, వ్యాపారాన్ని గుత్తగా చేసుకొన్నారు. వీరు ఈ ప్రాంతాల్లో స్థిరపడటంవల్ల, వారికి భారతీయ వర్తకులు వస్తువులను అందజేసేవారిగా ఉండటంవల్ల, ఇక్కడి ప్రజల్లో ఎక్కువ శాతం వర్తకులు, వృత్తిపనివారు. అరబ్బులతో వీరి సంబంధం వ్యాపారపరమైనా, వారి సంస్కృతి, ఆర్థిక, తాత్విక జీవితం, దేశీయుల జీవితాలను ప్రభావితం చేసింది. అయితే, అరబ్ వర్తకులు, అరబ్ దండయాత్రికుల వలె, మత వ్యాప్తిని ముఖ్యంగా చూడలేదు. వీరు వారి కార్యక్రమాన్ని ఆర్థికపరమైనదిగానే నిర్వహించారు.

ప్రజల జీవనాన్ని వారి ఆర్థిక స్థితిని బట్టి, అంచనా వేయొచ్చు. రేవు పట్టణాల్లో మిగతా ప్రాంతాలకంటే ఎక్కువగా వచ్చేపోయే (floating) జనులుండటంవల్ల, వ్యాపారంలో పాల్గొనేవారి జీవనం ఆర్థికంగా మెరుగ్గా ఉండే అవకాశముంది. భారతీయ వర్తకుల్లో కూడా ధనిక వర్గం విలాస వంతమైన జీవితాన్ని గడిపింది. వీరికి అభివృద్ధి చెందుతున్న వ్యాపారం అనేక క్రొత్త వస్తువులను అందుబాటులోకి తెచ్చింది.

పశ్చిమ తీర పట్టణాలలో మద్యం (wine), చక్కెర, నీలిమందు, అల్లం, నూనెలు, వస్త్రాలు, చెక్క వస్తువులు, ఇనుము, చర్మం, ఇత్యాది వస్తువులు అమ్మబడేవి. ఈ వస్తువుల అమ్మకంలో తూనికలు, తూనికరాళ్లు, కొలతలు, ధరలను ప్రభుత్వం పర్యవేక్షించేది. ఇక్కడ అమ్మబడే వస్తువులు ఇక్కడి ప్రజల అవసరాలను తీర్చేవై ఉండాలి. పైన పేర్కొన్న వస్తువుల్లో మద్యం తిప్పితే మిగిలిన వస్తువులు సామాన్యులకు, వృత్తిపని వారికి అవసరమయ్యేవిగా గమనించొచ్చు.

ఇక్కడ నుండి ఖరీదైన ఆభరణరాళ్లు (precious stones), ముత్యాలు, వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, పరిమళ ద్రవ్యాలు, మందులు, నీలిమందు, కొబ్బరికాయలు, దంతం మొదలైన విలువైన వస్తువులు ఎగుమతి చేయబడేవి. ఇక్కడికి అనేక రకాల లోహాలు, పట్టు, కర్పూరం, కెంపులు, గుర్రాలు, ఇత్యాదులు దిగుమతి చేయబడేవి. ఈ విధమైన వ్యాపారం ఇక్కడి వృత్తి పనివారికి, పాలకులకు, అవసరమైన సామగ్రిని అందించేది. అయితే, వ్యాపారం ముఖ్యంగా ధనంతో (money) చేయబడేది. కాబట్టి, ప్రజలు తమ అవసరాలను డబ్బు మారకం (money exchange) ద్వారా తీర్చుకొనేవారు. డబ్బు మారకాన్ని గురించి హ్యూయాన్‌త్సాంగ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "Rare precious

BRAOU

stones of various kinds from sea ports are bartered for merchandise. But, in the country's trade, gold and silver coins, cowries and small pearls are the media of exchange". అయితే, తర్వాతి కాలంలో ద్రవ్యమారక విధానం మరింత విస్తృతమైంది. వర్తక వస్తువులను ప్రజలకు మోసం లేకుండా అందుబాటులో ఉంచడానికి, ప్రభుత్వం తూనికలు, ధరలను స్థిరీకరించినట్లు (standardise) చెప్పబడుతోంది.

రేవు పట్టణాల్లో జీవితం మిగిలిన పట్టణాల కంటే ఎక్కువగా, ఇతర దేశస్థుల ప్రభావంతో కూడుకొన్నదైవుండే అవకాశముంది.

5.6 : సంగ్రహంగా

భారతదేశ తొలి మధ్యయుగంలో వ్యాపారం ముఖ్యంగా వృత్తి పనివారు తయారుచేసిన వస్తువులలో జరిగింది. కనుక, వృత్తి పనివారు సమాజ జనాభాలో చాలా ముఖ్యులు. వీరు గ్రామ, పట్టణ ప్రజల అవసరాలకేకాక, వ్యాపార నిమిత్తం కూడా ఉత్పత్తి చేశారు.

ఒక్కో ప్రాంతం, ఒక్కో వృత్తికి, ఉత్పత్తికి ప్రఖ్యాతిగాంచేవి. దీనిక్కారణం ఆ వస్తువు తయారీకి కావాల్సిన ముడి సరుకు, రవాణా సౌకర్యముండటం. వృత్తి పనివారు కలసికట్టుగా ఉత్పత్తిని, విక్రయాన్ని చేసుకోవటానికి సంఘాలుగా ఏర్పడ్డారు. అలాగే, అన్ని వస్తువులు, ఒక ప్రాంతంలో దొరికేవి, మరో ప్రాంతంలో దొరకని వాటిని సేకరించి, ఆయా ప్రాంతావసరాల కనుగుణంగా వ్యాపారాన్ని చేసే వర్తకులు కూడా, అనేక సంఘాలుగా ఏర్పడ్డారు.

విదేశీ వర్తక వ్యాపారాలు రేవు పట్టణాల ద్వారా సముద్ర మార్గంలో ఎక్కువగా సాగటంవల్ల, రేవు పట్టణాల ప్రజలు ఇతర దేశస్థులతో సంబంధాన్ని (interaction) కల్గి ఉండేవారు. ఇది ఆర్థికంగానే కాకుండా, సాంస్కృతికంగా కూడా ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసింది.

BRAOU

5.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగంలోని ఆర్థిక వ్యవస్థ, పాలనలో వ్యాపార సంఘాల పాత్ర, వారి సామాజిక స్థితిని సమగ్రంగా విశ్లేషించండి.

2. విదేశీ రచనల్లో ప్రతిబింబించిన తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల్లోని జన జీవనాన్ని వివరించండి.

II. క్రింది ప్రశ్నకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. తొలి మధ్య యుగానికి ముందు నెలకొన్న వ్యాపారాభివృద్ధిని సమీక్షించండి.

2. తొలి మధ్యయుగ ఉత్పత్తి పంపిణీ విధానంలో వ్యాపార సంఘాల పాత్ర ఎట్టిది?

5.8 : ఉపయుక్త గ్రంథాలు

K.A. Nilakanta Sastry : **Foreign Notices of India**

Do : **A History of South India**

Do : **The Colas**

R.C. Majumdar : **Corporate Life in India**

Himanshu Prabha Ray : **The Winds of Change - Buddhism and the Early Maritime Links of South Asia**, Oxford University Press, New Delhi.

R.S. Sharma : **Indian Feudalism**, New Delhi, 1965

Romila Thapar : **A History of India**

A.L. Basham : **The Wonder that was India**

K.A. Nilkanta Sastry : **A History of South India**

L. Gopal : **The Economic Life of Nothern India**, (Varanasi, 1965)

R.C. Majumdar,et (ed) : **History and Culture of the Indian people**. Vol5,IV & V

K.A. Nilakanta Sastry : **The Cholas**, Madras, 1955

A.Appadurai : **Economic Conditions of South India, 1000 - 1500 A.D. Vol. I**

Kenneth R. Hall : **Trade and Statecraft in the Age of Colas**, New Delhi, 1980

B.D. Chattopadhyaya : **The Making of Early Medieval India**, O.U. P. 1994

V.K. Jain : **Trade and Traders in Western India, (A.D. 1000-1300)**

Hitti : **History of the Arabs**, London, 1937

రచయిత్రి : డా. ఐ. లక్ష్మి

BRAOU

ఖండం-II : క్రీ.శ. 1200 - 1500 మధ్యలో ఇండియా: ఐక్యతా సర్దుబాటు ప్రక్రియ

ఈ ఖండంలో 6,7,8,9 భాగాలున్నాయి. 6వ భాగంలో తురుష్క-ఆఫ్ఘన్‌ల రాక, పరదేశీయుల, మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనం, ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావాన్ని గూర్చి అధ్యయనం చేయడం జరుగుతుంది. 7వ భాగంలో కుటుంబం, వివాహ వ్యవస్థ, స్త్రీ హోదాను పరిశీలించడమౌతుంది. 8వ భాగంలో భక్తి ప్రభోధకులు -- ముఖ్యంగా, రామానందుడు, కబీర్, నానక్, చైతన్యుని బోధనలు, వాటి ప్రభావాన్ని చర్చించడం ప్రధాన లక్ష్యం. చివరదైన 9వ భాగంలో మధ్యయుగ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన సూఫీ ఉద్యమాన్ని గూర్చి సవివరంగా అధ్యయనం చేయడం జరుగుతుంది. ఒక విధంగా చెప్పాలంటే, క్రీ.శ. 1200-1500 మధ్య కాలంలో ఇండియాలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను క్షుణ్ణంగా గ్రహించడమే, ఈ ఖండాధ్యయన ముఖ్యోద్దేశం. ఈ రంగాల్లో నాడు, ఐక్యతా సర్దుబాటు ప్రక్రియను, దాని ప్రభావ, ఫలితాలను అర్థం చేసుకోవటం, ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది.

BRAOU

BRAOU

భాగం-6 : తురుష్కుల - ఆఫ్ఘన్‌ల రాక : పరదేశీయుల, మతం మార్చుకొన్న వారి సామాజిక విలీనం, ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం

విషయక్రమం

6.0 : లక్ష్యాలు

6.1 : పరిచయం

6.2 : తురుష్కుల - ఆఫ్ఘన్లరాక

6.2.1 : మంగోల్‌ల రాక

6.3 : పరదేశీయుల - మతం మార్చుకొన్న వారి సామాజిక విలీనం

6.4 : ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం

6.4.1 : ముస్లిం కులీనస్వామ్యపు వివిధ పాత్రలు

6.4.1.1 : రాజకీయ వ్యవహారాల్లో పాత్ర

6.4.1.1.1 : సామ్రాజ్య విస్తృతిలో పాత్ర

6.4.1.1.2 : తిరుగుబాట్లను అణచడంలో పాత్ర

6.4.1.1.3 : మంగోల్‌ల దండయాత్రల నుండి ఢిల్లీ సల్తనత్‌ను రక్షించడంలో పాత్ర

6.4.1.1.4 : రాజకీయ సంక్షోభాల్లో పాత్ర

6.4.1.1.5 : పరిపాలనలో పాత్ర

6.4.1.2 : సైన్య నిర్వహణలో పాత్ర

6.4.1.3 : సామాజిక పాత్ర

6.4.1.4 : ఆర్థిక పాత్ర

6.4.1.5 : సాంస్కృతిక పాత్ర

6.4.1.6 : వ్యతిరేక పాత్ర

6.5 సంగ్రహంగా

6.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

6.7 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

6.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి :

* భారతదేశానికి తురుష్కుల, ఆఫ్ఘన్‌ల రాక
* పరదేశీయుల, మతం మార్చుకొన్న వారి సామాజిక విలీనం
* క్రీ.శ. 1200-1500 మధ్యకాలంలో ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం
* వివిధ రంగాల్లో ముస్లిం కులీనస్వామ్యం నిర్వహించిన పాత్ర

6.1 : పరిచయం

ఇస్లాం ఆవిర్భావానికి పూర్వమే, భారతదేశానికి పశ్చిమ ఆసియా, ఐరోపా రాజ్యాలతో వర్తక వ్యాపార, సామాజిక - సాంస్కృతిక సంబంధాలున్నాయి. పశ్చిమ ఆసియాలోని ఎడారి రాజ్యమైన అరేబియాలో మొహమ్మద్ ప్రవక్త [క్రీ.శ. 570-632] ఇస్లాం మతాన్ని స్థాపించాడు. భారతదేశానికి ఇస్లాంను పరిచయం చేసినవారు, అరబ్బులు. భారతదేశంపై అరబ్బులు దండయాత్ర చేసి, క్రీ.శ. 713 నాటికి సింధు రాష్ట్రాన్ని, ముల్తాన్, పంజాబ్‌లను ఆక్రమించారు. భారతదేశంలో ఇస్లాంను ఒక రాజకీయ శక్తిగా రూపొందించే బలం అరబ్బులకు లేకపోయింది. వీరు సింధు రాష్ట్రం దాటి, దేశం మధ్య భాగాల్లోకి చొచ్చుకొని రావడానికి ప్రయత్నించారుకాని, ప్రతి సారి వారిని ఎదిరించిన రాజపుత్ర సైన్యాలు గెలుపును పొందినందువల్ల, సింధు ప్రాంతానికే పరిమితమైపోయారు. అక్కడే స్థిర నివాసాన్ని ఏర్పర్చుకొన్నారు.

అరబ్బులు భారతదేశానికి, పశ్చిమ రాజ్యాలకు మధ్యవర్తులుగా పనిచేశారు. వీరు భారతీయ వ్యాపార వస్తువులను పశ్చిమ రాజ్యాలకు అందించేవారు. భారతీయ వర్తకులు అరబ్బులను విరివిగా నావికులుగా, వర్తకపు ఏజెంట్‌లుగా, నియమించారు. అరబ్బుల సింధు ఆక్రమణ రాజకీయంగా గొప్ప ఫలితాల నందించలేక పోయినా, సంస్కృతీపరంగా చక్కని ఫలితాల నిచ్చింది. వీరు భారతీయ విజ్ఞానానికి రాయబారులై, దాన్ని పశ్చిమ దేశాల్లో వ్యాప్తి చేశారు. భారతీయ శాస్త్ర జ్ఞానం, తత్వం, సాహిత్యం పాశ్చాత్య దేశాలకు తెలియడమే కాకుండా, పర్షియా, అరేబియాల్లో అవి అధికంగా ఆదరించబడ్డాయి.

ప్రథమంలో సింధు ప్రాంతంలో స్థిరపడ్డ అరబ్బులు, తమ పాలనలోని హిందువులను బలవంతపెట్టి, మత వ్యాప్తికి ప్రయత్నించారు. కాని, క్రమంగా హిందువులతో స్నేహం చేశారు. హిందువులపై జిజియా పన్నును విధించి, వారికి మత స్వాతంత్ర్య మిచ్చారు. వీరు అక్కడ గృహాలను, బృహత్ కట్టడాలు, అద్భుతమైన మసీదులను నిర్మించారు. వారు భారతీయ వాస్తు శిల్పులను, వాస్తు నమూనాలనే వాడుకొన్నారు. ఈ విధంగా మహమ్మదీయ-భారతీయ సంబంధాలు ప్రారంభమయ్యాయి.

6.2 : తురుష్కుల - ఆఫ్ఘన్ల రాక

అరబ్బుల తర్వాత తురుష్కులు, మంగోల్‌లు, ఆఫ్ఘన్‌లు, పారశీకులు భారతదేశానికి వచ్చి, నివసించారు. ఇపుడు మనం వారు భారతదేశానికి వచ్చిన తీరును పరిశీలిద్దాం.

BRAOU

ఇస్లాం విస్తరణ తురుష్కుల నాయకత్వంలో మహోద్యమంగా సాగింది. తురుష్కులు మధ్యఆసియా జాతులలోనివారు. దృఢచిత్తులు. 9, 10 శతాబ్దాల్లో ఇస్లాంను స్వీకరించి, విపరీతమైన ఆవేశంతో ఆమతాన్ని వ్యాపింపచేయటానికి పూనుకొన్నారు. అరబ్బుల్లో కనిపించే సమరస దృష్టి వీరిలో లోపించింది. అయితే, ఇస్లాం మతాన్ని ఒక రాజకీయ శక్తిగా మార్చి, భారత దేశాన్ని జయించి, అక్కడ మహ్మదీయుల పాలన ప్రారంభించిన ఘనత, గజనీ పరిపాలకులకే దక్కుతుంది. పర్షియాను పాలిస్తున్న సమానిడ్‌ల కొలువులో ఉన్నతోద్యోగంలో ఉన్న అలప్తజిన్ అనే తురుష్క సేనాని, క్రీ.శ. 962 లో ఆఫ్ఘనిస్తాన్‌లోని గజనీని ఆక్రమించి, స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని అల్లుడైన సబక్తజిన్ గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించాలనే ఆశయం కలవాడు. ఇతడు మధ్య ఆసియాలో దాడులను జరుపుతూ కూడా, క్రీ.శ. 978 లో భారతదేశంపై దండెత్తిరాగా, పంజాబ్‌ను ఏలుతున్న జయపాలుడు అతడిని ఎదిరించి, లాంఘన్ దగ్గర జరిగిన యుద్ధంలో ఓడిపోయాడు. ఆ తరవాత పీర్పడ్డ రసపుత్ర కూటమిని ఓడించి, లాంఘన్, పెషావర్ ప్రాంతాలను సబక్తజిన్ ఆక్రమించాడు.

సబక్తజిన్ మరణానంతరం, అతని కుమారుడు మహమూద్, గజనీకి సుల్తానైనాడు. ఇతడు మహా యోధుడు. మధ్య ఆసియా, పర్షియా, ఆఫ్ఘనిస్తాన్ లను కలిపి, గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించాలనే కోరిక ఉన్నవాడు. అందుకు భారతదేశాన్ని కొల్లగొట్టి, గౌరవాన్ని, ధనాన్ని సంపాదించాలని సంకల్పించాడు. ఖలీఫా ఇతని కిచ్చిన బిరుదులను స్వీకరించే సందర్భంలో, "విగ్రహారాధకుల భూమియైన భారతదేశంపై ప్రతి సంవత్సరం దండెత్తుతాననీ, కాఫర్లపై పవిత్ర యుద్ధం [జీహాద్] చేస్తానని" మహమూద్ ప్రమాణం చేశాడని కొందరు చరిత్రకారులు రాశారు. ఏది ఏమైనప్పటికీ, తన ఆశయ సిద్ధి కోసం కావల్సిన సైన్య సమీకరణకు ధనం, ఏనుగులు కావాలి. వీటి కోసం భారతదేశం వచ్చాడేకాని, మత వ్యాప్తి కోసం, ముస్లిం రాజ్య స్థాపన కోసం మాత్రం కాదని తెలుస్తూంది. మహమూద్ క్రీ.శ. 1000 నుండి 1026 వరకు, 17 మార్లు దాడాపు ప్రతి సంవత్సరం భారతదేశంపై దండెత్తి, ఒక్క యుద్ధంలో కూడా పరాజయం పొందలేదు.

మహమూద్ గజనీ తరవాత భారతదేశంపై మహమ్మద్ ఘోరీ దాడులను సల్పాడు. ఇతడు ధనం కన్నా, రాజ్య భాగాలనే ప్రదానంగా కాంక్షించాడు. దీని క్కారణం, జనాభా పెరుగుదల ఒత్తిడి తన చిన్న ఘోరీ రాజ్యంపై పడి, దాన్ని సువిశాల సామ్రాజ్యంగా విస్తరింపచేయాలనుకోవడమేకావచ్చు. మహమ్మద్ ఘోరీ దండయాత్రలు ఒక దాని వెంట మరొకటి జరగలేదు. ప్రతీ దండయాత్రలోనూ కొంత రాజ్యభాగాన్ని సంపాదించి, అక్కడ పటిష్ఠవంతమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని సమకూర్చి, తన అధికారాన్ని సుస్థిరం చేసుకొని, ఆ తరవాతగాని మరో ప్రాంతంపై దండెత్తేవాడు. భారతదేశంలో మహమ్మద్ ఘోరీ సల్పిన యుద్ధాల్లో, క్రీ.శ. 1192 లో తరైన్ వద్ద ఇతనికి, పృథ్వీరాజ్ చౌహాన్‌కు మధ్య జరిగిన యుద్ధం, గొప్ర చారిత్రక ప్రాముఖ్యతగలది. యుద్ధంలో పృథ్వీరాజ్ నిహతుడు కాగా, ఢిల్లీ, అజ్మీర్‌లు మహమ్మద్ వశమైనాయి. ఈ సంఘటన భారతదేశంలో ముస్లిం రాజ్య స్థాపనకు దారితీసింది. తరవాత కాలంలో మహ్మదీయులు సాధించిన విజయాలన్నింటికీ, ఈ యుద్ధమే నాంది పలికింది. మహమ్మద్ కాలంలో వాయువ్య భారతావనికి పరిమితమైన ముస్లిం రాజ్యం, దినదినాభివృద్ధి చెంది, త్వరితంగా పలు దిశలకు విస్తరణ చెందుతూ వచ్చింది.

తన భారతదేశ ఆక్రమిత భూభాగాలపై మహమ్మద్ ఘోరీ, కుతుబుద్దీన్ ఐబక్‌ను రాజప్రతినిధిగా నియమించాడు [క్రీ.శ. 1192]. మహమ్మద్ ఘోరీ మరణించగానే (1206), అతని సామ్రాజ్యం కూలిపోయింది. అంతట కుతుబుద్దీన్ ఐబక్ హిందూస్తాన్‌లో స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించాడు. ఇదే తొలి తురుష్క రాజ్యం. బానిసగా తన జీవితాన్ని ప్రారంభించిన కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీలో స్థాపించిన రాజ వంశాన్ని బానిస వంశమనడం పరిపాటైంది.

BRAOU

ఢిల్లీలో తురుష్కుల అధికారాన్ని స్థాపించిన తరవాత, మధ్య ఆసియా నుండి ప్రజలు భారతదేశానికి రావడానికి అనేక అంశాలు దోహదం చేశాయి. సువిశాల భూభాగాలను జయించి, వాటిలో తమ పాలనను సుస్థిరం చేయడం కోసం, సుల్తాన్ పరదేశీయులను భారతదేశానికి ఆహ్వానించాల్సొచ్చింది. బానిస వంశ సుల్తాన్‌లు పూర్తిగా విదేశీయులు. భారతదేశంలో వారి రాజ్యం బలప్రయోగంపై ఆధారపడ్డది. దీనికి సైనిక శక్తి అత్యవసరం. అందువల్ల, వీరు విదేశీ ప్రభువులపై ఒక వైపు, మరో వైపు రాజపుత్రుల కోరల నుండి తాము నూతనంగా స్థాపించుకొన్న రాజ్య రక్షణ కోసం, విదేశీ ముస్లిం సైనికులపై అధికంగా ఆధారపడాల్సొచ్చింది. సుల్తాన్‌లు ఢిల్లీ సల్తనత్‌ను "ఇస్లామిక్ రాజ్యం" [Islamic State]గా ప్రకటించారు. ఈ రాజ్యం కేవలం ముస్లింల రక్షణ, సంక్షేమం కోసం పాటుపడుతుంది. దేశంలో అధిక సంఖ్యలో గల హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా వ్యవహరించబడ్డారు. వీరు ఇస్లామిక్ రాజ్య రక్షణలో జిజియా పన్నును చెల్లించి, జీవించటానికి అనుమతించబడ్డారు. ఈ విధంగా, పరదేశీ ముస్లింలు, స్థానికంగా మతం మార్చుకొని ముస్లింలుగా మారినవారు, చాలా కాలం ఢిల్లీసల్తనత్‌కు వెన్నెముకగా నిల్చారు. అందువల్ల, మధ్య ఆసియా నుండి సుల్తాన్‌లు పరదేశీయులను ఆహ్వానించగా, వారు ఒక ప్రవాహంలాగా భారతదేశంలో ప్రవేశించడం జరిగింది. బానిస వంశ ప్రభువర్గంవారు ముఖ్యంగా తురుష్క్ జాతి వారుకాగా, సైనికులు, విద్వాంసులు ఇతర జాతులవారున్నారు. సల్తనత్‌ను స్థాపించిన కొలది కాలానికే, తురుష్కులకు వారి పూర్వీకుల భూభాగమైన మధ్య ఆసియాతో సంబంధాలు తెలిపోయాయి. దీనిక్కారణం మధ్య ఆసియా మొత్తం విధ్వంసకరమైన మంగోల్‌ల దాడులకు గురికావడం. మధ్య ఆసియాలో మంగోల్‌ల దాడులు, అనేక మంది ముస్లిం శరణార్థులను భారతదేశానికి భారీ ఎత్తున వచ్చేట్లు చేసింది. సుల్తాన్‌లు వీరిని సహృదయంతో ఆహ్వానించి, వారికి రక్షణను, జీవనోపాధిని కల్పించారు. పరదేశి ముస్లింల పట్ల బాల్బన్ ఉదార వైఖరిని ప్రదర్శించి, వారికి శరణానిచ్చి, అన్ని విధాల ఆదరించాడు. తత్ఫలితంగా, గొప్ప పండితులు, యోధులు, పరిపాలకులు, మధ్యాదీయ దేశాల నుండి భారత దేశానికి వరివిగా వచ్చి, స్థిరపడ్డారు.

కొందరు పరదేశీ ముస్లింలు నూతనంగా నెలకొల్పబడ్డ ఢిల్లీ సల్తనత్‌లోని ఉద్యోగావకాశాలకు ఆకర్షితులై, అనేక మంది తమ అదృష్టాలను వెతుక్కుంటూ భారతదేశానికి వచ్చారు. ఇట్లా వచ్చిన వారిలో ఖిల్జీలు, తుగ్లక్‌లు, ఆఫ్ఘన్‌లు ముఖ్యులు. వీరు తమ మాతృ భూభాగాల్లో కేవలం కనీస అవసరాలను తీర్చుకొనే స్థితిలో బ్రతికినట్లు తెలుస్తోంది. గజనీ పాలకుల క్రింద అశ్వికులుగా, చిన్న ప్రభుత్వాధికారులుగా పనిచేసిన వీరు, భారతదేశానికి వచ్చిన మొదటి దశాబ్దంలోనే చక్కగా స్థిరపడి, ఒక నూతన సామాజిక వర్గంగా తయారయ్యారు. ఖిల్జీల వలెకాక, వెనుకబడిన జాతుల ప్రాంతాల నుండి వలస వచ్చిన ఆఫ్ఘన్‌లు, ఉన్నత పదవులను పొందటానికి, దేశంలో అధికారాన్ని చేపట్టటానికి చాల కాలాన్ని తీసుకొన్నారు.

6.2.1 : మంగోల్‌ల రాక

మంగోల్‌లు మధ్య ఆసియాలో నివసించే క్రూర స్వభావులు. 13వ శతాబ్దంలో చెంఘిజ్‌ఖాన్ మంగోల్ తెగలన్నింటిని సమైక్యం చేసి, సామ్రాజ్య కాంక్షగల సైనిక శక్తిగా రూపొందించాడు. ఇతడు ప్రత్యక్షమైన చోట సర్వనాశనం తప్పేది కాదు. పంజాబ్ వరకు పారిపోతూ వచ్చిన క్వారజామ్ ప్రభువైన మంగబార్నీని తరుముతూ, మంగోల్‌లు సింధునది వరకు సమీపించారు [1221]. ఆనాటి బానిస వంశ సుల్తాన్ ఇల్‌టుట్‌మిష్ [1211-36], విజ్ఞతతో మంగబార్నీకి సహాయాన్ని నిరాకరించి,

BRAOU

మంగోల్‌ల బారినుండి తప్పించుకొన్నాడు. బాల్బన్ కాలంలో [1266-87] దేశం మీద మంగోల్ దాడులు తరచుగా జరిగాయి. వీటిని సమర్థవంతంగా త్రిప్పికొట్టాడు. మంగోల్‌లు జలాలుద్దిన్ ఫిరోజ్ ఖిల్జీ కాలంలో [1290-96], 1292 లో భారతదేశంపై దాడిచేశారు. వీరి పట్ల జలాలుద్దిన్ ఖిల్జీ నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాడు. అతడు మంగోల్‌లను ఓడించాడు. కొందరు మంగోల్‌లు ఇస్లాం మతాన్ని స్వీకరించి, దేశంలో స్థిరపడటానికి సంకల్పించారు. దీనిక జలాల్ అనుమతించి, వారి నాయకుడైన ఉలూగ్ అనే వానికి, తన కూతురునిచ్చి వివాహం చేశాడు. ఉలూగ్ అనుచరులు 'నయా ముస్లిమ్' లని ప్రసిద్ధికెక్కి, ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో స్థిరనివాస మేర్పాటు చేసుకొన్నారు.

6.3 : పరదేశీయుల - మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనం

మధ్య ఆసియా ముస్లిం దేశాల నుండి భారత దేశానికి వచ్చిన తురుష్కుల, ఆఫ్ఘన్‌ల, మంగోల్‌ల గూర్చి, ఇంతకు ముందే మనం తెలుసుకొన్నాం. ఇపుడు భారతదేశంలో మతం మార్చుకొన్న వారిని గూర్చి పరిశీలిద్దాం.

ఇస్లాంలోకి మారిన భారతీయుల్లో, అధిక పన్నులను తప్పించుకొనే నిమిత్తం ఇస్లాంను స్వీకరించినవారు, సాంఘిక ఉచ్చ స్థితిని కోరిన హిందువుల్లోని అట్టడుగు వర్గాలవారు, యుద్ధ ఖైదీలు, అధికారుల అభిమానాన్ని కోరినవారు, ఇష్టపూర్వకంగా స్వీకరించినవారున్నారు. అంతేగాక, హిందూ-ఇస్లాం వివాహాలవల్ల జన్మించినవారు ముస్లింలుగానే ఉన్నారు. వీరందరిని భారతీయ ముస్లింలంటారు. వీరు హిందూ, ముస్లిం వర్గాలకు చెందక, ప్రత్యేక వర్గంగా ఉన్నారు. అధికారం, ధనంగల విదేశీ ముస్లిం వర్గం, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, సాంస్కృతికంగా వెనుకబడ్డ వీరిని తమతో సమానంగా చూడటానికి అంగీకరించలేదు. భారతీయ ముస్లింలలో కొందరు సాహిత్య రంగంలో అపార ప్రావీణ్యాన్ని సంపాదించినప్పటికీ, గొప్ప సైనిక విజయాలను సాధించినప్పటికీ, పాలక వర్గం వారిచే గుర్తింపు పొందక, ఉన్నత పదవులను పొందక, నిరాశానిస్పృహలకు లోనయ్యారు. సామాజిక - సాంస్కృతిక ఉచ్చ స్థితిని పొందే తమ హక్కులను లేకుండా చేస్తున్న పరదేశీ ముస్లింల పక్షపాత వైఖరికి తమ అసంతృప్తిని, క్రీ.శ. 1290లో స్వాధికారరహిత వర్గానికి చెందిన యువక ఖిల్జీ సర్దారుల ఆధ్వర్యంలో తిరుగుబాటు లేవదీసి, ప్రకటించారు. ఈ తిరుగుబాటులో వీరు పరిపాలక వర్గాన్ని పడగొట్టారు.

పరదేశీ ముస్లింల, మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనమనే అంశంపై, రెండు ముఖ్యమైన విభిన్న అభిప్రాయాలున్నాయి. తారాచంద్ అనే ప్రభృతుడు హిందూ-ముస్లిం సంస్కృతుల విలీనాన్ని గూర్చి ఈ విధంగా తెలిపాడు: "భారతదేశానికి వచ్చాక, ముస్లింలు దాన్ని తమ మాతృదేశంగా భావించారు. వారు హిందువులతో కలసి, జీవించారు. అందువల్ల, వారి మధ్య శాశ్వతమైన శత్రుత్వానికి అవకాశం లేదు. పరస్పర ప్రభావం పరస్పర అవగాహనకు దారితీసింది. మతం మార్చుకొన్నవారు మార్చుకోనివారితో కొంత విభేదించారు. మొదటి ముస్లిం దండయాత్ర దెబ్బ తరవాత, హిందూ-ముస్లింలు మధ్యే మార్గాన్ని కనిపెట్టి, సహజీవనం చేయాలనుకొన్నారు. క్రొత్త జీవితాన్ని అన్వేషించే ప్రయత్నం, పూర్తి హైందవీయం, లేదా మహ్మదీయంకాని, నూతన సంస్కృతి ఆవిర్భావానికి దారితీసింది. వాస్తవానికి ఇదే విలక్షణమైన ముస్లిం-హిందూ సంస్కృతి." ఈ అభిప్రాయానికి భిన్నంగా ఆర్. సి. మజుందార్, దుస్తులు, ఆహారం, భాష, సంగీతం, శాస్త్రజ్ఞానం, వాస్తుకళల్లో హిందువులు - ముస్లింల మధ్య ఎటువంటి పరస్పర ప్రభావాలున్నప్పటికీ, "అవి కేవలం అంచుల

BRAOU

(fringe)ను, జీవితపు బాహ్య అంశాలను మాత్రమే స్పృశించాయి. గమనించదగ్గ విషయమేమంటే, మానవ నాగరికతాభివృద్ధికి దోహదం చేయని విధంగా, హిందూ-ముస్లిం సంస్కృతులు చాల తక్కువ మెట్టులో తమ సంస్కృతుల ప్రధాన లక్షణాలను ప్రభావిత మొనర్చుకొన్నాయి.".

ఏది ఏమైనప్పటికీ, కొన్ని సత్యాలను అంగీకరించక తప్పదు. హిందూ సమాజంలో ఇండో-గ్రీక్‌లు, కుషాణులు, హూణుల వలె ముస్లింలు విలీనం కాలేదనే విషయం అంగీకార యోగ్యం. ఈ భిన్న సంస్కృతులు కలవకపోయినప్పటికీ, ఒకదానినొకటి తీవ్రంగా, ప్రభావిత మొనర్చుకొన్నాయనేది నిర్వివాదాంశం. తత్ఫలితంగా, రెండు సమాజాలు, సంస్కృతులు చెప్పుకోదగ్గ మార్పులకు లోనయ్యాయి. ఈ రెండు సంస్కృతులు మొదట్లో అవి కలుసుకొన్నప్పుడున్న స్థితిలో నేడు లేవు. పరస్పర ప్రభావం వల్ల, రెండు సంస్కృతుల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకొన్నాయి. ఈ విధంగా, పరస్పర సాంస్కృతిక ప్రభావం రెండు వర్గాల వారిని సన్నిహితంచేసి, వారి విలీనానికి దోహదపడ్డది.

కాలగతిలో, అనేక స్థానికమైన హిందూ ఆచారవ్యవహారాలను, సంప్రదాయాలను, ముస్లింలు, అనుసరించసాగారు. రనపుత్రుల 'జౌహర్'ను అనుకరిస్తూ, ముస్లిం సర్దారులు యుద్ధ సమయాల్లో జనానా స్త్రీలు ఆత్మాహుతి చేయడాన్ని ప్రారంభించారు. శకునాలు, జాతకాలు, లగ్నాల్లో నమ్మకాన్ని, ముస్లింలు పెంచుకొన్నారు. ముస్లింలలోని మక్తాబ్ (Maktab) లేదా బిస్‌మిల్లా [Bismillah] వేడుక, హిందువుల్లోని ఉపనయనం వంటిది. మృత్యుముఖంలో ఉన్న వారికి హిందువులు గంగ తీర్థం పోసినట్లు, ముస్లింలు మక్కాలోని జమ్‌జమ్ బావి పవిత్రమైన నీటిని వారి నోటిలో పోసేవారు. మృత దేహాలను భూశయనం చేయడం, మృతులపట్ల గౌరవానికి చిహ్నంగా జుట్టును తీసివేయడం, భర్త విహీనలు సామ్మలు, రంగు బట్టలను మానడం, మొదలైన ఆచారాలను అవలంబించారు. ముస్లింలు తమ గురువులకు పాదాభివందనం చేయసాగారు. హిందూ సాధువులను అనుసరించి, ముస్లింలలో బైరాగులు వెలసినారు. వీరు విభూతి పూసుకొనేవారు. తులసి పూసలను ధరించేవారు. కొందరు ముస్లింలు అహింసా వ్రతాన్ని చక్కగా పాటించారు.

హిందువులతో చాల కాలం కలిసి ఉన్నందువల్ల, మహమ్మదీయుల్లో సైతం కొంత సంచలనం కలిగింది. నాటికే వీరిలో సూఫీ సిద్ధాంతం రూపొందింది. సూఫీలు మార్మిక వాదులు. వీరు హిందువులవలె కర్మ, పునర్జన్మలను విశ్వసించారు. ఈ సిద్ధాంతానికి, హిందువులలోని వేదాంతానికి పోలికలున్నాయి.

సాహిత్యంలో ఉర్దూ భాష పుట్టుక, హిందూ-ముస్లిం సమన్వయాన్ని సూచిస్తుంది. పర్షియన్, అరబిక్, హిందూస్థానీ భాషల కలయిక వల్ల, నూతన భాషగు ఉర్దూ ఉద్భవించింది. హిందీ భాషను ముస్లింలు వాడినారు.

ముస్లింల వాస్తువుపై కూడా హిందువుల ప్రభావం కనిపిస్తుంది. ముస్లింలు సైన్యంతో భారతదేశానికి వచ్చారుకాని, శిల్పులను తీసుకొని రాలేదు. భారతీయ పనివారిని నియమించడంవల్ల, హిందూ పోకడలు ముస్లిం నిర్మాణాల్లో ప్రవేశించాయి. ఇస్లాంలో చేరిన ప్రాంతీయులు, తమ పాత కట్టడాలనే ఇస్లాం రీతికి కొద్ది మార్పులతో, మార్చి కట్టారు. ఆనాటి అనేక మసీదులు, దేవాలయ భాగాలతో నిర్మింపబడ్డాయి. ఈ కారణాలవల్ల, కొత్త శైలైన ఇండో-ఇస్లామిక్ వాస్తు రీతి ఆవిర్భవించింది.

ఈ విధంగా సాంఘిక, మత, భాషా, వాస్తు రంగాల్లో, హిందూ సమాజంతో ముస్లింలు సన్నిహితమైనారు.

BRAOU

6.4 : కులీనస్వామ్య ఆవిర్భావం

మధ్యయుగ భారతదేశ చరిత్రలోని ఢిల్లీ సల్తనత్ కాలంలో, ముస్లిం రాజవంశాల స్థాపనలో, ప్రభుత్వ నిర్వహణలో, ఇస్లాం వ్యాప్తిలో, పశ్చిమ, మధ్య ఆసియా దేశాల నుండి భారతదేశానికి వలస వచ్చిన వివిధ ముస్లిం తెగలకు చెందిన, ఉన్నత వర్గానికి చెందిన ప్రభువులు, వ్యక్తులు కీలక పాత్రను నిర్వహించారు. వీరిని ఐదు తరగతులుగా వర్గీకరించొచ్చు. 1) అరబ్‌లు, తురుష్కులు, ఆఫ్ఘన్‌లు, మొగల్‌ల దండయాత్రల సాకుతో వచ్చినవారు; 2) వర్తక వ్యాపారుల రూపంలో వచ్చి, భారతదేశంలో స్థిరపడ్డవారు; 3) ఇస్లాం మతాన్ని వ్యాప్తి చేయాలన్న ఆశయంతో వచ్చి, భారతావనిలో స్థిరపడ్డవారు; 4) సైనిక యోధులుగా వచ్చినవారు; 5)బానిసలుగా తొలి ముస్లిం రాజులచే తీసుకొని రాబడ్డవారు. వీరిలో కొందరు కాలక్రమంలో సర్దారులుగా, సుల్తాన్‌లుగా వృద్ధి చెందారు. ఈ ఐదు వర్గాలవారు మధ్యయుగ సమాజంలో ప్రముఖ ప్రభువులుగా చెలామణి అయ్యారు.

ఢిల్లీ సల్తనత్ స్థాపనకు పూర్వం భారతదేశంలో కులీనులపై ఆధారపడి నడ్చిన రాజవంశాలు న్నాయి. ఉదా: గూర్జర, ప్రతీహారులు, చౌహాన్, చందేల, చాళుక్య, పారమార, పాల మొదలయినవి. అయితే, వీరి పాలనా కాలంలో ఎన్నో సామంత కుటుంబాలు వృద్ధి చెందాయి.

ముస్లిం అధికార స్థాపనకు ముందు, ఈ సామంత కుటుంబాలు భారతీయ సమాజంలో రాజకార్య నిర్వహణలో, రాజవంశాల స్థాపనలో, పతనాల్లో కీలక పాత్రను నిర్వహించాయి.

ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీనస్వామ్యం [aristocracy] వృద్ధి చెందటానికి కొన్ని ప్రత్యేక అంశాలు దోహదం చేశాయి. ప్రజలకు అన్ని రకాల ప్రమాదాల నుండి రక్షణ కల్పించడమనేది ప్రథమ కారణం. మధ్య యుగంలో ఉత్తర భారతాన్ని పాలిన రాజులు, రాజకీయ అనైక్యత కారణంగా నిరంతరం యుద్ధాల్లో నిమగ్నమై, ప్రజలకు కనీస రక్షణ [ఆస్తి, ప్రాణ] ను కల్పించడంలో విఫలమయ్యారు. ఉత్తర భారతాన్ని పాలిన రాజులు స్వయంగా బలిష్ఠమైన కేంద్రీకృత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయారు. ప్రజల రక్షణ బాధ్యతను ధనవంతులు, సైనిక అండ కల కొన్ని వర్గాలకే అప్పగించారు. బలహీనులైన రాజులు సింహాసనాన్ని అధిష్ఠించడం వల్ల, వీరి హోదా సమాజంలో పెరిగింది. సైన్యాలను పోషించడం, పన్నులు వసూలు చేసే అధికారాన్ని పొందడంతో, స్థానిక ప్రజలపై పట్టును సంపాదించడం వీరికి మరింత తేలికైంది.

ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీనస్వామ్యం వృద్ధి చెందటానికి దోహదపడ్డ రెండో అంశం, కొంత మంది బలవంతులైన సుల్తాన్‌లు విపరీతమైన సామ్రాజ్య కాంక్ష కలవారు కావడం [ఉదా:- అల్లాఉద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బిన్ తుగ్లక్]. వీరు ఉత్తర భారతంలోని యావత్ భూభాగాలపై అధికారాన్ని నెలకొల్పిన అనంతరం, దక్షిణాపథంపై కూడా తమ అధికారాన్ని నెలకొల్పడానికి వ్యూహాలు పన్ని, దండయాత్రలు చేసి, విజయాలను సాధించారు. అట్లాంటి దూర ప్రాంతాలపై పరిపాలన, శాంతిభద్రతల బాధ్యతను కూడా, కొన్ని కులీన వర్గాలకే అప్పగించారు. ఈ విధంగా పదవులు, హక్కులు పొందిన కులీనులు, కేంద్రంలో సమర్థుడైన పాలకుడున్నంత కాలం విశ్వాసపాత్రులుగా ఉండి, ప్రతి ఏటా కప్పాలు చెల్లించారు. కాని, కేంద్రంలో ఏలాంటి రాజకీయ అస్థిరత ఏర్పడ్డా, అంతఃకలహాలు, వారసత్వ తగాదాలు తలెత్తినా, ఈ దూర ప్రాంతాల్లో ఉన్న కులీన వర్గాలు కేంద్రానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లను లేవదీసి, స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు. అల్లాఉద్దీన్ హసన్ గంగు బహమనీ

BRAOU

క్రీ.శ. 1347 లో గుల్బర్గాలో స్వతంత్ర రాజ్యాన్ని, సుల్తాన్ మహమ్మద్ బీన్ తుగ్లక్‌ను ధిక్కరించి, తన అనుచర సర్దార్లతో స్థాపించాడు. అదే విధంగా, హరిహర బుక్కసోదరులు క్రీ.శ. 1336లో, విజయనగర రాజ్యాన్ని స్థాపించారు. వీరు మహమ్మద్ బీన్ తుగ్లక్ విశ్వాసాన్ని చూరగొన్న ప్రముఖులలో ఒకరు. కంపిలి తిరుగుబాటును అణచిన తరవాత, వారు స్థానిక సామంత కుటుంబాల సహాయంతో, విద్యారణ్య స్వామి ప్రోత్సాహం, ఆశీర్వాదంతో, స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి, మతం మార్చుకొని, సుల్తాన్‌ను ధిక్కరించారు.

ఉత్తర భారతదేశంలో సుల్తాన్‌లు బలహీనులైనపుడు, కులీన వర్గ సభ్యులు వారిని సింహాసనా భ్రష్టులను గావించి, నూతన రాజవంశాల స్థాపన గావించారు. ఉదాహరణకు, కులీనవర్గ సభ్యులైన మాలిక్ జలాలుద్దీన్ ఖిల్జీ [ఖిల్జీ వంశ స్థాపకుడు], ఖిజీర్ ఖాన్ [సయ్యద్ వంశ స్థాపకుడు], మాలిక్ బహ్‌లాల్ లోడి [లోడి వంశ స్థాపకుడు] మొదలగువారు, వరుసగా, ఢిల్లీలో అనర్హులైన, బలహీనులైన, కైకుబాద్, ఖుస్రూఖాన్, దౌలత్‌ఖాన్ లోడి, అల్లాఉద్దీన్ ఆలంషాలను ఓడించి, రాజ్యాలను స్థాపించారు.

ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీనస్వామ్యం వెలుగులోకి రావటానికి దోహదపడ్డ మూడో అంశం, పాలకులు, ఉన్నతాధికారులకు వారు చేసిన సేవలకు ప్రతిఫలంగా, నగదు రూపంలో కాకుండా, భూములను గ్రాంట్లుగా ఇవ్వడం. ఈ పద్ధతివల్ల, ఒక ఉన్నత శ్రేణికి చెందిన సివిల్, లేక మిలటరీ అధికారి దాదాపు స్వతంత్ర ("నెమీ ఇండిపెండెంట్") పాలకుని స్థాయికి ఎదిగిపోయాడు. పారమారులు, చౌహానులు, చాళుక్యులు ఇత్యాది వంశ పాలకులు, తమ తమ బంధువులకు, ఉన్నతాధికారులకు భూములను, గ్రామాలను దానం చేశారు. తత్ఫలితంగా, పృథ్వీరాజ్ చౌహాన్ క్రింద 150 మంది సామంతులు, కాలచూరి కర్ణుని క్రింద 136 సామంతులు, చాళుక్య కుమారపాలుని క్రింద 72 మంది సామంతులుండేవారు.

ఢిల్లీ సల్తనత్ కాలంలో సుల్తాన్‌లు సైనిక అధికారులకు భూములను 'ఇక్తా'ల పేరున పంచారు. ఇక్తాలు పొందిన దొరలను ఇక్తాదారులని, ముక్తీలని పిలిచారు. ఇక్తాదార్ తనకిచ్చిన భూవనరులను ఉపయోగించుకొని, సొంతంగా సైన్యాన్ని ఏర్పర్చాలి. సేవలకు ప్రతిఫలంగా శిస్తు లేకుండా, తన కివ్వబడ్డ భూమిని ఇక్తాదార్ అనుభవించేవాడు. సుల్తాన్ కోరినప్పుడు సైన్యాలను తీసుకువెళ్లి, యుద్ధాల్లో పాల్గొనేవాడు. ఈ పద్ధతి మధ్య యుగంలో ముస్లిం కులీనస్వామ్య పుట్టుకకు ఎంతగానో దోహదపడింది.

ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీన వర్గాలు వృద్ధి చెందటానికి, సైనికాధికారుల పదవిని వంశపారంపర్యం చేయడం, ఉన్నత రాజవంశాలతో వైవాహిక సంబంధాలను నెలకొల్పటం, బలవంతులైన సర్దార్‌లకు భూముల [జాగీర్‌లు] నివ్వడం వంటి అంశాలు తోడ్పడ్డాయి.

డా. వీరేంద్రనాథ్ ఓఝా అనే పండితుడు, తన **'Aristocracy in Medieval India'**. అనే గ్రంథంలో, మధ్యయుగ ఢిల్లీ సల్తనత్ చరిత్రను చాలమట్టుకు, కులీనస్వామ్యపు విజయాల, పరాజయాల చరిత్రగా వర్ణించాడు. దీన్ని బట్టి, మధ్యయుగ పరిపాలనలో కులీన వర్గపు పాత్ర ఎంత విశిష్టమైందో తెలుస్తుంది.

6.4.1 : ముస్లిం కులీనస్వామ్యపు వివిధ పాత్రలు

ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించిన సుల్తానుల్లో చాలామంది కులీన వర్గపు సభ్యులే. తమ శక్తి సామర్థ్యాలతో, రాజకీయ విజ్ఞతతో వారు ఉన్నత స్థాయికి ఎదిగి, అధికారాన్ని చేపట్టారు. సుల్తాన్‌లయ్యారు.

BRAOU

కులీన వర్గపు సభ్యులే తురుష్క ఆఫ్ఘన్ సుల్తాన్‌ల అదృష్టాలను నిర్ణయించారు. వీరే ఆంతరంగిక సమస్యలను పరిష్కరించి, ముస్లిం రాజ్యం భారతావనిలో నాశనం కాకుండా కాపాడారు. ఈ కులీన వర్గం ఏర్పర్చిన రక్షా వలయంలో, ఢిల్లీ సల్తనత్ అధికారం 300 ఏండ్లపాటు నిలవ గలిగింది. ఢిల్లీ సల్తనత్ కాలంలో ఈ కులీనస్వామ్యం నిర్వహించిన పాత్రలను ఈ క్రింది విధంగా వర్గీకరించొచ్చు.

6.4.1.1 : రాజకీయ వ్యవహారాల్లో పాత్ర

రాజకీయ రంగంలో సుల్తాన్‌ల తర్వాతి స్థానాన్ని కులీనులు ఆక్రమించారు. సల్తనత్ కాలపు రాజకీయ వ్యవహారాల్లో వీరు వివిధ పాత్రలను నిర్వహించారు. భూభాగాల విస్తరణలో, పరిపాలనా విధానాలను రూపొందించడంలో, అమలు పర్చడంలో, తిరుగుబాట్లను అణచడంలో, రాజ్యాన్ని రక్షించ డంలో ప్రముఖ పాత్ర వహించారు. సుల్తాన్ రాజకీయ భవిష్యత్తు చిరు చేతుల్లోనే ఉండేది. ఇపుడు మనం వీరు రాజకీయ రంగంలో నిర్వహించిన వివిధ పాత్రలను పరిశీలిద్దాం.

6.4.1.1.1 : సామ్రాజ్య విస్తృతిలో పాత్ర

కులీనుల సహాయసహకారాల వల్ల సుల్తాన్‌లు తమ రాజ్యభూభాగాల సరిహద్దులను విస్తరింప చేసుకో గలిగారు. రెండో తరైన్ యుద్ధానంతరం [క్రీ.శ. 1192] మొహమ్మద్ ఘోరీ సమర్థుడైన సేనాధిపతి, కులీనుడైన కుతుబుద్దీన్ ఐబక్‌ను తన భారతదేశ భూభాగాలపై రాజప్రతినిధిగా నియమించాడు. ఇతడు ఘోరీ ప్రారంభించిన హిందూస్తాన్ ఆక్రమణను సమర్థతతో కొనసాగించి, 1192 లోనే హాన్సీ, మీరట్, ఢిల్లీ, రణతంభోర్, కోయల్ [ఆలీఘర్] దుర్గాలను స్వాధీనం చేసుకొని, భారతదేశంలో ముస్లిం అధికార స్థాపన గావించాడు. కులీనులలో ఏర్పడ్డ చిహల్‌గనీ సంస్థలోని ముఖ్య సభ్యుడైన బాల్బన్ చేతిలో, సుల్తాన్ నాసిరుద్దీన్ [క్రీ.శ. 1245-65] కీలుబొమ్మ అయ్యాడు. బాల్బన్ మంచి సమర్థుడు. నాసిరుద్దీన్‌కు అతడు ప్రధాని, ప్రతినిధి (Naib). డోయబ్ ప్రాంతంలోని రల్‌సన్‌ద (Ralsandah) మార్వాన్ని ఆక్రమించి (1247), రణతంభోర్, మేవాట్‌లపై దండెత్తి [1248], చౌహాన్ రాజుల ప్రాబల్యాన్ని అణచాడు. క్రీ.శ. 1257లో పెద్ద సైన్యంతో వెళ్లి, మాల్వా, కలింజర్‌లను జయించాడు.

ఖిల్జీ సుల్తాన్‌ల కాలంలో సైతం, కులీనులు వింధ్య పర్వతాలు దాటి, దక్షిణ భారతదేశంలో ఢిల్లీ సల్తనత్ విస్తరణకు దోహదం చేశారు. వారు చాలా వరకు భారతదేశపు ఉపఖండానికి రాజకీయ ఐక్యతను సమకూర్చారు. మాలిక్‌లు, అమీర్‌లు, అల్లాఉద్దీన్ ఖిల్జీకి, రాజ్య భూభాగాల విస్తరణలో ఎంతగానో సహాయపడ్డారు. తుగ్లక్, సయ్యద్, లోడి వంశాల పాలనలో సైతం, కులీనులు రాజ్య విస్తరణకు దోహదపడ్డారు.

6.4.1.1.2 : తిరుగుబాట్లను అణచడంలో పాత్ర

ఢిల్లీ సల్తనత్ కాలంలో చెలరేగిన అనేక తిరుగుబాట్లను అణచడంలో కులీనులు కీలక పాత్ర వహించారు. సరిహద్దు ప్రాంతాల్లోని దురాశాపరులైన గవర్నర్లు, సుల్తాన్ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించి, తిరుగుబాట్లు చేసేవారు. కొన్ని సంఘనిద్రోహ శక్తులు దేశ శాంతిభద్రతలకు ప్రమాదాన్ని వాటిల్లింప జేశాయి. ఇట్లాంటి తిరుగుబాట్లను అణచి, ఢిల్లీ సల్తనత్ విచ్ఛిన్నం కాకుండా కులీనులు చూశారు.

BRAOU

ఇల్‌టుట్‌మిష్ కాలంలో లక్నౌతి గవర్నరైన తుగ్రిల్‌ఖాన్ తిరుగుబాటు సల్పి [క్రీ.శ. 1279], సుల్తాన్ బిరుదును ధరించి, నాణేలను ముద్రించి, తన పేరున ఖుత్బా (Khutba) చదివిపించాడు. సుల్తాన్ అమీర్‌ఖాన్, మాలిక్ తాజుద్దీన్, జమాలుద్దీన్ ఖందారి ఆధ్వర్యంలో పెద్ద సైన్యాన్ని, తుగ్రిల్ ఖాన్‌ను అణచటానికి పంపాడు. కాని, వీరు తుగ్రిల్ ఖాన్ చేతిలో ఘోర పరాజయాన్ని పొందారు. చివరకు, మాలిక్ మహమ్మద్ షేర్ అన్‌డోజ్, మాలిక్ ముకద్దర్, బుగ్రాఖాన్‌లను సుల్తాన్ పంపగా, తుగ్రిల్ పట్టుబడి, మరణానికి గురైనాడు [క్రీ.శ. 1291]. క్రీ.శ. 1327లో సాగర్ రాష్ట్రపాలకుడైన బహాఉద్దీన్ గుస్తస్ప్ [Bahauddin Gustasp] మహమ్మద్ బీన్ తుగ్లక్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఇతడిని సుల్తాన్ స్వయంగా ఓడించడం జరిగింది. అయితే, అవద్ గవర్నరైన ఐన్-ఉల్-ముల్క్ [Ain-Ul- Mulk] చేసిన భయంకరమైన తిరుగుబాటును, అతని కులీనస్వామ్యపు సభ్యులు అణచడం జరిగింది. ఈ విధంగా ప్రతి సుల్తాన్ కాలంలో సంభవించిన తిరుగుబాట్లను కులీనులు అణచివేసి, దేశ శాంతిభద్రతలను కాపాడారు.

6.4.1.1.3 : మంగోల్‌ల దండయాత్రల నుండి ఢిల్లీ సల్తనత్‌ను రక్షించడంలో పాత్ర

కులీన వర్గపు సహకారం, అండదండలతోనే, ఢిల్లీ సుల్తాన్‌లు భారతదేశపు వాయవ్య సరిహద్దుల్లోకి చొచ్చుకొని వచ్చిన మంగోల్‌ల దాడులను త్రిప్పికొట్టగల్గినారు. సుల్తాన్‌లు వాయవ్య సరిహద్దుల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లను గావించడంలో, కులీనులు ప్రశంసాత్మకమైన పాత్రను నిర్వహించారు. మంగోల్‌లను సరిహద్దు ప్రాంతాలనుండి తరిమివేయడంలో, కులీనులే సుల్తాన్‌లకు తోడ్పడకపోతే, ఢిల్లీ సల్తనత్ అనతికాలంలోనే అంతరించిపోయేది.

ఇల్‌టుట్‌మిష్ కాలంలో ఢిల్లీ సల్తనత్‌కు వాయవ్య సరిహద్దు మీద మంగోల్‌దాడి ప్రమాదం తప్పింది. చెంఘిజ్ మంగోల్‌ల నాయకుడు. అతని ధాటికి తట్టుకోలేక, క్వారజామ్ ప్రభువైన జలాలుద్దీన్ 'మంగబార్నీ' పంజాబ్‌కు పారిపోయి ఇల్‌టుట్‌మిష్ సహాయాన్నర్థించాడు. కాని, అతనికి సహాయం చేయడమంటే, మంగోల్‌ల దాడిని ఆహ్వానించడమేనని గ్రహించిన సుల్తాన్, సహాయాన్ని నిరాకరించి, దేశాన్ని రక్షించాడు. సుల్తాన్ నాసిరుద్దీన్ మొహమ్మద్ కాలంలో, హలగు నాయకత్వంలో వచ్చిన మంగోల్ దండయాత్రలను, ప్రధాని బాల్బన్ తన కుమారులైన బుగ్రాఖాన్, మొహమ్మద్‌లను వాయవ్య ప్రాంతాల పాలకులుగా నియమించాడు. తమర్‌ఖాన్ నాయకత్వంలో మంగోల్‌లు దండెత్తినపుడు వీరితో మొహమ్మద్ పోరాడుతూ, ప్రాణాలను కోల్పోయాడు.

అల్లాఉద్దీన్ కాలంలో మంగోల్‌లు అనేక పర్యాయాలు భారతదేశంపై దండెత్తి, దేశ శాంతికి ముప్పును కల్గించారు. అతడు సింహాసనం ఎక్కిన కొత్తలో జరిగిన దాడులను (1296-97), జఫర్‌ఖాన్ తిప్పి కొట్టాడు. క్రీ.శ. 1299 లో కుత్లుగ్ ఖ్వాజా నాయకత్వంలో ఢిల్లీని ఆక్రమించాలని మంగోల్‌లు ప్రయత్నించారు. సేనాధిపతులైన జఫర్‌ఖాన్, ఉలూగ్‌ఖాన్, నస్రత్ ఖాన్‌ల చేతిలో మంగోల్‌లు పరాజయాన్ని పొంది, పారిపోయారు. క్రీ.శ. 1305లో మంగోల్‌లు ఆలీబేగ్ (Ali Beg), తర్‌తక్ (Tartaq) ఆధ్వర్యంలో భారతదేశ సరిహద్దులపై దండెత్తారు. మాలిక్ కఫూర్ వీరిని ఎదుర్కొని, బందీకృతులను గావించి, ఢిల్లీకి తీసుకువచ్చాడు. అక్కడ వీరిరువురి తలలను నరికివేశారు. మంగోల్ దాడులను అరికట్టటానికి గట్టి చర్యలు అవసరమని గ్రహించిన అల్లాఉద్దీన్, వాయవ్య సరిహద్దు కోటలను మరమ్మతు చేయించి, పంజాబ్ గవర్నర్‌గా, సమర్థుడైన ఘియాసుద్దీన్ తుగ్లక్‌ను నియమించాడు. తుగ్లక్ పాలనలో కూడా, మంగోల్‌ల దాడులు జరిగాయి. మొహమ్మద్ బీన్ తుగ్లక్ కాలంలో తర్‌మషిరీన్ (Tarma Shirin) భారతదేశంలోకి బదౌన్ వరకు చొచ్చుకొని వచ్చినప్పుడు [1328],

BRAOU

సుల్తాన్ మాలిక్ యూసఫ్‌ను పంపగా, మంగోల్‌లు ఓడి, పారిపోయారు. ఈ విధంగా, మంగోల్‌ల దండయాత్రల నుండి ఢిల్లీ సల్తనత్‌ను రక్షించిన ఘనత, కులీనులకే దక్కుతుంది.

6.4.1.1.4 : రాజకీయ సంక్షోభాల్లో పాత్ర

వారసత్వ శాసనం అమలులో లేని ఇస్లామిక్ రాజకీయ వ్యవస్థలో, పాలిస్తున్న సుల్తాన్ మృతి చెందినప్పుడు, ముసలివాడైనప్పుడు, లేక అసమర్థుడైనపుడు, బలవంతులైన కులీన వర్గాల సభ్యులు అతి ప్రముఖ పాత్ర వహించారు. కొన్ని సందర్భాల్లో ఈ కులీనులు నిస్వార్థపూరితంగా, దేశ భక్తితో వ్యవహరించినా, స్వార్థచింతనతో వ్యవహరించిన నిదర్శనాలే ఎక్కువ. యుక్తవయస్సురాని సుల్తాన్‌ల పాలనా కాలంలో, కులీనులు తిరుగులేని అధికారాలను చెలాయించారు. అవసరమైనప్పుడు రాజ్యస్రష్టలుగా పనిచేశారు. కుతుబుద్దీన్ ఐబక్ మరణానంతరం (1290) ఆరాంషా సుల్తాన్‌గా ప్రకటింపబడగా, రాజాస్థానంలోని కులీనులు, ఇతడు బలహీనుడు, పరిపాలనా సామర్థ్యంలేని వ్యక్తని, వారు ఇల్‌టుట్‌మిష్‌ను సుల్తాన్‌గా చేశారు.

ఇల్‌టుట్‌మిష్ తన కుమార్తె రజియాను వారసురాలిగా ప్రకటించి, మరణించాడు. ఇది మింగుడు పడని కొందరు కులీనులు, ఎవరికి తోచినట్లు, వారికి అనుకూలంగా ఉండే వ్యక్తిని తమ తరపున ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించారు. రుక్నుద్దీన్ ఫిరోజ్ తరపున తల్లి షాతుర్కాన్ అధికారాన్ని చెలాయించడాన్ని, ప్రముఖ అమీర్‌లు, మాలిక్‌లు వ్యతిరేకించి, తిరుగుబాటు లేవదీశారు. ఈ అవకాశాన్ని రజియా సద్వినియోగం చేసుకొని, కొందరు అమీర్‌లను, మాలిక్‌లను తన పక్షానికి తిప్పుకొంది. రాజకీయ సంక్షోభాల సందర్భాల్లో కులీనులు సుల్తాన్‌కు అండగా నిల్చి, రాజ్యాన్ని కాపాడిన సంఘటనలు కూడా, ఢిల్లీ సల్తనత్ చరిత్రలో ఎన్నో కనిపిస్తాయి. అంతేకాక, పైన పేర్కొన్నట్లుగా, సల్తనత్ కాలంలో రాజకీయ వారసులను ఎంపిక చేయడంలో, కులీనులు కీలక పాత్ర వహించారు.

BRAOU

6.4.1.1.5 : పరిపాలనలో పాత్ర

ఢిల్లీ సల్తనత్ పరిపాలనా యంత్రాంగంలో కులీనస్వామ్యం ప్రధాన పాత్ర వహించింది. కేంద్ర ప్రభుత్వ మంత్రులు, సైన్యాధిపతులు, ఉన్నతాధికారులు మొదలైనవారు, కులీన వర్గం నుండి నియమించబడేవారు. కనుక, రాజ్య పరిపాలనా యంత్రాంగం వీరిపై ఆధారపడి నడిచింది. తురుష్క-ఆఫ్ఘన్‌ల పరిపాలనా చరిత్రలో, కులీనస్వామ్యం సుల్తాన్‌లకు అందించిన సేవలు అత్యంత విలువైనవి. పరిపాలనలో కులీన స్వామ్యపు పాత్ర సుల్తాన్‌లను బట్టి, మారుతూ వచ్చింది. సుల్తాన్ బలవంతుడైనట్లైతే, అతనికి విధేయతగా ఉండి, తమ పదవులను రక్షించుకొనేవారు. ఒకవేళ సుల్తాన్ బలహీనుడైతే, తమ ఇష్టానుసారం నడచుకొనేవారు. బాల్బన్, అల్లాఉద్దీన్ ఖిల్జీ, మొహమ్మద్‌బీన్ తుగ్లక్ వంటి సమర్థవంతులైన సుల్తాన్‌లకు వీరు విధేయులుగా ఉన్నారు. కాని, ఇల్‌టుట్‌మిష్, పిరోజ్‌షా తుగ్లక్‌ల బలహీనులైన వారసుల కాలంలో, అధిక పలుకుబడిని పెంపొందించుకొని, ఆ సుల్తాన్‌లను తమ హస్తాల్లో కీలుబొమ్మలుగా చేసుకొన్నారు. నాయబ్, వజీర్, అరీజ్-ఇ-ముమాలిక్, సాదర్ - ఉస్ - సుదూర్, దివాన్ - ఇ - ఇన్షా, దివాన్ - ఇ - రిసాలత్, ఖాజీ - ఉల్ - కుజత్, బరీద్ - ఇ - ముమాలిక్ ఇత్యాది కేంద్ర మంత్రి పదవులను, కులీనస్వామ్యం చేపట్టింది. నగర పరిపాలనలో, రాష్ట్ర ప్రభుత్వాల్లో సైతం ప్రభుత్వ ఉన్నత పదవులన్నీ కులీనుల వర్గానికి చెందిన వారికే దక్కాయి. పట్టణ పాలనలోని కొత్వాల్ లందరూ సాధారణంగా కులీన వర్గపు సభ్యులే. అందువల్ల, ఢిల్లీ సల్తనత్ పరిపాలనా యంత్రాంగమంతా కులీనస్వామ్యంపై ఆధారపడి నడిచింది.

6.4.1.2 : సైన్య నిర్వహణలో పాత్ర

తురుష్క-ఆఫ్ఘన్ల సైనిక పాలనలో, కులీనస్వామ్యం అత్యంత ప్రముఖమైన పాత్రను నిర్వహించింది. యుద్ధ సమయాల్లో, అత్యవసర పరిస్థితుల్లో, వీరు సుల్తాన్‌కు సైన్యాలను పంపేవారు. సల్తనత్ బలం, స్థిరత్వం, దాని సైనిక బలంపైన, సమర్థతపైన ఆధారపడ్డాయి. ఇటువంటి సైన్య సమీకరణలో కులీనస్వామ్యం కీలక పాత్ర వహించింది. ఆనాడు సైనికులను మూడు తరగతులలో సమీకరించటం జరిగింది. సుల్తాన్ వద్ద ఉండే సైన్యం, ప్రాంతీయ పాలకుల [ఇక్తాదారుల], ఉన్నతోద్యోగుల పోషణలో ఉండే సైన్యం, యుద్ధం వచ్చినపుడు, తిరుగుబాట్లు సంభవించినపుడు తాత్కాలికంగా సైన్యంలో తీసుకొనబడే యోధులు. సుల్తాన్ వ్యక్తిగత సైన్యం ఆతని ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ, కులీన వర్గ సభ్యులు దీనిని పర్యవేక్షిస్తుండేవారు. అరిజ్-ఇ- ముమాలిక్ [Ariz-i-Mumalik], వివిధ ప్రాంతాల ఇక్తాదారులు, సైన్యపు నియామకాలను చేసేవారు. రాష్ట్ర గవర్నర్లు వారే తమ సైనిక నియామకాలను చేసేవారు. సుల్తాన్‌లు యుద్ధ సమయాల్లో సమర్థవంతులైన కులీనులను సైన్యాధిపతులుగా నియమించేవారు. యుద్ధం ప్రారంభం కాకముందు సైన్యాధిపతి యుద్ధ భూమినంతా పర్యవేక్షించి, యుద్ధ ప్రారంభ సమయంలో వ్యూహ రచన చేసేవాడు. ఢిల్లీ సల్తనత్ కాలపు దుర్భేద్యమైన కోటలకు కులీనులు అధిపతులుగా నియమించబడ్డారు. వాయవ్య సరిహద్దుల రక్షణార్థం అక్కడ అనేక బలిష్టమైన కోటల నిర్మాణం జరిగింది. ఈ కోటల్లో పెద్ద పెద్ద ఆయుధాగారాలు సైతం ఉన్నాయి. ఇట్లాంటి దుర్భేద్యమైన కోటల నిర్వహణ కులీనులైన గవర్నర్ల అధీనంలో ఉండేది. అమీర్ - ఇ - బహర్ [Amir - i - Bahr - Superintendent of royal boats], రాజ్య సైనిక నౌకలను తనిఖీ చేస్తూ, యుద్ధ నౌకల నదులపై ప్రయాణ విషయంలో తోడ్పడేవాడు. అంతేకాక, సైనికుల సరఫరా విషయంలో సైన్యాధిపతులకు సహాయం చేస్తూ, సుల్తాన్‌ల సైన్య పరిపాలనలో ప్రముఖ పాత్ర నిర్వహించాడు. ఈ విధంగా కులీనస్వామ్యం ఢిల్లీ సల్తనత్‌కు ఆయువుపట్టు అయినటువంటి సైనిక పాలనలో, దాని నిర్వహణలో, అద్వితీయ పాత్రను నిర్వహించింది.

6.4.1.3 : సామాజిక పాత్ర

ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీనులు సామాజిక వ్యవస్థలో ఒక ప్రముఖమైన భాగంగా వర్ధిల్లారు. సమాజంలో వీరు ఉన్నత దశలో జీవించారు. సామాజిక అంతస్తుల్లో సుల్తాన్ తర్వాతి స్థానం వీరిదే. వీరిని రెండు రకాలుగా విభజించొచ్చు : 1) అహ్ల-ఇ-సైఫ్ (Ahl-i-Saif] - కత్తి చేపట్టి యుద్ధాలు చేసే వర్గం [Men of Sword] ; 2) అహ్ల-ఇ-ఖలామ్ [Ahl-i-Qalam]-కలం పట్టి రాసే వర్గం [Men of pen]. ఈ రెండు వర్గాల వారు కూడా ఢిల్లీని పరిపాలించిన సుల్తాన్‌లను విశ్వాసంగా సేవించారు. సుల్తాన్ బలహీనుడైనపుడు వారు స్వతంత్ర పాలనను నెలకొల్పారు. శక్తివంతులైన కులీనులు ముస్లిం సమాజంలోని వివిధ సామాజిక అంశాలను ప్రగాఢంగా ప్రభావితమొనర్చారు. వారిలో చాల మంది ఆటల్లో, కత్తిసాములో, సైనిక కసరత్తుల్లో అభిలాషను కనబర్చారు.

కలం పట్టి రాసే కులీనుల్లో, ఉలేమాలు ముఖ్యులు. వీరే న్యాయ, విద్యా, మత సంబంధమైన రంగాల్లో ఉన్నత పదవుల నలంకరించారు. వీరిలో కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులుగా పనిచేసేవారు. చాలమటుకు, ఈ ఉపాధ్యాయులందరూ ఇస్లాం మత విషయాల్లో సంపూర్ణ పరిజ్ఞానాన్ని కల్గి ఉండేవారు. కులీనులు, ఉన్నతాధికారులు, ఉలేమాలు సమాజంలో స్వాధికార వర్గానికి [privileged class] చెందినటువంటివారు. వీరు పోగా, సమాజంలో మిగిలింది సామాన్య ప్రజానీకం. ఇందు ముఖ్యంగా గుమస్తాలు, చిన్న వ్యాపారులు, వృత్తి పనులవారు, బానిసలు, సేవకులు, ఇంకా అనేక ఇతర వృత్తులవాళ్లు వస్తారు. పరిపాలనలో వీరి అభిప్రాయాలకు ఎట్లాంటి విలువలేదు.

BRAOU

6.4.1.4 : ఆర్థిక పాత్ర

ఢిల్లీ సల్తనత్ పరిపాలనా కాలంలో కులీన వర్గం ముఖ్యమైన వినియోగదార్ల వర్గం [consuming class] గా రూపొందింది. వీరు అధిక సంఖ్యలో స్వదేశీ, విదేశీ వస్తువులను వినియోగించారు. అన్ని రకాల పన్నులు, సుంకాలను వసూలుచేసే పర్యవేక్షణాధికారం, ఈ వర్గంవారి చేతిలోనే ఉండేది. సల్తనత్ కాలంలో సంపదను పెంపొందించే విషయంలో, వీరే ప్రధాన పాత్ర వహించారు. బంజర్ భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చడానికి వీరు రైతులను ప్రోత్సహించారు. నీటిపారుదల వసతులను కల్పించారు. సుల్తాన్‌లు నెలకొల్పిన కార్ఖానాలను పర్యవేక్షిస్తూ, వాటిలో వస్తూత్పత్తి సక్రమంగా జరిగేటట్లు, వీరు జాగ్రత్తగా చూశారు. ఈ కార్ఖానాల్లో తయారైన వస్తువులను కులీనులే తమ హోదాకు తగ్గట్లు ఉపయోగించేవారు. ఢిల్లీ సల్తనత్ రాజ్య సంపద పంపకంలో కులీనులు ముఖ్య పాత్ర వహించారు. వివిధ వస్తువుల ధరలను నియంత్రించారు. ప్రజల బాధల నివారణకై, వివిధ చర్యలను గైకొన్నారు. ఇక్తాలను పొందిన కులీనులు [ముక్తీలు] తమ ప్రాంతపు ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి ఇతోధికంగా సహాయపడ్డారు.

6.4.1.5 : సాంస్కృతిక పాత్ర

తురుష్క-ఆఫ్ఘన్ కాలం నాటి కులీనులు కేవలం అధికారాన్ని చెలాయించడం, విలాసవంతమైన జీవనాన్ని గడపడంలోనే కాక, సాంస్కృతిక విషయాల్లో కూడా శ్రద్ధను కనబర్చారు. సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం, వాస్తుకళలను పోషించారు. వీరు ఎందరో కవులను, మేధావులను, గాయకులను తమ ఆస్థానాల్లో పోషించారు. వీరి పర్యవేక్షణలో, నిర్దేశకత్వంలో "ప్రజా పనుల శాఖ" (Public Works Department) ను ఉంచటం జరిగింది. తత్ఫలితంగా, అధిక సంఖ్యలో మసీదుల, సమాధుల, భవనాల, రిజర్వాయర్ల, పట్టణాల నిర్మాణాలు, వారి పర్యవేక్షణలో ముమ్మరంగా సాగాయి. విద్య, సాహిత్యాభివృద్ధి కోసం కూడా, వీరు ఎంతో కృషిని సల్పారు. కొందరు కులీనులు తమ వ్యక్తిగత గ్రంథాలయాలను నెలకొల్పారు. వారి మార్గదర్శకత్వంలో, పోషణలో, ఎన్నో ప్రముఖ గ్రంథాలు పారశీక భాషలోకి అనువదించబడ్డాయి.

BRAOU

6.4.1.6 : వ్యతిరేక పాత్ర

అంతకు ముందు పేర్కొన్నట్లు, ఢిల్లీ సల్తనత్ కాలంలో కులీనులు నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించినప్పటికీ, తరచుగా వినాశాత్మకమైన పాత్రలను పోషించారు. సమాజంలో ఎన్నో రకాలుగా కీలక పాత్ర వహించిన వీరు, ఢిల్లీ సల్తనత్ విచ్ఛిన్నతికి కూడా సమాన బాధ్యత వహించారు. దీనికి వారిలో ఉదయించి, హద్దులు మీరిన స్వార్థపరత్వం, అధికార కాంక్ష, లోభత్వం, మతమౌఢ్యం, విలాస జీవనాసక్తి మొదలైనవి ముఖ్య కారణాలు. ఒక విధంగా, భారతావనిలో తురుష్క-ఆఫ్ఘన్ సుల్తాన్‌ల రాజకీయ భవిష్యత్తులను నిర్ణయించడంలో, ప్రధాన పాత్రను వహించారు. కొన్ని సందర్భాల్లో బలవంతులైన పోటీదార్లు సైతం, వీరి ఆదరాభిమానాలను పొందటానికి, వారి అదుపు ఆజ్ఞల్లోనే మెలగడం జరిగింది. తమ అభిమతానికి వ్యతిరేకంగా నిర్ణయాలను గైకొని, పాలన చేసిన సుల్తాన్‌లను కులీనులు పదవీచ్యుతులను గావించారు.

6.5 : సంగ్రహంగా

భారతదేశానికి వచ్చిన ప్రథమ ముస్లింలు అరబ్బులు. తదుపరి తురుష్కులు, ఆఫ్ఘన్‌లు వచ్చారు. భారతదేశంలో తురుష్కుల అధికారం స్థాపితమైన తర్వాత అనేక మంది విదేశీ ముస్లింలు తమ అదృష్టాలను వెతుక్కుంటూ, భారతదేశం వచ్చారు. మంగోల్‌లు సైతం ఇస్లాంను స్వీకరించి, భార

తదేశంలో నయా ముస్లింలుగా స్థిరపడ్డారు. పరదేశీయులు, మతం మార్చుకొన్న వారిపై, భారతీయ సామాజిక ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, ప్రభావాన్ని కనబర్చాయి. హిందువులు, ముస్లింలు పరస్పరం ప్రభావిత మొనర్చుకుంటూ, సన్నిహితంగా జీవించసాగారు. మధ్యయుగంలో ముస్లిం కులీన స్వామ్యం ఆవిర్భవించింది. వీరు రాజకీయ వ్యవహారాల్లో, సామ్రాజ్య విస్తృతిలో, పరిపాలనలో, సైన్య నిర్వహణలో, సామాజిక ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో, అద్వితీయమైన పాత్రను నిర్వహించారు. అయితే, ఢిల్లీ సల్తనత్ పతనానికక్కూడా వీరు ప్రధానంగా బాధ్యులైనారు.

6.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. భారతదేశానికి తురుష్కుల, ఆఫ్ఘన్‌ల రాక గూర్చి రాయండి.
2. పరదేశీయులు, మతం మార్చుకొన్నవారు ఏవిధంగా భారతీయ సమాజంలో విలీనమై, ఆచార సంప్రదాయాలచే ప్రభావితమయ్యారో విశ్లేషించండి.
3. క్రీ.శ. 1200 -1500 మధ్య కాలంలో ముస్లిం, కులీనస్వామ్య ఆవిర్భావానికి దోహదమైన అంశాలెవ్వి?
4. క్రీ.శ. 1200 - 1500 మధ్యకాలంలో ముస్లిం కులీనస్వామ్యం వివిధ రంగాల్లో నిర్వహించిన పాత్రను పరిశీలించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘువ్యాఖ్యలను రాయండి.

1. మహమ్మదీయులు-భారతదేశం మధ్య సంబంధాలు అరబ్బుల ద్వారా ఎలా ప్రారంభమయ్యాయి?
2. ముస్లింల భారతీయ సామాజిక విలీనంపై చరిత్రకారుల అభిప్రాయాలెలా ఉన్నాయి?
3. ముస్లిం కులీనస్వామ్య సామాజిక, ఆర్థిక పాత్రలను వేర్కొనండి.

BRAOU

6.7 : ఉపయుక్త గ్రంథాలు

Chitnis, K.N.,	:	**Socio-Economic History of Medieval India**
Irfan Habib(ed)	:	**Medieval India**, Vol. I.
Mehta, J.L.	:	**Advanced Study in the History of Medieval India, Vol. III**
Ojha, D. N.	:	**Aristocracy in Medieval India.**
Majumdar, R. (ed)	:	**The Delhi Sultanate, Bharatiya Vidya Bhavan Series,** Vol. VI
Srivastava, M.P.,	:	**Socio-Economic Culture in Medieval India.**

రచయిత్రి : శ్రీమతి ఆర్. పరబ్రహ్మ

భాగం-7 : కుటుంబం, వివాహం, స్త్రీల స్థానం

విషయక్రమం

7.0 : లక్ష్యాలు

7.1 : పరిచయం

7.2 : కుటుంబ వ్యవస్థ

7.2.1 : పైతృక కుటుంబాలు

7.2.2 : వారసత్వపు హక్కులు, బరువుబాధ్యతలు

7.2.3 : కుటుంబ మర్యాదలు, సంప్రదాయాలు

7.3 : వివాహ వ్యవస్థ

7.3.1 : వివాహపు నియమాలు - ఆచారాలు

7.3.2 : వివాహపు నిర్వహణా రీతులు

7.3.3 : వివాహపు దురాచారాలు

7.3.3.1 : వరకట్నం

7.3.3.2 : వ్యయభరిత వివాహాలు

7.3.3.3 : బహు భార్యత్వం

7.3.3.4 : సతి

7.3.3.5 : వితంతు పునర్వివాహం

7.4 : స్త్రీల స్థానం

7.4.1 : ఆడ సంతాన ఏవగింపు

7.4.2 : స్త్రీ విద్య పట్ల నిర్లక్ష్యం

7.4.3 : కుటుంబంలో స్త్రీ స్థానం

7.4.4 : సమాజంలో స్త్రీ స్థానం

7.4.5 : స్త్రీల ఆర్థిక హోదా

7.4.6 : సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో స్త్రీల పాత్ర

7.5 : సంగ్రహంగా

7.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

BRAOU

7.7 : ఉపయుక్త గ్రంథాలు

7.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం వల్ల, ఈ క్రింది విషయాలను గ్రహించ గలగాలి.

* మధ్యయుగ భారతదేశపు కుటుంబ వ్యవస్థలోని పైతృక కుటుంబం, వారసత్వపు హక్కులు, బరువు బాధ్యతలు, కుటుంబ మర్యాదలు;

* వివాహాలు, వివాహపు నియమాలు, వివాహపు దురాచారాలు;

* సమాజంలో స్త్రీల స్థానం, స్త్రీల ఆర్థిక హోదా, సాంస్కృతిక రంగంలో స్త్రీల పాత్ర.

7.1 : పరిచయం

మహమ్మదీయుల రాకతో మధ్యయుగ భారతదేశ సమాజంలో విప్లవాత్మక పరిణామాలు సంభవించాయి. ముస్లింలకు నిర్దిష్టమైన మతాచారాలు, నాగరికతా సంస్కృతులున్నాయి. కనక, వారు హిందూ సమాజంలో కలిసిపోక, తమ ప్రత్యేకతను నిల్పుకొన్నారు. తత్ఫలితంగా, భారతీయ సమాజంలో రెండు ప్రత్యేక మతాల ననుసరించే చిన్న వర్గాలు ఏర్పడ్డాయి.

ఢిల్లీ సుల్తాన్‌ల పాలనకు ముందు, ఉత్తర భారతదేశపు సమాజం వర్ణవ్యవస్థ ఆధారమైంది. ఇది సమాజంలో పెచ్చుతగ్గులను సృష్టించి, సమైక్యత లేకుండా చేసింది. స్త్రీ, పురుషుల వివాహబంధంతో ఏర్పడ్డ కుటుంబం, భారత సమాజానికి పునాది. ఆనాటి వివాహాలు సవర్ణ వివాహాలే. సాధారణంగా వివాహాలను తల్లిదండ్రులు కుదిర్చేవారు. రాజుల్లో స్వయంవరం ఉంది. స్త్రీలను, ఎత్తుకొని వచ్చి, వివాహం చేసుకొనే రాక్షస వివాహ పద్ధతి కూడా ఉంది. రాచకుటుంబాల్లో, సంపన్నుల ఇళ్లల్లో బహుభార్యత్వం ఎక్కువ. ఆనాటి సమాజంలో వివాహ నిబంధనలు కఠినమైనందువల్ల, ఆడపిల్లలను పుట్టిలోనే చంపే ఆచారముంది. కన్యా శుల్కం, వరకట్న, దురాచారాలు ప్రబలినాయి. వితంతువుల జీవితాలు దుర్భరమైనాయి. ధర్మశాస్త్రాలు 'స్త్రీ ధన' మనే సంప్రదాయాన్ని ప్రచారం చేసి, స్త్రీలకు కొంత రక్షణను కల్పించాయి. రాజకుటుంబ, సంపన్న కుటుంబ స్త్రీలు విద్యావంతులుగా, లలిత కళాపారీణులుగా తయారయ్యారు. ఇపుడు, క్రీ.శ. 1200-1500 నాటి సమాజంలోని కుటుంబ, వివాహ వ్యవస్థలు, స్త్రీల స్థానాన్ని గూర్చి పరిశీలిద్దాం.

7.2 : కుటుంబ వ్యవస్థ

ప్రాచీన కాలంలో మాదిరిగానే, మధ్యయుగంలో భారతదేశంలో విభిన్న తరహా కుటుంబ వ్యవస్థ కొనసాగింది. హిందూ కుటుంబ వ్యవస్థలో పెద్ద మార్పులు మధ్యయుగంలో రాకపోయినప్పటికీ, ఇస్లాం భారతదేశంలో ప్రవేశించడం, ఢిల్లీ సల్తనత్ అధికార స్థాపన వల్ల, ఒక నూతన తరహా కుటుంబ వ్యవస్థతో హిందువులకు సన్నిహితత్వం ఏర్పడింది. ప్రాచీన భారతదేశంలో మాదిరిగానే, మధ్యయుగంలో కూడా, సమాజంలో హిందువులు విభిన్న మతాల వారుగా, శాఖల వారుగా విడిపోయినప్పటికీ, హిందూ కుటుంబ వ్యవస్థలో కుటుంబాలు రెండు రకాలుగా వర్ధిల్లినాయి: 1) ఉమ్మడి కుటుంబాలు ; 2) వ్యష్టి కుటుంబాలు. కొన్ని వర్గాల్లో మాతృస్వామిక కుటుంబాలు [matriarchal families], మరికొన్ని

BRAOU

వర్గాల్లో పైతృక, లేక పితృస్వామిక కుటుంబాలు [patriarchal families] మనుగడ సాగించాయి. మధ్య యుగంలో కుటుంబ వ్యవస్థ హిందూ-ముస్లిం వర్గాల్లో కీలక పాత్ర వహించి, సామాజిక, మత, రాజకీయ విషయాలను ప్రభావితం చేసింది.

7.2.1 : పైతృక కుటుంబాలు

మానవ సమాజ ప్రగతిలో పైతృక కుటుంబాలే అనాది నుండి బహుళ ప్రచారం పొందాయి. మధ్యయుగంలో హిందూ-ముస్లిం వర్గాలవారు కూడా, కుటుంబ పెద్దగా తండ్రినే గుర్తించి, గౌరవించారు. సర్ హెన్రీ మెయిన్ అనే రాజనీతిజ్ఞుడి ప్రకారం, పితృక్రమానుగత కుటుంబమే అతి ప్రాచీనమైంది.

పితృస్వామిక కుటుంబాల్లో కుటుంబ పెద్దయైన తండ్రికి, లేక భర్తకు, మిగతా కుటుంబ సభ్యుల నుండి చక్కని గౌరవ మర్యాదలు లభించాయి. కుటుంబ పెద్ద మాటే శాసనం. అతన్ని ప్రశ్నించే అధికారం ఇతర సభ్యులకు లేదు. తన కుటుంబ గౌరవప్రతిష్టలను కాపాడటం, కుటుంబ సభ్యులను సమాన దృష్టితో చూసి, వారికి ప్రేమను పంచడం, కుటుంబ పెద్ద విధులు. ఇతనికే బాధ్యతలు అధికం. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం, సరియైన సలహాల నివ్వడం, కుటుంబ ఆస్తులను పరిరక్షించడం, ఆస్తులను తన వారసులకు సరిగ్గా పంచి ఇవ్వడం, ఇత్యాది బరువుబాధ్యతలను కుటుంబ పెద్ద నిర్వహిస్తాడు. ఆనాడు ఉమ్మడి కుటుంబాల్లో కుటుంబ పెద్దగా తండ్రి చాల విశిష్టమైన, గౌరవప్రదమైన స్థానాన్ని పొందాడు.

హిందువుల్లో, కుటుంబ పెద్దగా తండ్రి చెప్పే మాటకు ఉండే గౌరవం, ముస్లింలలో కనిపించదు. కారణం, హిందూ సమాజంలో, రాజ్యాల్లో తండ్రి తరవాత జ్యేష్ఠ కుమారునికే ఆస్తిపాస్తులు, రాజ్యాధికారం లభించేవి. కాని, ముస్లిం ధర్మ సిద్ధాంతం ప్రకారం, బలవంతుడిదే రాజ్యం. వారసత్వపు హక్కుకు ముస్లింలలో స్థానం లేదు. అందుకే, రాజ కుటుంబాలవారు తండ్రిచేసిన ఏర్పాటును ధిక్కరించి, కుట్రలు, కుతంత్రాలు, వారసత్వ యుద్ధాలు మొదలైన వాటిలో నిమగ్నులయ్యారు. వీటిలో గెలుపొందిన వారు అధికారాన్ని చేపట్టేవారు. అయినప్పటికీ, ఢిల్లీ సల్తనత్ కాలంలో తన కుమారులు రాజ్యాన్ని ఏలటానికి అర్హతలేని వారని, చాల అసమర్థులని గ్రహించిన సుల్తాన్ ఇల్‌టుట్‌మిష్, తన కుమార్తె రజియా బేగంకు రాజ్యవ్యవహారాల్లో అన్ని రకాల శిక్షణ నిప్పించాడు. తన అనంతరం కుమార్తెనే వారసురాలిగా చేయడానికి నిర్ణయించాడు. ఫర్మానాను తయారుచేయించాడు. దాన్ని దర్బార్‌లో సర్దార్ల ముందు చదివాడు. కాని, ఇల్‌టుట్‌మిష్ మరణానంతరం, స్వార్థపరులైన సర్దార్లు రజియా సింహాసనాన్ని అధిష్ఠించకుండా, తీవ్రంగా ప్రయత్నించారు. కాని, తండ్రి బ్రతికి ఉన్నప్పుడే వారసత్వపు హక్కును పొందిన రజియా, తన వ్యతిరేకులను, ప్రజలను, కొందరు సర్దార్లను రెచ్చగొట్టి, అణచివేసింది. అధికారాన్ని చేపట్టింది. ఇది ఇస్లాం ధర్మసూత్రాలకు వ్యతిరేకమైనప్పటికీ, బానిస వంశ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటన. ఇట్లాంటి సంఘటనే ఢిల్లీ సల్తనత్‌కు సమకాలీనంగా వరంగల్ రాజ్యాన్ని ఏలిన గణపతి దేవుని కాలంలో [క్రీ.శ. 1199-1262] జరిగింది. గణపతిదేవ మహారాజు తనకు మగ సంతానం లేనందువల్ల, తన కుమార్తెన రుద్రమాంబను తన అనంతరం రాజ్యానికి వారసురాలిగా ప్రకటించాడు. ఇట్లు పితృస్వామిక కుటుంబ వ్యవస్థలో కుటుంబ పెద్దగా గణపతిదేవ మహారాజు తీసుకొన్న నిర్ణయం, మంత్రుల, సామంతుల, పొరుగు రాజుల, ప్రజల ఆమోదాన్ని పొందింది. ఈ విధంగా ఢిల్లీ సల్తనత్ కాలంలో పితృస్వామిక కుటుంబాల్లో కుటుంబ పెద్ద తీసుకొన్న నిర్ణయాలు కేవలం ఆ కుటుంబ ప్రయోజనాలకే పరిమితం కాకుండా, యావత్ రాజ్యానికి మేలు చేశాయి.

B.R.A.O.U

7.2.2 : వారసత్వపు హక్కులు - బరువుబాధ్యతలు

మధ్యయుగ భారతదేశంలో వారసత్వపు హక్కులనే అంశం, ఎంతో విశిష్ట స్థానాన్ని పొందింది. భారతదేశంలో ముస్లిం రాజ్య స్థాపనకు [క్రీ.శ. 1206] ముందు, హిందూ రాజ వంశాలే పరిపాలన చేశాయి. ఈ హిందూ రాజ్యాలన్నింటిలోనూ అనాదిగా వస్తున్న వారసత్వపు హక్కులు, బరువు బాధ్యతలనే విషయానికై ఎంతో గౌరవం, ప్రాధాన్యత ఉండేవి. ఉత్తర భారతంలో ముస్లింల పాలన ప్రారంభమైన తరవాత కూడా, దక్షిణాపథంలో వర్ధిల్లిన హిందూ రాజ్యాల్లో, సమాజాల్లో, వారసత్వపు హక్కులు - బరువుబాధ్యతలను ప్రజలు, పాలకులు గౌరవించారు; ఆదరించారు.

హిందూ సమాజంలో అన్ని కులాలవారు పాలకుల నుండి సామాన్య ప్రజల వరకు, చివరకు కూలీల వరకు, తండ్రి వారసత్వాన్ని పంచుకొన్నారు. తండ్రి ఆస్తిని పంచుకోవడానికి, పొందటానికి అతని కుమారులకు ఎంత హక్కు ఉండేదో, తండ్రి చేసిన అప్పును, ఋణాన్ని తీర్చవల్సిన బాధ్యత కూడా అంతే ఉండేది. కుటుంబ పెద్దగా తన ఆస్తిని ఏలాంటి ఒత్తిడులకు లొంగకుండ పంచి ఇవ్వడానికి, తండ్రికి పూర్తి స్వాతంత్ర్యం ఉండేది. హిందూ సమాజంలో వారసత్వపు హక్కులు - బరువుబాధ్యతలనే విషయంలో, జ్యేష్ఠ కుమారుడికే అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడ్డది. అతడు, తండ్రి చనిపోతే ఆ కుటుంబపు పోషణ, రక్షణ బాధ్యతలను స్వీకరించేవాడు. తండ్రి సంపాదించిపెట్టి వదిలిన ఆస్తిపాస్తులను [స్థిర-చర ఆస్తులను] ఎంత అధికారం, హోదాతో స్వీకరించేవాడో, అప్పులను, ఋణాలను [ఒకవేళ ఉన్నచో] అదే హోదాతో స్వీకరించేవాడు.

BRAOU

ఢిల్లీ సల్తనత్ కాలంలో దక్షిణ భారతదేశంలో కాకతీయ రాజ్యాన్ని ఏలిన గణపతి దేవ మహారాజు [క్రీ.శ. 1199-1262] తనకు మగ బిడ్డలు లేనందువల్ల, తన కుమార్తె రుద్రమాంబను వారసురాలిగా ప్రకటించాడు. ఇది గిట్టని కొందరు నాయకులు, సవతి సోదరులు తిరుగుబాటు చేయగా, రుద్రమ అసమాన ధైర్యసాహసాలు, వ్యూహాలు పన్ని, వారిని అణచివేసి, తన తండ్రి నుండి తనకు లభించిన వారసత్వపు హక్కును పరిరక్షించుకోవడమేకాక, తండ్రి తనకు అప్పగించిన రాజ్య పాలనా బాధ్యతను చక్కగా నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలను పొందింది. చివరికి, రుద్రమదేవి తనకు మగ సంతానం లేనందున, తన పెద్ద కుమార్తె [ముమ్మడమ్మ] కుమారుడైన కుమార రుద్రదేవుణ్ణి [ప్రతాపరుద్రుడు] తన వారసునిగా ప్రకటించింది. ఇట్లు తండ్రి నుండి పొందే ఆస్తిపాస్తులకు, రాజ్యానికి మాత్రమేకాక, అమ్మమ్మ, తాతగార్లు ఇచ్చే హక్కులకు కూడా వారసత్వపు హక్కు, హోదా లభించింది.

ముస్లిం సిద్ధాంతాల ప్రకారం వారసత్వపు హక్కులు, బరువు, బాధ్యతలు మొదలగు వాటికి చోటులేదు. బలవంతుడిదే రాజ్యం అనేది వారి సిద్ధాంతం. కాని, ఇల్‌టుట్‌మిష్ తన కుమార్తె రజియాను తన అనంతరం తన రాజ్యానికి, యావత్ ఆస్తిపాస్తులకు వారసురాలిగా ప్రకటించాడు. ఈ వారసత్వపు హక్కు ప్రకారమే, రజియా క్రీ.శ. 1236లో ఢిల్లీ సింహాసన మధిష్ఠించి, క్రీ.శ. 1240 వరకు నాలుగేళ్లపాటు ధైర్యసాహసాలతో, సమర్థవంతంగా పాలన చేసింది. ఇట్లు తండ్రి నుండి పొందిన వారసత్వపు హక్కును నిలబెట్టుకోవడానికి, రజియా ఇస్లాం మత సూత్రాలనే ధిక్కరించింది. స్త్రీలు కూడా తండ్రి ఆస్తిపాస్తులపై వారసత్వపు హక్కును పొందటానికి అర్హులుగా మధ్యయుగంలో పరిగణింపబడినట్లు, పై ఉదాహరణలవల్ల తెలుస్తూంది.

7.2.3 : కుటుంబ మర్యాదలు, సంప్రదాయాలు

మధ్యయుగంలో హిందువులు, ముస్లింలు ఉన్నతమైన కుటుంబ మర్యాదలు, సంప్రదాయాలకు కట్టుబడి జీవించారు. కులాని కంటే కుటుంబానికి, కుటుంబ మర్యాదలకు, సంప్రదాయాలకు ప్రాముఖ్యత పెరిగింది. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు తమ తమ హోదాకు తగ్గట్లు, కుటుంబ మర్యాదలను పాటించేవారు. ప్రతి వర్గం లేక కులం వారు తమ కుటుంబ మర్యాదను, సంప్రదాయాల్ని పరిరక్షించడానికి ఎంతో శ్రమించేవారు. హిందూ సమాజంలోని రాజపుత్రుల్లో కుటుంబ మర్యాదలు చాల హుందాగా ఉండేవి. జాతి, కుటుంబ మర్యాదలను కాపాడటానికి, రాజపుత్ర పురుషులు, స్త్రీలు ఎంతటి త్యాగానికైనా సిద్ధపడేవారు.

ఆ కాలంలో వారసత్వపు కులవృత్తులను ఆచరించడం, ఒక గొప్ప, గౌరవప్రదమైన కుటుంబ మర్యాదగా పరిగణించబడ్డది. కొన్ని ప్రత్యేక రకమైన వృత్తులను చేపట్టేవారు, లేక చేపట్టే కుటుంబాలు, సంఘాలుగా ఏర్పడి, కొన్ని నియమాలు, కట్టుబాట్లు, ఏర్పర్చుకొని వర్ధిల్లినాయి. అతిథులకు, బంధువులకు, మిత్రులకు తగిన మర్యాద చేయడం, ఆనాడు హిందూ-ముస్లిం సమాజాల్లో ఉన్న సంప్రదాయం. అతిథులు విచ్చేసినపుడు వారిని కుటుంబ పెద్ద సింహద్వారం వద్దనే కలుసుకొని, ఇంట్లోకి తీసుకొని రావడం, ఆనాటి కుటుంబ మర్యాద. ఒకవేళ వచ్చిన అతిథి ఒక పెద్ద మనిషి, లేదా ఆధ్యాత్మిక వ్యక్తి అయినట్లయితే, ఆతని పాదాలు కడిగి, గృహంలోకి తీసుకువెళ్ళేవారు. కొత్త వారిని పరిచయం చేసుకొనేటప్పుడు, వ్యక్తి తన తండ్రి పేరును మొట్టమొదటగా తెలిపేవాడు. పెద్దవాళ్లతో, అధికులతో మాట్లాడేటప్పుడు, వ్యక్తులు చాల జాగ్రత్తగా, గౌరవ భావంతో సంభాషించేవారు. ఆనాటి హిందువుల సంభాషణ వినయంతో, నమ్రతతో, మర్యాదతో కూడుకొని, సమకాలీన విదేశీ యాత్రికుల ప్రశంసల నందుకొంది. సభ్యులు కుటుంబ పెద్దల ముందు కూర్చొని మాట్లాడేవారు కాదు. వారికి వివిధ రకాల సేవల నందించేవారు.

వ్యక్తులు ఒకరినొకరు కలుసుకొన్నప్పుడు, కౌగలించుకొనే వారని సమకాలీన సాహిత్య ఆధారాలవల్ల తెలుస్తూంది. చిన్న వాళ్లు పెద్దలకు నమస్కరించేటప్పుడు, వంగి, వారి పాదాలను ముట్టుకునేవారు. గురువులకు వ్యక్తులు సాష్టాంగ నమస్కారం చేసేవారు. రాజులు సైతం ప్రజల నుండి సాష్టాంగ నమస్కారాలను స్వీకరించేవారు. మహమ్మదీయ సమాజంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిని కలుసుకొన్నప్పుడు, 'సలామ్ అలేకుమ్' (Salam alekum) అని, అంటే దీన్ని స్వీకరించిన ఎదుటి వ్యక్తి, 'వలేకుమ్ అల్ సలామ్' (Wa-lekum al Salam)అని, ప్రత్యుత్తర మిచ్చేవాడు. ప్రజలు సుల్తాన్‌లను, రాజులను దర్శించేటపుడు, కానుకలతో వెళ్లేవారు. మొత్తానికి మధ్యయుగంలోని ప్రజలు ఉన్నతమైన మర్యాదలను పాటించినట్లు విదితమౌతూంది.

7.3 : వివాహ వ్యవస్థ

సమకాలీన సాహిత్యంలో, ఢిల్లీ సల్తనత్ కాలంలో భారతదేశంలో హిందూ-ముస్లిం వర్గాల్లో ఆచరణలో ఉన్న వివాహ పద్ధతుల వర్ణనలు లభిస్తున్నాయి. భారతావనిలో ముస్లిం అధికారం నెలకొల్పబడ్డ తరవాత, పూర్వం ఆచరణలో ఉన్న హిందూ వివాహ వ్యవస్థలో మార్పులు వచ్చాయి. హిందూ స్త్రీలను ముస్లిం పాలకులు, వారి అనుచర బృందం వివాహమాడటం వల్ల, హిందూ సామాజిక వివాహ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయి. హిందూ-ముస్లింల మిశ్రమ వివాహాల ఫలితంగా, కొంత వరకు ఇరు వర్గాల మధ్య సామరస్య భావం పెంపొందింది. సుల్తాన్ ఫిరోజ్‌షా [క్రీ.శ.

BRAOU

1351-1388] తల్లి అబోహర్ రాజైన రాణామల్ కుమార్తె. రాజపుత్ర వనిత పుత్రుడైనప్పటికీ, ఫిరోజ్‌షాను సర్దార్లు తమ సుల్తాన్‌గా అంగీకరించడం గమనార్హమైన విషయం.

7.3.1 : వివాహపు నియమాలు - ఆచారాలు

మధ్యయుగపు హిందూ సమాజంలో బాల్య వివాహాలు ఆచరణలో ఉన్నాయి. హిందువుల్లో ఆడపిల్లలకు పెండ్లి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై, లేక అన్నగారిపై ఉండేది. ఆడపిల్లలకు ఆరు లేక ఎనిమిది సంవత్సరాలు రాగానే, తల్లిదండ్రులు తప్పకుండా వివాహం చేయాలి. తల్లిదండ్రులు, లేక పెద్దలు నిర్ణయించిన అబ్బాయినే వివాహం చేసుకోవాలి. వివాహ విషయంలో నిర్ణయం తల్లి దండ్రుల విచక్షణపైనే ఆధారపడేది. పెండ్లి విషయంలో మొగ పిల్లలు కొంచెం మాట్లాడగల్గినా, ఆడపిల్లలు మాత్రం మారుమాట్లాడకుండా తల్లిదండ్రుల నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే. అయితే, రాజపుత్రుల్లో మాత్రం ఆడపిల్లలకు తమ పరుగ్గి ఎంపిక చేసుకొనే అవకాశం ఉన్నట్లు, ఆధారాలవల్ల తెలుస్తోంది. ఆనాటి హిందూ సమాజంలో వర్ణాంతర వివాహాలు నిషిద్ధం. ఆడపిల్ల వివాహం జరిగిన కొద్ది కాలానికే దురదృష్టవశాత్తు భర్తను కోల్పోతే, ఆమె జీవితాంతం విధవగానే ఉండిపోవాలి. ఆమె ముఖం ఎవరు చూడకూడదు. అది అశుభాన్ని కల్గిస్తుందని భావించేవారు. ఆమె ఏ శుభకార్యాల్లో పాల్గొనరాదు. హిందువుల్లోని ఈ వివాహపు నియమ నిబంధనలు భక్తి ప్రబోధకుల బోధనల ఫలితంగా కొంత వరకు క్షీణించి, స్త్రీ స్థానానికి గౌరవం చేకూరింది.

హిందువుల్లో మాదిరిగానే, ముస్లింలలో కూడా, తండ్రే అమ్మాయి లేక అబ్బాయి వివాహం చేయడంలో, సంబంధాలను నిర్ణయించడంలో, కీలక పాత్రను నిర్వహించేవాడు. తమ ఉప తెగ, ఆచార వ్యవహారాలు, హోదాకు తగ్గట్లు, సంబంధాలను చూసేవారు. గృహిణి తప్పనిసరిగా పర్దా ధరించాలి. ముస్లింలలో వితంతు పునర్వివాహాలు అనుమతింపబడ్డాయి.

ఢిల్లీ సల్తనత్ కాలంలో దేశంలో అధిక జనాభా హిందువులదే. పాలకులు పరదేశీయులు, విభిన్న మతానికి చెందిన వారైనప్పటికీ, హిందూ ప్రజానీకం, పాలకులు అనాది నుండి కొనసాగుతూ వస్తున్న తమ వివాహ పద్ధతులు, ఆచారాలను కొనసాగించారు. హిందూ సమాజంలో శ్రీమంతులు, ఉన్నత వర్గాల వారు తమ పిల్లల వివాహాలను ఎంతో వైభవంగా జరిపేవారు. భారతదేశంలో తమ రాజకీయా ధికారాన్ని నెలకొల్పిన ముస్లింలు సైతం, తమ వివాహపు ఆచారాలను హిందూగా కొనసాగించారు. హిందువుల్లో వరకట్నం మివ్వడం ఒక ఆచారం. ముస్లింలలో కూడా ఈ పద్ధతి ఆచరణలో ఉంది.

7.3.2 : వివాహపు నిర్వహణా రీతులు

మధ్యయుగ భారతదేశంలో హిందూ-ముస్లింల వివాహపు నిర్వహణా రీతులు నేటివలె అనాడు కూడా ఉన్నాయి. హిందూ వివాహపు పద్ధతులు ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి, ఒక కులానికి మరో కులానికి, ఒక తెగకు మరో తెగకు విభిన్నంగా ఉన్నప్పటికీ, వారందరూ ఆచరించే వివాహపు వేడుకల్లోని ముఖ్యాంశాలన్నీ వేదకాలం నాటివే. హిందూ సమాజంలో వివాహాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఆ సందర్భంలో దానధర్మాలు చేయడం ఒక సంప్రదాయం. ఆనాటి వరుడి ఊరేగింపు చాల బ్రహ్మాండంగా జరిగేది. ఘనంగా అలంకృతుడైన వరుడు గుఱ్ఱం మీద ఆసీనుడై, తన గృహం నుండి వాద్యమేళాలతో బయలుదేరేవాడు. అధిక సంఖ్యలో స్నేహితులు, బంధువులు ఈ ఊరేగింపుతో వరుడితో వెళ్లి, వధువు పక్షంవారు ఇచ్చే చక్కని విందును ఆరగించేవారు. వివాహపు

B RAO U

వేడుకల్లో ముఖ్యమైనది, వధూవరులిరువురూ ఒకరికొకరు పూలదండలు వేసుకోవడం. అగ్ని చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేస్తారు. వివాహపు జంట ఏడు అడుగులు కలిసి నడుస్తారు. చివరకు వధువు ప్రయాణమై, వరుని ఇంటికి వెళ్తుంది. ఈ వివాహపు వేడుకలను పురోహితుడు, వేదాలలోని మంత్రాలను, వధూవరులపై భగవంతుని ఆశీస్సులను వేడుకుంటూ, పఠిస్తూ, నిర్వహించేవాడు.

మహమ్మదీయ సమాజంలో వివాహపు వేడుకలు వరుడి గృహం నుండి సాచక్ [Sachaq గోరింటాకుతోపాటు నాల్గు విలువైన కానుకలు] వధువుకు పంపడంతో ప్రారంభమౌతాయి. రొక్కంతో పాటు, పండ్లు, మిఠాయి వస్తువులు సైతం చక్కని పళ్లాలలో పెట్టి పంపేవారు. వధువు కుటుంబ సభ్యులు ఆమె చేతికి గోరింటాకు పెట్టి, ఎర్రగా చేసేవారు. ఖాజీ మిగిలిన వివాహపు వేడుకలను నిర్వహించేవాడు. ఈ వివాహానికి వధువు అంగీకారాన్ని అడుగుతాడు. తరవాత సాధారణంగా వాడుకలో ఉన్న ప్రార్థనలను వరుడు పఠించడం, మెహర్ [Mehr], లేక వివాహం ఫక్కీ అయినట్లు ప్రకటించడం జరుగుతుంది. భగవంతుని ఆశీస్సులను వేడుకొనే కొరాన్‌లోని ఒక అధ్యాయాన్ని పఠించడంతో, వివాహపు వేడుకలు ముగుస్తాయి.

7.3.3 : వివాహపు దురాచారాలు

ఢిల్లీ సల్తనత్ కాలంలో భారత దేశంలో హిందువుల్లో, ముస్లింలలో ఎన్నో వివాహపు దురాచారాలు ప్రబలినాయి. వరకట్నం, బాల్యవివాహాలు, వ్యయభరిత వివాహాలు, బహుభార్యత్వం, సతీ సహగమనం ఇత్యాదివి పేర్కొదగ్గవి. ఆనాడు వితంతు పునర్వివాహం ప్రోత్సహించబడలేదు. వివాహపు దురాచారాల వల్ల సమాజంలో స్త్రీ స్థానం బాగా దిగజారిపోయింది.

7.3.3.1 : వరకట్నం

వివాహ సమయంలో ఆడపిల్ల తండ్రి వెండ్డి కొడుక్కు ఇచ్చే కట్నంకే, 'వరకట్న' మని పేరు. ప్రాచీన రాజులు, రాజ్యాలు మారినా, ఈ వరకట్నపు ఆచారం అంతరించలేదు. ఢిల్లీ సుల్తాన్‌ల అధికార స్థాపన తరవాత కూడా, ఈ దురాచారం కొనసాగింది. హిందువుల్లో ఉన్నత వర్గాలకు చెందిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలవారు, వరకట్న మివ్వడం ఒక గౌరవ సూచిక హోదాగా భావించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు వరకట్న మివ్వడానికి తమ ఆస్తిపాస్తులను అమ్మివేసిన సంఘటనలు ఎన్నో సమకాలీన ఆధారాల్లో పేర్కొనబడ్డాయి. రాజవంశాల్లో, ఉన్నత వర్గాల్లో వరకట్నం రూపంలో భూములు, రాజ్యాలు, సైన్యాలను [అశ్వ బలం, గజ బలం మొదలగునవి.] ఇచ్చిన సంఘటనలు కూడా కనిపిస్తాయి. రాజపుత్ర తెగల్లో వరకట్న ఆచారం చాల తీవ్రంగా ఉండేది.

ముస్లిం వర్గాల్లో కూడా వరకట్న మివ్వడం, తీసుకోవడం లాంటి ఆచారం వాడుకలో ఉంది. పాలకుల తరపున, ఈ వరకట్న దురాచారాన్ని నిషేధించటానికి ఎట్లాంటి ప్రయత్నాలు చేపట్టినట్లు నిదర్శనాలు కనిపించవు.

7.3.3.2 : వ్యయభరిత వివాహాలు

మధ్యయుగ భారతావనిలో హిందూ-ముస్లిం వర్గాలవారు వ్యయభరిత వివాహాలను జరిపేవారు. హిందువుల్లో అయితే ఉన్నత వర్గాలకు, రాజకుటుంబాలకు చెందిన వారు, వివాహాలపై ఖర్చును మరీ

BRAOU

పోటీపడి పెళ్ళిళ్ళు చేసేవారు. ముస్లింలలో సుల్తాన్‌లు, వారి బంధువులు, ఆస్థాన ఉద్యోగులు, ప్రభువర్గం వారికే వ్యయభరిత వివాహాలను జరపడం సాధ్యం. ఆకాలంలో మధ్యతరగతికి చెందిన వారు కూడా తమ స్తోమతకు మించి, వివాహపు ఖర్చులను చేసేవారు. ఆస్తిపాస్తులను విక్రయించేవారు. కొన్ని సందర్భాల్లో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పుచేసేవారు. ఉన్నటుపంటి ఆస్తులను తాకట్టు పెట్టేవారు. వ్యయభరిత వివాహాల కోసమై చేసిన అప్పులను తీర్చలేక, ఆస్తులు, భూములను కోల్పోయిన వారి సంఖ్య అధికం.

7.3.3.3 : బహు భార్యత్వం

మధ్యయుగ భారతదేశ చరిత్రను అధ్యయనం చేయటానికి ఉపయోగపడుతున్న సాహిత్య ఆధారాలవల్ల, హిందూ-ముస్లిం వర్గాల్లో బహుభార్యత్వం ఆచరణలో ఉన్నట్లు విశదమౌతుంది. హిందూ ధర్మశాస్త్రాలు బహు భార్యత్వాన్ని బహిరంగంగా సమర్థించలేదు. మొదటి భార్య, వారసునికి జన్మనివ్వకుండ చనిపోయినప్పుడు, లేదా గొడ్రాలైనప్పుడు, వంశ వృక్షాన్ని నిల్పుకోవడం కోసం రెండో పెళ్లి చేసుకోవడానికి, హిందూ ధర్మశాస్త్రాలు అనుమతించినాయి. కాని, హిందువుల్లో ఉన్నత వర్గాలవారు, రాజవంశాల వారు బహు భార్యత్వాన్ని ఒక హోదాగా భావించారు. ముస్లిం సమాజంలో బహు భార్యత్వం బాగా ప్రబలింది. దీనిక్కారణం ఇస్లాం ధర్మశాస్త్రాలు బహు భార్యత్వాన్ని సంపూర్ణంగా, బహిరంగంగా సమర్థించటమే. పాలకులెవ్వరూ బహు భార్యత్వాన్ని నిషేధించటానికి ఎట్లాంటి చర్యలను తీసుకొనలేదు.

7.3.3.4 : సతి

మధ్యయుగ భారతదేశంలో ముస్లింల అధికారం నెలకొల్పడానికి ముందే, హిందూ సమాజంలో నెలకొన్న ముఖ్య దురాచారాల్లో , సతి సహగమన మొకటి. దీన్ని అందరూ ఆచరించినట్లుటికీ, రాజ కుటుంబీకులు అధిక సంఖ్యలో పాటించారు. ఆల్బెరూనీ ప్రకారం, భర్త చనిపోయిన, స్త్రీ భర్తతోపాటు చితిలో దూకి, ప్రాణాలను వదులుకోవడం, లేదా జీవితాంతం విధవరాలుగా ఉండిపోవడమనే రెండు విధానాల్లో, ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉండేది. కాని, ఇందు మొదటి విధానాన్నే ఎంచుకొనేవారు. ఆల్బెరూనీ రచనల ద్వారా, ఢిల్లీ సుల్తాన్‌ల అధికారం నెలకొల్పబడ్డ తరవాత, సుల్తాన్ అనుమతి తీసుకోనిదే 'సతి' జరగరాదనే శాసనమొకటి చేసినట్లు తెలుస్తుంది. అయితే, ఈ సతీసహగమనం రాజపుత్ర కుటుంబాల్లో తీవ్రంగా ప్రబలింది. చేది రాజైన గాంగయ దేవుని మరణానంతరం, ఆతని వందమంది భార్యలు సతీసహగమనం చేశారు. చౌహాన్ రాజైన చండమహాసేనుని తల్లి సహగమనం చేసినట్లు, ధోల్‌పూర్ శాసనం పేర్కొంటుంది. ఈ సంప్రదాయం వ్యక్తిగత ఇష్టాన్ని అనుసరించి జరిగింది. దీనిని పాటించని స్త్రీల సమాచారం కూడా దొరుకుతుంది. రాజస్థాన్‌లో రాణి కౌలచ్చదేవిని ఆమె పుత్రుడు, మంత్రులు సహగమన ప్రయత్నం నుండి మళ్ళించారని, ఆమె తన భర్త కోసం అనంగ సూదుని [శివుని] దేవాలయం నిర్మించిందని, రాజ్యంలోని ఐశ్వర్యానికి ఆమె కారణమని, పన్నెండో శతాబ్దానికి చెందిన జైన పండితుడు, దేవన్నభట్టు, తన రచనైన **'వ్యవహార కాండ'**లో ఈ ఆచారం మంచిది కానందువల్ల ప్రోత్సహించరాదని తెలిపాడు. మొదట ఐచ్ఛికంగా జరిగిన సహగమనాలు, త్వరలోనే ఇతరుల బలవంతం ద్వారా జరగసాగాయి. హిందువుల్లో ఆచరణలో ఉన్న సతీ పద్ధతిని విరోధించటానికి, కొందరు ముస్లిం పాలకులు కృషిచేశారు. మహమ్మద్ బీన్ తుగ్లక్ (క్రీ.శ. 1325-1351) మొట్టమొదటి పాదిగా భర్త కోల్పోయిన స్త్రీ ఇష్టానుసారంగానే సతిని ఆచరించాలని, బలవంతంగా సతిని జరపరాదని, ఒక శాసనాన్ని తయారుచేశాడు.

BRAOU

దక్షిణ భారతదేశంలో సైతం సతి పద్ధతి ఆచరణలో ఉన్నట్లు, విజయనగర సామ్రాజ్యాన్ని దర్శించిన డామింగో పే, న్యూనిజ్, బార్బోసా, సీజర్ ఫ్రెడరిక్ మొదలైన విదేశీ యాత్రికులు వర్ణించారు. బార్బోసా విజయనగర రాజ్యంలో జరిగే సతీ విధానాన్ని ఈ విధంగా వర్ణించాడు: పేద స్త్రీలు భర్త శరీరంతోపాటు తమను తాము దగ్ధం చేసుకోగా, ధనిక స్త్రీలు దానికి ముందు కొన్ని సంప్రదాయాలను పాటించేవారని పేర్కొన్నాడు. అంతేకాక, ఇతడు వీరశైవ మతంలో ఆ స్త్రీని గోతిలో మెడ వరకు మట్టితో పూడ్చి, పెద్ద రాయిని శిరస్సుపై పెట్టేవారని తెలిపాడు. సతినిచేయడానికి నిరాకరించిన స్త్రీలను వారి పెద్దలు జుట్టు కత్తిరించి, నగలు, పూలు ధరించనివ్వక, వారిని ఏలాంటి శుభ కార్యాలకు పిలవకుండ, అవమానపర్చి శిక్షించేవారని బార్బోసా వివరణ. సీజర్ ఫ్రెడరిక్ అనే పోర్చుగీస్ యాత్రికుడు విజయనగరంలోని సతీ దురాచారాన్ని గూర్చి "భర్త చనిపోయిన రెండు నెలలకు సతిని చేసేవారని, దీనికి ముందు వేదోక్తంగా స్నానం చేయించి, పెళ్లి కూతురువలె అలంకరించి, నగర సంచారం చేయించేవారని" రాశాడు.

7.3.3.5 : వితంతు పునర్వివాహం

ఆనాడు సంఘంలో బాల్య వివాహాలు ముమ్మరంగా జరిగాయి. కాని, బాల్య వివాహాలు జరిగిన పిమ్మట, భర్త, భార్య నాల్గు కాలాలపాటు ఆయురారోగ్యాలతో జీవించిన సంఘటనలు అరుదు. అనారోగ్యం, లేక ఇతర కారణాలవల్ల భర్తను కోల్పోయిన ఆడపిల్ల, జీవితాంతం విధవరాలుగానే మిగిలి పోయేది. ఇట్లాంటి బాల విధవలకైనా పునర్వివాహం చేసుకొనే అవకాశం హిందూ సమాజంలో లేదు. ఆ విధంగా వివాహాలు జరిపించటానికి ముందుకు వచ్చినవారు కూడా లేరు. ఉన్నత వర్గాల్లో, రాజవంశాల్లో అయితే, ఈ బాల విధవలు దుర్లభమైన జీవితాన్ని, గడపాల్సి ఉండేది. బహుశా అందుకే కాబోలు, అల్బెరూనీ భర్తను కోల్పోయిన స్త్రీ భర్తతోపాటు సతి కావటానికి సిద్ధపడేదని రాశాడు. ఇట్లు మధ్య యుగంలో వితంతువుల పరిస్థితి హీనంగా ఉండేది. మధ్యయుగ భక్తి ప్రబోధకుల బోధనల్లో మాత్రం దిగజారిన స్త్రీల హోదాను పునఃస్థాపితం చేయాలన్న సూచన కనిపిస్తుంది. కాని, మధ్య యుగంలో వీరిలో ఎవ్వరూ, ఆధునిక భారతావనిలో మాదిరిగా, వితంతు స్త్రీల పాలిటి రాజారామ్‌మోహన్ కాని, కందుకూరి కాని, కాలేకపోయారు.

7.4 : స్త్రీల స్థానం

ప్రాచీన కాలంలో కంటే, ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో స్త్రీ స్థానం బాగా దిగజారింది. ఏ ఒక్క స్త్రీ స్వాతంత్ర్యాన్ని అనుభవించలేదు. వివాహానికి ముందు తండ్రి సంరక్షణలో పెరిగేది. తరవాత భర్త ఆధ్వర్యంలో బ్రతికేది. భర్త మరణించిన పిమ్మట ఎదిగిన కొడుకుల పరిరక్షణలో జీవించేది. ఈ విధంగా స్త్రీ పుట్టిన దగ్గర నుండి గిట్టేంత వరకు, ఎవరో ఒకరి సంరక్షణలో ఉండి, స్వాతంత్ర్య రహితంగా జీవించింది. ధర్మశాస్త్రాలు భర్త తన భార్యను గౌరవించి, ఆమెకు మంచి ఆహారాన్ని, ఆభరణాలను ఇవ్వాలని చాటాయి. అయినప్పటికీ, మధ్యయుగంలో స్త్రీ స్థానం దయనీయంగా దిగజారిపోయింది.

7.4.1 : ఆడ సంతాన వివక్షత

ఢిల్లీ సల్తనత్ కాలంలో తల్లిదండ్రులు సాధారణంగా ఆడపిల్లల జననాన్ని ఏవగింపు భావనతో చూచినట్లు సాహిత్యంలోని వర్ణనల వల్ల తెలుస్తుంది. దీనికి ఒక చక్కని ఉదాహరణ - సుప్రసిద్ధ

BRAOU

చరిత్రకారుడైన అమీర్‌ఖుస్రూ (క్రీ.శ. 1252-1325). భార్య ఆడబిడ్డను కన్నపుడు, ఆతని బంధువులు, శ్రేయోభిలాషులు, దాన్ని అశుభ సూచకంగా భావించారు. మధ్యయుగంలో హిందూ-ముస్లిం వర్గాల్లో తల్లిదండ్రులు ఆడ సంతానాన్ని ఈ విధంగా ఏవగించటానికి, నిర్లక్ష్యం చేయడానికి, ఆనాడు సంఘంలో ప్రబలిఉన్న వరకట్నం, బహు భార్యత్వం, సతి మొదలైన దురాచారాలే కారణమనిపిస్తుంది.

రాజపుత్రుల్లో కూడా ఆడ సంతానం పట్ల ఏవగింపు భావన వ్యక్తం చేయబడ్డది. రాజపుత్రులు ఆడపిల్ల జన్మించిన దినాన్ని మిక్కిలి దుర్దినంగా భావించారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన స్త్రీని హీన దృష్టితో చూచేవారు. ఆనాడు ఆడపిల్ల పసికందుగా ఉన్నప్పుడే ప్రాణాలు పోగొట్టుకొన్న సంఘటనలు ఉన్నాయి. వరసగా ఆడపిల్లలకే జన్మనిచ్చిన స్త్రీలు కూడా ప్రాణాలను కోల్పోయారు. రాజకుటుంబాల్లో, ఉన్నత వర్గాల్లో మగబిడ్డ జన్మించినపుడు జరిపే ఉత్సవాలు, హంగామాలు, ఆడపిల్ల జన్మిస్తే జరిపేవారు కాదు.

7.4.2 : స్త్రీ విద్య పట్ల నిర్లక్ష్యం

మధ్యయుగంలో స్త్రీ విద్య పట్ల కుటుంబ పెద్దలు కాని, పాలకులు కాని, ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు కనబడదు. ఆడపిల్లల విద్య చాలా వరకు సంగీత, నృత్యాలకే పరిమితమై ఉండేది. ఉన్నత వర్గాలు, రాజవంశీకులు మాత్రం తమ ఆడపిల్లలకు బాల్యం నుండే లలిత కళలలో కొంత ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు నిదర్శనాలున్నాయి. రజియా సుల్తానా, రుద్రమదేవి సకల విద్యల్లో సంపూర్ణ జ్ఞానాన్ని సంపాదించి, సమర్థవంతులైన పాలకులుగా పేరు గడించారు.

భారత దేశంలో ముస్లింల అధికారం స్థాపించబడ్డ తరవాత, 'పర్దా' పద్ధతి గూర్చి హిందువులకు తెలిసింది. ముస్లింలలో యుక్త వయస్సు వచ్చిన అమ్మాయిలు, గృహిణులు తప్పని సరిగా పర్దా ధరించాల్సి ఉండేది. కనక ముస్లింలలో కూడా ఆడపిల్లల విద్య పట్ల నిర్లక్ష్య వైఖరిని చూపటం జరిగింది. ఇబ్నబతూతా అనే మొరిష్ విదేశీ యాత్రికుడు హనౌర్ (Hanaur) లో బాలురతోపాటు బాలికల కోసం, 13 ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పబడ్డట్లు రాశాడు. అయినప్పటికీ, మొత్తం మీద మధ్యయుగంలో స్త్రీ విద్య బాగా నిర్లక్ష్యం చేయబడ్డది. దక్షిణ భారతదేశంలో రాజ వంశాలకు చెందిన స్త్రీలు కొందరు, ఉన్నత శ్రేణికి చెందిన పాండిత్యాన్ని సంపాదించి, రచనలు చేశారు. వారిలో గంగాదేవి (**మధురా విజయం** - రచయిత) , తిరుమలాంబ (**వరదాంబికా పరిణయం** - రచయిత) పేర్కొదగ్గవారు.

7.4.3 : కుటుంబంలో స్త్రీ స్థానం

ప్రాచీన కాలంలో కుటుంబంలో గృహిణిగా, తల్లిగా, భార్యగా, అత్తగారిగా, భారతీయ స్త్రీ పొందిన స్థానం, హోదా, మధ్యయుగంలో చాలా వరకు క్షీణించాయి. దీనికి అనేక కారణాలున్నాయి. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, సంఘంలో ఎన్నో కొత్త కులాలు ఆవిర్భవించి, స్త్రీతో ముడిపడి ఉన్న దురాచారాలు ప్రబలటం. మధ్య యుగంలో కుటుంబంలో స్త్రీకి తక్కువ స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారాలు ఇవ్వబడ్డాయి. ఆమె బాల్యంలో తల్లిదండ్రుల రక్షణ, వివాహం తరవాత భర్త, అత్తింటివారి అదుపాజ్ఞల్లో, భర్తను కోల్పోయిన స్త్రీలు కొడుకులుంటే వారి సంరక్షణలో, లేనట్లైతే బంధువుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జీవించేవారు.

BRAOU

రాజవంశాల్లో, ఉన్నత వర్గాల్లోని స్త్రీకి కొంత వరకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలివ్వబడ్డాయి. ఆమె భర్తతోపాటు అన్ని రకాల పూజా సంస్కారాల కార్యక్రమాల్లో పాల్గొనేది. కాని, సుమంగళిగా ఉన్నంత కాలం మాత్రమే ఆమెకు కుటుంబంలో అన్ని రకాల గౌరవమర్యాదలు దక్కినాయి. కుటుంబంలోని బాల విధవలకు, విధవ స్త్రీలకు ఎలాంటి గౌరవ స్థానం లేదు.

రాజపుత్ర కుటుంబాల్లో తల్లిగా, భార్యగా స్త్రీ ఎంతో గౌరవమైన, పవిత్రమైన స్థానాన్ని ఆక్రమించింది. తమ కుటుంబం, లేక వంశ మర్యాదను, ప్రతిష్ఠను రక్షించుకోవడానికై, రాజపుత్ర స్త్రీలు కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను సమానంగా పంచారు. రాజపుత్ర వనితలు కుటుంబ మర్యాదను, తమ శీలాన్ని కాపాడుకోవడానికి, భర్త యుద్ధ భూమిలో మరణించినపుడుకాని, లేక ముస్లిం పాలకులు తమ రాజ్యాలపై దండెత్తివచ్చినపుడు దుర్గాలను రాజులు రక్షించలేరన్న నిరాశ కల్గినప్పుడు, వారు చితిని ఏర్పర్చుకొని, అందులో ప్రవేశించేవారు (జౌహార్).

ఉమ్మడి హిందూ కుటుంబాల్లో భర్త చనిపోతే, ఆతని భార్యనే యావత్ కుటుంబ ఆస్తుల రక్షణ బాధ్యతను వహించేది. కొడుకులు, కోడళ్లను సమాన దృష్టితో చూచేది. ముస్లిం కుటుంబాల్లో బహు భార్యత్వం ప్రబలి ఉన్నందున, పెద్ద భార్యైన స్త్రీయే కుటుంబ పెద్దగా, ఇతర సవతి భార్యలపై, సభ్యులపై పెత్తనం చెలాయించేది. పర్దా పద్ధతి ప్రబలి ఉన్నందువల్ల, ముస్లిం కుటుంబాల్లో స్త్రీలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అతి స్వల్పం.

మధ్య యుగంలో స్త్రీ విద్యను కుటుంబ పెద్దలు, పాలకులు నిర్లక్ష్యం చేసినందువల్ల, విద్యావంతురాలైన స్త్రీ, కుటుంబ సభ్యులకు నేటి సమాజంలో మాదిరిగా, శిక్షణ ఇవ్వడానికి వీలులేకుండా పోయింది. ఉన్నత వర్గాలకు చెందిన కుటుంబాల్లో గృహిణిగా, బ్రాహ్మణులకు, అనాథలకు, వృద్ధులకు దానధర్మాలు చేయడంలో, స్త్రీ కీలక పాత్ర వహించింది. కుటుంబంలో స్త్రీ భార్యగా, తల్లిగా తన కర్తవ్యాలను నిర్వహిస్తూ, కుటుంబ పేరు ప్రతిష్ఠలను కాపాడుతూ, స్త్రీ అద్వితీయమైన పాత్రను పోషించింది.

BRAOU

7.4.4 : సమాజంలో స్త్రీ స్థానం

మధ్య యుగ సమాజంలో భారతీయ స్త్రీ స్థానం, పూర్వంవలె లేదు. సమాజంలో ఆమె స్థానం వివిధ స్థాయిల్లో, అనగా పుట్టినప్పటి నుండి, గృహిణిగా అత్తవారింటికి వెళ్లేంతవరకు, అనేక విధాలుగా దిగజారింది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమైనందువల్ల, ఆమెకు చిన్న కుటుంబాల్లో గౌరవం తగ్గింది. హిందువుల్లో చోటుచేసుకొన్న అనేక దురాచారాలు, సమాజంలో స్త్రీ స్థానాన్ని మరింత దిగజార్చినాయి. బాల్య వివాహాలు, పర్దా పద్ధతి, వరకట్నం, బహు భార్యత్వం, వడుపు వృత్తి మొదలైనవి స్త్రీ పాలిటి శాపాలుగా మారినాయి. స్త్రీ విద్య పట్ల నిర్లక్ష్యం ఏర్పడింది. స్త్రీకి ఎట్లాంటి పాలనత్వపు హక్కులు ఇవ్వబడలేదు.

మధ్య యుగంలో హిందువుల్లోని ఉన్నత వర్గాల్లో, రాజపుత్రుల్లో ఆచరణలో ఉన్న సతి పద్ధతి, జౌహార్ పద్ధతి, స్త్రీ స్వాతంత్ర్యాన్ని పూర్తిగా హరించాయి. ఇక బాల్యంలో వివాహం చేసుకొని దురదృష్టవశాత్తు భర్తను కోల్పోయిన బాల విధవల జీవితం, అతి దుర్లభంగా తయారైంది. హిందూ రాజులు తమ తమ ఆస్థానాల్లో నాట్యకత్తెలను, దాసీలను లెక్కకుమించి పోషించారు. కొందరు రాజులు దేవదాసీ వ్యవస్థను సమర్థించి, తమ వద్ద బానిసలుగా, నాట్యకత్తెలుగా ఉన్న స్త్రీలను దేవాలయాలకు దానం చేశారు. దక్షిణ భారతదేశంలోని దేవాలయాల్లో ఈ దేవదాసీల సంఖ్య

విపరీతంగా ఉండేదని, దీనివల్ల దేవాలయాలకు వచ్చే వారిలో భక్తి భావాలు సన్నగిల్లి, కేవలం ఈ స్త్రీల అందచందాలు, నృత్యం చూడటానికే వచ్చేవారి సంఖ్య పెరిగిందని, డాక్టర్ ఎ. ఎస్. ఆల్టేకర్ అనే చరిత్రకారుడు రాశాడు. ఇదే విధంగా, గుజరాత్‌లోని సాల్సువేల ఆలయాల్లో 20,000 లకు పైగా దేవదాసీలుండేవారని, కేవలం ఒక్క సోమనాథ దేవాలయంలోనే ఎల్లవేళలా 500 మంది దేవదాసీలు సంగీత నృత్యాలను కొనసాగించేవారని, ఆల్బెరూనీ పేర్కొన్నాడు.

మధ్య యుగ సమాజంలో స్త్రీ స్థానం మరింత దిగజారి పోయిందని చెప్పడానికి మరో నిదర్శనం, రాజులు, ప్రజలు బహు భార్యత్వాన్ని, వేశ్యా వృత్తిని పోషించడం, లేక సమర్థించడం. వేద కాలంలో సరైన కారణం లేనిదే హిందువుల్లో రెండో వివాహాన్ని అనుమతించలేదు. కాని, మధ్యయుగం నాటి శృంగార ప్రియత్వం మితిమీరి, కొందరు రాజులు, ధనవంతులు, సామాన్య ప్రజలు బహు భార్యత్వానికి పాల్పడ్డారు. ఇక ముస్లింలలో మాత్రం, వారి ఇస్లాం ధర్మసూత్రాలే బహు భార్యత్వాన్ని అనుమతించాయి.

విజయనగర రాజ్యంలో సంచరించిన విదేశీ యాత్రికులు కొందరు, వేశ్యా వృత్తిని గూర్చి, వేశ్యల స్థితిగతుల గూర్చి, వేశ్యలు ప్రభుత్వానికి చెల్లించే పన్నుల గూర్చిన వివరణలను తమ రచనల్లో ఇచ్చారు. అబ్దుల్ రజాక్ అనే పర్షియన్ రాయబారి రెండో దేవరాయల కాలంలో రాజ్యంలోని వేశ్యల నుండి ప్రభుత్వ కోశాగారానికి పన్ను రూపంలో వచ్చే ఆదాయం 12,000 ఫనం (fanams)లని, ఇది పోలీసుల జీతభత్యాలకు గాను ఖర్చుపెట్టేవారని రాశాడు. దీన్ని బట్టి సమాజంలో స్త్రీ స్థానం దిగజారటానికి కొంత వరకు పాలకుల విధానాలు, అవసరాలు కూడా బాధ్యత వహించాయని చెప్పొచ్చు.

ఇపుడు మధ్యయుగ భారతదేశంలో ముస్లిం స్త్రీ స్థానం ఏవిధంగా ఉందో అనే విషయాన్ని పరిశీలిద్దాం. భారతదేశంలో ముస్లింలు అధికారాన్ని స్థాపించినప్పటి నుండి (క్రీ.శ. 1206), సమాజంలో ముస్లిం స్త్రీల స్థానాన్ని తెలుసుకోవడానికి వీలుపడుతుంది. ఇస్లాం ధర్మసూత్రాల ప్రకారం ముస్లిం స్త్రీలు చాల తక్కువ హోదాను, స్థానాన్ని పొందారు. కారణం, వారిలో కూడా బాల్య వివాహాలు, పర్దా పద్ధతి, బహు భార్యత్వం, భోగలాలసత్వం, ఆడవారి పట్ల వివక్షపు భావన ఉండటం. ముస్లిం స్త్రీ అతి కష్టం మీద బుర్ఖా ధరించి వీధుల్లోకి వచ్చేది. అంతఃపుర స్త్రీలు, ఉన్నత వర్గ స్త్రీలు మాత్రం చాలా వరకు బహిరంగంగా తిరిగేవారు కాదు. ముస్లింలు స్త్రీ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.

ముస్లిం పాలకులు బహు భార్యత్వాన్ని విచ్చలవిడిగా సమర్థించారు. అమలు జరిపారు. ఎందరో హిందూ స్త్రీలను కూడా బలవంతంగా వివాహం చేసుకొన్నారు. వేల మందిని బానిసలుగా తమ అంతఃపురంలో నియమించారు. విదేశీ రాజులకు కానుకలుగా పంపారు. ముస్లింలలో కూడా గృహిణిగా, తల్లిగా స్త్రీ పొందిన గౌరవం చాల స్వల్పం. ఇది సమాజంలో నైతిక విలువల పతనానికి చిహ్నం. ముస్లింలలో కూడా స్త్రీకి ఆస్తి హక్కు లేదు. రజియా సుల్తానా వంటి వీర వనితలు ముస్లింలలో చాల అరుదు.

7.4.5 : స్త్రీల ఆర్థిక హోదా

ఢిల్లీ సల్తనత్ కాలంలో హిందూ, ముస్లిం స్త్రీల ఆర్థిక హోదాను తెలుసుకోవడానికి అందుబాటులో ఉన్న ఆధారాలు అతి స్వల్పం. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో కూడా, తండ్రి ఆస్తిపై కుమారుల వారసత్వపు హక్కునే గుర్తించడం జరిగింది. కాని, దక్షిణాపథంలో వర్ధిల్లిన కాకతీయ రాజ్యంలో

BRAOU

గణపతిదేవుడు తనకు మగ సంతానం లేనందున, తన కుమార్తైన రుద్రమదేవినే తన యావత్ ఆస్తిపాస్తులకు, రాజ్యానికి ఏకైక వారసురాలిగా ప్రకటించాడు. అదే విధంగా, సుల్తానా రజియా (క్రీ.శ. 1236-1240) తన తండ్రి ఇల్‌టుట్‌మిష్ నిర్ణయానుసారం, తమ్ముళ్లు బ్రతికి ఉన్నప్పటికీ, తండ్రి యావత్ ఆస్తిపాస్తులకు, రాజ్యానికి వారసురాలై, ఇస్లామిక్ సిద్ధాంతాలనే సవాల్ చేసింది.

హిందూ స్మృతులలో స్త్రీ ధనాన్ని గూర్చిన వివరాలున్నాయి. బహుమతిగా, వివాహశుల్కంగానూ, విలువ గల ఆస్తిని స్త్రీకి పుట్టింటి వారుగాని, అత్తంటివారుగాని ఇచ్చే సక్షంలో, అది స్త్రీ ధనమౌతుంది. దీన్ని బహూకరించటానికి, అమ్మడానికి స్త్రీకి సర్వహక్కులుంటాయి. భార్య అనుమతితో భర్త ఈ ధనాన్నుపయోగించుకొన్నా, అతడు దానిని వడ్డీతోనూ, జరిమానాతోనూ చెల్లించాలని, ఆధారాలవల్ల తెలుస్తూంది. రాజపుత్రుల్లో ఆడవారు అత్తగారింటికి వెళ్లేటప్పుడు, కొంత చరాస్తిని (దాసీలను) ఆమెతో తల్లిదండ్రులు పంపేవారు. ముస్లిం ప్రభువర్గాల్లో ఆడపిల్లల కొరకు కొంత ప్రత్యేక ఆస్తిని ఉంచేవారు.

మధ్య యుగంలో స్త్రీ ఆస్తి హక్కును సంపూర్ణంగా సమర్థించిన పాలకులు కాని, మహానుభావులు కాని, కానరారు. ప్రభుత్వాలు చట్టాలు చేసిన నిదర్శనాలు కానరావు. కాని, భర్తతోపాటు అన్ని రకాల ధర్మసంబంధ కార్యక్రమాల్లో పాల్గొని, దేవాలయాలకు, పేదలకు, అనాథలకు, దానధర్మాలు చేసే హక్కు మాత్రం స్త్రీలకు ఇవ్వబడ్డది. భర్తను కోల్పోయిన విధవ స్త్రీకి, తన భర్త ఆస్తిపాస్తులపై పరిమిత హక్కు ఉండేది. అలాంటి విధవ స్త్రీకి పెద్దవారైన కుమారులుంటే, వారే తమ తండ్రి ఆస్తికి నిజమైన వారసులమని గుర్తింపుపొంది, అనుభవించేవారు.

7.4.6 : సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో స్త్రీల పాత్ర

మధ్య యుగంలో హిందూ, ముస్లిం స్త్రీలు సామాజిక రంగంలో నిర్వహించిన పాత్ర బహు స్వల్పం. దీనిక్కారణం వారికి కల హక్కులు, అధికారాలు, అవకాశాలు చాలా తక్కువగా ఉండటమే. ఏ కుటుంబంలో అయితే స్త్రీ (గృహిణి) ఆదర్శవంతమైన పాత్ర నిర్వహించేదో, అట్లాంటి కుటుంబాలకు, సామాజికంగా మంచి గుర్తింపు ఉండేది. భార్యగా, తల్లిగా స్త్రీ బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించింది. సమాజ కట్టుబాట్లు, నియమాలను రక్షించాల్సిన బాధ్యత, కుటుంబ గౌరవప్రతిష్ఠలను నిలబెట్టాల్సిన బాధ్యత స్త్రీలపైనే ఉండేది. తన పతివ్రతా ధర్మాన్ని, కుటుంబ మర్యాదను, వంశ గౌరవాన్ని కాపాడటానికి, అవసరమైతే స్త్రీ తన ప్రాణాలనైనా త్యాగం చేసేది. ఇట్లు ఆనాటి స్త్రీ సామాజిక బాధ్యతను నిర్వహించేది.

మధ్య యుగంలో రాజకీయ రంగంలో స్త్రీలు నిర్వహించిన పాత్ర కూడా అతి స్వల్పం. ఆనాడు రాజకీయాల్లో స్త్రీలు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి అవకాశమే ఉండేదికాదు. అంతఃపుర స్త్రీలు రాజకీయ వ్యవహారాల్లో కీలక పాత్ర నిర్వహించిన సంఘటనలు కూడా చాల తక్కువ. అయితే, యావత్ ఢిల్లీ సల్తనత్ చరిత్రలో ప్రజల దృష్టిని ఆకర్షించిన సంఘటనలు రెండే రెండు. అవే, స్త్రీలు తమ తండ్రులచే తమ రాజ్యాలకు వారసులుగా ఎంపిక చేయబడటం. మొదటి సంఘటన సుల్తాన్ ఇల్‌టుట్‌మిష్ తన కుమార్తె రజియాను (క్రీ.శ. 1236-40) ఇస్లాం ధర్మ సూత్రాలను ధిక్కరించి, తన తదనంతరం తన యావత్ రాజ్యభాగాలకు అధిపతిగా ప్రకటించినప్పుడు జరిగింది. రజియా సుల్తానా తన తండ్రి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా, సమర్థవంతంగా పాలించి, ప్రజలకు సుస్థిరమైన, ప్రజానురంజకమైన పాలనను అందించింది. కాని, స్త్రీ అధికారాన్ని సహించలేని

BRAOU

స్వార్థపూరిత సర్దార్లు ఆమెపై కుట్రపన్ని, అంతమొందించారు. ఇక, రెండో చారిత్రాత్మక సంఘటన తెలుగునాట కాకతీయ రాజ్యంలో జరిగింది. వయస్సు మీదపడ్డ గణపతిదేవుడు (క్రీ.శ. 1199-1262) తనకు మగ సంతానం లేనందున, తన కుమార్తెన రుద్రమాంబను తన అనంతరం రాజ్యానికి ఏకైక వారసురాలిగా ప్రకటించాడు. దీన్ని అతని సామంతులు, మంత్రులు, ప్రజలు కూడా అంగీకరించారు. కాని, స్త్రీ పరిపాలనను సహించలేని కొందరు సామంతులు, ఆమె సవతి సోదరులు, పరిసర రాజ్యాల రాజులు ఆమెపై ధ్వజమెత్తినప్పుడు, ఆమె తిరుగుబాటుదార్లను అణచివేసి, రాజ్యాధికారాన్ని చేపట్టింది. స్త్రీ కూడా సమర్థవంతంగా పాలన చేయగలదని నిరూపించింది. ఆమె శత్రు రాజులను ఎదుర్కొన్న తీరు, ఆంతరంగిక సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు జరిపిన తీరు, వర్తక వ్యాపారాలను ప్రోత్సహించిన విధానం, సమకాలీన మగ ప్రభువులకు ఆశ్చర్యం, ఈర్ష్యను కల్గించాయి. పురుష రూపంలో దుస్తులు ధరించి, అశ్వంపై అధిరోహించి, రజియా, రుద్రమాంబలు యుద్ధాలు చేసిన తీరు, సైన్యాలను నడిపిన తీరు అద్భుతం.

మధ్య తరగతి, సామాన్య తరగతికి చెందిన స్త్రీలు రాజకీయ వ్యవహారాల్లో నిర్వహించిన పాత్ర వివరణలు లభ్యం కావడం లేదు. అయితే, తక్కువ శీలం కల స్త్రీలను గూఢ చారిణీలుగా రాజులు, సుల్తాన్‌లు నియమించిన నిదర్శనాలున్నాయి. ఢిల్లీ సుల్తాన్‌ల దర్బారుల్లో బానిస స్త్రీలు సుల్తాన్‌కు సంరక్షకురాళ్లుగా నియమింపబడ్డ సంఘటనలున్నాయి.

ఢిల్లీ సల్తనత్ కాలంలో స్త్రీలు సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో ముఖ్య పాత్ర నిర్వహించినట్లు, కొన్ని ఆధారాలవల్ల తెలుస్తోంది. తల్లిదండ్రుల పోషణలో ఉన్నప్పుడు ఆడపిల్లలు సంగీతం, నృత్యం, నాట్యం, చిత్రలేఖనం మొదలైన విషయాల్లో శిక్షణపొందేవారు. కాబట్టి, వారిలో కొందరు ఈ రంగాల్లో వెలుగులోకి వచ్చారు. ఢిల్లీ సల్తనత్ కాలంలో రాజ దర్బారుల్లో నృత్యాలు చేసి, కవాలీలు పాడే స్త్రీలు ఉండేవారు.

దక్షిణ భారతదేశంలో విజయనగర రాజ్యంలో రాజులు అంతఃపుర స్త్రీల విద్యా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు. సంస్కృతం, స్థానిక భాషల్లో చదవడం, రాయడాన్ని నేర్పారు. సంగీతం, నాట్యం, నృత్యం, చిత్రలేఖనంలో శిక్షణ కోసం, ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆకాలంలో విజయన గరంలో, వివాహ సందర్భంలో, ఉత్సవాల సందర్భాల్లో నాట్య, సంగీత పోటీలు నిర్వహించబడ్డాయి. నాట్య, నృత్యాలనే వృత్తిగా ఎంచుకొన్న స్త్రీలు, రాజులను మెప్పించి, బహుమానాలను పొందేవారు. అంతఃపుర స్త్రీలు చిత్రలేఖనంలో ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. నివాసపు కుడ్యాలపై, రామాయణ, మహాభారతంలోని ముఖ్య ఘట్టాలను చిత్రీకరించేవారు.

ఆనాటి దేవదాసీలు దైవ విగ్రహం ముందు నిత్యం నాట్యమాడి, పాడేవారు. జాతరల సంద ర్భంలో విగ్రహాల ఊరేగింపులో ముందుండి, ఆడి పాడేవారు. వేశ్యలు మాత్రం తమ వద్దకు వచ్చిన పురుషులను, సాహిత్యపరమైన సంభాషణలతో, పాటలతో, వీణావాదనలతో, లేదా పాచికలాడియో మెప్పించేవారు. వీరి గృహాలు శృంగార సంబంధమైన చిత్తరువులతో నిండి ఉన్నాయి.

విజయనగర రాజ్యంలో స్త్రీలు ఉన్నత స్థాయికి చెందిన రచనలను చేశారు. గంగాదేవి సంస్కృ తంలో రాసిన **మధురా విజయం,** తిరుమలాంబ రచించిన **వరదాంబికా పరిణయం** పేర్కొనదగినవి. కాని, ఢిల్లీ సల్తనత్ కాలంలో పేర్కొనదగ్గ స్త్రీ విద్వాంసులు వెలుగులోకి రాలేదు.

BRAOU

7.5 : సంగ్రహంగా

మధ్యయుగ భారతదేశ కుటుంబ వ్యవస్థలో, కుటుంబాలు రెండు రకాలుగా ఉన్నాయి: 1) ఉమ్మడి కుటుంబాలు ; 2) వ్యష్టి కుటుంబాలు. కొన్ని వర్గాల్లో మాతృస్వామిక, మరికొన్ని వర్గాల్లో పితృస్వామిక కుటుంబాలు నెలకొన్నాయి.

తండ్రి ఆస్తిని పంచుకోవటానికి కుమారులకు హక్కు ఉండేది. తండ్రి చేసిన అప్పులను తీర్చాల్సిన బాధ్యత కూడా వారిదే. హిందూ సమాజంలో వారసత్వపు హక్కు ఉంది. కాని, ముస్లిం సిద్ధాంతాల ప్రకారం, వారసత్వపు హక్కులు, బరువుబాధ్యతలకు తావు లేదు. బలవంతుడిదే రాజ్యం అనేది వారి సిద్ధాంతం.

భారతదేశంలో హిందూ, ముస్లిం సమాజాల్లో వ్యక్తులు తమ పిల్లల వివాహాలను చాల హంగామాగా, వైభవంగా చేసేవారు. మధ్యయుగపు వివాహ వ్యవస్థలో వరకట్నం, బాల్య వివాహాలు, బహు భార్యత్వం, సతి, వితంతు పునర్వివాహం ప్రోత్సహించబడకపోవటం వంటి దురాచారాలు ప్రబలినాయి.

ప్రాచీన కాలంలో కంటే, మధ్యయుగంలో స్త్రీ స్థానం బాగా దిగజారింది. ఆడ సంతాన ఏవగింపు పెరిగింది. స్త్రీ విద్యపట్ల నిర్లక్ష్యం ఏర్పడ్డది. కుటుంబంలో స్త్రీ భార్యగా, తల్లిగా తన కర్తవ్యాలను నిర్వహిస్తూ, కుటుంబ పేరుప్రతిష్ఠలను కాపాడుతూ, కీలక పాత్రను నిర్వహించింది.

మధ్యయుగంలో దేవదాసీ పద్ధతి భారతదేశ మంతటా వ్యాపించింది. ఈ వ్యవస్థ సమాజంలో నైతిక విలువలను దిగజార్చింది.

తండ్రి ఆస్తిపై కుమారులకే వారసత్వపు హక్కు ఉండేది. అయితే, మధ్యయుగంలో రజియా సుల్తానా, రుద్రమదేవి ఈ హక్కును పొందటమేకాక, రాజ్యానికి వారసులై, రాజ్యాలేలినారు. హిందూ స్మృతులలో స్త్రీ ధనం గూర్చిన వివరాలున్నాయి.

సామాజిక, సాంస్కృతిక రంగాల్లో స్త్రీలు ప్రముఖమైన పాత్రను నిర్వహించారు.

BRAOU

7.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. ఢిల్లీ సల్తనత్ కాలం నాటి కుటుంబ వ్యవస్థను పరిశీలించండి.
2. మధ్యయుగ భారతదేశంలో వివాహ వ్యవస్థలోని దురాచారాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
3. మధ్యయుగంలో స్త్రీ స్థానం దిగజారటానికి గల కారణాలను చర్చించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. పైతృక కుటుంబాలను గూర్చి తెలపండి.

2. మధ్యయుగ సమాజంలోని వివాహ ఆచారాలు, నియమాలను పేర్కొనండి.

3. మధ్యయుగ కుటుంబంలో స్త్రీ స్థానాన్ని పరిశీలించండి.

4. మధ్యయుగపు స్త్రీల ఆర్థిక హోదాను తెల్పండి.

7.7 : ఉపయుక్త గ్రంథాలు

Chopra P.N., Puri B.N., Das M.N. : **A Social, Cultural and Economic History of India, Vol. II,** Medieval India

Iswari Prasad : **History of Medieval India**

Luniya, B.N. **Evolution of Indian Culture** [From the earliest times to the present day]

Majumdar R.C. (ed) : **The Delhi Sultanate, Vol.VI.,** Bharatiya Vidya Bhavan Series.

Ojha, P.N. : **Aspects of Medieval Indian Society and Culture**

డా. పి. రామలక్ష్మి : **భారతదేశ సామాజిక, ఆర్థిక చరిత్ర (క్రీ.శ. 1000-1707)** తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్.

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

BRAOU

భాగం-8 : భక్తి ఉద్యమకారుల బోధనలు : ప్రభావం

విషయక్రమం

8.0 : లక్ష్యాలు

8.1 : పరిచయం

8.2 : భక్తి ఉద్యమ కారణాలు

8.3 : భక్తి ఉద్యమ లక్షణాలు

8.4 : భక్తి ఉద్యమాభివృద్ధి

8.4.1 : రామానందుని బోధనలు

8.4.2 : కబీర్ బోధనలు

8.4.3 : నానక్ బోధనలు

8.4.4 : చైతన్యుని బోధనలు

8.5 : ఇతర భక్తి ప్రబోధకులు : వారి బోధనలు

8.6 : సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమకారుల ప్రభావం

8.7 : సంగ్రహంగా

8.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

8.9 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

8.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం వల్ల, ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.

* మధ్యయుగ భక్తి ఉద్యమ కారణాలు, లక్షణాలు;
* భక్తి ఉద్యమ ముఖ్య ప్రబోధకులైన రామానందుడు, కబీర్, నానక్, చైతన్యుని బోధనలు;
* సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమ నాయకుల బోధనల ప్రభావం.

8.1 : పరిచయం

ఢిల్లీ సుల్తానుల యుగంలో ముమ్మరంగా కొనసాగిన భక్తి ఉద్యమం, హిందూ సమాజోద్ధరణను భక్తిమార్గం ద్వారా గాంచటానికి ప్రయత్నించింది. అందువల్ల, ఈ ఉద్యమంలో భక్తి ప్రాబల్యం వహించింది.

'భక్తి' అనే పదం 'బజ్' అనే మూలం నుండి వచ్చింది. 'బజ్' కు సేవ, ఉపాసన, ప్రేమ, పూజ ఇత్యాది అర్థాలున్నాయి. భగవంతుని పట్ల గల నిరంతర, అసామాన్య ప్రేమే భక్తి. భక్తి మార్గం భారతీయులకు కొత్త కాదు. వాస్తవానికి హిందూ మతంలో అతి ప్రాచీన కాలం నుండి, ముఖ్యంగా ఉపనిషత్తుల్లో కనిపిస్తుంది. అయితే, ఒక సిద్ధాంతంగా భగవద్గీతలో, భాగవత పురాణంలో ప్రథమంగా ప్రబోధించబడ్డది. మధ్యయుగ భక్తి ఉద్యమానికి ఈ రెండు గ్రంథాలు ముఖ్య ఆధారాలయ్యాయి.

క్రీ.శ. 8, 9, 10 శతాబ్దాల మధ్యకాలంలో దక్షిణాదిన వైష్ణవ [ఆళ్వార్లు], శైవ [నాయనార్లు] మతాలు రెండూ భక్తిని ప్రబోధించాయి. వీరు కుల, వర్ణ విచక్షణను ఖండించారు. వీరు భగవంతుని గుణగణాలను కీర్తిస్తూ, తాము పొందిన మధురానుభూతిని అందరికి పంచిపెట్టాలనే ఉత్సుకతో, పరమేశ్వరుని పట్ల ప్రేమను, భక్తిని పెంచుకోవాలని ప్రోత్సహించారు. చిత్తశుద్ధి, సచ్ఛీలం భగవదనుగ్రహానికి ఆవశ్యకమని వీరి భావన. వీరి బోధనలు తర్వాతి కాలంలో, రామానుజుని విశిష్టాద్వైత మత స్థాపనకు ఆధారభూతమయ్యాయి.

మహమ్మదీయుల పాలన భారతదేశంలో ప్రారంభమయ్యే నాటికి, భారతీయులు హిందువులుగా, బౌద్ధులుగా, జైనులుగా విభాగమై ఉన్నారు. బౌద్ధం క్షీణించి, జైన మతం ఆదరణను కోల్పోవు సమయాన, హిందూ మతంలోని వైష్ణవం, శైవం, తమ విభిన్న శాఖలతో విస్తరిల్లాయి. త్రిమతాచార్యులని ప్రసిద్ధులైన శంకర, రామానుజ, మధ్వాచార్యులు, తమ సిద్ధాంతాలను ప్రచారం చేసి, హిందూ మతాన్ని సంపన్నం చేశారు. అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన శంకరాచార్యులు (క్రీ.శ. 788-820), శైవ వేదాంతులలో అఖండ కీర్తిని పొందినాడు. ఇతడు 'బ్రహ్మ సత్యం, జగన్మిథ్య [మాయ]' అని చెప్పాడు. జీవాత్మ పరమాత్మలో ఐక్యం కావడమే మోక్షమని, జ్ఞానమే మోక్షానికి ముఖ్య మార్గమని బోధించాడు. శంకరుని అద్వైతంలోని జ్ఞాన మార్గాన్ని అవగాహన చేసుకోవడం, సామాన్య ప్రజలకు సాధ్యం కాదు. కనక, ఈ వాదాన్ని ఖండించి, రామానుజాచార్యులు, [క్రీ.శ. 1037-1177] విశిష్టాద్వైత మార్గాన్ని ప్రబోధించాడు. ఆత్మ, పరమాత్మ ఒక్కటేనని శంకరుడు అంటే, ఆత్మ విలక్షణమై, పరమాత్మలో సమాహారమై [మిళితమై] ఉంటుందని, రామానుజుడన్నాడు. ఇతడు భక్తి మార్గాన్ని ప్రబోధించాడు. మోక్షానికి విష్ణు భక్తే సాధనమని తెలిపాడు. రామానుజుడు క్రింది వర్ణాల్లో ప్రపత్తి భావాన్ని ప్రబోధించాడు. ఆ తరవాత మధ్వాచార్యులు [క్రీ.శ. 1198-1275], భక్తి ద్వారా జ్ఞానాన్ని సాధించిన వానికి మోక్షప్రాప్తి కలుగుతుందని. జీవాత్మ పరమాత్మలు వేరని బోధించాడు. రామానుజాచార్యుని సమకాలికుడైన నింబార్కుడు, ద్వైత, అద్వైత సిద్ధాంతాలకు సమన్వయాన్ని సాధిస్తూ, భేదాభేద సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. వీరి బోధనల వల్ల, హిందూ మతంలో భక్తి మార్గానికి ప్రాచుర్యం కలిగింది.

8.2 : భక్తి ఉద్యమ కారణాలు

మధ్యయుగ భారతదేశం లోని భక్తి ఉద్యమం విశిష్టమైంది. హైందవ మతం లోని కర్మకాండకు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభవించిన జైన, బౌద్ధ మతాల వలె, భక్తి ఉద్యమం కూడా ఒక సంస్కరణోద్యమం. ఈ ఉద్యమానికి గల కారణాలను క్రింది విధంగా పేర్కొనొచ్చు.

1) హిందువులు, ముస్లింలు చాల కాలం కలిసి ఉన్నందున, మత విషయంలో ఇరువురు ఒకరి నొకరు ప్రభావితం చేసుకొన్నారు. ఇస్లాం మతం సర్వమానవ సౌభ్రాతృత్వం అనే సందేశాన్ని అందించి, సమతను సమాజంలో ప్రవేశపెట్టి, కుల వ్యవస్థ, అస్పృశ్యతను ఖండించి, విగ్రహారాధనను

BRAOU

జీవితాన్ని అంకితం చేశాడు. ఈ యుగంలోని మత గురువులందరిలోకి కబీర్, నానక్‌లు విశిష్టమైన స్థానా న్నాక్రమించారు. వీరిద్దరూ వర్ణవ్యత్యాసాలను, బహుదేవతారాధనను ఖండించి, హిందూ-ముస్లిం సామరస్యానికి పాటుపడ్డారు. భక్తి ఉద్యమకారుల బోధనల గూర్చి, ఇపుడు మనం విపులంగా తెలుసుకొందాం.

8.4.1 : రామానందుని బోధనలు

వైష్ణవ మత ప్రచారకుల్లో అగ్రగణ్యుడు రామానందుడు. ఇతడు బ్రాహ్మణుడు. అలహాబాద్ ఇతని జన్మ స్థలం. రామానందుని జీవిత కాలాన్ని గూర్చి చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం లేదు. ఆర్. జి. భండార్కర్ అనే చరిత్రకారుడు, రామానందుడు క్రీ.శ. 1299-1300 ప్రాంతంలో జన్మించి, 1411 వరకు జీవించాడని పేర్కొన్నాడు. కాని, రామానందునికి శిష్యుడైన కబీర్, ఢిల్లీ నేలిన సికిందర్ లోడి [క్రీ.శ. 1489 - 1517]కి సమకాలికుడన్న వాదాన్నంగీకరిస్తే, భండార్కర్ పండితుడు నిర్ణయించిన కాలం తప్పాతుంది. ఏది ఏమైనప్పటికీ, మధ్యయుగపు భక్తి ప్రబోధకుల్లో ప్రముఖుడైన వాడు రామానందుడు. ఇతడు తొలుత వారణాసిలో అద్వైత తత్వాన్ని అభ్యసించాడు. అటు పిమ్మట రామానుజాచార్యులచే బోధించబడ్డ విశిష్టాద్వైతాన్ని, అతని శిష్యుల్లో ఒకడైన రాఘవానందుని వద్ద నేర్చుకొన్నాడు. వైష్ణవ భక్తునిగా మారాడు.

రామానందుడు మిక్కిలి ధైర్య సాహసాలతో వైష్ణవ మత సంస్కరణకు పూనుకొన్నాడు. కుల, మత భేదాలను ఖండించి, సమాజంలో సమతా భావ వ్యాప్తికి గొప్ప కృషి చేశాడు. బ్రాహ్మణులకు, నిమ్న కులాలవారికి ఎటువంటి భేదం లేదని, అందరూ సమానమేనని ఎలుగెత్తి చాటాడు. ఇతడు జన్మతః బ్రాహ్మణుడైనప్పటికీ, వైష్ణవులైన క్రింది వర్ణాల వారితో సహపంక్తి భోజనాన్ని చేసేవాడు. కులాచార తీవ్రతను సడలించి, అన్ని వర్ణాల వారికి గురూపదేశం చేశాడు.

రామానందుడు కొంత కాలం సనాతన వైష్ణవులు ఆచరించే ఆచారాలను, నియమాలను ప్రశ్నించాడు. (ఉదా:- ఎవరికి కనబడకుండా భోజనం సేవించుట). ఆ తర్వాత, ప్రేమ, భక్తి, సిద్ధాంతాలు పరమ సాధనంగా కల ఒక క్రొత్త వైష్ణవ శాఖను నెలకొల్పాడు. రాధాకృష్ణుల ఆరాధన భక్త సమాజాలను ఎంతగా నైతికంగా పతనం చేసిందో గుర్తించిన రామానందుడు, రాధాకృష్ణుల ఆరాధనను ఖండించి, దాని స్థానంలో సీతారాముల భక్తిని ప్రవేశపెట్టాడు. రాముని భక్తుల్లో సాంఘిక, నైతిక ధర్మాలను విడనాడినవారు అరుదు. శ్రీరాముడు ఆదర్శ పురుషుడు. సీతాదేవి మాతృమూర్తి. మహాసాధ్వి. ఆవిడ శ్రీరాముని సహధర్మచారిణి. అట్టి పుణ్యదంపతులను భక్తితో ఆరాధించడం కళ్యాణప్రద మని చెప్పాడు. శ్రీరాముడు కేంద్రంగా ఉన్న వైష్ణవ శాఖను స్థాపించిన ఘనత, రామానందుడికి దక్కుతుంది. ఇతడు వారణాసిలోనే చాల కాలం జీవించి, బోధనలు చేశాడు.

రామానందుడు కుల, మత భేదాలు మానవుల సృష్టి అని, అవి తాత్కాలికమని, వాటిని త్యజించనిదే సమాజ ప్రగతి సాధ్యపడదని బోధించాడు. కబీర్, తులసీదాస్‌లు రామానందుని అనుచరులు. ఇతడు తన బోధనలను సంస్కృత భాషలోనేకాక, దేశీయ భాషల్లో కూడా ప్రచారం చేశాడు. దేశ భాషల్లో జరిగిన బోధనలు ప్రజలకు సులువుగా అర్థమయ్యాయి. ఆచరణయోగ్యమయ్యాయి. రామానందుని మరో ఘన కార్య మేమంటే, స్త్రీలకు కూడా తన బోధనలు చేసి, శిష్యురాళ్లగా చేర్చుకోవడం. ఇట్లు రామానందుడు సమాజంలో తక్కువ కులాలకు చెందిన వారిని శిష్యులుగా చేర్చుకొని, స్త్రీలకు సమాన స్థానాన్ని కల్పించి, విప్లవాత్మక సంస్కరణలను చేశాడు. సంప్రదాయం

BRAOU

వ్యతిరేకించి, ఏకేశ్వరోపాసనను ప్రబోధించింది. ఈ విధమైన ఇస్లాం ఆదర్శాలు, హిందూ మత సూత్రాలకు సవాలుగా ఎదురయ్యాయి. అంతే కాక, హిందువులను ఆలోచనాపరులను గావించినాయి.

2) హిందూ మతంలోని బహు దేవతారాధన, అర్థరహిత కర్మకాండలు, వర్ణవ్యత్యాసాలు మొదలైన లోపాల వల్ల, తమ మతం నీరసించి పరాజయం పొందిందని హిందువులు గ్రహించారు. అందువల్ల, భక్తి ద్వారా హిందూ మత సంస్కరణకు వారు పూనుకొన్నారు.

3) అగ్రవర్ణాలవారు చిన్న చూపు చూస్తున్న నిమ్న వర్ణాలవారు, సాంఘిక గౌరవాన్ని పొందాలనే ఆశతో, అసంఖ్యాకంగా ఇస్లాం మతాన్ని స్వీకరించారు. దీన్ని అరికట్టటానికి హిందువులు తమ మతాన్ని సంస్కరించాల్సొచ్చింది. దీని ఫలితమే, భక్తి ఉద్యమం.

4) తన సులభమైన సిద్ధాంతాలతో, ప్రజాస్వామ్య విధానాలతో, కర్మకాండ రహితంగా ఉన్న ఇస్లాం మతం, భారతదేశంలో నానాటికి బలపడుతూ వచ్చింది. ఇది హిందూ మత నాయకులకు పెద్ద సవాల్. అందుకే, సంస్కర్తలు హిందూ మతాన్ని సంస్కరించి, అది సామాన్య మానవులకు కూడా అందుబాటులో ఉండేట్లు చేశారు. వాస్తవానికి మధ్యయుగపు భక్తి ఉద్యమం, ఇస్లాంను ఎదుర్కోవటానికి, ఉద్దేశించబడ్డది. ఆశించిన మార్పును భక్తి ఉద్యమం చాల వరకు తెచ్చింది.

8.3 : భక్తి ఉద్యమ లక్షణాలు

మధ్యయుగంలో కొనసాగిన భక్తి ఉద్యమం, కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకొంది. అందులో కొన్ని సామాన్య లక్షణాలు, ప్రతి ఉద్యమ నాయకుని బోధనల్లో కనిపిస్తాయి. అవి:

1) భక్తి ఉద్యమనాయకులందరూ కుల, వర్ణ భేదాలను ఖండించారు.

2) మత కర్మకాండను, విగ్రహారాధనను, తీర్థయాత్రలను నిరసించారు.

3) మానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించారు.

4) క్రింది వర్ణాల వారిలో కూడా, భక్తిని ప్రబోధించారు.

5) ఈ ఉద్యమాన్ని చేపట్టిన నాయకులందరూ, మత బోధనలను ప్రాంతీయ భాషల్లో ప్రచారం చేశారు.

6) హిందూ-ముస్లింల సఖ్యత కోసం పాటుపడ్డారు. ఈ రెండు మతాల మధ్యగల అపోహాన్ని తగ్గించి, వారి మధ్య సన్నిహితత్వాన్ని అభివృద్ధిపర్చటానికి ప్రయత్నించారు.

7) సర్వమానవ సమానత్వాన్ని చాటిచెప్పి, సమాజంలోని పెచ్చుతగ్గులను తొలగించటానికి కృషి చేశారు.

8.4 : భక్తి ఉద్యమాభివృద్ధి

మధ్య యుగారంభంలో భక్తి సిద్ధాంత బోధకుడైన రామానుజుని గురించి, లోగడ చదివాం. అతని తరవాత భక్తి మార్గాన్ని కింది వర్ణాలలో ప్రచారం చేసినవాడు, రామానందుడు. ఇతని శిష్యులాలు మీరాబాయి. ఈమె కృష్ణ భక్తిని ప్రబోధించింది. వల్లభాచార్యుడు కూడా కృష్ణభక్తినే బోధించాడు. భక్తిమార్గ ప్రబోధకుల్లో అగ్రగణ్యుడు చైతన్యుడు. ఇతడు రాధాకృష్ణుల ప్రేమతత్వాన్ని బోధించటానికి

BRAOU

ప్రకారం ఇతని తొలి పన్నెండుగురు శిష్యులు - అసనంద, సురాసురనంద, సుఖనంద, పరమానంద, మహానంద, పీప [రాజపుత్ర నాయకుడు], కబీర్, భావానంద, సేన [మంగలి], ధన [జాట్ రైతు], శ్రీఆనంద, రవిదాస్ [మోచి]. వైన పేర్కొన్న పన్నెండు మంది శిష్యులందరూ రామానందునిచే ఉపదేశింపబడ్డారో, లేక అతని ఆదర్శాలకు, ప్రబోధాలకు ఆకర్షితులై, అతని మరణానంతరం అనుచరులయ్యారనేది సందేహాస్పదమైన విషయం. తక్కువ కులాలవారిపై తొలి వైష్ణవ ప్రబోధకులు కొంత వరకు కరుణ, దయ చూపినప్పటికీ, వాటిని ఆచరణలో పెట్టి, వారికి అగ్ర కులాలతో సమాన హోదా కల్పించే ప్రయత్నం చేసిన ఘనత, కేవలం రామానందునికే దక్కుతుంది. రామానందుడు తన బోధనలకు ఆధారాలను తనకు ముందు విరాజిల్లిన ఎన్నో శాఖల నుండి గ్రహించాడు. ఇతని అనుచరులు ఇతని భావాలను, బోధనలను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఇతని పన్నెండు మంది శిష్యుల్లో రవిదాస్ అత్యున్నత స్థానాన్నాక్రమించాడు. అతని ఘనమైన ఆధ్యాత్మిక జీవితం, పవిత్ర హృదయం బహు ప్రశంసనీయమైనాయి. చిత్తోర్ రాజ్యపు సిశోదియా రాజ వంశానికి చెందిన 'ఝాలీ' [Jhali], మీరాబాయి (ఇద్దరు రాణుల)కు గురువు, రామానందుడు. ఇతని మత భావాలు, కబీర్ మత భావాలు ఒకే పంథాలో నడిచాయి.

ప్రాంతీయ భాషల ప్రగతిలో కూడా రామానందుడు, అతని అనుచరులు స్వర్ణ యుగాన్ని తలపింప చేశారు. మధురమైన భక్తి గీతాలను కూర్చి, అన్ని తరగతులవారికి రాము భక్తిని బోధించాడు. ఉత్తర భారతదేశంలోని సామాన్య ప్రజానీకాన్ని రామ భక్తితో ఉర్రూతలూగించాడు. ప్రజలను కర్మకాండలలోని కష్టాల నుండి తప్పించి, జ్ఞాన మార్గ సూక్ష్మాల నుండి కాపాడి, అందరికి అర్థమయ్యే భాషల్లో , భక్తి మార్గం ద్వారా మోక్ష సాధనకు దారి చూపినవాడు, రామానందుడు. హృదయ నిర్మలత, నిర్మల భక్తి, ఉన్నత భావాలు ఉన్న వారందరికీ, మోక్ష సాధన సులభతరమని చెప్పాడు.

ఆనాటికే భారతదేశంలో మహమ్మదీయుల పాలన ప్రారంభమై, ఇస్లాం కూడా వ్యాప్తి చెందడం వల్ల, రామానందుడు అప్పటి సమాజానికి పరమత సహనం, సహజీవనం అత్యంతావశ్యకమని గుర్తించి. సంఘసంస్కరణల భావాలను, సమైక్యతా సిద్ధాంతాలను భక్తి ఉద్యమానికి జోడించి, ప్రచారం చేశాడు. ఉత్తర భారతదేశంలో ముస్లిం అధికారం స్థిరపడటంతో వైరాగ్యానికి లోనైన హిందూ ప్రజానీకాన్ని ఇతడు ప్రబోధించిన వైష్ణవ ప్రపత్తి, ఆదరణీయమైనదని కొందరి పండితుల అభిప్రాయం.

రామానందుని అనుచరులను రెండు వర్గాలుగా విభజింపొచ్చు. వారే: 1) సనాతన వాదులు 2) విప్లవ వాదులు. మొదటి వర్గానికి చెందిన వాడు తులసీదాస్. రెండో వర్గానికి చెందినవాడు కబీర్. మొదటి వర్గపువారు సనాతన ఆచారాలను, ధర్మాలను, పద్ధతులను అనుసరించారు. రెండో వర్గంవారు హిందూ - ముస్లింల ఐక్యతకు కృషిచేశారు.

8.4.2 : కబీర్ బోధనలు

రామానందుని శిష్యుల్లో ప్రముఖుడు, కబీర్. లోడి వంశానికి చెందిన సికందర్ లోడీకి సమకాలికుడు. కబీర్ క్రీ.శ. 1455లో జన్మించాడు. ఇతని తల్లిదండ్రుల గురించి స్పష్టంగా తెలియదు. ఈ విషయంలో చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం లేదు. ప్రచారంలో ఉన్న కథల ప్రకారం, అతడొక బ్రాహ్మణ వితంతువు కన్న పసివాడు. ఆ బాలుని చేరదీసి, పెంచిన దంపతులు నీరు, నీమ. వారిది నేత పని. ముస్లింలైన నీరు, నీమ దంపతులు ఇతర మతానికి చెందిన కబీర్‌ను ఎంతో ప్రేమతో పెంచారు. కబీర్‌కు యుక్తవయస్సు రాగానే, పెండ్లి జరిపించారు. కాని, సమాజంలోని పరిస్థితులు

BRAOU

ఆతని సంసారిక జీవితంలో విప్లవాన్ని తెచ్చాయి. మతం పేర జరుగుతున్న అన్యాయాలను, హింసను అతడు ఖండించాడు.

నిర్గుణ పంథాకు చెందిన వాడు కబీర్. బ్రహ్మ, మాయ, భావాలలో నమ్మకం ఉన్నవాడు. సూఫీ సన్యాసుల మార్మిక భావాలను గ్రహించాడు. తన గురువు రామానందుని నుండి అహింస, నైతిక విలువలు, భక్తి ప్రపత్తిని గ్రహించాడు. సొంత సాధన, ధ్యానం ద్వారా ఏర్పర్చుకొన్న ఆధ్యాత్మిక భావాలే కాక, ఇతరుల నుండి విన్న వాటిని కూడా కలుపుకొని, బోధించాడు. కబీర్ బోధనలను 'రమైణీస్' 'సబీస్', 'సబద్' లుగా విభజించి, మొత్తాన్ని కలిపి, 'బిజక్' అంటారు. కబీర్ విమర్శలు సూటిగా, ఘాటుగా ఉంటాయి. అతడు ఉపయోగించిన పదాలు నాగరికంగా లేకపోయినా, అర్థ గాంభీర్యాన్ని కల్గి ఉంటాయి. రక రకాల పేర్లతో పిలవబడినా-అల్లా, రహీమ్, ఖుదా, బ్రహ్మ-దేవుడొక్కడే అనేది కబీర్ నిశ్చితాభిప్రాయం. బ్రాహ్మణుడు, తురుష్కుడు ఒకే మట్టితో చేసిన వేరు వేరు పాత్రలు. రాముడు, రహీమ్ ఒక్కడే అనేది, అతని బోధనల సారం. కబీర్ అభిప్రాయం ప్రకారం, సత్యానికి రూపం లేదు. కాని, అతడే విశ్వమంతటికి యజమాని. అతని కరుణ పొందడం ద్వారా, ముక్తిని పొందొచ్చు.

కబీర్ భక్తి భావం నిర్మలంగా ఉండాలంటాడు. భగవన్నామస్మరణకు జపమాల అవసరం లేదు. మానసికంగానే పదలక స్మరించాలి. భగవంతున్ని తనలోనే వెదుక్కోవాలి. విగ్రరాధనగాని, మసీదుల్లో ప్రార్థనలు గాని అవసరం లేదు. దేవునిలో భయభక్తులు, నైతిక ప్రవర్తన, అందరిలో సోదరప్రేమ - ఇవే అందరికి కావాల్సినవి. సూఫీలు నాట్యానికి, సంగీతానికి ఇచ్చే ప్రాధాన్యతను విస్మరించి, హృదయ నాదాన్ని వినమని కోరాడు. హిందూ - ముస్లిం ఐక్యత కోసం పాటుపడ్డాడు. ముల్లాలను, పండితులను అజ్ఞానులుగా, అమాయకులుగా, గర్విష్టులుగా, దారి తప్పిన వారిగా వర్ణించి, వారిని నిజాన్ని ఒప్పుకోమంటాడు. కుల వ్యవస్థను ఖండించాడు. శాస్త్రజ్ఞానానికి అతడు విలువ నివ్వలేదు. హిందువులు, ముస్లింలు ఎక్కువ మంది అతని అనుచరులయ్యారు. కబీర్ పంథాలలో అత్యధిక సంఖ్యాకులు, విద్యలేని వారైనందువల్ల, తక్కువ కులాల వారైనందువల్ల, తగినంత గౌరవం సంపాదించలేకపోయారు.

కబీర్ భక్తిని పరమాత్మ సాధనంగా ఎంచాడు. పరమాత్మను ఆయన సమస్త నామాలతో భజించాడు. కాని, అన్నింటిలో రామ నామం కబీర్‌కు విశేష ప్రీతిపాత్రం. 'రామ' శబ్దాన్ని కబీర్ మంత్రంగా గ్రహించాడు. ఫలితంగా, అతడు ఇస్లాం మత గురువులచే అవమానాలు, ఈర్ష్యను ఎదుర్కొన్నాడు. ఢిల్లీ సుల్తాన్ సికందర్ లోడి చేతిలో అనేక బాధల ననుభవించాడని ఒక వదంతి ఉంది. కబీర్ దృష్టిలో రాముడు వేదాల కతీతుడై, త్రిలోకాలకు విలక్షణమైన కేవల పరమాత్మ తత్వం.

కబీర్ సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషల్లో తన బోధనలను సాగించాడు. హిందూ, ముస్లిం మతాలలో ఒకే పరమసత్యమున్నదని నమ్మి, దాన్ని ప్రజలకు నచ్చచెప్పటానికి ప్రయత్నించిన మధ్యయుగ భక్తి ప్రబోధకుల్లో, కబీర్ అగ్రగణ్యుడు. కబీర్ సుప్రసిద్ధ రచనైన **'బిజక్'**ను కబీర్ చెప్తుండగా, అతని శిష్యుడైన భగవాన్ దాస్ రాశాడని సంప్రదాయం చెప్తూంది. కబీర్ **'బిజక్'**లో ఉన్నటువంటి అనేక ప్రవచనాలు, శిక్కుల పవిత్ర గ్రంథమైన ఆదిగ్రంథ్‌లో కబీర్ పేర ఆపాదించబడ్డ ప్రవచనాలకు, సమ పోలిక ఉంది. కబీర్ దోహాలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. కబీర్ బోధనలలోని కొన్ని అంశాలను క్రింది విధంగా పేర్కొనొచ్చు.

BRAOU

1. సంస్కృత భాష బావి లోని నీరు వంటిది. కాని, సామాన్య ప్రజల భాష ప్రవహిస్తున్న సరస్సు వంటిది.

2. రాయిని పూజించడం ద్వారా ఒకరు భగవంతుని కనుగొంటే [దర్శిస్తే], నేను పర్వతాన్నే ఆరాధించటానికి సిద్ధంగా ఉన్నాను.

3. గంగలో స్నానం చేయడం ద్వారా ఒకరు ముక్తిని పొందితే, కప్పలు ప్రతి రోజు ఎన్ని సార్లు నీటిలో మునుగుతూ, తేలుతూ ఉంటాయి. కనక, ముక్తిని పొందటానికి వాటికి ఎక్కువ అర్హత ఉంటుంది.

4. తలగొరిగించుకోవడం, గడ్డాలు తీసివేయడం వల్ల ముక్తి లభిస్తే, ఒక గొఱ్ఱె మానవుల కంటే ఎక్కువ సార్లు ముక్తిని పొందుతుంది.

5. దిగంబరత్వంతో సంచారం చేసి, హరిని పొందగల్గితే, అడవిలో ఉండే ప్రతి జింక మోక్షానికి అర్హమైనదే.

6. మోస బుద్ధితో, అపవిత్రమైన హృదయంతో, కాబావైపు నడిస్తే, మక్కాను సందర్శిస్తే, వచ్చే ప్రయోజనం ఏమిటి?

7. రాముడు, ఖుదా, శక్తి, శివుడు అందరూ ఒక్కరే. వేదాలు, పురాణాలు, కొరాన్ అన్నీ ఒకే నీతిని బోధిస్తాయి. వీటిని భక్తితో చదవటానికి అందరూ అర్హులే.

8. జీవితం ఎంతో విలువైంది. సత్కార్యాలను చేయాలి. అంతేకాని, దాన్ని వ్యర్థం చేయరాదు. భగవంతుణ్ణి శరణుజొచ్చాలి. అతడు నీ హృదయంలోనే ఉన్నాడు. అతన్ని గూర్చి తీర్థస్థానాల్లో, మత గ్రంథాల్లో, యజ్ఞాల్లో ఎందుకు వెతుకుతావు?

9. సత్యమే స్వాభావికమైంది. సత్యమే మాట్లాడాలి. నీ హృదయంలో తప్ప సత్యం మరెక్కడా లేదు. తీర్థయాత్రలు చేయడంవల్ల, ప్రయాణాలు, ఉపవాసాలు చేయడం వల్ల, మత కర్మలు చేయటం వల్ల, సత్యాన్ని వెదకలేరు. ప్రేమ ద్వారా ద్వేషాన్ని జయించండి. మానవులకు ప్రేమను పంచండి.

10. సన్యాసులారా, చూడండి, ఈ లోకం ఏవిధంగా పిచ్చిదైపోయిందో! నేను వారికి సత్యాన్ని చెప్పితే, వారు నన్ను వెంటాడి కొడతారు. ప్రపంచం నేడు అసత్యాన్నే నమ్ముతుంది. మానవులు అంతా ఒక్కటే. రాముడు గొప్ప అని హిందువులు, రహీం గొప్ప అని ముస్లింలు కొట్లాడుకొంటున్నారు. దీని కంతటికి, మానవుల మూర్ఖత్వమే ప్రధాన కారణం.

11. కబీర్ అభిప్రాయానుసారం 'భజన' [bhajan], లేదా భక్తి గీతాలు (devotional songs), పూజ ద్వారా వ్యక్తి మోక్షాన్ని పొందొచ్చు. దీనికిగాను, అతని హృదయం, మోసం, మాయ, కపటం, అవిధేయత, అవినీతి, బాహ్యాడంబరాల నుండి స్వేచ్ఛగా ఉండాలి. కబీర్ బోధనలు మార్మిక వాదాన్ని సంపూర్ణంగా నింపుకొని, సూఫీ సన్యాసి కవుల ప్రభావాన్ని అధిగమిస్తాయి.

కబీర్ శిష్యులను 'కబీర్ పంథి' అంటారు. కబీర్ మృతి అనంతరం, శిష్యులతని మృత దేహ స్థానంలో పూల రాశిని చూసినారని, అందులో హిందువులు సగం తీసుకొని, వారణాసిలో దహన సంస్కారం చేశారని, మిగిలిన పూలను ముస్లింలు గోరక్‌పూర్‌లో సమాధి చేశారని చెప్తారు.

B.RAO.U

కబీర్ మరణానంతరం, అతని శిష్యులు కబీర్ కొడుకైన కమల్‌ను కలిసి, ఒక ప్రత్యేక శాఖను స్థాపించమని కోరగా, అతడు "నా తండ్రి జీవించినంత కాలం అన్ని రకాల శాఖల విభేదాలకు బలి అయ్యాడు; నాతండ్రికి ఏమీ కాకుండా, నేను ఎట్లు అతని విశ్వాసాన్ని, నమ్మకాన్ని, ధర్మాన్ని ధ్వంసం చేయగలను"? అని ఎదురు ప్రశ్నించాడు. కొన్ని 'కబీర్ పంథా' శాఖలు వెలిశాయి. కబీర్ ముస్లిం శిష్యులు [illegible] వద్ద ఆశ్రమాన్ని నెలకొల్పారు. అతని హిందూ శిష్యులు సూరత్ గోపాల్ నాయకత్వంలో, [illegible] మరొక శాఖను కొనసాగించారు. కబీర్ ఆశయాలను జీవింపచేశారు. కాని, వారి ప్రయత్నాలు సంపూర్ణ విజయాన్ని సాధించలేక పోయాయి.

8.4.3 : నానక్ బోధనలు

మధ్యయుగ భక్తి ప్రబోధకులందరిలో విశిష్ట స్థానాన్ని పొందిన వ్యక్తి, గురునానక్, లాహోర్‌కు 35 మైళ్ల దూరంలో ఉన్న, తల్వాండి గ్రామంలో, క్షత్రియ కుటుంబంలో క్రీ.శ. 1469లో జన్మించాడు. ఇతడు గొప్ప భక్తి తత్వవేత్త. చైతన్యుని సమకాలికుడు. నానక్ కబీర్ వలెనే, హిందూ- ముస్లిం వర్గాలను ఐక్యం చేయడానికి, చివరి ప్రయత్నం చేశాడు. నానక్ తండ్రి తాల్వండిలో అకౌంటెంట్. బాల్యంలో పాఠశాలకు పంపెబడిన నానక్‌కు, విద్య అబ్బలేదు. అతడు సమాజానికి, ధర్మాలకు దూరంగా, అడవుల్లో ఉండి, భగవంతుణ్ణి ధ్యానించాలని భావించాడు. నానక్ తండ్రి తన కొడుకును కూడా తనలాగే అకౌంటెంట్ చెయ్యాలని తలంచి, పర్షియన్‌ను నేర్పించాడు. కాని, నానక్ చాలా వరకు, తను చదివిన విద్యచే సంతృప్తి చెందలేదు. ఇది గ్రహించిన తండ్రి, బాల్యంలోనే అతడికి వివాహాన్ని జరిపించాడు. నానక్ తరుచూ హిందూ - ముస్లిం మత గ్రంథాలను చదువుతుండేవాడు. ఇతనిలో నానాటికి తాత్విక చింతన పెరిగిపోయింది. ఎంతో మంది హిందూ- ముస్లిం సన్యాసులను, పండితులను కలిసి, వారితో చర్చలు జరిపాడు. 30వ ఏట నానక్‌కు, బియాస్‌నదీ తీరాన ఉన్న సుల్తాన్‌పూర్ అనే గ్రామం వద్ద, జ్ఞానోదయమైంది. సంసారాన్ని త్యజించి, సన్యాసాన్ని స్వీకరించాడు. భారతదేశంలో విస్తృతంగా పర్యటించటమే కాక, విదేశాలను- ముఖ్యంగా శ్రీలంక, టిబెట్, బాగ్దాద్, మక్కా, మదీనాలను- కూడా సందర్శించాడు. పంజాబ్‌లోని కర్తార్‌పూర్‌లో స్థిరపడి, క్రీ.శ. 1537లో, అక్కడే మృతిచెందాడు. ఇతని బోధనలన్నీ 'ఆదిగ్రంథ్' అనే గ్రంథ రూపంలో సంకలనం చేయబడ్డాయి. ఇది, సిక్కులకు పవిత్ర ప్రామాణిక గ్రంథం.

గురునానక్ అర్థరహితమైన, మూఢ విశ్వాసాలతో, దురాచారాలతో, సాంఘిక సంక్షోభానికి గురైన పంజాబ్ ప్రజలకు, శాంతియుతమైన సహజీవనాన్ని అందించటానికి కృషిచేశాడు. ఇతర భక్తి ప్రవక్తల వలెకాక, ఇతడు తన ప్రాంత ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చాడు. నానక్ బోధనలను క్రింది విధంగా తెలుసుకోవచ్చు.

నానక్ బోధనల ముఖ్య సారం, ఏకేశ్వరోపాసన, విగ్రహారాధన ఖండన, ప్రేమ, భక్తి మార్గం, వర్ణభేద నిరసన మొదలైనవి. ఇతడు భగవంతుడొక్కడేనని, అతడు కాలాతీతుడని, స్వయంసంభూతుడని, శాశ్వతమైన వాడని, సత్యమే భగవత్ స్వరూపమని బోధించాడు. ఇతడు నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత నిచ్చాడు. కేవలం మాటలలో మతం లేదు. మానవులందరిని సమానంగా చూసినవాడే భక్తిపరుడన్నాడు. తీర్థాటన వల్లగాని, సమాధులను దర్శించడం వల్లగాని, ప్రయోజనం శూన్యం. ప్రపంచంలోని కల్మషాల మధ్య నిష్కల్మషంగా జీవించినప్పుడే, ముక్తి లభిస్తుందని అతని బోధనలలోని సారం.

BRAOU

నానక్ కర్మకాండలను, యజ్ఞయాగాలను, పూజారి వ్యవస్థను నిరసించాడు. స్వచ్ఛమైన, నిర్మలమైన, నిష్కళంకమైన మనస్సుతో భగవంతుణ్ణి సేవిస్తే, అతని కృప లభించి, మోక్ష ప్రాప్తి కలుగుతుందని బోధించాడు. భగవంతుని నామాన్ని నిరంతరం గానం చేసే గృహమే నిజమైన దేవాలయమంటాడు.

నానక్ వేదాలను, కొరాన్‌ను ప్రక్కకు పెట్టి, సర్వ మత గ్రంథాల పఠనం ద్వారా తాను పొందిన జ్ఞానాన్ని, ప్రజలకు బోధించాడు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందటానికి 'గురువు' అవసరాన్ని నానక్ గుర్తించాడు; సమర్థించాడు. కబీర్‌ను కలుసుకొని, అతడిని తన గురువుగా నానక్ అంగీకరించాడు. కబీర్ వలె ఇతడు అన్ని కులాల వారికి, విముక్తత చూపక, గురూపదేశం చేశాడు. శాస్త్రజ్ఞానమున్న నానక్, హిందూ శాస్త్రాల నుండి తీసిన సిద్ధాంతాలనే, అరబిక్, పర్షియన్ పదాలతో బోధించాడు. సంఘంలోని దురాచారాలను ఖండించినప్పుడు, సాధారణ భాషనే వాడాడు. మత మార్పిడిని ఇతడు సమర్థించ లేదు.

నానక్ సిద్ధాంతాలన్నీ స్తోత్ర రూపంలో ఉన్నాయి. వాటిని తరవాత 'ఆదిగ్రంథ్' రూపంలో పొందుపర్చారు. నానక్ తన స్తోత్రంలో ఒకచోట, ఈ క్రింది విధంగా అభిప్రాయపడ్డాడు. "భగవంతుని ద్వారం వద్ద వేలాది బ్రహ్మలు, వేలాది విష్ణువులు, వేలాది రాములు నిద్రిస్తారు. అన్ని రకాల ఆత్మ సంబంధ దేవుళ్ళపై ఒక దేవుడుంటాడు. అతడి పేరే సత్యం."

కబీర్, నానక్‌ల బోధనల్లో సారూప్యత కనిపిస్తుంది. కబీర్ బోధనల్లో ప్రతిబింబించే అంశాలు నానక్ చెప్పిన ఈ క్రింది బోధనల్లో కనిపిస్తాయి.

1. మతం అనేది అతుకుల కోటులోగాని, సన్యాసి దండంలోగాని, శరీరంపై పూసుకొన్న విభూతిలో కాని, లేదు.
2. మతం అనేది చెవి రింగుల్లో కాని, గీయించుకొన్న శిరస్సుపైగాని, పదాల్లోగాని, సమాధులు, ఆలయాలను దర్శించటంలో గాని, లేదు.
3. ప్రపంచంలోని కల్మషాల మధ్య నిష్కల్మషంగా జీవించినపుడే, మతానికి మార్గం కనపడుతుంది. మానవులందర్నీ సమానంగా చూసేవాడే, నిజమైన దైవభక్తిపరుడు.

భారతదేశంలో ముస్లింల సామ్రాజ్యం ప్రాభవమందుకొంటున్న సందర్భంలో, గురునానక్ జీవించాడు. ఆ కాలంలోని హిందూ-ముస్లింల మధ్యగల సంఘర్షణలను గుర్తించి, సర్వమానవ సౌభాత్రుత్వాన్ని హృదయంలో ఉంచుకొని, సర్వమత సామరస్యాన్ని బోధించాడు. హిందూ-మహమ్మదీయుల మధ్య సమైక్యం తేవటానికి, తన జీవితాన్ని అంకితం చేశాడు. నానక్ పరమేశ్వరుని వర్ణించే సందర్భంలో, బ్రహ్మ, గోవింద, హరి అనే హిందూ పేర్లతోపాటు, అల్లా, ఖుదా అనే మహమ్మదీయ పేర్లను జోడించి, సమతా భావాలను లోకానికి వెల్లడి చేశాడు. అంతేగాక, వెనుకబడ్డ వర్గాలవారిని, వివిధ కుటుంబాల వారిని తన అనుచరులుగా స్వీకరించి, మానవాళి అంతా ఒక్కటే అని, నిరూపించాడు.

కులతత్వాన్ని నడలించటానికై, ఇతడు ఉచిత భోజన శాలలను నెలకొల్పి, సహపంక్తి భోజన పద్ధతి నేర్పర్చాడు. భక్త బృంద సమావేశాలను 'సంగత్' అని, అందరూ కలిసి భుజించటాన్ని 'పంగత్' అని అంటారు.

BRAOU

పంజాబీ భాషలో శిష్యులు అనటానికి 'శిక్' అంటారు. క్రమంగా నానక్ బోధనలన్నీ, శిక్కు మతంగా రూపొందాయి. అయితే, వారిదొక ప్రత్యేక శాఖగా రూపొందించాలని అతడెప్పుడూ భావించ లేదు. కాలగతిలో రాజకీయ పరిణామాల ప్రభావం వల్ల, శిక్కులంతా ఒక ప్రత్యేకమైన మతంగా ఏర్పడాల్సొచ్చింది. సర్వమత సామరస్యానికై పాటుపడ్డాడు నానక్. దీనికి భిన్నంగా శిక్కులు, మహమ్మదీయులు ఆ తరవాతి కాలంలో ప్రత్యర్థులుగా మారటం, శోచనీయమైన విషయం.

8.4.4 : చైతన్యుని బోధనలు

మధ్యయుగ కృష్ణభక్తి ప్రబోధకుల్లో చైతన్యుడు [క్రీ.శ. 1485-1534], సుప్రసిద్ధుడు. క్రీ.శ. 1485లో, వంగదేశం [బెంగాల్] లోని నవద్వీపంలో జన్మించాడు. బెంగాల్‌లో భక్తి సాంప్రదాయాన్ని ఆరంభించినదితడే. బాల్యం నుండే విద్యాబుద్ధుల్లో అసమాన ప్రతిభను కనపర్చాడు. సంస్కృత భాషలో, వ్యాకరణంలో, తర్కం మొదలైన విషయాల్లో, ఇరవైఐదేండ్లు నిండకముందే, అపార పాండిత్యాన్ని సంపాదించాడు. పద్దెనిమిదేండ్లు నిండకముందే తండ్రిని కోల్పోయిన చైతన్యుడు, కొంత కాలం బోధనా వృత్తిని చేపట్టాడు. అతని వివాహ జీవితం పద్దెనిమిదివ ఏటనే పారంభమైంది. కాని, ఇరవై ఐదేండ్లు నిండకముందే 'గయ' లో నివసించే సుప్రసిద్ధ సన్యాసి, ఈశ్వరపూరి ప్రోద్బలంతో, కృష్ణ భక్తుడిగా మారాడు. తన ఇరవైఐదవ ఏటనే సన్యాసం పుచ్చుకొన్నాడు.

తన వ్యాధిపీడిత తండ్రి కోసం గయకు మొక్కు చెల్లించటానికి వెళ్ళిన చైతన్యునికి, మహాకృష్ణ భక్తుడైన ఈశ్వర పూరితో పరిచయమేర్పడింది. ఈశ్వరపూరి నుండే ఇతడు "కృష్ణ మంత్రాన్ని" నేర్చుకున్నాడు. ఈ కృష్ణ మంత్రమే చైతన్యుని జీవితాన్ని మార్చివేసింది. కృష్ణుని పేరును ఉచ్చరించడం, పాడటం, జపించడం అతని విధైపోయింది. భక్తి భావంతో రాధాకృష్ణుల ప్రేమతత్వాన్ని ప్రబోధించటానికి జీవితాన్ని అంకితం చేశాడు. చైతన్య మతస్తులు రాధాకృష్ణులిద్దరిలోనూ, కృష్ణుని కన్నా రాధకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. రాధ మహదానంద ప్రదాయిని అని, ఆమె వల్లనే కృష్ణునికి మనోల్లాసం కల్గుతుందని, ఈ మతస్తుల భావన.

సన్యాసి జీవనాన్ని ప్రారంభించిన చైతన్యుడు, దేశంలో అనేక ప్రాంతాలలో సంచరించాడు. ఎందరో సన్యాసులు, భక్తితత్వవేత్తలను కలిశాడు. పండరిపూర్, ద్వారక, బృందావన్, మథుర, సోమ్‌నాథ్ మొదలైన తీర్థ స్థానాలను సందర్శించాడు. చివరికి పూరిలో స్థిరపడి, తన నలభై ఎనిమిదవ ఏట తనువు చాలించాడు.

ఇతర భక్తి ప్రబోధకులవలె చైతన్యుడు కూడా వర్ణ వ్యత్యాసాలను ఖండించాడు. మానవుని లోని గొప్ప గుణాల్ని వెతికి తీయాలన్నాడు. ఆయన శిష్యుల్లో బ్రాహ్మణులు మొదలుకొని, చండాలుర వరకున్నారు. కొందరు ముస్లింలు కూడ, అతని శిష్యులుగా మారారు. హిందూ-ముస్లిం ఐక్యతకు కృషిచేసిన కబీర్, నానక్‌ల వలె, చైతన్యుడు గొప్ప పేరుపొందాడు. ఇతడు కుల ఆచారాలను, సాంఘిక దురాచారాలను ఖండించాడు. నేటికినీ, బెంగాల్ ప్రజల ఆలోచనా సరళిపై, జీవన శైలిపై, చైతన్యుడి ప్రభావం విశేషంగా కనిపిస్తుందనటంలో సందేహం లేదు.

నింబార్క, వల్లభాచార్య మాదిరిగా, ఇతడు సైతం రాధాకృష్ణుల ఆరాధనను బహుళంగా ప్రచారం చేశాడు. తన్మయత్వంలో చైతన్యుడు రాధాకృష్ణుల ప్రేమను కీర్తిస్తూ, దేశాటనం చేశాడు. చైతన్య మార్గానికే 'మధుర భక్తి' అని పేరు.

BRAOU

"కృష్ణుని పూజించడం, గురువును సేవించడం ద్వారా, వ్యక్తి మాయామోహాల నుండి విముక్తి పొంది, కృష్ణపదసాన్నిధ్యాన్ని చేరవచ్చునని, ముక్తిని పొందవచ్చునని" ఇతడు తెలిపాడు.

చైతన్యుడి ముఖ్య శిష్యుల్లో, అద్వైతుడు, నిత్యానందుడు ప్రసిద్ధులు. వీరి సహాయంతో, ఇతడు నూతనోత్తేజాన్ని కల్గిన కృష్ణభక్తి మార్గాన్ని, కీర్తనల ద్వారా ప్రచారం చేశాడు. తన అనుచరులతో కలిసి, నవద్వీప వీధుల్లో కీర్తనలు పాడుతూ, ఆడుతూ, కృష్ణ నామాన్ని ప్రచారం చేశాడు. చైతన్యుడు అనుసరించిన ఈ రకమైన భక్తి ప్రచారం, కొంత మందికి ఏవగింపు కల్గించింది. సంబంధిత ముస్లిం గవర్నర్, ఇట్లాంటి బహిరంగ ఊరేగింపులను, సమావేశాలను నిషేధించాడు.

చైతన్యుడు తన ఇరవైఐదవ ఏటనే (క్రీ.శ. 1510లో), కేశవభారతి ప్రోత్సాహంతో సన్యాసాన్ని స్వీకరించాడు.

సన్యాసాన్ని స్వీకరించిన చైతన్యుడు, శ్రీకృష్ణుని బాల్య కాలంతో సంబంధమున్న బృందావనంలో స్థిరపడి, ప్రచారం చేయాలని తలంచాడు. కాని, తల్లి అభ్యర్థన మేరకు, పూరిలో స్థిరపడ్డాడు. పూరిలో ఉన్నప్పుడే, ప్రతాపరుద్ర గజపతి మహారాజు, సుప్రసిద్ధ వేదాంతైన వాసుదేవ సార్వభౌమ, ఇతని శిష్యులుగా మారినట్లు కొందరి అభిప్రాయం. ఆ తరవాత చైతన్యుడు కృష్ణతత్వాన్ని, దక్షిణ, పశ్చిమ, ఉత్తర భారతదేశంలో సంచరించి ప్రచారం చేశాడు.

ఇతర భక్తి బోధకుల వలె, చైతన్యుడు మానవులు స్వచ్ఛమైన ప్రేమతో, పవిత్ర హృదయంతో భగవంతుని ఆరాధించి, సేవించి, మోక్షాన్ని పొందాలని తెలిపాడు. చైతన్యుడి బోధనలపై, జయదేవుని గీతగోవిందం లోని శృంగార పద్యాలు, చండీదాస్ [14వ శతాబ్దంవాడు] మధురమైన పాటల ప్రభావం కనిపిస్తుంది.

కబీర్, ఇతర భక్తి ఉద్యమకారుల వలె, చైతన్యుడు కూడ, తన వెనక ఏలాంటి క్రమబద్ధమైన సంస్థను వదిలివెళ్ళలేదు. అయినప్పటికీ, అతని బోధనలచే ప్రభావితులైనవారు, ఎన్నో శాఖలుగా ఏర్పడ్డారు. నేటికినీ, బెంగాల్‌లో 'రాధాకృష్ణుల శాఖ' వర్ధిల్లుతుంది. ఇతని శిష్యుల్లో ప్రముఖులైన నిత్యానందుని అనుచరులు, నవద్వీపంలోనూ, అద్వైతుని అనుచరులు శాంతిపూర్‌లో స్థిరపడ్డారు. ఈ ఇరువురి అనుచరులు, బెంగాల్, మధుర, బృందావనాల్లో, ఎన్నో కృష్ణ ఆలయాలను కట్టించారు. చైతన్యుని అనుచరులు నుదుటి మీద తెల్లని తిలకాన్ని దరిస్తారు. మెడలో రుద్రాక్షమాల వేసుకుంటారు.

చైతన్యుడు భగవంతుని ప్రేమికుడిగా [భక్తిపరంగా], సత్‌శీలవంతమైన జీవితాన్ని గడిపాడు. ఈ విధమైన జీవితాన్ని గడపాలని తన అనుచరులకు చెప్పాడు. సమాజంలో నివసించే శీలహీనులైన స్త్రీలతో మాట్లాడటం, వారి మొఖం చూడటాన్ని కూడా, చైతన్యుడు నిరసించాడు. అయితే, కృష్ణచైతన్య భక్తుల్లో, విషయలోలత చోటుచేసుకుంది.

8.5 : ఇతర భక్తి ప్రబోధకులు : వారి బోధనలు

మధ్యయుగ భారత దేశంలో కొనసాగిన భక్తి ఉద్యమంలో రామానంద్, కబీర్, నానక్, చైతన్య లతోపాటు, వారికి సమకాలికులైన చండీదాస్, వల్లభాచార్యుడు, మీరాబాయ్, నామదేవులు కూడా, కీలక పాత్ర వహించారు.

BRAOU

క్రీ.శ. 1479లో బెనారస్‌లో స్థిరపడ్డ ఒక తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో వల్లభాచార్యుడు జన్మించాడు. కృష్ణతత్వాన్ని ప్రచారం చేసిన ఉద్యమకారుల్లో పేరు కలవాడు. జీవాత్మ బంధ విముక్తి పొందటానికి, కృష్ణ భక్తి ముఖ్య సాధనమన్నాడు. ఇతడు ప్రబోధించిన మార్గాన్ని 'పుష్టిమార్గ' మంటారు. భగవంతుని విగ్రహాన్ని కూడా పూజించటాన్ని ఇతడు సమర్థించాడు. వల్లభాచార్యుడు, అతని శిష్యులు కృష్ణుని అత్యున్నతమైన బ్రహ్మగా, పరమానందంగా భావిస్తారు. 'పుష్టి' అనగా దేవుడి దయ [God's grace or anuraga]. ఇదే మానవులకు, మోక్షం పొందటానికి దారిచూపుతుంది.

వల్లభాచార్యుడు అసాధారణ మేధావి. సంస్కృతం, బ్రిజ్‌భాషల్లో అనేక రచనలను చేశాడు. వీటిలో ప్రధాన అంశం, రాధాకృష్ణుల ప్రేమ. "సుబోధిని", "సిద్ధాంత రహస్యం" ఇతని గొప్ప రచనలు.

మీరాబాయ్ కృష్ణభక్తిని ప్రచారం చేసింది. ఈమె రాజపుత్ర మహిళ. రాజస్థాన్‌లో కుడ్‌కీ అనే ఊరిలో, క్రీ.శ. 1498లో జన్మించింది. మీరాబాయ్ వివాహం ప్రసిద్ధ రాజపుత్ర రాజైన రాణాసంగా కుమారుడైన భోజ్‌రాజ్‌తో క్రీ.శ. 1516లో జరిగింది. కాని, మీరాబాయ్ భర్త అకస్మాత్తుగా మరణించాడు. ఆమె చిన్న వయస్సులోనే విధవగా మిగిలిపోయింది. భర్తను కోల్పోయిన మీరాబాయ్ కృష్ణుని ఆరాధించి, అతన్నే సర్వస్వంగా భావించింది. ఆ తరవాత తండ్రిని, మామగారిని కోల్పోయిన మీరాబాయ్, తన జీవితాన్ని సంపూర్ణంగా కృష్ణసేవకు అంకితం చేసింది. ఆమె పేరుప్రతిష్ఠలు నలుదిశలా వ్యాపించాయి.

మీరాబాయ్ ఒక వ్యక్తిని, పుట్టుక, పేదరికం, వయస్సు, లింగపరమైన అవరోధాలచే, భగవంతుని ఆరాధించటానికి, మోక్షం పొందటానికి అనర్హుడని చెప్పలేమన్నది.

మీరాబాయ్ కబీర్, నానక్‌లవలె సంస్కర్త కాదు. ఆమె కేవలం నిస్వార్థపూరితమైన, నిరాడంబరమైన కృష్ణభక్తురాలు. బ్యాంకీ జెహరీ అనే పండితుడు, తన రచనైన "Sufism, Mystics and Yogis of India" లో, మీరాబాయ్‌ని గూర్చి ఈ క్రింది విధంగా అభిప్రాయపడ్డాడు.

"నామట్టుకు మీరా ఒక చిమట పురుగులాంటిది. క్రొవ్వువత్తి వెలుగును ప్రేమించే చిమట పురుగు, తనకు తాను బలి అయిపోతుంది. అదే విధంగా, గిరిధరుని ప్రేమలో మీరా కూడా, తన సర్వస్వం, చివరకు ప్రాణాన్ని కూడా త్యాగం చేస్తుంది."

ఉత్తర భారతదేశంలో, హిందూ-ముస్లిం పరస్పర సంపర్కం, దక్కన్‌లోని మహారాష్ట్రలో సైతం, భక్తి ఉద్యమానికి దారితీసింది. అక్కడి భక్తి ఉద్యమకారులు కుల విభేదాలను, కర్మకాండలను, మూఢ విశ్వాసాలను ఖండించి, భక్తిని ప్రచారం చేసి, వివిధ వర్గాల ప్రజల్లో సామరస్యాన్ని వెలకొల్పటానికి కృషి సల్పారు. అందులో జ్ఞానేశ్వర్, నామదేవుడు, ఏకనాథుడు, తుకారామ్ ముఖ్యులు. నామదేవుడు శూద్ర జాతిలో జన్మించాడు. ఇతడు "వ్రతాలు, ఉపవాసాలు, నియమాలు, తీర్థయాత్రలు అనవసరం. మీ హృదయ ద్వారాలను తెరిచి, హరినామ కీర్తన చేయండి. ముక్తి లభిస్తుంది", అని బోధించాడు. ఇతర భక్తి ఉద్యమకారులు కూడా, భక్తిని, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించారు. వీరి బోధనలు మహారాష్ట్రలో ఆధ్యాత్మిక, సాంఘిక, సమతా భావాలను సాధించాయి.

8.6 : సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమకారుల ప్రభావం

భక్తి ఉద్యమం భారతదేశంలో మధ్యయుగంలోనే ప్రాచుర్యాన్ని సంతరింప చేసుకోవడం గమనించదగ్గ విషయం. ఈ ఉద్యమం అనేక సత్ఫలితాలను అందించింది. వాటి నీ క్రింది విధంగా పరిశీలించొచ్చు.

BRAOU

అనాటి ఉద్యమకారులు సాంఘిక రంగంలో గొప్ప పరిణామాలను సాధించారు. వీరు కుల, మత, వర్గ భేదాలను తీవ్రంగా నిరసించారు. మహమ్మదీయులు తమ అధికారాన్ని స్థాపించిన పిమ్మట, నయాన్నో, భయాన్నో భారతీయులను ఇస్లాం మతంలోకి మార్చడాన్ని ప్రారంభించారు. ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా, అణగద్రొక్కబడ్డ హిందూ దళిత జాతులకు, ఈ మతం మార్పిడి కొంత ఉపశమనాన్ని కల్గించిన మాట వాస్తవమే. కాని, ఇస్లాం మత వ్యాప్తిని అరికట్టినట్లయితే, హిందూ మతం కూలిపోయే ప్రమాదముంది. అందువల్ల వీరికి కనీసం ఆధ్యాత్మిక సంతృప్తినైనా అందించి, హైందవ మతాన్ని కాపాడాల్సిన అగత్య మేర్పడింది. భక్తి ఉద్యమ నాయకులు కుల వ్యవస్థపై శక్తివంతమైన దాడులను సల్పారు. కుల, వర్గ భేదాలు లేవని చాటారు. దీంతో, సమాజంలో అట్టడుగున ఉన్న లక్షలాది ప్రజలు తమ హోదాను పెంచుకోగల్గారు. భక్తి సమాజాల్లో, సర్వజనులకు ప్రవేశం లభించింది. భక్తుల్లో పైచు తగ్గులు లేవు. భగవద్భక్తిని, సచ్ఛీలత, సహజీవనం, సోదర భావం, ప్రేమను అందరూ అలవర్చుకోవాలని వీరు బోధించారు. భక్తి సమాజాల ఎడల అధిక సంఖ్యాక జనులు ఆకర్షితులై, వాటిలో చేరడం జరిగింది. సహపంక్తి భోజనాలు చేయడం, కలిసి మెలసి సంచరించడం, సార్వజనీన సభలను జరపడం వంటి నూతన పరిణామాలు సంభవించాయి.

భక్తి ఉద్యమ ఫలితంగా సమాజంలో బహు భార్యత్వం, సతి, శిశుబలి, మత్తు పానీయాల సేవ్యం మొదలగు దురలవాట్లు, చాలావరకు తగ్గిపోయాయి.

భక్తి ఉద్యమ సూత్రాలు వెనుకబడిన తరగతుల ప్రజలను అమితంగా ఆకర్షించాయి. ఉద్యమ నాయకులు ప్రబోధించిన సాంఘిక సమానత్వం పట్ల, ప్రజలు బాగా ఆకర్షితులయ్యారు. కబీర్, నామదేవుని శిష్యుల్లో, మంగలి, చర్మకార, సాలె, ముస్లిం జాతులవారున్నారు. క్రైస్తవులు క్రీస్తును ఆరాధించినట్లు, వెనుకబడ్డ వర్గాలవారు కబీర్‌ను ఆరాధించినట్లు, కె.యస్. లాల్ పండితుడు వ్యాఖ్యానించాడు.

భక్తి ఉద్యమం వల్ల, మత రంగంలో అనేక సత్ఫలితాలు కల్గాయి. మత ప్రబోధకులందరూ నాటి హిందూ మతంలోని మూఢాచారాలను, విగ్రహారాధనను, మతగురువుల ఆధిక్యతను, తీర్థయాత్రలు మొదలైన వాటిని తూర్పారబట్టారు. విగ్రహారాధన, జంతుబలులు, నరబలులు, తప్పెటలు, తాళాలు ఇత్యాది బాహ్యాడంబరాలు ఇస్లాం మతంలో లేవు. అంతేకాక, ఆ మతం నానాటికి బలపడుతూ వచ్చింది. ఇస్లాం మత వ్యాప్తిని అరికట్టాలంటే, హిందూ మతాన్ని సంస్కరించాలి. అందువల్ల, ఇస్లాం మతంచే ప్రభావితులైన భక్తి ఉద్యమ నాయకులు, వీటిని ఖండించారు. అయితే, సాంప్రదాయవాదులు సంస్కర్తల ఉద్యమాన్ని వ్యతిరేకించి, వారికి అడుగడుగునా అపరోధాలను కల్పించారు. అయినప్పటికీ, ఉద్యమ నాయకులు ఎంతో ఓర్పుతో, పట్టుదలతో వ్యవహరించి, తమ కార్యక్రమాలను కొనసాగించి, చాల మందిని ప్రభావితం చేశారు.

సంస్కర్తలు కర్మకాండలు, మంత్రతంత్రాలను నిరసించి, భక్తి ద్వారా సులభంగా ఆచరించగల్గిన మతాన్ని సృష్టించారు. వీరు హిందూ మతాన్ని సులభతరం చేయడం వల్ల, చాల మంది సామాన్య ప్రజలు దాన్ని ఆచరించగల్గారు. వీరు పౌరోహితుల ఆధిక్యాన్ని ఖండించారు. ఎక్కువ, తక్కువ కులాలకు చెందిన వారనే విభేదాలు లేకుండా, ప్రజలందరూ భగవంతుని పూజించి, ఆతని పాదపద్మాలను చేరుకోవటానికి, భక్తి ఉద్యమం అవకాశాన్ని కల్పించింది.

మహమ్మదీయ మతంలోని ఏకేశ్వరోపాసన, హిందూ సంస్కర్తలపై చక్కని ప్రభావాన్ని కనబర్చింది. భారతదేశంలో బహు దేవతారాధన ప్రాచీన కాలం నుండి ఆచరణలో ఉంది. ముస్లింల రాకతో వారి ఏకేశ్వరోపాసన పద్ధతిలోని సుగుణాలు, వీరికి కొంత ఉత్తేజాన్ని కల్గించాయి. దీనివల్ల

BRAOU

ఐక్యత చేకూరుతుందని కూడా, వీరు గుర్తించారు. భగవంతుడిని ఏ పేరుతో ఆరాధించినా, అది ఆ పరబ్రహ్మకే చెందుతుందని, వారు ప్రబోధించారు. దీనివల్ల, సమాజంలో భేదాలు సమసిపోయి, ఐక్యతా భావం కొంత వరకు పెంపొందింది.

భక్తి ఉద్యమ ప్రబోధకులంతా హిందూ-మహమ్మదీయ సమైక్యత కోసం, విశేష కృషిని సల్పారు. ఈ రెండు వర్గాల మధ్య సదవగాహనను పెంపొందించటానికై, సమైక్యతా భావాన్ని వీరు నిరంతరం ప్రచారం చేశారు. వీరి కృషి, రెండు మతాల మధ్య అవగాహన, సుహృద్భావం ఏర్పడటానికి, కొంత వరకు తోడ్పడింది. కబీర్, నానక్ వంటి భక్తి ఉద్యమకారులు తమ బోధనల్లో హిందూ-ముస్లిం ఐక్యతను గూర్చి నొక్కిచెప్పారు. వారి జీవితకాలంలో, హిందూ-ముస్లింలు కలసిమెలసి జీవించటానికి సంపూర్ణ సుముఖత వ్యక్తం చేయకపోయినప్పటికీ, భవిష్యత్తులో హిందూ-ముస్లిం వర్గాల ఐక్యత, శాంతియుత సహజీవనం, వారి వారి మనుగడ కోసం తప్పనిసరనే సూచనను చేశారు.

భక్తి ఉద్యమ ప్రభావంవల్ల, ముఖ్యంగా ప్రాంతీయ భాషలు గణనీయంగా అభివృద్ధి చెంది, సాంస్కృతిక రంగంలో ప్రగతి సాధించడమైంది. ఈ ఉద్యమ నాయకులందరూ సంస్కృతంలో పండితులు కాదు. అంతేగాక, ప్రజల మాతృభాషలో చెప్పిన విషయాలు వారికి సులువుగా అర్థమౌతాయి. అవి వారి హృదయాలపై చెరగని ముద్రవేస్తాయి. కనక, భక్తి ఉద్యమ నాయకులందరూ తమ బోధనలు, మత ప్రచారాన్ని ప్రజల మాతృభాషల్లోనే కొనసాగించారు. చైతన్యుడు బెంగాలీ, రామానంద్, కబీర్, హిందీలోనూ, గురునానక్ పంజాబీలోనూ, నామదేవుడు, జ్ఞానేశ్వర్, మరాఠీలోనూ, తమ బోధనలను ప్రచారం చేశారు. ఈ కాలంలోనే, హిందువుల పవిత్ర గ్రంథాలైన పురాణాలు, భగవద్గీత, ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయి.

హిందీ, పంజాబీ, తెలుగు, తమిళం, బెంగాలీ, మరాఠీ మొదలగు దేశీయ భాషల్లో భక్తి ఉద్యమకారులు, చిరకాలం నిల్చి ఉండదగ్గ విలువైన గ్రంథాలను రాశారని, సాహిత్యాన్ని సృష్టించారని, ఎం. జి. రనడే పండితుని అభిప్రాయం.

అయితే, భక్తి ఉద్యమం వల్ల, మత, సాంఘిక, భాషా రంగాల్లో ముఖ్యమైన మార్పులు సంభవించినప్పటికీ, ఈ ఉద్యమంచే, అగ్రవర్ణాలవారు అంతగా ప్రభావితులు కాలేదు. వారి ఆలోచనా దృక్పథంలో ఎటువంటి మార్పు రాక, వారు సంప్రదాయ బద్ధంగానే ఉండిపోయారు. భక్తి ఉద్యమం వల్ల సమాజంలో కొంత సంచలనం కల్గింది. అయినప్పటికీ, ఉద్యమ ప్రభావం తాత్కాలికంగానే ఉంది. శాశ్వతమైన ఫలితాలను సాధించలేకపోయింది. వీదో కొంతకాలం సదవగాహన రెండు మతాల మధ్య నెలకొన్నప్పటికీ, సంస్కర్తలు మరణించిన అనతి కాలంలోనే, ప్రజలు వారి భావాలను మరచిపోవడం వల్ల సంఘర్షణలు ప్రారంభమయ్యాయి. అయితే, బ్రాహ్మణులు అనుభవిస్తున్న హోదాను, పెద్దరికాన్ని విచ్ఛిన్నం చేయడం, కుల వ్యవస్థలోని లోపాలను కొంతవరకు సడలింపచేయటంలో, భక్తి మత సంస్కర్తలు చెప్పుకోదగ్గ విజయాన్ని సాధించినారనడంలో సందేహం లేదు.

8.7 : సంగ్రహంగా

మధ్యయుగ భారత దేశంలోని మతోద్యమాలన్నింటిలోకి భక్తి ఉద్యమం ప్రముఖమైంది. హిందూ మతంలోని కర్మకాండకు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభవించింది ఈ ఉద్యమం.

BRAOU

'భక్తి' అనే పదం 'బజ్' అనే మూలం నుండి వచ్చింది. 'బజ్' కు సేవ, ఉపాసన, ప్రేమ, పూజ, ఇత్యాది అర్థాలున్నాయి. భగవంతుని పట్లగల అసామాన్య ప్రేమను భక్తి అంటారు.

మధ్య యుగంలో దక్షిణాదిన శైవ, వైష్ణవ మతాలు భక్తిని ప్రబోధించాయి. వీరు కుల, వర్ణ విభేదాలను ఖండించారు.

ఇస్లాంతోటి సంపర్కం భారతదేశంలో గొప్ప సంస్కరణోద్యమాలకు దారితీసింది. ఇస్లాంలోని ఏకేశ్వరోపాసన, నిర్గుణోపాసన, నిరాడంబర పూజా విధానం, సాంఘిక సమతాభావం, హిందువులను ఆలోచనాపరులను గావించింది. తత్ఫలితంగా ఇస్లాంలోని మంచిని గ్రహించి, హిందూ మత, సమాజాలను భక్తి ద్వారా సంస్కరించటానికి ప్రయత్నాలు జరిగాయి.

భక్తి ఉద్యమకారుల ప్రబోధనలు బహు ఆదర్శప్రాయమైనవి. రామానందుడు వర్ణ వ్యత్యాసాలను ఖండించి, భగవదారాధనకు అందరూ అర్హులని చెప్పాడు. ఇతని శిష్యుల్లో కబీర్, భక్తి ఉద్యమకారుల్లో అగ్రగణ్యుడు. ఆనాటి హిందూ సమాజంలో పాతుకుపోయిన వర్ణవ్యత్యాసాలు, అర్థరహిత కర్మకాండలను, ఇతడు ఘాటుగా దుయ్యబట్టాడు.

పంజాబ్‌లో నానక్, నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత నిచ్చాడు. చైతన్యుడు వర్ణవ్యత్యాసాలను తోసిరాజని, భగవంతునిపై ప్రేమను పునాదిగా పెట్టుకొని, విశ్వమానవ ప్రేమను బోధించాడు.

ఇతర భక్తి ప్రబోధకుల్లో వల్లభాచార్యుడు, మీరాబాయ్, నామదేవుడు మొదలగువారు చెప్పుకోదగ్గవారు.

భక్తి ఉద్యమం చాల మంది క్రింది వర్గాల వారిని ప్రభావితం చేసింది. సామాజిక, మత, సాంస్కృతిక రంగాల్లో, అద్వితీయమైన ప్రభావాన్ని కనబర్చింది. హిందువుల్లో భక్తి ఉద్యమంవలె, మహమ్మదీయుల్లో సూఫీ ఉద్యమమనే ఒక సంస్కరణోద్యమం బయలుదేరింది.

BRAOU

8.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. భక్తి ఉద్యమానికి రామానందుడు చేసిన సేవ ఎట్టిది?
2. కబీర్ బోధనల ప్రత్యేకతా ప్రాముఖ్యతలను వివరించండి.
3. గురునానక్ బోధనల విశిష్టత, ప్రభావాన్ని తెల్పండి.
4. కృష్ణ భక్తిని చైతన్యుడు ఏవిధంగా ప్రచారం చేశాడో వివరించండి.
5. సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమ ప్రభావాన్ని విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త వ్యాఖ్యలను రాయండి.

1. భక్తి ఉద్యమ కారణాలను పేర్కొనండి.
2. భక్తి ఉద్యమ లక్షణాలెవ్వి?

3. వల్లభాచార్యుడు, మీరాబాయ్, నామదేవుని కృషిని, బోధనలను సమీక్షించండి.

8.9 : ఉపయుక్త గ్రంథాలు

Chopra P.N., Puri B.N., Das. M.N.	:	**A Social, Cultural and Economic History of India, Vol .III, Medieval India**
Carpenter, J.E.	:	**Theism in Medieval India**
Grewal, J.S.	:	**Guru Nanak in History**
Luniya, B.N.	:	**Evolution of Indian culture**
Majumdar, R.C. (ed)	:	**History and culture of Indian people, Vol. VI. Bharatiya Vidya Bhavan series**
Sen, K.M.	:	**Medieval Mysticism in India**
Sarkar, J.N.	:	**Life and Teachings of Chaitanaya**
Tarachand	:	**Influence of Islam on Indian Culture**
Tagore	:	**Hundred Poems of Kabir**
West Cott, G.H.	:	**Kabir, and the Kabir Panth**
Yousuf	:	**Glimpses of Medieval Indian Culture**
ఆచార్య సరోజినీ రేగాని (ed)	:	భారతీయ వారసత్వం, సంస్కృతి, తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్.
ఆచార్య పి. శ్రీరామశర్మ	:	మధ్యయుగపు భారతదేశ చరిత్ర [1206-1526], తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్.

రచయిత్రి : శ్రీమతి ఆర్. పరిపక్ష్మి

BRAOU

భాగం-9 : సూఫీ ఉద్యమం

విషయక్రమం

9.0 : లక్ష్యాలు

9.1 : పరిచయం

9.2 : సూఫీ మత పుట్టుక

9.3 : సూఫీ సిద్ధాంతాలు : ఆచరణ

9.4 : తొలి సూఫీలు

9.5 : సూఫీ సన్యాసులు

9.6 : సూఫీ మార్మికవాదులు

9.7 : సూఫీ మత శాఖలు

- 9.7.1 : చిస్తీ శాఖ
- 9.7.2 : సుహ్రావర్దీ శాఖ
- 9.7.3 : ఖాదిరీ శాఖ
- 9.7.4 : నక్షబంది శాఖ
- 9.7.5 : ఫిరదౌసియా శాఖ
- 9.7.6 : షత్తారి శాఖ
- 9.7.7 : ఇతర శాఖలు

9.8 : దక్షిణ భారతదేశంలో సూఫీ మతం

9.9 : ఖాన్కా [మఠం] నిర్వహణ

9.10 : సూఫీ ఉద్యమ పతనం

9.11 : హిందూ సంస్కృతికి సూఫీ మత సేవ

9.12 : సంగ్రహంగా

9.13 : పరీక్ష నమూనా ప్రశ్నలు

9.14 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

9.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం వల్ల, ఈ క్రింది విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోగలగాలి.

* సూఫీ మత పుట్టుక, సూఫీ సిద్ధాంతాలు, ఆచరణ
* సూఫీ మతంలోని వివిధ శాఖలు
* హిందూ సంస్కృతికి సూఫీ మత సేవ

9.1 : పరిచయం

మధ్యయుగం నాటి ప్రముఖమైన మతోద్యమాల్లో సూఫీ ఉద్యమం ఒకటి. ఇది భక్తి ఉద్యమానికి సమాంతరంగా వృద్ధి చెందింది. ఇస్లాం మతం నుండి సమాంతరంగా వృద్ధి చెందింది. ఇస్లాం మతం నుండి ఆవిర్భవించిందే, సూఫీ మతం. దీని తత్వం నిగూఢమైంది. పవిత్ర గ్రంథమైన కొరాన్, ఇస్లాం మత స్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జీవితమే, ఈ సూఫీ మత స్థాపనకు ముఖ్యాధారాలు. కొరాన్‌లో పలు పద్యాలు తన్మయ స్థితికి చేరేవి ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమంటే, చాల మతాల ప్రభావం, సూఫీల మీద స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా, హిందూ, బౌద్ధ, క్రైస్తవ, జొరాస్ట్రియన్ ఇత్యాది మతాల ప్రభావం వల్ల, సూఫీ మతం బాగా వృద్ధి చెందింది. క్రీ.శ. 9వ శతాబ్దం వరకు సూఫీ మతానికి నిర్దుష్టమైన రూపరేఖలు లేవు. అది కొన్ని భావాల సముచ్చయంగా ఉంది. క్రీ.శ. 12వ శతాబ్దికల్లా, అది తనకై ఒక స్పష్టమైన తత్వ సంప్రదాయాన్ని, మఠాలను (ఖాన్కా) ఏర్పర్చుకోగలిగింది. ఢిల్లీ సుల్తాన్‌ల పాలనా ప్రారంభానికి పూర్వమే, సూఫీలు మన దేశంలో ప్రవేశించారు. తురుష్కుల అధికార స్థాపనతో, భారతదేశానికి సూఫీల రాక ద్విగుణీకృతమైంది.

BRAOU

9.2 : సూఫీ మత పుట్టుక

ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలనా కాలంలో, భారతీయ సామాజిక, మత విషయాల్లో సంభవించిన పరిణామాల్లో, సూఫీ ఉద్యమ పుట్టుక ఒక ముఖ్య సంఘటన. అయితే, సూఫీ అనే పదం ఉత్పత్తి, నిర్వచనం గూర్చి, చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. ఇందులో ఏ ఒక్కటీ సామాన్యాంగీకారం పొంద లేదు. సూఫీ ఉద్యమం, భక్తి ఉద్యమం ఏక కాలంలో కొనసాగినాయన్నది, నగ్న సత్యం. మేధావులందరూ అంగీకరించిన సత్యమిది. సుప్రసిద్ధ చరిత్రకారుడైన ఆచార్య యూసఫ్ హుస్సేన్ గారు, తన ప్రసిద్ధ రచనైన **"గ్లింప్సెస్ ఆఫ్ మెడీవల్ ఇండియన్ కల్చర్"** లో "సూఫీ మతం పుట్టుక ఇస్లాం ఎద లోనే జరిగిందని, దీని పుట్టుకపై ఏలాంటి విదేశీ ప్రభావం లేదని" అభిప్రాయపడ్డారు. కాని, డా. ఏ. యల్. శ్రీ వాత్సవ అనే మరో చరిత్రకారుడు, తన రచనైన **" హిస్టరీ ఆఫ్ మెడీవల్ ఇండియన్ కల్చర్"** లో, యూసఫ్ హుస్సేన్‌గారి పై అభిప్రాయాన్ని ఖండిస్తూ, "సూఫీ మత పుట్టుకపై, భారతీయ తత్వ విచారం, ఆచారాలు, విశ్వాసాలు, ప్రగాఢ ప్రభావాన్ని చూపినాయని" తెలిపాడు.

'సూఫీ' అనే పదం ఉత్పత్తి, నిర్వచనం గూర్చి కూడా, పండితుల్లో ఏకాభిప్రాయం లేదు. కొందరు పండితులు సూఫీ అనే పదం 'సఫా' అనే పదం నుండి పుట్టిందన్నారు. 'సఫా' అంటే

పవిత్రం, కల్మషం లేనిది. బిష్రు ఇబిన్ ఆలీ హాలిద్ "ఎవని హృదయం దైవ విషయంలో వంచన లేనిదో, అతడు సూఫీ", అని వక్కాణించాడు. మరో అభిప్రాయం ప్రకారం, 'సూఫీ' అనే పదం 'సూఫ్' అనే పదం నుండి ఆవిర్భవించింది. 'సూఫ్' అనగా, ఉన్ని అని అర్థం. మహమ్మద్ ప్రవక్త మరణానంతరం కొంతమంది సూఫ్ (ఉన్ని కంబలి)ను ధరించడంవల్ల, వారికి ఆపేరు వచ్చిందన్నారు. అరబ్ చరిత్రకారుడైన ఇబన్‌ఖల్దూమ్ [క్రీ.శ. 1332 - 1406] కూడా, పై అభిప్రాయాన్నే సమర్థించాడు. ఇంకొక అభిప్రాయం ప్రకారం, 'సూఫీ' అనే పదం 'సోఫియా' అనే గ్రీక్ పదం నుండి పుట్టింది. ఏది ఏమైనప్పటికీ, సూఫీ అనే పదం క్రీ.శ. 822 ప్రాంతంలో వ్యవహారంలోకి వచ్చినట్లు తెలుస్తోంది.

9.3 : సూఫీ సిద్ధాంతాలు : ఆచరణ

సూఫీ అంటే, ప్రపంచ వాసనారహితుడు, పరిశుద్ధాత్ముడు, ఈశ్వరైక తన్మయమును పొందినవాడు. సూఫీ తత్వం "వహదత్-ఉస్-షూద్" [Wahadat-us-shuood ప్రపంచంలోని ప్రతి అణువులో దైవం ప్రతిబింబిస్తుంది], "వహదత్-ఉల్-వజూద్" [Wahadat-ul-wajood - జీవాత్మ పరమాత్మలో ఐక్యము గుట] అనే రెండు సిద్ధాంతాలపై ఆధారపడ్డది. సూఫీలు, దేవుడికి రూప లక్షణాలు లేవు అనటానికి బదులుగా, దేవునికి ప్రేమ, దయ, ఉదారత్వం, కాంతి మొదలైన ప్రత్యక్ష గుణాలను ఆరోపించారు. వీరు దేవుని కోపానికి భయపడటానికి బదులుగా, ప్రేమ మార్గాన్ని అనుసరించి, దేవునిలో ఐక్యమయ్యే ఆదర్శాన్ని ప్రవేశపెట్టారు. సూఫీలు దేవుని ప్రకాశాన్ని, గొప్పతనాన్ని, ఎన్నో మార్గాలలో చెబుతారు. ప్రతి వస్తువులోనూ, ప్రతి రేణువులోనూ, దేవుని గొప్పతనమే ప్రతిబింబిస్తుంది. ఆ కారణంగా, అన్ని జీవాలపట్ల ప్రేమ, దయను చూపాలన్నారు. అందువల్లనే కాబోలు, సూఫీలలో ఎక్కువ మంది శాఖాహారులున్నారు. దైవ భక్తికి అడ్డుగా నిలిచే కామాన్ని అరికట్టడానికి, వీరు యోగాభ్యాసం చేశారు. హిందూ భక్తులలాగా, వీరును సామాన్యమైన జీవితాన్ని గడుపుతూ, ఆత్మ శుద్ధికై అనేక సాధనలను చేసేవారు. హృదయాన్ని ఆవరించి ఉన్న అజ్ఞానాన్ని, అపవిత్రతను తొలగించి, పవిత్ర భావాలతో నిర్మలంగా వీరు దేవుణ్ణి ధ్యానిస్తారు. దేవుని నామాన్ని జపించడంలో విలువ ఉన్నదని, వీరు విశ్వసిస్తారు.

BRAOU

సూఫీలు ఏకేశ్వరోపాసకులు. ప్రపంచంలోని చరాచరాలన్నీ ఆ పరమేశ్వరునిలో సమాహారమై ఉన్నాయని, వారి విశ్వాసం. సర్వసంగ పరిత్యాగం చేసి, ప్రేమతో, ప్రేమమూర్తైన భగవంతుణ్ణి చేరాలనే లక్ష్యం గల సూఫీలు, విగ్రహారాధనకు, బాహ్యాడంబరాలతో కూడిన మత కర్మలకు, పూర్తిగా వ్యతిరేకులు. నిత్య ప్రార్థనల్లోనూ [నమాజ్], తీర్థయాత్రల్లోనూ [హజ్], ఉపవాసాల్లోనూ [రోజా], వారికేవిధమైన నమ్మకం లేదు. కోర్కెలను వారు బద్ధ శత్రువుగా పరిగణిస్తారు. భగవంతుడిని చేరడానికి అచంచల భక్తివిశ్వాసాలు, గాఢమైన ప్రేమానురాగాలు తప్పనిసరని, వారు దృఢంగా నమ్మారు. ఇతర మతాల పట్ల వీరు ఓర్పుతో వ్యవహరించారు.

ఇస్లాంలోని ఆచారాల పట్ల వారికి ఎక్కువ మక్కువ లేదు. కొరాన్ నిర్దేశించిన పనులను చేయటం ద్వారా సంప్రదాయ ముస్లింలు ముక్తినొంద ప్రయత్నించగా, సూఫీలు, లేదా మార్మికవాదులు, అంతర్గత ప్రేమ భావం ద్వారా, ఆ లక్ష్యాన్ని చేరటానికి ప్రయత్నించారు.

మహమ్మద్ ప్రవక్తతనంలో నమ్మకం వారిని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకొని వెళ్లిందని తలచి, "కలీమా" లోని మొదటి భాగాన్నే, 'లఇలా ఇల్లిల్ల-అల్లావినా దేవుడు లేడు,' వారికి అవసరమను కొంటారు. సూఫీ శాఖ లన్నింటిలో పీర్‌కు ప్రాధాన్యత ఉంది. ఆధ్యాత్మికాభ్యుదయం అతని శిక్షణ లోనే సాధ్యమని, సూఫీల ప్రగాఢ విశ్వాసం. ఆచరణలో పీర్‌ను ఎక్కువగా గౌరవించి, పూజిస్తారు.

సూఫీ దీక్షను ఫల పర్యవసానంగా చేయడానికి ముఖ్య సాధనాలు, శరీర వాంఛోపరతి [నాఫ్], విపక్ష వృత్తి, మౌనం, పశ్చాత్తాపం [షతౌబా], నిస్వార్థపరత, ఐహిక సంపత్పరిత్యాగం, ఆర్జవం, ఈశ్వరుని పట్ల విశ్వాసం, ఆయన పట్ల ఏకాగ్రమైన భక్తి, అనంతమత్త స్థితిలో సూఫీ ఈశ్వరుని మహత్యాన్ని, ప్రేమను ప్రత్యక్షీకరిస్తాడు. ఈశ్వర భావంలో అనన్య మనస్కతతో, అల్లానామభీక్షణ వాచనం, సూఫీని అద్వైత పరాకాష్టైన ఆత్మానందానుభవ సీమకు తీసుకుపోతుంది.

సూఫీ మత సంగ్రహ సారూప్యాన్ని షేక్-ఉల్-ఇస్లాం జెకరియా అన్సారీ ఈ విధంగా వర్ణించాడు: "సూఫీజం వ్యక్తికి తన కల్మషాలను కడిగివేసి, పవిత్రత పొందే మార్గాన్ని బోధిస్తుంది. బ్రహ్మానందాన్ని అనుభవించటానికి స్వీయ బాహ్యాభ్యంతరాలను ఎట్లా నిర్మించుకోవాలో తెలుపుతుంది. ఆ తత్వంలో ముఖ్య విషయం ఆత్మపారిశుద్ధ్యం, లక్ష్యమైన బ్రహ్మానంద సాధన."

దైవాన్ని గుర్తుకు తెచ్చే భక్తి అన్నా, భక్తి సంగీతమన్నా, సూఫీలకు పరమ ఇష్టం. సంగీతం, నృత్యంచే తన్మయులై, వారు మైమరచి నాట్యం చేయటం కద్దు. భగవంతునికి సంగీతం ప్రీతిపాత్రమని వారి విశ్వాసం. దేవునిలో ఐక్యం కావడమనే వారి ఏకైక లక్ష్యసాధనా ప్రక్రియలో, వారు సంగీతానికి ప్రాధాన్యత నివ్వడం జరిగింది. సంప్రదాయానికి అతీతమగు విశాల భావాలను కలిగి ఉండటమేగాక, వానిని కవిత్వధోరణిలో సూఫీలు వ్యక్తీకరించేవారు.

ప్రముఖ సూఫీల భావానుసారం, సూఫీ తత్వం మనస్సును, ఇంద్రియాలను పరిశుద్ధంగా ఉంచడం, దైవేచ్ఛననుసరించి ప్రవర్తించడానికి కోరికలు ఉండరాదు. ఆశలు, కాంక్షలు, పీటికిని, పవిత్ర ఆత్మ కునూ మధ్య నశించని, కూలిపోని అంతరం - గోడను నిర్మించడం సూఫీయిజం. ఒక్కమాటలో సూఫీజంను వర్ణించాలంటే, ఆత్మ సంయమనం, నిషేధాలను దూరీకరించి, విధులను అనుసరించడం.

సూఫీల లక్ష్య ప్రాప్తికి (దేవునితో ఏకమవడం), జీవితమే యాత్ర (సఫర్) అయింది. వారు అనుసరించిన మార్గం తరీకా-సులూల్. ఈ యాత్రలో విశ్రాంతి స్థానాలున్నాయి (మకాములు). ఆయా స్థానాల సమకూడిన గుణాలున్నాయి. (హల్). ఈ మార్గంలో పయనించే పథికునకు, నియమ క్రమమున్నది. ఈ క్రమానికైన విజ్ఞానం (మాలిఫత్), సామాన్య జ్ఞానం (ఇల్ము) కన్నా భిన్నం. ఈ జ్ఞానం హృదయ విజ్ఞానం (ఇల్ము ఉల్‌కులూచ్). సామాన్య జ్ఞానం బుద్ధి జనితం. ఈ ప్రత్యేక విజ్ఞానానికి ప్రత్యేక చిహ్నాలున్నాయి. (ఫవాఇద్). ఈ చిహ్నాలు దైవానుగ్రహానికి (ఫెజ్) చిహ్నాలు. ఈ ప్రత్యేక జ్ఞానానికి ఫలం - సర్వజ్ఞత, సౌందర్యం, సత్వతలో తన్మయ భావంలో ఐక్యత.

సూఫీ మార్గాన్ని అనుసరించే ప్రతి వ్యక్తి మొదట్లో ఒక ఆధ్యాత్మిక గురువు నాశ్రయించి, ఆయన చూపిన మార్గంలో నడ్చుకోవాలి. అతణ్ణి షేఖ్, మర్షిద్, లేక పీర్ అంటారు. సర్వసాధారణంగా శిష్యుడు, సర్వాత్మగా గురు నాజ్ఞలు పాటించాలి. అంతేకాక, తన కోరికలు, అలవాట్లు (హవా), స్వీయ ఇచ్ఛ (నఫీసు)ను విడనాడాలి. దైవాన్ని వెతికేవారు, అతని సన్నిధిని ఆశించేవారు. (కుర్‌బు), ఇలా చేయడం విధి.

9.4 : తొలి సూఫీలు

తొలి సూఫీల్లో 'బస్రా' వాస్తవ్యురాలైన 'రబియా' అనే మహిళ, ఒక సూఫీ సన్యాసిని. ఆమె భగవంతుని ప్రేమ, ఆత్మపారిశుధ్యాన్ని గూర్చి తప్ప, మరే విషయం తనకు తెలియదని ప్రకటించింది. పర్షియాకు చెందిన "బయాజిద్ బుస్తామీ", తొలి సూఫీ సన్యాసుల్లో ప్రముఖుడు. ఇతడు భగవంతునిలో అంతర్వ్యాప్తమైఉన్న తన్మయత్వం, నిగూఢతత్వం అను అంశాలను, ప్రప్రథమంగా పరిచయం చేశాడు.

BRAOU

అల్ ముహాసిబి తొలి సూఫీ రచయిత. అబ్దుల్లా అల్ ముహాసిబి క్రైస్తవ దైవ వాక్యాలను [gospel] వాడాడు. ఇతడు క్రీ.శ. 857లో మరణించాడు. క్రీ.శ. 10వ శతాబ్దారంభంలో సూఫీ మత సిద్ధాంతాల ప్రచారానికి, "ఇబన్ - అల్-హల్లజ్" అనే అతడు కృషి చేశాడు. ఇతడు భగవంతుని అంశ ప్రతి మానవుడిలో ఉంటుందని బోధించాడు. ఇతడు "ఇన్‌సాన్-కి-కామిల్" [సంపూర్ణ మానవుడు] అనే భావాన్ని బాగా ప్రచారం చేశాడు. ఫరీద్ - ఉద్దీన్ అత్తర్ (1136-1230 A.D.) అనే సూఫీ, వందకు పైగా గ్రంథాలను రాశాడు. ఇతడి రచనైన "తద్‌కిరాత్-అల్-ఔలియా" [Tadhkirat-al-Auliya] అనే గ్రంథం, తొలి సూఫీ ఉద్యమ చరిత్ర చదవటానికి ప్రధానాధారం. జలాలుద్దీన్ రూమీ అనే సూఫీ సన్యాసి కూడా, తన "మస్నవీ" గ్రంథంలో, సూఫీ బోధనలకు సంబంధించిన అమూల్య సమాచారాన్నందించాడు. ఈ 'మస్నవీ' గ్రంథపు శైలి, భాషను ఎందరో పండితులు ప్రశంసించారు. జలాలుద్దీన్ రూమీ దృష్టిలో, ప్రేమనేది అతి పవిత్రమైంది. శక్తివంతమైంది. అది మానవుల హృదయాలను పవిత్రం చేసి, ఆధ్యాత్మిక శక్తిని కల్గిస్తుంది. అతని దృష్టిలో మానవుల హృదయమే పవిత్ర దేవాలయం.

9.5 : సూఫీ సన్యాసులు

అబూ హామీద్ - అల్-గజలీ (క్రీ.శ. 1058-1111) గొప్ప తత్వవేత్త, సన్యాసి. ఇతడు అమితంగా దైవత్వాన్ని ప్రబోధించాడు. సూఫీ తత్వానికి నిజమైన తత్వ భావాన్ని జోడించాడు. మోక్ష ప్రాప్తికి పారవశ్యం (ecstacy), ఆత్మపరిశుద్ధ్యం అత్యవసరమని తెలియచెప్పాడు.

పంజాబ్‌ను గజని పాలకులు ఆక్రమించిన తరువాత, ఎందరో సూఫీ సన్యాసులు భారతావనికి వచ్చారు. లాహోర్‌లో స్థిరపడ్డ షేక్ ఇస్మాయిల్, వీరిలో ప్రథముడు. ఇతడు క్రీ.శ. 1088లో మరణించిన "దాతా-గంజ్-బక్ష్" బోధనలచే, విశేషంగా ప్రభావితుడయ్యాడు. ఇతడినే ఒక విధంగా భారతావనిలో సూఫీ ఉద్యమ పితగా వర్ణించొచ్చు. ఇతడు అసాధారణ మేధావి. గొప్ప రచయిత. ఇతడు సూఫీజంపై సుప్రసిద్ధ రచన చేసాడు. అదే "కష్‌ఫుల్ మహాజుబ్".

9.6 : సూఫీ మార్మికవాదులు

సూఫీ మార్మికవాదులు [Mystics] సూఫీ ఉద్యమానికి జన్మదాతలు, మార్గ నిర్దేశకులు. వీరు అరేబియాలో ఏ విధంగా సూఫీ ఉద్యమాన్ని వ్యాపింపచేశారో, అదే స్ఫూర్తితో వారి అనుచరులు భారతదేశంలో ప్రచారం చేసి, విశిష్ట స్థానాన్ని పొందారు. సూఫీ మార్మికవాదులు అత్యంత పవిత్ర హృదయం కలవారు. విశాల దృక్పథం, మానవత్వం, నిరాడంబరత, దైవభక్తి, వారి ఇతర ప్రధాన గుణాలు.

సూఫీ మార్మికవాదులు ఇస్లాం పవిత్ర సూత్రాలచే ఎంత గాఢంగా ప్రభావితులయ్యారో, అంతే గాఢంగా క్రైస్తవ మత సూత్రాలచే, హిందూతత్వంచే ప్రభావితులయ్యారు. ఈ సూఫీ మార్మిక వాదుల బోధనలకు పునాది "తౌహీద్" (Tauhid) అనే శబ్దం. దీని అర్థం దేవునితో ఐక్యం (Divine unity). ఈ సూఫీ మార్మికవాదుల్లో గొప్ప విద్యావేత్తలు, పండితులు, ప్రసిద్ధ ఆధ్యాత్మిక రచనలను గావించారు.

BRAOU

బస్రాలో క్రీ. శ. 781 లో జన్మించిన "అసద్-అల్-ముహాసిబి" బాగ్దాద్‌లో స్థిరపడ్డ తొలి సూఫీ మార్మికవాదుల్లో బహు మేధావి, ప్రసిద్ధ రచయిత. ఇతడు క్రీ.శ. 837 లో బాగ్దాద్ లోనే పరమపదించాడు. ఇతడు తన జీవిత కాలంలో తన బోధనలను పవిత్ర హృదయంతో, పవిత్ర ప్రవర్తనతో కొనసాగించాడు. ఇతని శిష్యుల్లో "అల్-జునైద్" ముఖ్యుడు. అసద్-అల్- ముహాసిబీ రచనల్లో **"అల్-రియా-లి-హఖుక్-అల్లా"** ఆణిముత్యం వంటిది. ఇతని రచనలో, వ్యక్తిగతమైన క్రమశిక్షణకు (Self-discipline) అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. **'అల్-రియా-లి-హఖుక్-అల్లా'** అనే రచనలో, అతడు "స్వీయ పరీక్ష" [Self- examination] లేక "ముహాసబా" అనే అంశానికి, అధిక ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ గ్రంధ ప్రభావం అల్ గజలీ రాసిన **"కితాబ్-అల్-వసాయా"** పై ఎక్కువగా కనపడుతుంది. అల్-ముహాసిబీ రెండో గొప్ప రచన **"కితాబ్-అల్-తవహ్హామ్"**. ఇందులో, ప్రేమ భావం గూర్చి అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చాడు.

ఈజిప్ట్‌కు చెందిన దు-ల-నవ్ [Dhu-l-Nun], అల్-ముహాసిబీకి సమకాలికుడు. దు-ల-నన్ సూఫీ తత్వానికి **ఆత్మజ్ఞానం [gnosis]** అనే భావాన్ని జోడించాడు. దు-ల-నవ్ ఎన్నో అద్భుత పద్యాలను రాశాడు. అబూయజీద్, అహ్మద్-ఇబ్-అల్ ఖర్రాజ్, అబూ-ల-హుస్సేన్-అల్- నూరీ మొదలైన వారు, ఇతర సుప్రసిద్ధ సూఫీ మార్మికవాదులు.

ఇస్లాం విస్తరణకు సూఫీ సన్యాసులు సల్పిన సేవను గుర్తించ కూడా, ఆచారపరులైన ఉలేమాలు సూఫీలను అనాచారులుగ భావించి, వారికి బాధలను కల్గించేవారు. సంగీతాన్ని ఆదరించి, నాట్యాన్ని అభ్యసించి, దైవ ప్రత్యక్షంలో మమ్మకముంచి, మసీద్, రోజా, హజ్‌లను నిర్లక్ష్యం చేయడం వల్ల, సూఫీలపై మత మార్తులు ఆగ్రహం చెందేవారు. సూఫీ సన్యాసుల్లో అత్యధికులు పవిత్రమైన నడతగల వారైనందువల్ల, ఎందరో సుల్తాన్‌లు, ప్రభువులు, సామాన్యులు వీరిని అత్యంత గౌరవప్రదంగా, పూజ్యంగా చూచుకొనేవారు.

B RAO U

9.7 : సూఫీ మత శాఖలు

కాలక్రమంలో సూఫీలు పలు శాఖలుగా, లేక సిల్‌సిలాలుగా విడిపోయారు. క్రీ.శ. 1200-1500 మధ్యకాలాన్ని భారతదేశ చరిత్రలో సూఫీ ఉద్యమ చికానయుగమనొచ్చు. ఈ కాలంలో ఎన్నో సూఫీ శాఖలు, సూఫీ ప్రవక్తలు వర్ధిల్లారు. వీరు ప్రజలను విశేషంగా ఆకర్షించారు. అబుల్ ఫజల్ తన రచనల్లో, 14 సూఫీ శాఖలను పేర్కొన్నాడు. అందులో ప్రధానమైనవి, చిస్తీశాఖ, సుహ్రావర్దిశాఖ, ఖాదిరీ శాఖ, నక్షబంది శాఖ. భారతదేశంలో బహుళ ప్రచారణ పొందిన సూఫీ శాఖ, చిస్తీ శాఖ. ఇతర దేశాల్లో అనేక సూఫీ శాఖలు వర్ధిల్లాయి.

9.7.1 : చిస్తీ శాఖ

పర్షియాలో చిస్తీ శాఖ స్థాపకుడు, ఖ్వాజా అబ్దుల్ చిస్తీ. పన్నెండవ శతాబ్దిలో ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ [క్రీ.శ. 1141-1236] ఈ శాఖను భారతదేశంలో ప్రవేశపెట్టాడు. ఇతడు తూర్పు పర్షియాలోని సెయిస్తాన్‌లో జన్మించాడు. బాల్యంలోనే తండ్రిని కోల్పోయిన ఖ్వాజా మొయినుద్దీన్ సన్యాసాన్ని స్వీకరించి, ఎన్నో ముస్లిం రాజ్యాలు తిరిగి, చివరికి నిషాపూర్ చేరాడు. అక్కడే ఇతనికి ఖ్వాజా ఉస్మాన్‌తో పరిచయ మేర్పడింది. క్రీ.శ. 1161 నాటికి, ఇతడు లాహోర్ చేరుకొన్నాడు. ఆ రోజుల్లో ఆ పట్టణం మహమ్మద్ గజనీ వారసుల పాలనలో ఉంది. క్రీ.శ. 1193 నాటికి ఖ్వాజా

మొయినుద్దీన్ తన కేంద్ర స్థావరాన్ని అజ్మీర్‌కు మార్చాడు. అప్పుడు ఆ పట్టణం చౌహాన్ వంశానికి చెందిన రాజపుత్రుల అధీనంలో ఉంది. ఇతడు ఆ పట్టణ శివార్లలో తన నివాసాన్ని ఏర్పర్చుకొన్నాడు. హిందూ సమాజంలోని తక్కువ కులాలవారికి, ఇస్లాం మత సూత్రాలను ప్రబోధించాడు. డా. ఏ.యల్. శ్రీవాత్సవ అనే చరిత్రకారుడి అభిప్రాయం ప్రకారం, ఈ సంఘటన భారతదేశంపై మహమ్మద్ ఘోరీ దండయాత్రకు ముందు, పృథ్వీరాజ్ పరాజయం, లేక మరణం కంటే ముందే జరిగింది. భారతదేశంలో ఒక విదేశీయుడైన సన్యాసి బోధనలు బహుళ ప్రచారం పొందటానికి, అతని పట్టుదల, గుణశీలాలు ఎంత దోహదం చేశాయో, హిందువుల ప్రేమ, సహనశీలత లాంటి గుణాలు అంతే దోహదం చేశాయి. [మూలం : ఏ.యల్.శ్రీవాత్సవ, **మెడీవల్ ఇండియన్ కల్చర్**, పుట సంఖ్య 80.]

ఖ్వాజా మొయినుద్దీన్ హిందూ సన్యాసుల వలె జీవితం గడిపేవాడు. హిందూ వేదాంత ధోరణిలో తన ప్రబోధనలను కొనసాగించాడు. అతని నిస్వార్థత, నిరాడంబరత, భగవంతుని పట్లగల విశ్వాసం, అనేక మంది హృదయాల్ని దోచుకుంది. అతని భక్తులుగా మార్చింది. అతడు అప్పుడప్పుడు అజ్మీర్ నుండి బయలుదేరి, వివిధ ప్రదేశాల్లో ఆధ్యాత్మిక యాత్రలను సల్పి, ప్రవచనాలను చేసేవాడు. అతని వ్యక్తిత్వం, బోధనలకు ప్రభావితులైన ఎందరో హిందువులు, ఇస్లాం పుచ్చుకొని, సూఫీలుగా మారారు. అతడు క్రీ.శ. 1236లో స్వర్గస్తుడయ్యాడు. అజ్మీర్‌లోని అతని గోరీ, నేటికీ అసంఖ్యాక హిందూ-ముస్లింల పవిత్ర స్థానంగా విరాజిల్లుతున్నది.

చిస్తీశాఖ స్థాపకుడైన ఖ్వాజా మొయినుద్దీన్ శిష్యుల్లో, 'షేక్ ఖుతుబుద్దీన్ భక్తియార్ కాకీ, షేక్‌హమీదుద్దీన్ ముఖ్యులు. మొదటి శిష్యుడు ఢిల్లీ, దాని పరిసరాల్లో, సూఫీ సిద్ధాంతాలను ప్రచారం చేయగా, రెండో శిష్యుడు [షేక్ హమీదుద్దీన్] నాగోర్ [రాజపుటానా] వద్ద తన నివాసాన్ని ఒక మట్టి ఇంట్లో ఏర్పాటుచేసుకొని, చిస్తీ శాఖ సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. ఒక సాధారణ భారతీయ గ్రామీణ రైతు వలె, హమీదుద్దీన్ కూడా తన జీవనాన్ని కొనసాగించాడు. ఇతడు పూర్తి శాఖాహారి. రాజపుటానా లోని హిందువులతో సంపూర్ణంగా కలసిమెలసి సహజీవనం గడిపాడు. వారి ఆదరాభిమానాలను పొందాడు.

ఇతని మొదటి శిష్యుడైన భక్తియార్ కాకి, మధ్య ఆసియాలోని ఫర్గానా నివాసి. ఇల్‌టుట్‌మిష్ సుల్తాన్ పరిపాలనా కాలంలో [క్రీ.శ. 1211-1236], తన గురువైన ఖ్వాజా మొయినుద్దీన్ ఆదేశం ప్రకారం, ఢిల్లీకి చేరి, స్థిరపడ్డాడు. భక్తియార్ కాకి రాజాదరణను నిరసించాడు. నిరాడంబరమైన, నిస్వార్థపూరితమైన జీవితాన్ని గడిపాడు. సంగీతమంటే భక్తియార్ కాకికి అధిక ప్రేమ. ఇతడు క్రీ.శ. 1236లో మరణించాడు. ఇతని గౌరవార్థమే కుతుబ్‌మీనార్ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఇల్‌టుట్‌మిష్, 'కుతుబ్‌మీనార్' అని పేరు పెట్టాడని ఒక వాదం.

షేక్ ఖుతుబుద్దీన్ భక్తియార్ కాకి శిష్యుల్లో, షేక్ ఫరీద్, లేక బాబా ఫరీద్ [క్రీ.శ. 1175-1265] సుప్రసిద్ధుడు. బాబా ఫరీద్ అజోధన్ [నేటి పాకిస్తాన్‌లోని పాక్‌పటన్] నివాసి. ఇతని పూర్వీకులు ఆఫ్ఘనిస్తాన్ నుండి ముల్తాన్‌కు వలస వచ్చి, స్థిరపడ్డారు. బాబా ఫరీద్ కొంత కాలం వివాహ జీవనం గడిపాడు. అతనికి అనేక మంది భార్యలు, సంతానం ఉంది. కాని, మధ్య వయస్సులో గర్భదరిద్రుడై, దైవ సేవకు సిద్ధపడ్డాడు. అతడు హిందూ భక్తి ప్రబోధకులకు చేరువయ్యాడు. పండితులు, పామరులు అతని ప్రబోధనలచే విశేషంగా ప్రభావితులయ్యారు. శిక్కుల పవిత్ర గ్రంథమైన 'ఆదిగ్రంథ్' పై కూడా, ఇతని బోధనల ప్రభావం అధికంగా పడిందని పండితుల వాదం. సుల్తాన్ బాల్బన్ [క్రీ.శ. 1266 - 1286], షేక్ ఫరీద్ భక్తుడు.

BRAOU

షేక్ ఫరీద్ శిష్యుల్లో హజ్రత్ నిజాముద్దిన్ ఔలియా సుప్రసిద్ధుడు [క్రీ.శ. 1236-1325]. ఇతడు తన కేంద్రాన్ని ఘియాస్‌పూర్‌లో నెలకొల్పాడు. నిజాముద్దిన్ ఔలియా ఖిల్జీ వంశపు రాజుల్లో ఘనుడైన అల్లావుద్దిన్ ఖిల్జీకి సమకాలికుడు. ఇతడు క్రీ.శ. 1258లో ఢిల్లీ చేరి, బాబా ఫరీద్‌కు శిష్యుడయ్యాడు. ఇతడు దర్బార్ విలాసాలకు, రాజాదరణకు, వ్యతిరేకి. అల్లాఉద్దీన్ ఖిల్జీని కూడా కలవటానికి నిరాకరించాడు. సుల్తాన్ ఆస్థానంలో ఉన్న సంకుచిత ఉలేమాలను వ్యతిరేకించాడు. తన ప్రబోధనలచే, హిందూ-ముస్లిం వర్గాల్లో ఎందరో అనుచరుల్ని పొందిన నిజాముద్దిన్ ఔలియా, క్రీ.శ. 1325లో, తన 89వ ఏట పరమపదించాడు.

భారత దేశంలో వర్ధిల్లిన చిస్తీ శాఖకు చెందిన సూఫీ సన్యాసులందరు, నిరాడంబరమైన, నిస్వార్థపూరితమైన జీవితాన్ని గడిపారు. వీరు కావాలని పేదరికాన్ని అనుభవించేవారు. ఉపవాసాలు, చేసి, శరీర క్లేశాన్ని కొనితెచ్చుకొనేవారు. ఈ శాఖవారు హిందూ-ముస్లిం వర్గాల నుండి శిష్యులను పొందారు. భారతీయుల జీవన స్రవంతిలో చిస్తీ శాఖ సూఫీ సన్యాసులు కీలక పాత్ర వహించారు. ఈ శాఖవారు భారతదేశమంతటా ఉన్నారు. ఎక్కువగా రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, బెంగాల్, బరిస్సా రాష్ట్రాల్లో, దక్షిణ హిందూదేశంలో ఉన్నారు.

9.7.2 : సుహ్రావర్దీ శాఖ

భారతదేశంలో బహుళ ప్రచారణ పొందిన సూఫీ శాఖల్లో రెండోది, సుహ్రావర్దీ శాఖ. దీని స్థాపకుడు, బాగ్దాద్ వాస్తవ్యుడైన షేక్ షహాబుద్దిన్ సుహ్రావర్దీ [క్రీ.శ. 1145 - 1234]. అతని ముఖ్య శిష్యుల్లో ఒకడైన షేక్ బహావుద్దిన్ జకారియా సుహ్రావర్దీ [క్రీ.శ. 1182-1263], భారతదేశంలో సుహ్రావర్దీ శాఖను స్థాపించాడు. ఇతడు ముల్తాన్ నివాసి. తన ఖాన్కా [మఠం] ను ముల్తాన్‌లో నెలకొల్పాడు. అక్కడే అర్ధ శతాబ్దానికి పైగా జీవించి, ఈ శాఖను ప్రచారం చేశాడు. ఇతడు ఇస్లాం మత ప్రధాన కేంద్రాలైన మక్కా, మదీనా, బాగ్దాద్, సామర్ఖండ్, బుఖారా, ఖొరాసాన్‌లను సందర్శించాడు. క్రీ.శ. 1263 లో మరణించడానికి ముందే, ఉత్తర భారతావనిలో ఇతడు ఎందరో భక్తులను ఆకట్టుకొన్నాడు. ఇతడు సమకాలీన రాజకీయాల్లో సైతం, ప్రత్యేక శ్రద్ధను చూపాడు. ఢిల్లీ సింహాసనం కోసం ఇల్‌టుట్‌మిష్, కుబాచాల మధ్య జరిగిన పోరాటంలో, జకారియా బహిరంగంగా ఇల్‌టుట్‌మిష్ పక్షం వహించాడు. దీనికి ప్రతిఫలంగా, ఇల్‌టుట్‌మిష్ "షేక్- ఉల్-ఇస్లామ్" [ఇస్లాం నాయకుడు] అనే బిరుదును అతనికి ప్రసాదించాడు. జకారియా సాధ్యమైనంతవరకు శ్రీమంతులతో, పర్యాటకతో, సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకొన్నాడు. వారి నుండి బహుమానాలను [ధనం, వస్తువులు, భూములు] స్వీకరించాడు. అందుకే, కొందరు చరిత్రకారులు ఇతణ్ణి యూవత్ మధ్యయుగ సూఫీ సన్యాసులో ఆగర్భ శ్రీమంతుడని వర్ణించారు.

సుహ్రావర్దీ శాఖకు చెందిన సూఫీ సన్యాసుల బోధనలకు, చిస్తీ శాఖకు చెందిన సూఫీ సన్యాసుల బోధనలకు కల, అతి ప్రధానమైన భేదమేమంటే, "చిస్తీలు అతి కఠోరమైన నియమాలతో కూడిన జీవితాన్ని గడపాలని తెల్పగా, సుహ్రావర్దీ శాఖవారు పై విషయాన్ని తిరస్కరించారు." జకారియా ప్రచారం చేసిన సూఫీ తత్వానికి, చిస్తీ శాఖకు చెందిన సూఫీ తత్వానికి, చాల విషయాల్లో వ్యత్యాసముంది. ఉపవాసాలను చేయడం, దారిద్ర్యాన్ననుభవించడం, ఇతనికి నచ్చదు. విలాసప్రదమైన జీవితాన్ని గడపడంలో ఏలాంటి తప్పులేదని, అందుకై సంపద, ఆస్తులు కల్గి ఉండటం ధర్మ సమ్మతమేనని, సుహ్రావర్దీలు నమ్మారు. జకారియా సౌఖ్యప్రధానమైన జీవితాన్ని గడిపాడు. అధిక సంపదను కూడబెట్టాడు.

BRAOU

చిస్తీలు అనుసరించిన, షేక్ ముందు వంగి నమస్కరించు పద్ధతిని కూడా ఖండించారు. మిగతా సూఫీ శాఖలు, ఆత్మ పరిపక్వతకు, రాజకీయాలతో, సుల్తాన్‌లతో సంబంధాలు అవసరంలేదని విశ్వసించారు. కాని, సుహ్రావర్దీ శాఖకు చెందిన సూఫీ సన్యాసులు, రాజకుటుంబాలతో సంబంధాన్ని సమర్థించారు. సుహ్రావర్దీ శాఖీయులు రాజు దైవాంశసంభూతుడనే హిందువుల ఆచారంతో ఏకీభవించి, సుల్తాన్‌ను అగౌరవపరిస్తే, అది దేవుణ్ణి అవమానపర్చినట్లేనని భావించారు. అందువల్ల, సుహ్రావర్దీశాఖ, ముస్లింలలో చాల వరకు ఉన్నత వర్గీయులకే పరిమితమైంది.

షేక్ బహావుద్దీన్ జకారియా మరణానంతరం [క్రీ.శ. 1263], సుహ్రావర్దీ శాఖ అనేక ఉప శాఖలుగా చీలిపోయింది. ముల్తాన్, ఉచ్, సింధ్ ప్రాంతాలు, ఈ ఉప శాఖలకు కేంద్రాలయ్యాయి. జకారియా కుమారుడైన బద్రుద్దీన్ ఆరిఫ్, ముల్తాన్‌కు చెందిన సుహ్రావర్దీ శాఖకు ముఖ్య మతాధిపతయ్యాడు. బద్రుద్దీన్ శిష్యుల్లో ఒకడైన జలాలుద్దీన్ సుర్ఖ్ బుఖారీ, ఉచ్‌లో విరాజిల్లిన సుహ్రావర్దీ శాఖకు అధిపతి. బెంగాల్‌లోని లక్నౌతిలో, షేక్ జలాలుద్దీన్ తబ్రెజి అనే సుహ్రావర్దీ శాఖ సన్యాసి, ఒక ఖాన్కాను నెలకొల్పాడు. ఇతని బోధనలచే ప్రభావితులైన ఎందరో బెంగాలీలను, ఇతడు ఇస్లాంలోకి చేర్చాడు. ఈ శాఖకు చెందిన ఖాన్కాలు విశాలంగా, అన్ని వసతులతో, ఐశ్వర్యంతో కూడుకొని ఉన్నాయి.

9.7.3 : ఖాదిరీ శాఖ

ఈ శాఖను బాగ్దాద్ నివాసైన షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ [క్రీ.శ. 1077-1166] స్థాపించాడు. భారతదేశంలో ఖాదిరీ శాఖను పదిహేనో శతాబ్దిలో ప్రవేశపెట్టిన మెనత, షానియామతుల్లా మఖ్దుమ్ మహమ్మద్ జిలానీకి దక్కుతుంది. క్రీ.శ. 1482 లో ఇతడు భారతదేశానికి వచ్చి, ఉచ్‌లో తన శాఖ సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. క్రీ.శ. 1517 లో ఇతడు మరణించాడు. ఇతని కుమారుడైన అబ్దుల్ ఖాదిరీ [క్రీ.శ. 1459-1533] కూడా, ఈ శాఖ అభివృద్ధికి కృషి సల్పాడు. ఈ శాఖకు చెందిన సూఫీ సన్యాసులు, విలాసప్రదమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపారు. అనేక మంది హిందువులు సైతం, వీరి అనుచరులుగా మారారు. మీర్ మియాన్ [క్రీ.శ. 1550-1635] అనే ఖాదిరీ శాఖ సూఫీ సన్యాసి, జహాంగీర్, షాజహాన్ మొగల్ చక్రవర్తులకు సమకాలికుడు. వారికి అతడు సామ్రాజ్యంలోని అన్ని వర్గాలను సమాన దృష్టితో చూడాలని ఉపదేశించాడు.

ఖాదిరీ శాఖ సూఫీ సన్యాసులు సంగీతాన్ని ఆదరించలేదు. ప్రారంభ దశలో ఉచ్, సింధ్ ప్రాంతాలకు పరిమితమైన ఖాదిరీ శాఖ, తరవాత కాలంలో ఆగ్రా, అజ్మీర్, వాటి పరిసర ప్రాంతాలకు వ్యాపించింది.

9.7.4 : నక్షబంది శాఖ

ఈ శాఖ భారతదేశంలో, పదహారో శతాబ్దంలో ప్రవేశించింది. అక్బర్ పరిపాలనా తుది సంవత్సరాల్లో ఇది వేగాన్ని పుంజుకుంది. ఖ్వాజా ఒక్వీబిల్లా [క్రీ.శ. 1563-1603], ఈ శాఖ వ్యాప్తికి కారకుడు. ఇతడు అక్బర్ చక్రవర్తి చివరి కాలంలో కాబూల్ నుండి ఢిల్లీకు చేరుకొన్నాడు. నక్షబంది శాఖ సిద్ధాంతాలు ఇస్లాం మత సంప్రదాయానికి చాల దగ్గరగా ఉంటాయి. అందువల్ల, ఈ శాఖవారు అక్బర్ చక్రవర్తి ప్రవర్తించిన పరమత సహన విధానాలను, విశాల మతాభిప్రాయాలను ఖండించారు. అక్బర్‌ను ఒక్వీబిల్లా ఇస్లాం మత వ్యతిరేకి అని కూడా విమర్శించాడు. అక్బర్

BRAOU

మిత్రుడు, ఆస్థాన విద్వాంసుడైన అబుల్ ఫజల్ మరణంతో, నక్షబంది శాఖ అధిపతైన ఒక్వీబిల్లా, మొగల్ ఆస్థానం లోని ఉన్నత ఉద్యోగుల్ని, అధికారుల్ని, తన శాఖలో చేరేట్లు చేశాడు. ఇట్లు చేరినవారిలో, అక్బర్ చక్రవర్తి పెంపుడు తల్లి కొడుకైన మీర్జా అజీజ్ ఖోకా, షేక్ ఫరీద్, లాహోర్ గవర్నరైన కిల్లిచ్ ఖాన్, బైరాంఖాన్ కుమారుడైన అబ్దుల్ ఖాన్-ఐ-ఖానన్ మొదలగువారు ముఖ్యులు.

ఒక్వీబిల్లా శిష్యుడైన షేక్ అహ్మద్ సర్‌హింది నాయకత్వంలో, ఈ శాఖ అత్యున్నత దశకు చేరింది. ఇతడు మానవునికి, భగవంతునికి గల సంబంధం, ఒక బానిస, యజమానికి మధ్యగల సంబంధం వంటిదని, సాధారణంగా సూఫీలు భావించినట్లు ప్రేమికుల మధ్య సంబంధం కాదని, తెలిపాడు. ఇతడు షియాలను, హిందువులను వ్యతిరేకించాడు. తనకంటే ముందు బోధించిన సూఫీల ప్రబోధనలను విమర్శించాడు. ఇతడు తన తత్వాన్ని ఒక భిన్న మార్గంలో ప్రబోధించాడు. చిస్తీల, రాజప్రాసాదాలకు దూరంగా ఉండాలన్న వాదనను, ఇతడు తీవ్రంగా ఖండించాడు. చక్రవర్తులను ఇస్లాం మత ప్రచారానికి వినియోగించుకోవడం తప్పలేదని, ఇతని వాదం. ఇతని దృష్టిలో ఇస్లాం, హిందూ మతాలు రెండూ భిన్న ధృవాలు. కాబట్టి, వీటి మధ్య సయోధ్య అసంభవం. ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించిన వారిలో, దారాషికో ఒకడు. కాని, సర్‌హింది బోధనలచే, ఔరంగజేబ్ విశేషంగా ప్రభావితుడై, సంకుచిత మత విధానాన్ని అవలంబించాడు.

9.7.5 : ఫిరదౌసియా శాఖ

ఫిరదౌసియా శాఖ సుప్రావర్డీ శాఖలోని ఉపాంగం. ఖ్వాజా నిజాముద్దీన్ ఫిరదౌసీ శిష్యుడైన హర్‌ుద్దీన్ యహ్యా, దీని స్థాపకుడు. ఇతడు ఇస్లాం మతాన్ని ఆధునీకరించటానికి కృషి చేశాడు. ఇతడు గొప్ప రచయిత. **'మక్తుబాత్'**, **'మల్‌ఫుజాత్'** ఇతని రచనలే. "మానవసేవయే మాధవసేవ" అను సిద్ధాంతాన్ని నమ్మిన సూఫీ ఇతడు. అవసరమున్న వారికి ధన, ధాన్య, విద్య, వాక్కు ద్వారా సహాయం చేయమని, ఇతడు తన అనుచరులకు సలహా ఇచ్చాడు. ఇతని దృష్టిలో రాజు, లేక పాలకుడి ప్రధాన విధి, అవసరం ఉన్న పేదవారికి తిండి, బట్ట, నీడ కల్పించడం.

9.7.6 : షత్తారి శాఖ

భారతదేశంలో లోడి సుల్తాన్‌ల పాలనా కాలంలో షత్తారి శాఖ ప్రవేశించింది. షా అబ్దుల్లా భారతదేశంలో షత్తారి శాఖను ప్రారంభించాడు. ఇతని అనంతరం, షత్తారి శాఖను నడిపిన వారిలో ముహమ్మద్ గౌత్ [క్రీ.శ. 1485-1562] ముఖ్యుడు. ఇతడు గ్వాలియర్ నివాసి. ఇతడు హాజీ హమీద్ హన్సూర్ శిష్యుడు. ఇతని రెండు సుప్రసిద్ధ రచనలు, **'జవాహిర్-ఇ-ఖమ్సా'**, **'ఖలీద్-ఇ-మకాజిన్'** బహుళ జనాదరణను పొందాయి.

హుమాయూన్ చక్రవర్తి, షేర్‌షా సూర్‌లు ఇతని బోధనలచే విశేషంగా ప్రభావితులయ్యారు. అక్బర్ ఆస్థానంలోని సుప్రసిద్ధ సంగీతకారుడైన తాన్‌సేన్ కూడా, ఈ శాఖనే అనుకరించాడు. షత్తార్ శాఖ సూఫీ సన్యాసులు హిందూ-ముస్లిం వర్గాలను సన్నిహితం చేయటానికి ఎంతో పాటు పడ్డారు. వీరు హిందువుల తత్వాన్ని, ఆచారాలను అమితంగా గౌరవించారు. వీరిలో కొందరు సంస్కృత భాషను అభ్యసించి, పాండిత్యాన్ని సంపాదించారు. వజియా-ఉల్-ద్దిన్ గుజరాతీ [క్రీ.శ. 1589], షాపీర్ [మీరట్‌కు చెందిన] లు షత్తారి శాఖకు చెందిన ఇతర ముఖ్య సన్యాసులు. ఈ శాఖ సూఫీ సన్యాసులు షేక్, లేదా పీర్‌కు, అత్యున్నత గౌరవస్థానాన్నిచ్చేవారు. వీరు భగవంతుడికి,

BRAOU

అనుచరులకు మధ్యన, పీర్‌ను వారధిగా భావించారు. షత్తారీ శాఖవారు కూడా, కఠిన నియమాలను వ్యతిరేకించారు. తత్ఫలితంగా, ఈ శాఖ ఎక్కువ ప్రజాభిమానాన్ని పొందింది.

9.7.7 : ఇతర శాఖలు

పైన వర్ణించిన ప్రముఖ సూఫీ శాఖలతోపాటు, మరికొన్ని చిన్న శాఖలు కూడా, భారతదేశంలో విరాజిల్లినాయి. అవి: మదరియా లేక తబాఖతియా శాఖ, గుర్జుమార్ శాఖ, జలాలియా ముసా శాఖ, వహాబీ శాఖలు. ఈ చిన్న శాఖలకు చెందిన సూఫీ సన్యాసుల బోధనల ప్రభావం, ప్రజలపై చాల స్వల్పంగా ఉంది.

9.8 : దక్షిణ భారతదేశంలో సూఫీ మతం

9వ శతాబ్దంలో నూరుద్దీన్ అనే సూఫీ సన్యాసి, ఈజిప్ట్ నుండి దక్షిణ భారతావనికి వచ్చి, రక్షసభువన్ [Rakshasa bhuvan], దోన్‌గావ్ [Dongaon] అనే ప్రాంతాల నుండి సూఫీ మతాన్ని వ్యాప్తి చేశాడు. 13వ శతాబ్దంలో వాసికెక్కిన సూఫీ సన్యాసులైన జలాలుద్దీన్ గంజ్ రవా, మోమిన్ అరిఫ్‌లు దక్షిణానికి వచ్చారు. అబ్దుర్ జబ్బర్ మల్కాపురి రచించిన **తజ్‌కిర్-ఇ-ఔలియా-ఇ-దఖన్** [Tazkir-i-Auliya-i-Dakhan] అనే గ్రంథం, దక్షిణ భారతంలో ఘుమారు 350 మంది సూఫీ సన్యాసులు వర్ధిల్లినారని, బుర్హన్‌పూర్, ఔరంగాబాద్, హైదరాబాద్, గుల్బర్గా, బీదర్, బీజాపూర్‌లు, ప్రముఖ ఇస్లాం మత కేంద్రాలని తెలియజేస్తూంది. 13వ శతాబ్దంలో అరేబియా నుండి వచ్చిన సర్‌మాస్ట్ (Sarmast) అనే సూఫీ సన్యాసి, ఇస్లాంను, సూఫీ మతాన్ని దక్షిణంలో వ్యాప్తిచేసినట్లు కనిపిస్తూంది. కాకతీయుల కాలంలో, షేక్ షిహాబుద్దీన్ సుహ్రావర్డీ శిష్యుడైన బాబా షరీఫుద్దీన్, ఆంధ్ర దేశంలో సూఫీ మతాన్ని వ్యాప్తిచేశాడు. ఆనాటి మహారాష్ట్రలో, వైఠాన్ ప్రముఖ సూఫీ కేంద్రం. షామొయిజుద్దీన్, నిజాముద్దీన్‌లు, ఈ ప్రాంతం నుండి సూఫీ తత్వాన్ని ప్రచారం చేశారు.

9.9 : ఖాన్కా [మఠం] నిర్వహణ

సూఫీ సన్యాసుల కార్యకలాపాలకు కేంద్ర స్థావరమే, ఖాన్కా. భారతదేశంలో వివిధ శాఖలకు చెందిన సూఫీ సన్యాసులు పలు ప్రాంతాల్లో ఖాన్కాలను నెలకొల్పారు. నిజామి అనే చరిత్రకారుడు తన **'రెలిజియన్ అండ్ పాలిటిక్స్ ఇన్ ఇండియా'** అనే గ్రంథంలో చిస్తీల ఖాన్కాను ఈ క్రింది విధంగా వర్ణించాడు. ప్రతి ఖాన్కాలో ఒక పెద్ద హాలు ఉండేది. ఈ హాలులో ఎన్నో స్తంభాలు ఉండేవి. ప్రతి స్తంభం వద్ద ఒక శిష్యుడు కూర్చుండేవాడు. అతని ప్రక్కనే అతని వస్తువులన్నీ ఉండేవి. అనుభవజ్ఞుడైన వాడ్ని 'ఖాన్కా' నిర్వహణ కొరకు నియమించేవారు. ప్రతి ఖాన్కాలో తప్పనిసరిగా ఒక వంటశాల [లంగర్] ఉండేది. ప్రతి ఖాన్కాలో ఒక షేక్ ఉండేవాడు. అతడు మిగతా భక్తులకు, శిష్యులకు మార్గదర్శకుడిగా పనిచేసేవాడు. ఖాన్కాలో శిష్యులు వంటకంలో, భోజనం వడ్డించడంలో పాత్రను నిర్వహించేవారు. ఖాన్కాకు ఎందరో పేదలు, రాజకుటుంబీకులు, సర్దార్లు, శ్రీమంతులు వచ్చేవారు. వీటికి శ్రీమంతులు, రాజోద్యోగులు దానాలు, బహుమతులను ఇచ్చేవారు. చిస్తీ సూఫీ సన్యాసులు మాత్రం దానాలు, బహుమతులను నిరాకరించారు.

BRAOU

చిస్తీ శాఖకు చెందిన ఖాన్కాకు, సుహ్రావర్దీ శాఖకు చెందిన ఖాన్కాకు, కొన్ని వ్యత్యాసాలు కనిపిస్తాయి. సుహ్రావర్దీ శాఖకు చెందిన సూఫీ సన్యాసులు సుల్తాన్‌లతో, సర్దార్‌లతో, సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకొన్నందువల్ల, వారి ఖాన్కాలకు నిరంతర ఆదాయం, బహుమానాలు వచ్చాయి. వీరు జాగీర్‌లను కూడా పొందారు. అందువల్ల, వీరి ఖాన్కాలు చాలా విశాలంగా ఉండేవి. ఈ ఖాన్కాల అధిపతులు చాల శ్రీమంతులు. ఉదాహరణకు, షేక్ బహాఉద్దీన్ జకారియా మధ్యయుగంలో ఆగర్భ శ్రీమంతుడైన సూఫీ సన్యాసి. ఖాన్కాలలో చిస్తీలు పేదలకు ధనాన్ని, ఆహారాన్ని పంచిపెట్టేవారు. కాని, సుహ్రావర్దీలు పేదలకు ధనాన్ని పంచేవారు కాదు. ఇంకో ముఖ్య విషయమేమంటే, సుహ్రావర్దీ శాఖకు చెందిన ఖాన్కాలలో, చిస్తీ ఖాన్కాల వలె, సామాన్య ప్రజానీకానికి, పేదలకు ప్రవేశం లభించేది కాదు. సుహ్రావర్దీ శాఖకు సంబంధించిన ఖాన్కాలు, ఎంతో హుందాగా, అలంకరణతో కూడి, చూపరులను ఆకర్షించేవి.

9.10 : సూఫీ ఉద్యమ పతనం

ఢిల్లీ సల్తనత్, మొగల్ చక్రవర్తి అక్బర్ కాలంలో, ఉజ్జ్వల భవిష్యత్తును చవిచూసిన సూఫీ ఉద్యమం, ఆ తర్వాతి కాలంలో తన ప్రాముఖ్యతను కోల్పోయింది. మొగల్‌ల కాలంలో సూఫీల సంఖ్య పెరిగినప్పటికీ, సూఫీ ఉద్యమ విశిష్టత సన్నగిల్లి, పతనం ప్రారంభమైంది. పతనానికి గల కొన్ని ముఖ్య కారణాలను క్రింది విధంగా వేర్కొనొచ్చు.

1. సూఫీ సన్యాసుల [శాఖల] మధ్య విభేదాలు.
2. నాయకత్వ లక్షణాలు, ఆత్మపరిశుద్ధ్యం లేని వారు ఖాన్కాలను నడపడం.
3. కొందరు సూఫీ సన్యాసులు రాజకీయాల్లో జోక్యాన్ని కల్గించుకోవడం.
4. సూఫీ సన్యాసుల ఉన్నత నైతిక ప్రమాణాలు దిగజారడం.
5. భక్తి ఉద్యమం వల్ల హిందూ సమాజంలో మార్పు వచ్చి, అగ్రవర్ణాల ఆలోచనా సరళిలో మార్పు సంభవించటం వల్ల, సూఫీ సన్యాసుల వద్దకు వెళ్లే హిందువుల సంఖ్య తగ్గడం.
6. చక్రవర్తుల మార్పు మొదలైనవి.

9.11 : హిందూ సంస్కృతికి సూఫీ మత సేవ

భక్తి ఉద్యం మాదిరిగానే, మధ్యయుగ భారతదేశంలో కొనసాగిన సూఫీ ఉద్యమం కూడా, హిందూ సంస్కృతికి ప్రశంసనీయమైన సేవ చేసింది. సూఫీ మార్మికవాదులు [mystics] వివిధ ప్రాంతాల్లోని సామాన్య జనాల్లో ఇస్లాం సంస్కృతిని వ్యాపింపచేయడంలో, అద్వితీయమైన పాత్రను నిర్వహించారు. సూఫీ సన్యాసులు సమానత్వానికి, సౌభాతృత్వానికి అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఈ ఆదర్శాలు హిందూ సమాజంలోని నిమ్నజాతులవారిని ఎంతగానో ఆకర్షించాయి. తత్ఫలితంగా, పెద్ద మొత్తాల్లో ప్రజలు ముఖ్యంగా, బెంగాల్ ప్రాంతంలో, ఇస్లాంను స్వీకరించారు. సూఫీ శాఖల్లో, ముఖ్యంగా చిస్తీ శాఖ వారు, పర మతాల పట్ల సహన భావాన్ని ప్రదర్శించారు. సూఫీ సన్యాసులు తమ బోధనల ద్వారా, హిందూ-ముస్లిం మతాల మధ్యగల అగాధాన్ని, సంకుచిత భావాలను రూపుమాపడానికి

BRAOU

కృషి చేశారు. వీరిలో కొందరు, తమ నిస్వార్థసేవ, నిరాడంబరత, సహనశీలత, ఆత్మపరిశుద్ధత అనే గుణాల ద్వారా, భగవంతుణ్ణి ఆరాధించటానికి జాతి, కుల, మత, లింగ భేదాలు అడ్డురావని చాటి చెప్పారు. వీరు దివ్యత్వంలోని ఏకత్వాన్ని; కర్మకాండలు, తీర్థయాత్రలు, ఉపాసాలకన్నా, భక్తిమార్గం శ్రేష్ఠమని నొక్కి చెప్పారు. హిందూ సమాజంలో నెలకొని ఉన్న కుల వ్యవస్థను కొంతవరకు సడలించడంలో, సూఫీ సన్యాసులు కీలక పాత్ర వహించారు. తక్కువ కులాలకు చెందిన కొందరు హిందువులు, ఇస్లాంను స్వీకరించి, సూఫీ సన్యాసులకు శిష్యులయ్యారు.

సూఫీ మార్మికవాదులు, సూఫీ మత శాఖలు ఉన్నత ప్రమాణాలుగల నైతిక విలువలను, క్రమ శిక్షణను ప్రజలకు అందించారు. మద్యం, జూదం, బానిసత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది హిందువులకు కూడా మేలు చేసింది. హిందూ, ఇస్లాం మతాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పటానికి అవిరళ కృషి సల్పిన ప్రముఖ భక్తి ఉద్యమ హిందూ నాయకులపై, తాత్వికులపై, గాఢమైన ముద్ర వేసింది.

డా. ఏ. యల్. శ్రీవాత్సవ అనే చరిత్రకారుడి దృష్టిలో, భారతదేశంలో సూఫీ ఉద్యమం ఉన్నత స్థాయిలో కొనసాగి, కొంతవరకు హిందువుల ఆలోచనా విధానాన్ని, జీవన శైలిని, సామాజిక వ్యవస్థను ప్రభావితం చేసినప్పటికీ, హిందువులు చాలవరకు సూఫీ ఉద్యమానికి దూరంగా ఉన్నారన్నాడు. అంతేకాక, అక్బర్ చక్రవర్తికి ముందు, హిందువులు ముస్లిం పాలకులతోనూ, సన్యాసులతోనూ స్వేచ్ఛగా, స్నేహపూర్వకంగా మెలగలేదని చెప్పాడు. [మూలం - **మెడీవల్ ఇండియన్ కల్చర్**, పుట. 77]

డా. ఆర్. సి. మజుందార్ అనే మరో సుప్రసిద్ధ చరిత్రకారుడి దృష్టిలో, మధ్యయుగ భారతదేశ చరిత్రలో సూఫీ ఉద్యమపు చారిత్రక ప్రాధాన్యత ప్రశంసనీయమే. కానీ, హిందూ సంస్కృతిపై సూఫీ సన్యాసుల బోధనలు విశేషంగా ప్రభావాన్ని చూపి, అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలను సూఫీ మతాన్ని స్వీకరించేట్లు చేసిందనేది, నమ్మశక్యంకాని విషయమని చెప్పాడు. పైగా, హిందూ-ముస్లిం సంస్కృతుల మధ్య, శాశ్వతమైన వారధిని నిర్మించడానికి సూఫీ భక్తి బోధకులు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయని, ఏమైనా వారు సాధించిన విజయాలు తాత్కాలికమైనవని, సూఫీ మతం శీఘ్రంగా క్షీణించిందనీ వ్యక్తీకరించాడు. [మూలం - **ది ఢిల్లీ సల్తనత్**, పుట. 555]

ఆచార్య యూసఫ్ హుస్సేన్‌గారి దృష్టిలో, సూఫీ ఉద్యమకారులు భారతీయ సంస్కృతికి ప్రశంసనీయమైన సేవ చేశారు. సూఫీ సన్యాసులు పవిత్ర కొరాన్‌లోని సిద్ధాంతాలనే ప్రజల్లో ప్రచారంచేసి, వారిలో ఆత్మపరిశుద్ధతను కల్గించి, సత్‌శీలులుగా తీర్చిదిద్దారని చెప్పాడు. వారి బోధనలు కొంత వరకు ఆత్మశాంతిని, మానసిక శాంతిని, అన్ని వర్గాలవారికి కల్గించినాయని అభిప్రాయపడ్డాడు. [మూలం - **గ్లింప్సెస్ ఆఫ్ మెడీవల్ ఇండియన్ కల్చర్**, పుట. 67]

సూఫీ ఉద్యమకారులు కుల, మత వ్యవస్థను, విగ్రహారాధనను వ్యతిరేకించి, సమానత, స్వేచ్ఛ, దయ, సోదర భావం మొదలగు మంచి గుణాలను ప్రజల్లో ప్రచారం చేయడం వల్ల, దీనికి ప్రభావితులైన హిందూ తత్వవేత్తలు, ఇస్లాంను పుచ్చుకుంటున్న తక్కువ కులాలకు చెందిన హిందువుల స్థితిగతులను మెరుగుపర్చడానికి, వారికి హిందూ సమాజంలో మిగతా వర్గాల వారితో సమానంగా గౌరవ స్థానాన్ని కల్పించడానికి కృషిచేశారు. ఈ విధంగా సూఫీ ఉద్యమం, మధ్యయుగ భారతదేశ సమాజంలో సమతౌల్య స్థితిని కాపాడటంలో, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, చక్కని సాధనంగా పనిచేసింది.

BRAOU

కొందరు సూఫీ సన్యాసులు భారతీయ భాషల, సాహిత్యాభివృద్ధికి విశేష కృషిని సల్పారు. బాబా ఫరీద్ పంజాబీ సాహిత్యాభివృద్ధికి గణనీయమైన కృషిని చేశాడు. 'అవధి' భాషాభివృద్ధికి కుతుబాన్, జయాసీ, నూర్ మహమ్మద్‌లు దోహదం చేశారు. అదే విధంగా, ఉర్దూ భాషాభివృద్ధికి సూఫీ సన్యాసులు గొప్ప సేవ చేశారు.

9.12 : సంగ్రహంగా

మధ్యయుగ భారతదేశంలో భక్తి ఉద్యమానికి సమాంతరంగా కొనసాగింది, సూఫీ ఉద్యమం. ఇది ఇస్లాం మతం నుండి ఆవిర్భవించింది. దీని తత్వం నిగూఢమైంది.

ఢిల్లీ సుల్తాన్‌ల అధికార స్థాపనకు ముందే సూఫీలు మన దేశంలో ప్రవేశించారు. వీరి పాలనా ప్రారంభంతోపాటు, సూఫీల రాక అధికమైంది.

సూఫీ అంటే, ప్రపంచవాసనారహితుడు. పరిశుద్ధాత్ముడు. వీరు ప్రేమ తత్వాన్ని, సమాన తత్వాన్ని, సౌభాతృత్వాన్ని ప్రబోధించారు.

సూఫీలు పలు శాఖలుగా విభజన చెందారు. అందులో చిస్తీ శాఖ, సుహ్రావర్దీ శాఖ, ఖాదిరీ శాఖ, నక్షబంది శాఖ, ఫిరదౌసియా శాఖ, షత్తారి శాఖలు వేర్కొనదగ్గవి. ఈ వివిధ శాఖల్లో భేదాలు కనిపిస్తాయి.

సూఫీ ఉద్యమ పతనానికి ముఖ్య కారణాలు, ఆత్మపరిశుద్ధ్యం లేనివారు ఖాన్కాలను నడపడం, సూఫీ శాఖల మధ్య విభేదాలు, సూఫీ సన్యాసులు రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం, సూఫీలు నైతికంగా దిగజారడం.

సూఫీ ఉద్యమం హిందూ సంస్కృతికి విశేషమైన సేవ చేసింది. హిందూ-ఇస్లాం మతాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడంలో, సూఫీలు కీలక పాత్ర వహించారు. వీరు భారతీయ భాషల, సాహిత్యాభివృద్ధికి ఇతోధికంగా కృషి చేశారు.

9.13 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. సూఫీ మత పుట్టుక, సిద్ధాంతాలను విమర్శనాత్మకంగా తెల్పండి.

2. సూఫీ మతంలోని వివిధ శాఖల సిద్ధాంతాలు, కృషి, వ్యాప్తిని సమీక్షించండి.

3. భారతీయ సంస్కృతికి సూఫీ మతం ఒనరించిన సేవలను విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. సూఫీ మార్మికవాదులను గూర్చిన విశేషాలను వేర్కొనండి.

2. సూఫీ ఖాన్కాల నిర్వహణకు సంబంధించిన విషయాలను తెల్పండి.

BRAOU

9.14 : ఉపయుక్త గ్రంథాలు

Arberry, A. J : **Sufism**
An Account of the Mystics of Islam.

Chopra P.N., Puri B.N., Das M.N. : **A Social, Cultural and Economic History of India**. **Vol. II : Medieval India**

Husain, Yousuf : **Glimpses of Medieval Indian Culture**

Majumdar R.C. [ed] : **The History and Culture of the Indian People, Vol. VI.**

Mahajan, V.D. : **History of India from beginning to 1526 A.D.**

Nizami, K.A. : **Religion and Culture in India during the Thirteenth century.**

Saiyid Athar Abbas Rizvi : **A History of Sufism in India, Vol. I.**

Srivastava, A.L. : **Medieval Indian Culture**

Tara Chand : **Influence of Islam on Indian Culture**

ఆచార్య సరోజినీ రేగానీ : భారతీయ వారసత్వం - సంస్కృతి, తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్

ఆచార్య పి. శ్రీరామ శర్మ : మధ్యయుగపు భారతదేశ చరిత్ర [1206-1526], తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్

BRAOU

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

BRAOU

ఖండం-III : ఉత్తర భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు (క్రీ.శ. 1200-1526)

క్రీ.శ. 1200-1526 మధ్య, ఉత్తర భారతదేశంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులను, ఈ మూడో ఖండంలో సవివరంగా, క్షుణ్ణంగా తెలుసుకోవడం జరుగుతుంది. ఈ ఖండంలో 10, 11, భాగాలు న్నాయి. ఇందులోని పదో భాగంలో , వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ, ప్రజల జీవన పరిస్థితులు, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణ స్థాయికి సంబందించిన విషయాలను చర్చించడం జరుగుతుంది. పదకొండో భాగంలో, వ్యవసాయేతర ఉత్పత్తి, నగర ఆర్థిక వ్యవస్థాభివృద్ధి, ప్రత్యేకించి గుజరాత్, బెంగాల్, దక్కన్‌లలో నెలకొన్న నేత పరిశ్రమల గురించి తెలుసుకోవడం జరుగుతుంది.

BRAOU

భాగం-10 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ : జీవన పరిస్థితులు; గ్రామీణ జీవన ప్రమాణ స్థాయి

విషయక్రమం

10.0 : లక్ష్యాలు

10.1 : పరిచయం

10.2 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ స్వరూపం, లక్షణాలు

- 10.2.1 : భూకమతాల పరిమాణాలు
- 10.2.2 : భూపంపిణీ విధానం
- 10.2.3 : భూదానాలు
- 10.2.4 : భూములను కృషియోగ్యం చేయటం
- 10.2.5 : నీటి వసతులు
- 10.2.6 : పశు పోషణ
- 10.2.7 : తోటల పెంపకం
- 10.2.8 : పట్టుపురుగుల పెంపకం
- 10.2.9 : వ్యావసాయిక ఉత్పత్తులు : ధరలు
- 10.2.10 : భూమి శిస్తు విధానం
  - 10.2.10.1 : వ్యవసాయదారులు, వ్యవసాయ రంగంపై భూమి శిస్తు విధాన ప్రభావం
- 10.2.11 : వ్యావసాయిక ఋణ సౌకర్యం : ఋణ బాధ
- 10.2.12 : క్షామాలు : నివారణ
- 10.2.13 : వ్యావసాయిక సంబంధాలు
- 10.2.14 : రైతుల దైన్య స్థితి
- 10.2.15 : వ్యావసాయికాభివృద్ధిపై ఢిల్లీ సుల్తాన్‌ల పాలనా ప్రభావం

10.3 : ప్రజల జీవన పరిస్థితులు

- 10.3.1 : ఆహార పానీయాలు
- 10.3.2 : వస్త్రధారణ : అలంకరణ
- 10.3.3 : గృహాలు : గృహోపకరణాలు

BRAOU

10.3.4 : ఉన్నత వర్గ ప్రజల జీవన స్థితి

10.3.5 : మధ్యతరగతి ప్రజల జీవన స్థితి

10.3.6 : పేద ప్రజల జీవన స్థితి

10.4 : గ్రామీణ ప్రజల జీవన ప్రమాణ స్థాయి

10.4.1 : గ్రామీణ కులీన వర్గం

10.4.2 : సామాన్య రైతులు

10.4.3 : వ్యావసాయిక కూలీలు

10.5 : ఆర్థిక వ్యవస్థపై వ్యావసాయిక రంగ ప్రభావం

10.6 : సంగ్రహంగా

10.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

10.8 : ఉపయుక్త గ్రంథాలు

10.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం వలన, క్రింది విషయాలను గ్రహించగల్గాలి.

- ఢిల్లీ సుల్తాన్‌ల కాలం నాటి వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ
- ఆనాటి భూమి శిస్తు విధానం
- ప్రజల జీవన పరిస్థితులు
- గ్రామీణ జీవన ప్రమాణ స్థాయి

BRAOU

10.1 : పరిచయం

ఆనాటి జనబాహుళ్యానికి వ్యవసాయం ప్రధాన జీవనోపాధి. ఢిల్లీ సుల్తాన్‌లు వ్యవసాయాభివృద్ధి పట్ల అధిక శ్రద్ధను కనబర్చారు. ఈ కాలంలో మన దేశాన్ని పర్యటించిన విదేశీ యాత్రికులందరూ, ఇక్కడ వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిన స్థితిలో ఉందని రాశారు. భూమి అత్యంత సార వంతంగా ఉండటంవల్ల, భూమి నుండి అధికోత్పత్తులను రైతులు సాధించగల్గారని వీరు తెలిపారు. వ్యవసాయదారులు వరి, గోధుమ, జొన్న, చెరకు, ప్రత్తి మొదలైన పంటలను పండించేవారు. కూరగాయల తోటలు, ముఖ్యంగా పండ్ల తోటలను, ఈ యుగంలో ఎక్కువగా పెంచారు. రాజులు ఏర్పాటు చేసిన సీటి వసతులు వ్యవసాయ రంగంలో విశేషమైన ఉత్పత్తికి తోడ్పడ్డాయి. సుల్తాన్‌లు కొత్త భూములను సాగులోనికి తెచ్చారు. వ్యవసాయ రంగంలో చాల వరకు సాంప్రదాయిక పద్ధతులనే అవలంబించారు. వ్యవసాయానికి గ్రామాలు పట్టుకొమ్మలు. జనాభాలో అధిక సంఖ్యాకులు గ్రామాల్లోనే నివసించేవారు. ఈ యుగంలో వ్యవసాయోత్పత్తులు అద్వితీయంగా పెరిగాయి. ఢిల్లీ సుల్తాన్‌ల పాలనకు పూర్వం, రైతులు తమ పంటలను, భూస్వాములు, దళారులు ఎగదేసుకుపోతారనే భయంతో, అధికంగా పండించక, తమ అవసరాల మేరకే పండించారు.

10.2 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ స్వరూపం, లక్షణాలు

మధ్య యుగ భారతదేశంలో వ్యవసాయమే అనేకులకు ముఖ్యాధారం. రాజ్యంలోని భూమి అంతా సుల్తాన్‌కే చెందేది. అయితే, ప్రభుత్వ అధీనంలోగల భూమి కంటే, వ్యక్తుల, సంస్థల యాజమాన్యంలో గల భూమే అధికం. సారవంతమైన భూమి, సమ వర్షపాతం, నీటివసతులు, రైతుల శ్రమఫల్ల, వ్యవసాయ రంగంలో రాబడి అధికంగానే ఉండేది. రైతులు పూర్వపు వ్యవసాయ పద్ధతులనే అనుసరించారు. ఇందులో, శారీరక శ్రమ ఎక్కువ. ఎరువులను వేయడం, పద్ధతి ప్రకారం పంట లను మారుస్తుండడం, నీటిపారుదల సౌకర్యాలను కల్పించడం మొదలైన వాటిని, వ్యవసాయదారులు చేసేవారు.

సాధారణంగా సంవత్సరానికి రెండు వరి పంటలు పండేవి. వీటిని ఖరీఫ్, రబీ అని పిల్చేవారు. ఇబ్న్‌బతూతా [1333-46], సారవంతమైన భారతీయ భూములను ప్రశంసిస్తూ, ఏడాదికి ఫరిని మూడు సార్లు పండించేవారని, ఇతర ధాన్యాలను సాలుకు రెండు సార్లు పండించేవారని తెలిపాడు.

రాజ కోశాగారానికి అధిక శాతం ఆదాయం భూమి పన్ను ద్వారానే సంక్రమించేది. చెల్లించే పన్ను శాతం, రాజపుత్ర యుగానికి, సుల్తాన్‌ల కాలానికి, మారుతూ వచ్చింది. హిందువుల నుండి వసూలు చేసే భూమి పన్ను [ఖరాజ్], పంటలో $\frac{1}{5}$ నుండి $\frac{1}{2}$ వంతు వరకుండేది. ముస్లింల నుండి వసూలు చేసే భూమి పన్ను [ఉష్ర్] పంటలో $\frac{1}{10}$ వంతు ఉండేది. సరైన భూకొలతలను కొలిపించి, పంట రాబడిని బట్టి పన్నును నిర్ణయించడం, ఈ కాలంలో ఖచ్చితంగా జరిగేది కాదు. వ్యవసాయ రంగంలో తరచుగా కరువులు సంభవించేవి. కాని, కావల్సినంత ప్రభుత్వ సహకార మందేదికాదు.

10.2.1 : భూకమతాల పరిమాణాలు

ఢిల్లీ సల్తనత్ కాలంలో భూకమతాల పరిమాణాలను తెలుసుకోవడానికి, అనాటి సాహిత్యాధారాలు దోహదపడుతున్నాయి. గ్రామమే వ్యవసాయానికి పునాది. భూమి సాగు అనేది, రైతుల వ్యక్తిగత సాగుభూమి పరిమాణాన్ని బట్టి ఉండేది. గ్రామ పెద్దల [ఖోట్స్-Khots]వద్ద ఉండే విశాలమైన భూకమతాలు మొదలుకొని, గ్రామ పరిచారకులు [బలాబర్స్ - balabars] కల్గి ఉండే చిన్న సైజు భూకమతాలు, ప్రధాన రకాలు. ప్రతి గ్రామంలో వ్యవసాయదారుల జనాభే కాకుండా, భూమి లేని నిమ్న కులస్థుల సంఖ్య అధికంగా ఉండేది.

10.2.2 : భూపంపిణీ విధానం

ఢిల్లీ సల్తనత్ పరిపాలనా కాలంలో పరిణత పొందిన భూపంపిణీ విధానాన్నే "ఇక్తాదారీ పద్ధతి" అంటారు. ఈ రకమైన భూపంపిణీ విధానం, భారతదేశ చరిత్రలో మరెక్కడా కనిపించదు. జాగీర్దారీ విధానానికి, ఇక్తాదారీ పద్ధతికి, చాల తేడాలున్నాయి. సైన్యాధికారులకు భూములను 'ఇక్తాల' పేరున పంచడమే, ఇక్తాదారీ పద్ధతి. తురుష్క ప్రభువులు కొంత మంది, వేల మంది సాహసికుల తోడ్పాటుతో భారతావనిలో అడుగుపెట్టి, సైనిక విజయాలను సాధించి, పాలకులుగా స్థిరపడ్డారు. పాలితులతో పోల్చినప్పుడు, విజేతల సంఖ్య అల్పం. విజేతలు పట్టణాలపై తమ అధికారాన్ని నెలకొల్పి, కోటలను తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. అధిక జన సంఖ్య ఉండే గ్రామాలను వారు ఎరుగరు. ఆ ప్రాంతాలను తెలుసుకొని జయించడానికి, సుల్తాన్‌లు వారికి తెలిసీ తెలియని భూములను ఇక్తాలుగా

BRAOU

విభజించి, కాంక్షతో ముందుకురికే అధికారులకు పంచి ఇచ్చారు. 'ఇక్తాల'ను పొందిన అధికారులను ఇక్తాదారులని, ముక్తీలని పిల్చేవారు. ఇక్తా అనే ప్రాంతం, సగం జయించబడి, పరిపాలన లోనికి తేబడుతున్న జనవాసాలు. ఒక ప్రాంతమీయబడిన అధికారి, ఆ భూమిలో సుల్తాన్ అధికారాన్ని స్థిరపర్చి, అక్కడ పౌర పాలనను ఏర్పర్చాలి. ముక్తీలు తమకిచ్చిన భూవనరులను ఉపయోగించుకొని, సొంతంగా సైన్యాన్ని ఏర్పర్చాలి. సేవలకు ప్రతిఫలంగా, శిస్తులేకుండా తన కివ్వబడిన భూమిని, ఇక్తాదార్ అనుభవించేవాడు. సుల్తాన్‌తో నిర్ణయించుకొన్న ఖరాజ్ (భూమి శిస్తు) కాని, బహుమతులు గాని, ప్రతి ఏటా ఇచ్చి, సుల్తాన్ కోరినపుడు సైన్యాన్ని తీసుకెళ్ళి, యుద్ధాల్లో పాల్గొనేవాడు ఇక్తాదార్.

ఢిల్లీ సుల్తాన్‌లు అనుసరించిన ఈ భూపంపిణీ విధానం, లేదా ఇక్తాదారీ పద్ధతి, 13వ శతాబ్దంలో భారతదేశంలో తురుష్క రాజ్యం విస్తరించడానికి, బలపడటానికి, స్థిరపడటానికి దోహదం చేసింది. ఎందరో ఇక్తాదార్లు తమ తెలివితేటలను, ధైర్యసాహసాలను ప్రదర్శించి, పైకి వచ్చారు. ఇక్తాదార్లు మారుమూల ప్రాంతాలక్కూడా సుల్తాన్ అధికారాన్ని విస్తరింపచేసి, సుస్థిరం చేశారు.

ఈ భూపంపిణీ విధానం వల్ల, భూములు పొందిన ఇక్తాదార్లు బలవంతులైనారు. వంశపారంపర్య హక్కులను సంపాదించుకొన్నారు. బాల్బన్ వంటి ఘనుడైన సుల్తాన్ కూడా, వంశపారంపర్యపు ఇక్తాదార్లను అదుపులో పెట్టలేక పోయాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ, మహమ్మద్-బీన్-తుగ్లక్‌లు, ఇక్తాలను పరిపాలనా విభాగాలుగా మార్చి, ఇక్తాదార్లను బలహీనపర్చారు. కాని, ఫిరోజ్‌షా తుగ్లక్ తిరిగి ఈ భూపంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టాడు. ఈ భూపంపిణీ విధానం కొంత వరకు ఢిల్లీ సల్తనత్ పతనానికి కారణమైందనేది, నగ్న సత్యం.

10.2.3 : భూదానాలు

రాజులు, ధనవంతులు, బ్రాహ్మణులకు, విద్యావేత్తలకు, ఆశ్రమాలకు, పండితులకు, భూదానాలనిచ్చే ఆచారం, మన దేశంలో ప్రాచీన కాలం నుండే ఉంది. ఢిల్లీ సల్తనత్ కాలంలో కూడా, సుల్తాన్‌లు, వారి ఉన్నతాధికారులు, ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు, మసీదులకు, మదరసాలకు, విద్వాంసులకు, మౌల్వీలకు భూదానాలు చేసినట్లు సమకాలీన సాహిత్యంలో నిదర్శనాలున్నాయి. దానంగా ఇచ్చిన భూమిని 'ఈనాం' అని, భరణంగా ఇచ్చిన దాన్ని 'ఇద్రరత్' అని, విశిష్ట సేవలకు అభినందన పూర్వకంగా ఇచ్చిన భూములను 'చక్' అని, మత సంబంధ వ్యక్తుల కిచ్చిన భూములను 'మిల్క్' భూములని పిల్చేవారు. అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం, ఈ భూములను జప్తు చేశాడు. ఈ చర్యలను హిందూ ముకద్దమ్‌లు, చౌధరీలు వ్యతిరేకించారు.

10.2.4 : భూములను కృషియోగ్యం చేయటం

ఢిల్లీ సల్తనత్ కాలంలో సాగులో ఉన్నటువంటి భూమిని సాగుచేయడమేకాక, బంజర్, బీడు భూములను, అంతేకాక అడవులను నరికి వ్యవసాయ యోగ్యం చేయడానికి, కృషి జరిగినట్లు తెలుస్తుంది. బంజర్, బీడు భూములను వ్యవసాయ యోగ్యం చేయడానికి, ఏ వ్యక్తులకైతే ప్రభుత్వం అప్పగించేదో, వారికి ఆ భూములపై కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించేది. వ్యవసాయం చేయడానికి ప్రత్యేక ఋణ వసతులను కూడా ఏర్పాటుచేసేది. ఈ విధంగా సాగులోకి తేబడిన క్రొత్త భూములకు నీటిపారుదల వసతులను కల్పించడానికి సైతం, సుల్తాన్‌లు ప్రత్యేక శ్రద్ధను చూపారు. అయితే, ప్రభుత్వం తరపున ఖర్చు చేసి, నీటిపారుదల వసతులను కల్పించిన భూములపై, ప్రత్యేకంగా అదనపు నీటి పన్నులను సుల్తాన్‌లు వసూలు చేశారు.

BRAOU

10.2.5 : నీటి వసతులు

ఢిల్లీ సల్తనత్ కాలంలో వ్యవసాయ రంగం నుండే రాజ కోశాగారానికి అత్యధిక ఆదాయం వచ్చేది. అందుచేత, సుల్తాన్‌లు వ్యవసాయ రంగ పురోభివృద్ధికి, అన్ని విధాల కృషి చేశారు. ఋణ వసతులను మాత్రమే కాక, నీటి పారుదల వసతులను కూడా కల్పించినట్లు, సమకాలీన సాహిత్యంలో నిదర్శనాలున్నాయి.

సుల్తాన్‌ల సామ్రాజ్యంలో అత్యధిక శాతం భూములు బావుల ద్వారా లభించే నీటివల్లనే సాగ య్యేవి. ఇబ్నబతూతా, జియాఉద్దీన్ బరనీల ప్రకారం, మహమ్మద్‌బిన్ తుగ్లక్ వ్యవసాయ భూములకు నీటి వసతులను కల్పించడానికై, రైతులకు బావులను త్రవ్వించుకోడానికి, ఋణాల నిప్పించాడు. మేస్త్రీల ద్వారా నిర్మించిన బావులు, ఇటుకలతో నిర్మాణంకాని బావులు (కచ్చ), ఆకాలంలో ఉన్నట్లు తెలుస్తూంది.

కాలువల ద్వారా ఆనాడు వ్యవసాయం జరిగినట్లు తెలుస్తూంది. బరనీ రచనల ప్రకారం, ఉత్తర భారతావనిలో తొలి కాలువను నిర్మించి, వ్యవసాయదారులకు నీటి వసతులను కల్పించిన ఘనత, ఘియాసుద్దీన్ తుగ్లక్ (1320-25) కు చెందుతుంది. అయితే, కాలువల ద్వారా వ్యవసాయ భూము లకు నీటిని అందించే కార్యక్రమం, ఫిరోజ్‌షా తుగ్లక్ (1351-86) కాలంలో, బాగా ఊపందుకుంది. హిస్సార్ పట్టణానికి నీటి వసతులను (తాగటానికి, వ్యవసాయానికి) కల్పించడానికి, ఫిరోజ్‌షా తుగ్లక్ యమునా నది నుండి "రజబ్-వా", [Rajab-wah], "ఉల్లుఖానీ" [Ulugh -Khani] అనే రెండు కాలువలను త్రవ్వించాడు. ఇతడు తీయించిన ఇతర కాలువల్లో, సట్లెజ్ నుండి ఘగ్గర్ వరకూ, మాండవీ నుండి హిస్సార్ ఫిరూజాబాద్ వరకు, వేర్కొనదగ్గవని, మాహ్యూయన్ అనే సమకాలీన ముస్లిం చరిత్రకారుడు తెల్పాడు. కాలువల నీటిని వాడిన రైతుల నుండి ఫిరోజ్‌షా తుగ్లక్, $\frac{1}{10}$ వంతును శిస్తుగా వసూలు చేశాడు. ఇతని కాలంలో, ముల్తాన్ రాష్ట్ర గవర్నర్ రాసిన ఒకానొక జాబులో వేర్కొన్న వివరాల ననుసరించి, ప్రభుత్వ కాలువల (public canals or anhar-i-amma) నిర్వహణా బాధ్యత, స్థానిక ప్రజల, భూయజమానులపై ఉండేదని, ప్రస్ఫుటమౌతుంది.

ఈ కాలంలో కాలువల నుండి, బావులనుండి నీటిని తోడటానికి, రైతులు వాడిన పరికరాలు, పద్ధతులు, ఆనాటి సాంకేతిక పరిజ్ఞానానికి చక్కని నిదర్శనం. పొలాలకు నీటిని సరఫరా చేసేందుకు, ధీమడులను, మార్వారి బావులను, పర్షియన్ చక్రాలను దానం నల్పినట్లుగా, ఆనాటి శాసనాలు తెలుపుతున్నాయి. చక్రం మీద తిరిగే కుండల వలయాన్ని 'అరఘట్ట' (araghatta) అని పిల్చేవారు. ఈ నీటి చక్రానికి, లంబ కోణంలో పనిచేసే పళ్ల చక్రాన్ని చేర్చటం, ముస్లింలతోనే ప్రవేశించింది.

10.2.6 : పశు పోషణ

ఆ కాలంలో పశు పోషణ ముమ్మరంగా సాగినట్లు సమకాలీన రచనల ద్వారా తెలుస్తూంది. పశువులను కేవలం వ్యవసాయ పనుల నిమిత్తమే కాకుండా, బరువులు మోయుటకు, పాడికి కూడా ఉపయోగించేవారు. అంగళ్లలో పశువులను కొనడం, అమ్మడం బాగా కొనసాగేది. పశువుల మేత కోసం ప్రత్యేక పచ్చికబయళ్లను పెంచేవారు. ఫిరోజ్‌షా నిర్మించిన హిస్సార్ పట్టణ సమీపంలోని రెండు గ్రామాలను గూర్చి మాట్లాడుతూ, సమకాలీన చరిత్రకారుడు అఫీఫ్, ఒక గ్రామంలో 'ఏభై' మరో గ్రామంలో నలభై పశువుల దొడ్లు (ఖరక్స్ :Kharaks or cattle - pens) ఉండేవని తెలిపాడు. మసాలిక్ అల్-అబ్సార్ అనే అరబిక్ రచన ప్రకారం, ఢిల్లీ సల్తనత్ కాలంలో పశువుల సంఖ్య హెచ్చు. వాటి

BRAOU

ధరలు అల్పం. పాలు, పెరుగు నెయ్యి లాంటివి అమ్మడం ద్వారా, కొందరు పాల వ్యాపారస్థులు, శ్రీమంతులయ్యారు. అజోధన్ [పంజాబులోనిది]లో ఒక నెయ్యి వ్యాపారి, 40 లేక 50 మంది బానిస బాలికలను కొనగల స్తోమతను కల్గివుండేవాడట. పచ్చిక బీళ్ళపై పన్ను వసూలు చేయబడేది.

10.2.7 : తోటల పెంపకం

ఈ యుగంలో ప్రభుత్వం, ప్రైవేట్ వ్యక్తులు పూలతోటలు, పండ్ల తోటలను బాగా పెంచారు. మామిడి, పనస, కమల, దానిమ్మ, ద్రాక్ష తోటలు పెంచబడ్డాయి. ఇబ్నుబతూతా, మామిడిపండు చాల ధరను కల్గి ఉండేదని చెప్పాడు. ద్రాక్ష పండ్లు చాల స్వల్పంగా పండేవి. ముహమ్మద్ బీన్ తుగ్లక్, ద్రాక్ష, ఖర్జూర పండ్లను పండించటానికి రైతులకు ప్రత్యేక వసతులను కల్పించాడు. అతని తరవాత సింహాసన మధిష్ఠించిన ఫిరోజ్‌షా తుగ్లక్, ఢిల్లీ పరిసరాల్లో ఏడు రకాల పండ్లనిచ్చే 12 వందల ద్రాక్ష తోటలను నాటించాడు. 12 వందల తోటల నుండి ప్రభుత్వ కోశాగారానికి ప్రతి ఏటా 1,80,000 టంకాల రాబడి వచ్చేది.

10.2.8 : పట్టుపురుగుల పెంపకం

పద్నాలుగు, పదిహేను శతాబ్దాల్లో మల్బరీ చెట్లపై పట్టుపురుగులను పెంచే కార్యక్రమం, అతి ముమ్మరంగా సాగిందని తెలుస్తూంది. బెంగాల్‌లో తయారయ్యే ఉత్పత్తుల్లో, ఇబ్నుబతూతా సిల్క్‌ను పేర్కొనలేదు. దీన్ని బట్టి, క్రీ.శ. 1452 కంటే ముందు, ఉత్తర భారతదేశంలో పట్టుపురుగుల పెంపకం లేదని తెలుస్తూంది. కాని, క్రీ.శ. 1452 లోనే బెంగాల్‌లో పర్యటించిన చైనా యాత్రికుడు మాహ్యూయన్ అక్కడ జరిగే పట్టుపురుగుల పెంపకాన్ని గూర్చి, మల్బరీ చెట్ల గూర్చి, పిసినికాయ పట్టుపురుగులు ఉండెడి కాయలను గూర్చి రాశాడు. కాశ్మీర్ రాజ్యంలో పట్టుపురుగుల పెంపకం క్రీ.శ. 1547 నాటికే ఉన్నట్లు, "తారిఖ్-ఇ-రషీదీ" అనే గ్రంథం ద్వారా తెలుస్తూంది.

B.R.A.O.U.

10.2.9 : వ్యావసాయిక ఉత్పత్తులు : ధరలు

సమకాలీన స్వదేశీ, విదేశీ ఆధారాలు, ఆనాడు ఆహార ధాన్యాలు సమృద్ధిగా పండేవని, అవి తక్కువ ధరలకు భారతీయ నగరాల్లో, పట్టణాల్లో లభించేవని, ధాటిగా చెపుతున్నాయి. వ్యవసాయం ద్వారా అనేక రకాల పంటలను పండించేవారు. వరి, గోధుమ, జొన్న, చెఱకు, ప్రత్తి, తిలలు, బార్లీ, శనగలు, కాయధాన్యం ఇత్యాదివి వ్యవసాయరంగ ఉత్పత్తులు. కారా, అలహాబాద్ ప్రాంతాల్లో, పెద్ద మొత్తాల్లో వరి, చెఱకు, గోధుమలు పండేవి. ఫిరోజ్‌షా తుగ్లక్ హిస్సార్, ఫిరూజాబాద్‌లలో కాలువలను త్రవ్వించిన తర్వాత, అక్కడ గోధుమ, చెఱకు పంటల ఉత్పత్తి ద్విగుణీకృతమైంది. అత్యంత మేలైన వరికి సర్వాతి, పంచదారకు కనోజ్, గోధుమలు, తమలపాకులను దార్, అతి శ్రేష్ఠమైన గోధుమలకు మార్క్ (Marh) ముఖ్య కేంద్రాలుగా, ఇబ్నుబతూతా గమనించాడు. మలబార్ సుగంధ ద్రవ్యాలకు పేరుమోసిన ప్రాంతం. విదేశీ యాత్రికులు దీన్ని 'మిరియాల దేశం' (pepper country) అని బహు యుక్తంగా వర్ణించారు.

పట్టిక 1 : పంటల ఉత్పత్తుల అంచనా, 1290, 1540-5

ఒక బిఘాకు మణుగులలో

ధాన్యం పేరు	సంవత్సరం - 1290	సంవత్సరం - 1540-5
గోధుమలు	100.00	100.00
బార్లీ	124.44	95.85
శనగలు	71.11	71.98
జొన్నలు	88.89	56.12
ప్రత్తి	35.56	42.62

మూలం : The Cambridge Economic History of India, Vol. I, edited by Tapan Raychaudhuri and Irfan Habib, p. 50

ఇబ్నబతూతా, ఢిల్లీ సల్తనత్ కాలంలో, ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో రైతులు పండించే 'ఖరీఫ్', 'రబీ' పంటల గూర్చి వివరణ నిచ్చాడు. ఢిల్లీకి చెందిన ఠక్కుర ఫెరూ [Thakkura Pheru], 1290 నాటి వ్యవసాయ ఉత్పత్తుల గూర్చి రాస్తూ, ఘుమారు 25 రకాలకు పైగా వ్యవసాయ పంటల రకాల గూర్చి, ప్రతి బిఘాలో పండే ధాన్యం పరిమాణాన్ని మణుగులలో చూపాడు. ఠక్కుర ఫెరూ తెల్పిన పంటల్లో, నీలిమందు, గసగసాలు పేర్కొనబడలేదు. ఇది కొంత వరకు ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. కారణం, నీలిమందు నాటి ఎగుమతుల్లో కీలకమైన పాత్ర వహించిందనేది, అందరికీ తెలిసిన సత్యం. రెండో ప్రక్కన చూపబడిన పంటల ఉత్పత్తి అంచనాలు, షేర్షా కాలానికి చెందినవి.

ఢిల్లీ సల్తనత్ కాలంలో వ్యావసాయిక ఉత్పత్తుల ధరలను గూర్చిన సమాచారం సైతం లభిస్తూంది. ఈ క్రింది పట్టిక ద్వారా, ఆ కాలంలోని వివిధ రకాల ధాన్యాల ధరలను తెలుసుకోవచ్చు.

పట్టిక - 2 : వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, క్రీ.శ. 1296-1388

వస్తువు పేరు	అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలం	మహమ్మద్‌బీన్ తుగ్లక్ కాలం	ఫిరోజ్‌షా తుగ్లక్ కాలం
బియ్యం	--	10 అణాలు	--
గోధుమలు	5 అణాల, 6 పైసలు	9 అణాలు	6 అణాలు
బార్లీ	3 అణాలు	6 అణాలు	3 అణాలు
నెయ్యి	--	--	1 రూపాయి, 9 అణాలు
పంచదార	15 అణాలు	1రూపాయి, 4 అణాలు	2 రూపాయల, 3 అణాలు

BRAOU

వస్తువు పేరు	అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలం	మహమ్మద్‌బిన్ తుగ్లక్ కాలం	ఫిరోజ్‌షా తుగ్లక్ కాలం
రాగులు (Mash)	3 అణాల, 9 పైసలు	--	--
ఉసిళ్లు (Moth)	2 అణాల, 3 పైసలు	--	--
బఠాణీ	--	3 అణాలు	--

మూలం : A Social, Cultural and Economic History of India, Vol.II, by Chopra P.N., Poori B.N., Das M.N., p. 135

పై పట్టికను పరిశీలించినట్లయితే, అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో వస్తువుల ధరలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.

పట్టిక - 3 : వ్యవసాయోత్పత్తుల ధరలు క్రీ.శ. 1310 & 1595

ధాన్యం పేరు	రూపాయి 1310 ఢిల్లీ	రూపాయి 1595 ఆగ్రా
గోధుమలు	100.00	100.00
బార్లీ	53.33	66.67
శనగలు	66.67	66.67
వరి ధాన్యం	66.67	124.50
అంబలి (Mash)	66.67	150.00
చిమ్మట పురుగు (Moth)	40.00	100.00
ఉత్తమ రకం పంచదార	1,333.33	2,000.00
తెల్లని పంచదార	800.00	1,066.67
నువ్వుల నూనె	533.33	666.67

BRAOU

మూలం : The Cambridge Economic History of India, Vol. I, edited by Tapan Raychaudhuri and Irfan Habib, p. 51

ఈ పట్టికలో (మూలంలో) ద్రవ్య మాన యూనిట్‌నుకాని, కొలమాన యూనిట్‌ను కాని, ఇవ్వనందున, దీనిలో పొందుపర్చబడిన వివరాలను, **ధరల సూచికలుగా** (Price Indexes) గా పరిగణించాలి.

మొదటి వరుసలో చూపిన వ్యవసాయోత్పత్తుల ధరలు అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో ఢిల్లీకి సంబంధించినవి. ఇవి, బరనీ రచనల నుండి సంగ్రహించబడినవి. రెండో వరుస లోనివి అక్బర్ కాలం నాటి ఆగ్రాకు సంబంధించినవి. వీటికి ఆధారం అబుల్ ఫజల్ రచనలు.

పై పట్టికలోని అల్లావుద్దీన్ ఖిల్జీ కాలపు ధరలను పరిశీలించి చూసినట్లైతే, కృత్రిమ నీటి సౌకర్యం అవసరమైన పంటల [ఉదా:- గోధుమ, చెఱుకు] ధరలు, ఇది అవసరంలేని పంటల ధరలకన్నా హెచ్చుగా నిర్ణయించబడినవని తెలుస్తూంది. వర్షపాతం మీద ఆధారపడిన ఖరీఫ్ [Kharif] ఆహార ధాన్యాల ధరలు తక్కువగా ఉన్నాయి.

10.2.10 : భూమి శిస్తు విధానం

ఢిల్లీ సల్తనత్ పరిపాలనా కాలంలోని భూమి శిస్తు విధానాన్ని గూర్చి తెలుసుకోవడానికి బరనీ, ఇసామి రచనలు అతి ముఖ్య ఆధారాలు. సుల్తాన్‌లు భారతదేశంలో అంతకు పూర్వం వాడుకలో ఉన్న భూమి శిస్తు విధానానికి స్వస్తి చెప్పి, కొత్త పద్ధతులను అవలంబించారు. సుల్తాన్‌లు తమ రాజ్యంలోని భూములన్నిటినీ నాల్గు రకాలుగా వర్గీకరించి, పన్ను వసూలు చేశారు.

అవి :

1. కేంద్రప్రభుత్వం స్వయంగా సాగుచేసే 'ఖాల్సా' భూములు
2. ముక్తీల ఏలుబడిలో గల 'ఇక్తా' భూములు
3. సుల్తాన్‌తో ఒప్పందం చేసుకొన్న హిందూ రాజుల భూములు
4. ముస్లిం పండితులకు, సాధువులకు ఇచ్చిన 'ఈనాం' భూములు

BRAOU

భూసారాన్ని, నీటి వసతి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, భూమి శిస్తు రేటు నిర్ణయించబడలేదు. ఉజ్జాయింపుగా అంచనా వేసి, భూమి పన్నును నిర్ణయించేవారు. ముక్తీలు తమ ఇక్తాల మీద పన్నులను వసూలుచేసి, నామమాత్రంగా కొంత సొమ్మును కేంద్రానికి జమ కట్టేవారు.

'ఉష్ర్' అనే భూమి పన్నును, ప్రత్యేకమైన నీటి వనరులు కల్గి, ముస్లింల అధీనంలో గల భూములపై విధించేవారు. ఈ పన్ను క్రింద, పండిన పంటలో $\frac{1}{10}$ వంతును భూస్వామి చెల్లించేవాడు. 'ఖరాజ్' అనే పన్నును ముస్లిమేతర భూస్వాముల నుండి సుల్తాన్‌లు వసూలు చేసేవారు. దీని ఇస్లాం శాస్త్రం అనుమతించింది. దిని రేటు, భూమిపై వచ్చే ఆదాయంలో $\frac{1}{10}$ నుండి $\frac{1}{2}$ వరకుండేది.

ఢిల్లీ సల్తనత్ కాలంలో సాధారణంగా రైతులు పండిన పంటలో 1/3 వంతు శిస్తుగా చెల్లించేవారు. కాని, అల్లావుద్దీన్ ఖిల్జీ 1/2 వంతును భూమి శిస్తుగా నిర్ణయించి, వసూలు చేశాడు. జియాఉద్దీన్ బరనీ, అల్లావుద్దీన్ ఖిల్జీ భూమి శిస్తు విధానం, పన్ను వసూలు విధానం, సంస్కరణల గూర్చి, సంపూర్ణ వర్ణన నిచ్చాడు. రైతుల నుండి మూడు రకాల పన్నులను వసూలు చేయమని సుల్తాన్ ఆజ్ఞ జారీ చేశాడు. అవి : ఖరాజ్ [దీన్నే ఖరాజ్-ఇ-జిజియా] అనేవారు. పాలిచ్చే పశువులపై వసూలు చేసే 'చరై' (charai), రెండో రకం పన్ను. మూడోది 'ఘరై' (ghari). లేక ఇంటి పన్ను.

అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రత్యేక రెవిన్యూ అధికారులను నియమించి, గ్రామాల్లో కరణాల వద్దగల భూమి రికార్డులను బట్టి సర్వే చేయించి, భూములను కొలిపించాడు. అధిక భూభాగాన్ని ప్రభుత్వ అజమాయిషీలోకి తేవడానికి, ఇక్తా, మిల్క్, వక్ఫ్, ఈనాం, ఇద్రరత్ భూములన్నింటినీ, ప్రభుత్వ భూములుగా మార్చాడు. ఇతని కాలంలో, పూర్వపు ప్రభు వర్గానికి (భూస్వామి వర్గం), రైతు పంటలో వాటా లేకుండా పోయింది. ప్రభుత్వమే ఆదాయ శాఖోద్యోగుల ద్వారా, ప్రత్యక్షంగా పన్నులను వసూలు చేసేది. ముహస్సిల్ [కప్పం చెల్లించుకొనే అధికారులు], అమీల్ [ఆదాయ వసూలుదారు], గుమస్తాలు, ఆదాయ శాఖలోని ప్రముఖ ఉద్యోగులు. ఉద్యోగుల జీతాలు పెరిగినందువల్ల, వారు ఎటువంటి లంచాలు తీసుకున్నా శిక్షార్హులు. రైతులు పన్నులు చెల్లించలేకపోతే, రాజుగారి బలాలు వారిపై దాడి చేసేవి. ఇతడు తన రాజకీయాధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం, హిందూ భూస్వామివర్గమైన ఖత్ (Khat), ముఖద్దమ్, చౌధరీల ప్రత్యేక హక్కులను రద్దు చేశాడు. వారు కూడా 50% భూమి పన్నును చెల్లించాలని ఆజ్ఞాపించాడు. ఇతడు భూమి శిస్తును ధాన్య రూపంలో కొంత వరకు వసూలు చేశాడు. [అంతర్వేది, ఢిల్లీ పరిసర ప్రాంతాల రైతుల నుండి] మిగతా ప్రాంతాల్లో నగదు రూపంలో, భూమి శిస్తును వసూలు చేయించాడు. ధన రూపేణా పన్నును చెల్లించడం, ఇతని కాలంలో అధికమైంది.

ఘియాజుద్దీన్ తుగ్లక్ (1320-25) భూమి శిస్తు విధానంలో మరికొన్ని మార్పులను ప్రవేశపెట్టాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో భూమి కొలతలను తీసుకొని, ప్రతి బిస్వ (Biswa) రాబడిని బట్టి, పన్నును నిర్ణయించాడు. దీనివల్ల, పంట నష్టమైనప్పుడు సైతం, రైతుకు ఎక్కువ నష్టం వాటిల్లేది కాదు. ఇతడు ఉద్యోగులకు జారీచేసిన ఆజ్ఞలో, ప్రతి ఏటా రాబడి వచ్చేట్లు చూడమనీ, దాన్ని బట్టి పన్నును ఎక్కువ చేయవచ్చని తెలిపాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో, అతని ప్రభుత్వానికి, భూస్వామి వర్గానికి తలెత్తిన స్పర్ధలు, ఇతని కాలంలో చక్కబెట్టబడ్డాయి. ప్రభుత్వ పన్ను వసూలులో తరతరాలుగా గ్రామపెద్దలు ఎంతో సేవచేస్తున్నందువల్ల, ఇతడు వారి ప్రత్యేక హక్కులను తిరిగి వారికిచ్చాడు పూర్వపుస్థితిని నెలకొల్పడంవల్ల, గ్రామ పెద్దలు స్థానిక ప్రముఖులుగా మరల గుర్తింపు పొందారు. ఇతడు భూమి పన్నును 1/5 వంతు విధించి, వీలైనచోట్ల 1/10 వంతు, లేదా 1/11 వంతుగా మార్పుచేసుకోమని చెప్పాడు.

మహమ్మద్‌బిన్ తుగ్లక్ (1325-1351) 'దివాన్-ఇ-కోహి' అనే వ్యవసాయ శాఖను ఏర్పర్చాడు. ప్రతి సంవత్సరం ఆదాయవ్యయ పట్టికలను ప్రాంతీయ అధికారులు పంపాలి. ఏ ఉద్యోగైనా బకాయి చెల్లించాల్సొచ్చినట్లయితే, కొత్తగా స్థాపితమైన దివాన్-ఇ-ముస్తఖిరాజ్' శాఖ వసూలుచేసేది. మహమ్మద్‌బిన్ తుగ్లక్ సుల్తాన్ అయిన వెంటనే, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి సంకల్పించి, భూమి శిస్తుకు సంబంధించిన లెక్కలను తయారుచేయించి, గంగాయమునా అంతర్వేది లోని సారవంత భూములపై శిస్తు రేటును పెంచాడు. బరనీ రచనల ప్రకారం సుల్తాన్ శిస్తు రేటును 10 నుండి 20 రెట్లు పెంచాడు. కాని, బరనీ రాతల్లో అతిశయోక్తి ఉన్నట్లు కనిపిస్తుంది. అంతర్వేది ప్రాంతం భూములు అతి సారవంతమైనవి, నీటిపారుదల వసతులు కలవి. కావున, శిస్తురేటును పెంచడంలో తప్పులేదు. కాని, ఆసంవత్సరమే (1325-27) దురదృష్టవశాత్తు అక్కడ అనావృష్టివల్ల భయంకరమైన క్షామం సంభవించింది. రెవిన్యూ ఉద్యోగులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించినందున, రైతులు నానా ఇబ్బందులపాలై, భూములను వదలి, పారిపోయారు. పరిస్థితిని గ్రహించిన సుల్తాన్, రైతులను ఆదుకోవడానికి చేసిన ప్రయత్నాలు, రెవిన్యూ ఉద్యోగుల అవినీతివల్ల విఫలమైనాయి.

BRAOU

ఫిరోజ్ తుగ్లక్ (1351-88) కాలంలో, భూముల నుండి వచ్చే ఆదాయానికి తోటల ఆదాయం తోడైనందువల్ల, ప్రభుత్వ ఆదాయం అధికమైంది. ఖురాన్ అనుమతించిన ఖరాజ్, జిజియా, జకత్ పన్నులు తప్ప, ఇతర పన్నులను రద్దుచేశాడు. అన్యాయంగా భూములను కోల్పోయిన వారికి తిరిగి న్యాయస్థానాల ద్వారా వాటిని పొందవచ్చని, ఇతడు ప్రజలకు హామీనిచ్చాడు. గతంలో ప్రజలు తీసుకొన్న తక్కావి అప్పులను తీర్చనవసరం లేదని తెలిపాడు. ఫిరోజ్‌షా తుగ్లక్ ఉలేమాల అనుమతితో కాలువల నీటిని ఉపయోగించే రైతుల నుండి 1/10 వంతు పన్నును వసూలు చేశాడు.

10.2.10.1 : వ్యవసాయదారులు, వ్యవసాయ రంగంపై భూమి శిస్తు విధాన ప్రభావం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో భూమి శిస్తు అధికమైంది. రైతులు వర్షలేమివల్ల, వరదలవల్ల, పంటలకు వాటిల్లే ఇతర నష్టాల వల్ల, ఒకవైపు బాధపడుతుంటే, మరోవైపు ప్రభుత్వ భూమి శిస్తు విధానంవల్ల దైన్య స్థితి ననుభవించారు. అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో పండిన పంటలో సగ భాగానికి (50%) శిస్తును పెంచడమైంది. దీనికి తోడు, శిస్తువసూలు అధికారుల క్రూరమైన విధానాలు, రైతుల పరిస్థితులను మరింత దిగజార్చాయి. ప్రభుత్వానికి అధిక శిస్తును చెల్లించినందున, రైతులు తమ నిత్యజీవితావసరాలను తీర్చుకోలేని హీన స్థితిలో జీవించారు. హిందూ రైతులపై ముస్లింల కన్నా అధిక పన్నును విధించినందున, వారి జీవితాలు మరింత దుర్భరమైనాయి. వ్యవసాయానికి వెన్నెముక రైతు. ఆదాయాన్ని అధికం చేసుకోవాలనే కాంక్షతో సుల్తాన్‌లు ప్రవర్తించారేకానీ, రైతుల బాగోగులను గూర్చి ఇసుమంతైనా ఆలోచించక పోవడం, శోచనీయమైన విషయం. "రాజ కిరీటం లోని ప్రతి రత్నమూ పేదరైతు కంటి నుండి రాలిన రక్తబిందువు మనీభవించి రూపొందిందే" అన్న సమకాలికుడైన అమీర్‌ఖుస్రూ మాటలీ యుగానికి యుక్తంగా వర్తిస్తాయి.

10.2.11 : వ్యావసాయిక ఋణ సౌకర్యం : ఋణ బాధ

ఢిల్లీ సల్తనత్ కాలంలో వ్యవసాయదారులు వివిధ రకాలుగా ఋణాలను పొందేవారు. ప్రభుత్వం కూడా అతివృష్టి, అనావృష్టి, క్షామాల లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, తక్కువ రేటుకే రైతులకు ఋణాలను అందజేసేది. రైతులు వ్యావసాయిక అవసరాల నిమిత్తం తీసుకొన్న సొమ్మును, ఇతర కార్యక్రమాలపై ఖర్చుచేసి, ఋణగ్రస్తులైన నిదర్శనాలు కూడా ఉన్నాయి. సకాలంలో ఋణాలను చెల్లించలేని రైతుల భూములను ఋణా లిచ్చిన సంస్థలు, లేక ప్రైవేట్ వ్యక్తులు జప్తు చేసేవారు. వడ్డీ వ్యాపారాన్ని నిర్వహించేవారు. అధిక రేటుకు ఋణాల నిచ్చి, బాగా సంపన్నులయ్యారు. తండ్రి చేసిన ఋణాన్ని, అతని వారసులు చెల్లించాల్సి ఉండేది.

10.2.12 : క్షామాలు : నివారణ

మధ్యయుగ భారతదేశంలో తరచుగా క్షామాలు సంభవించేవి. క్షామాలను కేవలం రైతులేకాక, ఇతర వర్గాల ప్రజలు కూడా ఎదుర్కోవాల్సొచ్చేది. క్షామ సమయంలో రైతులు నానా ఇక్కట్ల పాలయ్యేవారు. ఢిల్లీ సుల్తాన్‌లు ఈ లాంటి పరిస్థితులను ఎదుర్కోటానికి, కొన్ని నివారణా చర్యలను చేకొనేవారు. మహమ్మద్ బీన్ తుగ్లక్ క్రీ.శ. 1325-27 మధ్య కాలంలో, అంతర్వేది ప్రాంతపు వ్యవసాయ భూములపై శిస్తును పెంచగా, ఆ సమయంలో అక్కడ భయంకరమైన క్షామం ఏర్పడింది. సుల్తాన్ ఉద్యోగులు పరిస్థితులను అర్థంచేసుకోక, రైతుల నుండి నిర్దాక్షిణ్యంగా పన్నులను వసూలు చేయసాగారు. ఉద్యోగుల బాధలను భరించలేక, అంతర్వేది రైతులు పొలాలను, ఇండ్లను వదిలి, అడవుల నాశ్రయించారు. చివరకు, ఈ విషయాన్ని తెలుసుకొన్న సుల్తాన్, భారీ ఎత్తున క్షామ నివారణ

BRAOU

కార్యక్రమాలను ప్రారంభించాడు. హిందూ - ముస్లిం భేదాలు చూపక, రైతులందరికీ సమానంగా ఋణ సౌకర్యాలను కల్పించాడు. బావులను త్రవ్వించాడు. అటుపిమ్మట, సాగుభూమి విస్తీర్ణాన్ని పెంచడానికి, ఒక ప్రత్యేక మంత్రి పర్యవేక్షణలో 'అమీర్-ఇ-కోహ్' అనే శాఖను ఏర్పాటు చేశాడు. క్షామం సంభవించినపుడు వ్యాపారస్తులు నిత్యావసర సరకులను ఎక్కువ ధరలకు దొంగచాటుగా అమ్మి, అధిక లాభాలను గడించేవారు. క్షామ పరిస్థితులను ఎదుర్కొనడానికి, ప్రభుత్వ గిడ్డంగులలో నిత్యావసర వస్తువులను నిల్వ ఉంచిన నిదర్శనాలు, ఈ కాలంలో కానరావు.

10.2.13 : వ్యావసాయిక సంబంధాలు

ప్రాచీన కాలం నుండే వ్యవసాయదారుడికి, రాజుకు లేక ప్రభుత్వానికి, లేక భూస్వామికి మధ్యగల సంబంధాలను, ధర్మశాస్త్రాలు ప్రస్తావించాయి. భూస్వామికి సామాన్యమైన భూమిపై 1/8 వంతు వాటాను, వ్యవసాయ యోగ్యమైన భూమిపై 1/6 వంతును, చాలా కాలం వ్యవసాయం చేయబడని [సాగుచేయని] భూమిపై 1/10 వంతు భాగాన్నివ్వాలని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి.

మొదటిసారిగా సాగులోకి తెచ్చిన భూమికి, భూస్వామినే సాగు ఖర్చులను భరించాల్సి ఉండేది. లేకుంటే, అతనికి కౌలుదారు 8 ఏండ్ల వరకు 1/8 వంతు బాగాన్ని చెల్లించేవాడు. రైతుల నియామకం, తొలగింపు, భూస్వామి దయపై ఆధారపడి ఉండేవి. నిర్లక్ష్య భావంతో ఉన్న రైతులకు తగిన జరిమానాను విధించాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కౌలుదార్లు వ్యావసాయిక పనిముట్లకు, విత్తనాలకు, కూలీలకు, తమ స్వంత డబ్బును వ్యయం చేయాలి. రైతు నిర్లక్ష్యం చేసి పంట పండించకపోయినా, భూస్వామికి మాత్రం ఒప్పుకొన్న వాటాను చెల్లించాలి.

భూమిపై భూస్వామికి వ్యక్తిగత హక్కు ఏర్పడటం వల్ల, గ్రామీణులు వీరి దయపై ఆధారపడాల్సొచ్చేది. ఉమ్మడి హక్కులు గల తటాకాలను, దేవాలయాలు, పచ్చిక బీడులు, అడవులను ఉపయోగించాల్సొచ్చినపుడు, ముందుగా భూస్వామి అనుమతి పొంది, నిర్ణీత మొత్తాన్ని చెల్లించాల్సి ఉండేది.

10.2.14 : రైతుల దైన్య స్థితి

ఢిల్లీ సల్తనత్ కాలంలో రైతుల స్థితిగతులు సంతోషజనకంగా లేనట్లు, సమకాలీన సాహిత్యం లోని వివరణవల్ల తెలుస్తూంది. హలాయుధుడు తన రచనైన **"అభిధాన రత్నమాల"** లో రైతులు వర్షాలలేమివల్ల, అతి వృష్టి వల్ల, అనేక ఇబ్బందులు పడేవారని తెలిపాడు. ఈ ప్రకృతి కల్గించే నష్టాలే కాక, రైతుల దైన్య స్థితికి ప్రభుత్వ రెవిన్యూ విధానాలు, రెవిన్యూ ఉద్యోగుల హింసాత్మక విధానాలు, లంచగొండితనం కూడా తోడైనాయి. 'గోరుచుట్టుపై రోకటి పోటు' అన్నట్లుగా, క్రూర జంతువులు పంట పొలాలను నాశనం చేసి, రైతులకు విపరీత నష్టాన్ని కల్గించేవి.

ఆనాడు పన్నుల భారం అధికం. సుల్తాన్‌లు తమ రాజ్యంలోని భూమినంతా సరిగ్గా ఏకరూపకత కల్గిన పరికరాలతో కొలిపించి, భూమి సారాన్ని, నీటి వసతులను, పంట రకాలను బట్టి శిస్తును నిర్ణయించలేదు. కొందరు సుల్తాన్‌లు న్యాయబద్ధంగా వ్యవహరిస్తే, మరి కొందరు నిర్దాక్షిణ్యంగా శిస్తును వసూలు చేశారు. భూమిపై రైతుల స్వంత హక్కులు గుర్తింపబడనందన, వారు ఎంతసేపు భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి, బ్రతకాల్సొచ్చేది. కావున, రైతుల స్థితి దైన్యంగా ఉండేది.

BRAOU

10.2.15 : వ్యావసాయికాభివృద్ధిపై ఢిల్లీ సుల్తాన్‌ల పాలనా ప్రభావం

అల్లాఉద్దీన్ ఖిల్జీ ఆర్థిక విధానంలో ఒక క్రమపద్ధతిని ఏర్పాటుచేశాడు. రాజ్యాల గతిని, అదృష్టాన్ని, నిర్ణయించడంలో ద్రవ్యం నిర్ణయించే పాత్రను అల్లాఉద్దీన్ ఖిల్జీ క్షుణ్ణంగా అర్థంచేసుకొన్నాడు. అందుకే, ఆర్థిక విధానంలో పెద్ద ఎత్తున మార్పులను ప్రవేశపెట్టాడు. ఆదాయాన్ని వృద్ధి చేయడం, ప్రజల్లోని విప్లవ ధోరణులను అరికట్టడం, ఈ మార్పుల్లోని ఆంతర్యం. ఇతడు భూమి పన్నును పంటలో పగ భాగానికి పెంచాడు. ఉద్యోగుల ద్వారా ప్రత్యక్షంగా పన్నును వసూలుచేసే పద్ధతిని ప్రవేశపెట్టాడు. దీంతో, భూస్వామి వర్గం పన్ను వసూలు చేసే హక్కును కోల్పోయి, రైతులకు, ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఆదాయపు పన్ను చెల్లింపు కేవలం సన్నకారు రైతులపై మాత్రమే గాక, గ్రామ పెద్దలపై కూడా విధించాడు. షేర్షా ప్రవేశపెట్టిన భూసంస్కరణలను అల్లాఉద్దీన్ ఖిల్జీ ముందుగా ప్రవేశపెట్టడం జరిగింది. ఇతని పాలనా సంస్కరణలు అభ్యుదయ, లౌకిక బీజాలను కల్గి ఉన్నాయి. ఇతనిది నిరంకుశ పాలన. ఇందులో రాజ్యాధికార తంతులు, విధానాలన్నీ, సుల్తాన్ హస్తగతమైనాయి.

అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన కఠిన విధానాన్ని, అతని అనుయాయులు అమలుపర్చలేక పోయారు. ఘియాజుద్దీన్ తుగ్లక్ అధిక పంటను పండించే ఆసక్తిని పెంపొందించటానికి, పంట విభజన [crop-sharing] ను ప్రవేశపెట్టాడు. భూమి కొలతలను తీసుకొని, ప్రతి బిస్వ [Biswa] రాబడిని బట్టి పన్నును నిర్ణయించడం వల్ల, పంట నష్టమైనపుడు పన్నుల బాధ రైతుకు అంతగా ఉండేది కాదు. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో భూస్వామ్య వర్గం కోల్పోయిన హక్కులను తిరిగి వారికిచ్చి, పూర్వపు స్థితిని నెలకొల్పాడు. ఈ మార్పుల వల్ల ప్రజలు కొన్ని సౌకర్యాలను పొందారు. ఉద్యోగులకు జీతాలకు బదులు భూముల నివ్వడం, ఇతని విధానంలో ముఖ్య లోపం.

మహమ్మద్ బీన్ తుగ్లక్ కూడా ఆర్థిక విధానంలో మార్పులను తెచ్చాడు. ఆదాయం, ఖర్చులను గూర్చి, వివరణాత్మకమైన నివేదికను తయారుచేసే ప్రణాళికను ఆర్థికశాఖ చేపట్టిందికాని, పూర్తి చేయలేదు. ఈ ప్రణాళి ద్వారా దేశమంతటా ఏకరూప విధానం రూపొందగలదని ఆశించిన ప్రజలు, నిరాశ చెందారు. రైతులకు సహాయం చేసే ఉద్దేశంతో 'దివాన్-ఇ-కోహి' అనే శాఖను మహమ్మద్ బీన్ తుగ్లక్ ఏర్పాటు చేసినప్పటికీ, ఆ వ్యవస్థ కూడా తగిన ఫలితాలను అందించలేక పోయింది.

ఫిరోజ్‌షా తుగ్లక్ ఈ పరిస్థితులను చక్కబర్చటానికి కృషి సల్పాడు. ఆదాయ శాఖ ఉద్యోగులు, ప్రాంతీయ పాలకులు, వ్యవసాయాదారుల ఎడ చూపించే దౌర్జన్యాన్ని అరికట్టి, శారీరక హింసల నుండి వారిని రక్షించాడు. ప్రాంతీయ జాబితాలు, లెక్కల పట్టీలను [local records] శ్రద్ధగా పరిశీలించి, పన్నును న్యాయబద్ధంగా నిర్ణయించాడు. కేవలం కొరాన్ అనుమతించిన ఖరాజ్, ఖామ్స్, జిజియా, జకత్, నీటి పన్నులను మాత్రమే ఇతడు విధించాడు. కాలువలు, బావులను త్రవ్వించి, నీటిపారుదల సౌకర్యాన్ని పెంపొందించాడు. అయితే, ఇతని విధానాలు లోపాలకు అతీతం కాదు. భూమి పన్ను వసూలును, వేలంలో ఎక్కువ పాట పాడిన వారికి అప్పగించడం, జిజియా పన్నును కఠినంగా వసూలు చేయడం, ఉద్యోగులకు జీతాలకు బదులు భూముల నివ్వడం, ఇతని విధానాల్లోని లోపాలు. ఇవే పరిస్థితులు, సయ్యద్, లోడి వంశాల కాలంలో కొనసాగాయి. అయితే, ఢిల్లీ సుల్తాన్‌లు ప్రవేశపెట్టిన విధానాల్లో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, పూర్వంకన్నా ఆర్థిక వ్యవస్థలో క్రమపద్ధతి ఏర్పడి, వ్యవసాయ రంగ అభివృద్ధికి వీరి విధానాలు ఇతోధికంగా తోడ్పడ్డాయి.

BRAOU

10.3 : ప్రజల జీవన పరిస్థితులు

మధ్యయుగ భారతదేశంలో ముస్లిం రాజ్య స్థాపనతో, సమాజంలో అనేక మార్పులు వచ్చాయి. సమాజంలో హిందువులు, ముస్లింలు అనే రెండు విభిన్న వర్గాలు ఏర్పడ్డాయి. మహమ్మదీయుల్లో ముఖ్యంగా, భూస్వాములు, వర్తకులు, కార్మికులున్నారు. భూస్వాములు, వర్తకులు చాల వరకు విదేశీయులు. కార్మికులు స్వదేశీయులు. ముస్లింలలో కుల వ్యవస్థ లేకపోయినప్పటికీ, విదేశీ, స్వదేశీ [భారతీయ] ముస్లింల మధ్య సఖ్యత, స్వేచ్ఛాయుత సంబంధాలు నెలకొని ఉండేవికావు. ఢిల్లీ సుల్తాన్‌ల రాజ్యం మతపరమైంది. అందుకే, ఆ రాజ్యంలో హిందువులకు తక్కువ స్థానం కేటాయించబడి, ముస్లింలతో సమాన స్థాయిని అనుభవించలేకపోయారు.

సమాజంలో ఉన్నత వర్గం ప్రజలు అత్యంత ఆడంబర జీవితాన్ని గడిపారు. బడుగు వర్గంవారు అతి సామాన్య జీవితాన్ని దుర్భర పరిస్థితులలో గడిపారు. సమకాలీన ఆధారాలన్నీ, ఉన్నత వర్గీయుల జీవన విధానాన్ని గూర్చి చెప్పేవేకానీ, పేద ప్రజల జీవితాలను ప్రతిబింబింప జేసేవికావు.

10.3. 1 : ఆహారపానీయాలు

ఆహార విషయంలో హిందువులు పాటించే నియమాలను ఆల్బెబెరూనీ కొనియాడాడు. వారు స్నానం చేసిన తరవాత శుచిగా వంటచేసుకొని, మౌనంగానూ, ఏకాంతంగానూ భోజనం చేసేవారని తెలిపాడు. ఆవు, ఎద్దు మొదలైన వాటి మాంసం హిందువులకు నిషిద్ధమని ఇతడు వక్కాణించాడు. పలు రకాల ధాన్యాలు, పప్పులు, సుగంధద్రవ్యాలు, పండ్లు, పాలు, నూనెలు ఇత్యాది ఆహారపదార్థాలను హిందువులు వాడేవారు. వీరు అన్నంతోపాటు, కిచిడి, చపాతీలను వాడగా, ముస్లింలు రొట్టి, కబాబ్, పలావ్, మాంసాన్ని మనసారా ఆరగించేవారు. దక్షిణ భారతదేశంలోని ప్రజలు కూడా శాకాహారులు, మాంసాహారులు. విజయనగర వంటశాలను గూర్చి విదేశీ యాత్రికులు బ్రహ్మాండంగా వర్ణించారు. దక్షిణాది ప్రజలకు ముఖ్య ఆహారం వరి. గుజరాతీలు అన్నం, పెరుగును బాగా తీసుకొనేవారు.

ముస్లిం సర్దార్లు భోగ్యమైన ఆహారానికి అలవాటుపడ్డారు. బాల్బన్ కాలంలో యాభై పళ్లేలకు తగ్గకుండా, ఇష్టానుసారంగా ఎంపిక చేసుకోవడానికి వీలైన భోజన పదార్థాలు వడ్డించబడేవి. మహమ్మద్ జాయసి తన అద్భుత రచనైన **'పద్మావత్'** కథలో, అల్లాఉద్దీన్ ఖిల్జీ విందులో తయారయ్యే వివిధ రకాల మాంసపు వంటకాలను వివరించాడు. మధ్యతరగతి ప్రజలు రోజుకు మూడు సార్లు ఆహారాన్ని తీసుకొనేవారు. సామాన్య ప్రజలు హిందువులుకానీ, మహమ్మదీయులుకానీ, మంచి ఆహారాన్ని తీసుకొనే శక్తిలేక, సామాన్యమైన ఆహారంతో వారు సంతృప్తి చెందారు. కిచిడి [బియ్యంతో పప్పు ధాన్యాలను కలిపి, నీటితో వండిన వంటకం] వీరికి ఇష్టదాయకమైన ఆహారం.

తాంబూలాన్ని అన్ని తరగతుల ప్రజలు సేవించేవారు. అమీర్ ఖుస్రూ దీన్ని ఉపయోగించడంవల్ల కల్గే ప్రయోజనాలను వేనోళ్ల ప్రశంసించాడు. వాస్తవానికి తాంబూలాన్ని ఆహారాన్ని భుజించిన పిదప సేవించాలి. కాని, ప్రజలు రోజంతా తీసుకుంటూ ఉండేవారు. దక్షిణ భారతదేశంలో కూడా తాంబూల సేవనం, బహుళ ప్రాచుర్యంలో ఉంది.

మధ్యయుగంలో పాలక వర్గానికి సంబంధించిన హిందువులుకానీ, ముస్లింలు కానీ, సమంగా మత్తు పానీయాలను సేవించారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన మద్య నిషేధం కొంత వరకు విఫలమైంది.

BRAOU

పాసీయాలు అధికారుల కంటబడకుండా, ఢిల్లీలోకి ప్రవేశించసాగాయి. మద్యంలో సుర [సారా] మూడు విధాలుగా ఉండేది. బియ్యం పిండి నుండి తయారయ్యే 'పైష్టి', బెల్లం నుండి తయారయ్యే 'గౌడీ', మధూక పుష్పాల నుండి తయారయ్యే 'మాధ్వీ'.

10.3.2 : వస్త్రధారణ : అలంకరణ

ఆనాటి ప్రజల వస్త్రధారణ వర్గ వ్యత్యాసాన్ని బట్టి, ప్రాంతీయ భేదాన్ననుసరించి, మార్పు చెందుతూ ఉండేది. దుస్తులు వారి ఐశ్వర్యానికి, ఆడంబరతకు, దర్పణం వంటివి. ప్రజలు మేలైన నూలు, పట్టు, ఉన్ని వస్త్రాలను వాడేవారు. పనివాళ్లు, రైతులు, కూలీలు నూలు ధోవతిని (langota) నడుము వద్ద బిగించి, మోకాళ్ల క్రింది వరకు జారేట్లుగా ధరించేవారు. చలి కాలంలో సామాన్య ప్రజలు సన్నని, లోపల దూది ఉంచి కుట్టిన కోటుల (coats)ను ఉపయోగించేవారు. ఉత్తర భారత దేశంలో పేదవారు సైతం వేడి, చలి నుండి తమ శిరస్సులను కాపాడుకొనే నిమిత్తం తలపాగాలను ధరించేవారు.

సమాజంలో ఉద్యోగులు, ఉన్నత వర్గీయులు వస్త్రధారణలో ముస్లిం సర్దార్లను అనుసరించేవారు. ముస్లిం సర్దార్లు కుళ్లాలను, టోపీలను, సల్వార్లను వాడేవారు. ఉలేమాలు 'అమామ్' అనే తలపాగాను, 'కబా' [qaba] అనే గౌనును వాడేవారు.

ఆనాటి స్త్రీలకు చాల తక్కువ రకాల దుస్తులుండేవి. హిందూ, ముస్లిం స్త్రీలు ప్రకాశవంతమైన ముదురు రంగులను ఇష్టపడేవారు. స్త్రీలు చీరెలు, జాకెట్లను ధరించేవారు. సల్వార్లను, అంగీల [shirts]ను ధరించడం, ముహమ్మదీయ వనితలకు సర్వసాధారణం. అంతేకాక, వీరు చిరవంటి పొడవు చద్దర్ [chaddar]ను, పొట్టి చేతుల చోళీలను, లహంగ అనే పొడవాటి వదులు పావడాను ధరించేవారు. ఉన్నత వర్గీయులు దుస్తులపై అమితంగా ఖర్చు చేసేవారు. సుల్తాన్‌ల కాలంలో కుట్టుపని, వారి అభిరుచులకు, సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి చెందింది.

దక్షిణ భారతదేశంలో సైతం రాజకుటుంబీకులు, ఉన్నత వర్గీయులు, వస్త్రధారణను తమ రీతికి అనుగుణంగా చేసుకొనేవారు. విజయనగర రాజులు బంగారు డిజైన్లు కుట్టిన పట్టు వస్త్రాలను, సభ తీర్చినప్పుడు ధరించేవారని, దసరా మొదలైన ఉత్సవాల సందర్భాల్లో తెల్లటి వస్త్రధారణ చేసేవారని 'న్యూనిజ్' తెలిపాడు. బార్బోసా వర్ణనానుసారం, సామాన్య ప్రజలు చిన్న నూలు, లేక పట్టు చొక్కాలను ధరించి, దానిపై నడుమును మరో వస్త్రంతో బిగించేవారని విదితమౌతుంది.

ఉత్తర, దక్షిణ భారతాల్లో ఆనాటి స్త్రీపురుషులిరువురూ అలంకరణపై ఎక్కువ మక్కువ చూపారు. అందులో, ముఖ్యంగా స్త్రీలు, ఆభరణాలపట్ల అమితాసక్తులై, అపాదమస్తకం ఆభరణాలతో తమల్ని అలంకరించుకొనేవారు. వారుపయోగించిన నగలు, అలంకరణ రీతులు, కేశాలంకరణ శైలులు, సమకాలీన సాహిత్యంలో, శిల్పంలో, ప్రతిబింబిస్తున్నాయి. భారతీయ స్త్రీలు ఉపయోగించే వివిధ రకాల ఆభరణాలను, అబుల్ ఫజల్ తన **'ఐనీ అక్బరీ'** లో పేర్కొన్నాడు. హిందూ పురుషులు చెవులకు, చేతులకు రింగులను ధరించేవారు. రాజపుత్రులు హారాలు, కంకణాలను వాడేవారు. సుల్తాన్‌లు విలువైన రాళ్లు, ముత్యాలు, వజ్రాలు, దంతం, మరకతం, మణులతో పొదగబడిన ఆభరణాలను ధరించేవారు. ఉన్నత వర్గాల వారి గృహాల్లో, అలంకరణ సామగ్రి, విలువగల లోహాలు, కొయ్య సామాన్లు బాగా ఉండేవి. వారి గృహాలు రాజప్రాసాదాలను పోలినవని, బార్బోసా రాశాడు.

BRAOU

10.3.3 : గృహాలు : గృహోపకరణాలు

భారతదేశంలో గృహాలను ఎప్పుడూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిర్మించడం జరిగింది. రాజుల నివాసగృహాలైన రాజప్రాసాదాలు రాజధానిలో బహు ఆకర్షణీయమైనాయి. అగడ్తలతో (moat) రాజుల కోటలు చాల బలిష్ఠవంతంగా నిర్మితమయ్యాయి. రాజప్రాసాదాల్లో ప్రధానంగా రెండు భాగాలుండేవి. మొదటిది, లోపలి భాగం, దీన్ని 'జనానా' (Zenana) అంటారు. ఇది రాణుల, రాజకుమార్తెల నివాసాలు, ప్రార్థనా మందిరాలు, విశ్రాంతి గదులతో కూడుకొని ఉండేది. రెండోది వెలుపలి భాగం. ఇందులో ఆయుధాగారాలు, అంగళ్లు ఉండేవి. ఇవేకాక, రాజప్రాసాదాలు పూల తోటలు, పండ్ల తోటలు, తటాకాలతో అలరారుతుండేవి.

ధనవంతుల గృహాలు అతి విశాలమై, లోపలి [Zenana], వెలుపలి [mardana] భాగాలను కల్గిఉండేవి. అతిథులు కూర్చోటానికి ఒక ముందు గది, పడక గది, వంట గది, స్నానాల గదులు, బావడి, ఇత్యాదివి వీరికి అవసరమైన సౌకర్యాలు. వర్తకుల గృహాలు, ఇటుకలతో, సున్నంతో నిర్మితమై, అనేక అంతస్తులతో ఉన్నాయి. సూరత్ శివార్లలో గల ఉద్యానవనాలతో కూడిన అందమైన వర్తకుల గృహాలను, విదేశీ యాత్రికులు తమ రచనల్లో చక్కగా వర్ణించారు. మలబార్ ప్రాంతంలో కేరళ కలపతో ఇండ్లను రెండు అంతస్తుల కన్నా ఎక్కువగా నిర్మించేవారు.

మధ్య తరగతి ప్రజల ఇండ్లు, అమీర్‌ల గృహాలతో పోల్చినపుడు, వాటి నిర్మాణంలో సామాన్యమై నవిగా కనిపిస్తాయి. అలంకృత రహితంగా, ఉద్యానవన రహితంగా అవి ఉండేవి. సాధారణంగా వాటిని ఇటుక, సున్నం, కాల్చిన పెంకులు, మట్టితో నిర్మించేవారు. ఆగ్రా, వారణాసిలలో, ఈ ఇండ్లు చాల వరకు రెండంతస్తుల ఎత్తులో ఉండి, చక్కని మేడలతో నిర్మించబడ్డాయి. గ్రామాల్లోని జమీందార్ల ఇండ్లు, అనేక గుడిసెల సముదాయం. అవి గాలి ధారాళంగా రాదగినవై, విశాలంగా ఉన్నాయి.

పేద ప్రజలు పూరి గుడిసెల్లో నివసించారు. ఈ పూరిండ్లకు కిటికీలు ఉండేవికావు. వీటికి ఒకే ఒక ప్రవేశం ఉండేది. దీని ద్వారానే గాలి, వెలుతురు లోపలికి ప్రసరించేవి. గుడిసెల్లోని నేల మట్టిది. దాన్ని ఆవుపేడతో అలికేవారు. ఇటాలియన్ యాత్రికుడైన పియట్రో డెల్లావల్లే [Pietro Della Valle A.D. 1623] భయంకరమైన ప్లేగ్ వ్యాధిని నివారించడం కోసం, ప్రజలు పేడతో అలికేవారని తెలిపాడు.

ఉన్నత వర్గీయుల ఇండ్లు, సిరిసంపదలతో, భోగభాగ్యాలతో తులతూగుతుండేవి. వీరి గృహాలు అలంకృత, సున్నితమైన స్తంభాలతో, లోపలి భాగాలను తివాచీలతో, తెరలతో, ముత్యాల సరాలతో, అద్దాలతో, పింగాణీ సామానులతో అలంకరించేవారు. చైనా పింగాణీ, ఐరోపా గాజు వస్తువులు, వెల్‌వెట్లు, చాలా మంది సర్దార్ల ఇండ్లలో తప్పక కనిపించేవి. కుర్చీలు, బల్లాలు, ఎత్తు పీటలు, శయన తల్పాలతో వీరి ఇండ్లు ఒప్పారేవి. రాజప్రాసాదాల్లోని వంటపాత్రలు గిన్నెలు, పళ్లాలు, ఇతర వస్తువులు, వెండి, బంగారంతో తయారైనాయి. విజయనగర రాజభవనాల్లో గదులు, వెండి రేకులు, బంగారు తీగెలతో నిండి ఉండేవి. పేదవారి ఇండ్లలో గృహోపకరణాలు అతి స్వల్పం. కేవలం ఒకే మంచం [Khatta], చాప, దుప్పటి, వంట కోసం కొన్ని మట్టి పాత్రలు మొదలైన సామాన్లున్నాయి.

10.3.4 : ఉన్నత వర్గ ప్రజల జీవన స్థితి

ఉన్నత హోదాగల మన్సబ్‌దార్లు, స్థానిక ప్రభువులు, సామంతులు, పెద్ద జమీందారులు అత్యంత ఐశ్వర్యవంతులై, ఆడంబర జీవితాన్ని గడిపారు. వీరు వైభవోపేతమైన గృహాల్లో జీవిస్తూ, అతి

BRAOU

విలువైన దుస్తులను ధరించేవారు. పోర్చుగీస్ యాత్రికుడు బార్బోసా మలబార్ ప్రాంతపు ఉన్నత వర్గంవారు అతి విలాసవంతులని, పుష్టికరంగా తిని, బాగా మద్యం సేవించేవారని, వారికి ఇతర దురలవాట్లు కూడా ఉండేవని పేర్కొన్నాడు.

భాగ్యవంతులు తమ భవనాలను ఉద్యానవనాలతో, జలయంత్రాలతో అలంకరించేవారు. వీరు ఘనమైన ఆహారాన్ని తీసుకునేవారు. అన్ని రకాల పండ్లు, కొన్ని సందర్భాల్లో విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న ఫలాలను, వీరు ప్రతి దినం స్వీకరించేవారు. ఫ్రెంచి యాత్రికుడైన బెర్నియర్ వీరు ఎప్పుడూ తమ తాహత్‌కు మించి జీవించేవారని పేర్కొన్నాడు. వీరితో సన్నిహిత పరిచయం కల్గిన ఈ విదేశీ యాత్రికుడు, వీరు అధిక ఋణగ్రస్తులని తెలియపర్చాడు. దీని కారణం రాజుకు విలువైన కానుకలను సమర్పించడం, పెద్ద ఉద్యోగి సిబ్బందిని విధిగా ఏర్పాటు చేయడం. అంతేకాక, వారసులు లేకపోయినట్లయితే, ప్రభుత్వానికి చెందెడు చేవారసు సొత్తు (the custom of escheat) ఆచారం, అదే విధంగా రాజత్వం (royalty)ను అనుసరించాలనే ప్రగాఢమైన కోరిక, వీరి ఆడంబర జీవితానికి ఇతర ముఖ్య కారణాలు. వేస్, నికిటిన్ రచనలు విజయనగర రాజ్యపు కులీనుల భోగ్యమైన జీవితానికి దర్పణం పడుతున్నాయి.

10.3.5 : మధ్యతరగతి ప్రజల జీవన స్థితి

ఈ కాలంలో మధ్య తరగతి ప్రజలు లేరనేది కొందరి వాదన. కాని, వైద్యులు, గాయకులు, కళాకారులు, పండితులు, జోతిష్కులు, న్యాయవాదులు ఈ కోవకు చెందినవారు. పట్టణాల్లో వీరి జనాభా ఎక్కువ. వీరు మంచి ఆర్థిక స్థోమతను కల్గి, వస్త్రాలపై, ఆభరణాలపై అతిగా ఖర్చు పెట్టేవారు. మధ్య తరగతి మనుష్యులు ఇండో-పర్షియన్ పద్ధతులతో కూడిన పొడవైన కోటు, భారతీయ ప్యాంట్‌తో దర్బారి (darbari) దుస్తులను ధరించేవారు. ముస్లిం పండితులు తలపాగా, కాబాను, పైజమాను వేసుకొనేవారు. వీరు తీసుకొనే ఆహారం కూడా విలువైనది. నెయ్యి, వెన్న, పెరుగు, కూరగాయలను తరచుగా శాకాహారులు తీసికొనగా, మాంసం, చేపలను మహమ్మదీయులు ఇష్టపడేవారు. వీరి గృహాలు రెండుతస్తుల ఎత్తు కల్గిన డాబాలు. తివాచీలతో, మంచాలతో అమర్చబడి ఉన్నాయి. వీరు పెండి, బంగారు నగలను వాడేవారు.

10.3.6 : పేద ప్రజల జీవన స్థితి

జనాభాలో వీరి సంఖ్య అధికం. వీరి నివాసాలు పూరిండ్లు. స్వదేశీ, విదేశీ, చరిత్రకారుల రచనలు నిమ్న తరగతులైన రైతుల, చిన్న అంగళ్ల యజమానుల, సేవ్వర్లులైన పనివాళ్ల, సేవకుల, బానిసల జీవితాలు దుర్భరమైనాయని ఘంటాపథంగా చెప్పుతున్నాయి. ఈ తరగతికి చెందిన పురుషులు కేవలం అతి చిన్న ధోవతిని మాత్రమే ధరించారు. స్త్రీలు చీరతో తాము శరీర మధ్య భాగాన్ని కప్పుకొని, కొంగును తలపై వేసుకొని, రొమ్ము భాగాన్ని చిన్న జాకెట్టుతో మరుగుపర్చుకున్నారు. ఒంటి నిండా బట్టకు వారు నోచుకోలేదు. పద్నాలుగో శతాబ్దానికి చెందిన నిజాముద్దీన్ ఔలియా (Nizamud-din-Auliya) ఎందరో పేద ప్రజలు మనీషుల మారుమూలలలో, అంగళ్ల ముందు ఆకలితో అలమటించి నిద్రపోతుంటే, ఏ విధంగా ఆహారం నాకు మింగుడు పడుతుందని ఇతడు చెప్పిన దాన్ని బట్టి, వారి జీవితాలు ఎంత నికృష్ట స్థితిలో ఉన్నాయో విదితమౌతుంది. అఫీఫ్ తన రచనల్లో, పేద ప్రజల దుఃఖమయ జీవితాన్ని పేర్కొంటూ, చాల మంది తమ కుటుంబాలను పోషించుకొనే శక్తిలేక, ఈ బాధల నుండి తమల్ని విముక్తి చేసుకోవడానికి చావును కోరేవారని తెలిపాడు.

BRAOU

10.4 : గ్రామీణ ప్రజల జీవన ప్రమాణ స్థాయి

వ్యవసాయం ప్రజలకు ముఖ్యాధారమగుటవల్ల, అధిక సంఖ్యాకులు గ్రామాల్లో జీవించారు. గ్రామీణులను ముఖ్యంగా మూడు వర్గాలుగా విభజించొచ్చు. అవి : 1. కులీన వర్గం 2. సామాన్య రైతులు. 3. వ్యావసాయిక కూలీలు. ఇపుడు వీరి జీవన ప్రమాణ స్థాయిల గూర్చి తెలుసుకొందాం.

10.4.1 : గ్రామీణ కులీన వర్గం

ఢిల్లీ సల్తనత్ కాలంలో గ్రామీణ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి గల ఆధార సామగ్రి స్వల్పం. రైతుల్లోనే వారి ఆర్థిక స్థితిగతుల్లో ఎంతో వ్యత్యాసముంది. రైతుల్లో ఉన్నత అంతస్తుల్లో ఉండేవార్ని బరనీ, ఖోట్స్ [Khots], ముకద్దమ్స్ (Muqaddams) అని పిల్చాడు. అల్లావుద్దీన్ ఖిల్జీ రెవిన్యూ సంస్కరణలకు ముందే, భూమి శిస్తు (ఖరాజ్), ఇంటి పన్ను (ఘరై), పశువులపై పన్ను అను మూడు రకాల పన్నుల చెల్లింపు నుండి మినహాయింపును పొందారు. ఖోట్స్ స్వయంగా గ్రామ ప్రజల నుండి 'ఖిస్మత్-ఇ-ఖోటీ' సుంకాన్ని వసూలు చేశారు. ఈ విధంగా కొందరు ఖోట్స్ సంపన్నులై, గుర్రాలను స్వారీచేసే, మంచి దుస్తులు ధరించే, తాంబూలాన్ని సేవించే స్థితికి ఎదిగారు. అల్లావుద్దీన్ ఖిల్జీ సింహాసన మధిష్ఠించిన పిమ్మట, పైన పేర్కొన్న మూడు రకాల పన్నులను, ఖోట్స్ నుండి వసూలు చేశాడు. 'ఖోట్స్' అనే పదం డోయబ్ ప్రాంతంలో, 16వ శతాబ్ది మధ్య వరకు ప్రాచుర్యంలో ఉండగా, గుజరాత్, దక్కన్‌లలో సుదీర్ఘ కాలం వాడుకలో ఉంది. మరొక పదమైన 'ముకద్దమ్' ప్రస్తుత శతాబ్దం వరకు ఉపయోగంలో ఉంది.

ఖోట్స్, ముకద్దమ్‌లవైన గ్రామీణ కులీన వర్గముండేది. ఈ వర్గం కూర్పు, అధికారం ఎప్పుడూ మార్పులకు గురయ్యేది. ఘోరీలను, తొలి ఢిల్లీ సుల్తాన్‌లను వ్యతిరేకించిన నాయకులను, మిన్హాస్ సిరాజ్ రాయ్‌లు [rais], 'రాణాలు' అని పేర్కొన్నాడు. రాయ్‌ల వద్ద ఉండే అశ్విక దళ సేనాధిపతులను రావత్‌లు [rawats] అని పిల్చేవారు. బరనీ ప్రకారం ఈ రాయ్‌లు, రాణాలు కలిసి 1,00,000 కు పైగా 'పాయక్‌లు' (కాల్బలం), ధనుక్‌లు [విలుకాండ్రు]తో కూడిన సైన్యాన్ని కల్గి ఉన్నా, ఢిల్లీకి చెందిన 6 లేక 7 వేల అశ్విక దళం ముందు, అవి నిల్వలేకపోయాయి. ఇక రావత్‌లు, రాణాల కంటే తక్కువ హోదా కల్గినవారు. కారా గవర్నరైన మాలిక్ చజ్జు, 1290-6 మధ్య కాలంలో తిరుగుబాటు చేసినపుడు, అధిక సంఖ్యలో రావత్‌లు, పాయక్‌లు అతనికి మద్దతుగా చేరారు.

ఉత్తర భారతదేశంలో అనేక ప్రాంతాల్లో లభ్యమౌతున్న శాసనాధారాల వల్ల, భారతదేశంలో ఢిల్లీ సల్తనత్ తొలి దశలో నెలకొన్న రాజా [raja], రాణక [ranaka], రౌత (rauta), ఫ్యూడల్ ఉద్యోగి స్వామాన్ని [feudal hierarchy] గూర్చి తెలుస్తూంది. కొన్ని సందర్భాల్లో ముఖ్యమైన కోటలు, దుర్గాల నాక్రమించుకొన్న సుల్తాన్‌లు, వారి గవర్నర్లు, [ముక్తీలు], అంతకు ముందు ఆప్రాంతంలో నెలకొన్న రాజకీయ వ్యవస్థనే కొనసాగించి, ఆ ప్రాంతపు రాయ్‌ల, రాణకుల వద్ద నుండి కొంత కప్పం రూపంలో డబ్బు వసూలు చేశారు. ఈ రాయ్‌లు, రాణకులే ప్రజల వద్ద పన్నులు వసూలు చేసే అధికారాన్ని పొందారు. క్రీ.శ. 1217 నాటి జౌన్‌పూర్‌లో దొరికిన ఇటికపై వ్రాసిన శాసనం, 1227 వ సంవత్సరానికి చెందిన కన్‌రక్ [షాజహాన్‌పూర్ జిల్లా] రాగి శాసనం, ఢిల్లీ సల్తనత్ కాలంలో రైతుల భూములను అప్ప తీర్చలేని వారినుండి స్వాధీనపర్చుకొన్నట్లు, అప్పులు ఇచ్చేటప్పుడు, రాణక జామీనుదారుగా ఉన్నట్లు తెలుస్తూంది.

BRAOU

ఢిల్లీ సుల్తాన్‌ల అధికారం ఉత్తర భారతావనిలో స్థిరపడ్డ తర్వాత, రైతుల వద్ద నుండి వసూలు చేసే శిస్తు విషయంలో, పాత ఉద్యోగివర్గం కొంత కీలక పాత్రను నిర్వహించింది. అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో మాజీ మాలిక్ అనేవాడు, దీపాల్‌పూర్‌కు గవర్నర్. రాణామల్ భట్టి అనేవాడు, దివాల్‌పూర్ ప్రాంతానికి చెందిన రాయ్‌లలో ఒకడు. మాజీ మాలిక్, రాణామల్‌భట్టి కూతురును తన సోదరునికిచ్చి వివాహం జరిపించమన్నాడు. దానికి రాణామల్‌భట్టి నిరాకరించగా, మాజీ మాలిక్ అతన్ని రైతుల వద్ద నుండి ఏడాది శిస్తు వసూలు చేసుకరమ్మని ఆదేశించాడు. తన రైతుల బాధలు చూడలేని రాణామల్‌భట్టి చివరకు తన కూతురు వివాహం మాజీ మాలిక్ సోదరునితో జరిపించడానికి అంగీకరించాడు. పై వివరణవల్ల తెలిసేదేమనగా, ఢిల్లీ సల్తనత్ కాలంలో రైతుపై ఇద్దరు యజమానులుండేవారు. సుల్తాన్‌చే నియమించబడ్డ గవర్నర్, రెండు రాణ. కావున, రైతుల నుండి పన్ను వసూలు చేసే బాధ్యత రాణాది. అతడు శిస్తు వసూలు చేయడంలో విఫలమైతే, గవర్నర్ ఆబాధ్యతలను గ్రామపెద్దలకు, చౌధరీలకు అప్పగించేవాడు. కాని, 14వ శతాబ్దం నాటికి, ఈ గ్రామీణ కులీన వర్గం తన పాత వైభవాన్ని కోల్పోయింది. కాలక్రమేణా, పాత కులీన వర్గం శ్రేష్ఠమైన నూతన గ్రామీణ వర్గంగా మార్పు చెందింది. ఇందులో ఖోట్స్, ముకద్దమ్‌లు, చౌధరీలు ముఖ్యులు. చౌధరీల ప్రస్తావన మిన్‌హాజ్ సిరాజ్ రచనల్లో కానీ, పర్షియన్ ఆధారాల్లోకానీ, పదమూడో శతాబ్దపు శాసనాల్లో కానీ కనిపించదు. 14వ శతాబ్దపు ద్వితీయార్ధానికి చౌధరీ, పన్ను వసూలు చేసి, ప్రభుత్వానికి బాధ్యతాయుతంగా పంపే గొప్ప గ్రామాధికారిగా కనిపిస్తాడు.

ఇబ్నబతూతా ప్రకారం, చౌధరీ అనేవాడు 100 గ్రామాలకు పెద్ద. ఇతన్నే 'సాడీ' (Sadi) అనేవారు. పర్షియన్ భాషలో 'సద్' అనగా వంద అని అర్థం. 14వ శతాబ్దపు మధ్య భాగం నుండి 'పరగణా' అనేది ఉత్తర భారతదేశంలో రెవిన్యూ వసూళ్లకు ఒక యూనిట్‌గా స్వీకరించబడింది. 16, 17 శతాబ్దాల నాటికి చౌధరీ వారసత్వపు హక్కుగల జమీందార్‌గా మార్పుచెందాడు.

ఈ చౌధరీలు కూడా ఉన్నత వర్గానికి చెందిన పాలక వర్గంలో ఒక భాగమయ్యారు. 14వ శతాబ్దం మధ్య భాగానికి, వ్యవసాయ విధానంలో వచ్చిన మార్పుల వల్ల, యావత్ గ్రామీణ ప్రజానీకాన్ని వారు పొందే రెవిన్యూ ఆధారంగా, కేవలం రెండు వర్గాలుగా విభజించడం జరిగింది. అవి: 1. రైతులు [వాస్తవానికి గ్రామీణులు] 2. జమీందారులు. నేడు జమీందార్ అనే పదం క్రొత్త అర్థాన్ని సంతరించుకొంది. దాన్ని యావత్ ఉన్నత గ్రామీణ పాలక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని, వాడుతున్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ క్రీ.శ. 1353 లో తన బెంగాల్ దండయాత్రా సందర్భంగా జారీచేసిన ఫర్మానాలో, జమీందారనగా ముకద్దమ్‌లు, మఫ్రోజీలు (Mafrozis), మాలిక్‌లు అని సంబోధించాడు. వీరందరూ స్థానిక స్థాయిలో పరిపాలనాధికారాన్ని చెలాయించే ఉన్నత పాలక వర్గం.

ఈ రకమైన పాలనా వ్యవస్థ 15వ శతాబ్దం నాటికి దెబ్బతిన్నది. కారణం, ఢిల్లీలో ఏర్పడిన రాజకీయ అస్థిరత. అనేక స్వతంత్ర భూభాగాలు వెలిశాయి. ఉదాహరణకు, పంజాబ్‌లో ఖోఖర్స్, మేవాట్‌లో కంజాదులు, గ్వాలియర్ నాయకులు మొదలగు వారందరూ ఈ వ్యవస్థను ధ్వంసం చేశారు. ఏది ఏమైనప్పటికీ, గ్రామీణ కులీన వర్గం అతి భోగ్యమైన జీవితాన్ని గడిపింది.

10.4.2 : సామాన్య రైతులు

ఆకాలంలో సామాన్య రైతులు దైన్యంగా జీవించారు. వీరి నియామకం, తొలగింపు, భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డాయి. భూమిని హస్తగతం చేసుకొని, దాన్ని వేరొకరికిచ్చే హక్కు

BRAOU

భూస్వామికుంది. భూస్వామ్యత్వం పెరిగినకొద్దీ, వీరి జీవన ప్రమాణ స్థాయి దిగజారుతూ వచ్చింది. రైతులు ఎప్పుడూ భూస్వాముల పాలాల్లో పనిచేస్తుండేవారు.

ప్రభుత్వ రెవిన్యూ అధికారులు, ప్రకృతి వైపరీత్యాలు, క్రూర మృగాలు మొదలగు మూడు ముఖ్యమైన ప్రతికూల శక్తులతో వీరు నిరంతరం పోరాడవల్సొచ్చేది. వీటికన్నా ఆనాడు మృగాల సంఖ్య అధికం. అవి తరచుగా పంట పొలాలను నాశనం చేసేవి. ప్రకృతి సైతం రైతులకు అనుకూలంగా ఉండేది కాదు. అతివృష్టి, అనావృష్టి, సకాలంలో వర్షాలు లేకపోవడం వంటి పరిస్థితులు, క్షామాలకు దారితీశాయి. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మందకొడిగా పెంపొందడం, రైతులు ఎటువంటి పొదుపును చేయలేకపోవడం వల్ల, క్షామ సమయాల్లో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమో, లేక ఆ ప్రాంతాలను విడిచి వెళ్లడమో జరిగింది.

ఇటువంటి పరిస్థితుల్లో రైతుల జీవన ప్రమాణ స్థాయి ఎంతో హీనంగా ఉండేది. కడుపుకు చాలినంత ఆహారం, శరీరానికి సరిపడు బట్ట, వీరికి లభ్యమయ్యేవి కాదు. రైతులు కేవలం అతి చిన్న ధోతిని మాత్రమే ధరించేవారు. స్త్రీలు చీరెతో తమ శరీర మధ్యభాగాన్ని కప్పుకొని, కొంగు తలపై వేసుకొని, తొమ్మ భాగాన్ని జాకెట్టుతో మరుగుపర్చుకొనేవారు. పంటి నిండా బట్టకు వారు నోచుకోలేదు. పాదరక్షలు ధరించడం వారి శక్తికి మించింది. విదేశీ యాత్రికుల వర్ణనల ప్రకారం, వారి గృహ పరిస్థితులు హీనాతిహీనంగా ఉన్నాయి. వీరి ఇండ్లలో సామానులు అతి స్వల్పం. కేవలం ఒక మంచం, చాప, ఒక నూలు దుప్పటి, వంట కోసం కొన్ని మట్టి పాత్రలు మొదలైన సామానులుండేవి.

10.4.3 : వ్యావసాయిక కూలీలు

సమకాలీన ఆధారాలన్ని సమాజంలో ఉన్నత వర్గీయుల జీవనాన్ని ప్రతిబింబిస్తున్నాయేకానీ, నిమ్న తరగతి ప్రజల జీవన పరిస్థితులను విదితం చేయడం లేదు. మొగల్ కాలం నాటి, బ్రిటీష్ యుగం నాటి వ్యవసాయ కూలీల స్థితిగతులను తెలుసుకోవడానికి కొన్ని ఆధారాలున్నాయి. కాని, సమాచార లేమిచే, ఢిల్లీ సుల్తాన్ం కాలంలో వ్యవసాయ రంగపు కూలీల ఆర్థిక, సాంఘిక స్థితిగతులను తెలుసుకోవడం కష్టం.

ఆనాడు సమాజంలో వ్యవసాయ కూలీలు అట్టడుగు స్థితిలో ఉండి, నికృష్ట జీవితాన్ని గడిపారు. వీరి నివాసాలు పూరిండ్లు. వీరికి కనీస అవసరాలు తీరడమే చాల కష్టంగా ఉండేది. అధికారులు కబురు పంపగానే, వీరు పనిలో ప్రవేశించాలి. నేటి వలె ఆనాడు కూడా భూమి లేని కూలీల సంఖ్య అధికంగా ఉన్నట్లు కనిపిస్తుంది. క్షామ సమయాల్లో వీరి జీవితాలు అతి దుర్భరంగా ఉండేవి. ఢిల్లీ సుల్తాన్ల కాలంలో, గ్రామీణ వ్యావసాయిక కూలీల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నట్లు తెలుస్తోంది.

10.5 : ఆర్థిక వ్యవస్థపై వ్యావసాయిక రంగ ప్రభావం

ఢిల్లీ సుల్తాన్ల కాలంలో వ్యవసాయ రంగం మొత్తం మీద అద్వితీయమైన అభివృద్ధిని సాధించింది. సమకాలీన ఆధారాలు ఆనాడు ఆహారధాన్యాలు సమృద్ధిగా పండాయని తెలుపుతున్నాయి. వ్యావసాయిక వస్తూత్పత్తి పెరిగి, వాటి ధరలు తగ్గి, ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. దేశంలో పంటల

BRAOU

ఉత్పత్తులు పెరగడంతో, పరిశ్రమలకు కావాల్సిన ముడి పదార్థాలు పుష్కలంగా అందించబడి, పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమైంది. వ్యావసాయిక వస్తువులు దేశంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలించబడి, స్వదేశీ వ్యాపారం ముమ్మరంగా సాగింది. కేవలం దేశంలోని ప్రజల అవసరాలను తీర్చడమేగాక, మేలైన వ్యావసాయిక ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. తత్ఫలితంగా, విదేశీ వాణిజ్యం వర్ధిల్లింది. వ్యావసాయిక రంగంలోని మిగులు, పట్టణాల ఆవిర్భావానికి, పెరుగుదలకు దోహదపడ్డది. ఈ విధంగా వ్యావసాయిక రంగం ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహించి, ప్రజలకు జీవనోపాధిని కల్పించి, ఒక వైపు పారిశ్రామికాభివృద్ధికి, మరో వైపు వాణిజ్యాభివృద్ధికి మూలమై, ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, విస్తృతపర్చింది.

10.6 : సంగ్రహంగా

1. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో ఇక్తా పద్ధతి ఉంది. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ భూస్వామ్య స్వరూపాన్ని కర్గి ఉండేది.

2. ఆకాలంలో పశు పోషణ, తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం బాగా సాగింది.

3. భూమి పన్నును పండిన పంటలో సగ భాగానికి పెంచడమైంది. దీన్ని [ఖరాజ్] ముస్లిమేతర భూస్వాముల నుండి వసూలు చేసేవారు. ముస్లింల నుండి వసూలు చేసే భూమి పన్ను పంటలో 1/10 వంతు [ఉష్ర్]. ముస్లిమేతరులపై భూమి పన్ను అధికమై, వారి జీవితాలు గడ్డుగా తయారయ్యాయి.

4. క్షామాలు తరచుగా సంభవించాయి. సుల్తాన్‌లు కొన్ని నివారణా చర్యలను గైకొన్నారు. కాని, అవి బాధితులను సరిగా, సమయంలో, ఆదుకోలేకపోయాయి.

5. సమాజంలో ఉన్నత వర్గ ప్రజలు ఆడంబర జీవితాన్ని గడిపారు. బడుగు వర్గ ప్రజలు అతి సామాన్య, నికృష్ట జీవితాన్ని అనుభవించారు.

6. గ్రామీణులు మూడు వర్గాలుగా విభజించబడ్డారు. వారు : 1. గ్రామీణ కులీన వర్గం 2. సామాన్య రైతులు 3. వ్యావసాయిక కూలీలు. గ్రామీణ కులీన వర్గం భోగ్య జీవితాన్ని గడపగా, సామాన్య రైతులు, వ్యావసాయిక కూలీలు, చాలీచాలని, దుర్భర పేదరిక జీవితాలను గడిపేవారు.

7. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో వ్యావసాయిక ఉత్పత్తులు పూర్వం కంటె పెరిగి, ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేశాయి.

10.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

1. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

   1. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ స్వరూపం, లక్షణాలను విమర్శనాత్మకంగా సమీక్షించండి.

   2. మధ్యయుగ భారతదేశంలోని భూమి శిస్తు విధానాంశాలు, వ్యవసాయదారులపై వాటి ప్రభావాన్ని పరిశీలించండి.

   3. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో ప్రజల జీవన స్థితిగతులెలా ఉన్నాయి?

BRAOU

4. ఢిల్లీ సల్తనత్ కాలంలో ఉత్తర భారతదేశ గ్రామీణ జీవన ప్రమాణ స్థాయిని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. ఢిల్లీ సల్తనత్ కాలంలో భూ పంపిణీ విధాన మెలాగుందో తెల్పండి.
2. క్రీ.శ. 1200 - 1526 మధ్య కాలంలో భారతదేశంలో సీటి వసతులు ఎలాగుండేవి?
3. మధ్య యుగంలోని వ్యావసాయికాభివృద్ధిపై ఢిల్లీ సుల్తాన్‌ల పాలనా ప్రభావాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.

10.8 : ఉపయుక్త గ్రంథాలు

Appadorai : **Economic Conditions in Southern India [1000-1500 A. D.], Vols. I & II.**

Chopra P.N., Puri B.N., Das M.N. : **A Social, Cultural and Economic History of India, Vol. II.**

Iswari Prasad : **A Short History of Muslim Rule in India.**

Mehta J. L : **Advanced Study in the History of Medieval India, Vol. I. [1000-1526 A.D.]**

Majumdar R.C. [ed] : **The History and Culture of the Indian People. Vol. VI.,** Bharatiya Vidya Bhavan Series

Pandey A.B. : **Early Medieval India.**

Sarma L.P. : **The Sultanate of Delhi.**

Tapan Raychaudhuri & Irfan Habib : **The Cambridge Economic History of India, Vol.I.**

డా. పి. రామలక్ష్మి : భారత సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 1000-1707), తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్

BRAOU

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

భాగం-11 : పరిశ్రమలు : పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి, వాణిజ్యం

విషయక్రమం

11.0 : లక్ష్యాలు

11.1 : పరిచయం

11.2 : పరిశ్రమల రకాలు : కార్ఖానాలు

11.3 : వ్యవసాయాధారిత పరిశ్రమలు

11.3.1 : వస్త్ర పరిశ్రమ

11.3.1.1 : నేత పరిశ్రమ

11.3.1.2 : పట్టు పరిశ్రమ

11.3.1.3 : ఉన్ని పరిశ్రమ

11.3.1.4 : రంగులు వేయడం, అద్దకం

11.3.1.5 : తివాసీల తయారీ

11.3.1.6 : సాలీలు

11.3.1.7 : కుట్టు పని

11.3.2 : చక్కెర పరిశ్రమ

11.3.3 : కలప పరిశ్రమ : బుట్టల అల్లకం

11.3.4 : కాగితం పరిశ్రమ

11.3.5 : తోలు పరిశ్రమ

11.3.6 : దంత పరిశ్రమ

11.3.7 : మృణ్మయ వస్తువుల తయారీ

11.3.8 : మత్తు పానీయ పరిశ్రమ

11.3.9 : సుగంధ నూనెల పరిశ్రమ

11.3.10 : లక్క పరిశ్రమ

11.4 : వ్యవసాయాధారేతర పరిశ్రమలు

11.4.1 : ఖనిజ, లోహ పరిశ్రమలు

11.4.1.1 : ఇనుము, ఉక్కు, పరిశ్రమ

BRAOU

11.4.1.2 : కత్తుల పరిశ్రమ

11.4.1.3 : రాగి, ఇత్తడి వస్తువుల తయారీ

11.4.1.4 : బంగారం, వెండి, విలువైన రాళ్ల పరిశ్రమ

11.4.2 : గాజు పరిశ్రమ

11.4.3 : భవన నిర్మాణ పరిశ్రమ

11.4.4 : ఆదాయం, వేతనాలు

11.5 : పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి

11.5.1 : చిన్న పట్టణాలు [కస్బాలు]

11.5.2 : పట్టణాలు [షెహర్లు]

11.5.3 : బెంగాల్, గుజరాత్, దక్కన్‌లలో వస్త్ర పరిశ్రమ: నగర ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి తోడ్పాటు

11.5.4 : ఆర్థిక వ్యవస్థపై పరిశ్రమల ప్రభావం

11.6 : వర్తక వాణిజ్యాలు

11.6.1 : ద్రవ్య వినియోగం

11.6.2 : బ్యాంకింగ్ సదుపాయం

11.6.3 : వర్తక సంస్థలు

11.6.4 : స్వదేశీ వాణిజ్యం

11.6.4.1 : వర్తక కులాలు

11.6.4.2 : దళారులు

11.6.4.3 : వ్యాపార వస్తువులు : ముఖ్య వర్తక కేంద్రాలు

11.6.4.4 : బానిస వ్యాపారం

11.6.4.5 : రాకపోకల సౌకర్యాలు

11.6.5 : విదేశీ వాణిజ్యం

11.6.5.1 : వ్యాపార వస్తువులు : ముఖ్య రేవు పట్టణాలు

11.6.5.2 : ఎగుమతులు, దిగుమతులు

11.6.5.3 : పర్షియా అఖాతం, అరేబియా, తూర్పు ఆఫ్రికాలతో భారతదేశపు విదేశీ వాణిజ్యం

11.6.5.4 : తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో వర్తక సంబంధాలు

11.6.5.5 : భారతదేశ విదేశీ వ్యాపారంపై మహమ్మదీయుల ప్రాబల్యం

11.6.5.6 : ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావం

BRAOU

11.7 : సంగ్రహంగా

11.8 : పరిక్ష నమూనా ప్రశ్నలు

11.9 : ఉపయుక్త గ్రంథాలు

11.0 : లక్ష్యాలు

ఈ పాఠ్యాంశం ద్వారా ఈ క్రింది విషయాలను తెలుసుకోగలగాలి:

- ఢిల్లీ సుల్తాన్‌ల కాలంనాటి వ్యవసాయాధారిత, వ్యవసాయాధారేతర పరిశ్రమలు, వాటి పరిస్థితి, ప్రభావం.
- పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి.
- ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో స్వదేశీ, విదేశీ వ్యాపారం, ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావం

11.1 : పరిచయం

ఢిల్లీ సుల్తాన్‌ల యుగంలో భారతదేశం ఐశ్వర్యవంతంగా ఉండింది. తైమూర్ దేశంలోని అపార ధన రాశులను దోచుకోవడం, ఆనాటి దేశ సంపదకు ఒక తార్కాణం. అయితే, ఈ సంపన్నత కొన్ని వర్గాలకు, కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై, అధిక జనులు సామాన్య జీవితాన్ని గడిపినట్లు తెలుస్తుంది. అప్పటి పరిశ్రమల, పట్టణాల, వర్తక వ్యాపారాల గూర్చి, సమకాలీన సాహిత్యంలో అనేక వివరాలున్నాయి. అమీర్ ఖుస్రూ [క్రీ.శ. 1253-1325], పదమూడో శతాబ్దపు నిజామి, పద్నాలుగో శతాబ్దపు జియాఉద్దీన్ బరనీ, షామ్సు సిరాజ్ అఫీఫ్, ఇసామీ మున్నగువారి రచనలు అతి ప్రధానమైనవి.

ఆనాటి పరిశ్రమలన్నింటిలో వస్త్ర పరిశ్రమ దేశవ్యాప్తమైంది. వస్త్రాల ఉత్పత్తికి బెంగాల్, గుజరాత్ ప్రసిద్ధి చెందిన కేంద్రాలు. ఈ ప్రాంతాల్లో తయారైన నాణ్యమైన వస్త్రాలు విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యేవి. దేశంలో వస్త్ర పరిశ్రమతోపాటు, చక్కెర పరిశ్రమ, కాగితం పరిశ్రమ, తోలు పరిశ్రమ, భవన నిర్మాణ పరిశ్రమ, లోహ పరిశ్రమ, ఇతర పరిశ్రమలు కూడా వృద్ధి చెందాయి. మధ్యయుగ ఉత్తర భారతదేశంలో వివిధ పరిశ్రమల స్థాపన, పట్టణాల అభివృద్ధికి దారితీసింది. ముఖ్యంగా వస్త్ర పరిశ్రమ, నగరాల అభివృద్ధిలో గణనీయమైన పాత్రను నిర్వహించింది. నగరాల పెరుగుదల, విస్తృతమైన ద్రవ్య వినియోగం, బ్యాంకింగ్ సదుపాయాలు, సమర్థవంతమైన వర్తక సంస్థల స్థాపనవల్ల, స్వదేశీ, విదేశీ వాణిజ్యాలు అద్వితీయమైన పురోభివృద్ధిని సాధించాయి.

11.2 : పరిశ్రమల రకాలు : కార్ఖానాలు

ఢిల్లీ సుల్తాన్‌ల రాజ్య స్థాపనకు పూర్వం, పరిశ్రమలనన్నీ వ్యక్తులు, వర్తక సంస్థలు నడిపేవి. వీరి రాజ్య స్థాపనతో, ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పడ్డాయి. దింతో, ఆనాటి ఆర్థిక వ్యవస్థలో, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగమనే రెండు రకాల పరిశ్రమలు నెలకొన్నాయి. ఢిల్లీ సల్తనత్ ప్రభుత్వం కొన్ని కార్ఖానాలను స్థాపించి, ప్రభు వర్గానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయించేది. ప్రైవేట్ రంగ

BRAOU

పరిశ్రమల్లో, సుల్తాన్‌లు స్వేచ్ఛా విధానాన్ని [Laissez- faire] అవలంబించారు. అయితే, అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రభువుల విలాస జీవితాన్ని నియంత్రించే ఉద్దేశంతో, కొన్ని వస్తువుల విక్రయాన్ని నిలిపివేశాడు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల యాజమాన్యంలో, అనేక పరిశ్రమలు స్థాపితమైనాయి. ఈ వివిధ రకాల షరిశ్రమల నన్నింటినీ, స్థూలంగా రెండు విభాగాలుగా చేసి, రాబోయే పుటల్లో చర్చించడమైంది. అవి: 1. రతిబి కార్ఖానాలు [Ratibi karkhanas]; ఇవి ప్రతి రోజు మనుషులకు, పశువులకు ఆహార పదార్థాలను సరఫరా చేసేవి; రతిబి కార్ఖానాల నెలసరి ఖర్చు 1,60,000 టంకాలు; 2. ఘైర్-ఇ-రతిబి కార్ఖానాలు [Ghair-i-Ratibi Karkhanas]; సాధారణంగా వీటిలో పట్టు వస్త్రాలు, అంగీలు, నాణ్యమైన మస్లిన్, టోపీలు, పాదరక్షలు, పరదాలు, పట్టు జలతారు, కాసె కోకలు, గుఱ్ఱపు జీను, జరీబుటా వలువలు, రాజాంతఃపుర స్త్రీల కోసం బంగారపు బుటా (బ్రోకేడ్స్) వేసిన పట్టు వస్త్రాలు, ఆభరణాలు, రక్షణకుపయోగపడే కవచాలు, యుద్ధ సామాగ్రి, ఇత్యాది వస్తువులు తయారయ్యేవి. విలాస వస్తువుల, యుద్ధ పరికరాల ఉత్పత్తికి, కార్ఖానాలు అధిక ప్రాధాన్యతనిచ్చాయి. వీటి సరఫరా శాఖ, ఎద్దుల, ఒంటెల, కంచర గాడిదలకు సంబంధించిన శాఖలన్నీ, కార్ఖానాల అజమాయిషీలో పనిచేశాయి. వీటి సంఖ్య, ఒక పరిపాలనకు, మరొక పరిపాలనకు మధ్య, మారుతూ ఉండేది. ఢిల్లీలోని మహమ్మద్‌బిన్ తుగ్లక్ కార్ఖానాల్లో పట్టును నేసి, ఉన్నత వర్గీయుల అంగీలకు, ఇతర దుస్తులకు బుటేదారిపనిని చేసే 4000 మంది పనివాళ్ల నియామకం, వీటి ప్రాముఖ్యతను, బాహుళ్యాన్ని తెలియజేస్తూంది. ఫిరోజ్‌షా తుగ్లక్ కార్ఖానాల్లో ప్రతి ఏడాది ఒక్క చలికాలంలోనే, 6,00,000 టంకాల విలువగల జామదార్‌ఖాన [Jamadarkhana] అనే వస్త్రాన్ని, దాని గిరాకీలను బట్టి తయారుచేసి, సరఫరా చేసేవారు.

11.3 : వ్యవసాయాధారిత పరిశ్రమలు

వ్యవసాయోత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలను, వ్యవసాయాధారిత పరిశ్రమలంటారు. ఇందులో వస్త్రపరిశ్రమ, మొట్టమొదటగా పేర్కొనదగ్గది.

11.3.1 : వస్త్ర పరిశ్రమ

ఢిల్లీ సుల్తాన్‌ల యుగంలో అభివృద్ధి చెందిన పరిశ్రమ లన్నింటిలో, వస్త్ర పరిశ్రమ అగ్రగణ్యమైంది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ పరిశ్రమ వర్ధిల్లింది. ప్రతి గ్రామంలో నేత పరిశ్రమ ఉండేది. బెంగాల్, గుజరాత్, బెనారస్, ఒరిస్సా, మాల్వా, దక్కన్‌లు వస్త్ర పరిశ్రమకు సుప్రసిద్ధ కేంద్రాలు. సూరత్, కాంబే, పాట్నా, బర్హన్‌పూర్, ఢిల్లీ, ఆగ్రా, ముల్తాన్ మున్నగు ప్రముఖ నగరాల్లో కూడా, వివిధ రకాలైన బట్టలు తయారైనాయి. బెంగాల్, గుజరాత్ ప్రాంతాల్లో అత్యంత నాణ్యమైన వస్త్రాలు తయారై, అవి ఎక్కువగా విదేశాలకు ఎగుమతి అయ్యేవి.

11.3.1.1 : నేత పరిశ్రమ

మధ్య యుగంలో నేత వస్త్రాల పరిశ్రమ చాల అభివృద్ధిగాంచింది. నూలు ఉత్పత్తి సాంకేతిక పరిజ్ఞానంలో కొంత పురోభివృద్ధిని సాధించినట్లు తెలుస్తూంది. నూలును వడికే రాట్నాన్ని ప్రవేశ పెట్టడంవల్ల, చేతితో నూలు వడికెడు కదురు కంటే, రాట్నంపై ఎన్నో రెట్లు ఎక్కువ నూలును వడికే అవకాశం కల్గింది. అమీర్‌ఖుస్రూ, బరనీ, ఇబ్నబతూతా, మహ్యూయాన్, అఫీఫ్, వార్థేమా తమ రచనల్లో, వివిధ రకాలైన మేలైన నేత వస్త్రాలను పేర్కొన్నారు. అబితునక్ [Abitunak], అస్తర్, [Astar] బైరామి [Bairami], బ్రోషి, [Brochi], చాదర్ [Chadar], జమాయ్‌హింది [Jamai Hindi],

BRAOU

జాజ్ [Jazz], జోహ్న [Johna], కర్పాస్ [Karpas], నర్మీనా [Narmina], ఔధి [Oudhi], నివార్ [Niwar], షన్‌బాఫ్ [Shanbaf] మొదలైనవి, ఆకాలపు వివిధ రకాల నేత వస్త్రాలు. బెంగాల్ వివిధ రకాలైన నాణ్యమైన, శ్రేష్ఠమైన మూలు వస్త్రాల ఉత్పత్తికి ముఖ్య కేంద్రం. అమీర్‌ఖుస్రూ బెంగాల్ వస్త్రాల నేత పని అతి ప్రశంసాత్మకమైందనీ, ఆ వస్త్రధారణవల్ల లోపలి శరీరం కనిపించేదని వర్ణించాడు. బెంగాల్‌లోని వస్త్రపరిశ్రమను పొగడుతూ, ఇబ్నబతూతా అక్కడ అత్యంత సున్నితమైన 30 క్యూబిట్ల నేత వస్త్రం, అతి తక్కువ ధరైన రెండు వెండి నాణాలకు [దీనార్లు] దొరుకుతుందని చెప్పాడు. బరనీ తన 'తారిఖిఫిరోజ్‌షాహి' గ్రంథంలో, అల్లాఉద్దీన్ ఖిల్జీ ముతక బట్ట [Karpas] 40 గజాలకు ఒక టంక, ఒక దుప్పటికి $7\frac{1}{2}$ జిటాల్‌ల చొప్పున ధరను నిర్ణయించినట్లు తెలిపాడు. తూర్పు ఆసియాలోని మలక్కా, పశ్చిమ ఆసియాలోని అర్ముజ్‌లలో, బెంగాల్ వస్త్రాలకు చక్కని మార్కెట్లు ఉన్నట్లు, బార్బోసా విదితం చేశాడు. ఢక్కా మస్లిన్ నాణ్యతలో విశ్వ ఖ్యాతిని ఆర్జించింది. విదేశీ యాత్రికులు తమ రచనల్లో చేసిన అద్భుత వర్ణనలే, దీని సున్నితత్వానికి సరైన నిదర్శనాలు. ఆనాడు ఢక్కా మస్లిన్‌తో తయారైన దుస్తులను రాజముద్రికా ఉంగరంలో దూర్చవచ్చుననే జన శ్రుతి ఉండేది. మేలిమి మస్లిన్, మల్‌మల్ (mulmalkhas రాజుల మస్లిన్], సర్కార్- ఇ-అలి [Sarkar-i-ali నవాబుల మస్లిన్] అబ్-ఇ-రవన్ (ab-i-rawan ప్రవహించే జలం], షబ్‌నమ్ [Shabnam- ప్రదోషకాలపు మంచు] అనే కవితాత్మకమైన వివిధ పేర్లతో పిలవబడేది.

గుజరాత్‌లోని కాంబే పట్టణపు మూలు వస్త్రాలు, నాణ్యతకు, చౌక ధరకు పేరుగాంచాయి. బార్బోసా కాంబేలో ముతక, నాణ్యమైన నేత వస్త్రాలు తయారయ్యేవని తెలిపాడు. మొత్తం భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో, సగానికి సగం వస్త్రాలు ఇక్కడ నుండి తయారైనవేనని వార్దేమా విశదపర్చాడు. కాంబే వస్త్రాలకు పశ్చిమ ఐరోపా, తూర్పు ఆఫ్రికా, దక్షిణ ఆసియా రాజ్యాలైన బర్మా, మలయా, ఇండోనేషియాల్లో విస్తృతమైన మార్కెట్లు ఉండేవి.

అమీర్‌ఖుస్రూ దక్కన్‌లోని దేవగిరి [Deogir]లో, అతి నేర్పరులైన పనివారు తయారుచేసే నాజూకైన మూలు వస్త్రాలను వేనోళ్ళ పొగిడాడు. మార్కోపోలో మైసోలియాలో [మచిలీపట్నం] రాజులు సహితం గర్వించదగ్గ దుస్తులున్నట్లు పేర్కొన్నాడు. ఓరుగల్లులో రత్నకంబళీలు, ముఖమల్ వస్త్రాలు తయారుచేయబడేవి. విజయనగర కాలంనాటి వస్త్ర వర్ణనలు ఆ పరిశ్రమ ఉచ్ఛ స్థితిని విదితం చేస్తాయి.

11.3.1.2 : పట్టు పరిశ్రమ

దేశంలో పట్టు పరిశ్రమ మంచి ప్రగతిని సాధించింది. చైనా నావికుడు మహ్యూయాన్ [క్రీ.శ. 1432] బెంగాల్ గూర్చి వర్ణిస్తూ, అక్కడ మల్బరీ చెట్లు, మల్బరీ పురుగులు, పట్టుకాయలున్నట్లు తెలిపాడు. దీన్నిబట్టి మల్బరీ పురుగుల నుండి తీసిన పట్టుతో, ఆ వస్త్రాలు తయారయ్యేవని తెలుస్తూంది. ఆనాడు పట్టు వస్త్రాలను నేయడం బాగా సాగింది. మహమ్మద్‌బిన్ తుగ్లక్ కార్ఖానాలో, 4000 మంది పట్టును నేసి, వివిధ రకాల పట్టు వస్త్రాలను ఉత్పత్తిచేసే పనివాళ్లు ఉన్నట్లు, ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది. మహ్యూయాన్ పట్టు రుమాళ్లను, బంగారు జరీతో నేసిన పట్టు వస్త్రాలను పేర్కొన్నాడు. భీరమ్ [Bhiram], చీనీ, హరీర్ [Harir], కజ్ [Kazz], నివార్ [Niwar], పటోల, కసబ్ (Qasab), ఉల్చా [Ulchah], జర్మిగర్ మున్నగునవి, సమకాలీన సాహిత్యంలో కనిపించే వివిధ రకాలైన పట్టు వస్త్రాలు. ఢిల్లీ, కోయిల ప్రాంతాల్లో జుజ్ (Juz), మూలు, పట్టు దారాల మిశ్రమంతో తయారయ్యే మస్‌బ్రూ [Masbru] అనే పట్టు వస్త్రాలు నేయబడేవి. కాంబే పట్టు

BRAOU

వస్త్రాలకు విపరీతమైన గిరాకీ ఉన్నందున, అల్లాఉద్దీన్ ఖిల్జీ వాటి అమ్మకాన్ని నియంత్రించాల్సొచ్చింది. బంగారు, వెండి జరీలతో నేసిన పట్టు తివాసీలకు, సూరత్ మిక్కిలి ప్రసిద్ధి చెందింది. గుజరాత్‌లో పట్టు నేతపని పరాకాష్ఠను పొందింది. ఇక్కడ సుందరమైన 'పటోలాలు' అనే పట్టు వస్త్రాలు తయారయ్యేవి. అస్సాం అనేక పట్టు వస్త్రాలను ఉత్పత్తి చేసేది. ఆ ప్రాంతంలోని ఖసిస్ [Khasis], నాగ, మణిపూరి, బదోన్, తెగల ప్రజలు ఈ పరిశ్రమాభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేశారు. టస్సర్ వస్త్రాల తయారీకి, ఒరిస్సా ప్రత్యేకత వహించింది. ఐరోపా యాత్రికులు దీన్ని పట్టువలె కనిపించే 'గ్రాస్ క్లాత్' (Grass cloth] అని అభివర్ణించారు. దక్షిణ భారతదేశంలో కోయంబత్తూర్ సమీప ప్రాంతాల్లో పట్టు బట్టలు బాగా ఉత్పత్తయ్యేవి.

11.3.1.3 : ఉన్ని పరిశ్రమ

మధ్యయుగ భారతదేశంలో కాబూల్, కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ ప్రాంతాలు, ఉన్ని ఉత్పత్తికి మిక్కిలి ప్రసిద్ధి చెందాయి. రల్లక, కంబళ అనేవి ఉన్ని వస్త్రాలు. మృదుత్వానికి, వెచ్చదనానికి, కాశ్మీర్ శాలువలు ప్రఖ్యాతి గాంచాయి. కాశ్మీర్ శాలువల ఉత్పత్తికి ముఖ్య కేంద్రం. మహమ్మద్‌బీన్ తుగ్లక్ కాశ్మీర్ శాలువలను చైనా చక్రవర్తికి కానుకగా పంపాడు. కాశ్మీర్ ప్రాంతంలో ఉన్ని దుస్తులు, కంబళ్లు కూడా తయారయ్యేవి. కాశ్మీర్, కాబూల్ ప్రాంతాల్లో ఉన్ని పరిశ్రమ కేంద్రీకృతం కావడానికి, అక్కడి వాతావరణ పరిస్థితులు దోహదం చేశాయి.

లాహోర్, పాట్నా, ఆగ్రా, అమృతసర్, ఉన్ని వస్త్రాలకు ఇతర ముఖ్యమైన కేంద్రాలు.

11.3.1.4 : రంగులు వేయడం, అద్దకం

ఇవి వస్త్ర పరిశ్రమకు అనుబంధిత పరిశ్రమలు. ఆ కాలంలో లాహోర్ నుండి ఢాకా వరకు, నీలిమందును పెద్ద మొత్తాల్లో పండించేవారు. దీనికి తోడు, ఆనాటి ప్రజలకు ప్రకాశవంతమైన రంగులంటే ఎక్కువ మక్కువ. బియానా, దాని పరిసర ప్రాంతాలు, రంగుల అద్దకంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించాయి. నూలు వస్త్రాలకు రంగులు వేయు పరిశ్రమకు, ఢిల్లీ ప్రసిద్ధికెక్కింది. ఇక్కడ టై-అండ్-డై (tie-and-dye) రంగుల అద్దకం బాగా జరిగేది. గుజరాత్, గోల్కొండలు, రంగుల అద్దకంలో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాయి. ఆగ్రా, అహ్మద్‌నగర్, లక్నో, ఫరూకాబాద్, ఢక్కా, కాసింబజార్, మచిలీపట్నం మున్నగునవి, ఇతర ముఖ్యమైన రంగుల అద్దకం కేంద్రాలు. ఆంధ్ర లోని మచిలీపట్టణ ప్రాంతంలో లభించే దుంప (chay-root) నుండి తయారయ్యే ఎరుపు రంగు ప్రసిద్ధి కెక్కింది. మంజిష్ఠ, ఇంగిలీకం, కరక్కాయలతో చేసిన రంగులను, వస్త్రాలకు వేసేవారు. వీటిని కలంకారీ బట్టలంటారు. వీటికి మచిలీపట్నం వాసికెక్కింది. కలంకారి వస్త్రాలకు విదేశాల్లో గిరాకి ఉండేది. కనుక, విదేశాలకు ఎగుమతి అయ్యేవి.

11.3.1.5 : తివాసీల తయారీ

వస్త్ర పరిశ్రమలో తివాసీల తయారీ కీలక స్థానాన్నాక్రమించింది. పదమూడో శతాబ్ది ప్రారంభం నాటికే ఢిల్లీ సుల్తాన్‌ల జీవన శైలిలో, అనేక ఆకృతుల్లో, పరిమాణాల్లో, నేతలో, నాణ్యతలో పేరుపొందిన తివాసీలు ఆవశ్యకమైనవిగా రూపొందాయి. ఇరాన్, మధ్యఆసియా, నాగరికతా పోకడలచే ప్రభావితులైన ఢిల్లీ సల్తనత్ పరిపాలక వర్గం వారి ఆదరణతో, తివాసీలు నేసే పరిశ్రమ తగినంత

BRAOU

ప్రేరణను పొందింది. బదౌనీ పండితుని **'ముంటినామా'** [క్రీ.శ. 1350] లో, అందమైన తివాసీల వర్ణన తరచుగా కనిపిస్తూంది.

తివాసీల తయారీలో మొదట నూలు, ఉన్ని, పట్టు దారాలను వడికి, సంసిద్ధం చేసుకోవాలి. తివాసీలకు రంగులు వేసేవారు, సాధారణంగా ఎరుపు, పసుపు, పచ్చ, నీలం, నల్ల మొదలైన ముదురు రంగులనే, లేత రంగులకన్నా ఎక్కువ వాడేవారు. కొన్ని ప్రత్యేక రకాలైన మగ్గాలపై, తివాసీలు నేయబడేవి. ఒక చదరపు అంగుళంలో తయారయ్యే ముడుల సంఖ్య, ముడుల తివాసీ [Pile carpet] ఉత్తమత్వాన్ని సూచిస్తుంది. వాస్తవానికి ముడులను వేసే పద్ధతి చాల చిక్కైన, విస్తృతమైన, బహు కాలయాపనతో కూడిన కార్యం. తివాసీలపై చిత్ర నమూనాలను వేయడమనేది, ఉన్నత సాంకేతిక పరిజ్ఞానానికి, సంక్లిష్ట సున్నితత్వ విధానానికి చెందినదై, అది చిత్ర నమూనాను నిర్ణయించువాని కళాత్మక నేర్పరితనాన్ని కోరుతుంది. అంతేగాక, అతడు చిత్ర నమూనాలను వేసేటప్పుడు, ఆ తివాసీలు ప్రార్థన కోసమా, నేల మీద వేయడానికా, పరుపు మీద పర్చడానికా, పరదాలుగా వేయడానికా, అనే విషయాలను దృష్టిలో పెట్టుకొని, అప్రమత్తతతో వ్యవహరించాల్సి ఉండేది. సాధారణంగా, రేఖాగణిత [Geometric] ఆధారిత పతకాలు, నీల మేఘాలు, పుష్పప్రదమైన, నవాజ సౌందర్యాలు, యుద్ధ భూమి విందులు, వేట అనే ఉదంతాలు, దానిమ్మ పండ్లు, అరబ్బీ లిపిలో శాసనాలు, తేదీలు, ప్రార్థనలతో తివాసీల చిత్ర నమూనాలు వేయబడ్డాయి.

గిలిమ్ (Gilim-ఉన్ని), నమద్ [Namad-ఉన్ని], షత్రంజి [నూలు], నఖ్-[Nakh-నూగు రకమైన తివాసీ], జిలో [Zilo-ముతక రకానికి చెందిన తివాసీ], జిలోచ [Zilochah-పొట్టి రకమైన తివాసీ], కలి - [Qali-అధిక ధర గల తివాసీ] మున్నగునవి, తివాసీల్లో వివిధ రకాలు. వీటిని బట్టి తివాసీలు సాధారణంగా ఉన్ని, పట్టు, నూలు, జనపనార, ఇంకా వీటి మిశ్రమంతో తయారయ్యేవని ద్యోతక మౌతుంది. సాధారణంగా, తివాసీలు, వీటి తయారీ విధానాల్లో నేర్పరులైన పనివారుగల ఢిల్లీవంటి పెద్ద నగరాల్లో ఉత్పత్తయ్యేవి. దక్కన్‌లో ఓరుగల్లు నగరంలో తివాసీలను ఎక్కువగా నేసేవారు. అరీఫ్ కందారీ తన రచనలో, కలి [Qali], జలోచనా-ఇ-అబ్రేష్మి (Zalochana-i-abreshmi) అనే విలాసవంతమైన పట్టు తివాసీల తయారీలో, పనితనం, నాణ్యత, ఇరాక్, ఫరంగిస్థాన్‌ను కూడా మించిపోయిందని పేర్కొన్నాడు.

11.3.1.6 : సాలీలు

వస్త్ర పరిశ్రమాభివృద్ధిలో సాలీలు కీలక పాత్రను నిర్వహించారు. నేత నేయడం ఆ రోజుల్లో ముఖ్యంగా సాలీల చేతుల్లో ఉండేది. సాలీల మగ్గాలను గూర్చి ఎక్కువగా తెలియడం లేదు. సాంప్ర దాయబద్ధంగా వచ్చే మగ్గాలకు, తొలి మధ్యయుగంలో కాలితో త్రొక్కి యంత్రమాడించెడు భాగాన్ని (treadles) సమకూర్చినట్లు కనిపిస్తుంది. బట్టలను నేసే సాంకేతిక విద్యలో ఎక్కువగా పురోభివృద్ధి లేకపోయినప్పటికీ, దూదిని ఏకడంలో, నూలును వడకడంలో, అధిక ప్రావీణ్యాన్ని సాధించినట్లు తెలుస్తూంది. అధిక మొత్తాల్లో నూలు వడకడం పెరగడంవల్ల, దీనికి నమ పాలులో సాలీల సంఖ్య కూడా పెరిగినట్లు చెప్పొచ్చు. ఇండ్లలో స్త్రీలు ఎప్పుడూ రాట్నంపై పనిచేస్తుండేవారని, ఇసామీ తెలిపాడు. రైతు కుటుంబాల్లో స్త్రీలు కూడా ఈ పనిని చేసేవారు.

11.3.1.7 : కుట్టు పని

వస్త్ర పరిశ్రమకు అనుబంధమైంది, కుట్టు పని. ఈ కళాత్మకమైన పని, ముఖ్యంగా రెండు పరికరాల ద్వారా నిర్వహించబడేది : 1. నేసిన బట్టలను ముక్కలుగా కత్తిరించటానికి ఒక కత్తెర, 2.

BRAOU

కావల్సిన ఆకృతిలో ముక్కలను కలిపి కుట్టడానికి ఒక సూది. దర్జీ (darzi), సోజోన్‌గర్ (Sozongar), ఖయ్యత్ (Khayyat) అని, వివిధ ప్రాంతాల్లో కుట్టువాళ్లను పిల్చేవారు. సుల్తాన్‌ల పాలనతో, కుట్టు పని వారి అభిరుచులకు, సంప్రదాయాల కనుగుణంగా, గొప్పగా అభివృద్ధిని పుంజుకొన్నప్పటికీ, పూర్వపు ఆ పని కళారీతులు పతనమైనాయి. దక్షిణ భారతదేశంలో కూడా కుట్టు పని చక్కగా నెలకొన్నది. కాకతీయుల కాలంలో కుట్టువనివాడిని 'కుట్రపువాడ'ని పిల్చేవారు. విజయనగర కాలంలో వీరు "వస్త్ర ధక్షకులు"గా చెలామణి అయినట్లు, సమకాలీన ఆధారాల్లో ఉల్లేఖించబడ్డది.

11.3.2 : చక్కెర పరిశ్రమ

భారతదేశంలో ప్రాచీన కాలం నుండి స్వదేశీ పద్ధతుల్లో ఈ పరిశ్రమ కొనసాగింది. దేశంలోని ప్రజలందరూ తియ్యని పంచదారను విరివిగా వాడేవారు. చక్కెర చెరకు నుండి తయారయ్యేది. సన్నని పంచదారను ధనికులు వాడగా, బెల్లాన్ని బీద ప్రజలు వాడేవారు. లాహోర్ నుండి ఆగ్రా వరకు గల ప్రాంతంలో, బెంగాల్, అజ్మీర్, మాల్వాల్లో, చెరకును అధికంగా పండించేవారు. చెరకు పంట ఉత్పత్తి, బీహార్, ఔరంగాబాద్ ప్రాంతాలకు కూడా వ్యాప్తి చెందింది. దేశంలో తయారైన పంచదారకు, ఐరోపా, ఆసియాల్లో అమిత గిరాకి ఉండేది. లాహోర్, ఢిల్లీ, కల్పి, ఆగ్రాల్లో ఉన్నత ప్రమాణానికి చెందిన చక్కెర ఉత్పత్తయ్యేది. పాట్నాలో అత్యధికంగా ఉత్పత్తైన పంచదార, బెంగాల్ ద్వారా విదేశాలకు ఎగుమతయ్యేది. మహ్యూయాన్ బెంగాల్ నుండి పంచదార, బాగా ఎగుమతి చేయబడేదని తెలిపాడు. దక్కన్‌లో బీరార్, చక్కెర పరిశ్రమ కేంద్రం.

11.3.3 : కలప పరిశ్రమ : బుట్టల అల్లకం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో కలప పరిశ్రమ అభివృద్ధి గాంచింది. కల్హణుడు కాశ్మీర్‌లో కొయ్యతో తయారుచేసిన భవనాలను పేర్కొన్నాడు. బల్లలు, కుర్చీలు, మంచాలు, దేవాలయ రథాలు తయారయ్యేవి. సైన్యాలు నదులను సులభంగా దాటటానికి వీలుగా, కొయ్య వంతెనలను నిర్మించేవారు. రేపు స్థావరాల వద్ద కలపతో తయారయ్యే నౌకా నిర్మాణ పరిశ్రమలు వర్ధిల్లినాయి. మార్కోపోలో 300 మంది పనివారు నడపాల్సిన పెద్ద భారతీయ నౌకలను చూసి, ఆశ్చర్యచకితుడయ్యాడు. నికోలోకాంటి భారతీయ నౌకలు తన మాతృదేశ నౌకల కంటే, బహా పెద్దవని తెలిపాడు. పశ్చిమ తీర ప్రాంతంలో స్థిరపడ్డ పోర్చుగీస్‌వారు తమ పడవలను ఇక్కడే తయారుచేయించుకొనేవారు. ప్రాచీన చోళుల నౌకా విజయం మొదలుకొని, ఐరోపావారి రాక వరకు, భారతదేశంలో నౌకా పరిశ్రమ ఆదరణను, అభివృద్ధిని పొందింది.

వేము, వెదురు వృక్షాలు భారతదేశంలో ఆనాడు అధికంగా పెరిగాయి. వీటిని బుట్టలు, చాపలు, తడికెలు, గుడిసెలను తయారుచేయడంలో ఉపయోగించేవారు. ఎత్తు పీటలు, వివిధ రంగుల రెల్లుతో తయారైన బుట్టలు, పిల్లన గ్రోవులు, ఇత్యాది వస్తువులు అనాటి అస్పామీ సాహిత్యంలో ద్యోతకమౌతున్నాయి. కాశ్మీర్, సింధ్, ఈ పరిశ్రమకు ప్రముఖ కేంద్రాలు. బుట్టల అల్లకం పరిశ్రమ దేశవ్యాప్తమైంది.

11.3.4 : కాగితం పరిశ్రమ

సమకాలీన సాహిత్యంలో కాగితం ఉపయోగ ప్రస్తావనలు తరచుగా ఉన్నప్పటికీ, ఈ పరిశ్రమ అంతగా అభివృద్ధిచెందినట్లు కనిపించదు. అమీర్‌ఖుస్రూ ఢిల్లీలో సాదా, సిల్క్ రకాల్లో తయారయ్యే

BRAOU

'షమి' అనే కాగితాన్ని పేర్కొన్నాడు. ఢిల్లీలో పుస్తక విక్రయశాలలు గలవని అమీర్‌ఖుస్రూ తెలిపాడు. బెంగాల్‌ను దర్శించిన మహ్యాయూన్, అక్కడ నునుపు, మెరుపుగల తెల్ల కాగితాలు చెట్ల బెరడు నుండి తయారయ్యేవని తెలిపాడు. ఆనాడు రాత పుస్తకాలు అధిక సంఖ్యలో ఉన్నందున, కాగితం సులభంగా అందుబాటులో ఉండేదనే విషయం ప్రస్తుతమౌతుంది. పాట్నా, ఢిల్లీ, అవధ్, అహ్మదాబాద్, గయ, సియాల్‌కోట మొదలగునవి, కాగితం పరిశ్రమ ముఖ్య కేంద్రాలు.

మాన్‌సింఘీ [Mansinghi], ఖర్వారి [Kharpuri], జహాంగీరి మొదలైనవి, కాగితంలో వివిధ రకాలు. పట్టు వంటి మృదుత్వానికి, చక్కని తెల్లదనానికి, మన్నికకు మాన్‌సింఘీ కాగితం ప్రశంసాత్మకమైంది. అత్యంత శ్రేష్ఠమైన కాగితం కాశ్మీర్‌లో ఉత్పత్తయ్యేది. రాజుల శ్రీముఖాలకు అలంకృత కాగితం, జాబులకు మన్నికైన కాగితం, వ్యాపారులు, దళారులు జమాఖర్చుల పట్టీని రాయడానికి మందపు బైండింగ్ పుస్తకాలను వాడేవారు. రాష్ట్ర రాజధానుల, పెద్ద నగరాల పాలిమేరల్లో, కాగితాలను తయారుచేసేవారి కాఘజిపూర్ అనే గ్రామాలుండేవి. ఇప్పటికీ ఫరూకాబాద్‌లో కాఘ్‌జై అనే బజారుంది. మొత్తానికి ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, కాగితం వాడకం అధికంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

11.3.5 : తోలు పరిశ్రమ

మధ్యయుగంలో తోలు వస్తువులకు మంచి గిరాకీ ఉండింది. ఈ పరిశ్రమను ధనిక వర్గం పోషించింది. పశు సంపద తోలు పరిశ్రమకు మూలాధారం. పశువుల, మేకల, పొట్టేళ్ల, గొఱ్ఱెల, ఒంటెల చర్మాలతో, తోలు వస్తూత్పత్తి జరిగేది. క్రొత్తగా సాగులోనికి వచ్చిన భూములను దున్నటానికి, సరకులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేర్చటానికి, బావుల నుండి నీటిని తోడటానికి, ఆహారం మున్నగు ఉద్దేశాలతో పోషించబడ్డ పశు సంపద, చివరకు అధిక తోలు ఉత్పత్తికి దారితీసింది. గుర్రపు జీను, కళ్లెం, కత్తులను పెట్టుకొనే ఒరలకు, నీటిని నిలువచేసే సంచుల, కుర్చీల మెత్తల, ప్రార్థన చేస్తున్నపుడు వాడే చాపల, డాలుల, చెప్పులను తయారుచేయడం కోసం, తోలు అవసరమయ్యేది. వ్యవసాయపు పనిముట్లు, పాదరక్షల తయారీ, అన్ని గ్రామాల్లో జరిగేది. చిత్ర విచిత్రములైన నమూనాలతో, అలంకరణాత్మకంగా తయారైన పాదరక్షల విక్రయం, ఒక సమయంలో 60,000 టంకాల ఆదాయాన్ని సమకూర్చి పెట్టింది. సింధ్‌లో తయారైన తోలు వస్తువులు, మిక్కిలి ప్రసిద్ధి చెందాయి. ఢిల్లీలో కూడా తోలు పరిశ్రమ వర్ధిల్లింది. ఈ నగరంలోని కరోల్‌బాగ్ ప్రాంతపు నివాసులంతా చెప్పులు కుట్టేవాళ్లే. కాంబే పాదరక్షలకు పేరుగాంచింది. ఇక్కడి తోలు వస్తువులు అరేబియా వంటి దేశాలకు ఎగుమతయ్యేవి. అస్సాంలో సైతం, తోలు పరిశ్రమ అభివృద్ధి చెందింది. తోలు పరిశ్రమలోని పనివారు, చర్మకారు (Chamars)లనే ఒక ప్రత్యేక కులంగా ఏర్పడ్డారు.

11.3.6 : దంత పరిశ్రమ

భారతీయ పనివారు విలువైన రాళ్లతో పొదగబడిన, సాదాయైన దంతపు వస్తువుల తయారీలో, అసాధారణ ప్రజ్ఞను కనపర్చేవారు. గాజులు, కడియాలు, కత్తిపీడులు, చదరంగపు బల్లలు మొదలైనవి, దంతపు వస్తువుల్లో ముఖ్యమైనవి. ఢిల్లీ, ముల్తాన్‌లు ఈ పరిశ్రమకు ప్రఖ్యాతి గాంచాయి. దంతంతో పూసలు తయారుచేసి, బంగారంలో వాటిని పొదిగించేవారని, విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన న్యూనిజ్ అనే విదేశీయుడు పేర్కొన్నాడు.

BRAOU

11.3.7 : మృణ్మయ వస్తువుల తయారీ

చరిత్ర పూర్వయుగంలోనే, ఈ పరిశ్రమ ఆవిర్భవించి, యుగ యుగాలుగా కొనసాగి, మధ్యయుగం నాటికి బాగా వర్ధిల్లింది. ఈ పరిశ్రమ దేశవ్యాప్తమైంది. ప్రతి గ్రామంలో కుమ్మరి ఆ గ్రామ అవసరాలకు కుండలు, గూనలను తయారుచేసేవాడు. దక్షిణ భారతదేశంలో గ్రామ అయగార్లలో కుమ్మరి ఒకడు. అనాదిగా భారతదేశంలో రంగులువేసిన, మెరుపు పెట్టిన, మెరుపులేని కుండలు తయారవుతూవచ్చాయి. అస్సాం లోని కుంభకారులు మట్టి కుండలమీద, మట్టి బొమ్మల మీద, అలంకరణాత్మక నమూనాలను వేసేవారు. బర్హన్‌పూర్, వెల్లూర్, కుంభకోణం, మధుర, మెరుపుపెట్టిన కుండల పరిశ్రమకు ప్రసిద్ధికెక్కాయి. జైపూర్, గ్వాలియర్, అయోధ్య, బెనారస్, లక్నో, కాశ్మీర్, ఢిల్లీలు , మృణ్మయ వస్తువుల తయారీలో కొన్ని ముఖ్య కేంద్రాలు.

11.3.8 : మత్తు పానీయ పరిశ్రమ

ఈ పరిశ్రమను ఎక్కువగా ఉన్నత వర్గం ఆదరించింది. అల్లాఉద్దీన్ ఖిల్జీ ఈ పరిశ్రమను నిరుత్సాహపర్చాడు. అతడు మద్యం తయారీని, దాన్ని సామూహికంగా సేవించడాన్ని నిషేధించినప్పటికీ, ఢిల్లీలో దీని రహస్య రవాణాను నివారించలేకపోయాడు. అందుకే ప్రభుత్వ అనుమతితో మద్యాన్ని తీసుకోవచ్చనే మార్పు చేశాడు. మద్యపాన సేవనం ఒక సాంఘిక అలవాటు. దీన్ని తీసుకోడానికి వచ్చిన వ్యక్తుల మధ్య స్నేహసంబంధాలు పటిష్ఠం కావడమేగాక, కుట్రలు, కుతంత్రాలు జరిగి, తిరుగుబాట్లకు దారితీసేవి.

11.3.9 : సుగంధ నూనెల పరిశ్రమ

దేశంలో పలు రకాల పరిమళ ద్రవ్యాలు తయారయ్యేవి. నోసరి అనే ప్రదేశం ప్రశస్తమైన సుగంధ నూనెలకు ఖ్యాతి గాంచింది. సుగంధ నూనెలను వ్యవసాయోత్పత్తులైన కొబ్బరికాయ, నువ్వులు, ఆముదపు గింజల నుండి తీసేవారు. కస్తూరి, వృషభ నాభితో తయారుచేయబడ్డ విలువైన సుగంధ నూనెలకు, అస్సాం కేంద్రం. లాహోర్, బాలాసోర్, కాంబే, బెనారస్‌లు, పరిమళ ద్రవ్యాల తయారీకి ప్రసిద్ధి చెందాయి.

11.3.10 : లక్క పరిశ్రమ

బెంగాల్, ఒరిస్సా ప్రాంతాలు, చాల వరకు ఈ పరిశ్రమకు గుత్తాధిపత్యాన్ని వహించాయి. దీని నుండి ఎర్రని ద్రావకాన్ని తీసి, కాలికో అద్దకానికి వాడేవారు. స్త్రీల గాజులు, బొమ్మలను తయారుచేయడంలో, దీని గవ్వ నుపయోగించేవారు. గుజరాత్ లక్క పరిశ్రమకు కేంద్రం.

11.4 : వ్యవసాయాధారేతర పరిశ్రమలు

వ్యవసాయోత్పత్తులపై ఆధారపడని పరిశ్రమలను, వ్యవసాయాధారేతర పరిశ్రమలంటారు. వీటిలో ఖనిజ, లోహ పరిశ్రమలు ముఖ్యమైనవి.

11.4.1 : ఖనిజ, లోహ పరిశ్రమలు

ప్రజావసరాల కోసం, రాజ్యావసరాల కోసం, ఈ పరిశ్రమ పోషించబడింది. భారతీయ పనివారు వివిధ రకాల లోహాలైన ఇనుము, ఇత్తడి, వెండి, బంగారం, రాగి మున్నగువానిని వస్తువులుగా

BRAOU

తయారుచేసేవారు. అబుల్ ఫజల్ తన 'అయిని అక్బరీ' లో, మొగల్ సామ్రాజ్య ఆర్థిక వనరులను గూర్చిన వివరాలను విపులంగా అందించినట్లుగా, ఢిల్లీ సుల్తాన్‌ల కాలపు ఏ సాహిత్యాధారం అందించడం లేదు. కనుక, ఆ కాలపు ఖనిజ సంపద గూర్చి, అతి స్వల్పంగా తెలుస్తూంది. ఖనిజాల్లో అతి చౌకది ఉప్పు. ఉత్తర భారతదేశంలోని ఉప్పు గనులను యువాన్ చాంగ్ పేర్కొనడం వల్ల, తర్వాతి కాలంలో అబుల్ ఫజల్ ఉప్పు గనిని వర్ణించడంవల్ల, అవి ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో కూడా కొనసాగినట్లు భావించొచ్చు. ఇనుము, ప్లాదరసం, సీసం, గనులున్నప్పటికీ, వాటి ఉత్పాదకత చాల తక్కువ. ఇనుప గనులు గ్వాలియర్ పర్వత ప్రాంతాల నుండి ప్రారంభమై, దక్షిణాగ్రం వరకు వ్యాప్తిచెందాయి.

11.4.1.1 : ఇనుము - ఉక్కు పరిశ్రమ

ఆనాటి పనివారు ఇనుప లోహంతో వివిధ వస్తువులను తయారుచేసే పరిజ్ఞానాన్ని కల్గివున్నారనే విషయం, ఢిల్లీ లోని లోహ స్తంభం, మధుర, పూరి, కోణార్క్, భువనేశ్వర్ దేవాలయాల్లో వాడిన ఇనుప దూలాలవల్ల తెలుస్తూంది. యుద్ధాల్లో వాడే పరికరాలు, వ్యవసాయ పనిముట్లు, లోహాలను కరిగించు మూసలను, ఇనుముతో చేసేవారు. నౌకలు, పడవలను తయారు చేయడంలో కూడా, దీన్ని వాడేవారు. భారతీయులకు ఇనుము శుద్ధిచేయు పరిజ్ఞానం బాగా తెలుసు. లోహాలను కరిగించు మూసలను తయారుచేయడం చాల క్లిష్టమైన పని. దీన్ని తయారుచేయడంలో, వివిధ రకాలైన మిశ్రమాలను కలపడంలో, ఆనాటి పనివారు చక్కని పరిజ్ఞానాన్ని కల్గివుండేవారు. సమకాలీన సంస్కృత సాహిత్యంలో, ఇనుముకు సంబంధించిన వివిధ రకాలు ముచ్చటించబడ్డాయి. ఇందులో, ఉక్కు ప్రధానమైంది. దీంతో కత్తులను, బల్లేలను, ఎక్కువగా తయారుచేసేవారు. మహ్యాయాన్ బెంగాల్‌లోని ఉక్కుతో తయారైన తుపాకులు, చాకులు, కత్తెరలు, పాత్రలు, కప్పలను గూర్చి ప్రస్తావించాడు. ఇనుముతో తయారయ్యే పూర్వకాలపు తుపాకులకు, సియాల్‌కోట, మేవార్‌లు కేంద్రాలు. దక్కన్‌లోని ఆంధ్ర ప్రాంతాలైన గుత్తికొండ, పల్నాడుల్లో, ఇనుము పరిశ్రమ అభివృద్ధి చెందింది.

11.4.1.2 : కత్తుల పరిశ్రమ

కత్తుల పరిశ్రమ అభివృద్ధి కూడా పేర్కొనదగింది. భారతదేశంలో తయారైన కత్తులకు అరేబియా, పర్షియాల్లో అధిక గిరాకీ వుండేది. కత్తుల్లోని జంధర్ (Jamdhar), ఖప్‌వాహ్ [Khapwah] రకాలను, ఆనాటి ప్రజలు అమితంగా కోరేవారు. డెమాస్కస్ కత్తులు ప్రపంచ ప్రఖ్యాతిని పొందాయి. అవి భారతదేశపు ఉక్కుతో తయారయ్యేవి. పదకొండో శతాబ్దంలో బెనారస్, సౌరాష్ట్ర, ఆగ్రా, కలింజర్‌లలో తయారైన కత్తులు, శ్రేష్ఠమైనవిగా పరిగణించబడ్డాయి. ఆంధ్రలో ఆదిలాబాద్‌కు సమీపంలోని కూచనముద్రం, ఈ పరిశ్రమకు ప్రసిద్ధి.

11.4.1.3 : రాగి, ఇత్తడి వస్తువుల తయారీ

గృహ పరికరాలు, ముఖ్యంగా మహమ్మదీయుల ఇండ్లలోనివి, రాగితో తయారుచేయబడ్డాయి. హిందువులు ఎక్కువగా ఇత్తడి వంటపాత్రలను వాడేవారు. పేద ప్రజలు ఆభరణాలను రాగితో చేయించుకొనేవారు. రాగి, ఇత్తడి లోహాల వస్తువులకు బెనారస్ ప్రసిద్ధి కెక్కగా, లక్నో, ఢిల్లీలు రాగి వస్తువుల తయారీకి ముఖ్య కేంద్రాలైనాయి. నాణాలను తయారుచేయడంలో, రాగిని విస్తారంగా వాడారు. బీహార్‌లోని సింఘ్‌భూమ్ జిల్లా గనుల నుండి అధిక రాగి సరఫరా అయ్యేది. కుమావూన్, బైరట్, చిన్‌పూర్, సింఘన, ఉదయ్‌పూర్ మొదలగు ప్రాంతాల్లో, రాగి లభించేది. రాయపురి, నర్‌నాల్ [Narnol] సమీపాన, రాగి గనులున్నాయి.

BRAOU

11.4.1.4 : బంగారం, వెండి, విలువైన రాళ్ల పరిశ్రమ

కంసాలులు, వెండి, కంచు వస్తువులను తయారుచేసే పనివారు, దేశవ్యాప్తంగా ఉండేవారు. కాంబేలో చక్కని ఆభరణాలను తయారుచేసే మంచి నైపుణ్యంగల కంసాలులున్నట్లు, బార్బోసా తెలిపాడు. అందమైన, పొదగబడిన ఆభరణాలకు, బంగారం, వెండి, విలువైన పాత్రలకు, బెనారస్, ఢిల్లీ, ఆగ్రా, గుజరాత్‌లు ప్రసిద్ధి చెందాయి. క్రీ.శ. 1398లో భారతదేశంపై దండెత్తిన తైమూర్, ఈ వస్తువుల పనితనానికి ఆకర్షితుడై, తన రాజధాని సామర్కండ్‌ను ఘనంగా తీర్చిదిద్దటానికి, కొంతమంది పనివారిని తనతో తీసుకుపోయాడు. ఈ యుగంలో నిర్మించిన అనేక దేవాలయాల్లో, దైవ విగ్రహాలు, వాటి ఆభరణాలు, బంగారు, వెండితో చేసినవే. దక్షిణ భారత దేవాలయాల్లో వాడే నగల సంఖ్య అధికమే కాకుండా, అవి వివిధ సుందరమైన రకాల్లో ఉన్నాయి. ప్రశస్తమైన నగలను తయారుచేయు కొందరు అస్సాంలో ఉన్నట్లు తెలుస్తూంది. బంగారం, వెండి రత్నాదులతో పొదిగిన, అందమైన కుండలకు, బీదర్ ప్రఖ్యాతి చెందింది.

వస్త్ర పరిశ్రమలో ముందంజ వేసినట్లుగా, గుజరాత్ ఈ పరిశ్రమకు ఖ్యాతి గాంచింది. నైపుణ్యం గల పనివారు ఎంతోమంది ఇక్కడ ఉండేవారు. గుజరాత్‌లో కురువింద రత్నాల, రాళ్ల, ముత్యాల, పగడాల వస్తువుల తయారీ, అధిక మొత్తాల్లో జరుగుతుండేది. దక్కన్‌లో పులికాట్, విజయనగరం, అన్నింటికంటె మించి కాలికట్, మలబార్‌లోని కొన్ని నగరాల్లో, వజ్రాలు, కెంపులు, ఇంద్రనీలాలు, ఇత్యాది విలువైన రాళ్లను కోసే, నునుపు పెట్టే గొప్ప పరిశ్రమలు నెలకొన్నాయి. పదిహేనో శతాబ్దంలో వజ్రాలను గోండ్వానా గనుల నుండి తీయడం జరిగింది.

11.4.2 : గాజు పరిశ్రమ

ప్రాచీన కాలం నుండి భారతీయులు గాజు వస్తువులను వాడుతూ వచ్చారు. గాజు పాత్రల ప్రస్తావన సమకాలీన సాహిత్యంలో అక్కడక్కడ కనిపిస్తుంది. శాస్త్ర విజ్ఞానంలో ఒక ప్రయోగంగా, ఆనాడు గాజు కుప్పెలను [glass flasks] వాడడం జరిగింది. వివిధ రంగుల గాజులు, పూసలు, పాత్రలు, గాజుతో తయారయ్యేవి. ఇట్లాంటి వస్తువుల తయారీకి, దక్కన్‌లో బహమనీ రాజ్యం పేరుకెక్కింది. కొల్హాపూర్, సతారా, షోలాపూర్, గోరఖ్‌పూర్, అహ్మద్‌నగర్ మున్నగునవి, గాజు వస్తువుల ఉత్పత్తికి కేంద్రాలు. భారతదేశపు అద్దాలు అంత మంచిగా లేకపోవడం వల్ల, రాజుల, ప్రభువుల కుటుంబాలు శ్రేష్ఠమైన అద్దాలను విదేశాల నుండి దిగుమతి చేసుకొనేవారు.

11.4.3 : భవన నిర్మాణ పరిశ్రమ

వస్త్ర పరిశ్రమ తర్వాత వేర్కొనదగ్గ పెద్ద పరిశ్రమ ఇది. ఈ పరిశ్రమ అభివృద్ధి గాంచి, వేలాది మందికి జీవనోపాధిని కల్పించింది. అల్లావుద్దీన్ ఖిల్జీ భవన నిర్మాణాల్లో 70,000 మందిని నియమించి నట్లు, బరనీ రాతల వల్ల తెలుస్తూంది. ఫిరోజ్‌షా తుగ్లక్ 4000 మంది బానిసలకు శిక్షణ నిప్పించి, నైపుణ్యంగల తాపీ పనివాళ్లుగా తీర్చిదిద్దాడు. సాహిత్యాధారాలు, పురావస్తు ఆధారాలు ఈ పరిశ్రమ సాధించిన పురోగతిని చెబుతాయి. మధ్య యుగంలో కట్టబడిన అనేక దేవాలయాలు, మసీదులు, సమాధులు ఈ పరిశ్రమలోని పనితనానికి నిదర్శనాలు. రాళ్లను కొట్టడం, రాళ్లకు నునుపు పెట్టడం, పెంకులను తయారుచేయడం మొదలగు పరిశ్రమలు దీనికి సంబంధించినవే. పద్నాలుగో

BRAOU

శతాబ్దంలో, పట్టణాల్లో ఇటుకల నిర్మాణాలు వేగాన్ని పుంజుకొన్నాయి. పెంకులతో తయారైన ప్రశస్తమైన కట్టడాలకు ఉదాహరణ, బీదర్‌లోని రంగీన్ మహల్, మహమ్మద్‌గవాన్ మదరసా, దబీర్ మసీద్ మున్నగునవి. లాహోర్, ముల్తాన్, సింద్‌లు, పెంకుల పరిశ్రమకు ప్రసిద్ధిచెందిన కేంద్రాలు.

11.4.4 : ఆదాయం, వేతనాలు

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, ఆదాయం, వేతనాలకు సంబంధించిన అంశాలు, సమకాలీన సాహిత్యంలో చాల తక్కువగా లభ్యమౌతున్నాయి. ఖాన్ అనే ఉన్నత హోదాగల అధికారికి, సాలుకు ఎన్నో లక్షల టంకాల ఆదాయం లభించేది. సిపాసలార్‌లకు [Sipahsalars] 20,000 టంకాలు వార్షిక ఆదాయం. మహమ్మద్‌బిన్ తుగ్లక్ కాలంలో మంత్రులకు 20,000 నుండి 40,000 టంకాల ఆదాయం ప్రతి సంవత్సరం రాగా, సదర్-ఇ-జహాన్, షేక్-ఉల్-ఇస్లాం అనే ఉన్నత వర్గ అధికారులకు 60,000 టంకాలుండేది. హిందూ ప్రభువులు కొందరు మంచి ఐశ్వర్యంతో తులతూగారు. ఆనాడు సర్దార్లు, జమీందార్లు ఐశ్వర్యంలో ఓలలాడారు.

మధ్య తరగతి ప్రజలైన వర్తకుల, సరాబుల, వైద్యుల, ఉపాధ్యాయుల ఆదాయాన్ని గూర్చి, స్వల్పంగా తెలుస్తోంది. ఈ కాలంలో వర్తకులు మంచి సంపన్నులు. క్రీ.శ. 1293 లో భారతదేశాన్ని సందర్శించిన మార్కోపోలో, మలబార్ ప్రాంతపు వర్తకులు సంపన్నులని తెలిపాడు. ఉపాధ్యాయులు, వేదాంతులు, న్యాయవాదులు, కవులు, వైయాకరణులు మున్నగువారు, రాజులు, ప్రభువులు ఇచ్చే దానాలపై ఆధారపడి, జీవించేవారు. సమకాలీన శాసనాలు పండితులకిచ్చిన దానాలను పేర్కొంటున్నాయి. అల్లాఉద్దీన్ ఖిల్జీ కీర్తి కెక్కిన అమీర్‌ఖుస్రూ కవికి 1000 టంకాలను చెల్లించేవాడట.

పనివాళ్ల, కూలీల వేతనాలు తెలుసుకోడానికి ఆధారాలు, అతి తక్కువ. ఫిరోజ్ తుగ్లక్ కాలంలో, ఢిల్లీ నుండి ఫిరోజాబాద్‌కు మనుషులను మోసుకొనిపోయే ఒక బండి కూలీలకు, పది మైళ్ల దూరానికి 4 జిటాలు, కంచర గాడిదలపైన 6 జిటాలు, గుర్రంపైన 12 జిటాలు, పల్లకీపైన 25 జిటాలు ఇచ్చేవారు. ఇతని కాలంలో, బానిసలు 100, 50, 30, 25, 10 టంకాలను బత్తెంగా, ఆరు, నాల్గు, మూడు నెలల కొకసారి పొందేవారు.

11.5 : పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి

మధ్యయుగ భారతదేశంలో పట్టణాల సంఖ్య పెరిగింది. వీటితోపాటు, పట్టణ ఆర్థిక వ్యవస్థ విస్తృతమై, ప్రజల జీవన ప్రమాణం అధికమైంది. నగర ఆర్థిక వ్యవస్థలో మార్కెట్లు కీలక స్థానాన్ని వహించాయి. పెక్కు పరిశ్రమల స్థాపన, వర్తక వ్యాపారాలు, పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధిలో అద్వితీయమైన పాత్రను నిర్వహించాయి. శక్తివంతమైన వర్తక సంస్థలు సైతం, వీటి ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి దోహదం చేశాయి. ఈ విషయంలో సంతలు కూడా తోడ్పడ్డాయి.

ఢిల్లీ సుప్రసిద్ధ నగరం. ఇది మేలిమి రకాలైన వస్త్రాలకు ఉత్పత్తి కేంద్రం. చక్కెర, కాగితం, తోలు పరిశ్రమ, రాగి వస్తువుల తయారీ, కుండల తయారీ, ఇంకా ఎన్నో పరిశ్రమలకు ఆలవాలమై, ఢిల్లీ ముఖ్య వర్తక కేంద్రంగా రూపొందింది. పద్నాలుగో శతాబ్దానికి భారతదేశానికి వచ్చిన ఇబ్నబతూతా, తరచుగా అనేక మార్కెట్లను చూశానని, ఢిల్లీ వద్దగల మార్కెట్ ప్రపంచంలోని అన్నిటికంటె పెద్దదని

BRAOU

తెలిపాడు. ఆగ్రా మరొక ప్రముఖ నగరం. ఇక్కడ ఎన్నో రకాల వస్తువుల ఉత్పత్తి జరిగేది. చార్సు (Charsu) బజారులో బట్టల మార్కెట్ ఉండింది. ముల్తాన్ పట్టణం ప్రముఖ పారిశ్రామిక, వర్తక కేంద్రం. వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి. గుర్రాల వ్యాపారానికి కేంద్రం. దంతపు వస్తువులు, వంట పాత్రలను తయారుచేసే బజార్లున్నాయి. ఇది ఢిల్లీకి గుర్రాలను, ఒంటెలను ఎగుమతి చేసేది. ఇది నెయ్యి, పట్టు వస్త్రాలను సర్ఖాతి నుండి, చక్కెరను ఢిల్లి నుండి, ఇంధనపు కలపను సరిహద్దు ప్రాంతంలోని సర్ఖాతి అడవుల్లోంచి 8 జిటాలుకు ఒక మణుగు చొప్పున, దిగుమతి చేసుకొనేది. ముల్తానీలు ప్రసిద్ధిగాంచిన వర్తకులు. వాయవ్య ప్రాంతంలో ముల్తాన్ గొప్ప భూమార్గం. జౌన్‌పూర్ పట్టణం నేత వస్త్రోత్పత్తి, ముతక తివాసీల, బుటేదారి వస్త్రాల, కాగితం, సుగంధ నూనెల ఉత్పత్తికి పేరు గాంచింది. చందేరి పెద్ద పట్టణం. ఇది అధిక జనసమ్మర్దంగల మార్కెట్లతో నెలకొన్నది. బదౌనీ దీన్ని మహా నగరంగా పిల్చాడు. చంపానేర్ నూలు, పట్టు, ఇనుప వస్తువుల తయారీకి ఖ్యాతి గాంచింది. అవధ్ ప్రముఖ పట్టణం. 'అవధి' అనే నూలు వస్త్రోత్పత్తికి, నల్ల చక్కెర, నూనెకు ప్రసిద్ధిచెందింది.

గుజరాత్‌లోని అహ్మదాబాద్, నూలు, పట్టు వస్త్రాల తయారీకి కేంద్రం. ఎన్నో బజార్లు, అంగళ్లతో, ఇక్కడి వీధులు నిండి ఉన్నాయి. అంగళ్ల యజమానులు మిక్కిలి ధనవంతులు. కాంబే గొప్ప రేవు పట్టణం. ఇది ప్రపంచ వర్తకులను ఆకర్షించింది. ఇక్కడి వర్తకులు అధిక ఐశ్వర్యవంతులు. ఓడలు దీని తీరాన నిల్చేవి; ప్రతి సంవత్సరం మూడు వందల విదేశీ ఓడలు సరకుల ఎగుమతి, దిగుమతులను చేసేవి. ఇంతేకాకుండా, విశేషంగా సముద్రంలో ఉవ్వెత్తు అలలు లేస్తున్నప్పుడు కూడా, లెక్కలేనన్ని ఓడలు దీని తీరంలో నిల్చి ఉండేవి. కాంబే నౌకలు అధికంగా కెంపుల జాతిలో చేరిన ఒక రకమైన మణులను, పూసలను ఆఫ్రికాకు, తెల్లని నేత వస్త్రాలను జాంజిబార్‌కు తీసుకుపోయేవి. ఫుమారు సాలుకు 30 నుండి 40 నౌకల్లో నేత, పట్టు వస్త్రాలను, పర్షియా, ఒర్మీ, సిరియా, అఫ్రికా, ఇథియోపియాకు ఎగుమతి అయ్యేవి. నీలిమందు, చక్కెర, ముడి ప్రత్తి, మందులు కూడా ఎగుమతి చేయబడ్డాయి. గుర్రాలు, బానిసలను దిగుమతి చేసుకొనేవారు. నూలు, పట్టు, బుటేదారి వస్త్రోత్పత్తికి, ఇతర వస్తువుల తయారీకి, కాంబే వాసికెక్కింది. స్వదేశీ, విదేశీ వాణిజ్యాల్లో, కాంబే కీలక పాత్ర వహించడంవల్ల, ఆ పట్టణ ఆర్థిక వ్యవస్థ విశేషంగా వృద్ధిచెంది, విస్తృతమైంది. దక్కన్‌లో దేవగిరి గొప్ప పట్టణం. జవా-ఇ-దేవగిరి [Jawa-i-Deogiri] అనే అతి సుందరమైన, సన్నమైన నూలు వస్త్రాలు తయారయ్యేవి. దీని శ్రేష్ఠమైన సరదాలు, జాలరులు, ఢిల్లీకి ఎగుమతి చేయబడేవి. పిండి మరలు, కంసాలుల, కమ్మరుల, రంగులు వేయువాళ్ల, తోలు వస్తువుల పనివాళ్ల అంగళ్లతో, అక్కడి బజార్లు వర్ధిల్లాయి. అలంకరణలకు వాడే మేలైన కాగితం కూడా, ఇక్కడ ఉత్పత్తి అయ్యేది. దేవగిరి వర్తకుల్లో అధిక భాగం హిందువులు. అత్యంత ధనికులైన వర్తకులను బనియాలు, సాహులని ఇక్కడ పిల్చేవారు. ఈ విధంగా, మధ్యయుగ భారతదేశంలోని పట్టణ ఆర్థిక వ్యవస్థ అమోఘమైన అభివృద్ధిని సాధించింది. ఆనాటి పట్టణాల పరిమాణం ఏదైనప్పటికీ, అవి ఎటువంటి రాజకీయ మద్దతు లేకుండా తమ స్వశక్తి మీద ఆధారపడి, నిలద్రొక్కుకున్నాయి.

11.5.1 : చిన్న పట్టణాలు [కస్బాలు]

కస్బాలు గ్రామాలకన్నా పెద్దవి, పట్టణాలకన్నా చిన్నవి. కస్బాలు తమ చెలుపలి ప్రదేశాల్లో, ఒకవైపు పంట పొలాల సాగుతో గ్రామీణ వాతావరణాన్ని, మరో వైపు లోపలి భాగంలో పరిపాలనా, పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలతో పట్టణ వాతావరణాన్ని ప్రస్ఫుటింపచేసేవి. ఈ విధంగా చిన్న

BRAOU

పట్టణాలు కొంత పట్టణ, కొంత గ్రామీణ సామాజిక పరిస్థితులను కల్గి, పరిమాణంలో, ప్రాధాన్యతలో నిలకడలేక, హెచ్చు తగ్గులతో కూడుకొని ఉండేవి. అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, అధికంగా విస్తరించిన గ్రామాలు కస్బాలుగా మారగా, క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థలో పట్టణాలు సత్వరంగా కస్బాల స్థాయికి దిగజారాయి. అనేక అంశాలు వీటి ఆవిర్భావానికి దోహదం చేశాయి. కస్బాల పుట్టుక, వాటి పరిమాణంలో నగటు పెరుగుదల, భౌగోళిక వాతావరణ అనుకూలత, నీటివనరుల సౌలభ్యం, వ్యావసాయిక భూసారంపై ఆధారపడ్డాయి. ఉదాహరణకు, థార్ ఎడారి ప్రాంతంలో కస్బాలు తరచుగా పతనమౌతుంటే, ఎగువ గంగా పరీవాహక ప్రాంతంలో కస్బా నివాసాలు సర్వదా ద్విగుణీకృతమౌతూ వచ్చాయి. ఆల్బెరూనీ రచనలు, బాబర్ భారతదేశ వర్ణనలు, ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ప్రముఖ పట్టణాల నుండి గల దూరం సైతం, కస్బాల అదృష్టాన్ని ప్రభావితం చేస్తుంది. పెద్ద పట్టణాలతో గల సన్నిహితత్వం వీటి పురోభివృద్ధికి కారణభూతమై, కొన్ని సందర్భాల్లో అవి శివారు పట్టణాలు [satellite towns] గా మారాయి. ఉదాహరణకు, ఢిల్లీకి చేరువలోవున్న పానిపట్, దానికి ప్రతిబింబంగా రూపొందింది. ఈ విధంగా, నగరాలకు సమీపాన గల కస్బాల్లో పట్టణ లక్షణాలు పెంపొందగా, దూరాన గల వాటిల్లో గ్రామీణ స్వభావం ప్రబలమై ఉండేది. అజోధన్, బికనీర్, కలనూర్, పానిపట్, పాటియాల, సియాల్‌కోట మొదలైనవి, ఆకాలపు కస్బాలు.

11.5.2 : పట్టణాలు [షెహర్లు]

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో పట్టణాల సంఖ్య బాగా పెరిగింది. అనేక మంది రాజులు, సుల్తాన్‌లు, నూతన నగరాలను నిర్మించారు. వాటిలో అజయరాజు నిర్మించిన అజ్మీర్, ఫిరోజ్ తుగ్లక్ కట్టించిన ఫిరోజాబాద్, పేర్కొనదగ్గవి. ఢిల్లీ, ధారా, కనోజ్, అజ్మీర్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలు రాజధానులు కావడంవల్ల, సుప్రసిద్ధమైనాయి. భటిండా, చిత్తోడ్ వంటి నగరాలు, అక్కడగల కీలక మైన కోటుల ద్వారా, ప్రసిద్ధిచెందాయి. సోమనాథ్, మథుర, బెనారస్, ప్రయాగ, నలంద, ముత్ర, కంచి మొదలైన నగరాలు, మత, విద్యా ప్రాధాన్యత కల్గినవి. సింధు ప్రాంతపు ముఖ్య పట్టణాల్లో, బదౌన్ ఒకటి. ఇది ఇస్లామిక్ అధ్యయన కేంద్రం. 'ముత్ర' గొప్ప హిందూ పుణ్య క్షేత్రం. ఇక్కడ కోవెలలు కోకొల్లలు. మసీదులు, మదరసాలు, బజార్లు, సరాయిలను, ఇక్కడ లోడి సుల్తాన్‌లు నిర్మించారు. సముద్ర తీర ప్రాంతాల్లో గల కాంబే, బ్రోచ్, సోపారా, తామ్రలిప్తి, మచిలీపట్నం ఇత్యాదివి, వాసికెక్కిన వాణిజ్య నగరాలు.

ఆనాటి పట్టణాలు జనసాంద్రతతో విస్తృతమై ఉండేవి. దేవగిరి జనసాంద్రతలో ఢిల్లీకి పోటీగా నిల్చేది. ఇది బలిష్ఠమైన కోటగల పెద్ద పట్టణం. ఢిల్లీ రాజధానిని దేవగిరికి మార్చడం జరిగింది. రాజ పరివారానికి, సైనికులకు వేర్వేరు కాలనీలు ఏర్పడ్డాయి. అవి దివ్యమైన భవనాలతో, శృంగారమైన ఉద్యానవనాలతో, మసీదు, మీనార్లు, బజార్లు, ద్రాక్ష, దానిమ్మతోటలతో ఒప్పారినాయి. ఆగ్రాలో అనేక అందమైన తోటలు పెంచబడ్డాయి. సబర్మతీ నదీ తీరాన గుజరాత్ రాజధానిగా, 1410లో భారీఎత్తున నిర్మితమైన అహ్మదాబాద్ పట్టణంలో, 360 వార్డులుండేవి. ఇక్కడి వీధులు అతి అందమైనవి. ముమారు క్రీ.శ. 1200 ప్రాంతంలో అవతరించిన బియానా, పెద్ద పట్టణం. ఇది సుందరమైన భవనాలతో, అందమైన వీధులతో, మామిడి తోపులతో అలరారుతుండేది. కాంబే నగరపు ధనిక వర్తకుల గృహాల్లో, మసీదుల్లో, కళాత్మకమైన వాస్తు సంపద నిండి ఉండేది. ఈ విధంగా, ఆనాటి పట్టణాలు పెద్ద పరిమాణంతో, జనసమ్మర్దంతో, దివ్యమైన, రమ్యమైన భవనాలతో, విశాలమైన వీధులతో, పెద్ద బజార్లతో, ఉద్యానవనాలతో, పండ్లతోటలతో, శోభాయమానంగా వర్ధిల్లాయి.

BRAOU

11.5.3 : బెంగాల్, గుజరాత్, దక్కన్‌లలో వస్త్ర పరిశ్రమ : నగర ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి తోడ్పాటు

తూర్పు భారతదేశంలో బెంగాల్ వివిధ రకాల నాణ్యమైన వస్త్రోత్పత్తిలో, ఉచ్ఛ స్థితిని పొందింది. అమీర్ ఖుస్రూ బెంగాల్ నేత వస్త్రాల వనితనాన్ని ప్రశంసించాడు. పద్నాలుగు, పదిహేను శతాబ్దాలకు చెందిన చైనా రచయితలు వాంగ్-త-యువాన్, ఫీ-సిన్, పోర్చుగీస్ దేశస్థుడైన బార్బోసా మొదలగువారు, బెంగాల్ వస్త్రాలను తమ రచనల్లో పేర్కొన్నారు. ఢక్కా మస్లిన్ ప్రపంచ ఖ్యాతిని ఆర్జించింది. ప్రశస్తమైన బెంగాల్ వస్త్రాలకు, తూర్పున మలక్కా, పశ్చిమాన ఆర్మూజ్‌లలో మంచి మార్కెట్లు ఉన్నాయి. బెంగాల్‌లోని అధిక వస్త్రోత్పత్తి, ముమ్మరంగా సాగి, వస్త్ర వ్యాపారం ఆ ప్రాంతపు నగర ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి, ఎంతగానో సహాయపడింది. ఢాకా, కాసింబజార్, బుర్హన్‌పూర్, ముర్షిదాబాద్ పట్టణాల ఆర్థిక వ్యవస్థ, వస్త్ర పరిశ్రమవల్ల పటిష్టవంతమైంది.

శ్రేష్ఠమైన వస్త్రోత్పత్తికి, గుజరాత్ కేంద్రం. మొత్తం భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో సగానికి సగం, ఇక్కడి నుండి తయారైనవేనని, వార్తేమ విశదపర్చాడు. గుజరాత్‌లోని కాంబేలో, అత్యంత నైపుణ్యంగల పనివాళ్లు ఉన్నారనీ, వాళ్లు ముతక, మేలిమి రకాలైన తెల్లని నూలు బట్టలు, అద్దకం నూలు వస్త్రాలు, పట్టు వస్త్రాలు, రంగురంగుల వెల్వెట్‌లు, సాటిన్లు, అందమైన తివాసీలు, బొంతలను తయారుచేసేవారని, బార్బోసా తెలిపాడు. కాంబే వస్త్రాలకు పశ్చిమ ఐరోపాలో, దక్షిణాఫ్రికాలో, దక్షిణాసియాలో, బర్మా, మలయా, ఇండోనేషియాల్లో విస్తృతమైన మార్కెట్లు ఉండినాయి. 'బ్రోచి' అనే రకమైన నూలు వస్త్ర ఉత్పత్తి, బ్రోచ్‌లో అయ్యేది. అహ్మదాబాద్ నూలు, పట్టు, వస్త్రాల ఉత్పత్తికి ఖ్యాతిగాంచిన కేంద్రం. గుజరాత్‌లోని వస్త్రపరిశ్రమ, కాంబే, బ్రోచ్, అహ్మదాబాద్ మొదలగు నగరాల ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడింది.

దక్కన్‌లో తలపాగలు, మస్లిన్, స్త్రీల బట్టలు, బక్‌రామ్స్ (huckrams) తయారయ్యేవి. చౌల్, మోటుపల్లి, మైసూర్, మలబార్, వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన స్థలాలు. బార్బోసా తన విపుల వర్ణనలో అందమైన తలపాగాలు, కాలికోలు, మేలైన మస్లిన్‌తో తయారుచేయబడేవని తెలిపాడు. గోవాలో, దాని చుట్టుపట్ల ప్రాంతాల్లో, ఉత్తమత్వంగల నేత వస్త్రాలు ఉత్పత్తయ్యేవి. స్త్రీల బట్టలు ఎక్కువగా మైసూర్‌లో తయారయ్యేవి. మాహ్యూయన్ కాలికట్‌కు 167 మైళ్ల దూరంలో గల నేటి కోయంబత్తూర్‌గా గుర్తింపబడిన కన్పమే [Kanpamei] నగరం, వస్త్ర పరిశ్రమకు గొప్ప కేంద్రమని, దాని చుట్టుపట్ల జిల్లాల్లో ఈ పరిశ్రమ వ్యాప్తమైందని, అది చిహ్-లి-పు [Chi-li-pu] అనే వస్త్రాలను తయారుచేసేదని, 8 లేక 10 ఆ ప్రాంతపు బంగారు నాణాలకు ఈ వస్త్రం విక్రయింపబడేదని తెలిపాడు. పులికాట్‌లో అద్దకం బట్టలు భారీ సంఖ్యలో తయారయ్యేవి. మలబార్ ప్రాంతంలో పట్టు, వెల్వెట్లు, టఫేటాలు, తివాసీల ఉత్పత్తి బాగా జరిగేది. దక్కన్‌లో తయారయ్యే సన్నని నూలు వస్త్రాల నాణ్యతను, మార్కోపోలో పేనోళ్ల పొగిడాడు. నేటి గుంటూర్ ప్రాంతంలో, ఆనాడు నూలు దారపు విక్రయం బాగా జరిగేది. ఓరుగల్లు రత్నకంబలాలకు, తివాసీలకు ఖ్యాతి గాంచింది. ఆనాడు నూలు పరిశ్రమకు తాడిపత్రి, వినుకొండ, గుత్తి కేంద్రాలు కాగా, పట్టు పరిశ్రమకు గుత్తి, రాయదుర్గాలు ముఖ్యకేంద్రాలని చెప్పొచ్చు. కలంకారీ బట్టలకు మచిలీపట్నం ప్రసిద్ధికెక్కింది. ఇవి విదేశాలకు ఎక్కువగా ఎగుమతయ్యేవి. ఈ విధంగా, బెంగాల్, గుజరాత్, దక్కన్‌లలో వస్త్ర పరిశ్రమ, అనేక పట్టణాల పెరుగుదలకు, ఆర్థిక పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డది. అధిక వస్త్రోత్పత్తివల్ల మార్కెట్లు విస్తృతమై, స్వదేశీ వ్యాపారాలు ముమ్మరంగా కొనసాగి, పట్టణ ఆర్థిక వ్యవస్థ విశేషమైన పురోభివృద్ధిని సాధించింది.

BRAOU

11.5.4 : ఆర్థిక వ్యవస్థపై పరిశ్రమల ప్రభావం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, అనేక పరిశ్రమలు అభివృద్ధిచెందాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థాపితమైన వివిధ పరిశ్రమలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. తత్ఫలితంగా, దేశంలో వస్తూత్పత్తి పెరిగి, స్వదేశీ ప్రజల అవసరాలను తీర్చడమేగాక, విదేశాలకు కూడా బాగా ఎగుమతైనాయి. పరిశ్రమలు వేలాదిమంది ప్రజలకు ఉద్యోగావకాశాలను కల్పించాయి. పరిశ్రమల అభివృద్ధి నగరాల పెరుగుదలకు దోహదం చేసింది. వస్తూత్పత్తిలో పెరుగుదల ఒక వైపు మార్కెట్ల విస్తృతికి, మరో వైపు వ్యాపారాభివృద్ధికి తోడ్పడింది. మధ్యయుగ పరిశ్రమలు, దాని ఆర్థిక వ్యవస్థ స్వరూప, స్వభావాల్లో శ్లాఘనీయమైన మార్పులను తెచ్చి, దాన్ని పటిష్ఠవంతం చేశాయి.

11.6 : వర్తక వాణిజ్యాలు

మధ్యయుగ భారతదేశంలో వర్తక వ్యాపారాలు బాగా అభివృద్ధిచెందినట్లుగా, సమకాలీన సాహిత్యాధారాలు విదితం చేస్తున్నాయి. దేశీయ, విదేశీయ వర్తకం వృద్ధిచెందింది. భూ మార్గాల వర్తకంతోపాటు, సముద్ర వ్యాపారం సైతం, ఖ్యాతిని పొందింది. ఇబ్నబతూతా గంగానది లోయలో, మాల్వా, గుజరాత్, బెంగాల్, దక్కన్, మలబార్ ప్రాంతాల్లో వ్యాపారానికి పేరుమోసిన పలు పట్టణాలున్నట్లు రాశాడు. నగరాల పెరుగుదల, ద్రవ్య వినియోగం అధికం కావడం, బ్యాంకింగ్ సదుపాయాలు ఏర్పడటం, వర్తక సంస్థల స్థాపన, మున్నగు అంశాలు ఆనాటి వ్యాపారాభివృద్ధికి దోహదం చేశాయి.

BRAOU

11.6.1 : ద్రవ్య వినియోగం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, వివిధ లోహ నాణేలు విస్తృతమైన ద్రవ్య వినియోగాన్ని సూచిస్తాయి. సుల్తాన్‌లకు పూర్వం దీనారాలు, సువర్ణాలు, ద్రమ్మలు, ద్రమ్మార్ధాలు, రూపకాలు వాడుకలో ఉండేవి. రోమన్ 'డెనేరియస్' నుండి 'దీనారా' అనే పదాన్ని, గ్రీక్ మాటైన 'దచ్మా' నుండి 'ద్రమ్మ' అనే పేరు, భారతదేశ నాణేలకు వచ్చింది. సువర్ణ అనే పేరుగల బంగారు నాణెం, 144 గింజల బరువుగలది. ఇది గుజరాత్, రాజస్థాన్‌లలో క్రీ.శ. 1299 వరకు చెలామణిలో ఉంది. చండేల రాజు మదనవర్మ $\frac{1}{4}$ ద్రమ్మను, కాలచూరి రాజైన గాంగేయదేవ $\frac{1}{8}$ ద్రమ్మను, ప్రచారం చేశారు. వృషభ, వరహా అనేవి, అకాలపు మరో రకపు నాణేలు. అన్నింటికన్నా తక్కువ విలుగల నాణేలను, గవ్వ అని పిలిచేవారు.

ఢిల్లీ సుల్తాన్‌ల నాణేల్లో, ఇస్లాం సూక్తులు, చిహ్నాలు అధికంగా ఉన్నాయి. వీరి కాలంలో 'జిటాల్'లనే నాణేలు ఎక్కువగా చెలామణిలో ఉండేవి. ద్రవ్య పద్ధతిలో సాధారణంగా బంగారం, వెండి విలువలు 1:10 లో ఉన్నాయి. జిటాల్ బరువు 32 రతీలు [ratis]. బంగారం ధరను 'బుల్లి [bullion price], ఆకాలంలో అన్ని నాణేల విలువలను నిర్ణయించేవారు. అరేబియా దేశపు నాణేల మాదిరి, వెండి టంకా నాణాన్ని, ఇల్‌టుట్‌మిష్ [క్రీ.శ. 1211-1236] మొట్ట మొదట ముద్రించాడు. దీని బరువు 175 గింజలు. ఇది ఆ తర్వాతి కాలపు రూపాయికి సమానం.

మహమ్మద్‌బిన్ తుగ్లక్ క్రీ.శ. 1329-30లో రాగి, ఇత్తడి, కంచు నాణేల ముద్రణను చేపట్టాడు. అల్పలోహ నాణేలను చెలామణిలో ఉంచడం ద్వారా, బంగారం, వెండి నిల్వలను పెంచవచ్చని, అతడు

ఆశించాడు. పదమూడో శతాబ్దంలో ఇట్లాంటి ప్రయోగం విజయవంతం కావడంతో, అతడు ఈ ప్రయత్నానికి పూనుకొన్నట్లు తెలుస్తూంది. దురదృష్టవశాత్తు ఈ యత్నం పూర్తిగా విఫలమైంది. ప్రజలకు కొత్త నాణేలపై విశ్వాసం లేక, బంగారం, వెండి నాణేలను దాచుకొని, ఫన్నులను మాత్రం ఈ నూతన నాణేల్లో కట్టారు. ఈ నాణేలను ఎవరూ ముద్రించరాదని ఆంక్ష విధించక పోవడంతో, ప్రతి స్వర్ణకారుని ఇల్లు ఒక టంకశాలగా మారింది. ప్రజలు అల్ప లోహ నాణేలను తిరస్కరించి, సమాన విలువగల బంగారు వెండి నాణేలను కోరినపుడు, సుల్తాన్ ఆ కోరికను తీర్చాడు. తత్ఫలితంగా, కోశాగారం మరింత దివాలా తీసింది. నాణేల ప్రయోగం విఫలమై, సుల్తాన్ రెండు సంవత్సరాల పిమ్మట, దాన్ని ఉపసంహరించినట్లు బరనీ తెలిపాడు. బహ్లాల్ లోడి [1451-89] టంకాలో $\frac{1}{40}$ వ వంతు విలువగల 'బహ్లోలి' అనే నాణేన్ని ప్రవేశపెట్టాడు. 64 జిటాల్‌లు కలిసి, ఒక టంకా ఔతుంది. సికిందర్‌లోడి రాగి టంకాలను ప్రవేశపెట్టడం జరిగింది. 20 రాగి టంకాలు ఒక వెండి టంకాకు సమానం. మొహర్లనే బంగారు నాణేలు అరుదుగా ముద్రించబడేవి.

11.6.2 : బ్యాంకింగ్ పదుపాయం

మధ్యయుగ ప్రజలకు తమ ధనాన్ని పెట్టుబడిగా పెట్టి, లాభాలను గడించే పద్ధతులు తెలియవు. ధనాన్ని ప్రయోజనారహితంగా ఖర్చుపెట్టడమో, లేదా గుప్త స్థలాల్లో దాచడమో చేసేవారు. ఆనాడు ఏదో ఒక రూపంలో, బ్యాంకింగ్ పదుపాయాలు అందుబాటులో ఉండినాయి. ఏవో కొన్ని గ్రామాల్లో తప్ప, ప్రతి గ్రామంలోనూ తప్పకుండా ఒక సరఫ్ (Saraf) అనే వడ్డీ వ్యాపారి ఉండేవాడు. వర్తక కులాలకు చెందిన సరఫ్ వడ్డీ వ్యాపారులు, అధిక సంఖ్యలో ఉండేవారు. వీరు పెద్ద మొత్తాల్లో అప్పలిచ్చేవారు. క్రీ.శ. 1105 నాటి భీన్‌మాల్ శాసనం జగత్ స్వామి కోశాగారం నుండి 40 ద్రమ్మలపై ఏడాదికి 12 ద్రమ్మల వడ్డీ చొప్పున అప్పిచ్చినట్లు తెలుపుతూంది. బ్రాహ్మణులు ఏడాదికి 24% చొప్పున, ఇతరులు 30% చొప్పున వడ్డీ చెల్లించేవారు. పాత బాకీలను వసూలు చేసుకొనే ఒక విశిష్ట పద్ధతిని, మార్కోపోలో తెలిపాడు. అప్పు తీసుకొన్న వ్యక్తి చుట్టూ అప్పు ఇచ్చిన వ్యక్తి ఒక వలయాన్ని గీస్తే, అతడు ఆ గీసిన మనిషి అంగీకారంతోగాని బయటకు రాకూడదు. ఒక విదేశీ వర్తకుడు ఒక రాజుపై ఈ పద్ధతిని ప్రయోగించి, అప్పు వసూలుచేసినట్లు, మార్కోపోలో విదితం చేశాడు.

డబ్బు అవసరమైన వారికి అప్పలిచ్చే 'కోఠీలు' ప్రభుత్వ అనుమతితో నడిచేవి. వీటిని నిర్వహించేవారు, సరఫ్‌లు. సాధారణంగా వీరు ప్రజల నుండి మిగులు ధనాన్ని స్వీకరించి, దానిపై వడ్డీనిచ్చేవారు. ఈ నిలువ ధనాన్ని పెట్టుబడిగా, అప్పులుగా ఇచ్చేవారు. హుండీలను [Bills of exchange] అంగీకరించేవారు. ప్రైవేట్ వ్యక్తులు ఈ కోఠీలను నడపడంవల్ల; రాజ్య పతనాలు, మార్పులు, వీటిపై ప్రభావాన్ని చూపలేదు. కోఠీ గృహం వెలుపల ఎర్ర జెండా పెడితే, అది దివాళా తీసిందని అర్థం. ఒడంబడిక పత్రాలను రాసుకొని, వడ్డీ వ్యాపారులు అప్పలిచ్చేవారు. 10% నుండి 20% మధ్యలో, వడ్డీ రేట్లున్నట్లు కనిపిస్తుంది. దక్షిణ భారతదేశంలో దేవాలయ సంస్థలు అవసరమైన వారికి అప్పలిచ్చి, కొంత వరకు ఆధునిక బ్యాంకులుగా వ్యవహరించాయి.

11.6.3 : వర్తక సంస్థలు

సాధారణంగా వృత్తి విద్యలన్నీ కుల పెద్దల నుండి వారసత్వంగా సంక్రమించేవి. ఒక్కొక్క వర్తక సంస్థ ఒక్కొక్క పరిశ్రమకు బాధ్యత వహించేది. ఒకే వ్యాపారం చేసేవారు ఒక సంస్థగా ఏర్పడి, తమ

BRAOU

సమస్యలను తామే పరిష్కరించుకొనేవారు. ధరలను నిర్ణయించడం, వృత్తిలోని సాధకబాధకాలను సర్దించడం, అవసరమైతే అధికారులకు దాఖలు చేసుకోవడం మున్నగు కార్యకలాపాలను, ఆనాటి వర్తక సంస్థలు చేపట్టాయి. రాజకీయ మార్పులవల్ల వృత్తులకు నష్టం వాటిల్లకుండా, ఈ సంస్థలు జాగ్రత్తలు తీసుకొనేవి. ముస్లిం పాలనకు ముందు నెలకొన్న వడ్డీ వ్యాపారస్థుల, సాలెవారి, చెప్పలు తయారుచేసేవారి, తమలపాకులు అమ్మేవారి, కళాకారుల సంఘాలను గూర్చి, ఆకాలపు ఆధారాలు తెలుపుతున్నాయి. సాలెపాళ్ల, దర్జీల, మంగలుల, మేదరుల, గారడిపాళ్ల, నావికుల, జాలరుల, వేట గాండ్ల సంఘాలను గూర్చి, అల్బెరూనీ పేర్కొన్నాడు. అశ్విక వ్యాపారులకు, శిల్పులకు సైతం వృత్తి సంఘాలుండేవి.

దక్షిణ భారతదేశంలో 'నానాదేశీ' లు, 'వరదేశీ'లు అనే సంస్థలు, వర్తకాభివృద్ధికి సహాయం చేశాయి. 'నకరాల'నే సంస్థలు, వ్యాపారంలో కీలక పాత్ర వహించాయి. ఈ వర్తక సంస్థలు బల మైనవిగా ఉండి, లాభాలను సాధించడం తమ ధ్యేయంగా పెట్టుకొని, క్రమశిక్షణతో వ్యవహరించేవి. పన్నులను వసూలు చేయడంలో ఇవి ప్రభుత్వానికి సహాయపడ్డాయి. 'అయ్యవోలిపుర [ఐహోలి] ఐదు వందల స్వాములు' తాము రాజ కోశాగారాన్ని సుంకాలతో నింపుతున్నామని, సగర్వంగా చెప్పకొన్నారు.

11.6.4 : స్వదేశీ వాణిజ్యం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో దేశీయ వర్తకం బాగా అభివృద్ధిచెందినట్లు, సమకాలీన ఆధారాలు పేర్కొంటున్నాయి. వ్యాపారం ఎక్కువగా మండీలలో జరిగినప్పటికీ, చిన్న చిన్న వ్యాపారస్తులు వీధుల్లో అమ్మేవారు. సాధారణంగా పల్లెల్లో సంతలు జరిగేవి. ఆ సందర్భంలో గ్రామీణులకు అన్ని వస్తువులు లభించేవి. రాజధానుల్లో, నగరాల్లో, జనసమ్మర్దంతో కూడిన బజార్లను, స్వదేశీ, విదేశీ రచనలు చక్కగా తెలుపుతున్నాయి. యాత్రాస్థలాల్లో, పండుగ రోజుల్లో, ప్రత్యేక బజార్లను నిర్వహించి, అమిత లాభాలను గడించేవారు.

11.6.4.1 : వర్తక కులాలు

వైశ్యులు, శెట్టీలు, గుజరాతీలు, బంజారాలు, ముల్తానీలు, బనియాలు, మహాజన్‌లు, శ్రేష్ఠిలు, బణిజలు, కేరళీయులు మొదలగువారు, ఆనాటి వర్తక కులాలు. గుజరాతీ వర్తకులు ప్రపంచంలో అంద రికన్నా విశ్వసనీయులని, విదేశీ వర్తకులకు ఎటువంటి కమీషన్ లేకుండానే వస్తువులను అమ్మేవారని, వారు సంతోషంగా ఇచ్చిన సొమ్మునే తీసుకొనేవారని, మార్కోపోలో పేర్కొన్నాడు.

ఉత్తర, వాయవ్య భారతదేశంలో పెద్ద పెద్ద వ్యాపారాలు, ముఖ్యంగా ముల్తానీలు, బనియాలనే వర్తక కులాల హస్తగతమై ఉండేవి. స్వదేశీ వ్యాపారం చాల వరకు హిందూ వర్తకుల చేతిలో ఉండగా, విదేశీ వ్యాపారం చాల వరకు మహమ్మదీయ చేతుల్లో, కొంత వరకు హిందువుల ఆధ్వ ర్యంలో ఉండేది. కొంతమంది వర్తకులకు పెద్ద పెద్ద సొంత నౌకలు ఉండినాయి. విజయనగరాన్ని సందర్శించిన నికోలోకాంటి [క్రీ.శ. 1419-44], ఒక వర్తకుడు అగర్భ శ్రీమంతుడని, అతడు తన సరకులను రవాణా చేసుకోవడానికి అతని వద్ద 40 నౌకలున్నట్లు, తెలిపాడు. వర్తకులు ప్రముఖ నగరాలైన ముల్తాన్, లాహోర్, ఢిల్లీల్లోని వివిధ కేంద్రాలను సందర్శిస్తుండేవారు. మలబారీ వర్తకులు కోరమాండల్, విజయనగరంలో వ్యాపారం చేసేవారు. దక్కన్ వర్తకమంతా చాల వరకు గుజరాతీ, మలబారీ వర్తకుల గుత్తాధిపత్యంలో ఉండింది. మధ్యయుగంలో అరేబియన్‌లు, ఐరోపావాసులు వర్తకాన్ని అభివృద్ధి పర్చారు. అరేబియన్‌లు గుర్రాలను భారతదేశానికి సరఫరా చేసి, లాభాలను గడించారు.

BRAOU

11.6.4.2 : దళారులు

వ్యాపారం దళారుల చేతిలో ఉండింది. ముఖ్యంగా, గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో జరిగే వ్యాపారంలో, వీరు ముఖ్య పాత్ర వహించేవారు. వ్యాపారవ్యవహారాల్లో వీరు చాల చురుకుగా పనిచేసేవారు. ఒక వైపు అమ్మేవారి నుండి, మరో వైపు కొనేవారి నుండి, వీరు కమీషన్‌ను తీసుకొనేవారు. పాట్నా, ఆగ్రా, ఢక్కా పట్టణాల్లో, వీరు ధనవంతులుగా వర్ధిల్లారు.

11.6.4.3 : వ్యాపార వస్తువులు : ముఖ్య వర్తక కేంద్రాలు

ఇబ్నబతూతా ఢిల్లీలో మేలైన సరుస్వాతి బియ్యం, కనోజ్ చక్కెర, మార్వ్ గోధుమలు, థార్ తమలపాకులు దొరుకుతాయని పేర్కొన్నాడు. ఢిల్లీలో గల మార్కెట్, ప్రపంచంలోని అన్నింటి కంటే పెద్దదని తెలిపాడు. దేవగిరిలోని హిందూ వర్తకులు, ముఖ్యంగా ముత్యాల వ్యాపారాన్ని సల్పేవారని తెలుస్తూంది. రాజస్తానీయులు కోసల నుండి ఏనుగులను, ఉత్తర ప్రాంతం నుండి గుర్రాలను, తూర్పు నుండి చామరీకాలను, సువర్ణద్వీపం నుండి బంగారాన్ని, ద్వారక నుండి శంఖాలను, కొనుగోలు చేసేవారని, విదితమౌతూంది.

పదహారో శతాబ్దపు తొలి భాగానికి చెందిన బార్బోసా రచనలు, స్వదేశీ వర్తకాన్ని చక్కగా విశదీకరిస్తున్నాయి. స్వదేశీ వర్తకం వివిధ ప్రాంతాల మధ్య చురుకుగా సాగింది. బెంగాల్ నుండి పంచదార గుజరాత్‌కు, గోధుమలు దక్షిణ భారతదేశానికి ఎగుమతి చేయబడేవి. పాట్నాకు గోధుమలు, పంచదార, నల్లమందు ఇతర ప్రాంతాలనుండి సరఫరా అయ్యేవి. ఐరోపా, తూర్పు ఆఫ్రికాకు ఎగుమతి చేయటానికై, గుజరాత్‌లోని దేశీపట్టణమైన లిమోదర [Limodara] నుండి కురువిందరత్నాలు కాంబే రేవుపట్టణానికి, అధికమొత్తాల్లో రవాణా చేయబడేవి. భట్‌కల్ విదేశాల నుండి దిగుమతైన అశ్వాల వ్యాపారానికి ప్రసిద్ధ కేంద్రం. దక్కన్, విజయనగర ప్రాంతాల నుండి వచ్చిన వర్తకులు, ఒక్కొక్క గుర్రానికి 200 నుండి 300 వరకు పోర్చుగీస్ బంగారు నాణేలకు కొనేవారు. విజయనగరం, భట్‌కల్ మధ్య వ్యాపారం విరివిగా సాగింది. దక్కన్‌లోని పొరుగు రాజ్యాల నుండి వజ్రాలను, మలబార్ నుండి మిరియాలు, ఏలకికాయాలు, తాటిబెల్లం, మైనంను, ఇతర ప్రాంతాల నుండి పగడాలు, రంగు బట్టలు, లోహాలు, నల్లమందు, గంధపుచెక్క, కర్పూరం, కస్తూరిని, విజయనగరం దిగుమతి చేసుకొంది. నూలు వస్త్రాలు, గోధుమలు, ఇతర ధాన్యాలను ఎగుమతి చేసింది.

ఆగ్రా ప్రముఖ వర్తక కేంద్రం. ముడి పట్టు, పంచదారను బెంగాల్, పాట్నా నుండి అధిక మొత్తాల్లో దిగుమతి చేసుకొనేది. శ్రేష్ఠమైన నీలిమందుకు ఆగ్రా ఖ్యాతి గాంచింది. ముల్తాన్ పంచదార, నల్లమందు, నూలు వస్త్రాలు, గంధకం వ్యాపారానికి గణుతికెక్కింది. అత్యంత శ్రేష్ఠమైన ఒంటెలు కేవలం ముల్తాన్‌లోనే లభించాయి.

సింధ్ ప్రాంతం గోధుమలు, బార్లీ, నేత వస్త్రాలు, గుర్రాలను దేశంలో వివిధ ప్రాంతాలకు పంపి, బియ్యం, పంచదార, కలప, కొన్ని రకాల సుగంధ ద్రవ్యాలను దిగుమతి చేసుకొనేది. కాశ్మీర్ శాలువల, ఉన్ని వస్త్రాల వ్యాపారానికి ప్రముఖ కేంద్రం. ఇది గుజరాత్, లడక్ నుండి ఉప్పును, బర్హన్‌పూర్ నుండి బియ్యాన్ని, ఇతర ప్రాంతాల నుండి మందులు, మామిడి పండ్లు, ఇనుము, రాగి, ఇత్తడి పాత్రలు, గాజు సామాను, బంగారం, వెండి, విలాస వస్తువులను దిగుమతి చేసుకొంది.

BRAOU

ప్రాచీన కాలం నుండి గుజరాత్ ప్రముఖ వర్తక కేంద్రం. అక్కడి సహజవనరులు, పరిశ్రమలు దాన్ని ఐశ్వర్యవంత ప్రాంతంగా రూపొందించాయి. అక్కడ జరిగిన గణనీయ వస్త్రోత్పత్తి, ఆగ్రాకు, ఇతర దేశాలకు ఎగుమతయ్యేది. పశ్చిమ దేశాల నుండి దిగుమతైన విలాస వస్తువులను, గుజరాత్, ఢిల్లీ, ఆగ్రా ఆస్థానాలకు పంపేది. దక్షిణ భారతదేశంలోని మలబార్ నుండి గుజరాత్‌కు, బియ్యం ఎగుమతి జరిగింది.

కేరళ మిరియాల వర్తకానికి మంచి కేంద్రం. బహమనీ రాజధాని బీదర్, ఒక ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ వ్యాపార కేంద్రం. ఒక శతాబ్ది కాలం, ఇది పలు రకాల వస్తువుల తయారీకి ప్రసిద్ధి గాంచింది. ప్రత్యేకించి, 'బీద్రి వస్తువు' (bidriware] లకు ఖ్యాతిగాంచింది. ఇవి రాగి, సీసం, రేకుల మిశ్రమానికి, బంగారం, ఇతర విలువైన రాళ్లను పొదగడం ద్వారా, తయారయ్యేవి. పైన పేర్కొన్న విషయాలను బట్టి, మధ్య యుగంలో వ్యాపార వస్తువుల వినిమయం, వివిధ పట్టణాల మధ్య ముమ్మరంగా కొనసాగినట్లు, విదితమౌతుంది.

11.6.4.4 : బానిస వ్యాపారం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, బానిసత్వం ఆర్థిక ప్రాధాన్యతను సంతరింపచేసుకొంది. ముస్లిం న్యాయశాస్త్రానుసారం, పశువుల వలె బానిసలను కూడా అమ్మొచ్చు. కనక, ఆకాలంలో బానిస వ్యాపారానికి మంచి మార్కెట్లున్నాయి. ఢిల్లీలో పెద్ద బానిస మార్కెట్ ఉండేది. అల్లాఉద్దీన్ ఖిల్జీ ధరలపై విధించిన అదుపును తన రచనలో వివరంగా విపులీకరిస్తున్న సందర్భంలో, బరనీ ఢిల్లీలోని బానిసల విపణిని వర్ణిస్తూ, అప్పటి బానిసల ధరలను పేర్కొన్నాడు. ఇండ్లలో పనిచేసే ఆడ బానిసల ధర, 5 నుండి 12 టంకాలు; ఉంపుడు కత్తెకు 20 నుండి 40 టంకాలు ; తర్ఫీదైన బానిసలకు 10 నుండి 15 టంకాలు ; తర్ఫీదుకాని బానిస బాలురకు, 7 లేక 8 టంకాలుండేవి. అల్లాఉద్దీన్ కాలంలో అతి నాసి రకపు గుర్రం ధర, 10 నుండి 25 టంకాలు ; ఒక పాడి బఱ్ఱె ధర 10 నుండి 12 టంకాలు. దీన్ని బట్టి, బానిసల, పశువుల ధరల్లో సాదృశ్యం ఉన్నట్లు తెలుస్తుంది.

బానిసల వాస్తవిక జీవిత పరిస్థితుల గూర్చి అంతగా తెలియడం లేదు. అయితే, వివిధ రకాలైన బానిసల స్థితిగతుల్లో తేడాలుండేవి. సుల్తాన్‌ల వద్ద శిష్టులైన బందా [bandas] లనే బానిసలు, రాజ్యంలో ఉన్నత హోదాను అనుభవించారు. గృహాల్లో పనిచేసే బానిసలు [burdas] బానిస కూలీలు [kanizaks], ఉన్నత, మధ్యవర్గ ప్రజల అవసరాలను తీరుస్తుండేవారు. బానిసలకు స్వాతంత్ర్యాన్ని వ్వడాన్ని, పుణ్య కార్యంగా సూఫీలు భావించారు. పద్నాలుగో శతాబ్ది తరవాత, బానిస వ్యవస్థ క్షీణించింది. బాబర్ భారతదేశ వర్ణనల్లో చేతి పనివారిని గూర్చి ప్రస్తావించాడేతప్ప, బానిసల నెక్కడా పేర్కొనలేదు.

11.6.4.5 : రాకపోకల సౌకర్యాలు

దేశీయ వర్తకానికి రహదారులు ముఖ్య మార్గాలు. ఆనాటి గొప్ప రహదారి మార్గాలు వ్యాపారాభివృద్ధికి ఎంతగానో సహాయపడ్డాయి. ఈ రకమైన రహదారుల్లో, ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కు, అక్కడ నుండి తెలంగాణా, మలబార్ వరకు గల మార్గం పేర్కొనదగ్గది. ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కు కాలినడకన 40 రోజుల ప్రయాణం. ఈ ప్రయాణంలో రక్షణ తక్కువ. ఢిల్లీ నుండి లాహోర్‌కు, ఢిల్లీ నుండి కాందహార్ ద్వారా సామర్కండ్‌కు రహదారి మార్గాలుండేవి. నదులు మరో రకమైన

BRAOU

రవాణా మార్గాలు. వీటిపై రవాణా ఛార్జీలు చాల స్వల్పంగా ఉండేవి. ముఖ్యంగా నదులపై రవాణా, కాశ్మీర్, బెంగాల్, సింధ్, పంజాబ్ ప్రాంతాల్లో అభివృద్ధి చెందింది. థట్ట నుండి లాహోర్‌కు పడవలో వెళ్ళటానికి, 6 నుండి 7 వారాలు పట్టేది.

సాధారణంగా సరకుల రవాణా, జంతువులపైన కావడుల ద్వారా, బండ్లపైన, పడవలపైన జరిగేది. రాజస్థాన్ బంజారాలు, ధాన్యపు గింజలను, చక్కెరను, వెన్న, ఉప్పు, మొదలైన వస్తువులను, ఎద్దులపై ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి తీసుకొని పోయేవారు. కొన్ని సందర్భాల్లో, బిడారులు 40,000 ఎద్దులపై సరకులను రవాణా చేస్తుండేవారు. భద్రత కోసం వర్తకులు సాధారణంగా సమూహాలుగా ప్రయాణం చేసేవారు. రహదారి మార్గమధ్యంలో అక్కడక్కడ, సరాయిలు స్థాపించబడ్డాయి. పర్తకులకు ఇవి విశ్రాంతి గృహాలు. పశువులకు త్రాగే నీటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. వీ రచనల ప్రకారం, భట్కల్ నుండి విజయనగరం వరకు, మంచి వర్తకం ఉండేదని, ప్రతి సంవత్సరం 5000 నుండి 6000 వరకు, పూర్తిగా సరకులతో నిండిన ఎడ్ల బండ్లు, ప్రయాణం చేసేవని తెలుస్తోంది.

11.6.5 : విదేశీ వాణిజ్యం

మధ్యయుగ భారతదేశంలో విదేశీ వ్యాపారం అనుకూలంగా ఉండి, అధిక లాభాలను గడించడం జరిగింది. అప్పుడు భారతదేశానికి ఇతర దేశాలతో పటిష్టవంతమైన వర్తక సంబంధాలు నెలకొని ఉన్నాయి. భూమార్గాల ద్వారా మధ్య ఆసియా, అరేబియాలతోనూ, సముద్ర మార్గం ద్వారా తూర్పు ఆగ్నేయాసియా దేశాలతో, తూర్పు ఆఫ్రికాలతో సంబంధాలుండేవి. ఆనాడు అరేబియన్ మూర్‌లు, టర్కీ వర్తకులు భారతదేశ విదేశీ వాణిజ్యంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. అరేబియన్‌లు భారతదేశానికి గుర్రాలను సరఫరా చేసి, పశ్చిమ తీర ప్రాంతపు వర్తకంలో ప్రముఖ పాత్రను నిర్వహించి, అధిక లాభాల నార్జించారు. పర్షియా అఖాతం నుండి ప్రతి సంవత్సరం అరేబియా భారతదేశానికి పంపించే గుర్రాల సంఖ్య, 1400 లని, వీటి ఖరీదు, 2,200,000 దీనారాలని, మార్కోపోలో తెలిపాడు.

పోర్చుగీస్ నావికుడు వాస్కోడగామా క్రీ.శ. 1498 లో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టాడు. పోర్చుగీస్ వారు స్థానిక ప్రభువుల నుండి వర్తక సౌకర్యాలను పొంది, త్వరలోనే సముద్రాధిపత్యాన్ని సొందటం జరిగింది. పశ్చిమ తీరంలోని గోవా, వీరికి ప్రధాన స్థావరమైంది.

11.6.5.1 : వ్యాపార వస్తువులు : ముఖ్య రేవు పట్టణాలు

వస్త్రాలు, ఆహార ధాన్యాలు, చక్కెర, బియ్యం, నీలిమందు, కర్పూరం, సుగంధ ద్రవ్యాలు, ఉన్ని వస్త్రాలు, పింగాణీ, గుర్రాలు, బంగారం, విలువైన ఆభరణ రాళ్లు, ఆనాటి వ్యాపార వస్తువులు. ఇబ్న బతూతా, బార్బోసా వర్ణనల ద్వారా, పశ్చిమతీరం విశేషమైన వ్యాపార కార్యకలాపాలతో కూడిన అనేక రేవు పట్టణాలతో అలంకృతమై ఉన్నట్లు తెలుస్తుంది. ఈ రేవు పట్టణాల్లో, గుజరాత్‌లోని కాంబే, డయ్యూ, బ్రోచ్, దక్కన్‌లో గోవా, మలబార్‌లోని కాలికట్, కొచ్చిన్, క్విలన్‌లు ముఖ్యమైనాయి. మలబార్‌లో కొల్లం, కొడుంగలూర్ అనే రేవులు కూడా ఉన్నాయి. తుళుప్రాంతంలో భట్కల్ అనేది చెందిన ఓడరేవు. గోవా రేవును పోర్చుగీస్ వారు గుర్రాల విక్రయ స్థలంగా మార్చారు. పైనాల నుండి తెచ్చే వస్తువులను, గుజరాత్ లోని రాండర్ రేవు వద్ద అమ్మేవారు. దక్కన్ రేవైన

BRAOU

దేభోల్‌లో, విదేశాల నుండి రాగి దిగుమతయ్యేది. శ్రీలంక వర్తకం అధికంగా భారతీయుల చేతిలో ఉండేది. తూర్పు ప్రాంతపు వర్తకులు మలబార్, విజయనగరం, శ్రీలంక రాజధాని కొలంబోను సందర్శించినట్లు తెలుస్తూంది. మేలైన కాంబే వస్త్రాలు, పగడాలు, కుంకుమ పువ్వు, పాదరసం, బంగారం, వెండి, ఇత్యాది వస్తువులను శ్రీలంకకు పంపడం జరిగింది. కోరమాండల్ ప్రాంతపు విజయనగర వ్యాపారాన్ని, మలబార్ వర్తకులైన హిందూ, మహ్మదీయులు నిర్వహించేవారు. హుబ్లీ, మచిలీపట్నం, మోటుపల్లి, పులికాట్, నాగపట్టణం మున్నగునవి, తూర్పు తీరం లోని ప్రముఖ రేవు పట్టణాలు. బర్మా కెంపులకు, కస్తూరికి ప్రసిద్ధి వహించిన మార్కెట్ గల పులికాట్ రేవు పట్టణాన్ని, పెద్ద పెద్ద నౌకల్లో మహమ్మదీయ వర్తకులు సందర్శించేవారు.

11.6.5.2 : ఎగుమతులు, దిగుమతులు

మధ్య యుగంలో భారతదేశం నుండి ఎగుమతైన వస్తువులు; వస్త్రాలు, ఆహార ధాన్యాలు, నూనె గింజలు, చక్కెర, బియ్యం, నీలిమందు, కర్పూరం, లవంగాలు, గంధపుచెక్క, సుగంధ ద్రవ్యాలు, దంతపు వస్తువులు, పరిమళ ద్రవ్యాలు మొదలైనవి. మలబార్‌లో సుగంధ ద్రవ్యాలు అధికంగా పండేవి. ఐరోపా, ఇతర దేశాలకు వాటిని ఎగుమతి చేసేవారు. భారతదేశ నూలు వస్త్రాలకు విదేశాల్లో ఎక్కువ గిరాకీ ఉండేది. వార్దేమ [1503-1508] గుజరాత్‌లోని కాంబే, బెంగాల్‌లోని బాంగ్లా ఓడరేవులు, పర్షియా, టర్కీ, సిరియా, ఆఫ్రికా, అరేబియాలకు, వస్త్రాలను సరపరా చేసేవని పేర్కొన్నాడు. కాంబే నుండి కురవింద రత్నాలు ఐరోపా, తూర్పు ఆఫ్రికాలకు పంపబడ్డాయి. బెంగాల్ చక్కెర, అరేబియా, మెసపటోమియా, పర్షియాలకు ఎగుమతి చేయబడేది. ఆగ్రా, అవధ్, అలహాబాద్, ఢిల్లీ, లాహోర్, ముల్తాన్, మాల్వా, అజ్మీర్, దక్కన్‌లలో అధికంగా పండే గసగసాలను, పెగూకు పంపేవారు. భారతదేశపు దిగుమతుల్లో ప్రధానమైనవి, ముత్యాలు, ఉన్ని వస్త్రాలు, పింగాణీ, ఖర్జూరపు సాంబ్రాణి, గుగ్గిలం, గుర్రాలు, బంగారం, మున్నగునవి. బంగారం ముఖ్యంగా తూర్పు ఇండియా దీవులు, చైనా, జపాన్, మలక్కా ఇతర పొరుగు దేశాల నుండి దిగుమతయ్యేది. కెంపులు పెగూ నుండి, ముత్యాలు, వివిధ రకాలైన రత్నాలు పర్షియా, అరేబియా నుండి, పింగాణీ చైనా నుండి వచ్చేవి.

11.6.5.3 : పర్షియా అఖాతం, అరేబియా, తూర్పు ఆఫ్రికాలతో భారతదేశపు విదేశీ వాణిజ్యం

పశ్చిమ ఆసియాతో విదేశీ వ్యాపారం పూర్వపు మార్గాల ద్వారానే సాగింది. సరకులను పర్షియన్ గల్ఫ్, మెసపటోమియాల ద్వారా, మెడిటరేనియన్ తీరానికి తీసుకొని వెళ్లేవారు. అక్కడ నుండి ఎర్ర సముద్ర రేవులకు వెళ్ళే మార్గం, ఈజిప్ట్‌కు వెళ్లే మార్గాలు వేరొతున్నాయి. ఇటలీ వర్తకులు సూయజ్ ద్వారా, కైరో గుండా అలెగ్జాండ్రియాకు, ఇతర పశ్చిమ ఐరోపా దేశాలకు సరకులను తీసికొని వెళ్ళి, విక్రయించేవారు. ఈ మార్గాలవల్ల ఆర్ముజ్, ఏడెన్, జెడ్డా, కీష్‌లు, ప్రముఖ వర్తక స్థావరాలయ్యాయి. భారతదేశ సుప్రసిద్ధ రేవుల నుండి బయల్దేరే నౌకలు, ఆర్ముజ్, ఏడెన్‌లకు చేరేవి. కొందరు భారతీయ వర్తకులు ఏడెన్‌లో స్థిరనివాసమేర్పర్చుకొని, వర్తక సంబంధాలను పటిష్ఠవంతం చేశారు. హిందూమహాసముద్రం ద్వారా తూర్పు, పశ్చిమ దేశాల నుండి వచ్చిన వస్తువులను చురుకుగా ఇతర ప్రాంతాలకు పంపే వాణిజ్య కేంద్రంగా, మలబార్ వాసికెక్కింది.

భారతదేశం నుండి ఆర్ముజ్, ఏడెన్‌లకు, మిరియాలు, లవంగాలు, అల్లం, ఏలకికాయలు, గంధ పుచెక్క, కుంకుమ పువ్వు, నీలిమందు, మైనం, ఇనుము, చక్కెర, బియ్యం, తివాసీలు, కాంబే-చౌల్

BRAOU

వస్త్రాలు, బెంగాల్ మస్లిన్ వస్త్రాలు ఎగుమతయ్యేవి. అక్కడ నుండి పగడాలు, పాదరసం, సిందూరం, మేలైన నల్లమందును భారతీయులు దిగుమతి చేసుకొన్నారు.

తూర్పు ఆఫ్రికాతో భారతదేశ వర్తక సంబంధాలు లాభదాయకంగా ఉండేవి. ఆఫ్రికా తీరప్రాంతంలో నివాసాలేర్పర్చుకొన్న అరబ్బులు, ఈ వ్యాపారాన్ని నిర్వహించారు. బార్బోసా గుజరాత్-ఆఫ్రికాల వర్తకాన్ని గురించి వర్ణిస్తూ, కాంబే నుండి ఓడలు ఆఫ్రికా రేవు మక్డిషుకు వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వచ్చి, తిరిగి వెళ్లేటప్పుడు, ఓడల నిండా బంగారం, దంతపు వస్తువులను నింపుకొని పోయేవని తెలిపాడు. మెలిందె, మెంబాస, కిల్వా రేవులు, ఆఫ్రికాలో ప్రముఖమైనాయి. గుజరాత్ రాజ్యంలో ఆఫ్రికా దంతం, 5 లేక 6 పోర్చుగీస్ బంగారు నాణేలకు అమ్మబడేది.

11.6.5.4 : తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో భారతదేశపు వర్తక సంబంధాలు

తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాలతో భారతీయ విదేశీ వ్యాపారం బహు లాభసాటిగా ఉండింది. చైనా నుండి తరచుగా నౌకలు, మలబార్ రేవులైన ఎలి, కాలికట్, క్విలన్‌లకు, పట్టు, రంగు టఫేటాలు, శాటిన్లు, జాజికాయలు, పింగాణీ సామాన్లు, బంగారం, వెండి లోహ సామాగ్రితో వచ్చేవి. ప్రముఖ అంతర్జాతీయ వర్తక స్థావరంగా రూపొందింది. అక్కడ టోకు వ్యాపారం చేసే హిందూ, మహమ్మదీయ వర్తకుల స్థావరాలున్నాయి. మలక్కాకు భారతదేశం నుండి మిరియాలు, సాంబ్రాణి, పసుపు, వస్త్రాలు, నల్లమందు ఎగుమతి చేయబడ్డాయి. సుమత్రా నుండి బంగారం, తిమర్ నుండి తెల్లగంధం చెక్క, జాపత్రి, బోర్నియో నుండి కర్పూరాన్ని, భారతదేశం దిగుమతి చేసుకొంది. మలక్కా తర్వాత పేర్కొనదగ్గ రేవు పట్టణం, పెగూ. ఇది భారతీయ వస్తువులకు బదులుగా, లక్క, కస్తూరి, బంగారం, వజ్ర వైడూర్యాలను ఎగుమతి చేస్తుండేది. టెనాస్సెరిమ్, మర్తబాన్‌లు, ఆగ్నేయాసియాలో ఇతర రేవు పట్టణాలు. టెనాస్సెరిమ్, పెగు, బెంగాల్, పులికాట్, కోరమాండల్, మలబార్, గుజరాత్, అంతేకాక, ఆగ్నేయాసియా దీవుల నుండి, నౌకలు మలక్కా రేవును సందర్శిస్తుండేవి.

11.6.5.5 : భారతదేశ విదేశీ వ్యాపారంపై మహమ్మదీయుల ప్రాబల్యం

భారతదేశ విదేశీ వర్తకం పూర్తిగా అరబ్బుల, పారశీకుల, భారత గడ్డపై జీవిస్తున్న విదేశీ, సామీప్య విదేశీ మహమ్మదీయుల హస్తగతమై ఉంది. కాలికట్‌లోని అరబ్బులు, పారశీకులు ఏడెన్, ఎర్ర సముద్ర తీరాలకు, గొప్ప సముద్ర ప్రయాణాలు చేస్తూ, వింత వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసేవారు. గోవా, ఇతర ఓడరేవు ప్రాంతాల్లో, విదేశీ మహమ్మదీయులు అధిక సంఖ్యలో నివసించారు. మలబార్ ప్రాంతంలోని మోప్లాలు, పెద్ద పెద్ద సొంత ఓడలను కల్గి ఉండి, విదేశీ వర్తకంపై ఆధిక్యతను పొంది ఉన్నారు. పదహారో శతాబ్ది ఆరంభంలో, పశ్చిమాసియా, తూర్పు ఆఫ్రికాలతో భారతదేశ వ్యాపారం మొత్తం విదేశీ మహమ్మదీయుల హస్తగతమై ఉన్నట్లు, బార్బోసా తెలిపాడు. అయితే, ఆగ్నేయాసియా దేశాలతో గల, వ్యాపారాన్ని, హిందూ, ముస్లిం వర్తకులు కలిసి, నిర్వహించారు.

11.6.5.6 : ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావం

ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో స్వదేశీ, విదేశీ వ్యాపారం బాగా సాగింది. వ్యాపారం అధిక సంఖ్యాక ప్రజలకు జీవనాధారాన్ని కల్పించింది. రాకపోకల సౌకర్యాలు గతంలో కన్నా ఎక్కువ అభివృద్ధి

BRAOU

చెందాయి. వ్యాపార కులాలు వైశ్యులు, శెట్టీలు, ముల్తానీలు, బనియాలు, మలబారీలు చాల మంది ధనవంతులయ్యారు. వ్యాపారం బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించింది. వ్యాపారాభివృద్ధి వల్ల నాణేల ఉపయోగం ఎక్కువైంది.

ఈ కాలంలో వ్యాసారంపల్ల, పడమటి కాంబే, డయ్యూ, బ్రోచ్, గోవా, భట్‌కల్, కాలికట్, కొచ్చిన్ మొదలైనవి, తూర్పున చిటగాంగ్, బాలసోర్, మచిలీపట్నం, మోటుపల్లి, పులికాట్, నాగపట్నం ఇత్యాది రేవులు, అధిక ప్రోత్సాహాన్ని పొంది, అభివృద్ధిచెంది, గొప్ప రేవుపట్టణాలుగా రూపొందాయి. భారతదేశానికి, ఇతర దేశాలకు, ముఖ్యంగా పశ్చిమ ఆసియా రాజ్యాలతో వ్యాపార సంబంధాలు పెంపొందటమేగాక, సాంస్కృతిక సంబంధాలు సైతం వృద్ధి చెందాయి. విదేశీ వ్యాపారం అధిక భాగం మహమ్మదీయుల చేతుల్లో ఉండి, దీని వల్ల, వారు చాల ధనవంతులయ్యారు. ఈ విధంగా, ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో విశేషంగా అభివృద్ధిచెందిన స్వదేశీ, విదేశీ వ్యాపారం, ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేసి, దాన్ని పటిష్ఠవంతం, సుసంపన్నం చేసింది.

11.7 : సంగ్రహంగా

1. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో, వివిధ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. ప్రభుత్వ కార్ఖానాల్లో అధిక వస్తూత్పత్తి జరిగింది.

2. పరిశ్రమలన్నింటిలో వస్త్ర పరిశ్రమ అద్వితీయమైన అభివృద్ధిని సాధించింది. చక్కెర, కాగితం, తోలు పరిశ్రమలు సైతం వృద్ధిచెందాయి.

3. లోహ పరిశ్రమల్లో, ఇనుము, ఉక్కు, రాగి, ఇత్తడి వస్తువుల తయారీ కూడా పెరిగింది. భవన నిర్మాణ పరిశ్రమ ప్రశంసనీయమైన ప్రగతిని సాధించింది.

4. మధ్యయుగంలో పట్టణాల సంఖ్య అధికమైంది. పరిశ్రమల పురోభివృద్ధి పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేసింది. ఈ విషయంలో వస్త్ర పరిశ్రమ ప్రముఖ పాత్రను నిర్వహించింది.

5. ద్రవ్య వినిమయోగం విస్తృతమై, జిటాల్‌లు, టంకాలు అనే నాణేలు ఎక్కువగా చెలామణిలో ఉండేవి. ప్రజలను బ్యాంకింగ్ సదుపాయాలున్నాయి.

6. స్వదేశీ వ్యాపారం వివిధ ప్రముఖ పట్టణాల మధ్య ముమ్మరంగా కొనసాగింది. ఢిల్లీ, ఆగ్రా, ముల్తాన్, బెంగాల్, సింధ్, గుజరాత్‌లు ప్రసిద్ధికెక్కిన వ్యాపార కేంద్రాలు.

7. విదేశీ వాణిజ్యం అనుకూలంగా ఉండింది. కాంబే, బ్రోచ్, డయ్యూ, గోవా, కాలికట్, కొచ్చిన్, పులికాట్ మున్నగునవి ముఖ్య రేవు పట్టణాలు.

8. భారతదేశ ఎగుమతుల్లో ముఖ్యమైనవి వస్త్రాలు, ఆహారధాన్యాలు, చక్కెర, ముత్యాలు, నీలిమందు, సుగంధద్రవ్యాలు. దిగుమతుల్లో, ముత్యాలు, ఉన్ని వస్త్రాలు, పింగాణి, బంగారం, గుర్రాలు ఇత్యాదివి ప్రధానమైనవి.

BRAOU

9. భారతదేశానికి పర్షియా అఖాతం, అరేబియా, తూర్పు ఆఫ్రికా, ఆగ్నేయాసియా రాజ్యాలతో చక్కని వర్తక సంబంధాలుండేవి. భారతదేశ విదేశీ వ్యాపారం ఎక్కువగా ముహమ్మదీయుల చేతిలో ఉండింది.

11.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో నెలకొన్న వ్యవసాయాధారిత పరిశ్రమల ప్రగతిని సమీక్షించండి.
2. ఢిల్లీ సల్తనత్ యుగంలో వ్యవసాయాధారేతర పరిశ్రమలు సాధించిన అభివృద్ధిని పరిశీలించండి.
3. మధ్యయుగంలో పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి ఏవిధంగా జరిగిందో విశ్లేషించండి.
4. ఢిల్లీ సుల్తాన్‌ల పాలనాకాలంలో వర్తక వాణిజ్యాల ప్రగతిని సమీక్షించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. ఢిల్లీ సల్తనత్ కాలంలో పరిశ్రమల రకాలు, కార్ఖానాల గురించి తెలియజేయండి.
2. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో, బెంగాల్, గుజరాత్, దక్కన్‌ల వస్త్ర పరిశ్రమ, అక్కడి నగర ఆర్థిక వ్యవస్థాభివృద్ధి కెలా తోడ్పడింది?
3. ఢిల్లీ సల్తనత్ కాలంలో, భారతదేశానికి, విదేశాలకుగల వాణిజ్య సంబంధాలను చర్చించండి.

BRAOU

11.9 : ఉపయుక్త గ్రంథాలు

Appa Dorai	:	**Economic Conditions in Southern India, [1000-1500 A.D.,] Vols. I & II.**
Chopra P.N., Puri B.N, Das M.N	:	**A Social, Cultural and Economic History of India, Vol. II : Medieval India.**
Iswari Prasad	:	**A Short History of Muslim Rule in India**
Iswari Prasad	:	**History of Medieval India, from 647 to 1526 A.D.**
Mehta, J.L	:	**Advanced Study in the History of Medieval India, Vol.I [1000 -1526 A. D.]**
Majumdar, R.C. (ed)	:	**The History and Culture of the Indian People, Vol. VI.**
Mahajan, V.D	:	**History of India [From the beginning to 1526 A.D.]**
Naqvi, H.K.	:	**Agricultural, Industrial and Urban Dynamism**
Nilakanta Sastri, K.A.	:	**A History of South India**

Pandey, A.B. : **Early Medieval India**

Sarma, L.P. : **The Sultanate of Delhi**

Tapan Raychaudhuri & Irfan Habib : **The Cambridge Economic History of India, Vol. I.**

డా. పి. రామలక్ష్మి : భారత సామాజిక ఆర్థిక చరిత్ర [క్రీ.శ. 1000-1707], తెలుగు అకాడమి ప్రచురణ

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

BRAOU

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

పాఠ్యప్రణాళిక

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)

ఖండం - I : తొలి మధ్యయుగంలో సామాజిక, ఆర్థిక మార్పులు (క్రీ.శ. 700 - 1200)

భాగం - 1 : భూదానాలు : వ్యావసాయిక వ్యవస్థా నిర్మాణంపై వాటి ప్రభావం

భాగం - 2 : సామాజిక చలనం : నూతన సమూహాల ఆవిర్భావం, వర్గీకరణ, కులాల పెరుగుదల, అస్పృశ్య కులాల బహుళీకరణ

భాగం - 3 : తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు

భాగం - 4 : భారతదేశ సముద్ర వ్యాపారం : దేశీయ, విదేశీయ వ్యాపారం

భాగం - 5 : వ్యాపార సంఘాల పాత్ర, స్థితి : విదేశీ రచనల్లో తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల జన జీవనం

ఖండం - II : క్రీ.శ. 1200-1500 మధ్యలో ఇండియా : ఐక్యతా పర్దుబాటు ప్రక్రియ

భాగం - 6 : తురుష్కుల-ఆఫ్ఘన్‌ల రాక : పరదేశీయుల, మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనం, ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం

భాగం - 7 : కుటుంబం, వివాహం, స్త్రీల స్థానం

భాగం - 8 : భక్తి ఉద్యమకారుల బోధనలు : ప్రభావం

భాగం - 9 : సూఫీ ఉద్యమం

ఖండం - III : ఉత్తర భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు (క్రీ.శ. 1200 - 1526)

భాగం - 10 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ : జీవన పరిస్థితులు, గ్రామీణ జీవన ప్రమాణ స్థాయి

BRAOU

భాగం - 11 : పరిశ్రమలు : పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి, వాణిజ్యం

ఖండం - IV : మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశం : సమాజం, ఆర్థిక వ్యవస్థ (క్రీ.శ. (1200-1707)

భాగం - 12 : మార్మిక, భక్తి మతాలు : ప్రజల మనస్సులపై భాగవత, నాథ, మహానుభావ సన్యాసుల ప్రభావం

భాగం - 13 : వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధానాలు, ఆదాయ వసూలు

భాగం - 14 : వ్యవసాయేతర ఉత్పత్తి, అంతర్దేశీయ వ్యాపారం

భాగం - 15 : రాజ్యాదాయం, వ్యయం : నీటిపారుదల విధానాభివృద్ధిలో విజయనగర రాజ్య పాత్ర

భాగం - 16 : సముద్ర వ్యాపారం : వస్తు, వాణిజ్య వ్యవస్థ

ఖండం - V : మొగలోల నాటి సమాజం, ఆర్థిక వ్యవస్థ

భాగం - 17 : గ్రామీణ ప్రాంతంలో మొగల్ కులీనుల హోదా, పాత్ర : జమీందారీ వ్యవస్థకు ప్రత్యేక అనుబంధంగా

భాగం - 18 : రాజ్యం, ఆర్థిక వ్యవస్థ : వ్యావసాయిక సంబంధాలు, మొగల్ ఆదాయ విధానం

భాగం - 19 : వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం

భాగం - 20 : మొగల్ ఇండియాలో నగరీకరణ : పట్టణాలు, మహానగరాల సామాజికార్థిక వ్యవస్థ

భాగం - 21 : అంతర్దేశీయ, విదేశీయ వ్యాపారం : ఇండియాతో ఐరోపీయ వ్యాపార స్వభావం, దిగ్మతి, వస్తు వ్యవస్థ

భాగం - 22 : హిందవ సమాజంపై ఇస్లాం ప్రభావం: సాహిత్యం, కళ, నిర్మాణకళ

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

మాదిరి పరీక్షా పత్రం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700 - 1707)

సమయం : 3 గంటలు మార్కులు 100

భాగం - A

4 x 15= 60

I. క్రింది ప్రశ్నల్లో ఏ నాల్గింటికైనా వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగ రైతాంగ పరిస్థితిని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. తొలి మధ్యయుగంలో కులాల పెరుగుదల ఏవిధంగా జరిగిందో చర్చించండి
3. క్రీ.శ. 1200-1500 మధ్యకాలంలో ముస్లిం కులీనస్వామ్యం వివిధ రంగాల్లో నిర్వహించిన పాత్రను పరిశీలించండి.
4. ఢిల్లీ సల్తనత్ యుగంలో వ్యవసాయాధారేతర పరిశ్రమలు సాధించిన అభివృద్ధిని పరిశీలించండి.
5. మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో సాధించబడ్డ వ్యవసాయేతర ఉత్పత్తులు, సాంకేతిక ప్రగతిని సమీక్షించండి.
6. మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రజల మనస్సులపై భాగవత, నాథ, మహానుభావ సన్యాసులెట్టి ప్రభావాన్ని వేశారు?
7. మొగల్ సామాజిక, పాలనా వ్యవస్థలో కులీనుల హోదా, పాత్రను విశ్లేషించండి.
8. మొగల్ యుగంలో విదేశీ వర్తకం సాగిన తీరు, స్వభావం, ప్రగతిని పరిశీలించండి.

II. క్రింది ప్రశ్నల్లో ఏ ఐదింటికైనా లఘు వ్యాఖ్యలను రాయండి.

9. భూదానాలు పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణ కెలా దారితీశాయి?
10. తొలి మధ్యయుగపు పన్నుల విధానాన్ని వివరించండి?
11. దేశీయ వ్యాపారంలో వర్తక శ్రేణుల పాత్రను సమీక్షించండి.

BRAOU

12. మధ్యయుగ వైతృక కుటుంబాల గూర్చి తెలపండి.

13. సూఫీ మార్మికవాదులను గూర్చిన విశేషాలను వేర్కొనండి.

14. మొగల్ యుగంలో కౌలుదార్ల స్థితిని పరిశీలించండి.

15. మొగల్ ఆర్థిక వ్యవస్థలో వర్తక శ్రేణులెట్టి పాత్రను నిర్వహించాయి?

16. మొగల్ కుటీనుల్లోని జమీందారీ వర్గం నిర్వహించిన పాత్ర, విధులెట్టివి?

17. మొగల్ల కాలంలో ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను వేర్కొనండి.

18. హైందవ సాంఘిక ఆచారాలపై ఇస్లాం మతం కనబర్చిన ప్రభావమెట్టిది?

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)

అభ్యాసం - 1

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను సమీక్షించండి.
2. సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమ ప్రభావాన్ని విశ్లేషించండి.

భాగం - బి

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. దక్షిణ భారతదేశ సముద్ర వ్యాపారంలో ప్రభుత్వ పాత్ర, ప్రభావాన్ని పరిశీలించండి.
2. మధ్యయుగ స్త్రీల ఆర్థిక హోదాను తెల్పండి.

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)

అభ్యాసం - 2

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. దక్కన్, దక్షిణ భారతదేశంలో మధ్యయుగంలో నెలకొన్న వ్యవసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధానాలను సమీక్షించండి.

2. మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రజల మనస్తులపై మార్మిక, భక్తి మత సిద్ధాంతుల ప్రభావాన్ని పరిశీలించండి.

భాగం - బి

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో అంతర్జిల్లీయ వ్యాపార స్వభావాన్ని వివరించండి.

2. నీటిపారుదల విధానాభివృద్ధిలో నిజాముల రాజ్య పాత్రను తెల్పండి.

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)

అభ్యాసం - 3

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మొగల్‌ల కాలం నాటి వ్యవసాయోత్పత్తిని విశ్లేషించండి.
2. మొగల్ యుగంలో హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావాన్ని సమీక్షించండి.

భాగం - బి

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మొగల్‌ల నాటి వ్యవసాయ రంగంలో జమీందార్ల పాత్రను పరిగణించండి.
2. మొగల్‌ల కాలంలో శిల్ప, చిత్రకళల అభివృద్ధిని పరిశీలించండి.

BRAOU

అందరికీ అందుబాటులో ఉన్నత విద్య



BRAOU

డా|| బి.ఆర్.అంబేద్కర్
సార్వత్రిక
విశ్వవిద్యాలయం
రోడ్ నెం. 46,
జుబ్లీ హిల్స్, హైదరాబాదు-33.

B.A.H(F)A-2

చరిత్ర

2



BRAOU

BRAOU

చరిత్ర

భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700-1707)

ఖండాలు : IV - V

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య ఆర్. సోమారెడ్డి

సహ సంపాదకులు

ఆచార్య వి. రామకృష్ణారెడ్డి

కుమారి ఇ. సుధారాణి

రచయితలు

ఆచార్య పి. శ్రీరామశర్మ

ఆచార్య బి. మస్తానయ్య

ఆచార్య సి. హెచ్. ముత్యాలయ్య నాయుడు

శ్రీమతి ఆర్. వరలక్ష్మి

డా. ఐ. లక్ష్మి

ముఖ చిత్రం

చంద్ర

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్.

ప్రథమ ముద్రణ : 1997, 2002 2004

© 1997 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకం లోని ఏ భాగాన్నైనా ఉపయోగించదల్చుకుంటే, విశ్వవిద్యాలయ అనుమతిని పొందాలి. ఈ పుస్తకం సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రోస్ట్రగ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో ఒక భాగం. పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం. 46, జ్యూబిలీ హిల్స్, హైదరాబాద్ - 500033. ఆం.ప్ర.

Lr. No. 434/Dr.BRAOU/DMP/PTG/F.No.28/J.No. 264/07-01-04 Qty. : 200 Books

Printed at Kesava Art Printers, Red Hills, Lakdi-ka-pool, Hyd-4. Ph : 23325404

పరిచయం

చరిత్రాధ్యయనంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ప్రగతి పరిశీలన, అంతర్భాగమై ఉండటం తోబాటు, నేడు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశ, సమాజ, మానవ సమూహాల నాగరికతా సంస్కృతుల పరిణామ క్రమంలో, ఇవి కీలక, నిర్ణాయాంశాలుగా ఉన్నాయి. సామాజిక స్థిరత్వం, చలనం, పటిష్ఠత, ఆర్థిక సౌష్ఠవం, సంపన్నతను, కాంక్షితాలుగా, ప్రభావకాలుగా పేర్కొనొచ్చు. భారతదేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థలు అనాది నుండి నేటివరకు పరిణామాన్ని చెందుతూ, సాంప్రదాయికతను, నూతనత్వాన్ని మేళవించుకుంటూ వచ్చాయి. వీటి పరిపూర్ణ, స్పష్ట అవగాహన, పరిశీలన, భారతదేశ చరిత్రాధ్యయనంలో అత్యంతావశ్యక మనుటలో సంశయానికి తావు లేదు.

చరిత్రలో ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర పాఠ్యాంశాలను అధ్యయనం చేసే, డా. బి. ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థులకు, 'భారత దేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700-1707)' కోర్స్‌గా రూపొందించబడింది. క్రీ.శ. 700 -1707 వరకు గల పది శతాబ్దాల సుదీర్ఘ చరిత్రలో సాంఘిక ఆచారాలు, కట్టుబాట్లు, కుటుంబ వ్యవస్థ, కుల వ్యవస్థ, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, కళ, సాహిత్య రంగాల్లో చోటుచేసుకున్న మార్పులు, ప్రగతిని వివరంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయాల వివరణ, భారతదేశ మధ్య యుగ చరిత్రపై, చక్కని అవగాహన నివ్వడంలో తోడ్పడగలదని ఆశిస్తున్నాం.

ఈ కోర్స్‌లో మొత్తం ఐదు ఖండాలు, ఇరవై రెండు భాగాలున్నాయి. పఠనా సౌలభ్యం కోసం, దీన్ని రెండు పుస్తకాలుగా ముద్రించడమౌతూంది. మొదటి పుస్తకంలో, మొదటి మూడు ఖండాలకు సంబంధించిన పదకొండు భాగాలను చేర్చడం జరిగింది. దీనిలో, క్రీ.శ. 700-1526 వరకు గల పాలనా కాలంలో, సమాజం, వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం ఇత్యాది రంగాల్లో సంభవించిన పరిణామాలను, వీటి అధ్యయనం ద్వారా మీరు గ్రహించగలరని భావిస్తున్నాం. రెండో పుస్తకంలో చివరి రెండు ఖండాలకు చెందిన పదకొండు భాగాలను పొందుపర్చడమైంది. వీటి ద్వారా, క్రీ.శ. 1200-1707 మధ్య కాలంలో, దక్కన్, దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఏర్పడ్డ సామాజికార్థిక పరిణామాలను, మీరు గ్రహించగలరని ఆశిస్తున్నాం.

అత్యంతావశ్యకత, ప్రాధాన్యతను కల్గిన "భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700 - 1707)" గురించి క్షుణ్ణంగా తెలుసుకునేందుకు, ఈ పాఠ్య భాగాలు తోడ్పడగలవని విశ్వవిద్యాలయం ఆశిస్తూంది.

BRAOU

BRAOU

విషయక్రమం

పుట నెం.

ఖండం - IV : మధ్య యుగ దక్కన్ దక్షిణ భారతదేశం: సమాజం, ఆర్థిక వ్యవస్థ

భాగం - 12 : మార్మిక మతాలు: ప్రజా బాహుళ్యంపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకుల ప్రభావం ... 3

భాగం - 13 : వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధింపు, వసూలు పద్ధతులు ... 28

భాగం - 14 : వ్యావసాయేతర ఉత్పత్తి, అంతర్దేశీయ వ్యాపారం ... 53

భాగం - 15 : ప్రభుత్వ ఆదాయం, వ్యయం : సీటి పారుదల వ్యవస్థాభివృద్ధిలో విజయనగర ప్రభుత్వ పాత్ర ... 73

భాగం - 16 : సముద్ర వ్యాపారం: వస్తు వాణిజ్య వ్యవస్థ ... 88

ఖండం - V : మొగల్‌లు: సమాజం, ఆర్థిక వ్యవస్థ

భాగం - 17 : మొగల్‌ల కాలంలో కులీనుల హోదా, పాత్ర ... 107

భాగం - 18 : మొగల్ రాజ్య ఆర్థిక వ్యవస్థ : వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానం ... 123

భాగం - 19 : మొగల్‌ల నాటి వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం ... 144

భాగం - 20 : మొగల్ ఇండియాలో నగరీకరణ : పట్టణాలు, మహా నగరాల సామాజికార్థిక వ్యవస్థ ... 161

భాగం - 21 : అంతర్దేశీయ, విదేశీయ వ్యాపారం: ఇండియాతో ఐరోపీయ వ్యాపార స్వభావం, విస్తృతి, వస్తు వ్యవస్థ .. 178

భాగం - 22 : హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావం: సాహిత్యం, కళ, వాస్తుకళ ... 209

పాఠ్యప్రణాళిక

మాదిరి పరీక్షా పత్రం

అభ్యాసాలు

BRAOU

BRAOU

ఖండం-IV : మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశం: సామాజిక, ఆర్థిక వ్యవస్థ [క్రీ.శ. 1200-1707]

ఈ ఖండంలో 12, 13, 14, 15, 16 వ భాగాలున్నాయి. పన్నెండో భాగంలో మార్మిక మతాలు, ప్రజలపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకుల ప్రభావాన్ని ప్రస్తావించడమైంది. పదమూడో భాగంలో వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధింపు విధానాలు, ఆదాయ సేకరణ పద్ధతులను చర్చించడం జరిగింది. పద్నాలుగో భాగంలో వ్యావసాయేతర ఉత్పత్తి, ప్రభుత్వ కార్ఖానాలు, వృత్తి శ్రేణులు, వర్తక శ్రేణులు, దేశీయ వ్యాపారాభివృద్ధిని వివరించడమైంది. చివరదైన పదహారో భాగంలో సముద్రాలపై సాగిన విదేశీ వ్యాపారం, వ్యాపార వస్తువులు, వాణిజ్య వ్యవస్థ స్వరూపాన్ని విశదీకరించడమైంది.

అంటే, ఈ ఖండ నాల్గు భాగాల్లో కలిసి, క్రీ.శ. 1200-1707 మధ్య కాలంలో, దక్కన్, దక్షిణ భారత దేశంలో, సామాజిక, ఆర్థిక రంగాల్లో సంభవించిన పరిణామాలను విపులంగా, అంశాల వారీగా చర్చించడం జరిగింది. ఇంకో విధంగా చెప్పాలంటే, ఈ ప్రాంతం లోని మధ్య యుగ సామాజిక, ఆర్థిక పరిణామాలను కూలంకషంగా అధ్యయనం చేయడమౌతూంది.

BRAOU

BRAOU

భాగం-12 : మార్మిక మతాలు : ప్రజా బాహుళ్యంపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకుల ప్రభావం

విషయక్రమం

12.0 : లక్ష్యాలు

12.1 : పరిచయం

12.2 : మార్మిక మతాలు

12.2.1 : భాగవత మతం

12.2.1.1 : హరిదాసులు : వ్యాసరాయ, పురందరదాసు, కనకదాసు

12.2.1.2 : జ్ఞానదేవుడు - బోధనలు

12.2.1.3 : నామదేవుడు - బోధనలు

12.2.1.4 : ఏకనాథుడు - బోధనలు

12.2.1.5 : తుకారామ్ - బోధనలు

12.2.1.6 : రామదాసు - బోధనలు

12.2.2 : నాథ మతం

12.2.3 : మహానుభావ మతం

12.2.3.1 : చక్రధరుడు - బోధనలు

12.3 : ప్రజా బాహుళ్యంపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకుల ప్రభావం

12.4 : సంగ్రహంగా

12.5 : పరీక్ష నమూనా ప్రశ్నలు

12.6 : ఉపయుక్త గ్రంథాలు

12.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, క్రింది విషయాలను గ్రహించగలగాలి:

- కాల గమనంలో ఆధ్యాత్మిక రంగంలో వచ్చిన కదలికలు, మార్పులు ;
- భక్తి, మార్మిక మతాలు, వాటి ప్రధాన లక్షణాలు, నడిపిన ముఖ్య కర్తలు;

BRAOU

- భాగవత, నాథ, మహానుభావ సన్యాసుల్లో ప్రముఖుల వ్యక్తిత్వం, వారి బోధలు, ప్రజల్లో వారి యందు ఏర్పడ్డ విశ్వాసం, గౌరవాలు, ఆ బోధల ప్రభావ, ఫలితాలు.

12.1 : పరిచయం

అడుగంటుతున్న హిందూ మతంలో కొందరు వ్యక్తుల విజ్ఞాన, విశిష్టతలచే ఏర్పడ్డ సంచలనం, ఈ భాగం ద్వారా తెలుస్తుంది. ఈ సంచలన ఫలితంగా, చైతన్య మేర్పడింది. ఈ చైతన్య ఫలితంగా ప్రజా జీవన సరళిలో మార్పొచ్చింది. భౌతికాంశాలలో, ఆధ్యాత్మిక విషయాల్లో వచ్చిన మంచి మార్పుల సముదాయాన్నే, సంఘపు ప్రగతంటారు. భౌతికపరమైన మార్పుల సంరంభం, ఆధ్యాత్మిక విషయాల్లో ఏర్పడ్డ సంచలనం, గమనించాల్సిన విషయాలు. ప్రజలపై ప్రభావం చూపిన మత తత్వాల పైన, ఆ తత్వాలను బోధించిన వారి గుణ సంపదల పైన, వ్యక్తుల కోరికలు, శీలం పైన ఆధారపడ్డ విషయమే, ఆధ్యాత్మికాభ్యుదయం.

ఏ మూలనో కాక, దేశపు నలుమూలలా బౌద్ధ, జైన మతాలు అడుగంటినాయి. ఈ మతాల పతనావస్థకు కారకులైనవారు - అద్వైత మత తత్వం, విశిష్టాద్వైత మత తత్వం, ద్వైత మత తత్వాలను బోధించినవారు. వారుపదేశించిన తత్వాలు, నలు దిశల ప్రసరించి, బలం పుంజుకొని, ప్రజల మన్ననలు, ఆదరణలను పొందాయి. పర్యవసానంగా, సరికొత్త ఉద్యమ మారంభమైంది. ఒక రకంగా ఈ ఉద్యమం బౌద్ధ, జైన మతాలకు వ్యతిరేకమనే చెప్పాలి.

తొలి శతాబ్దాల్లో ఆధ్యాత్మిక రంగాన, దాక్షిణాత్యులపై ఔత్తరాహుల ప్రభావం అత్యంత గణనీయం. అయితే, శతాబ్దాల గమనంలో దాక్షిణాత్యుల్లో వచ్చిన సంచలనం, తత్వ బోధలు ఉత్తర దేశం వారిని ఆకర్షించి, దేశ మంతటా కొత్త సిద్ధాంతాలు బలం పుంజుకొన్నాయి. ఈ రంగంలో దాక్షిణాత్యులకు ప్రాధాన్యత, గుర్తింపు వచ్చాయి. అద్వైత మత తత్వాన్ని బోధించి, ఆ తత్వ బోధనలకు మఠాలను స్థాపించిన ప్రజ్ఞాశాలి, శ్రీ శంకర భగవత్పాదులు. కేరళలో తిరువాన్మూర్‌కు ఉత్తరానున్న ఆల్వే నది ఒడ్డు నున్న కాలడి గ్రామంలో, క్రీ.శ. 788లో నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, చిరుత ప్రాయం లోనే సన్యాసాశ్రమాన్ని స్వీకరించాడు. తాను నమ్మిన అద్వైత మత తత్వాన్ని బోధించి, తన నెదిరించిన తార్కికులనందర్నీ వాగ్వివాదంలో జయించి, విజయ భేరిని మ్రోగించాడు. అద్వైత మత ప్రచారం కొరకు బౌద్ధుల వలెనే తన అనుచరులను వ్యవస్థాపరంగా తీర్చిదిద్ది, శృంగేరి, ద్వారక, బదరీనాథ్, పూరీలలో మఠాలను స్థాపించాడు. బౌద్ధులను హిందూ మత శత్రువులుగా పరిగణించిన శ్రీ శంకరులు, వారి నాయకుల నోడించి, బౌద్ధులు ప్రజాదరణ కోల్పోటానికి కారకుడైనాడు. పరమాత్మ, వ్యక్తి లోని ఆత్మ వేర్వేరు శక్తులుగా కన్పించినా, మొదటి శక్తికీ, రెండో శక్తికీ భేదం లేనందున, రెండు శక్తులూ ఒకటే నను భావనను, శ్రీశంకరుని అద్వైతం ప్రబోధిస్తుంది.

శ్రీ రామానుజుడు [క్రీ.శ. 1060-1118] మద్రాస్‌కు సమీపానున్న శ్రీ పెరుంబదూర్‌లో జన్మించాడు. శ్రీ రామానుజుడు శ్రీశంకరాచార్యుల మాయా వాదాన్ని ఖండించాడు. విశిష్టాద్వైత తత్వాన్ని బోధించాడు. ఇష్ట దేవతను కొలుస్తూ, వేదాంత సూత్రమైన పరమాత్మలో లీనం కావాలని తెలిపాడు. ఆత్మ, పరమాత్మ నుండి వేరు పదార్థం కాదు. అయితే, ఆత్మ పరమాత్మ నుండే వచ్చినా, ఆత్మానందం పరమాత్మ సాన్నిధ్యంలోనేగాని, పరమాత్మలో లీనమగుటలో లేదన్నాడు. విశిష్టాద్వైత భావ మిదే. ఈ భక్తి ప్రచారాన్ని అన్ని వర్గాల లోనూ, అంటే శూద్రులు లాంటి కడపటి జాతి వారిలో కూడ, అతడు ఉధృతంగా ప్రచారం చేశాడు. భారతదేశ మంతటా పర్యటించి,

BRAOU

శ్రీరామానుజుడు తన బోధలను అందరికీ అందుబాటులోకి తెచ్చాడు. ఉత్తర భారతావనిలో కూడా, శ్రీవైష్ణం వ్యాప్తి చెందింది.

మధ్వాచార్యులు [క్రీ.శ. 1199-1278], శ్రీ శంకరాచార్యులు, శ్రీ రామానుజాచార్యులు చేసిన వాదాలను పూర్తిగా ఖండించాడు. దక్షిణ కెనరా జిల్లా లోని ఉడిపి తాలూకా లోని కళ్యాణ పురంలో జన్మించిన శ్రీ మధ్వాచార్యులు, చిరుత ప్రాయాన్నే సన్యాసాన్ని స్వీకరించాడు. అద్వైత మత తత్వ ధోరణిలో తన జీవన యాత్రను మొదలిడినాడు. శిక్షణా కాలం పూర్తయ్యేనాటికే, అద్వైత మత తత్వ ధోరణి నుండి వైదొలగినాడు. భాగవత పురాణాధారంగా తన తత్వ బోధలను తీర్చిదిద్దినాడు. ఇతడు సాము, గారడీల్లో, మల్ల యుద్ధంలో దిట్ట. దేహదారుఢ్యం, మానసిక బలముండిన శ్రీ మధ్వాచార్యులు, ఎన్నో బాధల కోర్చి, పెక్కు అనుభవాలతో ఉత్తర భారతావనిలో పర్యటించాడు. ఆ పర్యటనానంతరం దక్షిణ భారతావనికి తిరిగివచ్చిన శ్రీ మధ్వాచార్యులు, వేదాంత సూత్రాలపై భాష్యాన్ని రాశాడు. ఉడిపి యందు శ్రీకృష్ణ భగవానుని ఆలయాన్ని నిర్మించాడు.

మధ్వాచార్యుడు ప్రతిపాదించింది ద్వైత సిద్ధాంతం. ఆత్మకు, పరమాత్మకు భేద ముంది. ప్రపంచాన్ని ఏలే భగవంతునికి రెండు రూపాలని నుడివాడు. శ్రీ విష్ణు రూపం, శ్రీ లక్ష్మి రూపాలే ఆ రెండు. ఆత్మ రూపాన్నొందిన వారు శాశ్వతంగా శ్రీ విష్ణువు నుండి వేరుగా నుందురన్నాడు. శ్రీ మధ్వాచార్యుల బోధలలో ప్రధానాంశం, శ్రీకృష్ణ భక్తి. భగవద్గీత లోని ముఖ్యాంశాన్నే పునరుద్ఘాటించాడు. ముక్తికి జ్ఞాన మార్గంతో పాటు, భక్తి మార్గాన్ని కూడా ప్రబోధించాడు. భగవంతుని ఘనతను, జీవుని అల్పతను గుర్తించడమే, జ్ఞానం. అచంచల భక్తి విశ్వాసాల వల్ల, ముక్తి లభిస్తుంది. ఆ ముక్తి భగవదనుగ్రహం వల్లనే లభిస్తుందని ఈయన బోధించాడు.

మధ్వాచార్యులు తన వాదాల నెదుర్కొన్న వారి నోడించి, ఓడిన వారిని తన వైపు మార్చుకొంటూ, మాయా వాదుల నోడించటంలో శ్రమించాడు. పురాణాలాధారంగానే, తన వాదాలకు బలాన్ని చేకూర్చాడు. అయితే, మత భేదాలు, వర్ణాశ్రమ ధర్మాలు, సంప్రదాయాలను సమర్థించి, ప్రోత్సహించాడు. కేవలం కన్నడ బ్రాహ్మణులు ఈయన మతాన్ని పుచ్చుకొన్నారు. దీనికి అధిక ప్రజాదరణ లభించటానికి, కుల భేదాలు ప్రతిబంధకమైనాయి.

12.2 : మార్మిక మతాలు

"మార్మికత్వం" అనేది ఉపన్యాస ధోరణిలో చాల అనిశ్చితమైన పదం. సాధారణంగా దీనిని రెండు సందర్భాల్లో ఉపయోగిస్తారు. అవి : 1) దేవునితో ప్రత్యక్ష సంబంధాన్ని మొట్టమొదటిసారి అనుభవించడం లోనూ; 2) దైవిక - అధిభౌతిక సిద్ధాంతం ద్వారా ఆత్మలను పరమాత్మలో లీనం చేయడం లోనూ, ఈ పదాన్ని వాడతారు.

ఆధునిక కాలంలో, ఈ మార్మికతను విలక్షణమైన, విభిన్నమైన రెండు పదాలతో కూడా, సూచిస్తున్నారు. అవి :

1) మిస్టిజిస్మన్ [Mystizismus] - ఇది ప్రకృతికి అతీతమైన శాఖ. ఇది దైవిక లక్ష్యాలకు తీసుకెళ్తుంది. భౌతిక పరిశోధనల ఫలితాలుపయోగించి, ఆధ్యాత్మిక మార్గాలను సుగమం చేస్తుంది.

2) మిస్టిక్ [Mystic -మార్మికుడు] : దైవ-మానవ సంయోగం, సంబంధాలను ప్రత్యక్షానుభవంలో దర్శించిన వాడు.

BRAOU

మార్మికత [Mysticism] కు సమానమైన జర్మన్ పదం, మిస్టిక్ [Mystic]. ఇది మానవ ఆత్మ, పరమాత్మల లీనం, సంబంధాలను తెలియజేస్తుంది. అంతే కాక, దైవ-మానవ ప్రత్యక్ష కలయికను తెలియజేయటానికి 'మార్మికత' పదాన్నుపయోగిస్తారు.

మార్మికత అనుభవ మనేది, మానసిక సంబంధమైంది. అది భౌతిక శాస్త్ర సంబంధమైంది. మానవ జాతి ఎంత సనాతనమో, మార్మిక అనుభవం, అంత సనాతనం. అయితే, ఇది ఏ ఒక్క జాతి సొత్తు కాదు.

ఉద్రిక్త, ఉత్సాహ, విడదీయ లేని చైతన్య శక్తియే, మత సంబంధమైన మార్మికానుభవం. ఎవరైతే ఈ మార్మిక అనుభవాన్ని చవి చూస్తారో, వారికి ఒక నూతన శక్తి ఆవహించినట్లు, బ్రహ్మానంద స్థితిని పొందినట్లుంటారు. చారిత్రక దృక్కోణంలో చెప్పాలంటే, మార్మికతనేది పరమార్థంలో లీనాన్ని తెలిపే సిద్ధాంతం [Union with the Absolute].

మార్మికతకు అనేక అర్థాలుండటం వల్ల, దాని లక్షణాలను వర్ణించటంలో వ్యాఖ్యాతలకు భేదముండటం సహజమే. మార్మికులు సహజంగా, నిస్సంకోచంగా, వారి వారి అనుభవాలను బహిరంగంగా తెలియజేశారు. విలియమ్ జేమ్స్ గ్రంథం, **The Varieties of Religious Experience** లో పొందుపర్చిన లక్షణాలు సామాన్యంగా అంగీకరించబడ్డవి. అవి క్రింద వివరించబడ్డాయి.

1) వర్ణనాతీతం [Ineffability]. అంటే, అనుభవం మాటల్లో వివరించలేనిది. పదాల్లో ఆ అనుభవాన్ని చెప్పలేం. అందువల్ల, దాన్ని వ్యాఖ్యానించడం ఒక సున్నిత సమస్యను ఉత్పన్నం చేస్తుంది.

2) జేమ్స్ ఈ అనుభవాన్ని బుద్ధి సంబంధమైనదిగా [noetic] వర్ణించాడు. సైద్ధాంతిక విజ్ఞానం మార్మిక సూక్ష్మ దృష్టి వల్ల అంతగా వృద్ధి కాదు. ఏమైననూ, ఈ మార్మిక సూక్ష్మ దృష్టి వల్ల, వ్యక్తి విజ్ఞానం విలక్షణంగా తయారు కాగలదు. ఆ విజ్ఞానం సమ దృష్టిని కలుగ జేస్తుంది. అది బుద్ధి విషయానికి చెందుతుంది.

3) నిష్క్రియత్వం (passivity). ఇది మార్మిక అనుభవపు ముఖ్య లక్షణం. వ్యక్తి సాధు మార్గ అవలంబకుడు, ధ్యాన మార్గ అనువర్తకుడైనప్పటికీ, ఈ మార్మికత వల్ల ఎక్కువ ప్రయోజనం పొందగలడు.

4) 'రూపాంతరత' [transiency] అనేది, ఒక ముఖ్య వివాదాంశమైన మార్మిక లక్షణం. అనేక మంది ప్రముఖ మార్మికులు చాల కాలం చైతన్యంతో ఉండే స్థితి (state of consciousness) లో ఉండటం వల్ల, సవాలు చేయబడ్డారు. తరచుగా తీవ్రంగా వచ్చే మార్మిక అనుభవాలు, ఒక సమగ్రమైన విజ్ఞానానికి సంకేతం. అందువల్ల, మార్మిక జీవితాన్ని ఒక రూపాంతర లక్షణంగా గాక, ఒక శృతి [Rhythmic]గా చెప్పొచ్చు.

జేమ్స్ పై విధంగా, నాల్గు లక్షణాలను విశ్లేషించాడు. మనం వీటికి ఐదో లక్షణాన్ని కలపొచ్చు. అది (5) సమాకలనం (Integration]. సాధారణ పరిమితులను దాటి, మార్మిక చైతన్యాన్ని, ఉన్నతమైన పారమార్థిక యదార్థాన్ని, సమాకలనం ద్వారా వివరించొచ్చు.

BRAOU

12.2.1 : భాగవత మతం

భాగవత ధర్మ మంటే, భగవంతుని పట్ల గల భక్తిపూర్వకమైన ప్రేమ మతమే. ఇదొక ఏకేశ్వరోపాసన గల మతం. ఇది ఉత్తమ పురుషుడైన భగవంతునిలో ప్రేమ పూర్వకమైన సంసర్గాన్ని సూచిస్తుంది. దీన్ని నారాయణీయ (Narayaniya), సాత్వత (Satvata) ఏకాంతిక (Ekantika), లేదా పాంచరాత్ర (Pancharatra) మతమని కూడా పిలుస్తారు. దీని ముఖ్య ఆధారాలు **మహాభారతం** లోని నారాయణీయ ప్రకరణం, **భగవద్గీత, భాగవత పురాణం, నారదసూత్ర, శాండిల్య సూత్ర.** ఈ ఆధారాల సహాయంతో, భాగవత మతపు ముఖ్య లక్షణాలను ప్రతిపాదించొచ్చు.

హిందూ మతంలో భక్తి సంప్రదాయపు పుట్టుక అగమ్య గోచరమైంది, వివరించటానికి సాధ్యం కాని అంశమైంది. కొందరు భక్తి మతంపై ఇస్లాం ప్రభావ ముందంటారు. మరి కొందరు క్రైస్తవ మత పలుకుబడి దీనిపై కలదంటారు. కాని, మనం ఇది స్వదేశమైన భారతదేశం లోనే ఆవిర్భవించి, అభివృద్ధి చెందిందని భావిస్తాం. భక్తి సంప్రదాయపు మొలకలు, వేదాల శ్లోకాల్లోనూ, ఉపనిషత్తుల్లోనూ కనిపిస్తాయి. వరుణ దేవుని పట్ల, ఉషస్సు ఎడల పఠించిన శ్లోకాలు, పవిత్రత, భక్తి భావాలతో నిండి ఉన్నాయి. భక్తి సిద్ధాంతం, లేదా భగవంతుని ఎడల గల అవిభాజ్య భక్తితత్పరత, తర్వాత కాలంలో వచ్చిన ఉపనిషత్తుల్లో సుస్పష్టంగా కనిపిస్తుంది.

భగవంతుడిని ఇంద్రియాల చేత తెలుసుకొనలేం. అతడు తర్కానికి, వాదానికి అందనటువంటి వాడు. కేవలం హృదయపూర్వకమైన భక్తి ద్వారా పొందేటటువంటివాడు. భగవంతుడు మానవునికి వ్యక్తం కావడమనేది, దైవం మానవునికి ప్రసాదించిన మహోన్నతమైన వరం.

భాగవతపు సంప్రదాయంలో భగవంతుని దయకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడింది. దైవ కృప సిద్ధాంతాన్ని **మహాభారతం** ప్రబోధిస్తుంది. నారాయణుని దయ వలనే, వ్యక్తి నారాయణుని సాక్షాత్కారం పొందుతాడు. కేవలం, మన ప్రయత్నాల వల్లనే మనం జ్ఞానాన్ని సంపాదించలేం. దానికి భగవంతుని అనుగ్రహ మెంతైనా అవసరం. భాగవత సంప్రదాయం, ప్రపత్తి, లేదా శరణాగతిని కూడా, బోధిస్తుంది.

భాగవత సంప్రదాయం క్రియా శూన్యతను, విరక్తిని ప్రబోధించదు. సామాజిక, మతపర కర్మలను ఆచరించమని చెబుతుంది. భక్తి సంప్రదాయం అన్ని వర్ణాల వారికి ప్రవేశాన్ని కల్పిస్తుంది. భగవంతునికి కుల, లింగ, జాతి భేదం లేదు. దేవుణ్ణి ప్రేమించే హక్కు అందరికీ ఉంటుంది. దీన్ని ఎవ్వరూ ధిక్కరించ లేరు. భాగవత సంప్రదాయపు ముఖ్య లక్షణాలను పరిశీలించిన పిమ్మట, ఇపుడు మనం అది ఏవిధంగా దక్షిణ భారతావనిలో ప్రాచుర్యాన్ని పొందిందో తెలుసుకుందాం.

క్రీస్తుకు పూర్వం భాగవతమని వ్యవహరింపబడుతూ వచ్చిన వైష్ణవ మతానికి, మొదట వాసుదేవుడు ప్రధాన దైవం. భాగవత మతం వాసుదేవోపజ్ఞం. వాసుదేవుడు వృష్ణి కుల సంభవుడు. ఇతనికి కృష్ణ వాసుదేవుడనే పేరు కూడా ఉంది. కృష్ణ బోధితమైన ఈ మతాన్నవలంబించినవారు, యాదవులు. క్రీస్తు పూర్వం నాలుగో శతాబ్దంలో వాసుదేవ సంప్రదాయాన్ని అవలంబించినవారు మధుర ప్రాంతంలో మాత్రమే ఉన్నట్లు, శూరసేన దేశీయులే ఆ మతాన్ని అవలంబించినట్లు, మెగస్తనీస్ రాశాడు. మధుర శూరసేన దేశం లోనిది. క్రీస్తు పూర్వం రెండో శతాబ్ది నాటికి ఈ సంప్రదాయం మధుర ప్రాంతం దాటి, ఇతర భూభాగాల్లో వ్యాపించింది.

BRAOU

ప్రప్రథమంగా ఆంధ్రశాతవాహనుల కాలంలో భాగవత మతం ఉత్తర భారతదేశం నుండి దక్షిణా పథానికి వచ్చినట్లు కనిపిస్తుంది. వారి కాలపు శాసనాల్లో సంకర్షణ, వాసుదేవ, కేశవ, కృష్ణ, గోపాల నామాలు, కనబడుతున్నాయి. హాలునిచే విరచితమైన **'గాథాసప్తశతి'**లో కృష్ణుడు మధుమథనుడని, దామోదరుడని పేర్కొనబడి, యశోద, గోపికల ప్రస్తావన కూడా ఉంది. అయితే, శాతవాహన రాజులు వైదిక ధర్మ నిరతులైనందున, భాగవత సంప్రదాయాన్ని అవలంబించినట్లు కానరాదు. క్రీస్తు శకం నాలుగైదు శతాబ్దాల నుండి, దీనికి రాజుల ప్రాపు దొరికింది. పల్లవుల కాలంలో ఆళ్వారులు భక్తిని ప్రచారం చేశారు. ఆళ్వారుల్లో పన్నెండు మంది ఉన్నారని సంప్రదాయం. వీరు అన్ని కులాలకు సంబంధించిన వారు. **'నాలాయిరం ప్రబంధం'** వీరి గ్రంథం. ఆళ్వారులు నారాయణుడే ప్రధాన దైవమని చెప్పి, విష్ణు అవతారాలను వినుతించారు. కృష్ణ లీలలను అభివర్ణించారు. ఈ భక్తి ఉద్యమంలో స్త్రీలు సైతం పాల్గొన్నారు. ఆండాళ్ పరమ విష్ణు భక్తురాలు.

రామానుజాచార్యుని మరణానంతరం వైష్ణవంలో గొప్ప మార్పు సంభవించింది. కులం, వర్ణం, వీడైనప్పటికీ, ప్రజలందరూ సమానమని, అందరికీ మోక్షార్హత కలదని, కుల భేద రహితమైన విశాల సిద్ధాంతాలను ప్రచారం చేశాడు, శ్రీ రామానుజాచార్యుల వారు. అయితే, ఆయన మరణానంతరం, ప్రపన్నుల, మోక్షం, భాష, దయా, జ్ఞాన, ప్రపత్యాది విషయాల్లో, వైష్ణవుల్లో భేదాభిప్రాయాలు జనించాయి. అట్టి భిన్నాభిప్రాయాలు గలవారిని ఏకంచేసి, ఒకే తాటిపై నడిపించగల ప్రతిభావంతుడు వైష్ణవుల్లో లేనప్పటికీ, ఆ విభేదాల పగులు, పద్నాలుగో శతాబ్దం మొదటి పాదాంతం వరకు లీలామాత్రంగా నిల్చిపోయింది. పద్నాలుగో శతాబ్ది మొదటి పాదాంతం వరకు దక్షిణ దేశంలో రాజ్యాలు కూలిపోయి, ముస్లిం అధికార స్థాపన జరిగింది. అటు పిమ్మట వినాశనం జరిగి, హిందూ ధర్మ పునఃప్రతిష్ఠాపన గావించబడ్డది. దక్షిణంలో ఇతర హిందూ రాజ్యాలు స్థాపితమయ్యాయి. ఈ హిందూ రాజ్యాల పునఃసంస్థాపనా యుగంలో, హిందూ రాజులు యజ్ఞయాగాదులతో కూడిన వైదిక ధర్మాన్ని పునరుద్ధరించారు. వేదవేదాంగ పారంగతుల నాదరించి, పోషించారు. దక్షిణం లోని అనేక మంది వైష్ణవ మతాచార్యులు, వైదిక సంప్రదాయం, వర్ణాశ్రమ ధర్మ భావాల వైపు మొగ్గి, వైష్ణవాన్ని వైదికం చేయడానికి పూనుకొన్నారు. తత్ఫలితంగా, సంపూర్ణంగా వైదికం, పూర్వాచార పరాయణం చేయాలన్న పక్షం వారికి, వెంకటనాథ వేదాంతదేశికులు నాయకులు. ఈ శాఖీయులను **వడగలై** అంటారు. దీనికి వ్యతిరేక పక్షమైన **తెంగలై** శాఖకు, పిళ్లైలోకాచార్యుల వారు నాయకులు.

వడగలై, తెంగలై శాఖల మధ్య నెలకొన్న ముఖ్య భేదాభిప్రాయాలను ఇక్కడ పరిశీలిద్దాం. మొట్టమొదటి భేదాభిప్రాయం, మతపర పూజా విధానంలో సంస్కృతం, లేదా తమిళ భాషను ఉపయోగించాలా, సంస్కృత వేదాలు, లేదా తమిళ ప్రబంధాలను పఠించాలా, అనే విషయంలో పొడసూపింది. **వడగలై** వైష్ణవులు తమిళ ప్రబంధాల కన్నా వేదాలకే ప్రాముఖ్యత నివ్వగా, **తెంగలై** వైష్ణవులు సంస్కృత వేదాలకన్నా తమిళ ప్రబంధాలకే అధిక ప్రాధాన్యత నిచ్చారు. మోక్షాన్ని సాధించే మార్గంపై కూడా, వీరి మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. రామానుజాచార్యుల వారు ప్రపత్తి (Self-surrender)ని ప్రచారం చేశాడు. భగవదేచ్ఛకు వ్యక్తి తన్ను తాను సమర్పించుకొనే ముందు, తన యత్నాల ద్వారా మోక్షాన్ని పొందటానికి ప్రయత్నించాలని, **వడగలై** వైష్ణవులు అభిప్రాయపడ్డారు. ఇది మర్కట న్యాయం. కాని, **తెంగలై** వైష్ణవులు భగవంతుని దయ అపారం, అమితమైనందున, వ్యక్తి స్వయం ప్రయత్నాలను చేయ నవసరం లేదని, భగవంతుని ఎడల శరణాగతిని పొందినట్లైతే, సులభంగా మోక్షాన్ని పొందవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది మార్జాల న్యాయం. కుల వ్యవస్థ గూర్చి

BRAOU

కూడా, రెండు శాఖల మధ్య విభిన్నాభిప్రాయాలున్నాయి. **వడగలై** శాఖీయులు వర్ణ వ్యవస్థను విశ్వసించి, ప్రతి వ్యక్తి తన వర్ణ ధర్మాలను పాటించాలని తెలిపారు. అయితే, **తెంగలై** శాఖీయులు నిజమైన ప్రపన్నుడు కుల వ్యవస్థకు అతీతుడని, నిజమైన దైవ భక్తి గల బడుగు వర్గాలవారు బ్రాహ్మణులతో సమానమని పేర్కొన్నారు. నుదుటున పెట్టుకునే నామంలో కూడా, ఇరువురి మధ్య తేడాలున్నాయి.

పద్నాలుగో శతాబ్దంలో వేదాంతదేశికులు తమిళ దేశంలో వర్ధిల్లారు. రామానుజాచార్యుని సిద్ధాంతాలను సమర్థించినవాడు. ఇతడు పూర్వాచార పరాయణత్వానికి ప్రతీకగా నిల్చి, వర్ణాశ్రమ ధర్మం ప్రకారం ప్రతి వ్యక్తి తన బాధ్యతలను నిర్వర్తించాలని నొక్కి చెప్పాడు. ఇతని అనుచరులను **వడగలై** శాఖ, లేదా ఔత్తరాహ శాఖ [Northern School] అంటారు. ఇతని కుమారుడు, వారసుడైన వరదాచార్యులవారు, వడగలై శాఖకు నాయకులైరి. వారు తెలంగాణా లోని రాచకొండ సంస్థానానికి వెళ్లి, రేచర్ల మాధవ నాయక తనూజుడైన సర్వజ్ఞ సింగమ నాయనికి మత మిచ్చారు. ఈ కాలంలో తెలంగాణాలో వైష్ణవ మతాన్ని వ్యాపింపచేసిన వారిలో, వీరే మొదటి వారు. హిందూ రాజ్య పునఃప్రతిష్ఠాపనా యుగంలో మొదట కొంత కాలం శైవం ప్రబలంగా ఉన్నా, తర్వాత వైష్ణవాచార్యుల బోధల వల్ల, తెలుగు దేశంలో వైష్ణవం బాగా వర్ధిల్లింది. తిరుపతి, అహోబిలం, తెలుగు దేశం లోని సుప్రసిద్ధాలైన **వడగలై** మఠాలు.

సనాతనత్వానికి వ్యతిరేకంగా వెలసిన తెంగలై శాఖకు పిళ్లైలోకాచార్య, మణవాళి మహాముని, నాయకులు. మహాముని [క్రీ.శ. 1370-1444] తెంగలై శాఖను ఒక ప్రత్యేకమైన శాఖగా పటిష్ఠవంతం చేయడంలో ఎంతగానో తోడ్పడ్డాడు. ఇతడు, సామాజిక సంస్కరణలను తెచ్చే ఉద్దేశంతో, ఎనిమిది మఠాలను స్థాపించాడు. మహాముని చేపట్టిన దుష్కరమైన సామాజిక సంస్కరణల కార్యక్రమాన్ని, ఎనిమిది మఠాల లోని ఆతని వారసులు చేపట్టారు. బహుళ ప్రజాదరణ పొందిన తెంగలై అతి శీఘ్రంగా వ్యాప్తిచెంది, అధిక సంఖ్యాక అనుచరులను సంపాదించింది. దీనికి ముఖ్య కారణం, అగ్ర, క్రింది వర్గాల వారిని తన లోనికి ఇముడ్చుకొని, వర్ణ వ్యవస్థను వ్యతిరేకించడమే.

BRAOU

12.2.1.1 : హరిదాసులు : వ్యాసరాయ, పురందరదాసు, కనకదాసు

హరిదాసులు [హరి, లేదా విష్ణు సేవకులు] పవిత్ర పురుషులై, దానపరుల భిక్షపై ఆధారపడి జీవించేవారు. వారు తమ కీర్తనలు, లేదా పాటలతో నిరక్షరాస్యులైన, అజ్ఞానులైన ప్రజలకు, క్లిష్టమైన ఆధ్యాత్మిక తత్వాలు, భావాలను సులభంగా అవగాహనయ్యేట్లు చేశారు. భగవంతుని పాద పద్మాలను చేరటానికి, హృదయాన్ని కదిలించే గానాన్ని ఒక సాధనంగా పెట్టుకొన్నారు. వీరు కీర్తనలను గానం చేస్తూ, తన్మయత్వాన్ని పొందేవారు.

విజయనగర సామ్రాజ్య స్థాపన ఆధ్యాత్మిక రంగానికి ఉత్తేజాన్ని కల్గించింది. మధ్వాచార్యులు, నరహరి తీర్థ, తదితర ప్రబోధకుల సంప్రదాయాలు, నూతన పునరుజ్జీవనానికి దోహదపడ్డ, కీర్తికెక్కిన దాసుల (Dasas) పంక్తిచే వ్యాప్తి చెందాయి. పదిహేనో శతాబ్ది చివరి భాగానికి చెందిన శ్రీపాదరాయ ముళబాగల మఠంలో ప్రసిద్ధికెక్కిన యాజకుడు, భక్తి పాటలు పాడే ఆచారాన్ని ఆరంభించాడు. ఇతని శిష్యుడు వ్యాసరాయలు (క్రీ.శ. 1446-1539) సంస్కృతంలో మంచి పండితుడు. వ్యాసరాయ మఠానికి అధిపతి.

వ్యాసరాయలు, లేదా వ్యాసతీర్థ, కర్ణాటకలో భక్తి ఉద్యమానికి కృషి చేసిన మహనీయుడు. కన్నడ భాషలో తన గురువు ప్రారంభించిన భక్తి గేయ రచనను ఇతడు కొనసాగించాడు. భక్తి గేయాల ద్వారా భగవంతుని సాన్నిధ్యాన్ని చేరే మార్గాన్ని, అనేక మంది అనుసరించారు. వీరు దాసకూటగా రూపొందారు. దాసకూట అంటే, దాసులు, లేదా నమ్రులైన భగవంతుని సేవకులని అర్థం. విద్యావంతులైన శిష్యులు కొందరు సంస్కృత భాషలో సాంప్రదాయిక పూజా విధానాన్ని అవలంబించి, వ్యాసకూట -[School of Vedavyasa of Vedic fame] గా రూపొందారు.

వ్యాసరాయలకు మత విషయాల్లో తీవ్ర భావాలున్నాయి. ఇతడు శైవ పండితుడైన బసవ భట్టును మతపరమైన వాదనలో ఓడించాడు. శివ లింగాన్ని కానుకగా బసవభట్టు నుండి పొందాడు. వ్యాసరాయలు విజయనగర కుల దైవమైన విరూపాక్షుణ్ణి, అదే విధంగా తిరుపతి కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వరుణ్ణి, భక్తితో ఆరాధించి, వివిధ మత శాఖల నవలంబించే వారి మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొనటానికి తోడ్పడ్డాడు.

హరిదాసుల్లో పురంధర దాసు (క్రీ.శ. 1480-1565) చాల గొప్ప వాడు. మొదటిలో ఇతడు పిసినారి ధనవంతుడు. తర్వాత ప్రాపంచిక జీవితాన్ని పరిత్యజించి, శ్రీకృష్ణుని భక్తుడయ్యాడు. కుటుంబంతో సహా విజయనగరం చేరి, అక్కడ వ్యాసతీర్థచే గురూపదేశం పొందాడు. దశకూటలో చేరాడు. అక్కడే కొంత కాలం వివిధ వర్గాల ప్రజలతో కలసిమెలసి జీవితం గడిపాడు. మానవ స్వభావాలను గ్రహించాడు. ఆ తర్వాత పండరీపూర్‌లో స్థిరపడ్డాడు. విఠలుడు ఆతనికి ఆరాధ్య దైవమయ్యాడు. పురంధర దాసు కీర్తనల్లో, మాధుర్యంతోపాటు, గంభీరత్వం కల భక్తి దర్శన మిస్తుంది. ఆనాటి సామాజిక పరిస్థితులు ఆతని కీర్తనల్లో ప్రతిబింబిస్తాయి. పురంధరదాసు పరిత్యాగం, ధ్యాన నిమగ్నత, శ్రీకృష్ణపరమాత్మపై గల అపార భక్తి, ఆతనికి ఉపనిషత్తుల్లో గల సత్యాన్ని తెలుసుకోవటానికి తోడ్పడ్డాయి. జీవిత సత్యాన్వేషణలో పురంధరదాసు పొందిన అనుభవాలు, ఆతని గీతాల్లో, 'సుళాదీల'లో, 'ఉగాభోగాల'లో దర్శన మిస్తాయి. పురంధరదాసు కన్నడ భాషా వికాసానికి తన రచనల ద్వారా అద్వితీయ సేవ చేశాడు.

కనకదాసు (క్రీ.శ. 1480-1570) కర్ణాటకలో కన్నడ సాహిత్య వికాసానికి భక్తి ద్వారా కృషి చేశాడు. ఇతడు పురంధర దాసుకు సమకాలికుడు. బాడా [ధార్వాడ్ జిల్లా] నుండి పాలిస్తున్న ఒక నాయకుడు. ప్రపంచం లోని సుఖ భోగాలను త్యజించి, కనకదాసు విజయనగరాన్ని చేరి, వ్యాస రాయల ఆశీర్వాదంతో, కృష్ణ భక్తుడయ్యాడు. హరిదాసైన పిమ్మట, వివిధ ప్రదేశాలను తిరిగి, చివరకు కాగినేలే లో స్థిరపడ్డాడు. తొంభై సంవత్సరాలపాటు జీవించిన కనకదాసు, ఎన్నో భక్తిపూర్వకమైన ప్రసిద్ధ కీర్తనలను రాశాడు. కీర్తనలకు తోడుగా, అతడు పద్య కవితలలో **నల చరిత్ర, రామధ్యాన చరిత్ర, హరిభక్తిసార, మోహనతరంగిణి**లను రాశాడు. భక్తిని ప్రచారం చేయడంతోపాటు, కన్నడ సాహిత్య వికాసంలో హరిదాసులు ప్రశంసనీయ పాత్రను వహించారు.

పురంధర దాసు తర్వాత సుమారు ఒక శతాబ్ది పైన్నే, హరిదాసుల ఉద్యమం ఆగిపోయింది. తన స్వప్నంలో పురంధర దాసు ఇచ్చిన ప్రేరణతో, విజయదాసు, పదిహేడో శతాబ్ది చివరి భాగంలో తిరిగి ఉద్యమాన్ని ప్రారంభించాడు. విజయదాసు (క్రీ.శ. 1687-1755) నక్షత్రాల్లాంటి అనేక మంది శిష్యులు, ఆ తర్వాతి కాలంలో ఈ ఉద్యమాన్ని కొనసాగించారు.

వాస్తవానికి దాసులు ప్రారంభోత్సాహాన్ని, మధ్వాచార్యుల వారి సంస్కృత రచనలు **ద్వాదశ-స్తోత్ర, కృష్ణామృత మహార్ణవ** లలో పొందుపర్చబడ్డ, హృదయాల్ని కదిలించే భక్తిపూరిత గేయాల నుండి అందుకొన్నారు.

BRAOU

12.2.1.2 : జ్ఞానదేవుడు [క్రీ.శ. 1275-1296] : బోధనలు

జ్ఞానదేవుని ముత్తాత త్రింబక్‌పంత్, తాత గోవిందరావు ఇద్దరూ, మార్మికవాద నాథ మత అనుయాయులు. ఇతని తండ్రి విఠల పంత్ అలంది ప్రాంతానికి చెందిన సిద్ధోపంత్ కుమార్తె రుకుమాబాయిని వివాహమాడి, కొంత కాలం అక్కడే గృహస్థ జీవితం గడిపి, తర్వాత ప్రాపంచిక జీవితంతో విరక్తి చెంది, బెనారస్ లోని రామానందుని వద్దకెళ్లి, ఆశ్రమ జీవితాన్నారంభించాడు. కొన్ని సంవత్సరాల పిమ్మట రామానందుడు తన తీర్థ యాత్రా సమయంలో అలందిని దర్శించినపుడు, విఠల పంత్ భార్య అనుమతి తీసుకోకుండా సన్యాసైనాడని తెలుసుకొని, బెనారస్ వెళ్లిన తర్వాత తన శిష్యుడైన విఠల పంత్‌ను గృహస్థ జీవితాన్ని గడపవల్సిందని చెప్పి, స్వగ్రామం పంపాడు. విఠల పంత్, రుకుమాబాయిలకు నివృత్తినాథ, జ్ఞానదేవ, సోపాన దేవ అనే కుమారులు, ముక్తాబాయి అనే కుమార్తె జన్మించారు. వీరే మధ్యయుగ మహారాష్ట్ర భక్తి ఉద్యమానికి పట్టుగొమ్మలయ్యారు. అయితే, వీరు ఒక సన్యాసికి జన్మించినందున, బ్రాహ్మణులు వీరిని సమాజం నుండి వెలివేశారు. అంతేకాక, సామాజిక చిత్రహింసలకు బలయ్యారు. అయితే, ఈ కుమారులు అత్యంత పవిత్రులు, మేధావులు కావడంవల్ల, తిరిగి బ్రాహ్మణ సమాజంలోకి చేర్చుకొనబడ్డారు.

అగ్రజుడైన నివృత్తి నాథుని ప్రేరణతో, జ్ఞానదేవుడు ఆధ్యాత్మిక జీవితాన్ని అవలంబించాడు. నివృత్తినాథుడు ఇతని గురువు. తన మహత్తర ఆధ్యాత్మిక శక్తులను నిరూపించటానికి జ్ఞానదేవుడు అలంది, అపెగావ్ ప్రజలకు పెక్కు మహిమలు చూపాడు. నెవాసేకు చెందిన సచ్చితానంద బాబా ఇంచుమించు మృత్యు శయ్యపై నుండగా, జ్ఞానదేవుడు తన మహిమ ద్వారా ఆతని రుగ్మతను నయం చేశాడు. ఈ వ్యక్తి తర్వాత జ్ఞానదేవుని గొప్ప శిష్యుడయ్యాడు. ఇతడే నెవాసే దేవాలయంలో జ్ఞాన దేవుడు చెబుతుండగా, **జ్ఞానేశ్వరి** అనే ప్రసిద్ధ గ్రంథాన్ని రాశాడు. క్రీ.శ. 1290 లో రచించబడ్డ ఈ గ్రంథం, భగవద్గీతపై ఒక విస్తృత వ్యాఖ్యాన గ్రంథం. ఇది ప్రపంచ మార్మిక గ్రంథాల్లో ఒకటిగా లెక్కించదగ్గది. ఇతడు తన ఉన్నతమైన మార్మిక అనుభవాలను వ్యక్తం చేస్తూ, అనేక అభంగా (కీర్తనలు)లను రాశాడు. **అమృతానుభవ, చంగదేవ ప్రషష్ఠి** అనేవి, ఇతని ఇతర రచనలు.

జ్ఞానదేవుడు గురువు పట్ల అత్యంత భక్తి, గౌరవాన్ని ప్రదర్శించాడు. గురు కృపవల్ల భవ సముద్రాన్ని దాటగల శక్తి లభిస్తుందని, గురు దయ వల్ల దుస్సాధ్యమైన దేదీ లేదని తెలిపాడు. గురు శక్తిని, ఘనతను వర్ణించలేమని, సూర్యునికి ప్రకాశాన్ని చేర్చగలమా అంటాడు. ఇట్లాంటి మహోన్నతమైన భావాలు గల జ్ఞానదేవుడు తన గురువైన నివృత్తినాథుని పట్ల ప్రగాఢమైన భక్తి, శ్రద్ధ, పూజ్యతను కనపర్చాడు.

జ్ఞానదేవుని **జ్ఞానేశ్వరి** లో మత రహస్యాల వివరణ, వేదాంత బోధ, కవిత్వం ఏక త్రాటిన నడిచాయి. ఆధ్యాత్మిక విషయాలకు ఈ గ్రంథం గొప్ప ఖని వంటిది. **జ్ఞానేశ్వరి** అవతారిక బట్టి, ఆధ్యాత్మకంగా అతడు నాథ సన్యాసి వర్గానికి చెందినట్లు కన్పడుతుంది. యోగానికి, భక్తికి ప్రాధాన్యత నిచ్చాడు. అయినా, జ్ఞాన దేవుడు అద్వైత భావాన్నే ప్రశంసించాడు.

ఆత్మకు, శరీరానికి గల సంబంధాన్ని జ్ఞానదేవుడు వివరించాడు. ఒక వాక్యం వివిధ అక్షరాల సంకీర్ణమైనట్లు, ఒక దీపం నూనె, వత్తి, అగ్ని సంకీర్ణమైనట్లు, వ్యక్తి శరీరం సైతం **36** మూల పదార్థాలతో కూడుకొన్నదని తెలిపాడు. తూర్పు, పడమరకు ఏవిధంగా తేడా ఉందో, అదే విధంగా ఆత్మకు, శరీరానికి భేదం ఉందంటాడు. సరస్సులో సూర్యుడు ప్రతిబింబించినట్లే, ఆత్మ శరీరంలో ప్రతిబింబిస్తుంది. భగవంతునిపై గల నైష్ఠికమైన ధ్యానం, మాయను అధిగమించే శక్తిని ప్రసాదిస్తుందని తెలిపాడు.

BRAOU

జ్ఞానదేవుడు నైతిక ప్రబోధనలను కూడా చేశాడు. కొన్ని మానవ సుగుణాలను పేర్కొన్నాడు. సద్గుణవంతుడు మరణ బాధ ననుభవిస్తున్నప్పుడు సైతం, తాను చేసిన పుణ్య కార్యాలను చెప్పుకోకుండా, ఒక ఉత్తమ స్త్రీ తన కాళ్లు, చేతులను దాచుకొన్నట్లు దాచుకుంటాడని బోధించాడు. జ్ఞానదేవుని అభిప్రాయానుసారం, యోగి, ఎక్కడ సెలయేటి ప్రశాంతతను భంగపర్చాల్సివస్తుందోననే భయంతో నీటి ఉపరితలంపై కొంగ వివిధంగా నిదానంగా నడుస్తుందో, ఆ విధంగా నడుస్తాడు. బాధను, దుఃఖాన్ని ఓర్చుకొనే శక్తిని, ముక్కునూటిగా పయనించే తత్వాన్ని కల్గి ఉంటాడు. గురువు పట్ల భక్తి, అత్యున్నతమైన సద్గుణమని ప్రబోధించాడు. పవిత్రత అనే సుగుణానికి ప్రాధాన్యత నిచ్చాడు. పవిత్రమైన వ్యక్తి మనస్సు అంతర్గతంగా, బాహ్యంగా, స్వచ్ఛంగా ఉన్న రత్నం వంటిది. స్థిరత్వం అనే మంచి గుణం గల వ్యక్తి, శారీరకంగా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లినప్పటికీ, ఆతని బుద్ధి స్థిరంగా ఉంటుంది. తన్ను తాను అదుపులో ఉంచుకొనగల వ్యక్తి, ఇంద్రియాలకు వశుడు కాడు. మరణించిన వ్యక్తి శరీరాన్ని ఎవ్వరూ కౌగిలించుకోవాలనుకోరు. అట్లే, ఉద్వేగరహితమైన వ్యక్తి విషయ వాంఛలను పట్టించుకోడు. కర్మలను నేను చేస్తున్నాననే భావం లేకుండా చేసేవాడే, నిరహంకారి.

ఆధ్యాత్మిక జ్ఞానానుభవానికి కొంత నిరాశా వాదం ఆవశ్యక మంటాడు. వ్యక్తి జనన మరణ బాధలు, వృద్ధాప్యపు రుగ్మతలు, కష్టాలు రాక ముందే, వాటి గురించి ఆలోచించాలని, మృత్యువు రాకముందే దానికి సంసిద్ధం కావాలంటాడు. వైరాగ్యం గల వ్యక్తి అతిథేయుని గృహంలో ఒక అతిథి జీవించినట్లుగా, తన శరీరంలో జీవిస్తాడు; ఏకాంతాన్ని ప్రేమిస్తాడు. ఈ సుగుణాలన్నింటికీ కిరీటాయమానమైనది భగవత్ భక్తి. జగత్తులో భగవంతునికన్నా మిన్నయైన వస్తువేది లేదంటాడు. భక్తుడు తన శరీరాన్ని, వాక్కును, మనస్సును దైవంపై తలంపులతో నింపాలి.

జ్ఞానదేవుడు దైవాన్ని చేరటానికి నాలుగు మార్గాలను సూచించాడు అవి : జ్ఞాన మార్గం, ధ్యాన మార్గం, కర్మ మార్గం, భక్తి మార్గం. దుఃఖాలు మానవ జీవితపు ముఖ్య లక్షణం. మానవుడు కష్టాల ద్వారా భగవంతుని గాంచాలి. తీవ్రమైన ఉద్వేగం భగవంతుని చేరటానికి ఉపకరిస్తుంది. పాపాత్ములు సైతం భగవద్భక్తి నలవర్చుకొని, సన్యాసులు కావచ్చుననే ఆశను, అందించాడు. మహారాష్ట్రలో భక్తి సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన జ్ఞానదేవుడు, కేవలం భక్తి ద్వారానే భగవంతుని పొందగలమంటాడు.

మార్మిక జీవితంలో పరిపూర్ణతను, కేవలం క్రమంగా పొందగలమంటాడు. భగవంతుని, భక్తుల పరస్పర సంయోగాన్ని గూర్చి అద్భుతంగా ప్రస్తావిస్తూ జ్ఞానదేవుడు, భక్తులు తమ హృదయాలను భగవంతునిలో లీనం చేసి, దైవమే వారి జీవితంగా జీవిస్తారు; దేదీప్యమానమైన ఆ దివ్యశక్తి ప్రభావం వల్ల, సంసర్గ ప్రాప్తిచే కల్గిన సంతోషంతో, భక్తుడు నాట్యమాడతాడు; భగవంతుడు ప్రేమికుడు; భక్తుడు అంతిమ గడియల్లో దైవం దయను పొందుతాడని పేర్కొన్నాడు. **జ్ఞానేశ్వరి** లోని అనేక భాగాల్లో, జ్ఞాన దేవుడు భక్తుడు భగవంతునితో సంయోగం చెందటమే, మార్మిక జీవితానికి పరమోచ్ఛ స్థితి యని వర్ణించాడు.

భాగవత మతానికేకాక, మరాఠీ సాహిత్యానిక్కూడా, జ్ఞానేశ్వరుడు నాయకుడని 17వ శతాబ్దపు కవయిత్రి బహీనాబాయ్ ప్రకటించింది. భక్తి భావాన్ని వేదాంత తత్వంతో సమన్వయపర్చినవాడు, జ్ఞానదేవుడు. మహారాష్ట్రంలో భక్తి ఉద్యమానికి జ్ఞానదేవుడు గురువని, ఫర్కుహర్ పండితుని అభిప్రాయం.

BRAOU

12.2.1.3 : నామదేవుడు - బోధనలు

పండరీపుర భాగవత మతాన్ని ప్రచారం చేసిన వారిలో, నామదేవుడు గొప్ప వ్యక్తి. వయస్సున జ్ఞానేశ్వరుని కంటే పెద్దవాడు. జ్ఞానేశ్వరుని శిష్యుల్లో ముఖ్యుడునరగ్గవాడు దర్జీగ జీవిత మారంభించిన నామదేవుడు, సన్యాస కవీశ్వరునిగా వృద్ధినొందాడు. నామదేవుని కీర్తనలు ప్రజాదరణ పొందాయి. ఒక వేయి కీర్తనలు నేడు లభ్యమౌతున్నాయి. నామదేవునికి దైవంతో నుండిన ప్రత్యక్షానుభవాలు, ఆ దశలో నామదేవునిలో ఉదికిన భావ పరంపర వ్యక్తమౌతాయి.

నామదేవుని **అభంగాల** ద్వారా ఆతడు క్రీ.శ. 1270 లో జన్మించినట్లు కనిపిస్తుంది. అతని తండ్రి దయాశేత, దర్జీ కులస్థుడు. నరసింగ్‌పూర్ నివాసి. **అభంగాల** వల్ల నామదేవుడు తన జీవితపు తొలి రోజుల్లో అన్యాయస్తునిగా జీవించినట్లు తెలుస్తుంది.

నామదేవుని యుగం విఠల సంప్రదాయంతో మారుమ్రోగింది. విఠల సంప్రదాయాన్ని బహుళ వ్యాప్తి గావించటానికి జ్ఞానదేవుడు దీర్ఘ కాలం జీవించ లేదు. అందుచేత, జ్ఞానదేవుడు ప్రారంభించిన భాగవత విఠల సంప్రదాయాన్ని, అతని మరణానంతరం అర్ధ శతాబ్ది దాకా జీవించిన నామదేవుడు కొనసాగించాడు.

నామదేవుని అసంఖ్యాక **అభంగాల్లో** అతని ఆధ్యాత్మిక తత్వ ధోరణులు ప్రస్ఫుటమౌతాయి. ఇతడు భగవన్నామస్మరణకు అధిక ప్రాధాన్యత నిచ్చాడు. దైవ ధ్యానానికి అగ్ర, అల్ప వర్ణాల ప్రసక్తి లేదంటాడు. భగవదన్వేషణ, సంసార జీవితాన్ని సమన్వయం చేయడం కష్టమంటాడు. ఏ మార్గాన్ని అవలంబించినప్పటికీ, సర్వదా మృత్యువును గుర్తుంచుకోవాలని చెబుతాడు. రాతి విగ్రహాలపై నమ్మకాన్ని పెట్టుకోవడం నిష్ప్రయోజనమంటాడు. అటువంటి విగ్రహాలు తురకలచే ముక్కలు చేయబడ్డాయి. నీటిలో విసరి వేయబడ్డాయి. అయినా, అవి ఏడ్వ లేదు. రాతిని పూజిస్తారు. బ్రతికి ఉన్న గొర్రెపోతును బలి యిచ్చి, సోమ యజ్ఞాన్ని చేస్తున్నామని చెప్తారు. ఈ విధమైన మార్గాల ననుసరించడం నిష్ప్రయోజనమంటాడు. భగవన్నామ స్మరణే విలువైన మార్గ మంటాడు.

సన్యాసుల గుణగణాలను ప్రస్తావిస్తూ నామదేవుడు, సమస్త జీవుల్లో దైవాన్ని దర్శించేవాడు, బంగారాన్ని మట్టి పెళ్లతో, సమానంగా చూచేవాడు, హృదయం నుండి కోపాన్ని, వ్యామోహాన్ని తీసివేసినవాడు, శాంతి, క్షమ వంటి మంచి తలంపులకు ఆశ్రయమిచ్చేవాడు, కేవలం భగన్నామాన్నే సంభాషణగా కలవాడే, నిజమైన సన్యాసంటాడు. వృక్షాలకు గౌరవం, అగౌరవం తెలియదు. ఎందుకంటే అవి పూజించే, నరికే వారి పట్ల సమ దృష్టిని కల్గి ఉంటాయి. సన్యాసులు కీర్తిని, అపకీర్తిని సమానంగా చూస్తారు. ఈ విధంగా చూడగల సన్యాసే పారమార్థ స్థితిని చేరుకోగలడు. నామదేవుడు సన్యాసిని ఒక ఆధ్యాత్మిక చాకలి వాడంటాడు. ఆధ్యాత్మిక సబ్బు నుపయోగించి, ప్రశాంతత అనే బండపై ఉతికి, జ్ఞానమనే నదిలో కడిగి, పాపమనే మరకలను తీసివేస్తాడు. భగవంతుని స్మరించగానే, అతడు మనకు సన్నిహితంగా ఉంటాడు. భగవన్నామ ఉచ్చారణానందంలో ఆకలి, దప్పికలు మర్చిపోవాలి. భగవంతుడెప్పుడూ తన భక్తునితో ఉంటాడు. నామదేవుడు తన హృదయం భగవదనుభవంతో నిండిపోయి, తానే భగవంతుడని అనుకొనేవాడని తెలిపాడు. ఇతని కీర్తనల్లో సామాజిక స్పృహ కనిపిస్తుంది. ముస్లిం దండయాత్ర మూలంగా దక్కన్‌లో ఏర్పడ్డ పరిస్థితులను తెలియపర్చాడు.

నామదేవుని శిష్యులు వేల సంఖ్యలో నుండిరి. వారిలో పెక్కురు కీర్తనలను రచించారు. ఈ శిష్యుల్లో గోరా (కుమ్మరి), నరహరి (కంసాలి), ఛోఖా (అస్పృశ్యుడు), సేన (మంగలి), సంవత (తోటమాలి), జానాబాయి (సేవిక-స్త్రీ), ఇత్యాది కులాల వారుండిరి. జానాబాయి నామదేవుని గృహంలో సేవలు చేస్తూ, భగవంతుని స్తుతిస్తూ, పాటలు పాడుతూ జీవించింది.

BRAOU

12.2.1.4 : ఏకనాథుడు - బోధనలు

నామదేవుని తర్వాత రెండు శతాబ్దాల వరకు భాగవత మత సన్యాసుల గూర్చి తెలియరాదు. దక్షిణ భారతదేశం లోకి తురుష్కుల రాక ఈ ఉద్యమానికి విఘాతాన్ని కల్గించింది. పండరీపూర్ లోని దేవాలయం నాశనం చేయబడింది. అయితే, ఉద్యమ స్ఫూర్తి, జీవం మాత్రం చనిపోలేదు. ఏకనాథుడు (క్రీ.శ. 1533-99) భాగవత మత సంప్రదాయాన్ని పునరుద్ధరించాడు.

పైఠాన్‌లో ప్రముఖ బ్రాహ్మణ సన్యాస కుటుంబంలో ఏకనాథుడు జన్మించాడు. ఇతని తండ్రి సూర్య నారాయణ. తల్లి రుక్మిణీబాయి. బాల్యం లోనే తల్లిదండ్రులు మరణించారు. అందువల్ల, ఏకనాథుని తాత, వాయునమ్మ పెంచారు. నిదాన స్వభావం కల్గి, చిన్ననాటి నుండి దైవ భక్తిని అలవర్చుకొన్నాడు. తీక్ష్ణమైన బుద్ధి కల్గి, సన్యాసుల జీవిత చరిత్రలు, పురాణ గాథలను చదవడం ఇష్టపడేవాడు.

జనార్దన స్వామి క్రీ.శ. (1504-1575) ఏకనాథుని ఆధ్యాత్మిక గురువు. జ్ఞానదేవునికి తన గురువు నివృత్తినాథుని పట్ల గల భక్తి, ఏకనాథునికి ఆతని గురువైన జనార్దన స్వామి పట్ల కలదు. పరిశుద్ధం గావించబడ్డ తన మనస్సులో మొదటి స్థానాన్ని తన గురువుకు సమర్పించానని చెప్పాడు. గురువు ప్రోత్సాహంతో అతడు ఆధ్యాత్మిక రచనలను ప్రారంభించాడు. గురువు ఆజ్ఞానుసారం మరాఠి భాషలో **చతుశ్లోకీ భాగవత** మనే వ్యాఖ్యానాన్ని రాశాడు. ఇది అతని మొదటి గ్రంథం. భాగవత పదకొండో అధ్యాయంపై వ్యాఖ్యానం, **రుక్మిణీ స్వయంవరం, భావార్థ రామాయణం, హారుడలు,** లేదా జానపద గేయాలు, ఇతని ఇతర రచనలు. కాల గమనంలో అనేక ప్రక్షిప్త పదాల చేరిక వల్ల, జ్ఞానదేవుని **జ్ఞానేశ్వరి** భ్రష్టుపట్టింది. ఒక పండితుడిగా అతడు విశ్వసనీయమైన **జ్ఞానేశ్వరి** ప్రతిని ప్రచురించి, తన ప్రజలకు మరాఠీ గీతను తిరిగి అందించాడు.

BRAOU

భక్తి ఉద్యమాన్ని పునరుద్ధరించిన ఏకనాథుడు పశ్చాత్తాపాన్ని పొందనిదే భగవంతుని పొందలేమని బోధించాడు. పశ్చాత్తాపమే పారవశ్యానికి ముఖ్య కారకం. భగవంతునిలో అపనమ్మకం అనేక దుర్గుణాలకు కారణం. ఇది గర్వాన్ని పెంపొందిస్తుంది. దుర్గుణాలకు మకుటాయ మానం దైవ అవిశ్వాసమని చెప్పవచ్చుంటాడు. సమస్త జీవుల్లోని దివ్య స్వభావాన్ని గుర్తించడమే భక్తి అంటాడు. భగవంతుని గుర్తుంచుకోవడం ఆతన్ని ఇష్టపడటమని మర్చిపోవడం, జీవిత భ్రాంతియని తెలిపాడు. కేవలం భగవన్నామాన్ని ఉచ్చరించటమే భక్తి అంటాడు. మాసిపోయే వస్తువులన్నింటిలోకి, భగవన్నామ మొక్కటే అనశ్వరమైంది. గతాన్ని, వ్రస్తుతాన్ని, భవిష్యత్తును తెలుసుకోవచ్చు; సూర్యుడు అస్తమించకుండా చేయవచ్చు; సముద్రాన్ని సులభంగా దాటవచ్చు; కాని, నిజమైన సన్యాసిని కలుసుకోవడం చాల దుర్లభమైన విషయమంటాడు.

ఏకనాథుని మార్మికానుభవం మహోన్నతమైంది. భగవత్ సాక్షాత్కార సమయంలో వెంట్రుకలు నిక్కపొడుచుకుంటాయి. శరీరం చెమర్చటం ప్రారంభిస్తుంది; శరీరం వణుకుతుంది; కన్నీటి ధారలు కారుతాయి; హృదయం ఆనందంతో నిండుతుంది; కంఠం గద్గదమౌతుంది; సుదీర్ఘమైన ఉచ్ఛ్వాస నిస్వాసలుంటాయని ఏకనాథుడు తెలిపాడు.

వేదాంతపర అద్వైత ప్రబోధకుడైన శంకరుని ప్రభావం ఏకనాథునిపై కనపడుతుంది. ఏకనాథుడు అద్వైతాన్ని ప్రబోధించాడు. బ్రహ్మ సత్యం, జగత్తు భ్రాంతి అంటాడు. జీవాత్మ, పరమాత్మ ఒక్కటే. వీరిరువురి మధ్య తేడాకు తావు లేదు. ఒక వ్యక్తి తన ప్రతిబింబాన్ని అద్దంలో చూచుకొన్నప్పుడు

రెండుగా కనిపిస్తాడు. అయితే, యదార్థంలో అతడు ఒక్కడే. అదే విధంగా, జీవుడు, దేవుడు వేరుగా కనిపించినట్పటికీ, ఒక్కటే అంటాడు.

దివ్యానందం పొందాలని ఆశించేవారికి, భాగవత గ్రంధం ఒక చక్కని మార్గదర్శకం. ఆధ్యాత్మిక జీవితానికి మొదట బాహ్య, అంతర్గత పవిత్రత అవశ్యకం. దుష్ట కోరికల కలయికతో, మనస్సు అపవిత్రమౌతుంది. కొలిమిలో పరిశుద్ధమైన బంగారం దేదీప్యమానంగా ప్రకాశించినట్లు, గురువు ప్రబోధలచే స్థిరంగా ధ్యానించే వాని మనస్సు పరిశుద్ధమై, ఆధ్యాత్మిక ప్రకాశంతో వెలుగొందుతుంది.

ఏకనాథుడు భాగవత మతానికి అధిక సేవలొనర్చినాడు. సంస్థల, మఠాల, ప్రపంచ పరిత్యాగ ప్రసక్తి లేకుండా, తీవ్రమైన మత జీవితాన్ని కొనసాగించే పద్ధతిని, ఇతడు నూతనంగా కల్పించాడు. ఏకనాథుడు గృహస్థుడు. ఒక వైపు తన వృత్తికి న్యాయం చేకూరుస్తూ, మరో వైపు రాత ప్రతులతో తన జీవితాన్ని క్రమబద్ధీకరించుకొన్న గొప్ప మార్మిక వాది. గురువు జనార్దనుని కృప వల్ల తాను భాగవతపు పదకొండో స్కందంపై బృహత్ వ్యాఖ్యానాన్ని రాయడం చేపట్టి, ముగించగల్గానని ఏకనాథుడు నిజంగా విశ్వసించాడు.

12.2.1.5 : తుకారామ్ - బోధనలు

మధ్యయుగ భారతదేశంలో గొప్ప భక్తి సన్యాసి తుకారామ్ (క్రీ.శ. 1598-1650). ఇతడు పూనా సమీపం లోని దేహూ గ్రామంలో జన్మించాడు. ధాన్యపు వర్తకుల కుటుంబంలో జన్మించిన అతనికి, భక్తి మార్గంలో పయనించటానికా వృత్తి గొప్ప ప్రతిబంధకమైంది. శివాజీ, రామదాసులకు సమకాలీనుడైన తుకారామ్, మరాఠీ భాషలో మధురమైన వేల **అభంగా**లను రాశాడు. అతని **అభంగా**ల్లో మానవ జీవితం ఏఏ దశలు దాటి, అనుభవాలు చేరి, తుదకు ముక్తిని పొందుతుందో వివరించబడ్డది. అతని **అభంగా**ల్లో మానవత్వ విలువలు ప్రతిబింబిస్తాయి. ఇవి భక్తి పూరితమై, వార్కరీ యాత్రికులకు అత్యంత ప్రియమైనవి. దైవ ప్రేమలో లీనమై జీవించిన మార్మిక వాది తుకారామ్. భగవత్ దర్శనార్థమై ఇతనిలో గల తీవ్రమైన వాంఛ తరచుగా తీరుతుండేది. ఆ సమయంలో ఆతని మనస్సు, ఇంద్రియాలు పూర్తిగా పారవశ్యంతో నిండిపోయేవి.

ఒక సారి సంభవించిన కరువులో ఆర్థికంగా దివాలా తీసిన తుకారామ్‌కు, జీవిత మంటే విరక్తి కల్గింది. ఆ కష్టకాలంలో జ్ఞానదేవుని, నామదేవుని, ఏకనాథుని రచనలను అధ్యయనం చేసి, ఏకాంతంలో భగవంతుని ధ్యానించడం ప్రారంభించాడు. విఠలుడు, నామదేవుడు ఇతని స్వప్నంలో కనిపించి, వంద కోట్ల **అభంగా**లను రాయమని ఆజ్ఞాపించారు. అసూయాపరుడైన రామేశ్వరభట్టు తుకారామ్ **అభంగా**లను ఇంద్రాయణి నదిలో పారవేశాడు. పదమూడు రోజుల ఉపవాస దీక్షానంతరం అతనికి దైవ దర్శనం సంప్రాప్తించింది. అద్భుతంగా దైవ కృప వల్ల **అభంగా**లను తిరిగి పొందాడు. తర్వాత రామేశ్వరభట్టు అతనికి విధేయుడైన శిష్యుడయ్యాడు.

మహారాష్ట్రలో వివిధ ప్రాంత ప్రజలు అనేక విధాలుగా తుకారామ్‌ను పరీక్షించారు. కాని, అతడు వాటికి చలించలేదు. శివాజీ చక్రవర్తి పంపిన విలువైన కానుకలను తిరస్కరించాడు. అతని ఆంతరంగిక జీవితం, భగవదర్శనం కోసం అతడు సల్పిన హృదయపూర్వక ప్రయత్నాలు, సర్వేశ్వరుని పొందటానికి అనుభవించిన బాధలు, అన్నీ మార్మిక జీవితపు ప్రముఖ దశలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

BRAOU

ఒక ఆధ్యాత్మిక సాధకునిగా, తుకారామ్ ఉద్దేశపూర్వకంగా బాధలను ఇవ్వమని భగవంతుని వేడుకొన్నాడు. బాధలు దైవ సాన్నిధ్యానికి తీసుకువెళ్తాయని అతని నమ్మకం. "గృహ రహితంగా, సంపద రహితంగా, పుత్ర రహితంగా నన్ను చేస్తే, నిన్ను నేను గుర్తించుకోగలనని" తుకారామ్ భగవంతుని ప్రాధేయపడ్డాడు. ప్రగతి శీలక మార్మిక వాదుల (Progressive mystics) వలె, ఇతడు కూడా తన తప్పులను తెలుసుకోవడంలో జాగరూకుడై ఉండేవాడు. ప్రజలు అతన్ని గొప్ప నాయకుడని పొగడినపుడు, ఆ భ్రాంతి నుండి కాపాడమని దైవాన్ని ప్రార్థించాడు. మానవుడు తన ప్రయత్నాల ద్వారా సాధించలేనిది భగవత్ కృపచే సాధించగలనందున, తుకారామ్ దైవ దయ కోసం ప్రార్థించాడు. దైవదర్శనార్థం నానాటికి తుకారామ్ మానసిక వ్యధ ద్విగుణీకృతమైంది. ఆతని హృదయ ఆక్రందనను భగవంతుడు విన్నాడు. ఆకస్మికంగా ఆతనికి దైవదర్శనమైంది. అనంతమైన ఆనందం లభించి, పారవశ్యం పొందాడు. తన జీవిత లక్ష్యాన్ని సిద్ధింప చేసుకొన్న పిమ్మట, లోక కళ్యాణం కోసం జీవించాడు. మతాన్ని ప్రచారం చేయడమే కర్తవ్యంగా పెట్టుకొన్నాడు.

తుకారామ్ అభిప్రాయానుసారం, నిర్విరామంగా భగవన్నామాన్ని పునరుక్తం చేయడమే, భగవత్ సాక్షాత్కారానికి మార్గం. దీని వల్ల, మనస్సు శాంతింపబడుతుంది. జిహ్వా అమృత ధారలను అనుభవిస్తుంది. దైవ సాక్షాత్కారానికి కీర్తనలు ఒక మార్గమంటాడు. భగవంతుని వైపు పయనించే నది వంటివి కీర్తనలు. గానానికుండే శక్తి వర్ణనాతీత మంటాడు. ప్రేమ ద్వారా భగవంతుని చేరడం సాధ్యం. భగవత్ సాక్షాత్కారానికి అన్ని వర్ణాల వారికి అర్హత ఉంది; ఏ కులానికి ప్రాముఖ్యత లేడంటాడు. భగవంతునిలో ఐక్యం కావడం కంటే, ఆతని సేవించడం కోసం మరల జన్మించడం పరమోత్కృష్టమంటాడు. సన్యాసులు సర్వేశ్వరుని తమ జీవిత సర్వస్వంగా మలచుకొన్నారు. అందువల్ల, దైవం వారిని అన్ని రకాలుగా రక్షిస్తుంది. అన్నింటిలో దేవుడున్నాడు, దేవునిలో అన్నీ వున్నాయని ప్రబోధించాడు. గొప్ప తనం కన్నా, తక్కువ తనమే వాంఛనీయమంటాడు. వరదకు పెద్ద వృక్షాలు కూలిపోతాయి. చిన్న గడ్డి మొక్కలు నిలద్రొక్కుకుంటాయి. ఈ విధంగా తుకారామ్ విఠల భాగవత మతాన్ని ప్రబోధించాడు.

BRAOU

12.2.1.6 : రామదాసు - బోధనలు

రామదాసు (క్రీ.శ. 1608-81) తన ఏడు సంవత్సరాల ప్రాయం లోనే తండ్రిని కోల్పోయాడు. పన్నెండేళ్ల వయస్సులో దైవాన్వేషణార్థం ఇల్లు విడిచి పారిపోయాడు. నాసిక్ సమీపం లోని తక్ళి (Takli) వద్ద పన్నెండు సంవత్సరాలు తపస్సు చేసి, భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. భారతదేశ మంతటా మరో పన్నెండు సంవత్సరాలు సంచరించి, చివరకు కృష్ణా నదీ తీరం లోని చఫల్ (Chaphal) వద్ద స్థిర నివాస మేర్పర్చుకొని, అక్కడే ఒక దేవాలయాన్ని శ్రీరాముడికి నిర్మించాడు.

మహారాష్ట్రలో భక్తి సన్యాసుల్లో చివరి వాడైన రామదాసు, అనేక విషయాల్లో తన ముందు వారి కన్నా భిన్నమైనవాడు. ఇతని ముఖ్య రచన **దశబోధ**. అనేక సంవత్సరాలు రామదాసు గావించిన రచనలు ఇచ్చిన సందేశాల సంకలనమే, ఈ గ్రంథం. ఈ గ్రంథంలో పేర్కొన్న విషయాల్లో, క్రొత్తదనం ప్రస్ఫుటమౌతుంది. అందులో అతడు కేవలం మత ధర్మ వచనం చేసేవాడుగానేకాక, ఇస్లాం దాడుల వల్ల దిగజారిపోయిన సామాజిక పరిస్థితిని ముచ్చటించిన ఒక సంస్కర్తగా కూడా, కనిపిస్తాడు. ఇతనిలో భక్తి తత్వం, క్రియాశీలత, రెండూ సన్నిహితంగా అల్లుకొని ఉన్నాయి. తన పూర్వీకుల కన్నా రామదాసు సమాజం గురించి ఎక్కువగా పట్టించుకొన్నాడు. అంతేకాక, ఇతని ముందువారు తమ భక్తిని పండరీపూర్ విఠలునిపై కేంద్రీకరించగా, ఇతడు రాముని పూజించాడు.

శివాజీకి ఆధ్యాత్మిక గురువు రామదాసు. అయితే శివాజీ రాజకీయ జీవితంపై రామదాసు కనపర్చిన ప్రభావాన్ని గూర్చి, చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి అయితే, ఇద్దరూ పరస్పరం ప్రభావిత మొనర్చుకున్నారన్నది యదార్థం. అయితే, దీని అర్థం రామదాసు జీవితంలో, రచనల్లో రాజకీయాలు ప్రముఖ పాత్ర వహించాయని కాదు. జల్లీ (Jolly) అనే ప్రభృతుడు సన్యాసులపై సమకాలీన భౌతిక, సామాజిక పరిస్థితుల ప్రభావం కొంత మేరకు ఉంటుందని సూచించాడు. రామదాసు రాజకీయ సంక్షోభ కాలంలో జన్మించినందువల్ల, ప్రాక్షికంగా ఆ పరిస్థితుల ప్రభావానికి లోనైనాడు. కాని, తన జీవితపు మొదటి ప్రాధాన్యతను దైవ సాక్షాత్కారానికిచ్చి, ద్వితీయ ప్రాముఖ్యతను రాజకీయాల కివ్వడం జరిగింది. రామదాసు క్రియాశీల మనస్తత్వాన్ని కల్గి, తన మత శాఖను ఒక పద్ధతిలో నిర్వహించాడు. మహారాష్ట్ర మంతటా మఠాలను స్థాపించి, వాటిని తన ఆధ్యాత్మిక, ఆచరణాత్మక కార్యక్రమాలకు కేంద్రంగా రూపొందించాడు. ఇతడు రచించిన **దశబోధ** ఒక కళా ఖండం. వివిధ విజ్ఞాన శాస్త్రాలు, కళలలో తనకు గల విస్తృతమైన జ్ఞానాన్ని సమ్మేళనంచేసి, వాటిని ఆధ్యాత్మిక జీవితంతో సంశ్లేషించాడు. ఇతడు కూడా అనేక **అభంగాలను** రాశాడు. ఇతర రచనలను గావించాడు. ఈ రచనలన్నీ భగవదాన్వేషణ, జీవితం పట్ల ప్రగాఢ ప్రేమను ప్రేరేపిస్తాయి.

దశబోధలో రామదాసు శివాజీకి సలహాల నందించాడు. "వస్త్రాలు, ఆభరణాలతో కాక, సుని శితత్వం, వివేచనతో తన శరీరాన్ని అలంకరించుకోమని" రామదాసు శివాజీకి ప్రబోధించాడు. మహమ్మదీయులు తమ నిరంకుశ పాలనను భారతదేశ మంతా వ్యాప్తిచేస్తున్నారని, శివాజీ సర్వదా అప్రమత్తుడై ఉండాలని తెలిపాడు. సమకాలీన బ్రాహ్మణుల దయనీయ స్థితిని గుర్తించిన రామదాసు, హిందూ మతాన్ని తిరిగి చైతన్యవంతం చేయాలనుకొన్నాడు.

శ్రీరాముడు ఆతని ఆరాధ్య దైవమని, రఘురాముడు దేవతలను వారి కడగండ్ల నుండి కాపాడిన గొప్ప దైవమని పేర్కొన్నాడు. భగవంతుని తెలుసుకోవడంలో, దేవుని శాశ్వత రూపాన్ని గ్రాహ్యం చేసుకోవడంలో, అవాస్తవికత నుండి వాస్తవికతను గుర్తించడంలో, నిజమైన జ్ఞాన ముందంటాడు. దైవం అంతరాత్మతో సరిపోలినదిగా పరిగణించి, ఎవరు అంతర్ముఖులౌతారో వారు రక్షించబడతారని, బాహ్యోన్ముఖులైనవారు దుర్గతిని పొందారని తెలిపాడు. శాశ్వతానందాన్ని పొందగోరువారు దైవాన్ని అనుసరించాలి. గురువు లేకుండా ఏ రకమైన సాధన చేసినా అది నిష్ప్రయోజనమని, దైవం కన్నా గురువు గొప్పవాడని వక్కాణించాడు. ఆధ్యాత్మిక పురోభివృద్ధికి శ్రవణం ఆవశ్యకమైంది. అది భక్తిని కర్గిస్తూ, మనస్సును పవిత్రం చేస్తుంది. శ్రవణంతో పాటు, కీర్తన కూడా ఆధ్యాత్మికతకు ఒక మార్గ మంటాడు. మార్మిక యదార్థ (Mystic Reality)మే జీవితానికి ఉపశమన మంటాడు. ఆదర్శవంతుడైన సన్యాసి సమస్త జనులను సంతోష పెడతాడేతప్ప, ఎవ్వరినీ బాధించడు. కార్యకారియైన సన్యాసి దైవ భావంతో ప్రపంచాన్ని నింపాలంటాడు.

ఈ విధంగా, పైన పేర్కొన్నట్లు, మధ్యయుగ దక్కన్, దక్షిణ భారత దేశంలో భక్తి ప్రధానమైన భాగవత మతం బహుళ వ్యాప్తి చెంది, సాంస్కృతికాభివృద్ధికి గణనీయంగా తోడ్పడింది. ఇపుడు మనం మధ్యయుగపు మరో మత శాఖైన నాథ మతం గూర్చి పరిశీలిద్దాం.

12.2.2 : నాథ మతం

గూఢమైన మతాన్ని నమ్మిన, లేదా వర్తుల స్తంభాకారం (Cylindrical) గల పెద్ద చెవి పోగులను ధరించి, హఠ యోగాన్ని అభ్యాసం చేసే యోగ సన్యాసులు, ఉత్తర, మధ్య, పశ్చిమ భారతదేశంలో

BRAOU

ప్రచారం చేశారు. ఇదే నాథ మతంగా పిలవబడింది. 'నాథ' అనే పదం తొమ్మిది సాంప్రదాయిక అధిపతుల పేర్ల నుండి తీసుకోబడింది. ఈ అధిపతుల పేర్లు 'నాథ' అంటే అధిపతి, ప్రభు (master, Lord) అనే మాటతో ముగుస్తుంది. మూల గ్రంథాలు (Texts) ఈ తొమ్మిది పేర్ల జాబితాను ఒప్పుకోవు. నాథులందరూ యోగ శిక్షణ ద్వారా వారి శరీరాలను నాశన రహితమైన ఆధ్యాత్మిక పదార్థాలుగా మార్చారు. వీరు హిమాలయాల్లో ఉప దేవతలుగా (demi-gods) నివసిస్తారని ప్రజా నమ్మకం. ఈ తొమ్మిది నాథులు చాల విషయాల్లో 84 మహా సిద్ధులను పోలి ఉంటారు. ఈ మహాసిద్ధుల పేర్లు ఇటు బౌద్ధం, అటు హిందూ సాంప్రదాయం లోనూ కనిపిస్తాయి.

నాథ మతోద్యమకారులు అశాశ్వత దేహాలను వీడి, శాశ్వతమైన, నశించని దైవిక శరీరాన్ని పొందటానికి కృషి చేశారు. ఈ నాథ శాఖ బౌద్ధం, శైవం, హఠ యోగ సమ్మేళనం వల్ల ఏర్పడింది. ఈ నాథ శాఖ ముఖ్య లక్ష్యం సహజత్వాన్ని సంపాదించటమే. సహజత్వమనగా ద్వంద్వాలకు చలించకుండా ఉండుట. ఇది కాయ సాధన ద్వారా, సాధించబడుతుంది. వీర్యం, ఉచ్ఛ్వాస నిశ్వాస, ఆలోచనలను కఠినంగా నిగ్రహించుకోవడం వల్ల, కాయ సాధన సిద్ధిస్తుంది. అనుభవం కల గురువు బోధన దీనికి ఆవశ్యకం. లభించినటువంటి సాక్ష్యాధారాల బట్టి, నాథ మతావిర్భావం ఉత్తర, ఈశాన్య బెంగాల్ ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతం నుండి నాథ మతం ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. అయితే, నాథ మథం బెంగాల్‌లో సమసిపోయి, దానికి సంబంధించిన గాథలు నేటికీ, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, సింధ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ప్రచారంలో ఉన్నందున, దీని మూల పురుషులు బెంగాల్‌కు సంబంధించిన వారలని తెలుస్తుంది. శైవ మతమే నాథ మతమని సర్వసాధారణంగా నమ్మబడింది. రుద్రాక్షమాల వాడకం, నుదుటన మూడు విభూతి రేఖలను (tripundra) పెట్టుకోవడం, పై విషయాన్ని సమర్థిస్తుంది. త్రిశూల వాడకం, శివరాత్రి వేడుక జరుపుకోవడం కూడా, శైవంతో నాథ మతానికి గల సంబంధాన్ని విదితం చేస్తుంది. పశ్చిమ భారతంలో ప్రేళ్ళూనిన వైష్ణవ మత సంపర్కం, నేపాల్, తూర్పు భారత దేశంలో బౌద్ధ మత సంబంధం, కొన్ని వివిక్త ప్రాంతాల్లో జైన, ఇస్లాం మతాల తాకిడి, విస్తృతంగా వ్యాప్తిచెందిన నాథ మతాన్ని క్లిష్టం చేశాయి.

BRAOU

నాథ మత సంప్రదాయం ప్రకారం, సృష్టి ప్రారంభాన్ని గూర్చి చెప్పిన కథ, ఋగ్వేదంలో సృష్టిని తెలిపే శ్లోకాలతో, **మను సంహిత** ప్రారంభ వాక్యాలతో, గమనార్హమైన పోలికను కల్గి ఉంది. మూల దైవమైన (Primal God) ఆది నాథుడు ఒక పొదిగిన గుడ్డు నుండి ఉద్భవించాడు. ఆ గుడ్డు గుల్లలు విశ్వానికి ఎగువ, దిగువ హద్దులుగా రూపొందాయి. ఆది నాథుని చెమట నుండి ఆతని భార్య కౌతకా ('మనసా' అని కూడా పిలుస్తారు) జన్మించింది. ఆది నాథునితో సంపర్కం లేకుండానే, ఆమె బ్రహ్మ, విష్ణు, శివునికి జన్మనిచ్చింది. ఆది నాథుని మరణానంతరం అతని శరీరాన్ని ముగ్గురు కుమారులు దహనం చేశారు. ఆ బూడిద నుండి నాథ సంప్రదాయపు ఐదుగురు గొప్ప సన్యాసులు పుట్టారు. వీరే ఆది సిద్ధులుగా వ్యవహరించ బడ్డారు. వారు-మీనా నాథ, గోరక్షనాథ, హాదిపా, కానుపా, చౌరంగినాథ.

శివుడు తన భార్య కౌతకా (నేడు గౌరిగా పిలవబడుతున్న) కు మహత్తరమైన జ్ఞానాన్ని ఉపదేశిస్తుం డగా, మీనా నాథుడు మత్స్య వేషం దాల్చి విన్నాడు. అందువల్ల, మీనానాథుడు మత్స్యేంద్రనాథునిగా వ్యవహరించబడ్డాడు. మహమ్మదీయుల దృష్టిలో ఇతడు ఒక పీర్. జలందరి, లేదా హాదిపా **వజ్రయోగిని-సాధన** గ్రంథం రాసినట్లు చెప్పబడింది. గోరక్ష నాథుని గోరక్‌నాథ్ అంటారు. ఇతని సంప్రదాయానికి ముఖ్య కేంద్రం గోరక్‌పూర్ లోని గోరక్‌నాథ్ దేవాలయం. అక్కడి యోగులు పగులు రంధ్రం గల

చెవులకు కొమ్ములతో తయారైన పోగులను ధరించారు. నలుపు రంగు ఉన్ని దారాన్ని వేసుకొన్నారు. దీన్ని సెలి (Seli) అంటారు. దీనికి కొమ్ముతో తయారైన ఊలను కట్టేవారు. మహారాష్ట్రలో వానికెక్కిన సన్యాసి జ్ఞానదేవుడు, నివృత్తినాథుని సోదరుడు. నివృత్తి నాథుని గురువు, గహని నాథుడు. గహని నాథుని గురువు, గోరక్ష నాథుడు. ఇతడు క్రీ.శ. 1350కు పూర్వం వర్ధిల్లాడు.

'యోగి సంప్రదాయ నిష్కృతి' అనే గ్రంథం ప్రకారం, నవ నారాయణులు నవ నాథులుగా అవతరించారు. వారి పేర్లు క్రింద ఇవ్వబడ్డాయి.

	నవ నారాయణులు	-	నవ నాథులు
	(9 Narayanas)		(Incarnated as)
1.	కవి నారాయణ	-	మత్స్యేంద్రనాథ్
2.	కరభాజన్ నారాయణ	-	గహినీ నాథ్
3.	అంతరిక్ష నారాయణ	-	జ్వలేందర్ నాథ్
4.	ప్రబుద్ధ నారాయణ	-	కానిపానాథ్
5.	అవిర్ హోత్ర నారాయణ	-	నాగనాథ్
6.	పిప్పలాయన నారాయణ	-	చర్పటనాథ్
7.	చమస నారాయణ	-	రేవనాథ్
8.	హరి నారాయణ	-	భర్తృనాథ్
9.	ద్రుమిల నారాయణ	-	గోపీ చంద్రనాథ్

'గోరక్ష సిద్ధాంత సంగ్రహ' అనే గ్రంథంలో నవ నాథులకు సంబంధించిన రెండు జాబితాలు లభ్యమౌతున్నాయి. ఒక జాబితా ప్రకారం ఆదినాథ్, మత్స్యేంద్రనాథ్, ఉదయ్‌నాథ్, దండనాథ్, సత్యనాథ్, సంతోష్‌నాథ్, కూర్మనాథ్, భవనార్జినాథ్, గోరక్షనాథ్‌లు నవ నాథులుగా చెప్పబడ్డారు. రెండో జాబితాలో గోరక్షనాథ్, జగన్నాథ్, జలంధర్‌నాథ్, నాగార్జున, సహస్రార్జున్, దత్తాత్రేయ, దేవదత్, జడభరత్, మత్స్యేంద్రనాథ్‌లు నవ నాథులుగా పేర్కొబడ్డారు. తూర్పు బెంగాల్ నుండి సర్‌హపా అనే అతడు 8వ శతాబ్దంలో మహారాష్ట్రకు వచ్చి, నాథ మతాన్ని ప్రచారం చేశాడు. చోలి క్‌నాథునిది గోరక్షనాథుని సంప్రదాయం. ఇతడు యోగ సాధన కన్నా తాంత్రిక విద్యకు ప్రాముఖ్యత నిచ్చాడు. ఇతడు గోరక్ష నాథుని (1050 - 1100) కాలానికి చెందినవాడు. చర్‌పటి నాథుని శిష్యుల్లో పార్వతి నాథుని పేరు ప్రస్తుటంగా కనిపిస్తుంది. ఆనంద భైరవ, సురానంద, కాకచండీ, విలేశై, కపాలి అనే పేర్లు, నాథ సిద్ధుల జాబితాలో కన్పిస్తాయి. ఈ సిద్ధ పురుషులు ప్రధానంగా శైవులు, ఆది నాథుని శిష్యులు.

నాథ మతంలో స్త్రీలు కూడా పురుషులతో సమానంగా పాత్రను పోషించారు. స్త్రీలలో విమలాదేవి ముఖ్యురాలు. ఆమె గోరక్షనాథుని శిష్యురాలు, గొప్ప తాంత్రికురాలు. ఈమెను ఆయీనాథ్ (ఆయీ అంటే అమ్మ) అంటారు. ఆయీనాథ్‌ను అనేక మంది స్త్రీలు అనుసరించారు.

నాథ మతానికి చెందిన హరినాథ్‌కు ఆదినాథుని సాక్షాత్కారం అంబానగర్ గ్రామం లోని వైన గంగ నదీ తీరాన లభించింది. మత్స్యేంద్ర, గోరక్ష సంప్రదాయానికి చెందిన సదానంద్ మాహూర్

BRAOU

ప్రాంతంలో నాథ, దత్త మతాలకు అపార సేవలొనర్చినాడు. హరినాథ్ గొప్ప శైవ భక్తుడు. ఇతని పరంపరకు చెందిననాడు ముకుందరాజ్. శంకర భగవత్పాదుని అద్వైత సిద్ధాంత వైశిష్ట్యాన్ని తన గ్రంథమైన **'వివేక సింధు'**లో ముకుందరాజ్ పేర్కొన్నాడు. మరట్వాడ ప్రాంతంలో అందరి నాథుడు కీర్తికెక్కినవాడు. హఠ యోగంలో ప్రావీణ్యతను సంపాదించాడు. పెక్కు మంది జైన మునులను హఠ యోగంలో ఓడించాడు. లీలా చరిత్రలో విశ్వనాథ జోగి పేరు కనిపిస్తుంది. రాగిని బంగారంగా మార్చే అద్భుత శక్తి ఇతనికి ఉందని నమ్మేవారు.

నాగార్జున, నాగ్‌నాథ్, గహినీనాథ్‌లు, నాథ మతాన్ని బాగా ప్రచారం చేశారు. నాగార్జున షోలాపూర్, ఉస్మానాబాద్ ప్రాంతాల్లో నాథ మతాన్ని వ్యాప్తి గావించాడు. గహినీ నాథుడు నివృత్తి నాథుని గురువు. చాంగ్‌దేవ్ పటేశ్ యోగ మార్గానికి ప్రాముఖ్యత నిచ్చిన భర్తృహరి అనుచరుడు. గహని నాథుని వలె అమర్‌నాథ్ బ్రహ్మగిరిలో జీవించాడు. ఇతని గ్రంథం **'గోరక్ష అమర్ సంవాద్'** మరాఠీ భాషలో రచించబడింది. నాథ మతానికి చెందిన ప్రబోధలు ఈ గ్రంథంలో చోటుచేసుకొన్నాయి. గహినీ, అమర్‌నాథ్‌లతోపాటు, మత్స్యేంద్రనాథ్, సత్యకళానాథ్, గుప్తనాథ్ బ్రహ్మగిరిలో నివసించారు. అందువల్ల బ్రహ్మగిరి, నాసిక్, సప్తశృంగి నాథ మతానికి కేంద్రాలైనాయి. రఘునాథ్, ముకుందరాజ్‌లు విదర్భ నుండి మరట్వాడ వరకు, ఆదినాథ్ -- హరినాథ్ ఒక్కరే అనే విచారాన్ని ప్రచారం చేశారు. ఈ సమయంలో మత్స్యేంద్ర, గోరక్షనాథులు విదర్భలో ఉన్నారు.

గహినీ నాథుని కాలంలో నాథ సిద్ధ పురుషులు పెక్కండ్రు కలరు. వీరు మహారాష్ట్ర మంతటా నాథ మతాన్ని వ్యాప్తి చేశారు. వీరిలో కొంచరి వివరాలు లీలా చరిత్రలో కన్పిస్తాయి. గహినీ నాథుడు శ్రీకృష్ణ నామ స్మరణ, సంకీర్తనాన్ని ప్రచారం చేశాడు. అన్ని యజ్ఞాల లోకి జప యజ్ఞం ముఖ్యమంటాడు. నివృత్తి నాథుడు శ్రీకృష్ణ భక్తి వల్ల ముక్తి కల్గుతుందన్నాడు. ఈ విచారాన్ని గోరక్ష, గహినీ నాథుల నుండి పొందినామనన్నాడు. విఠలుని శిరస్సుపై శివలింగ ముంది. విఠలుని మరో పేరు పాండురంగడు. ఇది శివుని పేరు కూడా. అందువల్ల హరిహర అభేదాన్ని వీరు ప్రచారం చేశారు. వార్కరీ (విఠల) సంప్రదాయాన్ని వీరు అంగీకరించారు. గహినీ నాథుడు యోగ, జ్ఞాన, భక్తి అంశాలను ప్రచారం చేశాడు. ఈ కారణం చేత, మహారాష్ట్రలో నాథ, వార్కరీ సంప్రదాయాలు కలిసి, కొనసాగాయి.

నివృత్తి నాథుడు (క్రీ.శ. 1273-1297) అనేక మందికి నాథ మతోపదేశం చేశాడు. 357 అభంగాలను రాశాడు. జ్ఞానదేవుడు నివృత్తినాథుని అత్యంతంగా గౌరవించాడు. ఇది నివృత్తినాథుని ఘనతకు నిదర్శనం. తన అభంగాల్లో నివృత్తినాథుడు హరిహర అభేదాన్ని, గురువైన గహినీ నాథుని కృపను, బాలకృష్ణ లీలలను పేర్కొన్నాడు. నిరాకార బ్రహ్మ సగుణ రూపంలో నందుని ఇంట వెలిశాడన్నాడు. శ్రీకృష్ణుడు విష్ణు రూపం. శివుడు కూడా విష్ణువును ధ్యానిస్తాడు. శ్రీకృష్ణ నామ స్మరణ వల్ల పరమేశ్వరునికి సైతం మోక్షం లభిస్తుంది; యోగికి సమాధి ఆనందం ప్రాప్తిస్తుంది; పారవశ్యం కల్గుతుంది. శ్రీకృష్ణుడు ఓంకార రూపుడు. యోగులు కూడా ఓంకారాన్ని అభ్యాసం చేస్తారు. అందువల్ల, ఈ రెండూ ఒక్కటే. వాటి ఫలితాలు ఒక్కటే. నివృత్తినాథుడు యోగ అనుభవాన్ని వివరించాడు. అందులో త్రికుట్, గోల్‌హట్ మార్గాలను వివరంగా తెలిపాడు. యోగాభ్యాసం వల్ల ఆనందం లభిస్తుంది. ద్వైత తత్వాన్ని ఖండించి, అద్వైత తత్వాన్ని సమర్థించాడు. యోగ, అద్వైత భావాలను మహారాష్ట్రలో ప్రచారం చేశాడు. ఇతని బోధనల వల్ల వార్కరీ సంప్రదాయం బహుళ ఆదరణను పొందింది.

BRAOU

జ్ఞానేశ్వరి అవతారికలో జ్ఞానదేవుడు శివ, పార్వతిల స్తుతిని గావించాడు. నేను శంకరుని భక్తుణ్ణి, నివృత్తినాథుని శిష్యుణ్ణి అని చెప్పుకొన్నాడు. **అమృతానుభవ** గ్రంథంలో శివ-శక్తి కలయికలో చిద్విలాసం లభిస్తుంది. **జ్ఞానేశ్వరి**లో హఠయోగం, అష్టాంగ యోగం, కుండలినీ జాగృతిని వివరిస్తాడు. చాంగ్‌వ టేశ్వర్ ఆ కాలపు గొప్ప యోగి. **చాంగ్‌దేవ పషష్ఠి** అనే రచన గావించి, అందులో చాంగ్‌దేవుని శివుని కుమారునిగా ప్రస్తుతించటమేకాక, యోగ సామర్థ్యం, అద్వైత సిద్ధాంతాన్ని ముచ్చటించాడు. ఒక **అభంగం**లో జ్ఞానదేవుడు మహాశివరాత్రి కథ మహత్మ్యం చెప్పాడు. శివుడు మంగళ రూపుడు. మహాదేవుని మహిమలను స్తుతించితే విశ్వ మంగళం కల్గుతుంది. శివుడు, కృష్ణుడు ఒక్కటే. దీన్ని భగవాన్ కృష్ణుడే స్వయంగా చెప్పాడు. జ్ఞాన దేవునితో పాటు వినోబా, నరహరి, నామ్‌దేవులు గలరు. వారు తమ **అభంగా**ల్లో శివుని, కృష్ణుని అభేదాన్ని చూపారు.

జ్ఞానదేవుని తమ్ముడు సోపాన (క్రీ.శ.1277-1296) చెల్లెలు ముక్తాబాయి (క్రీ.శ. 1279-1297) నాథ మతస్థులు. అనేక మందికి నాథ మత దీక్ష నొసంగినారు. ముక్తా బాయి చాంగ్‌దేవ్ పటేశ్వర్‌ను నాథ మార్గ ప్రవేశం గావించింది. విసోబా నామ్‌దేవ్‌కు నాథ మార్గ గురూపదేశం చేశాడు. క్రీ.శ. 1440-1500 ప్రాంతంలో కేశవదాస్, జనకానంద్ నాథ మతాన్ని జీవింప చేశారు. ఉద్‌బోదన్‌నాథ్ (క్రీ.శ.1539-1662) నాథ మతపు గొప్ప యోగి. తంజావూరులో చిందడ్ శంకర్ నాథ మతాన్ని ప్రచారం చేశాడు. జ్ఞానదేవుని ప్రబోధలను నాథ మతస్థులు ఇతర ప్రాంతాల్లో వ్యాప్తి చేయడం వల్ల, ఆతడు జాతీయ స్థాయికి ఎదిగాడు.

12.2.3 : మహానుభావ మతం

చక్రధరుని కృషి ఫలితంగా ఏర్పడినదే మహానుభావ మతం. అతడు గుజరాత్ నుండి వచ్చి, మహారాష్ట్రాన స్థిరపడ్డాడు. జ్ఞానదేవునికి సమాంతరంగా నడిచింది మహానుభావ మతం. కాని, ఈ మతం అపఖ్యాతి పాలై, మహారాష్ట్రుల ఆదరణను పొందలేకపోయింది. కుల వ్యవస్థలో వీరు కనపర్చిన అవిశ్వాసం, వేదాల విస్మరణ, ఆశ్రమ ధర్మాన్ని అవలంబించకుండుట, ఇత్యాది అంశాలు బహుశ దీనికి కారణాలై యుండొచ్చు. కొందరు పండితుల-పంగర్కర్, భావే, వై.కె. దేశ్‌పాండే, కోల్టేల ప్రయత్నాలు, మహానుభావ మతం పట్ల మహారాష్ట్ర ప్రజలు ఏర్పర్చుకొన్న అపోహలను తొలగించటానికి ఎంతగానో తోడ్పడ్డాయి. ఈ మత శాఖకు చెందిన ఆధునికులు మహానుభావ మత మెప్పుడూ వర్ణ వ్యవస్థను విశ్వసించిందని, ఆశ్రమాల ఆచరణను అనుమతించిందని, యజ్ఞాలలో బలులను అంగీకరించనప్పటికీ, మొత్తం మీద వేదాలను నమ్మిందని తెలిపారు.

ఈ మత నాయకులు, అనుచరులు తమ మత వ్యాప్తిని, కార్యక్రమాలను ప్రభుత్వం విధించిన ఎన్నో నిర్బంధాలకు లోనై, కొనసాగించాల్సొచ్చింది. అందువల్ల, వారి పవిత్ర గ్రంథాలన్నీ సాంకేత లిపి (Symbolic script) లో రాయబడాయి. ఈ సాంకేతిక రచనను విడదీసి అర్థం చెప్పటానికి, దాన్ని గుర్తుపట్టే రీతిని, ప్రథమంగా శ్రీ.వి.కె.రాజ్‌వడగారు అందించారు. భావే, చండోర్కర్, పంగర్కర్ ఈ మత గ్రంథాలను విమర్శనాత్మకంగా అధ్యయనం చేశారు.

ప్రసిద్ధ మార్మికవాదైన గోవింద ప్రభు, మహానుభావ మత స్థాపకుడు. చక్రధరుడు ఈ మతాన్ని ప్రచారం చేసిన మొట్టమొదటి దూత. నాగదేవుడు ఒక క్రమ పద్ధతిలో ఈ మతాన్ని నిర్వహించాడు. భాస్కర, కేశవరాజసూరి, దామోదర పండిత, విశ్వనాథ, నారాయణ పండితుడు మొదలగు విద్యా వంతులు మహానుభావ మతావలంబకులు. స్త్రీ అనుయాయులలో మహదాంబ ఉన్నత స్థితికి చెందిన ఒక మార్మిక వాదియేకాక, ఒక కవయిత్రి కూడా.

BRAOU

వాస్తవంగా మహానుభావులు భాగవత మతావలంబులు. **భగవద్గీత, భాగవతం, సూత్రపాఠ** (చక్రధరుని బోధనలతో కూడిన గ్రంథం) ఇత్యాది గ్రంథాలను ప్రామాణిక గ్రంథాలుగా గుర్తించారు. శ్రీకృష్ణుడు, దత్తాత్రేయుడు వారి ప్రధాన దైవాలు. భగవత్ సాక్షాత్కారానికి శ్రీకృష్ణుని పట్ల భక్తి ఒక్కటే మార్గ మంటారు. అందువల్ల, ఇది ప్రాథమికంగా శ్రీకృష్ణ మతం. కాని, తర్వాత వీరు సృష్టి, స్థితి, లయ కారకులు, త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, శివుని ఏకత్వానికి ప్రతీకగా, దత్తాత్రేయుని అంగీకరించారు. ఈ విధంగా, మహానుభావ మతస్థులు కృష్ణ మతాన్ని, దత్తాత్రేయ మతాన్ని మేళనం చేసినట్లు కనిపిస్తుంది. అయితే, వీరు కృష్ణుని నమ్మినప్పటికీ, విఠలుని విశ్వసించ లేదు. మహానుభావుల వేదాంత తత్వాలు జ్ఞానదేవుని తత్వాలకు భిన్నమైనవి. ఎందువల్లనంటే, భక్తి అంశం ఇరువురికీ సామాన్యమైనప్పటికీ, మహానుభావులు పరమాత్మ, జీవాత్మ వేరనే ద్వైత సిద్ధాంతాన్ని విశ్వసించడంవల్ల, ఈ వ్యత్యాసం కనిపిస్తుంది. జ్ఞానదేవుడు పండరీపుర విఠలుని పూజించగా, మహానుభావులు కృష్ణుని భజించారు. మహారాష్ట్రలో శక్తివంతమైన ఈ రెండు మత శాఖలు, ఆశ్చర్యకరంగా ఎటువంటి సంబంధాలను పెట్టుకోకుండా, స్వతంత్రంగా తమ తమ మార్గాల్లో పయనించాయి.

12.2.3.1 : చక్రధరుడు - బోధనలు

చక్రధరుని అసలు పేరు హరిపాళ్. క్రీ.శ. 1107లో రుద్విపురలో విద్వాంసుడు, సన్యాసైన గోవింద ప్రభును కలుసుకొన్నాడు. గోవిందప్రభు అతనికి మంత్రోపదేశం చేసి, పేరును చక్రధరని మార్చాడు. అప్పటి నుండి చక్రధరునిగా వాసికెక్కాడు. చాల కాలం చక్రధరుడు వైవాహిక జీవితం గడిపి, తర్వాత ప్రపంచాన్ని పరిత్యజించి, తీర్థయాటన ప్రారంభించాడు. క్రీ.శ. 1185 లో, కొంత కాలం తపస్సు చేసిన పిమ్మట, అతనికి భోగవతి వది తీరాన దత్తాత్రేయ దర్శనం సంప్రాప్తించింది. అంతట సన్యాసాన్ని తీసుకొన్నాడు. మఠాన్ని స్థాపించాడు. చక్రధరునికి చక్కని శిష్య పరంపర తయారైంది. చక్రధరుడు శిష్యుల మధ్య ఆశ్రమ విధులను పంచాడు. దింతో, ఆశ్రమ నిర్వహణ సమర్థవంతంగా కొనసాగింది. పంచాంగాన్ని చూడటం, తిథి, వారాలను చెప్పడం, పూజకు ఏర్పాట్లను చేయడం, నాతోభా శిష్యుని పని. ప్రజలను ఆహ్వానించడం, వస్తువులను కొనుక్కొని రావడం, నాగదేవాచార్యుని విధి. నాగాంబికా అనే శిష్యురాలు, వంట విషయాలు, పూజా విషయాలను చూచుకొనేది.

BRAOU

చక్రధరుడు తన శిష్యుల నుండిగానీ, తన దగ్గరకు వచ్చే వారి నుండిగానీ, ఏమీ స్వీకరించేవాడు కాదు. ఆతడు భిక్షపై ఆధారపడ్డాడు. తన ప్రబోధలను వ్యాప్తిచేస్తూ, ఉత్తర భారత దేశంలో చక్రధరుడు ప్రయాణించాడు. దక్షిణానికి తిరిగి రాలేదు. బదరీ కెళ్లేటపుడు మార్గమధ్యాన అక్కడ క్కడ ఆశ్రమాలను స్థాపించి, తనతో వచ్చిన శిష్యులను వాటికి అధిపతులను గావించాడు. చివరకు నాగార్జునుడు ఒక్కడే అతనితో మిగిలాడు. హిమాలయ ప్రాంతంలో ఒక రోజు నాగార్జునుని సైతం విడిచి వెళ్లిపోయాడు. చక్రధరుడు ఎక్కడికి వెళ్లాడు, ఏమైపోయాడనేది, ఎవ్వరికీ తెలియదు.

చక్రధరుని దృష్టి అంతా తత్వ బోధ లోనే కేంద్రీకృతమైంది. రచనలను చేయడంలో ఆతనికి ఆసక్తి లేదు. నిత్య జీవితంలో నిరాషేక్షావసరాన్ని ప్రచారం చేశాడు. పని చేయు వేళలను పాటించాలని, వెంట్రుకలను తీసివేయమని, ముదురు నీలం రంగు వస్త్రాలను ధరించమని తెలిపాడు. ఎక్కడ నుండి, ఏ విధంగా, ఎంత భిక్షను తెచ్చుకోవాలనే విషయాలను చక్రధరుడు తన శిష్యుల కుపదేశించాడు. చక్రధరుని తర్వాత ఆతని శిష్యుడు కేశోరాజ (కెసోబాస), గురువు గారి బోధల నన్నింటినీ **'సూత్రపాఠ'** రూపాన వెలువరించాడు. అటు పిమ్మట ఆ శాఖ సిద్ధాంతాలను వ్యాఖ్యాతలు వ్యాఖ్యానించటానికి, **సూత్రపాఠ** ఆధారభూతమైంది.

'లీలా-చరిత్ర' అనే గద్య జీవిత చరిత్ర, మరాఠీ భాషలో ఒక అపూర్వమైన జీవిత చరిత్ర. దీని రచయిత మహైభట (Mhaibhata). చక్రధరుని **జ్ఞాపికలు(memories)** ఇందులో 750 వరకున్నాయి. ఈ ఈ జ్ఞాపికలు పీఠిక, పూర్వార్ధ, ఉత్తరార్ధ అనే మూడు భాగాలుగా విభజింపబడ్డాయి. ఈ మూడు భాగాలను చదివిన వారికి చక్రధరుని జీవిత విశేషాలు, అతని శిష్య బృందపు జీవిత గాథలు తెలుస్తున్నాయి. ఈ శిష్య బృందాన్ని నడిపిన వాడు భటోబాసా. ఇతడు స్వయంగా కవి కాకపోయినప్పటికీ, మరాఠీ గ్రంథ రచనను ప్రోత్సహించాడు.

నాథ వర్గానికి, మహానుభావ వర్గానికి చెందిన కవులు తమ రచనల ద్వారా భక్తిని ప్రేరేపించుటలో, ఒకే దృష్టిని కనపర్చారు. అయినా, వేదాంతపరంగా వారి దృక్పథాలు వేరు. జ్ఞానదేవుడు, అతని శిష్యులు పండరీపుర విఠల నాథుని భక్తితో సేవించి, కొల్చారు. అద్వైతాన్ని విశ్వసించారు. మహానుభావ శాఖీయులు ద్వైత తత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి, శ్రీకృష్ణుని, అతని అవతార పురుషులను ఆరాధించారు.

12.3 : ప్రజా బాహుళ్యంపై భాగవత, నాథ, మహానుభావ మతాల ప్రభావం

పైన పేర్కొన్న జీవిత చరిత్రల బట్టి, మధ్యయుగపు దక్కన్, దక్షిణ భారత దేశపు మార్మిక సన్యాసులు ప్రపంచ మార్మిక సన్యాసుల్లో ఉన్నత స్థానాన్ని అలంకరించారని చెప్పొచ్చు. విశ్వ కళ్యాణ మనేది మధ్య యుగపు భారతదేశ మార్మికత్వ ప్రధాన లక్షణాల్లో ఒకటి. మార్మిక ఉద్యమ మూలం, గొప్ప వైదిక, ఋషుల, ఉపనిషత్తుల తత్వ జ్ఞానంలో, శంకర, రామానుజుని వేదాంత తత్వంలో కనిపిస్తుంది. మధ్య యుగ భారతదేశంలో, ముఖ్యంగా దక్కన్‌లో, మార్మిక వాదానికి మహారాష్ట్ర పట్టుగొమ్మ.

విఠల మతం కర్ణాటకలో ఆవిర్భవించినప్పటికీ, జ్ఞానదేవ, నామదేవ, ఏకనాథ్, తుకారామ్, మహారాష్ట్రలో దాన్ని బహుళ వ్యాప్తి గావించారు. కర్ణాటకలో పురంధర, కనక, విజయ విఠల, జగన్నాథ, ప్రచారం చేశారు. ఆంధ్ర, తమిళ ప్రాంతాల నుండి అనేక ప్రముఖ సన్యాసులు విఠల మతాన్ని అవలంబించారు. దీన్ని బట్టి, మధ్య యుగ దక్షిణ భారతదేశంలో మతోద్యమాల్లో ఐక్యత నెలకొన్నదని చెప్పొచ్చు. భాగవత మతం దక్షిణ భారతదేశంలో మత, కళ, సాహిత్య రంగాల పురోభివృద్ధిలో తన పాత్రను అద్వితీయంగా నిర్వహించింది. దక్షిణ భారతదేశ తత్వ వివేచనకు ఈ మతం ఇతోధికంగా తోడ్పడ్డది. భక్తిపూరితమైన వైష్ణవ దాస కూట సంప్రదాయం, పదమూడో శతాబ్దంలో మధ్వాచార్యుని యదార్థ వేదాంత తత్వ (Realistic Philosophy of Vedanta) ప్రబోధ ఫలితంగా, కర్ణాటకలో ప్రారంభమైంది.

దాసులు హరి నామ సంకీర్తనం చేస్తూ, ఒక మూల నుండి మరో మూలకు వెళ్తూ, ప్రజలలో భక్తి భావాన్ని ప్రదీపింప చేశారు. పండరీపూర్ విఠలుడు వీరికి ఇష్ట దైవం, పోషక దైవం (Patron deity). ప్రాచీన కాలంలో విఠల భక్తికి కేంద్రమైన పండరీపూర్, దాని పరిసర ప్రాంతాలపై, కర్ణాటక సాంస్కృతిక ఆధిపత్యాన్ని నెలకొల్పింది. అటు పిమ్మట, ఈ ప్రాంతం మహారాష్ట్రుల రాజకీయ, సాంస్కృతికాధికారం క్రిందకి వచ్చింది. ఈ విధంగా, కర్ణాటక సన్యాసులు మొదట విఠల భక్తి సంప్రదాయాన్ని వృద్ధిచేసి, దానికి జీవం పోసి, ప్రాంతీయ భాషలో హృదయాలను కదలించే తమ పాటల ద్వారా, పామర జనుల ఉద్ధారణ గావించారు. దాసకూటులు ప్రగాఢమైన మత ప్రభావాన్ని కనబర్చారు. వేదాంత, తత్వ జ్ఞానాన్ని రచయితలు తమ రచనల ద్వారా మేధావి

BRAOU

వర్గానికి చేసిన మేలును, దాసులు తమ సులభతరమైన కీర్తనల ద్వారా సంస్కృతం తెలియని సామాన్య ప్రజలకు, స్త్రీలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించారు. వీరు వివిధ ప్రాంతాల్లో విస్తారంగా సంచరించి, గానం ద్వారా జ్ఞానాన్ని, భక్తిని ప్రచారం చేస్తూ, నైతిక, మత సంబంధ ప్రబోధ చేస్తూ, అధమ స్థితిలో నున్న వారికి స్ఫూర్తిని కలిగించారు. వారు కపట మత విశ్వాసాన్ని విమర్శించి, తమ అనుచరులను మనసా, వాచా, కర్మణా పరిశుద్ధంగా ఉండమని బోధించారు. వారి సంస్కరణాభిలాష నేత్రాలను సామాజిక చీకటి సమస్యలపై ప్రసరింపచేసి, వాటికి పరిష్కార మార్గాలను ఉన్నత నైతిక ప్రమాణా లాధారంగా సూచించారు. వారు కర్మకాండను, నియమనిష్ఠలను ఖండించి, సామాజిక, కుల కట్టుదిట్టాలకు ప్రాముఖ్యత లేదనే విషయాన్ని, మహారాష్ట్రుల సన్యాసుల కన్నా విస్తృతంగా విదితం చేశారు. పురంధర, కనక దాసులు సమస్త వర్గాలు, కులాల వారికి సంబంధించిన సాహిత్యాన్ని సృష్టించారు.

మహారాష్ట్రలో జ్ఞానదేవుడు **జ్ఞానేశ్వరి, అమృతానుభవ, అభంగా** లనే అద్భుత రచనలను గావించాడు. **అమృతానుభవం** తత్వ జ్ఞానం పైన రచన, **అభంగాలు** మార్మిక తత్వంపై రచన, **జ్ఞానేశ్వరి**లో తత్వజ్ఞానం, మార్మికత రెండూ మిళితమై ఉన్నాయి. ఇతని చెల్లెలు ముక్తాబాయి భారతీయ మార్మిక కవయిత్రులలో ప్రసిద్ధురాలు. వీరు సారస్వతాభివృద్ధికి తోడ్పడటమే కాక, ఆధ్యాత్మిక జీవితంలో కుల వ్యవస్థకు ప్రాముఖ్యం లేదని చాటి చెప్పారు.

నామదేవుని కాలంలో మార్మికులంతా విశాల దృక్పథం కలవారు. ఆధ్యాత్మిక ప్రజాస్వామ్యాన్ని గుర్తించినట్టువంటివారు. కుల వ్యవస్థను ఖండించి పవిత్ర ప్రేమను కనబర్చి, ఎక్కువ, తక్కువ, ధనిక, పేద అనే తారతమ్యాలకు స్వస్తి చెప్పి, సమాజంలో సమానత్వానికి ప్రాముఖ్యత నిచ్చారు. ఆనాడు దర్జీ, మంగలి, సేవికలు, కమ్మరి, కంసాలి, నాట్యకత్తె లందరూ దైవ భక్తులు. దీన్ని బట్టి, కులం కట్టుబాట్లు సన్యాసుల ప్రబోధల వల్ల, చాల వరకు సడలించబడ్డాయనే విషయం విదితమౌతుంది. నామదేవుడు, ఆతని సమకాలీనులు, ముఖ్యంగా జనాబాయి, **అభంగాలను** రచించి, సారస్వత సృష్టికి దోహదం చేశారు.

ఏకనాథుడు పరస్పర విరుద్ధమైన ఆధ్యాత్మిక, ప్రాపంచిక జీవితాలను సమన్వయపర్చాడు. జ్ఞానేశ్వరుని బోధనలు క్లిష్టమైనవి కాగా, ఏకనాథునివి పామర జనులకు సైతం అర్థమయ్యేవి. ఏక నాథుడు మాతృభాష మరాఠిని బాగా అభివృద్ధి చేశాడు. (Jnanadeva was proud of Marathi. Prouder still was Ekanatha) ఇతడు భగవద్గీత లోని పదకొండో స్కందంపై మరాఠి భాషలో **భాగవత** మనే వ్యాఖ్యానాన్ని రాశాడు. ఇది **జ్ఞానేశ్వరి** విస్తృత ముద్రణగా కనిపిస్తుంది. ఏకనాథుడు **భావార్థ రామాయణ** మనే గ్రంథాన్ని రాశాడు. ఇది రామాయణంపై వ్యాఖ్యానం. దీని ద్వారా మరాఠీ ప్రజలకు శ్రీరాముని గాథను అందించాడు. అతని **అభంగాలు** బలమైన నైతిక విలువలు కల్గి, జీవితపు సామాన్య అంశాలకు చెంది, కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత మార్మిక ఔన్నత్యాన్ని చాటుతున్నాయి. ఈ విధంగా, ఏకనాథుడు మరాఠీ భాషాభివృద్ధికి తోడ్పడ్డాడు. ముస్లింలు ఎన్ని అడ్డంకులను పెట్టినా, సాధారణ కుటుంబ జీవనం లోనే, హిందువులు గంభీరమైన తమ మతానుభవాలను పొందవచ్చని తెల్పడంతో, ఇది వారిలో ఉపశమనాన్ని కల్గించింది. కుల వ్యవస్థను ఖండించి, దాని కట్టుబాట్లను సడలించాడు.

తుకారామ్ సైతం సాహిత్యాభివృద్ధికి తన **అభంగ** రచనల ద్వారా తోడ్పడ్డాడు. భగవత్ సాక్షాత్కారానికి ఏ వర్ణానికి ప్రాముఖ్యత లేదని చెప్పి, వర్ణ వ్యత్యాసాలను తగ్గించాడు. రామదాసు ప్రత్యేకత

BRAOU

ఆతని క్రియాశీల వాదంలో గోచరిస్తుంది. ఇతర సన్యాసుల వలె గాక, ఇతడు ప్రజలను ఒక వైపు భగవంతునిపై మనస్సును నిలిపి, మరో వైపు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించమని తెలిపాడు. మొదట మనిషి దైవాన్ని విశ్వసించి, తర్వాత తన విధులు, జాతీయ విధులను నిర్వర్తించమంటాడు. రామదాసు ప్రబోధల వల్ల, మహమ్మదీయుల బారి నుండి హిందూ ధర్మ రక్షణార్థమై, మహారాష్ట్ర రాజ్య స్థాపన జరిగింది. అయితే, అంతకు పూర్వం శాంతియుత సన్యాసులైన నామదేవ్, తుకారామ్‌లు నైతిక పునాదులను వేసి దోహదం చేయగా, దానిపై రామదాసు రాజకీయ, మతపర భవనాన్ని నిర్మించాడని తెలుస్తుంది. నామదేవుడు, తుకారామ్ బోధనలు ప్రజల దృష్టిని మత రహితం నుండి మత సహితంకు తీసుకొని రాగా, ఈతని బోధనలు జాతీయ భవనాన్ని నిర్మింపచేశాయి. ఏసు క్రీస్తు బోధనలు, రామదాసు బోధనలు కొంత సరిపోలి ఉన్నాయి. పవిత్రత, నిస్వార్థత, సత్యం, దయ, ఓర్పు, క్షమ, ఇత్యాది సుగుణాలను ఇతడు ప్రబోధించటం వల్ల, ప్రజల నైతిక ప్రమాణాలు పెంపొందాయి. భగవత్ ధ్యానంతో కష్టాలను అధిగమించవచ్చని చెప్పిన ప్రబోధం, ముస్లిం పాలనలో మ్రగ్గిపోతున్న ప్రజలకు ఆత్మస్థైర్యాన్నిచ్చింది. ఆధ్యాత్మికతయే ఉపశమనమని చెప్పడంతో, అది కడగండ్ల పాలైన హిందువులకు ఊరట కల్గించింది. ఆదర్శవంతుడైన సన్యాసి సమస్త జనులను సంతోషపెడతాడని ప్రబోధించడం వల్ల, సన్యాసులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడటం జరిగింది.

భాగవత మత ప్రభావం వల్ల, సంఘంలో స్త్రీల స్థానంలో కొంత మార్పు వచ్చింది. స్త్రీలు భక్తి మార్గాన్ని అవలంబించారు. జ్ఞానదేవుని సోదరి ముక్తాబాయి, నామదేవుని శిష్యురాలు జానాబాయి, రామదాసు శిష్యురాళ్లు వేణుబాయి, అక్కా, ప్రముఖ స్త్రీ మత ప్రబోధకులు. వీరు కవయిత్రులై, సాహిత్యాభివృద్ధికి తోడ్పడ్డారు.

ఈ విధంగా, మధ్య యుగపు మార్మిక వాదులు తమ ప్రబోధనలతో ప్రజల్లో భక్తిని ప్రేరేపించి, సామాజిక తేడాలను తొలగించి, గమనార్హమైన సామాజిక సమానత్వాన్ని కొంత వరకు సాధించారు. వీరు ప్రసాదించిన భక్తి, సామాజిక ఐక్యత, నైతికత, ముస్లింలను ఎదుర్కొనే శక్తిని భారతీయుల కిచ్చాయి.

నాథ మత అనుచరులు యోగ సాధకులైనప్పటికీ, అది సామాన్య మానవులు అనుసరించటం కష్టమని, విరల భక్తిని సైతం ప్రచారం చేశారు. వారు హరిహర అభేదాన్ని చాటి చెప్పడం వల్ల, సమాజంలో మత సంఘర్షణలు తగ్గు ముఖం పట్టి, ఐక్యత ఏర్పడటానికి కారణమైంది. వీరు తమ ఆధ్యాత్మిక బోధనల వల్ల, సమాజానికి అందించిన ఐక్యత, ప్రజలను కలిసికట్టుగా ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ప్రసాదించింది. గహినీ నాథ్, నివృత్తినాథ్, జ్ఞానేశ్వరుడు, సోపాన, ముక్తాబాయి, హరిహర అభేదాన్ని ప్రబోధించటమే కాక, వార్కరీ సంప్రదాయాభివృద్ధికి సహాయపడ్డారు. వీరి రచనలు మహారాష్ట్ర సాహిత్యాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాయి.

మహానుభావ మతస్థులు కృష్ణ భక్తిని ప్రబోధించి, కుల వ్యవస్థను ఖండించారు. చక్రధరుని ప్రబోధనలు ప్రజలలో భక్తిని ప్రోత్సహించి, వారిని సన్మార్గవర్తనుల గావించాయి. భక్తికి ప్రాధాన్యత నివ్వడంవల్ల, సామాజిక అంతరాలు తగ్గాయి. భాస్కరుడు **శిశుపాల వధ, ఉద్ధవగీత,** దామోదర, నరేంద్రులను వారు **వచహరణ, రుక్మిణీ స్వయంవర** గ్రంథాలను రాశారు. విశ్వనాథుడు **జ్ఞానప్రబోధను** రచించాడు. రవలోబాసుని **'సహ్యాద్రివర్ణన',** నారాయణపు బోసుని **రద్దీపురవర్ణన,** పై గ్రంథాలతో కలిపి, మహానుభావ సంప్రదాయ సప్త గ్రంథాలంటారు. మహదాంబ **ధవళులను** రచించింది. మరాఠీ సాహిత్యాభివృద్ధిలో వీరి కృషి ఎక్కువేనని తెలుస్తుంది. ఈ విధంగా మధ్యయుగపు దక్కన్, దక్షిణ

BRAOU

భారతదేశపు భాగవత, నాథ, మహానుభావ మతాలు హిందూ మతానికి ప్రాణ ధారణ శక్తి నిచ్చి, నిలద్రొక్కుకునేట్లు చేశాయి. వెనుకబడిన వర్గాలను అధికంగా ఆకర్షించాయి. సామాజిక రంగంలో గమనించదగ్గ పరిణామాలను తెచ్చాయి. ప్రజల్లో సమైక్యతను పెంపొందించాయి. అపార సారస్వత సృష్టికి దోహదపడ్డాయి. అన్య మతాల బెడద నుండి హిందూ ధర్మాన్ని సంరక్షించాయి.

12.4 : సంగ్రహంగా

మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో భాగవత, నాథ, మహానుభావ అనే మార్మిక మతాలు, బహుళ వ్యాప్తి నొంది, ప్రజా జీవన సరళిలో, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో అద్భుత పరిణామాలను తీసుకొచ్చాయి. దైవ, మానవ సంయోగాన్ని తెలియజేసేది మార్మిక వాదం. శ్రీరామానుజులు, ఆతని శిష్యులు భక్తి భావాన్ని బాగా ప్రచారం చేశారు. మధ్వాచార్యులు ద్వైత మతాన్ని ప్రబోధించాడు. ఈయన బోధల్లో ప్రధానాంశం, కృష్ణ భక్తి. భాగవత మత మంటే, భగవంతుని ఎడల గల భక్తిపూర్వకమైన ప్రేమ. రామానుజాచార్యుని తర్వాత ఆతని శిష్యుల్లో రెండు చీలిక లేర్పడ్డాయి. పూర్వాచార పరాయణం చేయాలన్న షక్షం వారికి వేదాంతదేశికులు నాయకులు. వీరిని వడగలై శాఖ లంటారు. దీనికి వ్యతిరేక షక్షం, తెంగలై శాఖ. దీనికి పిళ్లైలోకాచార్యులు నాయకులు. తెంగలై శాఖీయులు కుల వ్యవస్థను ఖండించారు. కర్ణాటకలో వ్యాసరాయ, పురంధరదాస్, కనకదాసులనే హరిదాసులు, వారిని కీర్తిస్తూ, గాన మాలాపించి, ఆగానామృతంతో ప్రజలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించారు. మహారాష్ట్రలో జ్ఞానదేవుడు, నామదేవుడు, ఏకనాథుడు, తుకారామ్, రామదాసు, చక్రధరుడు, భక్తి ఉద్యమానికి నాయకులు. మధ్య యుగంలో నాథ మతం బాగా వ్యాప్తి నొందింది. ముఖ్యంగా మహారాష్ట్రం ఈ మతానికి పట్టుగొమ్మ. నాథ మతం బౌద్ధ, శైవ, హఠయోగ సమ్మేళనం వల్ల రూపొందింది. 'నాథ' అనే పదం తొమ్మిది సాంప్రదాయిక అధిపతుల పేర్ల నుండి గ్రహించబడింది. జ్ఞానదేవుడు విరల భక్తిని ప్రచారం చేసినప్పటికీ, ఆతడు నాథ మత శాఖకు సంబంధించినవాడు. జ్ఞానదేవుని అన్న నివృత్తినాథుడు, నాథ మతాన్ని బాగా ప్రచారం చేశాడు. వీరి తమ్ముడు, చెల్లెలు నాథ మత అవలంబీకులు. చక్రధరుని కృషి ఫలితంగా, మహానుభావ మత శాఖ ఏర్పడింది. ఈ మతస్థులు కృష్ణుని ఆరాధించారు. మధ్య యుగ దక్షిణ భారత భక్తి సన్యాసులు కృష్ణుని ఆరాధించారు. మధ్య యుగ దక్షిణ భారత భక్తి సన్యాసులు సారస్వత సృష్టికి అధికంగా తోడ్పడ్డారు. వీరి బోధనలు అమోఘమైన సామాజిక మార్పులను తెచ్చాయి.

12.5 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. దక్కన్, దక్షిణ భారతదేశంలో భాగవత మత లక్షణాలు, ప్రగతిని పరిశీలించండి.

2. మధ్య యుగ మహారాష్ట్రలో నడచిన భక్తి ఉద్యమ లక్ష్యాలు, ప్రగతి రూపురేఖలను విశ్లేషించండి.

3. నాథ మత ప్రారంభం, స్వభావం, నడచిన తీరును చర్చించండి.

BRAOU

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మార్మిక మతాల లక్షణాలను వేర్కొనండి.
2. భక్తి ఉద్యమాభివృద్ధికి హరిదాసు లొనరించిన సేవలెట్టివి?
3. జ్ఞానదేవుని ప్రబోధనల విశిష్టత ఎట్టిది?
4. తుకారామ్ బోధనల సామాజిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను తెలపండి.
5. రామదాసు కార్యశీలతను, జాతీయతా లక్ష్యాన్ని పరిశీలించండి.
6. మహానుభావ మత ఆవిర్భావం, సూత్రాలు, వ్యాప్తిని వివరించండి.
7. ప్రజాబాహుళ్యంపై భాగవత, నాథ, మహానుభావ మతాల ప్రభావాన్ని అంచనా వేయండి.

12.6 : ఉపయుక్త గ్రంథాలు

Mircea Eliade (Ed) : **The Encyclopaedia of Religion, Vol. 10**

James Hastings (ed) : **Encyclopaedia of Religion and Ethics, Vol. 9**

Bhagi, M.L : **Medieval India, Culture and Thought**

Sherwani, H.K. & Joshi, P.M. : **History of Medieval Deccan (1295-1724), Vol. II.**

Belvalkar, S.K. & Ranade R. D. : **History of Indian Philosophy, Vol. VII**

Haridas Bhattacharya : **The Cultural Heritage of India, Vol. IV.,** The Ramakrishna Mission Institute of Culture

Bhandarkar, R.G. : **Vaishnavism, Saivism and Minor Religious Systems**

Hazari Prasad Dvivedi : **Nath Sampradaya** (Hindi)

Madhukar Ramdas Joshi : **Nath Sampradaya** (Marathi)

Vinayak Laxman Bhave : **Maharashta Saraswat** (Marathi)

BRAOU

రచయిత : ఆచార్య పి. శ్రీరామ శర్మ

భాగం-13 : వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధింపు, వసూలు పద్ధతులు

విషయక్రమం

13.0 : లక్ష్యాలు

13.1 : పరిచయం

13.2 : వ్యావసాయిక సంబంధాలు

- 13.2.1 : భూమి యాజమాన్యం
- 13.2.2 : గ్రామాలు
- 13.2.3 : నాయంకార వ్యవస్థ
- 13.2.4 : కౌలుదారీ పద్ధతులు
  - 13.2.4.1 : అమర నాయంకార పద్ధతి
  - 13.2.4.2 : ఉంబళి పద్ధతి
- 13.2.5 : మాన్య గ్రామాలు

13.3 : భూమి శిస్తు విధింపు విధానం

- 13.3.1 : భూమి శిస్తు విధానం
- 13.3.2 : భూమి శిస్తు రకాలు
- 13.3.3 : విధింపు సూత్రాలు
- 13.3.4 : విధింపు పద్ధతులు
- 13.3.5 : విధింపు రేట్లు

13.4 : భూమి శిస్తు వసూలు పద్ధతులు

13.5 : భూమి బదలాయింపులు

13.6 : రెవిన్యూ పాలనా యంత్రాంగం

13.7 : సంగ్రహంగా

13.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

13.9 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

13.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో, వ్యావసాయిక సంబంధాలు, భూమి యాజమాన్యం, గ్రామాలు, నాయంకార వ్యవస్థ, కౌలుదారీ పద్ధతులు, అమర నాయంకార పద్ధతి, ఉంబళి పద్ధతి, మాన్య గ్రామాలు, భూమి శిస్తు విధింపు విధానం, భూమి శిస్తు రకాలు, విధింపు సూత్రాలు, విధింపు పద్ధతులు, విధింపు రేట్లు, భూమి శిస్తు వసూలు పద్ధతులు, భూమి బదలాయింపులు, రెవిన్యూ పాలనా యంత్రాంగాన్ని గురించి తెలుసుకోగలగాలి. ఇంకో మాటలో చెప్పాలంటే, క్రీ.శ. 1200-1707 మధ్య కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధింపు, వసూలు వ్యవహారాల గురించి వివరంగా అవగాహన చేసికోగల్గాలి.

13.1 : పరిచయం

మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో, వ్యవసాయం ప్రధాన పరిశ్రమగా ఉండేది. నాటి ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉండేది. దేశం లోని భూమి అంతా రాజు యాజమాన్యంలో ఉండేది. కాని, కొన్ని భూములు సామంతులు, అధికారులు, రాకుమారులు, దేవాలయాలు, సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు మొదలగువారి అధీనంలో ఉండేవి. ఆ కాలంలో గ్రామాలను అనేక తరగతులుగా విభజించేవారు. విజయనగర సామ్రాజ్యంలో నాయంకార వ్యవస్థ వాడుకలో ఉండేది. పలు రకాల కౌలుదారీ పద్ధతులు అమల్లో ఉండేవి. వాటిలో అమర నాయంకార పద్ధతి, ఉంబళి పద్ధతి ముఖ్యమైనవి. మాన్య గ్రామాల్లోని భూములకు శిస్తు మినహాయింపు ఉండేది.

భూమి శిస్తు విధింపు విషయంలో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో రెండు విభిన్న పద్ధతులు వాడుకలో ఉండేవి. ప్రభుత్వ భూమి శిస్తు విధానం రైతులకు అనుకూలంగా ఉండేది కాదు. భూమి శిస్తు అనేక రకాలుగా ఉండేది. భూమి శిస్తు విధింపులో నిర్ణీత సూత్రాలను పాటించేవారు. భూమి శిస్తు విధింపుకు సంబంధించి, పలు రకాల పద్ధతులు వాడుకలో ఉండేవి. వివిధ రకాల విధింపు రేట్లను నిర్ణయించేవారు. భూమి శిస్తును వసూలు చేసేందుకు ముఖ్యంగా నాలుగు రకాల పద్ధతులను అనుసరించేవారు. వ్యక్తులు, సంస్థలు భూమి బదలాయింపులను చేసేవారు. ఆ భూమి బదలాయింపులను సవివరంగా నమోదు చేసేవారు. రెవిన్యూ పాలనా యంత్రాంగం పటిష్ఠంగా ఉండి, సమర్థవంతంగా పని చేసేది.

13.2 : వ్యావసాయిక సంబంధాలు

మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో వ్యవసాయానికి తగిన ప్రాముఖ్యత, ప్రోత్సాహాన్నిచ్చేవారు. ప్రభుత్వం రైతులకు విత్తనాలను కొనేందుకు, లేదా బావులను త్రవ్వేందు కవసరమైన అప్పుల నివ్వడం, నీటిపారుదల కోసం నిర్మాణాలను చేపట్టడం, కరువుకాటకాలు, వరదలు మొదలైన ప్రకృతి సంబంధ దుర్భిక్షాలు సంభవించినప్పుడు పన్నులను మాఫీ చేయడం, రాయితీల నివ్వడం మొదలైన సహాయక చర్యలను చేపట్టేది. అంతేగాక, వారు భేదాత్మక పన్ను విధానాన్ని (Differential taxation), ఇష్టవా పద్ధతిని అవలంబించేవారు. ఈ పద్ధతి ప్రకారం, రైతులు తాజాగా

BRAOU

సాగులోకి తీసుకొని వచ్చిన భూముల మీద పన్నును ప్రతి సంవత్సరం కొద్ది కొద్దిగా పెంచి, చివరకు సాధారణంగా అమల్లో ఉన్న భూమి శిస్తు రేటుకు చేరునట్లుగా, క్రమబద్ధీకరించేవారు.

దేశం లోని భూమి అంతా రాజు యాజమాన్యంలో ఉండేది. కాని, ఇతరులకు కూడ భూముల మీద యాజమాన్యపు హక్కు ఉండేదని, నాటి శాసనాల వల్ల తెలుస్తూంది. రాజ్యం లోని గ్రామాలను వివిధ తరగతులుగా విభజించేవారు. గ్రామాల్లోని రైతులు వివిధ కౌలుదారీ పద్ధతుల క్రింద భూములను సాగుచేసేవారు. విజయనగర సామ్రాజ్యంలో నాయంకార వ్యవస్థ అమల్లో ఉండేది. విజయనగర రాజులు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు, వ్యవసాయాన్ని అభివృద్ధిపర్చే అనేక చర్యలను చేపట్టేవారు. వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు భూములను సాగుచేసేందుకు తగిన నీటి సదుపాయాలను కల్పించే నిమిత్తం, అనేక నీటిపారుదల నిర్మాణాలను చేపట్టారు. అధిక పన్నుల ఫలితంగా భూములను సాగు చేయకుండా వదిలేసిన రైతులకు, వాటిని మరల సాగు చేసేందుకు శిస్తు రాయితీలను కల్పించారు. దుర్భిక్షాల నుండి రైతులను కాపాడేందుకు శిస్తులను మాఫీ చేసేవారు. కొత్తగా అటవీ భూములను, బంజరు భూములను సాగులోకి తెచ్చి వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు, ప్రోత్సాహకాలను కల్పించేవారు. విజయనగర కాలంలో పంటలు సమృద్ధిగా పండినందువల్ల, రైతులు, ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు ఉండేవని, దాని ఫలితంగా రైతులకు అనుకూల పరిస్థితులుండి, వ్యవసాయం గణనీయంగా అభివృద్ధి చెందేందుకు వీలైందని తెలుస్తూంది.

13.2.1 : భూమి యాజమాన్యం

వ్యావసాయిక సంబంధాల గురించి చర్చించే సందర్భంలో, భూమి మీద యాజమాన్యపు హక్కు ఎవరికి ఉండేదో తెలుసుకోవాలి. ఈ విషయానికి సంబంధించి వ్రాస్తూ, "భూమి అంతా రాజుకు చెందినది. అతని ద్వారా నాయకులు దాన్ని స్వాధీకారంలో ఉంచుకొందురు. వారు దాన్ని రైతులకు ఇచ్చేవారు. రైతులు యజమానికి 9/10 వంతు చెల్లించేవారు. వారికి సొంత భూములు ఉండేవి కావు. ఎందువల్లంటే, రాజ్యమంతా రాజుకే చెందుతుంది" అని న్యూనిజ్ స్పష్టంగా తెలిపాడు.

న్యూనిజ్ చెప్పిన విషయాన్ని ఈశ్వరదత్ ఖండించాడు. భూములను ఆస్తిగా గల గవర్నర్లు, వారి క్రింది అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు, దేవతలకు, బ్రాహ్మణులకు, భూములను, గ్రామాలను దానంగా ఇచ్చేవారు. భూములను ఆస్తిగా గల వారికి, తమ ఇష్టం వచ్చినపుడు ఆ భూములను ఇతరులకు అమ్ముకొనే హక్కు ఉండేది. ఈ విషయాలను బట్టి, రాజుకే గాక, ఇతరులక్కూడ భూముల మీద యాజమాన్యపు హక్కు ఉండేదని స్పష్టమౌతుందని, ఈశ్వరదత్ అభిప్రాయపడ్డాడు. కాని, ఈ వాదనను నేలటూరి వెంకట రమణయ్య ఖండించారు. విజయనగర రాజుల కాలంలో భూమి మీద యాజమాన్యపు హక్కు చక్రవర్తికి మాత్రమే ఉండేదని, ప్రైవేట్ యాజమాన్యం లేదని, నేలటూరి వెంకట రమణయ్య తెలిపారు.

మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం. అందువల్ల, నాటి వ్యవసాయ వ్యవస్థకు అధిక ప్రాముఖ్యత ఉండేది. వ్యవసాయానికి నాటి రాజులు అత్యంత ప్రాధాన్యత నిచ్చేవారు. భూమికి సంబంధించిన వివిధ రకాల లావేదేవీలను పరిశీలిస్తే, మధ్య యుగంలో భూమి మీద వ్యక్తిగత ఆస్తి హక్కుకు గుర్తింపు ఉండేదని తెలుస్తుంది. రాజులు వ్యక్తుల నుండి భూములను కొనుగోలు చేయడం, భూముల తనఖా, భూమి శిస్తు విషయంలో నేరుగా రైతులతో పరిష్కారం, మొదలైన విషయాల వల్ల, రైతులకు భూమి మీద యాజమాన్యపు హక్కు ఉండేదని

BRAOU

స్పష్టమౌతుంది. రాజు సొంత భూములు అయన యాజమాన్యంలో ఉండేవి. దేశం లోని బంజరు భూములు, సాగుచేయని భూములు కూడ, రాజు అధీనంలో ఉండేవి.

13.2.2 : గ్రామాలు

వ్యావసాయిక సంబంధాల గురించి తెలుసుకొనేందుకు, గ్రామాలను, వాటి విభజనను పరిగణన లోకి తీసుకోవాలి. ఆర్థిక పరిపాలనా సౌలభ్యం కోసం, రెవిన్యూ శాఖ (అట్టవణం) సామ్రాజ్యం లోని గ్రామాలను అనేక తరగతులుగా విభజించింది. శ్రీరంగపట్టణం జిల్లా లోని గ్రామాలను మూడు తరగతులుగా విభజించారని, క్రీ.శ. 1542 నాటి శాసనం పేర్కొంది. అవి : (1) దళవాయి అగ్రహారాలు; (2) మాన్య గ్రామాలు ; (3) కర గ్రామాలు. ఉదయగిరి, పెనుగొండ శాసనాలు అయిదు తరగతుల గ్రామాలను పేర్కొన్నాయి. అవి : (1) అమర గ్రామాలు; (2) ఉంబళి గ్రామాలు; (3) భండారవాడ గ్రామాలు; (4) అగ్రహారాలు; (5) అగ్రహార దేవస్థాన గ్రామాలు; అనంతపూర్ జిల్లా లోని గోడేకల్లు శాసనం దేవస్థాన గ్రామాలను పేర్కొంది. కర్నూల్ జిల్లా లోని పాత సిరువొళ్ళ శాసనం, (1) దేవతా గ్రామాలు; (2) అగ్రహారాలు ; (3) భట వృత్తులను పేర్కొంది.

వర, హోరె, కర అనే మూడు తరగతులకు చెందిన గ్రామాలను, అనేక శాసనాలు పేర్కొన్నాయి. ప్రభుత్వానికి శిస్తు ద్వారా ఆదాయం తెచ్చే గ్రామాలు, కర గ్రామాలు. దేవాలయాలకు, మఠాలకు, బ్రాహ్మణులకు దానంగా ఇచ్చిన గ్రామాలను, వర గ్రామాలనేవారు. ప్రభుత్వానికి చేసిన సేవలకు ప్రతిఫలంగా ఇచ్చిన గ్రామాలు, హోరె గ్రామాలు.

విజయనగర సామ్రాజ్యం లోని గ్రామాలను ప్రధానంగా మూడు తరగతులుగా విభజించారు. అవి: (1) భండారవాడ గ్రామాలు ; (2) అమర గ్రామాలు; (3) మాన్య గ్రామాలు. భండారవాడ గ్రామాలు రాజుకు చెందినవి. అమర నాయకులకు, లేక మత సంస్థలకు ఇవ్వని భూములన్నీ భండారవాడ గ్రామాలే. ఈ గ్రామాలు రాష్ట్ర గవర్నర్, అతని క్రింది అధికారుల అధీనంలో ఉండేవి. రాజు తన నాయకులకు పంచిన ప్రాంతాల్లోని గ్రామాలను, అమర గ్రామాలనేవారు. దానికి బదులుగా నాయకులు రాజుకు సైన్యాన్ని సరఫరా చేయడం, డబ్బు నివ్వడం చేసేవారు. మాన్య గ్రామాలు శిస్తు నుండి మినహాయింపు పొందిన గ్రామాలు.

13.2.3 : నాయంకార వ్యవస్థ

నాయంకార వ్యవస్థలో చక్రవర్తికి చెందిన భూములు, అమరం అనే సైనిక కౌలు క్రింద, నాయకుల అధీనంలో ఉండేవి. అందువల్ల, వారికి అమర నాయకులనే పేరు వచ్చింది. ఈ విధానంలో దేశం భూస్వామ్య కౌలు క్రింద కులీనుల అధీనంలో ఉండేది. "దేశాన్ని రాష్ట్రాలుగా విభజించారు. రాష్ట్రాలు భూస్వామ్య కౌలు క్రింద ఉండేవి. అనేక మంది భూస్వాములు వంశపారంపర్య రాకుమారులు" అని జె. రామయ్య పంతులు తెలిపారు.

నాయంకార వ్యవస్థ కొన్ని విషయాల్లో భూస్వామ్య వ్యవస్థను పోలి ఉన్నా, ఆ రెండింటి మధ్య తేడా ఉండేదని నేలటూరి వెంకట రమణయ్య తెలిపారు. నాయంకార విధానంలో ఉండే భూమి కౌలు పద్ధతిలో, సైనిక సేవా నిబంధన క్రింద చక్రవర్తికి చెందిన భూమిని వెనువెంటనే, లేక మధ్యస్థంలో తమ అధీనంలో ఉంచుకొనేవారు. ఈ కౌలు పద్ధతి క్రింద చక్రవర్తికి చెందిన భూమిని

BRAOU

అధీనంలో పొందిన వారిని, నాయకులు, లేక అమర నాయకులనేవారు. అమర నాయకుడు ఎల్లప్పుడూ ఆ భూమిని మరల రైతులకు కౌలుకిచ్చే పద్ధతి వాడుకలో ఉండేది. రాజు భూమిని కౌలుకు తీసుకొన్న కౌలుదార్లు అతనికి సైనికులను సమకూర్చేవారని, నేలటూరి వెంకట రమణయ్య తెలిపారు. నాయంకార వ్యవస్థలో కౌలుదార్లకు, రైతులకు మధ్య సత్సంబంధాలుండేవి. దాని ఫలితంగా, రైతులు భూములను సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

13.2.4 : కౌలుదారీ పద్ధతులు

మధ్య యుగం నాటి వ్యావసాయిక వ్యవస్థలో రెండు కౌలుదారీ పద్ధతులు ఉండేవి. అవి : (1) ఉపకార కౌలుదారీ పద్ధతి; (2) సేవ కౌలుదారీ పద్ధతి. మొదటి రకం కౌలుదారీ పద్ధతిలో, దేవాలయాలు, మఠాలు, జైన బస్తీలు, మసీదులు మొదలగు మతపరమైన సంస్థలకు, మతాచార్యులైన బ్రాహ్మణులకు, భూములను కౌలు లేకుండా, ఉచితంగా, లేదా నామమాత్రపు కౌలుతో ఇచ్చేవారు. రెండవ రకం కౌలుదారీ పద్ధతిలో ప్రభుత్వోద్యోగులకు, వారి సేవలకుగాను ప్రతిఫలంగా భూముల నిచ్చేవారు. రాజ్యం కోసం సైన్యాలను నిర్వహించేందుకు ఆ విధంగా భూములను పొందిన వారికి, కర్ణాటకలో నాయకులని, మహారాష్ట్రలో సరంజమదారులని పేర్లుండేవి. అటువంటి సివిల్, సైనికాధికారులను మహారాష్ట్రలో వతందారులని కూడ అనేవారు. మూడవ రకానికి చెందిన భూములను సేవలందించిన వ్యక్తులకు ప్రతిఫలంగా ఇచ్చేవారు. ఆ భూములను కర్ణాటకలో ఉంబళి భూములని, మహారాష్ట్రలో ఈనాం భూములని అనేవారు.

ఉపకార కౌళ్లు మూడు రకాలు. అవి : 1. బ్రహ్మదేయ; 2. దేవదేయ; 3. మఠపుర అనేవి. బ్రహ్మదేయ కౌలుదారీ పద్ధతిలో బ్రాహ్మణులకు వ్యక్తిగతంగా గాని, లేదా ఒక వర్గంగా గాని, భూములనిచ్చేవారు. బ్రాహ్మణులకు వ్యక్తిపరంగా ఇచ్చిన భూములు, మహారాష్ట్ర లోని ఈనాం భూములను పోలి ఉండేవి. అటువంటి భూములను బ్రాహ్మణుల పాండిత్యాన్ని, లేదా వారు షడ్దర్శనాల వేదాంతాన్ని శిష్యులకు బోధించడాన్ని గాని, గుర్తించి ఇచ్చేవారు. బ్రాహ్మణ వర్గం వారికి తరచుగా గ్రామాలను దానంగా ఇచ్చేవారు. ఈ గ్రామాలకు అగ్రహారాలని, వర్గం లోని ప్రతి బ్రాహ్మణుని కొచ్చిన భాగం భూములకు వృత్తులని పేరు. దేవదేయ కౌలుదారీ పద్ధతిలో దేవునికి ప్రతి దినం, అప్పుడప్పుడూ చేసే పూజలకు, పంచామృతాభిషేకానికి, చాతుర్మాస్య పూజకు, నంద దీపానికి, లేక శాశ్వత దీపానికి, ఇతర రకాల పూజలకు గాను, భూములను దానంగా ఇచ్చేవారు. మత సాంప్రదాయాలను రక్షించి కొనసాగించేందుకు, మఠాల కిచ్చే భూములకు మఠపుర భూదానాలని పేరు. ఇటువంటి భూదానాలను ప్రభుత్వమేగాక, సాధారణ వ్యక్తులు కూడ ఇచ్చేవారు. సాధారణ వ్యక్తులు తమ సొంత భూములను దానంగా ఇచ్చి, మఠాలను స్థాపించడం, దేవాలయాలను నిర్మించిన సందర్భాలు అనేకమున్నాయి. మంత్రులు, సామంతులు, బ్రాహ్మణులకు అగ్రహారాల నివ్వడాన్ని, అనేక శాసనాలు పేర్కొన్నాయి. అటువంటి భూదానాలు సర్వ మాన్య లేక పన్నుల మినహాయింపుతో, లేదా మాన్య, లేక నామమాత్రపు పన్నుతో ఉండేవి.

సేవ కౌలుదారీ పద్ధతి వల్ల, నాయకులు అనే కొత్త తరగతికి చెందిన అధికారులు ఏర్పడ్డారు. విజయనగర సామ్రాజ్యంలో ఈ నాయకులను కొన్ని ప్రాంతాలకు అధికారులుగా నియమించేవారు. ఆ ప్రాంతాల్లో వారు శాంతిభద్రతలను కాపాడాల్సొచ్చేది. ఈ ప్రాంతాలకు, లేదా భూములకు అమరమగనిలు అని, పేరు. అంటే, ఈ భూములను శాశ్వతంగా ఇవ్వడం. దీనికి ప్రతిఫలంగా, ముందుగా నిర్ణయించిన డబ్బు మొత్తాన్ని ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం చెల్లించడం. ఆ ప్రాంతాల్లో

BRAOU

పరిపాలన నిర్వహించేందుకు సివిల్ విధులను నిర్వహించడం నాయకులు చేసేవారు. నాయక పదవిలో నియమించబడిన వ్యక్తి నుండి, అతని అధీనం లోని ప్రాంతాలను, లేక భూములను తిరిగి తీసుకొనే అధికారం, రాజుకుండేది. కాని, ఆచరణలో మాత్రం ఆ విధంగా జరిగేది కాదు. ఎందువల్లంటే, నాయక పదవి వంశపారంపర్యంగా ఉండేది. నాయకులు కాలక్రమేణా శక్తివంతులై, చక్రవర్తి సార్వభౌమత్వాన్ని ధిక్కరించి, తర్వాత కాలంలో సొంత రాజ్యాలను స్థాపించుకొన్నారు. దీనికి ఉదాహరణగా, మైసూర్ రాజు ఒడయార్‌ను, కేలాది రాజు వెంకటప్పను పేర్కొనొచ్చు.

మైసూర్ ప్రాంతంలో కందయ, వరుం, శ్రయ, జోడి మొదలైన వివిధ రకాల కౌలుదారీ పద్ధతులు వాడుకలో ఉండేవి. కందయ కౌలుదారీ పద్ధతిలో రైతులు తమ అధీనం లోని భూములకు ప్రభుత్వం నిర్ణయించిన శిస్తును డబ్బు రూపంలో చెల్లించాల్సుండేది. వారు శిస్తు చెల్లించినంతకాలం, ఆ భూముల మీద వారికి హక్కు ఉండేది. వరుం కౌలుదారీ పద్ధతిలో రైతులు తమ యజమానుల కోసం, లేదా ప్రభుత్వం కోసం, భూములను సాగుచేసేవారు. ఆ రైతులకు వ్యవసాయోత్పత్తిలో నిర్ణయించిన భాగం చెందేది. వారి స్థానం కూలీల లాంటిదే. కాని, ఆ రైతులు భూములను సాగుచేసినంత కాలం, వారిని ఆ భూముల నుండి తొలగించే హక్కు యజమానులకు ఉండేది కాదు. దాని ఫలితంగా, కాలక్రమేణా అటువంటి రైతులు సంవత్సరాల తరబడి భూములను సాగుచేస్తున్నందువల్ల, ఆ భూముల మీద కొన్ని హక్కులను పొందేవారు. అంటే, ఈ కౌలుదారీ పద్ధతిలో భూస్వామికి తన భూముల మీద సంపూర్ణ హక్కులు ఉండేవి కావు. దీనికి ఉత్తర కర్ణాటక ప్రాంతంలో కోర్ కౌలుదారీ పద్ధతి అని పేరుండేది. కోర్ కౌలుదారీ పద్ధతిలో, వరుం కౌలుదారీ పద్ధతిలో లాగ కాకుండా, భూస్వాములు రైతులను తమ భూములనుండి తొలగించే హక్కు ఉండేది. అంటే, ఈ పద్ధతిలో రైతుల పరిస్థితి అధ్వాన్నంగాను, భద్రత లేకుండాను ఉండేది.

శ్రయ కౌలుదారీ పద్ధతి బంజరు భూములను తిరిగి సాగులోకి తీసుకొని వచ్చే ప్రాంతాల్లో వాడుకలో ఉండేది. ఈ పద్ధతిలో మొదటి 3 లేక 4 సంవత్సరాలకు, తక్కువ మొత్తంలో కందయ, లేక శిస్తును చెల్లించడం, తర్వాత 4 లేక 5వ సంవత్సరం నుండి పూర్తి శిస్తును చెల్లించడమనే షరతు మీద, రైతులు భూములను సాగుచేసేవారు. ఈ పద్ధతి మహారాష్ట్ర లోని, ఇన్తవ కౌలుదారీ పద్ధతిని పోలి ఉండేది.

జోడి కౌలుదారీ పద్ధతిలో, ప్రభుత్వానికి నామమాత్రపు శిస్తును చెల్లించే పద్ధతి మీద, రైతులు భూములను సాగుచేసేవారు. జోడి భూములు మొట్టమొదట బ్రాహ్మణులకు శిస్తు మినహాయింపుతో ఇచ్చిన ఈనాం భూములు. కాని, టిప్పు సుల్తాన్ పాలనలో ఈనాం భూముల మీద కూడ పూర్తి శిస్తును వసూలు చేసేవారు. కాని, పూర్ణయ్య కాలంలో శిస్తును నామమాత్రంగా ఉండే విధంగా తగ్గించారు. అందువల్ల, ఈ భూములకు జోడి ఈనాం భూములని, వాటి యజమానులకు జోడి దారులని పేరు వచ్చింది.

మహారాష్ట్రలో సంరంజమదారులు, కమవిస్‌దారులు, పతందారులకు కొన్ని ప్రాంతాలను ఇచ్చేవారు. వారు ముందుగా ప్రభుత్వం నిర్ణయించిన కప్పాన్ని కట్టేవారు. స్థానికంగా ఉండే ప్రభుత్వోద్యోగులకు జీతాలకు బదులుగా భూముల నిచ్చేవారు. కర్ణాటకలో గ్రామాధికారులైన గౌడుంబలికి, మహారాష్ట్రలో గ్రామాధికారులైన పతల్కి-పతన్‌లకు భూముల నిచ్చేవారు.

BRAOU

13.2.4.1 : అమర నాయంకార పద్ధతి

అమర భూములను రెండు తరగతులుగా విభజించేవారు. అవి : (1) అమర లేక నాయంకార భూములు; (2) ఉంబళి లేక ఉంబళిగె భూములు. శాసనాలు సాధారణంగా నాయంకార అని, కొన్ని శాసనాలు అమర నాయంకార అని పేర్కొన్నాయి. అమర అంటే రాకుమారుడుగాని, పాళెగారుగాని, సైనిక, లేక రక్షణసేవ నిబంధన క్రింద ఒక రాబడిని ఈనాం క్రింద ఇవ్వడం. ఈనాం పొందిన వ్యక్తి నిబంధన క్రింద నిర్ణయింపబడిన సేవ చేయడంలో విఫలమైతే, ఈనాం ఇచ్చిన వ్యక్తి ఆ ఈనాంను రద్దుచేసి, తిరిగి తీసుకోవచ్చు. విజయనగర రాజుల కాలంలో నాయకుడు సైనికాధికారిగా ఉండేవాడు. కర అంటే పదవి. దీనిని బట్టి, అమరనాయంకార అంటే విజయనగర రాజులు రాబడి వచ్చే భూమిని ఒక సైనికాధికారికి ఇవ్వడం. విజయనగర సామ్రాజ్యం లోని భూములు అధిక శాతం, ఈ కౌలు పద్ధతిలో సాగుచేసేందుకు సైనికాధికారుల అధీనంలో ఉండేవి. ఈ భూములను సాగుచేసేందుకు వాటిని రైతులకు తిరిగి కౌలుకు ఇచ్చి, వారి నుండి శిస్తును వసూలు చేసుకొనేవారు.

13.2.4.2 : ఉంబళి పద్ధతి

ఉంబళి లేక ఉంబళిగె అనేది "శిస్తు మినహాయింపుతో ఈనాంగా ఇచ్చిన భూమి, లేక గ్రామం" అని కిట్టెల్ తెలిపారు. కాని, అది "ఒక వ్యక్తికి అతని జీవనోపాధికోసం ఇచ్చిన ఈనాం" అని, "ప్రభుత్వ సేవను పరిగణనలోకి తీసుకొని, దానికి ప్రతిఫలంగా ప్రభుత్వం ఇచ్చిన భూమి" అని, విల్సన్ తెలిపారు. ఉంబళి గ్రామం అంటే "ప్రభుత్వ సేవకు పారితోషికంగా, లేక నిబంధనగా, ప్రభుత్వం శిస్తు మినహాయింపుతో ఇచ్చిన గ్రామం" అని కూడ విల్సన్ తెలిపారు. దీనిని బట్టి (1) ఉంబళి లేక ఉంబళిగె అనేది శిస్తు మినహాయింపుతో ప్రభుత్వం ఇచ్చిన భూమి అని, (2) దానిని ఒక వ్యక్తికి అతడు చేసిన ప్రభుత్వ సేవలకు గాను ఇచ్చినదని, (3) ప్రభుత్వానికి సేవలుచేసే నిబంధన క్రింద దానిని ఇచ్చేవారని తెలుస్తుంది.

BRAOU

ఉంబళి భూములు అధీనంలో ఉన్నవారిని ఉంబళిగార్లు అనేవారు. ఉంబళిగార్లు రెండు తరగతులకు చెందినవారు: (1) గతంలో చేసిన ప్రభుత్వ సేవకు ప్రతి ఫలంగా ఉంబళి భూములను పొందినవారు; ఉంబళి గ్రామాలకు, అగ్రహారాలకు మధ్య తేడా ఉండేది కాదు; దండిగె, ఉంబళి, పాలకి ఉంబళి, హస ఉంబళి ఈ తరగతికి చెందినవే; విజయనగర రాజులు బ్రాహ్మణులకు, ఇతరులకు పల్లకీలు, గుర్రాలు, ఏనుగుల మీద స్వారి చేసేందుకు, ఛత్రాలు, వింజామరల నుపయోగించుకొనేందుకు హక్కు నిచ్చేవారు; దీనికి తోడు, వారికి భూములను కూడ ఈనాంగా ఇచ్చేవారు; ఆ భూముల నుండి వచ్చిన వ్యవసాయోత్పత్తిలో, వారు గుర్రాలు, ఏనుగులు మొదలైన వాటి మీద అయ్యే ఖర్చును భరించాల్సొచ్చేది; (2) ప్రభుత్వానికి సేవలుచేసే నిబంధన క్రింద ఉంబళి భూములను పొందినవారు; ఉంబళి భూములను అమర ఉంబళిగె అని కూడ అనేవారు; అమర ఉంబళిగె భూములను అధీనంలో కలిగినవారు, సైనికసేవ చేయవలసి ఉండేది; కాని, వారికి కప్పం నుండి మినహాయింపు ఉండేది. ఈ రెండు రకాల ఉంబళి భూములను రైతులు సాగుచేసి, వాటి యజమానులకు కౌలును చెల్లించేవారు.

13.2.5 : మాన్య గ్రామాలు

మాన్య గ్రామాలంటే శిస్తు మినహాయింపును పొందిన గ్రామాలు. విజయనగర రాజులు హిందూ మతాన్ని గాఢంగా అభిమానించేవారు. వారు హిందూ మతాన్ని అనేక విధాలుగా ప్రోత్సహించే చర్యలను

చేపట్టేవారు. వారు సాధారణంగా వ్యక్తులకు, సంస్థలకు భూములను చాలా స్వల్పంగా ఉండే శిస్తుతో ఈనాంగా ఇచ్చేవారు. ఈ విధంగా ఇవ్వబడిన భూములను **రాయవాచకం** నాలుగు తరగతులుగా విభజించింది. అవి: 1. బ్రహ్మోదాయ, 2. దేవాదాయ, 3. మఠపుర, 4. సర్వమాన్య భూములు.

బ్రహ్మోదాయ అంటే, ఈనాంగా (grant), లేక పరిలబ్ధిగా (perquisite) బ్రాహ్మణులకు ఇచ్చినది. ఈ ఈనాంలు సాధారణంగా భూముల రూపంలో ఉండేవి. ఆ భూములు తక్కువ విస్తీర్ణం గల భూములు, లేక మొత్తం గ్రామాలుగా ఉండేవి. అటువంటి గ్రామాలను అగ్రహారాలు, శ్రోత్రీయాలనే వారు. వీటిని బ్రాహ్మణులకు వారి పాండిత్యాన్ని గుర్తించి, పారితోషికంగా గాని, లేక వారు యువతీ యువకులకు మతపరమైన, లౌకికమైన విజ్ఞానాన్ని బోధించినందుకు ప్రతిఫలంగా గాని, ఇచ్చేవారు.

దేవాదాయ భూములను దేవాలయాలకు ఈనాంగా ఇచ్చేవారు. దేవతలకు నిత్య పూజలు, బ్రహ్మోత్సవాలు, మాసోత్సవాలను జరిపేందుకు ఈ తరగతికి చెందిన భూములను ఇచ్చేవారు. దైవ భక్తి గలవారు, మోక్షం కోసం పాటుపడేవారు, ఇటువంటి భూములను దేవాలయాలకు ఇచ్చి, ఆ భూముల నుండి వచ్చే రాబడిని దైవ పూజలకు, దేవతా ఉత్సవాలకు ఖర్చుపెట్టే ఏర్పాటును చేసేవారు.

మఠాలకు మఠపుర భూముల నిచ్చేవారు. దీని ముఖ్య ఉద్దేశం, మత సిద్ధాంతాలను, మత సూత్రాలను అధ్యయనం చేసి, ప్రజలకు ప్రచారం చేయడం. ఈ మూడు తరగతులకు చెందిన భూములను పొందినవారు, ప్రభుత్వానికి స్వల్పంగా ఉండే జోడి, లేక శ్రోత్రీయ అనే కొలును ప్రతి సంవత్సరం చెల్లించేవారు.

సర్వమాన్య తరగతికి చెందిన భూములను పొందినవారు, ఏవిధమైన కొలును ప్రభుత్వానికి చెల్లించే అవసరం లేకుండేది. తాము పొందిన భూముల నుండి వచ్చే రాబడిలో ప్రభుత్వానికి ఏమాత్రం శిస్తు చెల్లించకుండా, మొత్తం రాబడిని తామే అనుభవించేవారు. అనేక అగ్రహారాలు, పురాలు పూర్తిగా శిస్తు మినహాయింపుతో ఉండేవి.

కొడగి అనేవి శిస్తు మినహాయింపు పొందిన మరొక తరగతికి చెందిన భూములు. కొడగి, లేక కొడిగె అనేది సాధారణంగా శిస్తు మినహాయింపుతో, బహుమతిగా లేక ఈనాంగా ఇవ్వబడిన భూమి. రెండు రకాల కొడగి ఈనాంలను నాటి శాసనాలు పేర్కొన్నాయి. అవి : 1. కట్టు కొడగె; 2. నెత్తర లేక రక్త కొడగె. కట్టు కొడగె అనేవి చెరువు, దేవాలయం, లేక ప్రజలకు ఉపయోగపడే ఏదైనా భవనాన్ని నిర్మించిన వ్యక్తికి, లేక వ్యక్తులకు పారితోషికంగా ఇచ్చే కొడగె భూములు. రక్త కొడగె అనేవి, రాజ్యానికి సేవ చేస్తూ, జీవితాలను త్యాగం చేసి మరణించిన యోధుల బంధువులకు ఇచ్చిన కొడగె భూములు.

కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో మరొక రకానికి చెందిన కౌలుదారీ పద్ధతి వాడుకలో ఉండేది. రాజు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు, దేశం లోతట్టు ప్రాంతాల్లోని అడవులను ధ్వంసం చేసి, పునరుద్ధరించిన భూములను సాగుచేసేందుకు రైతులకు ఇవ్వాలని **ఆముక్తమాల్యద** పేర్కొంది. పాత గ్రామాలున్న ప్రదేశాల్లో కొత్త గ్రామాలను నిర్మించినప్పుడు, ఆ గ్రామాలను ఆనుకొని ఉండే భూములు ఈ తరగతికి చెందినవి. ఈ ప్రదేశాల్లో నివాసాన్ని ఏర్పాటు చేసుకొని ఆ భూములను సాగుచేసేందుకు ఆసక్తిగలవారికి, ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలను కలుగచేసేది. వారికి మొదటి సంవత్సరానికి, లేక మూడు సంవత్సరాలకు శిస్తు మినహాయింపు నిచ్చేది. ఆ తర్వాత వారు,

BRAOU

స్వల్పంగా ఉండే రేట్లలో పన్నులను చెల్లించాల్సుండేది. కాలక్రమేణా, ఆ పన్నులను క్రమంగా పెంచి, పరిసర గ్రామాల్లోని భూముల మీద అమల్లో ఉన్న పన్నులతో సమానంగా విధించేవారు.

కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో స్థిరపడిన రైతులు గ్రామానికి చెందిన భూములను 16 భాగాలుగా విభజించి, పంచుకొనేవారు. అందువల్ల, ఈ తరగతికి చెందిన గ్రామాలను, వీసవడి, లేక 16వ వంతు గ్రామాలనేవారు. వీసవడి గ్రామాల్లో భూముల సాగు, పన్నుల చెల్లింపులకు సంబంధించిన అంతర్గత ఏర్పాట్ల గురించి, సర్ థామస్ మన్రో ఈ విధంగా వివరించారు. " భూమిని, కౌళ్ళను 16 భాగాలుగా విభజించేవారు. సాగుచేసే కాలం సమీపించినప్పుడు, వీసవడి గ్రామాల రైతులు అందరూ సంవత్సరానికి చెల్లించాల్సిన వారి అనేక కౌళ్ళను క్రమబద్ధీకరించేందుకు సమావేశమయ్యేవారు. ప్రతి వ్యక్తి వ్యవసాయ వాటాను, అందరి మొత్తం వ్యవసాయ వాటాను, దానికి సరిపోయే భూమి మొత్తాన్ని నిర్ణయించి, దాని ప్రకారం దాన్ని విభజించి, ప్రతి మనిషికి అతడు సాగుచేసేందుకు గల సాధనాలకు సరిపోయే భాగాన్ని ఇచ్చి, అతని భాగానికి చెల్లించాల్సిన కౌలును నిర్ణయించేవారు. అతని భాగం ఒకటి, లేక రెండైన (పదహారు వంతుల్లో,) గత సంవత్సరంతో పోలిస్తే గ్రామ మొత్తం కౌలు ఎక్కువైనా, తక్కువైనా, అతడు ఈ భాగాన్ని చెల్లించేవాడు" అని, సర్ థామస్ మన్రో తెలిపాడు. రైతుల అధీనం లోని భూములను మార్చొచ్చు, లేదా తిరిగి పంపిణీ చేయొచ్చు.

గుత్తిగె భూములు మరొక తరగతికి చెందినవి. గుత్త అనగా కౌలు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వం నుండి కౌలుకు తీసుకొన్న భూములను గుత్తిగె భూములనేవారు. ప్రభుత్వం భండారవాడ, లేక రాజుకు చెందిన భూములను కాంట్రాక్టర్లకు ఇచ్చేది. వారు ఆ భూముల మీద గుత్త, లేక కౌలును ప్రభుత్వానికి చెల్లించేవారు. కొన్ని సందర్భాల్లో ఈ పద్ధతిని అమర నాయకులు కూడ అనుసరించేవారు. గుత్తదారుకు చక్రవర్తికి, లేక అమర నాయకునికి చెల్లించాల్సిన కౌలును వసూలు చేసుకొనే అధికారం మాత్రమే ఉండేది. అతనికి ఇతర హక్కులు గాని, లేక ప్రత్యేక అధికారాలుగాని ఉండేవి కావు. గుత్తిగె భూములను సాగుచేసేందుకు వాటిని కాంట్రాక్టర్లు రైతులకు ఇచ్చేవారు. రైతులు ఆ భూములను సాగుచేసి, వ్యవసాయోత్పత్తిలో ముందుగా నిర్ణయించిన భాగాన్ని కాంట్రాక్టర్లకు చెల్లించేవారు.

BRAOU

13.3 : భూమి శిస్తు విధింపు విధానం

మధ్య యుగంలో భూమి శిస్తు విధింపు విషయంలో, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో రెండు విభిన్న పద్ధతులు వాడుకలో ఉండేవి. కర్ణాటకలో సాంప్రదాయ హిందూ పద్ధతులను అనుసరించేవారు. కాని, మహారాష్ట్రలో మాత్రం, నిజాంషాహీలు పాలించిన అహ్మద్‌నగర్, అదిల్‌షాహీలు పాలించిన బీజాపూర్‌లో వాడుకలో ఉన్న పద్ధతిని, కొద్ది మార్పులతో అవలంబించారు.

విజయనగర రాజులు, వారి సామంతులు పాలించిన కర్ణాటక ప్రాంతంలో, భూములను వివిధ రకాలుగా విభజించారు. నీటి సదుపాయాలాధారంగా భూములను, 1. మాగాణి భూములు (గద్దె); 2. మెట్ట భూములు (బెద్దలు) అని, రెండు రకాలుగా విభజించారు. మాగాణి భూములు సాధారణంగా పల్లపు భూములుగా ఉండి, వాటికి పుష్కలంగా నీటి వసతి ఉండేది. మెట్ట భూములు మెరక భూములుగా ఉండి, వాటికి నీటి వసతి చాలా తక్కువగా ఉండేది. మాగాణి భూములు వరి ధాన్యం భూములని, తోట భూములని రెండు రకాలు.

భూమి రక మాధారంగా, మరొక విభజన ఉండేది. ఈ విభజన మాగాణి, మెట్ట భూములకు రెండింటికి వర్తించేది. మైసూర్ ప్రాంతంలో ఈ క్రింద పేర్కొన్న 8 రకాల భూములుండేవి.

1. యేరె - ప్రత్తిని పండించే నల్లరేగడి భూములు. ఈ భూముల్లో రాళ్ళు ఉండేవి కావు.
2. కారె - ప్రత్తిని పండించే నల్లరేగడి భూములు. కాని, ఈ భూముల్లో ఎక్కువగా రాళ్ళుండేవి.
3. కెంగలు (కెంపు) - ఎర్రరేగడి భూములు
4. మరలు (మలలు) - ఇసుకనేల భూములు
5. కల్లు (మురుచు) - రాతినేల భూములు
6. బిలె (కర్లు) - సారవంతమైన తెల్లని బంకమట్టినేల భూములు
7. మస్కు (కబ్బు) - తోట భూములు
8. సొండు - చవుడు భూములు

ఇక్కేరి ప్రాంతంలో మాగాణి భూములు ఈ క్రింది పేర్కొన్న 5 రకాలుగా ఉండేవి.

1. ఉత్తమం - నల్లరేగడి భూములు, ఇసుక కలిసిన నల్లరేగడి భూములు.
2. మధ్యమం - ఎర్రరేగడి భూములు, మిశ్రమ భూములు
3. కనిష్ఠం - నీటి ఊటలున్న చవుడు భూములు
4. అధమం - తడి కానరాని క్షార భూములు
5. అధమాధమం - ఇసుకతో నిండిన నీటి తలానికంటే ఎత్తునున్న భూములు

ఈ విధంగా మాగాణి భూములను భూమి రకాన్ని బట్టి, దాని ఉత్పాదక శక్తిని బట్టి 5 రకాలుగా విభజించారు. ఈ సూత్ర మాధారంగానే మెట్ట భూములను (బెద్దలు లేక హక్కల్), ఈ క్రింది పేర్కొన్న 6 రకాలుగా విభజించారు.

1. యేరి - నల్లరేగడినేల భూములు
2. కరి మస్సబ్ - ఇసుకున్న నల్లని బంకమట్టి నేల భూములు
3. కెమ్మన్ - ఎర్ర నేల భూములు
4. మలల్ - ఇసుక నేల భూములు
5. ఇమ్మన్ - మిశ్రమ నేల భూములు
6. గోనికల్ - రాళ్ళున్న నేల భూములు

భూమి శిస్తును మదింపు చేసే సందర్భంలో, భూమి స్వభావం, పండించే పంటల స్వభావం, నీటి వనరుల సదుపాయం, మొదలైన విషయాలను పరిగణనలోకి తీసుకొనేవారు. కొన్ని భూములు పూర్తిగా వర్షాల మీద ఆధారపడి ఉండేవి. మరి కొన్ని భూములకు తగినంత నీటి వసతి ఉండేది. కొన్ని భూములు నది ఒడ్డు నానుకొని ఉండేవి. ఇంకొన్ని భూములకు బావుల నుండి నీటి

BRAOU

సదుపాయముండేది. అంతేగాక, కొన్ని సమయాల్లో మాగాణి భూముల్లో మెట్ట పంటలను, మెట్ట భూముల్లో మాగాణి పంటలను పండించేవారు. ఈ విషయాలన్నింటినీ భూమి శిస్తు మదింపు సందర్భంలో పరిగణనలోకి తీసుకొనేవారు. అందువల్ల, నిర్ణయించిన భూమి శిస్తు, పండించిన పంటలను బట్టి, భూములున్న ప్రాంతాన్ని బట్టి, భూమి సారాన్ని బట్టి, నీటి వనరుల సదుపాయాన్ని బట్టి మారుతుండేది.

13.3.1 : భూమి శిస్తు విధానం

వ్యవసాయోత్పత్తిలో ఆరో వంతు (1/6) భూమి శిస్తుగా రాజుకు చెందుతుందని ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి. విజయనగర సామ్రాజ్య స్థాపకుల గురువు విద్యారణ్యుడు పరాశర గ్రంథం మీద వ్రాసిన వ్యాఖ్యానం, **పరాశరమాధవీయం** కూడ పంటలో ఆరో వంతు (1/6) భూమి శిస్తుగా రాజుకు చెందుతుందని పేర్కొంది. కాని, విశాలంగా ఉండే విజయనగర సామ్రాజ్యంలో సైనిక, పరిపాలనావసరాలకు అధికంగా ఆర్థిక వనరులు కావాల్సొచ్చేవి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, విజయనగర రాజులు భూమి శిస్తును పంటలో మూడో వంతు గాను (1/3), తర్వాత సగ భాగం గాను, (1/2) పెంచారు. ప్రభుత్వానికి చెందే భాగాన్ని 'కోరు' అనేవారు. ప్రభుత్వం కొన్ని రకాల భూముల మీద ఉత్పత్తిలో ముగ్గోరు (1/3) ను, సంగోరు (1/2)ను శిస్తుగా విధించేదని, నాటి శాసనాల వల్ల తెలుస్తూంది. పంటలో సగ భాగం ప్రభుత్వానికి చెందేదని, ముందు కాలంలో క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన శాసనం కూడ తెలిపింది.

విజయనగర కాలంలో వివిధ రకాల భూముల మీద విభిన్న రేట్లతో కూడిన పన్నుల విధానం అమల్లో ఉండేది. ప్రాచీన, మధ్య యుగాలకు చెందిన ధర్మశాస్త్ర రచయితలు కూడ, ఈ పన్నుల విధానాన్ని సమర్థించారు. వివిధ రకాల భూముల మీద వివిధ రేట్లలో పన్నులను విధించడాన్ని, **శుక్రనీతి** సిఫారస్ చేసింది. ప్రభుత్వం కాలువలు, బావులు, చెరువుల ద్వారా నీటి సదుపాయం కలిగిన భూముల మీద మూడో వంతు (1/3), వర్షాధార భూముల మీద నాలుగో వంతు **(1/4)**, నదుల నుండి నీటి వసతి గల భూముల మీద సగ భాగం (1/2) , రాతినేల భూముల మీద ఆరో వంతు (1/6)ను, భూమి శిస్తుగా విధించవచ్చని **శుక్రనీతి** తెలిపింది.

భూసారం మీద ఆధారపడ్డ పన్నుల విధానానికి సంబంధించిన శుక్రుని సూత్రాన్ని, విజయనగర రాజులు అవలంబించారు. పరాంటపాడు రైతులు వివిధ రకాల భూములకు సంబంధించి, వివిధ రకాల భూమి శిస్తు మదింపు రేట్ల గురించి చేసుకొన్న ఒప్పందాన్ని, రెండవ దేవరాయల కాలం నాటి తంజావూరు జిల్లా లోని శాసనం పేర్కొంది. భూమి రకాన్ని బట్టి, దానిలో పండించే పంటను బట్టి, దానికి గల నీటి వసతిని బట్టి భూమి శిస్తును మదింపు చేసేవారని, ఈ శాసనం వల్ల తెలుస్తూంది. వరి పండే భూముల మీద విధించే భూమి శిస్తు రేటు అధికంగా ఉండేది. దానితో పోలిస్తే, తోట భూముల మీద వేసే భూమి శిస్తు రేటు తక్కువగా ఉండేది. మెట్ట పంటలను పండించే భూముల మీద విధించే భూమి శిస్తు రేటు, అన్నిటికంటే స్వల్పంగా ఉండేది. అధిక పన్నుల ఫలితంగా భూములను సాగుచేయకుండా వదిలేసిన రైతులకు, వారు చెల్లించాల్సిన పన్నులకు సంబంధించి కొన్ని రాయితీల నిచ్చే సందర్భంలో, భూమి నాణ్యాన్ని బట్టి మాత్రమే రాజుకు శిస్తును చెల్లించేవారని, అనంతపురం జిల్లా లోని చ్యాబల శాసనం వల్ల తెలుస్తూంది.

రాజుకు చెందిన భూముల నుండి రాజు మేల్వారం, లేక ఉత్పత్తిలో అధిక భాగాన్ని పొందేవాడని, తమిళనాడులో దొరికిన శాసనాల వల్ల తెలుస్తూంది. రైతుకు కుడివారం, లేక స్వల్ప భాగాన్ని

BRAOU

మాత్రమే వదిలేవారని కూడ, ఈ శాసనాలు పేర్కొన్నాయి. ఈ రకం పంపకాన్ని క్రీ.శ. 12వ శతాబ్దానికి చెందిన శాసనాలు కూడ పేర్కొన్నాయి. మేల్వారం వ్యవసాయోత్పత్తిలో మూడో వంతుగా (1/3) ఉండేదని, రెండవ రాజాధిరాజుకు చెందిన క్రీ.శ. 1177 నాటి శాసనం వల్ల తెలుస్తూంది. కాని, వ్యవసాయోత్పత్తిలో ప్రభుత్వానికి, రైతుకు చెందే భాగాలు వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉండేవి. దక్షిణ ఆర్కాట్ జిల్లా లోని కంగినయూర్ వద్ద దొరికిన క్రీ.శ. 1384 నాటి శాసనం వల్ల, రైతుకు సగ భాగం (1/2) మాత్రమే చెందేదని తెలుస్తూంది. వక్క, కొబ్బరి, మామిడి చెట్లను పెంచే దేవాలయ భూముల మీద మేల్వారం ఉత్పత్తిలో (3/4) వంతుగా ఉండేదని, మిగిలిన నాలుగో భాగం (1/4) రైతుకు చెందేదని, కాని అనావృష్టి సంభవించినప్పుడు చెట్లు ఎండిపోయినందువల్ల, కౌలుదార్లైన రైతులను ఉచితంగా చెట్లు నాటు మని కోరారని, వారు చెల్లించాల్సిన మేల్వారంను తగ్గించి, ఉత్పత్తిలో (2/3) వంతుగా నిర్ణయించారని, తమిళనాడు లోని చిన్న కాంచీపురం శాసనం పేర్కొంది. దేవాలయ భూముల నుండి లభించే వ్యవసాయోత్పత్తిలో దేవాలయ భాగం 51 శాతం-75 శాతం మధ్య ఉండేదని, తిరుపతి దేవాలయాల శాసనాల వల్ల తెలుస్తూంది.

13.3.2 : భూమి శిస్తు రకాలు

ప్రతి గ్రామం లోని భూములను రెండు ప్రధాన తరగతులుగా విభజించేవారు. అవి : 1. సాగు భూములు; 2. పచ్చిక భూములు. ఆ భూముల మీద విభిన్న రకాల పన్నులను వసూలు చేసేవారు. సాగు భూములు 1. నీరారంభ; 2. కాడారంభ అనే రెండు రకాలుగా ఉండేవి. నీరారంభ భూములు వరి, చెరకు, తమలపాకులు, కూరగాయలు, పండ్లను పండించే మాగాణి భూములు. ఈ భూములకు తగినంత నీటి సదుపాయముండేది. కాడారంభ భూములు జొన్నలు, పప్పు ధాన్యాలు మొదలైన పంటలను పండించే మెట్ట భూములు. ఈ భూములు నీటి వసతి కొరకు వర్షాల మీద ఆధారపడి ఉండేవి. సాగు భూములను వాటి సారం, నీటి సదుపాయాలాధారంగా ఉన్నత, మధ్య, అధమ రకాలుగా విభజించేవారు. భూముల నుండి వచ్చే వ్యవసాయోత్పత్తి ఆధారంగా పన్నులను విధించేవారు. మాగాణి భూముల మీద వేసే పన్ను, మెట్ట భూములమీద వేసే పన్ను కంటే అధికంగా ఉండేది. ఎందువల్లంటే, మాగాణి భూముల నుండి ఎక్కువ ఉత్పత్తి వచ్చేది. మెట్ట భూముల మీద కూడ, వాటిలో పండించే పంటలాధారంగా భూమి శిస్తును విధించేవారు.

విజయనగర రాజుల కాలంలో భూముల మీద ఈ క్రింద పేర్కొన్న పలు రకాల పన్నులను విధించేవారు.

1. 'సిద్ధాయం' అనేది భూముల మీద ప్రతి సంవత్సరం వసూలుచేసే నిర్ణీత పన్ను. ఇది భూమి శిస్తు రకాల్లో ముఖ్యమైంది. దీనిని వస్తు రూపం లోను, ధన రూపం లోను, వసూలు చేసేవారని, క్రీ.శ. 10వ శతాబ్దానికి చెందిన శాసనాల వల్ల తెలుస్తూంది. కాని, విజయనగర రాజుల కాలంలో, ఈ పన్నును డబ్బు రూపం లోనే వసూలు చేసేవారు. ఈ విషయాన్ని కర్ణాటక శాసనాలు ధృవపరుస్తున్నాయి.

2. 'కోరు' అనేది పండిన పంటలో, భూముల యజమానులైన ప్రభుత్వం, లేక దేవాలయానికి చెల్లించే భాగం.

3. 'శ్రోత్రీయం' అనేది ఈనాం భూముల మీద విధించే అతి స్వల్పంగా ఉండే నామమాత్రపు పన్ను.

BRAOU

4. 'కాణిక' అనే శిస్తును తెలుగు శాసనాలు పేర్కొన్నాయి. ఈ పన్ను రైతులు రాజుకు కట్టే కప్పమని, పి.వి. పరబ్రహ్మశాస్త్రి తెలిపారు. కాని, విజయనగర కాలం నాటి శాసనాల బట్టి, ఇది సాధారణంగా వేసే పన్ను అని తెలుస్తుంది. దీనిని, విజయనగర సామ్రాజ్యం లోని అన్ని రకాల భూముల మీద విధించేవారు. తమిళ శాసనాలు దీనిని 'కణక్కు' అని పేర్కొన్నాయి. ప్రజల నుండి ఈ ఈ పన్నును వసూలుచేసి, రాజుకు కొన్ని సందర్భాల్లో కానుకల రూపంలో ఇచ్చేవారు.

5. 'కట్నం' అనే పన్నును కూడ, అన్ని రకాల భూముల నుండి వసూలు చేసేవారు. కట్నమనగా పై అధికారులకు, వారి క్రింది అధికారులు ఇచ్చే కానుక.

6. నాటి శాసనాలు 'కట్నం' అనే పన్నును పేర్కొన్నాయి. గ్రామ కట్నమనేది, గ్రామాల నుండి వసూలు చేసే పన్ను.

7. కప్పంను అనేక శాసనాలు పేర్కొన్నాయి. కప్పం అనేది సార్వభౌములకు, వారి క్రింది అధికారులు చెల్లించే కప్పం.

8. 'కడ్డాయం' అనేది ఈనాం భూముల మీద విధించే పన్ను అని, నేలటూరి వెంకటరమణయ్య తెలిపారు.

9. 'పంగ', లేక 'పంగం' అనే పన్నును, ఆంధ్ర ప్రాంతంలో వసూలు చేసేవారు. దేవతలకు, బ్రాహ్మణులకు చెందిన భూముల మీద ప్రభుత్వం ఈ పన్నును విధించి, వ్యవసాయోత్పత్తిలో నాలుగో వంతు (1/4) ను వసూలు చేసేది.

10. పచ్చిక భూముల మీద 'పుల్లరి' అనే పన్నును విధించేవారు. పశు పోషణకు భూములను ఉపయోగించుకొనే వారి నుండి, ప్రభుత్వం ఈ పన్నును వసూలు చేసేది.

11. 'వెట్టి' ని అన్ని గ్రామాల నుండి వసూలు చేసేవారు. రాజులు విధించే ఉచిత శ్రమకు బదులుగా, రైతుల మీద ఈ పన్నును విధించేవారు.

12. వీసబాడి గ్రామాల్లోని భూముల మీద, 'వీసబాడి' అనే పన్నును విధించేవారు.

13. మాన్య గ్రామాల్లోని భూముల మీద, 'పుట్టి తూములు' అనే పన్నును విధించేవారు. ఈ శిస్తును ఒక పుట్టికి ఒక తూము లెక్కన, అంటే వ్యవసాయోత్పత్తిలో 20వ వంతును వసూలు చేసేవారు.

14. కొన్ని సేవల నిమిత్తం, 'మేర' అనే పన్నును గ్రామాల్లోని రైతుల మీద విధించి, ధాన్య రూపంలో వసూలు చేసేవారు.

15. 'ఆకుల మంత్రాయం' అనే పన్నును, తమలపాకులు పండించే రైతుల నుండి వసూలు చేసేవారు.

16. నీటి తూములను నిర్వహించేందుకు, రైతుల మీద 'అలుగు రూకలు' అనే పన్నును విధించేవారు.

17. గ్రామాలకు రక్షణ ఏర్పాట్లు చేసినందుకు, రైతుల నుండి 'గ్రామ కావలి' అనే పన్నును వసూలు చేసేవారు.

BRAOU

18. పంట నూర్పిడి సమయంలో, రైతుల నుండి 'పంట సుంకం' అనే పన్నును వసూలు చేసేవారు.

19. మత సంస్థలు వాటి చెరువుల ద్వారా వాటి అధీనం లోని భూములకు నీటి సదుపాయాన్ని కల్పించినందుకు, వాటి మీద నీటి పుల్లరి అనే పన్నును విధించేవారు. ఈ నీటి పన్నును కొన్ని శాసనాలు 'నీటు బేటి' అని, తమిళ శాసనాలు 'నీరనివరై' అని పేర్కొన్నాయి.

13.3.3 : విధింపు సూత్రాలు

భూమి శిస్తు విధింపు, వసూలు చేయడం ప్రభుత్వానికి ముఖ్య విధిగా ఉండేది. ప్రభుత్వానికి ఆదాయం ప్రధానంగా భూమి శిస్తు ద్వార వచ్చేది. భూమి శిస్తు మదింపుకు సంబంధించి, క్రీ.శ. తొలి శతాబ్దాల్లో అనుసరించిన పద్ధతుల గురించి, తగిన సమాచారం లేదు. కాని, తర్వాత కాలంలో దానికి సంబంధించిన విశ్వసనీయమైన సమాచారం లభించింది.

పల్లవుల కాలం నాటి ప్రాకృత తామ్ర శాసనాలు, తొలి సంస్కృత శాసనాల వల్ల, నాగలి, నివర్తన, పట్టిక అనే భూమి పరిమాణాలు వాడుకలో ఉండేవని తెలుస్తూంది. హీరహదగళ్ళి తామ్ర శాసనం హల శతసహస్ర, లేక లక్ష ఎద్దు నాగళ్ళ భూమిని పేర్కొంది. దీనిని బట్టి, ఒక నాగలి భూమంటే ఒక నాగలి, రెండు ఎద్దులతో నిర్ణీత సమయంలో సాగు చేయగలిగిన భూమని భావించొచ్చు. 'నివర్తన' అంటే, ఒక వ్యక్తి నిర్ణీత సమయంలో ఒక స్థానం నుండి బయలుదేరి, ఒక గీతను అనుసరిస్తూ, పయనించి, తిరిగి వస్తే, దాని విస్తీర్ణం గల భూమి. 'పట్టి' లేక 'పట్టిక' అంటే, గొర్రెల మంద ఉండేందుకు వీలైన విస్తీర్ణం గల భూమి. 'పాడగం' అనేది మరొక భూమి పరిమాణం. ఒక గ్రామం మొత్తాన్ని గాని, గ్రామంలో భాగాన్ని గాని, లేక గ్రామం లోని వ్యవసాయ యోగ్యమైన భూమి భాగాన్ని గాని, 'పాడగం' అనే వారు. 'పాడగం' 240 కుళిల భూమికి సమానమని, ఒక శాసనం పేర్కొంది. కొలత బద్దల్లో 4, 8, 12, 16 జానల పొడవు గలవి, కదంబుల పాలనలో నివర్తన, మత్త, కమ్మ అనే భూమి కొలతల పరిమాణాలు వాడుకలో ఉండేవి. శాతవాహనుల కాలంలో, భూమిని కొలిచి, సర్వే చేసేందుకు 'రజ్జుకలు' అనే అధికారులు ఉండేవారు. గాంగుల కాలంలో భేరుండ కర్ర, గాంగ కర్ర, కచ్చవి కర్ర, పరిశేక కోల్, దండం అనే కొలబద్దలు వాడుకలో ఉండేవి.

పాండ్యులు, చోళులు, విజయనగర రాజుల కాలం నాటి భూమి శిస్తు మదింపు పద్ధతులను గురించి, స్పష్టమైన సమాచారం లభించింది. సాగు చేయబడిన భూములను మాగాణి భూములని, మెట్ట భూములని రెండు రకాలుగా విభజించేవారు. అటవీ భూములనే మూడో రకం భూములను కూడ, కొన్ని శాసనాలు పేర్కొన్నాయి. మాగాణి భూముల మీద పన్ను వేసేందుకు, భూమి సారాన్ని, పండించే పంట స్వభావాన్ని, భూమి నుండి వచ్చే పంట అంచనాను, నీటి పారుదల సదుపాయాల్ని, కౌలు కాలాన్ని పరిగణనలోకి తీసుకొనేవారు. భూమి సార (తరం) మాధారంగా, 8, 12, 14 రకాల భూమిని కొన్ని శాసనాలు పేర్కొన్నాయి. ముందుగా పంటలను పరిశీలించి, బంజరు భూమి గడ్డికి మినహాయింపు ఇచ్చిన తర్వాత, ప్రతి భూమి పరిమాణం మీద నిర్ణీత రేట్లలో పన్నులను మదింపు చేసి విధించే వారని, కొన్ని శాసనాల వల్ల తెలుస్తూంది. 'ప్రతిమా' అనే విస్తీర్ణ పరిమాణం గల భూమి మీద, 7 కలముల ధాన్యాన్ని, దానిలో 3/4 వంతుని కుర్రువై ధాన్యాన్ని పండించే భూమి మీద, దానిలో సగ భాగాన్ని 1/2 తులాతో ధాన్యం పండించిన భూమి మీద, భూమి శిస్తును మదింపుచేసి వసూలు చేసేవారని, మారవర్మ విక్రమ పాండ్యుని శాసనం

BRAOU

పేర్కొంది. నిర్ణీత పరిమాణంలో 40 కలముల ధాన్యం పండితే, దానిలో 3 కలములను శిస్తుగా వసూలు చేసేవారని, ఆ రేటు లోనే మదింపు చేసేవారని, మరొక శాసనం వల్ల తెలుస్తోంది.

నాట్లు నాశనమై (నాట్టుప్పాళ్), చీడపట్టి చెడిపోయిన ధాన్యం (శావి) పంట, ఇతర నష్టాలు (అళివు) మొదలైన కారణాల వల్ల పండిన పంట, నిర్ణీత పరిమాణానికి తగ్గిన సందర్భాల్లో, ఆ భూముల మీద శిస్తును విధించేవారు కాదు. వరి పొలాలు, సాగుచేయని బంజరు భూములు, కొత్తగా సాగులోకి తీసుకొని వచ్చిన బంజరు భూములు, సాగుచేయబడిన అటవీ భూములు, ఒక పంటనే పండించిన (కడైప్ప) భూముల మధ్య, భూమి శిస్తు మదింపులో తేడా చూపేవారు. అరటి, చెరకు పండించిన మాగాణి భూములు, లేక నదుల ఒడ్డున ఉన్న భూములు, లేక కూరగాయలు పండించిన సాధారణ భూములు మొదలైన వాటిని కూడ శిస్తు మదింపు విషయంలో పరిగణనలోకి తీసుకొని, తేడా చూపేవారు. మాగాణి భూముల్లో పండించిన మాగాణి పంటలు, మెట్ట భూముల్లో పండించిన మాగాణి పంటల మధ్య కూడా, తేడా చూపేవారు.

మెట్ట పంటల మీద కూడ శిస్తును విధించే వారు. ఇక్కడ కూడ భూమి శిస్తు మదింపు సమయంలో మెట్ట భూముల్లో పండించిన మెట్ట పంటలు, మాగాణి భూముల్లో పండించిన మెట్ట పంటల మధ్య, తేడా చూపేవారు. మెట్ట భూముల మీద శిస్తును మదింపుచేసి విధించే సందర్భంలో, పంట సాగు రకం, నాటిన చెట్ల రకం, చెరకు, పసుపు అల్లంను పండించిన విషయం, మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకొనేవారు.

వ్యవసాయ యోగ్యమైన అన్ని భూముల మీద శిస్తును విధించేవారు. ఆ అధికారం ప్రభుత్వానికి ఉండేది. కాని, గ్రామ స్థలం, దేవాలయాలు, బడుగు వర్గాలు, వృత్తి పనివారల అధీనం లోని నివాస ప్రదేశాలు, చెరువులు, ప్రాంగణం, దేవాలయాలకు చెందిన పూల తోటలు, చవుడు భూములు, నదీ గర్భంలోని భూమి, పగుళ్ళతో నెర్రెలు వేసిన భూమి, వ్యవసాయ యోగ్యం కాని బురదనేల భూములు, స్మశానాలు మొదలైన గ్రామానికి చెందిన కొన్ని ప్రదేశాల మీద, ప్రభుత్వం పన్నులు వేయకుండా మినహాయించేవారు. శిస్తు మినహాయింపుగల భూములు, మదింపుచేసి శిస్తు విధించబడిన భూముల మధ్య, తేడా ఉండేది. చోళుల కాలంలో శిస్తు మదింపు చేయబడిన భూములను 'తర్‌రంవెర్' అని, శిస్తు వేయని భూములను 'తర్‌మిత' లేక 'అళవిల్ సీంగల్' భూములని అనేవారు.

BRAOU

13.3.4 : విధింపు పద్ధతులు

కర్ణాటక

కర్ణాటక ప్రాంతంలో భూమి శిస్తును మదింపు చేసి నిర్ణయించేందుకు, నాలుగు పద్ధతులు వాడుకలో ఉండేవి. అవి : 1. స్థూల పద్ధతి (Gross method); 2. భూమి నాట్ల సామర్థ్య (Sowing capacity) పద్ధతి; 3. వాగతి పద్ధతి; 4. విస్తీర్ణం పద్ధతి.

1. స్థూల పద్ధతిలో భూముల్లో పండిన పంటలో కొంత భాగాన్ని భూమి శిస్తుగా నిర్ణయించేవారు. ఇది సూక్ష్మమైన పద్ధతి. కాని, ఈ పద్ధతిలో వ్యయం అధికంగా అయ్యేది. అంతేగాక, భూముల్లో పండే పంటలో వచ్చే ఎగుడు దిగుళ్ళను ఈ పద్ధతిలో పరిగణనకు తీసుకొనేవారు కాదు. దాని ఫలితంగా, కొన్ని సమయాల్లో ప్రభుత్వానికి, మరికొన్ని సందర్భాల్లో రైతులకు, నష్టం కలిగేది. ఈ పద్ధతి మొగలుల కాలం నాటి గల్లాబక్షి, లేక బతాయి పద్ధతిని కొంత వరకు పోలి ఉండేది.

2. నాట్ల సామర్థ్య పద్ధతి స్థూల పద్ధతి లాగా అశాస్త్రీయమైంది, ఆధారపడ తగింది కాదు. కాని, ఈ పద్ధతిలో ప్రభుత్వానికి రైతుల నుండి నిరాటంకంగా భూమి శిస్తు లభించే పానుగాంత ఉండేది. ఎందువల్లంటే, ఈ పద్ధతిలో భూమిలో నాటేందుకు అవసరమైన విత్తనాల మొత్త మాధారంగా, అంటే భూమి నాటేందుకు పట్టే శక్తి ఆధారంగా భూమి శిస్తును మదింపు చేసేవారు. ఈ పద్ధతిలో కష్టమైన పని ఏమంటే, నాటిన విత్తనాలకు, వాటి నుండి పండిన పంటకు గల నిష్పత్తిని నిర్ణయించడం. ఎందువల్లంటే, ఒకే మొత్తంలో తీసుకొన్న విత్తనాలు అన్ని ప్రాంతాల్లో అదే పరిస్థితుల్లో, లేక విభిన్న పరిస్థితుల్లో అదే ప్రాంతంలో ఒకే మొత్తంలో ఉండే పంటను ఇవ్వ లేవు. కాని, ఆ కాలం నాటి శాసనాల్లో లభించిన సమాచారం ప్రకారం, నాట్ల సామర్థ్యం, పండిన పంట మధ్య నిష్పత్తి గణనీయంగా మారుతూ ఉండేవి. ఎందువల్లంటే, నాట్ల సమర్థత ఒక పరిమాణం (Unit) అని అనుకొంటే, పండిన పంట 5-12 పరిమాణాల మధ్య ఉండేది. మలనాడు ప్రాంతం లోని బిద్నూరులో నాటేందుకు పట్టే శక్తి కంటే, పండిన పంట అయిదు రెట్లు ఉండేది. కాని, విజయనగర సామ్రాజ్యం లోని ఇతర ప్రాంతాల్లో నాట్ల సమర్థత కంటే, పండిన పంట 12 రెట్లు వరకు ఉండేది. మాగాణి భూముల్లో నాట్ల సమర్థత, మెట్ట భూములకంటే సాధారణంగా అధికంగా ఉండేది. అంటే, మెట్ట భూముల కంటే మాగాణి భూములు అధిక పంటను ఇచ్చేవి. దీనిని బట్టి, సమాన నాట్ల సమర్థత గల మెట్ట భూముల విస్తీర్ణం కంటే, మాగాణి భూముల విస్తీర్ణం స్వల్పంగా ఉండేది. మైసూర్ ప్రాంతంలో 16 ఖండుగల నాట్ల సమర్థత గల మెట్ట భూమి విస్తీర్ణానికి సమానంగా ఉండేది. అంటే, 16 ఖండుగల విత్తనాలు తక్కువ విస్తీర్ణం గల మాగాణి భూమిలో నాటి, ఎక్కువ పంటను పండించొచ్చు. సాధారణ సమయాల్లో భూమి నాట్ల సమర్థత ఆధారంగా మదింపు చేసిన భూమి శిస్తును ఆ భూమిలో పండే పంటలో మూడో వంతుగా (1/3) నిర్ణయించేవారు.

3. నాగలి పద్ధతిలో భూమిని సాగుచేసేందుకు అవసరమైన నాగళ్ళ సంఖ్యను ఆధారంగా చేసుకొని, భూమి శిస్తును నిర్ణయించేవారు. మహారాష్ట్ర ప్రాంతంలో కూడ, ఈ పద్ధతి కొన్ని ప్రాంతాల్లో వాడుకలో ఉండేది. దీనిని నంగర్ పద్ధతి అనేవారు. కాని, ఈ పద్ధతిలో భూముల సారాన్ని, నీటి సదుపాయాల్ని, పండించే పంట రకాల్ని, పరిగణన లోనికి తీసుకొనే వారు కాదు. అందువల్ల, ఈ పద్ధతిలో లోపాలుండేవి.

4. విస్తీర్ణ పద్ధతిలో రైతుల అధీనం లోని భూములను ప్రభుత్వం అనుమతించిన కొలబద్దతో కొలిచేవారు. విజయనగర సామ్రాజ్యంలో ఒకే రకమైన కొలబద్ద ఉండేది కాదు. వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల కొలబద్దలు వాడుకలో ఉండేవి. రాజ విభదన కోల్, గండర గండన కోల్ అనేవి ఇటువంటి కొలబద్దలే. క్రీ.శ. 1505 ప్రాంతంలో వాడుకలో ఉన్న కొలబద్ద పొడవు 34 అడుగులు. ఈ కొలబద్దలతో భూములను కొలిచిన తర్వాత, వామన ముద్రె రాళ్ళు (వామనుని బొమ్మ ముద్రవేయబడిన రాళ్ళు), లేక లింగముద్రె రాళ్ళు (లింగ ముద్ర వేయబడిన రాళ్ళు) ను ఉపయోగించి, ఆ భూముల హద్దులను నిర్ణయించేవారు.

కర్ణాటక ప్రాంతంలో అప్పుడప్పుడూ భూమి సర్వే పనులను నిర్వహించేవారు. సాగు, మెట్ట భూముల విస్తీర్ణ పరిమాణాలైన ఖండుగలు, శోళగలు, కోళగలను, నాటి శాసనాలు పేర్కొన్నాయి. ఆ కాలంలో నిర్ణీత పరిమాణం గల కొలబద్దలను ఉపయోగించేవారు. క్రీ.శ. 1100 లో 18 జానల పొడవు గల కొలబద్దలను భూమి సర్వేలో వాడేవారు. భేరుండగల్లె, ద్రోహరమల్ల మొదలైన కొలబద్దలను కర్ణాటక ప్రాంతంలో లభించిన నాటి శాసనాలు పేర్కొన్నాయి.

BRAOU

విజయనగర సామ్రాజ్యంలో కృష్ణదేవరాయల పాలనలో క్రమ పద్ధతిలో భూములను సర్వే చేశారు. బీజాపూర్ లోను, భూమి శిస్తు మదింపు విధానాన్ని, ఆనెగొంది, లేక విజయనగర రాజుల పాలన లోని భూమి శిస్తు మదింపు నాధారంగా రూపొందించారు. "కృష్ణదేవరాయలు, అచ్యుతరాయల కాలంలో విజయనగర రాజ్య ఆదాయాలను శాసనాల నియంత్రణకు లోబడి ఉండే విధంగా రూపొందించారు. ఒక క్రమ పద్ధతిలో ఉండే విధంగా, ఖాతాల (Accounts), కార్య నిర్వహణ (Management) ను ప్రవేశపెట్టారు. వీటి ఉద్దేశం, ప్రజలను బాధలకు గురిచేయకుండా, ప్రతి సంవత్సరం సామ్రాజ్యానికి వచ్చే ఆదాయాన్ని పెంచేందుకే" అని, రైస్ తెలిపారు.

కృష్ణ దేవరాయలకు చెందిన క్రీ.శ. 1513 నాటి శాసనం "పూర్వపు కొలతల ప్రకారం" ఇవ్వబడిన భూదానాన్ని పేర్కొంది. ఈ శాసనం వల్ల పూర్వ కాలం నాటి, తర్వాత కాలం నాటి, రెండు రకాల కొలతలు వాడుకలో ఉండేవని తెలుస్తూంది. వీటిలో రెండవ రకం కొలతను, కృష్ణదేవరాయల పాలనలో తొలి సంవత్సరాల్లో అమల్లోకి తెచ్చారు.

తమిళనాడు

మధ్య యుగం నాటి దక్షిణ భారతదేశంలో తమిళనాడులో భూమి శిస్తు మదింపునకు వివిధ రకాల పద్ధతులు వాడుకలో ఉండేవి. భూమిలో పండించిన ఒక నిర్ణీత పరిమాణం లోని ఫంట మీద ఒక ప్రత్యేక పన్నును నిధించడం ఒక పద్ధతి. సాధారణంగా భూమి శిస్తును మదింపు చేసేందుకు ఒక మా పరిమాణాన్ని తీసుకొనేవారు. మా అనేది పేరిలో 20వ వంతు. మదింపు పద్ధతి వివిధ రకాల పంటలకు వివిధ రకాలుగా ఉండేది. తర్వాతి పుట లోని పట్టికను పరిశీలిస్తే, ఆ కాలంలో తమిళనాడులో వాడుకలో ఉన్న మదింపు పద్ధతుల గురించి ఒక అవగాహన ఏర్పడుతుంది.

భూమిలో పండే పంట, ప్రభుత్వానికి అది చెల్లించాల్సిన పన్ను మధ్య గల సంబంధం గురించి, నాటి శాసనాల వల్ల తెలుస్తుంది. మా పరిమాణం లోని భూమిలో 40 కలముల ధాన్యం పండితే, దానిలో 3 కలములను ధాన్యం రూపంలో శిస్తుగా (కడమై) కట్టవలసి ఉండేదని ఒక శాసనం పేర్కొంది. అంటే, భూమి శిస్తు రేటు (3/20) వంతుగా ఉండేది. ఇది చాలా తక్కువ రేటు.

మాగాణి భూముల మీద భూమి శిస్తును మదింపు చేసే పద్ధతి ముఖ్యమైంది. ఈ పద్ధతి ఒక పరిమాణం లోని భూమి నాట్ల సమర్థత మీద ఆధారపడి ఉండేది. కన్నడ శాసనాలు కొళగలను, పుట్టిలను పేర్కొన్నాయి. దీనిని బట్టి ఒక పరిమాణం లోని భూమిలో ఎన్ని కొళగలు, లేక పుట్టిలు విత్తనాలు దానిలో నాటేందుకు అవసరమో తెలుస్తుంది. ఇదే విధంగా, తెలుగు శాసనాలు తూమును పేర్కొన్నాయి. అంటే, ఒక పరిమాణం గల భూమిలో నాటేందుకు ఎన్ని తూముల విత్తనాలు అవసరమో తెలుస్తుంది. కొన్ని సందర్భాల్లో మెట్ట భూముల మీద శిస్తు మదింపు పద్ధతి, వైన పేర్కొన్న పద్ధతిని పోలి ఉండింది. కొన్ని శాసనాల్లో మెట్ట భూములకు సంబంధించి ఖండుగ అనే పదాన్ని వాడారు. అంటే, ఒక పరిమాణం గల భూమి, ఖండుగ పరిమాణం గల విత్తనాలు నాటేందుకు తగిందన్న మాట.

చోళుల కాలం నుండి సాగుచేయబడిన భూములను జాగ్రత్తగా సర్వే చేసి, కొలిచిన తర్వాతనే భూమి శిస్తును మదింపుచేసే పద్ధతి వాడుక లోకి వచ్చింది. తరచుగా భూమి సర్వే పనిని చేపట్టేవారు. ఎందువల్లంటే, ఒక వ్యక్తి యాజమాన్యంలో వాస్తవంగా ఉన్న భూములకు, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ వ్యక్తి యాజమాన్యం లోని భూములకు, తేడాలు వచ్చేవి. దీనికి కారణాలు అనేకముండేవి.

BRAOU

సంవత్సరం	జిల్లా	పంట లేక భూమి	మదింపు చేసే పరిమాణం	రేటు	వేలి మీద మొత్తం పన్ను
క్రీ.శ. 1011	తంజావూరు	వరి ధాన్యం	వేలి	100 కలాలు	100 కలాలు
క్రీ.శ. 1222	వుదుక్కొట్టై	వరి ధాన్యం	మా	2 కలాలు + $\frac{1}{4}$ తిరం	40 కలాలు + 5 తిరాలు
”	తిరుచిరాపల్లి	చెరకు	”	”	”
”	”	కురువై వరి ధాన్యం	”	1 కలం + $\frac{1}{8}$ తిరం	20 కలాలు + $2\frac{1}{2}$ తిరాలు
”	”	నువ్వులు	”	1 తూణి + 1 పదక్కు + $\frac{1}{16}$ తిరం	10 కలాలు + $1\frac{1}{4}$ తిరాలు
”	”	తినై	”	”	10 కలాలు
”	”	వరగు	”	”	”
క్రీ.శ. 1325	రామనాడు	వరి ధాన్యం	మా	3 కలాలు	60 కలాలు
”	”	కురువై	”	$1\frac{1}{2}$ కలాలు	30 ”
”	”	వరగు పండించే భూములు	”	”	” ”
”	”	నువ్వులు పండే భూములు	”	$\frac{3}{4}$ కలం	15 ”
”	”	తినై ”	”	”	” ”
క్రీ.శ. 1429	తంజావూరు	వరి ధాన్యం	వేలి	50 కలాలు	50 కలాలు + $\frac{1}{4}$ పణం
”	”	సాగుచేయని భూములను సాగుచేసి, వరి ధాన్యం పండించే భూములు	”	40 కలాలు	40 ”
”	”	సాగు చేయబడిన అటవీ భూములు	”	20 ”	20 ”
”	”	కడైవ్వా భూములు, ఎత్తి పోతల ద్వారా నీటిపారుదల గలవి	”	20 ”	20 ”
క్రీ.శ. 1504	దక్షిణ ఆర్కాట్	మాగాణి భూములు	మా	20 పణాలు	400 పణాలు

BRAOU

కొన్ని సందర్భాల్లో భూమి హక్కులకు సంబంధించిన రికార్డులు సరిగా ఉండేవి కావు. కొంత మంది రైతులు కాలి బాటలను, కాలువ గట్లను, ఇతర ప్రదేశాలను ఆక్రమించుకొనేవారు. అప్పుడప్పుడూ నదులు పొంగి ప్రవహించడం, మొదలైన కారణాల వల్ల, వాటి మార్గం మారిపోయి, పొలాల హద్దులు నాశనం కావడం, సాగు భూముల్లో బురద పేరుకొని పోవడం జరిగేది. కాలక్రమేణా, భూమి సారం కూడ మారుతూ ఉండడం వల్ల, భూములను తిరిగి విభజించడం మరల మదింపు చేయుడ మవసర మయ్యేది.

సాగు భూములను శిస్తు మదింపు కోసం ఒక పద్ధతి ప్రకారం సర్వే చేయడం మొట్టమొదటగా క్రీ.శ. 1002 లో చోళ సామ్రాజ్యంలో రాజరాజు కాలంలో జరిగింది. మరల రెండు సంవత్సరాల తర్వాత తాజాగా భూమి సర్వే పనిని నిర్వహించి, రిజిస్టర్లలో ఉన్న చిన్న చిన్న పొరపాట్లను సరిచేశారు. భూములను కొలిచే కొలబద్దలకు ఉలగళండ కోల్, శిర్రంబల కోల్, పంగిట్ట కోల్ అనే పేర్లుండేవి. ప్రతి కొలబద్ద 16 జానల పొడవుండేది. అతి పెద్ద శిస్తు పరిమాణం, వేలి.దీన్ని, మా, కుల్లి, కాణి, ముక్కాణి, అరెక్కాణి, ముంతిరిగై మొదలైన తక్కువ పరిమాణాల్లో విభజించేవారు. అతి తక్కువ విస్తీర్ణంగల భూమిని, అంటే, వేలిలో 1/52, 428, 800.00 విస్తీర్ణింగల భూమిని కూడ కొలిచి, శిస్తును మదింపు చేసే వారని, తంజావూరు లోని బృహదీశ్వరాలయం లోని శాసనం వల్ల తెలుస్తూంది.

మొదటి కులోత్తుంగుని పాలనలోని 16వ సంవత్సరంలో (క్రీ.శ. 1086), మరల భూమి సర్వేపని జరిగింది. ఆ రాజు కాలంలో భూములను కొలిచేందుకు రాజు పాదం (శ్రీపాద) ఆధారంగా తయారుచేసిన కొలబద్దను వాడేవారని నాటి శాసనాలవల్ల తెలుస్తుంది.

విక్రమ చోళుని పాలనలో క్రీ.శ. 1134లో చోళ సామ్రాజ్యంలో కొన్ని ప్రాంతాల్లో తాజాగా భూమి సర్వే పని జరిగింది. మూడవ కులోత్తుంగుని పాలనలో, కూడ, క్రీ.శ. 1216 లో తిరిగి భూమి సర్వే పనిని చేపట్టారు.

BRAOU

కేంద్ర ప్రభుత్వ చర్యలు

భూమి కొలత విధానంలో సంస్కరణలను తెచ్చేందుకు, ఒకే విధమైన ప్రామాణిక కొలతను ప్రవేశపెట్టి, భూమి శిస్తు వసూలను సూక్ష్మంగాను, సమర్థవంతంగాను చేసేందుకు, కేంద్ర ప్రభుత్వం పలు మార్లు చర్యలను చేపట్టింది. కొన్ని చోళుల శాసనాలు నాటి ప్రభుత్వ ప్రామా ణిక కొలబద్దైన మాళిగై కోల్‌ని (రాజభవన కొలబద్ద) పేర్కొన్నాయి. విజయనగర రాజుల కాలంలో 20 అడుగుల పొడవుగల ప్రామాణిక కొలబద్దను నాటి ప్రభుత్వం వాడుకలోకి తెచ్చింది. మగధై మండలంలోని భూములను కొలిచి, శిస్తును మదింపు చేసేందుకు, 18 అడుగుల కొలబద్దను ఉపయోగించే వారని, నాటి శాసనాల వల్ల తెలుస్తూంది. ఈ పద్ధతి వల్ల ప్రభుత్వానికి నష్టం కలిగేదని, అందువల్ల పాత కొలబద్ద మరొక 2 అడుగులు కలిపితే, చెల్లింపులు సులభతరమై, రైతులు శిస్తులను ప్రభుత్వానికి చెల్లించగలరని భావించి, ప్రభుత్వం కొలబద్ద ప్రామాణిక పొడవును 20 అడుగులుగా నిర్ణయించిందని, ఆ శాసనాల వల్ల తెలుస్తూంది. కాని, చోళుల కాలంలో 12, 14, 16, 20 అడుగుల కొలబద్దలేగాక, కడిగైకళట్టు కోల్, శ్రీపాద కోల్, మాళిగై కోల్ అనే కొలబద్దలు కూడ వాడుకలో ఉండేవి. అదే విధంగా, విజయనగర రాజుల కాలంలో కూడ, వివిధ రకాల పొడవులు గల కొలబద్దలను భూములను కొలిచేందుకు ఉపయోగించేవారు. దాని ఫలితంగా, సామ్రాజ్యం లోని వివిధ ప్రాంతాల్లో భూమి శిస్తు మదింపు విషయంలో ఒకే విధమైన రేటును నిర్ణయించేందుకు కష్టతరంగా ఉండేది.

13.3.5 : విధింపు రేట్లు

విజయనగర సామ్రాజ్యంలో తొలి కాలంలో, పరాశరుని గ్రంథం మాధారంగా రూపొందించిన శిస్తు పత్రం (Revenue manual) ప్రకారం, భూమి శిస్తు రేట్లను నిర్ణయించే వారు. దాని ప్రకారం, భూముల్లో పండిన పంట మొత్తంలో ఆరో వంతు (1/6) ప్రభుత్వానికి, నాలుగో వంతు (1/4) యజమానికి, 30వ వంతు (1/30) దేవాలయాలకు, 20వ వంతు (1/20) బ్రాహ్మణులకు, మిగిలిన సగ భాగం (1/2) రైతుకి చెందేవి. దేవాలయాలకు, బ్రాహ్మణులకు పంటలో చెందవలసిన భాగాన్ని ప్రభుత్వమే ఇచ్చేది. ఆ భాగాలను రైతులు ప్రభుత్వానికి చెల్లించేవారు. అందువల్ల, తమ భూముల్లో పండిన పంటలో నాలుగో భాగాన్ని $\left(\frac{1}{6} + \frac{1}{30} + \frac{1}{20}\right)$, రైతులు ప్రభుత్వానికి శిస్తుగా ఇవ్వాల్సుండేది. ఈ భూమి శిస్తును సాధారణంగా ధాన్య రూపం లోనే ఇచ్చేవారు. కాని, తర్వాత కాలంలో హరిహరుడు దీనిని ధన రూపంలో వసూలు చేసేందుకు నిర్ణయించాడు. దీనిని ధన రూపంలో వసూలు చేసేందుకు నిర్ణయించాడు. దీనికి అతడు భూమి విస్తీర్ణాన్ని, భూమి నాట్ల సమర్థతను, సరాసరి పెరుగుదలను, ధాన్యం విలువ, లేక ధరల సూచిని పరిగణన లోకి తీసుకొని, పంట రేట్లను డబ్బు రేట్లకు పరివర్తించేట్లు (commute) చేశాడు.

హరిహరుని పద్ధతి, షేర్షా పంట రేట్లను డబ్బు రేట్లకు పరివర్తించేందుకు అక్బర్ చేసిన ప్రయత్నాలను గుర్తు చేస్తుంది. అక్బర్ ప్రయత్నాల ఫలితంగా, జప్త్ (zabt) రూపొందింది. ఈ రెండు పద్ధతులకు కొంత పోలిక ఉన్నా, జప్త్ పద్ధతి హరిహరుని పద్ధతి కంటే, ఒక క్రమ పద్ధతిలో ఉండేది. ఎందువల్లంటే, హరిహరుని పద్ధతి అక్బర్ జమ-ఇ-దహసాల అభివృద్ధిలో ఒక దశ మాత్రమే. హరిహరుని పద్ధతితో పోలిస్తే, శివప్పనాయకుని శిస్తు, లేక బిద్నూరులో శివప్ప నాయకుడు నిర్ణయించిన భూమి శిస్తు మదింపు, అక్బర్ జప్త్ పద్ధతికి దగ్గరగా ఉంది. ఎందువల్లంటే, జప్త్ లాగా శిస్తు నిర్ణయం కూడ, వివిధ రకాల భూముల నుండి వచ్చే పంటను అనేక సంవత్సరాలు పరిశీలించిన తర్వాత, ఆ పంటల సరాసరిని నిర్ణయించి, దానిలో ప్రభుత్వ భాగంగా మూడో వంతు (1/3) ను తీసుకొని, దానిని ఆ కాలం నాటి ఆహార ధాన్యాల ధరల ప్రకారం డబ్బు రేటులో పరివర్తించేవారు. హరిహరుడు ఆరో వంతు (1/6) మీద మరో 20 శాతం 20%) పెంచాడు. తర్వాత సాధారణంగా పండిన పంటలో సగ భాగాన్ని (1/2) ప్రభుత్వ భాగంగా తీసుకొనేవారు.

బిద్నూరులో పంటలో మూడో భాగాన్ని (1/3) ప్రభుత్వానికి శిస్తుగా చెల్లించాల్సుండేది. ఇదే రేటు మైసూరు ప్రాంతంలో కూడ వాడుకలో ఉండేది. కృష్ణ దేవరాయలు తన సామ్రాజ్యం లోని భూము లన్నింటినీ పూర్తిగా సర్వే జరిపించి, దాని ఆధారంగా ప్రామాణిక భూమి శిస్తు మదింపు రేటును నిర్ణయించాడు. ఈ సందర్భంగా ప్రకురేఖె, రాయరేఖె అనే పదాలు ముఖ్యమైనవి. ప్రకురేఖె వాడుకలో ఉండేదని, విజయనగర పాలకులు వాటిని మార్చుచేసి, తమ సొంత రేట్లను (రాయరేఖె) నిర్ణయించారని తెలుస్తూంది.

తమిళనాడులో చోళుల పాలనలో క్రీ.శ. 11-12 శతాబ్దాల్లో భూమి శిస్తు మదింపు రేట్ల విషయంలో మనుధర్మ సూత్రాలను అనుసరించే వారని, నాటి శాసనాల వల్ల తెలుస్తూంది. రాజరాజు చోళుని కాలం నాటి తంజావూరు శాసనాల వల్ల, ఒక వేలి విస్తీర్ణం గల భూమి నుండి 100 కలముల ధాన్యం ప్రామాణిక రేటుగా దేవదాన భూముల నుండి దేవాలయాలకు లభించేదని తెలుస్తూంది. తర్వాత కాలంలో క్రీ.శ. 1325 నాటి శాసనం వల్ల, 3 కలములను భూమి శిస్తుగా వసూలు చేసేవారని, నాటి శాసనం పేర్కొంది.

B.R.A.O.U

13.4 : భూమి శిస్తు వసూలు పద్ధతులు

మాగాణి భూముల మీద శిస్తును ధాన్య రూపం లోను, డబ్బు రూపం లోను వసూలు చేసేవారు. మెట్ట భూముల మీద శిస్తును మాత్రం, డబ్బు రూపం లోనే వసూలు చేసేవారు. భూమి శిస్తు వసూలుకు నాలుగు పద్ధతులుండేవి. అవి : 1. రైతువారీ పద్ధతి; 2. గుట్టిగో (కాంట్రాక్ట్) పద్ధతి; 3. గ్రామ సభల ద్వారా వసూలు చేసే పద్ధతి; 4. కులీనుల నుండి వసూలు చేసే పద్ధతి.

1. రైతువారీ పద్ధతిలో ప్రభుత్వోద్యోగులు రైతుల నుండి నేరుగా భూమి శిస్తును వసూలు చేసేవారు. ఈ రకం భూములు రైతుల యాజమాన్యంలో ఉండేవి. కొన్ని భూములు రాజు యాజమాన్యంలో ఉండేవి. ఈ భూముల మీద భూమి శిస్తును రెవిన్యూ ఉద్యోగులు వసూలు చేసి, ప్రభుత్వ ఖజానాకు చెల్లించేవారు.

2. గుట్టిగె పద్ధతిలో, ఒక ప్రాంతంలో భూమి శిస్తును వసూలు చేసే అధికారాన్ని వేలం వేసి, అత్యధిక జీతాలిచ్చి, ఉద్యోగులను నియమించే భారం ప్రభుత్వానికి ఉండేది కాదు. వేలం పాట దారు భూమి శిస్తును ఏ రూపంలోనైనా వసూలు చేసుకొనే అవకాశ ముండేది. ఈ పద్ధతిని ఇతర పన్నుల వసూలులో కూడ అనుసరించేవారు. ఈ పద్ధతి దక్షిణ భారతదేశంలో సాధారణంగా వాడుకలో ఉండేదని, ఇది సూక్ష్మమైన పద్ధతిని, కాని, ఇది క్రూరమైన భరింపరాని పద్ధతిని, రైతులు చెల్లించాల్సిన భూమి శిస్తు కంటే అధిక మొత్తంలో వేలం పాట దారులు వసూలు చేసి, ప్రభుత్వానికి నిర్ణీత మొత్తాన్ని చెల్లించిన తర్వాత, మిగిలిన దానిని వారే అనుభవించేవారని మోర్‌లాండ్ తెలిపాడు.

3. మూడో పద్ధతిలో కొన్ని గ్రామాల నుండి వసూలు చేయాల్సిన భూమి శిస్తును నాడు, సభ మొదలైన గ్రామ సభల ద్వారా వసూలు చేసేవారు. రైతులు భూమి శిస్తును గ్రామ సభలకు కట్టేవారు. గ్రామ సభలు ఆ విధంగా వసూలైన శిస్తును ప్రభుత్వానికి చెల్లించేవి.

4. నాలుగో పద్ధతిలో భూమి శిస్తును కులీనుల నుండి వసూలు చేసేవారు. కులీనులకు వారు చేసిన సేవలకు ప్రతిఫలంగా కొన్ని భూములనిచ్చేవారు. కులీనులకు రెండు రకాల బాధ్యతలుండేవి. అవి: 1. ముందుగా నిర్ణయించిన మొత్తాన్ని ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి చెల్లించడం; 2. ప్రభుత్వం తరపున సైన్యాన్ని పోషించి, నిర్వహించడం. ఈ పద్ధతిలో, కులీనుల సేవలకు గాను భూముల నివ్వడం, భూమి శిస్తు వసూలును వేలం పద్ధతి ద్వారా అత్యధిక పాటదారు కిప్పడ మనే రెండు అంశాలు కలిసి ఉండేవి.

మైసూర్ ప్రాంతంలో భూమి శిస్తును వసూలు చేసేందుకు వివిధ రకాల పద్ధతు లుండేవి. అవి: 1. గ్రామ గుట్టిగె; 2. వంటి గుట్టిగె; 3. ప్రజా గుట్టిగె; 4. కుల్గార్ గుట్టిగె; 5. చేగార్ కట్టె; 6. బ్లా కట్టె పద్ధతులు. మూడు లేక నాలుగు నెలల కాలానికి భూమి శిస్తును నిర్ణయించేవారు 1. గ్రామ గుట్టిగె పద్ధతిలో, గ్రామాధికారి (గౌడ) ప్రభుత్వం తరపున గ్రామం లోని రైతుల నుండి భూమి శిస్తును వసూలు చేసేవాడు. 2. వంటి గుట్టిగె పద్ధతిలో, ప్రభుత్వం తరపున ముగ్గురు లేక నలుగురు వ్యక్తులు గ్రామస్తుల నుండి శిస్తును వసూలు చేసేవారు. 3. ప్రజా గుట్టిగె పద్ధతిలో, రైతులు, ప్రభుత్వానికి మధ్య నేరుగా ఒప్పందాన్ని కుదుర్చుకొనే వారు. 4. కుల్గార్ గుట్టిగె పద్ధతిలో ప్రభుత్వం కుల్గార్, లేక నాయకునితో ఒప్పందాన్ని కుదుర్చుకొనేది. 5. చేగార్ కట్టె పద్ధతి అమల్లో

BRAOU

ఉన్న గ్రామాల్లోని ప్రజలు, అక్కడ మొట్టమొదట స్థిర నివాసాన్నేర్పర్చుకొన్నవారు. చేగార్ అంటే, కొంత విస్తీర్ణం లోని భూమి. ఆ భూమి కొందరు రైతుల అధీనంలో ఉండేది. వారిలో ఒకరు ఆ భూములకు శిస్తును చెల్లించే బాధ్యతను వహించేవారు. 5. బ్లా కట్టె పద్ధతి, చేగార్ కట్టె పద్ధతిని పోలి ఉండేది. కాని, బ్లా భూమి చేగార్ భూమి కంటే తక్కువ విస్తీర్ణాన్ని కలిగి ఉండేది.

మహారాష్ట్ర ప్రాంతంలో శివాజీ పాలనలో, భూమి శిస్తును వసూలు చేసేందుకు, దేశ్‌పాండేలు మొదలైన వంశపారంపర్య అధికారులను తొలగించి, వారి స్థానంలో శివాజీ తన సొంత అధికారులను నియమించాడు. దాని ఫలితంగా, దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు భూమి శిస్తును వసూలు చేసే హక్కును కోల్పోయారు. కాని, వారు పై సంపాదనలు (perquisites), బాకీల ననుభవించేందుకు, అనుమతి నిచ్చారు.

13.5 : భూమి బదలాయింపులు

భూముల అమ్మకం, భూములను కౌలు (lease) కివ్వడం, భూముల తనఖాలు, భూదానాలు మొదలైన భూమి బదలాయింపులను వ్యక్తులు, సంస్థలు కూడ చేసేవి. అటువంటి బదలాయింపులను వివరంగా రికార్డ్ చేసేవారు. అమ్మకం, కౌలు, తనఖా, దానాలకు సంబంధించిన పత్రాలు, చట్ట ప్రకారముండేవి. భూముల అమ్మకం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఒప్పందం మాత్రమే కాదు. దానికి ఆ ప్రాంత ప్రజల అంగీకారం కూడ అవసరమయ్యేది. కొన్ని సందర్భాల్లో భూమి ధరను నిర్ణయించేందుకు, మధ్యవర్తులు సహాయపడేవారు. భూములను అమ్మకం చేసినప్పుడు, ఆ భూముల్లో ఉండే నిధులు, ఊటలు, ఖనిజాలు కూడ అమ్మకానికి సంబంధించినట్లుగా పరిగణించేవారు. దేవాలయాలు, మఠాలు మొదలైన సంస్థలకు చెందిన భూములను సాధారణంగా నిర్ణీత కాలానికి గాని, శాశ్వతంగా గాని, కౌలుకిచ్చేవారు. భూములను శాశ్వతంగా కౌలుకిచ్చినప్పుడు, ఆ భూముల మీద కౌలుదారుకు యాజమాన్యపు హక్కు ఉండేది కాదు. భూములను తనఖా పెట్టినప్పుడు, తనఖా పొందిన వ్యక్తి తనఖా పత్రాన్ని తీసుకొనేవాడు. తనఖా పెట్టిన వ్యక్తి అప్పు తిరిగి ఇవ్వలేనప్పుడు, తనఖా పొందిన వ్యక్తి ఆ భూములను అమ్మివేసి, అప్పుగా ఇచ్చిన డబ్బును తిరిగి పొందేందుకు అనుమతి ఉండేది. పాలకులు, మంత్రులు, అధికారులు, లేదా వ్యక్తులు భూదానాలను చేసేవారు. ఈ భూదానాలు మూడు రకాలుగా ఉండేవి. అవి : 1. బ్రహ్మదేయ; 2. దేవదేయ; 3. మఠపుర భూదానాలు.

13.6 : రెవిన్యూ పాలనా యంత్రాంగం

విజయనగర సామ్రాజ్యంలో 'అరవనె' అనే పేరుతో రెవిన్యూ శాఖ, ఉండేది. దాని అధిపతికి 'అరవనేయ పరుపత్యగార' అని పేరు. గ్రామాల్లోని 'గౌడలు' అనే గ్రామాధికారులు, 'సెనబోవలు', లేక 'షనభోగులు' అనే గణకులు (Accountants), రెవిన్యూ పరిపాలనలో ప్రభుత్వానికి సహాయపడేవారు. గ్రామాధికారికి తన గ్రామం లోని రైతుల నుండి భూమి శిస్తును వసూలు చేసే బాధ్యత ఉండేది. 'కడతలు', లేక గణాంక పుస్తకాలు, షనభోగుల (కరణాల) అధీనంలో ఉండేవి. వీరేగాక, గడికార, తలవర అనే అధికారులు కూడ, రెవిన్యూ పరిపాలనా యంత్రాంగానికి సంబంధించినవారే.

BRAOU

13.7 : సంగ్రహంగా

మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో వ్యవసాయం ప్రధాన పరిశ్రమగా ఉండేది. నాటి ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉండేది. అందువల్ల, వ్యావసాయిక సంబంధాలు ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. నాటి శాసనాలు, రచనలను బట్టి, దేశం లోని భూమి అంతా రాజు యాజమాన్యం లోనే ఉండేదని తెలుస్తూంది. అయినా, కొన్ని భూములు రాకుమారులు, సామంతులు, అధికారులు, దేవాలయాలు, సంస్థలు, ప్రైవేట్ వ్యక్తుల అధీనంలో కూడ ఉండేవి. ఆ కాలంలో గ్రామాలను ప్రధానంగా మూడు తరగతులలగా విభజించారు. గ్రామాల్లోని రైతులు కౌలు పద్ధతిలో భూములను సాగు చేసేవారు.

విజయనగర రాజుల పాలనలో నాయంకార వ్యవస్థ అమల్లో ఉండేది. వివిధ రకాల కౌలుదారీ పద్ధతులను అనుసరించేవారు. వాటిలో అమర నాయంకార పద్ధతి, ఉంబళి పద్ధతి ముఖ్యమైనవి. మాన్య గ్రామాల్లోని భూములకు శిస్తు మినహాయింపు ఉండేది. కొత్తగా ఏర్పడిన గ్రామాల్లోని భూములను సాగులోనికి తీసుకొని వచ్చేందుకు, వాటి మీద భూమి శిస్తును మొదట స్వల్పంగాను, తర్వాత ఘాన్ని క్రమంగాను పెంచి, చివరగా అమల్లో ఉన్న శిస్తు రేట్లను విధించేవారు. రాజుకు చెందిన భూములను సాగుచేసేందుకు, కాంట్రాక్టర్లకు కౌలుకు ఇచ్చే పద్ధతి కూడ వాడుకలో ఉండేది.

భూమి శిస్తు మదింపు విషయంలో, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో రెండు విభిన్న పద్ధతులు వాడుకలో ఉండేవి. కర్ణాటకలో సాంప్రదాయ హిందూ పద్ధతులను అనుసరించేవారు. కాని, మహారాష్ట్రలో మాత్రం నిజాంషాహీలు పాలించిన అహ్మద్‌నగర్, ఆదిల్‌షాహీలు పాలించిన బీజాపూర్‌లలో వాడుకలో ఉన్న పద్ధతిని, కొద్ది మార్పులతో అవలంబించారు.

భూముల మీద అనేక రకాల పన్నులను విధించేవారు. అవి: 1. సిద్ధాయం; 2. కోరు; 3. శ్రోత్రియం. 4. కట్నం; 5. గ్రామ కట్నం; 6. కప్పం; 7. కడ్డాయం; 8. పంగ, లేక పంగం; 9. పుల్లరి; 10. వెట్టి; 11. వీసబాడి; 12. పుట్టి తూము; 13. మేర; 14. ఆకుల మంత్రాయం; 15. అలుగు రూకలు; 16. గ్రామ కావలి; 17. పంట సుంకం; 18. నీటి పుల్లరి మొదలైనవి. భూమి శిస్తు మదింపుకు నిర్ణీత సూత్రాలను అనుసరించేవారు. భూమి శిస్తును మదింపుచేసి నిర్ణయించేందుకు, ముఖ్యంగా నాలుగు పద్ధతులుండేవి. అవి: 1. స్థూల పద్ధతి; 2. భూమి నాట్ల సామర్థ్య పద్ధతి; 3. నాగలి పద్ధతి; 4. విస్తీర్ణ పద్ధతి.

13.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మధ్య యుగం (క్రీ.శ. 1200-1707) నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో నెలకొన్న వ్యావసాయిక సంబంధాలను విశ్లేషించండి.

2. మధ్య యుగం (క్రీ.శ. 1200-1707) నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో భూమి శిస్తు విధింపు విధానం లోని వివిధాంశాలను పరిశీలించండి.

BRAOU

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మధ్య యుగం (క్రీ.శ. 1200-1707) లో దక్కన్, దక్షిణ భారతదేశంలో వెలకొన్న కౌలుదారీ పద్ధతులను సమీక్షించండి.

2. మాన్య గ్రామాలంటే ఏవి?

3. భూమి శిస్తు రకాలను పేర్కొనండి.

4. భూమి శిస్తు విధింపు సూత్రాలను పరిశీలించండి.

5. భూమి శిస్తు విధింపు రేట్లను వివరించండి.

6. మధ్య యుగం (క్రీ.శ. 1200-1707) లో దక్కన్ దక్షిణ భారతదేశంలో వాడుకలో నున్న భూమి శిస్తు వసూలు పద్ధతులెవ్వి?

13.9 : ఉపయుక్త గ్రంథాలు

Appadorai, A. : **Economic Conditions of South India (1000-1500 A.D)**

Dua, J.C. : **Agrarian System in South India-Some Aspects**

Dikshitar, V.R.R. : **Hindu Administrative Institutions**

Frykenberg (ed) : **Land control and Social Structures in Indian History.**

Gupta, Kishori Mohan : **The Land System in South India between A.D. 800 - 1200.**

Jayasree, K. : **Agrarian Economy in Andhra Under Vijayanagar**

Karmarkar D.P. (ed) : **Vijayanagar Sixth Centenary Commemoration Volume.**

Krishnamoorthy, Vaidehi : **Social and Economic Conditions in Eastern Deccan.**

Khare, G.H. : **Sources of Medieval History of the Deccan**

Kuppuswamy, G.R. : **Economic Life in Medieval Karnataka.**

do : **Economic Conditions in Karnataka (973-1336 A.D.)**

Mahalingam, T.V. : **South Indian Polity**

do : **Economic Life in Vijayanagar Empire.**

do : **Administration and Social Life Under Vijayanagar**

Moreland, W.H. : **The Agrarian System of Moslem India.**

BRAOU

Ludden, David	:	**Peasant History in South India**
Saletore, B.A.	:	**Social and Political Life in the Vijayanagar Empire (A.D. 1346-1646)**
Shivanna, K.S.	:	**Agraian System of Karnataka (A.D. 1336-1761)**
Stein, Burton	:	**Peasant, State and Society in Medieval South India.**
Srinivasan, T.M.	:	**Irrigation and Water Supply: South India, 200 B.C. - 1600 A.D.**
Singh, V. B	:	**Economic History of India**
Sewell, Robert	:	**Forgotten Empire**
Sundaram, K.	:	**Studies in Economic and Social Conditions in Medieval Andhra (A.D. 1000-1600)**
Shanmugam P.	:	**The Revenue System of the Cholas (850-1279 A.D.)**
Nilakanta Sastri, K.A.	:	**A History of South India**
do	:	**Studies in Chola History and Administration**
Sherwani, H.K.	:	**The Bahmanis of the Deccan**
Sherwani H.K.	:	**History of Medieval Deccan (1295-1724 A.D.)**
Joshi, P.M. (Ed)	:	
Sinha, S.K.	:	**Medieval History of the Deccan.**
Raychaudhuri, T. &	:	**The Cambridge Economic**
Irfan Habib.	:	**History of India - Vol. I. (1200-1750 A.D.)**
Ramachandra Rao, C.V.	:	**Administration and Society in Medieval Andhra (1038-1538 A.D.)**
Venkataratnam, A.V.	:	**Local Government in the Vijayanagar Empire.**
Venkata Ramanayya, N.	:	**Studies in the History of the Third Dynasty of Vijayanagara.**
Yazdani, G.	:	**The Early History of Deccan.**

రచయిత: ఆచార్య బి. మస్తానయ్య

BRAOU

భాగం-14 : వ్యావసాయేతర ఉత్పత్తి, అంతర్దేశీయ వ్యాపారం

విషయక్రమం

14.0 : లక్ష్యాలు

14.1 : పరిచయం

14.2 : దక్కన్‌లో వ్యావసాయేతర ఉత్పత్తులు, సాంకేతిక ప్రగతి

14.2.1 : వస్త్ర పరిశ్రమ

14.2.1.1 : తివాసీ పరిశ్రమ

14.2.1.2 : నేతగాండ్రు

14.2.2 : చక్కెర పరిశ్రమ

14.2.3 : కాగితం పరిశ్రమ

14.2.4 : కలప, దంత పరిశ్రమలు

14.2.5 : తోళ్ల పరిశ్రమ

14.2.6 : మృణ్మయ పాత్రల పరిశ్రమ

14.2.7 : పరిమళ ద్రవ్యాల పరిశ్రమ

14.2.8 : ఉప్పు పరిశ్రమ

14.2.9 : లోహ పరిశ్రమ

14.2.10 : నగల తయారీ పరిశ్రమ

14.2.11 : వజ్ర పరిశ్రమ

14.2.12 : భవన నిర్మాణ పరిశ్రమ

14.2.13 : నౌకా నిర్మాణ పరిశ్రమ

14.2.14 : ఇతర పరిశ్రమలు

14.3 : ప్రభుత్వ కార్ఖానాలు

14.4 : జజమాని పద్ధతి

14.5 : వృత్తి శ్రేణులు

14.6 : పట్టణాలు

BRAOU

14.7 : ఆర్థిక వ్యవస్థపై పరిశ్రమల ప్రభావం

14.8 : అంతర్దేశీయ వ్యాపారం : స్వభావం

14.8.1 : ద్రవ్య వినియోగం : వ్యాపార పెంపు

14.8.2 : తూకాలు, కొలతలు

14.8.3 : వర్తక శ్రేణులు

14.8.4 : వ్యాపార వస్తువులు

14.8.5 : వర్తక కులాలు

14.8.6 : మార్కెట్లు

14.8.7 : ముఖ్య వర్తక కేంద్రాలు

14.8.8 : వర్తక మార్గాలు - రవాణా వసతులు

14.9 : ఆర్థిక వ్యవస్థపై అంతర్దేశీయ వర్తక ప్రభావం

14.10 : సంగ్రహంగా

14.11 : పరీక్ష నమూనా ప్రశ్నలు

14.12 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

14.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా ఈ క్రింది విషయాలను గ్రహించగల్గాలి:

- మధ్య యుగ (క్రీ.శ. 1200-1707) దక్కన్, దక్షిణ భారతదేశంలో వర్థిల్లిన వివిధ పరిశ్రమలు, అవి నడచిన తీరు;
- ప్రభుత్వ కార్ఖానాలు, వృత్తి శ్రేణుల కార్యకలాపాలు;
- ద్రవ్య వినియోగం, తూకాలు, కొలతలు;
- అంతర్దేశీయ వ్యాపారం, వర్తక కులాలు, వర్తక మార్గాలు

14.1 : పరిచయం

దక్షిణ భారతావనిలో ప్రాచీన కాలం నుండి ఉత్పత్తుల ద్వారా సాధించిన ప్రగతిని అంచనా వేయడంలో భేదాభిప్రాయాలున్నాయి. భారతావని ఆంగ్లేయుల వలస రాజ్యంగా మారక ముందు, దేశీయ పరిశ్రమలు వర్థిల్లుతుండేవనీ, ఆ పరిశ్రమల ఉత్పత్తుల వల్లనే దేశీయ, విదేశీయ వ్యాపారం నానాటికి వృద్ధిచెందిందనీ, భారతీయ ఎగుమతులకు బదులుగా వచ్చెడి విదేశీ ద్రవ్యం (స్వర్ణం అతిగా ఉండి, నేలలో కూరుకుపోయిందని, కొందరు రచయితలు తెల్పారు. ప్లినీ, న్యూనిజ్, పేస్, బెర్నియర్‌లు

ఈ రకమైన అభిప్రాయాన్నే వెలిబుచ్చారు. చురుకుగా ఎదుగుచున్న భారతీయ ఎగుమతులకు బదులుగా, భారతీయులు కొనిన విదేశ వస్తువులు అతి తక్కువ పరిమాణంలో ఉండుట వలన, వారికి మార్పిడి ద్రవ్య శక్తి తక్కువ ఉండినట్లు కొందరి ఆలోచన. దీనికి భారతీయ స్వయంసమృద్ధి విధానమే కారణమనిరి. ఐరోపీయ పరిశ్రమదారులు గడించే లాభాల కన్నా ఎక్కువ లాభాలను గడించే భారతీయ పరిశ్రమదారులు, ఐరోపాలో పారిశ్రామిక విప్లవం రావడంతో మంచి అవకాశాలను కోల్పోయారని, ఇంగ్లాండ్‌కు భారతావని వలస రాజ్యంగా మారడంతో, భారతీయ పరిశ్రమల దుర్దశ ఆరంభమైందని కొందరి అభిప్రాయం. తొలి దశ లోని భారతీయ పరిశ్రమల విజయ చిహ్నాన్ని సంశయించేవారు కొందరు. ప్రాచ్య దేశాల ఎగుమతులు తళతళలాడిన మాట నిజమేకాని, ఆ ఎగుమతుల సంఖ్య పాశ్చాత్యులను ఆశ్చర్యపర్చేటంత గొప్పది కాదని, గిబ్బన్ అభిప్రాయం. భారతీయుల ఎగుమతులు సైతం ఆ కోవకు చెందినవనేది, కొందరి అభిప్రాయం. ఆ కాలాన దక్షిణ భారతావనిలో నుండిన రవాణా సౌకర్యాలు, బాటల స్థితిని గమనించినచో, అవి ఆర్థిక ప్రగతికి తోడ్పడేవిగా లేవు. సాంకేతిక విజ్ఞానంలో కూడా, ఐరోపా వారే ముందుండుట గమనార్హం. ఈ కారణాల వల్లనే, భారతీయ ఉత్పత్తుల్లో ఎదుగుదల లేదనిరి. ఉత్పత్తుల సంఖ్య మాత్రమే ఎక్కువనిరి.

కులాల ఆధిక్యత ఒక వైపు, ప్రభువులు, పాలక వర్గీయులు పాటించే కొల్లగొట్టుడు విధానం మరొక వైపు, పరిశ్రమదారులను నిరుత్సాహపర్చి, ముందుకు సాగాలనే ఆశను వారికి లేకుండా చేసింది. ఈ కోణం నుండి పరిశీలించిన వారి దృష్టిలో, ఉత్పత్తి శక్తి తక్కువగానున్న భారతావనిని, ఆర్థికంగా ముందుకు సాగుచున్న ఐరోపాతో పోల్చడం సరియైన పని కాదని వారి అభిప్రాయం. అందరి వాదనల పటిమను పరీక్షించుటకున్న సాక్ష్యు బలం తక్కువ. సాక్ష్యం దొరికినంతలో, భారతీయ ఉత్పత్తులకుండిన గిరాకీ హెచ్చేనని, అందరూ అంగీకరించినవారే.

14.2 : దక్కన్‌లో వ్యావసాయేతర ఉత్పత్తులు : సాంకేతిక ప్రగతి

దక్కన్, దక్షిణ భారతదేశంలో వివిధ పరిశ్రమలు వృద్ధి చెందాయి. పాలకవర్గం వారు, సంఘ ప్రముఖులు, వర్తకులు ఆర్థికంగా ఉచ్ఛ స్థితిలో నుండిరి. దేశీయ ఉత్పత్తులను వారు బాగా ఆదరించినందున, నాటి ఉత్పత్తులకు దేశంలో గిరాకీ హెచ్చింది. ఫలితంగా వివిధ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. పరిశ్రమల్లో వస్త్ర పరిశ్రమ, చక్కెర పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, సుగంధ నూనెల పరిశ్రమ, ఇనుము - ఉక్కు పరిశ్రమ, వజ్ర పరిశ్రమ, నౌకా నిర్మాణ పరిశ్రమలు ప్రధానమైనవి. ఆనాడు సాంకేతిక విజ్ఞాన మంతగా అభివృద్ధి చెంద లేదు. కొన్ని రకాల ఉత్పత్తులను రైతు కుటుంబాల వారే చేసేవారు. ఉత్పత్తుల తయారీలో ప్రముఖ స్థానాన్ని పొందిన భారతీయుల సాంకేతిక విజ్ఞానం ముందుకు సాగకుండుట, ఐరోపీయులు, చైనీయులు ఈ విషయంలో ముందుండుట వాస్తవం. భారతీయుల పారిశ్రామిక పనిముట్ల సంఖ్య తక్కువ. ఉత్పత్తులు త్వరగా పెరగక పోవటానికి అదొక ముఖ్య కారణం. యాంత్రిక శక్తి కంటే, మానవ శక్తి పైనే ఎక్కువగ ఆధారపడటం, భారతీయ ఉత్పత్తిదారుల లక్షణంగా కనిపిస్తుంది. అయితే, భారతీయ సాంకేతిక విజ్ఞానం అంతగా వెనుకంజవేయలేదని చెప్పటకు నాటి భారీ పరిశ్రమలైన భారీ ఫిరంగుల తయారీ, చేతి తుపాకుల ఉత్పత్తి, నాటి నౌకా నిర్మాణ కౌశల్యం సాక్ష్యంగా ఉంది. మేటి వర్తకులు, ధనిక వర్గాలు ఉత్పత్తులను పెంచటంలో శ్రద్ధకనపర్చరైరి. పరిశ్రమాభివృద్ధి కుంటుపడుటకు అదొక కారణం. సాంకేతిక విజ్ఞానాభివృద్ధి లేకపోవడానిక్కూడా, అదే కారణం. కుల ప్రాతిపదిక మీద ఏర్పడిన వర్తక శ్రేణులు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించటంలో శ్రద్ధ కనపర్చలేదనే చెప్పాలి. దేశీయ వ్యాపారానికి తోడ్పడే ఉత్పత్తులను పెంచటంలో శ్రద్ధ కనపర్చలేదనే

BRAOU

చెప్పాలి. దేశీయ వ్యాపారానికి తోడ్పడే ఉత్పత్తులను పెంచటంలో, ఉత్సాహాన్ని చూపరైరి. వారి దృష్టి అంతా ఎగుమతులకు తోడ్పడే ఉత్పత్తులపైనే. ఆకారణాన, ఉత్పత్తులు పెరగక, సాంకేతిక విజ్ఞానం ముందుకు జరిగే అవకాశాలు సన్నగిల్లినాయి. భారతదేశంలో పారిశ్రామిక విప్లవమొచ్చే సూచనైనా లేకపోయింది.

14.2.1 : వస్త్ర పరిశ్రమ

ఆనాటి పరిశ్రమల్లో వస్త్ర పరిశ్రమ ముఖ్యమైంది. అమీర్ ఖుస్రూ దక్కన్ లోని దేవగిరి (Deogir)కి చెందిన నేర్పరులైన పనివారు ఉత్పత్తి చేసే చక్కని నూలు వస్త్రాలను కొనియాడాడు. కాకతీయ రాజుల కాలంలో ఆంధ్ర దేశాన్ని సందర్శించిన మార్కోపోలో అనే వెనీషియన్ యాత్రికుడు, ఆ రాజ్యంలో తయారయ్యే సన్నని, సుతి మెత్తని సెల్లాలను ప్రశంసించాడు. తెల్ల నూలు వస్త్రాలకు ఔరంగాబాద్ ప్రసిద్ధి చెందింది. సన్నని తెలుపు వస్త్రాలకూ, కలంకారీ వస్త్రాలకు, బుర్హాన్‌పూర్ ప్రసిద్ధి. నూలు పరిశ్రమకు తాడిపత్రి, ఆదోని, గుత్తి, వినుకొండ ప్రధాన కేంద్రాలు కాగా, పట్టు పరిశ్రమకు ధర్మవరం, గుత్తి, రాయదుర్గాలు ముఖ్య కేంద్రాలని తెలుస్తోంది.

వస్త్ర పరిశ్రమకు అనుబంధమైంది అద్దకం పరిశ్రమ. కలంకారి బొమ్మలకు వాడే రంగు (చే) వలన, ఆ వస్త్రాలకు అంతగా గిరాకీ పెచ్చింది. మచిలీపట్నం, కాళహస్తి ప్రాంతాలు కలంకారి వస్త్రాల తయారీకి గొప్ప కేంద్రాలు. గోల్కొండ రాజ్యంలో తయారైన కలంకారి వస్త్రాల ఉత్పత్తికి ప్రధాన కేంద్రమైన మచిలీపట్టణంలో సాలీలు, అద్దకం పనివారు ఎక్కువగా స్థిరపడ్డారు. తూర్పు తీర వర్తక కేంద్రాల్లో సహజ రంగుల ఉత్పత్తిదార్లు, నేతగాండ్రు, అద్దకం పనివారు, కలంకారీ కళాకారులు గుమికూడుతుండేవారు. పర్షియన్, ఆర్మీనియన్ వర్తకులు కలంకారీ వస్త్రాలను భారీ ఎత్తున కొని, పర్షియా, అరేబియా, టర్కీలకు ఎగుమతి చేసేవారు. గ్రామీణ నేత పరిశ్రమల కన్నా, పట్టణ నేత పరిశ్రమలలో ప్రావీణ్య మెక్కువ.

BRAOU

గోవా, చౌల్, మైసూర్, మలబార్, కాలికట్ వద్దగల కన్‌పమై (Kanpamei), పులికాట్ కూడా, వస్త్ర పరిశ్రమకు కేంద్రాలు. వివిధ రకాలైన కాలికోలు, టర్బన్‌లు, మస్లిన్‌లు, బక్రామ్‌లు (Buckrams) ఈ కేంద్రాల్లో ఉత్పత్తయ్యాయి. మాహ్యూయన్ రచనల ప్రకారం, కాలికట్ సమీపంలో నున్న కన్‌పమై (నేటి కోయంబత్తూర్), 'చిహ్లి' (Chihli) వస్త్రాన్ని ఉత్పత్తి చేసినట్లు విదితమౌతూంది. ఉత్తర భారతదేశం లోని చింట్జెజ్ (Chintz) వంటి వస్త్రాలను, పులికాట్ ఉత్పత్తి చేసింది. వీటికి తోడు, నార (Flax), వెల్‌వెట్, శాటిన్, కొబ్బరి పీచుతో (coconut fibre) వస్త్రాలు తయారయ్యేవి. కోయంబత్తూర్‌లో రంగువేసిన పట్టు వస్త్రాలు ఉత్పత్తయ్యాయి. బోడియల్ (Bodial) లో నార బట్టలు ఉత్పత్తయ్యేవని న్యూనిజ్ పేర్కొన్నాడు. మూరిగ్‌నోల్లి రాతల ద్వారా, కొబ్బరి పీచును కూడా బట్టలను తయారుచేయడంలో ఉపయోగించేవారని తెలుస్తోంది. మధ్య యుగ దక్షిణ భారతదేశంలో కుట్టు పని వారి సంఖ్య ఎక్కువే.

14.2.1.1 : తివాసీ పరిశ్రమ

తివాసీల నేతకు వరంగల్ కేంద్రం. పర్షియన్ నేతగాండ్రు వచ్చి, అక్కడ స్థిరపడటంచేత, మచిలీపట్నం ఏలూర్‌లకు కూడా ఈ పరిశ్రమ విస్తరించింది. దీంతో, తివాసీల ఎగుమతి పెరిగింది. మల్టివాడ, రంగశాయిపేట్, ఉర్స్ ప్రాంతాల్లో, అనాదిగా ఉన్ని తివాసీల తయారీ జరుగుతూ

వచ్చింది. ఈ తివాసీలను వరంగల్ తివాసీలని పిల్చేవారు. హనుమకొండ, పరకాల, హసన్‌పర్తిలలో సిల్క్ తివాసీల తయారీ జరిగింది. వరంగల్‌కు సమీపంలో ఉన్న వడ్డెపల్లి, భాజీపేట్‌లలో నూలు, సిల్క్ తివాసీల నేత పని జరిగింది. దిన్నిబట్టి, వరంగల్, హనుమకొండ, వాటి పరిసర ప్రాంతాల్లో ఈ పరిశ్రమ కేంద్రీకృతమైనట్లు, స్పష్టమౌతుంది.

14.2.1.2 : నేతగాండ్రు

పరిశ్రమల్లో కెల్ల పడికిన నూలుతో వస్త్రాలను నేయటమే, గొప్ప పరిశ్రమ. మగ్గాలు రెండు రకాలు: 1) తొగట మగ్గాలు; 2) తెల్ల మగ్గాలు. తొగట మగ్గాలపై ఎర్ర వస్త్రాలను నేయగా, తెల్ల మగ్గాలపై తెల్ల వస్త్రాలను మాత్రమే నేసేవారు. నేతగాండ్రలో పద్మసాలీలు, సాలీలు, జాండ్రవారు న్నారు. నేతగాండ్రలో పంచమ వర్ణాలవారు కూడా ఉన్నారు. **అతవణతంత్రం**లో కురుబలు, సాలీలు ముఖ్యమైన నేతగాండ్రుగా చెప్పబడినారు. గొర్రెల కాపరులైన కురుబలు నేత వృత్తిని స్వీకరించి, గొంగళ్లు, ఉన్ని కంబళ్ల నేసి, వివిధ ప్రాంతాల వారికి అమ్మేవారు. సాలీలు నేత వృత్తిలో సమర్థులు. కైక్కోళులు నేత వృత్తిలో స్థిరపడి, సాంఘిక హక్కులను సంపాదించుకొన్నారు.

14.2.2 : చక్కెర పరిశ్రమ

చెరకు ఉత్పత్తి, చక్కెర, బెల్లం అనే రెండు రకాల పరిశ్రమల పుట్టుకకు దోహదపడ్డది. ఆంధ్ర దేశంలో చెరకు పంటను తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూర్ జిల్లాలలో బాగా పండించేవారు. బెల్లంను అన్ని తరగతుల ప్రజలు వాడేవారు. దేవాలయాల్లో దీని ఉపయోగ మధికం. స్త్రీలు బెల్లం, పంచదారతో వివిధ రకాలైన పిండి వంటలను చేసేవారు. విజయనగర కాలం నాటి చక్కెర తయారీని, బార్బోసా వర్ణించాడు. వార్దేమా భట్కల్‌లో చక్కెర అధికంగా ఉండేదని తెలిపాడు. మహారాష్ట్ర ప్రాంతంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధి చెందింది. అక్కడ చక్కెర స్థానికంగా తయారయ్యేది. సాల్సెట్టి ప్రాంతంలో మేలిమి పంచదార, బెల్లం ఉత్పత్తైనాయి.

BRAOU

14.2.3 : కాగితం పరిశ్రమ

ఈ పరిశ్రమ జున్నార్‌లో వృద్ధి చెందింది. వస్త్రపు చిలుగులను నానబెట్టి, ముద్దను బాగా చితగ్గొట్టి, గుజ్జుకు కాగితపు రూప మిచ్చి, రావులుగా కత్తిరించి, నిగారింపు ఇచ్చేవారు. అలంకారపు కాగితం ఔరంగాబాద్‌లో తయారయ్యేది. మరో కాగితపు పరిశ్రమకు సాధారణ కేంద్రం నెవాసా.

14.2.4 : కలప, దంత పరిశ్రమలు

కలపతో వస్తువులను వడ్రంగి తయారు చేసేవాడు. ఇతడు దేవాలయంలో ముఖ్యమైన సేవకుడు. వివిధ రకాలైన గృహోపకరణాలు, పల్లకీలను తయారుచేసేవాడు. బండి చక్రాలు, దేవాలయ రథాలు, నౌకలు, పడవలను చేయటానికి కలపను వాడేవారు. కలప పరిశ్రమ దేశవ్యాప్తమైంది. లోహాలతో చేసిన వస్తువులు అలంకరించటానికే కాక, పూర్తిగా దంతంతో కూడా వస్తువులు తయారయ్యాయి. బార్బోసా రచనల ప్రకారం, కత్తి పిడులు దంతంతో పొదగబడ్డాయి. గ్రామాలలో 12 మంది ఆయగార్ల (గ్రామ సేవకులు, అధికారులు) లో వడ్రంగి ఒకడు. వ్యవసాయ పనిముట్లు అతనిచే చేయబడేవి.

14.2.5 : తోళ్ల పరిశ్రమ

స్త్రీలు, పురుషులు చర్మకారులు తయారుచేసిన తోలు చెప్పులను వాడేవారు. విజయనగరాన్ని సందర్శించిన విదేశీ యాత్రికులు కొందరు, ప్రజలు పాదరక్షలను ధరించడాన్ని చూశారు. పేస్ పరిశీలన ప్రకారం, అధిక సంఖ్యాక ప్రజలు చెప్పులు లేకుండా వట్టి కాళ్లతో నడిచేవారు. ప్రజలు ధరించిన మోటు చెప్పుల గూర్చి, బార్బోసా ప్రస్తావించాడు. ఎరుపు, నీలం కలిసిన రంగు, బంగారు వన్నెగల రంగురంగుల కుచ్చులు గల పాదరక్షలను ప్రజలు వాడినట్లు, నికోలో-డి- కాంటి తెలిపాడు.

14.2.6 : మృణ్మయ పాత్రల పరిశ్రమ

ఈ పరిశ్రమ చాల వరకు గ్రామీణమైనప్పటికీ, బహుళ వ్యాప్తి చెంది, నేటికీ కొనసాగుతూంది. సామాన్య ప్రజల గృహ సామగ్రిలో కుండలు, ఇతర మట్టి పాత్రలు ముఖ్యమైనవి. మృణ్మయ పాత్రల పరిశ్రమ అన్ని ప్రాంతాల్లో నెలకొన్నప్పటికీ, అది ఎటువంటి ప్రగతిని సాధించ లేదు. గ్రామానికి కుమ్మరి ముఖ్యమైన సేవకుడు. సాధారణ కుండలతో పాటు, మెరుగుపెట్టిన కుండలు కూడా లభ్యమైనాయి.

14.2.7 : పరిమళ ద్రవ్యాల పరిశ్రమ

సమకాలీన సాహిత్యంలో స్త్రీలు, పురుషులు వివిధ రకాల పరిమళ ద్రవ్యాలను వాడినట్లు చెప్పబడ్డది. ప్రతీ రోజు కానీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కాని, ధనవంతులు గులాబీ పన్నీటితో తలకు పోసుకొని, వెంట్రుకలకు సంపంగి నూనెను పూసేవారు. గంధపు ముద్ద, కస్తూరినీ శరీరానికి పూసుకొనేవారు. రాజ భవనాల్లో, దర్బారుల్లో అత్తరులను నేలపై చల్లేవారు. దేవాలయాల్లో ఉత్సవ సందర్భాల్లో వీటిని విరివిగా వాడేవారు. పట్టణాల్లో, నగరాల్లో అత్తర్లను అమ్మే అంగళ్లున్నాయి. పూనాలో అత్తర్ తయారీ పరిశ్రమ ఉంది.

14.2.8 : ఉప్పు పరిశ్రమ

ప్రతి నిత్యం వాడే వస్తువు ఉప్పు. కనక, దీనివల్ల రాజ్యానికి అధిక ఆదాయం లభించేది. ఉప్పు తయారీ, అమ్మకం, ప్రభుత్వ నియంత్రణలో జరిగింది. తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో సముద్రపు జలాలతో, ఉప్పు గుణాన్ని కల్గిన లోపలి గ్రామాల్లో, దీన్ని తయారుచేసేవారు. శాసన సాక్ష్యాధారం ఉప్పలములను (Uppalamulu- Salt Pans) పేర్కొంటుంది. ఇవి గుంటూర్ జిల్లాలో అనేక గ్రామాల్లో కనిపిస్తాయి. పెదగంజాం, చినగంజాం, పెట్టిపోల (నిజాంపట్టణం), బాపట్ల, ఇత్యాదివి ఆంధ్ర దేశంలో ఉప్పు తయారీ కేంద్రాలు. మహారాష్ట్రలో కొంకణ్ తీర ప్రాంతంలో ఉప్పు తయారయ్యేది. కొంకణ్ ప్రాంతం నుండి ఉప్పు, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయబడ్డది.

14.2.9 : లోహ పరిశ్రములు

ఇనుము, రాగి, బంగారం, వెండి మొదలైన ప్రధానమైన లోహాలతో, రోజూ వాడుకొనే వస్తువు లను, భోగ వస్తువులను తయారుచేసేవారు. లోహాలు గనుల నుండి లభ్యమయ్యాయి. ఆంధ్ర దేశం గుంటూర్ జిల్లా సత్తెనపల్లి తాలుకాలో ఇనుము, వినుకొండ తాలుకాలో రాగి గనులు నిక్షిప్తమై ఉన్నాయి. దక్కన్‌లో మైసూర్ నుండి ఔరంగాబాద్ వరకు, బంగారపు గనులు నెలకొని ఉన్నాయి. కొన్ని లోహాలను విదేశాల నుండి దిగుమతి చేసుకొనే వారు.

BRAOU

కుమ్మరి వారు ఇనుమును కరగించి, వ్యవసాయ పనిముట్లు, ఆయుధ సామాగ్రిని తయారుచేసే వారు. పశ్చిమ భారతదేశంలో ఇనుప గనులు మైసూర్‌లోని చిక్కనాయకనహళ్లి, కోలార్ జిల్లాలలో ఉన్నాయి. బోర్డానస్ ఇనుప గనులు పశ్చిమ తీరంలో నెలకొన్నాయని తెలిపాడు. ఇనుము నుండి ఉక్కును 'అతికించు ప్రక్రియ' (cementation process) ద్వారా, తయారుచేసేవారు. సైనికావసరాల కోసం ఇనుమును అధికంగా వాడి, కత్తులు, ధనుస్సులు, బాణాలు, బాకులు, యుద్ధ గొడ్డళ్ల లాంటి పరికరాలను తయారుచేశారు. బిద్‌నూర్‌లో నింబయ్య పేరు మీద ఉన్న ఇనుప ఫ్యాక్టరీ, సైన్యానికి అవసరమైన కవచాలు, ఫిరంగులు, ఫిరంగి గుండ్లను ఉత్పత్తి చేసింది.

ఆంధ్ర ప్రాంతంలో నిజామాబాద్‌కు దగ్గరగా నున్న ఇందల్వాయిలో, ఉక్కు పరిశ్రమ వృద్ధి చెందింది. శ్రేష్ఠతరమైన ఇనుము, ఉక్కు అక్కడ తయారయ్యేది. అక్కడ తయారైన కత్తులు, బాకులు, శూలాలు వాడకందార్ల మెప్పును పొందాయి. కాలాఘాట్ కొండల గనుల నుండి తీయబడ్డ ఇనుప ఖనిజం, ఈ పరిశ్రమకు మూలాధారం. దేశం లోనే కాక, విదేశాలలో కూడా, గోల్కొండ కత్తులకు, బాకులకు గిరాకీ పెచ్చు.

రాగి ఇత్తడి పరిశ్రమలు కూడా తగినంత అభివృద్ధిని సాధించాయి. సమకాలీన శాసన, సాహిత్య ఆధారాల్లో, రాగి పాత్రలు, ఇత్తడి గంటలు, దీపపు స్తంభాలు విగ్రహాలు, చేతాళాల ప్రసక్తి కనిపిస్తుంది. రాగి క్వీలన్‌లో అధికంగా దొరికింది. ఆస్థానాల్లో అలంకరణ వస్తువుల కోసం, గృహోపకరణాలకు, దేవాలయాల్లో అవసరమున్న వస్తువుల కోసం దీన్ని ఉపయోగించారు. ఆనాడు ఐదు లోహాల మిశ్రమంతో వస్తువులను తయారుచేయగల నైపుణ్యంగల పనివారున్నారు.

మధ్య యుగంలో మైసూర్ లోని కోలార్, బంగారపు గనులకు ప్రసిద్ధి. బంగారాన్ని అధికంగా ఉపయోగించి, దేవతల ఆభరణాలు, వారికి సమర్పించే ఇతర వస్తువులు, రాజుల, సామంతుల ఆస్థానాల అలంకరణ కోసం, నాణేల తయారీ, ప్రజల ఆభరణాలను తయారుచేసేవారు. అబ్దుల్ రజాక్, విజయనగర రాజు సింహాసనం పెద్దగా ఉండి, బంగారంతో చేయబడి, మణులతో పొదగబడ్డదని తెల్పాడు. వరాహ, హోన్నులు అనే నాణేలు, విజయనగర కాలంలో ముద్రించబడ్డ బంగారు నాణేలు. రాజుల నుండి సామాన్య ప్రజల వరకు శక్తిగల వాళ్లందరూ, ఆడ, మొగవాళ్లు, వివిధ రకాల బంగారపు ఆభరణాలను ధరించారు.

14.2.10 : నగల తయారీ పరిశ్రమ

ఆనాటి పరిశ్రమల్లో నగల తయారీ పరిశ్రమ అత్యంత ప్రధానమైంది. నాడు వాడుకలో ఉన్న అసంఖ్యాక ఆభరణాలు, ఆ పనివారల అద్భుత కళా నైపుణ్యానికి ప్రతీకలు. విలువైన రాళ్లతో బంగారం, వెండితో చేసిన నగలతో, దేవాలయం లోని దేవతలు అలంకరించబడ్డారు. సాహిత్య ఆధారాల్లో తలకు, మెదడు, నడుముకు, చెవులకు, ముక్కుకు ధరించే ఆరణాల ప్రసక్తి ఉంది. దేశ మంతటా ఆభరణాలకు అధిక గిరాకి ఉంది. అందువల్ల, కంసాలీల కెప్పుడూ చేతి నిండా పని ఉండేది. దేవాలయాలు కంసాలీలను పోషించాయి. తిరుపతి, కాళహస్తి, ద్రాక్షారామం, సింహాచలం దేవాలయ శాసనాలు, అనేక మంది భక్తులు విలువైన బంగారం, వెండి ఆభరణాలను, వస్తువులను దేవుళ్లకు దానం చేసినట్లు తెలుపుతున్నాయి.

BRAOU

14.2.11 : వజ్ర పరిశ్రమ

ఈ పరిశ్రమ అతి ప్రాచీనమైంది, అత్యంత లాభదాయకమైంది. ఆంధ్ర దేశం వజ్ర పరిశ్రమకు వాసికెక్కింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కోహినూర్ వంటి వజ్రాల ఉత్పత్తి, ఆంధ్ర దేశానికి సంబంధించింది. గుంటూరు జిల్లా, నత్తెనపల్లి తాలూకా లోని కొల్లూరు, వజ్రపు గనులకు ప్రసిద్ధి. రాయలసీమ లోని రామళ్ళకోట, వజ్రకరూరులలో వజ్రపు గనులున్నాయి. ఉద్యోగుల యాజమాన్యంలో కొన్ని కొన్ని వజ్రాల గనులు నడిచాయి. ఆదిల్‌షాహీల రావుల్కొండ, కుతుబ్‌షాహీల కొల్లూరు వజ్రాల గనులలో, 30 వేల నుండి 60 వేల వరకు కూలీలు పనిచేసేవారు. కొల్లూరు జనాభా లక్షకుపైన ఉన్నదట. దొరికిన వజ్రాల్లో 60 కారెట్లకు మించినవి, రాజు, లేక సుల్తాన్‌కు సమర్పించాలి. కొల్లూరులో లభించినటువంటిదే, కోహినూర్ వజ్రం. అక్కడి పనివారి వేతనాల ప్రమాణం తక్కువగానే ఉంది.

14.2.12 : భవన నిర్మాణ పరిశ్రమ

నాడు భవన నిర్మాణ పరిశ్రమ ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో అభివృద్ధి నొందింది. సామాన్య ప్రజలు మట్టితో కట్టబడ్డ గుడిసెల్లో జీవిస్తే, మధ్య తరగతి, కులీన, రాజకుటుంబీకులు ఇటుకలతో నిర్మితమైన గృహాల్లో జీవించారు. రాజుల భవనాల శైలిలో ప్రభు వర్గాల భవంతులు నిర్మించబడ్డాయి. ఇట్లాంటి భవనాలు గల వీధులతో రాజధాని నగరాలు ఒప్పారుతుండేవి. విస్తృతమైన దేవాలయ నిర్మాణం, జీర్ణ దేవాలయ పునరుద్ధరణ, వ్యావసాయక ఆనకట్టల నిర్మాణాలవల్ల, ఈ పరిశ్రమ అతి చురుకుగా పనిచేసింది. ప్రత్యేకంగా దేవాలయ నిర్మాణంలో అనేక వృత్తిపనివారు నియమితులైనారు. తాపీ పనివాళ్లు దేవాలయాలను నిర్మిస్తే, శిల్పులు సర్వాంగసుందరమైన శిల్పాలు చెక్కగా, చిత్రకారులు అందమైన చిత్రాలను వేశారు. భవన నిర్మాణం, అనుబంధిత పరిశ్రమలైన ఇటుకల తయారీ, రాళ్ల గనుల పనికి ఎంతో ప్రోత్సాహమిచ్చింది. దేవాలయ గోడలపై శాసనాలను చెక్కించడం వల్ల, శాసనాలు చెక్కేవారికి కూడా కొంత ప్రోత్సాహం లభించింది.

BRAOU

14.2.13 : నౌకా నిర్మాణ పరిశ్రమ

ఈ పరిశ్రమ వ్యవస్థాపరంగా, సాంకేతికంగా, ఆర్థికపరంగా బాగా వృద్ధి చెందింది. నర్సాపూర్ పేటలో పెద్ద ఓడల నిర్మాణ కేంద్రముంది. చిన్న కేంద్రాలు మచిలీపట్నం, పులికాట్‌లలో ఉన్నాయి. పశ్చిమ తీరాన క్రాంగనూర్, కొచ్చిన్‌లలో నౌకా నిర్మాణాలు, ఓడల మరమ్మత్తులు జరిగాయి. ఉత్తర భారతావని నౌకా నిర్మాణ కేంద్రాల వలె, దక్షిణ భారత నౌకా నిర్మాణ కేంద్రాలు రాజ్య సంబంధితాలు కావు. వ్యక్తులకు సంబంధించినవి. నదులలో కొట్టుకు వచ్చే మంచి కలప, స్థానికంగా దొరికే ఇనుప సామగ్రి, నౌకా నిర్మాణానికి ఉపయోగించే ఇతర సామగ్రి ఎక్కువగా లభించే నరసాపూర్ పేటలో, ఓడల నిర్మాణం జరగటంలో ఆశ్చర్యం లేదు. హిందూ నాయకులు, ముస్లిం సుల్తాన్‌లు, సర్దార్లు, పోర్చుగీస్ వారు ఇక్కడ నౌకలను నిర్మించేవారు. డచ్‌వారికీ, ఆంగ్లేయులకూ ఓడల మరమ్మత్తులు చేయటమేకాక, వారు కోరిన ఓడలను నిర్మించేవారు. ఇక్కడి నిర్మాణాల్లో 600 టన్నుల నౌకలుండేవి. ప్రతి నిర్మాణ కేంద్రంలో, 50 నుండి 100 మంది పారిశ్రామికులుండిరి. వీరిలో వడ్రంగులు, కోల్కరులు, లస్కర్లు (నావికులు), కూలీలుండిరి. ఐరోపీయ నౌకల ప్రమాణాలతో పోల్చి, నర్సాపూర్ పేటలో నిర్మాణమయ్యే నౌకలు నాణ్యమైనవని, ఐరోపీయులే గుర్తించారు. పశ్చిమ దక్కన్‌లో

కళ్యాణ్-భివాండీ నౌకా నిర్మాణ కేంద్రం. అక్కడి పరిశ్రమకు శివాజీ ప్రోత్సాహముండింది. ఆయన నౌకా దళ, వర్తక దళ ఓడల నిర్మాణాన్ని కోరాడు. ఆయన ఆదరణలో 400 ఓడలు నిర్మించబడ్డాయి.

14.2.14 : ఇతర పరిశ్రమలు

పైన పేర్కొన్న పరిశ్రమలే కాకుండా, మధ్య యుగ దక్కన్‌లో గాజు పరిశ్రమ, బుట్టల అల్లకం, నూనె పిండే పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, ఇత్యాదివి సైతం తగినంత అభివృద్ధి చెందాయి. మలబార్‌లో బెస్తవారు, పెద్ద లోగిళ్లు, పొలాలు, నౌకలు, పడవలు ఉండిన వారున్నారు. నాడు దక్కన్ అంతటా, కుల ప్రాతిపదిక ఆధారంగానే, గ్రామీణ, పట్టణ పరిశ్రమలు పెరిగాయి. కొన్ని కులాల వారు, తక్కువ సంఖ్యలో తమ వృత్తులను మార్చుకొనారు.

14.3 : ప్రభుత్వ కార్ఖానాలు

దక్కన్ లోని సుల్తాన్‌ల కార్ఖానాలలో ఆయుధాల నిర్మాణం జరిగింది. తయారుచేసిన ఆయుధాలను కొన్నింటిని అవసరానికి దాచేవారు. మందుగుండు సామగ్రి, సర్దార్ల దుస్తులు, గృహ సామగ్రి (Furniture), ఆభరణాలను వీటిల్లో తయారుచేసేవారు. కార్ఖానాల్లోని ఉత్పత్తులు ఎదుగుదలకు ఉద్దేశించినవి కావు. ఆ కారణాన, అవి దేశ పరిశ్రమాభివృద్ధిని సూచించవు. కాని, వాటి పనివారి సాంకేతిక నైపుణ్యం, ఆయుగపు వ్యవస్థాపర వైదుష్యాన్ని తెలియజేస్తున్నాయి. అహ్మద్‌నగర్‌లో నిర్మించబడ్డ మాలిక్-ఇ-మైదాన్ ఫిరంగి, అక్కడి కార్ఖానా పనివారి నైపుణ్యాన్ని తెలిపే మచ్చు తునక. ఈ కార్ఖానాల పనివారి కౌశల్యం దేశంలో యాంత్రిక యుగానికి దారితీయకపోవడానికి కారణం, బ్రిటీష్ వారి వలస విధానమే ననిపిస్తుంది.

గోల్కొండ ఉక్కు పరికరాలు దేశమంతటా పేరుపడినాయి. కాని, మైసూర్ ఇనుము, ఉక్కుకు అంత ప్రఖ్యాతి లేదు. మైసూర్ ఇనుము, ఉక్కును నాగళ్ళ తయారీకి, గుర్రపు నాడాల తయారీకి, మేకుల తయారీకి ఉపయోగించేవారు.

దక్షిణ భారతావనిలో చేతి వృత్తులు, ఆయా వృత్తుల వారి అలవాట్ల పైన, వారి మానసిక శక్తుల పైన ఆధారపడ్డవి. సాంకేతికంగా వారి పనిముట్ల ఉత్పత్తిలో సాధించబడ్డ విజయాలు కానరావు. ఉత్పత్తులకు గాలి శక్తినిగాని, నీటి శక్తిని గాని వాడ లేదు. లోహాలను కరగించటానికి, బొగ్గు, నూనె గానుగలు త్రిప్పటకు పశు శక్తిని మాత్రమే వాడారు. దక్షిణ భారతావనిలో ప్రభువుల వనరుల కారతచే, కార్ఖానాలు బహు తక్కువగ కన్పించాయి.

14.4 : జజమాని పద్ధతి

చేతి వృత్తుల తయారీ వారికీ, వ్యవసాయదారులకూ ఉండిన సంబంధాలు పరస్పరమైనందున, జజమాని పద్ధతికి మార్గమేర్పడింది. వ్యవసాయదారుల అవసరాలను చేతి వృత్తుల వారు తీరుస్తుంటే, వ్యవసాయదారులు వారికి వేతనాలకు బదులుగ, తమ పంటలో భాగమిచ్చేవారు. వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు, పంచాననులు, రాగి పనివారు, మాదిగలు, కంసాలులు, చాకళ్లు మొదలైన చేతి వృత్తుల వారందరూ, జజమాని పద్ధతికి అలవాటు పడినవారే. ఈ పద్ధతికి అలవాటుపడ్డ చేతివృత్తుల

BRAOU

వారు, పని కొరతగా ఉన్నప్పుడు, పట్టణాల కెళ్లి, పని సంపాదించుకోవచ్చు. జజమానులు వృత్తుల వారిని అడ్డుకోరు.

14.5 : వృత్తి శ్రేణులు (craft-guilds)

ప్రతి పరిశ్రమ లోను వృత్తి శ్రేణి ఉండినట్లు శాసనాలు, అబ్దుల్ రజాక్, వేస్ రాతల బట్టి తెలుస్తూంది. ఈ సమాచారం ఈ శ్రేణుల ఉనికిని, శ్రేణి సభ్యుల సౌభ్రాతృత్వాన్ని తెలియజేస్తుంది. వృత్తి సంఘాల్లో పాంచాలులు, లేక పంచానం వారి సంఘం ముఖ్యమైంది. ఆతరవాతది, ఉప్ప తయారీవారి సంఘం. ఈ సంఘాలు ఎదుర్కొన్న సమస్యలు, పాటించిన నియమాలు, వ్యవహారాలను నడిపించిన తీరును తెలిపే సమాచారం బహు కొద్ది. సభ్యుల నుండి వసూలు చేసే మొత్తాలను, ఉమ్మడి సంక్షేమానికి ఖర్చు చేసేవారు. సభ్యుల కొరకు మార్గదర్శక శాసనాలను తయారుచేసి, వాటిని ఉల్లంఘించిన వారిని శిక్షించేవారు. ఈ శ్రేణులకు ఈ అధికార ముండింది. వృత్తి శ్రేణులు వర్తక శ్రేణులకు లోబడి పనిచేసేవి. ఈ రెండు రకాల శ్రేణుల మధ్య సత్సంబంధాలున్నాయి.

14.6 : పట్టణాలు

గ్రామాల్లో నేత, నూనె గానుగ ఆడుట, దూది వడుకుట, దారం తీయుట, దారాలకు రంగు వేయుట, నార దారాన్ని తీయుట, సంచి గుడ్డల తయారీ, గొంగడి నేత, ఉప్ప తయారీ వృత్తులు ముఖ్యమైనవి. కొన్ని వృత్తుల వాళ్లు స్థానికంగా నిపుణులు. భారతీయులకు నేతలో కళాత్మకమైన నేర్పరితనం అబ్బింది. ప్రాచ్య దక్షిణ ఆసియాలో, ఆఫ్రికాలో భారతీయ వస్త్రాలకు గిరాకీ ఎక్కువ. బ్రిటిష్, డచ్ వర్తకులు భారతదేశం చేరిన తరవాత, వస్త్రాల ఎగుమతులు బరోపాకు కూడా విస్తరించాయి. తూర్పు తీరాన రేవు కేంద్రాల్లో గుమి గూడిన నేతగాండ్రు పట్టణాల అభివృద్ధికి కారకులై, పట్టణాల జనాభా పెరిగి, పట్టణ వృత్తులు పెరిగి, అభివృద్ధి చెందాయి. యజమానుల నుండి మంచి షరతులను పొందటానికీ, అనుకూల వాతావరణాన్ని సాధించుకోవటానికీ, శ్రామికుల ఐక్యత పని చేసింది. పనివారి హక్కులను నిల్పుకోటానికి కుల ఐక్యత తోడ్పడింది. ఒకే కులం వారు, చేయాల్సిన పనిని బట్టి చీలిపోయారు. ఈ చీలికలు ప్రావీణ్యతను పెంచటానికి ఉపయోగపడింది. పని మరింత చురుకుగా, నైపుణ్యంగా సాగటానికి వీలైంది. శ్రమ విభజన (division of labour) భారతదేశాన, కుల రీత్యా గట్టిపడింది.

14.7 : ఆర్థిక వ్యవస్థపై పరిశ్రమల ప్రభావం

మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో పరిశ్రమలు చక్కని ప్రగతిని సాధించాయి. అన్ని పరిశ్రమల్లోకి వస్త్ర పరిశ్రమ అగ్రగణ్యం. పాలక వర్గంవారు, ధనవంతులు, దేశీయ ఉత్పత్తులను ఆదరించడం వల్ల, గిరాకీ పెచ్చి, ఉత్పత్తులు పెరిగాయి. విదేశాలకు ఎగుమతి అయ్యే ఉత్పత్తుల కేంద్రాలు, తీర ప్రాంతాలకు దగ్గరగా వెలిశాయి. పెరిగిన ఉత్పత్తి, మార్కెట్ల విస్తరణకు దారితీసింది. దేశంలో పేటలనే వర్తక కేంద్రాల పెరుగుదల, పరిశ్రమల ప్రగతిని సూచిస్తూంది. ఉత్పత్తులు పెరిగి, అంతర్దేశీయ వ్యాపారం, విదేశీ వ్యాపారం రెండూ ముమ్మరంగా పెరిగాయి. పరిశ్రమాభివృద్ధి పట్టణాల పెరుగుదలకు కారణభూతమైంది. పరిశ్రమలు సాధించిన అభివృద్ధి, నాటి ఆర్థిక వ్యవస్థకు పటిష్టతను చేకూర్చింది.

BRAOU

14.8 : అంతర్దేశీయ వ్యాపారం : స్వభావం

ఆనాటి అంతర్దేశీయ వర్తకం చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు నెలకొని ఉండేది. "చిన్న గ్రామాలలో కూడా బియ్యం, పిండి, వెన్న, చిక్కుడు, తదితర కూరగాయలు, పాలు, చక్కెర, ఘన, ద్రవ రూపాల్లో రుచికరమైన భక్ష్యాలు దొరుకుచున్న" వని టావెర్నియర్ రాశాడు. "మాంసాహారులకు పెద్ద గ్రామాల్లో గొర్రెలు, కోళ్ళు, పావురాలు కూడా లభ్యమగుచున్నవి. యాత్రలు చేయువారు భారతదేశంలో ముందుగానే ఆహార సామగ్రిని ప్రోగు చేసుకోవాల్సిన అవసరం లేద" న్నాడు. టోకు వర్తకం జరిగే మండీలు, చిల్లర వ్యాపారం జరిగే బజార్లు, పట్టణాలలో ఉన్నట్లు, స్టీర్లిన్‌షామ్ మాస్టర్ గమనించాడు. శాసన సాక్ష్యాధారాన్ననుసరించి, దక్షిణ భారతావనిలో ఆహార ధాన్యాలు, కూరగాయలు, దినుసులు, పండ్లు, వెన్న, మిరియాలు, ఉప్పు, దూది, దారం, వస్త్రాలు, లోహపు పనిముట్లు మార్కెట్ల లోనే లభిస్తాయి.

పట్టణాల మధ్య జరిగే వ్యాపారం, గ్రామాల వ్యాపారానికి భిన్నం. "దేవాలయం, మరేదైనా గొప్ప కట్టడ మున్నప్పుడు, దాని చుట్టూ మార్కెట్ వెరుగుతుంది. ఇది ఒక సంప్రదాయ"మని టావెర్నియర్ గమనించాడు. పెద్ద పట్టణాలలో దొరకని సామగ్రంటూ ఉండదని, ఐరోపీయ సంచారకులు గమనించారు. పట్టణ వర్తక కేంద్రాలలో ప్రవీణులైన ఉత్పత్తిదార్లు వెక్కువ. మార్కెట్ గిరాకీని బట్టి, ఆహార సామగ్రి సరఫరా జరుగుచుండేది. కొన్ని వస్తువుల ఉత్పత్తికి, అమ్మకాలకు, కొనుగోళ్ళకు, కొన్ని పట్టణాలు ప్రసిద్ధిగా నుండెను. వజ్రాలను కొనడానికీ, అమ్మడానికీ, గోవా, బెల్గామ్‌లు ప్రసిద్ధి. కాలికో కొనుగోళ్ళను కృష్ణా జిల్లా వెలపాలెం ప్రసిద్ధి. దూరాల నుండి కొనుగోలు దార్లు వచ్చేవారు. పరిసర ప్రాంతాలన్నింటికీ మచిలీపట్నం వర్తక కేంద్రమైంది. అన్ని ప్రాంతాల నుండి వస్త్రాలు అక్కడికి చేరేవి. పట్టణాల మధ్య వర్తకంలో అన్ని రకాల ధాన్యాలు, వస్త్రాలు, ఉండేవి. ఈ వ్యాపారంలో భోగ వస్తువులు పరిమిత సంఖ్యలో ఉన్నాయి. నదుల మీద, సముద్రాల పైనా, కాల్వల ద్వారా జరిగెడి రవాణాలకు చార్జీలు చౌక గావున, నీటి పైన రవాణాకే చాల మంది సుముఖులుగ ఉండేవారు. వర్తక సరుకుల మార్పిడి సముద్ర తీరాన ఎక్కువగా జరిగింది. ఇతర దేశాల నుండి, పరిసర ప్రాంతాల నుండి, తూర్పు సముద్ర తీరానికి దిగుమతయ్యేది. భోగ వస్తువులను పశ్చిమ తీరానికి పంపేవారు. దేశం మధ్యగానున్న అడ్డు మార్గాల ద్వారా, పశ్చిమ తీరానికి చేరేవి. దగ్గరి ప్రాంతాలలో, దూరపు ప్రాంతాలలో, మార్పిళ్లు జరిగాయి. ఈ మార్పిళ్లలో మిరియాలదే అగ్ర స్థానం. ధాన్య వ్యాపారాన్ని పరికించినచో, మిగులు ప్రాంతాలు, తరుగు ప్రాంతాలుండి, దేశ మంతటా స్వయంసమృద్ధి లేదని స్పష్టమౌతుంది. ధాన్యపు గింజలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి సరఫరా చేసిన బంజారాల తండాలలో, 12 నుండి 20 వేల ఎద్దుల వరకుండేవి. 16 వేల నుండి 20 వేల టన్నుల వరకు బియ్యాన్ని ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేవారు. యుద్ధ సమయాల్లో తిండిగింజల సరఫరా పనివారిదే. దేశంలో తయారయ్యే వస్త్రాలు ఇతర ప్రాంతాలకు ఎగుమతయ్యేవి. నూలు వస్త్రాలు లెక్కకు మించి ఉండి, అన్ని వర్గాల వారికీ అందుబాటులో ఉన్నాయి.

14.8.1 : ద్రవ్య వినియోగం : వ్యాపార పెంపు

మధ్య యుగ దక్షిణ భారతదేశంలో చెలామణిలో నున్న వివిధ నాణేలు, ఆనాటి ద్రవ్య వినియోగాన్ని నిరూపిస్తాయి. శాసన, వాఙ్మయ సాక్ష్యాధారాలలో, కాకతీయ రాజన్యుల కాలపు కొన్ని నాణేల

BRAOU

పేర్లు లభ్యమౌతున్నాయి. నాటి నాణేలన్నింటిలో పెద్దది, గద్వాణం. దీన్ని నిష్కం, మూడ అని కూడా వ్యవహరిస్తారు. ఇది బంగారు నాణెం. 'రూక' తర్వాతి నాణెం. మూడకు పది రూకలైనట్లు శాసనాలు తెలుపుతున్నాయి. బహుశ, రూక వెండి నాణెమై ఉంటుంది. 'అద్దుగ' (1/2), 'పాదిక' (1/4), 'పరక' (1/8), 'పీస' (1/16) అనే పదాలు, ఆనాటి ప్రామాణిక నాణెం లోని విభాగాలు. రూక ప్రామాణిక నాణెం. కొన్ని శాసనాల్లో 'చిన్నం', ప్రసక్తి కనిపిస్తుంది. కాని దీని విలువ ఖచ్చితంగా తెలియడం లేదు.

విజయనగర కాలంలో బంగారు, వెండి, రాగి నాణేలు చెలామణిలో ఉన్నాయి. బంగారు నాణేలపై హనుమాన్, గరుడ, ఉమామహేశ్వర, లక్ష్మీనారాయణ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ, బాలకృష్ణ, గండభేరుండ, ఉమ మొదలగు దేవతల ముద్రలున్నాయి. ఈ చిత్ర ప్రకటన రాజులను ప్రభావితం చేసిన మతాలను తెలుపుతుంది. కాలక్రమేణ మత విశ్వాసాలలో వచ్చిన మార్పును సూచిస్తుంది. రాజ దర్బార్ రాజకీయ చైతన్యాన్ని తెలియజేస్తుంది. నాణేలపై వ్రాత, నాగరి, కన్నడ, తెలుగు లిపిలో ఉంది. బంగారు నాణేలు నాలుగు రకాలు. అవి : 1. వరహా (52 గురి గింజల తూకం). ఇది మూడు వందల సంవత్సరాలు ఒకే తూకంతో ముద్రణ జరగడం విశేషం. 2. దినిలో సగం బరువున్న (26 గింజల తూకం) నాణెం పేరు, ప్రతాప; 3. దినిలో సగం బరువున్న (13 గురి గింజలు) ది, అర్ధ ప్రతాప; 4. 5.5 గురి గింజల ప్రమాణమున్న నాణెం, ఫణమ్. ఇది వరాహలో (1/10) భాగం. ఫణమంటే పదో భాగమన్నారు. బంగారు నాణేల బరువుకు, మేలిమి సరుకులో తేడా రానందున, ఈ నాణేలను అంతటా స్వీకరించేవారు.

వెండి నాణేలు అరుదుగా ఉండేవి. రెండో దేవరాయల కాలంలో విడుదలైనవి. చోళుల ప్రాంతపు నాణేన్ననుసరించి, 4 గురిగింజల బరువుతో ముద్రించిన నాణేన్ని 'తార'ని పిల్చారు. నక్షత్ర ప్రమాణం గలదిగాన, 'తార'నిరి. రాగి నాణేన్ని అబ్దుల్ రజాక్ జిట్టల్ అని పిల్చాడు. వృషభ చిహ్నంతో విడుదలైన రాగి నాణెం, సామ్రాజ్యపు చివరి రోజుల వరకు, అదే ప్రమాణాన, అదే చిహ్నంతో కొనసాగింది.

బహమనీ రాజ్యంలో కూడా, బంగారు, వెండి, రాగి నాణేలుండేవి. బంగారు నాణేల సంఖ్య తక్కువ. ఆ తర్వాత అవతరించిన బీజాపూర్ రాజ్యంలో కూడా, బంగారు, వెండి, రాగి నాణేలను విడుదల చేశారు. గోల్కొండ రాజ్యంలో ప్రధాన నాణెం హోన్ను. ఇది బంగారు నాణెం. విదేశీయులు దీన్నే పగోడా అన్నారు. వీరి కాలంలో మొగల్ రూపాయి (వెండి నాణెం), అణాలు వాడుక లోకి వచ్చాయి. అహ్మద్‌నగర్, గోల్కొండ, బీదర్, బీరార్ రాజ్యాల్లో చలామణిలో నున్న నాణేలు ఎక్కువగా రాగివి. వెండి నాణేలు అరుదు. బంగారు నాణేలు బహు అరుదు. పెద్ద నగరాల్లో, అన్ని పట్టణాలలో నాణేలను మార్పిడి చేసే షరాబు లుండిరి. శివాజీ విజయనగర హోన్నును తన ద్రవ్య వ్యవస్థకు ప్రామాణికంగా తీసుకొన్నప్పటికీ, 'శివరాయిన్' (Shivarais) అనే బంగారు నాణేన్ని ముద్రించాడు. పీష్వాలు దక్షిణ భారతదేశపు హోన్నును విడిచిపెట్టి, మొగల్ రూపాయిని ప్రామాణికంగా తీసుకొన్నారు. ఈ విధంగా విస్తృతమైన ద్రవ్య చెలామణి, ఆనాటి వర్తక వాణిజ్యాల పెంపుకు ఇతోధికంగా దోహదపడింది.

14.8.2 : తూకాలు, కొలతలు

సమకాలీన ఆధారాలలో తూకాల, కొలతల ప్రసక్తి ఉంది. దొరికే సమాచారాన్ని బట్టి, ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి తూకాలు, కొలతల ప్రమాణాలు మారినట్లు తెలుస్తూంది. ప్రధాన

BRAOU

వర్తక కేంద్రాల్లో, విదేశీ తూకాలు, కొలతలు కూడా ఉండేవి. సామ్రాజ్య మంతటా ఒకే రకం తూకాలు, కొలతలు ఉన్నట్లు కన్పించదు.

చదరపు కొలత

తమిళ ప్రాంతం

576 అడుగులు	=	1 కుళి
100 కుళీలు	=	1 కాణీ
5 కాణీలు	=	1 వేలి
1 వై	=	$1\frac{3}{4}$ ఎకరాలు

తంజావూరు

1 కుళి	=	144 చ. అడుగులు
100 కుళీలు	=	1 మా
20 మాలు	=	1 వేలి
1 వేలి	=	6.6 ఎకరాలు

తెలుగు ప్రాంతం

1 జుంటు (Junta)	=	.0663 ఎకరం
50 జుంటులు	=	1 గోరు, లేదా 3.1637 ఎకరాలు
8 గోరులు	=	1 కుచ్చెల (25 ఎకరాలు)

ఘన పరిమాణపు కొలతలు

తమిళ ప్రాంతం

2 ఆళాక్కులు	=	1 ఉళక్కు
2 ఉళక్కులు	=	1 ఉరి
2 ఉరి	=	1 నాళి (పడి)
8 నాళీలు	=	1 కరుణి
2 కరుణి	=	1 పడక్కు
2 పడుక్కు	=	1 తూణి
3 తూణి	=	1 కొలమ్

తెలుగు ప్రాంతం

4 సిట్టి	=	1 సోల

BRAOU

4 సోలలు	=	1 ముంత
4 ముంతలు	=	1 కుంచం
4 కుంచాలు	=	1 తూము
20 తూములు	=	1 పుట్టి

కన్నడ ప్రాంతం

4 సొల్లగె	=	1 బల్లమ్ (2 శేర్లు)
4 బల్లాలు	=	1 కొళగ
20 కొళగలు	=	1 ఖండుగమ్

బరువులు

తమిళ ప్రాంతం

3 తులాలు	=	1 పలము
3 పలాలు	=	1 కుట్చ సేరు (Cutca Seer)
40 పలాలు	=	1 వీశ
20 మణుగులు	=	1 పుట్టి, లేక బారమ్

తెలుగు ప్రాంతం

1 పగోడా	=	52 $\frac{1}{2}$ గింజల ట్రాయ్
1 తులం	=	180 గింజల ట్రాయ్
3 తులాలు	=	1 పొల్లమ్
8 పొల్లమ్‌లు	=	1 శేరు
5 శేర్లు	=	1 వీశ
8 వీశలు	=	1 మణుగు
20 మణుగులు	=	1 పుట్టి

Source : T.V. Mahalingam : **"Administration and Social Life Under Vijayanagara", Vol. II**, pp. 168-169,

14.8.3 : వర్తక శ్రేణులు

ప్రతి పరిశ్రమ ఒక వర్తక శ్రేణి పరిధిలో పని చేసింది. వర్తక శ్రేణులకు కాకతీయ రాజుల కాలానికే ప్రాధాన్యతుంది. వర్తక శ్రేణులు తమ సభ్యులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల మొత్తాన్ని వసూలు చేసి, ఆ మొత్తాన్ని ప్రభుత్వాధికారులకు చెల్లించేవి. సుల్తాన్‌ల రాజ్యాలలో వర్తక శ్రేణుల

BRAOU

పని తీరు గురించి, సమాచారం లేదు. విజయనగరంలో వర్తక శ్రేణులు అతి చురుకుగా పని చేశాయి. అంతర్దేశీయ వ్యాపారమంతా వాటి ద్వారా జరిగింది. రాజ్య మంతటా, ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో వారి కార్యాలయాలున్నాయి. ఈ వర్తక శ్రేణులను "56 దేశాల దేశీయ, విదేశీయ, నానాదేశీయుల వలు అయ్యావళీ చాలు మూల" అని పిల్చేవారు. ప్రతి పట్టణాన వీరి కార్యా లయమున్నట్లు సాక్ష్యాధారముంది. మరో వర్తక శ్రేణి వీరబన్జిగులది. ప్రతి వర్తక కేంద్రాన వీరి కార్యాలయముండేది.

శాసనాల నుండి లభించు కొద్ది పాటి సమాచారంతో, వర్తక శ్రేణుల రాజ్యాంగ చట్టాన్ని, వాటి పని తీరును తెలుసుకొనవచ్చు. ప్రతి వర్తక శ్రేణికి అధ్యక్షుడు ఉండేవాడు. అతన్ని శెట్టి పట్టణస్వామి, లేక పట్టణస్వామని పిల్చేవారు. కార్యనిర్వాహక వర్గానికి అతడు అధికారి. వర్తక శ్రేణి సభ్యులు తమ సమావేశాలను స్థానిక దేవాలయ ముఖ మండపాలలో ఏర్పాటు చేసుకొనేవారు. ప్రతి సమావేశానికి, విధిగా, అధికార చిహ్నమైన బెసానిగె వజ్రాన్ని తీసికొని వచ్చేవారు. వీరి సమావేశానికి అధికార హోదా ఈ వజ్రాన్ని తెస్తేనే.

ప్రతి వర్తక శ్రేణికి తన సభ్యులపై పన్నులను విధించి, వసూలు చేసే అధికారముండెడిది. పన్నుల వసూళ్ల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారులకు చెల్లించాలి. చెల్లించే బాధ్యత, వర్తక శ్రేణిదే. రాయలు గాని, అతని సామంతులుగాని, ఏ దేవాలయానికో, మఠానికో పన్ను వసూళ్లను దానం చేయదల్చినపుడు, శ్రేణి పట్టణస్వామి అంగీకారాన్ని విధిగా పొందాలి. సంఘపు అవసరాలను బట్టి, తన సభ్యుల నుండి ఇతర పన్నులను వసూలు చేయు అధికారముండెను. సంఘపు ఉమ్మడి క్షేమం కోసం, ధర్మ కార్యమేదైనా చేయదల్చినపుడు, సభ్యులు చేయు అమ్మకాలపై సుంకాన్ని విధించి, వసూలు చేసేడివారు. మాధవ సాధక, లేక పట్టాను విడుదలచేసి, అందులో దాన గ్రహీత కిచ్చిన దానం వివరాలను తెల్పేవారు. దూర ప్రాంతాలతో వర్తకం చేసే తన సభ్యుల తరపున ఆస్తులు, ప్రాణ రక్షణ కొరకు వర్తక శ్రేణియే రాస్తా కావలిగార్లతో ఒడంబడికలను కుదుర్చుకొనేది. ఆస్తుల విషయంలో తగాదా లేర్పడినపుడు, ఆ తగాదాల పరిష్కారానికి, శ్రేణి అధికారులనే న్యాయస్థాన సభ్యులుగా నియమించేవారు. ఈ న్యాయస్థానాలు ఇతరుల సహాయం లేకుండానే, తగాదాలను పరిష్కరించేవి. శాసన పరిజ్ఞానం కావలసినపుడు, ఆ తగాదాలను రాష్ట్ర గవర్నర్‌లకు తెలిపేవారు. ఆ తగాదాలను పరిష్కరించటానికి, గవర్నర్ అగ్రహార విద్వత్ మహాజనులతో ఒక ధర్మశాసనమేర్పర్చి, తగాదాలకు తీర్పు నిప్పించేవాడు.

14.8.4 : వ్యాపార వస్తువులు

ఆనాడు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి పెద్ద ఎత్తున సరకులను రవాణా చేస్తున్నట్లుగా సాక్ష్యముంది. అట్లు తరలించబడ్డ వస్తువుల్లో: రసవర్గలు (నెయ్యి, నూనె, చక్కెర, దూదిబేళ్లు), మిరియాలు, పిప్పళ్ల బస్తాలు, యాలక్కాయలు, పప్పు ధాన్యాలు, జొన్నలు, రాగులు, చోళులు, రకరకాల ఫప్పు గింజలు, పళ్లు, కూరలు, సిల్క్ బేళ్లు, వస్త్రాలు, బియ్యం, రాగి, సుగంధద్రవ్యాలు, గంధం, కస్తూరి, పిల్లిదేళ్లు, కొంకాయలు, పరిమళ ద్రవ్యాలు, ఇత్యాదివి ఉన్నాయి. రాష్ట్ర నగరాల మధ్య వ్యాపారం విస్తారంగా జరిగింది. ధర్మవరం, తాడిపత్రి, ఆదోని, గుత్తి, బళ్ళారిలలో తయారైన నూలు, పట్టు వస్త్రాలకు, మినుములు, వెనలకు గిరాకీ హెచ్చు.

BRAOU

14.8.5 : వర్తక కులాలు

ఆనాటి స్వదేశీ వర్తకాన్ని వివిధ కులాల వాళ్లు చేపట్టారు. వీరిని బనియాలు, బొహ్రాలు, పార్శీలు, కోమట్లు, ముస్లింలుగా పేర్కొనొచ్చు. 18వ శతాబ్దానికి అన్ని ప్రాంతాలకూ మార్వారీలు బ్యాంకర్లుగా, వడ్డీ వ్యాపారులుగా తయారయ్యారు. హుండీ క్రెడిట్ సంస్థగా రూపొందింది. ఇది మార్పిడి బిల్లు. కొంత కాలమైన తర్వాత, అంటే రెండు నెలల లోగా, ఫలాని చోట, కొంత ముదరా ఇచ్చి (భీమాతో కలిపి), ఈయబడ్డ వాగ్దాన పత్రం. దక్షిణ భారతదేశపు చెట్టీలు కొందరు తూర్పు దీవులకు వ్యాపారార్థమై వెళ్ళి, అక్కడ స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకొన్నారు.

14.8.6 : మార్కెట్లు

నవ భారతావని వచ్చే ముందు, మార్కెట్ రెండు రకాలుగ పని చేసింది : 1) అన్ని ప్రాంతాల నుండి స్థానిక వినియోగదార్ల సౌకర్యార్థం వస్తువులను చేరవేసేది; 2) అదే విధంగా, వినియోగదార్ల సౌకర్యార్థం వస్తువులను ఆ ప్రాంతాలకు చేరవేసేది. నాటి భారతీయ మార్కెట్లను నాలుగు విధాలుగా చూడొచ్చు. 1) దూర ప్రాంతాలతో భూ, జల మార్గాల ద్వారా జరిగే వ్యాపారం; 2) చిన్న బజారులు. దగ్గర ప్రాంతాల నుండి వినియోగదారుల సౌకర్యార్థం తెచ్చే వస్తుసముదాయం, టోకున వర్తకం జరిగే మండీలున్నాయి. 3) వారానికి, అంతకన్న ముందుగానో జరిగే సంతలు; 4) గ్రామీణ మార్కెట్లు. ఇక్కడ మిగులు సరకుల మార్పిడి ఉండేది. మొదటి రకాల వ్యాపారాన్ని గూర్చి తెలిపెడి సమాచారం బాగానే లభ్యమౌతూంది. కాని, నాల్గో రకం వ్యాపారాన్ని గురించి తెల్పే సమాచారం, కేవలం సమకాలీన సాహిత్యం లోనే కన్పడుతూంది. రేవు పట్టణాల్లో మూడు రకాల మార్కెట్లున్నాయి: 1) స్థానికుల సౌకర్యార్థం జరిగిన కొనుగోళ్లు - సరఫరా, వాటి అమ్మకాలు; 2) చిల్లర వర్తకానికీ, బజార్లకూ, టోకు వ్యాపారానికి, సరఫరా లందించటం; 3) టోకు వ్యాపారస్థులు ధరల కొరకు చేసే వ్యాపారం (Forward Market).

14.8.7 : ముఖ్య వర్తక కేంద్రాలు

అనాడు అంతర్దేశీయ వ్యాపారం బాగా సాగింది. దక్షిణ భారతదేశంలో శాతవాహనుల పిమ్మట క్షీణించిన వర్తక వాణిజ్యాలను తిరిగి కాకతీయ రాజులు పునరుద్ధరించారు. దేశీయ వాణిజ్యానికి, రాజధానైన ఓరుగల్లు ప్రధాన కేంద్రం. గణపతిదేవుని ఓరుగల్లు కోట శాసనం అక్కడ జరిగే వర్తకాన్ని, వివిధ వస్తువులను విపులంగా పేర్కొన్నది. ఇతర ఆధారాల వల్ల ఓరుగల్లులో మడిసంత, మైలసంత జరిగేవని తెలుస్తూంది. మండెన, పానగల్లు, ఆలంపురం, మాచెర్ల, త్రిపురాంతకం, కొచ్చెర్లకోట, నెల్లూరు, పెదగంజాం, ఘంటసాల ఇత్యాదివి, ఇతర వాణిజ్య కేంద్రాలు.

విజయనగర సామ్రాజ్యపు రాజధానైన విజయనగరం, గొప్ప వ్యాపార కేంద్రం. అంతేకాక, ప్రాంతీయ రాజధానులైన అరగ, ఇక్కేరి, బిద్నూర్, శ్రీరంగపట్టణం, పెనుకొండ, ఉదయగిరి, చంద్రగిరి, కొండవీడు, మదురై, తంజావూరు కూడ ప్రసిద్ధ వర్తక కేంద్రాలుగా ఒప్పారినాయి. పుణ్య క్షేత్రాలైనటువంటి బనవాసి, శ్రీశైలం, కాళహస్తి, తిరుపతి, చిదంబరం, శ్రీరంగం, రామేశ్వరం నైతం వాణిజ్యానికి వాసికెక్కినాయి. క్రీ.శ. 1443 లో విజయనగరాన్ని సందర్శించిన పారశీక రాయబారి అబ్దుల్ రజాక్, ఆ నగర వైభవాన్ని కొనియాడుతూ, నగరం లోని రాజ భవనం ముందు నాల్గు బజార్లుండినట్లు పేర్కొన్నాడు. ఆ బజార్లు పొడవైనవి, విశాలమైనవి. అక్కడ వివిధ

BRAOU

వర్తకుల అంగళ్లు ఒక దానికొకటి తాకి ఉన్నాయని తెలిపాడు. విజయనగర రాజ్యంలో వాణిజ్యం అపారంగా సాగేదన్నాడు, బార్బోసా. విజయనగర రాజధాని ప్రవేశ ద్వారాన్ని ప్రతి సంవత్సరం 12000 పర్దావ్‌లకు గుత్త నిచ్చేవారని, న్యూనిజ్ చెప్పాడు. రోజూ రెండు వేల ఎడ్లమీద సరకు నగరం లోకి వస్తుందని కూడా, తెలిపాడు. మల్‌నాడు ప్రాంతంలో, ఇక్కేరి అభివృద్ధిచెందిన వర్తక కేంద్రం. చౌండప్ప అనునతడు అక్కడ ఒక మార్కెట్‌ను, ధాన్యాగారాన్ని నిర్మించాడు. పశ్చిమ కర్ణాటక లోని బిద్‌నూర్ ఐశ్వర్యవంతమైన, జనసమ్మర్ధతతో కూడిన పట్టణం. జాకోబస్ కాంటర్ విస్‌కర్ (Jacobus Canter Visscher) దక్షిణ భారతదేశాని కంతటికీ, ఇది ధాన్యాగారంగా పేరు బడసిందని తెలిపాడు. దేశపు లోపలి పట్టణాలలో సాగర్, ఒక అతి ప్రధాన పట్టణం. పద్ధతిలో నిర్మించబడ్డ గొప్ప వర్తక కేంద్రం, సాగర్. అందువల్ల, వివిధ ప్రాంతాల నుండి వర్తకులు ఆ ప్రాంతానికి బాగా వచ్చేవారు. ధర్మవరం, తాడిపత్రి, గుత్తి, బళ్ళారి, బుర్హాన్‌పూర్ నుండి నూలు, సిల్క్ వస్త్రాలు ఉత్తర ప్రాంతాలకు ఎగుమతయ్యేవి. చిత్రదుర్గం నుండి ఇనుము ఉత్తర ప్రాంతాలకు ఎగుమతయ్యేది. **హంసవింశతి** అనే 18వ శతాబ్దికి చెందిన కావ్యం, దక్షిణాపథం లోని ప్రముఖ వ్యాపార కేంద్రాల్లో, ఆంధ్ర దేశం లోని ఆదోని, పెనుగొండ, ఉదయగిరి, కొండవీడు, వినుకొండ, దేవరకొండ, మార్కాపురం, కంభం, మాచర్ల, మంగళగిరి, కొండపల్లి, ఇత్యాది వాటిని పేర్కొంటూంది. మహారాష్ట్రుల కాలంలో రాజధాని నగరాలైన పూనా, సతారా, కొల్హాపూర్, పుణ్య క్షేత్రాలైన కేగావ్-తోకా (Kaygoan - Toka), నాసిక్, పైఠాన్, పారిశ్రామిక కేంద్రాలైన యేవ్‌ల (Yewla), షోలాపూర్, ఇతర ప్రాంతాలైన జున్నార్, నందూర్‌బార్, ఔరంగాబాద్ మొదలైనవి, వ్యాపార కేంద్రాలు.

14.8.8 : వర్తక మార్గాలు - రవాణా వసతులు

వర్తక వాణిజ్యాలు విరివిగా సాగేందుకు రహదారుల ఆవశ్యకతను గుర్తించిన ఆనాటి దక్షిణ భారతదేశపు రాజులు, వాటి నిర్మాణ విషయంలో అధిక శ్రద్ధను చూపించారు. ఆనాటి వర్తక మార్గాలను మూడు రకాలుగా వర్గీకరించొచ్చు. 1) భూమార్గాలు; 2) జల మార్గాలు; 3) పర్వత మార్గాలు.

కాకతీయుల కాలంలో ఆంధ్ర దేశమందు ముఖ్య పట్టణాలన్నింటినీ కలుపుతూ, రహదారి మార్గాలను నిర్మించడం జరిగింది. బళ్ళారి-నెల్లూరు, బళ్ళారి-చిత్తూరు, రాయచూరు- కొలనుపాక, కళ్యాణి-అనుమకొండలను కలుపుతూ, చక్కని రహదారి మార్గాలున్నాయి. ఆనాడు విధించబడ్డ రేవు సుంకాన్ని బట్టి, కృష్ణా, గోదావరి నదులు కూడా ప్రయాణ సౌకర్యాలుగా ఉపయోగించబడ్డట్లు తెలుస్తూంది. ఎడ్ల బళ్ల మీద, దున్నలు, గాడిదల మీద సరకుల రవాణా జరిగింది.

విజయనగరం నుండి రాజ్యం నలు మూలలకు రహదారులున్నాయి: 1) విజయనగరం నుండి కంచికి వెళ్లే త్రోవ; 2) విజయనగరం నుండి పులికాట్ వెళ్లే మార్గం; 3) విజయనగరం నుండి శివసముద్రం, అక్కడి నుండి శ్రీరంగపట్నం వెళ్లే రహదారి; 4) గుత్తి నుండి మునిమడుగు వెళ్లేదారి; 5) మచిలీపట్నం నుండి కోవిల్కొండ, అక్కడ నుండి కంపిలికి వచ్చే మార్గం; 6) కాయం కులం నుండి తిన్నెవెల్లికి వెళ్లే త్రోవలు ముఖ్యమైనవి. రవాణా పనులకు జంతువులు, మనుషుల శక్తినే వాడినట్లుంది. 1) కావళ్లు; 2) తల బరువులు; 3) గుర్రాల సంచులు; 4) గాడిదలపై, ఎద్దులపై సంచుల ద్వారా సరకుల రవాణా జరిగింది. ప్రయాణ త్రోవలు సురక్షితం కానందున, దోపిడీల ప్రమాదమున్నందున, వర్తకులు దొంగతనాలకు గురగుచుండిరి. ప్రమాదాలను తప్పించుకొనుటకు,

BRAOU

కావలిగార్లకు, ఇతర వ్యక్తులకు డబ్బిచ్చి, రక్షణను ఏర్పర్చుకొనుచుండిరి. త్రోవలలో వ్యాపారస్తుల సరకుల పైన (ఎగుమతులు, దిగుమతులు) దారిలో సుంకాలుండేవి.

కుతుబ్ షాహీల కాలంలో వాణిజ్య కేంద్రాలను, రేవు పట్టణాలను కలుపుతూ, రహదారులున్నాయి. హైదరాబాద్ నుండి నల్గొండ, కొండపల్లి, బెజవాడల మీదుగా, మచిలీపట్టణానికి; హైదరాబాద్ నుండి సూరత్‌కు; విజయవాడ నుండి కొండవీడు, గండికోటల మీదుగా, చెన్న పట్టణానికి; మచిలీపట్టణం, పులికాట్‌ల మధ్య రహదారులున్నాయి.

వివిధ ప్రాంతాల మధ్య రవాణా సమయాలు ఈ విధంగా ఉన్నాయి: 1) సూరత్ నుండి గోల్కొండకు 40 రోజులు, ఆలోపు; 2) బీజాపూర్ నుండి గోవాకు 8 రోజులు; 3) బీజాపూర్ నుండి గోల్కొండకు 7 రోజులు; 4) గోల్కొండ నుండి ఔరంగాబాద్‌కు 25 రోజులు, ఆలోపు; 5) గోల్కొండ నుండి మచిలీపట్నానికి 8 రోజులు. జల మార్గాన మరింత కాలం పట్టేది. అయితే, అన్ని త్రోవలు, అన్ని కాలాల్లో బాగుండేవి కావు. త్రోవలో నుండే పరిస్థితులు అందరూ చెప్పుకొనేటంత భయంకరంగా లేవని థేవ్‌నాట్ పేర్కొన్నాడు. భూమార్గం కన్నా, సముద్ర మార్గం మరింత ప్రమాద కరం. పశ్చిమ సముద్రాలపై ఓడల దొంగతనాలెక్కువ.

ఆనాడు నదుల మీద, కాల్వల ద్వారా జరిగెడి రవాణాలకు ఛార్జీలు చౌక గావున, నీటి పైన రవాణాకే చాల మంది సుముఖులుగ నుండిరి. దక్కన్ నదులలో వాడబడే రవాణా సౌకర్యం, బుట్ట ఆకారంలో గుండ్రంగా కనపడే పడవ. దీనికి 12 లేక 13 అడుగుల వ్యాసముంటుంది. మలబార్‌లోని పడవల నిర్మాణం, వార్థేమాను అబ్బురపర్చింది. క్రొత్త పలకలను సందు లేకుండా జతపర్చేవారు. నీటి చుక్క కూడా లోనికి వచ్చుటకు వీలు లేకుండా కూర్పు ఉండేది. వెలుపల బోలెడు మేకులు కొట్టి, మొత్తానికి నల్ల రంగును పూసేవారు.

మహారాష్ట్ర సామ్రాజ్యంలో పశ్చిమ కనుమల్లో పర్వత మార్గాలున్నాయి. బిడారులకు రక్షణ కల్పించడం కోసం, వస్తుమార్పిళ్లపై సుంకాలను (transit dues) విధించడం కొరకు, పర్వత ప్రాంతాల్లో అనేక సుంకపుటిల్లను (Customs houses) నెలకొల్పడం జరిగింది. ఒక్కొక్క సుంకపుటిల్లు ఘాట్‌పాండే (Ghatpande) అధికారి ఆధ్వర్యంలో పనిచేసేది. ఇతనికి సహాయంగా మోధవి (Modhawi), పన్‌సరే (pansare), పటక్‌దార్ (Pathakdar), బిదావై (Bidawai), గుజర్ Gujar), గుమస్తా (Gumasta) అనే ఉద్యోగులుండేవారు. మోధవి పర్వత మార్గాలను పరిరక్షించేవాడు. పర్వత మార్గాల్లో పయనించే ప్రయాణీకులకు రక్షణ కల్పించడం, పటక్‌దార్ బాధ్యత. గుజారులనే కావలివాండ్రు ఇతనికి విధి నిర్వహణలో సహాయపడేవారు. బిదావై మార్కెట్ అధికారి. మార్కెట్‌కు వచ్చే వర్తకుల కుటుంబ జాబితాలను తయారుచేసేవాడు. మార్కెట్ ప్రాంతంలో మకాం చేసిన వర్తకుల రక్షణ బాధ్యత ఇతనిదే. గుమస్తా, ఘాట్‌పాండే కార్యదర్శి. బోర్‌ఘాట్ ఉంబ్రే, నౌ- లాక్-ఉంబ్రే చౌకీ, కొలంబ్, సవల, రాజ్‌మచి మొదలైనవి, కొన్ని పర్వత మార్గాలు.

14.9 : ఆర్థిక వ్యవస్థపై అంతర్దేశీయ వర్తక ప్రభావం

మధ్య యుగ దక్షిణ భారతదేశంలో స్వదేశీ వ్యాపారం విస్తృతంగా జరిగింది. ఇది అనేక మంది ప్రజలకు జీవన భృతిని కల్పించింది. వర్తక కులాల వారు ఐశ్వర్యవంతులైనారు. వ్యాపారం వల్ల రహదారులు అనేకం నిర్మించబడి, వివిధ ప్రాంతాలు సన్నిహితమయ్యాయి. స్వదేశీ వాణిజ్యాభివృద్ధి

BRAOU

బ్యాంకింగ్ కార్యకలాపాలను పెంపొందించింది. రాజులు, వారి సామంతులు, రాష్ట్ర పాలకులు, వాణిజ్యానికి ప్రోత్సాహమివ్వడం వల్ల, వర్తకులు పేటల (వర్తక కేంద్రాలు)ను నిర్మించుకొన్నారు. పేటలు నాటి ఆర్థిక చైతన్యానికి సూచికలు. సుంకాల ద్వారా రాజ్యానికి చక్కని ఆదాయం లభించింది. సాధారణంగా ఆనాడు ఉత్పత్తి కేంద్రాలే వాణిజ్య కేంద్రాలుగా విరాజిల్లాయి. విస్తృతమైన వర్తక కార్యకలాపాల వల్ల అనేక వ్యాపార కేంద్రాలు గొప్ప పట్టణాలుగా వర్ధిల్లినాయి.

14.10 : సంగ్రహంగా

దక్షిణ భారతావని మధ్య యుగ ఆర్థిక ప్రగతి గమనార్హమైంది. సాక్ష్యాధారాలను గమనించినచో, సాధించిన ప్రగతి, సంపద ఎక్కువగానే కనపడుతుంది. ఆనాటి పరిశ్రమల్లో వస్త్ర పరిశ్రమదే అగ్ర స్థానం. ఇనుము-ఉక్కు పరిశ్రమ, భవన నిర్మాణ పరిశ్రమ, నౌకా నిర్మాణ పరిశ్రమ, వజ్ర పరిశ్రమలు ఇత్యాదివి అభివృద్ధి చెందాయి. పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదల నగరీకరణకు దారితీసింది. దేశమంతటా వ్యాపారం విస్తరించి, సరకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి రవాణా అయినాయి. వ్యాపార మార్గాలు పెరిగి, సౌకర్యాలు పెరిగి, ప్రయాణ కాలం తగ్గింది. అయినా, త్రోవల పరిస్థితులలో చెప్పుకోదగ్గ మార్పు లేదు. బాటలలో వ్యాపారులకు సరైన భద్రత, రక్షణ లోపించాయి. 1) వర్తక కేంద్రాల్లో ఓరుగల్లు, విజయనగరం, ఔరంగాబాద్, పూనా, మచిలీపట్నం, పులికాట్ ఇత్యాదివి ముఖ్యమైనాయి. చాలా ప్రాంతాల్లో వర్తక శ్రేణులు చురుకుగా పని చేశాయి. నాణేలు బాగా చెలామణి అయ్యాయి. తూకాలు, కొలతలు దేశ మంతటా ఒకే తీరున లేక, ప్రాంత ప్రాంతానికి వేరుగా ఉన్నాయి.

BRAOU

14.11 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మధ్య యుగ దక్కన్‌లో వర్ధిల్లిన వివిధ పరిశ్రమల ప్రగతిని సమీక్షించండి.
2. మధ్య యుగపు దక్కన్, దక్షిణ భారతావనిలో సాగిన అంతర్దేశీయ వ్యాపారాభివృద్ధిని, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని పరిశీలించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మధ్య యుగ దక్కన్ లోని వస్త్ర పరిశ్రమాభివృద్ధిని పేర్కొనండి.
2. మధ్య యుగ దక్కన్ లోని లోహ పరిశ్రమల స్థితిని వివరించండి.
3. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతావనిలో వర్తక శ్రేణుల కార్యకలాపాలను పేర్కొనండి.
4. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతావనిలో వర్తక మార్గాలు, రవాణా వసతులను పరిశీలించండి.

14.12 : ఉపయుక్త గ్రంథాలు

Chitnis, K.N., : **Socio - Economic History of Medieval India.**

Mahalingam, T.V.,	:	**Administration and Social Life Under Vijayanagara, Vol. III.**
Tapan Raychaudhuri & Irfan Habib (Ed).	:	**The Cambridge Economic History of India, Vol-I. (C. 1200-C. 1750.)**
Nilakanta Sastry, K.A.,	:	**A History of South India.**
Venkataramanayya, N.,	:	**Studies in the History of the Third Dynasty of Vijayanagara.**

రచయిత : ఆచార్య పి. శ్రీరామ శర్మ

BRAOU

భాగం-15 : ప్రభుత్వ ఆదాయం, వ్యయం : నీటిపారుదల వ్యవస్థాభివృద్ధిలో విజయనగర ప్రభుత్వ పాత్ర

విషయక్రమం

15.0 : లక్ష్యాలు

15.1 : పరిచయం

15.2 : ప్రభుత్వ ఆదాయం

- 15.2.1 : ఆదాయ వనరులు
- 15.2.2 : భూమి శిస్తు
- 15.2.3 : ఆస్తి పన్ను
- 15.2.4 : వృత్తి పన్నులు
- 15.2.5 : వాణిజ్య పన్నులు
- 15.2.6 : పారిశ్రామిక పన్నులు
- 15.2.7 : సైన్య నిర్వహణ పన్నులు
- 15.2.8 : సాంఘిక పన్నులు
- 15.2.9 : మత పన్ను
- 15.2.10 : న్యాయపరమైన జరిమానాలు
- 15.2.11 : పన్ను వసూలు పద్ధతులు
- 15.2.12 : పన్నుల శాఖ
- 15.2.13 : పన్నుల భారం

15.3 : ప్రభుత్వ వ్యయం

15.4 : నీటి పారుదల వ్యవస్థాభివృద్ధి: విజయనగర ప్రభుత్వ పాత్ర

- 15.4.1 : పునరుద్ధరణ
- 15.4.2 : నిర్మాణాలు
- 15.4.3 : నిర్వహణ, మరమ్మతులు
- 15.4.4 : నీటి సరఫరా, పంపిణీ

15.5 : సంగ్రహంగా

BRAOU

15.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

15.7 : ఉపయుక్త గ్రంథాలు

15.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, మధ్య యుగం నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ ఆదాయం, ఆదాయ వనరులు, భూమి శిస్తు, ఆస్తి పన్ను, వృత్తి పన్నులు, వాణిజ్య పన్నులు, పారిశ్రామిక పన్నులు, సాంఘిక పన్నులు, మత పన్ను, న్యాయపరమైన జరిమానాలు, పన్ను వసూలు పద్ధతులు, పన్నుల శాఖ, ప్రజల మీద పన్నుల భారం, ప్రభుత్వ వ్యయం, నీటిపారుదల వ్యవస్థాభివృద్ధిలో విజయ నగర ప్రభుత్వ పాత్ర, పునరుద్ధరణ, నిర్మాణాలు, నిర్వహణ, చురమ్మతులు, నీటి సరఫరా, పంపిణీ ఇత్యాది అంశాలను స్పష్టంగా గ్రహించగల్గాలి.

15.1 : పరిచయం

మధ్య యుగం (క్రీ.శ. 1200-1707) నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పడింది. రాజ్య సౌభాగ్యం, సుస్థిర ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థ మీద ఆధారపడి ఉండేవి. ఈ విషయాన్ని నాటి పాలకులు గుర్తించి, ఆర్థిక వనరులను పెంపొందించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేశారు. అదే విధంగా, వ్యవసాయం ప్రధాన పరిశ్రమగా ఉండే ఆర్థిక వ్యవస్థలో, వ్యవసాయం, నీటిపారుదలకు గల ప్రాముఖ్యాన్ని, విజయనగర రాజులు, తదితర పాలకులు గుర్తించి, వాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేశారు. నీటిపారుదల నిర్మాణాలను చేపట్టి, కొత్తగా భూములను సాగులోకి తెచ్చి, వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు పాటుపడ్డారు.

BRAOU

15.2 : ప్రభుత్వ ఆదాయం

ఒక ప్రభుత్వం విజయవంతమయ్యేందుకు ఆర్థిక భద్రత చాలా ముఖ్యం. అది లేకుండా ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్నేర్పాటు చేయడ మసాధ్యం. ఈ సూత్రాన్ని ప్రాచీన, మధ్య యుగాల్లో భారతదేశం లోని పాలకులు సరిగా అర్థం చేసుకొన్నారు. రాజ్యానికుండే 7 మౌలిక అంశాల్లో, ఖజానాను ఒకటిగా పరిగణించేవారు. సుస్థిర ప్రభుత్వానికి ఆర్థిక పరిస్థితి, సైన్యం ముఖ్యం. అందువల్ల, నాటి రాజులు ఆరెండింటిని తమ అధీనం లోనే ఉంచుకొనేవారు.

ప్రతి రాజ్య స్థిరత్వం, దాని ఆర్థిక వనరుల మీద ఆధారపడి ఉండేది. ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగం, ముఖ్యంగా భూమి శిస్తు ద్వారా వచ్చేది. అందువల్ల, మధ్య యుగ రాజ్యాలు భూమి శిస్తు విధింపు వసూలుకు అధిక ప్రాముఖ్యత నిచ్చేవి. సామ్రాజ్య విస్తీర్ణం పెరిగే కొలదీ, దాని పరిపాలనకు, సైన్య నిర్వహణకు ఆర్థికావసరాలు ఎక్కువయ్యాయి. అందువల్ల, అనేక రకాల పన్నులను విధించారు. ఆ పన్నుల్లో, భూమి శిస్తు ప్రధానంగా ఉండేది.

15.2.1 : ఆదాయ వనరులు

మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ ఆదాయానికి పలు రకాల వనరులుండేవి. వాటిని రెండు తరగతులుగా విభజించారు. అవి : 1) ధాన్యాదాయం; 2) సువర్ణాదాయం.

ధాన్యాదాయమంటే, వస్తు రూపంలో వచ్చే ఆదాయం. ప్రభుత్వానికి ప్రజలు చెల్లించే పన్నులను ధాన్య దవసని, నాటి శాసనాలు పేర్కొన్నాయి. ధాన్యమంటే ముఖ్యంగా వరి ధాన్యం. దీనినే గాక, ఇంకా తొమ్మిది వస్తువులను కూడ, నాటి శాసనాలు పేర్కొన్నాయి. దవసంటే, భూముల నుండి వచ్చే ఉత్పత్తి, లేక ధాన్యం. ధాన్యాదాయం తప్ప, మిగిలిన పన్నులను సిద్ధాలయాలనేవారు. అన్ని సిద్ధాదాయ పన్నులను ధన రూపంలో చెల్లించేవారు. అందువల్ల, వాటిని సువర్ణాదాయమనేవారు.

ప్రభుత్వానికి ఆదాయం అనేక రకాల వనరుల నుండి వచ్చేది. అవి, భూమి శిస్తు, ఆస్తి పన్ను, వృత్తి పన్నులు, వాణిజ్య పన్నులు, పరిశ్రమల మీద పన్నులు, సైన్య నిర్వహణ కోసం విధించే పన్నులు, సాంఘిక పన్నులు, మత పన్ను, న్యాయపరమైన జరిమానా లాంటివి. ఇవేగాక, అడవులు, రాజు యాజమాన్యం లోని భూములు, ఉప్పు, ఖనిజాలు, నిధులు, ఎవరికీ చెందని ఆస్తి, మొదలైన వాటి నుండి కూడ, ప్రభుత్వానికి ఆదాయ మొచ్చేది.

15.2.2 : భూమి శిస్తు

ధర్మ శాస్త్రాల ప్రకారం, వ్యవసాయోత్పత్తిలో ఆరో వంతు (1/6) ప్రభుత్వానికి చెందుతుంది. **పరాశర మాధవీయం** కూడ ఈ విషయాన్నే తెలుపుతూంది. కాని, విశాలమైన సామ్రాజ్య పరిపాలన, సైనికావసరాలకు, అధికంగా ఆర్థిక వనరులు అవసరమయ్యేవి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, విజయనగర రాజులు భూమి శిస్తును పంటలో మూడోవంతు గాను (1/3), తర్వాత దాన్ని పంటలో సగం గాను (1/2) పెంచారు. న్యూనిజ్ రచన ప్రకారం, రైతులు వ్యవసాయోత్పత్తిలో (9/10) వంతును శిస్తుగా ప్రభుత్వానికి చెల్లించేవారని తెలుస్తూంది. ప్రభుత్వం వసూలు చేసే భాగానికి 'కోరు' అనే పేరుండేది. ప్రభుత్వానికి రైతులు ముగ్గోరు (వ్యవసాయోత్పత్తిలో మూడో వంతు), సంగోరు (వ్యవసాయోత్పత్తిలో సగం)ను, భూమి శిస్తుగా ప్రభుత్వానికి చెల్లించేవారని, శాసనాలు పేర్కొన్నాయి.

BRAOU

వివిధ రకాల భూముల మీద పన్నులను వివిధ రేట్లలో విధించే పద్ధతి కూడ, వాడుకలో ఉండేది. ఈ పద్ధతి భూమి సారం మీద ఆధారపడి ఉండేది. వరిని పండించే భూముల మీద వేసే శిస్తు, అధికంగా ఉండేది. తోటలను పెంచే భూముల మీద తక్కువ రేటులో శిస్తును విధించేవారు. మెట్ట పంటలను పండించే భూముల మీద విధించే శిస్తు, అతి తక్కువ రేటులో ఉండేది. పరాంటక నాడు లోని వివిధ రకాల భూముల మీద, వివిద రకాల భూమి శిస్తు మదింపు రేట్లుండేవని, రెండవ దేవరాయల కాలం నాటి తంజావూరు శాసనం ద్వారా తెలుస్తూంది.

15.2.3 : ఆస్తి పన్ను

మధ్య యుగ (క్రీ.శ. 1200-1707) దక్కన్, దక్షిణ భారతదేశంలో స్థిర, చరాస్తుల రెండింటి మీద కూడ, ప్రభుత్వం పన్నులను వేసేది. ఆస్తి పన్నును నిర్ణయించేందుకు, ఆస్తి నుండి వచ్చే ఆదాయంతో నిమిత్తం లేకుండా, ఆస్తి మొత్తాన్ని పరిగణన లోకి తీసుకొనేవారు. ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, నిధులు, ఊటలు, ఆవులు, ఎద్దులు, గొర్రెలు, పాల్టీళ్ళు, గుర్రాలు, బండ్లు ఇత్యాది ఆస్తుల మీద పన్నులను వేసేవారు. ఆస్తి పన్ను రేటు, కాలాన్ని బట్టి, ప్రదేశాన్ని బట్టి, మారుతూ ఉండేది. నివాసానికి ఉపయోగించకుండా ఖాళీగా వదిలేసిన ఇళ్ళకు, ఆస్తి పన్ను నుండి మినహాయింపుండేదనే విషయం గమనించదగ్గది.

ఆస్తి పన్నుల్లో ముఖ్యమైంది, మనె, లేక ఇంటి పన్ను. తెలుగు శాసనాలు దీనిని 'ఇల్లరి' అని పేర్కొన్నాయి. మేకల మీద వేసే 'అడ్డ తెర' అనే పన్నును, శాసనాలు పేర్కొన్నాయి. ఆవులు, దున్నపోతులు, ఎద్దుల మీద కూడ, పన్నులను వేసేవారని, మైసూర్ శాసనం ద్వారా తెలుస్తూంది. గేదెలు, దున్న పోతులు, ఎద్దులు, ఆవులు, గుర్రాలు, ఒంటెల మీద వేసే పన్నులను, చడిపిరేల శాసనం పేర్కొంది. ఇతర రకాల ఆస్తుల మీద కూడ, పన్నులను వేసేవారు.

15.2.4 : వృత్తి పన్నులు

నాటి దక్కన్, దక్షిణ భారతదేశంలో, ప్రతి వృత్తి మీద పన్ను వేసేవారు. వృత్తి పన్నుల ద్వారా ప్రభుత్వానికి పరిగణించదగిన మొత్తంలో ఆదాయమొచ్చేది. ఈ పన్ను, వృత్తులను బట్టి, కాలాన్ని బట్టి, మారుతూ ఉండేది. వృత్తి పన్ను వేసేందుకు ఒక వ్యక్తి ఆదాయం గాక, అతడు పుట్టిన కులాన్ని, ఆ కులానికి సంబంధించిన వృత్తిని, పరిగణన లోకి తీసుకొనేవారు.

నేత పనివారు, కమ్మరులు, కుమ్మరులు, స్వర్ణకారులు, మంగలివారు, చాకలివారు, నూనె తీసేవారు, చేపలు పట్టేవారు, గొల్లలు, పశుపోషకులు, కల్లు తీసేవారు, దేవాలయ వాద్యకారులు, నాట్యకత్తెలు, చర్మకారులు, చిత్రకారులు, గ్రామ పెద్ద, గ్రామ సభ సభ్యులు, మొదలగు వృత్తి పనివారి మీద పన్నులను వేసేవారు. వ్యవసాయ పనివారికి కూడ, వృత్తి పన్ను మినహాయింపు ఉండేది కాదు. బ్రాహ్మణులు, వణ్ణియలు, మడిగలు మొదలగు కులాలవారి మీద కూడ, పన్నులను విధించేవారు.

దక్షిణ భారతదేశంలో కొంత మంది వృత్తి పనివారికి కొన్ని కాలాల్లో, ప్రభుత్వం ప్రత్యేక అనుగ్రహంగా, పన్నుల మినహాయింపిచ్చేది. విజయనగర చక్రవర్తి సదాశివరాయల అనుగ్రహంతో, మంగలివారికి అటువంటి ప్రత్యేక సదుపాయ ముండేదని, శాసనాల ద్వారా తెలుస్తూంది.

'జాతి సిద్ధయాలు' ముఖ్యంగా వృత్తి పన్నులుగా ఉండేవి. వాటిలో అగసరు, లేక చాకలి, మాదిగె, మంగలి సిద్ధయాలు ముఖ్యమైనవి. విజయనగర కాలం నాటి శాసనాలు, మంగలి పన్నును తరుచుగా పేర్కొన్నాయి. గండికోట గవర్నర్ నంద్యాల తిమ్మరాజు ఆ ప్రాంతం లోని మంగలి పనివారు అందరూ రోజుకు ఒక వీసం చొప్పున కట్టాలనే చట్టాన్ని అమలుపర్చాడని, క్రీ.శ. 1550 నాటి శాసనం పేర్కొంది. పన్ను, ఖడ్డాయం, కొణికె, నగరి కట్నం, కావలి, అనువెచ్చం, సిద్ధాయం, దొమ్మరి పన్ను, వెట్టి, వేము అనే వృత్తి పన్నులను గుండ్లకుంట శాసనం పేర్కొంది. చాకలి వారు (అగసరు), స్వర్ణకారులు (అగసాల), ప్రభుత్వానికి పన్ను చెల్లించేవారు. బోయవారు బోయి సుంకాన్ని కట్టేవారు.

15.2.5 : వాణిజ్య పన్నులు

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ పన్నుల ద్వారా ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయ మొచ్చేది. వ్యాపార పన్నులు మూడు రకాలుగా ఉండేవి. అవి : (1) స్థలాదాయం, లేక ఒక ప్రదేశంలో అమ్మేందుకు దిగుమతి చేసుకొన్న సరుకుల మీద పన్ను. ఈ పన్నును స్థల సుంక మని కూడ అనేవారు; 2) చర సుంకం, లేక మార్గాదాయం. ఈ పన్నును ఒక జిల్లా గుండా రవాణా అయ్యే సరుకుల మీద వేసేవారు; 3) మామూలాదాయ మనే పన్నును, ఎగుమతి చేసే సరుకుల మీద విధించేవారు. వాణిజ్య పన్నులు రెండు రకాలుగా ఉండేవి. అవి : 1. హొజ్జంక, లేక పెర్జుంక, లేక పెర్సుంక, లేక

BRAOU

దిగుమతి చేసుకొన్న సరుకుల మీద వేసే పన్నులు; 2) కిరుకుల సుంకం, లేక తక్కువ మొత్తాల్లో లావాదేవీలు జరిగే సరుకుల మీద వేసే పన్నులు.

గుర్రాలు, పశువులు, గాడిదలు, వస్త్రాలు, గుడ్లు, కూరగాయలు, చేపలు, వక్క, లవంగాలు, లోహాలు, పప్పు ధాన్యాలు, పండ్లు మొదలైన అనేక సరుకుల మీద వాణిజ్య పన్నులను వేసేవారు. విశ్రాంతి గృహాలు, నీటి రవాణా మార్గాలు, మార్కెట్ పట్టణాలు, రహదారులు, ఉప్పు పాతరలు మొదలైన వాటి మీద వ్యాపార పన్నులను వసూలు చేసేవారు. విజయనగర సామ్రాజ్యం లోని పరిస్థితులను వివరిస్తూ, "ఈ దేశంలో పన్నులు చాలా ఎక్కువ. ఈ ద్వారాల గుండా పన్నులు లేకుండా ఏదీ రాదు. స్త్రీ పురుషులు, తల మీద మోసే బరువులు, వ్యాపార సరుకులు కూడా" అని, న్యూనిజ్ తెలిపాడు.

ప్రభుత్వానికి వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, అధిక మొత్తంలో ఉండేది. నాగలాపురం లోకి తెచ్చే వ్యాపార సరుకుల మీద వేసే పన్నుల ద్వారా, ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 42,000 పర్దావోల ఆదాయం మొచ్చేది. వాణిజ్య పన్నులను వసూలు చేసే హక్కును వేలం వేసి, అధిక మొత్తంలో పాడిన పాటదారుకు, కౌలుకిచ్చేవారు. విజయనగరం లోని ఒక గేటును, సంవత్సరానికి 12,000 పర్దావోలకు కౌలుకిచ్చారని, న్యూనిజ్ పేర్కొన్నాడు. ప్రభుత్వం 'మూలవీస' అనే పన్నును కూడ, వ్యాపారుల మీద విధించేది. వ్యాపారస్తులు ఒక పట్టణం, లేక మార్కెట్ ప్రదేశం, లేక గ్రామం మొత్తంలో వ్యాపారం చేసుకొనేందుకు, ముందుగా అనుమతి పొంది, దానికి గాను ప్రభుత్వానికి, నాయకునికి, లేక సంస్థకు చెల్లించే పన్నును, మూలవీసనేవారు.

15.2.6 : పారిశ్రామిక పన్నులు

నాటి ప్రభుత్వాలకు పరిశ్రమల మీద వేసే పన్నుల ద్వారా కూడ, ఆదాయమొచ్చేది. వస్త్రాలు, నూనె, లోహాలు, ఉప్పు, ఖనిజాలు మొదలైన పరిశ్రమల మీద పన్నులను విధించేవారు. మధ్య యుగ కాలంలో వజ్ర పరిశ్రమ గణనీయంగా అభివృద్ధి చెందింది. విజయనగరం లోకి వజ్రాలొచ్చే ఒక ద్వారం కౌలు హక్కుదారుడైన అడప నాయకుడు, రాజుకు సంవత్సరానికి 40,000 పర్దావోలు చెల్లిస్తూ, 20 మాంజెలిన్ల కంటే ఎక్కువ బరువు తూగే వజ్రాలను కూడ ఇవ్వాల్సుండేది. ఉప్పు పరిశ్రమ మీద పన్నును, ఉప్పు పాత్ర ఆధారంగా వేసేవారు.

విజయనగర కాలంలో మగ్గ, కుంబార తెరెగె, కబ్బిన, లేక ఆలెయ సుంకం, గాణతెరె, పింజణిగరు, ఉప్పినపాళె, ఈడిగె సుంకం, పెద్ద కొలిమి, లేక హెమ్మల, ముఖ్యమైన పారిశ్రామిక పన్నులుగా ఉండేవని, నాటి శాసనాల ద్వారా తెలుస్తూంది. మగ్గదెరె, లేక మగ్గ, లేక మగిరి, అనేది నేత పారిశ్రామికులు కట్టాల్సిన పన్ను. పింజణిగరు, లేక పింజ సిద్ధాయం అనేది, దూదిని శుభ్రం చేసి,, చిక్కు తీసేవారి మీద వేసే పన్ను. కుంబార తెరెగె అనేది, మట్టి పాత్రలను తయారుచేసే పనివారి మీద వేసే పన్ను. ఉప్పినపాళె అనేది, ఉప్పు తయారుచేసే పరిశ్రమల వారి మీద వేసే పన్ను. పెద్ద కొలిమి, లేక హెమ్మల అనేది, లోహ పారిశ్రామికవేత్తల మీద విధించే పన్ను.

15.2.7 : సైన్య నిర్వహణ పన్నులు

నాటి రాజ వంశాల కాలంలో, సైన్య నిర్వహణకయ్యే వ్యయం కోసం, ప్రభుత్వం ప్రత్యేక పన్నులను సి, ప్రజల నుండి వసూలు చేసేది. అదే విధంగా, కోటల నిర్వహణ కోసమయ్యే ఖర్చు నిమిత్తం

BRAOU

కూడ, ప్రత్యేక పన్నులను ప్రజల మీద విధించేవారు. దుర్గ నివర్తన, లేక దుర్గదణ్ణాయి నివర్తన అనేది, దుర్గ రక్షణాధికారికి చెల్లించే పన్ను, దణ్ణాయక నిర్వహణ కోసం చెల్లించే పన్నును, దణ్ణాయకర మగమయి అనేవారు. సైన్య నిర్వహణ కోసం దళవిళి, పడై కాణక్కై అనే పన్నులను విధించేవారు. రక్షణ దళ (Police) నిర్వహణ కోసం, తళవారికె, లేక కావలి కట్నం, నాడు తళవారికె అనే పన్నులను విధించేవారు. గ్రామ తలారి చేసిన సేవలకు గాను, అతనికి తళవరికె పన్నును చెల్లించేవారు.

15.2.8 : సాంఘిక పన్నులు

నాటి ప్రభుత్వాలు సాంఘిక, కులపరమైన పన్నులను విధించి, ప్రజల నుండి వసూలు చేసేవారు. వివాహాల మీద, కళ్యాణోత్సవాల మీద, పన్నులను విధించేవారు. కాని, అటువంటి పన్నులకు ప్రజాదరణ, ఆమోదం లేనందువల్ల, కృష్ణదేవరాయల పాలనలో వాటిని రద్దు చేయాల్సొచ్చింది. కాని, తర్వాత కాలంలో ఆ పన్నులను మరల విధించారు. వినోదాలమీద 'అంగశాళైవరి' అనే పన్నును విధించేవారు. వ్యాపార వర్గం నుండి 'మగమయి' అనే స్వచ్ఛంద చందాను వసూలు చేసి, మతపరంగాను, దాన ధర్మాల మీద ఖర్చుపెట్టేవారు. సామంత రాజులు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రాజుకు సాంప్రదాయ చెల్లింపులను చేసేవారని, పేస్ (Paes) రచన వల్ల తెలుస్తోంది. "ఈ రాజుకు (కృష్ణదేవరాయలుకు) కుమారులు, లేక కుమార్తె జన్మించినప్పుడు, రాజ్యం లోని కులీనులందరూ ధన రూపం లోను, విలువైన నగల రూపం లోను బహుమతుల నిచ్చేవారు. అదే విధంగా, అతని జన్మ దినం నాడు కూడ, వారు బహుమతుల నిచ్చేవారు." అని పేస్ పేర్కొన్నాడు.

సాంఘిక పన్నుల్లో మదువేయ సుంకం, లేక పెండ్లి సుంకం ముఖ్యమైంది. తుళువ వంశ రాజుల పాలన లోని సాంఘిక చట్టాల్లో ఇది ప్రముఖ పాత్ర వహించింది. తుళువ రాజుల పాలనలో, సాళువ తిమ్మకు చెందిన క్రీ.శ. 1507 నాటి తాడిపత్రి శాసనం, ఈ పన్నును మొదటగా పేర్కొంది. వివాహ పన్నును కుల, మత సంబంధం లేకుండా, ప్రజలందరి మీద విధించేవారు. వివాహ సమయంలో అన్ని తరగతుల ప్రజలు ఈ పన్నును కట్టాల్సుండేది. 18 కులాల (అష్టాదశ వర్ణాల)కు చెందిన వారందరూ ఈ పన్నును కట్టేవారు. పెండ్లి కుమార్తె విధవరాలైనట్లయితే, ఈ పన్నుకు మినహాయింపుండేది. పెండ్లి కుమార్తె నుండి 1 రూక, పెండ్లి కుమారున్నుండి 2 రూకలు, వివాహ పన్నుగా వసూలు చేసేవారని, చడిపిరేల శాసనం పేర్కొంది. కర్ణగొల్ల కులం వారు వివాహ పన్నుగా (పెండ్లి వర్తన), ప్రతి వివాహానికి 101 మాడలు చెల్లించేవారని, క్రీ.శ. 1546 నాటి తామ్ర శాసనం పేర్కొంది. ఒరిస్సా రాజు పురుషోత్తమ గజపతి అశుభంగా పరిగణించే ఈ పన్నును, మొట్టమొదటగా రద్దు చేశాడు. విజయనగర సామ్రాజ్యంలో వీర నరసింహుని క్రింద ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, తిమ్మరుసు చొరవ తీసుకొని, క్రీ.శ. 1507 లో గుత్తి రాజ్యంలో ఈ పన్నును రద్దు చేశాడు. తర్వాత కాలంలో, కృష్ణదేవరాయల పాలనలో తిమ్మరుసు చేసిన ప్రయత్న ఫలితంగా, విజయనగర సామ్రాజ్యం లోని అన్ని ప్రాంతాలల్లో వివాహ పన్నును రద్దు చేశారు.

విజయనగర రాజుల పాలనలో వివిధ కులాల వారి మీద విధించిన పన్నులను, నాటి శాసనాలు పేర్కొన్నాయి. అవి, మాదారికె, అగసరు, మంగలి పన్ను, సమయ తెరెగె, లేక సమయ సుంకం మొదలైనవి. కాపు కులం వారు తప్ప, కొణికె, తాకు, కప్పం, పెండ్లి, నోములు అనే పన్నులను కట్టేవారని, రెండవ వెంకటరాయల కాలం నాటి శాసనాలు పేర్కొన్నాయి.

BRAOU

15.2.9 : మత పన్ను

విజయనగర రాజుల కాలంలో 'మహారాజ ప్రయోజనాలు', లేక 'మహారాజ ఉత్సవా'లనే మతపరమైన పన్నును వసూలు చేసేవారు. గండికోటలో రఘునాధస్వామి ఆలయంలో ఉన్న ఒక శాసనం, దీనిని 'మహారాజతంతు' అని పేర్కొంది. ప్రజలు ఈ పన్నును ప్రభుత్వానికి చెల్లించేవారని, శాసనాల వల్ల స్పష్టంగా తెలుస్తూంది. మహారాజ ప్రయోజనాల పన్ను వల్ల వచ్చే ఆదాయాన్ని, దేవుని పూజలు నిర్వహించేందుకు, ధూపదీప నైవేద్యాలకు, పరుపు పరివేట ఉత్సవాలకు, మణిహారి పంబకాడుల జీతాలకు ఖర్చుపెట్టి, మిగిలిన డబ్బును దేవాలయ కార్యనిర్వాహక మండలి సభ్యులు తీసుకొనేవారని, వేల్పుచర్ల శాసనం ద్వారా తెలుస్తూంది. జిల్లెళ్ళ గ్రామంలో మహారాజ ప్రయోజనాలకు కాణిక, కట్నం వసూలు చేసి, జిల్లెళ్ల లోని శ్రీవీరభద్రస్వామికి క్రీ.శ. 1549లో చిన్న తిమ్మరాజు కొండయ్య దానంగా ఇచ్చాడు. మహారాజ ప్రయోజనాల ద్వారా వసూలైన డబ్బును చాలా సందర్భాల్లో గ్రామాల్లోని దేవతలకు డబ్బును పూజా కార్యక్రమాలు, అంకాళమ్మ ఉత్సవాలను నిర్వహించేందుకు ఖర్చు పెట్టేవారు.

15.2.10 : న్యాయపరమైన జరిమానాలు

నాటి రాజుల పాలనలో న్యాయపరమైన జరిమానా విధించడం వల్ల కూడ, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. తప్పిదాలు, సతాయింపులు, దొంగతనాలు, దోపిడీలు, వ్యభిచారం, అన్యాయం, దుష్కృత్యాలు, ఇత్యాది అపరాధాలకు జరిమానాలను విధించేవారు. న్యాయాన్ని అమలు చేసే హక్కు స్థానిక కుల పెద్దలకు, లేక నాయకుల కుండేది. వారు జరిమానాలను విధించి, వాటిని వసూలు చేసి, నిర్ణీత మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించేవారు.

15.2.11 : పన్ను వసూలు పద్ధతులు

ప్రభుత్వం విధించిన పన్నులను వసూలు చేసేందుకు, నాలుగు పద్ధతులు వాడుకలో ఉండేవి. ప్రభుత్వాధికారులు రైతుల నుండి నేరుగా భూమి శిస్తును వసూలు చేయడం, మొదటి పద్ధతి. ఇది రైతువారీ పద్ధతి. ఈ పద్ధతిలో, కొన్ని గ్రామాల్లో రైతుల అధీనంలో భూములుండేవి. ఇవేగాక, బ్రహ్మదేయ భూములు, దేవదాన భూములు, రాజు యాజమాన్యం లోని భూములు కూడ ఉండేవి. ఈ భూముల మీద ప్రభుత్వానికి రావలసిన పన్నులను, గ్రామాధికారి వసూలు చేసేవాడు.

ప్రభుత్వ పన్నులను మధ్యవర్తుల ద్వారా గాని, లేదా ఒక వర్గం ద్వారాగాని, వసూలు చేయడం, రెండవ పద్ధతి. గ్రామం లోని భూములు సమిష్టి యాజమాన్యంలో ఉండి, ఆ గ్రామ వ్యవహారాలను గ్రామ సభ నిర్వహించే సందర్భంలో, పన్నులను వసూలు చేసి, ప్రభుత్వ ఖజానాకు చెల్లించే బాధ్యత, గ్రామ సభకుండేది. కొత్తగా విధించిన పన్నుల గురించి, అమలులో ఉన్న పన్నుల మాఫీ గురించి, కేంద్ర ప్రభుత్వం గ్రామ సభకు తెలియజేసేది. గ్రామ సభకు, తన సొంత బాధ్యత మీద వసూలైన పన్నులను, మత సంస్థలకు, ధర్మ సంస్థల కిచ్చే అధికార ముండేది.

ప్రభుత్వం వేలం పద్ధతిలో పన్నులను వసూలు చేయడం, మూడవ పద్ధతి. ఈ పద్ధతిలో, ఒక ప్రత్యేక ప్రాంతం, లేక రాష్ట్రానికి సంబంధించిన పన్నులను వసూలు చేసే హక్కును, అత్యధిక మొత్తానికి పాడిన వేలం పాటదారుకు ఇచ్చేవారు. దక్షిణ భారతదేశంలో తర్వాత కాలంలో, ఈ పద్ధతి ఎక్కువగా వాడుకలో ఉండేది. ఈ పద్ధతి గురించి రాస్తూ, "విజయనగర ప్రాంతం లోని

BRAOU

వ్యవసాయ పద్ధతి ముస్లిం రాజ్యమైన గోల్కొండ లోని దాన్ని పోలి ఉండేదనే విషయం గమనించదగ్గది. కాని, విజయనగర పద్ధతిని గోల్కొండ పద్ధతి ననుసరించి రూపొందించ లేదు. బహుశా, క్రీ.శ. 13వ శతాబ్దంలో హిందూ వ్యవసాయ వ్యవస్థలో వ్యవసాయం ప్రధానంగా ఏర్పడిందని, దీన్ని బట్టి తెలుస్తుంద"ని, మోర్‌లాండ్ అభిప్రాయపడ్డాడు.

నాల్గో పద్ధతిలో, ప్రభుత్వ పన్నులను వసూలు చేసేందుకు, కొందరు వ్యక్తులు రాజుకు సాంవత్సరిక కప్పం కట్టడం, సైన్యాన్ని నిర్వహించి, సరఫరా చేయడానికి ప్రతిఫలంగా, వారికి కొన్ని ప్రాంతాల నిచ్చేవారు. విజయనగర రాజుల పాలనలో ఈ పద్ధతి గురించి వ్రాస్తూ, "రాజు సైన్యంలో అధికారులుగా ఉన్న ఈ నాయకులు, అతని రాజ్యం లోని కులీనులు ఈ సైన్యాన్ని నిర్వహించడమేగాక, ప్రతి నాయకుడు రాజుకు సాంవత్సరిక చెల్లింపులను చేయాల్సొచ్చేద"ని, పేస్ పేర్కొన్నాడు.

15.2.12 : పన్నుల శాఖ

విజయనగర రాజుల కాలంలో పన్నుల శాఖను 'అట్టవణ' అనే వారు. ఈ శాఖ రెవిన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఉండేది. అతని క్రింద పెద్ద పరిపాలనా యంత్రాంగ ముండేది. సామ్రాజ్యం లోని వివిధ ప్రాంతాల్లో పలు రకాల పన్నులను వసూలు చేసేందుకు, ప్రత్యేక అధికారులుండేవారు. వారికి అట్టవణులని పేరుండేది.

రెవిన్యూ పరిపాలనకు సంబంధించిన విషయాల గురించి ప్రభుత్వం స్థానిక అధికారులకు తెలిపే సమాచారాన్ని, నాలుగు రిజిష్టర్లలో నమోదు చేసేవారు. ప్రభుత్వ ఆజ్ఞలో మూడవ వ్యక్తికి ప్రమేయమున్నట్లయితే, ఆ ఆజ్ఞను నేరుగా ఆ వ్యక్తి కొక్కాడ పంపేవారు. స్థానిక సభలు ప్రభుత్వ పన్నులను వసూలు చేసి, చెల్లించే సందర్భంలో, ప్రభుత్వ మిచ్చే ఎటువంటి హామీని, వారు గుర్తు పెట్టుకొనేవారు. కాని, గ్రామ సభలు క్షీణ దశకు చేరుకొన్న తర్వాత, వాటి ప్రాంతాల్లో పన్నులను వసూలు చేసే అధికారం, రెవిన్యూ కలెక్టర్లకు, రెవిన్యూ పాటదార్లకుండేది.

విజయనగర రాజులు నాయకుల ద్వారా వచ్చిన డబ్బుకు రసీదుల నిచ్చేవారు కాదని, నాయకులు చెల్లింపులు చేయని సందర్భంలో వారిని శిక్షించి, వారి ఆస్తులను స్వాధీనపర్చుకొనేవారని, న్యూనిజ్ పేర్కొన్నాడు. కాని, న్యూనిజ్ తెలిపిన ఈ సమాచారాన్ని విశ్వసించలేం. ఎందువల్లంటే, విస్తరించి ఉండే రెవిన్యూ పరిపాలనా యంత్రాంగం, పెద్ద పెద్ద మొత్తాల్లోని ఆదాయాలకు, వ్యయాలకు సంబంధించిన లెక్కలను నిర్వహిస్తుంటే, ఆ యంత్రాంగం సరైన లెక్కలు, రసీదుల ప్రాముఖ్యతను విస్మరించి ఉండేది కాదు.

విజయనగర రాజుల పాలనలో ఆర్థిక సంవత్సరం, మహానవమి ఉత్సవాలు తొమ్మిది రోజులు జరిగే, సెప్టెంబర్ - అక్టోబర్‌లో ప్రారంభమయ్యేది. పేస్ రచన ప్రకారం, ఈ ఉత్సవం క్రీ.శ. 1520 లో సెప్టెంబర్ నెల 12వ తేది ప్రారంభమైంది. పండుగ జరిగే తొమ్మిది రోజుల్లో, రాజుకు రాజ్యం నుండి రావాల్సిన కౌలు మొత్తాన్ని చెల్లించేవారు.

15.2.13 : పన్నుల భారం

రాజులు పన్నులను వసూలు చేసేందుకు అన్యాయమైన పద్ధతులను అనుసరించకూడదనే నియము ముండేది. కాని, భూమి శిస్తు విధింపు, దాని వసూలుకు సంబంధించి, ఒకే విధానాన్ననుసరించినా, వాస్తవంగా కొన్ని సమయాల్లో పన్నుల వ్యవస్థ విజయనగర రాజుల కాలంలో ప్రజలకు భారంగా

BRAOU

ఉండేది. ఎందువల్లంటే, పన్నులను వసూలు చేసే వారు పలు రకాల పద్ధతుల నవలంబించేవారు. దాని ఫలితంగా, అనేక సందర్భాల్లో పరిస్థితులను చక్కదిద్దేందుకు, ప్రభుత్వ ప్రమేయ మవసర మయ్యేది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం విధించే పన్నులను చెల్లించలేక, రైతులు తమ భూములను అమ్ము కోవాల్సొచ్చేది. అటువంటి విపత్కర పరిస్థితుల్లో, ప్రజలు సమిష్టిగా ఏర్పడి, ప్రభుత్వం బలవంతంగా పన్నులను వసూలు చేయడాన్ని ఎదిరించేవారు. అంతేగాక, ప్రజలు ఆ కష్టాలను భరించలేక, తమ పొలాలను, ఇళ్ళను వదిలేసి, అటువంటి పరిస్థితులు లేని ప్రదేశాలకు, వలస పోయేవారు. దాని ఫలితంగా, ప్రభుత్వం దిగి వచ్చి, పన్నులను తగ్గించి, వారిని వెనుకకు రప్పించే ప్రయత్నం చేసేది. ప్రభుత్వాధికారులు చేసే అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాల ఫలితంగా, ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడాన్ని ప్రభుత్వం అనుమతించడం మంచిది కాదని, **అముక్తమాల్యద**లో కృష్ణ దేవరాయల హెచ్చరిక సూచిస్తుంది. "ప్రజలు కష్టాల వల్ల రాజ్యాన్ని వదలి వెళ్తే, వారిని వెనుకకు తిరిగి పిలవని అధికారి ఉండనట్లయితే, ఆ రాజు ఏడు ద్వీపాలను జయించినా, సౌభాగ్యంతో వర్ధిల్లడ"ని, కృష్ణదేవరాయలు పేర్కొన్నాడు.

విజయనగర సామ్రాజ్యం లోని శిస్తు వసూలు గురించి వ్రాస్తూ, "భూమి అంతా రాజుకి చెందింది. అతని ద్వారా నాయకుల అధీనంలో ఉంది. వారు దాన్ని రైతుల కిచ్చేవారు. రైతులు $\frac{9}{10}$ వంతును శిస్తుగా చెల్లించేవారు. వారికి సొంత భూములు ఉండేవి కావు. ఎందువల్లంటే, రాజ్యమంతా పూర్తిగా రాజుకు చెందిందే" అని, న్యూనిజ్ తెలిపాడు. దీన్ని బట్టి, విజయనగర రాజుల పాలనలో రైతులు భూముల్లో పండిన పంటలో $\frac{9}{10}$ వంతును శిస్తుగా ప్రభుత్వానికి చెల్లించేవారని, దాని ఫలితంగా వారి మీద అత్యధిక భారం పడేదని స్పష్టమౌతుంది.

BRAOU

15.3 : ప్రభుత్వ వ్యయం

ప్రభుత్వ ఆదాయంతో పోలిస్తే, దాని వ్యయం చాలా తక్కువగా ఉండేది. రాజ్యాన్ని రాష్ట్రాలుగా, లేక ప్రాంతాలుగా విభజించి, పరిపాలన సాగించడం, ప్రభుత్వాధికారులకు భూదానాలను, లేక రెవిన్యూ హక్కుల నివ్వడం ద్వారా జీతాలను చెల్లించడం వల్ల, ప్రభుత్వ వ్యయం తక్కువయ్యేది. రాజ్యానికి పెద్ద నావికా దళ ముండేది కాదు. రక్షణ విధులను వేలం పాట ద్వారా నిర్వహించేవారు. కాబట్టి, ప్రభుత్వానికి అధిక వ్యయంతో కూడిన రక్షక దళాన్ని నిర్వహించే భార ముండేది కాదు. స్థానిక సంస్థలు న్యాయ వ్యవహారాలను చూసేవి కాబట్టి, ప్రభుత్వానికి న్యాయస్థానాల మీద ఎక్కువగా ఖర్చు పెట్టే అవసరం లేదు. అంతేగాక, విద్యా వ్యాప్తిని ప్రభుత్వ బాధ్యతగా పరిగణించేవారు కాదు కాబట్టి, దాని మీద వ్యయం చాలా స్వల్పంగా ఉండేది.

విజయనగర ప్రభుత్వం ఏనుగులు, గుర్రాలు, సైనికులు, దేవాలయాలు, బ్రాహ్మణుల మీద ఎక్కువగా ఖర్చు చేసేది. విజయనగర రాజులకు పెద్ద సైన్య ముండేది. వారు సైన్యం మీద అధిక వ్యయాన్ని చేసేవారని, న్యూనిజ్ పేర్కొన్నాడు. దానధర్మాల మీద, ధర్మ సంస్థల మీద, ప్రభుత్వ వ్యయముండేది. రాజులు పండితులకు, డబ్బు, భూములను బహుమతిగా ఇచ్చి, వారిని పోషించేవారు. చెరువులు, ఆనకట్టలు, కాలువలు, విశ్రాంతి గృహాలు మొదలగు ప్రజోపయోగకర నిర్మాణాల మీద, ప్రభుత్వం ఖర్చు పెట్టేది. వాస్తు, శిల్ప, చిత్ర కళలు, సంగీతం, నాట్యం, మొదలైన వాటిని రాజులు పోషించేవారు. వస్త్రాలు, పానీయాలు, స్త్రీలు ఆదిగాగల అనవసర విషయాల మీద, రాజులు అధికంగా ఖర్చుచేసి, విలాస జీవితాన్ని గడిపేవారు. యుద్ధాల మీద అధికంగా ప్రభుత్వ ధనం వ్యయ మయ్యేది.

ఆముక్తమాల్యద ప్రకారం ప్రభుత్వ ఆదాయాన్ని నాలుగు భాగాలుగా విభజించి, ఒక భాగాన్ని రాజ భవనాల నిర్వహణ కోసం, రెండు భాగాలను సైన్యం మీద ఖర్చుపెట్టి, మిగిలిన దాన్ని ఖజానాలో నిలువ చేసేవారు. ప్రభుత్వ ఆదాయంలో 2/3 వంతును సైన్య నిర్వహణ కోసం ఖర్చు చేసేవారని, మిగిలిన మూడో వంతు ఆదాయంలో కొంత భాగాన్ని దానధర్మాలకు ఇచ్చి, మిగిలిన దాన్ని ప్రభుత్వ ఖజానాలో భద్రపర్చేవారని, న్యూనిజ్ రచనల వల్ల తెలుస్తూంది.

15.4 : నీటి పారుదల వ్యవస్థాభివృద్ధి : విజయనగర ప్రభుత్వ పాత్ర

వ్యవసాయం ప్రధానంగా ఉండే విజయనగర రాజ్య ఆర్థిక వ్యవస్థలో, దేశ సౌభాగ్యానికి, నీటి పారుదలకు అత్యంత ప్రాముఖ్యత ఉండేది. రాజ్య ఆర్థిక వనరులను పెంపొందించాలంటే, అధిక మొత్తంలో భూములను సాగులోకి తీసుకొని రావడం ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, భూములకు నీటిపారుదల సౌకర్యాలను కలుగజేయడ మవసరమయ్యేది. అందువల్ల, విజయనగర రాజులు నీటిపారుదలకు గల ప్రాముఖ్యతను సరిగా గుర్తించారు. దాని ఫలితంగా, నదులకు ఆనకట్టలను నిర్మించడం, రిజర్వాయర్లను నిర్మించడం లాంటి భారీ నిర్మాణాలను చేపట్టారు. ఈ విషయాల ప్రాముఖ్యతను గుర్తించి రాజ్యాన్ని విస్తరించే అవకాశం లేనప్పుడు, రాజ్యం లోని చెరువులు, తదితర నీటిపారుదల కవసరమయ్యే నిర్మాణాలను చేపట్టి దేశ సౌభాగ్యాన్ని పెంపొందించాలని, కృష్ణ దేవరాయలు **ఆముక్తమాల్యద** లో నొక్కి వక్కాణించాడు.

విజయనగర రాజులు సామ్రాజ్యాన్ని స్థాపించిన తొలి కాలం నుండి, వ్యవసాయానికవసరమయ్యే నీటిని నిలువచేసే విషయానికి, అధిక ప్రాముఖ్యత నిచ్చారు. ప్రభుత్వం చెరువులను, కాలువలను నిర్మించడం, పేద రైతులు భూములను సాగు చేసేందుకు తక్కువగాను, అనుకూలంగాను ఉండే భూమి శిస్తు మదింపు రేట్లను అమలుపర్చడంలాంటి చర్యల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి, దేశ సౌభాగ్యాన్ని పెంపొందించవచ్చని, కృష్ణదేవరాయలు తెలిపాడు.

విజయనగర ప్రభుత్వం నీరును, నిలువ చేసేందుకు, రైతులకు చేసే నీటి సరఫరా, పంపిణీలను నియంత్రించేందుకు, ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయ లేదు. కాని, కరువు కాటకాలు సంభవించిన కాలంలో తప్ప మిగిలిన సమయాల్లో, రైతులు ఏ సందర్భం లోనూ నీటి కొరతను అనుభవించ లేదు. విజయనగర రాజుల పాలనలో పంటలు సమృద్ధిగా ఉండేవి కాబట్టి, ఈ విషయం స్పష్టమౌతుంది.

15.4.1 : పునరుద్ధరణ

రాజ్యంలో ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చేందుకు, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు, పునరుద్ధరణ (reclamation), నీటిపారుదల (irrigation), రెండూ అవసరం. పునరుద్ధరణంటే, కొత్తగా భూములను సాగు లోకి తీసుకొని రావడం. అటవీ భూములను, బంజరు భూములను సాగుచేసి, వాటికి నీటిపారుదల సౌకర్యాలను కలుగజేసేవారు. దీనికి రెండు పద్ధతులుండేవి. 1. అడవుల్లోని చెట్లను, మొక్కలను, పొదలను, తొలగించి, అటవీ భూములను కొత్తగా సాగు లోకి తెచ్చి, వాటికి నీటిపారుదల సౌకర్యాలను కలుగచేయడం; 2. సాగు యోగ్యంగా ఉన్నా, సాగు చేయకుండా వదిలేసిన బంజరు భూములను సాగు లోకి తీసుకొని రావడం.

BRAOU

భూములను మొట్టమొదటిసారిగా సాగులోకి తెచ్చిన వ్యక్తులకు, కౌలుదార్లకు, ప్రభుత్వం నేరుగా కాని, లేదా అధికారుల ద్వారా కాని, పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు, మొదలైన సౌకర్యాలను కల్పించేది. ఈ ప్రోత్సాహకాలు వివిధ ప్రదేశాల్లో వివిధ రకాలుగా ఉండేవి. సాధారణంగా, సంబంధించిన వ్యక్తికి కొత్తగా సాగులోకి తీసుకొని రాబడిన భూమికి, రెండు సంవత్సరాల వరకు పన్నుల నుండి మినహాయింపు నిచ్చేవారని, క్రీ.శ. 1379 నాటి శాసనం ద్వారా తెలుస్తూంది. కృష్ణదేవరాయలు తన రాజధానికి సమీపంలో, ఒక విశాలమైన చెరువును నిర్మించిన సందర్భంలో, ఆ చెరువు నీటిని ఉపయోగించుకొని సాగుచేసిన భూములకు, 9 సంవత్సరాల్లో ఆ భూములను అభివృద్ధిపర్చేవరకు, పన్నుల నుండి మినహాయింపు నిచ్చారు.

15.4.2 : నిర్మాణాలు

నీటిపారుదల నిర్మాణాలు 1. ప్రభుత్వం; 2. గ్రామ సంఘాలు; 3. ప్రైవేట్ వ్యక్తులు; 4. దేవాలయాల ఆధ్వర్యంలో జరిగేవి. నీటిపారుదల నిర్మాణాల విషయంలో, విజయనగర ప్రభుత్వ పాత్ర ముఖ్యంగా ఉండేది. రాజు చొరవ ఫలితంగాను, సాగుచేయబడిన భూముల నుండి వసూలయ్యే శిస్తు వల్ల ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకుగాను, ప్రభుత్వం నీటిపారుదల నిర్మాణాలను చేపట్టేది. గ్రామ సంఘాలు కూడ నీటిపారుదల నిర్మాణాలను చేపట్టి, రైతులకు నీటిపారుదల సౌకర్యాలను కలుగజేసేవి. ప్రభుత్వ ప్రోత్సాహంతో, ప్రైవేట్ వ్యక్తులు వారి వారి బంధువుల పేరు కోసం, పుణ్యం కోసం, నీటిపారుదల నిర్మాణాలను చేపట్టేవారు. దాతలు తమ సమీప బంధువుల పేరుతో కూడ, ఈ నిర్మాణాలను జరిపేవారు. దేవాలయాలు కూడ, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్రను నిర్వహించేవి. దేవాలయాలు నీటిపారుదల నిర్మాణాలకు అయ్యే ఖర్చును భరించి, వాటిని చేపట్టేందుకు ఆసక్తిగల వారికి, భూములను దానంగా ఇచ్చేవి.

విజయనగర రాజుల కాలంలో కాలువల లోకి నీరును మళ్ళించేందుకు, ప్రభుత్వం నదులకు ఆనకట్టలను నిర్మించేదని, నాటి శాసనాల ద్వారా తెలుస్తూంది. చెరువులు, కాలువలను నిర్మించడం, బావులను త్రవ్వించడం వంటి నిర్మాణాలను, ప్రైవేట్ వ్యక్తులు నిర్వహించేవారు. మోక్షం వచ్చేందుకు చేయాల్సిన ఏడు చర్యల్లో ఒకటి, చెరువులను నిర్మించడమని, క్రీ.శ. 1538-39 నాటి శాసనం పేర్కొంది. కొండవీడు సమీపంలో వంకాయల పాడు వద్ద గోపీనాథ జలధిని నిర్మించారని, క్రీ.శ. 1540 నాటి శాసనం ద్వారా తెలుస్తుంది.

శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యంలో అనేక నీటిపారుదల నిర్మాణాలను చేపట్టాడు. అతడు నాగలాపురంలో ఒక విశాలమైన చెరువును నిర్మించాడని, పేస్ పేర్కొన్నాడు. "ఈ చెరువును నిర్మించేందుకు రాజు (కృష్ణదేవరాయలు) ఒక కొండను పగులగొట్టి ఆ ప్రదేశంలో దీన్ని నిర్మించాడు. చెరువులో అనేక మంది పనిచేయడాన్ని నేను చూశాను. వారు కనీసం 15,000 నుండి 20,000 మంది ఉంటారు. వారు చీమల్లాగ కనిపించారు. వారు అధిక సంఖ్యలో ఉండటంవల్ల, నేల కనపడలేదు. రాజు ఈ చెరువును అతని నాయకుల మధ్య పంచాడు. ప్రతి నాయకునికి అతని క్రింద ఉన్న మనుషుల చేత సరిగా పనిచేయించడం, చెరువు నిర్మాణం పూర్తి చేయించడమనే బాధ్యత లుండేవి" అని పేస్ తెలిపాడు.

శ్రీకృష్ణదేవరాయలు విజయనగరం వద్ద ఒక కాలువ నిర్మాణాన్ని ప్రారంభించాడని, కాని దానిని అతడు పూర్తి చేయలేదని, తర్వాత కాలంలో రామరాజు ఆ నిర్మాణాన్ని పూర్తి చేశాడని, బీజాపూర్

BRAOU

చరిత్రకారుడు రఫీ ఉద్దీన్ ఇబ్రహీం షీరాజి తెలిపాడు. కొండవీడు రాష్ట్రంలో తిమ్మసముద్రం, కొండ సముద్రం అనే రిజర్వాయర్లను, కృష్ణదేవరాయల మంత్రి రాయసం కొండమరసు నిర్మించాడు. అతడు ఉదయగిరి రాష్ట్రంలో కూడ, 2 లేక 3 చెరువులను నిర్మించాడు.

అచ్యుతరాయలు నీటిపారుదల నిర్మాణాలను చేపట్టకపోయినా, అతని మంత్రులు, అధికారులు, వాటిని నిర్మించారు. కొండవీడు గవర్నర్ బళ్ళారి జిల్లా లోని మాగిమావినహళ్ళి వద్ద ఒక చెరువును నిర్మించాడు. అచ్యుతరాయుని అధికారులైన తిమ్మరుసు, బాకరసులు కడప జిల్లా లోని లేబాక వద్ద, ఒక చెరువును నిర్మించారు. వాకిటి వెంగళరాజు అనే ద్వారాధికారి, కుక్కసముద్రమనే చెరువును నిర్మించాడు. మల్లప్ప నాయకుడు బిలేబలు వద్ద ఒక చెరువును, కాలువలను నిర్మించాడు. విజయనగర తలారి విరూపణ్ణ సోదరుడు వీరణ్ణ, మోదయ గ్రామం వద్ద, నూతన తుంగభద్రనే కాలువను, ఒక ఊటను త్రవ్వించాడు.

కులీనులు, వ్యాపారులు, ధనికులు కూడ నీటిపారుదల నిర్మాణాలను చేపట్టేవారు. మహానాయ కాచార్య చారి నరసనాయడు, కూచిపాపల వద్ద ఉండే చెరువును నీటితో నింపేందుకు, పెన్నా నది నుండి ఒక కాలువను త్రవ్వించాడు. గుండ్లహళ్ళి గ్రామ వ్యాపారులు క్రీ.శ. 1530 లో ఒక చెరువును నిర్మించారు. రామయబాచ సోదరి చిన్నమాంబ, వంకాయలపాడు వద్ద ఒక విశాలమైన పెద్ద చెరువును నిర్మించింది.

భూములు ఆస్తిగా గల వ్యక్తులు, సంస్థలు కూడ, తమ వ్యవసాయోత్పత్తిని పెంచుకొనేందుకు, చెరువులను నిర్మించేవారు. నంగలి గ్రామ బ్రాహ్మణులు వారి అగ్రహారం లోని భూములకు నీటి సదుపాయాన్ని కల్పించేందుకు, ఒక చెరువును నిర్మించారు. కాళహస్తి లోని శివాలయం అధికారులు, దాతలిచ్చిన డబ్బును ఖర్చు చేసి, ఆ దేవాలయానికి సంబంధించిన గ్రామాల్లో ఉన్న చెరువుల పరిస్థితిని, మెరుగుపర్చారు.

BRAOU

15.4.3 : నిర్వహణ, మరమ్మతులు

నీటిపారుదల నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు, వాటి నిర్మాణానికున్న ప్రాముఖ్యతను ఇచ్చే వారు. రాయి, ఇటుక, సున్నంతో నిర్మించిన చెరువులు, కాలువలు, నీటి తూములను సరిగా నిర్వహించేవారు. నీటిపారుదల నిర్మాణాల నిర్వహణలో, వాటిలో పేరుకుపోయిన బురద మట్టిని తరచుగా తీసివేసేవారు. చెరువులు, నదులకు ఉండే ఆనకట్టలు తెగి, సందులు ఏర్పడినప్పుడు, వాటిని మరమ్మతు చేసేవారు. భారీ వర్షాలు, వరదలు, పగుళ్ళ వల్ల, నీటిపారుదల నిర్మాణాలకు తరచుగా నష్టం వాటిల్లేది.

రాజులు, పౌరులు నీటిపారుదల నిర్మాణాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత నిచ్చేవారు. దాని ఫలితంగా మోక్షం వస్తుందని నమ్మేవారు. "చితికిపోయిన కుటుంబం, పగుళ్ళు ఏర్పడిన చెరువు, లేక సరస్సు, పడిపోయిన రాజ్యాలను పునరుద్ధరించినా, లేక పాడైన దేవాలయాలకు మరమ్మతులు చేసినా, మొదటి కంటే నాలుగు రెట్లు మోక్షం కలుగుతుంద"ని, క్రీ.శ. 1413 నాటి శాసనం పేర్కొంది.

నీటి పారుదల నిర్మాణాల నిర్వహణకు, మరమ్మతులకు, అనేక వనరుల ద్వారా ఆదాయమొచ్చేది. అవి: 1. ప్రభుత్వం, స్థానిక పాలనా సంస్థలు; 2. ప్రైవేట్ వ్యక్తులు; 3. వాణిజ్య శ్రేణులు;

4. దేవాలయాలు; 5. చెరువుల నుండి వచ్చే ఆదాయం, పన్నులు, ధన రూపం లోను, వస్తు రూపం లోను, రైతులు, కౌలుదార్లు చేసే చెల్లింపులు, బంగారం, సాగు భూమి, ధాన్యం, వరి పండే భూములు, చెరువు భూములు, దాతలిచ్చే పన్ను రాయితీలు, మొదలైన వాటి ద్వారా ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు ఆదాయ మొచ్చేది. ఆ ఆదాయాన్ని నీటిపారుదల నిర్మాణాల నిర్వహణకు, మరమ్మతులకు ఖర్చు పెట్టేవారు.

కట్టె, కాల్లువె, కర్రె అనే పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని, నీటిపారుదల నిర్మాణాల మరమ్మతులకు ఉపయోగించేవారని, కన్నడ శాసనాల ద్వారా తెలుస్తూంది. నీటిపారుదల నిర్మాణాల నిర్వహణకు, ప్రతి పుట్టికి ఒక కుంచం లెక్కన, ధాన్యాన్ని నిర్బంధంగా వసూలు చేసేవారని, నెల్లూరు జిల్లాలో దొరికిన విజయనగర కాలం నాటి శాసనాల వల్ల తెలుస్తూంది.

15.4.4 : నీటి సరఫరా, పంపిణీ

సాగు భూములకు నీటి సరఫరా, పంపిణీ చేసేందుకు, విజయనగర రాజులు కొన్ని నియమ నిబంధనలను అమలుపర్చేవారు. నదులు, చెరువుల నుండి నీటిని తీసుకొని పోయేందుకు చేపట్టే కాలువల నిర్మాణం, నీటి సరఫరా, పంపిణీలు గ్రామ పరిపాలనా సంస్థల నియంత్రణలో ఉండేవి. ఒక వ్యక్తి చెరువును త్రవ్వించాలంటే, గ్రామాధికారుల అనుమతి అవసర మయ్యేది. ఒక గ్రామం నదుల నుండి, ప్రధాన కాలువల నుండి నీటిని మళ్ళించాలంటే, కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తప్పని సరి.

సమిష్టి యాజమాన్యం లోని నీటి సరఫరా మార్గాల వల్ల, తరచుగా తగాదాలు వచ్చేవి. ఒక గ్రామస్తుడు ఇతరులకు నష్టం కలిగించే విధంగా తన పొలాలకు నీటి సరఫరా చేసుకొన్నప్పుడు కూడ, తగాదాలొచ్చేవి. ఒక గ్రామానికి, లేదా పొలానికి అక్రమ పద్ధతుల ద్వారా నీటి సరఫరా కలిగించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తగాదాలొచ్చేవి. నీటి సరఫరా విషయంలో రెండు గ్రామాల మధ్య తరచుగా తగాదాలు కలిగేవి. ఈ తగాదా లన్నింటినీ, గ్రామ పరిపాలా సంస్థలు పరిష్కరించేవి. నీటి సరఫరా, పంపిణీ విషయంలో వచ్చిన తగాదాలను పరిష్కరించడంలో, గ్రామ పాలనా సంస్థలు విఫలమైన సందర్భాల్లో, రాజ్యం లోని న్యాయస్థానాలు, చివరగా రాజు, వాటిని పరిష్కరించేవారు.

15.5 : సంగ్రహంగా

రాజ్య సౌభాగ్యం, స్థిరత్వం, దాని ఆర్థిక వనరుల మీద ఆధారపడి ఉండేవి. ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగం భూమి శిస్తు ద్వారా వచ్చేది. అందువల్ల, మధ్య యుగ (క్రీ.శ. 1200 - 1707) దక్కన్, దక్షిణ భారతదేశ రాజులు భూమి శిస్తు పరిపాలన, వసూలుకు అధిక ప్రాముఖ్యత నిచ్చేవారు. ప్రభుత్వ ఆదాయానికి ఇంకా అనేక రకాల వనరులుండేవి. ఆస్తి పన్ను, వృత్తి పన్నులు, వాణిజ్య పన్నులు, సైన్య నిర్వహణ పన్నులు, సాంఘిక కులపరమైన పన్నులు, పారిశ్రామిక పన్నులు, న్యాయపరమైన జరిమానాలు, మత పన్నులు, ఆదిగాగల పన్నులను విధించడం వల్ల, నాటి రాజుల పాలనలో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగింది. వారి పాలనలో ప్రభుత్వం విధించే పన్నులను వసూలు చేసేందుకు, నాలుగు రకాల పద్ధతులను అవలంబించారు. రెవిన్యూ మంత్రి ఆధ్వర్యం లోని పన్నుల శాఖ సమర్థవంతంగా పనిచేసేది. ప్రజల మీద ప్రభుత్వ పన్నుల భార మధికంగా ఉండేది. ప్రభుత్వ ఆదాయంలో సగ భాగాన్ని సైన్యం మీద, ఒక భాగాన్ని రాజ భవనాల నిర్వహణ మీద ఖర్చు పెట్టి, మిగిలిన దాన్ని ఖజానాలో భద్రపర్చి నిల్వ చేసేవారు.

BRAOU

వ్యవసాయం ప్రధానంగా ఉండే విజయనగర రాజ్య ఆర్థిక వ్యవస్థలో, నీటిపారుదలకు అత్యంత ప్రాముఖ్యత ఉండేది. కొత్తగా భూములను సాగులోకి తీసుకొని వచ్చేందుకు, నీటిపారుదల సదుపాయాలను కలుగచేయడానికి ప్రాధాన్యత నిచ్చారు. అందుకోసం, అటవీ భూములను, బంజరు భూములను సాగులోకి తెచ్చారు. నదుల మీద ఆనకట్టలను నిర్మించడం, చెరువులు, కాలువలను నిర్మించడం, బావులను త్రవ్వించడం వంటి నీటిపారుదల నిర్మాణాలను చేపట్టి, భూములకు నీటిపారుదల సదుపాయాలను కలిగించే ప్రయత్నం చేశారు. నీటిపారుదల నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యత నిచ్చారు. భూములకు నీటి సరఫరా, పంపిణీలను నియంత్రించారు.

15.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మధ్య యుగ (క్రీ.శ. 1200-1707) దక్కన్, దక్షిణ భారతదేశ రాజుల పాలనలో ప్రభుత్వ ఆదాయ మార్గాలను, పన్ను వసూలు పద్ధతులను సమీక్షించండి.
2. నీటిపారుదల వ్యవస్థాభివృద్ధిలో విజయనగర ప్రభుత్వ పాత్రను విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త వ్యాఖ్యలను రాయండి.

1. మధ్య యుగం నాటి వాణిజ్య పన్నులను వివరించండి.
2. మధ్య యుగ (క్రీ.శ. 1200-1707) దక్కన్, దక్షిణ భారతదేశంలో విధించబడ్డ సాంఘిక పన్నులను తెలియజేయండి.
3. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో వాడుకలో నున్న పన్ను వసూలు పద్ధతులను పేర్కొనండి
4. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో పన్నుల భారమెలాగుంది?
5. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ వ్యయాన్ని విశదీకరించండి.
6. విజయనగర రాజుల కాలం నాటి నీటిపారుదల నిర్మాణాలను పేర్కొనండి.

BRAOU

15.7 : ఉపయుక్త గ్రంథాలు

Appadorai, A. : **Economic conditions of South India (1000-1500 A.D)**

Dua, J.C. : **Agrarian System in South India - Some Aspects**

Frykenberg (Ed) : **Land Control and Social Structures in Indian History**

Gupta, Kishori Mohan : **The Land System in South India between A.D. 800-1200**

Jayasree, K. : **Agrarian Economy in Andhra under Vijayanagar**

Karmarkar, D.P. (Ed)	:	**Vijayanagar Sixth Centenary Commemoration Volume.**
Krishnamoorthy, Vaidehi	:	**Social and Economic Conditions in Eastern Deccan**
Kuppuswamy, G.R.	:	**Economic Conditions in Karnataka (A.D 973-1336)**
Mahalingam, T.V.	:	**South Indian Polity**
- do -	:	**Economic Life in Vijayanagar Empire**
- do -	:	**Administration and Social Life under Vijayanagar**
Saletore B.A.	:	**Social and Political life in the Vijayanagar Empire (A.D. 1346 - 1646)**
Shivanna, K. S.	:	**Agrarian System of Karnataka, (A.D. 1336-1761)**
Srinivasan, T. M.	:	**Irrigation and Water Supply : South India, 200 B.C. - 1600 A.D.**
Singh, V.B.	:	**Economic History of India**
Sewell, Robert	:	**Forgotten Empire**
Sundaram, K.	:	**Conditions in Medieval Andhra (A.D. 1000-1600)**
Venkataratnam, A.V.	:	**Local Government in the Vijayanagar Empire.**
Venkata Ramanayya, N.	:	**Studies in the History of the Third Dynasty of Vijayanagara**
Yazdani, G.	:	**The Early History of Deccan**

BRAOU

రచయిత : ఆచార్య బి. మస్తానయ్య

భాగం-16 : సముద్ర వ్యాపారం : వస్తు వాణిజ్య వ్యవస్థ

విషయక్రమం

16.0 : లక్ష్యాలు

16.1 : పరిచయం

16.2 : అరబ్బుల వ్యాపారాధిక్యత

16.3 : పోర్చుగీస్ వారి రాక : వారి గుత్త వ్యాపార విధానం

16.4 : డచ్‌వారి రాక : వారి వర్తక స్థావరాలు

16.5 : ఆంగ్లేయుల రాక : వారి వర్తక స్థావరాలు

16.6 : ఫ్రెంచి వారి రాక - వారి వ్యాపార స్థావరాలు

16.7 : ఐరోపీయ వర్తక కంపెనీలు

16.8 : వ్యాపార వస్తువులు

16.9 : ఎగుమతులు, దిగుమతులు

16.10 : ముఖ్య రేవు పట్టణాలు

16.10.1 : కొంకణ్ రేవులు

16.10.2 : తుళునాడు రేవులు

16.10.3 : మలబార్ రేవులు

16.10.4 : కోరమాండల్ (మాబార్) రేవులు

16.10.5 : ఆంధ్ర రేవులు

16.10.6 : భారతీయ వర్తకులు

16.11 : పశ్చిమాసియా రాజ్యాలతో భారతదేశపు వర్తకం

16.12 : తూర్పు ఆఫ్రికాతో భారతీయ వ్యాపారం

16.13 : ఆగ్నేయాసియా రాజ్యాలతో భారతదేశపు వ్యాపారం

16.14 : ఐరోపా దేశాలతో భారతీయ వర్తకం

16.15 : భారత వ్యాపారులు: వృద్ధి, క్షీణతలు

16.16 : ఆర్థిక వ్యవస్థపై సముద్ర వ్యాపార ప్రభావం

BRAOU

16.17 : సంగ్రహంగా

16.18 : పరీక్ష నమూనా ప్రశ్నలు

16.19 : ఉపయుక్త గ్రంథాలు

16.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా క్రింది విషయాలను అవగాహన చేసికోగలగాలి:

- అనాదిగా భారతదేశ వర్తకులు సముద్రాలను దాటి, దూర దేశాలతో వ్యాపారాన్ని చేస్తుండిరనీ, అలాగే దూర దేశస్థులు మన దేశానికి వ్యాపార నిమిత్తం వచ్చేవారని తెలుస్తూంది.
- మన దేశస్థులు విదేశాల కెళ్ళినట్లే, విదేశీ ముస్లింలు వ్యాపార నిమిత్తం వచ్చి, ఇక్కడ స్థిరపడ్డారు.
- 15 వ శతాబ్దిలో పోర్చుగీస్ వారు, ఆ తర్వాత డచ్, ఇంగ్లీష్, ఫ్రెంచి వారు, భారతదేశానికి వర్తకం కోసం రావడంతో, సరికొత్త పద్ధతులు ఆరంభమైనాయి. భారత దేశ తూర్పు, పశ్చిమ తీరాల్లో ఐరోపీయ వర్తక స్థావరా లేర్పడ్డాయి. ఇండియాకు ఐరోపాతో వ్యాపారం పెరిగింది.
  - ఆనాటి వ్యాపారంలో, వస్త్రాలదే ప్రథమ స్థానం. అప్పటి వ్యాపారంలో ఏఏ వస్తువులకు గిరాకీ ఉండేదో, ఏఏ రేవుల ద్వారా వ్యాపార సరుకులు వెళ్లేవో, ఎట్లాంటి ఓడలు వచ్చేవో, వాటికి రక్షణ ఎట్లా ఉండేదో తెలుసుకోగలగాలి.

16.1 : పరిచయం

భారతదేశ తూర్పు, పశ్చిమ తీరాల వారి సరకులు విదేశీ వ్యాపారుల దృష్టి నాకర్షించాయి. వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, వజ్రాలు, లేకు కొయ్యను వారు కోరగా, వారి నుండి యుద్ధా లకు ఉపయోగపడే జంతువులను (గుర్రాలు, ఏనుగులు), ఓషధులు, లోహాలు, సుగంధ ద్రవ్యాలను భారతీయ వర్తకులు కోరినారు.

చోళుల నౌకా దండయాత్రలు, మత సంఘాల ప్రచారాలు, ఆగ్నేయాసియాలో సరిక్రొత్త రాజ్యాల అవతరణకు కారణమైనాయి. ఈ రాజ్యాల ఉనికి భారత సామగ్రికి గిరాకీని పెంచింది. ఈ వ్యాపారంలో చోళుల నౌకలకే ప్రాధాన్యత ఎక్కువ. చైనా వర్తకులు వారి 'జంక్' (Junk) రకపు నౌకలలో వచ్చేవారు. భారత తూర్పు తీరంలో నౌకా నిర్మాణ కేంద్రాలేర్పడ్డాయి. నౌకా యానంలో చైనా వారు 'కంపాస్'ను వాడటం మొదలు పెట్టారు. క్రీ.శ.1119 ముందే ఈ వాడకం మొదలైంది. ఈ కారణంగా చైనా నౌకల పరిమాణం పెరిగింది. సాంకేతికంగా నాటి చైనా నౌకలు అగ్రగామిగా ఉండేవి. చైనాలో భోగ వస్తువులకే కాక, సుగంధ ద్రవ్యాలకు కూడా పెద్ద గిరాకీ ఉండేది. చైనాకు వెళ్లే నౌకల్లో ఎక్కువ భాగాన్ని మిరియాలు, పిప్పళ్లు, లవంగాలు, యాలక్కాయల బస్తాలే ఆక్రమించాయి. చైనాలో నూలు వస్త్రాలకు గిరాకీ బాగానే ఉండినందున, బెంగాల్, కోరమాండల్, గుజరాత్ తీరాల్లో కొన్న వస్త్రాలను చైనాకు కూడా తీసుకొని వెళ్లేవారు. అరేబియన్ ద్వీపకల్పంలో నివసించే వారు కూడా, భారతీయ వస్త్రాలనే కోరేవారు. వస్త్రాలతోపాటు ధాన్యాన్ని సైతం కొనేవారు. భారత పశ్చిమ తీరం నుండి దిగుమతయ్యే సరకులపైనే, వారెక్కువగ ఆధారపడ్డారు. ఆఫ్రికా

BRAOU

తూర్పు తీరంతో కూడా, భారతీయ వస్తుసరకుల వ్యాపారులకు వర్తక సంబంధాలుండేవి. భారత రాజ్యాల వారు ఆఫ్రికన్ బానిసల నెక్కువ కోరేవారు, ఆ బానిసల్లో హబిషీలు, జంగీలు బాగా పేరున్నవారు. భారతదేశంలో స్థిరపడ్డ విదేశీ ముస్లింలలో ఎక్కువ మంది పర్షియన్ అఖాతపు తీరం, దక్షిణ పర్షియా పట్టణాల నుండి వచ్చినవారే; వారి వ్యాపారం మాబార్‌తో విస్తారంగా జరిగింది.

మధ్య యుగపు తొలి శతాబ్దిలో భారతీయుల వ్యాపారం ఇండోచైనా, పర్షియా అఖాతపు రేవుల్లో జరిగేది. ఆఫ్రికా తూర్పు రేవులతో నైతం జరిగింది. ఫలితంగా, అరబ్బుల పలుకుబడి పెరిగి, ఆ తర్వాత పోర్చుగీస్‌వారి రాకతో, ఈ వ్యాపారం క్షీణించింది. డచ్‌వారు, ఆంగ్లేయులు పోర్చుగీస్‌వారి గుత్తాధిపత్యాన్ని ఎదిరించి, పోటీ పడడంతో, వ్యాపారం పెరిగి, జీవన ప్రమాణాలు, ద్రవ్య సంపాదన పెరగసాగాయి.

16.2 : అరబ్బుల వ్యాపారాధిక్యత

మధ్య యుగంలో భారతదేశంలో వ్యాపారం చేసిన వారిలో ముస్లింలు ప్రముఖులు. క్రమంగా, నిశ్చలంగా వారు భారత గడ్డపై స్థిరపడి, సముద్ర వ్యాపారంలో ఆధిక్యతను సంపాదించారు. ముస్లిం వర్తకుల్లో అరబ్బులు ప్రధానమైనవారు. దక్షిణ అరేబియాలో నివసించే ఈ తెగల వారి జీవనం భారత తీరాల నుండి దిగుమతయ్యే సరకులపై ఆధారపడ్డదని, ఇబ్నుబతూత అభిప్రాయం. వస్త్రాలకు, ఆహార సామగ్రికీ ఆధారపడ్డ ఆ తెగల వారు, గుర్రాలను మన దేశానికి ఎగుమతి చేసేవారు. గుర్రాలకు తిండిపడక, వచ్చే రోగాలను తెలుపరైరి. వైద్యులను పంపరైరి. పంపిన గుర్రాలు చనిపోతే కొత్త వాటిని అమ్మి, అరబ్బులు లాభాలను గడించేవారు. అరేబియన్ గుర్రాలు కుల్‌హాట్, జొఫార్, అలేషిహార్, ఏడెన్ రేవుల నుండి ఎగుమతయ్యేవి. దక్షిణ భారత్‌లో నిర్మించబడ్డ తొలి మసీదు క్రీ.శ. 1124 "ఎలి" (Eli) రాజ భవనం వద్ద ఉంది. వర్తకం కోసం అరేబియా తీరాల్లో స్థిరపడ్డ భారతీయ వర్తకుల వలెనే, అరబ్ వర్తకులు వ్యాపార నిమిత్తమై భారతదేశపు పశ్చిమ తీరాన స్థిరపడసాగిరి. కాంబేలో ప్రవేశించి, స్థిరపడ్డ అరబ్, పర్షియన్ వర్తకుల సంపద, పలుకుబడి, త్వరితంగా పెరగసాగాయి. మలబార్ రేవుల్లో కాలికట్ ప్రాముఖ్యత పొచ్చు. ఇచ్చట అరబ్ వర్తకులదే పైచేయి.

మధ్య యుగపు తొలి శతాబ్దాల్లో ఆగ్నేయాసియా, చైనాలతో జరిగే వ్యాపారంలో పెద్ద మార్పులు వచ్చాయి. పర్షియన్ అఖాతపు ప్రాంతానికీ, చైనాకు వర్తక సంబంధాలు ఏర్పడ్డాయి. పర్షియన్లతోబాటు, చైనాకు నౌకా యానం చేసే అరబ్ నావికుల, వర్తకుల సంఖ్య పెరిగింది. ఈ వర్తకంలో దారి మధ్య నున్న భారత ద్వీపకల్పం విరామానికీ, వర్తక సరకుల మార్పిడికీ, కేంద్రమైంది.

దక్షిణ భారతదేశంతో అరబ్బులు చాలా కాలం నుండి వ్యాపారాన్ని సల్పుతూ వచ్చారు. వీరు ఐరోపా దేశాల మార్కెట్ల నుండి వస్తువులను దిగుమతి చేసుకొని, వాటిని తిరిగి భారతదేశంలో అమ్మేవారు. అదే విధంగా, భారతీయ సరకులైన మిరియాలు, అల్లం, వస్త్రాల వంటి వస్తువులను కొని, వాటిని ఐరోపాలో విక్రయించేవారు. ఆనాడు హిందూ, మహ్మదీయ రాజ్యాల్లో అశ్వాలకు అధిక గిరాకీ ఉండేది. భారత గడ్డపై శ్రేష్ఠమైన అశ్వాలు లభించేవి కావు. అందువల్ల, అరేబియా, పర్షియా దేశాల నుండి వాటిని దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది. అరబ్బులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భారతీయులకు కావాల్సిన మేలు రకపు అశ్వాలను సరఫరా చేసి, అధిక లాభాల నార్జించారు. అశ్వాల వ్యాపారంలో అరబ్బులు గుత్తాధిపత్యాన్ని వహించారు. అయితే, వీరు షక్షపాత వైఖరిని అవలంబించి, తమ మతస్థులైన మహ్మదీయ రాజులకు శ్రేష్ఠమైన అశ్వాల నందించి, హిందూ విజయనగర రాజులకు

BRAOU

అశ్వాలను సరఫరా చేయలేదు. అయితే, విజయనగర రాజు సాళువ నరసింహుడు తన ఆశయాల సిద్ధి కోసం, సమర్థవంతమైన సైనిక పెంపు అవసరమని గ్రహించి, విశేషమైన లాభాలను వారికి కల్గించి, అశ్వాలను సరఫరా చేసేట్లు, వారిని సమ్మతింపచేసినట్లు తెలుస్తూంది. న్యూనిజ్ అనే విదేశీ సందర్శకుడు ఈ విధంగా వేర్కొన్నాడు:

" He caused the horses to be brought from Oromuz and Adeem into his kingdom, and thereby gave great profit to the merchants, paying them for the horses just as they asked. He took them dead or alive at three for a thousand pardaos, and of those that died at sea, they brought him the tail only, and he paid for it just as if it had been alive".

Source : N. Venkata Ramanayya, **"Studies in the History of the Third Dynasty of Vijayanagara"** P. 285

పోటీదారులు లేనంత వరకు, అరబ్బులు అశ్వాల వ్యాపారంలో యధేచ్ఛగా తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. అయితే, ఈ పరిస్థితి చాలా కాలం ఉండ లేదు. 15 వ శతాబ్ది చివరి భాగంలో పోర్చుగీస్ వారు భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చారు. వీరి రాక, అరబ్బుల వ్యాపారానికి పెద్ద గొడ్డలి పెట్టైంది. అరబ్బులను భారతీయ మార్కెట్ల నుండి పూర్తిగా నిర్మూలించడంలో, పోర్చుగీస్ వారు విజయవంతులైరి. ఈ విధంగా భారతీయ వర్తకంపై అనాదిగా నెలకొన్న అరబ్బుల వ్యాపారాధిక్యత, పోర్చుగీస్‌వారి రాకతో అంతమైంది.

16.3 : పోర్చుగీస్ వారి రాక : వారి గుత్త వ్యాపార విధానం

పోర్చుగీస్ వారు భారతదేశానికి సుగంధ ద్రవ్యాలను, క్రైస్తవులను వెతుక్కుంటూ వచ్చినట్లు, ప్రకటించుకొన్నారు. పోర్చుగీస్ నావికుడైన వాస్కోడగామా, క్రీ.శ. 1498లో మే నెల 17వ తేదీన, భారతదేశపు పశ్చిమ తీరంలో ఉన్న కాలికట్‌లో కాలుపెట్టాడు. అప్పటి నుండి వారు సముద్ర వ్యాపారాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవటానికి ప్రయత్నించి, విజయులైనారు. వీరి వ్యాపార సరళి, రాజకీయాలు కొత్త శకాన్ని ఆరంభించాయి. ఆసియా వారి నౌకలు, పోర్చుగీస్ వారి నౌకల కంటే బలమైనవి కానందువల్ల, వారు తూర్పు దేశాలతో జరిగిన వ్యాపారంలో ఆధిక్యతను నెలకొల్పగల్గారు. అంతేగాక, దేశీయ రాజులు సముద్రాధిపత్యం కోసం నౌకా బలాలను చేకూర్చుకొనక పోవటం, వారి విజయానికి మరో కారణం. పోర్చుగీస్‌వారు అరబ్బులను తరిమివేసి, వర్తకమంతా తమ అధీనంలోకి తెచ్చుకొన్నారు. సముద్రంపై మూర్ల (Moors) నౌకలు కనపడినంతనే, వాటిని వెన్నాడి స్వాధీనపర్చుకొని, వాటిలోని సొమ్మును తమ వశం చేసుకొనేవారు. వాటి యందున్న మూర్లను బందీలుగా చేయడం తమ ధ్యేయమని ప్రకటించారు. తమ ఆలోచనలు, ఆశయాలు, విధానాలను నిర్భయంగా ప్రకటించి, అమలుపర్చారు. కొన్ని మార్గాలను తమవని ప్రకటించి, ఇతర దేశీయులు ఆ మార్గాల ద్వారా వర్తకం చేయడాన్ని నిలిపి వేశారు. కొన్ని వస్తువుల్లో, ముఖ్యంగా మిరియాలు, ఆయుధ సామాన్లలో పోర్చుగీస్‌వారు తప్ప వేరే వాళ్లు వర్తకం చేయరాదని ఆంక్షను విధించారు. ఫలితంగా, రెండు దశాబ్దాల్లో సుగంధ ద్రవ్యాల వ్యాపారం మొత్తాన్ని తమ గుత్తగ మార్చుకొన్నారు. పదహారో శతాబ్దం చివర వీరి అనుమతి లేకుండా, ఏ భారతీయ నౌక ఆగ్నేయాసియాకు గాని, చైనాకు గాని, జపాన్‌కు గాని, తూర్పు ఆఫ్రికాకుగాని, వెళ్లరాదు. ఇట్లాంటి పద్ధతుల నవలంబించి, పోర్చుగీస్‌వారు సుగంధ ద్రవ్యాల వర్తకంలో గుత్తాధిపత్యాన్ని చేపట్టారు.

BRAOU

పోర్చుగీస్ వారు తీర ప్రాంతాన కోటలను నిర్మించుకొని, వ్యాపారాన్ని పెంచుకొని, తమ రాజకీయ కోర్కెలను సాధించడం మొదలుపెట్టారు. ట్రావెన్కోర్ రాజు అనుమతితో, కొచ్చిన్‌లో క్రీ.శ. 1503 లో కోటలను కట్టుకొన్నారు. నానాటికి పెరిగిపోతున్న వారి అధికారాన్ని అణగద్రొక్కే ఉద్దేశంతో, కాలికట్ జామోరిన్ ప్రభువు, బీజాపూర్ సుల్తాన్, ఈజిప్ట్ సుల్తాన్‌లు, క్రీ.శ. 1509 లో తమ నౌకలతో ఉమ్మడిగా పోర్చుగీస్ నౌకలను ముట్టడించి, ఓడిపోయారు. ఆరకంగా పోర్చుగీస్‌వారి సముద్రాధిపత్యం ధృవపడింది. 1510 లో బీజాపూర్ సుల్తాన్ సేనల నోడించి, గోవాను ఆక్రమించారు. గోవాలో తమ రాజధానిని ఏర్పర్చుకొని, క్రొత్తగా వ్యాపార స్థలాల నాక్రమించి, తమ సామ్రాజ్యాన్ని ఏర్పర్చుకొన్నారు. క్రీ.శ. 1511 లో మలక్కాను, ఆ తరవాత శాంథోమ్, హుగ్లీ, చిటగాంగ్‌లను, కొలంబో (శ్రీలంక), మకావో (చైనా) లను ఆక్రమించారు. పోర్చుగీస్ వారి ఇండియా సామ్రాజ్య ("Esfades de India") మేర్పడింది.

సుగంధ ద్రవ్యాల వ్యాపార మాధారంగా, సామ్రాజ్య మేర్పచ్చుకొన్నారు. కేప్‌ను కనుగొన్న నాటి నుండి, దౌర్జన్యంగానే వారి అధిక్యతను నిలబెట్టుకొన్నారు. శాంతియుత మార్గాలను వారనుసరించ లేదు. సముద్ర మార్గాలపై గుత్తాధిపత్యం, నేలపై కోటల నిర్మాణం, వ్యాపార సామ్రాజ్య నిర్మాణం వారు సాధించినవి. నౌకా బలమే వారి అధికారానికి పునాది. సముద్ర వ్యాపారాన్ని చేయదల్చిన వారెవరైనా, తమ రాజప్రతినిధి నుండి అనుమతి పత్రాన్ని పొందాలని ప్రకటించారు. ఆ నిర్ణయాన్ని నిర్దాక్షిణ్యంగా అమలుపర్చారు. అనుమతి పొందని ఓడలను ముట్టడించి, స్వాధీనపర్చుకొన్నారు. ఓడలను దొంగిలించడం, దోచడం, వారి అకృత్యాలు. పోర్చుగీస్ ఉద్యోగుల్లో లంచగొండితనం ప్రబలి, వారి ప్రభుత్వ విధానాలకే గొడ్డలి పెట్టుగ మారింది. డచ్‌వారి రాక, పోర్చుగీస్‌వారి పతనానికి దారితీసింది.

16.4 : డచ్ వారి రాక : వారి వర్తక స్థావరాలు

16వ శతాబ్దపు ద్వితీయార్ధంలో, తూర్పు రాజ్యాల్లో పోర్చుగీస్ వారి అధికారాన్ని డచ్ (హాలండ్) వారు సవాలు చేశారు. 1602 లో డచ్ నగర వర్తకులచే నెలకొల్పబడ్డది. డచ్ వారు రావడంతో, వీరికి, పోర్చుగీస్ వారికి మధ్య బద్ద విరోధం ప్రారంభమైంది. డచ్ వారి తర్వాతొచ్చిన ఆంగ్లేయులు కూడా, పోర్చుగీస్ వారికి అనుకూలంగా ఉండరైరి. తొలుత, డచ్‌వారు ఇండోనేషియాపై మన సుంచారు. అక్కడ వారు కొనే సుగంధద్రవ్యాలకు బదులుగా, అమ్మకానికి తమ వద్ద సరకులేక, ఆ దీవుల్లో వస్త్రాలకు గిరాకీ ఉన్నదని గ్రహించి, వస్త్రాల కొరకు భారత దేశ తూర్పు తీరం, మొలక్కాన్‌కు ఎడమ భుజమన్నారు. మచిలీపట్నంలో వర్తక స్థావరాల నేర్పాటు చేసుకోవడానికీ, వర్తక సదుపాయాలకూ, గోల్కొండ సుల్తాన్ నుండి ఫర్మానాను సంపాదించారు. పశ్చిమ తీరాన సూరత్‌లో తమ వర్తక స్థావరాన్నేర్పర్చుకొన్నారు. భారతదేశ జౌళి సరకులకు ఇండోనేషియా దీవుల్లోనే కాక, ఐరోపాలో కూడా గిరాకీ ఉండొచ్చని ఊహించి, ఆ ఊహ నిజమేనని తెలుసుకొని, భారతీయ వస్త్రాలను ఐరోపాకు కూడా పంపసాగారు. పోర్చుగీస్ వారు తలచని పని, అది.

భారతదేశ సముద్ర వ్యాపారాన్ని తమ అధీనం లోనికి తెచ్చుకొన్న పోర్చుగీస్ వారి వలెనే, డచ్ వారు కూడా ప్రయత్నించారు. పోర్చుగీస్ వారిని పలు చోట్ల ఓడించి, వారి స్థావరాల నాక్రమించారు. గోవాను, ఆ తర్వాత మొలక్కాన్‌ను, నౌకా దిగ్బంధం చేశారు. 1605 లో అంబాయినాను ఆక్రమించారు. శ్రీలంక లోని దాల్చినచెక్క వర్తకం, అటుపిమ్మట మలబార్ మిరియాల వర్తకాన్నుండి పోర్చుగీస్ వారిని తప్పించారు. 1641 లో మలక్కాను ఆక్రమించారు.

BRAOU

1656 లో కొలంబోను పట్టుకొన్నారు. 1663 లో కొచ్చిన్‌ను ఆక్రమించారు. క్రొత్తగా పట్టుకొన్న ప్రాంతాల రాజులతో, పోర్చుగీసువారికి వర్తక సంబంధాలను లేకుండా చేసినారు. డచ్ వారి వర్తక పోటీ విధానాన్ని సమ్మతించ లేదు. కాని, డచ్‌వారు ఇంగ్లీషు వారి పోటీని ఎదుర్కొన లేక, క్రమేపీ తమ స్థావరాలు, వర్తక వ్యాపారాలను కోల్పోయారు. వీరి ప్రధాన ఫ్యాక్టరీలు, సూరత్, నాగపట్నం, పులికాట్, మచిలీపట్నం, హుగ్లీలలో నిర్మించబడ్డాయి.

16.5 : ఆంగ్లేయుల రాక : వారి వర్తక స్థావరాలు

తొలుత ఆంగ్ల నౌకలు కూడా, తూర్పు దీవుల వ్యాపారం మీదే శ్రద్ధ చూపినాయి. తమ వర్తకపు పెంపుదల దృష్ట్యా, చివరకు భారత తీరాలను చేరినాయి. క్రీ.శ. 1600లో ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీని స్థాపించిన తర్వాత, ఆంగ్లేయుల వర్తకం స్థిరపడింది. ఈ కంపెనీ ఆధ్వర్యంలో తూర్పు ప్రాంతాలకు అనేక నౌకా యానాలు జరిగాయి. జాన్ లాంకెస్టర్ నాయకత్వంలో మొట్టమొదటి ఆంగ్లేయ నౌక, 1602 లో ఇండోనేషియా లోని ఎకిన్ రేవు పట్టణాన్ని చేరింది. బాంటమ్‌లో వారు స్థాపించిన ఫ్యాక్టరీ, అనతి కాలం లోనే వారి తూర్పు దేశాల వ్యాపారానికి కేంద్రమైంది. వ్యాపారాన్ని విస్తరింపచేయదల్చుకొన్న ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ, తూర్పు దీవుల నుండి క్రొత్త స్థావరాలైన గుజరాత్, కోరమాండల్, బెంగాల్ రేవులపై దృష్టిని సారించింది. 1608 లో కెప్టెన్ హాకిన్స్ నాయకత్వంలో, మూడో నౌకాయానం జరిగింది. అతడు సూరత్ రేవు పట్టణాన్ని చేరి, తర్వాత మొగల్ చక్రవర్తి జహాంగీర్‌ను సందర్శించాడు. మొగల్ చక్రవర్తి నుండి వీరు, సూరత్‌లో స్థావర మేర్పాటుచేసుకోవటానికి అనుమతిని పొందినప్పటికీ, పోర్చుగీస్ వారి వ్యతిరేకత వల్ల అది రద్దైంది. ఆంగ్లేయులు పోర్చుగీస్ వారితో శత్రుత్వా నెదుర్కొన్నారు. సూరత్ వద్ద పోర్చుగీస్ వారిని నౌకా యుద్ధంలో ఓడించారు. మొగల్ చక్రవర్తుల దయను సంపాదించారు. సూరత్‌లో జహాంగీర్ చక్రవర్తి అనుమతితో, 1613 లో ఫ్యాక్టరీని నిర్మించారు. అంతకు ముందే, డచ్ వారి సహకారంతో, కోరమాండల్ తీరాన మచిలీపట్నం చేరి, 1611 లో తమ ఫ్యాక్టరీని నిర్మించుకొన్నారు. 1639 లో స్థానిక రాజు నుండి మద్రాస్‌ను సంపాదించారు.

పర్షియన్ సహకారంతో, 1622 లో ఆర్ముజ్ రేవును ఆంగ్లేయులు ఆక్రమించారు. 1633లో బెంగాల్‌లో హుగ్లీ నుండి పోర్చుగీస్ వారు మొగల్‌లచే వెడలగొట్టబడినప్పుడు, డచ్‌వారు, ఆంగ్లేయులు అక్కడ తమ స్థావరాల నేర్పర్చుకొన్నారు. తూర్పు ఇండియా దీవుల్లో డచ్ వారికున్న అధికారం, స్థాన బలిమి, వ్యాపారం, ఇండియాలో వారిని ఆంగ్లేయులతో పోటీ పడకుండా చేసినాయి. మలబార్‌లో మాత్రం డచ్ వారు మిరియాల గుత్త వ్యాపారం కోసం ప్రయత్నించారు.

క్రీ.శ. 1639 లో మద్రాస్‌ను సంపాదించిన ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ, 1665లో ఇంగ్లండ్ నుండి బొంబాయిని పొంది, 1696-99 ల మధ్య కలకత్తా కోట నిర్మాణాన్ని పూర్తి చేసికొని, దేశీయ రాజుల నుండి వర్తకంలో ఆర్థిక స్వాతంత్రాన్ని సంపాదించింది.

1687 - 89 మధ్య, సర్ జోషువా చైల్డ్ నాయకత్వాన, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్‌కు ఎదురు తిరుగ సాహసించినా, ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ చివరకు తన దృష్టిని వ్యాపారం మీద కేంద్రీకరించింది. సంపదకు, అధికారానికి, వ్యాపారమే మూలమని భావించింది.

BRAOU

18 వ శతాబ్దంలో భారతదేశ విదేశీ వ్యాపారం బాగా విస్తరించింది. ఈ విస్తరణకు ఆంగ్లేయ, డచ్ కంపెనీల కృషియే, కారణం.

16.6 : ఫ్రెంచి వారి రాక : వారి వ్యాపార స్థావరాలు

భారతదేశంలో వర్తకాన్ని చేయటానికి, ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ స్థాపితమైంది. క్రీ.శ. 1664 లో ఫ్రెంచి మంత్రి కోల్బర్ట్ స్థాపించిన ఈ కంపెనీ, సూరత్‌లో తన తొలి ఫ్యాక్టరీని స్థాపించింది. ఆ కంపెనీ అధికారుల దురాగ్రహం వల్ల, వారి కంపెనీ చాల బాధలకు లోనైంది. 1673 లో ఫ్రెంచి వారు పాండిచ్చేరిని సంపాదించారు. అప్పటి నుండి పాండిచ్చేరియే భారతదేశంలో ఫ్రెంచి రాజధాని. భారతదేశంలో అందరికంటే వెనుకగా స్థావరాలేర్పర్చుకొన్న ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ, త్వరలోనే తన వ్యాపారాన్ని అభివృద్ధి పర్చుకొన్నది. భారత భూమిలో వారు సూరత్, పాండిచ్చేరి, చందర్‌నాగూర్, కాశీంబజార్, బాలాసూర్‌లలో, వర్తక స్థావరాలను స్థాపించారు.

16.7 : ఐరోపీయ వర్తక కంపెనీలు

ఐరోపీయ వర్తక కంపెనీలు వ్యవస్థాపరమైనవి. ఇవి ఉమ్మడి సరకు (Joint Stock) సూత్ర మాధారంగా అవతరించినాయి. ఈ ఉమ్మడి సరకును చిన్న భాగాలుగా చేసి అమ్మజూపినపుడు, కానే వారి సంఖ్య హెచ్చుగా నుండటంతో, కంపెనీలకు కావలసినంత పెట్టుబడి సొమ్ము లభించింది. పెట్టుబడిదారులు తమ భాగాలను అమ్ముకోదల్చినచో, స్టాక్ ఎక్సేంజ్ (Stock Exchange) లో వాటిని కొనదలచిన వారికి అమ్ముకోవచ్చు. ఆకారణాన, కంపెనీ ఉనికికి, భద్రతకు ఏలాంటి హాని లేదు. ఆ రకంగా కంపెనీలు శాశ్వతంగా ఉండే అవకాశం హెచ్చు. కంపెనీని నడుపుటకు భాగస్తులు సంవత్సర సమావేశాల్లో డైరెక్టర్లను, కమిటీ మెంబర్లను ఎన్నుకొనేవారు. లాభాలను గడించగల్గినంత కాలం, కంపెనీ ప్రఖ్యాతికి ఎట్లాంటి భంగం వాటిల్లదు. అవసరమైన ధనానికి కార్యవర్గ సభ్యులు ఇతరులపై ఆధారపడాల్సిన పనిలేనందున, రాజులకు వారు లొంగకుండిరి. ఈ విషయంలో ఫ్రెంచి కంపెనీ పరిస్థితి, వేరు. అది ఫ్రెంచి ప్రభుత్వానిది. ఆంగ్ల, డచ్ కంపెనీలు లాభాల కొరకే పాటుపడ్డాయి.

తమ వ్యాపారాభివృద్ధి కోసం పాశ్చాత్య కంపెనీలు నిర్దిష్టమైన విధానాన్ని పాటించాయి. ఈ విధానంలో మొదటి సూత్రం, తమ స్థావరాలకు తమ శతఘ్నులే రక్షణ కల్పించాలి. శత్రు రేవులను నౌకా దిగ్బంధానికి గురిచేయడం, రెండో సూత్రం. ఆపై, శత్రు నౌకలను బందీచేసి, స్వాధీనపర్చుకోవడం.

సంవత్సరానికి ఒక మారు మూడు వేల రూపాయలను చెల్లించినచో, మొగల్ సామ్రాజ్య మంతటా, తమ వర్తక సరకులపై సుంకాలను చెల్లించాల్సిన అవసరం లేదని, మొగల్ చక్రవర్తి ఫరూక్‌సియర్ ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీకి 1717 లో ఒక ఫర్మానాను విడుదల చేశాడు. ఈ ఫర్మానాను ఆంగ్లేయ కంపెనీ తన వర్తక విధానాలకు, పునాదిగా చేసుకొంది. దీని ఫలితంగా, కంపెనీ ఉద్యోగుల్లో లంచగొండితనం ప్రబలి, యుద్ధాలకు దారితీసింది. ఆ యుద్ధాల ఫలితంగానే, ఆంగ్ల రాజ్యమేర్పడ్డది.

BRAOU

16.8 : వ్యాపార వస్తువులు

దక్షిణ అమెరికాలో వెండి గనుల త్రవ్వకమారంభమై, త్రవ్వి వెలికి తెచ్చిన వెండి ఐరోపాకు చేరడంతో, ఐరోపీయ వర్తక కంపెనీలకు ద్రవ్య లోపం లేకుండా పోయింది. ఆ కంపెనీల భారతదేశం నుండి ఐరోపాకు నేరుగా వ్యాపారాన్ని పెంచదల్చిన కోరిక నెరవేరింది. వస్త్రాలదే (Textiles) ప్రథమ స్థానం. ఆ వస్త్రాలు పలు రకాలైనవి. అవి : 1. తెల్ల మల్లు, 2. రంగు మల్లు; 3. గళ్ల గుడ్డలు; 4. గీతల గుడ్డలు ; 5. అల్లికలతో అలంకరింపబడ్డ గుడ్డలు; 6. సిల్క్ వస్త్రాలు. భారతీయ సరకులలో సుగంధ ద్రవ్యాలది, రెండో స్థానం. మూడో స్థానం నీలి మందుది. నాలుగో స్థానం సుర్రేకారం (Saltpetre)ది. ఆ తర్వాతి స్థానం బెంగాల్ ముడి పట్టుది. ఐరోపాలో భారత సరకులకు నానాటికీ గిరాకీ పెరిగి, వాటి ఎగుమతులు ఎక్కువైనాయి. భారతీయ సరకులు ఐరోపావారి అనుభవంలో చౌకగా లభ్యం కావడంతో, వాటికి గిరాకీ బాగా పెరిగింది. ఈ వ్యాపారం బాగా పెరగటానికి, ఆంగ్లేయ, డచ్ ఫ్రెంచి కంపెనీల కృషియే కారణం. పోర్చుగీస్ వారి ప్రయత్నమేమీ లేదు.

16.9 : ఎగుమతులు, దిగుమతులు

భారతదేశ తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు రోమన్ వర్తకుల కాలం నాటికే, వస్త్ర పరిశ్రమలకు, జౌళి వ్యాపారానికి వేరు సంపాదించాయి. జౌళి సరకుల ఎగుమతులు పశ్చిమ తీరాన నానాటికీ పెరగసాగినాయి. అరేబియన్ సముద్రం మీదుగా ఎగుమతయ్యే సరకుల్లో, వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, వజ్రాలు, తదితర భోగ వస్తువులు, మలబార్ టేకు కొయ్య ఉండేవి. 13, 14, 15, 16 శతాబ్దాల నాటికి, బాగా ఎక్కువైన ఎగుమతులకు బదులుగా, భారతదేశం లోనికి దిగుమతగుచుండిన వాటిలో, 1. యుద్ధాలకు ఉపయోగకరంగా ఉండే జంతువులు (ఏనుగులు, గుర్రాలు); 2. సుగంధ ద్రవ్యాలు; 3. ఓషధులు; 4. సకృత్తుగా దొరికే వస్తువులు, ఆటవస్తువులు; 5. ఇత్తడి పరిశ్రమకు పనికొచ్చే నాసి రకం లోహాలు ఎక్కువగా ఉండేవి. దక్షిణ భారతాన స్థిరపడ్డ యూదులు, తమకు ప్రత్యేకంగా కావలసిన కాగితాలు, తదితర సరకులను దిగుమతి చేసుకొన్నారు. దిగుమతుల విలువ కన్నా ఎగుమతుల విలువ ఎక్కువైనందున, భారత దేశానికొచ్చే బంగారంలో కొంత మిగిలిపోయేది. బంగారం కారణంగా, మిగిలిన ఉత్పత్తిదార్ల సాంఘిక గౌరవం పెరిగింది. ఐరోపీయ సంచారకులు, రచయితలు, భారతదేశాన్ని "ప్రపంచ బంగారాన్ని దాచే కుంటగా" వర్ణించారు. పర్షియన్ చరిత్రకారుడు వస్సఫ్ "తనకు వచ్చెడి బంగారానికి బదులుగా, భారతదేశం గడ్డి, పనికిరాని లోహపు రజను" ఎగుమతి చేస్తుందని రాశాడు. భారతదేశంలో బంగారం మిగిలిపోయేదనటానికి, బ్రోచ్‌లో దొరిగిన నాణేల కుప్పయే సాక్ష్యం. ఆ కుప్ప లోని బంగారు, వెండి నాణేలలో ఎక్కువ భాగం, ఐరోపా, ఈజిప్ట్, సిరియాల నుండి వచ్చినవే. పర్షియా అఖాతపు ప్రాంత నాణేలున్నాయి. కాని, వాటి సంఖ్య తక్కువ.

మధ్య యుగంలో మహారాష్ట్రులు విదేశాల నుండి వినియోగ వస్తువులు, భోగ వస్తువులను దిగుమతి చేసుకొన్నారు. వినియోగ వస్తువుల్లో ఆహారోత్పత్తులు, వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, మందులు, గుర్రాలు, రాగి, పాదరసం ఇత్యాది సరకులున్నాయి. భోగ వస్తువుల్లో విలువైన వస్త్రాలు, పట్టుబట్టలు, విలువైన రాళ్లు, ముత్యాలు, ఏనుగులు, మొదలైన వస్తువులు పొదిగి ఉన్నాయి. వీరి ఎగుమతుల్లో ప్రధానమైనవి గోధుమ, జొన్న, నువ్వులు, కాలికోలు, మస్లిన్ (muslins), కాయధాన్యాలు (Pulses).

BRAOU

16.10 : ముఖ్య రేవు పట్టణాలు

భారతదేశపు తీరాలు ప్రాశస్త్యమైన వ్యాపార కార్యకలాపాలతో కూడిన వివిధ రేవు పట్టణాలతో ఒప్పారుతున్నాయి. ఈ రేవు పట్టణాలను ఐదు విభాగాలుగా వర్గీకరించొచ్చు. అవి : 1. కొంకణ్ రేవులు; 2. తుళునాడు రేవులు; 3. మలబార్ రేవులు; 4. కోరమాండల్ (మాబార్) రేవులు; 5. ఆంధ్ర రేవులు.

16.10.1 : కొంకణ్ రేవులు

కొంకణ్ ప్రాంతంలో అనేక రేవు పట్టణాలున్నాయి. ఈ రేవుల ద్వారా సముద్ర వ్యాపారం, ముఖ్యంగా అరేబియా, పర్షియా దేశాలతో, కొనసాగింది. కొంకణ్ రేవులు పశ్చిమ తీరపు ఉత్తర భాగాన్నుండి, దక్షిణ భాగంలో బెస్సిన్, థాణా, చౌల్, దేభోల్, దండ-రాజపూర్, సంఘమేశ్వర్, విజయదుర్గ, బండ వరకు వ్యాపించున్నాయి. బెస్సిన్‌ను బార్బోసా సందర్శించినపుడు, అది గుజరాత్ రాజ్యానికి సంబంధించింది. బెస్సిన్ చక్కటి ఓడ రేవు. అక్కడ వివిధ దినుసు సరకుల్లో వ్యాపారం సాగేది. మలబార్ నౌకలు ఆ రేవుకు పోకలు, కొబ్బరి కాయలు, సుగంధ ద్రవ్యాలు, ఇతర వస్తువులను చేరవేస్తుండేవి. గుజరాత్‌కు చెందిన థాణా, గుజరాత్‌కు, అహ్మద్‌నగర్ రాజ్యానికి మధ్య, సరిహద్దుగా ఉండేది. చౌల్, దండ-రాజపూర్ రేవులు, అహ్మద్‌నగర్ నిజాంషాహీల ఆధ్వర్యంలో ఉండేవి. దేభోల్, సంఘమేశ్వర్, విజయదుర్గ, బండ రేవులు, బీజాపూర్ ఆదిల్‌షాహి రాజ్యానికి సంబంధించినవి. థాణా మజంబు (Majambu) అనే మరో రేవుతో కలిసి ఉండేది. బార్బోసా ఈ రెండింటిని కలిపి, థాణా-మజంబని పిలిచాడు. సాధారణంగా, మజంబును మహిం (Mahim) గా గ్రహించినప్పటికీ, దాని భౌగోళిక ఉనికిని బట్టి, అది ముంబై (Mumbai) గా పరిగణించడమైంది.

కొంకణ్ ప్రాంతంలో చౌల్ ప్రముఖ రేవు పట్టణం. డిసెంబర్ నుండి మార్చి మాసం వరకు మలబార్, ఇతర ప్రాంతాల నుండి విరివిగా సరకు నౌకలు వచ్చి, అక్కడ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరంగా కొనసాగేవి. మలబార్ నుండి నౌకలు సుగంధ ద్రవ్యాలు, పోకలు, మందులు, పాదరసం, రాగి, మైనం మొదలగు వస్తువులను తెచ్చేవి. రాగి, నాణేల ముద్రణకు అవసరం. కనక, పోర్చుగీస్ వారు కూడా మక్కా నుండి రాగిని ఇక్కడికి తెచ్చేవారు. మూర్లు డయో (Dyo) రేవు నుండి శ్రేష్ఠమైన మస్లిన్ బట్టలను తెచ్చి, వాటిని చౌల్ నుండి బహు గిరాకీ గల అరేబియా, పర్షియా రాజ్యాలకు ఎగుమతి చేసేవారు. చౌల్, ధేభోల్ రేవుల వర్తకులు డయ్యూ (Diu) రేవుకు, పెద్ద పరిమాణాల్లో నేసిన నూలు వస్త్రాలు, లినెన్ బట్టలను తీసుకెళ్లి, అక్కడ నుండి వాటిని అరేబియా, పర్షియాకు సంపేవారు. ఈ రేవు మేలి రకమైన నల్లమందును, ఎడెన్ నుండి దిగుమతి చేసుకొనేది. క్రీ.శ. 1670 లో దీన్ని శివాజి ఆక్రమించాడు. చౌల్ పట్టు బట్టలకు ప్రఖ్యాతి చెంది, వాటిని విరివిగా ఎగుమతి చేసేది.

దేభోల్ రేవు వసిష్ఠి నది ఉత్తర ముఖాన నెలకొని ఉంది. ఇది బీజాపూర్ ఆదిల్‌షాహిలకు చెందింది. మధ్య యుగంలో ఈ రేవు చక్కని వ్యాపార కార్యకలాపాలతో వర్ధిల్లింది. నికిటిన్ వ్రాతల ద్వారా క్రీ.శ. 1475 ప్రాంతంలో దేభోల్ గొప్ప వ్యాపార కేంద్రమని విదితమౌతూంది. దీనికి తూర్పు ఆఫ్రికా, అరేబియా, పర్షియా దేశాలతో వ్యాపార సంబంధాలు నెలకొన్నాయి. మక్కా, ఏడెన్, ఆర్ముజ్ నుండి అశ్వాలతో నిండిన నౌకలు ఈ రేవుకు వచ్చేవి. 1662 లో దేభోల్ శివాజి

BRAOU

అధీనం లోకి వచ్చింది. బొంబాయి లోని ఈస్టిండియా కంపెనీకి, ఈ రేవు సూరత్‌కన్నా, చౌక ధరలకు మిరియాలు, లక్కబియ్యం (Seedlac), ముతక బట్టలను అమ్మేది.

దండ-రాజపూర్ ఆనాటి మరో ప్రముఖ రేవు. సురేకారం, మిరియాలు, దాల్చినచెక్క, కాలికోలు, నూలు, అక్కడి వ్యాపార వస్తువులు. ఆంగ్లేయుల, ఫ్రెంచివారి ఫ్యాక్టరీలు అక్కడ నిర్మితమైనాయి. పర్షియా లోని బస్రాతో, ఎర్ర సముద్రంతో, దీనికి వర్తక సంబంధాలున్నాయి. కొంకణ్ ప్రాంతపు ఇంకొక మంచి రేవు, విజయదుర్గ. అక్కడ తమలపాకు చెట్లను అధికంగా పెంచేవారు. చిన్న నౌకల్లో తమలపాకులను నింపి, వివిధ ప్రాంతాలకు పంపేవారు. సంగమేశ్వర్‌లో నౌకా నిర్మాణ పరిశ్రమ ఉంది. అక్కడ తయారయ్యే నౌకలకు, ఆ రేవు పట్టణ పేరును పెట్టేవారు. ఈ నౌకలను తీర ప్రాంతపు యుద్ధాల్లో ఉపయోగించేవారు. బంద రేవు పట్టణం ద్వారా, గొప్ప పరిమాణాల్లో వస్తువులు ఎగుమతయ్యేవి. ఏడెన్, ఆర్ముజ్‌ల నుండి అనేక నౌకలు సముద్ర యానం చేస్తూ, ఆ రేవును సందర్శించాయి.

16.10.2 : తుళునాడు రేవులు

తుళునాడు ప్రాంతపు రేవులు పశ్చిమ తీరంలో గోవా నుండి మౌంట్‌డెల్లీ, వరకు, నెలకొని ఉన్నాయి. దీనిలో హోనావర్, భట్కళ్, బస్రూర్, మంగుళూర్, కుంబ్లా మొదలగు రేవులున్నాయి.

గోవాలో పలు రకాల సరకులలో గొప్ప వర్తకం జరిగేదని, బార్బోసా గుర్తించాడు. మలబార్ లోని అన్ని ప్రాంతాల నుండి వచ్చెడి సరకుల కిక్కడ గొప్ప గిరాకీ. చౌల్, దేభోల్, కుంబ్లాల నుండి సైతం, వివిధ సరకులు అక్కడికి వచ్చేవి. ప్రతి సంవత్సరం ఆర్ముజ్ నుండి ఓడలలో గుర్రాలు గోవాకు వచ్చెడివి. ఆ గుర్రాలను కొనడానికి, విజయనగరం, అహ్మద్‌నగర్, బీజాపూర్ రాజ్యాల నుండి వర్తకులు, రాజ సేవకులు వచ్చేవారు. గుర్రాలు దిగిపోయిన ఓడలను, గోవాలో కొన్న బియ్యం, చక్కెర, ఇనుము, మిరియాలు, మృగతా నుగంధ ద్రవ్యాలు, ఓషధులతో నింపి, వారి సొంత రేవులకు తీసుకొని వెళ్ళేవారు. విజయనగర రాజ్యంలో భాగంగా నున్నప్పుడే, గోవాకు ప్రాముఖ్యత ఉండింది. బీజాపూర్ రాజ్యానికి అది ప్రధాన రేవైంది. బీజాపూర్ సుల్తాన్ నుండి 1510లో గోవాను జయించిన పోర్చుగీస్ వారు, దాన్ని తమ ప్రధాన రేవుగా చేసికొని, అక్కడే తమ రాజధానిని ఏర్పర్చుకొన్నారు.

హోనావర్ రేవు విజయనగర రేవుగా పేరు పొందింది. ఇక్కడ భారీ ఎత్తున వర్తకం జరిగేది. ఈ రేవు శరావతి నది ఒడ్డున ఉంది. మలబార్ వర్తకులు టెంకాయలు, కొబ్బరి నూనె, తాటి బెల్లం, తాటి కల్లును తెచ్చి, అమ్మకాల తర్వాత, నల్ల బియ్యాన్ని కొని, తీసుకొని వెళ్లేవారు. ఈ రేవు విజయనగర నౌకా దళాధిపతి తిమోజాకు, కేంద్రంగా ఉండింది.

హోనావర్‌కు దక్షిణంగా నున్న భట్కళ్‌లో వ్యాపారం పెద్ద ఎత్తున జరిగింది. అక్కడి హిందువులు, మూర్లు, అందరూ వర్తకులే. ఆర్ముజ్ నుండి గుర్రాలను తెచ్చే ఓడల వర్తకులు, ఇక్కడ తెల్ల బియ్యం, చక్కెర చూర్ణం, ఇనుమును కొనేవారు. మలబార్ వర్తకులు తెచ్చే మిరియాలు, లవంగాలు, యాలక్కాయలను, భట్కళ్ వర్తకులు కొనేవారు. ఇక్కడ లభించే మంచి రకపు ఉసిరికాయలను, పర్షియన్ వర్తకులు పెచ్చు ధరలకు కొనేవారు. ఆర్ముజ్ నుండి వచ్చేవారు, మంచి ముత్యాలను తెచ్చేవారు. ముత్యాలకు విజయనగర రాజ్యంలో మంచి గిరాకీ ఉండేది. గోవా పోర్చుగీస్ వారి రాజధానిగా మారిన తర్వాత, భట్కళ్‌లో జరిగే వ్యాపారం, చాల వరకు గోవాకు తరలి

BRAOU

వెళ్లింది. ఇక్కడికి వచ్చే మక్కా మూర్లు, సుగంధ ద్రవ్యాలను ఎక్కువగా కొనేవారు. మలబార్ వర్తకులు కొంకాయలు, మిరియాలు, లవంగాలు యాలక్కాయలు, ఓషధులను తెచ్చి, అమ్మకాలైన తర్వాత చక్కెర, ఇనుమును కొనుక్కొని వెళ్లేవారు. భట్కళ్ రేవులో రాగి వ్యాపారం ఎక్కువ. గృహోపకరణాలకు రాగి వాడక మున్నందున, దీని కొనుగోళ్లు ఎక్కువ. దంతం, పటిక, పాదరసం, మెరుపు, ఎర్ర రంగు దొరికేవి.

దూర ప్రాంతాలైన అరేబియా, ఈజిప్ట్ దేశాలతో వర్తక సంబంధాలను కల్గిన మరో వ్యాపార కేంద్రం బస్రూర్ రేవు. మలబార్ తీరంలో రక్షణార్థం ఉంచిన తమ దండు కోసం, డచ్‌వారు బస్రూర్ నుండి బియ్యాన్ని కొని, మలబార్‌కు సరఫరా చేస్తుండేవారు. డచ్ వారు ఈ రేవు పట్టణంలో ఒక ఫ్యాక్టరీని కూడా నిర్మించారు. పోర్చుగీస్‌వారు సైతం, ఇక్కడ నుండి గోవాకు బియ్యాన్ని తెచ్చుకొనేవారు. ఆరు, లేక ఎనిమిది నౌకల నిండా వీరు బియ్యాన్ని నింపుకొని, మస్కట్‌కు తీసుకువెళ్లి, తిరుగు ప్రయాణంలో గుర్రాలు, ఖర్జూరాలు, ముత్యాలు, ఇతర వ్యాపార సరకును, అరేబియా నుండి తీసుకొచ్చేవారు. పాట్టుతోనున్న బియ్యం, పరిశుభ్రమైన బియ్యాన్ని, భారీ పరిమాణంలో బర్‌కూర్, బస్రూర్ నుండి మలబార్, ఆర్ముజ్, ఏడెన్‌లకు, ఎగుమతి చేసేవారు.

అలెగ్జాండర్ హామిల్టన్ అభిప్రాయం ప్రకారం, మంగళూరు గొప్ప వర్తక అంగడి. 17వ శతాబ్దం నాటికి అది తన ప్రాముఖ్యతను కోల్పోయినప్పటికీ, అబ్దుల్ రజాక్ దృష్టి నాకర్షించింది. అతడు దీన్ని మలనాడు (Malnadu) దేశపు వర్తక కేంద్రంగా పేర్కొవటం జరిగింది. ఏడెన్, మలబార్‌కు, ఈ రేవు నుండి ప్రధానంగా నల్ల బియ్యం, మిరియాలు, ఎగుమతయ్యేవి. సుగంధ ద్రవ్యాల వ్యాపారం ఇక్కడ బాగానే జరిగింది. కుంబ్లా రేవు నల్లబియ్యం వ్యాపారానికి ప్రసిద్ధి. అక్కడి నుండి నల్లబియ్యం మాల్దీవ్ దీవులకు, మలబార్‌కు ఎగుమతయ్యేది. ఈ విధంగా తుళునాడు ప్రాంతపు రేవు పట్టణాలు, మలబార్, మాల్దీవ్ దీవులు, అరేబియా, పర్షియా, ఏడెన్, ఆర్ముజ్, మక్కా ప్రాంతాలతో, బియ్యం, మిరియాలు, కొబ్బరినూనె, బెల్లం, చక్కెర, ఇనుము, రాగి, అశ్వాలు, ముత్యాలు, ఇత్యాది వస్తువుల్లో వ్యాపారాన్ని సల్పాయి.

BRAOU

16.10.3 : మలబార్ రేవులు

మలబార్ ప్రాంతంలో అధిక సంఖ్యలో రేవులు ఉత్తర భాగాన, మౌంట్ డెల్లీ నుండి దక్షిణాన కేప్ కామెరిన్ వరకు నెలకొని ఉన్నాయి. తుళునాడు రేవుల కన్నా, ఈ రేవుల ద్వారా భారీ ఎత్తున వర్తకం జరిగింది. ఇక్కడి ముఖ్య రేవు పట్టణం, కొచ్చిన్. దీనికి ఆఫ్రికా, బరోపా, అరేబియా, పర్షియా, శ్రీలంక, ఆగ్నేయాసియా లోని మార్కెట్లతో వ్యాపార సంబంధాలున్నాయి. తూర్పు ఆఫ్రికా తీరం లోని ప్రముఖ వర్తక కేంద్రాలు సోఫల (Sofala), మొజాంబిక్, మొంబాసా, మెగడాక్సో (Magadoxo). మలబార్ నుండి ఈ వర్తక కేంద్రాలకు వస్త్రాలు, సుగంధద్రవ్యాలు, ఓషధులు, ఇతర వస్తువులు ఎగుమతయ్యేవి. ఆఫ్రికా రేవులు మలబార్‌కు బంగారం, దంతం, తృణమణి (amber), నల్లచేవ ద్రావితో చేసిన వస్తువులు (ebony), బానిసలను, నౌకలలో పంపాయి.

కాలికట్‌కు చైనా, జావా, సింహళం, మాల్దీవ్ దీవులు, ఎమెన్ (Yemen) నుండి నౌకలు వచ్చేవి. నికోలోడికాంటీ ఈ రేవును "భారతదేశాని కంతటికీ గొప్ప వాణిజ్య స్థానంగా" పేర్కొన్నాడు. అబ్దుల్ రజాక్, ఇతర దేశాల నుండి వర్తకులు ఆర్ముజ్‌కు తరచుగా వెళ్ళినట్లే, కాలికట్‌కు వచ్చేవారని, అక్కడ వ్యాపారం విస్తారంగా కొనసాగటానికి ఒకానొక ముఖ్య కారణం అక్కడ లభించే రక్షణని

పేర్కొన్నాడు. ఈ రేవుకు చైనా నుండి అగరు, కర్పూరం, మలక్కా నుండి జాజికాయ, సుమత్రా నుండి పొడవు మిరియాలు (long pepper), లక్క, పెగు నుండి ఆముదాలు (Castor), శ్రీలంక నుండి దాల్చినచెక్క, రామేశ్వరం నుండి ముత్యాలు, కన్ననూర్ నుండి యాలక్కాయలు, లవంగాలు, ఏడెన్ నుండి నల్లమందు, దిగుమతయ్యేవి.

కన్ననూర్ మలబార్ ప్రాంతంలో మరో చెప్పుకోదగ్గ రేవు. ప్రతి సంవత్సరం ఇక్కడికి 200 నౌకలు వచ్చేవి. పర్షియా నుండి గుర్రాలు కన్ననూర్‌కు దిగుమతయ్యేవి. మలబార్ తీరంలో దూర దక్షిణంలో గల క్విలన్ రేవుకు, తూర్పున చైనా దేశంతో చక్కని వ్యాపార సంబంధాలున్నాయి. పశ్చిమ తీరపు మార్కెట్లకు వస్తువులను తీసుకొనివచ్చే చైనా వర్తకులు, క్విలన్ వద్ద బస చేసేవారు. క్విలన్‌లో మిరియాల వర్తకం బాగా జరిగేది. మలబార్ తీరం లోని మూర్లు, హిందువులు, గొప్ప వర్తకులు. వారు సొంత వ్యాపార నౌకలున్నవారు.

16.10.4 : కోరమాండల్ (మాబార్) రేవులు

తూర్పు తీరం లోని రేవుల సంఖ్య తక్కువ. పశ్చిమ తీరంతో పోల్చినపుడు, ఇక్కడ జరిగిన వ్యాపారం అంత పెద్దగా లేదు. మాబార్, లేక కోరమాండల్ ప్రాంతపు రేవులలో, కాయల్, నాగపట్టణం, మైలాపూర్, పులికాట్ ప్రముఖమైనవి. వీటికి సింహళం, పెగు, మలక్కా, సుమత్రా, చైనాల విదేశీ మార్కెట్లతో, వర్తక సంబంధాలున్నాయి. కాయల్ ముత్యాల వ్యాపారానికి వాసికెక్కింది. బార్బోసా రాతల వల్ల, మైలాపూర్, పులికాట్‌లు విజయనగర సామ్రాజ్య భాగాలుగా కనిపిస్తాయి. మలబార్ తీరం నుండి వర్తక నౌకలు ప్రతి సంవత్సరం కోరమాండల్‌కు వచ్చి, బియ్యాన్ని తీసుకొని వెళ్లేవి. ఈ ప్రాంతపు ఉత్తర భాగంలో ఉన్న పులికాట్, ప్రసిద్ధ వర్తక స్థానం. పెగూ నుండి పెద్ద మొత్తాల్లో కెంపులు, కస్తూరి ఇక్కడికి ఎగుమతయ్యాయి. పులికాట్, పెద్ద మొత్తాల్లో ప్రింటెడ్ నూలు వస్త్రాలను ఉత్పత్తి చేసింది. వీటిని మలక్కా, పెగూ, సుమత్రా, మలబార్, గుజరాత్‌లకు ఎగుమతి చేసేది.

16.10.5 : ఆంధ్ర రేవులు

ఆంధ్ర ప్రాంతపు రేవుల్లో, మోటుపల్లి, మచిలీపట్నం మాత్రమే ముఖ్యమైన రేవులు. క్రీ.శ. 1244 లో కాకతీయ రాజైన గణపతిదేవుడు, క్రీ.శ. 1358 లో రెడ్డి రాజైన అనపోతా రెడ్డి, మోటుపల్లి శాసనాలను జారీ చేసి, విదేశీ వ్యాపారులకు సరసమైన సుంకాలను విధిస్తూ, వారి ప్రాణాలకు, ఆస్తులకు రక్షణను కల్పించారు. మోటుపల్లి రేవు నుండి ఇతర దేశాలకు ముత్యాలు, శ్రీగంధం, దంతం, లోహం, రవ సెల్లాలు, కంబళ్లు, సుగంధద్రవ్యాలు ఎగుమతయ్యాయి. గాజు, చీనా, కర్పూరం, పట్టుబట్టలు, అశ్వాలు, ఆ రేవు పట్టణపు దిగుమతులు. మార్కోపోలో మోటుపల్లిని సందర్శించి, ఆంధ్ర దేశంలో తయారయ్యే రవ సెల్లాలు చాల అందమైనవని, సన్నగా ఉండేవని పొగిడాడు. అతడు మచిలీపట్నం గొప్ప వర్తక కేంద్రం. కుతుబ్‌షాహి సుల్తాన్‌ల ప్రోత్సాహంతో, మచిలీపట్నం పశ్చిమ తీరాన విదేశీ వ్యాపారంలో అద్వితీయమైన పాత్రను నిర్వహించింది. ఇక్కడి నుండి నౌకలు [illegible] సముద్రం, అరేబియా, పర్షియా అఖాతపు రేవులకు నేరుగా వెళ్తుండేవి. కుతుబ్‌షాహి సుల్తాన్‌ల [illegible]ణంలో, నేరుగా దేశం నుండి కొందరు వర్తకులు, సాహసికులు, మచిలీపట్టణానికి వలస వెళ్లి, వ్యాపారాన్ని చేశారు. మచిలీపట్నం అత్యంత శ్రేష్ఠమైన, అందమైన నూలు వస్త్రాలను ఉత్పత్తి చేసేది. [illegible]వారు, ఆంగ్లేయులు అక్కడ తమ ఫ్యాక్టరీలను నిర్మించుకొన్నారు. ఈ రేవు పట్టణం ద్వారా

BRAOU

ఎక్కువ మొత్తాల్లో నూలు వస్త్రాలు ఐరోపా దేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. ఈ రేవు పట్టణం వజ్రాల, రత్నాల, ముత్యాల వ్యాపారాని క్కూడా, ఖ్యాతి గాంచింది.

16.10.6 : భారతీయ వర్తకులు

సముద్రాలపై వర్తకం కొరకు ప్రయాణించే హిందువుల్లో మూడు రకాల వారుండిరి. 1. వర్తక ప్రముఖులు. వీరి వెంట, వారి సొంత బలగాల వారుండేవారు. 2. వర్తక ప్రముఖుల గుమస్తాలు. ఒక వర్తకుడే మరొక వర్తకుని ప్రతినిధిగ వ్యవహరిస్తూ, అతని వ్యాపారాన్ని నడిపేవాడు. 3. ఎవరి బేళ్లను వారే తీసుకొని వెళ్లు, చిన్న వర్తకులు. ఓడలో వీరి సంఖ్యయే ఎక్కువ. ఈ చిన్న వర్తకులు వర్తక ప్రముఖుల ముందు మరింత చిన్నగ వ్యవహరించేవారు. సముద్ర వ్యాపారంలో అన్ని విషయాలలో సహకార మెక్కువ. స్నేహ భావ మెక్కువ. ఈ వ్యాపారస్థులలో పలుకుబడి, నైపుణ్యం కలిగినవారే, హెచ్చు మంది. హిందూ మహాసముద్రం మీద నడిచే వ్యాపారుల ఓడలలో చాల భాగం భారతీయులవే. ఈ పరిస్థితి 15, 16 శతాబ్దాల వరకు నడిచింది. పోర్చుగీస్ వారి రాకతో, పరిస్థితి మారింది. ఆ తర్వాత డచ్ వారు, ఆంగ్లేయులు, ఫ్రెంచి వారు రావడంతో, పరిస్థితులు పూర్తిగా మారి, క్రొత్త రూపు ఏర్పడింది.

16.11 : పశ్చిమాసియా రాజ్యాలతో భారతదేశపు వర్తకం

పర్షియా అఖాతపు వర్తకంతో, ఆర్ముజ్‌కు, మలక్కాకుండినంత ప్రాముఖ్యతొచ్చింది. భారతదేశపు పశ్చిమ రేవుల నుండి నూలు వస్త్రాలు, చక్కెర, మిరియాలు, ఇతర సుగంధ ద్రవ్యాలతో ఓడలు, ఆర్ముజ్‌కు చేరేవి. పర్షియా ప్రాంతం నుండి నాణేలుగా చేసిన వెండి (coined silver), అశ్వాలు, ముత్యాలు, పట్టు వస్త్రాలు మొదలైన వస్తువులు, భారతదేశానికి ఎగుమతయ్యేవి. ఎర్ర సముద్ర ప్రాంతంలో అరేబియా రాజ్యానికి ఏడెన్, మోచ, జిద్దా అనే ప్రముఖ రేవు పట్టణాలున్నాయి. భారతీయ వస్తువులైన నూలు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, ఇతర వస్తువులు, ఆరేవులకు ఎగుమతి చేయబడ్డాయి. అరేబియా వరకొచ్చిన భారతీయ వస్తువులను, ఇటలీ వర్తకులు సూయజ్, కైరోల ద్వారా అలెగ్జాండ్రియాకు, అన్య పశ్చిమ ఐరోపా దేశాలకు, తీసుకొని వెళ్లేవారు. లిస్బన్ నుండి ఓడలు, లోహాలు, భోగ వస్తువులు, నాణేల రూపంలో నున్న వెండిని తీసుకొని, కొచ్చిన్‌కు, కొన్ని సందర్భాల్లో గోవాను సందర్శించేవి. ఆ ఓడలు తిరుగు ప్రయాణంలో, గోవా, మలబార్ ప్రాంతాల నుండి, మిరియాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, ఇతర వస్తువులను మోసుకొని వెళ్లేవి.

16.12 : తూర్పు ఆఫ్రికాతో భారతీయ వ్యాపారం

తూర్పు ఆఫ్రికాతో భారతీయ వర్తకం అత్యంత లాభసాటిది. సోఫల, మొజాంబిక్, మొంబాసా మొదలైనవి, తూర్పు ఆఫ్రికా తీరపు కొన్ని ఓడ రేవులు. మలబార్ నుండి ఈ వ్యాపార కేం వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, ఇతర వ్యాపార సరకులు, ఎగుమతయ్యాయి. ఆఫ్రి బంగారం, దంతం, బానిసలను మలబార్‌కు పంపాయి. బార్బోసా, కాంబే నుండి ఓడలు రేవు మక్డిషుకు, వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వచ్చి, తిరిగి వెళ్లేటప్పుడు, ఓడల నిండా దంతంతో వెళ్లేవని తెలిపాడు.

BRAOU

16.13 : ఆగ్నేయాసియా రాజ్యాలతో భారతదేశపు వ్యాపారం

ప్రాచీన కాలం నుండి భారతదేశానికి తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాలతో వర్తక సంబంధాలు స్థాపితమై ఉన్నాయి. చైనా వారి జంక్ రకపు నౌకలు భారత తీరాలకు రావడంతో, భారత సరకుల గిరాకీ పెరిగింది. చైనాలో భోగ వస్తువులకే కాక, సుగంధద్రవ్యాల క్కూడా, పెద్ద గిరాకీ ఉండేది. చైనాకు వెళ్లే నౌకలలో అధిక భాగాన్ని, మిరియాలు, పిప్పళ్లు, లవంగాలు, యాలక్కాయల బస్తాలే ఆక్రమించాయి. చైనాలో నూలు వస్త్రాలకు గిరాకీ బాగానే ఉండినందున, బెంగాల్, కోరమాండల్, గుజరాత్ తీరాల నుండి వస్త్రాలను అక్కడికి తీసుకువెళ్తుండేవారు. చైనా దేశం నుండి తరచుగా నౌకలు పింగాణీ, పట్టు, శాటిన్లు, జాజికాయలు, లవంగాలు, బంగారం, క్విలన్‌లకు వచ్చాయి. ఆగ్నేయాసియా రాజ్యాల్లో మలక్కా రేవు బహు గణుతి కెక్కింది. జావా, సుమత్రా, మొలక్కాస్, బందీ, బోర్నియో, సెలెబెస్ (Celebes), ఇతర వ్యాపార కేంద్రాలు. ఈ ప్రాంతాలకు ముఖ్యంగా, భారతీయ వస్త్రాలు, ఇతర వస్తువులు ఎగుమతయ్యాయి. భారతదేశం, మలక్కా నుండి పింగాణీ వస్తువులు, కర్పూరం, సుగంధ పరిమళాలను; జావా, సుమత్రాల నుండి మిరియాలు, బంగారం; బోర్నియో, సెలెబెస్‌ల నుండి బంగారాన్ని దిగుమతి చేసుకొంది.

16.14 : ఐరోపా దేశాలతో భారతీయ వర్తకం

ఆటోమన్ తురుష్కుల విజయాలు, పోర్చుగీస్ వారి సముద్ర మార్గాల అన్వేషణకు కారణమైనాయి. పోర్చుగీస్‌వారు భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టి, త్వరలోనే సముద్రాధిపత్యాన్ని పొందారు. కొచ్చిన్ ద్వారా మిరియాల వ్యాపారాన్ని, కొలంబో నుండి దాల్చినచెక్క వ్యాపారాన్ని వీరు కొనసాగించారు. 1511 లో మలక్కాను పోర్చుగీస్ వారు ఆక్రమించటంతో, భారతీయ ఓడలు అక్కడికి వెళ్ళటం తగ్గింది. పర్షియన్ అఖాతపు వ్యాపారం వీరికందకుండా పోవడంతో, వీరి దృష్టి ఎర్ర సముద్రపు రేవులపై మళ్ళింది. వీరి సుగంధ ద్రవ్యాల వ్యాపారం మామూలుగా సాగింది. పోర్చుగీస్ వారి పెత్తనం మొదట్లో బాధాకరంగా ఉన్నమాట నిజం. అయితే, వారి వల్ల భారతీయ వ్యాపారం పడిపోలేదు. మార్గాలు మారినాయి. హిందూ వర్తకులు పోర్చుగీస్‌వారు సహకరించుకొన్నారు.

పోర్చుగీస్ వారిపై అసూయ, ద్వేషాలతో వెన్నాడుతూ డచ్‌వారు, ఆంగ్లేయులు, భారతదేశమొచ్చి, తమ తమ స్థావరాల నేర్పాటు చేసుకొన్నారు. ఇండోనేషియా దీవుల్లో, ఐరోపాలో కూడా భారతీయ వస్త్రాలకు గిరాకీ ఉందని తెలుసుకొన్నారు, డచ్ వారు. వీరు భారత దేశంతో వర్తక మంతా సుగంధ ద్వీపాల కోసం చేశారు. ఆంగ్లేయులు మొదట్లో తూర్పు దీవుల వ్యాపారంపై ఆసక్తిని కనపర్చినప్పటికీ, తర్వాత భారతదేశ వస్త్రాలకు ఆగ్నేయాసిలో మంచి గిరాకీ ఉందని భావించి, వారి వ్యాపార కార్యక్రమాలను తదనుగుణంగా రూపొందించుకొన్నారు. భారతదేశంతో వ్యాపారం కోసం ఫ్రెంచి వారొచ్చారు. ఆంగ్ల-ఫ్రెంచి వైరాలు, యుద్ధాలకు, క్రొత్త రాజ్యాల అవతరణకు, కారణమైనాయి. ఐరోపావారు బంగారాన్నిచ్చి, భారతీయ వస్తువులను కొనుక్కొనేవారు.

16.15 : భారత వ్యాపారులు : వృద్ధి, క్షీణతలు

మధ్య యుగ ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయువారికి సరైన గణాంకాలు లభించవని, అందరికీ తెలిసిన విషయమే. వర్తక సరకుల సంచయం, వ్యాపారంలో వర్తకుల పాత్రలను తెలుపు ప్రకటనలను

BRAOU

చూచినప్పుడు, 16వ శతాబ్దంలో హిందూ మహాసముద్రంపై జరిగే వ్యాపారంలో, భారతీయ వర్తకుల పెట్టుబడులే ఎక్కువని తెలుస్తుంది. 18వ శతాబ్దంలో హిందూ మహా సముద్రం మీద వ్యాపారంలో భారతీయ ఓడలు తగ్గిపోయాయి. ఐరోపీయుల ఓడలు పెరిగి, ఐరోపాతో వ్యాపారం పెరిగింది. భారతీయ ఓడలలో ఎక్కువ భాగం ముస్లింలవి. వర్తక పెట్టుబడిదారులు ఎక్కువగా హిందువులు. ఈ వ్యాపారంలో పోర్చుగీస్ వారు, ఆపై డచ్‌వారు, ఆంగ్లేయులు ప్రవేశించడంతో, భారతీయ ఓడలు వెళ్లు రేవుల పరిస్థితులు మారిపోయి, భారతదేశ రేవులు, వాటి పరిసర ప్రాంతాల వృద్ధి, క్షీణతలు తీవ్రంగా మారాయి. ఈ పరిస్థితికి, ఆచారంగా వస్తున్న ఉత్పత్తులే కారణం. పోర్చుగీస్ వారి Estates de India, Dutch East India Company, English East India Company ల వ్యవహార పత్రాల (Records) నుండి, ఆకాలపు వ్యాపార పరిస్థితులను గ్రహించొచ్చు. ఈ పత్రాల లోని తీర్మానాలు, ఆ కంపెనీల వారి దృక్పథాన్ని తెలుపుతాయి. ఐరోపీయుల వ్యాపారం వారి కంపెనీల పెత్తనంలో జరిగినందున, వారి పెట్టుబడికి లోటు లేకుండెను. హిందూ మహాసముద్రంపై జరిగిన వ్యాపారంలో, భారతీయ వర్తకులదే ఎక్కువ పెట్టుబడి. ఈ వ్యాపారం క్షీణించి, భారతీయ ఓడల సంఖ్య తగ్గిపోయింది. ఐరోపీయుల ఓడల సంఖ్య పెరిగింది.

16.16 : ఆర్థిక వ్యవస్థపై సముద్ర వ్యాపార ప్రభావం

మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో సముద్ర వర్తకం ముమ్మరంగా సాగింది. రాకపోక సౌకర్యాలు పూర్వం కంటే ఎక్కువ అభివృద్ధి చెందాయి. విదేశీ వ్యాపారం పల్ల, అనేక రేవు పట్టణాలు వెలిశాయి, పర్ధిల్లాయి. భారతదేశానికి అన్య దేశాలతో వ్యాపార సంబంధాలే కాక, సాంస్కృతిక సంబంధాలు కూడా, అభివృద్ధి చందాయి. పోర్చుగీస్ వారు, సాంస్కృతిక సంబంధాలు కూడా, అభివృద్ధి చెందాయి. పోర్చుగీస్ వారు, డచ్ వారు, ఇంగ్లీష్, ఫ్రెంచి వారు ఇండియాకు వర్తకం కోసం రావడంతో, క్రొత్త పద్ధతులు ఆరంభమైనాయి. భారత ఎగుమతులు, దిగుమతులకన్నా హెచ్చు. కనుక, బంగారం దిగుమతి పొతుండేది. శ్రామికుల వేతనాలు పెరిగే అవకాశ మేర్పడింది. ప్రజల జీవన ప్రమాణ స్థాయి, ద్రవ్య సంపాదన, పెరగసాగాయి. ఐరోపాలో భారతీయ వస్తువులకు గల గిరాకీ, ఆయా పరిశ్రమలను అద్వితీయంగా అభివృద్ధి పర్చాయి.

16.17 : సంగ్రహంగా

రోమన్‌ల కాలం నాటికే, భారత పశ్చిమ, తూర్పు తీరాలు విదేశీ వర్తక, వ్యాపారాలకు ప్రసిద్ధి నొందాయి. వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, వజ్రాలు, టేకు కొయ్య ఎగుమతులు ఎక్కువగా ఉన్నాయి. యుద్ధాలకు ఉపయోగపడే జంతువులు (గుర్రాలు, ఏనుగులు), సుగంధ ద్రవ్యాలు, ఓషధులు, ఆట వస్తువులు, లోహాలు దిగుమతగుచుండేవి. మధ్య యుగపు తొలి శతాబ్దాలలో ఈ వ్యాపారం ఇండోనేషియా, చైనాలతో, పర్షియా అఖాతపు రేవులతో, తూర్పు ఆఫ్రికా రేవులతో జరిగింది. ఈ విదేశీ వ్యాపార మంతా అరబ్బులు, ఇతర ముస్లింల చేతులలో ఉండేది. వారి తర్వాత పోర్చుగీస్, డచ్, ఆంగ్లేయుల రాకతో, అరబ్బుల పతన మారంభమైంది. పాశ్చాత్య కంపెనీల పోటీలో, విదేశీ వ్యాపారం బాగా వృద్ధి చెందింది. ద్రవ్య సంపాదన, జీవన ప్రమాణాలు పెరిగాయి.

BRAOU

16.18 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయుండి.

1. దక్కన్, దక్షిణ భారత దేశాల్లోకి ఐరోపీయుల రాక, వారి వర్తక స్థావరాల స్థాపనను పరిశీలించండి.

2. భారత పశ్చిమ, తూర్పు తీరాల రేవు పట్టణాలను, వాటి ద్వారా జరిగిన ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయుండి

1. అరబ్బుల వ్యాపారాధిక్యతను వివరించండి.

2. పశ్చిమాసియా, తూర్పు ఆఫ్రికా, ఆగ్నేయాసియా, ఐరోపా దేశాలతో, భారతీయ వర్తకాన్ని సమీక్షించండి.

3. భారత వ్యాపారుల వృద్ధి, క్షీణతలు, ఆర్థిక వ్యవస్థపై సముద్ర వ్యాపార ప్రభావాన్ని విశ్లేషించండి.

BRAOU

16.19 : ఉపయుక్త గ్రంథాలు

Chitnis K.N., : **Socio-Economic History of Medieval India.**

Mahalingam T.V., : **Administration and Social Life under Vijayanagara, Vol. II.**

Tapan Raychaudhuri & Irfan Habib (ed) : **The Cambridge Economic History of India : Vol. I - (1200 - 1750)**

Nilakanta Sastry K.A., : **A History of South India**

Venkataramanayya N., : **Studies in the History of the Third Dynasty of Vijayanagara**

రచయిత : ఆచార్య పి. శ్రీరామశర్మ

BRAOU

ఖండం-V : మొగల్‌లు : సమాజం, ఆర్థిక వ్యవస్థ

ఈ ఖండంలో 17, 18, 19, 20, 21, 22వ భాగాలున్నాయి. 17వ భాగంలో మొగల్‌ల కాలంలో కులీనుల (nobility) పాత్ర, హోదాను చర్చించడం జరిగింది. 18వ భాగంలో మొగల్‌ల నాటి ఆర్థిక వ్యవస్థ, వ్యాపారయిక సంబంధాలు, ఆదాయ విధానం పరిశీలించబడినాయి. 19వ భాగంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం వివరించబడినాయి. 20వ భాగంలో నాటి నగరీకరణ, పట్టణాలు, మహా నగరాల్లో నెలకొన్న సామాజికార్థిక వ్యవస్థను వర్ణించడం జరిగింది. 21 వ భాగంలో మొగల్‌ల కాలం నాటి దేశీయ, విదేశీయ వ్యాపారం, ప్రత్యేకించి ఇండియాతో జరిగిన ఐరోపీయ వ్యాపార స్వభావం, విస్తృతి, వస్తు స్వరూపం, విపులంగా చర్చించబడినాయి. చివరదైన 22వ భాగంలో హిందూ సమాజం, సాహిత్యం, వాస్తు కళలపై ఇస్లాం ప్రభావం ఏ విధంగా ప్రసరించిందో, విశ్లేషించడమైంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ ఆరు భాగాల్లో కలిపి, మొగల్ సమాజం, ఆర్థిక వ్యవస్థ వివిధాంశాలను సమగ్రంగా అధ్యయనం చేయడం జరిగింది.

BRAOU

BRAOU

భాగం-17 : మొగల్ ల కాలంలో కులీనుల హోదా, పాత్ర

విషయక్రమం

17.0 : లక్ష్యాలు

17.1 : పరిచయం

17.2 : ప్రత్యేక అధికారాలు గల వర్గం

17.3 : కులీనులు : కానుకలు

17.4 : కులీనులు : ఆర్థిక రంగం

17.5 : జమిందార్లు

17.6 : సంగ్రహంగా

17.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

17.8 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

17.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, మొగల్ ల కాలంలో కులీనులంటే ప్రత్యేక అధికారాలు గల ఒక శ్రేణి అని, చక్రవర్తికి కానుకల నిచ్చేవారని, ఆర్థిక రంగంలో వారికి ప్రత్యేక పాత్ర ఉందని, వీరిలో జమిందార్లు ఒక వర్గమని, తెలుసుకోగలగాలి. ప్రత్యేకించి, నాటి రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో, వీరు నిర్వహించిన పాత్ర, పొందిన హోదాను గ్రహించగల్గాలి.

17.1 : పరిచయం

కులీనులు విలాసవంతమైన జీతాన్ని గడిపేవారు. వీరు భూస్వామ్య సంపన్నులైనప్పటికి, వీరి అధికారాలు వంశపారంపర్యంగా ఉండేవి కావు. ప్రభుత్వానికి తమ సేవల నందిస్తూ, ఉద్యోగంలో ముందుకు పురోగమించేవారు. వీరు ఎంత ఆర్జించినా, ఆస్తిపాస్తులన్నీ చివరకు ప్రభుత్వానికి, చక్రవర్తికి చెందవలసిందే. సంప్రదాయపరంగా వీరు చక్రవర్తికి కానుకలను సమర్పించేవారు. అతడు పుట్టిన రోజున సంతోషపర్చేవారు. ఈ కానుకలు ఒక రకమైన పెట్టుబడి వంటివే. వీటి వల్ల పదోన్నతి కల్గేది, లేదా చక్రవర్తి జాగీర్లను ప్రదానం చేసేవాడు.

కులీనులు భూస్వాములు మాత్రమే కాదు. వీరి జాగీర్లు ఒకరి నుండి మరొకరికి మార్చబడేవి. వారు కోశాగారం నుండి వేతనాన్ని పుచ్చుకొన్నప్పటికి, వారికి వేరే వేతనం ముట్టేది. అందుచేత, వారు వ్యాపార రంగంలో పెట్టుబడి పెట్టేవారు. దేశంలో ఆంతరంగికంగా వ్యాపారం చేసేవారు.

కులీనుల్లో ఒక ప్రత్యేక వర్గం జమీందార్లు, అంటే, పెద్ద భూస్వాములు. వారికి భూమిని అమ్మే హక్కు, శిస్తును చెల్లించే కర్తవ్యాలుండేవి.

17.2 : ప్రత్యేక అధికారాలు గల వర్గం

కులీనులంటే ప్రత్యేక అధికారాలు గల ఒక శ్రేణి. వీరిని సంపన్నులని, సంస్థానాధీశ్వరులని తెలుగు లోను, అమీర్లని, జాగీరుదార్లని మొగల్ రాజ భాషల్లో పిలిచేవారు. వీరిలో వీరికి స్వల్ప భేదాలున్నప్పటికీ, మొత్తం మీద వీరందరిని కులీనులని తెలుగులోను, నోబుల్స(Nobles)ని ఆంగ్లం లోను అనొచ్చు.

వీరు విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. వీరి కొలువులు కూడ ఎంతో వైభవంగా ఉండేవి. వసూలైన భూమి శిస్తులతో, సిరిసంపదలతో వారి సమకాలికులైన ఐరోపా కులీనులనే మరపిం చేవారు. ఐరోపా కులీనులు వంశపారంపర్యంగా ఉంటే, వీరిలో క్రొత్తవారు వస్తుంటే, పాతవారు తెరమరుగౌతుండేవారు.

వీరు భూస్వామ్య సంపన్నులైనప్పటికీ, అధికారాలు వంశపారంపర్యంగా ఉండేవి కావు. ఉత్తమ శ్రేణికి చెందినట్టుగా మాత్రమే కనబడేవారు. నిజానికి అగ్రశ్రేణి కులాల నుండి వారు రాకపోయిన ప్పటికీ, స్వయంకృషి వల్ల, ఉన్నతమైన పదవులను, గౌరవాలను పొందేవారు. ఇస్లాం మతానిక్కూడ వీరిని వంశపారంపర్యంగా అంగీకరించాలని లేదు. వంశపారంపర్యంగా ఒకే కుటుంబంలో సంపన్నత్వం వెలయడం ఇస్లాం అంగీకరించదు. వీరి సిరిసంపదలు జీవించినంత వరకే. మరణించగానే వారి సంస్థా నాలను చక్రవర్తి స్వాధీనపర్చుకొనేవాడు. బాబర్ కాలంలో అటువంటి సంపన్నులను బేగ్ (Begs) లని, ఆ తర్వాత అమీర్ల (amirs) ని పిల్చేవారు. వీరు అత్యంత మేధావులు, ప్రతిభావంతులు. అందుచేతనే, వారి ప్రతిభను గుర్తించి, చక్రవర్తి, లేదా ప్రభుత్వం, వారిని అధికార్లుగా నియమించేవారు. మరి కొందరిని 'పరవేణు'లని (Parvens) పిల్చేవారు. వారు ఒక రకమైన సాహసికులు. చక్రవర్తి ఉన్నతమైన పదవులు, బిరుదులనిచ్చేవాడు. వారు కూడ పొదుపును విడిచి, సంపన్నమైన జీవితాన్ని గడపడానికి ఉత్సాహపడేవారు. వారికి మొగల్ కొలువులో అత్యంతాదరణ ఉండేది. ఒమరహా (Omrahas) తెగవారు విదేశాల నుండి వచ్చి, చక్రవర్తి కొలువులో ప్రవేశించడానికి కష్టపడేవారని బెర్నియర్ (Bernier) రాసాడు. బాబర్ కాలంలో టార్టార్లు (Tartars) సమర్ఖండ్ నుండి వచ్చి, తమ ప్రతిభ వల్ల రాజ కొలువులో ప్రవేశించేవారు. శక్తిసామర్థ్యాలుంటే, ఎవరైనా అధికారులుగా వచ్చేవారు. విదేశాల నుండి వచ్చే యోధులు, పండితులు కూడ, వీరి సిరిసంపదలు, విలాస జీవితాన్ని చూచి ఆశ్చర్యపడేవారు. వీరిని అదృష్టజాతకులనే వారు. అలా ఒక ప్రత్యేక బాణీలో ఉన్న ఈ సంపన్నులలో కూడ, కొన్ని వర్గాలుండేవి. వారిలో టర్క్, టార్టార్, పెర్షియన్ వంటి ముస్లింలేగాక, ఇండియన్ ముస్లింలు, హిందువులు, ఐరోపావారుండేవారు. వారికి బిరుదులు కూడ ఉండేవి. అటువంటి వారిలో ముఖ్యమైన వారు, ఫ్రాన్సిస్ ఖాన్ (Francis Khan), ఫ్రాంగీ ఖాన్ (Frangikhan). జహంగీర్ విలియమ్ హాకిన్స్ (William Hawkins) పై మంచి అభిప్రాయముండి, అమీర్‌గా చేద్దామని తలచి, పూర్తి పేరు పిలవలేక, అతనిని 'ఇంగ్లీఖాన్' అని పిలిచేవాడని, పర్చాస్ (Purchas) అనే విదేశీ యాత్రికుడు రాసాడు. ఫ్రెంచి జనరల్ బుస్సీ (Bussy) కి సైపుద్దౌలా (Saif-ud- daulah) (Sword of State) అని, ఉమాదత్ ఉల్‌ముల్క్ (Umadat-ul-Mulk) (Pillars of Kingdom) అనే బిరుదులుండేవి.

BRAOU

విదేశీ అమీర్లలో చాలా రకాలుండేవారు. అందులో ముఖ్యమైన వారు రెండు రకాలు: 1. తురానీ (Turani); 2. ఇరానీ (Irani). వీరిలో మొదటి రకం ఆక్సస్ (Oxus) నదికి ఉత్తరం వైపు, రెండో రకం దక్షిణానికి ఇవతలి వైపు నివసించేవారు. మొదటివారు మొగల్ల పూర్వీకులు, సున్నీలు కాబట్టి, వారికి ప్రత్యేక మర్యాదలుండేవి. అటు సైన్యం లోను, ఇటు ప్రభుత్వం లోను పరపతి ఉండేది. రెండో రకం తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ, సాధించిన విజయాలతో ఢిల్లీ చక్రవర్తిని ఆకర్షించేవారు. కొంత మంది షియా మతానికి కూడ చెందేవారు. వారు కొన్ని రాజకీయ ఒత్తిడులవల్ల స్వగృహాలను వదిలి, హిందూ దేశానికి వచ్చేవారు. హుమయూన్ సింహాసనాన్నధిష్ఠించడానికి సహాయం చేసిన ఎందరో పారశీకులకు ఉన్నత పదవులను కల్పించాడు. అయినప్పటికీ, వారు మిగతా తెగలతో కలిసేవారు కాదు. మతాలలో తేడాలుండడం వల్ల, వారిలో వారికి తీవ్రమైన కోపం, పగ ఉండేది.

మూడో రకం అమీర్లు, ఆఫ్గన్లు (Afghans). వీరు సింధూ నదికి తూర్పు నుండి పశ్చిమవైపు కాబూల్, ఖాందహార్ నుండి వచ్చి, ఉద్యోగాలలో ఉన్నతమైన శ్రేణులను పొందేవారు. కాని, వారు పౌర జీవనానికి దూరంగా ఉండేవారు. నాల్గవ రకం, హిందువులకు, ముస్లింలకు భారతదేశంలో జన్మించినవారు. పిదప రకం, విదేశాల నుండి వలస వచ్చిన వారి సంతతి. బార్హా (Barha) నుండి సయ్యద్ పూర్వీకులు ఇలా వచ్చినవారే. వారికి విదేశీ వ్యామోహం ఉండేది కాదు. ఆరో రకం వారు హిందువులతో కలిసి, ఉమ్మడిగా పోరాడేవారు. అటువంటివారు రాజపుత్రులు, హిందువులలో పెద్ద భూస్వాములు. వారు మొగలుల లోని కులీనులతో సులభంగా కలిసిపోయేవారు. ఇరానీ, తురానీ కులీనులు ఇటువంటివారే.

మొగల్ అమీర్లకు ఒక సాంప్రదాయముండేది. వారు ప్రభుత్వానికి సేవల నందిస్తూ, ఉద్యోగ రీత్యా ముందుకు పురోగమించేవారు. చక్రవర్తి శరీరంలో గుండెకాయ అయితే, వీరు అంగాల వంటివారని, షానవాజ్ఖాన్ (Shah Nawaz Khan) అన్నాడు. చక్రవర్తి శాసనాలను అమలుపర్చడానికి, ఒక సాధనం వలె పనిచేసేవారు. అతని అనుగ్రహాన్ని పొందాలని ప్రయత్నించేవారు. ప్రభుత్వానికి కత్తి, రాజ్యానికి స్తంభాలవంటివారని, నవాజ్ఖాన్ అన్నాడు. వారు భూస్వాములైనప్పటికీ, సివిల్, మిలిటరీ భూములను కలిపి, ఉద్యోగ రీత్యా అనుభవించేవారు. ఫ్రాన్స్లో నెపోలియన్ కాలం నాటి మార్షల్స్ (Marshals) తో వీరిని పోల్చవచ్చని, కీనే (Keene) అన్నాడు. వీరి వలుకుబడి కూడ, రాజ కొలువులో పదవి, హోదాల బట్టి ఉండేది.

అటువంటి సంపన్నులలో అత్యంత శక్తివంతమైన వారు తైమూరిడ్స్ (Taimurides). వీరు హుమయూన్, అక్బర్తోబాటు భారతదేశానికి వచ్చారు. వారు చిన్న రాజులు. వారిని మీర్జా (Mirzas) లని అనేవారు. వారు ఎంత ముఖ్యమైనవారంటే, మైనార్టీ తీరకపోయినప్పటికి, కులీనులుగా నియమింపబడేవారు. అక్బర్ కొలువులో ఇలాగే మహమ్మద్ హుసేన్ మీర్జా, ఇబ్రహీం మీర్జా, హుసేన్ మీర్జా, అఖిల్ మీర్జా ఉండేవారు. భూస్వామ్య పద్ధతిపై ఉన్నతమైన పదవులను పొందారు. ఒక్కోసారి గర్వంతో పరిపాలిస్తున్న చక్రవర్తినే ఎదిరించేవారు. కేంద్రపాలిత ప్రభుత్వమంటే వీరికి ఇష్టం ఉండేది కాదు. ఉదాహరణకు, మీర్జా సరాపుద్దీన్, మీర్జీ నులైమాన్, షామీర్జా, మీర్జా ఇబ్రహీం హుసేన్, మీర్జా మహమ్మద్ హుసేన్, మీర్జా ఉలాబెన్, మీర్జా మహమ్మద్ హకీం, వీరంతా చక్రవర్తి పాలన ఢిల్లీకి మాత్రమే పరిమితమై ఉండాలని, వారు జాగీరుదార్లుగా తిరుగులేని అధికార్లుగా ఉండాలని కోరేవారు. వారికి భూస్వామ్య మంటే ఇష్టం. అందుచేత, చక్రవర్తికే వీరి నుండి స్వేచ్ఛ ఉండేది కాదు. వీరివురి మధ్య సామరస్యం ఉండేది కాదు.

BRAOU

అయినప్పటికీ, ప్రతి సంపన్నుడు ఒక సైనిక అధికారే. అందరి కంటె చిన్న అధికారి, 20 మంది సైనికులపై ఉంటే, 500 , అంతకంటె ఎక్కువ మంది సైనికులు, గుర్రపు రౌతులపై అధికార్లు కూడా ఉండేవారు. అటువంటి వారిని జాట్ (Zat), సావర్ (Sawar)లని పిలిచేవారు.

ఈ కులీనత్వం వంశపారంపర్యం కాదు. సైనికాధికార్లుగా వీరు మంచి పేరును సంపాదించినప్పటికి, వంశపారంపర్యంగా ఉండేది కాదు. మరణించిన వెంటనే అమీర్ల కుమారులు తండ్రి అనుభవించిన ఉద్యోగాన్ని పొందాలని ప్రయత్నించేవారు. కాని, వీరికి తమ తండ్రి పదవులు తిరిగి వచ్చేవి కావు. ఒక కులీనుని ఆస్థి అధికార పూర్వకంగా అతని వరకు మాత్రమే పిలువబడేదిగాని, స్వంతం కాదు. అందుచేత, అతని కుమారులు ఉద్యోగ రీత్యా క్రింది స్థాయి నుండి సైకి కష్టపడి వెళ్ళవలసిందే. ఔరంగజేబ్ ఆసద్‌ఖాన్ అనే చిన్న అధికారిని వజీర్ (Vizier) గా పదోన్నతి చేద్దామని ఆశించాడు. కాని, అతని కన్న పెచ్చు అనుభవం ఉన్న వాళ్ళుండడంతో, వారి నుండి తిరుగుబాటు వస్తుందని భయపడి, మానేశాడు. ఆసద్‌ఖాన్ 6 సంవత్సరాలు అలా వేచి, చివరకు 1676 లో గ్రాండ్ వజీర్ (Grand Vizier) అయ్యాడు.

ఈ కులీనులు అలా జీవితాంతం తమ జాగీర్లను అనుభవించడానికి హక్కులను కల్గి ఉండేవారే గాని, మరొకరికి భారాదత్తం చేసే అధికారం లేదు. మొగల్ చక్రవర్తి వారి ఆస్థులన్నిటికి వారసుడని, కాబట్టి అతని క్రింద వేతనం తీసుకొంటున్న మన్‌సబ్‌దార్ల పరిస్థితి కూడా అంతే. చక్రవర్తి అనుమతిస్తేనే గృహాలు, తోటలను వారిలో వారు కొనుగోలు చేయడానికి; అమ్మడానికి అవకాశముందని బెర్నియర్ (Bernier) రాశాడు. వారికి యాజమాన్యపు హక్కులు గాని, స్వతంత్రంగా శిస్తు వసూలు చేసుకోవడం వంటి పెచ్చు అధికారాలు లేవు. అందుకు కారణం, దేశం లోని భూమి అంతా చక్రవర్తిదే, అతడు జీతం క్రింద ధనాన్ని గాని, భూమిని గాని వీరికి మంజూరు చేసేవాడు. అందుచేత, అతని అనుగ్రహం ఉన్నంతవరకే, వీరికి ఈ అధికారాలుండేవి. ఒక వేళ అవి లోపిస్తే, తిరిగి వీటిని ఇచ్చి వేయాలి. జాగీర్లన్నీ చక్రవర్తి స్వంతం. అతడు తనకు ఇష్టమైన వారికి ఇచ్చేవాడు. దీనివల్ల, రాజకుమారుడు అయినప్పటికీ, సింహాసనానికి రాగానే, తనకు సహాయం చేసిన వారికి జాగీర్లను బహుమతులుగా ఇచ్చేవాడు. కొందరికి జీవితాంతం అనుభవించేటట్లు ఇచ్చాడు. ఈ నియామకాలు, పదోన్నతులు, అన్ని వారి వ్యక్తిగత సామర్థ్యాలపై ఆధారపడి ఉండేవి. అందుచేత, సామర్థ్యమున్న వారు క్రింది నుండి పైస్థాయి వరకు ఈ అవకాశాలను తెలివిగా ఉపయోగించుకొంటూ, ఎదిగేవారు. ఇందుకు ఎంతో జాగ్రత్త, సమయస్ఫూర్తి అవసరం. ఏదైనా పొరపాటు జరిగితే, వినాశనానికి దారితీసేది.

అందుచేత, ప్రభుత్వ ఉద్యోగమంటే దేశం లోని మంచి శక్తిసామర్థ్యాలువారు ఆకర్షింపబడేవారు. వారిలో తగిన సామర్థ్యాలుంటే, త్వరగా పదోన్నతిని పొందేవారు. అందుకు తగిన చురుకుదనం, సమయస్ఫూర్తి, నిజాయితీ అవసరం. దానికి తోడు, ధైర్యసాహసాలుంటే యుద్ధ భూమిలో ప్రదర్శించి, తగిన బిరుదులు, హోదాలను పొందేవారు. ఒక్కొక్క సారి వారు విద్యావంతులు గాకపోయినప్పటికి, వారి మీద చక్రవర్తి నమ్మకం వల్ల, ఈ పదవులు ఇవ్వబడేవి.

ఇందువల్ల ఎవ్వరికి వంశపారంపర్యంగా ఆస్థిపాస్థులు వచ్చేవి కావు. ఒక అమీర్ (amir) మరణిస్తే, అతనికున్న రాజకీయ ప్రాబల్యం అతని తోడే అయ్యేది. తన కుటుంబీకుల కోసం ఆస్థిపాస్థులను మిగుల్చుకోవడానికి వీలుండేది కాదు. అతడు మరణించగానే, ఆర్జించిందంతా ఒక జాబితాగా తయారుచేసి, చక్రవర్తికి సమర్పించబడేది. అతడు జీవించినంత కాలం చక్రవర్తికి ఎంత సేవ చేసినప్పటికి, అది అంతా అతని పిల్లలకు వచ్చేదికాదు. నాదిర్షాతో జరిగిన యుద్ధంలో తన

BRAOU

యజమాని మహమ్మద్‌షా కోసం ఉమర్ నిజామ్‌ఉల్‌ముల్క్ ఉమర్ మరణించగానే, అతని ఆస్తంతా చక్రవర్తికి జప్తుచేయబడింది. ఒక్కొక్కసారి చక్రవర్తి అతని మరణానికి సానుభూతి తెలియజేస్తూ, మరోప్రక్క అతని ఆస్థిని జప్తు చేయమని కూడ అజ్ఞలను జారీ చేసేవాడు. అందుచేత, తండ్రి మరణానికి పిల్లలు దుఃఖించడమేగాక, ఆస్థిపాస్తులను కోల్పోయినందుకు బాధపడేవారు. ఈ విధంగా, అతని సంతానం కలిమి నుండి లేమికి నెట్టివేయబడేవారు.

జహాంగీర్ కూడ తన కాలంలో ఆస్తులను జప్తు చేయవలసిందని, ఆజ్ఞలను జారీ చేసేవాడు. ఈ విధంగా జరుగుతుందని కొందరు అమీర్లు రహస్యంగా కొంత ధనాన్ని మూట కట్టుకొని భద్రపర్చే వారు. మరి కొందరు తమ భార్యలకు రహస్యంగా ఆభరణాలను చేయించి ఇచ్చేవారు. ఆసంగతి చక్రవర్తికి తెలిసేది కాదని టేవర్నియర్ (Tavernier) అన్నాడు. ఒక్కొక్కసారి కొంత పించన్ వారికి సానుభూతితో ముట్ట చెప్పబడేదిగాని, అది సరిపోయేది కాదు. లేదా, అమీర్ తన పలుకుబడి వల్ల తన కుమారుని కోసం చక్రవర్తి ఆస్థానంలో ఎంతో కష్టపడి చిన్న పదవిని సంపాదించేవాడు. చక్రవర్తి అతని కుమారునికి మైనార్టీ తీరలేదని, చిన్న ఉద్యోగ మిచ్చేవాడు. జహీద్ కోకా తన తండ్రి మరణించే సమయానికి పది సంవత్సరాల బాలుడు. కాని, షాజహాన్ అతని తండ్రిపై గల అభిమానంతో, అతని కుమారుని 1,000 సైనికులపై, 400 గుర్రాలకు ఒక అధిపతిగా నియమించాడు. అలాగే, షా నవాజ్ ఖాన్ (Shah Nawaz Khan) మరణించగానే, జహాంగీర్ మన్‌సబ్‌ను ఆయన కొడుకు కిచ్చాడు. కాని, ఇవన్నీ సామాన్యంగా జరిగేవి కావు.

ఈ విధానం వల్ల అమీర్ల లోని శక్తి సామర్థ్యాలు బయటకు వచ్చేవి. ఒకరికొకరు పోటీ పడేవారు. ఒక్కోసారి చక్రవర్తి మెప్పుకోసం పొగడ్తలకు పోయి, తమను తాము నిందించుకొనేవారు. కులీనుల గొప్పతనం కుమారునకు వారసత్వంగా రావాలని లేదు. కాబట్టి, వారు చక్రవర్తి బలంగా ఉన్నన్నాళ్ళు తమ ఆస్థిపాస్తులను పెంచుకోలేకపోయేవారు. అందుచేత, చక్రవర్తికి వీరి నుండి అంత అపాయముండేది కాదు. కాని మొగల్, సామ్రాజ్యం బలహీనమవడంతో, ఈ సంస్థానాధీశ్వరులు మరణించిన తర్వాత వారి ఆస్థిపాస్థులను జప్తు చేసుకోవడం క్రమంగా జరిగేది కాదు. ఖాన్‌దౌరాన్ మరణించినప్పుడు, 4 లక్షల రూపాయల నగదు అతని కుమారులకు ఇవ్వబడిందని, జహాంగీర్ స్వీయ కథలో రాశాడు. ఔరంగజేబ్ కూడ అధికారుల నెలసరి వేతనాల నుండి ప్రభుత్వ బకాయిలను వసూలు చేయడంలో, కొన్ని విషయాల్లో మానివేశాడు. బక్తవర్ ఖాన్ తన మిరాట్-ఇ-ఆలమ్ (Mirat -i-Alam) లో రాశాడు.

కాని, ఈ విధంగా మరణించినవాని ఆస్తులను జప్తు చేయడం, హిందూ రాజుల విషయంలో అంత పటిష్ఠంగా జరిగేది కాదు. హిందూ రాజుల ఆస్థులు తండ్రి మరణానంతరం కుమారులకు వచ్చేవి. కాని, ముస్లింలలో ఒమార్లు (Omars), మరణానంతరం వారి సంతానం ఆ హక్కులను కోల్పోయేవారు. రాజు కొలువు లోని అధికారులందరికి వారసుడు చక్రవర్తని, కేట్రౌ (Catriou) రాశాడు.

బాబర్ తన ఆత్మకథలో కూడ, హిందూస్థాన్ రాజులు తమ అమీర్లకు అజిమ్ హుమయూన్ (Azim Humayum), ఖాన్ జహన్ (Khan Jahan), ఖాన్ ఖన్నన్ (Khan Khanan) వంటి ఘనమైన బిరుదుల నిచ్చేవారని రాశాడు. అలాగే, మొగల్ చక్రవర్తులు కూడ రుక్నుద్దౌలా (Rukn-ud-daulah), సైపుద్దౌలా (Saif-ud-daulah) వంటి బిరుదుల నిచ్చారని రాశాడు. అమీర్లంతా విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. ఆర్జించినదానిని ఖర్చుపెట్టడమే వారి రివాజు. దాచడంవల్ల లాభాలు లేవని, వారు భావించేవారు. వారికిచ్చే వేతనం సాధారణంగా ప్రపంచంలోని మిగతా అధికార్లకంటె, ఎక్కువని

BRAOU

మోర్లేండ్ (Moreland) రాశాడు. అందుచేత, మొగల్‌ల కాలంలో, ఈ సంపన్నుల ఉద్యోగాలు మంచి శక్తిసామర్థ్యాలున్నవారినే ఆకర్షించేవి. కొంతమందైతే, దేశ, విదేశీ వ్యాపారాల్లోను పెట్టుబడి పెట్టేవారు. ఏమైనప్పటికి, వారి మరణానంతరం వారి ఆస్థంతా చ్రక్రవర్తికే దక్కేది. ముకద్దమ్ ఉల్ ముల్క్ (Makhadam-ul-Mulk) 990 లో మరణించగానే, చక్రవర్తి తన అధికారి కైజీ ఆలీని (Gaizi Ali) లాహోర్‌కు పంపాడు. అతడు అపారమైన సంపదను ఆర్జించి మిగిల్చాడు. కాని, అది మాత్రమే గాకుండా అతని గ్రంథాలు కూడా చక్రవర్తికి తరలించబడ్డాయని బదౌని (Badaoni) రాశాడు. అలాగే, షాజహాన్ 1641 లో యామిన్ ఉద్దౌలా ఆసఫ్ ఖాన్ ఖన్నన్ (Yamin-ud-daulah Asaf khan Khanan) ను సైనికాధిపతిగా, 9,000 మంది సైనికులు, 900 అశ్వాలపై మన్‌సబ్ అధికారిగా నియమించాడు. అతని వేతనం మొత్తం అంతా కలిపి, 16 కోట్ల 20 లక్షల దాములు (dams). అతడు లాహోర్‌లో 20 లక్షలు పెట్టి ఒక పెద్ద భవంతిని నిర్మించి, ఒక రాజకుమారుడిలా జీవించాడు. అతడు మరణించే నాటికి, 2 కోట్ల ఆస్తులను వదలిపెట్టాడని, అది అంతా చక్రవర్తికి చెందింది.

ఇటువంటి ఆస్తులతో అప్పటి సంపన్నులు విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. చివరకు వారు ఏమి మిగిల్చేవారు కాదు. మిగిలిస్తే, చక్రవర్తి దానిని స్వాధీనపర్చుకోవడం ఖాయం. అందుచేత, కొంత మంది పూర్తిగా ఆస్తులను ఖర్చు పెట్టడమేగాక, ఇంకా అప్పులు చేసేవారు. అందువల్ల సంపన్నులలో కొందరిని కొంతకాలం ధనవంతులు గాను, మరణించే నాటికి ఒమ్‌రాహ్‌ల (Omrah) వంటివారు అప్పుల పాలయ్యారని, బెర్నియర్ అన్నాడు. చక్రవర్తికి మంచి విలువైన కానుకలు, ఆభరణాల నివ్వడం వల్ల, పెద్ద పెద్ద భవనాలలో నివసించడం వల్ల, ఖర్చు అధిక మోతాదులోను అవడం వల్ల, రుణగ్రస్తులయ్యారు. మరికొందరు చక్రవర్తిలా జీవించాలన్న తాపత్రయంలో, ప్రజల నుండి అధికంగా ధనాన్ని వసూలు చేసేవారు. వీరి వెనుక ఎంతోమంది సేవకులుండేవారు. వీరు లేకుండా ఈ సంపన్నులు బయటకు వచ్చి, రోడ్లపై నడచేవారు కాదు. గుర్రపు శాలలను నిర్వహించడానికి కూడ, ఎంతో ఖర్చు అయ్యేది. వారి ప్రయాణాలు కూడ, ఖర్చుతో కూడుకొన్నవే. వారి గుడారాలు రంగు రంగులతో వేసుండేవని అబుల్ ఫజల్ అన్నాడు. కొందరి శిఖరాలు బంగారు జలతారుతో నేయబడ్డాయి. భవనాల గోపురాలపై కూడ ఎంతో ఖర్చు అయ్యేది. ఆగ్రాలో యమునా నదికి సమీపంలో బాబర్ ఉద్యాన వనాలను చూచి, అటువంటివి వేయాలని కులీనులను ప్రోత్సహించేవాడు. అలాగే, అక్బర్ ఫతేపూర్ సిక్రీలో మసీదును నిర్మించడం చూచి అమీర్లుకూడ ఎత్తైన భవంతులను నిర్మించారు. కొంతమంది విలువైన వస్త్రాలను ధరించడానికి ఎంతో వ్యయం చేసేవారు.

కాని, వీరు ఎంత ఆర్జించినా ఆస్తిపాస్తులన్ని చివరకు ప్రభుత్వానికి గాని, చక్రవర్తికి గాని, చెందవలసిందే. తమ జీవిత కాలంలో ఒక జాగీర్దార్ భూమిని స్వంతానికి గాని, వాడుకునేవాడు కాదు. పెద్ద పెద్ద ఎస్టేట్ల కయితే, అధికార పరిధి ఉండేది. కాని, అది అంతా వంశపారంపర్యంగా వచ్చేది కాదు. అందుచేత, అమీర్ తనకున్న భూములపై ప్రభుత్వమిచ్చిన అధికారాలన్నీ పూర్తిగా వినియోగించేవాడు. ఎంతైనా, అతడు ప్రభుత్వ అధికారి మాత్రమే. చక్రవర్తి విశ్వాసాన్ని కోల్పోయినట్లయితే, జాగీర్ కూడ పోయేది. కాని, హిందూ రాజుల విషయంలో అలా కాదు. వంశపారంపర్యంగా వచ్చే భూములను స్వాధీనపర్చుకొనేవారు. కాని, వీటిపై చక్రవర్తికి ఎంతవరకు హక్కులున్నాయన్నది వివాదాస్పదం. ప్రభుత్వానికి భూములపై హక్కులు లేవని ఎవరూ అనరు. కాని, ఎంతవరకు చక్రవర్తికి పూర్తిగా ఉందో, ఎన్నిసార్లు భూమి శిస్తును వసూలు చేసుకోవచ్చునో స్పష్టమవలేదు.

BRAOU

సాధారణంగా, కులీనులంటే ప్రజలలో దురభిప్రాయముండేది. వారికి ధనం ముఖ్యం. దాని కోసం తమ దగ్గరుండే చిన్న అధికారులను సైతం బాధ పెట్టేవారు. ఒక్కోసారి చక్రవర్తినే వీరు మోసం చేసేవారు. షాజహాన్ ఔరంగజేబ్ చేతిలో బందీ అయినప్పుడు, అమీర్లలో ఒక్కరు కూడ అతనికి సాయం చేయడానికి ముందుకు రాలేదు. తమ కండ్ల ముందరే చక్రవర్తి పతనమౌతున్నప్పటికీ, తదుపరి రాజు ఔరంగజేబునే ఆశ్రయించేవారు. వారి స్వార్థం అలా చేసేది. దారాకు సహాయం చేసిన ఇద్దరు తప్ప, మరెవ్వరు అమీర్లు లేరని, మనూకి (Manucci) అన్నాడు. వారిరువురు: దానిషానంద్‌ఖాన్ (Danishanand Khan), తఖారబ్ ఖాన్ (Taqarrab Khan). అందులో మొదటివాడు మంచి పండితుడైతే, రెండవవాడు షాజహాన్‌కు వైద్యుడు. అలాగే, దారా పట్ల కూడ, ఖలీలుల్లా ఖాన్, అలీవర్దీఖాన్ వెన్నుపోటు పొడిచారు. కృతజ్ఞత, వంచన వారిలో కూరుకు పోయాయి. హుమయూన్ అలా అతని దారికి వదిలివేశాడు. ఒక్కోసారి విదేశీ దండయాత్రికులతో చేతులు కలిపాడు. అలా చేయకపోతే, ఈ సంస్థానాధీశ్వర్లు తమ జాగీర్లను కోల్పోయేవారు. చక్రవర్తి మాత్రం మంచి శక్తివంతుడైతే ఈ కులీనులపై అధికారాన్ని చెలాయించేవాడు. అయినప్పటికీ, కొందరు నమ్మకంగా పనిచేసేవారు. ఔరంగజేబ్ వద్ద ప్రధాన మంత్రిగా ఉన్న ఆసద్‌ఖాన్ మాత్రం, ఇటువంటి వాటికి లోబడక, నమ్మకంగా చక్రవర్తికి సేవలు చేశాడు. అతని ధైర్యసాహసాల వల్ల, అతని జాగీర్ కూడ పెరిగింది.

మొగల్ చక్రవర్తులు ఉచ్ఛ స్థితిలో ఉన్నప్పుడు మంచి సమర్థులను సంపన్నులుగా నియమించేవారు. అక్బర్ కాలంలో 5000 సైనికుల పైని అధికారే, అత్యంత ఉన్నత అధికారి. కాని, క్రమంగా కులీనులకు సహాయం కోసం, అక్రమంగా జాగీర్ల నివ్వడం జరిగింది. ముహమ్మద్‌షా (Muhammad Shah) కాలంలో, ముహమ్మద్ అమీన్‌ఖాన్ (Muhmmad Amin Khan), సయ్యద్ హుసేన్ ఆలీని (Syed Husain Ali) హత్య చేయడానిక పన్నిన కుట్ర వల్ల, అతనికి 8,000 సైనికులపై పెద్ద అధికారిగా పదోన్నతిని కల్పించడం జరిగింది. అలాగే, బిరుదులను ఎంతో జాగ్రత్తగా చక్రవర్తి ఇచ్చేవాడు. దాని వల్ల, సంపన్నుల్లో ఉత్సాహం, శక్తిసామర్థ్యాలు పెరిగాయి. కాని, 1707 తర్వాత, ఈ బిరుదుల నివ్వడంలో క్రమం తప్పింది. బహదూర్‌షా తాను తిరిగి చక్రవర్తి అయినట్లయితే, సంపన్నులందరికి అడిగిందిస్తానని హామీనిచ్చాడు. దాని వల్ల, అప్పటి మన్సబ్‌దార్లు అంతా ఇంకా పెద్ద శ్రేణి లోకి వెళ్ళారు. దీని వల్ల, శ్రేణుల విలువ తరిగి పోయింది. ఒకే బిరుదు కలవారు ఇద్దరుండేవారు. అందుచేత, ఒక మన్సబ్‌దార్ చక్రవర్తి వద్దకు వెళ్ళి, తన గృహానికి సంబంధించిన హక్కు పత్రం మరొకరికివ్వబడిందని ఆరోపించాడని, ఖాఫీఖాన్ (Khafi Khan) రాశాడు. అందుకు బహదూర్‌షా, 'అవును, ఇవ్వడం జరిగింది. అయితేనేం, మరొకరికి వెళ్ళింది. అంతేకదా' అని అన్నాడు. దీని వల్ల, మన్సబ్, నౌబత్ (Naubat), నకరా (Nakara) అనే అధికార శ్రేణులకు విలువలేకుండా పోయిందని, ఇలియట్ (Elliot) రాశాడు.

ఈ విధంగా ఔరంగజేబ్ తర్వాత మొగల్ వారసులు బలహీనులవ్వడం వల్ల, భూస్వాములంతా స్వతంత్రులయ్యారు. కొందరు సంస్థానాధీశ్వరులైతే, అప్పటి సాంఘిక వ్యవస్థను నాశనం చేయడానికి తలపెట్టారు. మరికొంతమంది చక్రవర్తి అధికారాన్నే క్షీణింపచేయడానికి ప్రయత్నించేవారు. చక్రవర్తి శక్తివంతుడుగా ఉన్నప్పుడు, ఈ సంపన్నులంతా అతనికి ఒదిగి, పరిపాలనకు కీలక వ్యక్తులుగా ఉండేవారు. కాని, క్రమేణ అతడు బలహీనుడవడంతో, అరాచకం ప్రబల సాగింది. జహంగీర్ కాలంలో మహాబత్ ఖాన్ (Mahabat Khan) చక్రవర్తి అధికారాన్ని పూర్తిగా బలహీనం చేశాడు. నూర్జహాన్ పరిపాలించడం అతడికి ఇష్టం లేక, తిరగబడ్డాడు.

BRAOU

17.3 : కులీనులు : కానుకలు

ఈవిధంగా సంపదనంతా చక్రవర్తి ఇచ్చిన ఉద్యోగం, అభిమానం వల్ల వచ్చిందే. కాని, ఇందులో చాలా భాగం చక్రవర్తి ఖజానాకే వెళ్ళేది. అమీర్లంతా సంప్రదాయ ప్రకారంగా, చక్రవర్తి ఎడల తమకున్న విధేయత, గౌరవాన్ని వెల్లడించడానికే, ఏవో కొన్ని కానుకలను చక్రవర్తికి సమర్పించేవారు. అందుచేత, చక్రవర్తి కూడ ఎప్పుడూ దీనిని వ్యతిరేకించేవాడు కాదు. ఒక వేళ వ్యతిరేకిస్తే, తమ గొప్పతనాన్ని చాటినట్లే. ఎవ్వరైనా సంపన్నులకు చక్రవర్తితో కలిసుండాలని కోరికున్నట్లయితే, వారిచ్చే బహుమతులను అధికారులు పరిశీలించి, వాటిని చక్రవర్తికి ఇవ్వవచ్చో, లేదో తేల్చేవారు. అంతేగాని, ఎవరూ ఖాళీ హస్తాలతో చక్రవర్తిని సందర్శించేవారు కాదని, టావర్నియర్ (Tavernier) అన్నాడు. 1665లో జునాబాద్ వద్ద అప్పటి మొగల్ చక్రవర్తికి, కులీనులు ఎన్నో రకాల కుంచుతో చేసిన డాలు, వజ్రాలు పొదిగిన నెక్లెస్, రత్నాలతో పొదిగిన గుర్రపు జీను మొదలైన వాటిని సమర్పించారు.

ఆవిధంగానే, కేలిఫ్ ఉస్మాన్ (Caliph Osman) వంటి రాష్ట్రాల గవర్నర్లు వచ్చి ఇచ్చిన కానుకలను, మొగల్ చక్రవర్తి స్వీకరించాడు. గవర్నర్లు రాజు కోశాగారానికి సాలీనా శిస్తును చెల్లించేవారు. అయినప్పటికీ, చక్రవర్తికి విలువైన కానుకల నిచ్చేవారు. అంతేకాక, వజీర్ (Vizier) అంతఃపుర స్త్రీలక్కూడ తనపై అభిమానం, పలుకుబడి పెరగడానికి ఇచ్చేవాడు.

ఆ తర్వాత, సంప్రదాయబద్ధంగా, కొన్ని శుభ సమయాల్లో రాజుకు కానుకలను సమర్పించేవారు. చక్రవర్తిని జన్మదిన త్రాసులో కూర్చోబెట్టి, రెండో వైపు విలువైన ఆభరణాలు, నగలు, బహుమతులతో నింపేవారు. కొన్ని కానుకలు అత్యంత విలువైనవి. కులీనులు అటువంటి వాటిని బహూకరించడాన్ని చూచి, ప్రజలు ఆశ్చర్యపోయేవారని, బెర్నియర్ (Bernier) రాశాడు. కాని, సంపన్నులు మాత్రం, తమ పదవులు, ఆడంబరాల కోసం కానుకలనిస్తూ, ఒకరితో ఒకరు పోటీ పడేవారు. విలువైన ఆడంబరాల కోసం కానుకల నిచ్చి చక్రవర్తిని సంతోషపర్చడం, వారు ఏదో తమ విద్యుక్తధర్మంగా భావించేవారు. ఇలా ఇవ్వడంలో కొందరు కొన్ని అక్రమమైన పనులను చేసేవారు. కాని, చక్రవర్తికి ఆగ్రహం రాకుండా జాగ్రత్తపడేవారు. అతని అనుగ్రహాన్ని పొందినట్లయితే, తమ ఉద్యోగాలలో ఉన్నత పదవిని పొందినట్లే భావించేవారు. ఆ విధంగా, తాము బహూకరించే వస్తువులను ఒక పెట్టుబడిగా భావించేవారు. కాని, బహుమతులకు, లంచాలకు తేడా ఉండేది. బహుమతులు అప్పటి సాంఘిక అలవాట్లు, మర్యాదకు ఒక చిహ్నంగా, వారి ఆశయాలను, లక్ష్యాలను గుర్తు తెచ్చేవి. అందుచేత, ప్రతి అమీర్ తన దగ్గర ఎప్పుడు విలువైన మెహర్లు, వజ్రాలు, రంగురాళ్ళను ఉంచుకొనేవారు. ఎప్పుడైనా వీటిని చక్రవర్తికి బహూకరించడానికి అవసరమొచ్చేది.

సాధారణంగా, చక్రవర్తి పుట్టిన రోజే గాకుండా, కొత్త సంవత్సరం రోజున కూడ, అమీర్లు కానుకలనిచ్చేవారు. అక్బర్ ఆ రోజును ఒక ఉత్సవంగా జరిపేవాడు. అప్పుడు కొలువులో మధ్యన సింహాసనంపై కూర్చొని, చుట్టూ డేరాలను వేయించుకొని, లోపల నేల మీద మంచి విలువైన తివాచీలను వేసి, అందులో సంపన్నులైనవారిని ప్రవేశింపజేసేవాడు. అప్పుడు వారు కూడ తాము తెచ్చిన విలువైన కానుకలను ప్రదర్శింపజేసి, చక్రవర్తి అభిమానాన్ని పొందేవారు. అతడు కూడ అప్పుడప్పుడు వారి గుడారాల లోకి వెళ్ళేవాడు. సామాన్య వ్యక్తులు తగిన కానుకల నిస్తే, చక్రవర్తి తీసుకొనేవాడు.

BRAOU

అతడు కొలువు తీర్చినప్పుడు అంతఃపుర స్త్రీలు కూడ ఉండేవారు. అతని భార్యలక్కూడ సంపన్నులు కానుకల నిచ్చేవారు. చక్రవర్తికి కుమారుడు జన్మించినప్పుడు, ఈ సంపన్నులు, వారి భార్యలు, విలువైన ఆభరణాలు, ఏనుగులు, గుర్రాలు, మొదలైనవిచ్చి, సంతృప్తిపర్చేవారు. చక్రవర్తి యుద్ధాలలో విజయాన్ని పొందినప్పుడు, అతనిని అభినందిస్తూ, కానుకల నిచ్చేవారు. నిజామ్ ఉల్ ముల్క్ (Nizam-ul-Mulk), ముబారిజ్ ఖాన్ (Mubariz Khan) పై విజయాన్ని పొందినప్పుడు, నిజామ్ఉల్ముల్క్ చక్రవర్తికి అభినందనలతోబాటు, ఎన్నో విలువైన ఆభరణాలు, కానుకలను సమర్పించాడు. అలాగే, జహంగీర్ దక్కన్‌లో విజయాన్ని పొందినప్పుడు, రాణా అమర్‌సింగ్ కుమారుడు కున్‌వార్‌సింగ్, అభినందనలతోపాటు, 100 బంగారు ఆభరణాలు, రు. 1000 కానుకలు గాను, రు. 21,000 ఖరీదైన ఆభరణాలు, గుర్రాలు, ఏనుగులను చక్రవర్తికిచ్చాడు. ఒక్కొక్కసారి చక్రవర్తి పుర వీధుల గుండా పోయినప్పుడుకూడా, కులీనులు గుడారాలనుండి బయటకు వచ్చి, కానుకలను సమర్పించేవారు. ఒక వేళ అలా చేయకపోతే, చక్రవర్తి అమర్యాదగా భావించేవాడు. అందుచేత, అతడు ఇంకా సంపన్నులనుండి మాత్రమే కాకుండా, రాకుమారుల నుండి కూడ కానుకలను స్వీకరించేవాడు. జహంగీర్ మండీ (Mandi) లో ఉన్నప్పుడు, అతని కుమారుడు కుర్రమ్ (Khurram) తండ్రికి 1,000 బంగారు ఆభరణాలను బహూకరించాడు. అలాగే, చిన్న రాజు చక్రవర్తి దగ్గరికి వెళ్ళేటప్పుడు, కానుకలను పట్టుకొని వెళ్ళేవాడు. కుమావూన్ (Kumaon) రాజు, అక్బర్ సావాలిక్ (Sawalik) కొండల సరిహద్దుకు వచ్చేసరికి, అరుదైన బహుమతుల నిచ్చాడు. ఇలా ఆసఫ్‌ఖాన్ (Asaf Khan) కూడా ఇవ్వడం వల్లే జహంగీర్ కూడ అతనిని అమీర్ నుండి వజీర్ (Vizier), అతర్వాత 2,500 నుండి 5,000 గుర్రాల అధిపతిగా, పదోన్నతిని కల్పించాడు. ఇత్మదుద్దౌలా (Itmad-ud-daula) ఇంటికి జహంగీర్ వెళ్ళినప్పుడు, అతడు రు 4,50,000 ఖరీదు గల బంగారపు సింహాసనాన్ని, చక్రవర్తికి బహూకరించాడు. ఖుర్రం (Khurram) రాకుమారుడుగా ఉన్నప్పుడు, 5 లక్షల ఖరీదుగల బహుమతులను చక్రవర్తికిస్తే, అందుండి చక్రవర్తి ఒక లక్ష ఉంచుకొని, మిగిలిన వాటిని ఇచ్చివేశాడు. ఔరంగజేబ్, జఫర్‌ఖాన్ (Zafar Khan) తన కొత్త గృహాన్ని నిర్మించినప్పుడు అక్కడకు వెళ్ళి సందర్శించగా, ఆ అమీర్ చక్రవర్తికి 1 లక్ష బంగారు నాణేలు, వజ్రాలు, రత్నాలను బహూకరించాడు. జహంగీర్‌కు సంపన్నులు సమర్పించిన కానుకలు, అత్యంత విలువైనవి. మహాబత్‌ఖాన్ రత్నాలు పొదిగిన ఒక బాకు నిచ్చాడు.

ఈ విధంగా కానుకలు ఒక్క చక్రవర్తికి మాత్రమే కాకుండా, రాజ వంశానికి చెందిన రాజ కుమారులక్కూడ కులీనులిచ్చేవారు. రాజకుమారుడు పెద్దవాడై సింహాసన మధిష్ఠించినప్పుడు గాని, లేదా వివాహమైనప్పుడు గాని, చక్రవర్తి వలె అతనిక్కూడ కానుకల నిచ్చేవారు. చివరకు, చిన్న చిన్న సంస్థానాధీశ్వరులు ఇచ్చేవారు. 1679 లో షా ఆలమ్ (Shah Alam) తన జన్మ దినాన్ని దక్కన్‌లో ఔరంగాబాద్‌లో జరిపినప్పుడు, అతనికి రాజమాత నుండే రు. 50,000 విలువగల బహుమతి లభించింది. కాని, అతడు తను ఊహించిన దాని కంటే తక్కువే వచ్చాయని, మండిపడ్డాడు. అప్పుడు ఆమె తన కుమారుని సంతోషం కోసం, మరి కొన్ని విలువైన వాటి నిచ్చింది.

ఈ విధంగా జన్మ దినం నాడు బహుమతుల నివ్వడం హుమయూన్ జన్మించినప్పటి నుండి మొగల్ చరిత్రలో ప్రారంభమైంది. అప్పుడు బాబర్ అతని వద్ద నున్న బేగ్ (Beg) కానుకలను సమర్పించాడు. మిగతావారు సమర్పించిన వెండి నాణేలతో (tankas) తన గది కుప్పలుగా నిండిపోయిందని, బాబర్ స్వీయ చరిత్రలో రాశాడు. అక్బర్ తన కాలంలో శరీరం మీద నగలను పై నుండి కింది వరకు సమర్పించాలన్నాడు. జహంగీర్ కాలంలో బహుమతుల నివ్వడం ఒక సమస్యగా ఏర్పడింది.

BRAOU

ఎందువల్లనంటే, కానుకల నిచ్చేటప్పుడు, అతడు వాటిని బాగా పరీక్షించి, వాటి విలువెంతో మరీ మరీ చూచేవాడు. జెసూట్ (Jesuits) ధర్మ ప్రచారకులు దీన్ని చూచి విమర్శించారు.

ఇలా కానుకల నివ్వడం, పేష్‌కష్ (Peshkash) అని కూడ అనేవారు. అంటే, అవి ఒక రకమైన ఆదాయపు పన్నుగా భావించబడినాయి. ఆదాయపు పన్ను లేదు కాబట్టి, కానుక విలువ కులీనుని స్థాయి బట్టి ఉంటుంది. అటువంటి కానుకలు రు. 500 నుండి రు. 1,000 వరకు బంగారంతో ఇవ్వబడేవి. అలాగే, విదేశీ రాయబారులిస్తే వాటిని చక్రవర్తి సంప్రదాయబద్ధంగా భావించి, తీసుకొనేవాడు. అతడు అంగీకరించాడంటే, వారిని కూడ గౌరవించినట్టే. ఒక వేళ తిరస్కరిస్తే, అది అతడు గౌరవించలేదని భావం. అందుచేత, చక్రవర్తి కనీసం ఒక్క సారైనా వాటిని తాకి, తిరిగి ఇస్తే, వాటిని స్వీకరించినట్లే. ఒక్కోసారి కానుకలలో కొంత భాగాన్ని కూడ తీసుకొని, మిగతావాటిని తిరిగి ఇచ్చేవాడు. ఈ ఇచ్చి పుచ్చుకోవడాలలో, అతని హావభావాలు కూడ వ్యక్తమయ్యేవి. అవి కూడ అత్యంత విలువైనవి. ఎందువల్లనంటే, అవి సామాన్యమైనవి. అయితే, వాటికి ఆకర్షణ నివ్వడంలో ఉన్న ప్రయోజనం ఉండేది కాదు. ఇంకా చక్రవర్తిని కించపరిచినట్టే.

ఈ కానుకలు ఒక రకమైన పెట్టుబడివంటివే. వాటిని ఇస్తే, చక్రవర్తి స్పందించి ఏ పదోన్నతోపకారమో చేసేవాడు. అందుచేత, అటువంటి పదవులను ఆశించనిచో, మరి ఏ ప్రయోజనం కోసం కులీనులు అత్యంత విలువైన కానుకుల నిచ్చేవారనేది గ్రహించాల్సిన విషయం. చక్రవర్తి కూడ స్వీకరించిన తర్వాత, తన అభిమానానికి వారు పాత్రులైనందువల్ల, వారిని తిరిగి సంతోషపర్చాలని, ఆభరణాలు, ఏనుగులు, గుర్రాలు విలువైన దుస్తుల నిచ్చేవాడు. ఒక్కోసారి అత్యంత విలువైన వజ్రాలు, రత్నాలు, కెంపులను అధికార్ల నుండి తీసుకొని, బహూకరించేవాడు. అందువల్ల, అమీర్ ఏనాడైనా చక్రవర్తికి బహుమాన మివ్వొచ్చు. చక్రవర్తి కూడ ఒక సారి సామాన్యమైన బహుమతి నివ్వగా, మరోసారి కులీనునికి తగ్గట్టుగా, విలువైన బహుమతుల నిచ్చేవాడు. ఆవిధంగా, ఖడ్గాలు, దుస్తులు, బెల్ట్‌లు, గుర్రాలు, జీన్లు, తువాళ్ళ నిచ్చేవాడు. జహంగీర్ కాబూల్ అమీర్లకు శీతాకాలంలో బతకడానికి తగిన దుస్తులను బహూకరించాడు. అతడు పరిపాలనకు వచ్చిన 10 సంవత్సరాల తర్వాత, బెంగాల్ గవర్నర్ ఖాసింఖాన్‌కు, అతని వద్ద నున్న అమీర్లకు మంచి విలువైన దుస్తులను బహూకరించాడు. ఇత్మదుద్దౌలా (Itimad-ud-daullah) మరణించిన తర్వాత, అతని కుమారులకు, అల్లుళ్లకు, సుమారు 40 మందికి దుస్తుల నిచ్చి, వారి విచారాన్ని పోగొట్టాడు. అంటే, ఆ కులీనుని మరణానికి, చక్రవర్తి ఆ విధంగా సానుభూతిని వ్యక్తం చేశాడు. ఒకసారి వర్షాకాలంలో శిరస్సుకు ధరించే పాగాను, బరానీ (Barani) కిచ్చాడు.

యుద్ధానంతరం విజయోత్సాహంతో సంపన్నులకు పదోన్నతిని చక్రవర్తి కల్పించేవాడు. హుమయూన్ సికందర్‌లోడి కుమారుడు సుల్తాన్ మహమ్మద్‌ను ఓడించి ఆగ్రాకు వచ్చినప్పుడు, ఘనమైన దర్బార్ నేర్పాటు చేశాడు. అప్పుడు సంపన్నులందరికి విలువైన దుస్తులతోను, అరబ్ గుర్రాలతో సత్కరించాడు. అలా సుమారు 12,000 మంది దుస్తులను, 2,000 మంది గిల్ట్ బాత్తుయిలను తీసుకొన్నారని, మనూకి (Manucci) రాశాడు. ఒక్కోసారి చక్రవర్తి తాను ధరించిన దుస్తులనే బహుమతులుగా కులీనుల కిచ్చేవాడు. అన్నిటికంటే అత్యంత గౌరవం, తాను ధరించిన కిరీటాన్నిచ్చి, కులీనుని శిరస్సుపై ధరింప జేయడం. అలా జహంగీర్ ఒకసారి తన తలపాగ తీసి, ఇత్మదుద్దౌలా శిరస్సు మీద ప్రత్యేక గౌరవార్థ ముంచాడు. ఫరూక్‌సియార్ (Faruk Siyar), సయ్యద్ సోదరులను కలపడానికి, వజీర్ అబ్దుల్లాఖాన్ (Vizier Abdullah) ఇంటికి వెళ్ళి, సయ్యద్ సోదరుల క్షేమాన్ని కోరుతూ, తన తలపాగాను ఆ వజీర్ శిరస్సుపై ధరింపజేశాడు. అంటే, ఈ స్నేహసాహార్ద్రాలు విచ్ఛిన్న మవకూడదని ఆశించడం. అబుల్

BRAOU

ఫజల్ (Abul Fazl) రచించిన గ్రంథాన్ని పరిశీలిస్తే, అక్బర్ కులీనులకు ఎటువంటి బహుమతుల నిచ్చాడో అర్థమౌతుంది. వాటిని అతడు రుణంగా ఇచ్చినట్లనిపిస్తుంది. కాని, వాటిని అతడు తిరిగి తీసుకోడు. అలా గుర్రాలను ఎన్నో బహూకరించాడు.

ఇలా బహుమతులను పొందడంలో ప్రధానమైనవి, జాగీర్లు (Jagirs). చక్రవర్తి భూములు కాక, మిగిలిన ప్రాంతాలన్నిటినీ జాగీర్లుగా విభజించి, కులీనులకు ధారాదత్తం చేసేవాడు. జాగీరంటే, కులీనుని అధికారం, రాబడిని తెలిపేది. అంతేగాని, స్వంత ఆస్థి అని కాదు. శిస్తును వసూలు చేసే చక్రవర్తికి కట్టడం, ఈ హక్కు చక్రవర్తి ఆజ్ఞ ద్వారా జరిగేది. చక్రవర్తికి సన్నిహితులైన అధికారులు తప్ప, మిగిలిన సంపన్నులకు ధన రూపంలో వేతనం చెల్లించబడేది. కాని, జాగీర్ విధానంలో ఉండే లోపాలు అలావుద్దీన్ ఖిల్జీ కాలం లోనే బయటపడ్డాయి. తైమూర్ తన కులీనులకు సరిహద్దుల వద్ద విలువైన భూముల నిచ్చి, సంతోషపెట్టాడు. అందుచేత, కులీనులు జాగీర్ల ద్వారా అధికార్లకు వేతనాన్ని చెల్లించడం, లేదా చక్రవర్తి నుండి జాగీర్లను పొందడం, సంప్రదాయం.

సంపన్నులక్కూడా ఆవిధంగా చక్రవర్తి నుండి జాగీర్లను తీసుకోవడం సంతోషంగా ఉండేది. అటు వంటి జాగీర్ల నుండి వారు ఎంతో రెవిన్యూను వసూలు చేసేవారు. ఒక్కోసారి, తమ స్నేహితుల ద్వారా చక్రవర్తి నుండి మొదట పొంది, తమకు రావలసిన జాగీర్ కంటే హెచ్చు ప్రదేశాన్ని కులీనులు సంపాదించేవారు. జాగీర్ ఉన్నతమైందైతే, ఒక రకమైన గౌరవం. ఈ జాగీర్ విధానాన్ని గురించి **'ఐని అక్బరీ' (Aini-Akbari)** లో విపులంగా రాయబడింది. నిజానికి జాగీరనేది కొన్ని షరతులపై సైనిక సేవలను చేసినందుకు ప్రతిఫలంగా ఇవ్వబడింది. కాని, జాగీర్ వెనుక సైనిక సేవ చేసినట్లు అంతలా కనబడదు. అటువంటి జాగీర్లను బెడగాహ్-ఓ- మహల్లీ (bedgah-o-mahalli) అనేవారు. అంటే, జాగీర్దార్‌కు సైన్యంపై పన్నులు వేసే విధులు లేవు. బదౌని (Badaoni) కి అటువంటిది, 1,000 బీగాలు గల జాగీరుండేది.

ఈ కులీనులకు తమ జాగీర్‌లో స్వగృహముండాలని లేదు. సాధారణంగా ఇవి జాగీర్దారునికి దూరంగానే ఉండేవి. కాని, జహంగీర్ అక్బర్ కాలం నాటి సంపన్నులకు, వారి గృహాలకు సమీపాన్నే ఇచ్చాడు. ఒక్కోసారి స్వగృహాన్ని జాగీర్‌గా మార్చుకొనదలిస్తే, బక్షి (Bakshi)కి దరఖాస్తు పెట్టుకొనేవారు. కాని, ఈ జాగీర్ల నివ్వడంలో ఒక ప్రత్యేకమైన బాణీ అంటూ లేదు. దేశం లోని భూములన్నిటికి చక్రవర్తే భూస్వామి. కాబట్టి, అందులో కొన్నింటిని బహుమతులుగా నివ్వడం, లేదా తిరిగి తీసుకోవడం జరిగేది. లాహోర్ లోని ఒక అమీర్ దక్కన్‌కు వెళ్ళగానే, అతని జాగీర్‌ను మరొకరికిచ్చివేసినట్లు, విలియమ్ హాకిన్స్ (William Hawkins) రాశాడు. జాగీర్లు మార్చబడ్డాయంటే, చక్రవర్తికి అసంతృప్తి కల్గినట్లే. ఆవిధంగా జహంగీర్ దక్కన్‌లో విధి నిర్వహణను సరిగ్గా చేయనందుకు, అతనిదాన్ని మహాబత్ ఖాన్‌కు ఇచ్చివేశాడు.

జాగీరంటే సైనిక భూస్వామ్య వ్యవస్థని చెప్పొచ్చు. రాజకుటుంబానికి చెందిన ప్రతి అమీర్‌కు ఒక పట్టణం గాని, జిల్లా గాని జాగీర్లుగా ఉండేవి. అతడు దానిని సంపూర్ణమైన అధికారంతో పాలించేవాడు. దానిలో వచ్చే రాబడిలో కొంత భాగాన్ని, రాజ కోశాగారానికి సమర్పించేవాడు. అందుచేత, అమీర్లంతా చక్రవర్తికి కౌలుదార్ల వంటివారే.

కాని, ఈ జాగీర్దారీ పద్ధతి వల్ల, దేశానికి అంత లాభం ఉండేదికాదని, డిలియేట్ (De Laet) విమర్శించాడు. "చక్రవర్తి రాజ్యాని కంతటికి సర్వాధికారి. అతడు తన ఎస్టేట్లను తన ఇష్టం

BRAOU

వచ్చినప్పుడు ఇచ్చి, తిరిగి తీసుకొనేవాడు. అతడు తరచుగా ఈ అమీర్ల భూములతోపాటు, గృహాలను కూడ మార్చేవాడు. అందులో చిన్న జాగీర్దార్లైతే, ఇబ్బందులకు గురయ్యేవారు. దీనివల్ల, దేశం సరైన వ్యవసాయానికి, సాగుకు నోచుకునేది కాదు". బెర్నియర్ (Bernier) కూడ ఇలా విమర్శించాడు. "చక్రవర్తి కొన్ని జాగీర్లలో గుత్తేదార్ల (contractors) ను నియమించాడు. వారు చక్రవర్తికి సాలీనా శిస్తును చెల్లించేవారు. ఆ విధంగా భూములు వారి స్వాధీనంలో ఉన్నప్పుడు, రైతులపై అజమాయిషీ చేసేవారు. వారి అక్రమాలను రైతులు గాని, పనివారు గాని, మొరపెట్టుకొన్నప్పటికీ వినేవారు లేకపోయేవారు. ఇటువంటి అక్రమాలు, అరాచకాలు, ఢిల్లీ, ఆగ్రా లాంటి పట్టణాల సమీపంలో అంతగా ఉండకపోవచ్చు. అవి న్యాయస్థానాల బారి నుండి తప్పించుకోలేవు."

17.4 : కులీనులు : ఆర్థిక రంగం

కులీనులు కేవలం భూస్వాములు మాత్రమే కాదు. వారి జాగీర్లు కూడ ఒకరి నుండి మరొకరికి మార్చబడేవి. అందుకు, వారికి కోశాగారం నుండి ఖర్చులు కూడ ఇవ్వబడేవి. వారి జాగీర్లు వంశపారంపర్యంగాక పోవడంవల్ల, వ్యాపార రీత్యా ఒక వర్గంగా రూపొందలేదు. వారికి వ్యాపార రీత్యా లాభాల కంటే, వేతనం ముఖ్యం. వారు వ్యాపారస్థుల వర్గం నుండి ఉద్భవించలేదు. మీర్ జుమ్లా (Mirjumla) విషయంలో మాత్రం, అతడు ఒక వ్యాపారిగా ఉండి, కొన్నాళ్ల తర్వాత పరిపాలనాధ్యక్షుడిగా మారాడు. ఆ విధంగా కొందరు వ్యాపారస్థులు, సేనా నాయకులుగా మారి, రాజ కొలువులో ప్రవేశించారని, మనూకి (Manucci) అన్నాడు. మరో వ్యాపారి నురుల్లాఖాన్ (Nurullah Khan) సంస్థానాధీశ్వరుడుగా, ఔరంగజేబ్ కాలంలో మారాడు. అంతకు మించి, వ్యాపారస్తులు కులీనులుగా మారడం చాలా అరుదు.

అలాగని, వారు వ్యాపార రంగానికి దూరంగా లేకపోలేదు. జాగీర్దార్లు కోశాగారం నుండి వేతనాన్ని తీసుకొన్నప్పటికి, వారి వేతనం ధన రూపం లోనే ముట్టేది. అందువల్ల, వారు విపరీతంగా ధనం, లేదా ఆభరణాల రూపంలో డబ్బు చేసుకొనేవారు. అలా విపరీతంగా ఆర్జించడం వల్ల, వ్యాపారంలో కూడ కొంత పెట్టుబడి పెట్టేవారు; ముఖ్యంగా సముద్ర వ్యాపారం పైన-సూరత్ నుండి హార్ముజ్ (Harmuz), బసోరా (Bassora), మోచా (Mocha) కు - బాగా పెట్టుబడులు పెట్టేవారు.

ఇటువంటి వాటిలో మీర్ జుమ్లా (Mir Jumla) వ్యాపారం చెప్పుకోదగ్గది. అతనికి ఆంగ్లేయులతో వ్యాపార సంబంధాలుండేవి. బ్రిటీష్ వారికి అతడు అప్పులను కూడ ఇచ్చేవాడు. దీనివల్ల అతన్ని వ్యాపారస్తుల్లో రాకుమారుడని పిలిచేవారు. అతని ఓడలు ఆరకాన్ (Arakan), పర్షియా (Persia) వరకు వెళ్ళేవి.

ఆ విధంగా విదేశాలతోనేగాక, ఆంతరంగికంగా కూడ, దేశంలో వారు వ్యాపారం చేసేవారు. వీరికి దక్షత ఉండేది కాదు. అధికారం మాత్రం ఉండేది. గుజరాత్‌లో అధికారులకు ఔరంగజేబ్ ఫర్మానా నివ్వడం వల్ల, వారికి వ్యాపారంలో మంచి లాభాలొచ్చాయి. అలాగే, షయిస్తఖాన్ పడవలనిండా ఉప్పును ఎగుమతి చేసి, బెంగాల్‌లో అమ్మి, మంచి లాభాలను చేసుకొన్నాడు. ఉప్ప తోనే షయిస్తఖాన్ రు. 1,52,000 ఆర్జించాడు.

ఈ సంపన్నులు విలాసమైన జీవితం గడపడానికి అలవాటు పడడం వల్ల, వారికి స్వంత కార్ఖానాలు ఉండేవి. అందులో, ఇంటికి పనికివచ్చే వస్తువులు తయారయ్యేవి. ఇంకా, కార్ఖానాలలో

BRAOU

మంచి పనివారిని తీసుకువచ్చి, నియమించేవారు. అటువంటివారు ప్రత్యేకంగా యజమాని నుండి నేర్చుకోవలసిన అవసరముండేది గాదని బెర్నియర్ (Bernier) రాశాడు. కాని, ధనవంతుల దగ్గర అన్ని వస్తువులు చౌకగా దొరికేవి. ఏ మన్సబ్‌దార్‌కైనా ఒక చేతిపనివాని సేవల అవసరముంటే, అతని కోసం బజారుకు పంపి, బలవంతంగానైనా రప్పించేవారు. పని అయిన తర్వాత చేసిన పనిని బట్టేగాక, ఉదారంగా మరి కొంత పెచ్చు ప్రతిఫలాన్ని పనివారికి ముట్టజెప్పేవారు. ఈ పనివారు తయారు చేసిన కప్పలు, గిన్నెలు మాత్రం అందంగా ఉండడంతో, ఔరంజేబ్ వంటి చక్రవర్తులు ఎంతో మెచ్చుకొనేవారు.

కాని, ఈ విధంగా కార్ఖానాలకు పనివారిని రప్పించి, కావలసిన వస్తువులను తయారు చేయించడంలో కులీనులను నిజాయితీపర్లని పేర్కొనలేదు. వారి రాబడి పెరగడం కోసం, వ్యాపారాన్ని కూడ స్తంభింప జేసేవారు. వ్యాపారస్తులకు రాయితీల నివ్వడం కోసం, ఒక్కొసారి లంచాలను తీసుకొనేవారు. 1667 లో ఫ్రెంచి వ్యాపారస్తులు చక్రవర్తి నుండి ఫర్మానాను పొందడం కోసం, ఔరంగజేబ్ చక్రవర్తికి రు.30,000, జఫర్‌ఖాన్‌కు రు.10,000 లంచాలుగా ఇచ్చారు. అప్పుడు, ఫ్రెంచివారు సూరత్‌లో నివసించడానికి ఒక గృహాన్నివ్వడం, వస్తువులపై 2 శాతం వరకు సుంకం విధించడం వంటి రాయితీల నివ్వడం జరిగింది. ఈ విధంగా సంపన్నులు కార్ఖానాల నుండి ఆర్జించినప్పటికి, భూముల నుండి పొందే ఆదాయమెక్కువ.

17.5 : జమీందార్లు

కులీనుల్లో ఒక వర్గం వారిని జమిందార్లనేవారు. ఈ మాట పారశీక 'జమిన్' , 'దార్' నుండి వచ్చింది. అంటే భూమిపై అధికార మున్నవాడని అనేవారు. అంతేగాని, తన స్వంతం కాదని, ఈ రెండింటి కలయికే జమీందార్ అని అర్థం. ఇటువంటి కలయికున్న మరి కొన్ని మాటలు: ఫౌజ్‌దార్ (faujdar), థానేదార్ (Thanadar) (మిలటరీ స్టేషన్‌పై అధికారాలు గల వ్యక్తి), జమేదార్ (jamadar) (చిన్న సైన్యంపై అధికారి), లేదా సుబేదార్ (సుబా లేదా రాష్ట్ర అధికారి). 14 వ శతాబ్దంలో 'జమీందార్' అంటే ఒక పెద్ద భూస్వామని, ఒక్కొక్కసారి జిల్లా, లేదా ఒక పెద్ద ప్రాంతానికి భూస్వామని, ఒక్కొక్కసారి జిల్లా, లేదా ఒక పెద్ద ప్రాంతానికి పెద్దని వ్యవహరించేవారు. కాని, ఈ మాట అక్బర్ కాలం నుండి వాడుక లోకి వచ్చింది. రైతు భూమి లోని పంటలో పెచ్చు భాగానికి వంశపారంపర్యంగా అధికారాలున్నవాడు. 17వ శతాబ్దం నాటికి, జమీందార్ అనే మాటకు డోయబ్ Doab) లో ముఖద్దమ్ (muqaddam) అని, అవధ్‌లో సతార్హి (Satarhi), బివి (biwi), రాజస్థాన్‌లో, గుజరాత్‌లో బంత్ (banth) అని వ్యవహరించేవారు. మొత్తం మీద జమీందారంటే రకరకాలైన భూములపై హక్కులున్న వ్యక్తి. కాని, మొగల్‌ల కాలంలో, "జమిందార్" అంటే, భూమిని అమ్మే హక్కు, శిస్తు చెల్లించే వ్యక్తి, అని అర్థం.

కాని, సూక్ష్మంగా పరిశీలిస్తే, 'జమిందార్' అనే మాట ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలన నుండే ప్రారంభమైంది. మొదట జమిందారనే వ్యక్తి రైతులపై శిస్తు విధించేవాడని, శిస్తులో కూడ చక్రవర్తికి ఇవ్వడంతో, వాటా నిర్ణయించే అధికారం కలవాడని చెప్పొచ్చు. అవధ్‌లో సతార్హి (Satarhi) అంటే, భూమిలో పండిన పంట నుండి 10 శేర్ల పంటను వసూలుచేసుకొనే వాడని, దాంతో ఒక రాగి నాణేన్ని కూడ శిస్తుగా వసూలు చేసేవాడని అంటారు. కాని, నిజానికి ఇది పెద్ద శిస్తు కాదు. రాజస్థాన్‌లో భూమియా (Bhumia) అనే వ్యక్తి, భోమ్ (Bhom) అనే శిస్తును విధించేవాడు. ఆ తర్వాత ఇండ్లు, అడవులు, నీటిపై పన్నులను విధించేవాడు.

BRAOU

కాని, ఈ పన్నులకు, భూమి పన్నులకు కొంచెం తేడా ఉంది. బెంగాల్‌లో జమిందార్ తన పరిధి లోని భూమికి తానే సంజాయిషీ చెప్పేవాడు. అక్కడి భూములపై అప్పటి ఆచారాన్ని బట్టి, లేదా అతడు విధించినట్టుగా, భూమిపై శిస్తులను వసూలు చేసి, తన స్వంతం, లేదా అధికార్లు విధించిన రొఖ్ఖాన్ని చెల్లించేవాడు. ఒక వేళ శిస్తు మిగిలితే, అది తన స్వంతమయ్యేది. చివరకు, మొగల్ పరిపాలనలో చాలా మట్టుకు రైతుల నుండి జమిందారే వసూలు చేసి, అందుండి $\frac{1}{10}$ భాగం తన స్వంతానికి ఉంచుకొనేవాడు. కాని, ఇలాంటి విధులను నిర్వహించడంలో అతడు విఫలమైతే, అతడు భూమి హక్కుదారుడిగా తొలగింపబడేవాడు. కాని, ఇంచుమించుగా 10 శాతం మాత్రం భూమి శిస్తుగా మాలికానా (malikana) వసూలుచేసి, తాను కోల్పోయిన పై సంపాదనలకు బదులుగా, దీనిని తీసుకొనెడివాడు. ఆ విధంగా తీసుకొని, ఈ శిస్తును మాల్ (mal) అనే మరో శిస్తుకు కలిపెడివాడు. గుజరాత్‌లో ఇటువంటి శిస్తు మొత్తం రాబడిలో $\frac{1}{4}$ వంతు ఉండేది.

ఏమైనప్పటికి, జమిందార్ కొచ్చే మొత్తం రాబడిలో ఈ భూమి శిస్తు తక్కువేగాని, 10 శాతం ఎక్కువ కాదు. 1670, 1680 లో అవధ్‌లో 5 గ్రామాల్లో జమిందార్ వసూలు భూమి మీద, శిస్తు విలువకంటే 5 రెట్లు హెచ్చు ఉండేది. ఒక వేళ భూమిని ఎవరైనా కొంటే, దానిపై 10 శాతం కంటే ఎక్కువ పండుతుందని ఆశించేవారు. కాని, చివరకు నికరాదాయం మాత్రం భూమి రాబడిలో 4వ శాతం మాత్రమే అయింది. దీని వల్ల, రైతుల నుండి శిస్తు రూపంలో వసూలుచేసిన మొత్తం ఆదాయం (gross income), భూమి శిస్తుకు $\frac{2}{5}$ రెట్లు హెచ్చు ఉండేది. ఒక్క బెంగాల్‌లో మాత్రం కొన్ని చోట్ల జమిందారి భూమిపై వసూలు , సాంవత్సరిక భూమి శిస్తు కంటె కొంచెం హెచ్చుగా ఉండేది.

గ్రామాల్లోని భూములను రైతులకు పంచి ఇవ్వడంలో జమిందార్ కృషి చేస్తే, వారికి అందులో కొంత భాగం ఇవ్వబడేది. అవసరమైతే, రైతులు అక్రమాలు చేస్తే, వారిని వాళ్ల భూముల నుండి వెళ్ళగొట్టే హక్కు ఉండేది. 17 వ శతాబ్దం నాటి ఒక న్యాయశాస్త్ర పండితుడు, రైతులు తమ అధికారాలను పూర్తిగా జమిందార్లకు కిచ్చినట్లు చెప్పాడు. కాని, జమిందార్ అటువంటి అధికారాలను బలవంతంగా తెచ్చుకొన్నాడని, మహమ్మదుల్లా అన్నాడు. కాని, వాస్తవానికి భూమి హెచ్చుగా ఉంటే, రైతును జమిందార్ వెడలగొట్టినా, అది అంత ప్రాముఖ్యమైన విషయం కాదు. అలాగని, జమిందార్లు రైతులను తమ అదుపులో ఉంచుకొన్నట్లు సరైన ఆధారాలు లేవు.

చారిత్రకంగా చూచినట్లయితే, జమిందార్ హక్కు కొంతవరకు వారి కుల దర్పంతో ముడిపెట్టబడి ఉండేది. ఇంచుమించుగా ఒక ప్రాంతం లోని జమిందార్లందరు, ఒక కులానికి చెందినవారయ్యేవారు. అందుచేత, తన కులం వారి నుండి సహాయాన్ని కోరడమే గాకుండా, చిన్న మట్టి కోటలను తయారుచేసి, తమ సంరక్షణ హక్కుల కోసం ఉంచుకొనేవారు. **ఐనీ-అక్బరీ (Ain-i-Akbari)** లో అక్బర్ కాలంలో 12 సుబాలలో జమిందార్ల కులాలు పేర్కొనబడడమేగాక, వారి అశ్వ, కాలి బలాల సంఖ్యా గుర్తులు కూడ, తెలియజేయబడ్డాయి. వాటిని పరిశీలిస్తే, జమిందార్ ఒక రకంగా సైన్యానికి చెందిన వాడని, రాజకీయంగా అతనిని నిర్లక్ష్యం చేయడం తగదని చెప్పొచ్చు.

జమిందార్లకు భూమిపై కొన్ని హక్కులుండేవి. ఆస్థి హక్కులు వంశపారంపర్యంగా ఎలా వచ్చాయో, అలాగే భూమి కూడ జమిందారుకు వచ్చేది. చిన్న జమిందారైతే తమ కుమారుల పేరిట ఆస్థులను ఉంచి, తాము చిన్న భూస్వాములయ్యేవారు. కొన్ని చోట్ల వారికి హక్కులు కూడ అమ్మబడేవి. దీని వల్ల, జమిందార్ అప్పుడప్పుడు వడ్డీ వ్యాపారస్తులకు అమ్ముడుపోయేవాడని, ఇర్ఫాన్ హాబిబ్ (Irfan

BRAOU

Habib) రాశాడు. చిన్న అధికార్లు, రెవిన్యూ గ్రాంట్లను పొందినవారు, బాగా ధనార్జన చేసి, తామే జమీందార్లుగా చెలామణి అయ్యేవారు. కాని, వీరి కొనుగోలు శక్తి వ్యాపారస్తులకు ఉండేది కాదు.

జమిందారీ విధానం అన్ని చోట్ల ఒకేలా ఉండేది కాదు. ఒకే జిల్లాలో కొన్ని భూములు జమీందార్ల వశంలో ఉంటే, మరికొన్ని భూములు రైతుల వశంలో ఉండేవి. దాని వల్ల, నిజమైన జమీందార్లు కనబడేవారు కారు. వీరి మధ్య సరిహద్దులను నిర్ణయించడానికి వీలుండేది కాదు. రైతులు తమ హక్కులను కోల్పోయినట్లయితే, కొత్త జమీందార్లు తయారయ్యేవారు. వాళ్లను ఎదురించే వారు లేక పోయేవారు. చివరకు జమీందార్లను తప్పించినప్పటికి, కొన్ని రైతు గ్రామాల్లో మరో రకం జమీందార్లు వచ్చేవారు. కొన్ని ప్రాంతాల్లో జమిందార్ల ప్రమేయం లేకుండా, తగవులు పరిష్కార మవడం వల్ల, రైతులు శిస్తులు కట్టలేక పోవడంవల్ల, జమిందార్ల సంఖ్య పెరిగిందని చెప్పలేం.

ఉత్తర భారతదేశంలో పరిస్థితులు అలా ఉంటే, వారి పరిస్థితి మరోలా ఉండేది. 10 నుండి 200 గ్రామాల వరకు ఒక చిన్న జిల్లాగా ఏర్పడి, దానిని పరగణా అని పిలిచేవారు. అందులో వంశపారంపర్యంగా దేశ్‌ముఖ్, దేశాయి, జమిందార్ల వలె వ్యవహరించేవాడు. దేశ్‌ముఖ్ అంటే రైతుకులానికి చెందిన వ్యక్తైతే, దేశ్‌పాండే బ్రహ్మణి వంశానికి చెందడంవల్ల, ప్రమాణ పత్రాలలో వీరు జమీందార్లుగా వ్యవహరింపబడేవారు. ఉత్తర హిందూ దేశంలో వలె ఇక్కడ వంశపారంపర్యంగా ఉండేవారు.

అదిలాబాద్ కుతుబ్‌షాహీల నాటి కాలంలో, జమిందార్ల గ్రామాధికారుల నుండి శిస్తులను తిరిగి అధికార్లకు చెల్లించెడివారు. కాని, చక్రవర్తి జిల్లాల నుండి వారు అంతగా శిస్తును వసూలు చేయలేక, కేవలం ప్రభుత్వ శిస్తు వసూలుదార్లపై అధికారాన్ని చెలాయిస్తూ, అవసరమైతే ఆప్రదేశంలో కొంత సైన్యాన్ని ఉంచి, శాంతిభద్రతలను, భూములను కాపాడేవారు. అందుకు బహుమతిగా, వారికి శిస్తు లేకుండా కొన్ని ఇనామ్‌లు (Inams) ఇవ్వబడేవి. గ్రామాధికార్లవలె వీరి కార్యాలయాలు వంశపారం పర్యంగా, బదిలీ చేయబడేవి. ఈ విధంగా, భూస్వామ్య వ్యవస్థలో జమిందార్లు చిన్న జిల్లా లోని గ్రామాలుగా, అప్పటి సంప్రదాయానికి బద్దులుగా శిస్తులను వసూలు చేసేవారు.

నిజామ్‌షాహీల కాలంలో మాలిక్ అంబర్ ఈ జమిందార్ల అధికారాలను తగ్గించి, శిస్తు వసూలుకు మాత్రమే ఉపయోగించుకోవాలని ప్రయత్నించాడు. దాన్ని చూచి, శిస్తులను వసూలు చేయడంలో, జమీందార్లను తొలగించి, నేరుగా గ్రామాధికారులతో ప్రత్యక్ష సంబంధాలను పెట్టుకోవాలని ప్రయత్నించేవాడు. కాని, జమీందార్లు మాత్రం తమ గ్రామాల్లో ఇనామ్ భూములను తమ స్వాధీనంలో ఉంచుకొనేవారు. అందుక్కారణం, అవసరమైతే సైనిక విధులను కూడ నిర్వహించేవారు. ఈ విధానాలవల్ల 18వ శతాబ్దం వరకు ఇలా మొత్తం మీద శివాజీ, మాలిక్ అంబర్ వీరిరువురు జమిందార్ల అధికారాలను కొంతవరకు అదుపులో పెట్టగలిగారు.

భూమి పంటలో శిస్తును చెల్లించిన తర్వాత రైతులు ఎంత ఉంచుకున్నారో చెప్పడం కష్టం. సాధారణంగా మొగల్ అధికార్లు $\frac{1}{3}$, లేదా $\frac{1}{2}$ వంతును వసూలు చేసేవారు. కాని, ఎంత ఖచ్చితంగా తీసుకోవాలో, అప్పటి పరిస్థితులపై ఆధారపడి ఉండేది. ఆ భూమి విస్తీర్ణత, సారం, సంప్రదాయం, జమిందార్‌కు ఆనేలపై ఉండే అధికారం మొదలగు వాటిపై ఆధారపడి ఉండేది. రాజస్థాన్‌లో అయితే, అగ్ర వర్ణాల వారు, అంటే బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, నేరుగా తగ్గింపబడిన రేట్లకే, శిస్తును చెల్లించేవారు. అందుచేత, సాధారణంగాను మిగిలిన వారు $\frac{2}{5}$ వంతు శిస్తును చెల్లించుతుంటే, ఈ అగ్ర వర్ణాలు $\frac{1}{3}$, లేదా ఒక్కోసారి $\frac{1}{4}$ వంతును చెల్లించేవారు.

BRAOU

17.6 : సంగ్రహంగా

కులీనులు ప్రత్యేక అధికారాలు గల ఒక వర్గం. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ, చక్రవర్తికి కానుకలను సమర్పిస్తూ, పదోన్నతిని పొందుతూ, అప్పుడప్పుడు వ్యాపారాన్ని చేసేవారు. వీరిలో ఒక వర్గం జమీందార్లు. వీరు భూమిని అమ్మడం, శిస్తును చెల్లించడమనే రెండు కార్యాలను నిర్వహించేవారు.

17.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాలను రాయండి.

1. కులీనులు ఒక ప్రత్యేక అధికారాలు గల వర్గంగా, మొగల్ యుగంలో ఎలా పరిణమించారో పరిశీలించండి.
2. కులీనులు కానుకలను చక్రవర్తికి సమర్పిస్తూ, ఏవిధంగా ప్రయోజనాలను పొందేవారో వివరించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మొగల్ కులీనుల్లో ఎన్ని రకాలున్నాయో విశదీకరించండి.
2. కులీనత్వం ఎందువల్ల వంశపారంపర్యంగా శ్రేణి కాదు?
3. ఆర్థిక రంగంలో కులీనులు నిర్వహించిన పాత్రను విశ్లేషించండి.
4. జమీందార్లుగా కులీనులు ఎటువంటి విధులను నిర్వహించారు?

BRAOU

17.8 : ఉపయుక్త గ్రంథాలు

Chitnis, K.N.	:	**Socio-Economic History of Medieval India.**
Khosla, Ramprasad	:	**Mughal Kingship and Nobility**
Rayachoudhari, T. & Irfan Habib	:	**The Cambridge Economic History of India, Vol. I.**
Bernier	:	**Travels in Mughal Empire**
Elliot	:	**History of India.**
Tavernier	:	**Travels in India**
Jahangir	:	**Memoirs**
P.N. Chopra, B.N. Puri & M.N. Das	:	**A Social, Cultural and Economic History of India, Vol. 2.**

రచయిత : ఆచార్య సి. హెచ్. ముత్యాలయ్య సాయుడు

భాగం-18 : మొగల్ రాజ్య ఆర్థిక వ్యవస్థ : వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానం

విషయక్రమం

18.0 : లక్ష్యాలు

18.1 : పరిచయం

18.2 : వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానం

18.3 : భూమి శిస్తు విధానం

18.4 : వ్యవసాయ రంగంలో జమీందార్ల పాత్ర

18.5 : మన్సబ్‌దార్ల పాత్ర

18.6 : సంగ్రహంగా

18.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

18.8 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

18.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా మొగల్‌ల నాటి ఆర్థిక వ్యవస్థ, వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానాన్ని గురించి, వివరంగా తెలుసుకోగలగాలి. నాటి వ్యావసాయిక రంగంలో జమీందార్ల పాత్రను, ఆర్థిక వ్యవస్థలో మన్సబ్‌దార్ల కార్యకలాపాలను గూడ గ్రహించగల్గాలి.

18.1 : పరిచయం

మొగల్ రాజుల ఆర్థిక విధానమంతా ప్రాథమిక అవసరాలను తీర్చడంపైనే ఆధారపడి ఉండేది. తమ వనరులను వ్యవసాయ రంగం నుండి సమకూర్చుకొనేవారు. భూమి శిస్తు, భూవిస్తీర్ణం, భూసారాన్ని బట్టి మారుతూ ఉండేది. మొగల్‌ల కాలంలో భూమి శిస్తు విధానం రెండు రకాలు: 1. మాల్; 2. ఖరాజ్. రైయి (rai) విధానం వల్ల, నిర్ణయించే అధికారం అధికార్లకు అక్కడికక్కడే ఉండేది. కొంత కాలం తర్వాత కన్‌కూట్, జబ్త్ (zabt) అనే విధానాలొచ్చాయి. అక్బర్ రెవిన్యూ విధానంలో కొన్ని మార్పులను చేశాడు. భూమి శిస్తును వసూలు చేసే అధికారం చక్రవర్తికి ఉన్నప్పటికీ, కొన్ని భాగాల (జాగీర్ల)పై తన అధికారాలను వదులుకొనేవాడు. వాటిపై మన్సబ్‌దార్లకు అధికారాలను మంజూరు చేసేవాడు. వీరికి ఆ భూములపై పెచ్చు అధికారాలు, గుర్తింపు ఉండేవి.

తర్వాత, మన్సబ్‌దార్లకు ప్రత్యేక పరపతి, హక్కులుండేవి. అతని శ్రేణిని బట్టి, ఎన్ని గుర్రాలు, సైనికులుండేవారో తెలిసేది. వారిలో జాట్, సవర్ అని, రెండు రకాల వారుండేవారు.

18.2 : వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానం

మొగల్ రాజుల ఆర్థిక విధానం ప్రాథమిక అవసరాలను తీర్చడంపై ఆధారపడి ఉండేది. వారి రాజ్య పాలన విదేశీ దండయాత్రలను నిరోధించడం లోను, దేశీయ రాజులను అదుపులో ఉంచడం లోను మునిగి ఉండేది. వారి లక్ష్యాలు ఉన్నతమైనవి. కీర్తిప్రతిష్ఠల నార్జించాలని, అందుకోసం ఏ రకమైన సాహసం చేయడానికైనా సిద్ధపడేవారు. కాని, చిన్న రాజులు మాత్రం, ఆర్థిక ప్రయోజనాలను సాధించడానికి ప్రయత్నించేవారు. వారి లక్ష్యాలను బట్టి, వారి రాజ్యాల వ్యాప్తి కూడ అలాగే జరిగేది. కాని, మొగల్ రాజుల విషయంలో మాత్రం, ఈ ఆర్థిక ప్రయోజనాలు అంతగా కనిపించవు. ఎందువల్లనంటే, వారి ఆర్థిక విధానం చాలా నేరుగా స్పష్టమైంది. వారి రాజ్యాలు వినాశనానికి గురయ్యేవరకు, ఆర్థిక ప్రయోజనాల కోసం అంతగా ప్రయత్నించినట్టు కన్పించదు. ఉదాహరణకు, షాజహాన్ బిజాపూర్, గోల్కొండ రాజులను, కేవలం శిస్తు వసూలు చేసే సామంత రాజులుగా గుర్తించాడు. అయినప్పటికీ, ఆ దక్కన్ రాజులు అపార సంపదలతో ఉన్నట్టు భావించి, వారిని అదుపులో ఉంచుకొనేలా ప్రయత్నించాడు. కాని, మొగల్ సామ్రాజ్యం అతని కాలంలో పటిష్ఠంగా ఉండడంవల్ల, ఈ గోల్కొండ, బిజాపూర్ అతని వశంలోనే ఉండేవి. వీటివల్ల వనరులు పెరిగి, ఆర్థికంగా దేశం సుస్థిరమైంది.

అందుచేత, ఆర్థిక విధానమంటే మొగల్‌లకు కొంచెం నిర్లక్ష్యం. ఒక వారం రోజుల్లో ఒక వేయి మంది ద్వారా ఒక డేరాను నిర్మించడం, ఒక ఏనుగును సంరక్షించడానికి 5 మందిని నియమించడం, పెద్ద సైజు ఫిరంగులను తయారు చేయడం, ఇలాంటివి పరిశీలిస్తే, మొగల్‌లు ఆడంబరత్వానికి పెచ్చు ప్రాముఖ్యత నిచ్చినట్టు కనబడుతుంది. ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళడం, పట్టణంలో 2 నుండి 3 లక్షల వరకు తమ సామానులతో మరో చోటుకు తరలి వెళ్ళడం, వారి సామగ్రిని 50,000 గుర్రాలు, ఎద్దులు మోయడం, ఇవన్నీ వారి రాచరికపు తీవి, ఆడంబరత్వాన్ని తెలియజేస్తాయి. కాలక్రమేణ మొగల్‌ల సామ్రాజ్యం విస్తరించడం వల్ల, సిరిసంపదలకు అంతు లేకపోయింది. ఫతేపూర్ సిక్రీ నుండి గుజరాత్‌కు అక్బర్ 9 రోజులలో ప్రయాణం చేసేవాడు. కాని, తర్వాత అతని వారసులు అలా చేయలేకపోయేవారు.

అటువంటి మొగల్‌లు తమ మూలాధారాలను ముఖ్యంగా వ్యవసాయ రంగం నుండి సమకూర్చుకొనేవారు. వారి కాలంలో భూమి శిస్తు $\frac{1}{3}$ నుండి $\frac{1}{2}$ వరకు మారుతూ ఉండేది. దీనిలో భూమి శిస్తు వసూలు కయ్యే ఖర్చులను కలపడం వల్ల, భూమి శిస్తు 25 శాతం వరకు పెరిగింది. జమీందారీ ప్రాంతాలైతే ఇంకొంచెం ఎక్కువ ఉండేది. శిస్తును వసూలు చేయడంలో అధికారుల దర్పం విశదమయ్యేది. పెచ్చు శిస్తు వసూలయ్యే ప్రాంతాలలో శిస్తు వసూలు చేసే బాధ్యతను కులీనులకు జాగీర్లుగా, 18వ శతాబ్దంలో ఇవ్వబడింది. జాగీర్దార్లు రైతుల నుండి వీలైనంతవరకు పెచ్చు వసూలును చేసేవారు. అందుచేత, ఔరంగజేబ్ కాలం నాటికి శిస్తు వసూలంటే బలవంతంగా వసూలు చేసుకోవడం. అందుకొరకు, మనూకి (Manucci) ఒక ఉదాహరణ నిచ్చాడు: "దేశాన్ని నాశనం చేయాలని ఏ సేనానికైనా అనిపిస్తే, అతడు రాజుతో ఇలా అనేవాడు; మీరు నాకు ధనం ప్రోగు జేయడానికి, సైన్యాన్ని సమకూర్చుకోవడానికి అనుమతినిస్తే, నేను కొన్ని లక్షలిస్తాను". ఒక వేళ రాజుకిస్తే, అతడు కొంత సైన్యాన్ని తీసుకొని, ప్రజలను బాధపెట్టి, ధనాన్ని వసూలు చేసేవాడు.

BRAOU

కాని, కొందరు హిందూ రాజులు మాత్రం తమ ప్రాంత ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇటువంటివి జరిగాయని ఆరోపించలేదు. కాని, రైతులు ఎన్నో బాధలకు మాత్రం లోనయ్యేవారు. మొదట శిస్తును అధికారులు నిర్ణయిస్తే, అది హెచ్చుగా ఉన్నప్పటికి, ప్రజలంగీకరించేవారు. ఆ తర్వాత పంటలో $\frac{1}{2}$, లేదా $\frac{1}{3}$ వంతును కట్టాలని, తిరిగి రాజు వాటాను 50 శాతానికి, మార్కెట్ రేటు కంటె హెచ్చుగా కొనడానికి బలవంతంగా అంగీకరింపజేసేవారు.

అలాగని, ఆర్థిక విధానాలు పూర్తిగా నిరంకుశంగా, కర్కశంగా ఉన్నాయని చెప్పలేం. జబ్త్ (Zabt) విధానంలో భూమి శిస్తు అధికారాభివృద్ధికి సహాయం చేసిందని అంటారు. అందుక్కారణం, శిస్తు నిర్ణయంలో వేర్వేరు రేట్లను, ముఖ్యంగా మంచి గిరాకీ ఉన్న పంటలపై విధించడం; రెండవది బంజరు భూములు సాగుకు పనికి రాకపోతే, తక్కువ శిస్తును విధించడం; కొన్నాళ్ళకు పూర్తి శిస్తు స్థాయికి చేరడం. మొదటి విధానం వల్ల, వ్యాపార సంబంధమైన పంట అభివృద్ధి చెందేది; రెండవ విధానం వల్ల, సాగుబడి పెరిగేది. మొత్తం మీద, రెండింటి వల్ల, రైతులకు మిగిలిన పంటల్లో కొంత భాగ ముండేది. ఒక వేళ పండిన అధిక పంటలో అతనికి భాగం లేకుండా ఇచ్చినట్లయితే, అందరు రైతులు పేదరికానికి గురయ్యేవారు. అందుచేత, వారిలో వారికి, వారి అంతరాలను బట్టి, భూమి శిస్తు నిర్ణయాలు జరిగేవి. 18వ శతాబ్దపు నాటి కొన్ని ఆధారాలను పరిశీలిస్తే, చిన్న చిన్న మన్సబ్‌దార్లు (mansabdars) తమ చిన్న జమిందార్లపై ఒత్తిడి తేగా, వారు తిరిగి రైతులపై భారాన్ని మోపేవారు. దీనిని భరించలేక రైతులు పొరుగు ప్రాంతాలకు వలస పోయేవారు. కాని, జమీందార్లలో జోర్‌తాలాబ్ (Zortalab) అనే వర్గం వారు, రైతులు వలస పోవడం వల్ల బాగుపడ్డారు.

ఏమైనా, భూమి శిస్తు విధాన మంతా లేని వారిని ఇబ్బంది పెట్టడానికే రూపొందించినట్లు కనిపిస్తుంది. భూమిపై హెచ్చు హక్కులున్నట్లయితే, ఈ భార మంతా సామాన్య రైతులు భరించే వారు. ఒక వేళ ఒక రేటుపై భూమి శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే, చిన్న రైతులకు ఇంకా ఇబ్బందులుండేవి. కాని, మోతుబరి రైతులకు అంత ఉండేవి కావు. అందుచేత, పేద రైతులు సనాతనమైనప్పటికీ, ముతక బియ్యం పంటలను మాత్రమే పండిస్తుంటే, మోతుబరి రైతులు మంచి మార్కెటున్న పంటలను పండించి, అధిక లాభాన్ని ఆర్జించేవారు. ఆవిధంగా పేత రైతులు ఇంకా పేదరికానికిలోనై, వడ్డీ వ్యాపారస్తుల దగ్గర హెచ్చు వడ్డీకి రుణాలను తీసుకొని విత్తనాలను కొనడం, తమ పశువులు మేతమేయడం వరకే ఉపయోగించుకొనేవారు. కాని, ఆర్థికంగా అభివృద్ధి కోసం ఈ రుణాల నుపయోగించ లేకపోయేవారు. ఒక్కొక్కసారి గుజరాత్‌లో వలసపోయిన రైతులను తిరిగి బలవంతంగా రాజు తన ప్రాంతాళ్లకు రప్పించుకొని, సాగుచేయించి, శిస్తులను వసూలు చేయించేవాడు. దీని వల్ల, కొందరు రైతులు తమ జీవనాధారానికి కావలసిన ముఖ్యమైన అవసరాలను తీర్చుకోలేక, పేదరికంతో బాధపడుతుండేవారని, బెర్నియర్ (Bernier) రాశాడు. అతడు, దేశమంతా సరైన సాగుబడి పంటలను వారు పండించలేకపోయేవారని, చివరకు నీటి కాలువలను అభివృద్ధి పంటలను వారు పండించలేకపోయేవారని, చివరకు నీటి కాలువలను అభివృద్ధి చేసినట్లయితే నీటిపారుదల అభివృద్ధి చెందిఉండేదని, అలా జరగక పోవడం చేత, ఎంతో ఉత్పత్తినిచ్చే భూములు కూడ సరైన రైతులు, కార్మిక జనాభా, సాగుబడి లేక, నిస్సారంగా ఉండిపోయాయని రాశాడు.

అలా అని పూర్తిగా మొగల్ రాజులు రైతులను పీడించేవారని అనలేం. వారి శ్రేయస్సును కోరడం, సాంప్రదాయక వ్యావహారిక దృష్ట్యా ప్రాథమిక అవసరమైనప్పటికి, ప్రజలను దయాదాక్షిణ్యం లేకుండా పరిపాలించడం, వారి హక్కుగా అంగీకరింపబడలేదు. చివరి రోజుల్లో ఔరంగజేబ్ కూడ తన వైఫల్యం వల్లనే రాజ్యం వినాశానికి గురైందని బాధపడలేదు. కాని, రైతు (raiyat) ని

BRAOU

సంరక్షించ లేకపోయానని, తన బాధను కులీనులకు ఉత్తరంలో వ్యక్తం చేశాడు. ఇతని సలహాలను అధికారులు రాజధానికి సమీపంలో ఉన్న రాష్ట్రాలలో పాటించక పోయినప్పటికి, దూర ప్రాంతాలలో పాటించబడేవి. ఆకారణాల వల్లనే, జమీందారులు రైతుల భూములను సాగుచేయడానికి, తమ స్వంత భూములుగా మార్చడానికి, సందేహించేవారు.

బెర్నియర్ (Bernier) చెప్పినట్లుగా మొగల్ ల కాలంలో ఆర్థిక విధాన మంతగా పటిష్ఠంగా లేకపో యినప్పటికి, గ్రామాల్లో మాత్రం పండే పంటల్లో హక్కు గలవారందరికీ, మొగల్ నిధానం లాభాన్ని కలుగచేసేది. వసూలు చేసిన శిస్తు $\frac{1}{2}$ నుండి $\frac{1}{3}$ మధ్య ఉన్నప్పుడు, దాని మీద నికరమైన శిస్తు $\frac{1}{3}$ నుండి $\frac{1}{4}$ వరకు తీసుకొనబడేది. ఆ విధంగా ఉండే వ్యత్యాసాన్ని జమీందార్లు, గ్రామ పెద్దలు వ్యవసాయానికి సంబంధించిన కొన్ని కులాలు తీసుకొనేవారు. ఒక వేళ భూములను విస్తరించాలని, లేదా పాగాకు వంటి కొత్త పంటలను వేయాలనే ఆలోచన ఉంటే, వ్యవసాయ రంగంలో సంబంధమున్నవారందరికీ లాభం కల్గేది. ధన రూపంలో శిస్తును చెల్లించాల్సొచ్చినపుడు, పంటల అభివృద్ధి చేసి, పంట పంటకు మార్పిడి చేసుకొనేవారు. దీనివల్ల, ధనవంతుడైన రైతు బాగుపడితే, పేదవారు మరింత ఇబ్బందులకు లోనై, మధ్యన వడ్డీ వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉండేది.

అలా అని, మొగల్ ల కాలంలో గ్రామాల్లో రైతులు పేదరికంతో ఉన్నారని చెప్పలేం. వారిలో కూడ శక్తివంతులైన ఖుట్ లు (Khuts), తక్కువ స్థాయికి చెందిన బాలాహోర్ Balahar), రెండు వర్గాలుగా ఉండేవారు. వీరు శిస్తు వసూలు చేయడానికి జాగీర్, జమీందారీ, రైతు గ్రామాలుండేవి. ఒక్క ఫతేపూర్ పరగణాలో 8 రైతు, 9 జమీందారీ గ్రామాలుండేవి. వీటిలో మొదటి వానిలో 2 ఐమ్మా (aimma) గాని, మరి కొన్ని విద్యార్థి వేతనంగా ఇవ్వబడేవి. రెండు పూర్తిగా విడిచి పెట్టబడేవి. ఒకటి జబ్త్ (Zabt) ప్రకారంగా శిస్తు వసూలు చేయబడేవి. మరొకటి, భూమి శిస్తు వసూలు చేసే వానికి ఇవ్వబడ్డాయని, సిద్దిక్కి (Siddiqi) రాశాడు. మొత్తం మీద, ప్రభుత్వమంటే బలవంతంగా శిస్తు వసూలు చేసే శిస్తు వసూలు చేసే యంత్రమనే భావం. ఫతేపూర్ లోని గ్రామ ప్రజలకు అంతలా కలలేదు. అక్కడి 17 గ్రామాల్లో రెండు గ్రామాలు మాత్రం, రైతు బాధలు చూడలేక విడిచిపెట్టబడ్డాయి.

చివరకు భూమి శిస్తుపై రకరకాల అభిప్రాయాలు, హక్కులు ఉండగా, ఒకటి మాత్రం నిజం; ఆస్తిపై హక్కులు, మార్కెట్ లో వీటి విలువ పెరగడం. మొగల్ చక్రవర్తులు ప్రవేశపెట్టిన రకరకాల విధానాలు, ప్రయోగాల వల్ల వ్యవసాయోత్పత్తి పెరిగింది. దాని వల్ల, జమీందారుల హక్కులు కూడ వంశపారంపర్యంగా వచ్చాయి. అమ్మడగ్గవి, తనఖా పెట్టిన వాటి విలువలు కూడా పెరిగాయి. మొగల్ చక్రవర్తులు భూమి శిస్తు వసూలుకై, జమీందారులపై హెచ్చుగా ఆధారపడేవారు. అలా చేయడంలో వారు సంపాదించిన ఇతర హక్కులను ఉపయోగించుకొనేవారు. దీని వల్ల జమీందార్లలో కూడ కొన్ని వర్గాలు ఏర్పడ్డాయి. కొందరు శిస్తులు కట్టేవారు. మరికొందరు జాగీర్దార్లు భూములను ఉంచుకొనేవారు. మరికొందరు వంశపారంపర్యంగాక, రాజు అనుగ్రహంపై హక్కులను సంపాదించే వారు. ఈ విధంగా శిస్తుతో సంబంధించి సాగు చేయడం వల్ల, కొందరు బలవంతులైన జమీందార్లు దీనిని అవకాశంగా తీసుకొని, విశాల భూములను తాలుకాదార్లుగా సంపాదించి, జమిందార్లపై వీరు జమీందార్లుగా ఉండేవారని సిద్దిక్కి (Siddqi) రాశాడు.

ఈ విధంగా బెంగాల్ లో ముర్షిద్ ఖులీఖాన్ (Murshid Quli khan) 6 పెద్ద జమీందారులను రూపొందించాడు. ఇవి సుబాలో కంటే ఇంచుమించు సగం శిస్తును చెల్లించేవి. కాని, వీరి హక్కులు

BRAOU

ఒకరి నుండి మరొకరికి అన్యాక్రాంత మవడంవల్ల, వీరి ఆస్తులకు మార్కెట్‌లో మంచి గిరాకి ఉండేది. దీనివల్ల, గ్రామ పెద్దలు, రెవిన్యూ అధికారులు ఈ హక్కులను కొనడానికి పోటీపడి, జమీందార్లుగా అయ్యేవారు. కేంద్ర పరిపాలనలో లోపాలుండడంవల్ల, 18వ శతాబ్దం నాటికి జాగీర్ విధాన మంతరించడానికి బదులు, తిరిగి వంశపారంపర్య హక్కులతో ఉద్భవించింది. కాని, ఈ హక్కులు మాత్రం మరొకరికి అన్యాక్రాంత మయ్యేవికావు. నిజానికి మదద్-ఇ-మాష్ (madad-i-mash) గ్రాంట్లను వంశపారంపర్యంగా పొందవచ్చు, లేదా విక్రయించొచ్చు. ఈ విధంగా పండిన పంటలో కొంత భాగాన్ని తమ హక్కుగా కోరడాన్నుండి, శాశ్వత ఆస్తిదార్లుగా మారడం, మొగల్‌ల చివరి శతాబ్దంలో సామాన్యంగా అగుపించేవి. ఈ కారణాల వల్ల, ప్లాసీ యుద్ధం నాటికే, రాబోయే శాశ్వత శిస్తు విధానం రూపురేఖలు అగుపించాయి.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత వర్గం వారు మొగల్‌ల శిస్తు విధానాల వల్ల లాభాన్ని పొంది, తర్వాత ఆ సామ్రాజ్యం విచ్ఛిన్నమౌతుంటే అది వారికి ఒక వరంలా అయ్యింది. ఒక విషయంలో మాత్రం వారు పేద రైతులతో సమానంగా ఉండడానికి అంగీకరించారు. అది ఏమిటంటే వారు శిస్తు కట్టినప్పుడు వీరు కూడ పేద ప్రజలవలె తిరుగుబాటు దార్లుగా శిక్ష అనుభవించేవారు. ఒక్కోసారి బానిసత్వం లేదా మరణశిక్ష పొందేవారు. కాని శిస్తు వసూలు అంటె అగ్రస్థాయి వర్గాలు మధ్య వర్తులుగా ప్రవర్తిస్తే వసూలు అయ్యేది. అందుచేత వీరి చారవ వలనే శిస్తు బలవంతంగా రైతులనుండి వసూలు అయ్యేది.

ఇటువంటి మధ్యవర్తిత్వం వల్ల మొగల్ సామ్రాజ్య చివరి రోజుల్లో జాట్‌లు, శిక్కుల తిరు గుబాట్లు జరిగాయి. కాని, శిస్తు వసూలు శక్తివంతులు, బలహీన వర్గాలపై సమానంగా భారం పడేది. జమీందార్ల పై సంపాదన కూడ దెబ్బతినేది. దాని కారణంగా, తిరుగుబాట్లు, అలజడులు జరిగేవి. శిస్తు విధానంలో పెద్ద మార్పులు వస్తాయని తలచేవారు. కాని స్వల్పంగానే జరిగాయి. రైతులు కూడ ఇబ్బందులకు గురయ్యేవారు. దీనికి కారణం, భూమిలో పంట, కార్మికుల స్థితి గతులు క్లేజించడమే. ఆవిధంగా, 18వ శతాబ్దం నాటికి మహారాష్ట్రులతో యుద్ధాల వల్ల కొంత నాశనం కల్గినప్పటికి, అక్బర్ కాలం కంటే మరీ హీనంగా లేదు.

మన్సబ్‌దార్లకు జీతాలివ్వడానికి కావలసిన జాగీర్లు (Jagirs) లేనప్పుడు, నిల్వ ఉండిపోయిన నిధులపై ఆధారపడేవారు. దీనిక్కారణం, నిజానికి పరిపాలనా వైఫల్యమే. అధికార్లు పండిన పంట నుండి సరిగ్గా శిస్తును వసూలు చేయకపోవడం. అది వారి అసమర్థతకు నిదర్శనం. కాని, జాగీర్దార్లు మాత్రం, తమకు కల్గిన ఆర్థిక దుస్థితికి తమ వద్ద నున్న ఆకస్మిక సేనాదళానికయ్యే ఖర్చులను తగ్గించుకొంటే, శిస్తు చెల్లించే రైతులపై ఆధారపడేవారు. దీనివల్ల చిన్న మన్సబ్‌దార్లు ఇబ్బందులు పడుతుంటే, జోర్ తాలాబ్ జమీందార్లు (Zor talab Zamindars) సుఖంగా ఉండేవారు. ఆవిధంగా, హెచ్చుగా రైతులను ఇబ్బంది పెట్టడం వల్ల, వ్యవసాయ రంగంలో వారు తిరుగుబాటు చేయడం పరిపాటైంది. గ్రామీణ ప్రాంతాలలో వారు తిరుగుబాటు చేయడం పరిపాటైంది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత శ్రేణి వర్గం వారు (Elite) మొగల్‌ల పతనాన్ని ఒక అవకాశంగా భావించారు. మన్సబ్‌దార్లు, జాగీర్‌దార్లను తప్పించిన కొన్ని సాంఘిక వర్గాలు తమ హక్కులను పదిలపర్చుకొన్నారు. ఏమైనప్పటికి, మొగల్ సామ్రాజ్య పతనం గ్రామీణ పెద్దలకు రాజకీయ, ఆర్థిక రంగంలో ఎంతో మేలు చేసింది.

నిజానికి వ్యవసాయ మిగులు భూముల నుండి రాబడి రాజు వర్గాలకు, జమిందార్లకు, భూస్వాములకు ఎంతవరకు చెందుతుందో చెప్పడం కష్టం. జమిందార్ల వద్ద నున్న సైనిక బలాన్ని బట్టి చూస్తే, వారు

BRAOU

అంత చిన్నవారని చెప్పలేం. తర్వాత అమ్మాదార్ల ammadars) కు అంటే, చక్రవర్తికి పౌరోహిత్యం చేసేవారికి 2 నుండి 5 శాతం వరకు భూమి శిస్తుగా వేర్వేరు ప్రాంతాలలో ఇవ్వబడేది. చివరకు వసూలైన శిస్తులన్నీ అంచనా వేస్తే, భారీ జాతీయ ఉత్పాదనలో $\frac{1}{3}$ నుండి $\frac{1}{2}$ వరకు, చక్రవర్తికి, మన్సబ్‌దార్లకు శిస్తుగా వెళ్ళేది. చక్రవర్తి రాబడి క్రింద ఖలీసా (Khalise) భూస్వాములు చెల్లించే సుంకకాలొచ్చేవి. ఇది కాలమాన పరిస్థితుల బట్టి కూడ మారేది. ఖలీసా భాగం, మొత్తం జమ అయినదాంట్లో 5 నుండి 25 శాతం మధ్య ఉండేది. మిగిలిన శిస్తులపై రాబడి మన్సబ్‌దార్లకు వారి స్థాయిలబట్టి ఇవ్వబడేది. ఆవిధంగా 1646లో, వాటిలో, 655 మంది 615 శాతం వసూలుచేసిన శిస్తును పంచుకొన్నారు. జాగీర్లైతే జమ అయిన దాంట్లో $\frac{6}{7}$ భాగం నుండి 8,210 మన్సబ్ తీసుకొన్నారు. ఆవిధంగా, జనాభాలో, అత్యధిక భాగం వ్యవసాయ మిగులును శిస్తుగా చెల్లించేవారు. కాని, ఇది ఆర్థిక విధానంపై ఎంతో ప్రభావాన్ని చూపించింది.

అందుచేత, మొగల్ సామ్రాజ్యం కొంత కాలం కొనసాగాలంటే, ఈ సామ్రాజ్య పాలనా వర్గం రైతులను ఇబ్బందులు పెట్టకుండా పదిలేవారు కారు. అందువల్ల, 1647లో మన్సబ్‌దార్ల రాబడిలో, అంటే 445 అగ్ర కులీనుల రాబడి, సుమారు 77.2 శాతం రక్షక భటుల నిర్వహణకే సరిపోయేది. అందులోను, గుర్రపు రౌతుల పోషణకే సరిపోయేది. అటువంటివారు 1647 లో 1,85,000 ఉండేవారు. వీరి తర్వాత 70,000 అశ్విక దళం, 40,000 ఫిరంగిదళం, 40,000 కాల్బలంకే సరిపోయేది. ఇలా సైనిక బలమే గాకుండా, సైన్యంలో ఇతరత్రా భటులకు, కులీనులకు, రాజపరివారులకు, సైనికులపై ఆధారపడే కుటుంబాలకు, మొత్తం సుమారు 26 మిలియన్ల జనానికి కనీస జీవనోపాధి కోసం, భూమిపై రాబడి ఖర్చయ్యేది. కాల్బలం వేతనం నెలకు 100 నుండి 400 దాము (dams) లుండేది. వీరందరికి భూమిలో మిగులు పంట నుండి శిస్తును వసూలు చేసి, జీవనాధారాన్ని కల్పించేవారు.

ఈ విధంగా సైనిక దళాల వేతనానికై ఎంతో ఖర్చౌతుంటే, మొగల్‌ల విలాస జీవితానికి మరికొంత ఖర్చయ్యేది. ఢిల్లీ బజార్‌లో ఒక యువ కులీనునకు కనీస జీవిత అవసరాలకు రు. 100,000 ఖర్చయ్యేదని, దలాస్ ఖిలీఖాన్ అన్నాడు. ఇరాన్, మధ్య ఆసియా నుండి విలాస వస్తువులు దిగుమతి అవుతుంటే, నిత్యం ఇంటికి అవసరమయ్యే వస్తువులు ఎగుమతి అయ్యేవి. వీరు కూడ తమకు కావలసిన నిత్యావసర వస్తువులను బలవంతంగా రాబట్టుకొనేవారు. లేదా, ఈ వస్తువులను విదేశాల నుండి వచ్చే అత్యంత విలాస వస్తువులతో మార్పిడి చేసుకొనేవారు. ఆవిధంగా, వీరివల్లనే, విలాసవంతమైన వస్తువులు దిగుమతి అయ్యేవి. ఒక వేళ విదేశాల నుండి రాకపోయినట్లయితే, దేశంలో కార్ఖానాలో తయారుచేసుకొనేవారు. అంటే, ఈ కులీనుల వల్లనే వాటి ఉత్పత్తి, గిరాకి పెరిగేవి. బక్తావర్ ఖాన్ (Bakhtawar khan) అనే అతను, ఢిల్లీ, ఆగ్రా, లాహోర్, బుర్‌హన్‌పూర్‌లలో, కార్ఖానాలను నెలకొల్పాడు. బెర్నియర్ (Bernier) కూడ, "చక్రవర్తి, ప్రముఖ ఓమరా (Omarh) వంటి కళాకారుల్ని, పనివారిని గృహంలో ఉంచుకొని, వాళ్ల పిల్లలను చదివిస్తూ, పోషించక పోయినట్లయితే, భారతదేశంలో ఈ కళలు అంతరించిపోయి ఉండేవి" అన్నారు.

కాని, చక్రవర్తి, కులీనుల వద్ద ఉన్న పనివారు, సిబ్బంది, కేవలం కనీస జీవనాధారంతో గడిపే వారు. కాని, వారి జీవన స్థితిగతులను విలువ కట్టడానికి సరైన ప్రమాణ మున్నట్టయితే, వారు ఆవిధంగా పేదరికంలో ఉన్నారో, లేదో చెప్పొచ్చు. పనివారిలో మంచి నిపుణులుండేవారు. వారు 14 రకాలుండేవారు. వారికి కొన్ని ప్రత్యేకమైన ఉద్యోగ విధులుండేవి. నేతపనివారు (Weavers) సన్నని మస్లిన్ బట్టలను నేస్తే, బంగారు నగలు చేసే స్వర్ణకారులను చక్రవర్తి ప్రోత్సహిస్తే, వారు

BRAOU

ఆర్థికంగా బాగా ఉన్నట్టే. వారి వేతనాలతో, వారిలో 10 మంది పనివారిపై పెద్ద పనివారుగా, హుడా (hude), మిర్దా (mirdah) అనే వారుండేవారు. వారి వేతనాలలో తేడాలుండేవి. ఎద్దుల బండిని లాగే వానికి రోజుకు 12 దాము dams)లొచ్చేవి. అంతేకాకుండా, బండిని లాగే వానికి రోజుకు 6 దాముల (dams) చొప్పున సంవత్సరమంతా ఇచ్చేవారు. ఈ విధంగా పండిన పంటలో పెచ్చు భాగం ఈ నౌకర్లకు, వేతనాలకు ఇవ్వబడేది. కాని, వారు తయారు చేసిన వస్తువులకు బజారులో గిరాకి ఉండాలి.

ఇక మేధావి వర్గమైతే, వృత్తి రీత్యా సంబంధించినంత వరకు, మొగల్ ల కాలంలో అంత పెచ్చుగా ఉండేది కాదు. కాని, చక్రవర్తి సామంత రాజులు వారిని పోషించేవారు. ఆ రోజుల్లో అప్పుడు ఐరోపాలో వలె, కళాశాలలు, విద్యా సంస్థలు లేవని బెర్నియర్ (Bernier) రాశాడు. కవీశ్వర్లు, పండితులు, కళాకారులు, వైద్యులు అంతా, చక్రవర్తి, కులీనుల అనుగ్రహం మీద ఆధారపడేవారు. వీరే సంఘంలో మధ్య తరగతి స్థాయికి చెందేవారు. రైతుల అధిక పంట వల్ల ఇటువంటి సాంస్కృతిక వర్గం పోషించబడేది. అయినప్పటికి, ఈ పాలక వర్గం ఆర్థిక విధానాలపై పెచ్చు వ్యయం చేసేది. చక్రవర్తి నుండి, ధనవంతులైన రైతుల వరకు, మార్కెట్‌లో పండ్ల వ్యాపారం కోసం ఖర్చు పెట్టేవారు. మధ్య ఆసియాలో ఇరాన్ వలె, భారతదేశంలో రకరకాలైన పండ్లను పండించేవారు.

వ్యాపారంలో కులీనుల పాత్ర కీలకమైంది. వీరు వ్యవసాయ రంగంలోను, ఎగుమతి, దిగుమతుల్లోను, ముఖ్యంగా ఎగుమతులను పెంచడానికి ఎక్కువ కృషి చేసేవారు. అందుచేత, పాలక వర్గంలో రాజవంశపు వారి నుండి, చిన్న షిక్‌దార్లు (Shiqdars) వరకు, వ్యాపారంలో ఆసక్తిని కనబర్చారు. మీర్ జుమ్లా (Mir Jumla) అనే వ్యాపారికి, మొగల్ ల కొలువులో ఉద్యోగంలో చేరే ముందర, ఎన్నో ఓడలుండేవి. అయితే, ఇతని వ్యాపారానికి, మిగతా వ్యాపారస్తులకు అంత భేద ముండేది కాదు, ఒక విషయంలో తప్ప. అతని పెట్టుబడి మాత్రం, చక్రవర్తి ఖజానా నుండి పాక్షికంగా వచ్చేది. కాని, మిగిలిన వారు ఎర్ర సముద్రం, పర్షియన్ గల్ఫ్ మొదలగు ప్రాంతాలకు ఓడలపై వ్యాపారం చేసేటప్పుడు, కొంత ధైర్యసాహసాలను చూపేవారు. చక్రవర్తి, కులీనులు వ్యాపారం చేసేటప్పుడు, మిగిలిన వారి వ్యాపారం కొంచెం దెబ్బతినేది. ఉదాహరణకు, 1640 లో అప్పటి మొగల్ చక్రవర్తి ఆసఫ్‌ఖాన్ (Asaf Khan) అహ్మదాబాద్ బట్టలపై రు. 100,000 పెట్టుబడి పెట్టి, సాలివాళ్లు, అద్దకం వారు, ఇంకా సంబంధిత ఇతరులపై తన వ్యాపారపు పనులు పూర్తయ్యేవరకు, ఆంక్షలను విధించాడని దాగ్ రిజిష్టర్ (Dagh Register)లో ఉంది. ఇలా చేయడానికి కారణం, ఇంకా పన్నులు వసూలు చేయడానికైతే, దీని వల్ల మిగతా వ్యాపారస్తులు, వస్తుమార్పిడి కూడ దెబ్బతినింది. ఉదాహరణకు, సుబేదార్ షయిస్తఖాన్, అప్పటి బెంగాల్ యువరాజు అజింష్‌షాన్ (Azimsh shan), తమ ఆజ్ఞలతో మిగతా వ్యాపారస్తుల వ్యాపారాన్ని క్రుంగదీశారు. ఉప్పు మీద రాజ వంశీయులు గుత్తాధిపత్యం చేయడానికి కారణం, పన్నులను పెచ్చుగా వసూలు చేయడానికే. షయిస్తఖాన్, లేదా అజిముష్‌షాన్, వ్యాపారస్తులను తాము నిర్ణయించిన ధరలకే వస్త్రాలను కొనాలని నిర్బంధిస్తూ, తమ లాభాలను పెంచుకొనేవారు. దీనివల్ల, వ్యాపారం ఎంతో కాలం సాగదనిపించేది. ఔరంగజేబ్ కూడ గుజరాత్‌లోని అధికారులను పిల్చి, ధాన్యాన్ని తక్కువ ధరలకు కొనవద్దని, పెచ్చు ధరలకు అమ్మవద్దని శాసించేవాడు.

మొగల్ ఆర్థిక విధానంలో లోటుపాట్లు, అధికారుల బలహీనత, కోశాగారంలో పెచ్చుగా పెట్టుబడులు పెట్టడమే. ఆవిధంగా చేయకపోయినట్లయితే, ఖజానా ధనరాసులతో నిండి, తమ రాజకీయ

BRAOU

ప్రయోజనాల కుపయోగపడేది. ఆర్థిక విధానం దృష్ట్యా, దాచిపెట్టడమంటే, ఉత్పత్తికయ్యే విధానాలను నాశనం చేయడమే. డిలాయెట్ (De Laet), అక్బర్ మరణించేటప్పుడు 522.4 మిలియన్ల ఫ్లోరిన్లు న్నాయని రాశాడు. కులీనులు కూడ 3 నుండి 10 మిలియన్ల వరకు నిల్వచేశారని, షయిస్తఖాన్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్నప్పుడు, 380 మిలియన్ రూపాయలను, చెయ్యవలసిన దానికంటే పెచ్చుగా ఖజానాలో నిల్వచేశాడని రాశాడు.

మొగల్‌లలో, ఉద్యోగస్తుల్లో ముఖ్యమైనవారు, పారశీకులు, మధ్య ఆసియా నుండి వచ్చినవారు. 1679-1707 మధ్య, 1575 కులీనుల్లో 1,000 మంది సైనికులపై హోదా ఉన్నవారే; 182 మంది హిందువులు; అందులో పెచ్చు మంది రాజపుత్రులు, మహారాష్ట్రులు, ఆతర్వాత 69 మంది ముస్లింలు. హిందూ మన్సబ్‌దార్లలో పెచ్చుమంది చక్రవర్తి అనుగ్రహాన్ని పొందినవారే. వీరు చిన్న చిన్న ప్రయోజనాలను ఆశించినవారు కాదు. కాని, ఇండియా ముస్లింలు మాత్రం సాంఘిక వర్గాల నుండి వచ్చినవారే. అంటే, పాలక వర్గంలో క్రొత్తగా ఉద్యోగస్తులను నియమించేటప్పుడు, సాంఘిక వర్గాలకు చెందినవారయ్యేవారు. అందుచేత, అర్హత, తెలివితేటలున్న స్థానిక ప్రజలు పండిన పంటను కొంత ఆశించేవారు. ఆర్థిక విధానం వృద్ధి చెందడానికి, వనరులను బయట రాష్ట్రాల నుండి తీసుకొనివచ్చి, రాజధాని మొదలైన కేంద్ర పాలిత స్థావరాలకు చేరేటట్లు చేసేవారు. ఏదైనా పొరుగు రాజ్యాన్ని ఆక్రమించుకొనేటప్పుడు, అక్కడి రాజు మేధావుల కోసం చేసిన వాగ్దానాలు, అక్కడితో ముగించి వేయబడేవి. ఇలా పై రాష్ట్రాల నుండి వచ్చే వనరులలో, విలాస వస్తువులపై చక్రవర్తి, కులీనులు ఖర్చు పెట్టేవారు. గోల్కొండ వశమైనప్పుడు, మొగల్ అధికార్లు అక్కడి అధిక వనరులను నేరుగా కేంద్ర స్థావరమైన ఔరంగాబాద్‌కు తరలింప జేశారు అదే విధంగా, గోల్కొండ ధన రాశులు దోచుకోబడ్డాయని, రిచర్డ్స్ (Richards) రాశాడు. అంటే, స్థానిక ప్రజలకు మొగల్ సామ్రాజ్య మంటే, విదేశీయుల నుండి, దూర రాష్ట్రాల వనరుల నుండి ధనరాశులను దోచుకొనివచ్చి, స్థానికంగా చిన్న చిన్న రాజులకు అందులో కొంత భాగమిచ్చేదిగా, కన్పించింది.

ఇటువంటి వ్యతిరేక విధానానికి, మొగల్ సామ్రాజ్యంలో కొన్ని నిశ్చిత లక్షణాలు కూడ ఉన్నాయి. పంటలో అధిక మిగులును మొగల్ చక్రవర్తులు బలవంతంగా గుంజినప్పటికీ, వారి పరిపాలన వల్ల దేశంలో కొంత వరకు శాంతిభద్రతలు, సంరక్షణ ఉండేవి. 1570 నుండి అక్బర్ సామ్రాజ్యం పటిష్టమైనప్పటి నుండి మరో 100 సంవత్సరాల వరకు, దేశంలో చాల మంది యుద్ధమంటే అంత భారం లేకుండా జీవించేవారు. శాంతిభద్రతలు, సంరక్షణలో అలా కొన్ని శతాబ్దాల వరకుండే చిన్న రాజ్యాలు ఒక్క సారిగా ఔరంగజేబ్ కాలం నాటికి, ఒడుదుడులకు లోనయ్యాయి. శాంతి భద్రతలుండడం వల్ల, ఆర్థిక పరిస్థితులు మెరుగుబడి దేశ, విదేశీయులతో వ్యాపారం పెరిగింది. ఒక విధంగా చూస్తే, మొగల్‌ల కాలంలో, జాతీయ సమగ్ర సమైక్యత వ్యాపించింది. వ్యాపార రీత్యా వేర్వేరు వాణిజ్య కేంద్రాలు కలుపబడ్డాయి. గుజరాత్, బెంగాల్ మధ్య, వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయి. అక్కడి నుండి వ్రత్తి, సిల్క్ విరివిగా ఎగుమతి, దిగుమతి అయ్యేవి. అలాగే, ఆగ్రా నుండి వస్త్రాలు, అహ్మదాబాద్, బ్రోచ్ (Broach) వరకు ఎగుమతయ్యేవి. ఇదంతా, మొగల్‌ల కాలంలో శాంతిభద్రతలు లేకపోతే, జరిగేవి కావు. అలా ఎంతవరకు అభివృద్ధి చెందాయంటే, 19వ శతాబ్దంలో పట్టణ ప్రాంతాలన్నీ మంచి వ్యాపారంతో కళకళలాడేవి. పట్టణాలంటే వ్యాపార రవాణాలకు మంచి కీలక కేంద్రాలు. అంతేగాక, ఆ కేంద్రాలు వ్యవసాయ, వ్యాపార, రవాణాలకు మంచి కీలక కేంద్రాలు. అంతేకాక, ఆకేంద్రాలు వ్యవసాయ ఉత్పత్తికి ఎంతో దోహదం చేశాయి. ఆగ్రా, అంటే ఉత్తర భారతదేశంలో, ఒక పెద్ద వ్యాపార కేంద్రమైంది. ఇంకా, దేశ రాజధానని

BRAOU

ప్రకటించడం వల్ల, మరింత పెరిగి, అందరు వ్యాపారస్తులు అక్కడికి చేరుకొనే వారని, థేవినాట్ (Thevenot) అన్నాడు. అలాగే, దక్షిణ భారతదేశంలో, దక్కన్‌లో, దౌలతాబాద్ మంచి విక్రయ కేంద్రంగా ఉండేది. కొంత కాలమైన తర్వాత, ఔరంగాబాద్ పేరుపొందింది. అలాగే, బెంగాల్‌లో రాజమహల్ (Rajmahal) వ్యాపార కేంద్రంగా క్షీణించగా, ఢక్కా అగ్రగామైంది.

వ్యాపారం జరిగేటప్పుడు, అధికార్లకు, వారి దగ్గర ఉన్న పనివారికి, కానుకలివ్వడం పరిపాటి. దీని వల్ల, వ్యాపార ధరలు పెరిగాయి. వాటిని తగ్గించమని పెద్ద అధికార్లకు సామాన్య ప్రజలు వినతి పత్రాలను సమర్పించేవారు. కాని, వారు కానుకలు లేకుండా పరిష్కరించేవారు కాదు. ఒక్కొక్కసారి, వర్తకులు బహుమతుల నివ్వలేదని, వారిని కారాగారాలలో బంధించి వేసేవారు. అలాగే, వ్యాపారస్తులనుండి రుణాలను అధికారులు తీసుకొన్నప్పటికీ, అవి తిరిగి ఇవ్వబడేవికావు. షయిస్తఖాన్ ఒక అద్భుతమైన కళాఖండాన్ని రూపొందించాలని, బలవంతంగా వ్యాపారస్తులపై రుణాలను రుద్దాడు. సంవత్సరానికి 25 శాతం బలవంతంగా వసూలు చేస్తే, పైగా ఆమూలధనాన్ని, పూర్తి సంవత్సరం వడ్డీతో సహా, 6 లేదా 8 నెలల తర్వాత 50 శాతం వరకు వడ్డీని వసూలు చేసేవారు. అలాగే, కొన్ని వస్తువులపై చక్రవర్తి, అతని కులీనులు గుత్తాధిపత్యాన్ని చేయడం వల్ల, ప్రజలకు ఇబ్బందులు కల్గేవి. 1630 లో ఆగ్రాలో నీలిమందు వల్ల, 1655 గుజరాత్‌లో ఉప్పు వల్ల, ప్రజలకు అలాగే ఇక్కట్లు కల్గాయి. అందువల్లనే, రాజమహల్‌వద్ద ఐరోపా మత గురువు, గుమస్తాలు, చిన్న అధికారుల వలయం నుండి తప్పించుకొని, రుణాలు లేకుండా పాస్‌పోర్ట్‌ను సంపాదించమంటే, ఒక పెద్ద వ్యాపారాన్ని చేసినట్లుగా భావించడమైంది.

ఈ విధంగా అన్యాయంగా శిస్తులను వసూలు చేయడమే గాక, దేశంలో సరకులపై పన్ను (customs)ను, 8 రకాలుగా మొగల్ అధికారులు విధించేవారు. అందుకు, ప్రజలెంతో బాధపడేవారు. ఔరంగజేబ్ కాలంలో షహీబుద్దీన్ తాలిష్ (Shahibuddin Talish), బాసిల్ (Basil), కస్టమ్స్ సుంకం (custom duties), ప్రతి వ్యాపారస్తుని పైన తప్పని సరిగా విధింపబడేవి. గులాబి పువ్వులు అమ్మినవాని నుండి, మట్టి అమ్మేవాని వరకు, ఈ సుంకాలు విధించబడేవి. వీటితోబాటు, జకాత్ (Zakat), లేదా రాబడిలో $\frac{1}{40}$ వంతు ప్రయాణీకుల పైన, వ్యాపారస్తులు, గుర్రపు రౌతుల పైన విధించబడేది. ఈ పన్నుల వల్ల ప్రజలు బాధపడేవారు. రోడ్ల పైన, ఫెర్రీల పైన, ఏ గుర్రపు రౌతుగాని, బండివాడైనా నడిస్తే, దీనార్ (dinar) చెల్లిస్తేగాని, వదిలేవారుకారు. నదుల మీద పడవలు వరదకు కొట్టుకొని పోయివచ్చినట్లయితే, సుంకాన్ని చెల్లించాల్సొచ్చేది. ఆ పడవ విరిగిందైనా, సుంకం కట్టాల్సొచ్చేది. ఒక వేళ చిరిగిన వస్త్రాలను ధరించినప్పటికీ, అప్పటి సుంకాలు విధించబడేవి. 'ఔరంగజేబ్ రోడ్డు మీద విధించాల్సిన సుంకాలన్నీ తొలగించాడని రాసినా, అది తాత్కాలికమని, లేదా దేశంలో కొన్ని ప్రాంతాల వరకు పరిమితమైందని', **మిరాట్-ఇ- అహ్మాదీ** (Mirat-i-Ahmadi) లో ఉంది. ఔరంగబాద్, సూరత్‌ల మధ్య ఇటువంటి సుంకాలు విధించబడ్డాయని, కొందరు వర్తకులు తమ వద్ద ఉన్న బంగారాన్ని దాచడానికి ప్రయత్నించి, విఫలమయ్యారని, చివరకు 5 కు బదులు 10 శాతం వరకు సుంకం చెల్లించేవారని, ఐరోపాలో కూడా పన్నులు ఇంత కర్కశంగా ఉండేవికావని, టావర్నియర్ (Tavernier) అన్నాడు. ఒక్కొసారి ఈ సుంకాలను ఎవరో ఒకరి పేరిట, స్థానిక రాజులు, తిరుగుబాటుదార్లు, దోపిడి దొంగలు కూడ, వసూలు చేసేవారు. పీటర్ ముండీ (Peter Mundy) దోపిడీ దొంగలకు జకత్ (Zakat) పన్నును చాలా సార్లు చెల్లించాడు. దీనివల్ల, శాంతిభద్రతలకు ముప్పు వచ్చేది.

ఇక పన్నుల విషయంలో, జిజియా (Jiziya) ముఖ్యమైంది. అది, హిందువుల ఆస్తిపాస్తులు, రాబడి మీద విధింపబడేది. ముస్లిం వ్యాపారస్తులు, ముస్లింలు $2\frac{1}{2}$ శాతం పన్ను కట్టితే, హిందువులు 5 శాతం కట్టేవారు. కాని, జేరంగజేబ్ మాత్రం, ముస్లింలపై దీనిని రద్దు చేశాడు. హిందూ వర్తకులపై

BRAOU

విధించిన పన్నును ప్రతి సంవత్సరం ముందరగానే వారు కట్టడం వల్ల, వారి వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. అది చూచి, ఔరంగజేబ్ ఆనందించేవాడని మనూకి (Manucci) రాశాడు. అటువంటి సుంకాలను విధించినప్పటికి, వ్యాపారస్తులకు వ్యాపారం లాభదాయకంగా ఉండేదని కొందరి భావన.

మొగల్‌ల కాలంలో వ్యాపారస్తులు కొన్ని వింత ధోరణులను పాటించేవారు. పాలక వర్గం, అధికార్లు, సామ్రాజ్యం, సుస్థిరంగా ఉండాలంటే, వ్యాపారం, వ్యవసాయం సరిగ్గా ఉండాలి. అందుచేత, ధనవంతులు పన్నుల ద్వారా వీలైనంత వరకు హెచ్చుగా వ్యాపారస్తుల నుండి వసూలు చేసేవారు. కాని, ఇక్కడి వ్యాపారస్తులు రైతుల వలె ఒప్పందం లోను, లంచాలివ్వడం లోను, పాలక వర్గంపై తమ ప్రభావాన్ని చూపేవారు. దీనివల్ల, రైతులు నాశనమౌతుంటే, వ్యాపారస్తుడు బాగుపడేవాడు.

కాని, మొగల్ సామ్రాజ్యం పతనమైన తర్వాత, భారతదేశం లోని ఆర్థిక స్థితి కూడ, తిరోగతి పట్టింది. 18 వ శతాబ్దం మొదటి అర్ధ భాగంలో ఏం జరిగిందో, సరైన ఆధారాలు అంతగా లభించలేదు. కాని, ఎప్పుడు ఢిల్లీలో మొగల్ ప్రభుత్వం బలహీనమైందో, వెంటనే అలజడి, అశాంతి పెరిగాయని, పూర్తిగా చెప్పలేం. కాని, ఒకటి మాత్రం స్పష్టం. ఔడ్ (Oudh) తూర్పు సుబాలు, ఇంతకు ముందు వలె శాంతిభద్రతలతో లేవు. ఖలీసా (khalisa) పద్ధతి వల్ల, జహందర్ షా, ఫరూఖ్ సియర్‌ల కాలంలో జరిగిన వ్యవసాయోత్పత్తి ద్వారా, చక్రవర్తి పేరు మీద ఉన్న భూములు మాత్రమే అభివృద్ధి చెందాయి. గుజరాత్, దక్కన్‌లు మాత్రం, మహారాష్ట్రలో జరిగిన యుద్ధాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. ఢిల్లీని మరింత బలహీనం చేశాయి. ఔరంగజేబ్ చేసిన యుద్ధాల వల్ల, దక్కన్‌లో సుమారు 1,00,000 నుండి 3,00,000 వరకు ప్రజలు మరణించారని, మనూకీ (Manucci) అన్నాడు. నిజానికి మొగల్ సైన్యం లోనే కొందరు దుండగులు, దొంగలుండి, శత్రు సైన్యంలో ప్రవేశించి, బాగా దోచుకొన్నారని అంటారు. అందువల్లనే, గోల్కొండ బాగా వినాశనానికి గురైందని అంటారు. కుతుబ్ షా అశ్విక దళాలు ఆగుపించిన ప్రదేశాలన్నిటిని నాశనం చేస్తూ, నాశనమంటే ఇలా ఉండాలనే పద్ధతిలో చేశాడు. కాని, దేశం మొత్తం మీద, భారీ ఎత్తున నిర్మించిన కట్టడాలు మాత్రం, వినాశనానికి గురవ్వలేదు. ఇంకా దక్కన్, గుజరాత్‌లు మాత్రం, బాగా నాశనమైనాయి. గుజరాత్‌కు వచ్చే అంతరంగిక సిల్క్ వ్యాపారం బాగా దెబ్బతింది. ఆ వస్తువులు కూడ, అంతగా హెచ్చుగా, భీమా చేయబడలేదు. ఒక వేళ జరిగినా, వాటిపై 1 నుండి $1\frac{1}{2}$ శాతం కంటే హెచ్చుగా ఉండేది కాదు. మధ్య ఆసియా నుండి లాహోర్‌కు వచ్చే వారిలో, శిక్కులు ప్రతిఘటించగా, యాత్రికులు మరొక మార్గం గుండా, నిజామాబాద్, కాశ్మీర్ వెళ్ళారు. ఒక వేళ వస్తువుల ఉత్పత్తి చేసేవారు, యుద్ధం వల్ల, లేక నిరాదరణ వల్లనో, ఒక ప్రదేశం నాశనమౌతుంటే చేతిపనివారు అక్కడి నుండి తూర్పు భారతదేశం లోని ముఖ్య పట్టణాలకు గాని, లేదా సముద్ర తీరంలో జరిగే ఐరోపా వరిశ్రమలున్న చోట్లకు వెళ్ళిపోయేవారు. అందుచేత, భారతదేశంలో మొగల్‌లు క్షీణించినంత మాత్రాన, ఆర్థిక స్థితి వెంటనే దెబ్బతిన్నదని చెప్పలేం. మొగల్ చక్రవర్తులు పరిపాలించినంత కాలం, వారు ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల, ప్రజలలో రక్షణ, వ్యాపారం, పంటలు పెరగడం వల్ల, మొగల్ సామ్రాజ్యం క్షీణించినా, ఒక్కసారి దాని ప్రభావం అంతగా పడలేదు.

18.3 : భూమి శిస్తు విధానం

వ్యవసాయ రంగంలో హెచ్చు వనరులను సమకూర్చేది, భూమి శిస్తు. బ్రిటీష్ పరిపాలన ప్రారంభమయ్యేనాటికి, 10/11 వంతును భూమి శిస్తుగా వసూలు చేయడం, రివాజుగా ఉండేది. 16,

BRAOU

17 శతాబ్దాల్లో భారతదేశానికి వచ్చిన ఐరోపా యాత్రికులు కూడ, భూమికి సర్వహక్కుదారుడు చక్రవర్తని, అతడు పంటలో కొంత భాగాన్ని శిస్తుగా వసూలు చేయడానికి, అన్ని అధికారాలుండేవని చెప్పారు.

కాని, 18వ శతాబ్దం నాటికి ఒక న్యాయవేత్త (Jurist) ముహమ్మద్ అలీ (Muhammad Ali) మాత్రం, చక్రవర్తి పూర్తి హక్కుదారుడు కాడని, ఇస్లాం న్యాయశాస్త్రంలో చెప్పినట్టు ఇది ఖరాజ్ (Kharaj) కాదని, ఎందువల్లనంటే భూమి శిస్తును పంటలో సగం కంటే ఎక్కువగా వసూలు చెయ్యడం అంగీకరింపబడలేదని, ఇది భూమి శిస్తు విధానానికి విరుద్ధమని, భూమి అంతటికీ చక్రవర్తి సర్వాధికారి కాడని, ఒక సనాతన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇది కొంతవరకు నిజమని అంగీకరించొచ్చు. ఎందువల్లనంటే, భూవ్యవస్థలో మాల్ (mal) అనేది, మొఘల్‌ల భూమి శిస్తు కాదని చెప్పొచ్చు. అది పంటపై విధించబడిన శిస్తు. అది తర్వాతొచ్చిన బ్రిటీష్ వారి విధానాల వంటిది కాదు. ఎందువల్లనంటే, బ్రిటీష్ పాలనో నిర్ణీత పండిన పంటపై వసూలు చేసిన వానికి, భూమిలో పండే దానికి సంబంధం లేదు.

మొగల్‌ల కాలంలో భూమి శిస్తులు రెండు రకాలు 1. మాల్, 2. ఖరాజ్. మాల్ అనేది ముఖ్యంగా ప్రభుత్వం పండిన పంటలో తన భాగానికి విధించే శిస్తు. దీనిని హిందీలో భావోలి (Bhaoli), లేదా బటాయి (Batai) అని, పారశీకంలో గల్లాబక్షి (ghalla bakshi) అనేవారు. అంటే, పండిన పంటలో కొంత భాగం భూమి శిస్తు చెల్లించేవానిది, మరి కొంత భాగం ప్రభుత్వానిది, లేదా దాని ప్రతినిధిది. ఈ రకంగా పంచుకోవడం, లేదా విభజించడం, సంప్రదాయకంగా జరుగుతుండేది. కాని, ప్రభుత్వానికి పని భారం, వసూలు చేయడంలో అయ్యే ఖర్చులు కలిపి, మొత్తం మీద భూమి శిస్తును వసూలు చేయడంలో, మార్పులొచ్చేవి. అందులో, మొదటిది కన్‌కూట్ (Kankjut) విధానం. దీని ప్రకారంగా, పండిన ధాన్యాన్ని (Kan) విభజించడానికి బదులు, మొత్తం యూనిట్, లేదా భూమిని బట్టి, రై ఇంతని నిర్ణయించి, రై (rai)ని అక్కడున్న యూనిట్‌లతో గుణించి, ఆ ప్రదేశంలో పండిన ధాన్యంలో శిస్తును వసూలు చేసేవారు. ధాన్యం పంటకు వచ్చినప్పుడు, కొన్ని నమూనా సర్వే చేసిన మూడు ప్రదేశాలలో, అంటే బాగా పండిన, ఒక మాదిరిగా పండిన, తక్కువగా పండిన భాగాల్లో తీసుకొని, భూమి సరిహద్దులను కొల్చి శిస్తును నిర్ణయించేవారని అబుల్ ఫజల్ **ఐని అక్బరీ** (Ain-i- Akbari) గ్రంథంలో రాశాడు. రై (rai) అనే విధానం ఇలా ఉండగా, కన్‌కూట్ (Kankut) అనేది అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలోనే ఉండేదని, అతడు భూమిని కొల్చి సగం రాబడిని శిస్తుగా వసూలు చేసేవాడని, అంటారు.

ఈ రై (rai) విధానం వల్ల, భూమి శిస్తును నిర్ణయించే అధికారం, అధికారులకు అక్కడికక్కడే ఉండేది. కాని, దీనివల్ల దుష్పరిమాణాలొచ్చాయి. సూర్ వంశపు చక్రవర్తి షేర్షా వీటిని దృష్టిలో పెట్టుకొని, తన కాన్‌కూట్ (Kankut) విధానంలో కొన్ని మార్పులను చేశాడు. పండిన పంట సకాలానికి వచ్చినప్పుడు, రై (rai) విధానం ప్రకారంగా శిస్తు నిర్ణయించబడగా, షేర్షా ఒక నిర్ణీత విధానాన్ని ప్రవేశపెట్టాడు. పండిన పంటలో పొచ్చు, తక్కువ, మధ్య రకాల ఉత్పత్తులుగా, మూడు భాగాలుగా విభజించి, వాటి సరాసరిని తీసుకొని, అప్పుడు దానిలో $\frac{1}{3}$ వంతును శిస్తుగా నిర్ణయించేవారు.

కొంత కాలమైన తర్వాత, కన్‌కూట్ (Kankut) అనే విధానం జబ్త్ (zabt) (కొలవడం)గా మారింది. దీనివల్ల, నిర్ణయించేవాడు, భూమి శిస్తును పండిన పంటతో సంబంధం లేకుండా, పంట పండిన భూమిని రై (rai) విధానంతో కొల్చి, శిస్తు చెల్లించే రైతులకు ముందుగానే ఎంత చెల్లించాలో

BRAOU

తెలియజేసేవాడు. ఒక వేళ పంటలు పండక పోయినట్లయితే, వారు ఎంత భూమిని వదులు కోవాలో, ముందరే తెలియజేసేవాడు. పంట విఫలమైతే పండిన పంటలో కొంత భాగం పండనట్టు, నాబుద్ (nabud) అని, పన్ను తగ్గించేవాడు.

అయితే, అబుల్ ఫజల్ చెప్పినట్టు, రై (rai) విధానాన్నే షేర్షా ఢిల్లీ, ఆగ్రా వంటి పట్టణాలకు, లేదా మొత్తం పంజాబ్, గంగానదీ మధ్య భాగానికి, ఉత్తర భారతదేశానికి వర్తింపజేశాడో, చెప్పడం కష్టం. ఈ రెండింటిలో, షేర్షా రెండవ ప్రాంతంలో పాటించినట్లు తెలుస్తూంది. ఎందువల్లనంటే, భూమి శిస్తు వస్తు రూపం నుండి ధన రూపం లోకి మారే విధానం, అక్బర్ పరిపాలన కొచ్చిన మొదటి సంవత్సరంలో అన్ని రాష్ట్రాల్లోను ఒకే విధానంగా ఉన్నట్టు కనబడుతూంది. కాని, అక్బర్ పరిపాలన వీటికి అనుగుణంగా ఉండడానికి ప్రయత్నించినట్టు కనబడుతూంది. 1574-75లో అక్బర్ ఎన్నో మార్పులను చేశాడు. భూమి సారం విలువ, పంటరాబడి, దానిపై ధరలు, మొదలగు వాటి గురించి 10 సంవత్సరాల విషయాలు, సమాచారాలు, అంటే, 1570-79 నుండి 1579-80 వరకు సేకరించాడు. వీటిని ఆధారంగా తీసుకొని, భూములపై శిస్తులను ధన రూపంలో నేరుగా కట్టాలని ఆజ్ఞలను జారీ చేశాడు. ఆవిధంగా లాహోర్, ముల్తాన్, అజ్మీర్, ఢిల్లీ, ఆగ్రా, మాల్వా, అలహాబాద్, అవధ్‌లో భూములను రెవిన్యూ పద్ధతిలో విభజించి, వాటికి వేర్వేరుగా ధన రూపంలో శిస్తును కట్టడం వల్ల, వివిధ రకాల పంటలను నిర్ణయించేవాడు. అప్పుడు రై విధానం ప్రకారం, అప్పటి ధరలపై నిర్ణయించడానికి స్పష్టి చెప్పారు. ఇంకా, పూర్వపు విధానానికి విరుద్ధంగా నిర్ణయించబడిన ధన రూపం లోని శిస్తులను, సంవత్సరం సంవత్సరానికి కట్టాలని నిర్ణయించాడు.

చివరకు జబ్తీ (Zabti) పద్ధతొచ్చింది. ఇది శిస్తు వసూలు చేసే విధానాన్ని మరింత సులభం చేసింది. కాని, ప్రాంతీయంగా సరైన రేట్లు నిర్ణయించడడం ఈ శిస్తుపై ఆధారపడుంది. వివిధ రెవిన్యూ ప్రాంతాల్లో ఒక పంట రెవిన్యూ రేట్లను పరిశీలించి చూస్తే, నైసర్గిక, భౌగోళిక పరిస్థితులు ఎలా ఉండేవో కూడ తెలుస్తూంది. కాని, భౌగోళిక పద్ధతులు పరిపాలనా విధానంలో అన్వయించక పోవచ్చుగాని, శిస్తు రేట్లు మాత్రం అధికారుల దర్పం వల్ల నిర్ణయించబడినవి కావని చెప్పొచ్చు. భూములు, అప్పటి రేట్లను బాగా పరిశీలించి శిస్తులు నిర్ణయించబడ్డాయని చెప్పొచ్చు.

మొత్తం మీద జబ్తీ zabti) విధానం ప్రతి సంవత్సరం విధించబడేది. కాని, ఇది పరిపాలకులకు, రెవెన్యూ చెల్లించేవారికి ఇబ్బందిగా ఉండడం వల్ల, ప్రతి సంవత్సరం ఆచరణలో పెట్టడం సాధారణంగా జరిగేది కాదు. అందువల్ల, పూర్వపు పట్టీలను సేకరించి, నడుస్తున్న సంవత్సరంలో శిస్తును నిర్ణయించడానికి పాటించేవారు. దీనినే, నాసక్ (nasaq) అనేవారు.

చివరకు అక్బర్ కాలంలో జబ్తీ (Zabti) అనే విధానం, సింధూ నది నుండి గోగ్రా వరకు పాటించబడేది. ఈ విధానం షాజహాన్ కాలంలో కూడ ఉండేది. అప్పుడు దీనిని దక్కన్‌లో ముర్షిద్ కులీఖాన్ (Murshid Quli Khan) ప్రవేశపెట్టాడు. అతడు మొదటి పంటలో కొంత భూమిని తీసుకొనేవాడు. అంటే, కన్‌కుట్ (Kankut) పద్ధతిని ఆచరించి, ఆ తర్వాత రై (rai) విధానాన్ని వేర్వేరు జిల్లాల్లో రకరకాలైన పంటలను పరీక్షించి, పంటకు తగిన రీతిలో ప్రభుత్వ భాగాన్ని, లేదా కృత్రిమ నీటిపారుదలను బట్టి, శిస్తును నిర్ణయించేవాడు. ఆ తర్వాత ధన రూపంలో ఎంత వసూలు చేయవలెనో నిర్ణయించేవాడు. ఆ విధంగా, దక్కన్‌లో పాత పద్ధతిలో, పండిన పంటలను బట్టి నిర్ణయించే విధానానికి స్పష్టి చెప్పి, పూర్తిగా కొల్చిన తర్వాతనే శిస్తును వసూలు చేసేవాడు.

BRAOU

కాని, కొన్ని చోట్ల జబ్తీ విధానం ఆచరణలో ఉన్నప్పటికి, భోవాలి (bhaoli), కన్‌కుట్ (Kankut) విధానాన్ని కొన్ని గ్రామాల్లో పాటించేవారు. మొత్తం మీద చాలా వరకు ఈ విధానాలే పాటించబడేవి. అబుల్‌ఫజల్, 'రాజస్థాన్ లోని అజ్మీర్‌లో, పంటలో కొంత భాగాన్ని తీసుకొనడమంటే, గల్లా బక్షీ (ghalla - bakshi) విధానం అమలులో ఉండేదన్నాడు. అర్హ్‌సత్తా (arh satha) అధికార పత్రాల ప్రకారం పరిశీలిస్తే, జబ్తీ (Zabti) అంటే, పంటలో కొంత భాగాన్ని తీసుకోవడం, అంటే జిన్సీ (jinsi) విధానాన్ని తూర్పు రాజస్థాన్‌లో పాటించినట్లు తెలుస్తూంది. కాశ్మీర్, దక్షిణ సింధు ప్రాంతాలలో కూడ, పంటలో కొంత భాగాన్ని తీసుకోవడం రివాజుగా ఉండేది. కాని, గుజరాత్‌లో భూమిని కొలిచే విధానం 17వ శతాబ్ది నుండి వచ్చింది.

కాని, బెంగాల్ మాత్రం మిగతా రాష్ట్రాలకు భిన్నంగా ఉండేది. అందుక్కారణం, ముక్తాయ్ (muqtai) విధానం, అంటే నిర్ణీత వసూలు, అక్కడ ధన రూపంలో భూమి కొలతలను బట్టి వసూలు చేయబడేది. కొన్ని గ్రామాలకు కలిపి, మొత్తం మీద ఇంత శిస్తని వసూలు చేయబడేది. ఆశిస్తే ప్రతి సంవత్సరం వసూలు చేయబడేది. చివరకు వసూళ్లు పెచ్చు చేయబడడంతో, మార్పులు వచ్చేవరకు చేయబడేది.

ఈ రకంగా భూమి శిస్తు విషయంలో ఎన్నో విధానాలు ఉన్నప్పటికీ, మొగల్ చక్రవర్తులు శిస్తు వసూల్లో వారి ధ్యేయం, రైతులకు పండిన అదనపు పంటలో భాగమిచ్చేవారు. కాని, నష్టం కాదు. భవోలి (bhaoli), కన్‌కూట్ (Kankut) విధానం క్రింద వసూలు చేసిన పంటలో భాగం, పంటల వల్ల, అక్కడి స్థానిక పరిస్థితుల బట్టి మారుతూ ఉండేది. ఒక్కొక్కసారి పెచ్చు సారవంతం కాని ప్రాంతంలో, సగం కన్న పెచ్చు వసూలు చేయబడుతుండేది. ఒక వేళ పంట బాగా పండితే, సారవంతమైన భూమి నుండి పెచ్చు శిస్తు వసూలు చేయబడేది. ఈ విధంగా తూర్పు రాజస్థాన్‌లో 33 శాతం నుండి 50 శాతం వరకు శిస్తు ఉండేదని, ఇర్ఫాన్ హాబీబ్ (Irfan Habib) అన్నాడు. జబ్త్ (Zabt) విధానమైతే, షేర్షా పండిన పంటలో $\frac{1}{3}$ భాగాన్ని రై (rai)గా వసూలుచేసేవాడు. కాని, దస్తూరుల్ అమల్స్ (dasturul amals) ప్రకారం, పంటలో $\frac{1}{2}$ వంతు వసూలు చేయబడాలి.

మాల్ (mal) పద్ధతి ప్రకారంగా, పెచ్చు శిస్తు వసూలు చేయబడేది. దీంతో, మరి కొన్ని గ్రామీణ పన్నులు ఉండేవి. వాటిని జిహాట్ (jihat), సైర్‌జిహత్ (sair jihat), ఫర్‌మాత్ (furmat), అబ్‌వాబ్ (abwab) అనేవారు. కాని, ఇవి స్థానిక ప్రాంతాలలో ఒక చోట నుండి మరో చోటికి మారుతుండేవి. ఇటువంటి చిన్న చిన్న శిస్తులు, మొత్తం మీద భూమి శిస్తులో 25 శాతం దాటేవి కాదు. జిజియా (jijiya)ను, ముస్లిమేతరులపై ఔరంగజేబ్ 1763 నుండి విధించేవాడు. కాని, దీని వల్ల కొన్ని ఇబ్బందులు భూమి శిస్తు అధికారులకు కల్గేవి. సాధారణంగా, ఇది మొత్తం వసూలైన రెవిన్యూ జమా (Jama)లో 4 శాతంగా ఉండేది. గ్రామంలో అక్కడి అధికారులకు వసూలుచేసే బాధ్యత అప్పజెప్పబడింది. పన్ను ఎంత తక్కువ అయినప్పటికీ, బాధాకరమైంది. కనీసం ఒక సాధారణ పట్టణ కార్మికుని నెల జీతంతో సమానం. అందుచేత, శిస్తు చెల్లించేవారికి అతి భారంగా ఉండేది.

కాని, కాలక్రమేణ పెచ్చు శిస్తును వసూలు చేయడంలో, కొన్ని పద్ధతులను మొగల్‌లు అవలంబించేవారు. ఒక ప్రక్క సాగుబడి చేస్తూన్న భూములపై అధికార్లు భూమి శిస్తును వసూలు చేసేవారు. సంవత్సరం సంవత్సరానికి ఈ శిస్తును పెంచడానికి ప్రయత్నించేవారు. ఒక వేళ పండిన పంట కొన్ని కారణాల వల్ల విఫలమైతే, దానిని గుర్తించి, భూమి శిస్తులో తక్కువ వసూలు చేసేవారు. జబ్తీ (Zabti) విధానమైతే, కట్టవలసిన శిస్తు, భూభాగాన్నుండి, నాబుద్ (nabud) లేక పంట లేని

BRAOU

భాగం వేరుచేయబడి, పండిన పంటలో $12\frac{1}{2}$ శాతం వరకు అధికం కాకుండా, వసూలు చేయబడేది. అవసరమైతే, తకవీ (taqavi) పద్ధతి క్రింద రుణాలు ఇవ్వబడేవి. వీటివల్ల, వారు విత్తనాలను కొని, తిరిగి సాగుచేయడానికి అవకాశం కల్గేది. ఈ రుణాలు సాధారణంగా పంట సాగు వచ్చిన తర్వాత చెల్లించబడేవి. ఒక్కొక్కసారి తక్కువ శిస్తు రేట్లను విధించడం వల్ల, రైతులకు ఎంతో ఉత్సాహం కల్గేది. ఒక్కొక్కసారి తక్కువ శిస్తు రేట్లను విధించడంవల్ల, రైతులకు ఎంతో ఉత్సాహం కల్గేది. వారు వాటితో బంజర్ భూములను కూడ సాగుచేసుకొనేవారు. కాని, ఈ భూమి శిస్తు రేట్లు మాత్రం, సంవత్సరం సంవత్సరం పెరుగుతూ, ఐదు సంవత్సరాలలో పూర్తి అధిక రేట్ల స్థాయికి చేరుకొనేవి.

భూమి శిస్తు మొగల్‌ల కాలంలో ధన రూపంలో వసూలు చేయబడేది. కాని, అది కొంత వరకు నామ మాత్రమే. బెంగాల్‌లో అయితే, సాధారణంగా జబ్తీ (Zabti) విధానం వల్ల, ధన రూపంలో వసూలు చేయబడేది. భావోలి (bhaoli), కన్‌కుట్ (Kankut) పద్ధతుల వల్ల, భూమి శిస్తు వస్తు రూపంలో చెల్లించబడేది. ఒక్కొక్కసారి ధన రూపంలోకి మార్చబడేదని, అబుల్ ఫజల్ ఐనీ అక్బరీ (Ani-i-Akbari) గ్రంథంలో రాశాడు. దీనికి, 17వ శతాబ్దంలో రాజస్తాన్‌లో ఎన్నో ఆధారాలున్నట్టు తెలుస్తూంది. వాటినిబట్టి, శిస్తు రూపంలో చెల్లించాల్సిన ధాన్యం, ధన రూపంలో మారి, చెల్లించబడేది. కాని, కాశ్మీర్, ఒరిస్సాలో మాత్రం, వస్తు రూపంలో చెల్లించబడిందని, అబుల్ ఫజల్ అదే గ్రంథంలో రాశాడు.

కాని, ఈ శిస్తును వసూలు చేయడంలో కొన్ని సందేహాలు వచ్చేవి. శిస్తును నేరుగా రైతు ఆసామి (asami) నుండి వసూలు చేయాలా, లేదా మధ్యవర్తుల నుండి, అంటే జమిందారుల నుండి, తాలుక్‌దార్లు (Talukdars), ముకద్దమ్‌ల (muqaddams) నుండి చేయాలా, అనే ప్రశ్న వచ్చేది. కాని, ప్రతి రైతు వ్యక్తిగతంగా నిర్ధారితమైన పన్ను కట్టాలి. ఇది పరిపాలనకు ఉపయోగకరం. ఎందుకంటే, సరైన పట్టీలు, సమగ్ర సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. పరిపాలనకు లాభసాటిగా ఉంటుంది. అంతేగాక, శిస్తు చెల్లించే వారిపై, మధ్యవర్తి వారిపై అనవసరపు బరువులు, బాధ్యతలు మోపబడవు. మనకు లభించిన ప్రమాణ పత్రాలను పరిశీలిస్తే, శిస్తును నిర్ణయించడానికి మూలాధారం, గ్రామం. మధ్యవర్తులే ఒక రకంగా శిస్తును నిర్ణయించేవారు. దీని వల్ల, పండిన పంటలో చాలా భాగం, మధ్యవర్తులకు శిస్తు లేకుండా సుమారు 10 శాతం ఉత్తర భారతదేశం లోను, 25 శాతం గుజరాత్ లోను, 2.5 శాతం గ్రామాధికారికి ఇవ్వబడేది. ఒక వేళ వారిపై శిస్తు వేయవలసివస్తే, చాలా తక్కువ రేట్లకే వేయబడేది.

కాని, శిస్తు వసూలు మాత్రం పటిష్ఠమైన పద్ధతుల్లో వసూలు చేయబడేది. శిస్తుదార్లు ఒక వేళ చెల్లించకపోతే, దానిని తిరుగుబాటుతో సమానంగా పరిగణించడం జరిగేది. ఇంకా, భూమి నుండి రైతులను వెళ్ళగొట్టేవారు. ఇది సాధారణంగా జరిగేపని అయినప్పటికి, శిస్తు వసూలు జరగకపోతే, గ్రామాధికారే జైలుకు గాని, శారీరిక శిక్షలకు లోనయ్యేవాడు. అంతేగాక, ఆ గ్రామాల్లో శిస్తు చెల్లించని మగవారిని వధించడమో, లేదా వారి స్త్రీలను బానిసలుగా నిర్బంధించడమో జరిగేది.

ఏ విధంగా శిస్తు వసూలు అయినప్పటికి, మొత్తం మీద శిస్తు విధాన ప్రభావంగా, దుష్ఫలితాలుండేవి. శిస్తు సాధారణంగా భూమిని బట్టిగాక, పండిన పంట, భూసారాన్ని బట్టి నిర్ణయించబడేది. దీని వల్ల, శిస్తు తక్కువగా వసూలయ్యేది. అందుక్కారణం భూస్వాములలో పెచ్చు మంది జమీందార్లు, లేదా కులప్రీతి అగ్రగణ్యులవడం వల్ల, వారు తక్కువే చెల్లించేవారు. దీనివల్ల, ప్రభుత్వ కోశ సంబంధిత

BRAOU

బరువంతా చిన్న రైతుల పైనే పడేది. గ్రామీణ ప్రాంతాలలో అయితే, ప్రజలలో వ్యత్యాసముండేది. దానికి తోడు, శిస్తు వసూలు వస్తు రూపం కంటే ధన రూపంలో ఉండడం వల్ల, ఈ వ్యత్యాసం పెరిగేది. ఏ పంటలు పండితే సులభంగా ధనం వస్తుందో ఊహించి, అటువంటి పంటలను పండించి, శిస్తును చెల్లించేవారు. సనాతనమైన ధాన్యాలను పండించడం వల్ల, అధిక రాబడి లేక, శిస్తు చెల్లించడానికి ఇబ్బందులు పడేవారు. ఇటువంటి పంటలకు స్థానికంగా మార్కెట్‌లో మంచి గిరాకి ఉండేది.

ఈ విధంగా గ్రామ ప్రజలలో వ్యత్యాసాలు ఉన్నప్పటికి, దీనికి వ్యతిరేకంగా మరో విధానముండేది. పెచ్చు శిస్తు వల్ల రాబడి పెరిగినప్పటికి, కొన్ని ప్రాంతాల్లో ఒక దానికి, మరొక దానికి తేడా ఉండేది. 1666 లో ఔరంగజేబ్ విడుదల చేసిన ఫర్మానా (firmana)ను పరిశీలిస్తే, గుజరాత్ లోని కొందరు జాగీర్దార్లు పండిన పంట కంటె ఎక్కువ శిస్తును వసూలు చేసినట్లు, ప్రజలు ఆరోపించారని పేర్కొనబడింది. దీనివల్ల, సంఘంలో బడుగువారు మాత్రమే శిస్తు భారాన్ని భరించడమేగాక, ధనిక వర్గాలు కూడా ఇబ్బందులకు లోనయ్యేవారు. అందుచేత, ధనిక వర్గాల భూముల్లో మార్పులు రావాలని, మొగల్‌లు ప్రయత్నించినప్పటికి, చివరకు, ధనిక, పేద వర్గాల మధ్య దూరం ఎక్కువైంది.

మొగల్ పరిపాలనలో బాగా పేరు పొందిన దక్కన్ రాజ్యాలు మూడు: పశ్చిమ వైపున ఉన్న నిజామ్‌షాహి (1489-1636); 2. తూర్పువైపున కుతుబ్‌షాహి (1512-1687); 3. దక్షిణం వైపు ఆదిల్‌షాహి (1489-1686). ఈ రాజ్యాలన్నింటిని మొగల్ సామ్రాజ్యం ఒకటి తర్వాత మరోదాన్ని వశపర్చుకొని, మహారాష్ట్రలతో సమానంగా ప్రాబల్యాన్ని పొందింది.

ఏమైనా, తరచుగా మొగల్, దక్కన్ రాజుల మధ్య యుద్ధాలు జరుగుతుండడం వల్ల, దక్కన్‌లో శాంతిభద్రతలు లోపించి, కరువుకాటకాలొచ్చేవి. దీని వల్ల, సైనిక పరిపాలన అధికమైంది. మొగల్ రాజులు సైనిక పరిపాలకులు. ఫౌజ్‌దార్, లేదా హవల్ దార్ (fauzdar or havaldar) వంటి సైనిక పరిపాలకులను జిల్లాల్లో నియమించేవారు. అలాగే, కొత్వాల్ (kotwal) అనే పోలీస్ మేజిస్ట్రేట్‌ను కూడ ముఖ్య పట్టణాల్లో, లేదా రాజధానిలో నియమించేవారు. అంతేకాక, ప్రతి పట్టణం లోను థానేదార్ (thanedar) పోలీస్ బలగాన్ని నియమించడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో శిస్తులను విధించి, అధికార్లకు రక్షణ కూడ కల్పించబడింది.

జిల్లా కంటె క్రింది స్థాయిలో, వంశపారంపర్యంగా దేశ్‌ముఖ్, లేదా దేశాయ్ (deshmukh or desai) అనే అధికారి ఉండేవాడు. అతడు ఆ ప్రాంతాన్నంతటికి రక్షణను కల్పించేవాడు. ఒక్కొక్కసారి దేశ్‌ముఖ్ తనకు స్వంతంగా కొంత బలగాన్ని తయారుచేసుకొనేవాడు. దొంగలను పట్టుకోవడంలో విఫలమైనప్పుడు, ఈ అధికారి పోయిన చోరి విలువలకు నష్టపరిహారంగా కొంత ఇచ్చేవాడని, ఒక్కోసారి దొంగతనానికి గ్రామ ప్రజలు కూడ బాధ్యులయ్యేవారని, సురేంద్రసేన్ అన్నాడు.

ఆ విధంగా కట్టు దిట్టాలు జరిగినప్పటికి, ప్రజలు అధికార్ల క్షోభకు గురై, చక్రవర్తికి మొర పెట్టుకొనేవారు. ఒక డచ్ వ్యాపారి 17వ శతాబ్దంలో కుతుబ్‌షాహి రాజుకు అలాగే ఫిర్యాదు చేశాడు. ఆ శతాబ్దం లోనే ఒక ఫ్రెంచి యాత్రికుడు హైద్రాబాద్ వచ్చి, కోర్ట్‌లో కులీనులు ధనవంతులను బాధపెట్టేవారని, తాను అక్కడ ఉండగా ఒక కులీనుడు ఫిర్యాదు చేయగా, హిందూ బ్యాంకర్‌ను నిర్బంధించి, ఎంతో ధనాన్ని వసూలు చేసుకొన్నాడని, అందుకు స్పందించి, అక్కడి బ్యాంక్ వ్యాపారస్తులు తమ అంగళ్లను మూసివేసి, అసంతృప్తిని వెల్లడించారని, చివరకు ఆ హిందూ

BRAOU

బ్యాంకర్‌కు కుతుబ్‌షాహి రాజు అతని ధనం తిరిగి ఇచ్చి వేసేటట్టు చేశాడని, సురేంద్రసేన్ రాశాడు. సాధారణంగా ఇటువంటివి, రాజు మరణించేటప్పుడు అంతఃకలహాలు, అప్పుడు జరిగేవి. అందుచేత, మొత్తం మీద దక్కన్‌లో శాంతిభద్రతలు ఉండటం, ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడడం జరిగాయి.

ఇక భూమి శిస్తు విషయంలో, అప్పటి నిజాంషాహి రాజ్య ప్రధాన మంత్రి మాలిక్ అంబర్ (1604-26), కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టాడు. ఆయన సాగయ్యే ప్రాంతాలను బాఘాత్ (baghat) గాను, బంజర్ భూములను జిరాత్ (zirat) గాను విభజించారు. ఈ రెండు రకాలను తిరిగి, ఖలీసా (khalisa) లేక పూర్తిగా శిస్తు చెల్లించే రకం గాను, ఇనామ్ (inam), లేక శిస్తు చెల్లించనక్కరలేనివిగాను, విభజించారు. వాటిపై అధిక శిస్తు, $\frac{1}{4}$ నుండి $\frac{2}{3}$ వరకు, రకరకాల భూములపై నిర్ణయింపబడేది. అది ధన, లేదా వస్తు రూపంలో చెల్లించడం, రైతులకు వదిలివేయడం జరిగింది. అందుచేత, శిస్తును వసూలును చేయడంలో, రైతులు బాధలకు గురయ్యేవారు. ఒకప్పుడు మధ్యవర్తులుగా ఉన్న, దేశ్‌ముఖ్ (deshmukh), దేశ్‌పాండే (deshpande)లు వారి వంశపారంపర్య ఉద్యోగాల నుండి తొలగింపబడేవారు. కాని, వారు అనుభవించే ఇనామ్ (inam) హక్కులు, రాయితీలు మాత్రం తొలగించబడలేదు. అంటే ప్రైవేట్‌గా భూస్వాములైతే హక్కుల నన్నుమతించడం జరిగింది.

తూర్పు దక్కన్ మొగల్ సామ్రాజ్యంలో విలీనమైనప్పుడు, శక్తివంతమైన అధికార్లు పరిపాలించడం వల్ల, భూమిని సాగుచేసి శిస్తును వసూలు చేసే విధానానికి స్వస్తి చెప్పి, అధికార్లే స్వయంగా శిస్తును వసూలు చేసేవారు. అలా, క్లిష్టతరమైన జిజియా వంటి వన్నులు 1772 నుండి తొలగింపబడి, 4 శాతానికి అధిక శిస్తును వసూలు చేస్తూ, రైతులకు ఇబ్బందులను కల్గించినప్పటికి, చివరకు శిస్తును ప్రతి సంవత్సరం వసూలు చేసేవారు.

BRAOU

18.4 : వ్యవసాయ రంగంలో జమీందార్ల పాత్ర

భూమి శిస్తు, ఇతర శిస్తులను అడిగి వసూలు చేసే అధికారం, చక్రవర్తికి మాత్రమే సంప్రదాయ బద్ధంగా ఉండేది. కాని, కొన్ని సమయాల్లో అతడు కొన్ని ప్రదేశాలు, అంటే జాగీర్ల (jagirs) పై తన అధికారాలను తాత్కాలికంగా వదులుకోవడంవల్ల, వీటి పాలకులు వారిలో వారే భూమి శిస్తును పంచుకోవాల్సొచ్చేది. ఇటువంటి సమయంలో కొందరికి మన్సబ్ (mansab) ఉన్నత పదవులుండేవి. వీటిని చక్రవర్తి మంజూరు చేసేవాడు. ఒక్కొక్క మన్సబ్‌దార్ పదవిని బట్టి, అతని వేతనం అంటే, తలాబ్ (talab) నిర్ణయింపబడేది. ఈ వేతనం కోశాగారం నుండి నెలవారి జీతంగా ఇవ్వబడేది. ఒక్కోసారి వేతనం బదులుగా కొంత భూమి ఇవ్వబడేది. ఆ భూమి కూడ అతడు చెల్లించాల్సిన శిస్తును బట్టి ఉండేది. అటువంటి భూమిపై రాబడి, వాటి పట్టీల నుండి సరాసరి సంవత్సరపు ఆదాయం, పరిపాలనా సౌలభ్యం కోసం జమా (jama), లేదా జమాదామి (jamadami) వసూలు చేయబడింది. ఒక వేళ ప్రదేశాలు జాగీర్ల పేరుపై నమోదు గాకపోతే, వాటిని ఖలీసా (khalisa) అని పిల్చేవారు. వాటిపై శిస్తులను అధికార్లు వసూలుచేసి, చక్రవర్తి కోశాగారంలో జమకట్టేవారు. కాని, ఈ ఖలీసా (khalisa) భూముల కొలతలు వేర్వేరుగా ఉండేవి. అక్బర్ ఆఖరి రోజుల్లో ఇటువంటి రాబడి మొత్తం జమా (jama)లో నాల్గో వంతు ఉండేది. జహంగీర్ కాలంలో $\frac{1}{20}$కు పడిపోయింది. కాని, షాజహాన్ కాలంలో తిరిగి $\frac{1}{5}$కు పెరిగింది. మిగిలిన భాగమంతా జాగీర్ల వశంలో ఉండేది.

వ్యవసాయ రంగంలో పెచ్చు రాబడి భూమి శిస్తు వల్ల వసూలవడం వల్ల, భూములు జాగీర్లలో పెచ్చుగా ఉండడం వల్ల, జాగీర్దార్లకు పెచ్చు గుర్తింపు ఉండేది. వీటికి సాంఘికంగా, ఆర్థికంగా,

మంచి పరపతి ఉండేది. ఆరోజుల్లో, 1646 లో ఇటువంటి జాగీర్లు కల్గిన మన్సబ్‌దార్లు సుమారు 8,000 ఉండేవారని, అబ్దుల్ హమీద్ లహోరీ **'పాద్‌షానామా'** (Padshanama) అనే గ్రంథంలో రాశాడు. ఇందులో కొంతమంది జాగీర్లను పొందిన మన్సబ్‌లు జమీందార్లుగా పరిగణించబడేవారు. ఇటువంటి వారిలో రాజస్థాన్, బెలూచిస్థాన్, ఘక్కర్ నాయకులు ముఖ్యమైన వారు. కాని, పెచ్చు మంది విదేశాలనుండి వచ్చిన తురానీలు, ఇరానీలు, ఆఫ్ఘన్లు), లేదా మేధావి వర్గం, చిన్న అధికార్ల నుండి, షేక్‌జాదాలు (Shaikh Zadas), ఖత్రీ (Khatris) ల వంటి వారు కొంత మంది మాత్రం ఉండేవారు. 'మన్సబ్' అంటే వంశపారంపర్యంగా వచ్చే పదవి కాదు. కాని, ఈ పదవి వారి పిల్లలకు, బంధువులకు ఇవ్వబడేది. ఆ విధంగా, మన్సబ్ అనే పదవిని, వారి కుటుంబీకులు కూడ అనుభవించేవారు.

ఈ ధనిక వర్గం ఎన్ని రాయితీలను అనుభవించినప్పటికి, వారి పదవులు చక్రవర్తి అనుగ్రహంపై ఆధారపడి ఉండేవి. చక్రవర్తి కూడ ఈ జాగీర్లను తాత్కాలికంగా మంజూరు చేయడం వల్ల, జాగీర్‌దార్లపై అన్ని అధికారాలుండేవి. మన్సబ్‌దార్‌కు జాగీరని ప్రదానం చేయబడిందే గాని, ఆ భూమిపై ఇంత స్థలం అని గాని, అది ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందనికాదు. ఈ విధంగా, చక్రవర్తి పరోక్షంగా తన అధికారాన్ని ఉంచుకోవడం కోసమే, అలా చేసేవాడని, అబుల్ ఫజల్ **తారీఖ్ ఇ దౌదీ** (Tarikh-i-Daudi) లో రాశాడు. తర్వాత మన్సబనేది కాలక్రమేణ పదోన్నతి, క్షీణతపై కూడ ఆధారపడి ఉండేది. పదవిలో మార్పును బట్టి, జాగీర్‌లో, భూవిస్తీర్ణంలో కూడ, మార్పొచ్చేది. ఒక్కొక్కసారి ఈ మార్పులవల్ల, ప్రక్కనున్న మన్సబ్‌దార్లు జాగీదార్లయ్యేవారు. మరోసారి, ఒక్కొక్క రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి మన్సబ్‌దార్లు బదిలీలయ్యేవారు. దానివల్ల, జాగీర్‌లో నుండి కొంత భాగం ఆరాష్ట్రం నుండి వేరు చేయబడి, మరొక రాష్ట్రానికి కలుపబడేది. అంటే, మన్సబ్‌దార్ల ఉద్యోగ మార్పువల్ల, జాగీర్ల స్థలంలో కూడ మార్పులు జరిగేవి. ఒకరి జాగీర్‌కు, మరొక జాగీర్‌కు మార్పు వచ్చేది. ఒక్కొక్క సారి, జాగీర్దార్లకు వారి భూములపై వారికే నమ్మకం ఉండేది కాదు. దీనికి, ఇంత కాలమని నిర్ణయం లేదు. ఉదాహరణకు, సింధులో సెవాన్ (Sehwan) ప్రాంతంలో, 43 సంవత్సరాల (1591-1634)లో, 17 సార్లు ఇటువంటి మార్పులు జరిగాయని, మిరాక్ (Mirak) **మజ్‌హర్ - ఇ -షాజహాని** (Mazhan-i-Shah Jahani) లో రాశాడు. అంటే, జాగీర్లు సాధారణంగా సంవత్సరానికి, 6 నెలలకు, లేదా రెండు, మూడు సంవత్సరాలకు, మార్పులు, చేర్పులకు లోనయ్యారని, డిజోంగ్ (De Jongh) అనే డచ్చి యాత్రికుడు రాసినట్లుగా, మోర్‌లాండ్ (Moreland) అన్నాడు.

దీని వల్ల, జాగీర్దార్‌కు తన భూమిపై శాశ్వత అధికారం లేకుండా పోయింది. అతని హక్కులు కూడ, కేవలం అధికార పూర్వకంగా నమోదు చేయబడిన భూములపై, శిస్తులపైనే (mabi-wajib o huquq diwani) ఉండేవి. అధికారపూర్వకంగా అంగీకరింపబడిన శిస్తులను మాత్రం, అతడు వసూలు చేయొచ్చు. ఆ విధంగా వసూలు చేసిన శిస్తులను, అతడు గాని, అతని ప్రతినిధులు గాని, శిస్తుకు సంబంధించిన వ్రాత కోతల నమూనా నొకటి, శాశ్వత స్థానిక అధికారి, అంటే కానుంగో (Quanango) కు అప్పజెప్పాలి. వాటిని అతడు పరిశీలించి, నిర్ధారితమైన పన్నులను నిర్ణయించేవాడు. అతనికి మాత్రం, న్యాయ విచక్షణాధికారాలు లేవు. అవి ఖాజీ (Qazi) అనే అధికారికి మాత్రం ఉండేవి. అతనిని చక్రవర్తి నియమించేవాడు. చిన్న చిన్న జాగీర్దార్లకు పోలీస్ అధికారాలు లేవు. అవి ఫౌజ్‌దార్ (faujdar) అనే అధికారికి ఉండేవి. అతడు కూడ చక్రవర్తిచే నేరుగా నియమింపబడేవాడు.

ఏమైనప్పటికి, జాగీర్దార్ల చేతిలో పెచ్చు భూములు ఉండేవి. 1646 లో కేవలం 68 మంది రాజకుమారులు, కులీనుల క్రింద రాజ్యం లోని 36.6 శాతం భూమి; 587 అధికార్ల క్రింద 25 శాతం

BRAOU

భూమి ఉన్నట్టు చెప్పబడుచున్నది. మిగిలిన భూములను 7555 మంచి మన్సబ్‌దార్లు $\frac{3}{4}$ వంతు భూమిశిస్తు హక్కుదారులుగా పొందేవారని, కైజర్ (Qaisar) చెప్పాడు. అంతేగాక, నెలసరి వేతనాల నివ్వడంవల్ల జాగీర్దార్లకు తమ భూములపై ఎన్నో అధికారాలుండేవి. పెద్ద పెద్ద జాగీర్దార్లకు ప్రభుత్వ అధికార్ల సహకారముండేది. వారి సహాయంతో భూమి శిస్తు వసూలు చేయబడేది. ఒక్కొక్కసారి, సైనిక సహకారాన్ని పొందడం, ఇంకా కోర్ట్‌లో తమపై ఫిర్యాదుల నుండి తమ పలుకబడి ఉన్నత స్థితిలో తప్పించుకోవడం జరిగేదని, యూసఫ్ మిరాక్ (Yusuf Mirak) రాశాడు. ఒక్క రోజుకు జాగీర్దారైనప్పటికీ, అతడు 500 సంవత్సరాల నుండి ఉన్న జమీందార్‌ను ఆపదవి నుండి తొలగించి, ఆస్థానంలో మరొకరిని నియమించే అధికారం ఉండేదని, సహ్వాని (Sahwani) తన గ్రంథంలో రాశాడు. రైతులు విఫలమైతే, జాగీర్దార్లు వారిని బానిసలుగా కూడ చూచేవారని, ఇర్ఫాన్ హబీబ్ అన్నాడు.

17వ శతాబ్దంలో అయితే, ఈ జాగీర్దార్లు తమ భూములపై తమకు శాశ్వతంగా అధికారాలుండవని, భవిష్యత్తులో పెచ్చు శిస్తులు వసూలు చేయలేమని భావించి, రైతులను ఇబ్బందులకు గురిచేసేవారని, బెర్నియర్ (Bernier) రాశాడు. ఇట్టి వీరి కర్కశ విధానాల్లో మొగల్ చక్రవర్తులు సామరస్యాన్ని కల్పిస్తూ పరిపాలించినప్పటికి, కొందరు జాగీర్దార్లు తక్కువ కాలంలో ఎక్కువ శిస్తును వసూలు చేసేవారు. దీని ఫలితంగా, వ్యవసాయం అభివృద్ధి చెందడం జరిగి, మొగల్ అధికారులకు, జమీందార్లు, రైతులతో గొడవలొచ్చేవి.

ఈ జాగీర్దార్లలో కొంత మంది తక్కువ స్థాయిలో ఉండేవారు. వారిలో, వితంతువులు, ఉన్నత కుటుంబం నుండి వచ్చే స్త్రీలు, మనోవృత్తిలేని అధికారులుండేవారు. వారికి భూమి శిస్తులో కొంత భాగమివ్వబడేది. కాని, అటువంటి వసూళ్ళు అంత పెచ్చుగా ఉండేవికావు. 1595 లో అటువంటివి ఆగ్రా సుబాలో 4 శాతమని, అలహాబాద్‌లో 5 శాతం కంటె పెచ్చుగా ఉండెడిదికాదని, మూస్వి (Moosvi) అన్నాడు. అయినప్పటికీ, ఒక్కొక్కసారి జమీందారీ హక్కులను కావాలని కోరేవారు. కొందరైతే, చిన్న చిన్న జమీందార్లుగా పరిగణింపబడేవారు. అంతకంటే వారికి అంతగా ప్రాముఖ్యం ఉండేది కాదు.

BRAOU

18.5 : మన్సబ్‌దార్ల పాత్ర

మన్సబ్ అంటే పదవి, హోదా. ఆ శ్రేణిలో ఒక ప్రత్యేక మన్సబ్‌దార్ స్థానాన్ని పొందేవారు. అతని హోదాను తప్పించి చూస్తే, అతనికి ఒక ఖచ్చితమైన వేతనం, అతని క్రింద ఎన్ని గుర్రాలు, సైన్యాలుండేవి తెలిసేది. కాని, అక్బర్ కాలం నాటికి ఎన్నో మార్పులొచ్చాయి. మన్సబ్‌దార్లందరు చక్రవర్తికి అధీనమై ఉండేవారు. అతని క్రింద 10 నుండి 5,000 వరకు సవార్లు (Sawars) ఉండేవారు. వారిలో అందరి కంటె అగ్రగాములు ఉమరా (umara), మిగిలినవారు సామాన్యులు. 5,000 మంది సైనికులుంటే అతడు ఉన్నతమైన స్థాయి, శ్రేణికి చెందినవాడు. అతని క్రింద అధికారి సేనా దళాన్ని అదుపులో పెట్టొచ్చు. అంతమాత్రాన, వారు మన్సబ్‌దార్లవరు. వారికి తిరిగి ప్రత్యేకంగా సేనాదళముండేది.

అంతేగాకుండా, మన్సబంటే రెండు ఉద్యోగ ధర్మాలుండేవి. 1. జాట్ (zat) 2. సవర్ (అశ్విక దళం). అతని స్థాయిని బట్టి వేతనం నిర్ణయించబడేది. సవర్ అంటే, అతని క్రిందనున్న గుర్రాలు, రౌతులు మొదలైన వాటిని బట్టి, అశ్విక దళం, సైనిక హోదాను తెలిపేది.

ఈ రెండు పదవులు మొగల్‌లకు పూర్వమే ఉండేవి. బాల్బన్ కాలంలో ఒక సేనాని క్రింద 10,000 గుర్రాలు లేకపోతే, అతనికి హోదా ఉండేది కాదని బరని (Barani) రాశాడు. కాని, అక్బర్ కాలం నుండి పై రెండు ధర్మాలు, అంటే వేతనం, అశ్విక దళం కలుపబడ్డాయి. ఇంకా, జాట్ అంటే అధికార క్రమం, కులీనుల (Nobles) శ్రేణిని తెలిపేది. వాటిపై ఆధిపత్యాన్ని తెలిపేదే, సవర్ శ్రేణి. ఇది జాట్‌తో సమానం, లేదా కొంచెం తక్కువ.

ఈ మన్సబ్‌దార్ల వేతనాలను చెల్లించడానికి తగిన జాగీర్లు లేకపోవడం వల్ల, వనరులపై ఒత్తిడి రాసాగింది. అందుక్కారణం, కొంత వరకు పరిపాలనలో లోపాలు, లేదా పరిపాలకులు భూమి శిస్తును సరిగ్గా వసూలు చేయలేక పోవడం. పెద్ద పెద్ద జాగీర్దార్లు ఆర్థిక ఇబ్బందులవల్ల, తమకు వచ్చిన అగంతక నిధులను జాగ్రత్త చేస్తూ, రైతుల శిస్తులపై ఆధారపడేవారు. దీనివల్ల, ఎవరు లాభం పొందేవారో చెప్పడం కష్టం. చిన్న మన్‌సబ్‌దార్లు బాధలు పడుతుంటే, జోర్ తలబ్ జమీందార్లు (Zor talab Zamindars) సంపన్నంగా ఉండేవారు. శిస్తు వసూళ్లపై ఒత్తిడి అధికమవడంతో, రైతులు వ్యావసాయిక దృష్ట్యా, మొగల్ చక్రవర్తిపై తిరుగుబాటు చేసేవారు. అందుచేత, గ్రామాల్లో బాగా పలుకబడి ఉన్నవారు చక్రవర్తి నాశనాన్ని కోరేవారు. ఒక్కొక్క సారి మన్సబ్‌దార్లను, జాగీర్దార్లను తొలగించి, భూములపై తమకు హక్కులున్నాయని, కొందరు సాంఘిక శక్తులు పోరాడేవారు. దానివల్ల, మొగల్ సామ్రాజ్య వినాశనానికి కారణం, ఈ గ్రామాల్లోని పలుకుబడి ఉన్న వర్గమేనని భావించొచ్చు.

కాని, నిజానికి పంటలో ఎంత అధిక భాగం రాజ వర్గం వారికి, జమీందార్లకు, భూస్వాములకు, ఉన్నత వర్గాలకు వెళ్ళిందో తెలియదు. జమీందార్లను వారివద్ద ఉన్న బందోబస్తు సైనిక బలాన్ని బట్టి, తక్కువని చెప్పలేం. చక్రవర్తైతే మత రీత్యా ప్రార్థనలు జరిపితే, ఏ ఐమ్మోదార్ల (aimmadars) క్కూడ, భూమి శిస్తులో వేర్వేరు రాష్ట్రాల్లో 2 నుండి 5 శాతం వరకు శిస్తు ఇవ్వబడేది. దీన్ని మొత్తం లెక్కవేసి చూస్తే, దేశం సంపదలో $\frac{1}{3}$ నుండి $\frac{1}{2}$ వరకుండేది. చక్రవర్తి భాగం ఖలీసా (khalisa) నుండి, ఇంకా భూస్వాముల నుండి వసూలైంది. ఈ రెండు చక్రవర్తి భాగంలా, అప్పుడప్పుడు మారుతూ ఉండేవి. మొత్తం జమా (Jama) అయిన దాంట్లో నుండి, ఖలీసా భాగం 5 నుండి 25 శాతం వరకుండేది. మిగిలిన రాబడి వేర్వేరు శ్రేణుల్లో ఉన్న మన్సబ్‌దార్లకు పంపబడేది. 1646 లో 655 మంది మన్సబ్‌దార్లు 61.5 శాతంగా వచ్చిన రెవిన్యూ నుండి తీసుకొన్నారు. జాగీరైతే జమ (Jama) అయిన దాని నుండి $\frac{6}{7}$ వంతును వసూలుచేసి, 8210 మన్సబ్‌దార్లకు పంచబడింది. ఈ విధంగా జనాభాలో చాలమంది వ్యవసాయపు పంటలో అనుభవించేవారు.

అందువల్ల, సామ్రాజ్యం కొనసాగాలంటే, పాలక వర్గం అధికారాన్ని అదుపులో పెట్టడంలో ఉంది. రాజ్యం వినాశనానికి గురైనప్పుడు, ఈ విషయం తేటతెల్లమౌతుంది. అందుచేత, మన్సబ్‌దారుకొచ్చే రాబడి, అంటే 1647 లో 445 ఉన్నత శ్రేణి కులీనులకు చెందింది. సైనిక బలాలకు, ముఖ్యంగా గుర్రపు రౌతుల నిర్వహణకే సరిపోయేది. ఆసంవత్సరంలో 1,85,000 గుర్రపు రౌతులను పోషించాడు. అంతేగాక, 7,000 మంది అశ్విక దళం 40,000 శతఘ్ని దళం, 40,000 మంది పదాతి దళాన్ని (infantry) పోషించారు.

అందువల్ల, రాబడిలో పెచ్చు భాగం మన్సబ్‌దార్లకే చెందింది. దీనిని ఆధునిక కాలం 1914 తో పోలిస్తే, 1600 నాటికి రూపాయి విలువ, 5 లేదా 6 రెట్లు కంటే ఎక్కువ ఉండేదని, మోర్‌లాండ్ (Moreland) అన్నాడు. అక్బర్ కాలంలో మన్సబ్‌దార్ ఒక్కొక్కరి క్రింద 500, 1000, 5,000 అశ్వాలుండేవి. అతనికి వరుసగా రు. 1,000, రు. 5,000, రు. 18,000 నెలవారి వేతన

BRAOU

మివ్వబడింది. అప్పుడు సంపన్న వర్గాలు కూడ విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. అందుచేత, వారికి కావలసిన వస్తువుల గిరాకి పెరిగింది. కాని, తమ వద్ద నున్న చేనేత పనివారిని బాధపెడుతూ, వారికివ్వాల్సిన వేతనంలో సగమే ఇచ్చేవారు, లేదా పూర్తిగా ఇవ్వడం మానేసేవారని అంటారు. ఇంకా, బాకు, లేదా కొరడాలను (cudgel and the whip) చూపి, భయపెట్టేవారు.

కాని చక్రవర్తిని కొలిచే సాంఘిక, ఆర్థిక స్తోమతు గురించి చెప్పడం కష్టం. వారి వంశపారంపర్య రాజకీయ అధికారంతో కులీనస్వామ్యం (aristocracy) చెలామణి కాదు. వారు కమీషన్డ్ అధికార్లలాగ వేర్వేరు స్థానాల నుండి వస్తే, వారిలోని సాహస కృత్యాల వల్ల చక్రవర్తి మెప్పుపొంది వచ్చిన భారతీయేతరులు, మిగతా రాజులు, జమీందార్లకు భేదాలుండేవి. వీరు తమ స్థలాల్లో స్వయంపాలకులుగా ప్రబలి, చక్రవర్తికి శిస్తు చెల్లిస్తూ ఉండేవారు. చక్రవర్తిని కొలిచే రాజ్య భృత్యులుగా ఉన్న మన్సబ్‌దార్లు, నేటి సివిల్ సర్వీస్ (Civil Service) సైనికాధిపతులతో సమానంగా ఉండేవారు. కాని, ప్రభుత్వం మాత్రం భూమిలో అత్యధిక ఉత్పాదన నుండి హెచ్చు శిస్తును వసూలు చేసి, దాని నుండి జమీందార్లకు, చక్రవర్తి కివ్వడం జరిగేది. ఇంకా జమీందార్లు, రాజులు మొగల్ కొలువులో మన్సబ్‌దార్లుగా నియమించబడినప్పుడు, వారి భూములే వారికి జాగీర్లుగా ఇవ్వబడేవి. దీని వల్ల, అధికార్లకు, వంశపారంపర్యంగా ఉండి, సాంఘిక ప్రముఖ వ్యక్తులుగా చెలామణి అయ్యేవారికి, భేదం అంతగా ఉండేదికాదు. అయితే, వంశపారంపర్యంగా ఉన్నా, అక్బర్ కాలం నాటి మన్సబ్‌దార్లకు ధన రూపంలో మూల్యమివ్వాలి. ఈ మన్సబ్‌దార్లు, జాగీర్దార్లు ఒక వర్గంగా తయారై, శిస్తును బలవంతంగా గుంజుకునేవారు. వారి జాగీర్ పద్ధతి ద్వారా, వారిలో వారే శిస్తును పంచుకొనేవారు. దీని వల్ల, వీరు నగరంలో ఉండకపోయినప్పటికి, ప్రభుత్వ అధికార్లుగాను, వారి వేతనాన్ని చెల్లించే తీరువల్ల భూస్వాములుగాను, పరిగణింపబడేవారు.

18.6 : సంగ్రహంగా

మొగల్‌లు తమ వనరులను వ్యవసాయ రంగం నుండి సమకూర్చుకుంటూ, భూమి శిస్తును వసూలు చేస్తూ, ప్రాథమిక అవసరాలను తీర్చడం కోసం, రైతుల నుండి దీన్ని వసూలు చేస్తూ, అందులో మాల్, ఖరాబ్ రకాలని కూడ వసూలు చేస్తూ, జబ్తీ విధానాన్ని ప్రవేశపెట్టి, శిస్తు వసూలులో జాగీర్దార్లకు, మన్సబ్‌దార్లకు కొన్ని ప్రత్యేక అధికారాల నిచ్చారు. దీని వల్ల, వనరులు పెరిగి, ఆర్థికంగా దేశం సంపన్నమైంది.

18.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాలను రాయండి.

1. మొగల్‌ల నాటి వ్యావసాయిక సంబంధాలు, రెవిన్యూ విధానాన్ని సమీక్షించండి.

2. మొగల్‌ల భూమి శిస్తు విధాన ప్రధాన లక్షణాలను విశ్లేషించండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. గ్రామాల్లో మొగల్‌ల ఆర్థిక విధాన మెలాగుండేది?

BRAOU

2. అక్బర్ కాలంలో జబ్తీ విధాన మేవిధంగా పాటించబడింది?

3. మొగల్‌ల నాటి వ్యావసాయిక రంగంలో జమీందార్ల పాత్ర ఎటువంటిది?

4. మొగల్ ఆర్థిక వ్యవస్థలో మన్సబ్‌దార్ల పాత్రను పరిశీలించండి.

18.8 : ఉపయుక్త గ్రంథాలు

P.N. Chopra, B.N. Puri & M.N. Das	:	**A Social, Cultural and Economic History of India**
Tapan Choudhari & Irfan Habib	:	**The Cambridge Economic History of India, Vol. II., 1200-1700**
Bernier	:	**Travels in Mughal Empire**
N.A. Siddique	:	**Land Revenue Administration under Mughals**
J.F. Richards	:	**Mughal Administration in Golconda**
J.N. Sarkar	:	**Studies in Mughal India**
Irfan Habib	:	**Technology and Economy of Mughal India**
Irfan Habib	:	**Agrarian System In Mughal India**
Surendrananath Sen	:	**Administration System of Marathas**

BRAOU

రచయిత : ఆచార్య సి. హెచ్. ముత్యాలయ్య నాయుడు

భాగం-19 : మొగల్ లనాటి వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం

విషయక్రమం

19.0 : లక్ష్యాలు

19.1 : పరిచయం

19.2 : నీటిపారుదల

19.3 : వ్యవసాయోత్పత్తి

19.3.1 :ఆహారపు పంటలు (food crops)

19.3.2 :వ్యవసాయోత్పత్తి : ఆహారేతర పంటలు (non-food crops)

19.4 : వ్యవసాయేతర ఉత్పత్తి (non - agricultural production), యంత్రనిర్మిత వస్తువులు (manufactured goods)

19.5 : సాంకేతిక పరిజ్ఞానం (technology)

19.6 : సంగ్రహంగా

19.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

19.8 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

19.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా మొగల్ ల కాలంలో కృత్రిమంగా నీటిపారుదలను కల్పించి వ్యవసాయాన్ని ఎలా చేసేవారో, ఆహారపు, ఆహారేతర పంటలను ఎలా పండించేవారో, వ్యవసాయేతరోత్పత్తిలో యంత్ర నిర్మిత వస్తువులు ఎలా ఉత్పత్తి అయ్యేవో, వాటి సాంకేతిక పరిజ్ఞానం ఎటువంటిదో, తెలుసుకోగలగాలి.

19.1 : పరిచయం

బావులు, జలాశయాల నుండి నీటిని రకరకాలుగా తోడి, పొలాల్లో వ్యవసాయాన్ని చేసేవారు. వర్షాలు కురిసినప్పుడు జలాశయాల్లో నీటిని నిల్వచేసి, లేదా ఆనకట్టలను కట్టి, చిన్న కాలవల ద్వారా ప్రవహింపజేసి, వ్యవసాయాన్ని చేసేవారు. ఆహారపు పంటలలో గోధుమ, వరి, బార్లీ, జొన్న మొదలైన పంటలను పండించేవారు. దేశంలో పంట సమయంలో క్రొత్త రకాన్ని పండించేవారు. ఆహారేతర పంటల్లో ప్రత్తి, నీలిమందు, పొగాకు, నల్లమందును పండించేవారు. రైతుల్లో కూడ శ్రేణులుండేవి. పెద్ద రైతులు, చిన్న రైతులు స్వయంగా పొలాల్లో పని చేసేవారు. వీటితోబాటు,

పట్టుపురుగుల ఉత్పత్తి జరిగి, మేలి రకం సిల్కు ఉత్పత్తి అయ్యేది. వ్యవసాయోత్పత్తిలో యంత్ర నిర్మిత వస్తువుల పాత్ర ప్రముఖంగా ఉండేది. ఉప్పు, లోహపు సామానులు, గృహ నిర్మాణ వస్తువుల వంటి ముఖ్య అవసరాలకు, దేశంలో మంచి గిరాకి ఉండేది. సింధూ నదీ ప్రాంతం నుండి తివాచీలు, గుడారాలకు విలువ ఉండేది. ఖనిజాల ఉత్పత్తి మాత్రం తక్కువ. భారీ నౌకలను నిర్మించడం కూడ తక్కువే. అలాగే, కుతుబ్ షాహి రాజ్యం లోని గనుల నుండి వజ్రాలను వెలికి తీసేవారు. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో హిందూదేశం ఐరోపా దేశాలకంటే వెనుకబడి ఉన్నప్పటికి, ఆ రోజుల్లో సాధారణమైన మగ్గాలపై అసాధారణ బట్టలను నేయడం, విదేశీయులకు ఆశ్చర్యంగా ఉండేది. యంత్ర విధానాన్ని హెచ్చుగా పాటించకపోయినప్పటికి, శక్తివంతమైన ఫిరంగుల వంటి యంత్ర సామగ్రిని తయారుచేసేవారు. దీన్ని బట్టి, సాంకేతిక పరిజ్ఞానం స్తంభించిపోలేదని తెలుస్తుంది.

19.2 : నీటిపారుదల

మొగల్ల కాలంలో భారతదేశం, వివిధ రకాల పొలాల్లో రైతులు భూమిని సాగుచేస్తున్నట్టు కనిపిస్తుంది. ఒక్క వాతావరణం, పంటలలో మార్పులను తప్పిస్తే, ఈ విధానం ఐరోపా దేశాలకు విరుద్ధం గాను, ఫ్రేయర్ (Frayer) యాత్రికుడు వచ్చి, విదేశీయులతో పెద్ద భేదం లేకుండా, భారతదేశంలో కూడ ఆవిధంగానే పంటలు పండిస్తున్నట్టు రాశాడు. ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కాళ్లతో భూమిని సాగుచేస్తే, హిందూ దేశంలో నాగలితో వ్యవసాయం చేసేవారని, భారతదేశంలో వలె ఇంగ్లాండ్‌లో కూడ విత్తనాలను చల్లేవారని అన్నాడు.

కాని, ఆనాటి భారతీయ రైతులకు ఎరువులెలా ఉపయోగించాలో సరిగ్గా తెలియదు. కోస్తా ప్రాంతాల్లో చేపలనే ఎరువులుగా రైతులు వాడేవారని, థేవ్‌నాట్ (Thevenot) అన్నాడు. కొన్ని పంటలు భూమి సారాన్ని కూడా పెంచుతాయని వారికి తెలుసు. అందువల్లనే, పంటలను మార్చుతూ, విత్తనాలను చల్లుతూ, భూమి సారాన్ని పెంచేవారు.

కాని, వర్షాలు లేకపోయినట్లయితే కృత్రిమంగా నీటిపారుదలను కల్పించి, వ్యవసాయాన్ని చేసేవారు. అందుకు కావలసింది, ముఖ్యంగా బావులు, జలాశయాలు. బావుల నుండి నీటిని రకరకాలుగా తోడి, పొలాలకు పంపేవారు. అన్నిటికంటె సులువైన మార్గం, కప్పీలతో (denkali or scoop) తోడి, నీటిని పంపడం. మరో పద్ధతి చరాస్ (charas). దీని ప్రకారంగా నీటిని ఒక తోలు బాల్టీకి త్రాడు కట్టి, దానిని చక్రం లాంటి కప్పీకి కట్టి, ఎద్దులతో లాగేవారని, బాబర్ తన గ్రంథంలో రాశాడు. కాని, సూక్ష్మాతిసూక్ష్మంగా రూపొందిన విధానం, పారశీక చక్రం, లేదా సఖియా (Saqiya). ఇది కర్ర త్రాడు, కుండలతో తయారుచేయబడి, బెల్టుతో కట్టి, ఆ చక్రాన్ని వ్యవసాయపు పశువులతో గుండ్రంగా త్రిప్పుతూ లాగేవారని, బాబర్ పేర్కొన్నాడు. కాని, ఆ మర యంత్రం పేద రైతులకు అందుబాటులో లేకపోయింది. సాధారణంగా 1.7 శాతం రైతులు మాత్రమే, ఈ రకమైన పారశీక చక్రాన్ని ఉపయోగించేవారు.

ఉత్తర భారతదేశంలో తాపీ మేస్త్రి చాలా మట్టుకు బావులను నిర్మించ లేదు. వారు రుతువులను గమనించి, అనుకూలంగా ఉన్నప్పుడు బావులు త్రవ్వి, లేనప్పుడు వదిలివేసేవారని, పెల్‌సర్ట్ (Pelsaert) రాశాడు. 1660 లో మెస్టా (Mesta) అనే పరగణాలో, 6,000 బావులలో 20 మాత్రమే ఇటుకలతో కట్టబడ్డాయని రాశాడు. పంట పొలాల స్థల విస్తీర్ణతను పరిశీలించి చూడగా, ఈ బావులు కావలసిన వాటికంటె హెచ్చుగా 17వ శతాబ్దంలో ఉన్నాయని తెలుస్తుంది.

BRAOU

జలాశయాలు, రిజర్వాయర్లు, ఇటువంటి నీటిపారుదల ఏర్పాట్లు మధ్య ఇండియా, దక్కన్ లోను, దక్షిణ భారతదేశంలో ఉపయోగకరంగా ఉండేవి. పురావస్తు శాఖవారు పరిశీలించగా, ఇవి ఎంతో పటిష్ఠంగా కట్టబడి ఉన్నాయని అన్నారు. రాజస్థాన్‌లో మేవార్‌లో దేబార్ అనే సరస్సు, 36 మైళ్ళ పరిధిలో ఉందని, **ఐని అక్బరీ** (Ain-i-Akbari) లో రాయబడి ఉంది. 1687-91 లో నీటిపారుదల కోసం కట్టిన ఆనకట్టను తిరిగి పునర్నిర్మించారని, అబుల్ ఫజల్ (Abul Fazl) రాశాడు. 1559-61 లో ఉదయసాగర్ 12 మైళ్ళ పరిధి కలదాన్ని నిర్మించాడు. మరో సరస్సు రాజసాగర్‌ను 17వ శతాబ్దిలో మేవార్‌లో నిర్మించారు. ఇవన్నీ మేవార్ రాజు కాలంలో నిర్మించబడ్డాయి.

కాని, ఈ పెద్ద పెద్ద జలాశయాలన్నీ, కొండలపైనున్న బావులు, జలాశయాలను చిన్న మార్పులు చేయడం వల్ల ఏర్పడ్డాయి. 1650 లో మొగల్ పరిపాలకులు రు. 40 నుండి రు. 50,000 వరకు, రైతులకు రుణాల నిచ్చి ఖాందేష్, బీరార్‌లో కొంత భాగాన్ని నీటిపారుదల కోసం నిర్మించారు. ఇలా జలాశయాల వల్ల ఎంత స్థలం నీటిపారుదల కోసం సరిగ్గా వినియోగించబడిందో, చెప్పడం కష్టం. కాని, చాలా విస్తారంగా మాత్రం నిర్మించబడ్డాయి.

ఉత్తర భారతదేశంలో అయితే, గంగా, సింధు నది ప్రాంతాల్లో నీటిపారుదల కోసం ఎన్నో కాలువలు త్రవ్వబడ్డాయి. కొన్ని ప్రశంసనీయమైనవే. షాజహాన్ కాలంలో నహర్ -ఇ-ఫైజ్ (Nahr-i-Faiz) కాలవ 150 మైళ్ల పొడుగుండి, యమునా నది నుండి తీసుకురాబడి, కొండ మీదుగా వచ్చి, రకరకాలుగా మలుపులు తిరిగి, చివరకు ఢిల్లీకి వచ్చినట్లు చేశారు. మరొక కాలువ 100 మైళ్లు పొడుగుండి, రావి నది నుండి తీసుకురాబడి, లాహోర్ దగ్గర కలిసేటట్లు చేశారు. ఇంకా చాలా కాలువలు సింధు నదికి తీసుకురాబడి, నదీ ముఖద్వారంలో కలిసేటట్లు చేశారు. కాని, మొగల్ కాలంలో ఈ కాలవల్లో కొన్ని లోపాలు ఉండేవి. భూమి స్థాయి కంటె, ప్రక్క స్థలాలకు ఎత్తుగా ఉంటే, ప్రవహించేవి కావు. అయినప్పటికి, లాహోర్ సుబాలో వ్యవసాయమంతా కాలువల పైనే ఉత్పత్తి జరిగింది.

దక్కన్‌లో చాలా వరకు నేల నల్లరేగడి. అక్కడ దట్టమైన అడవులు, పొదలు ఉండడం వల్ల వ్యవసాయం చేయడం కష్టం. వాటిని తొలగించి, నాల్గు, లేదా ఐదు ఎద్దుల సహాయంతో వ్యవసాయాన్ని చేసేవారు. మరికొన్ని భూములు ఎర్రరేగడి. వాటిపై వ్యవసాయం చేయడానికి ఆవు పేడ, ఎముకల పొడి మొదలైనవి కలిపి, సారవంతం చేసేవారు. కాని, వర్షా కాలంలో నేల పదునుగా ఉండి, సాగుచేయడానికి అణకవుగా ఉండేది. అక్కడ వ్యవసాయం రెండు రకాలు: 1). కాస్త పొడిగా ఉన్న నేల; 2). పూర్తిగా తడినేల. వీటిపై వ్యవసాయం చేయడం కష్టం. అందుకు చాలా మంది పనివారు అవసరం. వర్షా కాలంలో నీటి మట్టం ఒకేలా ఉండదు. హెచ్చు తగ్గులుండేవి. అందుక్కారణం, కాలవలు సరిగ్గా అభివృద్ధి చెందకపోవడమే. అందుచేత, వరదలు వచ్చినప్పుడు కాని, హెచ్చుగా వర్షాలు కురిసినప్పుడు గాని, జలాశయాల్లో నీటిని నిల్వచేసి, లేదా ఆనకట్టలు కట్టి, నీటి ప్రవాహాన్ని ఆపి, చిన్న చిన్న కాల్వల ద్వారా ప్రవహింపజేసి, వ్యవసాయాన్ని చేసేవారు. అందువల్ల, నేలలను పొడి నేలలు, పున్‌కైయి (Puncai), తడినేలలు, నాన్‌కైయి (Noncai) అనేవారు. నేలల్లో మంచి నీటి బావుల సౌకర్య మున్నట్లయితే, వాటితో పండ్ల చెట్లను తోటకాల్ (tottakal) పేరుతో పండించేవారు.

నీటిపారుదల ఒక రకంగా మత సంబంధమైంది. అందుకు సంబంధించి శిలా శాసనాలున్నాయి. మొత్తం మీద 19వ శతాబ్ది ఆరంభం నాటికి, 3 నుండి 7 శాతం వరకు భూమి సాగు చేయబడింది.

BRAOU

కాని, తంజావూర్‌లో మాత్రం, వ్యవసాయానికి నీటిపారుదల మంచి అనుకూలంగా ఉండేది. అన్నిటి లోకి ముఖ్యమైన పంట వరి ధాన్యం. ఇది దక్షిణాదివారికి చాలా ముఖ్యం. విత్తనాలు నాటి 8 వారాల్లో ఇంచుమించుగా నాల్గు సార్లు నేలను దున్నేవారు. పంట కాపుకు వచ్చేవరకు, నీటితో విత్తనాలు, మొక్కలు ఉండేవి. 3 లేదా 4 నేలల్లో పంట కోతకు వచ్చేది. ఈ ధాన్యపు పంటల పైనే పేదవారు జీవించేవారు.

పండిన పంటలో పేద వర్గం శిస్తుకు సంబంధించినది తప్ప, మిగిలిన పంటను అమ్మి, దాంతో రాగి (ragi) చోళ్లం (cholam)ను కొని, జీవించేవారు. మలబార్ కోస్తా ప్రాంతంలో మిరియాలు, ప్రత్తి బాగా పండేవి. బుచానన్ (Buchanan) చరిత్రకారుడు వారం వారం అంగడులను ఏర్పాటు చేసేవారని, ప్రజలు అక్కడికి పోయి తమకు కావలసిన వాటిని కొనేవారని, ఈ మార్కెట్‌ల కోసం రోజుకు 2, లేదా 3 మైళ్లు నడిచి వెళ్ళేవారని రాశాడు.

మలబార్‌లో పండే మిరియాలు, సుగంధద్రవ్యాలకు విదేశాలలో కూడ మంచి గిరాకి ఉండేది. అక్కడ కావలసినంత ధాన్యం దొరికేది కాదు. అందుచేత, గుజరాత్, బెంగాల్ నుండి దిగుమతిని విదేశీయులు చేసుకొనేవారు. ఏమైనప్పటికి, వ్యవసాయమే బహుళ ప్రాధాన్యత నొందింది. దీనివల్ల, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాన్ని పొందేవారు.

19.3 : వ్యవసాయోత్పత్తి

భారతదేశంలో రైతు తాను పండించే పంటలను రెండు రకాలుగా విభజించాడు; అవే ఆహార, ఆహారేతర పంటలు. అందువల్ల, అతడు ప్రపంచంలో మిగతా రైతులకు కొంత భిన్నంగా ఉండి, క్రొత్త రకాల పంటలను పండిస్తూ, ప్రత్యేకతను చూపాడు. ఐనీ అక్బరీ (Ain-i-Akbari) లో, ఆగ్రాలో 16 రకాల రబ్బీ (rabi) పంటలను, వివిధ రెవిన్యూ రేట్లను, అబుల్ ఫజల్ పేర్కొన్నాడు. అలా ఒక్కొక్క స్థానిక ప్రాంతంలో సుమారు 41 రకాలు ఒకే సంవత్సరం లోనే సాగు చేయబడేవి. సమీపాన ఉన్న ఢిల్లీలో 17 రకాల రబ్బీ, 26 రకాల ఖరీఫ్ (kharif) పంటలు పండించబడేవి. కాని, ఈ పంటలు చాలా మటుకు చిన్న చిన్న భూముల్లో పండించబడేవి. సాధారణంగా ఒక సామాన్య రైతు ఇంచుమించు తక్కువ పంటలనే పండించేవాడు. తూర్పు రాజస్థాన్‌లో ఖాస్రా (Khasra), అంటే రెవిన్యూ రికార్డ్‌ను తిరగవేసి చూస్తే, 1796లో ఖరీఫ్ (kharif) పంట సమయంలో, 38 రైతుల్లో 9 మంది తమ పొలాల్లో 5 రకాలను మాత్రమే పండించారని, 11 మందిలో 2 నుండి 4 రకాల పంటలను పండించారని తెలుస్తూంది. వీటిని మినహాయిస్తే, రబ్బీ (rabi) పంట మిగిలేది.

19.3.1 : వ్యవసాయోత్పత్తి : ఆహారపు పంటలు (food crops)

పండిన పంటలు, ముఖ్యంగా ఆహారోత్పత్తుల గురించి, మనకు అంతగా సమాచారం లభించడం లేదు. అబుల్ ఫజల్ (Abul Fazl) గ్రంథంలో మాత్రం, పండిన పంటల గురించి కొంతవరకు లభిస్తుంది. షేర్షా కాలంలో అయితే, నాణ్యమైనవి, ఒక మాదిరి రకం, నాణ్యం కానివని, మూడు రకాలుగా విభజించేవారు. అబుల్ ఫజల్ ఇచ్చిన పట్టీలను చూస్తే, ఢిల్లీ, ఆగ్రా చుట్టు ప్రక్కల, సరాసరి ఫలసాయం (yield) ఈ విధంగా ఉంది:

BRAOU

	1540-45	ఆగ్రా 1870	ఢిల్లీ 1870
గోధుమలు	12.96	13.13	12.6
బార్లీ	12.93	12.34	10.9
కాయధాన్యాలు	10.93	7.12	9.9

ఆహార పదార్థాల గురించి ఆగ్రాకు సంబంధించి ఐనీఅక్బరీ (Ain-i-Akbari)లో ఇలా రాయబడింది.

పంట		ఎకరానికి దాములు (dams)
గోధుమ	-	62.08
వరి	–	60.36
బార్లీ	–	49.20

అలాగే రకరకాల పండ్ల (horticulture)ను పండించడం జరిగింది. ధనిక వర్గాలు బాగా ప్రోత్సహించేవారు. ద్రాక్ష (citrus) వంటి పుల్లటి పండ్లను పెంచడానికి, మంచి రకాల విత్తనాలను విదేశాల నుండి తెచ్చేవారు. కాశ్మీర్ నుండి తియ్యటి ద్రాక్ష (cherry) ను ఇతర ప్రాంతాలకు తెచ్చి, పండించబడేది. చివరకు మామిడి పండ్లలో కూడ, కొన్ని క్రొత్త రకాలైన అల్ఫాన్సో (Alphanso) మామిడి పండ్లను పోర్చుగీస్‌వారు ప్రవేశపెట్టారు. ఆ విధంగా, ఉత్తర భారతదేశంలో 18వ శతాబ్దంలో క్రొత్త రకాలైన అనాస (pine apple), పపాయ (papaya), జీడిపప్పు (cashew), గువా (guave) వచ్చాయి.

ఏమైనప్పటికీ, మొగల్‌ల కాలంలో రైతులు మాత్రం ఒక్క ప్రాంతంలో ఉండిపోక, ఇటు అటు వలసపోతూ ఉండేవారు. అందుక్కారణం, అనుగుణమైన భూములు 16వ, 17వ శతాబ్దాలలో లభించడమే. పాత భూములను వదిలి వేయడం, క్రొత్త భూములను కొనుక్కోవడం వంటిది, వారు బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో చేసేవారు. కొన్ని విషయాల్లో అయితే, రైతులు తాము చేస్తున్న సాగుబడిని ఎదిలివేసేవారు. తమ గ్రామాల్లో స్వంత భూములను సాగు చేసేవారు. కాని, అటువంటి వారి సంఖ్య అంత పెచ్చు కాదు.

ఇంకా వ్యవసాయోత్పత్తికి ఎన్నో నిరోధకాలు ఏర్పడేవి. అందుకు కారణాలు రెండు: 1. ప్రకృతికి సంబంధించిన పరిస్థితులు, 2. మానవ సంబంధమైన పరిస్థితులు. ఈ రెండు వ్యవసాయానికి అవరోధాలను కల్పించేవి. ఈ రెండింటిలో మొదటిది, ప్రకృతి సంబంధమంటే ప్రకృతి రీత్యా వర్షాలు కురియడం, లేదా వర్షాభావం కల్గడం. సాధారణంగా భారతదేశంలో వ్యవసాయం రుతుపవనాలపై ఆధారపడి ఉంటుంది. ధాన్యాలను బస్తాలలో కట్టి పంపకపోతే, కరువుకాటకాలు ప్రబలేవి. ఆ పరిస్థితి భయంకరంగా ఉండేది. 1630-2లో గుజరాత్‌లోని కరువుల వల్ల ప్రబలంగా 3 మిలియన్లు మరణించారని అంచనా వేయబడింది. ఆలాగే, 1702-3, 1703-4 సంవత్సరాల్లో 2 మిలియన్ల ప్రజలు ఢక్కాలో ఆకలితో అలమటించి మరణించారు. లెక్కలు కొంతవరకు ఊహాగానమే అయినప్పటికి, పరిస్థితి మాత్రం తీవ్రంగా ఉండేది. 1630-32లో గుజరాత్ లోని కరువు అక్కడి పరిస్థితి నంతటిని కదలించి వేసింది. గ్రామాలు నిర్మానుష్యమైపోయాయి. ఆ తర్వాత 1634లో రైతులు వ్యవసాయాన్ని మొదలుపెట్టగా, ప్రత్తి పంటను వదలి, కేవలం ఆహార ధాన్యాలను మాత్రమే పండించేవారు. 1638-39లోని కరువు ఛాయలు ఇంకా వెంటాడాయి. 1647 నాటికూడా గుజరాత్‌లో ప్రజలు కరువు నుండి కోలుకోలేక పోయారు.

BRAOU

ఆర్థిక దుస్థితికి రెండవ కారణం, మానవ సంబంధమైంది. వ్యవసాయంలో ఒకరితో నొకరు పోటీపడి, సాహస కృత్యాలను చేసేవారు. భూమి మీద రైతు పండించిన పంటలో కొంత భాగాన్ని భూమి శిస్తుగా వసూలు చేయడం ఆనవాయితి. ఆ పన్నులు కూడ కర్కశంగా అభివృద్ధికి నిరోధకమై ఉండడంవల్ల, చిన్న రైతులపై వాటి వేటు పడేది. దీనితోబాటు, జాగీర్ (jagir) విధానం రైతులను మరింత వేధించేది. ఇవన్నీ మొగల్‌ల ప్రమాణ పత్రాల్లో రాయబడి ఉన్నాయి. బెర్నియర్ (Bernier) క్షుణ్ణంగా పరిశోధించాడు.

ఈ విధంగా కరువులు, కాటకాలు వ్యవసాయోత్పత్తికి నిరోధకంగా ఏర్పడి, రైతులపై ఎక్కువ భారం మోపబడింది. అందువల్ల, మొగల్‌ల కాలంలో చెప్పుకోదగ్గ గొప్ప అభివృద్ధి జరిగిందని చెప్పలేం. అయినప్పటికీ, తూర్పు బెంగాల్‌లో కొన్ని బంజర్ భూములు కూడ సాగులోనికి తీసుకురాబడ్డాయి. అంతమాత్రం చేత, ప్రక్కనున్న ప్రాంతం వారు అక్కడికి తరలిపోలేదు. ఔరంగజేబ్ వల్ల ఎన్ని బంజర్ భూములు సాగులోకి వచ్చాయో రాయబడింది. లెక్కలు సరిగ్గా లేకపోయినప్పటికి, 1595-1707 మధ్య జమాదామి (jama-dami) శిస్తులు పెరిగినట్లు, ఆధారాలు కనబడుతున్నాయి. మొగల్‌ల కాలంలో చెప్పుకోదగ్గ వ్యవసాయ ఉత్పత్తి, సాగు జరగ లేదు.

19.3.2 : వ్యవసాయోత్పత్తి : ఆహారేతర పంటలు (non-food crops)

ఆహారేతర ఉత్పత్తుల్లో ముఖ్యమైనవి ప్రత్తి (cotton), నీలిమందు (indigo). కాని, వాటి ఉత్పత్తి మొగల్‌ల కాలంలో, 1540-1870 లో తగ్గిపోయింది. ప్రత్తి అయితే, పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో 1875-1882 మధ్య ఉత్పత్తైంది. 1595తో పోలిస్తే, 43 నుండి 65 శాతానికి తగ్గిపోయింది. నీలిమందైతే 15 నుండి 20 శాతం మాత్రమే ఉండేది. ప్రత్తి విషయమై సరైన ఆధారాలు లేక పోవడంతో, ఆ పంట ఉత్పత్తి ఎందుకు తగ్గుముఖం పట్టిందో చెప్పడం కష్టం. కాని, నీలిమందు విషయంలో అలా కాదు. ఐనీఅక్బరీ Ain-I-Akbari)లో బయానా (Bayana) నీలిమందులు ఎకరానికి 1595 లో 45-69 పౌండ్ల మధ్య ఉన్నట్లు రాయబడింది. పెల్‌సార్ట్ (Pelsaert) రచనలను బట్టి చూస్తే, అక్కడి ఫలసాయం ఎకరానికి 41-75 పౌండ్ల మధ్య ఉన్నట్లు తెలుస్తూంది. 1870 నాటికి ఉత్తర ప్రదేశ్ లోని రెండు పశ్చిమ ప్రాంతాల్లోను కలిపితే, నీలిమందు ఎకరానికి 36-65 పౌండ్ల ఉత్పత్తైంది. కాని, ఎండిపోయిన నీలిమందు ధర, గోధుమలతో పోలిస్తే మాత్రం, 1595-1882 మధ్య, అంతగా మార లేదు.

ఈ లెక్కలన్నీ చూస్తే, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌ల మధ్య, ఎకరానికి ధాన్యం విలువ 1595-1870 మధ్య ఒకేలా ఉండగా, చెరుకు ధర పెరిగింది. కాని, నీలిమందు ధర అలానే ఉంది. ప్రత్తి విషయం అంత స్పష్టంగా తెలియదు. దీన్ని బట్టి చూస్తే, గత మూడు వందల సంవత్సరాల్లో భూమి సరాసరి ఉత్పత్తి ఒకేలా ఉందని, అంత మార్పు చెందలేదనిపిస్తుంది. 1595లో ఉత్పత్తి ఒకేలా ఉందని, అంత మార్పు చెందలేదనిపిస్తుంది. 1595లో ఉత్పత్తి పెచ్చు ఉండొచ్చు. ఎందువల్లనంటే, భూమి సాగు విస్తీర్ణం తక్కువ కాబట్టి, సారవంతమైన భూములు అధికంగా సాగుబడి చేసుకోబడ్డాయి. కాని, 19వ శతాబ్దం నాటికి పరిస్థితి, రైల్వేలను ప్రవేశపెట్టడంతో మారిపోయింది. ఆ భూమిలో ఎక్కడ బాగా పండుతుందో, అక్కడే పండించేవారు. దీనికి తోడు, నీటిపారుదల కార్యక్రమాలు అభివృద్ధి చెందడంవల్ల, పెద్ద విప్లవాత్మక మార్పులు రాకపోయినప్పటికీ, అభివృద్ధి మాత్రం చెందింది.

BRAOU

ఒక రకంగా చూస్తే, భూమి తలసరి పంట ఉత్పత్తి, 1870 లేదా 1900 కంటే, 1595 లో హెచ్చుగా ఉండేది. ఒక వేళ భూమిని రైతులకిచ్చి, అందులో సాగుబడి సదుపాయాలను కల్పించినట్లయితే, సరాసరి ఉత్పత్తి 1900 కంటే 1595 లో హెచ్చు ఉండేది. కాని, అది ఖచ్చితంగా నిజమని చెప్పడానికి, అప్పటి అధికార పత్రాలు, ముఖ్యంగా ఖాస్రా (Khasra) వంటివి మనకు దొరకవు. కాని, మరోలా మనం వీటిని పరీక్షించొచ్చు. భూములు ఎన్ని హెచ్చుగా ఉంటే, వాటికి తగినట్టుగా పశు సంపద, అంటే భూమిని దున్నడానికి, సీటిని సరఫరా చేయడానికి, గేదెలు, ఎద్దులు ఉండేవి. దీన్ని బట్టి, పశు సంపద ఎంత హెచ్చుగా ఉంటే, పాల వంటి సరకులు పెరిగి, తినుబండారాలు కూడ పెరిగేవి. అందుచేత, ఎవరు హెచ్చు పాల సరఫరా, మిఠాయిలు చేసేవారో, వారి దగ్గరే హెచ్చు పశు సంపద ఆ రోజుల్లో ఉన్నట్లు తెలుస్తుందని; **ఐనీఅక్బరీ** (Ain-i-Akbari) లో, 1595లో ఆగ్రాలో ధరల పట్టి ప్రకారం, నేయి ధర గోధుమలకు 8.75 రెట్లు హెచ్చుగా ఉన్నట్టు రాయబడింది. కాని, ఈ ధరల పట్టీ 19 వ శతాబ్దం చివరకు, ముఖ్యంగా నాల్గవ భాగంలో, 11 రెట్లు పెరిగినట్లు రాయబడ్డాయి. ఏమైనప్పటికి, మొగల్ల కాలంలో పాలు, పాల వస్తువులు సమృద్ధిగా దొరికేవి. అంటే, ఆనాటి రైతుకు సమృద్ధిగా పశువులు, భూమిని సాగుచేయడానికి పశువులు, 1900 నాటి రైతు కంటె హెచ్చుగా ఉండేవని తెలుస్తోంది.

కాని, రైతుల పంట బట్టిచూస్తే, వారిలో కూడ శ్రేణులు ఉండేవి. మోతుబరి రైతులను ముకద్దమ్ (Muqaddams) లని పిలిచేవారు. వారు తమ భూములను వారి మనుషుల చేతనే సాగు చేయించేవారు. ఆ మనుషులు పాలంలో అన్ని పనులు చేసేవారు. విత్తనాలు నాటడం, నీరు పెట్టడం, మొక్కలు కోయడం మొదలైనవి చేసేవారు. అలాగే, చిన్న రైతులు కూడ, రెజారియా (rezariya) అనే వారు, సాగు చేసేవారు. కాని, ఔరంగజేబ్ ఫర్మానా ప్రకారం, వారు హెచ్చుగా రుణాలను తెచ్చుకొని, విత్తనాలను నాటడం, పశువులను పెంచి జీవించేవారు.

ఈ విధంగా రైతులలో తేడాలుండడంవల్ల, వారు పండించే పంటల్లో, ఆస్థిపాస్థులలో కూడ తేడాలుండేవి. ప్రత్తి, చెరకు, నీలిమందు, పొగాకు, నల్లమందు మొదలైన వాటి కోసం భూమిని సాగు చేయడం, నీరు వేయడం వల్ల, వారికి ఖర్చులు హెచ్చుగా అయ్యేవి. అంటే, ఈ పనులన్నీ మోతుబరి రైతులు, లేదా చిన్న జమీందారులే చేయగల్గేవారు. కాని, వీటిపై వచ్చే రాబడి, ఆహారోత్పత్తుల కంటె హెచ్చుగా ఉండేది.

ఐనీఅక్బరీ (Ain-i-Akbari) గ్రంధంలో, ఆగ్రాలో వాణిజ్య పంటలు ఇలా ఉన్నాయని రాయబడింది:

వాణిజ్య పంటలు (cash crops)

పంట (crop)	బీగాకు దాములు (biga dams)
పొగాకు	223.80
నీలిమందు	156.52
చెరకు	147.60
నల్లమందు	127.44
ప్రత్తి	87.20

BRAOU

ఒక్క తూర్పు రాజస్థాన్‌లో ఒక పరగణాలో చెరకు, ప్రత్తి మొత్తం భూమిలో 8 శాతం సాగుకు వేశారని, దాని వల్లనే 1690 లో ఖరీఫ్ పంట (kharif) పంటకు వచ్చిందని రాయబడింది. కాని, మొత్తం పంటలో ఈ రెండింటి భాగం 32.6 శాతముంది. చివరకు, రైతులు తాము పెట్టుబడి పెట్టిన దానికంటే, ఎన్నో రెట్లు లాభాన్ని పొందారు.

ప్రాంతీయ దృష్ట్యా, వాణిజ్య పంటలను 17వ శతాబ్దంలో చూస్తే, విభిన్న రీతులు అగుపిస్తాయి. ఆహారేతర సరకులు కూడ, కాలమాన పరిస్థితులు, రుతువుల సమయాల్లో వరదల వల్ల మార్పు లొచ్చాయి. జొన్నలు (millet), పప్పు దినుసులు, ఇప్పటివలె సరఫరా అయ్యాయని, ఇర్ఫాన్ హబీబ్ రాశాడు.

కాని, వాణిజ్య పంటల పంపిణీలో మాత్రం, మార్పులొచ్చాయి. మొగల్‌ల కాలంలో ప్రత్తి, నీలిమందు (indigo)ను తప్పనిసరిగా పండించేవారు. ఎందువల్లనంటే, ఆ రోజుల్లో రవాణా అభివృద్ధి చెందకపోవడంతో, స్థానికంగా ప్రత్యేక రీతిలో ఉత్పత్తి చేయడం జరిగేది కాదు. పారిశ్రామిక మూలకు మంచి మార్కెట్ ఉండడం వల్ల, 19వ శతాబ్దంలో నూలె గింజలను ఉత్పత్తి చేయడం జరిగింది. ఆవిధంగానే, బెంగాల్‌లో గోనె సంచులు వస్తువులు మూట కట్టడానికి ఉపయోగపడతాయని, జనపనారను ఎక్కువగా పండించేవారు. కాని, అద్దకానికి (dye) సంబంధించిన పంటలు మాత్రం లేవు. వాటికి సంబంధించిన పంటల గురించి, వారిలో వారికి గట్టి పోటీ ఉండడం వల్ల, ఒకరి దొకరు పాడు చేసుకొనేవారు. కాని, నీలిమందుకు సంబంధించిన పంటలు, 19వ శతాబ్దం కంటే 17వ శతాబ్దంలో తక్కువగా ఉండేవి. 17వ శతాబ్దంలో వాటి మొత్తం ఉత్పత్తి చూస్తే, ఉత్తర భారతదేశంలో అప్పటి మూడు ముఖ్య ప్రాంతాలను కలిపితే, 1.8 మిలియన్ల పౌన్లున్నట్టు, మిగిలిన ప్రాంతాలను కలిపితే, మొత్తం సాంవత్సరిక ఉత్పత్తి 4 నుండి 5 మిలియన్ పౌండ్లని తేలింది. 1898-9లో పండిన 26.6 మిలియన్ పౌండ్ల ఉత్పత్తితో పోలిస్తే, 1904-5లో ఉత్పత్తి కేవలం 6.3 మిలియన్ల పౌండ్లు మాత్రమే. అంటే, 17 వ శతాబ్దంలో పంటలు తగ్గుముఖంలో ఉన్నాయని చెప్పొచ్చు.

పట్టు పురుగుల ఉత్పత్తిని పరిశీలిస్తే, టావర్నియర్ (Tavernier) బెంగాల్ మొత్తం మీద ఖాసిం బజార్ (Qasimbazar)లో మంచి గిరాకీ ఉన్నట్టు రాశాడు. అప్పుడు 17వ శతాబ్దంలో ఉత్పత్తి 2.4, లేదా 3.1 మిలియన్ పౌండ్లని రాశాడు. కాశ్మీర్‌లో అయితే, మేలి రకం పట్టుపురుగుల, సిల్క్ ఉత్పత్తి, సుమారు 3 నుండి 4 మిలియన్ పౌండ్లుండేది. ఈ మధ్య అయిన ఉత్పత్తి కంటే ఆరోజుల్లో పెచ్చు. 1963లో మొత్తం సిల్క్ ఉత్పత్తి 2.7 మిలియన్ పౌండ్లని చెప్పబడింది. ఆ విధంగా, 17వ శతాబ్దంలో భారతదేశంలో వాణిజ్య పంటల ఉత్పత్తి ఎంతో ఎక్కువగా ఉంది. అంతేగాక, వాటికి మార్కెట్‌లో మంచి గిరాకి ఉండేది. కాని ప్రత్తి, నల్లమందు, నీలిమందు, పట్టుకు, దేశం లోనే గాక, విదేశాల్లో కూడ మంచి గిరాకి ఉండేది.

19.4 : వ్యవసాయేతర ఉత్పత్తి (non-agricultural production), యంత్రనిర్మిత వస్తువులు (manufactured goods)

భారతదేశం బ్రిటీష్ వారి వలన పాలనకు గురవ్వక పూర్వం, ప్రసిద్ధిచెందిన పారిశ్రామిక దేశంగా పేరు పొందింది. ఇక్కడకు అభివృద్ధి చెందిన విదేశాల నుండి రకరకాల లోహాలు దిగుమతయ్యేవి. కాని, ప్లీనీ (Pliny) నుండి బెర్నియర్ (Bernier) వరకు గల పాశ్చాత్య రచయితలు దీనిని ఖండించారు.

BRAOU

అందుక్కారణం, ఐరోపా ఖండం పారిశ్రామికంగా అభివృద్ధిచెందే నాటికి, భారతదేశం అక్కడి విదేశాలతో సమానంగా ఉండేది. కాని, అక్కడ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం, ఇక్కడ భారతదేశం వలస పాలనకు గురవ్వడం, పారిశ్రామికంగా విదేశాలతో పోల్చిచూస్తే, వెనుకబడిపోయింది.

మొగల్‌ల కాలంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడడంవల్ల, దేశవాళీ వస్తువులు స్వేచ్ఛగా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్ళేవి. దీని వల్ల, దేశంలో, తయారయ్యే వస్తువులకు మంచి గిరాకి ఉండేది. దీనికి తోడు, పట్టణాలలో శాంతిభద్రతలు మెరుగుపడడం వల్ల, సామగ్రికి మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ఉండేది. కోస్తా ప్రాంతాల్లో అయితే, ఆహార వస్తువులు వెన్న, నూనె, పంచదార బాగా వాణిజ్యానికి నోచుకున్నాయి. అలాగే, విదేశాలలో మన దేశ నేతవస్త్రాలు, పంచదార, వజ్రాలకు గిరాకి. అవి పర్షియా, టర్కీ, పోలెండ్, ఈజిప్ట్, అరేబియా దేశాల గుండా ఎగుమతయ్యేవి. అక్కడి నుండి మస్లిన్ (muslin) వంటి విలాస వస్తువులు దిగుమతయ్యేవి. ఇలా కోస్తా ప్రాంతాల నుండి విదేశాలకు వ్యాపారం జరగడం వల్ల, నౌకా పరిశ్రమ కూడ అభివృద్ధి చెందింది. ఐరోపా కంపెనీలు భారతదేశంలో తయారయ్యే నౌకలను కొనేవారు.

ఈ కారణాల వల్ల, మొగల్‌ల కాలంలో, భారతదేశంలో తయారయ్యే వస్తువులకు పబ్లిక్‌గాను, ప్రైవేట్‌గాను మంచి గిరాకి ఉండేది. ప్రజలలో, రాబడిలో వ్యత్యాసాలుండడంవల్ల, ఈ గిరాకిలో హెచ్చుతగ్గులుండేవి. అయితేనేమి, ఏ ఒక్క సరుకు అలా నిల్వలతో ఉండిపోలేదు. ఆహార దినుసులు, ఉప్పు, లోహపు సామగ్రి, గృహ నిర్మాణ వస్తువుల వంటి ముఖ్య అవసరాలకు దేశీయంగా మంచి మార్కెట్ ఉండడమేగాక, వాటి ఉత్పత్తి కూడ జరుగుతూ ఉండేది. ఆవిధంగానే, నేత వస్త్రాలకు గిరాకి పెరగడం, ఐరోపా దేశాల నుండి వర్తకులొచ్చి, ఈ వస్తువులను కొనుక్కోవడం, ముఖ్యంగా నీగ్రో దేశస్తులు ముతక బట్టలను కొనడం జరిగేది. ఇంకా, విలాసవస్తువుల విషయమైతే, ధనవంతుల కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉండేది.

కాని, బెర్నియర్ (Bernier) వంటి రచయితలు, కులీనులు భారతదేశం లోని యంత్రనిర్మిత వస్తువులకు విముఖత చూపి, కొంత వరకు నాశనం చేశారని రాశాడు. అయినప్పటికి, వారు భారతదేశ వస్తువుల నాణ్యతకు ఆశ్చర్యం చెందారు. అందుచేత, కులీనులు నాశనం చేసేవారన్న బెర్నియర్ మాట సరైంది కాదని, మోర్‌లాండ్ (Moreland) అన్నాడు. అందుక్కారణం, వ్యాపారస్థులకు ఇక్కడి యంత్రనిర్మిత వస్తువులన్ని పట్టణాలలో మాత్రమే తయారయ్యేవని తప్పుడు సమాచారమందడమే. కాని, నిజానికి ప్రజల్లో వేదరిక మున్నప్పటికి, ఆ వస్తువులు గ్రామాల్లో తయారై, మొత్తం మీద మార్కెట్‌లో వాటికి మంచి గిరాకి ఉండేది. ఫలితంగా, అవి ఇంకా అభివృద్ధి చెందేవి. శ్వేత వస్త్రాల విషయంలో అయితే, దేశం లోనే అన్ని పట్టణాల లోను అభివృద్ధి విస్తారంగా జరిగి, భారతదేశం ప్రపంచంలో ఒక శక్తివంతమైన దేశంగా రూపొందించబడింది. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, దానికి తగ్గట్టుగా ఆహార పదార్థాలు తయారై పంపిణీ చేయబడేవి. ఆ విధంగా, తోలు వస్తువులు విస్తారంగాను, కొంత వరకు ఖనిజాలు, లోహపు వస్తువులు మార్కెట్‌లో చెల్లుబడయ్యేవి. దీనికి, విదేశీ యాత్రికుల రచనలే నిదర్శనం. కాని, కొన్ని భోగలాలసపు వస్తువులు మాత్రం, స్థానికంగా మాత్రమే ఉండిపోయాయి.

ఆవిధంగా తయారైన వస్తువులలో నేత వస్త్రాలు ముఖ్యమైనవి. అవి దేశం మొత్తం మీద అన్ని చోట్ల స్థానికంగాను, విదేశాలకు కూడ తగినట్టుగా తయారయ్యేవి. బ్రిటీష్ వారు మన దేశానికి వచ్చిన క్రొత్తలో, 150 రకాల పేర్లతో నేత వస్త్రాలను తయారుచేశారు. అందులో కొన్ని తానులుగా

BRAOU

అమ్మే రకం, మరి కొన్ని కుట్టి సిద్ధంగా ఉంచినవి (readymade). వాటిలో ముఖ్యమైనవి, కాలికో (calico) ముతక వస్త్రాలు, మస్లిన్ (muslin), అద్దకం పెట్టినవి, జరీ వేసినవి, రంగు ప్రింట్లు వేసినవి, సిరాతో బొమ్మలు వేసినవి, మొదలైనవి తయారుచేయబడేవి. సన్నని నూలుతో నేయబడిన వస్త్రాలను చూస్తే, అవి ఆనాటి కళాత్మక విలువలను గుర్తుకు తెచ్చేవి. గుజరాత్‌లో దుట్టి (Dutti), లేదా బఫ్తా (bafta) అనే కాలికో రకం, 12 నుండి 15 గజాల పొడుగు, $\frac{3}{4}$ వంతు వెడల్పుతో ఉండేది. ఆనాటి వస్త్రాలకు ఉన్న పేర్లను అర్థం చేసుకోవడానికి, ఒక పట్టిక లేదు. కొన్ని వస్త్రాల పేర్లు, అవి తయారయ్యే ప్రదేశాల బట్టి ఉండేవి. వాటిపేర్లు దరియాబాడి (dariabodi), ఖైర్ బాడి (khair badi) మొదలైనవి. మరి కొన్ని బట్టలు, వాటి పొడవు, నాణ్యం, రంగుల బట్టి కూడ ఉండేవి. ఆ రకం వస్త్రాలు ముఖ్యంగా తూర్పు తీర ప్రాంతాలలో పెర్‌కలాస్ (perkalas), మూర్స్ (moores), సేలమ్‌పోర్స్ (salempores) పేర్లతో వచ్చేవి. అందుచేత, ఆ వస్త్రాలకు వేర్వేరు స్థాయిల్లో గుర్తింపుండేది.

ఈ రకంగా రకరకాల వస్త్రాలు రకరకాల ప్రదేశాలలో తయారైనప్పటికి, లాంగ్‌క్లాత్ (long cloth) ఉత్తర భారతదేశం లోను, మస్లిన్ బెంగాల్ లోని ఢక్కా లోను, అద్దకం పట్టిన బట్టలు దక్షిణాది లోను, పట్టు, నూలు వస్త్రాలు కలిపి గుజరాత్ లోను, తయారయ్యేవి. ఈ కారణాల వల్ల, పాట్నా, బెనారస్, లాహోర్, ముల్తాన్, అలహాబాద్, ఇంకా స్థానికంగా సోనార్‌గావ్ (Sonargaon) నుండి జగన్నాధపూరి వరకు కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడ, ఈనేత వస్త్రాలు పేరుపొందినట్లు, పెల్స్‌ర్ట్ (Pelsaert) రాశాడు. కాని, ఎగుమతులు మాత్రం, ముఖ్యంగా పంజాబ్, సింధు, గుజరాత్, పశ్చిమ తీరం, బెంగాల్ నుండి జరిగేవి. కాని, సాధారణంగా గిరాకి సంప్రదాయబద్ధమైన వస్తువులకే ఉండేది. స్కర్ట్, తలపాగాలు, చేతి రుమాళ్ల వంటి అలంకార వస్తువులు (fancy), ఈశాన్య దిక్కుగా, పశ్చిమ ఆసియా దిక్కుగా, ఆఫ్రికాకు కూడ ఎగుమతయ్యేవి. ఆఫ్రికాలో గినియా (Guinea) ప్రజలకు, నీగ్రోలకు, ముఖ్యంగా పశ్చిమ ఆఫ్రికాలోని బానిసలకు, లాంగ్‌క్లాత్ (long cloth)ను పోర్చుగీస్‌వారు కొనుక్కొని పోయేవారు.

BRAOU

సింధు నుండి తివాచీలు, గడియారాలకు, రాజ వంశీయుల కోసం సంస్థానాధీశ్వరులకు, వారి గృహ అలంకరణకై, మంచి గిరాకి ఉండేది. సిల్క్, వెల్‌వెట్ (velvet) అలంకరణకు ఉపయోగించబడ్డా, గుడారాలకు నేత బట్టను ఉపయోగించేవారు. అబుల్ ఫజల్ రాసిన 11 రకాల లెంట్లలో, సీదాసాదా రకం బార్గా అనేది, 10,000 రూపాయిల కంటే పైబడి, అమ్ముడు పోయినట్లు చెప్పబడింది.

కాని, నేత వస్త్రాల తయారీ, నేత వర్తకులకు ప్రధాన వృత్తి, జీవనోపాధి. నూలు స్వయం ఉపాధి పధకం క్రింద రైతుల గృహాల లోనే తయారయ్యేది. ఈ నూలు వర్తకులు స్వతంత్రంగా నూలు వడికేవారి దగ్గర కొనుగోలు చేసి, అప్పుడు బట్టలను నేసేవారు. అచిధంగా బ్రోచ్ (broach), బాలాసోర్, కాసింబజార్, ఈ రకమైన నూలు (yarn) ఉత్పత్తికి పేరు పొందాయి. ఆంగ్లేయ కంపెనీ ఈ నూలును గుజరాత్, బుర్హాన్‌పూర్, బెంగాల్ నుండి ఎగుమతి చేసేది. కాని, అవి చాలా మట్టుకు ముతక రకం; ఎందువల్లనంటే, ఐరోపాలో చేతివనివారు పల్చటి రకాన్ని వాడేవారు కాదు. అన్నింటికంటే బాగా సన్నపు నూలు బెంగాల్ నుండి, ముఖ్యంగా ఢక్కా జిల్లా నుండి తయారయ్యేది. కాని, గుజరాత్‌లోని నూలు ఉత్పత్తి, 17వ శతాబ్ది నాటి కంటే బాగా ఎక్కువైంది. అలాగే, 1680 నుండి 1710 వరకు, సూరత్ నుండి బెంగాల్‌కు రవాణా అయ్యేది. దాని ఉత్పత్తి 14,000 మణుగులు (maunds). కాని, దాని రేటు మాత్రం 30 శాతం వరకు పడిపోయిందని, రాల్ఫ్ ఫిట్చ్ (Ralph Fitch) రాశాడు.

పట్టు ఉత్పత్తి, ఎగుమతి బెంగాల్ నుండి 17వ శతాబ్దం వరకు బాగానే జరిగింది. అంతకు పూర్వం గుజరాత్, కాశ్మీర్ నుండి ఒక ప్రత్యేకమైన రకం (finished silk) తయారయ్యేది. ఈ వస్త్రం ఆగ్రా, లాహోర్, ఫతేపూర్, పాట్నా, ఢట్టాల సిల్క్ కేంద్రాల్లో పేరుపొందినట్లు, మనూకి (Manucci) రాశాడు. అబుల్ ఫజల్ కూడ, అక్బర్ ఈ సిల్క్ ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపేవాడని, విదేశీ కళకారులకు ఈ సిల్క్ ఉత్పత్తిని నేర్చుకోవడంలో అవకాశాలను కల్పించినట్లున్నాడు. కాని, గుజరాత్ మాత్రం, చైనా నుండి వచ్చే ఒక రకమైన సిల్క్ వస్తువులపై ఆధారపడేది. 17వ శతాబ్దం రెండో భాగం నాటికి, బెంగాల్ చైనాను అధిగమించింది. ఒక్క కాశింబజార్ లోనే, 2.3 మిలియన్ పౌండ్ల ముతక సిల్క్, అందులో $\frac{2}{3}$ వంతు, గుజరాత్ లోను, $\frac{1}{3}$ వంతు అక్కడి ప్రజల అవసరాలకు వాడబడేది. ఆ రోజుల్లో డచ్చివారు జపాన్‌లో భారతీయ వస్త్రాలకు మంచి గిరాకి ఉన్నట్టు గుర్తించారు. పూర్తైన కొన్ని వస్త్రాలు, తివాచీలను, మండపం అలంకరణ కోసం ఉపయోగించేవారు. వాటికి వెండి, బంగారు జరీ వేయబడి, రకరకాల రంగులు, విభిన్న రీతుల్లో తయారయ్యేవి. వీటిని టాసర్ (tasar) అని, అస్సాంలో తయారైన వాటిని ముగా (muga) అని పిలిచినట్టు, టావర్నియర్ (Tavernier) రాశాడు.

ఈ నేత వస్త్రాలకు మరొక ముఖ్యమైన సరకు, ఉన్ని (wool). కాని, దీన్ని గురించి అంతగా పుస్తకాలలో రాయబడ లేదు. కాని, అబుల్ ఫజల్ మాత్రం, ఉన్నితో తయారుచేయబడిన తివాచీలున్నట్టు రాశాడు. వీటి తర్వాత ముఖ్యమైనవి తువ్వాళ్ళు. ఇవి బాగా కాశ్మీర్‌లో తయారుచేయబడ్డట్టు బెర్నియర్ (Bernier) రాశాడు. వీటి తయారీ చిన్న పిల్లలకు కూడ ఉపాధిని కల్పించేది. నిజానికి ఈ ఉన్ని టిబెట్‌లోని గొర్రెల నుండి తేబడింది. ఉన్నితో తువ్వాళ్ళను, పాట్నా, ఆగ్రా, లాహోర్‌లో తయారుచేయడానికి ప్రయత్నాలు జరిగాయి. కాని, అవి అంత విజయవంతం కాలేదు. తివాచీల విషయంలో, అక్బర్ పర్షియా మాదిరి, తన కార్ఖానాలో తయారుచేయించగా, అవి విజయవంతమైనాయి. దక్షిణాదిలో ఆంధ్ర దేశంలో అటువంటి తివాచీలు తయారయ్యాయి.

నూలు వస్త్రాల తర్వాత ముఖ్యమైన సరకు, పీచు (coir). ఇది విదేశీ నౌకలకు ముఖ్యం. సిల్క్ వస్త్రాలను మూటలు కట్టి, ఓడలలో వేయడానికి, పీచుతో తయారైన త్రాళ్ళను వాడేవారు. ఇవి కాశింబజార్‌కు సమీపంలో తయారయ్యేవి. కాని, ఏ విధంగా మూటలు కట్టేవారో, వాటి గురించి సరైన సమాచారం లేదు. కాని, టావర్నియర్ (Tavernier) చాపలు అల్లే విధానాన్ని తోటి (toti) అన్నాడు. బెంగాల్‌లో వేద ప్రజలు నార (jute) తో తయారుచేసిన వస్త్రాలను ధరిస్తుండేవారని, మోర్‌లాండ్ (Moreland) రాశాడు. నిజానికి, నారతో నేసిన వస్త్రాలను మొదటిసారిగా ఉపయోగించినట్టు, ఆలివర్దీఖాన్ (Aliwardikhan) చెప్పాడు. కాని, బట్టలను నేయడంలో బ్లీచింగ్ (bleaching), అద్దకం (dyeing), ప్రింటింగ్, రంగులు వేయడం, అన్నీ నూలు, సిల్క్ వస్త్రాలపై జరుగుతూ, వాటి వ్యాపారం 17 శతాబ్దానికి ముందర, ఎంతో ఉజ్వలంగా జరుగుతూ ఉండేది.

నూలు వస్త్రాల తర్వాత, వ్యవసాయం ద్వారా పండించే ముఖ్యమైన సరకులు, అద్దకం (dye stuffs), పంచదార. అద్దకంలో ఎరుపు రంగు బాగా అభివృద్ధి చెందింది. అందుకు ముఖ్య కేంద్రాలు, ఆగ్రా, గుజరాత్‌లోని బియానా, సర్‌ఖేజ్ (Sarkhej); ఇంకా మరికొన్ని ముఖ్య కేంద్రాలు, జయపూర్ సంస్థానం లోని హిందువన్ (Hinduan), ఖాందేష్ లోని బుర్హాన్‌పూర్, ఆహావద్, బయానా లోని నీలిమందు (indigo) అన్నిటికంటె ప్రసిద్ధి చెందింది. దీనిని, రైతులే తయారుచేసేవారు. దీనికి సంబంధించిన ఆకులను, రైతులు అద్దకం (dye) తయారుచేసేవారికి స్వయంగా అమ్మేవారు.

BRAOU

వారు ఆవిధంగా పండించడమే గాకుండా, ఐరోపా దేశాలకు ఎగుమతి చేసేవారు. అందుచేత, బ్రిటీష్ వారు గుజరాత్ నుండి వచ్చే ఈ సరకును కోసి, ఆత్రుతతో చూసేవారు. కాని, 1630లో కరువొచ్చిన తర్వాత, దీని ఉత్పత్తి తగ్గిపోయింది. ఎందువల్లనంటే, ఆహారధాన్యాలకు వచ్చే గిరాకి కారణంగా, ఈ అద్దకం పనులకు తగ్గింది. గిరాకి తగ్గడం తోటే, ఉత్పత్తిదార్లు తమ ధోరణిని మార్చి, వ్యవసాయోత్పత్తిపై ఆధారపడేవారు.

పంచదార తర్వాత ముఖ్యమైన వ్యవసాయేతర సరకులు, నూనెలు, పొగాకు, నల్లమందు, కుంకుమ పువ్వు (saffron), మత్తు పదార్థాలు. ఒరిస్సా తీరం నూనె గింజలను పండించడంలో ప్రసిద్ధి చెందింది. పొగాకును మొదటి సారిగా అక్బర్ కాలంలో పోర్చుగీస్‌వారు భారతదేశానికి తీసుకువచ్చారు. దీనిపై సైర్ (sair) పన్ను ఢిల్లీలో సుమారు రు. 5,000 వేయబడేది. మచిలీపట్నం దగ్గర బౌరే (Bowrey) చిన్న పిల్లలకు కూడ పొగ త్రాగే అలవాటుందని అన్నాడు. మాల్వా, బీహార్‌ల్లో అయితే, నల్లమందు బాగా పండేది.

ఉత్పత్తిలో భారతదేశానికి అతి బలహీనమైన స్థానం, ఖనిజాలది. అందుక్కారణం ఖనిజాలకు, ఇంధనంకు సరైన సంబంధం లేకపోవడమే. దానికి తోడు, ఖనిజాలను వెతకడంలో సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడమే. అయినప్పటికీ, భారతదేశంలో చాలినంత ఇనుముంది. దాంతో, ఆయుధాలను తయారుచేసేవారు. మొగల్‌ల కాలంలో, లోహాలు పెచ్చుగా బెంగాల్, అలహాబాద్, ఆగ్రా, బీహార్, గుజరాత్, ఢిల్లీ, కాశ్మీర్‌ల్లో లభ్యమయ్యేవి. 1660 లో డచ్చివారు తూర్పు తీరం నుండి బటేవియాకు ఎగుమతి చేసేవారు. దీని వల్ల, 1667 లో 1,05,000 పౌన్ల మేకులు, 1,88,000 ఫిరంగుల గుండ్లు, 1,89,000 పౌన్ల ఇనుప ఊచలు తయారయ్యాయి.

దీని తర్వాత ముఖ్యమైన ఉత్పత్తి, వజ్రాలు. కాని, మొగల్‌ల కాలంలో దీనిని ఒక పరిశ్రమగా గుర్తించ లేదు. అయినప్పటికి, వజ్రాలు పెచ్చుగా బిజాపూర్, గోల్కొండల్లో లభ్యమయ్యేవి. ఛోటా నాగపూర్ నది ఒడ్డున కూడ కొంత వరకు దొరికేవి. ఆ తర్వాత ముఖ్యమైంది, ఉప్పు. ఇది పంజాబ్ కొండల్లోను, సాంబార్ సరస్సు వద్ద, విస్తారంగా దొరికేది. ఇంకా, సముద్రపు ఒడ్డున లభించేది.

దక్షిణ భారతదేశంలో వ్యవసాయేతర ఉత్పత్తి రెండు రకాలు: 1. స్వభావసిద్ధమైంది; 2. అంగడి ప్రయోజనాల కోసం. ఇందులో మొదటిది వ్యవసాయ కుటుంబీకులకు కావలసిన దైనందిన అవసరాల కోసం, ఒక సంఘానికి మరో సంఘానికి ఉన్న ప్రయోజనాలను తీర్చడానికి. ఉదాహరణకు, గోల్కొండ కోటకు కావలసిన తుపాకీలు, ఖరీదైన మందు గుండు సామాను, కులీనులకు, సైన్యానికి తగినట్లుగా ఉత్పత్తి చేయడం. అయితే, ఒక్కొక్కప్పుడు వ్యవసాయ, వ్యవసాయేతరోత్పత్తులకు, అంత తేడా ఉండేది కాదు. కుటుంబంలో స్త్రీలు, అవసరమైతే చిన్న పిల్లలు, ఒక్క బ్రాహ్మణ వర్గానికి తప్ప, మిగిలిన వారంతా కష్టపడి, నేత వస్త్రాల కోసం కష్టించి పని చేసేవారు. దాని వల్ల, చేనేత పరిశ్రమ, అంటే ఇంట్లోనే వడకడం, నేయడం, జరిగేది. ఇది సహజంగా జరిగిన పనే. కాని, ఇది ఒక రకంగా గృహ పరిశ్రమ. వ్యవసాయదార్ల భార్యలు కూడ ఇందులో పాలుపంచుకొనేవారు. వారు సహజంగా సేవలు చేసి, జజ్‌మాని (jajmani) పేరు పొందేవారు. అంటే గ్రామీణ ప్రజలకు కావలసిన అవసరాలను తీరుస్తూ, తమ పనికి వేతనం, అంటే, వ్యవసాయోత్పత్తిలో కొంత భాగం, అంటే ఆయమ్ (ayam), మేర (merah), లేదా, కొంత భాగం మాన్యం (manyam), ఇనామ్ (inam), శిస్తు లేకుండా తీసుకొంటూ, ఒక రకమైన వృత్తిపరమైన వర్గంగా ఉంటుండేవారు. సాంఘికంగా,

BRAOU

వారు భూస్వాముల కంటె తక్కువ. అటువంటి వారు కమ్మరి, వడ్రంగి, కుమ్మరి, కంసాలి మొదలైనవారు, ఆంధ్ర, తమిళనాడు, మైసూర్, కర్ణాటకలో, హెచ్చు సంఖ్యలో ఉండేవారు. కాని కేరళలో తక్కువ.

ఇక, రెండవ తరగతికి చెందిన వారు వస్తువులను ఉత్పత్తి చేసేవారు. వీరు పూర్తిగా తమ కాలాన్ని ఇందులో వెళ్ళబుచ్చేవారు. తిరిగి, వారిలో రెండు వర్గాలుండేవి: అవి 1. చిన్నమార్కెట్ కోసం ఉత్పత్తి చేసేవారు; 2. పెద్ద మార్కెట్ అవసరాల కోసం ఉత్పత్తిచేసేవారు. సంఘంలో ఉన్నత వ్యక్తుల కోర్కెలను తీర్చడానికి, వీరు పనివారిని కూడ రకరకాలుగా విభజించి, పెట్టుబడి పెట్టేవారు. ఈ రెండు ఉత్పత్తులు గ్రామీణ, పట్టణ అవసరాల కొరకే జరిగేవి.

దక్కన్‌లో ముఖ్యమైన పరిశ్రమలు నేత, సిల్క్ పరిశ్రమలు. 17వ శతాబ్దంలో ఔరంగాబాద్ తెల్లని నూలు వస్త్రాలు, సిల్క్‌కు, బుర్హాన్‌పూర్ (Burhanpur) తెల్లటి ప్రింట్ వస్త్రాలకు ప్రసిద్ధి చెందాయి. పర్షియా, ఆర్మీనియా (Armenia) నుండి వచ్చే వర్తకులు, పర్షియా, అరేబియా, టర్కీ దేశాలకు తీసుకుపోయేవారు. గోల్కొండలో అన్ని రకాల ప్రింట్లున్న వస్త్రాలు తయారయ్యేవి. తెల్లని తివాచీలు కూడ నేయబడి, భారతదేశ మంతటి కొనుగోలు చేయబడేవి. వరంగల్ దీనికి ప్రసిద్ధ వ్యాపార కేంద్రం. తూర్పు కోస్తా ప్రాంతాల్లో, మచిలీపట్నం నుండి పర్షియాకు ఈ రకం తివాచీలను ఓడలపై తీసుకుపోయేవారు.

గోల్కొండ లోని నిజామాబాద్‌లో కత్తులు, బాకులు, శూలాలు తయారుచేయబడేవి. వీటిని అక్కడి కలాఘట్ (Kalaghat) కొండల ఇనుముతో తయారుచేసేవారు.

పశ్చిమంలో చౌల్ (Chaul) అనే చోట, అతి సున్నితమైన లినెన్ పట్టు వస్త్రాలు 1670 వరకు తయారయ్యేవి. భివాండీ (Bhivandi) అనే చోటు, చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి. లాంటిగ్రీ (Lantigree) అనే చోట, పగడాల (Corals)కు 17వ శతాబ్ది మొదటి భాగంలో మెరుగుపెట్టేవారు.

తూర్పు దక్కన్‌లో 17వ శతాబ్దంలో మచిలీపట్నం వద్ద నౌకా నిర్మాణం జరిగేది. ఎందువల్ల నంటే, అక్కడ మంచి కలప, ఇనుము, ఇతరత్రా సామానులు లభ్యమయ్యేవి. హిందువులు, ముస్లింలు, పోర్చుగీస్ వారు తమ ఓడలను, అక్కడే కొంచెం దూరంలో, ఇంచుమించు 600 టన్నుల బరువు గల ఓడలను, నిర్మించేవారు. పశ్చిమ దక్కన్‌లో అయితే, కళ్యాణ్ - భివండి (Kalyan-Bhivandi) నౌకా నిర్మాణంలో ప్రసిద్ధి. శివాజీ కాలంలో నౌకా నిర్మాణానికి ప్రసిద్ధి. 400 రకాల ఓడలు, 300 టన్నుల కంటె తక్కువ బరువు గలవి, నిర్మించబడ్డాయి.

కాని, అన్నిటికంటె విలువైన పరిశ్రమ ఆదిల్‌షాహి-కుతుబ్‌షాహి రాజ్యం లోని గనుల నుండి వజ్రాలను వెలికి తీయడం. ఆదిల్‌షాహీ కాలంలో రావుల్‌కొండ (Raolconda) దగ్గర, కుతుబ్‌షాహీల కాలంలో కృష్ణా నది ఒడ్డున కులూర్ (Kulur) వద్ద లభ్యమయ్యేవి. అప్పటి రాజులు వర్తకులకు లీజ్ (lease) పై డబ్బు పుచ్చుకొని ఇచ్చేవారు. అప్పటి జనాభా 1 లక్ష. 10 కేరట్ల కంటె ఎక్కువ విలువగల రాళ్లైతే, చక్రవర్తికి సంప్రదాయంగా చెందేవి. అలా దొరికిన వాటిలో ముఖ్యమైంది, ప్రపంచ ఖ్యాతి చెందిన కోహినూర్ (Koh-i-noor) వజ్రం. కాని, అక్కడి కార్మికుల వేతనం చాలా తక్కువ. 17వ శతాబ్దంలో, కేవలం సంవత్సరానికి 3 పగోడాలు (Pagodas), లేదా నెలకు ఒక రూపాయి, లేదా రోజుకు 2 పైసలుండేది.

BRAOU

వజ్రాల గనులను త్రవ్వడం వల్ల పెద్ద ఆర్థిక ప్రయోజనం కనబడకపోయినప్పటికి, ఈ పనికి పెట్టిబడిదార్లు ఆకర్షింపబడి, పెట్టుబడి పెట్టేవారు. అందుకోసం దూరం నుండి పనివారిని కౌలుకు తెచ్చేవారు. కొన్ని గనులనైతే, అధికారులే స్వయంగా చూచుకొనేవారు. ఆ రకంగా అధికారుల క్రింద సుమారు 6,000 కార్మికులుండేవారని, టావర్నియర్ (Tavernier) అన్నాడు. కాని, ఈ త్రవ్వకాల వల్ల చుట్టుప్రక్కల లోని ఆహార పదార్థాలు సగం పెరగ్గా, పొగాకు వంటివి రెండు మూడు రెట్లు పెరిగాయి. ఆ గనులలో పనిచేసే కార్మికులు, ఆప్రాంతాలకు దూరంగా, గనులు త్రవ్వినంత కాలం నివసించడానికి వీలు కాలేదు. అంతేగాక, ఆ వజ్రాల నమ్మినందుకు 2 షిల్లింగుల సరకుల పన్ను (customs duty) విధించబడేది. ఖనిజ సంబంధపు గనుల త్రవ్వకం, గోల్కొండ, మైసూర్‌ల్లో హెచ్చుగా ఉండేది. గోల్కొండ ఉక్కుంటే దేశమంతా గిరాకే. కాని, మైసూర్ ఇనుం-ఉక్కు అంత ప్రసిద్ధి చెందింది కాదు. అందుచేత, వాటిని గుర్రపు నాడలు, మేకులు మొదలగు స్థానిక పనులకు ఉపయోగించేవారు. కొన్ని ఇనుప కార్ఖానాల్లో, లాభాలు, వేతనాలను, ధన రూపంలో గాక, ఇనుప కడ్డీల వంటి వస్తు రూపంలో వెల కట్టి, కార్మికులకు ఇచ్చేవారు. వాటిని వారు మార్కెట్‌లో విక్రయించి, తమకు కావలసిన వస్తువులను కొనుక్కొనేవారు. మరికొందరైతే నగదు రూపంలో తీసుకొనేవారు.

19.5 : సాంకేతిక పరిజ్ఞానం (technology)

భారతదేశంలో సరకులు ఎంత ఉన్నత శ్రేణిలో తయారైనప్పటికి, వాటి సాంకేతిక పరిజ్ఞానం, విదేశాలు, ముఖ్యంగా ఐరోపా, చైనా దేశాలతో పోలిస్తే, తక్కువని అంటారు. భారతదేశంలో నేత వస్త్రాలకు చైనా లోని స్పిండిల్స్, చక్రాల వంటివి లేకపోయినప్పటికి, భారతీయులు తయారుచేసిన వాటిని చైనావారు ఆదరించేవారు. 200 స్పిండిల్స్‌తో తయారుచేసే ఇటలీ సిల్క్ పరిశ్రమ కూడ భారతదేశ చేనేత పరిశ్రమ ముందర దిగదుడుపే. మొగల్‌ల కాలం నాటి కట్టడాలను (monuments) చూస్తే, అవి రధ చక్రాల సాయం లేకుండా కేవలం శారీరక శ్రమతో నిర్మించబడినట్లు తెలియజేస్తాయి. భారతీయులకు బొగ్గు, ఇనుం ఉపయోగపడాలంటే, గనుల లోతుకి వెళ్ళి పని చేయడం అంత బాగా తెలియదు. కాని, వారికి రసాయనిక ఉపయోగాలు బాగా తెలుసు. ఈ విషయంలో ఐరోపా, చైనా దేశాలకంటే భారతదేశం వెనుకబడి ఉండొచ్చు. ఇంధనం, లోహ సంగ్రహణం (Metallurgy)కు సంబంధించిన రసాయన పరిశ్రమలు అంతగా లేకపోవడం వల్ల, సాంకేతికపరంగా భారతదేశం అంతగా వృద్ధి చెందలేదు. నిజానికి, ఎంతో అవసరమైన స్క్రూలే, ఇక్కడ దొరికేవి కావని చెప్పబడుతూంది. వాటర్ మిల్లులు, విండ్ మిల్లులు, చైనా లోను, ఇరాన్ లోను ఉపయోగింపబడేవి. కాని, ఇక్కడ వాటి పరిజ్ఞానం అంతంత మాత్రమే. ఇదంతా పరిశీలిస్తే, ఐరోపాకు భిన్నంగా, పారిశ్రామిక విప్లవానికి చాలా దూరంగా భారతదేశముండేది.

ఆరోజుల్లో వాడే పనిముట్లు చాలా సాధారణమైనవి. అయినప్పటికి, వాటి ఉత్పత్తి శ్రమతో కూడినదే. ఏది తయారుచేసినా, మానవ శక్తితో నిర్మించబడేటట్లు ఉండేదని, యాంత్రిక శక్తి కాదని, బుచానన్ (Buchanan) 19వ శతాబ్ది ఆదిలోనే రాశాడు. ఫ్రేయర్ (Frayer) భారతదేశంలో నగలు తయారుచేసే విధానాన్ని చూసి, ఎంతో ఆశ్చర్యపడ్డాడు. ఇక్కడ పనివారు ఉపయోగించే పనిముట్లు, పనితనం చూస్తే, ఐరోపావారు ఇంతకంటె ముందంజ వేశారా అన్న ప్రశ్న తలెత్తుతుందన్నాడు. ఇక్కడ పనివాని చేతులు, కాళ్ళు, ఏదో శక్తిని ప్రదర్శిస్తూ, పనిముట్లు, ఇనుమును, రకరకాల మార్పు చెందిస్తారు. ఎంతో ప్రసిద్ధి చెందిన మస్లిన్ (muslin) తర్వాత, వడికే చక్రం (spinning wheel)

BRAOU

ద్వారాను, తర్వాత, స్పిండిల్స్ త్రిప్పుతూ ఒక్క చిన్న సూది, తఖిలీ తోను, దారాన్ని తీసేవారు. చేనేత పనివాని మగ్గంలో అడ్డుగా ఒక ఫ్రేమ్, కాళ్ళ ముందర నుంకొకటి చూస్తే, సాధారణ పనిముట్లు లాగ కనబడుతుంది. కాని, అందుండి రంగురంగుల దారాలను తీస్తూ, బట్టలను నేసేవారు. అలాగే, భవన నిర్మాణంలో కూడ, నిర్మాణ వస్తు సామగ్రి, చక్రాలు లేకుండా, చేతులతో లాగే బండ్ల మీద తెచ్చేవారు. రంధ్రాలు చేయడానికి పట్టకార్లు లేకపోతే, కమ్మరివాడు (blacksmith) రెండు విడి భాగాలను ఇనుం, రాగి, వెండి తీగలతో కలిపేవాడు. మానవ శక్తి తోనే, ఆ రోజుల్లో నాణేలను తయారుచేసేవారు.

కాని, వస్తు సామగ్రి తయారీలో, ఒక రకమైన విశిష్టత, నైపుణ్యాన్ని, భారతీయులు ప్రదర్శించేవారు. వారు ఎంత యాంత్రిక విధానాన్ని విడనాడినా, ఫిరంగులు (cannons), చేతి తుపాకులను తయారు చేయడం, ఆ రోజుల్లో బాగా ప్రసిద్ధి చెందిన పరిశ్రమ. 16వ శతాబ్దం నాటికే, భారత దేశంలో అత్యంత శక్తివంతమైన ఫిరంగిని తయారుచేశారు. అది కంచు (bronze) తో తయారు చేయబడింది. దానిని మాలిక్ మైదాన్ (Malik Maidan) అనేవారు. 12' పొడవు, 4" వెడల్పు వంటివి, ఆరోజుల్లో తయారుచేయడం అంత సులువు కాదు. అందుచేత, తేలికైన ఇనుప ఫిరంగులు సాధారణంగా తయారయ్యేవి. అవి దుక్క ఇనుంతో చేయబడేవి. ఎందుపల్లనంటే, ఇనుంతో తయారుచేసే సాంకేతిక విజ్ఞానం అంతగా వ్యాపించక పోవడమే. చేతి తుపాకీలైతే, బెర్నియర్ (Bernier) ఎంతో అద్భుతమని కొనియాడాడు. అగ్గిపెట్టెలు, ఫ్లింట్‌లాక్ (flint lock) కూడ, 17వ శతాబ్దం నాటికే తయారయ్యాయి. బాన్ (Ban) రాకెట్లతో, వెదురు కర్రలు, ఇనుప సిలండర్లతో తయారుచేయబడ్డాయి. అవి ఐరోపాలో తయారైన రాకెట్లకు మార్గదర్శకమైనాయి. అలాగే, అతి సూక్ష్మమైన పనిముట్లను, భౌగోళిక శాస్త్రంలో అక్షాంశ రేఖలను కొలవడానికి వాడేవారు. ఓడల నిర్మాణం లోను, ఐరోపా ఓడలను చూచి, కొంతవరకు నిర్మించారు. కాని, భారతీయ ఓడలు శ్రేష్ఠమైనవని పేర్కొనబడ్డాయి. ఆ రోజుల్లో నీటి తోను, గాలి తోను, శక్తిని తయారుచేసి, వాడుకోవడం తెలియదు. కాని, దక్కన్‌లో నీటి యంత్రాలతో శక్తిని తయారుచేయడం తెలుసు. దానిని పొచ్చుగా వాయవ్యంలో పేజారా జిల్లాలో వాడేవారు. అక్కడే, ధాన్యాని కుపయోగించే నిలువు చక్రం, నీటి సహాయంతో నడిచే నూలు యంత్రంగా వాడబడేది. అది ఒక క్రొత్త రకమైన సాధనం; స్థానికంగా కనిపెట్టబడింది. కాని, చేనేత వస్త్రాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చూస్తే, సామాన్యంగా రంగులు వేయడంలో, కొన్ని సందర్భాలలో ఐరోపా వారికన్న భారతీయులు మిన్న. అలాగే, మరికొన్ని విషయాల్లో తుపాకి చివరనున్న కత్తిని వాడిచేయడంలోను, బంగారానికి వన్నె పెట్టడంలోను, భారతీయులు ఐరోపావారికి ఏమాత్రం తీసిపోరని, ఓవింగ్టన్ (Ovington) అన్నాడు.

దీన్ని బట్టి చూస్తే, భారతీయ సాంకేతిక పరిజ్ఞానం స్తంభించిపోలేదనిపిస్తుంది. కొన్ని విషయాల్లో హైందవులు తమ పనితనం, కౌశల్యంతో, అసాధారణ ప్రతిభను చూపారు. అందుకు ఉదాహరణ, 17వ శతాబ్దంలో రెండవ అర్ధ భాగంలో ఐరోపా మాదిరిగా, నౌకా నిర్మాణం కూడ జరిగింది. 1636 లో ఆంగ్లేయులు పశ్చిమ తీరాన పోర్చుగీస్ వారి నుండి పొచ్చు రేటుకు కొనేకంటె, సూరత్ నుండే కొనేవారు. సూరత్ లోని నౌకా నిర్మాణాన్ని చూసి, ఓవింగ్టన్ (Ovington), ఆంగ్లేయ నౌకలకు వేగంగా ప్రయాణం చేయడంలో అక్కడి నౌకలు ఏమాత్రం తీసిపోవని శ్లాఘించాడు. అలాగే, 1668లో ఆక్సెండన్ (Oxenden), భారతీయ వడ్రంగి వారి నైపుణ్యం వల్ల, భారతీయుల ఓడలు ఇంగ్లాండ్, హాలండ్‌లను మించిపోయాయన్నాడు. 17వ శతాబ్దంలో ఒక బరువైన శతఘ్ని నిర్మించబడినట్లు

BRAOU

వ్రాయబడింది. కాని, దుక్క ఇనుముతో తయారుచేయడంలో తమకు లోపాలున్నాయని గ్రహించి, మొగల్‌లు ఐరోపా ఫిరంగి నిర్మాతల సహాయాన్ని తీసుకోడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. లంగర్లను (anchor) ఇనుముతో తయారుచేసినప్పటికి, ఐరోపా వాటితో సమానం కాదని, హేమిల్టన్ (Hamilton) 1708లో అన్నాడు. నేత వస్త్రాల లోను, తివాచీలను తయారుచేయడం లోను, ఆంధ్రులు ప్రసిద్ధి చెందారు. వీటిని పారశీక వర్తకులు 17వ శతాబ్దంలో విస్తారంగా కొనేవారు. అలాగే, బెంగాల్‌లో సిల్క్ ఉండలను తయారుచేయడంలో డచ్చి, ఆంగ్లేయ కంపెనీల సహాయాన్ని తీసుకోవడం వల్ల, వాటి నాణ్యత పెరిగింది. అందుచేత, ఇక్కడి నేతపనివారు నేసిన సిల్క్ బట్టలు, ఐరోపా నుండి వచ్చిన బట్టలకు ఏమి తీసిపోవని, ఐరోపావారి దుస్తులను పోలిన దుస్తులు ఇక్కడ కూడ దర్జీవారు కుట్టేవారని, అక్కడ శిరోలంకరణలను ఇక్కడవలె అనుకరించేవారని, ఓవింగ్టన్ (Ovington) రాశాడు.

అందువల్ల, శారీరక శ్రమతో భారతీయ పనివారు నేర్పరులై, ఇక్కడి సాంకేతిక పరిజ్ఞానంతో పనిముట్లకు పదునుపెట్టారు. ఐరోపా యాత్రికులు వీరి నైపుణ్యానికి ముగ్ధులయ్యేవారు. కీలకమైన సాంకేతిక పనిముట్లు లేకపోయినప్పటికి, ఇంత అభివృద్ధి, పని కౌశల్యం ఉండడం అద్భుతమని, బెర్నియర్ (Bernier) రాశాడు. ఈ నైపుణ్యం చేనేత పరిశ్రమలోనేగాక, అన్నింటిలోను కనబడేది. నిజానికి శారీరక శ్రమ ఉంటే, సాధారణమైన పనిముట్ల ఉత్పత్తి అంతంత మాత్రంగానే ఉంటుంది. కాని, భారతీయ పనివారు తమ నైపుణ్యంతో అన్ని రకాల చేతి పనులను చేయడం వల్ల, ఉత్పత్తి పెరగడమేగాక, పేరు ప్రఖ్యాతులొచ్చాయి. కాని, ఉత్పత్తిలో వేగం లేకపోవడంతో, కేవలం సాధారణ వస్తువులు మాత్రమే తయారయ్యేవి. స్థానికంగా అక్కడి ప్రజలకైతే, అంత నాణ్యత అక్కర లేదు. కాని, విదేశీయులకు, ఎగుమతుల కోసం, చేనేత పనివారు తమ పనిముట్లకు పదునుపెట్టి, కొంచెం జాగ్రత్త వహించి, తయారుచేసేవారు.

ఈ నేత పనివారిలో పనితనం వంశపారంపర్యంగా రావడం వల్ల, ఒక్కొక్కసారి పనితనం స్థంభించిపోయేది. కొన్ని చోట్లకు పలసపోయేవారు. ఒక్కొక్కసారి కొన్ని చోట్లకు నిరాకరించేవారు. సింధు ప్రాంతం నుండి బాబర్‌కు పనికోసం పోయేవారు. లేదా, తమ దగ్గరున్న పనివారెక్కువైతే, సంస్థానాధీశ్వరుల దగ్గర కార్ఖానాల (karkhana)లో ఉంచేవారు. అయితే, కొంతమంది కదిలి వెళ్ళే వారు కాదు. ఆంగ్లేయ కంపెనీవారు ఎంతో ప్రోత్సహించి, ఎక్కువ వేతన మిస్తామని ఆశపెట్టేవారు. బెంగాల్ లోని సిల్క్ చేనేత పనివారు మద్రాస్‌కు వెళ్ళలేదు. అందుక్కారణం, వంశపారంపర్యంగా, పాటించే పద్ధతులను విడనాడి, క్రొత్త ప్రాంతాలకు వెళ్ళి, అక్కడి పనివారితో రాజీ పడడం ఇష్టం ఉండేది కాదని, ఐవ్స్ (Ives) అన్నాడు.

కాని, చరిత్రకారులు భారతీయ చేతిపనివారు ఎందుకు క్రొత్త పోకడలను అవలంబించేవారుకాదో, పరిశోధించసాగారు. అందుక్కారణం, వారి జీవనోపాధికి తగిన రక్షణ కావాలని, వారు కోరుకొనడమే. జనాభా అతిగా పెరగడం చూసి వారు భయం చెందడం, మొదలైన కారణాలని ఆరోపించారు. ఇది చూచి, డచ్చివారు 1672లో ఫిరంగులలో మందుగుండ్లు, బంతులు, మేకులను తయారుచేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. కాని, దీనివల్ల అటు వర్తకులు, ఇటు ధనవంతులుగాని, ఎక్కువ ఆసక్తి చూపకపోవడంతో, చివరకు చేతి పనివారే వాటిని తయారుచేయడం మొదలు పెట్టారు. క్రొత్త ప్రయోగమంటే కొంత వరకు ఆపదను తెచ్చుకోవడమే. పెట్టుబడి పెట్టడం, చాలీచాలని రాబడితో బ్రతకడం, వీటిన్నిటికి సిద్ధపడాలి. నిజానికి వారికి అంత అభిలాష ఉండేది కాదు. ఇలా చేయడం వల్ల, వారి బ్రతుకుల్లో మార్పు కూడ ఉండదు. పైగా బానిసత్వానికి దగ్గరవడమే. అందువల్ల, భారతీయ పనివాడు ఎన్నో బాధలకు లోనై, తక్కువ వేతనం తోను, ఒక్కొక్కసారి కులీనుల

BRAOU

అవమానాలకు లోనవుతూ జీవించేవాడు. అదే ఐరోపాలో అయితే, అక్కడి వారికి పట్టణాలలో కొంత ఆస్తిపాస్థులుండేవి. కాని, ఇక్కడ మాత్రం, కులాల పట్టింపులు, కుల సంఘాల (guilds) వల్ల, వారి దైనందిన జీవితంలో మార్పు లేదు. ఇటువంటి పరిస్థితుల్లో నౌకా నిర్మాణం, యుద్ధ సామగ్రిని తయారు చేయాలంటే, కేవలం ధనవంతులకు, అధికారులకు మాత్రం సాధ్యమయ్యేది.

19.6 : సంగ్రహంగా

వ్యవసాయ రంగంలో నీటిపారుదలను అభివృద్ధిచేసి, ఆహారపు, ఆహారేతరపు పంటలను సమృద్ధిగా పండించి, యంత్రనిర్మిత వస్తువుల వంటి విషయాల్లో వ్యవసాయేతర ఉత్పత్తిని అధికం చేసి, సాంకేతిక పరిజ్ఞానంలో విదేశాలతో ఏమి తీసిపోకుండా, భారతదేశం మొగల్ ల కాలంలో ఎనలేని కీర్తిని పొందింది.

19.7 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మొగల్ ల కాలంలో వ్యవసాయేతర ఉత్పత్తి, యంత్రనిర్మిత వస్తువులను సమీక్షించండి.
2. మొగల్ ల నాటి సాంకేతిక పరిజ్ఞాన మెటువంటిది?

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మొగల్ ల నీటిపారుదల విధానం వ్యవసాయాభివృద్ధికి ఎంతవరకు దోహదమైంది?
2. మొగల్ పాలనలో ఆహార పంటల ఉత్పత్తి ఎలాగుంది?
3. మొగల్ సామ్రాజ్యపు ఆహారేతర పంటల ఉత్పత్తిని విశ్లేషించండి.

BRAOU

19.8 : ఉపయుక్త గ్రంథాలు

P.N. Chopra, B.N. Puri, & M.N. Das : **A Social, Cultural and Economic History of India, Vol. II.**

Tapan Raychaudhuri & Irfan Habib : **The Cambridge Economic History of India, Vol. I., 1200-1750**

Irfan Habib : **Agrarian System in Mughal India**

Abul Fazl : **Ain-i-Akbari**

J. Ovington : **A Voyage to Surat in 1689**

రచయిత : ఆచార్య సి. హెచ్. ముత్యాలయ్య నాయుడు

భాగం-20 : మొగల్ ఇండియాలో నగరీకరణ : పట్టణాలు, మహా నగరాల సామాజికార్థిక వ్యవస్థ

విషయక్రమం

20.0 : లక్ష్యాలు

20.1 : పరిచయం

20.2 : పట్టణాలు, మహా నగరాల ప్రాముఖ్యత, అభివృద్ధి

20.2.1 : స్వయంక్రమబద్ధం (self - regulative)గా రూపొందే నగరాలు

20.3 : మొగల్ రాజధానులు

20.4 : పట్టణాలలో ఆర్థిక, రాజకీయ స్థితిగతులు

20.5 : ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులు

20.6 : పట్టణాలలో అంతర్రాష్ట్ర వ్యాపారం

20.7 : సంగ్రహంగా

20.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

20.9 : ఉపయుక్త గ్రంథాలు

BRAOU

20.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా, మొగల్‌ల నాటి పట్టణాలు, మహా నగరాల ప్రాముఖ్యత, అభివృద్ధి, స్వయంక్రమబద్ధంగా అభివృద్ధి చెందడం, ప్రముఖ రాజధానులు, పట్టణాలలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల గురించి తెలుసుకోగలగాలి. అంటే మొగల్ ఇండియాలో నగరీకరణ, దాని భిన్నాంశాలను, ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను గ్రహించగల్గాలి.

20.1 : పరిచయం

మొగల్‌ల కాలంలో వాతావరణానికి అనుగుణంగా, ప్రజలు ఒక రకమైన సాంఘిక, ఆర్థిక విధానాలతో, పట్టణాలు, మహా నగరాలలో ఉండేవారు. మహా నగరాలు బాగా అభివృద్ధి చెందడానికి కారణం, రాజకీయంగాను, పరిపాలన దృష్ట్యా, కొంచెం ప్రాముఖ్యతను సంతరించుకోవడం. మహా నగరాలు స్వయంక్రమబద్ధంగా అభివృద్ధిచెందసాగాయి. ఆగ్రా, ఢిల్లీ, లాహోర్, ఔరంగాబాద్ వంటి పట్టణాలు, మహా నగరాలు మొగల్‌ల కాలంలో వెలిశాయి. కొన్ని నిర్మాణాలు వ్యాపార రీత్యా

కట్టబడినవే. మొగల్ రాజధానులు ఎంత అభివృద్ధిచెందినప్పటికీ, ప్రభుత్వం పట్టణాలను సామూహిక సంస్థలుగా గుర్తించ లేదు. సుబేదార్లు, ఫౌజ్‌దార్లు తమ సుబాలను సర్కార్లుగా పరిపాలించడానికి, రాష్ట్ర అధికారులుగా పట్టణాలపై వ్యవహరించేవారు. పట్టణాలలో చేనేతపనివారు, కార్మికులు, సైనికులు, బానిసలు, వీరికి వ్యతిరేకంగా ధనికులు, బ్యాంకర్లు, బంగారు నగల వ్యాపారస్తులు మొదలైన వారిలో, సాంఘిక, ఆర్థిక పరిస్థితి ఉండేది. పట్టణాలలో అంతర్రాష్ట్ర వ్యాపారపు సంబంధాలుండేవి. పెద్ద బజార్లు ఆకర్షణీయంగా, అన్ని రకాల వస్తువులతో కళకళలాడేవి. నదుల మీద ప్రయాణమౌతూ, ఆహార ధాన్యాలు, మొదలైన వాటి వ్యాపారం జరిగేది.

20.2 : పట్టణాలు, మహా నగరాల ప్రాముఖ్యత, అభివృద్ధి

సాధారణంగా ప్రజలు వ్యవసాయానికి బాగా చేరువై, పల్లెలలో హెచ్చుగా ఉండడం వల్ల, కొద్ది మంది మాత్రమే పట్టణాలలో ఉన్నట్టు కనిపించేవారు. కాని, మొగల్‌ల కాలంలో ఇలా గాకుండా, వాతావరణానికి అనుగుణంగా, ఒక రకమైన సాంఘిక, ఆర్థిక పోకడలలో ఉండేవారు. అందుచేత, మొగల్‌ల కాలంలో పట్టణాలు, మహా నగరాలు, అక్కడి ప్రజల అవసరాలను గుర్తించాయి. కాని, ఆ నగరాలలో, ముఖ్యంగా అభివృద్ధి చెందిన కేంద్రాలలో సరకులను తయారుచేయడం, మార్కెట్‌ను అభివృద్ధిపర్చడం, బ్యాంకులను స్థాపించడం, సాహసోపేతంగా భూమి పైన, నీటి పైన, వార్తా సమాచారాలను పెంపొందించడం, పొరుగు దేశాలు, ఐరోపా, పశ్చిమ, ఈశాన్య ఆసియా దేశాల తోను, భారతదేశం సంబంధబాంధవ్యాలను పెంపొందించుకోవడం వల్ల, ఈ నగరాలకు ప్రాముఖ్యత పెరిగింది. కాని, పట్టణాలు మాత్రం, స్థానిక వాణిజ్యానికి నిధులను సమకూర్చడానికి, నిత్య జీవితానికి సరకులను సరఫరా చేయడం వరకు, పరిమితమై ఉండేవి. జహంగీర్, షాజహాన్ కాలంలో మొగల్ సామ్రాజ్యం అత్యున్నత స్థాయికి విదిగింది. అప్పుడే, ఐరోపా యాత్రికులు భారతదేశం లోని పట్టణాలు సిరిసంపదలతో ఉన్నట్టు గుర్తించారు. అప్పటి పట్టణాలు చేనేత వస్త్రాల తయారీకి బాగా పేరుపడ్డాయి.

BRAOU

కాని, అప్పటి వాణిజ్య, నిర్మాణ విధానాల వల్ల, ఆనాటి పట్టణాల ఆర్థిక, సాంస్కృతిక జీవితం తెలియడం లేదు. మహా నగరాలు సిరిసంపదలతో ఉన్నాయంటే, అందుక్కారణం అవి రాజకీయంగాను, పరిపాలనా దృష్ట్యా కొంచెం ప్రాముఖ్యతను సంతరించుకొని, వృద్ధి చెందాయి. ఢిల్లీ, ఆగ్రా వంటి పట్టణాలు, అప్పటి మొగల్ సామ్రాజ్య మంతటా వ్యాపించగా, పాట్నా బీహార్‌కు, బుర్హాన్‌పూర్ ఖాందేష్‌కు, ప్రాంతీయ కేంద్రాలుగా పేరు పొందాయి. మరి కొన్ని పట్టణాలైతే మతపరంగా కొంత పవిత్రతను పొంది, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఉండేవి. అటువంటి వాటిలో ముఖ్యమైనవి, బెనారస్, నాసిక్, అజ్మీర్. ఏమైనప్పటికి, నగరాలు, పట్టణాలు ఆనాటి ఆసియా ఉప ఖండం సంస్కృతికి, విజ్ఞానానికి, కీలక కేంద్రాలయ్యాయి. అంతేగాక, సంస్కృతం, ఇండో- ఇస్లాం సమ్మేళనమున్న సంప్రదాయంతో, సాంఘిక పరిస్థితులు వెలసిల్లాయి.

ఉత్తర భారతదేశంలో నాల్గు ముఖ్య నాగరిక కేంద్రాలున్నాయని, నక్వీ (Naqvi) అన్నాడు. వాటి ముఖ్య కర్తవ్యాలు రెండు : 1. పరిపాలనా విధులను నిర్వహించడం; 2. సరకుల, మత సంబంధమైన పవిత్ర విధులను నిర్వహించడం. రెండవ కర్తవ్యం మొదటి దానిపై ఆధారపడి యుండేది. అటువంటి వాటిలో ముఖ్యమైనవి, ఆగ్రా, ఢిల్లీ, లాహోర్, ఆ తర్వాత హైద్రాబాద్, ఫైజాబాద్. రెండవ కర్తవ్యానికి సంబంధించినంతవరకు, పట్టణాలు వాణిజ్యం, వస్తువుల తయారీలో మంచి

ప్రాముఖ్యత సంతరించుకొన్నప్పటికి, ఆర్థిక ప్రయోజనాలపై ఆధారపడి ఉండేవి. అటువంటి పట్టణాలలో ముఖ్యమైనవి, పాట్నా, అహ్మదాబాద్. మూడవ రకం పట్టణాలు బాగా మత సంబంధమైన తీర్థ యాత్రలకు ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ, వాటిలో వాణిజ్య, చేతిపనిలో వ్యాపారాలుండేవి. అటువంటి వాటిలో ముఖ్యమైనవి, బెనారస్, మథుర. ఈ రెండు ప్రధాన పట్టణాలు నదుల ఒడ్డు పైన నిర్మించబడ్డాయి. చివరగా, కొన్ని అక్కడ స్థానికంగా తయారయ్యే వస్తువులకు ప్రసిద్ధి చెందాయి. అటువంటిది, బయానా (Bayana); నీలమందు (indigo) చుట్టుప్రక్కల పండడం వల్ల పేరు పొందింది. అలాగే, కైరతాబాద్, అవధ్ (Awadh), దర్యాబాద్, చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి చెందాయి.

ఇంతవరకు మొగల్ నగరాల గురించి సరైన పరిశోధన జరగలేకపోయినప్పటికి, పరిశోధనకు కావలసిన ఆధారాలు సమృద్ధిగా ఉండేవి. కాని, చరిత్రకారులు ఐరోపా గ్రంథాలపై ఆధారపడేవారు. భారతీయ గ్రంథాలు కూడ ముఖ్యమైనవే; ఈ మధ్య రచింపబడిన ఐరోపా గ్రంథాలను చూస్తే, అవి ఆనాటి పట్టణాల వాణిజ్యానికి మొచ్చు ప్రాముఖ్యత నిచ్చినట్టు కనిపిస్తుంది. రచయితలలో కూడ కొంత మంది వ్యాపారస్థులతో ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా వ్యాపార విషయాలలో సంబంధాలుండేవి.

కాని, జనాభాకు సంబంధించిన లెక్కలు మాత్రం, నేటి చరిత్రకారులకు సరిగ్గా లభించ లేదు. ఖచ్చితమైన పట్టీలు లేవు. బెంగాల్‌లో లఖ్నౌతీ (Lakhnauti) పట్టణంలో, 16వ శతాబ్దంలో 40,000 కుంపట్లుండేవని, అక్బర్ కాలంలో ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, లండన్ పట్టణం కంటె, విశాలమైనవని, షాజహాన్ కాలంలో ఢిల్లీ పట్టణం అప్పటి పారిస్ కంటె చిన్నదని, ఆగ్రా, ఢిల్లీ పట్టణం కంటె పెద్దదని తెలుస్తూంది.

ఈ పట్టణాల గురించి, ముఖ్యంగా సుబా, సర్కార్‌ల గురించి, అబుల్ ఫజల్ తన గ్రంథం **ఐనీఅక్బరీ** (Ain-i-Akbari) లో కొంత వ్యాఖ్యానం చేశాడు. అందులో నగరాలు, పట్టణాల గురించి కొన్ని చోట్ల వర్ణించాడు. కాని, సరైన గణాంకాలను మాత్రం, ఇవ్వ లేదు. దాని వల్ల, చరిత్రకారులకు తాము కనుగొన్న విషయాలు ఇబ్బందిగా ఉంటాయి. ఎందువల్లనంటే, నగరాభివృద్ధి, సంపదలు కొన్ని నగరాల్లో ఉన్నప్పటికి, వాటి అభివృద్ధి, సంపద, విధాన రీత్యా ఉండవు. కొన్ని పట్టణాలు మిగతా వాటికి మించి వుంటాయి. ఉదాహరణకు, నగరం నుండి రవాణా సౌకర్యాలుండే ఇతర పట్టణాల మార్కెట్‌లకు పోవడానికి అవకాశాలుండడం, దీనికి తోడు సముద్రపు రేవులుండడం, దీని క్రిందకు వస్తాయి. అందువల్ల, పట్టణాలు త్వరగా అభివృద్ధిచెంది, ఐరోపా వారికి కావాల్సిన వాణిజ్యావసరాలను తీర్చేవి. పాట్నా, బెనారస్‌లో చేనేత పరిశ్రమలు బాగా వ్యాపించాయి. అక్కడ తయారైన సరకులు, సులభంగా గంగా నది తీరం వెంబడి ప్రయాణం చేసి, హుగ్లీ నదికి చేరి, అక్కడ కలకత్తా, చంద్రనగర్, చిన్‌సూరా (Chinsura) నుండి, ఐరోపా దేశాలకు ఎగుమతయ్యేవి. కాని, మిగతా పట్టణాలలో ఈ సౌకర్యాలు లేకపోవడం వల్ల, వర్తక వ్యాపారాలు వ్యాపించక, ఆ పట్టణాలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయి. అందువల్లనే, జౌన్‌పూర్ (Jaunpur) 15వ శతాబ్దపు నాటి సంపదను పొందలేకపోయింది. ఒకప్పుడు ఆ పట్టణం షర్కి (Sharqi) సుల్తాన్‌ల కాలంలో, ముఖ్య పట్టణంగా వెలిసింది. కాని, క్రమేణ తగిన సౌకర్యాలు లేక, క్షీణించింది. 1479 లో ఢిల్లీ రాజు బహలాల్ లోడి (Bahalol Lodi) కి సులువుగా వశమైపోయింది.

కాని, పంజాబ్, బీహార్‌ల మధ్య, పశ్చిమం నుండి తూర్పు వరకు, పట్టణాభివృద్ధి విస్తరించ సాగింది. క్రమేణ, ఈ వ్యాప్తి ఉత్తర భారతదేశమంతటా జరిగింది. దీని నుండి మనం నాల్గు ముఖ్యాంశాలను గ్రహించొచ్చు. అవి: 1. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో యమునా, సట్లెజ్ నదుల

BRAOU

మధ్య, యమునా-గంగా నది డోయబ్ ప్రాంతాలు ఒకప్పుడు మంచి సిరిసంపదలతో ఉన్నట్లు తెలుసు; 2. ఇదే పరిస్థితి మొగల్‌ల మొదటి దశలో డోయబ్‌లో కూడ ఏర్పడింది; 3. కాని, 17వ శతాబ్దం నాటికి, ఉత్తరప్రదేశ్ లోని పశ్చిమ, మధ్య ప్రాంతాల్లో కూడ, పట్టణాలు మంచి సంపదలతో ఉండేవి. అందుక్కారణం అప్పటి ప్రత్యక్ష ప్రభుత్వ ఆదరణే. 4. 18వ శతాబ్ది మధ్య కాలం నాటికి, ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ జిల్లాలు, ముఖ్యంగా డోయబ్, రాజకీయ పరిస్థితుల్లో అస్థిరత చోటు చేసుకోవడం వల్ల, ఉత్తరప్రదేశ్ లోని తూర్పు జిల్లాల్లో అవధ్ (Awadh) మాత్రం బాగుండి, మున్ముందు మంచి పట్టణాలుగా మారాయి.

ఇందులో చెప్పకోదగ్గ విశేషం, ఒక ప్రక్క గంగా-యమునా ప్రాంతాల్లోని ఎగువ భాగంలో, 18వ శతాబ్దంలో వాణిజ్యం క్షీణిస్తూ, అవధ్ (Awadh) లో ఆర్థిక పట్టణ జీవితం అభివృద్ధి చెందసాగింది. నిజానికి నగర చరిత్రలో రాజకీయ, సైనిక సంఘటనలకు, నగర ఆర్థిక స్థితిగతుల ఎగుడు, దిగుడుకు సంబంధం, అంతగా ఉందని చెప్పలేం. రాజ పరిపాలన, సైనిక పాలనకు మధ్య సంబంధం, నగర వ్యాప్తి వల్ల వస్తుందని చెప్పలేం. అలాగని, ఆ మార్పుకు కారణాలు లేవని నిరాకరించలేం. ఎందువల్లనంటే, 1479 తర్వాత జౌన్‌పూర్ (Jaunpur) పతనమవడం, 18వ శతాబ్దంలో అవధ్ (Awadh) పై నవాబ్ వజీర్ల నిరంకుశ పరిపాలనా ప్రభావం రావడం, కనబడుతుంది. అలాగే, 1664 లో శివాజీ సూరత్‌ను ముట్టడించడం, 1670 నుండి ఒకప్పటి ప్రసిద్ధమైన రేవు క్షీణించడం, అలాగే 1739,1757, 1857 లో ఢిల్లీ ప్రజలు సైనిక దాడులకు గురవడం, ఇవన్ని పరిశీలించగా, పట్టణాలు, నగరాలపై రాజకీయ పరిస్థితుల ప్రభావముంది.

అందుచేత, పట్టణాల్లో వాణిజ్య కేంద్రాలు అభివృద్ధి చెందడం, క్షీణించడం, వీటన్నిటికీ, రాజకీయ విప్లవాలు, తిరుగుబాట్లతో సంబంధముంది. నిజానికి పట్టణాభివృద్ధి రాజకీయ ప్రశాంతత పైన, లేక అస్థిరత పైన, ఆధారపడుంది. ప్రశాంత వాతావరణంపై ప్రజలకు అవసరమైన, ముఖ్యమైన హస్తకళా పరిశ్రమలు, కీలకమైన వ్యాపారాలు ఆధారపడి ఉంటాయి. కాని, రాజకీయ సంక్షోభం రావడంలో, ఇవన్నీ వినాశనానికి గురయ్యేవి. ఒక వేళ ఆ సంక్షోభం దీర్ఘకాలంగా కొనసాగితే, ఆ పరిశ్రమలు, వ్యాపారాలు మరింత దుర్గతికి లోనయ్యేవి. అందుచేత, అక్బర్, జహంగీర్, షాజహాన్‌ల కాలంలో, పట్టణాల ఆర్థిక దుస్థితి, సంస్కృతి, ఆప్రశాంతత మీదనే ఆధారపడేవి. ఔరంగజేబ్ కాలంలో అయితే, రాజకీయ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో, పట్టణాల్లోని వ్యాపారస్తులు, చేతివనివారు ఎంతో లాభాన్ని పొందారు. కాని, 18వ శతాబ్దం నుండి ఉత్తర భారతదేశంలో రాజకీయ అస్థిరత రావడంతో, పంజాబ్, రాజస్థాన్, డోయబ్ లోని యమునా-గంగానది ప్రాంతం, చంబల్-నర్మదా నది మధ్య ప్రాంతం లోని పట్టణాలు బాగా అలజడికి గురై, అల్లకల్లోలమైపోయాయి. ఇంకా, విదేశీయుల సంరక్షణా కాలంలో ఉన్న ఓడ రేవులు మరింత దెబ్బతిన్నాయి. కాని, ఈ సంక్షోభం నుండి తట్టుకొని నిలబడగల పట్టణాలు, కలకత్తా, మద్రాస్, పుదుచ్చేరి, బొంబాయి. అక్కడ మాత్రం, ఇతర పట్టణాల్లో వలె గాక, 18వ శతాబ్దంలో పట్టణాభివృద్ధి కనిపించడం, మిక్కిలి ఆశ్చర్యకరమైన విషయం.

కాని, ఈ ఉప ఖండం లో పట్టణ ఆర్థిక స్థితి, సంస్కృతులు వేర్వేరుగా ఉండడంతో, ఫలానా పట్టణం విలక్షణంగా ఉందని చెప్పలేం. పవిత్రమైన బెనారస్, లేదా ఉజ్జయినీ నుండి, పరిపాలనా కేంద్రాలైన ఆగ్రా, లాహోర్‌ల మధ్య తేడాలు ప్రముఖంగా కనబడతాయి. అంతేకాక, ఉత్తరాదిన ఉన్న బెనారస్ పెద్ద వాణిజ్య, వస్తు నిర్మాణ కూడలైతే, దక్షిణాదిన కంచీవరం, చిదంబరం, తంజావూర్ పేరుపొందాయి. దక్షిణాదిన ఉన్న వాణిజ్య కేంద్రాలకు, పశ్చిమాన మలబార్ ప్రాంతాన ఉన్న

BRAOU

కొచ్చిన్, కాలికట్‌కు తేడా ఉంది. ఈ విధంగానే, ముస్లిం రాజధానులైన బీజాపూర్, గోల్కొండ, అహ్మద్‌నగర్, ఉత్తరాదిన ఉన్న పట్టణాలకు, పోలికలున్నాయి. కాని, దక్షిణాదిన ఉన్న హిందూ పట్టణాలకు, ఉత్తరాదిన ఉన్న పట్టణాలకు మధ్య, భేదం తక్కువ. ఒక హిందూ పట్టణం, ముస్లిం పట్టణం సాధారణంగా అంత మార్గదర్శకంగా ఉండవు.

కాని, 16, 17 శతాబ్దాల్లో చాలా మటుకు, పట్టణాలు ముస్లింల రాజకీయ, సాంస్కృతిక ప్రాబల్యంతో ముడిపడి ఉండడంవల్ల, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి బహుళ హిందూ సంప్రదాయంగల పట్టణాల్లో తక్కువ సంఖ్యలో ముస్లింలు ఉన్నప్పటికి, అవి పూర్తిగా ముస్లిం పట్టణాలని, హీరట్ (Herat), బుఖారా (Bukara) వంటి ముస్లిం పట్టణాలతో పోల్చవచ్చని అనలేం. 17వ శతాబ్దిలో ఢిల్లీ, లాహోర్, 18వ శతాబ్దిలో లక్నో లోని ముస్లింలు, అప్పటి దేశ ముస్లిం జనాభా కంటె ఎక్కువ కాదు. ముస్లింల దృష్టిలో, లాహోర్, ఢిల్లీ, ఆగ్రా, అలహాబాద్, పాట్నా, లఖ్నౌతీ, సోనార్‌గాన్, అహ్మదాబాద్, కాంబే, బ్రోచ్, సూరత్ వంటి పట్టణాలు శక్తివంతమైనవి, ప్రాబల్యం, పలుకబడి ఉన్నట్టు పరిగణించేవారు. వాటి నిర్మాణం, ఆకారాన్ని చూస్తే, ఇస్లాం గుణగణాలు బాగా జీర్ణించుకున్నట్టు కనబడతాయి. వాటిలో ఆకర్షణీయమైన అంశాలు: బాగా కట్టుదిట్టంగా కట్టబడిన గోడలు, రాజాధికారం, స్థానిక పరిపాలన, నది ఒడ్డున నిర్మాణం. ఇవన్నీ చూస్తే, కావలసినంత సంరక్షణ, సౌకర్యం ఉన్నట్టు అగుపిస్తుంది. ఇంకా మధ్యధరా ప్రాంతం లోని ముస్లిం పట్టణాలు కైరో, ఇస్తాన్ బలె, ఇక్కడి పట్టణాల్లో సైనిక కవాతులకు కావాల్సిన బహిరంగ మైదానాలు స్పష్టంగా అగుపిస్తాయి. మసీదులు, విద్యా సంస్థలు, గోరీలు, బజార్లు, ప్రయాణీకులు ఉండే స్థలాలు - ఇవన్నీ ఇరాన్, టర్కీలో ఉన్న కట్టడాలను పోలి ఉన్నాయి. అంతేగాక, వాటి ప్రాకారాలు, సింహద్వారాలను చూస్తే, ప్రభుత్వ అధికారులకు అన్ని విధాలా, స్థానికంగా విప్లవాలు, తిరుగుబాటు దాడుల నుండి సంరక్షణ కల్గే విధంగా ఉన్నాయి. అయితే, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, అంటే వాతావరణం, స్థలాకృతిని చూస్తే, ఇస్లాం సాంస్కృతిక రీతుల్లో కూడ కొంచెం మార్పులు చేయబడ్డాయి. బెంగాల్, గుజరాత్‌లలో సంప్రదాయబద్ధమైన ఆవాటి భవన నిర్మాణాన్ని చూస్తే, అప్పటి ముస్లిం రాజులు పబ్లిక్ భవనాలను నిర్మించడంలో ప్రాంతీయ సంప్రదాయాన్ని పాటించారుగాని, వాయవ్య దేశాల్లోని ఇరాన్, టర్కీ సాంస్కృతిక ప్రభావం కంటె మిన్నగా దూపొందించినట్టు లేదు.

షాజహాన్ షాజహానాబాద్ పట్టణంలో మంచి ఆకర్షణీయమైన కోటలను నిర్మించినప్పటికీ, ప్రక్కనున్న నగరాలు మాత్రం, అప్పటి నాగరిక సిరులతో వ్యాప్తి చెంది, వాటి సరిహద్దులు దాటాయి. ఆగ్రా పట్టణం గురించి, జాన్ జౌర్డన్ (John Jourdan) 17వ శతాబ్దంలో ఇలా వర్ణించాడు. "పట్టణం ప్రక్కనున్న నది పొడవు 12 క్రోసులు. అంటే 16 మైళ్ల కంటె పైచ్చు. అతి తక్కువగా ఉన్న వెడల్పు 3 మైళ్ళు మాత్రం. దానికి అన్ని వైపుల గోడలున్నాయి. కాని, పరిసర పట్టణాలు మాత్రం సరిహద్దు గోడలకు ఎంతవరకు తగులుతున్నాయంటే, ఆ నగరపు సింహ ద్వారాలను మాత్రం గుర్తించకపోతే, మనం నగరం లోపల ఉన్నామో, వెలుపల ఉన్నామో, తెలియదు".

ఆగ్రా కూడ ఇంచుమించు అంతే. మిగతా పట్టణాలు, నగరాలు వ్యాప్తి చెందుతూ, ప్రాకారాలను దాటుతూ, ఉప నగరాలను ఏర్పర్చుకొనడాన్ని చూస్తే, ఆగ్రా ఈ ఉప నగరాల మధ్య ఒక అంతర మహా నగరమైంది. కాని, అటువంటి పట్టణాలు కొన్ని కీలక కేంద్రాల దగ్గరే వ్యాపిస్తాయి. ఒక స్థానిక దేవాలయం చుట్టు గాని, ఒక సంస్థానాదీశ్వరుని ఇల్లు, ఉద్యానవనం చుట్టు గాని ఏర్పడతాయి. ఆగ్రా, షాజహానాబాద్ లాంటి పెద్ద నగరాలలో అయితే, రాకుమారులు, కులీనులు, తమ విలాస భవనాలను, తోటలను ఆ గోడల వెలుపల కట్టి, యమునా నది ఒడ్డున కట్టేవారు. కాని, క్రమేపి

BRAOU

ఈ విధంగా కట్టడం తగ్గినప్పటికి, ఒక్క షాజహానాబాద్ సింహద్వారానికి ఉత్తరం వైపు, కుద్సియా బాగ్ (Qudsiya Bagh) వెలసిల్లింది. ఆ విధంగానే, షాజహానాబాద్ గోడల వెలుపల, జైసింగ్‌పూర్, జస్వంతపూర్ పట్టణాల వలె, మన్సబ్‌దార్లు శాశ్వత నివాస సంస్థలను ఏర్పర్చుకొన్నారు. కాని, సాధారణంగా, ఉప నగరాలు ఒక హిందూ పవిత్ర దేవాలయం, లేదా మసీదు చుట్టు ఏర్పడతాయి. ఈ మసీదు, దేవాలయం, ఆనగరాభివృద్ధిపై ఆధారపడి ఉండేవి. ఢిల్లీ పట్టణానికి సమీపంలో ఆవిధంగానే చిరాగ్ ఢిల్లీ, నిజాముద్దీన్; లాహోర్, అజ్మీర్ సమీపాన ఖాదిమ్ షరీఫ్, ఏర్పడ్డాయి. ఒక్కొక్కసారి ఔరంగజేబ్ కాలంలో అహ్మద్‌నగర్ పట్టణం వలె, పెద్ద పట్టణాలు సరిహద్దు గోడలు లేకుండానే అభివృద్ధిచెందాయి.

కాని, ఐరోపా నుండి మొగల్‌ల కాలంలో, భారతదేశానికి వచ్చిన యాత్రికులు, అప్పటి పట్టణాల్లోని జనాభా పెరుగుదలను చూచి, అంతగా ప్రశంస నివ్వలేదు. అక్కడ సరైన ప్రణాళికా బద్ధంగా పట్టణాలు నిర్మించబడలేదని, అక్కడ గృహాలు తక్కువ ప్రమాణాలతో నిర్మించబడ్డాయని, తగిన వసతులు లేవని, సంపన్న కుటుంబీకులకు, సాధారణ ప్రజలకు అంత తేడా లేదని, కొందరు తమ అభిప్రాయాలకు, సాధారణ ప్రజలకు అంత తేడా లేదని, కొందరు తమ అభిప్రాయాలను తెలిపారు. అటువంటి వారిలో సర్ థామస్‌రో (Sir Thomas Roe) సూరత్, బుర్హాన్‌పూర్ గురించి చేసిన వ్యాఖ్యలు ముఖ్యమైనవి. "నగరాలు, పట్టణాలు మట్టితో కట్టబడ్డాయని, విశ్రాంతి తీసుకోడానికి సరైన గృహాలు లేవు". అలాగే, టావర్నియర్ (Tavernier) ఆగ్రా గురించి ఇలా అన్నాడు:" కులీనుల గృహాలు అందంగాను, పటిష్ఠంగాను కట్టబడ్డాయి. కాని, ప్రైవేట్ వ్యక్తులవి అంత చెప్పకోదగ్గగా ఏమి లేవని, మిగతా పట్టణాల్లోవలె, సామాన్యంగా ఉంటాయి." బిజాపూర్ విషయంలో కూడ, ఇలా అన్నాడు: "అక్కడ నివాసయోగ్యంగా కనీసం 10 గృహాల కంటె హెచ్చు లేవు; మంచి వీధులు, కనీసం అభివృద్ధి ప్రణాళికలు కూడ లేవు; చాలా మంది ప్రజలు చిన్న చిన్న గుడారాలను వేసుకొని ఉండేవారు."

BRAOU

20.2.1 : స్వయంక్రమబద్ధం (self-regulative)గా రూపొందే నగరాలు

ఈ విధంగా విదేశీయులు పలు విమర్శలను వెలిబుచ్చినప్పటికి, 16, 17 శతాబ్దాలలో మొగల్‌ల కాలంలో నగరాభివృద్ధి, ముఖ్యంగా ఉత్తరాదిన, ఎంతో వేగంగా జరిగింది. ఒక రాజు పరిపాలనలో ఉత్తర భారతదేశమంతా ఒక నిర్ణీత కాలంలో ఏకమైనప్పుడు, వాణిజ్యం కూడ అభివృద్ధి చెందింది. ప్రజల రాకపోకలు, సరకుల రవాణాకు అంతరాయాన్ని కల్గించ లేదు. సరిహద్దుల్లో శత్రువులతో వైరమున్నప్పుడు, మొగల్ చక్రవర్తులు, అధికారులు, వాణిజ్యవేత్తలు, వాణిజ్యం వల్ల వచ్చే లాభాలను గుర్తించి, నగరాభివృద్ధికి ఆటంకాన్ని కల్గజేసేవారు కాదు. ఈ కారణం వల్లనే, షేర్షా కూడ, రాజ్యంలో రహదారులకు అడ్డు రాకుండా, రవాణాలు, రాకపోకలు జరిగేటట్టు చూచేవాడు. అక్బర్ కూడ వ్యాపారస్థులకు ఇబ్బందులు కల్గకుండా, తూనికలు, కొలతలు, ద్రవ్య విధానాన్ని వాడుకలో ఉంచేవాడు. అందువల్ల, వ్యాపారం అభివృద్ధి చెంది, చేనేత పరిశ్రమ దేశం లోపల, వెలుపల, ప్రజల అవసరాలను తీర్చేది. దీని వల్ల, నగరాభివృద్ధి, నగరాల్లో, ముఖ్య కేంద్రాల్లో కూడ సిరిసంపదలు వాటంతటవే పెరిగేవి. ఆ విధంగా, సూరత్, బ్రోచ్ (Broach), కాంబే (Cambay) ల రేవులు పశ్చిమ తీరాన, మచిలీపట్నం తూర్పు తీరాన, అలాగే పాట్నా, బెనారస్, గంగా నది తీరాన, బాగా అభివృద్ధిచెంది, సంపదలతో వెలసిల్లాయి. ఆపట్టణాల్లో కూడ, జనాభాలో తగినంత పెరుగుదల కూడ విశదమైంది. అందుక్కారణం, పల్లెల నుండి ప్రజలు పట్టణాలకు వలసపోవడమే. అంతేగాక,

పట్టణాలలో చేనేత పరిశ్రమ వారికి మానవ శక్తి అవసరం ఎక్కువైంది. అందుచేత, బెర్నియర్ (Bernier) ఇలా అన్నాడు: "చాలా మంది రైతులు, భూమి శిస్తు వసూళ్ళ వల్ల నిరాశ చెంది, తమ నివాస స్థలాలను వదిలిపెట్టి, జీవనాధారం కోసం తగిన వసతికై పట్టణాలను, చివరకు శిబిరాలను ఆశ్రయించేవారు"

నిజానికి మొగల్ల కాలం లోనే, ఆగ్రా, ఢిల్లీ, లాహోర్, ఔరంగాబాద్ వంటి పట్టణాలు, పెద్ద నగరాలు వెలసిల్లాయి. ఇవి చాలా కాలం చక్రవర్తులకు నివాసయోగ్యంగా ఉండేవి. కాని, అహ్మదాబాద్, గోల్కొండ, హైద్రాబాద్ మాత్రం, స్థానిక కేంద్రాలుగా అభివృద్ధిచెందాయి. ప్రతి సుబాకు ప్రధాన కేంద్రంగా ప్రాంతీయ రాజధాని ఉండేది. సుబాలు కోర్ట్‌కు, పరిపాలనకు, సాహసోపేతమైన కార్యక్రమాలకు, వ్యాపారస్తులకు, రాజకీయ, సాంస్కృతిక విషయాల్లోను, ఆకర్షణీయ కేంద్రాలుగా వెలసిల్లేవి. అలాగే, సర్కార్‌కు ప్రధాన కేంద్రముండేది. అందులో పరిపాలనా విభాగానికి ఫౌజ్‌దార్ (faujdar), అతని ఉద్యోగ సిబ్బందికి ఒక పట్టణ మవసరం. అంతేగాక, వాణిజ్యాన్ని కూడ పెంపొందించేది. అలాగే, అక్బర్ కాలంలో ఖస్బాలు (qasbas) పట్టణంతోబాటు, సుమారు 3,200 విశాలమైన పట్టణాలుగా అభివృద్ధి చెందాయి. అందుక్కారణం, అక్బర్ భూమి శిస్తును వసూలు చేసినప్పుడు, నగదు బదులు వస్తు రూపంలో చెల్లించవచ్చునని శాసించడం వల్ల, పై పట్టణాలు అభివృద్ధిచెందాయి. అప్పటికే, 16వ శతాబ్దం నాటికి, గ్రామాలు బాగా విస్తరించాయి. పట్టణాలు, ప్రభుత్వాల ధాన్యాన్ని నిల్వ ఉంచడానికి గోదాములుగా కూడా, పనిచేసేవి. లేదా, 'బంజారాలు' (banjaras) అనే అనాగరిక తెగ, ఈ ధాన్యాన్ని ఇతర స్థలాలకు చేరవేసే పనిని చేపట్టేది. కాలక్రమేణ, ఈ కేంద్రాలన్నీ, స్థానికంగా పటిష్ఠమైన ఆర్థిక కేంద్రాలయ్యాయి. దీని వల్ల, రైతులు శిస్తు చెల్లించాలంటే, తమ పంటకు సరైన మార్కెట్‌ను కూడ ముందరే ఏర్పర్చుకోవాలి. దీని వల్ల, పట్టణాల్లో, మార్కెట్లలో ఉత్సాహవంతంగా, చురుకుగా పనులు జరుగసాగాయి. అక్కడి మార్కెట్లో వర్తకులు రైతులు తెచ్చిన ధాన్యంలో హెచ్చు భాగాన్ని కొనేవారు. వీరితో బాటే వడ్డీ వ్యాపారస్తులు, సరాఫ్‌లు (Sarafs) - వీరంతా ఈ ధాన్యం కొనుగోలు, శిస్తు వసూలు చేయడంలో, జాగీర్దార్లకు మధ్యవర్తులుగా వ్యవహరించేవారు. అంతేగాక, ప్రభుత్వం కూడ ఇనామ్, వాఫ్ (Waaf), మదద్ -ఇ-మాష్ (Madad-i-mash) అనే పేర్లతో, ఉలేమా (Ulema) లకు వీటిని మంజూరు చేసేవారు. దీని వల్ల, కొత్త పట్టణాలలో మత సంబంధమైన వ్యక్తులుండేవారు. వీరు నూతనంగా ఏర్పడిన వర్గాల మధ్య, సన్నిహిత సంబంధాలను మెరుగుపర్చడానికి ప్రయత్నించేవారు.

ఈ పట్టణాల్లో కొన్ని క్రొత్తగా ఏర్పడ్డాయి. మరి కొన్ని శిథిలమైన వాటిపై తిరిగి కట్టబడ్డాయి. ఇది మొగల్‌లనాటి ఒక ప్రత్యేక లక్షణం. ఉత్తరప్రదేశ్‌లో ఈ రకమైన పోకడ హెచ్చుగా 18వ శతాబ్దం వరకు ఉండేది. తర్వాత అక్కడ జాగీర్దారున్నట్లయితే, అతను కూడ ఆప్రాంతాల మీద శ్రద్ధ తీసుకొని, అభివృద్ధిచేయడంతో, పట్టణాలు క్రొత్తగా గాని, పాతవిగాని వెలిసేవి. షాజహాన్‌పూర్ పట్టణం ఏర్పడ్డానికి కారణం, మొదట షాజహాన్ తన వద్ద నున్న ఇద్దరు ఆఫ్గన్ సోదరులు దిలీర్‌ఖాన్, బహదూర్‌ఖాన్‌లను ప్రోత్సహించడమే. వీరిద్దరకు కనోజ్, కల్పి (Kalpi) జాగీర్లుగా ఇవ్వబడ్డాయి. దివేర్‌ఖానైతే హర్దాయ్ (Hardoi) జిల్లాలో పట్టణాన్ని నిర్మించి, అక్కడ ఒక కోటను కూడ నిర్మించాలని ఆజ్ఞాపించాడు. చివరకు ఆ కోట తయారైన తర్వాత, దోలిన్‌గంజ్ (Dolinganj), బహదూర్‌గంజ్ (Bahadur ganj) అనే రెండు మహల్లాలకు (mahallas) కావలసిన రాళ్ళు మొదలైనవి, సింధు నది ఒడ్డు నుండి, బహదూర్‌ఖాన్ తన యుద్ధాలనంతరం తెచ్చి, ఈ పట్టణాలను నిర్మించాడు. ఆ రెండింటి కలయిక వలె, భవిష్యత్తులో షాజహాన్‌పూరైంది. సాధారణంగా, ఈ మధ్య ప్రాచ్య

BRAOU

(Middle East) ప్రాంతాల్లో, ఇలా గ్రామాల్లోని ప్రజలు జీవనోపాధికై పట్టణ ప్రాంతాలకు వెళ్ళడం, లేదా నివాస కేంద్రాలుగా ఏర్పర్చి, పట్టణాభివృద్ధికై దోహదం చేశారు.

ఈ విధంగా క్రొత్తగా నివాస స్థలాల్లో నిర్మించబడిన పట్టణాలలో ముఖ్యమైనవి, 1633లో ముజఫర్ ఖాన్-ఐ-ఖానన్ (Muzaffar Khan-i-Khanan) నిర్మించిన ముజఫర్‌నగర్ (Muzaffarnagar); రుస్తుం ఖాన్ రాకుమారుడు మురాదాబక్ష్ పేరిట నిర్మించిన మురాదాబాద్ అనే పట్టణం; ఫరూక్‌సియర్ జ్ఞాపకార్థం మహమ్మద్‌ఖాన్ బంగాష్ నిర్మించిన ఫరూఖాబాద్; ఘాజి ఆల్ దిన్ నిర్మించిన ఘజియా బాద్ (Ghaziabad); సఫ్‌దర్ జంగ్, షాజా ఆల్‌దాలా నిర్మించిన ఫైజాబాద్; 1775 లో ఫైజుల్లాఖాన్ నిర్మించిన రామ్‌పూర్ (Rampur).

కాని, నిర్మాణాలను చూస్తే, ఇవి ఒక రకంగా వ్యాపార రీత్యా ఏర్పడినవే. ఒక స్థానిక జమీందార్, లేదా జాగీర్దార్, తన వద్దనున్న ధనంతో పెట్టుబడి పెట్టి, ఈ పట్టణాల గోడలు, సింహద్వారాలను నిర్మించేవాడు, లేదా ఒకటి రెండు సరాయ్‌లు (Sarai), ఒక ప్రార్థనా మందిరం, అవసరమైతే ఒక మంచినీటి బావిని కట్టించేవాడు. ఇలా ఎటావా (Etawah) జిల్లాలో ఎల్‌దిల్ (Eldil) పట్టణ మేర్పడింది. దీన్ని సక్సేనా కాయస్త్ నిర్మించాడు. దీనిని సరై రూపా (Sarai Rupa) అని పిల్చేవారు. షాజహాన్ తర్వాత యక్‌దిల్ ఖాన్ (Yakdil Khan) మొదట్లో 1629-30 లో ఒక సరాయ్ (sarai) గా నిర్మించి; తర్వాత ఒక చిన్న మసీదుగా 1632 లో మార్చి; ఆ తర్వాత ఒక పట్టణంగానే, చివరకు ఆ పేరు మీదుగానే, యక్‌దిల్లాబాద్ అయింది. సాధారణంగా ఇలాంటి నిర్మాణాల్లో ప్రభుత్వ అనుమతిని మొదట పొందాలి. ఈ పట్టణం విషయంలో వెనువెంటనే ప్రభుత్వం అనుమతినిచ్చి ఉండాలి, లేదా అనుమతి మొదట రాజు దగ్గరి నుండే మీది నుండి క్రింది పరకు షాజహాన్‌పూర్ వలె వచ్చి యుండొచ్చు. తర్వాత ముఖ్యమైన విషయం, ప్రజలు ఇక్కడికి ఒక్కసారి ఎలా చేరుకొన్నారో తెలియదు. వలసగా వచ్చాక, లేదా బలవంతంగా మరో చోట నుండి ఇక్కడకు తీసుకురాబడ్డారా, లేదా ఒక యుద్ధం, లేదా ఏదైనా తిరుగుబాటు జరిగిన తర్వాత వచ్చారో, తెలియదు. ఒక వేళ వారు వలసలా వచ్చి ఉంటే, మొదట్లో మారిని ఎవరైనా ప్రోత్సహించి, రావించి ఉంటారు. ఆ తర్వాత మెల్లగా గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు కూడా తరలించబడి ఉంటారు. అలా ఆ పట్టణాలలో ప్రజలు అధిక సంఖ్యలో ఏర్పడి ఉంటారు. ఉత్తరప్రదేశ్‌లో అయితే, సింధు నది ఫైభాగం నుండి ప్రజలను వలసల క్రిందకు తీసుకువచ్చారు. ఒకప్పుడు ఆఫ్‌గన్‌లు కూడ, అలాగే షాజహాన్‌పూర్‌కు బలవంతం వల్ల తీసుకురాబడ్డారు. మరి కొందరు ఫరూఖాబాద్‌కు, మహ్మద్‌ఖాన్ బంగాష్ వల్ల బలవంతంగా తరుమబడ్డారు. బుర్హాన్‌పూర్ లోని కొన్ని ఆధారాలను పరిశీలిస్తే, ఔరంగజేబ్ కాలంలో హాజీ సాదర్ షా (Haji Sadr Shah) బుఖారా నుండి (Bukhara) ఢిల్లీ వచ్చి, తన వద్ద నున్న బలగంతో, షాజహాన్‌బాద్‌కు సమీపాన సాదర్‌పూర్ (Sadrpur), షాపూర్ (Shahpur) పట్టణాలలో జనాలతో నింపివేశాడు. ఈ విధంగా, 18 వ శతాబ్దంలో రోహిల్‌ఖండ్ (Rohilkand) పట్టణం వెలిసింది.

మొగల్‌లకు పూర్వం సుల్తాన్‌లయితే, తమ ప్రయోజనాలకు తగినట్టుగా, అప్పటి పురాతన హిందూ కట్టడాలను మార్చుకొన్నారు. ఢిల్లీ, లఖ్నౌతీ (Lakhnauti), మండూ, బీదర్, బిజాపూర్ ఇలా కట్టబడినవే. ఢిల్లీ సుల్తాన్‌లు మాత్రం పట్టణాలను అంతగా నిర్మించలేదు, ఒక్క అహ్మదాబాద్ తప్ప. మొగల్‌లు కూడ వీరి వలె తమ పదవులను కాపాడుకుంటూ, ఢిల్లీ, ఆగ్రా, లాహోర్ పట్టణాలను పాలించారు. కాని, అక్బర్, షాజహాన్ మాత్రం అప్పుడప్పుడు క్రొత్త పోకడలు అవలం

BRAOU

బించి, పట్టణాలను నిర్మించారు. అటువంటి వాటిలో ముఖ్యమైనవి: ఫతేపూర్ సిక్రి (Fatehpur Sikri), షాజహాన్‌బాద్. అక్బర్‌కు సమకాలికుడు, మహమ్మద్ ఖులీ కుతుబ్‌షా (Quli Qutb Shah) హైద్రాబాద్ పట్టణాన్ని నిర్మించాడు. ఆ పట్టణం ఆనాటి నిర్మాణ ప్రమాణాలకు అద్భుతంగా నిర్మించబడింది. నిజానికి ఒక రాజు పిచ్చి పని వల్ల హైద్రాబాద్ నిర్మించబడలేదు. ఒక ముఖ్యమైన ప్రయోజనాన్ని సాధించడానికే నిర్మించాడు. 16వ శతాబ్దం చివరి భాగంలో గోల్కొండ జనాభా భరించలేనంతగా పెరిగిపోయి, కిటకిటలాడింది. అప్పటి ఆ నగర గోదాముల ముందు బయట ఖాళీ భూములు ఎందుకు పనికిరాకుండా పోయాయి. అలా ఒక మహా నగరాన్ని నిర్మించడానికి, మూసి నదిపై ఒక వంతెన నిర్మించి, అవతలి వైపు ఈ హైద్రాబాద్ నగరాన్ని నిర్మించాడు. ఈ వంతెనను 1578 లో ఇబ్రహీం ఖులీ (Quli) సుల్తాన్ నిర్మించాడు. అయితే ఈ ఖాళీ స్థలమే ఎందుకు మహా నగరంగా మారిందో చెప్పడం, కష్టం. కాని, 1591 నుండి ఒక క్రొత్త పట్టణం మాత్రం ఆవిర్భవించింది. మొట్టమొదట చార్మినార్ 1592 లో నిర్మించబడింది. ఆ తర్వాత 1595 లో దార్‌అల్‌షిఫా (Dar-al-Shifa) ఆసుపత్రి, 1597లో జామి మసీదు నిర్మించబడ్డాయి. దీంతో, 17వ శతాబ్దం మొదట్లో గోల్కొండ లోని ప్రజలు వ్యాపార రీత్యా హైద్రాబాద్ వెళ్ళిపోసాగారు. ఈ విధంగా హైద్రాబాద్, గోల్కొండ జంట మహా నగరాల్లా నైజాం పాలనలో ఏర్పడ్డాయి.

కాని, హైద్రాబాద్ లాగ, ఏదో ప్రయోజనం కోసం, ఉత్తర భారతదేశంలో ఫతేపూర్ సిక్రీ నిర్మించబడ లేదు. ఆ పట్టణం తైమూర్ కాలం నాటి రాజ్య పాలనకు జ్ఞాపిక గాను, జగద్విఖ్యాతి చెందిన అక్బర్ చక్రవర్తి కీర్తి వ్యాపించాలన్నట్లు, నిర్మించబడింది. అహ్మదాబాద్‌కు ఉన్నటువంటి పవిత్ర మత సంబంధాల వలె, ఫతేపూర్ సిక్రీ షేక్ సలీంచిస్తీ (Shaik Salim Chisti) జ్ఞాపకార్థం తయారైంది. అక్కడ ఆ పట్టణం లోనే అతని నివాసముంది గాని, సమాధి మాత్రం జామీ మసీదు వద్ద కట్టబడింది. షాజహాన్ చక్రవర్తి షాజహాన్‌బాద్ పట్టణాన్ని నిర్మించినప్పుడు, మత సంబంధితంగా ఏదీ ఆలోచించినట్లు లేదు. కాని, దగ్గర్లోనే మత సంబంధ నిర్మాణాలు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి, ఖదన్ షరీఫ్ (Qadan Sharif), నిజాముద్దీన్, చిరాగ్ ఢిల్లీ (Chirag-Delhi), మెహరౌలీ (Mehrauli).

ఏమైనప్పటికి, షాజహాన్ మహా నగరాలను నిర్మించడంలో తన పూర్వీకుడు అక్బర్ చక్రవర్తిని అనుకరించాడు. ఆ నగరాల ద్వారా తన సిరిసంపదలను వ్యాపింపచేయాలని ఆశపడేవాడు. ఇంకా ఆనాటి విలాసవంతమైన భవనాలను నిర్మించిన మొదటి షా అబ్బాస్ (Shah Abbas I) ను కూడ మరిపించాలని, అతడు ఉత్సాహపడేవాడు. అందుచేతనే, ఢిల్లీ లోని చాందినీ చౌక్ (Chandini Chowk), ఇస్ఫహన్ (Isfahan) లోని చహార్‌బాగ్ (Chaharbagh) అద్భుతంగా ఉండాలని కోరేవాడు. తన క్రొత్త రాజధాని ఢిల్లీయే ఉండాలని అతడు కోరడానికి కారణం, గత 300 సంవత్సరాలుగా ఢిల్లీ పేరుపడిన మహా నగరం. దానిని తిరిగి పూర్వ వైభవంలో సంతరించాలని ఆశించి, దానిని తిరిగి రాజధానిగా నిర్మించాడు. చివరకు కీలకమైన స్థలాలను ఎంచుకోవడంతో, అతను ఇప్పడున్న ఢిల్లీకి, పూర్వపు ఢిల్లీకి మధ్యలో తన ఎర్రకోటను నిర్మించాడు. షాజహాన్‌బాద్ పట్టణం షేర్షా నిర్మించిన పురానా ఖిలా (Purana Qila) కు కొంత దూరం లోను, ఫిరోజ్‌షా తుగ్లక్ నిర్మించిన ఫిరోజాబాద్ (Firuzabad) కు దూరంలో కట్టాడు. కొంత కాలం పాటు, ఫిరోజాబాద్‌ను ఢిల్లీ అని పిలిచేవారట. టావర్నియర్ (Tavernier) రచనలను చూస్తే, షాజహాన్‌బాద్, ఢిల్లీ, ప్రక్క ప్రక్కనే ఉన్నప్పటికి, కొన్ని విధాల దూరంగా ఉన్నట్టే వర్ణించాడు.

BRAOU

20.3 : మొగల్ ల రాజధానులు

18వ శతాబ్దానికి పూర్వం, మొగల్ పట్టణాలకు, ఐరోపా లోని పారిస్, లండన్ వంటి మహా నగరాల కుండే అద్భుత, అసాధారణ శైలి, పోకడలు లేవు. పాదుషా ఎక్కడ ఉంటే, అక్కడే కేంద్ర ప్రభుత్వ ముండేది. అదే రాజధాని కూడ. దానినే, ఉర్దూ-ఇ-మువాల్లా Urdu-i- mualla) అనేవారు. అలా, ఆగ్రా, ఢిల్లీ, లాహోర్ పట్టణాలు వెలిశాయి. పాదుషా ఆ నగర సరిహద్దులలో ఉన్నంత సేపు, అతడు క్యాంప్‌లో కూడ ఉన్నప్పుడల్లా, 3, లేదా 4 వేల మంది కంటె ఎక్కువ ఉండేవారుకాదు. కొంత మంది ఈ సంఖ్య తక్కువని, మరికొందరు ఎక్కువంటారు. బెర్నియర్ (Bernier) అయితే, ఢిల్లీ లోని జనాభా అంతా ఒక్కసారిగా అతని శిబిరాలలో ఉండేవారని అంటాడు. ఎందువల్లనంటే, అక్కడే ప్రభుత్వ న్యాయ విచక్షణ జరిగేది. ఇది నిజమయొచ్చు. ఎందువల్లనంటే, ఔరంగజేబ్ 1681లో దక్షిణాది వైపు ప్రయాణించేటప్పుడు షాజహాన్‌బాద్ పట్టణం లోని ప్రజలందరిని తీసుకువెళ్ళాడంటారు. బాబర్, హుమయూన్ కాలం లోను, ఇంకా అక్బర్ కాలం లోను, ఆగ్రా అందరి రాజుల మక్కువ కొలిపే నగరంగా ఉండేది. షేర్షా కాలంలో పూర్వ వైభవంతో ఉండేది. అక్బర్ కాలంలో ఆగ్రా, ఫతేపూర్ సిక్రీతో సమాన స్థానాన్ని పొంది ఉండేది. అలాగే, జహంగీర్ కాలంలో ఆగ్రాకు ఉండవలసిన పేరుప్రఖ్యాతులు ఉండేవి. కాని, ఔరంగజేబ్ తన చివరి దశలో, ఆగ్రా బదులు షాజహాన్‌బాద్ అంటే ఎక్కువ ఇష్టపడేవాడు. అందుక్కారణం, తన తండ్రి షాజహాన్, 1666లో మరణించే వరకు, ఆగ్రా-కోటలోనే బందీ అయిపోయాడు. 1681 లో దక్కన్ లోని ఔరంగాబాద్, ఔరంగజేబ్‌కు, ప్రభుత్వానికి, ప్రధాని కూడలైంది. ఆ రోజు నుండి బహదూర్‌షా ఢక్కాకు 1710లో వెళ్ళే వరకు, ఆగ్రా ప్రముఖ పట్టణం. 1772 నుండి ఢిల్లీ పట్టణం ఎటువంటి ధీరోదాత్తునకైన, ముఖ్య పట్టణంగా వ్యవహరింపబడేది.

BRAOU

20.4 : పట్టణాలలో ఆర్థిక, రాజకీయ స్థితిగతులు

నగర జనాభాకు, మొగల్ ప్రభుత్వానికున్న సంబంధాన్ని పరిశీలిస్తే, సంప్రదాయబద్ధమైన ఉత్తర ఆఫ్రికా, మధ్య ప్రాచ్యం (Middle East) లోని పట్టణాల వలె, ఇక్కడ ఇండో -ముస్లిం పట్టణాల్లో నగర పాలక (municipal) సంస్థలు లేవు. పరిపాలనా దృష్ట్యా, అప్పటి పట్టణాలు, నగరాలు, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల కన్న అంత గొప్పవి కావు. నిజానికి చుట్టు ప్రక్కలున్న గ్రామాల కలయిక వల్లే, ఈ పట్టణాలు ఏర్పడేవి. ఆపట్టణ ప్రజలకు సరైన హక్కులు, రాయితీలు, ఇంకా న్యాయపరమైన హక్కులు, ఐరోపాదేశాలలో వలె ఉండేవి కావు. అప్పటి ఇండో-ముస్లిం ప్రభుత్వాలకు, పన్నులు విధించడం తప్ప, మరేమి విధులు లేకపోయాయి. ఆంతరంగిక రక్షణను పెంపొందించడం, మార్కెట్‌లను బాగుచేయడం, నీటి సరఫరా చేయడం, ఈ విధంగా చాలా మటుకు మొగల్ ల పట్టణాలు, తమంతట తామే అభివృద్ధిచేసుకొంటూ ఉండేవి. కాని, పరిపాలించుకొనేటట్టు లేవు: అలా అనడం కొంతవరకు అసమంజసంగా ఉండొచ్చు. కాని, అప్పట్లో మహల్లాల (Mahallas) ను నిర్మించినప్పుడు, గృహ సముదాయం లోని అవసరాలను గుర్తుంచుకొని చూచుకోవడం పరిపాటిగా ఉండేది. చాలా విషయాల్లో ఈ మొహల్లాలను ఆర్థిక దృష్ట్యా చూస్తే, ఒకే రకమైన కులం లోను, సాంఘిక దురభిమానం గల వ్యక్తుల కలయిక తోను, లేదా ఒకే చోట నుండి వలస వచ్చిన వారితోను, సంబంధాలుండేవి. ఈ మొహల్లాల్లో పూర్తి సదుపాయాలు లేకపోయినప్పటికి, ప్రాథమిక అవసరాలు తీర్చబడేవి. ఇవి చుట్టు ప్రక్కల భూముల నుండి వేరుచేయబడి ఉండేవి. ప్రతి నివాస

స్థలం లోను, సమాజానికి కావలసిన అవసరాలను, అక్కడ కుల పెద్ద గాని, పంచాయతి పెద్ద గాని నిర్ణయించేవాడు. ఈ మొహల్లాలపై ప్రభుత్వానికి, అంటే ఖాజీ (Qazi), కొత్వాల్ (Kotwal) లకు ఫిర్యాదులు చేసుకోవచ్చు. కాని, ఫిర్యాదులు చెప్పడం ఒకసారి డబ్బు కోసం, మరోసారి కక్షల తోను ఉండేవి.

కాని, హిందూ-ముస్లిం ప్రభుత్వాలు పట్టణాన్ని సామూహిక సంస్థ (corporate body)గా గుర్తించ లేదు. ప్రభుత్వం కూడ ప్రత్యేక విధానం ద్వారా పట్టణాలలో పౌర సంబంధాలను కల్గించ లేదు. సుబేదార్లు, ఫౌజ్‌దార్లు (Faujdars) తమ సంబంధాలను, సర్కార్‌లను పరిపాలించడానికి మాత్రమే, రాష్ట్ర అధికారులుగా ఆ పట్టణాలపై వ్యవహరించేవారు. మొగల్ పట్టణాలకు ప్రత్యేక నగర గవర్నర్లను నియమించ లేదు. కాని, కోటలను పర్యవేక్షించడానికి కొందరు ఖిలాదార్లను (Qiladars) నియమించేవారు. ఇటువంటి కోటలు పట్టణాలకు సమీపాన ఉండేవి. కాని, ఈ ఖిలాదార్ల విధులు మాత్రం, ఆ కోట గోడలు దాటి వెళ్ళ లేదు. పశ్చిమ తీరం వైపునున్న కోటలకు, కొన్ని ప్రత్యేక నదుపాయాలు చేయబడ్డాయి. అక్కడి భూములపై రాబడి ఉండేది. కాని, అక్కడి జనాభా అసాధారణమైనవారు. విదేశీ వ్యాపారస్థులతో నిండి ఉండేవారు. ఆ విధంగా, సూరత్, కాంబేల్లో ముతసద్దీన్ (Mutasaddis) కు ఫౌజ్‌దార్, కొత్వాల్‌లుండేవారు. వారికి నగర గవర్నర్లకుండే విధులు కూడా ఉండేవి. సూరత్ వద్ద ముతసద్ది (Mutasaddi) సూరత్ సర్కార్ పరిపాలనంతా చూచేవాడు. కాంబే (Cambay) లో ఈ ముతసద్ది, ఫౌజుదార్ విధులను కూడ నిర్వహించేవాడు.

ఖాజీ (Qazi) అనే అతడు, షరియత్ (Shariat) అధికారాలను ఆచరణలో పెట్టేవాడు. ముహతసిబ్ (Muhtasib) పట్టణాల్లో నైతిక విలువలను కాపాడేవాడు. అయితే, కేంద్ర ప్రభుత్వ ఆజ్ఞలను బట్టి చూస్తే, అతడు పోలీస్ అధికారి. అందరు చట్టాన్ని నడుచుకొనేటట్లు చేసేవాడు. స్థానికంగా అది ఉన్నతమైన పదవే. ఔరంగజేబ్ కాలంలో ఈ కొత్వాల్‌ను చక్రవర్తే స్వయంగా నియమించేవాడు. అతని సామర్థ్యం, అధికారంపై అప్పటి నగర ప్రజల జీవన స్థితిగతులు ఆధారపడేవి. అవసరమైతే, అతడు సుబేదార్ (Subedar) సహాయం, లేదా 20 నుండి 30 వరకు కాల్బలాన్ని తీసుకొనేవాడు.

సాధారణంగా అతని విధులు, చట్టాన్ని క్రమబద్ధంగా ఉంచడం; లేదా, నేరస్థులను శిక్షించేటట్లు చేయడం. నగర అంగడిలో చట్టం, శాసనాలు క్రమంగా అమలు జరుగుతున్నాయో, లేదో చూడడం; ఇంకా సమాజాలపై నైతిక విలువలు సరిగ్గా ఉన్నాయో, లేదో చూచేవాడు. అతని విధులు ఒక్కోసారి ముహతసిబ్ (Muhtasib) విధులతో మిళితమైపోయేవి. కాని, అతని కార్యాలయం ఇరాక్, ఇరాన్‌లలో వలె, శాంతియుతంగా ఉండేది కాదు. ఎందువల్లనంటే, ఆరోజుల్లో పట్టణాల్లో ముస్లిం జనాభా తక్కువ. అయినప్పటికి, కొత్వాల్, ముహతసిబ్, షరాయ - వీరంతా ఎంతో ఉన్నతమైన శ్రేణిలో ఉండి, విధులను నిర్వహించేవారు. అబ్బాసిద్ (Abbasid), సలూక్ (Saluq) కాలంలో, సాహిబ్ అల్ సుర్తా (Sahib al Shurte), ముహతసిబ్ (Muhtasib) విధులపై, కొంత చర్చ జరిగింది. అలాగే, సఫావిద్ (Safavid) రాజు కాలంలో కూడ, కలంతర్ (Kalantar), ముహతసిబ్ (Muhtasib) విధులపైన కొంత రభస జరిగింది. 1659 తర్వాత, ఔరంగజేబ్ పూర్తిగా సమసిపోయిన ముహతసిబ్ పదవిని తిరిగి పునరుద్ధరించాడు కూడ.

కొత్వాల్ విధులు, సమాచారాన్ని సేకరించడం, ఆంతరంగిక గూఢచారి దళాన్ని చూడడం, చట్టాన్ని ఆచరణలో పెట్టడం, నేరస్థులను వెతికి దండించడం, రోడ్ల వెంబడి గస్తీ కాయడం,

BRAOU

రాత్రప్పుడు నగర ద్వారాలను మూసివేయడం; వీటన్నిటిని పర్యవేక్షించేవాడు. ఒక వేళ నగర ద్వారాలు సరిగ్గా లేకపోతే, వాటిని బాగుచేసేవాడు. ఎందువల్లనంటే, అనధికారంగా లోనికి రాకుండా కట్టుదిట్టం చేసేవాడు.

కొత్వాల్ పన్నులను కూడ వసూలు చేసేవాడని, మనూకి (Manucci) అన్నాడు. అలా వసూలు చేసేటప్పుడు, శిస్తు చెల్లించేవారి జమా, ఖర్చు అలవాట్లను చూచేవారు. అందుకు ప్రత్యక్షంగా, ప్రతి నివాస స్థలంలో మీర్-ఇ-మహల్ (Mir-i-mahal) అధికారి ఉండేవాడు. అతడు ఇరాన్ లోని కలంతర్ (Kalantar) ఉద్యోగితో సమానం. కాని, ఎంత మంది మొగల్ ల కాలంలో, నగర ప్రజలు పన్నులు చెల్లించేవారో, లెక్కలు లేవు. కాని, వారిపై విధించే పన్నులు రకరకాలు. నాహదారి (nahdari), ధాన్యం, ఉప్పు, చేనేత వస్త్రాలు, అక్రమ ఆర్జనలపై శిస్తు విధింపబడేది. బజారులో దుకాణాలపై శిస్తులను వసూలు చేసేవాడు. ఇందులో కొన్ని అంతకు పూర్వం సంప్రదాయబద్ధంగా ముహతసిబ్ (Muhtasib) వసూలు చేసినవే. అంటే, తూనికలు, బరువులు, విలువలను పరీక్షించడం, ధరలు పెరగనీయకుండా అదుపులో పెట్టడం, ముస్లింలకు సారా అమ్మకుండా చూడడం, అవినీతిపరులైన వ్యాపారస్థులను వెడలగొట్టడం, చాకిరీ పనులు చేసేవారిని దూరంగా ఉంచడం మొదలైనవి. అంతేగాక, అతడు రహదారుల్లో అడ్డుగా ఉన్నవాటిని అవసరమైతే, వారసులు లేక మరణించినవారి శవాలను తొలగించడం చూచేవాడు. ఈ విధంగా కొత్వాల్ (Kotwal) విధులు చాలా వరకు విస్తరించబడ్డాయి.

దక్షిణ భారతదేశంలో నగరమంటే ఏదో ఒక దేవాలయం ఉండకుండా ఉండేది కాదు. అందులో చిన్న దేవాలయాలే కాకుండా, భారీ నిర్మాణంలో కట్టినవై ఉండేది. పట్టణాల్లో మాత్రం గ్రామాల్లో వలె ఏదో ఒక దేవత ఆలయం ఉండేది. అలా, విజయనగరంలో విరూపాక్ష దేవాలయం, పాలికొండలో పాలికొండ రూపాయి దేవ ఆలయం ఉండేది. ఒక వేళ ఆ పట్టణం పవిత్రమైన, లేదా పరిపాలనా కూడలి అయితే, మరికొన్ని దేవాలయాలు ఉండేవి.

ఈ పట్టణాలు, నగరాలు, దేవాలయ నిర్మాణాన్ని బట్టే కూడ ఉండేవి. తిరుపతి పట్టణం, వెంగడం (Vengdam) కొండకు సమీపాన తిరుమల కొండలపై వెంకటేశ్వర దేవాలయం వెలిశాయి. ఆ దేవాలయం కోసమే రామానుజాచార్యులు తిరుపతి పట్టణాన్ని ఏర్పాటు చేశాడని అంటారు. ఆ విధంగా పట్టణంలో ఎన్నో దేవాలయాలు వెలిశాయి. ఆ విధంగా మతపరదృష్ట్యా, ఈ ప్రాంతం ముఖ్యమైన పట్టణ కూడలైంది.

నగరాభివృద్ధి అంటే, గ్రామీణ సాంఘిక, సాంస్కృతిక విధానానికి ఒక అద్దం పట్టేలా ఉండేదని అంటారు. పట్టణాలలో కుల వర్గం, రాజకీయ శక్తులు అన్ని సూక్ష్మంగా చోటుచేసుకుంటాయి. చిన్న చిన్న కులాల వారందరు తమకు పెద్ద కులాలతో ఉత్సవాల సమయాలలో సంబంధం ఉందని గ్రహించారు. అంటే, పట్టణాలలో బ్రాహ్మణులు, బ్రాహ్మణేతర రైతులు, చేతివృత్తులవారు, వ్యాపారస్తుల మధ్యన సంబంధాలుండేవి. ఈ పట్టణాలలో కుల పెద్దలు లేనప్పుడు, చిన్నవారు పెద్ద వారి నిధులను నిర్వహించేవారు. 18వ శతాబ్దం నాటి బారామహల్ (Baramahal) గ్రంథాలను పరిశీలిస్తే, సేలం లోని పశ్చిమ వైపునున్న రాశిపూర్, తిరుచెంగోడ్, నామక్కాల్ తాలుకాలు, కొంగువెల్లాల (Kongu Vellala) రైతులు కంగాయమ్ (Kangayem) పట్టణం లోని ధారాపురం (Dharapuram) తాలుకాతో సంబంధాలను కల్గి ఉండేవారు. కాని, బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు దేవాలయాల్లో, మఠాల్లోను కలిసేవారు. సాధారణంగా, శైవ, వైష్ణవ మతాచార్యుల ఆజ్ఞలపై, ముఖ్యమైన దేవాలయాల్లోకి వెళ్ళి, తమ దేవతలకు, గురువులకు పూజలను చేసేవారు.

BRAOU

ఈ విధంగా దక్షిణ భారతదేశంలో ఉత్తరాన తిరుపతి, దక్షిణాన పలని, నంజునాడ్ (Nanjunad), పేరూర్ (Perur), మధ్య తమిళ దేశంలో కంచి, మతపరంగా బాగా పేరు పొందిన పట్టణాలు. కంచి పట్టణానికైతే, దూరం నుండి రైతులు, చేతిపనివారు, వ్యాపారస్తులు, గురువులు, గుంపులు గుంపులుగా వచ్చి, దేవాలయాన్ని దర్శించుకొనిపోయేవారు. కొన్ని పట్టణాలలో అయితే, దేవాలయాలు, మఠాలు, వసతి గృహాలు, భోజన సత్రాలు, నాట్యకత్తెల గృహాలు, వేర్వేరు, వారివారి కులాల బట్టి ఉండేవి.

ఆ కారణాల వల్ల, కంచిలో సాంఘిక విభేదాలు మధ్య యుగం లోను, ఆధునిక యుగారంభం లోను ఉండేవి. శ్రీవైష్ణవ బ్రాహ్మణులు వడగలై (Vadagalai), తెంగలై (Tengalai)గా విడిపోయి, ఒకప్పుడు వీధుల్లోను, వైష్ణవ దేవాలయం లోను కొట్లాడుకొనిరి. వివాహాలు, శవ దహనాలు, ఇంకా ఏ విధమైన ఊరేగింపులు జరిగినా, వీరు గుంపులుగా విడిపోయి, వారిలో వారు మాట్లాడుకొనేవారు. అందుకు కొంత వరకు రాజకీయ కారణాలు కూడ తోడైనాయి. దక్షిణ ఆర్కాట్ లోని కడయర్ తాలుకా లోని 1487 లోని ఒక తమిళ శాసనాన్ని బట్టి పరిశీలించగా, కైయిక్కోలా (Kaikkola) లో చేనేతపనివారు పల్లకీలు, గవ్వలతో తయారైన శంఖాలను రోడ్లపై ఊరేగింపుగా వెళ్ళినప్పుడు, వాడుకొనేవారని రాయబడి ఉంది.

కాని, దక్షిణాన ఈ పట్టణాలు అభివృద్ధి చెందడానికి కారణం, సైనిక ప్రోత్సాహమే. విజయనగరం 1340 నుండి 1565 వరకు మంచి కట్టుదిట్టంగా కట్టబడిన మహా నగరం. దాని తర్వాత ముఖ్యమైన నగరాలు: సేంజి (జింజి), డిండిగల్, చంద్రగిరి, తిరుచునాపల్లి, వెల్లూర్, బగ్రూదీల్, (బెంగుళూర్), మదురై, తంజావూర్. ఇవన్నీ మంచి పటిష్ఠంగా ఉన్న కోటలు, బురుజులతో నిర్మింపబడ్డాయి. విజయనగర రాజుల కాలంలో మంచి పేరే తెచ్చుకొన్నాయి. ఆవిధంగానే, కొండల మీద పట్టణ మంతా విశాలంగా కనిపించేలా, సుందరమైన దృశ్యాలతో అగుపించేలా గట్టి ప్రాకారాలు, బురుజులు నిర్మించబడ్డాయి. వెల్లూరు కొండలపై దుర్గం అపకపోయినప్పటికి, సేంజి, తిరుచునాపల్లి, చంద్రగిరి, డిండిగల్‌లతో గట్టి ప్రాకారాలున్న పట్టణంగా గుర్తింపబడింది. ఆ కోటలన్ని సమీపంలో అక్కడక్కడ వెలిసిన చిన్న నివాస స్థలాలను కాపాడడానికి ఉపయోగించబడ్డాయి. మదురై, తంజావూర్, విజయ నగర వైభవానికి ముందరే ప్రారంభించబడ్డాయి. కాని, 14, 17 శతాబ్దాలలో గట్టి ప్రాకారాలతో, పటిష్ఠంగా నిర్మించబడ్డాయి. రెండు నగరాలు, ప్రక్క ప్రక్క వసతి గృహాలు, ఇవన్నీ పట్టణాలను తీర్చిదిద్దాయి.

నిజానికి దేవాలయాలతో ఉన్న పట్టణాలు, కోటలు, బురుజులతో ఉన్న పట్టణాలకు ఉన్న భేదం కొంచెం మాత్రమే. చాలా మటుకు పట్టణ ప్రాంతాలన్నీ వ్యాపారం, చేనేత పరిశ్రమలతో కూడుకొని ఉన్నవే. దేవాలయాలు ఉండడం వల్ల ఆపట్టణాలు, బురుజులు, ప్రాకారాలు, గోపురాలతో నిర్మించబడ్డాయి. అయితే, ఈ నగర నిర్మాణమంతా ఎంతవరకు సైనిక ప్రోద్బలంతో నిర్మించబడిందో చెప్పడం కష్టం. కాని, తర్వాత వచ్చిన బ్రిటీష్ సైనికులు మాత్రం, ఈ దేవాలయాలను సైనిక స్థావరాలుగా అప్పుడప్పుడు వాడుతుండేవారు.

20.5 : ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులు

ఆనాడు పట్టణాలలో ఎంత మంది వేద ప్రజలుండేవారో సరిగ్గా తెలియదు. బాబర్ **స్వీయ చరిత్ర**లో, భారతదేశంలో ఎంతో మంది ఎన్నో రకాల కార్మికులుండేవారని అన్నాడు. చేనేత పని వారిని, కార్మికులను తప్పిస్తే, పట్టణాల్లో ఎంతో మంది సైనికులు, బానిసలుండేవారు. సంఘంలో

BRAOU

ధనిక వర్గాలు, పనివారు, అనుచరులుండడం, సంఘ స్థాయిని తెలిపేది. పేరు పొందిన వ్యక్తులు సాధారణంగా బయటకు తమ అనుచరులు, బానిసలు లేకుండా వచ్చేవారు కాదు. ఈ పనివారి, అనుచరుల వేతనాలు, **ఐనీ అక్బరీలో** (Ain-i-Akbari) ఇవ్వబడ్డాయి. ఒక సాధారణ కూలీకి రోజుకు 2 దాములు (dams); పెద్ద కూలీకి 3 నుండి 4 దాములు; వడ్రంగికి 3 నుండి 7 దాములు; మేస్త్రీకి 5 నుండి 7 దాములివ్వబడేవని, పెల్సర్ట్ (Pelsaert) అన్నాడు. సాధారణ కూలీలు, అనుచరులకు, ఆగ్రాలో రు. 3 నుండి 4, నెలకు ఇవ్వబడేవి. కాని, నెల అంటే ఒక్కొక్కసారి 40 రోజులు క్రింద కూడ పరిగణించబడేది. పెట్రోడెల్లా వల్లీ (Pietro della Valle) సూరత్‌లో కూలీలకు నెలకు రూ. 3 ఇచ్చేవారని, బానిసలు హెచ్చు సంఖ్యలో ఉండేవారని, రాశాడు. దీనిని బట్టి, పట్టణాలలో పేదవారుండేవారని తెలుస్తుంది.

నగరాలలో ఉన్న కొందరు అగ్రకులాలవారు, ప్రభుత్వ అధికారులు, పనివారు, చేతిపనివారు సాధారణ సైనికులు, బానిసలను వారి దగ్గర ఉంచుకొనేవారు. కులూర్ (Kulur) లోని బంగారపు గనుల్లో, 1 రోజుకు 2 పైసాలు మాత్రమే ఇచ్చేవారు. బొంబాయిలో బ్రిటీష్ వారైతే, సాధారణంగా కూలీలకు 1675లో రోజుకు, 2 నుండి 3 పైసలు ఇచ్చేవారు. అయితే, ఇవన్నీ తాత్కాలిక వేతనాలని, సిసలైనవి కావని అంటారు. ఒక చిన్న కుటుంబానికి జీవనోపాధికి రోజుకు 1.6 అణాలు, లేదా 6.4 పైసలు సరిపోయేవి. ఏమైనప్పటికి, తూర్పు దక్కన్‌లో 17వ శతాబ్దంలో వేతనం పెంచబడింది. సైనికులకు, కూలీలకు ఇచ్చే వేతనాలు తూర్పు దక్కన్‌లో, పశ్చిమ దక్కన్ కంటె హెచ్చుగా ఉండేవి.

18వ శతాబ్దంలో మహారాష్ట్రలో ప్రైవేట్ వ్యక్తులకు, ప్రభుత్వ బానిసలకు, తలసరి ఒక శేరు (ser) ముతక బియ్యం ఇవ్వబడేది. దాంతోపాటు వారు జీవించడానికి ఒక గది, సంవత్సరానికి చేతి ఖర్చుకు రు. 30 ఇవ్వబడేవి. సూరత్‌లో ప్రభుత్వ కూలీలకు 1 రోజుకు 1 శేరు బియ్యం ఇవ్వబడేది.

కాని, సాధారణంగా వస్తు రూపం కంటె ధన రూపంలో వేతనం ఇవ్వబడేది. ఉదాహరణకు, పీష్వా కాలంలో 1750లో పూనా ప్రభుత్వం ద్వారా ముగ్గురు దర్జీవారికి, రెండు రోజులకు రు. 1-2 ఇవ్వబడేవి. లేదా, తలసరి రోజుకు 3 అణాలిచ్చేవారు. 1765-6 లో నాసిక్‌లో నాణేల టంకశాల వద్ద బంట్రోతుకు రోజుకు రు. 6. ఇచ్చేవారు. అప్పటి ఆహార ధాన్యాల దృష్ట్యా, రోజుకు 3 అణాలు జీత మివ్వగా, అతనికి 3 శేర్ల పిండి, ధాన్యం, లేదా పప్పులు, పాలు, కాయగూరలు వచ్చేవి. వీటితోవారు చిన్న కుటుంబమయితే, ఎలాగో నడిపేవారు.

ఈ రకంగా పట్టణాల్లో పేదవారు సాధారణ పరిస్థితుల్లో మరీ అంత పేదరికంలో లేరు. కొంతమంది స్థితిగతులు మెరుగ్గానే ఉండేవి. ఉదాహరణకు, 1745లో ఒక ముస్లిం యాత్రికుడు, మార్గమధ్యంలో మరణించినప్పుడు, అతని వద్ద రు. 15.78 నగదు, ఒక శాలువ, ఉన్ని దుప్పటి, అంగ వస్త్రం, తివాచీ, రెండు నేల మీద పరిచే గుడ్డలు, రెండు టోపీలు మిగిలిపోయాయని రాయడమైంది.

ఇటువంటి సాధారణ పట్టణ ప్రజలకు వ్యతిరేకంగా ధనికులు, బ్యాంకర్లు, బంగారు నగల వ్యాపారస్థులు, 17వ శతాబ్దంలో ఉండేవారు. వారిలో హిందువులు, ముస్లింలు, విదేశీయులు, అంటే పారశీకులు, ఆర్మీనియన్లు (Armenians) ఉండేవారు. 18వ శతాబ్దం నాటికి, పెద్ద నగరాలైన పూనా, ఔరంగాబాద్‌ల్లో ధనిక వర్గాలు హెచ్చుగా ఉండి, ప్రభుత్వానికే రుణాలనిచ్చేవారు. ఉదాహరణకు,

BRAOU

1740-1 లో పూనా ప్రభుత్వ రు. 1, 311, 690-9-8 రుణాన్ని 1 నుండి 1¼ రేటున, వ్యాపారస్తులు, బ్యాంకర్ల నుండి; అందులో ముగ్గురి నుండి ఒక్కొక్కరి దగ్గర రు. 300,000-1-0, 1,93,850-7-8, రు. 1,75,000 తీసుకొంది.

20.6 : పట్టణాలలో అంతర్రాష్ట్ర వ్యాపారం

పట్టణాలు, నగరాల మధ్య జరిగే వ్యాపారం, పల్లెటూళ్ళ కంటే జటిలంగా ఉండేది. సాధారణంగా ఒక పెద్ద భవనాన్ని నిర్మించి, దాని చుట్టు వ్యాపార స్థలాన్నేర్పాటు చేయడం, ప్రజలకు అలవాటని టావర్నియర్ (Tavernier) అన్నాడు. దీని వల్ల, పెద్ద నగరాల్లో ఎన్నో అంగడులు ఉండేవి. అందులో కొన్నిటిని 'పెద్ద బజారు'లనేవారు. సూరత్‌లో సరకులపై పన్ను వసూలు చేసే కార్యాలయం (Customs House) నుండి, టంకశాల (mint) వరకు, బజారు రద్దీగా ఉండేది. అక్కడే ప్రజలు చాలా మటుకు బట్టలను కొనేవారు. ఆ తర్వాత, పెద్ద పెద్ద వీధుల్లో, ఇటు అటు ఉన్న దుకాణాల్లో బట్టలను కొనేవారు. సాధారణంగా ఇటువంటి బజార్లు పట్టణాల్లో ఉంటే, సంత మాత్రం ఆ పెద్ద బజారు, ఆ పట్టణం గోడల వెలుపల ఉండేది. అక్కడ ప్రవేశించగానే, నగర ద్వారాల వద్ద గుర్రాలు, పశువుల శాలలుండేవి. హుగ్లీ (Hugli) లో బజారులో అన్ని రకాల వస్తువులు దొరికేవి. సూరత్ బజారు గురించి ఓవింగ్టన్ (Ovington) ఇలా అన్నాడు: "అక్కడి అంగడిని త్రోసుకొని ముందరికి వెళ్ళడం కష్టం. శిక్కులు తమ చేతుల్లో సరకులను పెట్టుకొని అమ్మేవారు. గోవాలో బానిసలు వాళ్ళ యజమానులు పంపితే, సరకుల వలె అమ్మబడేవారు".

దేశవాళి వ్యాపారంలో ముఖ్య లక్షణం, సరకులు గ్రామాల నుండి పట్టణాలకు తరలిపోవడం. అంటే, గ్రామాల్లో కావలసిన సరకులు లభించేవని అర్థం. ఇవి కేవలం గ్రామాల నుండి పట్టణాలకే గాకుండా, పట్టణానికి పట్టణానికి మధ్య, సరఫరా అయ్యేవి. ఒక్కొక్కసారి పట్టణం చుట్టు ఉన్న గ్రామాలు, పట్టణం మీదే ఆధారపడేవి. ముఖ్య పట్టణాలన్నిటికి సమృద్ధిగా ఆహార పదార్థాలు, సరకులు లభించేవి. బొంబాయి మహా నగరంలో ఉన్న 60,000 జనాభాకు, తగినంతగా సరకులు, ఆహార పదార్థాలు లభించేవి.

కొన్ని పట్టణాలయితే, కొన్ని ప్రత్యేకమైన సరకులు విదేశాలకు ఎగుమతి అయ్యేటట్టు పేరు పడ్డాయి. బెల్గాం, గోవా మంచి విలువైన వజ్రాలు, రత్నాలకు పేరు పడ్డాయి. గనులలో పని చేసే వర్తకులు, వ్యాపారస్థులు గోవా వెళ్ళి, తమ వద్దనున్న అప్పటి రాకుమారులు, కులీనుల నగలు, వజ్రాల నమ్మేవారు. అహ్మదాబాద్‌లోని వ్యాపారం ఎక్కువ అవడానికి, సూరత్ నుండి మందులు, ఇతరాలు దిగుమతయ్యేవి. మాల్డా (Malda) నుండి, సమీపాన పట్టణాలకు, నగరాలకు, సరకులు ఎగుమతయ్యేవి. ఆంధ్రాలో కృష్ణా జిల్లాలో మచిలీపట్నం మొదలైన ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి, పేటపాలెంలో మంచి విలువైన కాలికో (Calico) వస్త్రాలను కొనేవారు. అలాగే, ఒరిస్సా, బెంగాల్, పాట్నాల లోని సరకులను హుగ్లీకి తీసుకువచ్చి, పెద్ద బజారులో అమ్మేవారు. ఇతర చోట్ల దొరకని వస్తువులు అక్కడకు చేరడంతో, అవి అమ్మబడేవని ఓవింగ్టన్ (Ovington) రాశాడు.

వ్యాపారం అంతర్రాష్ట్ర నదీ జలాలపై చాలావరకు, చౌక. ఇంచుమించు ఇదంతా కోస్తా వెంబడే జరిగేది. కాని, ఆంధ్రా, బుర్హాన్‌పూర్ మధ్య, భూమిపై వ్యాపారాలు హెచ్చు. ఉత్తర భారత దేశంతో వ్యాపారం దూరంగా ఉండే కాబూల్, కాందహార్ పట్టణాల నుండి, ఢిల్లీ, ఆగ్రాకు తిన్నగా జరిగేది. ముల్తాన్ నుండి సూరత్‌కు సరకులు భూమిపై రవాణై, అక్కడి నుండి విదేశాలకు రేవుల ద్వారా ఎగుమతయ్యేవి.

BRAOU

ఆహార పదార్థాల విషయంలో కొన్ని పట్టణాలలో ప్రజలు 'దిగుమతి' అయిన ఆహార దినుసులపై ఆధారపడేవారు. కేనరా (Canara)లో మిర్‌జన్ (Mirjan) ను, మలబార్ నుండి ముతక బియ్యాన్ని, వ్యాపారస్థులు పేద ప్రజల కోసం ప్రత్యేకంగా కొనేవారు. పట్టణాలలో అటువంటి బడుగు వర్గాలుండే వారు. కాని, ఆహార పదార్థాల లోటు హెచ్చుగా బెంగాల్‌లో ఉండేది. అయినప్పటికి, అక్కడ బియ్యం లభించిందంటే, అందుక్కారణం, అక్కడ అన్ని రకాల ఆహార పదార్థాలు సమృద్ధిగా దొరికేవని, మోర్‌లాండ్ (Moreland) అన్నాడు. అక్కడి నుండి బియ్యం గంగా నదీ తీరం వెంబడి ఆగ్రాకు వెళ్ళగా, అక్కడి నుండి తూర్పు తీరం వెంబడి కేరళకు చేరగా, ఆగ్రాకు బీహార్ నుండి వచ్చేది.

చేనేత వస్త్రాలు ముఖ్యంగా చౌక, ముతకవి లాహోర్‌లో తయారయ్యేవి. కాని, ఖరీదైనవి, విలాసవంతమైన సరకుల విషయంలో, బెంగాల్ నుండి సిల్క్ వస్త్రాలు ఆగ్రాకు ఎగుమతయ్యేవి. ఈ బెంగాల్ సిల్క్‌కు మంచి గిరాకి ఉండడం వల్ల, కాశింబజార్ లోని డచ్చివారికి అంత సులువుగా లభ్యమయ్యేది కాదు. అలాగే, బెంగాల్ కూడ, ముడి సరకులను విదేశీ ప్రాంతాల నుండి దిగుమతి చేసుకొనేది. దీని వల్ల, సూరత్, బుర్హాన్‌పూర్ మధ్య ప్రత్తిని హెచ్చుగా పండించేవారు. అది ఆగ్రా ద్వారా గంగా నదీ ప్రాంతం చేరుకొనేది. బెంగాల్‌లో నీలిమందు (indigo) ను డచ్చివారు మచిలీపట్నంకు ప్రతి సంవత్సరం మన దేశానికి ఎగుమతుల కోసం సరఫరా చేసేవారు. దేశం మారుమూలల నుండి ఉతికినవి, అద్దకం (dye) చేసిన బట్టలు ఆగ్రా, అహ్మదాబాద్, మచిలీపట్నంకు చేరవేయబడేవి.

ఈ విధంగా అంతర్రాష్ట్ర వ్యాపారం వల్ల, మసాలా దినుసులు కూడ ఒక పట్టణం నుండి మరో పట్టణానికి రవాణా అయ్యేవి. బీజాపూర్ వ్యాపారస్తులు కొచ్చిన్ నుండి మిరియాలను తీసుకొని పోయేవారు. విలాసవంతమైన వస్తువులలో కాశ్మీర్ శాలువలు, ఒక్కొక్కసారి అత్యంత విలువైన సెంట్ నూనెలను, ఈ పట్టణాల ద్వారానే అమ్మకం చేసేవారు. అయోధ్య నుండి ఖడ్గమృగం కొమ్ము, గ్వాలియర్ నుండి మల్లెపూల నూనెలు, షాజద్‌పూర్ (Shahzadpur) నుండి కాగితం, రవాణా అయ్యేవి.

ఏమైనప్పటికి, నదుల మీద ప్రయాణం అంత వ్యయంతో గూడకపోబట్టే, ఆహార ధాన్యాలు మొదలైనవి కోస్తా వెంబడి, నదుల మీద జరిగేది. ఉత్తర భారతదేశం నదుల మీదైతే, గంగా నది వెంబడి అల్హాబాద్ నుండి రాజమహల్ వరకు, బెనారస్, పాట్నా గుండా జరిగేది. రాజమహల్ దాటి, సరకులు మాల్దా, హుగ్లీ, ఢక్కా చోట్లకు, ఉప నదుల మీద చేరేవి. అలాగే, యమునా నది అహ్మదాబాద్ నుండి ఆగ్రాకు మధ్య నున్న పట్టణాలను కలిపింది. అలహాబాద్, పాట్నాల మధ్య విరివిగా వ్యాపారం జరిగేది. వాయవ్యాన లాహోర్‌కు, ఆనది ముఖద్వారం మధ్య, వ్యాపారముండేది.

భూమి వైనైతే, ఆగ్రా నుండి పాట్నా నదుల వెంబడే వ్యాపారం జరిగేది. బెనారస్, పాట్నాల మధ్య దారి త్రిభుజాకారంగా ఉండేది. అలాగే, ఒరిస్సాలో మిదినాపూర్, కాశింబజార్, రాజమహల్, మోంగీర్ (Monghyr) నుండి పాట్నా వ్యాపారం విస్తారంగా ఉండేది. ఈ విధంగా వ్యాపారం జరుగుతున్నదంటే, అక్కడి మార్కెట్‌లో సరకులకు మంచి గిరాకి ఉన్నట్టే.

20.7 : సంగ్రహంగా

ఒక రకమైన సాంఘిక, ఆర్థిక పోకడలతో అభివృద్ధి చెందుతూ, సిరిసంపదలతో తులతూగుతూ, ఢిల్లీ, ఆగ్రా, పాట్నా వంటి ముఖ్య పట్టణాలు, నదుల మీద సరకులతో, నదీ తీరాల వెంబడి వ్యాపారం

B RAO U

చేస్తూ, స్వయంక్రమబద్ధంగా రూపొందుతూ, పట్టణాలు, మహా నగరాల్లో, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మెరుగుపడి, నదుల వెంబడి అంతర్రాష్ట్ర వ్యాపారం కూడ వృద్ధి చెందింది.

20.8 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మొగల్ పట్టణాలు, మహా నగరాల ప్రాముఖ్యత, అభివృద్ధిని పరిశీలించండి.
2. పట్టణాలు, మహా నగరాలు స్వయంక్రమబద్ధంగా ఎలా రూపొందాయో వివరించండి.
3. మొగల్ పట్టణాల్లో నెలకొన్న ఆర్థిక, రాజకీయ పరిస్థితులను పేర్కొనండి.

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మొగల్ రాజధానుల విశేషాలను తెలియజేయండి.
2. మొగల్ పట్టణ ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను విశ్లేషించండి.
3. మొగల్ పట్టణాలలో అంతర్రాష్ట్ర వ్యాపార మెలా సాగేది?
4. దక్షిణాదిన పట్టణాలు అభివృద్ధి చెందడానికి తగిన కారణాలు ఏవి?
5. చేనేత వస్త్రాల వ్యాపారం పట్టణాలలో ఎలా జరిగేది?

BRAOU

20.9 : ఉపయుక్త గ్రంథాలు

P.N. Chopra, B.N. Puri & M.N. Das	:	**A Social, Cultural and Economic History of India, Vol. II**
Tapan Rayachaudhari & Irfan Habib	:	**The Cambridge Ecomomic History of India. Vol. I., 1200-1750**
Tavernier	:	**Travels in India**
Bernier	:	**Travels in Mughal Empire, 1656-58**
Ovington	:	**A Voyage to Surat in the Year 1689**

రచయిత : ఆచార్య సి.హెచ్. ముత్యాలయ్య నాయుడు

భాగం-21 : అంతర్దేశీయ, విదేశీయ వ్యాపారం: ఇండియాతో ఐరోపీయ వ్యాపార స్వభావం, విస్తృతి, వస్తు వ్యవస్థ

విషయక్రమం

21.0 : లక్ష్యాలు

21.1 : పరిచయం

21.2 : ద్రవ్యం

21.3 : బ్యాంకింగ్ సదుపాయం

21.3.1 : హుండీలు, లేదా మారకపు హుండీలు

21.3.2 : ఋణ సౌకర్యం - భీమా పద్ధతి

21.4 : తూకాలు, కొలతలు, ధరలు

21.5 : వేతనాలు

21.6 : స్వదేశీ వర్తకం

21.6.1 : వర్తక కులాలు

21.6.2 : దళారులు

21.6.3 : వ్యాపార వస్తువులు - ముఖ్య వర్తక కేంద్రాలు

21.6.4 : మార్గాలు - రవాణా సౌకర్యాలు

21.7 : విదేశీ వాణిజ్యం

21.7.1 : ఎగుమతులు - దిగుమతులు

21.7.2 : ముఖ్య రేవు పట్టణాలు - తీర వ్యాపారం

21.7.3 : పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికాలతో భారతదేశపు విదేశీ వాణిజ్యం

21.7.4 : ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో భారతీయ వర్తకం

21.7.5 : ఐరోపా దేశాలతో వ్యాపారం - దాని స్వరూపం, విస్తృతి, వస్తు వ్యవస్థ

21.7.5.1 : నీలిమందు - సురేకారం - నూలు వస్త్రాలు-ఇతర వస్తువులు

21.8 : ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావం

BRAOU

21.9 : సంగ్రహంగా

21.10 : పరీక్ష నమూనా ప్రశ్నలు

21.11 : ఉపయుక్త గ్రంథాలు

21.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా క్రింది విషయాలను తెలుసుకోగల్గాలి.

- మొగల్ పరిపాలనలోని ద్రవ్యం, బ్యాంకింగ్ పద్ధతులు
- ఆ కాలం నాటి స్వదేశీ వర్తకం
- మొగల్ యుగం లోని విదేశీ వాణిజ్యం
- నాటి ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావం

21.1 : పరిచయం

మొగల్‌ల కాలంలో దేశీయ, విదేశీయ వ్యాపారాలు అధిక ప్రోత్సాహాన్ని పొందాయి. నగరాల నదుపాయాల, విస్తృత ద్రవ్య చెలామణి, బ్యాంకింగ్ నదుపాయాల ఏర్పాటు, చక్రవర్తుల ఆదరణ వల్ల, మొగల్ చక్రవర్తులు అక్బర్, జహంగీర్‌లు, సముద్ర వ్యాపారంపై అమిత శ్రద్ధను కనబర్చారు. అయినప్పటికీ, మొగల్‌ల ఆధిపత్యాన్ని పటిష్ఠవంతంచేసి, సముద్రంపై మొగల్‌ల ఆధిపత్యాన్ని నెల కొల్పటానికి ఎటువంటి చర్యలను గైకొనక పోవడం, బహు శోచనీయ విషయం. స్వదేశీ వర్తకాన్ని దేశం లోని వాణిజ్య కులాలు నిర్వహించాయి. సాధారణంగా దేశీయ వాణిజ్యం చాల వరకు నదుల మీద, పడవల్లో జరిగేదని, ఆంగ్ల యాత్రికుడు పీటర్ మండీ తెలిపాడు. సింధు, కాంబే, సూరత్, బ్రోచ్, కొచ్చిన్, మచిలీపట్టణాల్లో నౌకా నిర్మాణ కేంద్రాలున్నాయి.

పడమట సూరత్, గోవా, డయ్యూ రేవుల ద్వారా, తూర్పున మచిలీపట్నం, హుగ్లీ, కలకత్తా రేవుల ద్వారా విదేశీ వ్యాపారం సాగింది. అరేబియా, పర్షియా, ఈజిప్ట్, ఐరోపా, చైనా, జపాన్, ఆగ్నేయాసియా దేశాలతో, భారతదేశ విదేశీ వాణిజ్యం కొనసాగింది. ముఖ్యంగా, ఐరోపీయ వర్తకులైన పోర్చుగీస్, డచ్, ఆంగ్లేయ, ఫ్రెంచి వారి రాక, విదేశీ వ్యాపారాన్ని బాగా పెంపొందించింది.

21.2 : ద్రవ్యం

మొగల్‌ల కాలంలో విశేష సంఖ్యలో నాణేలు వాడుకలో ఉన్నాయి. అయితే, మహమ్మద్‌బీన్ తుగ్లక్ కాలం నుండి భారతీయ ద్రవ్య వ్యవస్థ సంకుల స్థితిలో ఉంది. బాబర్, హుమయూన్‌లు ద్రవ్య విధానంలో ఏ రకమైన క్రమ పద్ధతిని ఏర్పాటు చేయలేదు. షేర్షా ద్రవ్య పద్ధతిలో తగినంత మార్పు తెచ్చాడు. అక్బర్ ద్రవ్య విధానంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు బహు ప్రశంసాత్మకమైనాయి.

మొగల్ రాజుల్లో మొదటి వాడైన బాబర్ (క్రీ.శ. 1526-30) పర్షియా నాణెమైన 'టుమన్' (Tuman) ను ప్రవేశపెట్టాడు. కాలక్రమంలో ఈ నాణెపు విలువ మారుతూ వచ్చిందని, అక్బర్

BRAOU

నామా ద్వారా విదితమౌతుంది. జహంగీర్ కాలంలో దీని విలువ రూ. 30లు కాగా, పద్దెనిమిదో శతాబ్దారంభంలో రూ. 24 కు తగ్గింది. ఇతర నాణేల్లో 'అష్రఫి', 'షహ్రాభి'లు ప్రముఖాలు. వివిధ రకాలైన విలువలు, బరువులు గల బంగారు నాణేలకు ఉపయోగించే పదం 'అష్రఫి'. అక్బర్ ప్రవేశపెట్టిన ఒక రూపాయికి, $2\frac{1}{2}$ 'షహ్రాభీలు' సమానం.

నాణేల విషయంలో షేర్షా (1540-45) కొత్త మార్పులను చేశాడు. 'దామ్' అనే నాణాన్ని వెండిలో, రాగిలో ప్రవేశపెట్టాడు. ఇతడు ప్రవేశపెట్టిన రాగి దామ్ (dam) నాణెం బరువు 330 ధాన్యం గింజలు. 40 దామ్‌లు కలిసి ఒక రూపాయి అవుతుంది. ప్రజలు దామ్ నాణేన్ని ఎక్కువగా ఉపయోగించారు. రాజ్యాదాయం సైతం ఈ నాణేల విలువలో గణించబడ్డది. దామ్ ఈ క్రింది భాగాల విలువల్లో ముద్రించబడ్డది.

అధేల (adhelah)	= $\frac{1}{2}$ దామ్
పావుల (paola)	= $\frac{1}{4}$ దామ్
దమ్‌రి (damri)	= $\frac{1}{8}$ దామ్
జిటాల్ (jital)	= $\frac{1}{25}$ దామ్

షేర్షా ప్రవేశపెట్టిన వెండి రూపాయి, అంతకు పూర్వం ఇల్‌టుట్‌మిష్ ప్రవేశపెట్టిన ఒక టంకాకు సమానం. ఈ నాణెం బరువు 180 ధాన్యం గింజలు. అందులో 175 గింజల బరువు మేలిమి వెండి కల్గిన ఈ నాణెం, ఇంగ్లీష్ తూర్పు ఇండియా వర్తక కంపెనీచే క్రీ.శ. 1835 వరకు ఆమోదించబడింది. షేర్షా మిశ్రమ లోహ నాణేలను నిషేధించాడు.

అక్బర్ కాలంలో (1556 - 1605) భూమి శిస్తు ధాన్య రూపంలో కాక, నగదు రూపంలో నిర్ణయించడమైంది. కనుక ఒక వైపు వస్తువుల ధరల పట్టీని తయారుచేయించడమేకాక, మరో వైపు నాణేలను కూడా అక్బర్ సంస్కరించాడు. ఇతని నాణేలు శుద్ధ లోహ మిశ్రమానికి, సరైన తూనికలు, కళాత్మకతకు ప్రతీకలు. అక్బర్ పాత నాణేల, కొత్త నాణేల విలువలను ప్రకటించాడు. వస్తు వినిమయానికి ద్రవ్యం అవసరం. కనుక, టంక శాలల సంఖ్యను పెంచాడు. ఢిల్లీ, బెంగాల్, లాహోర్, జౌన్‌పూర్, అహ్మదాబాద్, పాట్నా ఇత్యాది ముద్రణాలయాలు ప్రముఖమైనాయి. మొగల్ సామ్రాజ్య విస్తృతి పెరిగినాకొద్దీ, టంక శాలల సంఖ్య సైతం పెరిగింది. అయితే, దేశం మొత్తం లోని టంకశాలలు ముద్రించే నాణేల ప్రమాణాల్లో ఏక రూపతను పోషించడం, మొగల్‌లు సాధించిన ఘన విజయం. ఈ కాలంలో 26 రకాల బంగారు నాణేలు, 9 రకాల వెండి నాణేలు ప్రవేశపెట్ట బడ్డాయి. $172\frac{1}{2}$ గింజల బరువుగల వెండి రూపాయి, జలాలి అనే వెండి చతురస్ర నాణెం, రాగి దాం, గుండ్రని బంగారు మొహర్ (దీని విలువ తొమ్మిది రూపాయలు) నాణేలు ముఖ్యమైనాయి. రాగి దామ్‌నే 'పైసా' అని కూడా వ్యవహరించారు.

జహంగీర్ కాలం (1605-1627) నాటి నాణేల్లో, అతని భార్య నూర్జహాన్ పేరుతో వేయించిన బంగారు, వెండి నాణేలు ప్రధానమైనాయి. అవి: నూర్-షాహి, నూర్-సుల్తాని, కంకబ్-ఇ-కంకబ్-ఇ-తలి' (అదృష్టతార - Star of fortune), శుభతార (Star of auspiciousness). షాజహాన్ (1628-58) కాలంలో బంగారపు మొహర్‌తో పాటు, వెండి రూపాయి, $\frac{1}{8}$, $\frac{1}{10}$ వంతు విలువగల వెండి నాణేలు వాడుకలో ఉన్నాయి.

BRAOU

మోర్‌లాండ్ మొగల్ రూపాయి రెండు షిల్లింగ్‌లు, మూడు పెన్నీలతో సమానమని పేర్కొన్నాడు. భారతీయ నాణేల్లో వెండి, బంగారు లోహాల పాలు అధికమని ఇతర లోహ మిశ్రమ భాగం తక్కువని, సమకాలీన ఆధారాలు వెల్లడి చేస్తున్నాయి. అక్బర్ కాలంలో వెండి, బంగారం విలువలు 9.4:1 ఉండగా, జహంగీర్ కాలం నాటికి 12:1 అయింది. షాజహాన్ కాలంలో ఇది 14:1$\frac{3}{4}$ ఉండగా, ఔరంగజేబ్ కాలం నాటికి సుమారుగా 16 వెండి నాణేలు ఒక బంగారు నాణేనికి సమానమయ్యాయి. దీన్ని బట్టి, ఔరంగజేబ్ కాలం నాటికి బంగారానికి, వెండికి విలువల్లో భేదం క్రమంగా అధికమైందని తెలుస్తోంది. వెండికి విలువల్లో భేదం క్రమంగా అధికమైందని తెలుస్తోంది. ఈ మారక క్షీణత వల్ల, బంగారు నాణేల చెలామణి తగ్గింది. సాధారణంగా నాణేల బరువు మొగల్ చక్రవర్తుల కాలమంతా ఒకే రీతిగా ఉండగా, ఒక్క ఔరంగజేబ్ కాలంలో మాత్రం తగ్గించబడ్డది.

మొగల్‌ల యుగంలో చెలామణిలో ఉన్న విదేశీ ద్రవ్యం గూర్చి ఇక్కడ తెలుసుకోవడం ప్రయోజనాత్మకం. తన **'కమర్షియల్ పాలసీ ఆఫ్ ది మొగల్స్'** లో డి. పంత్, విదేశీ నాణేలను క్రింది విధంగా లెక్కించాడు.

నాణేల పేర్లు	లోహం	రూపాయిలో దాని విలువ
డచ్ గిల్డర్, లేదా ఫ్లోరిన్ (కాగితపు నోటు)	--	రూ. $\frac{5}{6}$
స్పానిష్ రియాల్	- వెండి	రూ. 2
పాత పగోడా	- బంగారం	రూ. 4. నుండి 5
కొత్త పగోడా	- బంగారం	రూ. 3 నుండి $3\frac{1}{2}$
పనమ్ (Panam)	--	మార్పు చెందేది (Variable) 3దామ్‌లు లేదా అంతకంటే ఎక్కువ
పౌండ్ స్టెర్లింగ్ (Pound Sterling)		రూ. 10

BRAOU

డచ్ వారి జమా ఖర్చుల పట్టికలన్నీ గిల్డర్‌లలో రాయబడ్డాయి. సాంప్రదాయికమైన రేట్ల ప్రకారం (conventional rates) స్థానిక కరెన్సీలు గిల్డర్‌లోకి మార్చబడ్డాయి. దక్షిణ భారతదేశం లోని గోల్కొండ, బీజాపూర్, ఇతర దూర దక్షిణ భారత రాజ్యాల్లోని, హోన్నులనే బంగారు నాణేలను ఐరోపావారు పగోడాలని పిల్చారు.

21.3 : బ్యాంకింగ్ సదుపాయం

మధ్య యుగ భారతదేశంలో ఏదో ఒక రూపంలో ప్రజలకు బ్యాంకింగ్ సదుపాయం అందుబాటులో ఉండేది. ప్రభుత్వ అనుమతితో నడిచే 'కోఠీలు' కొన్ని ఉండేవి. ఇవి ప్రజల నుండి మిగులు ధనాన్ని స్వీకరించి, దానిపై వడ్డీ నిచ్చేవి. ధనం అవసరమైన వారికి కోఠీలు అప్పరిచ్చేవి. ఆనాడు షరఫ్ (Sarat) అనే వడ్డీ వ్యాపారులు లేకుండా, గ్రామాలు ఉండేవి కావు. పెద్ద పెద్ద పట్టణాల్లో వర్తక కులాలకు చెందిన కొందరు వడ్డీ వ్యాపారాన్ని నిర్వహించారు. రాజు నిర్ణయించిన ప్రకారం పాత

నాణేల నంగీకరించి, వాటి విలువలో కొంత తగ్గించి (discount), మిగిలిన విలువకు తగినట్లు కొత్త నాణేల నిచ్చేవారు. నగదు చెల్లింపులు జరిగినప్పుడు, లేదా నగదును స్వీకరించినప్పుడు, బంగారు, వెండి కడ్డీలను నాణేలుగా ముద్రించేటప్పుడు, లేదా నాణేల పునర్ముద్రణలో ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వంటి వ్యాపార సంస్థలు, షరఫ్‌ల సేవలను తీసుకొన్నాయి. తమ వద్దకు వచ్చిన వ్యాపారస్తులకు, వీరు నాణేల శుద్ధతను పరీక్షించి, తెల్పేవారు. ఇట్లా చెప్పడంలో, తమ అశ్రద్ధ వల్ల ఆ వ్యాపారస్తులకు ఏ విధమైన నష్టం వాటిల్లినచో, వీరే దానికి బాధ్యత వహించేవారు. ఈ వర్గానికి (Saraf) చెందిన వ్యక్తులు దేశమంతటా, నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో వ్యాపించి, దేశం లోని వివధ ప్రాంతాల్లో అమలులో ఉన్న ద్రవ్య మారక రేటును నియంత్రించ గల్లారు. బంగారు, వెండి, రాగి మొదలైన వివిధ రకాల నాణేల సాపేక్ష మూల్యం (relative value), బంగారం ధరను బట్టి నిర్ణయించబడేది.

21.3.1 : హుండీలు, లేదా మారకపు హుండీలు

షరఫ్‌ల మరో ముఖ్యమైన పని, హుండీ (letters of authority - అధికార పత్రాలు) లను జారీ చేయడం. దీని వల్ల, ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి, పెద్ద మొత్తాల్లో ద్రవ్యాన్ని, ఎటువంటి ప్రమాదం లేకుండా పంపగల్గారు. వ్యక్తి తాను పంపవల్సిన డబ్బు మొత్తాన్ని షరఫ్‌ల వద్ద డిపాజిట్ చేస్తే, అతడు హుండీని తన ఏజెంట్ పేరుతో జారీ చేయగా, దాన్ని డిపాజిటర్ నిర్ణీత కాలంలో తాను తీసుకోవాలనుకొన్న ప్రాంతం నుండి, కొంత ఛార్జీలను చెల్లించి, పొందేవాడు. ఆంగ్లేయులు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి సొమ్మును పంపేటప్పుడు, ఈ పద్ధతినే బాగా అవలంబించారు. పదకొండో శతాబ్దంలో కూడా, ఈ హుండీల ప్రస్తావన ఆసాటి సాహిత్యంలో కనపడుతుంది. హుండీలకు చెల్లించే ఛార్జీలు నిర్ణయింపబడక, అవి ఒక స్థలం నుండి మరో స్థలానికి మారుతూ వచ్చాయి. ఢిల్లీ నుండి ఆగ్రాకు 1% (1651), బుర్హాన్‌పూర్ నుండి అహ్మదాబాద్‌కు $2\frac{1}{2}$ % (1616) , ఢట్ట నుండి అహ్మదాబాద్‌కు 1% (1635) ఛార్జీ రేట్లున్నాయి. ప్రభుత్వోద్యోగులు కూడా ఈ పద్ధతిని ఉపయోగించుకొని, లక్షల కొలది డబ్బును ఇతర ప్రాంతాలకు పంపేవారు. బీహార్ గవర్నర్ ముకర్రబ్ ఖాన్ (Muqarrab Khan) మూడు లక్షల రూపాయలను పాట్నా షరఫ్ వద్ద జమ చేసి, ఆగ్రాలో ఆ సొమ్మును తీసుకుంటానని తెల్పాడట.

21.3.2 : ఋణ సౌకర్యం - భీమా పద్ధతి

వడ్డీ వ్యాపారులు ప్రజలకు అప్పలిచ్చేవారు. వీరి నుండి వర్తకులు స్వల్పకాలిక ఋణాలను పొందేవారు. వీరి వడ్డీరేటు 5% నుండి 11% వరకు ఉండేది. కొని సందర్భాల్లో రైతులు తమ సాగు భూమిని తాకట్టుపెట్టి, అప్పలు తీసుకొన్నారు. ఈ రకమైన బదుళ్లపై వడ్డీ శాతం అధికంగా ఉండేది. క్రూర మృగాల వల్లకానీ, దొంగల వల్ల, ఇతర కారణాల వల్ల పంట నష్టమై, అప్పదారుడు పతనమైనపుడు, అసలు సొమ్మును కూడా వడ్డీ వ్యాపారస్థుడు కోల్పోవాల్సొస్తుంది. కనుక, వడ్డీ రేటు న్యాయసమ్మతంగా భావించబడ్డది.

మధ్యయుగ భారతదేశంలో భీమా పద్ధతి నెలకొన్నది. భూమార్గం ద్వారా కానీ, నౌకల ద్వారా కానీ, వేరే ప్రాంతాలకు సరుకులను పంపేటప్పుడు అపాయం కల్గిన ఎడల, వాని వెలను పొందే పద్ధతి ఇది. భీమా పద్ధతిలో రెండు రకాలున్నాయి: 1. భీమా చేసిన వాడు (Insurer) కేవలం వస్తువులను గమ్యస్థలానికి సురక్షితంగా చేర్చడం; 2. సరకులను పంపేటప్పుడు, అవి పోయినా, నష్టమైనా వాటి వెలను చెల్లించడం. ఈ విధంగా మధ్య యుగం లోనే నేటి ఆధునిక బ్యాంకింగ్ పద్ధతికి పునాదులు

BRAOU

వేయబడ్డాయి. ఆనాటి షరాఫ్‌లు మూడు విధాలైన పనులను నిర్వహించారు. ప్రథమంగా, వర్తకులకు స్వల్పకాలిక ఋణ సదుపాయాన్నందించారు. ద్వితీయంగా, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి సొమ్మును పంపేవారు. చివరగా, నేడు బహుళ వ్యాప్తిలో ఉన్న భీమా పద్ధతి ఆనాడు అభివృద్ధి చెందటానికి దోహదపడ్డారు.

21.4 : తూకాలు, కొలతలు, ధరలు

క్రయ విక్రయాల కోసం వస్తువులను తూచేవారు. రట్టి, సుర్కి, మాష, తుల, శేరు, మణుగు అని బరువులను విభజించారు. మణుగుకు (maund) శేర్లు నలభై. ఒక శేరు 80 తులాలకు సమానం. ఒక శేరులో 4 పావులు (paos) ఉండేవి.

ఉత్తర భారతదేశంలో భూమి విస్తీర్ణాన్ని కొలవటానికి, గజ్ (gaz) అనే కొలత బద్ద వాడుకలో ఉండేది. అక్బర్ పూర్వం ఉపయోగించే భూమి కొలత పరికరాలను తీసివేసి, సుమారు 33 అంగుళాల నిడివిగల 'ఇల్లాహి గజ్' ను ప్రమాణమైన కొలతగా తీసుకొని, కొలత బద్దను ప్రమాణీకరించాడు. వాతావరణం లోని తేమకు కుంచించుకొని పోయే తాడుకు బదులు, ఇనుప రింగులు గల 'జరీబ్' అనే వెదురు కర్రను ప్రవేశపెట్టాడు. 'ఇల్లాహిగజ్' సార్వత్రికమైనది కాదు. ఇది కేవలం ఉత్తర భారతదేశం లోనే వాడుకలో ఉండేది.

పశ్చిమ తీరాన ఉన్న పోర్చుగీస్ వారు, మార్కెట్లలో అమలులో ఉన్న ఏ గజానికైనా, కొవడో (Covado) అనే పదాన్ని వాడారు. ఇది వారు తమ మూరకు ఉపయోగించే పదం. ఆంగ్లేయులు ఉపయోగించిన కొవడ్ (Covad), కొవెట్ (Covett) మొదలైనవి, కొవడో పదానికి భ్రష్ట రూపాలు. గుజరాత్‌లో బట్టల తానుల వ్యాపారంలో కోవడ్‌ను సుమారుగా $\frac{3}{4}$ గజానికి (yard) సమానంగా తీసుకోవచ్చు. సింధ్ ప్రాంతంలో 17 స్థానిక కోవడ్‌లు $20\frac{3}{4}$ గుజరాతీ కోవడ్‌లకు సమానం.

తూర్పు తీరంలో భారతీయ మూరను ఆంగ్లేయులు 'హస్త' (hasta) అని, డచ్ వారు 'అస్త' (asta)గా వర్ణించడమైంది. ఇది సుమారుగా అర్ధ గజం, లేదా అంతకంటే ఎక్కువగా తీసుకోబడ్డది. ఆచరణలో ఈ కొలతల ప్రాముఖ్యత క్రింది విధంగా ఉంది.

తూర్పు తీరంలో	- హస్త (లేద కొవడ్)	- రమారమి 18 అంగుళాలు
గుజరాత్‌లో	- కొవడ్	- సుమారుగా 27 అంగుళాలు
సింధ్‌లో	- కొవడ్ (ఇల్లాహిగజ్)	- రమారమి 32 అంగుళాలు
ఉత్తర భారతంలో	- ఇల్లాహిగజ్ (లేదా, కోవడ్)	- సుమారు 32 అంగుళాలు
ఉత్తర భారతంలో	- జహంగీరి గజ్ (లేదా, కొవడ్)	- రమారమి 40 అంగుళాలు

వర్తకపు సరుకును బస్తాలు (bales), మూటల్లో (packages) కొలిచేవారు. వీటి బరువులను కొలిచేటప్పుడు, కొన్ని సార్లు కేవలం సరుకు నికరపు బరువును కొలవగా, మరి కొన్ని సార్లు మూటలు కట్టే వస్తువుల బరువుతో సహా తూకం వేసేవారు. సాధారణంగా ఈ విషయాన్ని ఊహించి తెలుసుకోవాల్సుంటుంది.

BRAOU

వస్తువు	స్థానం	బస్తా పరిమాణం	సరకును తీసుకొని పోవు సాధనం	ఆధారం
నీలిమందు	ఆగ్రా	220 పౌన్లు నికరం	ఒంటె	ఇంగ్లీష్ రికార్డ్‌లు
"	"	230-240 పౌన్లు	"	డచ్ రికార్డ్‌లు
"	గుజరాత్	148 పౌన్లు నికరం	పేర్కొనబడలేదు	ఇంగ్లీష్ రికార్డ్‌లు
"	"	145-155 పౌన్లు	"	డచ్ రికార్డ్‌లు
పంచదార	"	296 పౌన్లు	"	"
సురేకారం	"	295 పౌన్లు	"	"
పట్టు	బెంగాల్	143 పౌన్లు	"	"
నూలు దారం	కోరమాండల్	165 పౌన్లు	"	"
"	సూరత్	188 పౌన్లు	"	"
బట్టల తాన్లు	ఆగ్రా	110 తానుల కాలికోలు	దున్నపోతు	"
"	గుజరాత్	100 తానుల బఫ్‌టాలు [baftas]	పేర్కొనబడలేదు	"
"	"	200 తానుల బైరామీలు (6 గజాలు)	"	"
"	తూర్పు తీరం	25 తానుల పొడుగాటి వస్త్రాలు (36 గజాలు)	"	"

మూలం : W.H. Moreland, **From Akbar to Aurangzeb**, P. 340

BRAOU

ఒక బస్తా పరిమాణం అన్నది అనుకూలతపై ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. నదుల మీద రవాణా అయ్యే సరకుల మూటల బరువు మోయటానికి వీలుగా ఉండేట్లుగా పరిమితం చేయబడ్డాయి. సాధారణంగా ఈ బస్తాల బరువు 300 పౌన్ల కన్నా మించేది కాదు. అతి స్థూలమైన నూలు (yarn) వంటి వస్తువుల బస్తా బరువులు, దీని కన్నా తక్కువగా ఉండేవి. భూమి మీద రవాణా అయ్యే సరకుల మూటలు ఎద్దుల, ఒంటెల వీపులపై వేయటానికి అనుకూలంగా ఉండేట్లు కట్టబడేవి. ఆగ్రా నుండి తరచుగా ఒంటెలపై తీసుకొని పోయే నీలిమందు బరువు 500 పౌన్లుండేది. పై పట్టికలో ఇవ్వబడ్డ బరువులు సుమారు అర్ధ ఒంటెల (half-camel) బరువులు.

మొగల్‌ల కాలంలో దేశంలో పంటలు సమృద్ధిగా పండి, వస్తువుల ధరలు తక్కువగా ఉన్నాయి. అబ్ ల్ ఫజల్ రచించిన **ఐన్ అక్బరీ**లో వివిధ వస్తువుల ధరలు చక్కగా వివరించబడ్డాయి. క్రీ.శ. 1637-1638 కాలం నాటి నెలసరి ధరలను డచ్ కంపెనీ వారు రికార్డ్ చేసి పెట్టారు.

థామస్ కొర్‌యట్ (Thomas Coryat, 1612-17) తన అల్లెప్పో (Alleppo) నుండి ఆగ్రా వరకు చేసిన పది మాసాల ప్రయాణ కాలంలో, కేవలం 3 పౌండ్లు మాత్రమే ఖర్చు పెట్టాడట. అతడు తన తల్లికి రాసిన జాబులో, తన వద్ద ఇంకా 12 పౌండ్లు మాత్రమే ఉన్నాయని, అవి

మూడు సంవత్సరాల ఖర్చుకు సరిపోతాయని వేర్కొన్న దాన్ని బట్టి చూస్తే, ఆనాడు ధరలు చౌకగా ఉన్నాయనే విషయం విదితమౌతుంది. బెంగాల్ విపణుల్లో లభించే విశేషమైన తినుబండారాలు, గృహోపకర వస్తువులు, ఇతర వస్తువులను గాంచిన మాన్‌రిక్ (Manrique) ఆశ్చర్యచకితుడయ్యాడు.

'ఐనీ-అక్బరీ'లో వేర్కొన్న ధరలను, ఆ తర్వాత కాలంలో అమలులో ఉన్న ధరలతో పోల్చొచ్చు. గోధుమలు 1600 లో ఒక రూపాయికి 92 శేర్లు; 1650లో 107 శేర్లు; 1729లో బెంగాల్‌లో 131 శేర్లు; జొన్నలు 1600 లో రూపాయికి 109 శేర్లు; 1650లో 128 శేర్లు; 1729లో 171 శేర్లు (బెంగాల్‌లో). మేలిమి రకమైన సుఖ్‌దస్ (Sukhdas) అనే బియ్యం 1600 లో రూపాయికి 11 శేర్లు. పేద ప్రజలు వాడే దొడ్డు బియ్యం ధర 1600 లో ఒక రూపాయికి 54 శేర్లు; 1650 లో 64 శేర్లు; 1729 లో బెంగాల్ లో 153 శేర్లు; నెయ్యి ఒక రూపాయికి 1600 లో 10.3 శేర్లు; 1661 లో 7 నుండి 8.75 శేర్లు; 1729 లో 9.6 శేర్లు. 13.5 శేర్ల నూనె వెల 1600 లో ఒక రూపాయి; పంచదార ఒక రూపాయికి 1600 లో 19.3, 1661 లో 14 శేర్లు అమ్మబడింది. 1600 లో 67 శేర్ల ఉప్ప ధర ఒక రూపాయి; ఇదే సంవత్సరంలో ఒక రూపాయికి 44 శేర్ల పాలు అమ్మబడ్డాయి. ఒక రూపాయికి 183 శేర్ల ఉల్లిగడ్డలు విక్రయించబడ్డాయి.

కోరమాండల్ తీరం లోని ధరలు క్రింది విధంగా ఉన్నాయి:

గోధుమలు	- ఒక రూపాయికి	21.5 నుండి 27.5 శేర్లు
బియ్యం	- "	57 నుండి 86 శేర్లు
పరిశుద్ధమైన పంచదార (refined sugar)	- "	6.5 శేర్లు
గ్రుడ్లు	-	3.2 అణాలకు 80 గ్రుడ్లు
కోళ్లు	-	ఒక రూపాయికి 20 నుండి 23
ఒక పంది	-	13 నుండి 14.5 అణాలు
ఒక ఆవు	-	7.5 అణాలు

మూలం : Chopra, Puri & Das., **A Social, Cultural and Economic History of India, Vol. II., Medieval India,** p. 138

దక్కన్‌లో గోల్కొండ కుతుబ్‌షాహీల రాజ్యంలో వివిధ వస్తువుల ధరలు 1600 సంవత్సరంలో క్రింది విధంగా ఉన్నాయి:

ఒక రూపాయికి బియ్యం	-	40 నుండి 60 శేర్లు
ఒక రూపాయికి శ్రేష్ఠమైన గోధుమలు	-	20 శేర్లు
ఒక రూపాయికి ఉత్తమ రకం బియ్యం	-	$\frac{1}{2}$ మణుగు (మాండ్)
ఒక ఎద్దు	-	రూ. $4\frac{1}{2}$ నుండి రూ. 5
ఒక మేక	-	5 నుండి 10 అణాలు

మూలం : Chopra, Puri & Das., **A Social, Cultural and Economic History of India, Vol. II., Medieval India,** p. 136

BRAOU

రాకపోక సౌకర్యాల పద్ధతుల్లోని ఇబ్బందుల వల్ల, ఆహార ధాన్యాల, ఇతర వ్యావసాయిక ఉత్పత్తుల్లో జరిగే వ్యాపారం పరిమితమై, ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి ధరల్లో అధిక వ్యత్యాస ముండేది. ఉదాహరణకు, ఉత్తర భారతదేశం లోని వివిధ ప్రాంతాల్లో కన్నా, బెంగాల్‌తో ఆహార ధాన్యాలు చాల చౌక. గుజరాత్, ఇతర ప్రాంతాలతో పోల్చినప్పుడు, ఉత్తర భారతదేశం లోని ధరలు చాల తక్కువ.

21.5 : వేతనాలు

మొగలాయిల కాలంలో వివిధ తరగతుల పనివాళ్ల వేతనాల గూర్చిన సమాచారం పుష్కలంగా లభిస్తూంది. అబుల్ ఫజల్ రచనలు, సమకాలీన ఆధారాలు, విదేశీ యాత్రికుల రచనలు, ఆ కాలం నాటి వేతనాల గూర్చి తెలుసుకోవటానికి ఎంతో దోహదపడుతున్నాయి 'ఐని-అక్బరీ' ప్రకారం పనివాళ్లైన సున్నపు పనివారి (gilkars) వేతనం, ప్రతి రోజుకు 5 నుండి 7 దామ్‌లు; రాతి పని వాళ్లకు 6 దామ్‌లు ; రాళ్ల గని లోని (quarries) పనివాళ్లకు ఒక మణుగు రాళ్లు కొట్టినందుకు 22 జిటాల్‌లు; కిటికీ తడిక అల్లిక పనివారికి (lattice worker) ప్రతి చదరపు గజానికి 16 నుండి 24 దామ్‌లు; నీళ్లు మోసే పనివారికి 2 నుండి 3 దామ్‌లు; సాధారణ కూలీలకు ప్రతి దినం 2 లేక 3 దామ్‌ల వేతనం. బానిసల వేతనం రేటు ఒక దామ్. అక్బర్ కాలంలో రూపాయికి 40 దామ్‌లు. జహంగీర్ మరణం నాటికి 30 దామ్‌లైంది.

అబుల్‌ఫజల్ మనకు అందించిన సుదీర్ఘమైన వేతనాల పట్టిక, కేవలం ఆగ్రా ప్రాంతాలకే సంబంధించిందా, లేక దేశమంతటికీ చెందిందా, అనే విషయాన్ని సూచించదు. వివిధ వేతనాలను సరిపోల్చటానికి ఐరోపీయ ఫ్యాక్టరీల్లో రకరకాల పనివాళ్లకిచ్చిన నెల సరి జీతాలపై ఆధారపడాల్సుంది. ఈ సందర్భంలో మోర్‌లాండ్ ఒక ఇబ్బందిని తెలియపర్చాడు. అదేమంటే, కొన్ని సందర్భాల్లో నెలకు 30 నుండి 40 రోజులు లెక్కకట్టేవారట. ఏది ఏమైనప్పటికీ, 1637 లో డచ్‌వారు సాధారణ పనివాళ్లకు ఒక నెలకు రూ. 3 నుండి రూ. 5 వరకు, లేదా ప్రతి రోజుకు 6 నుండి 8 పైసల వేతనాలను చెల్లించారు. ఇంగ్లీష్ ఫ్యాక్టరీల రికార్డ్‌ల ప్రకారం, వార్తాహరునికి ప్రతి రోజు ఖర్చులకు ఇచ్చే సొమ్ము 3 పైసలని తెలుస్తూంది. మచిలీపట్టణంలో వేతనాలు చాల తక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. అక్బర్ రాజస్థానం లోని పనివారు ప్రతి దినం 3 నుండి $4\frac{1}{2}$ పైసలు వేతనంగా పొందగా, మచిలీపట్టణపు ఫ్యాక్టరీ పనివారికి నెలకు రూ. 2 మాత్రమే.

అక్బర్ కాలంలో నేర్పరులైన పనివాళ్లు ప్రతి దినం 9 నుండి 10 పైసలు వేతనంగా పొందారు. ఆగ్రా లోని డచ్ రికార్డ్‌ల్లో (1637) నేర్పరులైన పనివాళ్ల ప్రతి రోజు వేతనం 12 నుండి 13 పైసలని రాయబడ్డది. అక్బర్ తరవాతి కాలంలో, ముఖ్యంగా జహంగీర్ కాలం నుండి వేతనాలు ఉన్నత స్థాయిని అందుకొన్నట్లు గోచరిస్తూంది. ఈ విషయాన్ని, ఈ క్రింది పట్టిక తెలుపుతూంది.

సూరత్ నౌకర్ల నెలసరి వేతనాలు

సంవత్సరం	వేతనాలు [నెలకు రూపాయల్లో]	సూచిక
1616	2.40	100
1623	3.00	125
1690-3	4.00	166

మూలం : Tapan Raychaudhuri and Irfan Habib (ed), **The Cambridge Economic History of India Vol. I.**, p. 379

BRAOU

పై పట్టికను పరిశీలించినట్లైతే, వేతనాలలో పెరుగుదల ఉన్నదన్న విషయం స్పష్టమౌతుంది.

సైనికుల్లో తురానీ, పర్షియన్ శాఖల వారికి ఎక్కువ వేతనం రూ. 25 ఉండగా, హిందుస్థానీ వారికి రూ. 20 నిర్ణయించబడింది. తుపాకీ కాల్చే సైనికునికి 110 నుండి 250 దామ్‌లు; బరువులు మోసే కూలీవాళ్లకు 110 నుండి 200 దామ్‌లు; పల్లకీ మోసే వానికి 120 నుండి 160 దామ్‌లు వేతనాలుగా ఉన్నాయి. పైన పేర్కొన్న అంశాలను బట్టి, నిమ్న తరగతికి చెందిన పనివాడు సైతం, నెలకు సగటున రూ. 2 కన్నా తక్కువ పొందలేదని తెలుస్తూంది.

21.6 : స్వదేశీ వర్తకం

మొగలుల కాలంలో దేశీయ వర్తకం విస్తారంగా సాగింది. వివిధ ప్రాంతాల మధ్య వర్తకం, ముఖ్యంగా ఆహార ధాన్యాలు, వస్త్రాలు, ఇతర వస్తువులలో గణనీయంగా కొనసాగింది. ఈ వ్యాపారం చాల వరకు తీర ప్రాంతాల్లో విశేషంగా సాగింది. నదీ మార్గాలపై రవాణా ఖర్చులు స్వల్పంగా ఉండటం వల్ల, దేశీయ వాణిజ్యం ఎక్కువగా పడవల్లో జరిగింది. భూమార్గాల ద్వారా జరిగిన స్వదేశీ వ్యాపారంలో, ఆగ్రా, బుర్హాన్‌పూర్‌లు గొప్ప వాణిజ్య స్థలాలు.

ఆనాడు ప్రతి గ్రామానికి చిన్న విపణి ఉండేది. పట్టణాల్లో, నగరాల్లో పెద్ద పెద్ద మార్కెట్లు న్నాయి. చిల్లర వస్తువులను వీధుల్లో తిరుగుతూ అమ్ముకొనే దేశ సంచార వర్తకులు, ఆకాలంలో సాధారణంగా ఉండి, వినియోగదారుల అవసరాలను తీర్చేవారు.

దేశంలో వ్యావసాయిక, వ్యావసాయేతర వస్తువుల ఉత్పత్తి పెరుగుదల, స్వదేశీ, విదేశీ వాణిజ్యాన్ని వర్ధిల్లింపజేసింది. బెంగాల్ ఎగుమతి చేసే ముడిసరుకులు, తయారైన వస్తువులు, దాని దిగుమతుల కన్నా చాల అధికం. కోరమాండల్ తీరం అక్కడ తయారైన వస్తువులు, దిగుమతైన విలాస వస్తువులతో పశ్చిమ తీరం, గుజరాత్ ప్రాంతాలతో విరివిగా వర్తకాన్ని జరిపింది. దీని వర్తకపు సరకు బుర్హాన్ పూర్ ద్వారా, ఉత్తర భారతదేశానికి పంపబడేది. దేశీయ వాణిజ్యాన్ని స్వదేశీ వర్తక కులాలు చేపట్టాయి. కొన్ని సందర్భాల్లో రైతులు సైతం, స్థానిక, లేక పట్టణ విపణులకు, తమ ఉత్పత్తుల నందజేసి, వర్తకులుగా వ్యవహరించారు.

21.6.1 : వర్తక కులాలు

ఈ కాలంలో వర్తకులు నానావిధాలైన జాతులకు చెందినవారు. దేశీయ వాణిజ్యాన్ని దేశం లోని వర్తక కులాలైన వైశ్యులు, సెట్టీలు, గుజరాతీలు, బంజారాలు, బనియాలు, కేరళీయులు, మహాజన్‌లు, శ్రేష్టిలు నిర్వహిస్తే, విదేశీ వ్యాపారాన్ని అరబ్బులు, పోర్చుగీస్‌లు, డచ్‌వారు, ఆంగ్లేయులు, ఫ్రెంచ్‌వారు, ఆదిగా గల విదేశీయుల అధీనంలో ఉండేది. వర్తకుల విధుల్లో, సంపదలో వైజాత్యం కనిపిస్తుంది. బంజారాలు ఆహార పదార్థాలను ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి 20,000 ఎద్దులపై రవాణా చేసేవారు. దీన్ని బట్టి, చిల్లర వస్తువుల వర్తకం పెద్ద పరిమాణాల్లో నిర్వహించబడేదని, ప్రస్ఫుటమౌతుంది. బంజారాలు నాల్గు తెగలుగా విభాజితమై, ధాన్యం, బియ్యం, పప్పులు, ఉప్పుతో, వ్యాపారాన్ని సల్పేవారు. వీరు తమ ఎద్దులను పచ్చిక బయళ్లలో మేపుకుంటూ, దండులుగా జీవించేవారు. వీటినే తండా (tandas) లంటారు.

BRAOU

ప్రతి వాణిజ్య ప్రదేశంలో అధిక ధనవంతులైన వర్తకులున్నప్పటికీ, పెద్ద రేవు పట్టణాల్లో గల వర్తకులు మాత్రమే, సంపదలో, అధికారంలో ఐరోపా వర్తక రాజకుమారులతో పోల్చదగ్గవారు. సూరత్ వర్తకుడైన వీర్జీవోర (Virji Vora), ఆకాలంలో అందరికన్నా అత్యంత ఐశ్వర్యవంతుడైన వర్తకుడు. ఈ ప్రాంతానికి చెందిన అబ్దుల్ గఫర్, అహ్మద్ చెల్లబీ అనే వర్తకులు, గోల్కొండకు చెందిన మీర్‌జుమ్లా, దక్షిణ కోరమాండల్ ప్రాంతానికి చెందిన మలే చెట్టి (Malay Chetti), కాసి వీరన్న, నుంక రామచెట్టి మొదలైనవారు, ఆనాటి విస్తృత వాణిజ్య సామ్రాజ్యానికి యజమానులు. వీరి వ్యాపార కార్యకలాపాలు బహు కాలంగా వాడుకలో ఉన్న మార్కెట్లకు విస్తరిల్లాయి. ఈ వర్తకుల్లో కొందరికి పెద్ద పెద్ద నౌకలున్నాయి. ఐరోపా కంపెనీలు దిగుమతి చేసే ఓడల్లోని సరకు మొత్తాన్ని సులభంగా కొనగల శక్తి వీరికుండేది. కొన్ని రకాల వస్తువుల మీద వర్జీవోర, కాసి వీరన్న గుత్తాధిపత్యాన్ని చెలాయించారు. దక్కన్ వర్తకమంతా చాల వరకు గుజరాతీలు, మలబారీల చేతుల్లో ఉండేది.

మొగల్ యుగంలో ఐరోపా వాసులు విదేశీ వర్తకాన్ని అభివృద్ధిపర్చారు. మొగల్ సామ్రాజ్య స్థాపనకు, ఐరోపా స్థావరాల ఏర్పాటుకు మధ్య, ఎక్కువ తేడా లేదు. వాస్కోడగామా క్రీ.శ. 1498 లో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తర్వాత, సమారు ఒక శతాబ్దం (1500-1600) వరకు, పోర్చుగీస్‌వారు భారతదేశ వ్యాపారంపై గుత్తాధిపత్యాన్ని పొందారు. వీరి ప్రధాన స్థావరాలు గోవా, పులికాట్, కాసింబజార్, పాట్నా, బాలసోర్, నాగపట్నం, మలక్కా, ఆర్మజ్‌లలో ఉన్నాయి. అంతకు పూర్వం వ్యాపారంలో ప్రముఖ పాత్ర వహించిన అరబ్బుల ప్రాబల్యం, పోర్చుగీస్ వారి రాకతో సన్నగిల్లింది. క్రీ.శ. 1603లో డచ్‌వారు తూర్పు దేశాల వ్యాపార రంగంలోకి దిగారు. వీరు భారతదేశ వ్యాపారాన్ని కేవలం సుగంధ ద్రవ్యాల కోసం మాత్రమే చేయడం పల్ల, భారతీయ వర్తకం పట్ల ఆసక్తిని కోల్పోయారు. క్రీ.శ. 1601లో ఆంగ్లేయులు సరకులతో నిండిన ఐదు నౌకల్లో తమ మొదటి సముద్ర యానాన్ని ప్రారంభించారు. వారు ఫ్యాక్టరీలను 1611 లో మచిలీపట్నంలో, 1612-15 మధ్య కాలంలో సూరత్‌లో నెలకొల్పారు. త్వరలోనే ఫ్రెంచ్‌వారు పాండిచేరి, నాగపట్నం, మచిలీపట్నం కేంద్రాలుగా, వర్తకపు ఆధిపత్య పోటీలో పాల్గొన్నారు.

BRAOU

21.6.2 : దళారులు

మధ్య యుగంలో వర్తకుల, దళారుల మధ్య గల భేదం అంత స్పష్టంగా లేదు. కంపెనీ దళారులు (dalal) తరచుగా స్వతంత్ర వ్యాపారాన్ని కొనసాగించారు. అయితే, దళారులకు ప్రత్యేకమైన విధులున్నాయి. ఒక్కొక్క రకమైన వస్తువులకు వేర్వేరుగా దళారులున్నారు. వీరు వస్తువులను అమ్మిన వారికి సొమ్ము చెల్లించి, కొన్న వారి నుండి ఆ సొమ్మును తీసుకొని, వస్తువుల రకాన్ని బట్టి 1% నుండి 2% వరకు కమీషన్ తీసుకొనేవారు. కొన్ని ప్రత్యేకమైన వ్యాపారాల్లో, బెంగాల్ లోని వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వంచే నియమితులైన దళారుల ప్రస్తావనలు కనిపిస్తాయి. పాట్నా, ఆగ్రా, ఢక్కా పట్టణాల్లో, వీరు సంపన్నులుగా వర్ధిల్లారు.

21.6.3 : వ్యాపార వస్తువులు - ముఖ్య వర్తక కేంద్రాలు

ఆహార ధాన్యాలు, పప్పులు, పంచదార, నూలు వస్త్రాలు, ఉన్ని వస్త్రాలు, గుర్రాలు, ముడి పట్టు, సుగంధ ద్రవ్యాలు, నీలిమందు, విలాస వస్తువులు, మందులు, ఒంటెలు, బంగారం, వెండి, గాజు సామాన్లు, ఇత్యాదివి వ్యాపార వస్తువులు. బెంగాల్, బుర్హాన్‌పూర్, గుజరాత్, సూరత్, మాళ్వా, అజ్మీర్ మొదలైనవి, ఆనాటి ప్రధాన వ్యాపార కేంద్రాలు.

దేశీయ వర్తకం వివిధ ప్రాంతాల మధ్య విస్తారంగా సాగింది. ఆహార ధాన్యాల కొరత గల ప్రాంతాలకు, బెంగాల్ పెన్నిధి వంటిది. బెంగాల్ నుండి బియ్యం పాట్నా ద్వారా ఆగ్రాకు, తూర్పు తీరం, కేరళ, పశ్చిమ తీరపు రేవు పట్టణాలకు పంపబడేవి. బెంగాల్ నుండి పంచదార గుజరాత్‌కు, గోధుమలు దక్షిణ భారతదేశానికి, ఎగుమతి చేయబడేవి. ఢిల్లీ మార్కెట్లకు వివిధ రకాలైన మేలిమి బియ్యం, మామిడి పండ్లు, బెంగాల్, గోల్కొండ, గోవాల నుండి వచ్చేవి. బెంగాల్ పంచదార ఎగుమతికి గొప్ప వాణిజ్య కేంద్రం. రాజపుత్ర స్థానం నుండి ఎగుమతయ్యే ఉప్పు, బెంగాల్ ముఖ్య దిగుమతి వస్తువు.

17వ శతాబ్దంలో వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు, ఆగ్రా అతి ప్రముఖమైన మార్కెట్. ఇది పంచదార, ముడి పట్టును బెంగాల్, పాట్నా నుండి పెద్ద మొత్తాల్లో దిగుమతి చేసుకొనేది. ఆగ్రా పరిసర ప్రాంతాల్లో పండించబడ్డ గోధుమలు, దేశం లోని అనేక ప్రాంతాలకు, విదేశాలకు ఎగుమతయ్యేవి. శ్రేష్ఠమైన నీలిమందుకు ఆగ్రా వాసికెక్కింది.

లాహోర్, ముల్తాన్‌లు ప్రసిద్ధి కెక్కిన వర్తక కేంద్రాలు. తివాసీల వర్తకానికి లాహోర్ పేరు మోసింది. మురాదాబాద్, సర్‌హింద్ ప్రాంతాల నుండి లాహోర్‌కు గోధుమలు, ఉత్తమ రకపు బియ్యం, ఎగుమతయ్యేవి. ముల్తాన్ పంచదార, నల్లమందు, గంధకం, నూలు వస్త్రాల వర్తకానికి కీర్తి కెక్కింది. అతి మేలు రకపు ఒంటెలు ముల్తాన్ లోనే లభించేవి.

కాశ్మీర్ ఉన్ని బట్టల వ్యాపారానికి గొప్ప కేంద్రం. ఇది గుజరాత్, లడక్ నుండి ఉప్పును, బుర్హాన్‌పూర్ నుండి బియ్యాన్ని, ఇతర ప్రాంతాల నుండి గాజు సామాను, బంగారం, వెండి, విలాస వస్తువులను దిగుమతి చేసుకొనేది.

బహు కాలం నుండి గుజరాత్ ప్రధానమైన వర్తక కేంద్రం. ఇక్కడ జరిగిన గణనీయమైన వస్త్రోత్పత్తి ఆగ్రాకు, అన్య దేశాలకు ఎగుమతయ్యేది. మలబార్ నుండి బియ్యం గుజరాత్‌కు ఎగుమతి చేయబడేది. కేరళ మిరియాల వర్తకానికి ప్రసిద్ధి వహించిన కేంద్రం. ఈ విధంగా మొగల్‌ల కాలంలో వివిధ వ్యాపార కేంద్రాల మధ్య, వస్తువుల వినిమయం ఉధృతంగా సాగింది.

BRAOU

21.6.4 : మార్గాలు - రవాణా సౌకర్యాలు

మధ్య యుగ భారతదేశంలో జరిగిన వర్తక వ్యాపారాలు, అపుడు జరిగిన యుద్ధాలు, ఆనాటి మార్గాల వాడుకను తెలియజేస్తాయి. వివిధ మార్గాల ద్వారా స్వదేశీ వర్తకం కొనసాగింది. ఇందులో ముఖ్యంగా రెండు రకాలున్నాయి. అవి: 1. రహదారులు; 2. నదులు. షేర్షా అనేక పెద్ద మార్గాలను వేయించి, వివిధ ప్రాంతాలను కలిపాడు. అవి: 1. 1500 క్రోసులున్న బెంగాల్-లాహోర్ రోడ్డు; 2. ఆగ్రా-బుర్హాన్‌పూర్ రోడ్డు; 3. ఆగ్రా-జోధ్‌పూర్ - చితోడ్ రోడ్డు; 4) లాహోర్ - ముల్తాన్ రోడ్డు ముఖ్యమైనవి. హిందూ, ముస్లింలకు వేర్వేరు సరైలు (Sarai), ప్రతీ నాలుగు మైళ్లకు నెలకొల్పబడ్డాయి. వర్తకులకు ఇవి అతిథి గృహాలుగా ఉన్నాయి. ప్రార్థనల కోసం వీటిలో ఒక మసీదు, ఒక దేవాలయాన్ని కట్టించాడు. షేర్షా వర్తకులకు కల్పించిన సదుపాయాల్లో రక్షణ పేర్కొదగ్గది. గ్రామాల్లో జరిగే దొంగతనాలకు గ్రామ పెద్దలదే బాధ్యత. నియమిత కాలంలో గ్రామ పెద్దలు నేరస్తులను పట్టుకోకపోతే, వారు శిక్షింపబడేవారు. ఇటువంటి కట్టుదిట్టమైన పద్ధతి వల్ల, వర్తకులకు రక్షణ కల్పించబడ్డది. ఫెరిస్టా ఈ విధానాన్ని కొనియాడుతూ, ప్రయాణీకులు, వర్తకులు, తమ ధనాన్ని దారిలోనే ఉంచి, దొంగతనం భయం లేక నిద్రించేవారని పేర్కొన్నాడు.

ప్రమాదకరమైన రహదారుల్లో రాజపుటానా భటులు వర్తక సమూహాలకు మార్గదర్శకత్వం వహించి, వారికి రక్షణ నందించి, తమ సేవలకు ప్రతిఫలంగా కొంత డబ్బును వెలగా పుచ్చుకొనేవారు.

అక్బర్ కాలంలో అనేక ప్రముఖ పట్టణాలను కలుపుతూ, రహదారులు నిర్మించబడ్డాయి. అందులో ముఖ్యమైనవి క్రింద పేర్కొబడ్డాయి:

1. సూరత్ నుండి చైనా వరకు గల మార్గం. ఇది ఆగ్రా, గ్వాలియర్, ఢిల్లీ, లాహోర్, కాబూల్ మీదుగా చైనా చేరుతుంది.

2. సూరత్ నుండి ఆగ్రా మార్గం. ఇది అహ్మదాబాద్, బ్రోచ్, బరోడాల మీదుగా వెళ్తుంది.

3. ఆగ్రా నుండి అయోధ్య మార్గం.

4. ఆగ్రా నుండి బెంగాల్ మార్గం. ఇది అలహాబాద్, బెనారస్, పాట్నాల మీదుగా బెంగాల్ చేరుతుంది.

5. ఆగ్రా నుండి బుర్హాన్‌పూర్, దౌలతాబాద్ మీదుగా, గోల్కొండ మార్గం.

6. లాహోర్, ముల్తాన్‌ల ద్వారా, ఆగ్రా నుండి కాబూల్, కాందహార్, పర్షియా వరకు గల మార్గం.

7. గోల్కొండ నుండి బీజాపూర్, గోవాల మీదుగా, సూరత్‌కు మార్గం.

8. గోల్కొండ నుండి మచిలీపట్నం మార్గం.

BRAOU

భూమార్గాల పైన వస్తువుల రవాణా బండ్ల మీద, పశువుల మీద జరిగింది. నదులపై రవాణా ఖర్చులు రహదారులతో పోల్చినప్పుడు, చాల స్వల్పం. ఉదాహరణకు, ఆగ్రా నుండి ముల్తాన్‌కు బండ్ల మీద తీసుకువెళ్లే ఒక మణుగు సరకుకు చార్జీ రూ. 2 కాగా, ముల్తాన్ నుండి సింధ్‌కు దూరం ఎక్కువైనప్పటికీ, పడవలో తీసుకువెళ్ళే, ఒక మణుగు సరకు చార్జీ రూ. $\frac{3}{4}$ మాత్రమే. నదుల మీద జరిగే సరకుల రవాణా ఎక్కువగా కాశ్మీర్, బెంగాల్, సింధ్, పంజాబ్ ప్రాంతాల్లో నెలకొన్నది. సింధ్‌లో 40,000 పడవలున్నాయి. బెంగాల్‌లో గర్వించదగ్గ పెద్ద పెద్ద నౌకలుండేవి. దీన్ని బట్టి చూస్తే, ఆనాడు నదుల మీద రవాణా ముమ్మరంగా సాగిందనే విషయం ప్రస్ఫుటమౌతుంది. ఓడలు పోవుటకు అనుకూలమైన నదులన్నింటిపై, ముఖ్యంగా, యమున, గంగ, జీలంలపై సాధారణంగా, మనుషులు, సర్వదా సరకులను తీసుకోనిపోతుండేవారు. సింధు, గంగ, యమునా, గోగ్రా నదుల్లో వర్తక నౌకలు విరామం లేకుండా తిరుగాడినాయి. యమునా నదిలో ప్రయాణించే కొన్ని పెద్ద పడవల (barges) బరువు 100 టన్నులు కాగా, గంగా నది లోనివి 400 నుండి 500 టన్నుల బరువు గలవి. పడవ నడిపేవానికి నెలకు జీతం 100 నుండి 500 దామ్‌లు.

21.7 : విదేశీ వాణిజ్యం

ప్రాచీన కాలం నుండి భారతదేశానికి ఇతర దేశాలతో వర్తక సంబంధాలు నెలకొన్నాయి. మధ్య యుగంలో భారతదేశానికి పోర్చుగీస్ వారి ఆగమనానికి పూర్వం, భారతీయ వ్యాపారంపై మహమ్మదీయుల ఆధిక్యత స్థాపితమైంది. పోర్చుగీస్ వారి రాకతో, ఈ పరిస్థితి తారుమారైంది.

ఆనాడు పోర్చుగీస్ దేశం బహు సాహసోపేతమైన సముద్ర మార్గాల అన్వేషణలో ముందంజ వేసింది. తూర్పు దేశాలకు నూతన మార్గాన్ని కనుగొని, అక్కడి వస్తువులను తమ నౌకల్లో ఐరోపాకు తెచ్చి, వ్యాపారంపై ఆధిపత్యాన్ని సంపాదించాలని, పోర్చుగీస్‌వారు నిర్ణయించారు. ఈ నిర్ణయం కేవలం ఆర్థికపరమైనదేకాక, దీనిలో మతపర కారణం కూడా నిబిడీకృతమై ఉంది. వ్యాపారం చేయబోయే దేశాల్లో మిషనరీల క్రైస్తవ మత వ్యాప్తికి కావాల్సిన అవకాశాలకయ్యే ఖర్చును, పోర్చుగీస్ ఎంటర్‌ప్రైజ్ భరించాలి. ఈ విధంగా 16వ శతాబ్దిలో పోర్చుగీస్ వారి ఆర్థిక, మతపరమైన లక్ష్యాలు, వారి కార్య కలాపాలకు మూలాధారాలు. రాజ్య స్థాపన వీరి ఉద్దేశం కాదు. భారతీయ సముద్రాధిపత్యమే వీరి ప్రధానోద్దేశం. దీనికిగాను, వీరు అతి సత్వరంగా మొజాంబిక్ నుండి మలక్కా వరకు ప్రధాన ఓడరేవులను స్వాధీనపర్చుకొని, తమ స్థావరాలను నెలకొల్పారు. పోర్చుగీస్‌వారు భారతదేశ వ్యాపారంపై ఆధిక్యతను సాధించడమనేది, మహ్మదీయ రాజ్యాలకు పెద్ద దెబ్బ.

డచ్, ఆంగ్లేయ, ఫ్రెంచ్ వర్తకుల రాక, భారతీయ విదేశీ వాణిజ్యాన్ని ద్విగుణీకృతం చేసింది. మన దేశంతో వ్యాపారాన్ని నల్పిన ఐరోపా వారిలో, ఒక్క పోర్చుగీస్‌వారు మినహాయించి, మిగిలిన డచ్, ఆంగ్లేయులు, ఫ్రెంచ్‌వారు మొగల్‌ల కాలం లోనే, ప్రప్రథమంగా మన దేశానికి వచ్చారు. డచ్ వారు మచిలీపట్నం, నిజాంపట్నం, పులికాట్‌ల వద్ద స్థావరాల నేర్పర్చుకొన్నారు. ఆంగ్లేయులు మచిలీపట్నం, సూరత్, మద్రాస్, బొంబాయి, బెంగాల్‌లో స్థావరాలను నిర్మించుకొని, వ్యాపార కేంద్రాలుగా చేసుకొన్నారు. ఫ్రెంచ్ వారు నాగపట్నం, పాండిచేరిని కేంద్రాలుగా చేసుకొన్నారు.

21.7.1 : ఎగుమతులు - దిగుమతులు

మధ్య యుగ భారతదేశంలో వస్త్రాలు, ఆహార ధాన్యాలు, నూనె గింజలు, జొన్నలు, పంచదార, బియ్యం, నీలి, పరిమళ ద్రవ్యాలు, కర్పూరం, కొబ్బరి కాయలు, వివిధ జంతువుల చర్మాలు, నల్లమందు, గంధపుచెక్క, సుగంధ ద్రవ్యాలు, అల్లం, దంతపు వస్తువులు ప్రధాన ఎగుమతులు. భారతీయ నూలు వస్త్రాలకు విదేశాల్లో అధిక గిరాకీ ఉండేది. ఆగ్నేయాసియా దేశాల్లోనే కాకుండా, క్రీ.శ. 1610 నాటికి, హాలండ్‌లో కూడా ఈ వస్త్రాలకు గిరాకీ పెచ్చింది. భారతదేశపు క్యాలికో వస్త్రాలకు ఇంగ్లాండ్‌లో అమిత గిరాకీ ఉండటమే కాక, జర్మనీ, హాలండ్‌ల నుండి అక్కడికి దిగుమతయ్యే ధర గల నారబట్టలను కూడా, ఇవి కాలదన్నాయి, మేలిమి మస్లిన్ వస్త్రాలు, పర్షియా, అరేబియా, ముఖ్యంగా ఈజిప్ట్‌కు, ఎగుమతయ్యాయి. **ఫ్రెమ్ అక్బర్ టు ఔరంగజేబ్'** (From Akbar to Aurangzeb) గ్రంథ రచయితైన మోర్‌లాండ్, పదిహేనో శతాబ్దంలో సాంవత్సరిక నూలు వస్త్రాల ఎగుమతులు 8,000 బేళ్లు (bales) కాగా, అందులో 4,700 లు ఐరోపా దేశాలకు ఎగుమతైనట్లు అంచనా వేశాడు. సూరత్, బెనారస్, బెంగాల్, అహ్మదాబాద్‌ల్లో తయారైన పట్టు, ఐరోపా, బర్మా, మలయాకు పంపబడేది. లక్క తయారీకి బెంగాల్, ఒరిస్సా ప్రధాన కేంద్రాలు. డచ్‌వారు పెద్ద మొత్తాల్లో దీన్ని పర్షియాకు పంపేవారు. బెంగాల్ నుండి బియ్యం బటేవియాకు ఎగుమతయ్యేవి. క్రీ.శ. 1623 ఎగుమతుల్లో, దీన్ని ఆరకాన్, మోచ్ ప్రాంతాలకు పంపేవారు. ఇనుము, ఉక్కు, ఇంగువ, జిల్తార్, మందులు, విలువైన రాళ్లు, చంద్రకాంతం, చలువరాయి (marble), ఇత్యాది వస్తువులు, ఇతర ఎగుమతులు. ప్రధాన ఎగుమతులు ఏ దేశాలకు ఏ రేవుల ద్వారా పంపబడ్డాయనే విషయాలను సులభంగా తెలుసుకోటానికై, మోర్‌లాండ్‌చే విరచితమైన **'ఫ్రెమ్ అక్బర్ టు ఔరంగజేబ్'** అనే గ్రంథం నుండి ఈ క్రింది పట్టికను గ్రహించి, ఇవ్వడమైంది.

BRAOU

పదిహేడో శతాబ్దం ప్రారంభంలో భారతీయ ఎగుమతి వ్యాపార సంగ్రహ పట్టిక

తీరప్రాంతాలు, ముఖ్య రేవు పట్టణాలు	ప్రధాన ఎగుమతులు	గమ్యం
సింధు లహరి బందర్	కాలికో	పర్షియన్ అఖాతం, తీరం వెంబడి గోవాకు
గుజరాత్ కాంబే, గోవా, డయ్యూ, సూరత్	నూలు వస్త్రాలు, నూలు, నీలిమందు (తీర్థయాత్రికుల సమూహాలు కూడా]	ఎర్రసముద్రం; పర్షియన్ అఖాతం; ఎచిన్ (Achin) సముద్ర తీరం వెంబడి గోవాకు
కొంకణ్ చౌల్, దేభోల్, రాజపూర్	ముఖ్యంగా కాలికో; వింత వస్తువులు, కొంత మిరియాలు (తీర్థయాత్రికుల సమూహాలు కూడా]	ఎర్రసముద్రం ; పర్షియన్ అఖాతం; తీరం వెంబడి గోవాకు
గోవా గోవా, [భట్‌కల్, పతనమైంది]	ఒక ఓడలో నుండి మరొక దాని లోనికి వేయుట (transhipment); కొన్ని స్థానిక ఎగుమతులు	పర్షియా అఖాతం: తూర్పు ఆఫ్రికా; లిస్బన్; మలక్కా; దాన్ని దాటి; శ్రీలంక
మలబార్ కాలికట్, కొచ్చిన్; అనేక చిన్న రేవులు	మిరియాలు	కొచ్చిన్ నుండి లిస్బన్‌కు, సిలోన్‌కు; మలక్కాకు; కాలికట్, ఇతర చిన్న రేవుల నుండి ఎర్ర సముద్రంకు
దక్షిణ తీరం క్విలన్, టుటికొరిన్ (Tuticorin), నాగపట్నం	కాలికో, మిరియాలు	ముఖ్యంగా తీరం వెంబడి; నాగపట్నం నుండి మలక్కాకు, దాన్ని దాటి
కోరమాండల్ తీరం దక్షిణం; శాంథోమ్ పులికాట్	వింత వస్తువులు, కాలికో, మస్లిన్ నూలు	మలక్కా, దాన్ని దాటి ఎచిన్, పెగు, టెనాస్సెరిమ్, తీరం వెంబడి గోవాకు, మలబార్‌కు
ఉత్తరం : మచిలీపట్నం	కాలికో, మస్లిన్, వింత వస్తువులు, నూలు	మలక్కా, దాన్ని దాటి; ఎచిన్, పెగు, టెనాస్సెరిమ్; పర్షియన్ అఖాతం; ఉత్తరం, దక్షిణం తీరం వెంబడి

BRAOU

జింజిలీ తీరం వైజాగ్ పట్నం భీమిలి పట్నం బెంగాల్ హూగ్లీ, పిప్లి (Pipli) బాలాసోర్, చిటగాంగ్	దినుసులు (బియ్యం-నూనె గింజలు] దినుసులు (బియ్యం-పంచదార) మస్లిన్	ముఖ్యంగా తీరం వెంబడి పెగు, టెనాస్సెరిమ్; మలక్కా, దాన్ని దాటి, ఎచిన్; తీరం వెంబడి విస్తృత వ్యాపారం

మూలం : W.H. Moreland, **From Akbar to Aurangzeb**, p. 57

బంగారం, వెండి, రాగి, సీసం, ఉన్ని బట్టలు, మేలురకపు పొగాకు, ఐరోపా దేశాల్లోని కొన్ని వింత వస్తువులు, గుర్రాలు, అబిసీనియా దేశపు బానిసలు, ఆనాటి ముఖ్యమైన దిగుమతులు. భారతదేశంలో అంతగా బంగారం, వెండి గనులు లేనందున, విదేశాల నుండి అధిక మొత్తాల్లో వాటిని దిగుమతి చేసుకొని, దేశం నుండి వీటి ఎగుమతులను నిషేధించడం జరిగింది. విలియం హాకిన్స్ (1608-13) భారతదేశంలో వెండి దండిగా ఉండేదని, దీనిక్కారణం అన్ని దేశాలు వెండి నాణేల నిచ్చి, భారతీయ సరకులను తీసుకొనేవారని, ఆ నాణేలు బయటికి వెళ్ళకుండా, అక్కడే పూడ్చి పెట్టేవారని పేర్కొన్న దాన్ని బట్టి చూస్తే, బంగారం, వెండి, ఎగుమతి ఎంత నిషేధకరమైందో, తెలుస్తూంది. తూర్పు దీవులు, చైనా, జపాన్, మలక్కా, ఇతర పొరుగు దేశాల నుండి, భారతదేశానికి బంగారం దిగుమతయ్యేది. కెంపులు పెగు నుండి, ముత్యాలు, వివిధ రత్నాలు, పర్షియా, అరేబియాల నుండి వచ్చేవి. విదేశాల నుండి భారతదేశానికి దిగుమతైన వెండి, బంగారం సుమారుగా 5,00,000 పౌండ్ల నుండి 600,000 పౌండ్లకు ఉంటుందని అంచనా వేయబడింది. లిస్బన్ నుండి పాదరసం, శ్రేష్ఠమైన ఉన్ని బట్టలు, పట్టు, సాటిన్ వెల్వెట్లు, సీసం ఐరోపా నుండి దిగుమతయ్యేవి. భారతదేశంలో చైనా పింగాణీకి అమిత గిరాకీ ఉంది. అక్బర్ తన తదనంతరం రూ. 2,500,000 విలువ గల పింగాణీ సామానులను వదలి వెళ్ళినట్లు తెలుస్తూంది.

BRAOU

21.7.2 : ముఖ్య రేవు పట్టణాలు - తీర వ్యాపారం

భారతదేశపు పశ్చిమ తీరం విశేషమైన వ్యాపార కార్యకలాపాలతో కూడిన అనేక రేవు పట్టణాలతో నిండి ఉంది. గుజరాత్ లోని కాంబే, డయ్యూ, డామన్, బ్రోచ్‌లు; దక్కన్‌లో గోవా; మలబార్‌లో కాలికట్, కొచ్చిన్‌లు, ప్రధానమైన ఓడరేవులు. మలబార్ ప్రాంతంలో కొల్లం, కొడుంగలూర్ అనే రేవులు సైతం ఉన్నాయి. కొంకణ్ ప్రాంతంలో చౌల్, దేభోల్, రాజపూర్ రేవులు నెలకొన్నాయి. గోవా పోర్చుగీస్ వారి ప్రధాన స్థావరం. వారు దీన్ని గుర్రాల విక్రయ స్థలంగా మార్చారు. సమర్థవంతమైన జార్జియన్ పాలనలో డయ్యూ ఎర్ర సముద్రం తోటి వ్యాపారం చేసే ప్రముఖ కేంద్రంగా రూపొందింది. సూక్ష్మ బుద్ధిగల మాలిక్ గోపి ఆధ్వర్యంలో ఉన్న సూరత్ కూడా, ఎర్ర సముద్రంతో వ్యాపారాన్ని పెంపొందించింది. డయ్యూ, డామన్‌లలో పటిష్ఠవంతమైన స్థావరాల నేర్పాటు చేసుకొన్న పోర్చుగీస్‌వారు, కాంబే శాఖకు వెళ్ళే ఓడల సముదాయంపై సమర్థవంతమైన నిఘా వేసి ఉంచి, ఆభూభాగపు మొగల్ అధికారుల ప్రమేయం లేకుండా, తమ 'అనుమతి పద్ధతి' (Licence System) ని నిర్బంధంగా అమలుపర్చారు. ముఖ్యంగా ఇక్కడ నుండి నౌకలు విదేశీ మార్కెట్లకు పెద్ద మొత్తాల్లో వస్త్రాలు, ఇతర వ్యాపార సరకులను ఎగుమతి చేసి, వచ్చేటప్పుడు లోహాలు, సుగంధ ద్రవ్యాలు, విలాస వస్తువులను తెచ్చేవి. అరేబియా లోని పవిత్ర స్థలాలకు వెళ్ళే యాత్రీకులు, కాంబే శాఖ రేవుల నుండి, ప్రత్యేకంగా సూరత్ నుండి బయలుదేరేవారు.

కాంబేశాఖ నుండి దక్షిణానికి వెళ్లినట్లైతే, అక్కడ బెస్సిన్, చౌల్, దేభాల్ రేవులు నెలకొని ఉన్నాయి. బెస్సిన్ పోర్చుగీస్‌వారి కైవసంలో ఉంది. ఇది అంత ప్రముఖ వ్యాపార కేంద్రం కాదు. కాని, ఇది నౌకా నిర్మాణంలో కొంత ప్రాముఖ్యతను కల్గిఉంది. చౌల్ సైతం పోర్చుగీస్ వారి ఆధ్వర్యంలో ఉండి, పట్టు పరిశ్రమకు ప్రసిద్ధి గాంచింది. ఇక్కడ నుండి పట్టు, చైనా, ఎర్ర సముద్రం, పర్షియా అఖాతానికి ఎగుమతయ్యేది. దేభాల్ రేవు పోర్చుగీస్‌వారి ఆధ్వర్యంలో లేదు. దీని వ్యాపారం ఆర్ముజ్, మోచాలతో సాగింది. ప్రముఖ వర్తక స్థావరంగా గణుతికెక్కిన భట్‌కల్, ఈ కాలంలో క్షీణించినట్లు కనిపిస్తుంది. గోవా, పశ్చిమ తీరంలో ప్రవేశ ద్వారం (entrepot), అత్యంత ఖ్యాతి గాంచిన వ్యాపార కేంద్రం. అయితే, విజయనగర పతనంతో విలాస వస్తువుల వ్యాపారం సన్నగిల్లి, అశ్వాలకు అంతగా గిరాకీ లేక, 17 వ శతాబ్దాంతానికి, గోవా కేవలం ప్రవేశ ద్వారంగానే తన వ్యాపారాన్ని నడిపింది. గోవా, కొచ్చిన్ రేవుల నుండి సరకులు దూర ప్రాచ్యం, పర్షియా, అరేబియా, ఆఫ్రికా, ఐరోపా దేశాలకు ఎగుమతయ్యేవి.

సింధ్ ప్రాంతం లోని లహరి బందర్ నుండి థట్టా, ముల్తాన్, లాహోర్‌కు, జల మార్గాలున్నాయి. ఇక్కడ నుండి వస్త్రాలు, నీలి మందు, ఇతర వస్తువులు, పశ్చిమాన పర్షియా, అరేబియా, దక్షిణాన భారతీయ తీర ప్రాంతాలకు పంపబడేవి.

భారతదేశపు దక్షిణాగ్రంలో పోర్చుగీస్ వారు, శ్రీలంక తీర వ్యాపారంపై ఆధిక్యత వహించారు. వీరికి కొలంబోలో కోట ఉన్నప్పటికీ, అక్కడ స్థానిక ప్రజలతో వీరు స్నేహ పూర్వకంగా లేనందున, తమ స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం, వీరు ఎన్నో ఇబ్బందుల నెదుర్కోవాల్సొచ్చింది. శ్రీలంక ద్వీపం లవంగపట్ట, విలువైన రాళ్లను ఎగుమతి చేయగా, భారతదేశం దీనికి వస్త్రాలు, దినుసులను పంపేది.

తూర్పు తీరం దక్షిణ భాగంలో నాగపట్నం ఒక ఓడరేవు. ఈ రేవు నుండి పులికాట్ వరకు గల ఇతర రేవులు, భారీ మొత్తాల్లో వర్తకాన్ని నిర్వహించాయి. ఆగ్నేయాసియా రాజ్యాలకివి బట్టల తాన్లు నెగుమతి చేసి, అక్కడ నుండి సుగంధ ద్రవ్యాలు, చైనా వస్తువులను స్వీకరించేవి. పెగు భారతదేశపు బట్టల తాన్లు, నూలు, మత్తు మందును తీసుకొని, వాటికి బదులుగా బంగారం, వెండి, విలువైన రాళ్లను సరఫరా చేసేది. అంతేగాక, ఇక్కడ నుండి తీర వ్యాపారం ఒక వైపు బెంగాల్‌కు, మరో వైపు శ్రీలంక, మలబార్‌లకు నిర్వహించబడేది.

పులికాట్‌కు తూర్పు భాగంలో ఉన్న మచిలీపట్నం, గోల్కొండ రాజ్యంలో ప్రధాన రేవు పట్టణం. దీనికి పెగు, మలక్కా, ఇతర ప్రాంతాలతో చక్కని వ్యాపార సంబంధాలున్నాయి. ఇక్కడ డచ్ స్థావర ఏర్పాటుతో దీని వాణిజ్యం అమోఘంగా విస్తృతమైంది. సుగంధ ద్రవ్యాలు, లోహాలు, విలాస వస్తువులు దీని దిగుమతులు. దూర ప్రాచ్య దేశాలకిది వస్త్రాల నెగుమతి చేసేది.

మచిలీపట్నం ఉత్తర భాగంలో, బెంగాల్ వరకు సుదీర్ఘమైన సముద్ర తీరం ఉన్నప్పటికీ, చెప్పకోదగ్గ వ్యాపారం జరగలేదు. కనుక, ఇప్పుడు బెంగాల్ లోని రేవుల గూర్చి పరిశీలిద్దాం. సమకాలీన రచయితలు పేర్కొన్న ఈ రేవుల పేర్లు గందర గోళంగా ఉన్నాయి. హుగ్లీ, శ్రీపూర్, చిటగాంగ్ అనేవి, బెంగాల్ ప్రాంతంలో మూడు ముఖ్య రేవులు. అబుల్ ఫజల్ హుగ్లీ ప్రముఖ వర్తక కేంద్రమని, ఇది క్రైస్తవుల, ఇతర వర్తకులకు గొప్ప విడిదని పేర్కొన్నాడు. సత్‌గావ్ (Satgaon) ప్రాచీన రేవు. ఇది హుగ్లీకి కొంత దూరంలో నెలకొన్నది. మేఘన నది ఒడ్డున, సోనార్‌గావ్‌కు ఇది రాజధాని.

BRAOU

చిటగాంగ్ బహుశా, మొగల్ రాజ్య సరిహద్దులకు వెలుపల ఉన్న భూభాగమై ఉండొచ్చు. ఈ ప్రాంతం సముద్రం మీద చేయు దొంగతనాలకు పేరు మోసింది. దొరతనం వారి న్యాయ రక్షణ నుండి బహిష్కరించబడ్డ పోర్చుగీస్‌వారు (the Portuguese outlaws), ఇష్టానుసారంగా ప్రవర్తించి, సముద్రంపై దొంగతనం చేస్తున్న స్థానిక వాసులతో చేతులు కలిపినట్లు కనిపిస్తుంది. ఈ రేవు పట్టణాలు వస్త్రాలు, అధిక మొత్తాల్లో దినుసులు (బియ్యం, పంచదార మొదలైనవి), ఇతర దేశీయ ఉత్పత్తులను ఎగుమతి చేసి, వెండి, ఇతర లోహాలు, సుగంధ ద్రవ్యాలు, వివిధ రకాల వస్తువులను, పెగు, మలక్కా, భారతదేశపు ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకొనేవి.

21.7.3 : పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికాలతో, భారతదేశపు విదేశీ వాణిజ్యం

పశ్చిమ ఆసియా దేశాలతో భారతీయ వ్యాపారం పూర్వపు మార్గాల ద్వారానే కొనసాగింది. సరకును పర్షియన్ గల్ఫ్, మెసపటోమియాల ద్వారా, మెడిటరేనియన్ తీరానికి తీసుకొని వెళ్ళారు. అక్కడ నుండి ఎర్ర సముద్ర రేవులకు వెళ్లే మార్గం, ఈజిప్ట్‌కు వెళ్లే మార్గం నుండి వేరౌతుంది. ఈ మార్గాల వల్ల ఆర్ముజ్, ఏడెన్, జద్దా, ఇత్యాది వర్తక స్థావరాలు విశిష్టతను పొందాయి. భారతదేశపు ప్రసిద్ధ రేవుల నుండి బయల్దేరిన నౌకలు, ఆర్ముజ్, ఏడెన్‌లకు చేరేవి. ఈ ప్రాంతాల్లో భారతీయ వర్తకులు కొందరు స్థిర నివాస మేర్పర్చుకొన్నారు. మిరియాలు, లవంగాలు, అల్లం, యాలక్కాయలు, కుంకుమపువ్వు, నీలిమందు, పంచదార, బియ్యం, కాలికోలు, మస్లిన్ మొదలైన వస్తువులు, పశ్చిమ ఆసియాకు ఎగుమతయ్యేవి. అరేబియా దాక వచ్చిన భారతీయ సరకును, ఇటలీ వర్తకులు సూయజ్ ద్వారా, కైరో ద్వారా అలెగ్జాండ్రియాకు, ఇతర పశ్చిమ దేశాలకు తీసుకొని వెళ్లి, విక్రయించేవారు. ఐరోపా నుండి తెచ్చిన వెండి, పగడం, ఉన్నిని, ఏడెన్, జద్దాల్లో వీరు భారతీయ వ్యాపారులకు అమ్మేవారు.

తూర్పు ఆఫ్రికాతో భారతదేశ వర్తక సంబంధాలు లాభసాటిగా ఉన్నాయి. గుజరాత్ - ఆఫ్రికాల మధ్య నడచిన వర్తకాన్ని వర్ణిస్తూ బార్బోసా, కాంబే నుండి ఓడలు ఆఫ్రికా రేవు మక్డషిక్కు, వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో పోయి, తిరుగు ప్రయాణంలో ఓడల నిండా బంగారం, దంతపు వస్తువులు, నింపుకొని వచ్చేవని, పేర్కొన్నాడు. మెలిందె, మొంబాస, కిల్వా రేవులు ఆఫ్రికాలో ముఖ్యమైనవి.

21.7.4 : ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో భారతీయ వర్తకం

ఆగ్నేయాసియా దేశాల్లో మలక్కా రేవు ప్రముఖమైంది. తూర్పు దేశాలకు పయనించే నౌకలకు, ఇది మొదటి గమ్యం. పోర్చుగీస్ వారి తొలి ఆక్రమణలలో, ఇదొకటి. మలక్కాలో హిందూ-ముస్లిం వర్తకుల స్థావరాలున్నాయి. భారతదేశం మిరియాలు, సాంబ్రాణి, పసుపు, వస్త్రాలు నల్లమందును మలక్కాకు ఎగుమతి చేసేది. దీని తర్వాత చెప్పుకోదగ్గ రేవు పట్టణం పెగు. భారతీయ వస్తువులకు బదులుగా, వజ్ర వైడూర్యాలు, లక్క, లవంగాలు, కస్తూరి, ఇత్యాది వస్తువుల నెగుమతి చేస్తుండేది. సుమత్రా నుండి బంగారం, మలక్కా నుండి లవంగాలు, తిమర్ (Timor) నుండి తెల్ల గంధం, బోర్నియా నుండి కర్పూరాన్ని, భారతదేశం దిగుమతి చేసుకొనేది. చైనా నుండి నౌకలు మలబార్ రేవులైన కాలికట్, క్విలన్‌లకు, పట్టు, రంగు టఫేటాలు, లవంగాలు, పింగాణి సామాన్లు, బంగారం, వెండి వంటి సామగ్రితో వచ్చేవి. అక్బర్ దక్షిణ చైనా లోని మకావో పట్టణంలో స్థావరాలను నెలకొల్పి, జపాన్‌తో కూడా వర్తక సంబంధాల నేర్పాటు చేశాడు. మొత్తానికి తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో భారత దేశ వ్యాపార సంబంధాలు, అత్యంత లాభదాయకమైనవిగా ఉన్నాయి.

BRAOU

21.7.5 : ఐరోపా దేశాలతో వ్యాపారం - దాని స్వరూపం, విస్తృతి, వస్తు వ్యవస్థ

పదిహేనో శతాబ్దాంతానికి మలబార్ తీరంలో పోర్చుగీస్ వారి రాక, భారతదేశ చరిత్రలో ఒక మైలు రాయి వంటిది. క్రీ.శ. 1453లో ఐరోపాలో అంత వరకు క్రైస్తవులకు, ముస్లింలకు మధ్య జరుగుతున్న మత యుద్ధాలు, తురుష్కుల కాన్‌స్టాంటినోపిల్ ఆక్రమణతో ముగిసాయి. దీంతో, తూర్పు ఐరోపా వారికి, తురుష్కులకు మధ్య జరుగుతున్న వర్తక వాణిజ్యాలు అంతమైనాయి. అరబ్బులు, ఇతర మహ్మదీయ వర్తకులు తెచ్చిచ్చే భారతీయ వస్తువుల మీద ఆధారపడ్డ ఐరోపావాసుల జీవిత విధానం, కడగండ్ల పాలైంది. నిత్యం తీసుకొనే భోజనానికి అవసరమైన మిరియం కోసం, ఐరోపావారు భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుక్కోవాల్సిన అగత్య మేర్పడింది. క్రీ.శ. 1497 లో పోర్చుగల్ నావికుడు వాస్కోడగామా స్వదేశం నుండి బయల్దేరి, క్రీ.శ. 1498 లో మే నెల 17 వ తేదీన భారతదేశ పశ్చిమ తీరంలో ఉన్న కాలికట్‌లో కాలుపెట్టాడు. వాస్కోడగామా పశ్చిమ కోస్తాలో అడుగుపెట్టింది మొదలు, ఐరోపా దేశాలతో భారతీయ వ్యాపారం వరవడిని పుంజుకొంది. మొగలాయి చక్రవర్తులకు మొదటి నుండి చివర వరకు, ఐరోపా జాతులతో వాణిజ్య సంబంధాలు నెలకొని ఉన్నాయి. మొగల్ చక్రవర్తులు తమ సార్వభౌమాధికారం కోసం స్వదేశీయులతో, సరిహద్దుల రక్షణ కోసం పర్షియా, మధ్య ఆసియా దేశాలతో, రాజకీయ దౌత్య సంబంధాలను నెలకొల్పుకొన్నట్లుగానే, వర్తక వ్యాపారాల కోసం ఐరోపా వారితో సంబంధాలను స్థాపించుకొన్నారు.

మన దేశంతో వ్యాపారాన్ని సల్పిన ఐరోపా వారిలో ఒక్క పోర్చుగీస్‌వారు మినహాయించి, మిగిలిన డచ్, ఆంగ్లేయులు, ఫ్రెంచ్‌వారు మొగలుల కాలం లోనే ప్రప్రథమంగా మన దేశానికి వచ్చారు. ప్రారంభంలో ఐరోపావారి వర్తక నౌకలు, వర్తక సంఘాల అధిపతుల నాయకత్వంలో వ్యాపారం కోసం వచ్చి, తమ వ్యాపారాభివృద్ధి కోసం రాయబారులను మొగల్ రాజస్థానానికి పంపారు. భారతదేశపు తూర్పు, పశ్చిమ తీరాల్లో ఓడరేవులు, వ్యాపారం కోసం వచ్చిన విదేశీయులతో కిటకిటలాడాయి. ఆంధ్ర శాతవాహనుల కాలంలో రోమన్ బంగారమంతా భారతదేశానికి చేరినట్లే, మొగల్‌ల కాలంలో ఐరోపా బంగారమంతా ప్రవాహం లాగ వచ్చింది.

మొగల్ సామ్రాజ్యం గజనీ నుండి గోల్కొండ వరకు విస్తృతమై ఉందని; ఇక్కడి భూమి సారవంతమైందని; వరి, సిల్క్, ధాన్యాలు, నూలు, నీలి విరివిగా లభించేవని; ప్రజలు కంబళ్లు, కలంకారీ అద్దకం బట్టలు, వెండి, జరీ వస్త్రాలను తయారుచేసి, విదేశాలకు ఎగుమతి చేసేవారని; రాగి, లవంగాలు, ఏలకులు, జాజికాయ, గుర్రాలు, ఏనుగు దంతాలు, ముత్యాలు, పింగాణీ సామాను, ఇత్యాది వస్తువులను; కర్బూజా, ద్రాక్ష, యాపిల్ వంటి పండ్లను; పిస్తా, బాదం, వక్క వంటి ఎండు పండ్లను దిగుమతి చేసుకొనేవారని, బెర్నియర్ రాశాడు. భారతదేశం దిగుమతి సరకుల నిలువకు, తిరిగి సరకులనే ఇచ్చేదని, ఎగుమతి చేసిన సరకులకు బంగారాన్నే రొక్కంగా స్వీకరించేదని తెలిపాడు.

విలువైన లోహాలను గ్రహించుకొనటమే, ఆనాటి భారతీయ వ్యాపార ప్రధాన లక్షణం. అప్పటి భారతదేశ పరిస్థితులే ఈ విధానానికి కారణం కావచ్చు. విదేశీయులు భారతదేశపు వస్తువులను, వెండి, బంగారమిచ్చి కొనుక్కొనేవారు. దీనిక్కారణం భారతీయ వర్తకులు స్వదేశం నుండి ఎగుమతైన వస్తువులకు వెలను, బంగారం, వెండి లోహాల్లో చెల్లించాలని డిమాండ్ చేయడమే. 'ఆసియాను ఐశ్వర్య వంతం చేయడానికి ఐరోపా నెత్తురు కార్చింది' అని చెప్పిన థామస్ రో మాటల్లో, ఎంతో యదార్థముంది. పోర్చుగీస్, డచ్, ఇంగ్లీష్, ఫ్రెంచ్ నౌకలు, భారతదేశపు సరకులతో, పెగు, టెనాస్సెరిం, సయాం, శ్రీలంక, మెకాసె, మొజాంబిక్ దేశాలను సందర్శించి తిరిగి వచ్చేటప్పుడు,

BRAOU

రత్నాలు, ముత్యాలను తెచ్చేవని, డచ్‌వారు జపాన్ నుండి, ఇతర ఐరోపావారు అమెరికా నుండి తెచ్చుకొన్న బంగార మంతా, భారతదేశం చేరేదని, బెర్నియర్ రాశాడు. ఐరోపావారు భారతీయ వస్త్రాలను కొనుగోలు చేసి, వాటిని ఆగ్నేయాసియా రాజ్యాల్లో అమ్మి, అక్కడి నుండి సుగంధ ద్రవ్యాలను తీసుకొని పోతుండేవారు. అయితే, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబ్ కాలాల్లో, డచ్, ఇంగ్లీష్ వాళ్లు భారతదేశంతో ప్రత్యభ వ్యాపార సంబంధాలను నెలకొల్పారు. ఇది ఆనాటి వ్యాపార స్వరూపం.

సముద్రాధిపత్యాన్ని సాధించి, వ్యాపారంలో గుత్తాధిపత్యాన్ని నెలకొల్పడం, పోర్చుగీస్ వారి ధ్యేయం. అందుకే, వారు అనేక కీలకమైన ఓడ రేవుల నాక్రమించి, కోటలను నిర్మించడం జరిగింది. సుగంధ ద్రవ్యాల వ్యాపారంపై గుత్తాధిపత్యాన్ని సాధించే ఉద్దేశంతో, ముస్లింలను ఆ వ్యాపారాన్నుండి వైదొలగింపచేయమని, కాలికట్ ప్రభువు జామొరిన్‌ను కోరగా, అతడు అంగీకరించనందున, 1502 లో దానిపై కాల్పులను ప్రారంభించారు. కాలికట్ శత్రువైన కొచ్చిన్ రాజు, పోర్చుగీస్‌వారి ఎడల సుముఖంగా ఉన్నందున, వీరు ప్రథమంగా తమ కోటను 1503 లో అక్కడ నిర్మించారు. 1509లో ఈజిప్ట్ రాజు పంపిన నౌకా దళాన్ని నిర్మించారు. 1509 లో ఈజిప్ట్ రాజు పంపిన నౌకా దళాన్ని, డయ్యూ వద్ద ఫ్రాన్సిస్‌డి ఆల్మీడా నోడించాడు. 1510లో విజయనగర రాజులతో ఒప్పందం చేసుకొని, గోవాను పొందారు. భారతదేశపు పశ్చిమతీరం లోని గోవా, దూరప్రాచ్య దేశాలకు సింహద్వారమైన మలక్కా (క్రీ.శ. 1511 లో ఆక్రమించారు), పర్షియా అఖాతానికి ప్రవేశ ద్వారమైన ఆర్ముజ్ (క్రీ.శ. 1515 లో ఆక్రమించారు)లు, వీరి ప్రముఖ స్థావరాలు. ఇవేకాక, ఇతర ఎన్నో రేవులను వీరు స్వాధీనపర్చుకున్నారు. అందులో మొజాంబిక్, డయ్యూ, డామన్, కొచ్చిన్, కొలంబోలు సేర్కొదగ్గవి. ఆఫ్రికా ప్రాక్ తీరంలో ఉన్న మొజాంబిక్, ఐరోపా నుండి వచ్చే వార్షిక నౌకల సముదాయానికి (annual fleets) మజిలీ ప్రాంతంగా సపరిచర్యలు చేయడమే కాకుండా, అది ఒక చక్కని వర్తక కేంద్రంగా వర్ధిల్లింది. డయ్యూ, డామన్‌లు కాంబే శాఖకు కావలాగ ఉన్నాయి. ఐరోపా దేశాలకు పంపించే ఏకైక ఎగుమతి వస్తువైన మిరియాలకు, కొచ్చిన్ ప్రధాన ఓడ రేవు. అదే విధంగా, కొలంబో మంచి మార్కెట్ గల దాల్చినచెక్క వ్యాపారాన్ని నియంత్రించేది. ఈ ముఖ్యమైన రేవులకు తోడు, పోర్చుగీస్‌వారు అనేక చిన్న రేవులను సైతం హస్తగతం చేసుకొన్నారు.

సముద్ర వ్యాపారాన్ని నియంత్రించేందుకు పోర్చుగీస్ వారు కొన్ని పద్ధతుల నేర్పర్చారు. కొన్ని సముద్ర మార్గాలపై పోర్చుగల్ రాజు గుత్తాధిపత్యాన్ని ప్రకటించి, వాటిపై ఇతర దేశీయులు వర్తకం చేయడాన్ని నిరోధించారు. ఈ విధంగా తమ కోసం కేటాయించుకొన్న మార్గాలు కాలానుక్రమంగా మారుతూ వచ్చాయి. పదహారో శతాబ్దం చివరలో, ఏ భారతీయ నౌక వీరి అనుమతి లేకుండా తూర్పు ఆఫ్రికా, చైనా, జపాన్ ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లరాదు. మిరియాలు, తుపాకిమందు వంటి యుద్ధ సామగ్రి వ్యాపారాన్ని పోర్చుగీస్ వారు తప్ప, ఇతర విదేశీయులు చేయకూడదు. ఒక వేళ ఆ విధంగా చేసినట్లైతే, పోర్చుగీస్ వారు ఆ సరకును జప్తు చేయడం కానీ, నాశనం చేయడం గానీ జరుగుతుంది. అంతేకాక, ఏ ఆసియా నౌక కూడ, రుసుం చెల్లించకుండా, తమ అనుమతి (లైసెన్స్) పొందకుండా, సరకులను ఇతర రేవులకు తీసుకొనిపోరాదు.

అక్బర్ చక్రవర్తి రాజ్యానికి వచ్చే నాటికి, మన దేశంలో ఒక్క పోర్చుగీస్‌వారు మాత్రమే ఉన్నారు. ఇతడు పోర్చుగీస్ వారికి వర్తక సౌకర్యాలను కల్పించాడు. 1601లో క్రైస్తవ మతం లోకి ముస్లింలను మార్చటానికి, లిఖిత పూర్వక అనుమతి నిచ్చాడు. మత, సాంస్కృతికపరంగా వీరిని

BRAOU

చేరదీసినప్పటికీ, రాజకీయంగా వీరి పలుకుబడిని తుదముట్టించడానికి, అక్బర్ ప్రయత్నించాడు. కాని, అప్పటికే వారు బీజాపూర్, అహ్మద్‌నగర్, అశీర్‌ఘడ్, గుజరాత్ సుల్తాన్‌లను ఓడించి, గోవా డయ్యూ, బేసిన్, సూరత్ రేవులను ఆక్రమించి, తమ రాజకీయాధికారాన్ని నిలబెట్టుకొన్నారు. అరబ్బుల తోటి శత్రుత్వం వల్ల, మక్కాకు పోయే యాత్రికులకు ఇబ్బందులను కల్గించారు. జహంగీర్ కాలంలో ఇంగ్లీష్ వారి రాకతో, పోర్చుగీస్ వారికి, మొగల్‌లకు, ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఇంగ్లీష్ వారు తమతో పోటీకి వస్తే, తమ వ్యాపారం దెబ్బతింటుందని, పోర్చుగీస్ వారు భావించి, ఆంగ్లేయులకు వర్తక సౌకర్యాలను ప్రసాదించినట్లైతే, పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమిస్తాయని చక్రవర్తిని వీరు బెదురు పెట్టారు. బెంగాల్‌లో ఉన్న మొగల్ సరిహద్దులను వీరు కొల్లగొట్టారు. ఆంగ్లేయుల సహాయంతో గుజరాత్, బెంగాల్ గవర్నర్లు వీరిని ఓడించారు. షాజహాన్ కాలంలో మొగల్‌లకు, పోర్చుగీస్ వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. ఉప్పును తయారుచేయడం, అమ్మడంలో వీరు గుత్తాధికారాన్ని సంపాదించారు. స్థానికులను క్రైస్తవులుగా తూర్పు బెంగాల్‌లో మార్చారు. చక్రవర్తితో ఏర్పడిన వ్యక్తిగత తగాదా యుద్ధానికి దారి తీసింది. దీనికి తోడు, షాజహాన్ భార్య ముంతాజ్ బేగం తన కుమార్తెలతో సమానంగా చూచుకొంటున్న బేగం తన కుమార్తెలతో సమానంగా చూచుకొంటున్న ఇద్దరు బానిస-బాలికలను వీరు ఎత్తుకు పోయి, క్రైస్తవులుగా మార్చారు. వీరిని శిక్షించే ఉద్దేశంతో, పడవలు, గుర్రాలు, మరఫిరంగులు, కాల్బలంతో కూడిన పెద్ద సైన్యాన్ని షాజహాన్ హుగ్లీపై పంపగా, బాలి ప్రాంతంలో పోర్చుగీస్‌వారు ఘోర పరాజయాన్ని పొందారు. ఇతర ఐరోపా వారితో పెరుగుతున్న పోటీ వల్ల, 17 వ శతాబ్దం మధ్యలోనే వీరి అధికారం అడుగంటింది. మలక్కా లోని సుగంధ ద్వీపాలను డచ్‌వారికి, ఆర్ముజ్‌ను పర్షియా సుల్తాన్‌కు, హుగ్లీని షాజహాన్‌కు కోల్పోవడంతో, వీరి ప్రాధాన్యత సన్నగిల్లింది. ఔరంజేబ్ చక్రవర్తి కాలంలో, ఆరకాన్ రాజు అలుసు చూసి, వీరు తీర ప్రాంతాలనే కాక, నదీ ముఖ ద్వారాల నుండి లోపలికి ప్రవేశించి, గ్రామాలు, పట్టణాలను కొల్లగొట్ట సాగారు. చక్రవర్తి నియమించిన షాయిస్తఖాన్ దండెత్తి, చిటగాంగ్‌ను వశం చేసుకోవడంతో, వీరి ఆధిపత్యం పూర్తిగా అంతరించింది.

BRAOU

క్రీ.శ. 1608 లో మొదటి సారిగా డచ్‌వారు జహంగీర్ కాలంలో భారతదేశానికి వచ్చారు. ఆగ్రాలో ఆరు సంవత్సరాలుండి, ఫ్రాన్‌సిస్‌కో పాల్‌సార్ట్ అనే డచ్ వ్యక్తి, జహంగీర్ చక్రవర్తి నుండి వర్తకానికి అనుమతిని పొందాడు. స్పెయిన్ రాజ్యానికి వలస ప్రాంతం, డచ్ నెదర్లాండ్స్. 16వ శతాబ్దం మధ్యలో, రెండో ఫిలిప్ అధికారాన్ని ఎదిరించి, స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించి, డచ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. స్వాతంత్ర్యం పిమ్మట 1602 సంవత్సరంలో డచ్ తూర్పు ఇండియా సంఘం ఆమ్‌స్టర్‌డాం నగర వర్తకులచే నెలకొల్పబడ్డది. ఈ సంఘానికి వర్తకంపై గుత్తాధిపత్యం, భూప్రాంతాలను ఆక్రమించుకోవడానికి, డచ్ కంపెనీవారు సుగంధ దీవులని ఖ్యాతి గాంచిన మలయా, జావా, సుమత్రా, ఇత్యాది ప్రాంతాలపై శ్రద్ధ కనపర్చారు. ప్రస్రధమంగా ఆ దీవుల్లోకి ప్రవేశించిన కారణంగా, అక్కడి వ్యాపారంపై గుత్తాధికారాన్ని పొంది, స్థానిక నాయకులతో వీరు ఒప్పందాలను చేసుకొన్నారు.

మొదట్లో బ్రిటీష్ వారు మలయా ద్వీపంలో ప్రవేశించినప్పుడు, ఇరువురు మైత్రితో మెలిగారు. కాని, క్రమేణా ఆంగ్లేయులు తూర్పు దేశాల వ్యాపారంపై సమాన హక్కులకై ప్రయత్నించడంతో, ఇరువురి మధ్య తీవ్రపోటీ ఏర్పడ్డది. ఈ సందర్భంలో అంబాయినా మారణకాండ సంభవించి, కొందరు బ్రిటీష్‌వారు చంపబడ్డారు. ఈ దారుణ కాండకు ఆంగ్లేయులు భయపడి, మలయా ద్వీపాన్ని విడనాడి, భారతదేశంపై శ్రద్ధ చూపారు. డచ్ వారు ఇండోనేషియాను ఆక్రమించి, 1949 వరకు తమ పాలన క్రింద ఉంచారు.

భారతదేశంలో కొంత కాలం డచ్ వారి అధికారం అతి శీఘ్రంగా వ్యాపించింది. వారు మచిలీపట్నం, నిజాంపట్నం, పులికాట్, సూరత్‌లలో స్థావరాల నేర్పర్చుకొన్నారు. బెంగాల్ లోని చిన్సూర వారి ప్రధాన వ్యాపార కేంద్రం. వీరు భారతదేశంతో వ్యాపారాన్ని కేవలం సుగంధ ద్వీపాల కోసం చేయడం వల్ల, భారతీయ వర్తకం పట్ల ఆసక్తిని కోల్పోయారు. సుగంధ ద్రవ్యాల వ్యాపారం వల్ల వచ్చిన లాభాలతో తృప్తిపడ్డ డచ్ కంపెనీ, స్థావరాల ఏర్పాటుకు, రాజ్యాక్రమణకు ఉత్సుకతను చూపలేదు. ఒక వైపు ఇంగ్లాండ్‌తో, మరో వైపు ఫ్రాన్స్‌తో డచ్‌వారు పోరాడిన కారణంగా, వారి ఆర్థిక వనరులన్నీ హరించి పోయాయి. తత్ఫలితంగా వారి అధికారం క్షీణించింది. డచ్ కంపెనీ ఉద్యోగస్తులకు రాజభీతి లేక, అవినీతి ప్రబలింది. సుశిక్షితులైన ఇంగ్లీష్, ఫ్రెంచ్ సేనల ముందు, వీరి సేనలు ఓడిపోయాయి.

భారతదేశంలో వర్తక స్థావరాలను స్థాపించే విషయంలో ఆంగ్లేయులు మిక్కిలి సంయమనాన్ని చూపి, చివరకు కొనసాగిన స్పర్ధలో, ఇతర ఐరోపా దేశాలపై ఆధిక్యతను సాధించిన ఇంగ్లాండ్ కడపటి విజేతగా మిగిలిపోయింది. కొందరు లండన్ వర్తకులు ఒక సంఘంగా ఏర్పడి, తూర్పు దేశాలతో వ్యాపారానికై అనుమతి నివ్వవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. క్రీ.శ. 1600 లో అప్పటి 'బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ' స్థాపితమైంది. ఇది పూర్తిగా ప్రైవేట్ సంస్థై, వ్యక్తుల వాటా ధనంతో పని చేసింది.

తొలుత బ్రిటీష్ వారికి భారతదేశంపై ఎక్కువ శ్రద్ధ లేదు. మలయా ద్వీపంపై ఉత్సాహాన్ని కనబరుస్తూ వచ్చారు. కాని, 1623 లో సంభవించిన మారణకాండ తదుపరి, వారు భారతదేశంపై దృష్టిని మళ్లించారు. వీరి మొదటి స్థావరాలన్నీ పశ్చిమ తీరంలో నెలకొల్పబడ్డాయి. ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్ 1608 లో కెప్టెన్ డబ్ల్యు. హాకిన్స్‌ను భారతదేశానికి పంపాడు. పోర్చుగీస్ వారి వైరం వల్ల, మొగల్ చక్రవర్తి జహంగీర్ నుండి ఎటువంటి వర్తక సౌకర్యాలను పొందలేక పోయాడు. క్రీ.శ. 1615లో సర్ థామస్ రో, మొదటి జేమ్స్ తరపున జహంగీర్‌ను కలుసుకొన్నాడు. అప్పటికి పోర్చుగీస్‌వారి ప్రాబల్యం సన్నగిల్లడంతో, జహంగీర్ రో కోరిక ప్రకారం, సూరత్ రేవును బ్రిటీష్ వారికిచ్చి, పన్నులు లేకుండా వ్యాపారం చేసుకోమన్నాడు. సూరత్, అహ్మదాబాద్, బ్రోచ్, ఆగ్రాలలో ఆంగ్లేయ ఫ్యాక్టరీల నిర్మాణానికి జహంగీర్ అనుమతించాడు.

గోల్కొండ నవాబు అనుమతితో బ్రిటీష్ వారు తూర్పు కోస్తాలో మచిలీపట్నం వద్ద 1611 లో వర్తక స్థావరాన్ని స్థాపించారు. అక్కడ డచ్‌వారి పోటీ తీవ్రంగా ఉన్నందున, ఆంగ్లేయులు దాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. 18వ శతాబ్దంలో మచిలీపట్నం ఆంగ్లేయులకు ప్రధాన రేవుగా రూపొందింది. ఆంగ్ల అధికారి ఫ్రాన్సిస్‌డే (మచిలీపట్నం కౌన్సిల్ సభ్యుడు) నేటి మద్రాస్ ప్రాంతాన్ని ఎంపిక చేయగా, 1639 లో చంద్రగిరి రాజు నుండి కంపెనీ అధికారులు దీన్ని ఖరీదు చేశారు. అక్కడ సెయింట్ జార్జి కోట నిర్మించబడ్డది. 1652 లో మద్రాస్ ఒక రాష్ట్ర స్థాయికి పెంచబడటంతో, అది సత్వరంగా, అభివృద్ధిచెందింది.

షాజహాన్ కాలంలో ఆంగ్లేయులు బెంగాల్, ఒరిస్సా ప్రాంతాల్లో హుగ్లీ, కాశీంబజార్, బాలసోర్, హరిహర్‌పూర్‌లను సంపాదించారు. 1651 లో, సంవత్సరానికి రూ. 3000 నిచ్చి, రహదారి పన్ను లేకుండా వర్తకం సల్పే అనుమతిని పొందారు. తూర్పు తీరంలో కలకత్తా అతి పెద్ద బ్రిటీష్ స్థావరంగా రూపొందించబడ్డది. 'ఫోర్ట్ విలియం' కోట అక్కడ నిర్మితమైంది. సూరత్ రేవులో బ్రిటీష్ వారు తరచుగా మహారాష్ట్రుల దండయాత్రలకు గురికావల్సొచ్చింది. అక్కడి నుండి స్థావరాన్ని

BRAOU

సురక్షిత ప్రాంతానికి తరలించాలనే ఉద్దేశంతో, ప్రస్తుతం బొంబాయిగా ఉన్న దీవిని 1667లో బ్రిటీష్ కంపెనీ తమ రాజైన రెండో ఛార్లెస్ నుండి కౌలుకు తీసుకొంది (పోర్చుగీస్ రాకుమార్తె కాథరిన్‌ను పెండ్లిచేసుకొన్న రెండో ఛార్లెస్ ఆ దీవిని కట్నంగా పొందాడు). సూరత్ లోని బ్రిటీష్ అధికారి అత్యంత శ్రద్ధ తీసుకొని, బొంబాయిని అద్వితీయంగా అభివృద్ధిపర్చాడు. అనతి కాలంలోనే ఇది పశ్చిమ తీరంలో ప్రముఖ వర్తక కేంద్రంగా పెంపొంది, తదుపరి ఒక రాష్ట్రంగా రూపొందింది.

భారతదేశానికి వ్యాపారార్థమై వచ్చిన ఐరోపా వారిలో ఫ్రెంచ్ వారు కడపటివారు. క్రీ.శ. 1664 లో ఫ్రెంచి రాజు పద్నాలుగో లూయి మంత్రైన కోల్బర్ట్, ఫ్రెంచి వర్తక సంఘాన్ని స్థాపించాడు. 1667 లో ఫ్రాంకాయ్ కరన్ అనే అతడు, సూరత్ వద్ద మొదటి ఫ్రెంచ్ ఫ్యాక్టరీని స్థాపించాడు. తర్వాత మచిలీపట్నంలో ఇంకొక స్థావరం ప్రారంభించబడ్డది. కరన్ గోల్కొండ సుల్తాన్‌ల నుండి తమ వస్తువుల ఎగుమతి, దిగుమతులపై శిస్తు మినహాయింపును పొందాడు. 1672 లో కరన్ స్థానంలో మార్టిన్ అనునతడు ఫ్రెంచి స్థావరాలకు డైరెక్టర్ జనరల్‌గా నియమించబడ్డాడు. భారతదేశంలో ఫ్రెంచి అధికార స్థాపనకు మార్టిన్ మూలపురుషుడని చెప్పొచ్చు. ఇతడు ఆర్కాట్ నవాబు నుండి కడలూర్‌కు 15 మైళ్ల దూరంలో, ఫ్రాక్ తీరంలో కొంత భాగాన్ని పొందాడు. ఆ ప్రాంతంలో ఒక పట్టణం నిర్మించబడ్డది. దీనికి 'పుదుచ్చేరి' అని పేరు. ఇదే తర్వాత కాలంలో 'పాండిచేరిగా' ప్రసిద్ధి కెక్కింది. ఫ్రెంచి వారు చంద్రనగర్, కాసింబజార్, బాలాసోర్ మొదలైన చోట్ల ఫ్యాక్టరీలను నిర్మించారు. వీరు మలబార్ తీరంలో మాహేను పొందారు. కోస్తా ఆంధ్రలో యానాం వీరి స్వాధీనమైంది. 1739 లో కరైకాల్ వద్ద స్థావరాన్ని నెలకొల్పారు. 1740 నాటికి, భారతదేశంలో ఫ్రాన్స్ ఒక శక్తివంత వ్యాపార సంస్థగా రూపొందింది.

భారతదేశం, ఐరోపా దేశాల మధ్య వ్యాపార సంబంధానికి ప్రధాన వస్తువు, మలబార్ మిరియాలు. నీలిని మెడిటరేనియన్ ప్రాంతంలో వాడేవారు. వస్త్రాల్లో చిల్లర అమ్మకపు వ్యాపారం నడిచింది. అయితే, ప్రారంభంలో భారతదేశంలో ఐరోపా వస్తువులకు అంతగా గిరాకీ ఉండేది కాదు. ఇరువురి మధ్య వ్యాపార వస్తువుల అవసరాలు ఒకరి నొకరు తృప్తిపర్చుకొనేట్లుగా లేనందున, వర్తకం ముమ్మరంగా సాగలేదు. ఆసియా ఖండంలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. అక్కడ భారతీయ వస్త్రాలకు చెప్పలేని గిరాకీ ఉండేది. దక్షిణ ఆసియా రాజ్యాల్లో గల భారతీయ వస్త్రాల గిరాకీ, గుజరాత్ తూర్పు తీరం లోని సాలీల వస్త్రోత్పత్తి కార్యకలాపాలను విశేషంగా పెంచింది. తూర్పు సముద్ర జలాలపై భారతీయ వ్యాపారం అత్యంత లాభదాయకంగా ఉంది.

17వ శతాబ్ది ప్రారంభంలో భారతదేశపు విదేశీ వ్యాపారం పెద్ద మొత్తాల్లో కొనసాగలేదు. అక్బర్ మరణానంతరం విదేశీ వ్యాపారంలో కొంత మార్పు వచ్చింది. విదేశీ వర్తకులు క్రమేణా భారతదేశపు కాలికోలు, సురేకారం, నీలిమందు, ముడిపట్టు, ఇతర వస్తువులకు, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, నెదర్‌లాండ్స్‌లలో నూతన మార్కెట్లను స్థాపించారు. అంతకు ముందు పర్షియన్ అఖాతం, ఎర్ర సముద్రం నుండి మధ్యధరా సముద్రానికి, అట్లాంటిక్ ప్రాంతాలకు చేరే వస్తువుల రవాణా ఖర్చులు అధికంగా ఉన్నాయి. అందుకే, అట్లాంటిక్ సముద్ర తీరం చేరే వస్తువులు కేవలం సుగంధ ద్రవ్యాలకు, మందులకు, వింత వస్తువులకు పరిమితమైనాయి. లిస్బన్ నుండి తూర్పు దేశాలకు సముద్ర మార్గాన్ని కనిపెట్టడంతో, వ్యాపార నిర్వహణలో మార్పులు రావడమే కాకుండా, అట్లాంటిక్ దేశాలకు వస్తువులు చౌకగా, సమృద్ధిగా అందించబడ్డాయి.

BRAOU

15వ శతాబ్దంలో పశ్చిమ ఐరోపాకు, తూర్పు దేశాలతో గల వ్యాపార సంబంధాలకు, సుగంధ ద్రవ్యాలే ప్రధాన లక్ష్యం. వీటిలో మిరియాలు వారికి అధిక మొత్తాల్లో కావల్సిన సరకు. భారత దేశానికి, పశ్చిమ ఐరోపా దేశాలకు మధ్య నెలకొన్న వ్యాపారానికి చారిత్రక పునాదులు వేసిన వస్తువు, మిరియాలు. ఐరోపా ఖండానికి సరిపడనంత సుగంధద్రవ్యాల పరిమాణాలను పోర్చుగీస్‌వారు సరఫరా చేయాల్సొచ్చింది. 15వ శతాబ్దాంతానికి సరకులు ఈజిప్ట్ ద్వారా ఐరోపా చేరాయి. మలబార్ తీరంలో స్థానిక మిరియాలు, మలక్కా, లేదా దూర ప్రాచ్య దేశాల నుండి తెచ్చిన సుగంధ ద్రవ్యాలతో ఓడలు నింపబడి, ఇవి ఏడెన్, లేదా మోచాలలో, వేరే ఓడల్లోకి మార్చబడి (transhipped), సూయజ్ శాఖలో సరకును దించి, అక్కడ నుండి భూమార్గం, జల మార్గం ద్వారా మధ్యధరా సముద్ర తీరానికి తీసుకొనిపోబడేవి. ఇటలీ వర్తకులు దీన్ని పశ్చిమ దేశాలకు చేరవేసేవారు. లాభదాయకంగా ఉన్న ఈ వర్తకాన్ని పోర్చుగీస్‌వారు చేపట్టారు. దీన్ని వారు కేప్ ఆఫ్ గుడ్ హోప్ అగ్రం చుట్టూ అభివృద్ధి చేస్తుండగా, స్పెయిన్ అమెరికా ద్వారా తూర్పు ద్వీపాల నుండి సుగంధ ద్రవ్యాలను పొందుతూ వచ్చింది. పశ్చిమ ఐరోపా మిరియాల మార్కెట్‌లో పోర్చుగీస్‌వారిదే పైచేయి. మిరియాలు, చాల వరకు భారతదేశానివి లిస్బన్‌కు అధిక మొత్తాల్లో సరఫరా అయ్యాయి. అక్కడ నుండి డచ్, ఇంగ్లీష్ వర్తకులు మిరియాలను కొని, వాటిని వినియోగించే ఇంగ్లాండ్, ఫ్లాండర్స్, జర్మనీ మార్కెట్లకు పంపిణీ చేశారు. పోర్చుగల్‌ను స్పెయిన్ విలీనం చేసుకోవడంతో, మిరియాల వ్యాపారం దెబ్బతిన్నది. డచ్ వారు స్పెయిన్‌తో యుద్ధం చేస్తుండడం వల్ల, లిస్బన్ ఓడరేవు మూతబడి, మిరియాల ధరలు ఆకాశాన్నంటాయి. మిరియాల ఉత్పత్తి కేంద్రాలకు ఓడలను పంపాలనే నిర్ణయం తీసుకోబడ్డది. మొదట్లో డచ్‌వారు మిరియాల కోసం భారతదేశం రాలేదు. జావా, సుమత్రాల నుండి వాటిని పొందారు. పోర్చుగీస్ వారిని ఎదుర్కొని, తూర్పు ద్వీపాల్లో తమ వ్యాపారాన్ని నెలకొల్పారు. భారత దేశం తోటి వారికి సంబంధాలు కొంత ఆలస్యంగా స్థాపితమయ్యాయి. సుగంధ ద్వీపాల్లో ఐరోపా నుండి ఏ వ్యాపార వస్తువులను తెచ్చి అమ్మలేమని కనుక్కొన్న డచ్ వారు, భారతీయ వస్త్రాలను వినిమయ సాధనంగా పెట్టుకొన్నారు. డచ్‌వారి వలె ఇంగ్లీష్ వారు కూడా తూర్పు దేశాలతో వ్యాపారం కోసం ముందుకు వచ్చారు. మొదట జావా, సుమత్రాలలో సుగంధ ద్రవ్యాల కోసం ప్రయత్నించి, అక్కడ ఎదురైన ఇబ్బందులను తట్టుకోలేక, భారతదేశంతో వ్యాపార సంబంధాలను నెలకొల్పారు.

BRAOU

మిరియాలు ఐరోపాకు ప్రధాన దిగుమతి వస్తువుగా ఉండేది. ఆ తర్వాత కాలంలో దీని ప్రాముఖ్యత క్షీణించటానికి కారణం, భారతీయ వస్త్రాలు. తూర్పు ద్వీపాలకు భారతీయ వస్త్రాలను తెచ్చి, వ్యాపారం చేస్తున్న ఐరోపావారు, వీటిని తమ దేశాలకు విస్తృత పర్చడం సులభమని భావించారు. పోర్చుగీస్ వారు పశ్చిమ ఆఫ్రికా, బ్రెజిల్ తో వ్యాపారసంబంధాలను భారతీయ వస్త్రాల ద్వారా నెలకొల్పుకొన్నారు. మొట్టమొదట ఇంగ్లీష్ వారు సూరత్ నుండి వస్త్రాలను ఎగుమతి చేశారు. భారతదేశం నుండి ఐరోపాకు సాధారణ తెల్లని వస్త్రాలు, అద్దకపు వస్త్రాలు, చిన్‌ఝ్ (Chintz), జరీబూటా వస్త్రాలు, పట్టు బట్టల తాన్లు ఎగుమతయ్యాయి. ఆనాటి వివిధ వస్త్రాల ధరల వైఖరిని పరిశీలించినట్లయితే, పశ్చిమ భారతదేశం చౌక ధరల వస్త్రాలను తయారు చేయడంలో ప్రత్యేకత వహించినట్లు, అవి ఎక్కువగా ఆఫ్రికా బానిస వ్యాపారంలో ఉపయోగించినట్లు తెలుస్తుండగా, మద్రాస్, బెంగాల్ వస్త్రాలు మధ్య తరగతి, ఉన్నత వర్గీయులకు తగినట్లుగా ఉండేవని తెలుస్తోంది.

21.7.5.1 : నీలిమందు - సుదేకారం - నూలు వస్త్రాలు-ఇతర వస్తువులు

ఐరోపా దేశాలకు ప్రత్యేకంగా ఎగుమతైన వస్తువులను పరిశీలించినట్లయితే, నీలిమందు ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఉన్ని పరిశ్రమకు నీలి రంగు అవసరం. అంతకు ముందు ఐరోపా వారు వోడ్ (woad) నుపయోగించేవారు. వోడ్ స్థానాన్ని నీలి మందు క్రమంగా ఆక్రమించుకొంది. పోర్చుగీస్‌వారు

లిస్బన్‌కు తగుమాత్రమైన మొత్తాల్లో నీలిని తీసుకుపోయారు. మెడిటరేనియన్ ప్రాంతంలో దీని ఉపయోగం అధికంగా కనిపిస్తుంది. దీనికి ఉత్తరం వైపు గల ప్రాంతాలక్కూడా నీలిని తీసుకుపోవడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ, భారతదేశం లోని ఐరోపా కొనుగోలుదార్లు ముఖ్యంగా ఈ వస్తువును కోరారు. ఆనాడు భారతదేశంలో నీలి పంట విస్తారంగా పండింది. గంగా మైదానం లోని వివిధ ప్రాంతాల్లో, సింధ్‌లో, గుజరాత్‌లో, తూర్పు తీరం వెంబడి, స్థానిక వినియోగార్థమై నీలి పండించబడ్డది. మొదట్లో సర్‌ఖేజ్ (Sarkhej), లాహోరిలు మాత్రమే, నీలి ఎగుమతి కేంద్రాలు; అహ్మదాబాద్‌కు కొన్ని మైళ్ల దూరంలో ఉన్న సర్‌ఖేజ్, ఆనాడు నీలి ఉత్పత్తికి ప్రముఖ కేంద్రం. దీని ఉత్పత్తిలో అధిక భాగం పర్షియన్ అఖాతానికి ఎగుమతయ్యేది. లాహోరి నీలి మందు ఆగ్రాకు నైరుతి దిక్కున 50 మైళ్ల దూరంలో ఉన్న బియానా (బయానా) ప్రదేశంలో పండించబడ్డది. బియానా నీలి పరిశుద్ధంగా ఉండటమే కాకుండా, ఉండలు (balls)గా తయారుచేయబడ్డది. అందుకే దీన్ని 'గుండ్రం' (round) అని పిల్చేవారు. సర్‌ఖేజ్ నీలిని బిళ్లల రూపంలో తయారు చేయడం వల్ల దీన్ని 'చదును' (flat) అని పిల్చేవారు. పశ్చిమ ఐరోపాలో నీలి వినియోగం, దాని ధరపై ఆధారపడింది. క్రీ.శ. 1619లో లండన్‌కు పంపిన ఓడ సరకులో $\frac{3}{5}$ వంతు (బరువులో) నీలి సర్‌ఖేజ్ నుండి రాగా, $\frac{2}{5}$ వంతు బియానా నుండి వచ్చింది. ఈ రెండు కేంద్రాల నుండి ఆ తర్వాత కాలంలో కూడా, నీలి ఎగుమతి కొనసాగింది. డచ్ వారు ఇతర నీలి ఉత్పత్తి, సరఫరా కేంద్రాల అన్వేషణను చురుకుగా సాగించినందువల్ల, ఇతర ప్రాంతాల నుండి కూడ నీలి కొనుగోలు చేయబడ్డది. డచ్ వారు దక్కన్‌లో, చిటగాంగ్‌లో నీలిని పొందటానికి ప్రయత్నించారు. తూర్పు తీరం నుండి ఎగుమతులను అధికం చేయడమే వారి ప్రధాన ప్రయత్నం. పదిహేడో శతాబ్దాంతం నాటికి, నీలి మందు ఎగుమతి మొత్తాలు బాగా క్షీణించాయి. డచ్‌వారి ఎగుమతులు బాగా తగ్గుముఖం పట్టాయి. 1660లో ఇంగ్లీష్ వారు అతి తక్కువ ధరకు నీలిని కోరడం జరిగింది. ఈ క్షీణతకు కారణం, అమెరికా నుండి వచ్చే నీలి సరఫరాల పోటీ.

సురేకారం ఎగుమతిని ఆనాటి భారతీయ విదేశీ వ్యాపార ముఖ్య లక్షణంగా వర్ణించొచ్చు. తుపాకి మందు తయారీలో ఇది ఆవశ్యకమైన వస్తువు. కొంత కాలం ఐరోపావారు దీని డిమాండ్‌ను స్థానిక సరఫరాల ద్వారా తీర్చుకొన్నారు. 16వ శతాబ్ది ప్రారంభంలో యుద్ధ కళ అభివృద్ధి చెంది, సురేకారం అవసరం స్థానిక సరఫరాలను అధిగమించింది. భారతదేశంలో సురేకారం అధిక మొత్తాల్లో లభిస్తుందని కనుక్కోవడం, యుద్ధాలు చేసే జాతులకు గొప్ప అదృష్టమైంది. దీని మొదటి ఎగుమతి ప్రస్తావన స్పెయిన్ రాజు రాసిన జాబులో కనిపిస్తుంది. 1605 లో ఇతడు గోవా ప్రతినిధిని, స్వదేశానికి 10 లేక 12 పీపాల సురేకారాన్ని ప్రతి సంవత్సరం, మరల తాను ఆజ్ఞలను జారీ చేసేంతవరకు పంపమని ఆదేశించాడు. ఈ లేఖ వల్ల, పోర్చుగల్‌లో సురేకారం కొరత ఉన్నదని విదితమౌతుంది. అయితే, ఇందులో పంపమని అడిగిన సరకు పరిమాణం స్వల్పంగా ఉంది. దీనిక్కారణం, ఈ ఎగుమతి ప్రభుత్వ అవసరార్థమేకానీ, వ్యాపారార్థమైంది కాదు.

కోరమాండల్ తీరంలో డచ్‌వారు స్థావరాల నేర్పాటు చేసుకొన్న కొద్ది కాలానికే, వారు సురేకారం వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. 1621 లో పెద్ద మొత్తాల్లో దీన్ని ఎగుమతి చేశారు. తర్వాతి కాలంలో దీని కొనుగోలు కోరమాండల్ రికార్డ్‌ల్లో సాధారణమైన విషయంగా రూపొందింది. డచ్ వారు చూపిన మార్గాన్ని ఆంగ్లేయులు అనుసరించారు. ఇంగ్లాండ్‌లో కూడా దీని కొరత ఉన్నందున, 1624లో నౌకా కమీషనర్లు భారతదేశం నుండి సురేకారాన్ని డచ్చి వారివలె తెప్పించాలని తొందర పెట్టారు. భారతదేశం నుండి ఎగుమతైన సురేకారం, లండన్‌కు 1626 సంవత్సరాంతానికి చేరింది.

BRAOU

భారతదేశం వివిధ ప్రాంతాల నుండి సురేకారం విదేశాలకు పంపబడ్డది. కోరమాండల్ తీరం బాగా దోపిడీ చేయబడ్డది. అటుపిమ్మట, గుజరాత్, ఆగ్రా ప్రాంతాలు చెప్పుకోదగ్గవి. కొన్ని కొంకణ్ రేవులు కూడా దీన్ని ఎగుమతి చేశాయి. ఇంగ్లీష్ వారికి ఎగుమతైన సురేకారం, 1625 లో 45 టన్నులు, 1639లో 33 టన్నులు, 1643, 1648లలో 40 టన్నుల వరకుంది. డచ్ వారు పెద్ద పరిమాణాల్లో దీన్ని తీసుకెళ్ళినట్లు తెలుస్తూంది. క్రీ.శ. 1630-1650 మధ్య కాలంలో భారతదేశం నుండి వారి ఎగుమతులు 200 నుండి 300 టన్నుల వరకున్నాయి.

పాట్నాలో డచ్, ఇంగ్లీష్ ఫ్యాక్టరీల స్థాపన ఈ వ్యాపారాన్ని విశేషంగా విస్తృత పర్చింది. అంతేగాక, ఐరోపాలో దీని గిరాకీ కూడా ద్విగుణీకృతమైంది. 1653లో ఇంగ్లీష్ కంపెనీ 200 టన్నుల సురేకారానికి ఆర్డర్ నిచ్చింది. కంపెనీ గుత్తాధికారం పునరుద్ధరించబడ్డ తర్వాత, ప్రతి సంవత్సరం బెంగాల్ నుండి 800 టన్నుల సురేకారాన్ని ఇంగ్లాండ్‌కు పంపాలని నిర్ణయించడమైంది. 1661 లో డచ్‌వారు 1480 టన్నుల బరువు గల సురేకారాన్ని ఓడల్లో నింపారు. ఔరంగజేబ్ కాలం నాటికి, సురేకారం ప్రధాన వ్యాపార వస్తువుల శ్రేణిలో చేరింది.

ఔరంగజేబ్ గుజరాత్ ప్రతినిధిగా ఉన్నప్పుడు, (1646) సురేకారం ఎగుమతిని నిషేధించాడు. దీనిక్కారణం భారతీయ సురేకారంతో తయారైన తుపాకీ మందును ఐరోపావారు ముస్లిం రాజ్యాల మీద ప్రయోగించవచ్చుననే ఆతని భావన. గుజరాత్ నుండి అతడు బదిలీ కావడంతో, ఈ అడ్డంకి తొలగిపోయింది. ప్రభుత్వ అధికారుల జోక్యం కాకుండా, ఈ వ్యాపారంలో ఎదురైన మరో సమస్య, దీన్ని శుద్ధి చేయటం. దీని బరువు అధికంగా ఉంటుంది. కనక, దీని రవాణా బహు ప్రయాసకరమైంది. దీని మలినాలను తీసివేయటానికి, భారతీయులు మట్టి పాత్రలను వాడి, భాష్పీకరణం చేయు పద్ధతులు ఐరోపావారికి సంతృప్తికరంగా లేవు. తర్వాత వీరు లోహ కటాహాల్లో (chauldrons) దీన్ని పరిశుద్ధం చేసి, ఈ సమస్యను అధిగమించారు.

BRAOU

భారతదేశం, పశ్చిమ ఐరోపా దేశాల మధ్య నడచిన నూలు వస్త్రాల వ్యాపారం, వివిధ దశల్లో అనేక మార్పులను చెందుతూ వచ్చింది. పదిహేడో శతాబ్దం ప్రారంభంలో పశ్చిమ ఐరోపాలో భారతీయ నూలు వస్త్రాలకు మంచి మార్కెట్లు లేవు. తర్వాత కాలంలో వీటికి గిరాకీ పెరిగింది. కోరమాండల్, గుజరాత్ వస్త్రాలను ఇండోనేషియా ఆర్చిపెలాగోకు తెచ్చి, వ్యాపారం చేస్తున్న ఐరోపా వారు, వీటిని తమ దేశాలకు విస్తృతపర్చడం సులభమని భావించారు. మొదట్లో ఆంగ్లేయులే ఈ వ్యాపారాన్ని సాగించి, ఆధిక్యతలో ఉన్నారు. 17వ శతాబ్దం ద్వితీయార్ధం నుండి, డచ్‌వారు వస్త్రాల వ్యాపారంలో కాలిడినారు. మొదట్లో కొద్ది మొత్తాల్లో మచ్చుకు భారతీయ వస్త్రాలు లండన్‌కు పంపబడ్డాయి. ఇంగ్లాండ్‌కు వస్త్ర ఎగుమతులను పెంచమని గుమస్తాలకు ఆజ్ఞలను జారీ చేసే ముందు, కంపెనీ అక్కడ దాని గిరాకీని పరిశీలిస్తూ వచ్చింది. క్రీ.శ. 1609 లో విలియమ్ ఫించ్ (William Finch) పశ్చిమ భారతదేశంలో అందుబాటులో ఉన్న, ఐరోపా మార్కెట్లకు తగినటువంటి వివిధ రకాల నూలు వస్త్రాల పట్టికను, ఇంగ్లాండ్‌కు పంపాడు. అందులో ఇతడు గుజరాత్‌లో తయారయ్యే మేలైన తెల్లని వస్త్రాలు, భారతీయ కాలికోలు, అధిక లాభాలను కల్గజేస్తాయని పేర్కొన్నాడు. అంతేకాక, తెల్లని వస్త్రాలు ఉత్తర ఆఫ్రికా మార్కెట్లకు, లేదా మూర్‌లు ఈ వస్త్రంతో తమ కాబయలు (Cabayas) తయారుచేసుకొనే లెవంట్ (Levant) ప్రాంతానికి పంపవచ్చని, కాలికోలు స్వదేశంలో చక్కని బొంతలు తయారుచేసుకోవడానికి, పరదాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నాడు.

ఇంగ్లీష్‌వారు సూరత్ నుండి వస్త్రాలను ఎగుమతి చేశారు. కాలికోకు డిమాండ్ సత్వరంగా పెరిగింది. 1619లో 14,000 బట్టల తాన్లు ఎగుమతయ్యాయి. 1625 లో ఆర్డర్ చేసిన బట్టల తాన్లు 200,000 లకు పెరిగింది. ఈ కాలంలో ఐరోపాలో భారతీయ నూలు వస్త్రాల అధిక గిరాకీకి కారణం, అక్కడ తయారయ్యే వాటికన్నా, వీటి ధరలు తక్కువగా ఉండటం. 1632-3 ప్రాంతంలో గుజరాత్‌లో సంభవించిన క్షామం, వస్త్ర వ్యాపారాన్ని దెబ్బ తీసింది. అటుపిమ్మట పదిహేడో శతాబ్దం మూడో పాదంలో, భారతీయ వస్త్రాలకు ఆదరణ పెరిగింది. 1664లో ఇంగ్లీష్ కంపెనీ 7,50,000 తాన్ల బట్టలను భారతదేశం నుండి దిగుమతి చేసుకొంది. దిని విలువ, కంపెనీ చేసిన మొత్తం వ్యాపారంలో 73% ఉంది. డచ్‌వారు ఆమ్‌స్టర్‌డామ్‌లో పంచ వర్ష (1684-9) కాలంలో అమ్మిన భారతీయ వస్త్రాల సంఖ్య 1.12 మిలియన్ తాన్లు. 1680 ప్రాంతంలో భారతీయ నూలు వస్త్రాల ఎగుమతులు గణనీయంగా వ్యాప్తి చెందాయి. కాని, 18 వ శతాబ్దంలో నూలు వస్త్రాల విస్తరణ రేటు ప్రబలంగా కొనసాగలేదు. దీనిక్కారణం అనేక ఐరోపా దేశాలు రక్షణ సుంకాలను విధించడం.

మొదట్లో ఆంగ్లేయులు పోర్చుగీస్, డచ్, ఫ్రెంచ్‌వారి పోటీకి తట్టుకోలేక పోయారు. పోర్చుగీస్ వారు, ఫ్రెంచ్‌వారు, డచ్‌వారు, వస్త్రాలు నేయడానికి, నేత పనివారికి ముందుగానే కొంత డబ్బు నిచ్చేవారు. అంతేగాక, వస్త్రాల నాణ్యాన్ని గూర్చి అంత పెద్దగా పట్టించుకోలేదు. ఆంగ్లేయులు ముందుగా వైకమిచ్చేవారు కాదు. వస్త్రాల నాణ్యత బాగా ఉండాలని పట్టుబట్టేవారు. కనక, నేతపని వారు ఆంగ్లేయులంటే ఇష్టపడేవారుకాదు. అందుచేత, ఆంగ్లేయులు తమ ప్రత్యర్థులను తొలగింపజేసి, వస్త్రాల వ్యాపారంలో ఏకస్వామ్యం పొందాల్సిన అవసర మేర్పడింది. ఇంగ్లాండ్‌లో 18వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవ ఫలితంగా, ఆంగ్లేయులు నూలు సరకుల వ్యాపారంలో వాణిజ్య పద్ధతి (mercantalism) ని అనుసరించారు.

నీలి, సురేకారం, కాలికోలు మొదలగు వస్తువులు పశ్చిమ ఐరోపాతోటి భారతదేశపు వ్యాపార సంబంధాలకు ముఖ్య ఆధారంగా రూపొందాయి. వీటితోపాటు, నూలు (yarn) సముద్ర రవాణాకు తగినట్లుగా ఉండి, దీనిలో క్రమమైన వ్యాపారం పెంపొందింది. మొదట్లో నూలు సరకులు ఇంగ్లాండ్‌లో ఆహ్వానించబడలేదు. కాని, 1622 లో గుమస్తాలు దీన్ని కొనడం ప్రారంభించడంతో, గుజరాత్ నుండి 525 బేళ్ల నూలు సరకు ఇంగ్లాండ్ కప్పగించబడ్డది. డచ్‌వారు కోరమాండల్ నుండి తక్కువ మొత్తాల్లో నూలు ఎగుమతులను క్రమమైన పద్ధతిలో కొనసాగించారు. 1630లో వీరి అవసరం 150 బేళ్లు మాత్రమే. తర్వాత దశాబ్దంలో వీరి డిమాండ్ 400 బేళ్లకు పెరిగింది.

ఆనాడు పశ్చిమ ఐరోపాలో నేటివలె పంచదార వినియోగం సాధారణమైంది కాదు. అది కొంత వరకు వ్యయభరితమైన విలాస వస్తువుగా ఉండేది. ఐరోపాలో బీట్-షుగర్ (beet-sugar) పరిశ్రమ ప్రారంభంకానందున, చెఱకు - పంచదారను (cane-sugar), చైనా, భారతదేశం తూర్పున సరఫరా చేయగా, బ్రెజిల్, ఎన్‌టిల్లెస్ (Antilles)లు పశ్చిమంలో సరఫరా చేశాయి. ఈ కాలంలో డచ్‌వారు చైనా, అమెరికాల నుండి జరిగే పంచదార వ్యాపారాన్ని నియంత్రించడమే కాకుండా, భారతదేశం నుండి పంచదార ఎగుమతులను నిర్వహించారు. భారతదేశ పంచదార ముఖ్యంగా మూడు రకాలుగా ఉండేది. అవి: 1. ముతక పంచదారైన బెల్లం (jaggery);. దీన్ని ఎగుమతి చేసేవారు కాదు. 2. తెల్లటి 'పంచదారైన పొడి పందార' (powder sugar); 3. పెద్ద స్ఫటికాలుగా ఉన్న, పరిశుద్ధమైన, వ్యయభరితమైన 'కలకండ' (candy). బెంగాల్ పంచదార మంచిగా ఉండేది. దాని వెల కూడా తక్కువ. సూరత్ లోని ఇంగ్లీష్ కంపెనీ గుమస్తాలు ఇంగ్లాండ్‌తో అక్రమమైన వ్యాపారాన్ని, పొడి

BRAOU

పంచదార, కలకండలతో నడిపించారు. సూరత్ పంచదార వర్తకంలో డచ్‌వారు చురుకైన పాత్రను నిర్వహించినట్లు కనిపించదు. అయితే, పరిస్థితులు అనుకూలించినప్పుడు, భారతదేశ తూర్పు తీరంలో వీరు పెద్ద మొత్తాల్లో ఈ వ్యాపారాన్ని పెంపొందించినట్లు తెలుస్తూంది. 1636 నాటికి డచ్‌వారు బెంగాల్ పంచదారను మచిలీపట్నం ద్వారా ఎగుమతి చేస్తుండేవారు. 1640 నాటికి వారి వ్యాపారం బాగా విస్తృతమై, బటేవియాకు పంపే సాంవత్సరిక సరకు పరిమాణం, సుమారుగా 500,000 పౌన్లకు పెరిగింది. బెంగాల్ నుండి పంచదార వర్తకాన్ని ఇంగ్లీష్ కంపెనీ మందకొడిగా పెంపొందించింది.

ఐరోపాతోటి ఎగుమతి వ్యాపారంలో పదిహేడో శతాబ్దం మొదటి భాగం ఒక సుదీర్ఘమైన ప్రయోగాత్మక కాలం. దీని మొదటి దశాబ్దంలో తూర్పు తీరంలో డచ్‌వారు, పశ్చిమ తీరంలో ఆంగ్లేయులు నెలకొని, ఏ వస్తువుల క్రయ విక్రయాలు చేయాలో, అనుభవం ద్వారా తెలుసుకోవడం ప్రారంభించారు. పది సంవత్సరాల తర్వాత డచ్‌వారు నీలిమందు, సురేకారాన్ని కనుక్కొని, ఆ వస్తువుల్లో వ్యాపారాన్ని నడిపారు. ఇంగ్లీష్ వారు శ్రేష్ఠమైన నీలి మందులో వర్తకాన్ని స్థాపించి, మరో వైపు అతి ప్రధానమైన కాలికోల ఎగుమతి వ్యాపారంకై పునాదులు వేస్తూవచ్చారు. 1625 నాటికి సూరత్, ఐరోపా దేశాల తోటి వర్తకంలో ప్రధానమైన ఓడరేవుగా స్థాపితమైనట్లు కనపడుతూంది. తూర్పు తీరం కొంత వరకు విదేశీ కొనుగోలుదార్లకు తెలియని ప్రాంతం. 1630 ప్రాంతంలో గుజరాత్‌లో సంభవించిన క్షామం, విదేశీ వ్యాపారంలో గొప్ప మార్పును తెచ్చింది. గుజరాత్ చేస్తున్న చాలీ చాలని ఎగుమతులను భర్తీ చేయడం కోసం, దేశం లోని వివిధ ప్రాంతాలు ముందుకు వచ్చాయి. డచ్ వర్తకులు బెంగాల్‌ను గొప్ప వ్యాపార కేంద్రంగా రూపొందించారు. అయితే, మొదట్లో దీన్ని వారు ఆసియా వర్తకాభివృద్ధి కోసమే ఉపయోగించడం జరిగింది. 1650 తర్వాత తూర్పు తీరం ఐరోపా వర్తకంలో ప్రముఖ పాత్ర నిర్వహించింది. ఈ తీరం సుప్రసిద్ధం కావటానికి కొంత వరకు, మద్రాస్ కాలికోలు, చౌక ధర గల బీహార్ సురేకారం, బెంగాల్ పట్టు, పంచదారను సరఫరా చేయడం కారణాలు. దక్కన్‌లో మహోత్పాతాల విజృంభణ, సూరత్ రేవును కుంటుపర్చింది.

ఐరోపా లోని వృద్ధి పొందుచున్న మార్కెట్లతో, భారతదేశానికి ఏర్పడ్డ నూతన వాణిజ్య సంబంధాల వల్ల, దేశంలో పరిస్థితులు పూర్తిగా మార్పు చెందాయి. పోర్చుగీస్ వారు వ్యాపారాభివృద్ధి కోసం అప్పుడున్న అవకాశాలను స్వల్పంగా ఉపయోగించుకొన్నారు. కాని, డచ్‌వారు, ఆంగ్లేయులు భారతదేశానికి విభిన్నమైన లక్ష్యాలతో వచ్చి, విభిన్న పద్ధతుల ననుసరించి, తుదకు అమోఘమైన ఫలితాలను పొందారు. వారి ఏజెన్సీల వల్ల భారతీయ వస్తువులు ఆమ్‌స్టర్‌డామ్, లండన్, పారిస్ మార్కెట్లలో ఆదరణను అందుకొన్నాయి. పశ్చిమంలో లాభాలను ప్రసాదించే తూర్పు దేశాల వస్తువుల కోసం, వీరు క్రమపద్ధతిలో అన్వేషణ జరిపారు. తత్ఫలితంగా, ఒక నూతన వ్యాపార వ్యవస్థాపన ప్రారంభించబడ్డది. ప్రారంభ దశలో ఈ వ్యవస్థ సాధించిన విజయాలు ఉపేక్షింపదగ్గవైనా, ఆ తర్వాతి కాలంలో అది పొందిన లాభాలు అపరిమితాలు.

21.8 : ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావం

మొగలాయిల కాలంలో స్వదేశీ, విదేశీ వర్తకం ముమ్మరంగా సాగింది. వ్యాపారంలో పెరుగుదల వస్తూత్పత్తిలో పెరుగుదలకు దారితీసింది. వ్యాపారం అనేక మంది ప్రజలకు జీవన భృతిని కల్పించింది. పూర్వం కంటే వివిధ ప్రాంతాలను కలుపుతూ, అనేక మార్గాలు నిర్మించబడ్డాయి. కోశీ వ్యాపారం పెంపొందటమే కాక, దేశంలో నాణేల ఉపయోగం ఎక్కువైంది. ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా

BRAOU

దేశాలతో జరిగిన వ్యాపారం, అశేష లాభాలను ఆర్జించి పెట్టింది. ఐరోపా దేశాలతో వ్యాపారం, పోర్చుగీస్, డచ్, ఆంగ్లేయులు, ఫ్రెంచ్ వారితో సాగింది. భారతీయ వస్తువులకు వెలను, పీరు వెండి, బంగారంతో చెల్లించినందున, దేశం లోకి ఈ విలువైన లోహాలు ప్రవాహంలా వచ్చాయి. పశ్చిమ తీరంలో గోవా, సూరత్, డయ్యూ, డామన్‌లు, బొంబాయి, తూర్పు తీరంలో మద్రాస్, మచిలీపట్నం, హుగ్లీ, కలకత్తా రేవులు పట్టణాలుగా వర్ధిల్లాయి. విదేశీ వర్తకం భారతదేశానికి అనుకూలంగా ఉంది.

వాస్కోడగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనడంతో, భారతదేశ చరిత్ర గతి మారింది. అయితే, ప్రథమంగా వ్యాపారం చేయు ఉద్దేశం తోనే ఐరోపావారు భారతదేశానికి వచ్చారు. అధిక లాభాలను గడించారు. తర్వాత రాజకీయాధికార స్థాపనకు ఆసక్తిని కనబర్చారు. ఘోర పోరాటాలకు దిగారు. బెంగాల్‌లో ఘన విజయాన్ని సాధించిన బ్రిటీష్ వారు, అక్కడ తమ అధికార స్థాపనకు పునాదులు వేసి, కొద్దికాలానికే దేశవ్యాప్తంగా అధికారాన్ని నెలకొల్పారు.

21.9 : సంగ్రహంగా

1. మొగల్ యుగంలో స్వదేశీ, విదేశీ వ్యాపారాలు వడివడిగా సాగాయి.

2. ఆ కాలంలో ద్రవ్య వినియోగం ఎక్కువ. టుమన్, అష్రఫి, షహ్రబి, దామ్, రూపాయి, మొహర్, ఇత్యాదివి అనాడు చెలామణిలో ఉన్న నాణేలు.

3. ప్రజలకు బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. హుండీలు, భీమా పద్ధతి కూడా ఉన్నాయి.

4. మొగల్‌ల కాలంలో క్రయ విక్రయాల కోసం వస్తువులను తూచేవారు. రట్టి, మాష, తుల, శేరు, మణుగు అని బరువులను విభజించారు.

5. స్వదేశీ వ్యాపారం వివిధ ప్రధాన పట్టణాల మధ్య కొనసాగింది. ఈ వ్యాపారాన్ని స్వదేశీ వర్తక కులాలు నిర్వహించాయి. వీర్జివోర, మీర్‌జుమ్లా, మలేగాచెట్టి మొదలగు వారు, నాటి గొప్ప వర్తకులు. సరకు రవాణా రహదారుల ద్వారా, నదుల ద్వారా జరిగింది. కాంబే, గోవా, డయ్యూ, కాలికట్, కొచ్చిన్, నాగపట్నం, మచిలీపట్నం, చిటగాంగ్ గొప్ప రేవులు.

6. మొగల్‌ల కాలంలో విదేశీ వాణిజ్యం అనుకూలంగా ఉంది, ఐరోపా వాసుల రాక విదేశీ వ్యాపారాన్ని ఇనుమడింప చేసింది. భారతదేశానికి పర్షియా అఖాతం, తూర్పు ఆఫ్రికా, ఆగ్నేయాసియా రాజ్యాలతో మంచి వర్తక సంబంధాలుండేవి.

7. మన దేశంతో వ్యాపారాన్ని సల్పిన ఐరోపా జాతుల్లో, పోర్చుగీస్, డచ్, ఆంగ్లేయులు, ఫ్రెంచ్‌వారు ముఖ్యులు. ఆనాడు ఇరువురి మధ్య వ్యాపారానికి ముఖ్య కారణం మిరియాలు. ఐరోపా వారు భారతదేశ వస్తువులను వెండి, బంగారమిచ్చి తీసుకొనేవారు.

8. జహంగీర్, షాజహాన్, ఔరంగజేబ్ కాలాల్లో, డచ్, ఇంగ్లీష్ వాళ్లు భారతదేశంతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలను నెలకొల్పారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, నెదర్‌లాండ్స్‌లలో భారతీయ వస్తువులకు మాతన మార్కెట్లు స్థాపితమయ్యాయి.

BRAOU

9. ఐరోపా దేశాలతోటి వ్యాపారం లోని వస్తు వ్యవస్థలో, నీలిమందు, సురేకారం, నూలు వస్త్రాలు, నూలు, పంచదార చోటుచేసుకొన్నాయి.

21.10 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. మొగల్‌ల కాలంలో స్వదేశీ వర్తకమెలా సాగింది?
2. మొగల్ యుగంలో విదేశీ వాణిజ్యం కొనసాగిన తీరును విశదపర్చండి.

II. క్రింది వాటికి లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మొగల్‌ల కాలం నాటి ద్రవ్య వ్యవస్థను సమీక్షించండి.
2. మొగల్‌ల పాలనలో బ్యాంకింగ్, ఋణ సౌకర్య పద్ధతులు ప్రజల కెలా మేలు చేకూర్చాయో సమీక్షించండి.
3. మొగల్ పాలనలో తూకాలు, కొలతలు, వ్యాపారాభివృద్ధి, ప్రజాసంక్షేమాని కెంతవరకు తోడ్పడ్డాయి?
4. మొగల్ సామ్రాజ్య ఆర్థిక వ్యవస్థపై వర్తక వాణిజ్యాల ప్రభావాన్ని పరిశీలించండి?

BRAOU

21.11 : ఉపయుక్త గ్రంథాలు

Ashraf, K.M.	:	**Social and Economic Conditions in Medieval India,**
Chopra, P.N., Puri, B.N., & Das, M.N.	:	**A Social, Cultural and Economic History of India, Vol. II - Medieval India.**
Foster, W	:	**English Factories in India (1655-60)**
Iswari Prasad	:	**Medieval India**
Majumdar, R.C. (Ed)	:	**The Mughal Empire, Bharatiya Vidya Bhavan Series, Vol. VII.**
Moreland, W.H.,	:	**India At the death of Akbar (An Economic Study).**
"	:	**From Akbar to Aurangazeb. (A Study in Indian Economic History)**
Pant, D.,	:	**Commercial Policy of Mughals**
Srivastava A.L.	:	**Mughal Empire**

Tapan Raychaudhuri & Irfan Habib : **The Cambridge Economic History of India, Vol. I.**

డా. పి. రామలక్ష్మి : భారత సామాజిక, ఆర్థిక చరిత్ర (క్రీ.శ. 1000 - 1707), తెలుగు అకాడమి ప్రచురణ.

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

BRAOU

భాగం-22 : హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావం : సాహిత్యం, కళ, వాస్తుకళ

విషయక్రమం

22.0 : లక్ష్యాలు

22.1 : పరిచయం

22.2 : హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావం

- 22.2.1 : హిందూ కుల వ్యవస్థపై ప్రభావం
- 22.2.2 : పర్దా పద్ధతి ప్రవేశం
- 22.2.3 : బాల్య వివాహాలు
- 22.2.4 : జౌహార్ పద్ధతి
- 22.2.5 : బానిసత్వం సర్వసాధారణం కావడం
- 22.2.6 : హిందువుల దుస్తులు, ఆహారం, సాంఘిక సభ్యతలపై ప్రభావం
- 22.2.7 : ఇతర ప్రభావాలు

22.3 : సాహిత్యం

- 22.3.1 : ఉర్దూ భాష పుట్టుక
- 22.3.2 : సంస్కృతం
- 22.3.3 : దేశీయ భాషల అభివృద్ధి
  - 22.3.3.1 : హిందీ
  - 22.3.3.2 : బెంగాలీ
  - 22.3.3.3 : అస్సామి
  - 22.3.3.4 : పంజాబీ
  - 22.3.3.5 : కాశ్మీరీ
  - 22.3.3.6 : గుజరాతి
- 22.3.4 : దక్కన్‌లో దేశీయ భాషల అభివృద్ధి
  - 22.3.4.1 : మరాఠీ
  - 22.3.4.2 : ఒరియా
  - 22.3.4.3 : కన్నడ
  - 22.3.4.4 : తెలుగు

BRAOU

22.3.4.5 : తమిళం

22.3.4.6 : మళయాళం

22.4 : వాస్తు కళలు

22.4.1 : మసీదులు

22.4.2 : సమాధులు

22.4.3 : మొగలాయి వాస్తువు

22.4.4 : హిందూ వాస్తువు

22.4.5 : ప్రాంతీయ ఇస్లామిక్ వాస్తు రీతులు

22.4.5.1 : పంజాబ్ శైలి

22.4.5.2 : కాశ్మీర్ శైలి

22.4.5.3 : బెంగాల్ శైలి

22.4.5.4 : జాన్‌పూర్ శైలి

22.4.5.5 : గుజరాత్ శైలి

22.4.5.6 : మాళ్వా శైలి

22.4.5.7 : దక్కన్ శైలి

22.4.6 : శిల్పం

22.4.7 : చిత్రలేఖనం

22.4.8 : సంగీతం

22.4.9 : నృత్యం

22.4.10 : లేఖన కళ (calligraphy)

22.4.11 : తోటలు

22.5 : సంగ్రహంగా

22.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

22.7 : ఉపయుక్త గ్రంథాలు

22.0 : లక్ష్యాలు

ఈ భాగాధ్యయనం ద్వారా క్రింది విషయాలను అవగాహన చేసికోగల్గాలి:

- హిందూ సమాజం లోని కుల వ్యవస్థ, పర్దా పద్ధతి, బాల్య వివాహాలు, సతి, బానిసత్వం, ఆహారపు అలవాట్లు, వస్త్ర ధారణపై ఇస్లాం మత ప్రభావం

BRAOU

- సాహిత్య రంగంలో ఉర్దూ భాషోత్పత్తి, దేశీయ భాషల అభివృద్ధి
- వాస్తు కళలలో ఇండో-ఇస్లామిక్ వాస్తువు, ప్రాంతీయ వాస్తు నిర్మాణాలు, శిల్పం, చిత్ర లేఖనం, సంగీతం, ఇతర కళలు.

22.1 : పరిచయం

పశ్చిమ ఆసియా లోని అరేబియా దేశంలో మొహమ్మద్ ప్రవక్త (క్రీ.శ. 570-632) ఇస్లాం మతాన్ని స్థాపించాడు. ఈ మతానికి ఏకేశ్వరోపాసన, నిర్గుణోపాసన, నిరాడంబర ప్రార్థనా విధానం, సాంఘిక సమానత్వం, ముఖ్య లక్షణాలు. ఇస్లాం మతాన్ని అవలంబించేవారిని ముస్లిం లంటారు. ముస్లింల పవిత్ర గ్రంథం కొరాన్. తమ మతాన్ని వ్యాపింప చేయడం కూడా ముస్లింల పవిత్ర కర్తవ్యమని, కొరాన్ ఆజ్ఞాపించింది. కనక, అరబ్బులు సమైక్య జాతిగా రూపొంది, మతావేశంతో ఇస్లాం వ్యాప్తికి పూనుకొన్నారు. అనాదిగా అరబ్బులు భారతదేశంతో వాణిజ్యం చేస్తుండేవారు. పశ్చిమ తీరంలో వారికి కొన్ని వర్తక కేంద్రాలున్నాయి. నూతన మతోత్సాహంతో ప్రేరేపితులైన అరబ్బులు, భారతదేశంలో విగ్రహారాధనను నిర్మూలించాలని, సిరిసంపదలను దోచుకోవాలని, తమ మత వ్యాప్తిని గావించాలని నిశ్చయించారు. క్రీ.శ. 711 లో అరబ్బులు సింధ్ నాక్రమించడంతో, భారతదేశంలో ప్రప్రథమంగా ముస్లిం పాలన నెలకొన్నది. అయితే, సుస్థిరమైన ముస్లిం పాలన మాత్రం, క్రీ.శ. 1206 లో ఢిల్లీ సుల్తాన్‌ల రాజ్య స్థాపనతో ఆరంభమై, 1757 ప్లాసి యుద్ధంతో అంతమైంది. ఈ సుదీర్ఘమైన యుగంలో రెండు భాగాలున్నాయి. అవే, ఢిల్లీ సుల్తాన్‌ల యుగం (క్రీ.శ. 1206-1526), మొగల్ యుగం (1526-1757).

22.2 : హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావం

ముస్లింల రాకతో భారతదేశపు సాంఘిక జీవనంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకొన్నాయి. ప్రాచీన కాలంలో భారతదేశంపై దండెత్తి వచ్చిన గ్రీక్‌లు, శకులు, హూణులు, ఇత్యాది జాతులు ఇక్కడ స్థిరపడి, భారతీయ సంస్కృతిలో విలీనమయ్యారు. అయితే, ముస్లింలకు నిర్దిష్టమైన మతాచారాలు, నాగరికతా సంస్కృతులున్నందువల్ల, వారు హిందూ ప్రజానీకంలో కలిసిపోక, తమ ప్రత్యేకతను నిలుపుకొన్నారు. అంతేగాక, తమ జన్మ భూమి లోని దేశాలతో ప్రబలమైన సంబంధాలను పెట్టుకుంటూ వచ్చారు. అందువల్ల, దేశంలో రెండు ప్రత్యేక మతాల ననుసరించే భిన్న వర్గాలు ఏర్పడ్డాయి.

ముస్లింలు పాలక వర్గానికి చెందినందువల్ల, ఉన్నత ఉద్యోగాలన్నీ వారివే అయ్యాయి. వారిలో అధికార మదం పెంపొందింది. పాలిత వర్గమైన హిందువులు రాజకీయంగా, సాంఘికంగా అనేక ఇబ్బందులకు లోనయ్యారు. హిందువుల మీద పన్నుల భార మధికం. వీరిపై అనేక కఠిన నిబంధనలు విధించబడ్డాయి. హిందువుల జీవితాలను నిరాశా నిస్పృహలు వెంటాడాయి. ఇబ్నబతూతా వంటి విదేశీ యాత్రికుడు, ఆనాడు భారతదేశంలో పాలకులకు, పాలితులకు మధ్య, స్నేహసహకారాలకు బదులు ద్వేషం, విరోధం తీవ్రంగా ఉన్నాయని రాయడంలో, ఎంతో వాస్తవికత ఉంది. మహ్మదీయులు తమ మత వ్యాప్తికి పూనుకొని, హిందువులను 'కాఫర్లని' నిందిస్తే, హిందువులు స్వమతరక్షణాసక్తులై, ముస్లింలను 'మ్లేచ్ఛ'లని వ్యవహరించారు.

BRAOU

భారతీయ ముస్లిం సమాజంలో క్రమంగా మార్పు రాసాగింది. అరబ్బులు, పారశీకులు మొదలైన విదేశీయ జాతులు ఉన్నతోద్యోగాల్లో, విలాస జీవితాన్ని మరిగి, వీరసించసాగారు. విదేశీ జాతులతోపాటు, నానాటికి దేశీయ ముస్లింల (ప్రాణ భీతితో, ఉద్యోగాపేక్షతో, అధికార కాంక్షతో ఇస్లాంను స్వీకరించిన హిందువులు) సంఖ్య పెరిగి, వీరిరువురి మధ్య అధికారం కోసం సంఘర్షణ ప్రారంభమైంది. దీంతో, హిందువుల పట్ల సుల్తాన్‌ల దృక్పథంలో మార్పు రాసాగింది. హిందువులను కొలువులో, పరిపాలనా మార్పు రాసాగింది. హిందువులను కొలువులో, పరిపాలనా యంత్రాంగంలో, సైన్యంలో సుల్తాన్‌లు చేర్చుకోవడాన్ని ప్రారంభించారు.

రాజకీయ మార్పులతోపాటు, క్రమంగా సాంఘికంగా కూడా, మార్పులు రాసాగాయి. హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరిని అణగద్రొక్కటం అసంభవమని ముస్లింలు గ్రహించారు. అట్లాగే, హిందువులు సైతం ఈ దేశంలో చిరస్థాయిగా స్థిరపడటానికి వచ్చిన ముస్లింలతో నిరంతరం పోరాటాన్ని జరపటం నిరర్థకమని తెలుసుకొన్నారు. ఈ విధమైన పరస్పర అవగాహన వల్ల, హిందూ, ముస్లిం వర్గాలు చాల సన్నిహితం కాసాగాయి. ముస్లింలు తమను తాము భారతీయులుగా పరిగణించడం ప్రారంభించారు. భారతదేశాభిమానాన్ని అమీర్ ఖుస్రూ వంటి ముస్లిం కవులు తమ రచనల్లో వ్యక్తం చేయడం, బహు గమనార్హమైన విషయం. చాలా కాలం కలిసి జీవించినందువల్ల, హిందూ ముస్లింలు పరస్పరం ఒకరి నొకరు ప్రభావితం చేసుకొన్నారు. అనేక హిందూ ఆచారాలను, ముస్లింలు అనుసరించారు. వీరు శకునాల్లో, జాతకాల్లో, లగ్నాల్లో నమ్మకాన్ని పెంచుకొన్నారు. మృత్యు ముఖంలో ఉన్నవారిని భూశయనం చేయడం, మృతుల పట్ల గౌరవానికి చిహ్నంగా ఆ జుట్టును తీసి వేయడం, విధవలు సొమ్ములు, రంగు బట్టలను ధరించటం మానడం, ఇత్యాది ఆచారాలను అవలంబించారు. హిందూ సాధువులను అనుకరించి, ముస్లింలలో బైరాగులు వెలిశారు. ముస్లింలు తమ మత గురువులకు పాదాభివందనం చేయసాగారు. సూఫీలలో చాల మంది హిందువుల ఆచార వ్యవహారాలను అనుకరించారు. ఈ విధంగా, సాంఘికంగా హిందూ, ముస్లిం వర్గాలు సన్నిహితమై, భారతీయమైన నూతన జీవన విధానం 16వ శతాబ్ది నాటికి రూపొందింది. ముస్లిం సంపర్కం వల్ల, రాజకీయంగా, సాంఘికంగానే కాకుండా భాషా రంగంలో, కళలలో సైతం, విశేషమైన మార్పులొచ్చాయి.

BRAOU

22.2.1 : హిందూ కుల వ్యవస్థపై ప్రభావం

ఇస్లాం మత ప్రభావం వల్ల, హిందువుల కుల వ్యవస్థ అతి పరుషంగా మారింది. కులం కట్టుబాట్లను విధిగా ఆచరించడం జరిగింది. హిందువులు ఇస్లాం మతం లోకి మారకుండా ఉండటానికి, ఈ విధమైన నిబంధనలు ఏర్పాటు చేయబడ్డాయి. నూతన పరిస్థితుల కనుగుణంగా, హిందూ సమాజం లోని సాంఘిక సంబంధాలను సరిదిద్దాలనే లక్ష్యంతో, స్మృతులపై పెక్కు వ్యాఖ్యానాలు రచించబడ్డాయి.

22.2.2 : పర్దా పద్ధతి ప్రవేశం

భారతదేశాన్ని మహ్మదీయులు ఆక్రమించడం వల్ల కల్గిన ఫలితాల్లో మరొకటి, హిందూ సమాజంలో పర్దా పద్ధతి వ్యాప్తి చెందటం. ముస్లింలు దేశానికి రాకముందు, హిందూ స్త్రీలు పర్దాను ధరించకుండా, స్వేచ్ఛగా తిరుగుతుండేవారు. ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలనా కాలం నుండి, పర్దా వేసుకోవాలని వారు నిర్బంధించబడ్డారు. ఆనాడు హిందూ స్త్రీలను ఎత్తుకుపోవడం సర్వసాధారణమైంది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవటానికే, పర్దా పద్ధతి ప్రవేశపెట్టబడ్డది. స్త్రీలు భయటికి వెళ్ళాల్సి వచ్చినప్పుడు, తెరలతో కూడి ఉన్న పల్లకీల్లో గానీ, లేదా పర్దా వేసుకొని గానీ, వెళ్ళేవారు.

22.2.3 : బాల్య వివాహాలు

ఇస్లాం ప్రభావం వల్ల, హిందూ సమాజంలో బాల్య వివాహాలు ముమ్మరంగా జరిగాయి. అందమైన హిందూ బాలికలను మహమ్మదీయ పాలకులు, వారి ఉన్నతాధికారులు బలవంతంగా తీసుకుపోయి వివాహం చేసుకొంటున్నందువల్ల, చిన్నతనం లోనే వీరికి వివాహాలను చేసేవారు. మహమ్మదీయులు ఎత్తుకుపోకుండా తమ ఆడపిల్లలను రక్షించుకోవడానికి, ఆనాటి తల్లిదండ్రులకు బాల్య వివాహాలే శరణ్యమయ్యాయి. తత్ఫలితంగా, సమాజంలో బాల్య వివాహాలు బాగా జరిగాయి. పదకొండు, లేదా పన్నెండు సంవత్సరాల తర్వాత ఆడపిల్లలకు పెండ్లి చేయడం, ఆనాటి సమాజంలో పాపంగా పరిగణించబడ్డది. బాల్య వివాహాలను న్యాయసమ్మతం చేయటానికి, ధర్మశాస్త్రాలు మార్చబడ్డాయి.

22.2.4 : జౌహర్ పద్ధతి

ఇస్లాం ప్రభావం వల్ల, హిందూ సమాజంలో 'జౌహర్' (Jauhar) అనే ఆచారం ప్రవేశించింది. భారతదేశంలో వివిధ ప్రాంతాలను ఆక్రమించే సందర్భంలో, ముస్లిం విజేతలు అక్కడి స్త్రీలను బంధించి, నిర్బంధంగా వివాహం చేసుకొనేవారు. మహమ్మదీయుల బారి నుండి తమల్ని రక్షించుకొనే నిమిత్తం, ఆనాటి స్త్రీలు, ముఖ్యంగా రాజపుత్ర వనితలు, తమ భర్తలు ముస్లింల తోటి యుద్ధానికి వెళ్లి ఓడిపోయినప్పుడు, అగ్నిలో దూకి ఆత్మాహుతి చేసుకొనేవారు. దీనికే, జౌహర్, లేక ఆత్మాహుతని పేరుపడింది.

22.2.5 : బానిసత్వం సర్వసాధారణం కావడం

భారతదేశానికి ముస్లింలు రాకముందు, బానిస వ్యవస్థ ఏదో ఒక రూపంలో అమలులో ఉండేది. అయితే, ముస్లింల ఆగమనంతో, ఈ వ్యవస్థ సర్వసాధారణమైంది. బానిసత్వం ముస్లిం సమాజపు సాధారణమైన లక్షణం కనక, భారతదేశంలో అది అతి శీఘ్రంగా వ్యాపించింది. బానిసలను ఉంచుకోవడ మనేది ఒక పోకడగా ఏర్పడటమేకాకుండా, అది వారి అధికారం, హోదాలకు చిహ్నంగా పరిగణించబడ్డది. ఢిల్లీ సుల్తాన్‌లు, వారి ప్రభువులు, పెక్కు మంది మగ, ఆడ బానిసలను పోషించారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ వద్ద 84,000 మంది బానిసలు ఉండగా, ఫిరోజ్‌షా తుగ్లక్ వద్ద రెండు లక్షలకు పైగా ఉండేవారని తెలుస్తూంది. రాజపుత్ర సమాజంలో బానిస వ్యవస్థ క్రమంగా వాడుక లోకి వచ్చింది. రాజపుత్ర కుటుంబీకులు ఆడ బానిసలను కట్నంలో ఒక భాగంగా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మహమ్మదీయుల ప్రభావం వల్ల, మధ్య యుగ భారతదేశంలో బానిస వ్యవస్థ అమితంగా వ్యాప్తి చెందింది.

22.2.6 : హైందవుల దుస్తులు, ఆహారం, సాంఘిక సభ్యతలపై ప్రభావం

హైందవ సమాజంలో ఉన్నత వర్గీయుల వస్త్రధారణ, ఆహారం, సామాజిక మర్యాదలను మహమ్మదీయులు ప్రభావితమొనర్చారు. ముస్లింల అచ్‌ఖన్ (Achkhan), షెల్వార్లు, హైందవుల వస్త్రధారణలో ప్రవేశపెట్టబడ్డాయి. వీటిని ముస్లిం ప్రభువులు వాడగా, హిందూ ఉన్నత వర్గీయులు అనుకరించడం జరిగింది. హిందూ ఉన్నత వర్గ ప్రజల ఆహార పద్ధతుల్లో కూడా, మార్పులు చోటుచేసుకొన్నాయి. ముస్లింల వలె వారు సైతం, మాంసాహారులై, పలావ్, కబాబ్, కోఫ్తాలను తీసుకోవడం ప్రారంభించారు. భారతదేశానికి వచ్చిన ముస్లింలలో ఉన్న జూదం, మద్యం వంటి వ్యసనాలు, హిందువుల్లో కూడా

BRAOU

వ్యాపించాయి. వేట, డేగను విడిచి వేటాడం వంటి హిందువుల వినోదాల్లో, మరి కొన్ని క్రీడల్లో, ఇస్లాం ప్రభావం వల్ల మార్పులు సంభవించాయి.

22.2.7 : ఇతర ప్రభావాలు

శిష్టాచారంలో, ఆస్థాన అధికారుల ఆసనాల ఏర్పాటులో, హిందూ రాజులు ఢిల్లీ సుల్తాన్‌ల రాజ దర్బార్‌లను అనుసరించారు. ముస్లింల తోటి సంపర్కం వల్ల, యుద్ధ కళ కూడా ప్రభావితమై, అభివృద్ధి చెందింది. సైన్యంలో ఫిరంగి దళాలను ప్రవేశపెట్టడం, కొత్త యుద్ధ పద్ధతుల నవలంబించడంతో, భారతీయ రక్షణ విధానం సమూలంగా మార్చబడ్డది. ముఖ్యంగా, రాజపుత్రులు ఈ విధానాలను తమ బలిష్ఠమైన కోటల్లో అవలంబించారు. భారతదేశంలో మహమ్మదీయుల పాలన వల్ల, హిందూ సమాజం నిలువుగా (vertical) విభజింపబడ్డదని, పణిక్కర్ రాశాడు. పూర్వం హిందూ సమాజం సమంగా (horizantal) విభజింపబడింది. ఈ విభజనను జైన మతం కాని, బౌద్ధ మతం కానీ ప్రభావితమొనర్చక, అవి కూడ హిందూ సంస్కృతిలో విలీనమయ్యాయి. కాని, ఇస్లాం మతం భారతీయ సమాజంలో హిందువులు, మహమ్మదీయులనే రెండు విభిన్న వర్గాలను సృష్టించింది. కాల గమనంలో ఈ ప్రత్యేకమైన రెండు వర్గాలు, రెండు రాజ్యాల (భారత్, పాకిస్థాన్) ఏర్పాటుకు దారి తీయటం దురదృష్టకరం. ఈ విధంగా ముస్లింల రాక భారతదేశంలో రెండు సమాంతరమైన సమాజాలను నిలువుగా సృష్టించింది. అన్ని దశల్లో, అన్ని జీవన విధానాల్లో, వారు వ్యత్యాసాన్ని కల్గి ఉన్నారు. ఇస్లాంను ఎదుర్కొని, తమ స్థానాన్ని బలపర్చుకోవడం కోసం, హిందువులు అనేక కఠిన నిషేధాలను, కుల నిబంధనలను ప్రవేశపెట్టారు. ప్రవర్తనలో, ఆహారంలో, వివాహంలో, మతపరమైన కర్మకాండలో, కొత్త నియమాలు విధించబడ్డాయి. కుల వ్యవస్థ లోని పరుషత్వం, హిందూ సంస్కృతిని ముస్లిం సంస్కృతి నుండి సంరక్షించడంలో, సత్వలితాలను అందించింది. కాని, హిందూ సమాజంలో చొరవ, పురోభివృద్ధి, రెండూ మృగ్యమైనాయి. క్రింది వర్ణాల ప్రజల జీవితాలు దుర్భరమైనాయి. వారు ఒక వైపు హిందూ ఉన్నత వర్గ ప్రజల సామాజిక, మత క్రూరత్వానికి, మరో వైపు మహమ్మదీయ మతోన్మాదులు పెట్టే హింసల మధ్య నలిగిపోయారు. ఈ పరిస్థితుల నుండి బయటపడటానికి, మతం మార్చిడి వారికి గత్యంతరమైంది.

ఇస్లాం మతం హిందూ సమాజాన్ని ద్విముఖంగా ప్రభావితమొనర్చింది. ఇస్లాం మత వ్యాప్తి ఒక వైపు హిందూ సమాజంలో సాంప్రదాయత్వాన్ని మరింత బలపర్చింది. కొందరు హిందూ మత నాయకులు తమ మతానికి ఆధారాలైన ధర్మశాస్త్రాలను వ్యాఖ్యానించి, వాటి ద్వారా ప్రజలలో ధర్మాసక్తిని కల్గించటానికి పూనుకొన్నారు. ధర్మ విశిష్టతను ప్రజలు గ్రహించగల్గితే, ఇస్లాం పట్ల ఆసక్తి వహించరని వారి విశ్వాసం. ఇస్లాం మత ప్రభావం వల్ల, భారతీయ సమాజంలో మరొక వైపు కొందరు మత సంస్కర్తలు వర్ణ సమానత్వాన్ని ప్రబోధించి, మోక్ష ప్రాప్తికి అందరూ అర్హులని బోధించారు. ఇస్లాం ప్రభావం వల్ల, భారతదేశం లోని భక్తి మార్గం ప్రభావితమైంది. హిందూ భక్తి మార్గ ప్రబోధకులు అన్ని మతాల మౌలిక సమానత్వాన్ని, దివ్యత్వం లోని ఏకత్వాన్ని ప్రబోధించారు. భారతదేశంలో ఇస్లాం మత ఉనికి, హిందూ నాయకులను శూద్రులు, అస్పృశ్యుల ఎడల ఉదార వైఖరిని ప్రదర్శించేట్లు చేసింది.

ముస్లింల రాక వల్ల భారతదేశానికి ఇతర దేశాలతో సంబంధాలు పునరుద్ధరించబడ్డాయి. ప్రాచీన కాలంలో భారతదేశానికి ఆగ్నేయాసియా, చైనా, రోమ్, ఈజిప్ట్, గ్రీస్, మధ్య ఆసియాలతో సన్నిహితమైన సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు నెలకొన్నాయి గుప్త, హర్ష సామ్రాజ్యాల పత

BRAOU

నానంతరం, విదేశాలతో భారతదేశపు సంబంధాలు దెబ్బ తిన్నాయి. అరబ్బులు ఈ సంబంధాలను పునరుద్ధరించడంలో ఎంతో సహాయపడ్డారు. భారతదేశంలో మహమ్మదీయుల అధికారం స్థాపితమైన తర్వాత, బుఖార, సామర్కండ్, బాల్క్, ఖొరాసాన్, ఇరాన్, ఇత్యాది ప్రాంతాల నుండి అనేక మంది వర్తకులు ఇక్కడకు వచ్చారు. థట్టా, బ్రోచ్ సూరత్, గోవా మొదలైన రేవుల ద్వారా, పర్షియా, టర్కీ, ఈజిప్ట్, అబిసీనియాలతో, విదేశీ వర్తకం నడిచింది. భారతదేశపు రేవుల నుండి నౌకలు సిలోన్, సుమత్రా, జావా, సయాం, చైనాకు పయనించాయి. తత్ఫలితంగా, విదేశాలతో కేవలం వర్తకపు సంబంధాలే కాక, సాంస్కృతిక సంబంధాలు సైతం పెంపొందాయి.

ఇస్లాం మత ప్రభావం బ్రాహ్మణుల ఆధిక్యతను చిన్నాభిన్నం చేసింది. హిందూ దేవాలయాలు, ఇతర మతపరమైన కట్టడాలు, మహమ్మదీయులచే నేలమట్టం గావించబడ్డాయి. హిందూ మత పెరుగుదల సన్నగిల్లి, ఇస్లాం మతం బాగా పెంపొందింది. మానవ సమానత్వ భావాన్ని, స్వీయ మతం పట్ల అభిమానం, ఒక న్యాయ పద్ధతి మొదలైన విషయాలను, ఇస్లాం మతం భారతదేశానికి తీసుకొచ్చింది. అయితే, మహమ్మదీయులకు తమ మతం పట్ల గల అహంభావం హిందూ సమాజంపై, మతంపై ప్రతిఘాతాలను కల్గించింది. రాజస్థాన్, విజయనగరం లోని హిందూ పాలకులు హిందూ ధర్మ రక్షణ కోసం బద్ధ కంకణులయ్యారు. రాజస్థాన్‌లో రాణాహమీర్, కుంభ, రాణా సంగ్రామ్, విజయనగర రాజులు, వారిలో ముఖ్యంగా కృష్ణదేవరాయలు, హిందూ ధర్మ రక్షణలో అద్వితీయ పాత్రను నిర్వహించారు. భారతదేశంలో ఇస్లాం మత వ్యాప్తి వల్ల, హిందూ రాజుల, సామంతుల విధానాల్లో, మతం అత్యంత ప్రబలమైన అంశంగా రూపొందింది.

హిందువులు, ముస్లింలు చాల కాలం కలిసి జీవించినందువల్ల, వారిలో సహకార, సమన్వయ భావాలు పెంపొందాయి. హిందూ, ముస్లిం సమాజాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఉభయులు పరస్పరం ప్రభావితమొనర్చుకొన్నారు. ఉభయుల్లో అజ్ఞానం, సంప్రదాయ ప్రియత్వం, మూఢాచారాలు సమానంగా ఉన్నాయి. ఇరు సమాజాల్లో బహు భార్యత్వం కనిపిస్తుంది. ఉభయ సమాజాల్లో స్త్రీలకు అంతగా గౌరవప్రదమైన స్థానం లేదు. హిందువుల్లో సతి ఆచారం ఎక్కువగా ఉండేది. ముస్లిం రాజ్యాల్లో సహగమనానికి, ప్రభుత్వానుమతి పొందాలి. రసపుత్రుల 'జౌహర్'ను అనుకరిస్తూ, మహమ్మదీయ సర్దార్లు యుద్ధ సమయాల్లో జనానా స్త్రీలను వధించడం మొదలు పెట్టారు. హిందువుల వలె, మంచి రోజులను, పండుగ రోజులను ముస్లింలు పాటిస్తుండేవారు. శకునాల్లో, తాయెత్తుల్లో నమ్మకం ఉభయ సమాజాల్లో విపరీతంగా ఉండేది. ముస్లింలలో కూడా సున్నీ, షియా, సూఫీ తెగలే కాక, బొహరా, ఖోజా మొదలైన మురాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి, కేవలం హైందవీయం, కేవలం మహమ్మదీయం కాని, విలక్షణమైన హిందూస్థానీ జీవితం భారతదేశంలో నెలకొన్నది.

22.3 : సాహిత్యం

ఇస్లాం మత ప్రభావం వల్ల, భారతీయ సాహిత్య రంగంలో కూడా, విశేషమైన మార్పులు సంభవించాయి. భక్తి మార్గ సంస్కర్తల బోధనల వల్ల, సాహిత్యం గణనీయంగా వృద్ధి చెందింది. ఆనాటి భాషా చరిత్రలో లెక్కింపదగ్గ అంశం, ఉర్దూ భాషోత్పత్తి. ఒక పండితుని మాటల్లో, 'భాషా రంగంలో, హిందూ, ముస్లిం సమన్వయానికి, ఉర్దూ తార్కాణం'.

BRAOU

22.3.1 : ఉర్దూ భాష పుట్టుక

ఉర్దూ భాష పుట్టుక ఈ యుగపు ప్రత్యేక లక్షణం. ఢిల్లీ సుల్తాన్‌లకు, మొగల్‌లకు, పర్షియన్ భాష రాజ భాష. ఉర్దూ భాష సైనిక శిబిరాల్లో పెంపొందింది. ఢిల్లీ, మీరట్ నగరాల ప్రాంతంలో వ్యావహారిక హిందీ భాషతో పారశీక, టర్కీ, అరబీ భాషా పదాలు చేరి, ఏర్పడింది. నాలుగు వందల సంవత్సరాల (1200-1600) వరకు, హిందీ, ఉర్దూ భాషలు చాల వరకు అభిన్నమైనవిగా ఉన్నాయి. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో వర్ధిల్లిన అమీర్‌ఖుస్రూ రచనలు-దోహాలు, ఘజళ్లు - ఈ విషయాన్ని ప్రస్ఫుటం చేస్తాయి. ఉర్దూలో అమీర్‌ఖుస్రూ అది కవని చెప్పొచ్చు. అతడు తానుపయోగించిన ప్రాదేశిక భాషను, హిందవి అని, దెహ్లవి అని పేర్కొన్నాడు. అటుపిమ్మట, మహ్మదీయ రచయితలు తమ రచనల్లో పర్షియన్, అరబిక్ పదాలను ధారాళంగా వాడారు. క్రమంగా ఉపమానాలను, కథా వస్తువును, పర్షియన్, అరబిక్ భాషల నుండి స్వీకరించడం ప్రారంభించారు. ఈ పరిణామాలన్నీ తుట్టతుదకు ఉర్దూ భాషోత్పత్తికి, అభివృద్ధికి దారితీశాయి.

ఢిల్లీ లోనూ, పరిసర ప్రాంతాల్లో వాడుకలో ఉన్న భాషను హిందవి, లేదా దెహ్లవి అనేవారు. ఇది హిందీ, ఉర్దూ భాషల మిశ్రమంతో ఏర్పడిన భాష. ఉర్దూ, హిందీ భాషల వైవిధ్యం లిపిలో కనిపించేది. ముస్లింలు పర్షియన్ లిపిని, మాటలను, హిందువులు దేవనాగరి లిపిని, సంస్కృత పదాలను అధికంగా ఉపయోగించారు. పర్షియన్, అరబిక్ పదాలు ఎక్కువగా వాడబడిన అది ఉర్దూ గానూ, సంస్కృత పదాలు ఉపయోగించినట్లయితే అది హిందీగాను, భావించబడేది. భక్తి ఉద్యమ కాలంలో మార్మిక వాదులు ఉర్దూ భాషను అభివృద్ధిపర్చారు.

ఉత్తర భారతదేశంలో ఉర్దూ మాట్లాడే భాషగా మిగిలిపోగా, దక్షిణ భారతదేశంలో ఇది సాహిత్య రూపాన్ని సంతరింపజేసుకోవడం, చాల ఆసక్తికరమైన విషయం. బీజాపూర్, గోల్కొండ రాజులు ఉర్దూ భాషను ఎక్కువగా పోషించారు. ఢిల్లీ నుండి గుల్బర్గాకు వలస వచ్చిన ప్రసిద్ధ సిద్ధ పురుషుడు సయ్యద్ గాన్ దరాజ్ (15 వ శతాబ్దం) **'మీరజ్-ఉల్-అషిక్వీన్'** అనే గ్రంథాన్ని రాశాడు. ఇదే ఉర్దూ భాషలో ప్రథమ గ్రంథం. బీజాపూర్, గోల్కొండ రాజ్యాల్లో ఈ భాష ఆదరించబడ్డది. బీజాపూర్ రాజు ఇబ్రహీం ఆదిల్‌షా **'నౌరస్'** (Nau Ras) అనే గ్రంథాన్ని రచించాడు. ఉర్దూ భాషకు సుల్తాన్ కులీ (గోల్కొండ రాజు), ఇంగ్లీష్ భాషకు ఛాసర్ వంటి వాడని షేర్వానీ పండితుని అభిప్రాయం. మొహమ్మద్ కులీ కుతుబ్‌షా ఉర్దూ భాషలో అసంఖ్యాక ద్విపదలను రచించాడు. ఇతని ఆదరణలో ముల్లావాజ్‌హి అనే కవి, అనేక ఇతర కవులు వర్ధిల్లారు. ముల్లా రాసిన **'సబ్ రస్'** అనే గద్య కావ్యం, **'కుతుబ్ ముష్తరి'** అనే పద్య కావ్యం గొప్పగా గౌరవించదగ్గవి. మొగలాయిలు దక్కన్‌ను ఆక్రమించుకొన్న తర్వాత కూడా, ఉర్దూ భాషా వికాసం అక్కడ నిరాటంకంగా కొనసాగింది. వాలి ఔరి, సిరాజ్‌లు దక్కన్‌లో ప్రముఖ ఉర్దూ కవులు.

హతీమ్ "ఢిల్లీ సంప్రదాయ కవుల వర్గం' (Delhi School of poets) ను స్థాపించాడు. సౌద, మీర్ హసన్‌లు ఈ సంప్రదాయానికి చెందిన ప్రసిద్ధ కవులు. సౌద దూషణ కావ్యాన్ని చెప్పేవాడు. అతడు ఆనాటి సంఘం లోని నైతిక పతనాన్ని విమర్శించాడు. మీర్ గేయ రూపక కవిత్వంలో (lyrical poetry) సిద్ధ హస్తుడు. మొగల్ సామ్రాజ్య పునాదులు కంపించినపుడు కల్గిన వ్యధ, విషాదం, తత్ఫలితంగా ప్రజ అనుభవించిన ఇక్కట్లు, ఇతని రచనకు ముఖ్యాంశం. ఇతని గజళ్లు శక్తివంతమైన, మానవ హృదయ లోతుల్లోని తంత్రులను తాకాయి.

BRAOU

22.3.2 : సంస్కృతం

భక్తి ఉద్యమ ఫలితంగా అనేక సంస్కృత గ్రంథాలకు భాష్యాలు రాయబడ్డాయి. బెంగాల్‌లో విశ్వేశ్వర, కుల్లుక పండితులు, విజయనగరంలో సాయన, మాధవాచార్యాదులు, వేదాలకు, స్మృతులకు భాష్యాలను రాశారు. సంస్కృత భాషలో అనేక మత, మతేతర గ్రంథాలు వెలువడ్డాయి. సంస్కృతంలో పద్య కావ్య రచన విశేషంగా జరిగింది. అమర కంద్రుని **'బాల భారతం'**, వేదాంత దేశికుని **'యాదవాభ్యుదయం** వేర్కొదగ్గవి. పద్మ సుందరుడు తన **'రాయముల్లాభ్యుదయం'**లో 24 తీర్థంకరుల జీవిత గాథలను సంక్షిప్తంగా వర్ణించాడు. భర్తృహరిని అనుసరించి, అదే బాణీలో అనేక రచనలు వెలువడ్డాయి. షాజహాన్ ఆస్థానం లోని జగన్నాథ పండితుడు రాసిన **'భామినీ విలాసం'** ఈ కోవకు చెందింది. జయదేవుని **'చంద్రలోక'** గ్రంథంపై ఆధారపడి, అప్పయ దీక్షితుడు **'కువలయానందం'**ను రచించాడు. నీతి పద్యాల గ్రంథమైన **'సుభిష్ట హారావళి'** శ్రీహరి రచన.

మొగల్ ఆస్థానంలో సంస్కృతం ఆదరణను అందుకొంది. అక్బర్ కొలువులో రామచంద్ర **'రామ వినోదం'**ను రాశాడు. జహంగీర్ కొలువులో ఉన్న జగన్నాధుడు **'ఆసఫ్ విజయం'** అను కావ్యాన్ని రాశాడు. ముసీశ్వర్, వంశీధర మిశ్ర, హరి నారాయణ మిశ్ర మొదలగువారు ఇతర ప్రముఖ కవులు. షాజహాన్ కుమారుడు దారా ఆధ్వర్యంలో సంస్కృతం కూడా ఎంతగానో ఆదరణను పొందింది. **'గంగాలహరి'**ని రచించిన జగన్నాథ పండితుడు, ఇతని ఆస్థాన కవని అంటారు. ఔరంగజేబ్ సంస్కృత కవుల పట్ల వైముఖ్యం వహించినను, రఘునాధుని **'మహార్ణవ'** చతుర్భుజుని **'రసకల్పద్రుమ'** ఇతని కాలం లోనే రచించబడ్డాయి. విద్యాపతిచే విరచితమైన **'భూపరిక్రమ'**, మహేష్ ఠాకూర్ రచించిన **'ప్రసంగ రత్నావళి'**, రామకవి కృష్ణదత్త రాసిన **'పాండవ దిగ్విజయ'**, ఆ కాలం లోని కొన్ని గద్య కావ్యాలు. **'సిద్ధాంత కౌముది'** అనేది, ఆనాటి వ్యాకరణ గ్రంథం. ఇది పాణినీ వ్యాకరణం పై భట్టోజి దీక్షిత్ రాసిన వ్యాఖ్యానం.

చారిత్రక సంస్కృత గ్రంథాల్లో కల్హణుని **'రాజతరంగిణి'** (12 వ శతాబ్దం), పద్నాలుగో శతాబ్దం నాటి గంగాదేవి **'మధురా విజయం'**, పదిహేనో శతాబ్దం నాటి రాజనాథ డిండిముని, **'సాళువాభ్యుదయం'**, ఇత్యాదివి ముఖ్యమైనవి. మహేష్ ఠాకూర్ అక్బర్ తొలి పరిపాలనా కాలంలో, **'వృత్తాంత సంగ్రహ'** అనే చారిత్రక గ్రంథాన్ని రచించాడు.

మధ్య యుగంలో అనేక సంస్కృత నాటకాలు సైతం రచించబడ్డాయి. క్రీ.శ. 1215లో **'పారిజాతామంజరి'** రాయబడ్డది. రూపా గోస్వామిన్ రాధాకృష్ణుల ప్రణయాన్ని వర్ణిస్తూ, ఏడు అంకాలు గల **'విదగ్ధ మాధవ'** (Vidagdha Madhava) అనే నాటకాన్ని రచించాడు. జయదేవ గొప్ప సంస్కృత పండితుడు. పదహారో శతాబ్దానికి చెందిన ఇతని ప్రసిద్ధ నాటకం **'రాఘవ'**. ఏడు అంకాలతో కూడి, శ్రీరాముని గాథను తెలుపుతుంది. దక్షిణంలో, శ్రీకృష్ణదేవరాయలు **'జాంబవతి పరిణయం'** అనే నాటకాన్ని రాశాడు. ఆంధ్ర ప్రాంతంలో, రెడ్డి రాజుల కాలంలో కాటయ వేమారెడ్డి కాళిదాసు నాటికలపై **'కుమారగిరి రాజీయం'** అను వ్యాఖ్యను రచించాడు. శ్రీకృష్ణదేవరాయల మంత్రి తిమ్మరుసుని మేనల్లుడు గోపమంత్రి, కృష్ణ మిశ్రుని ప్రసిద్ధ నాటకమైన **'ప్రబోధ చంద్రోదయా'** నికి **'చంద్రిక'** అనే వ్యాఖ్యానాన్ని రాశాడు.

22.3.3 : దేశీయ భాషల అభివృద్ధి

భక్తిమార్గ సంస్కర్తల బోధనల వల్ల, సూఫీ మార్గదర్శకుల వల్ల, దేశీయ భాషలైన హిందీ, బెంగాలీ, గుజరాతీ, మొదలైనవి వృద్ధి చెందాయి. హిందీ సాహిత్యంలో ఈ కాలాన్ని స్వర్ణ యుగంగా

BRAOU

పేర్కొనొచ్చు. ఈ కాలం లోనే, దక్షిణ భారతదేశం లోని మరాఠీ, ఒరియా, కన్నడ, తెలుగు, తమిళం, ఇత్యాది భాషలు అభివృద్ధిచెందాయి.

22.3.3.1 : హిందీ

ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలనా కాలాంతంవరకూడా, హిందీ సాహిత్యం పూర్తిగా అభివృద్ధిచెంద లేదు. అది పరిణామ స్థితిలో ఉంది. వాస్తవానికి క్రీ.శ. 1206 లో రచించబడ్డ **'పృథ్వీరాజ్‌రాసో'** అనే గ్రంథం, హిందీ సాహిత్యంలో చెప్పుకోదగ్గది. హిందీ సాహిత్య కార్యకలాపాలకు రాజస్థాన్ ప్రముఖ కేంద్రం. ఆ కాలంలో వెలువడిన సాహిత్యం, వీరోచిత కార్యాలకు సంబంధించింది, లేదా మతపరమైంది. భక్తి ఉద్యమానికి చెందిన, సంచార ప్రబోధకులైన గోరక్‌నాథ్, కబీర్ మొదలగువారు, భగవంతుడిని సామాన్య హిందీ భాషలో స్తుతిస్తూ, గానం చేశారు. కబీర్ పద్యాలు, **'అవధి** (Avadhi)', **'బ్రజ్ భాషా** (Braj Bhasha)', **పూర్బి** (Poorbi), పర్షియన్ భాషల మిశ్రమంతో సంకలనం చేయబడ్డాయి. గురునానక్ **జాప్జి సాహిబ్** (Japji Sahib) అనే గ్రంథాన్ని రాశాడు. దీని లోని పద్యాలు హిందీ, పంజాబీ భాషల్లో రాయబడ్డాయి. అంతేకాక, **ఆదిగ్రంథ్**లో పొందుపర్చబడ్డ అనేక పద్యాలను సైతం ఇతడు రచించాడు.

మొగల్ చక్రవర్తుల ఆదరణలో, ముఖ్యంగా అక్బర్ కాలంలో, హిందీ విశేషంగా అభివృద్ధి చెందింది. శృంగారంతో కూడిన, కొంత చారిత్రక విలువగల **'పద్మావత్'** గ్రంథాన్ని క్రీ.శ. 1540 లో గొప్ప కవి మొహమ్మద్ జాయసి రాశాడు. ఈ గ్రంథం హిందీ భాష మాండలికమైన అవధిలో రచించబడ్డది. భక్తి మార్గ ప్రబోధకుల్లో ఒకరైన మీరాబాయ్, హిందీ పద్య రచన గావించింది. కిర్వారామ్ (వర్ధిల్లింది 1540) **'హిత తరంగిణి'** రచయిత. ఇది బ్రజ్ భాషలో రాయబడిన తొలి పద్య కావ్యం. ప్రఖ్యాతి గాంచిన అష్ట కవుల్లో కృష్ణదాస్ (వర్ధిల్లింది 1543) ఒకడు. ఇతని **'జుగల్ మన్ చరిత్ర'** రాధాకృష్ణుల ప్రేమను వర్ణిస్తుంది. నరహరి బందిజన (Narhari Bandijana) అక్బర్ కాలం లోని గొప్ప కవి. అక్బర్ ఇతనికి 'మహాపాత్ర' (Mahapatra) అనే బిరుదాన్ని బహూకరించాడు. ఇతని అభ్యర్థన మీదనే, అక్బర్ రాజ్యంలో గోవధను నిషేధించడం జరిగింది. **'రుక్మని మంగల్', 'కవిత్త సంగర',** అనేవి, ఇతని ప్రసిద్ధ గ్రంథాలు. నందదాస్ (వర్ధిల్లింది 1568) మంచి పేరు గాంచిన కవి. ఇతడు అక్బర్ ఆస్థానాన్ని సందర్శించాడు. **'రాస్‌పంచ అధ్యాయి'** ఇతని గొప్ప ప్రఖ్యాతి పొందిన కావ్యం. రాజా బీర్బల్ (1528-83) చిన్నవైన, హాస్యభరితమైన పద్య రచనకు ఖ్యాతిగాంచినవాడు. అక్బర్ ఇతనికి 'కవిరాయ' అనే బిరుదాన్ని ప్రసాదించాడు. సూర్‌దాస్ (1478-1583) గ్రుడ్డివాడు. అతడు గొప్ప వాగ్గేయకారుడు. సూర్‌దాస్ పద్యాలకు ఇతివృత్తం శ్రీకృష్ణుని బాల లీలలు, శృంగార లీలలు. ఇతడు కృష్ణుడిని జగన్నాథుడిగా భావించాడు. వేలాది గేయాలను అత్యంత అందమైన భాషలో రచించాడు. ఇతని గొప్ప రచనైన **'సూర్‌సాగర్'** అనేది, 5,000 పద్యాలతో కూడి ఉంది. కేశవదాస్ (1555-1617) ఈ యుగపు గొప్ప కవుల్లో ఒకడు. ఇతని వాసికెక్కిన గ్రంథాలు **కవి ప్రియ, రసిక ప్రియ.** రాస్‌ఖాన్ (వర్ధిల్లింది 1583) మరొక ప్రముఖ హిందీ కవి. **'ప్రేమ్ వాటిక', 'సుజన్ రాస్‌ఖాన్'**లు ఇతని ప్రఖ్యాత గ్రంథాలు. నభదాస్‌జీ (వర్ధిల్లింది 1600) రచించిన **'భగత్‌మాల'** హిందీ భాషలో మరొక ముఖ్య కావ్యం.

ఉత్తర భారతదేశం లోని హిందీ కవులందరిలోకి అగ్రగణ్యుడు, తులసీదాస్. ఇతని ప్రఖ్యాత రచన **'రామ్ చరిత మానస్'**. రాముని జీవిత చరిత్రను తెల్పే ఈ బృహత్తరమైన ఇతిహాసాన్ని,

BRAOU

తులసీదాస్ 1574లో అయోధ్యలో ప్రారంభించి, 1584లో బెనారస్ లోని పవిత్రమైన గంగా నదీ తీరాన, ముగించడం జరిగింది. అవధి మాండలికంలో ఈ పద్య కావ్యం రచించబడినప్పటికీ, తులసీదాస్ ఇతర మాండలికాల్లోని, ప్రత్యేకంగా బ్రజ్ భాష లోని, అనేక పదాలను ఉపయోగించాడు. దీనిలో అప్పుడప్పుడు అరబిక్, పర్షియన్ పదాలు కూడా కనిపిస్తాయి. సాధారణమైన భాషలో, మధురమైన శైలిలో, పవిత్రమైన భావాలతో, మహత్తరమైన ఆశయాలతో, ఇతని కావ్యాలున్నాయి. ముఖ్యంగా ఇతని **'రామచరితమానస్'** రచన భారతీయ సాహిత్యానికి ఎవ్వరూ చేయలేనటువంటి అమూల్యమైన సేవ. హిందీ లోని అన్ని రకాల పద్యాలపై, ఇతనికి ఆధిక్యత ఉంది. ఇతనికి 'పూర్ణకవి' బిరుదు ప్రదానం చేయడమనేది, బహు సముచితమైన విషయం.

అబ్దుల్ రహీం-ఇ-ఖానన్ (1535-1627) గొప్ప ముస్లిం హిందీ కవి. **రహీం దోహావలి,** లేదా **రహీం సత్‌సయి బరవై నాయిక భేద్, శృంగార సోరఠా** ఇతని ప్రసిద్ధ రచనలు. సుందర్‌దాస్ (వర్ధిల్లింది 1620), విరచించిన **'సుందర విలాస'**, బెనార్సి దాస్ రచించిన **'బనార్సి విలాస్'**, ధృవదాస్ రాసిన **'భగతనామావళి'**, ఘాజీపూర్ ఉస్మాన్ రచించిన **'చిత్రావళి'**, ఆ కాలం నాటి ఇతర హిందీ గ్రంథాలు. సుందర కవి **'సుందర్ శృంగల్'** రచయిత. షాజహాన్ ఇతనికి 'మహాకవిరాయ' అనే బిరుదును ప్రసాదించి సత్కరించాడు. ప్రకృతి ఆరాధకుడైన సేనాపతిని (1589-1649), 'ఇండియన్ వర్డ్స్‌వర్త్' అని పిలవొచ్చు. **'కవిత్తరత్నాకర'** ఇతని ప్రసిద్ధ గ్రంథం. బీహారిలాల్ భక్తి కవిత్వానికి క్రొత్త మలుపు నిచ్చి, శృంగారానికి ప్రాధాన్యత నిచ్చాడు. బీహారి **'సత్‌సయి'** , లేదా ఏడు వందల పద్యాలు, ఇతని సాటిలేని రచన.

మధ్య యుగ భారతదేశంలో చాల వరకు హిందీ సాహిత్యమంతా పద్య రూపంలో ఉంది. అయితే, కొన్ని సాంకేతికమైన ఇబ్బందులు ఎదురైనప్పటికీ, కొంత మంది రచయితలు, గద్య శైలిని పోషించారు. విరల్ నాథ్ (వర్ధిల్లింది 1550) రచించిన **శృంగార రస మండిత్**, నండ్‌దాస్ (1568) విజ్ఞాన అర్థ ప్రకాశికపై రాసిన వ్యాఖ్యానం, ఇత్యాదివి ప్రముఖ గద్య కావ్యాలు.

BRAOU

22.3.3.2 : బెంగాలీ

మొట్టమొదటి బెంగాలీ రచన **చర్య పదాస్** (Charyapadas), పదో శతాబ్దానికి సంబంధించింది. ఈ గ్రంథం పూర్తిగా బ్రాహ్మణ కర్మకాండలతో నిండి, భక్తిని, ముక్తిని, పొందటానికి, ఆధ్యాత్మిక గొప్పతనాన్ని ప్రచారం చేసింది. 14వ శతాబ్దంలో చికసించిన బెంగాలీ సాహిత్యాన్ని ముఖ్యంగా మూడు భాగాలుగా విభజించొచ్చు: 1. చైతన్యుని జీవితానికి, చింతన (thought) కు సంబంధించిన వైష్ణవ సాహిత్యం; 2. రామాయణం, మహాభారతం, భాగవత పురాణం వంటి సంస్కృత ఇతిహాస కావ్యాలపై ఆధారపడ్డ సాహిత్యం; 3. మంగళ కావ్యాలు. చండీదాస్ బెంగాల్‌లో మొట్టమొదటి గొప్ప కవి. జయదేవుని **'గీతగోవిందం'** లో వర్ణితమైన వైష్ణవ సందేశాన్ని వెలుగులోకి తెచ్చాడు. నరహరి, సర్కార్ రామానంద్ బాసు, మురారి గుప్తే అనే కొందరు కవులు, సుప్రసిద్ధ కవైన చైతన్యునికి సమకాలీనులు. వీరు ఆధ్యాత్మిక విషయాన్ని ఆధారంగా పెట్టుకొని, అద్భుత పద్య కావ్యాలను రచించారు. 16వ శతాబ్దం నుండి చైతన్యుని జీవితంపై అనేక జీవిత గాధలు వెలువడ్డాయి. ఈ గ్రంథాలన్నింటిలో, కృష్ణదాస్ కవిరాజ్ విరచించిన **'చైతన్య చరితామృతం'** అనేది, అత్యంత ప్రముఖమైన కావ్యం. ఇది వైష్ణవ మత సిద్ధాంతాలకు, తత్వానికి, విజ్ఞాన సర్వస్వం వంటిది.

అనేకమైన సంస్కృత మహా కావ్యాలు అనువదించబడ్డాయి, లేదా అనుకరించబడ్డాయి. ఈ కోవకు చెందిన గ్రంథాలు చాల వరకు, రామాయణం, లేదా మహాభారతంపై ఆధారపడ్డాయి. ఈ రకమైన రచనలో కృత్తిబాస్ రచించిన **రామాయణం**, కాసీరామ్ రాసిన **మహాభారతం** ప్రఖ్యాతి గాంచాయి.

మంగళ కావ్యాల ద్వారా, బెంగాల్ లోని వివిధ తెగల వారు తమ తమ దేవుళ్ల, దేవతల గొప్పతనాన్ని చాటటానికి ప్రయత్నించారు. బెంగాల్ లోని ఈ విధమైన పద్య రచనా సాహిత్యం, బెంగాల్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించింది. మాణిక్ దత్త, ముకుందరామ్‌లు పదిహేనో, పదహారో శతాబ్దానికి చెందిన ప్రముఖ కవులు. భరత చంద్రుని **'ఆనంద మంగళ్'** ఈ కోవకు చెందిన కావ్యం.

22.3.3.3 : అస్సామీ

అస్సామీ సాహిత్యం పదమూడో శతాబ్దంలో రూపొందింది. హేమ సరస్వతి, హరివర విప్ర, అస్సామీ సాహిత్యంలో తొలి కవులు. పదమూడో శతాబ్దపు నాల్గో పాదంలో హేమ సరస్వతి, **'ప్రహ్లాద చరిత్ర'**ను, విప్ర **'బహరొవాహన'** గ్రంథాలను రచించారు. రుద్ర కందలి రచించిన **'ద్రోణ పర్వ'**, కవిరత్న సరస్వతి రచించిన **'జయద్రధవధ'**, ఆ కాలపు ప్రముఖ పద్య కావ్యాలు. రామాయణాన్ని అస్సామీ భాష లోకి తర్జుమా చేసిన మనత, మాధవ కందలీకునికి దక్కుతుంది. ఇతని పద్య రచన ఇంపైనది. అదే కాలంలో రుద్ర కందలి, కవిరత్న సరస్వతి, గొప్ప ఇతిహాసమైన మహాభారతం నుండి కొన్ని ప్రముఖమైన సంఘటనలను అనువదించారు. శంకరదేవుని కాలంలో అస్సామీ సాహిత్యం పరాకాష్ఠనందుకొంది. శంకరదేవుని సందేశాన్ని అతని శిష్యులు రాజ్య మంతటా వ్యాప్తి చేశారు. శంకరదేవుడు స్వయంగా రామాయణం, భాగవత పురాణం లోని కొన్ని భాగాల్ని అనువదించాడు.

ప్రసిద్ధ మత ప్రబోధకుడైన భట్ట దేవ (1558-1638) అస్సామీ గద్యానికి రూపాన్ని తేవడంలో ముఖ్య కారకుడు. సుందరమైన, సుస్పష్టమైన గద్యంలో, ఇతడు భాగవత పురాణాన్ని అనువదించాడు. అగ్రగణ్యుడైన కూచ్‌బీహారి రాజు నారాయణ, వివిధ శాస్త్రాలైన ఖగోళ శాస్త్రం, అంక గణితం మొదలైన వాటిపై గల సంస్కృత గ్రంథాలను అనువదించటానికి, పండితులను నియమించాడు. అహోమ్ రాజులు (1696-1769) హిందువులుగా మతాంతరీకరణ పొందిన పిమ్మట, అస్సామీ భాష మరింత ప్రేరణను పొందింది. అస్సామీ సాహిత్యంలో బురంజీలు (Buranjis) అనే విచిత్రమైన క్రానికల్స్ ఉన్నాయి. ఇవి అనాటి రాజకీయ సంఘటనలు, దౌత్య సంబంధాలు, న్యాయం, మొదలైన అంశాల గూర్చి వివరణను కల్గి ఉన్నాయి. ఇవి ప్రజల ఆచార వ్యవహారాలు, ఆర్థిక పరిస్థితులపై వెలుగును ప్రసరింపజేస్తాయి.

22.3.3.4 : పంజాబీ

పంజాబీ సాహిత్యంలో మొదటి దశ 8 నుండి 12 వ శతాబ్దం వరకు విస్తృతమై ఉంది. వికసించిన పంజాబీ సాహిత్యం, మార్మిక వాద కవైన షేక్ ఫరీదుద్దీన్ గంజ్-ఇ-షకార్ (1173-1265) రచనల్లో ప్రతిఫలిస్తుంది. ఇతని తర్వాత కవులు వీర గాథలను (war ballads) రచించారు. గురునానక్ కాలంలో (1498-1538) పంజాబీ సాహిత్యం పరిపూర్ణమైన రూపాన్ని సంతరింపచేసుకొంది. ఇతని కవిత్వం భక్తిపూర్వకమై, గూఢమై, శక్తివంతమై ఒప్పారుతుంది. ఇతని రచనలు గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా, సమృద్ధిగా ఉన్నాయి.

గురునానక్ పంజాబీ సాహిత్యానికి ఎనలేని సేవ చేశాడు. ఇతని పెక్కు రచనలు **ఆదిగ్రంథం**లో పొందుపర్చబడ్డాయి. వీటికి తోడు, ఇతడు సిక్కుల సాహిత్యంలో **శహ్‌దాస్** (Shahdas) లనే గేయరూపక పద్యాలను రచించాడు. క్రీ.శ. 1604 లో గురు అర్జున్ **'ఆదిగ్రంథ్'** ను సంకలనం చేశాడు.

BRAOU

మధ్యయుగ భారతదేశంలో ప్రముఖమైన భక్తి ప్రబోధకులైన కబీర్, ఫరీద్, రామానంద్, రవిదాస్, నామ్‌దేవ్, సూర్‌దాస్, మీరాబాయ్‌ల ప్రసిద్ధ రచనలు ఇందులో ఉన్నాయి.

పంజాబీ భాషలో అసంఖ్యాకంగా వీర గాథలు (war ballads) రచించబడ్డాయి. శిక్కు గురువుల శిష్యులు మొగలుల క్రూరత్వాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ప్రదర్శించిన ధైర్య సాహసాలే, ఈ రచనల్లోని సారాంశం. గురు గోవింద్ సింగ్ గొప్ప కవి, రచయిత. ఇతని రచనలు **'దశమగ్రంథ్'**లో పొందుపర్చబడ్డాయి. పంజాబీ భాషలో పెక్కు ప్రణయ గాథలు రచించబడ్డాయి. **యూసఫ్-జులేఖ, లైలా-మజ్ను, షిరిన్-ఫర్‌హాద్** మొదలైనవి ప్రముఖమైనవి.

22.3.3.5 : కాశ్మీరీ

శతకంఠుని **'మోహన్‌యయ'** (Mohanyaya) గ్రంథం, కాశ్మీర్ భాషలో రచించబడ్డ తొలి కావ్యం. గ్రంథకర్త జీవిత విశేషాలు అంతగా తెలియడం లేదు. ఇతడు పదమూడో శతాబ్దంలో జీవించినట్లు మాత్రం తెలుస్తూంది. ఆ తర్వాత వంద సంవత్సరాల కాల వ్యవధిలో, ఏ ఒక్క కావ్యం రచించబడ్డట్లు తెలియడం లేదు. కవయిత్రైన లల్లేశ్వరి, షేక్‌నూరుద్దీన్‌లు పదిహేనో శతాబ్దానికి చెందినవారు. లల్లేశ్వరి పద్యాలు ఆధ్యాత్మిక విషయాన్ని కర్గి ఉండి, సత్యసంధుడైన సర్వేశ్వరుని తెలుసుకోవాలనే పరితాపాన్ని ప్రస్ఫుటం చేస్తాయి. సూఫీతత్వం ఎడల గల అభిలాషను, తన మార్మికతను విదితం చేస్తూ, షేక్‌నూరుద్దీన్ వందలాది ద్విపదలను రచించాడు. హాభఖాటున్ (Habha Khatun) రాణి పదహారో శతాబ్దానికి చెందిన కవయిత్రి. ఈమె రాసిన, మిక్కిలి బాధను కలుగచేసే, గాన రూపకమైన పాటలను (poignant lyrics), కాశ్మీర్ రాజు యూసఫ్‌షాను మొగల్ చక్రవర్తి అక్బర్ నిర్బంధంగా తనతో తీసుకువెళ్లి, అతడిని మరల స్వరాజ్యానికి వెళ్లటానికి అనుమతివ్వనందున, భర్త వియోగంతో బాధపడి రాసిన ఈమె కవిత్వంలో, తీవ్రమైన బాధ వ్యక్తమౌతుంది. హాభ తర్వాత పద్దెనిమిదో శతాబ్దానికి చెందిన మరొక ప్రముఖ కాశ్మీరీ రచయిత, అరణిమల్. ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన ఆమె భర్త, ఆమెను వంచించాడు. మరల భర్త కలయికను పొందాలనే కోరిక గల ఆమె పద్యాలు, పూర్తిగా శోక రసంతో నిండి ఉన్నాయి.

22.3.3.6 : గుజరాతీ

12వ శతాబ్దం నుండే గుజరాతీ సాహిత్యంలో పద్యం, గద్యం రెండూ బాగా వృద్ధిచెందిన స్థితిలో ఉన్నాయి. సాలిభద్ర రచించిన **"భరత బహుహోలి"** (Bharata Bahuholi) అనే గ్రంథం, గుజరాతీ సాహిత్యంలో మొదటిదై ఉండొచ్చు. క్రీ.శ. 1456 లో రచించబడ్డ **'కన్‌హడ దెప్రబంధ'** (Kanhada deprabanda) కావ్యం, ఆకాలం నాటి పద్య కావ్య రచనకు చక్కని దృష్టాంతం. దీనిలో మహమ్మదీయ దండయాత్రికులను గుజరాతీలు వీరోచితంగా ఎదుర్కొన్న వైనం, అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడులను ఎదిరించిన రాజపుత్రుల గూర్చిన ప్రస్తావనలున్నాయి. భీమ్ రచించిన **'సదయ్‌వత్సకథ'** (Sadayvatsa Katha); విజయసేన రాసిన **'రేవంతగిరి రాస'** (Revantagiri Rasa); వినయప్రభు విరచించిన **'గౌతమిస్వామి రాస'** ఇదే కాలానికి చెందిన పద్య కావ్యాలు. ఇవే కాక, రాజశేఖర, జయశేఖర, సోమసుందర మొదలగు వారు రాసిన చిన్న పద్యాలు కూడా, ఆనాటి గుజరాతీ సాహిత్యంలో చోటుచేసుకొన్నాయి. 15, 16 శతాబ్దాల్లో భారతదేశమంతా వ్యాపించిన భక్తి ఉద్యమం, గుజరాతీ సాహిత్యంలో పునరుజ్జీవనాన్ని తెచ్చింది. నరసింహ మెహతా (1414-1480), బిల్హణ, (1434-1514) అఖో (Akho) (1591-1656) మొదలైనవారు, ఈ కాలానికి చెందినవారు. పెద్ద సంపుటాలు గల

BRAOU

పద్యాలను, పాటలను, మెహతా ముందు తరాల వారికి అందించాడు. పదిహేడో శతాబ్దానికి చెందిన కవులందరిలోకి అగ్రగణ్యుడు, ప్రేమానందుడు. అతడు కథనం చేయడంలో గొప్ప ప్రతిభ గల వాడు. కాల విపర్యాలను తప్పించుకొని, ఇతని కావ్యాల్లో 40 ఇప్పటికీ ఉన్నాయి. ఇతని రచనలు చాల వరకు రామాయణ, మహాభారతం లోని సంఘటనల నాధారం చేసుకొని రాయబడ్డాయి. మధ్యయుగ గుజరాతీ కవుల్లో చివరివాడు, దయారామ్ (1760 జననం). ఇతని గానరూపకమైన పద్యాలు బహు జనాదరణను పొందాయి.

22.3.4 : దక్కన్‌లో దేశీయ భాషల అభివృద్ధి

మధ్యయుగ ఉత్తర భారతదేశంలో సంభవించిన భక్తి ఉద్యమ ఫలితంగా, దక్షిణ భారతదేశంలో సైతం, దేశీయ భాషలు అభివృద్ధి చెందాయి. భక్తి మత ప్రబోధకుల వల్ల, సాహిత్య రంగంలో అనేక రచనలు వెలువడ్డాయి. మరాఠీ, ఒరియా, తెలుగు, కన్నడ, తమిళం ఆదిగా గల భాషల్లో, అపారమైన సారస్వత సృష్టి జరిగింది.

23.3.4.1 : మరాఠీ

క్రీ.శ. 12 వ శతాబ్దాం లోనే, మరాఠీ సాహిత్య భాషగా ఆవిర్భవించింది. చక్రధర, భాస్కర, భట్, నరేంద్ర, ముకుందరాయ మొదలగువారు, మరాఠీ సాహిత్య రచనలో తొలి కవులు. ముకుంద రాయకవి 1188లో **'ఏవేక సింధు'** కావ్యాన్ని రచించాడు. జ్ఞానేశ్వర్ మరాఠీ సాహిత్యానికి పితా మహునిగా గుర్తించబడ్డాడు. ఇతని రచన **'జ్ఞానేశ్వరి'** మరాఠీ సాహిత్యంలో అగ్రగణ్యమైంది. ఇది పవిత్ర గ్రంథమైన భగవద్గీతపై రాసిన వ్యాఖ్యానం. భక్తి ఉద్యమం మహారాష్ట్రలో గొప్ప ప్రబోధకులైన పండితులను తయారుచేసింది. అందులో నామదేవ్, జ్ఞానదేవ్, ఏక్‌నాథ్ ప్రముఖులు. జ్ఞానదేవుని **'భావార్థదీపిక'**, **'అనుభవామృత్'**, సాహిత్య ప్రతిభ కల్గిన గొప్ప వేదాంత గ్రంథాలు. క్రీ.శ. 1563లో ఏకనాథుడు భగవద్గీత లోని పదకొండో అధ్యాయంపై రాసిన వ్యాఖ్యానాన్ని పూర్తిచేశాడు. **'రుక్మిణీ స్వయంవరం'**, **'భావార్థ రామాయణం'** అనే కావ్యాలు, ఇతని ఇతర రచనలు. ముక్తేశ్వరుడు మహాభారతాన్ని మరాఠీ లోకి అనువదించాడు. వామన పండితుడు భగవద్గీతపై ఒక వ్యాఖ్యను రాశాడు. భక్త తుకారాం 17వ శతాబ్దానికి చెందిన గొప్ప కవి. సరళమైన భాషలో రచించిన ఇతని భక్తి గేయాలు అశేష జనబాహుళ్య ఆదరణను పొందాయి. ఇతని మహిళా శిష్యులలో ఒకరైన బహీనాబాయి, అనేక మంది భక్తి మత ప్రబోధకులు మరాఠీ సాహిత్యానికి చేసిన సేవలను ఈ విధంగా అంచనా వేసింది: "మహారాష్ట్రలో భాగవత ధర్మమనే దేవాలయానికి జ్ఞానదేవుడు పునాది కాగా, నామదేవుడు నిర్మాణ విస్తరణ గావించగా, ఏకనాథుడు ఆధార స్తంభం కాగా, భక్త తుకారామ్ శిఖర కలశమై నిల్చాడు." భక్తతుకారామ్ **'అభంగాలు'** మరాఠీ సాహిత్యంలో గొప్పగా వాసికెక్కాయి. నేటికీ, వాటిని మహారాష్ట్ర ప్రజలు గానం చేస్తారు. రామదాస్ శివాజీకి గురువు. ఇతడు గొప్ప రచయిత. ఇతని రచనా శక్తి అద్వితీయం. ఇతని కవిత్వం భక్తిపూర్వకమై, నుతపరమైన తీవ్రతను కల్గి, స్వేచ్ఛాభావాలతో, పునరుద్ధారణ శక్తితో కూడి ఉండేది.

కొందరు క్రైస్తవ మత ప్రబోధకులు సైతం, తమ మత వ్యాప్తి కోసం, మరాఠీ భాషలో రచనలు చేశారు. అటువంటి రచనల్లో ఫాదర్ స్టీఫెన్స్ రచించిన **'క్రిస్తియన్ పురాణం'** ఒకటి. మరాఠీ రచయితలలో మహమ్మదీయులు కూడా ఉన్నారు. షేక్ మొహమ్మద్ హిందూ వేదాంతంలో, తత్వంలో, నిష్ణాతుడు. **'పవన విజయ'**, **'నిష్కలంక బోధ'**, **'ధ్యానసాగర'** అనే గ్రంథాలు, ఇతని

BRAOU

రచనలు. అంబర్ హుస్సేన్ ఖాన్ గీతపై, వ్యాఖ్యానాన్ని రాశాడు. 18వ శతాబ్దానికి చెందిన మోరోపంత్, మహాభారత, రామాయణ, భాగవత పురాణాన్ని, మరాఠీ లోకి భాషాంతరం చేశాడు.

22.3.4.2 : ఒరియా

క్రీ.శ 8, 9 శతాబ్దాల్లోనే ఒరియా భాష అవతరించినట్లు కనిపిస్తుంది. అయితే, 14 వ శతాబ్దంలో సరళదాస్ ఒరియాలో **మహాభారతాన్ని** రచించేంత వరకు, సాహిత్య విలువ గల ఏ రకమైన గ్రంథం కనిపించదు. తర్వాత కాలంలో **'పంచ సఖ'** అనే ఐదుగురు కవులు ఒరియా భాషలో సారస్వత సృష్టి చేశారు. ఈ ఐదుగురు కవులు బలరామ్ దాస్, జగన్నాథ దాస్, అనంత దాస్, యశవంత్ దాస్, అచ్యుతానంద దాస్. సంస్కృత కావ్యాలను అనువదించి, వాటిని ప్రజలకు అందుబాటు లోకి తేవడమే, వీరి ప్రధాన లక్ష్యం. మొట్టమొదట బలరామ్‌దాస్ ఒరియాలో **రామాయణాన్ని** రాశాడు. జగన్నాథ్‌దాస్ **భాగవతాన్ని** సొంపైన, ఇంపైన ఒరియా భాషలో అనువదించాడు. 16వ శతాబ్దం నాటి ఒరియా సాహిత్యమంతా ప్రేమ, భక్తిని ప్రబోధించే వైష్ణవ మతానికి సంబంధించింది. ఒరియా భాషలో మరో రకమైన రచన, రాజాస్థాన కవిత్వం. మొగల్‌లు ఒరిస్సాను ఆక్రమించుకొన్న తర్వాత, చిన్న చిన్న ప్రభువుల ఆస్థానాల్లో ఈ రకమైన కవిత్వం వర్ధిల్లింది. ఉపేంద్ర భౌజదాస్ ఈ కోవకు చెందిన కవిత్వ రచనలో అద్వితీయుడు. **'లావణ్యవతి'** ఇతని గొప్ప కావ్యం. ఇందులో కథానాయకుడు కర్ణాటక రాజకుమారుడు; కథానాయకి శ్రీలంక రాజకుమార్తె. దీనాకృష్ణదాస్, అభిమన్యు, కవిసూర్య బలదేవరత్, గోపాలకృష్ణ ఇత్యాది కవులు, వైష్ణవ సాహిత్యంలో ఖ్యాతి గాంచిన వారు. దీనాకృష్ణ, అభిమన్యు ఇరువురూ రాధాకృష్ణుల ఆధ్యాత్మిక ప్రేమను వర్ణించడంలో సిద్ధహస్తులు. బలదేవుడు రచించిన **'చంపూ'** ఒరియా సంగీత రూపకానికి చక్కని దృష్టాంతం. అత్యంత మధురమైన పాటలను గోపాలకృష్ణ రచించాడు. నేటికీ ప్రతి ఒరియా ఇంట్లో ఈ పాటలను ప్రజలు పాడతారు. మధ్య యుగంలో మీరాబాయ్, విద్యాపతితో పోల్చదగ్గ కవి ఇతడు. ఒరియా సాహిత్యంలో, బ్రిజ్‌నాథ బాడ్‌జేన (Badjena) రాసిన **'సమర్ తరంగ్'** మాత్రమే, చారిత్రక కావ్యం.

BRAOU

22.3.4.3 : కన్నడ

మధ్య యుగంలో కన్నడ సాహిత్యం మహోన్నత దశను అందుకొంది. పంప, పొన్న, రన్న కవులు, కన్నడ కవిత్రయం. పదకొండో శతాబ్దానికి చెందిన రన్న **'అజిత పురాణం', 'గదాయుద్ధం'**ను రచించాడు. కన్నడ వాఙ్మయాభివృద్ధికి వీర శైవం ఇతోధికంగా దోహదం చేసింది. వీరి సాహిత్యంలో వచన రచన ప్రధానమైంది. బసవేశ్వరుని, అక్కమహాదేవి వచనాలు ఇందులో ముఖ్యమైనవి. హోయ సాలుల కాలంలో కన్నడ సాహిత్యానికి చక్కని ప్రోత్సాహం లభించడమే గాక, అనేక మంది జైన కవులు ఆదరించబడ్డారు. 'అభినవ పంప' అని ఖ్యాతి గాంచిన నాగచంద్రుడు జైన రామాయణాన్ని రచించాడు. జైన నేమిచంద్రుడు **'లీలావతి'** గ్రంథకర్త. మధ్వాచార్యుని శిష్యుడు నరహరి తీర్థులు కన్నడంలో విష్ణు సంకీర్తనలను సంకలనం చేశాడు. రాఘవాంకుడు **'హరిశ్చంద్ర'** కావ్యాన్ని రచించాడు. రెండో హరిహరుని కొలువులో ఉన్న మధుర మాధవుడు అనే జైన కవి, పదిహేనవ తీర్థంకరుని జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని, **ధర్మనాథ పురాణాన్ని** రచించాడు. ప్రౌఢదేవరాయల కాలం నాటి చామరసకవి, వీరశైవ ఉద్యమంలో మూల స్తంభాల్లో ఒకడైన అల్లమ ప్రభు జీవితాన్ని ఇతి వృత్తంగా **'ప్రభులింగలీల'**ను రాశాడు. ఈ కాలానికి చెందిన కుమార వ్యాసుడు **'గదుగిన భారతం'** ను రచించాడు.

ఇది కన్నడ భాషలో అత్యుత్తమ గ్రంథాల్లో ఒకటి. విరూపాక్ష పండితుడు **'చెన్న బసవ పురాణం'** ను రాశాడు. దశకంఠుడు చెప్పకోదగ్గ మరొక కవి. ఇతని భక్తిపూర్వక పాటలు భక్తి ఉద్యమ సందేశాన్ని సుదూర ప్రాంతాలకు వ్యాపింప జేశాయి. సమకాలీన సాంఘిక, మత దురాచారాలను ఖండిస్తూ, సర్వజ్ఞమూర్తి, త్రిపది ఛందస్సులో **'సర్వజ్ఞ పదగళు'** అని, వేయి పద్యాలు విరచించాడు. వాగ్గేయకారులైన పురందర దాసు, కనకదాసులు ఈ యుగం లోని వారే. మైసూర్ రాజుల, ముఖ్యంగా చిక్క దేవరాయని (1672-1704) కాలంలో, కన్నడ భాష అధిక ఆదరణను అందుకొంది. చిక్క దేవరాయలు స్వయంగా కవి. **'విష్ణుపురాణం'**, **'రుక్మాంగద చరిత్ర'** అనేకమైన ఇతని రచనల్లో కొన్ని ఉదాహరణలు. కన్నడ కవయిత్రులలో హోన్నమన అత్యంత కీర్తిని గాంచింది. **'హడిబిదేయధర్మ'** అనే ఈమె రచన, వేదాంతపరమైన రచనల్లో ప్రముఖమైంది. కన్నడ సాహిత్యంలో వీరశైవ వచనాలు, పురందరదాసు కీర్తనలు ప్రజలకు దగ్గరయ్యాయి.

22.3.4.4 : తెలుగు

వేంగి చాళుక్యుల యుగం తెలుగు వాఙ్మయంలో నూతన శకాన్ని ప్రారంభించింది. తెలుగులో ఆది కవి నన్నయ సంస్కృత మహాభారతంలో మూడు పర్వాలను ఆంధ్రీకరించగా, తిక్కన, ఎర్రాప్రెగడలు మిగిలిన భాగాన్ని అనువదించారు. క్రీ.శ. 1250 ప్రాంతంలో గోనబుద్ధారెడ్డి **'రంగనాథ రామాయణం'**ను రచించాడు. ఆంధ్ర దేశంలో శైవ, వైష్ణవ భక్తి ఉద్యమాలు, సులభమైన, సరళమైన సాహిత్య గ్రంథాల రచనా ప్రక్రియకు అమితంగా దోహదపడ్డాయి. వీరి ప్రారంభంలో శతకాలు, స్తుతికావ్యాలు ప్రముఖాలు. మల్లికార్జున పండితారాధ్యుడు రచించిన **'శివతత్వసారం'** శతక వాఙ్మయానికి శ్రీకారాన్ని చుట్టింది. యథావాక్కుల అన్నమయ్య **'సర్వేశ్వర శతకం'**, పాల్కురికి సోమనాథుని **'వృషాధిప శతకం'** ఈ కోవకు చెందిన రచనలు. శివ కవుల్లో అగ్రగణ్యుడైన పాల్కురికి సోమనాథుడు, రచించిన **'బసవపురాణం,' పండితారాధ్య చరిత్ర,** శివ భక్తిపూరిత గ్రంథాలు. ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూపిన కవిరాజ శిఖామణి శ్రీనాథుడు. **'శృంగారనైషధం'**, **'హరవిలాసం'**, **భీమఖండం, కాశీఖండం'** ఇత్యాది గ్రంథాలను రచించాడు. పరమభక్తాగ్రేసరుడైన బమ్మెర పోతన **ఆంధ్రమహాభాగవత** కృతికర్త.

తెలుగు భాషా చరిత్రలో శ్రీకృష్ణదేవరాయల కాలం స్వర్ణ యుగాన్ని సృష్టించిందని చెప్పడంలో ఎంతో యదార్థత ఉంది. పంచ మహా కావ్యాల్లో ఒకటిగా కీర్తి పొందిన **'అముక్తమాల్యద'**ను కృష్ణరాయలే స్వయంగా రాశాడు. అష్ట దిగ్గజాలనే కవులు కృష్ణరాయల ఆస్థానాన్ని అలంకరించినట్లు ప్రతీతి. కవిసార్వభౌముడైన అల్లసాని పెద్దన **'మను చరిత్ర'** అనే గొప్ప ప్రబంధ కావ్యాన్ని రచించి, ప్రబంధ రీతిలో మార్గదర్శకుడయ్యాడు. నందితిమ్మన రచించిన **'పారిజాతాపహరణం'** శ్రీకృష్ణుని జీవితంలో ఒక సంఘటనను వర్ణిస్తుంది. ఇతర కవుల్లో ధూర్జటి **'కాళహస్తి మహాత్మ్యం'** తెనాలి రామలింగడు **'పాండురంగ మహాత్మ్యం'**ను రచించారు. కందుకూరి రుద్రకవి **'సుగ్రీవ విజయ'**మనే యక్షగానాన్ని రాశాడు. సుప్రసిద్ధ వాగ్గేయకారులు, కవులు, తాళ్ళపాక వంశజులైన అన్నమయ్య, పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు ఈ యుగపువారే. అన్నమయ్య గేయకవిత్వాన్ని ఆలపించి, 30 వేలకు పైగా పాటలు పాడాడు.

ఆనాడు స్త్రీలలో మహాకవయిత్రులున్నారు. వీరిలో ప్రప్రథమంగా ప్రస్తావించదగ్గది, మొల్ల కవయిత్రి. ఈమె రచన **'మొల్ల రామాయణం.'** తంజావూర్ పాలకుడైన విజయ రాఘవ నాయకుని (17వ శతాబ్దం) ఆస్థాన కవయిత్రి, పసుపులేటి రంగాజమ్మ **'మన్నారుదాస విలాసం'**, **'ఉషాపరిణయం'** అనే ప్రబంధాలను రాసింది. 17వ శతాబ్దంలో తంజావూర్ సంస్థానంలో వర్ధిల్లిన చేమకూర వెంకటకవి **'విజయవిలాస'** మనే గొప్ప కావ్యాన్ని రచించాడు.

B.RAO.U

22.3.4.5 : తమిళం

చోళుల కాలంలో తమిళ సాహిత్యం సర్వతోముఖ వికాసం చెందింది. శైవ, వైష్ణవ, జైన మతాచార్యులు తమిళ సాహిత్యంలో భక్తి రచనలను చేశారు. శైవులకు పవిత్రమైన **పెరియ పురాణాన్ని** శెక్కిలార్ రచించాడు. పదమూడో శతాబ్దపు ప్రథమ భాగానికి చెందిన అరుళ్‌నంది **'శివనానసిత్తియార్'** అనే గ్రంధాన్ని రాశాడు. ఇది శైవ సిద్ధాంతంపై ఒక విపులమైన గ్రంథం. దక్షిణ ఆర్కాట్ లోని మనవాశగం కడందార్ అనే కవి, శైవ ఆగమాల సారాన్ని **'ఉణ్మయ్ విలక్కమ్'** పేరిట రాశాడు. **'చిదంబర పురాణం'** తిరుమలై నాథుని రచన.

నాయనార్లు, ఆళ్వార్లు తమిళ సాహిత్యాభివృద్ధికి అపారమైన కృషి చేశారు. నాయనార్ల గ్రంథం **'తేవారం'**, ఆళ్వార్ల గ్రంథం **'నాలాయిర ప్రబంధం'**. నాయనార్ల రచనలన్నీ అలౌకికమై, ఆనందానుభూతిలో తమకు తామే ఉద్భవించిన కవితాధారలు. ఈ మత ప్రబోధకుల భక్తి సాహిత్యం ప్రజల జీవితాల మీద గొప్ప ప్రభావాన్ని చూపింది.

తమిళ వాఙ్మయంలో ఎందరో వ్యాఖ్యాతలు కనిపిస్తారు. శిలప్పదికారంపై అడియారక్కునల్లార్, తోల్‌కాప్పియంపై సేనావరైయర్, కురళ్‌పై పరిమేళ్ అరగల్ రాసిన వ్యాఖ్యలు పేర్కొదగ్గవి. క్రీ.శ. 1564 ప్రాంతంలో విజయనగర సామ్రాజ్యంలో సామంత రాజుగా ఉన్న పాండ్య రాజు అతివీర రామ సంస్కృతం నుండి **'నైడంద'** (నైషధం), **కాశీఖండం, కూర్మపురాణం** ను తమిళం లోకి అనువదించాడు. **'అరుణావలపురాణం', 'సౌందర్యలహరి ఉరై'** ను రాసిన ఎల్లప్పనాయనార్, ఈ కాలానికి చెందినవాడే.

22.3.4.6 : మళయాళం

12 వ శతాబ్దంలో అర్థశాస్త్రంపై రచించబడ్డ **'భాష కౌటిల్యం'** అనే వ్యాఖ్యానం, ఆ భాషా ప్రాముఖ్యతను సంతరించుకొని వెలువడ్డ ప్రథమ గ్రంథంగా కనిపిస్తుంది. పదమూడో శతాబ్దం నుండి 'చాక్కియారుకూట్టు' అనే సాహిత్య నృత్య ప్రదర్శన ప్రజాదరణ పొందడం వల్ల, సంస్కృత ప్రభావం కల్గిన అనేక చంపూ ప్రబంధాలు రచించబడ్డాయి. మళయాళం భాషలో **'పళయైపాట్టు'**, అనే జానపద సాహిత్యం ప్రజాదరణను పొందింది. **'ఉణ్ణునీలి సందేశం'** అనే కావ్యం, పద్నాలుగో శతాబ్దానికి చెందింది. పదిహేనో శతాబ్దంలో నిరణం కవులు మళయాళాన్ని తమిళ ప్రభావం నుండి వేరుచేయటానికి ప్రయత్నించారు. వీరుపయోగించిన ఒక వృత్తాన్ని 'నిరణ' మంటారు. వీరిలో రామఫణిక్కర్ **'రామాయణం'**ను, **'భారత గాథ'**ను, **'భాగవతం'**ను రాశాడు. పదహారో శతాబ్ది పూర్వార్ధానికి చెందిన చెరుశ్శేరి నంబూద్రిని, అధునిక కర్తగా భావిస్తారు. పదిహేనో శతాబ్దాంతరం నుండి ఆట్టకథ, లేదా కథాకళి మొదలైంది. మళయాళ సాహిత్యంలో ఎక్కువగా సంగీత, నృత్య ప్రక్రియలకే ప్రాధాన్యతుంది.

22.4 : వాస్తు కళలు

మధ్యయుగ భారతదేశంలో కళలు అపారమైన రాజాదరణను పొందాయి. హిందూ, ముస్లిం ప్రభువులు తమ ఐశ్వర్యాలకు, సామ్రాజ్య వైభవాలకు తగ్గట్లు, అనేక నిర్మాణాలను గావించారు. వాస్తువు, శిల్పం, చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, నాటకం, యక్షగానాలు వర్ధిల్లాయి. వీటన్నింటి పైన ఇస్లాం ప్రభావం కనిపిస్తుంది. తోటల పెంపకమందు పైతం, ముస్లిం ప్రభావం ప్రస్ఫుటమౌతుంది.

BRAOU

ఆనాటి నిర్మాణాల్లో, మత, మతేతర కట్టడాలు ముఖ్యమైనవి. హిందూ రాజులు దేవాలయాలను, వివిధ మండపాలను, గోపురాలను నిర్మించారు. ముస్లింల నిర్మాణాల్లో మీనార్లు, మసీదులు, సమాధులు, ప్రాసాదాలు ప్రధానమైనవి. ఢిల్లీ సుల్తాన్‌లు అరేబియా, పర్షియా, మధ్య ఆసియా దేశాల నుండి స్థపతులను రప్పించి, వారిచేత తమ నిర్మాణాలను తయారుచేయించినందువల్ల, చిరకాలంగా ఉంటున్న భారతీయ వాస్తు రీతికి భిన్నమైన పద్ధతులు దేశంలో ప్రవేశించాయి. అదే విధంగా, ముస్లిం స్థాపత్యం స్థానిక సంప్రదాయాల ప్రభావానికి లోనైంది. ఈ రెండు వాస్తువుల సమ్మిళితాన్ని, ఇండో-ఇస్లామిక్ వాస్తువనంటారు.

ఆలయానికి, మసీదుకు పోలికలున్నాయి. విశాలమైన ఆవరణ ప్రాకారాన్నంటి, సమానాంతర స్తంభ పంక్తుల మీద మండపాలు, శిల్పాలంకరణలు, రెంటికీ సమాన లక్షణాలు. అయితే, ఈ సమ్మేళన వాస్తువులో, హిందూ కళనా, లేక ముస్లిం కళనా, ఏది అధిక ప్రభావాన్ని చూపిస్తున్నదనే విషయంపై, చరిత్రకారుల మధ్య తీవ్ర భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రసిద్ధ కళా విమర్శకుడైన హావెల్, మధ్య యుగ కళలో హిందూ ప్రభావం సమృద్ధిగా ఉందని పేర్కొన్నాడు. దీనికి భిన్నంగా ఫెర్గూసన్, స్మిత్ మొదలగు పండితులు హిందూ ప్రభావం ఏమాత్రం లేదని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, మధ్య యుగ భారతదేశంలో రెండు సంస్కృతుల పరస్పర ప్రభావం వల్లనే, భారతదేశంలో సరికొత్త శైలైన ఇండో-ఇస్లామిక్ శైలి ఆవిర్భవించింది. ఈ శైలికి ఢిల్లీ ముఖ్య కేంద్రం. రాష్ట్రాల్లో, ముఖ్యంగా, బెంగాల్, జౌన్‌పూర్, గుజరాత్ మాళ్వా, బీదర్‌లలో స్థానిక శైలి వర్ధిల్లింది.

హిందూ వాస్తుకళ యందు అలంకరణ, శోభ అధికంగా ఉండేవి. ముస్లింల కళ యందు నిరాడంబరత అధికం. హిందూ కట్టడాలపై శిఖరాలు ఉండగా, ముస్లిం కట్టడాలపై మీనార్లు నిర్మించబడ్డాయి. హిందువుల కట్టడాల్లో శిల్పాలు చోటుచేసుకొన్నాయి. విగ్రహాలను చేయటాన్ని ఇస్లాం నిషేధించడం వల్ల, మహమ్మదీయులు తమ భవన నిర్మాణాల్లో రంగులతో డిజైన్లు వేర్పడునట్లుగా అలంకరించుకొన్నారు. ముస్లింలు భారతదేశానికి తమ వాస్తు లక్షణాలగు అర్ధ చంద్రాకారాలను (domes), ఆర్చీలను (arches) తీసుకొనొచ్చారు. ముస్లింలు భారతదేశంలో రెండు రకాల క్రొత్త భవనాలను ప్రవేశపెట్టారు. ఒకటి మసీదు, మరొకటి సమాధి.

ఢిల్లీ లోని సుల్తాన్‌ల నిర్మాణాల్లో ముఖ్యమైంది, కుతుబ్‌మీనార్. దీన్ని కుతుబుద్దీన్ ఐబక్ ప్రారంభించగా, ఇల్‌టుట్‌మిష్ పూర్తి చేశాడు. ప్రపంచం లోనే దీనంత ఎత్తైన రాతి కట్టడం మరొకటి లేదు. ఈ మీనార్ ఎత్తు 238 అడుగులు. ఇది ఐదు అంతస్థులను, గ్యాలరీలను, రాతి బ్రాకెట్లను, గుండ్రని మెట్ల వరుసలను, నాలుగు గుండ్రని బాల్కనీలను కల్గి, మహోన్నతంగా ఒప్పారుతుంది. సర్ జాన్ మార్షల్ దీన్ని గురించి ప్రస్తావిస్తూ, మీనార్ ఆకారం, కట్టిన రీతి, అలంకరణ, ఇస్లామిక్ పద్ధతిలో ఉన్నాయని తెలిపాడు. ఫెర్గూసన్ ఇది మీనార్ల నిర్మాణానికి సంపూర్ణమైన తార్కాణమని అభివర్ణించాడు.

అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో కొనసాగిన నిర్మాణాలు, అరేబియా కట్టడాలను పోలి ఉన్నాయి. 'అలాయ్ దర్వాజా' అనే మీనార్‌ను, కుతుబ్‌మీనార్ సమీపంలో నిర్మించాడు. దీని యందు డిజైన్‌లు, చేతితో రాసిన శాసనాలున్నాయి. దీని పైభాగం పాలరాయి తోనూ, మిగిలింది ఎర్రరాయి తోనూ కట్టబడింది. మహమ్మద్‌బిన్ తుగ్లక్ తుగ్లకాబాద్ సమీపం లోని అదిలాబాద్‌లో చిన్న కోటను, జహాపనా అనే నగరాన్ని, బిజైమండల్ అనే గోపురాన్ని నిర్మించాడు. ఫిరోజ్‌షా తుగ్లక్‌కు కట్టడాలంటే విపరీతమైన అభిమానం. ఫతేబాద్, హిస్సార్, జౌన్‌పూర్, తుగ్లకాబాద్, ఫిరోజాబాద్

BRAOU

నగరాలను నిర్మించాడు. ఇతడు అనేక మసీదులు, రాజప్రాసాదాలు, సత్రాలు, సమాధులు మొదలైనవి నిర్మించినట్లు తెలుస్తుంది.

22.4.1 : మసీదులు

ఢిల్లీలో కుతుబ్‌మీనార్‌కు చేరువలో ఉన్న కువ్వాత్-ఉల్-ఇస్లాం, బానిస వంశ నిర్మాణాలకు చెందింది. ఇది 27 హిందూ, జైన దేవాలయాల అవశేషాలచే నిర్మించబడ్డది. ఈ మసీదు చుట్టూ కొరాన్ సూక్తులున్నాయి. ఇది ఐదు అంతస్తుల భవనం. ఇల్‌టుట్‌మిష్ అక్కడ గల చతురస్రాన్ని విశాలం చేయగా, అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రార్థనా మందిరాన్ని దానికి చేర్చాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ జమైత్‌ఖానా అనే మసీదును నిర్మించాడు. ఎర్ర ఇసుక రాయిని దీనిలో వాడారు. ఇందులో మొదటిసారిగా ఇస్లామిక్ భావాలు వ్యక్తీకరించబడ్డాయి. ఫిరోజ్‌షా తుగ్లక్ నిర్మాణాల్లో కొన్ని మసీదులున్నట్లు, అందులో జామీ మసీదు ప్రసిద్ధికెక్కినట్లు తెలుస్తూంది. సికందర్ లోడి ప్రధాని నిర్మించిన మోత్-కి-మసీదుకు సుస్పష్టమైన, ఆకర్షణీయమైన లక్షణాలున్నాయి.

22.4.2 : సమాధులు

కుతుబ్‌మీనార్‌కు మూడు మైళ్ల దూరంలో గల మల్కాపూర్ నందలి నాజిరుద్దీన్ మహమూద్ సమాధి రీతి, అలంకరణ, హిందూ పద్ధతినే పోలి ఉన్నది. ఇల్‌టుట్‌మిష్ సమాధి ఎరుపు రంగు గల కఠిన పలుగురాయితో నిర్మించబడి, పర్షియన్ కళను పోలి, గోడలపై శిల్పాలను కల్గి ఉంది. ఘియాజుద్దీన్ తుగ్లక్ ఎర్ర రాయితో కట్టిన అతని సమాధి చిన్న కోటను పోలి ఉంటుంది. మహమ్మద్‌బిన్ తుగ్లక్, ఫిరోజ్‌షా తుగ్లక్ తమ సమాధులను తామే నిర్మించుకొన్నారు. సయ్యద్‌లు, లోడీలు తమ పూర్వీకుల పలెనే, చతురస్రాకారంగానూ, కోలగానూ ఉండే సమాధుల నిర్మాణాలను గావించారు. వీనిలో ప్రముఖమైనవి ముబారక్‌షా సయ్యద్, మొహమ్మద్‌షా సయ్యద్, సికందర్ లోడీల సమాధులు.

22.4.3 : మొగలాయి వాస్తువు

మొగలాయిల రాకతో మధ్య భారతదేశమందలి వాస్తువు నందు క్రొత్త పోకడలు చోటుచేసుకొన్నాయి. పూర్వపు నిరాడంబరత పోయి, పర్షియన్ ప్రభావం అధికమైంది. అందమైన గుమ్మటాల పలె నుండు శిఖరాలు, సన్నని స్తంభాలపై గల సుందరమైన వంపు, వైభవోపేతమైన ముఖ్య హాలు, డోమ్‌లతో కూడిన ద్వారబంధం, వీరి వాస్తు ముఖ్య లక్షణాలు. ఈశ్వరీ ప్రసాద్ మొగలాయిల కళను గూర్చి తెలుపుతూ, పూర్వం దానికంటే సున్నితత్వంను, అలంకారత్వంను పొంది, ఆడంబరం, వైభవోపేతంతో కూడిందని తెల్పాడు.

బాబర్ కాలంలో జరిగిన భవన నిర్మాణాల్లో చెప్పదగ్గ విశేషాలు లేవు. పానిపట్ లోని కాబోల్ బాగ్ లోని మసీదు, సంభాల్ లోని జామా మసీదు, ఇతని కట్టడాలు. కాన్‌స్టాంటినోపుల్ నుండి ప్రఖ్యాత వాస్తు శిల్పి అగుసినాన్ శిష్యులను రప్పించి, బాబర్ తన సమాధిని సుపుర్దగర్హ్ వద్ద నిర్మించుకొన్నాడు. హుమయూన్ కాలంలో భవన నిర్మాణం ఎక్కువగా జరగ లేదు. ఇతని కాలంలో నిర్మాణాల్లో కొయ్య ఎక్కువగా ఉపయోగించబడ్డది. నీటిలో తేలే భవనం (floating palace), తేలే బజారు (floating bazar), తేలే తోట (floating garden), ఇతని కాలంలో నిర్మితమైనాయి. ఇవి పెద్ద పడవల్లో నిర్మించబడి, అవి కదులుతూ, ప్రజలకు ఆనందాన్ని కల్గించాయి. వాస్తు కళ అభివృద్ధిలో సూర్ యుగం చెప్పదగ్గది. ఢిల్లీలో కట్టించిన దర్వాజాలు, పురానా ఖిల్లా, సాసరాం (బీహార్) లోని అతని సమాధి, షేర్షా నిర్మాణాలు. షేర్షా సమాధి హిందూ, మహ్మదీయ వాస్తు భావాల సమ్మిళితం.

B RAO U

అక్బర్ కాలంలో వాస్తు కళ ప్రామాణిక రూపాన్ని సంతరించుకొంది. ఇతడు అనేక కోటలు, నగరాలు, భవనాలను నిర్మించాడు. ఈ కట్టడాల్లో హిందూ, ముస్లిం రీతులు చక్కగా మేళవించబడ్డాయి. క్రీ.శ. 1565లో అక్బర్ సవతి తల్లి హాజీబేగమ్ పర్యవేక్షణలో హుమయూన్ సమాధి ఢిల్లీలో నిర్మించబడ్డది. ఢిల్లీ సందలి ఎర్ర కోట, అక్బర్ కాలం నాటి ముఖ్య కట్టడం. క్రీ.శ. 1565లో ఖాసింఖాన్‌చే దీని నిర్మాణం ప్రారంభించబడి, పదిహేను సంవత్సరాలకు పూర్తైంది. దీని లోపలి గోడలు ఎర్ర ఇసుక రాయిని తొలిచి తయారుచేయబడ్డాయి. వీటి ఎత్తు 70 అడుగులు. ఆగ్రా, లాహోర్, అలహాబాదుల్లోని కోటలు అక్బర్ నిర్మాణాలు. అక్బర్ కాలపు కట్టడాల్లో విశిష్టమైనది ఫతేపూర్ సిక్రీ, దాని లోని భవనాలు. క్రీ.శ. 1570 నుండి 1580 వరకు దీని నిర్మాణం కొనసాగింది. దీని చుట్టుకొలత 11.2 కి.మీటర్లు. దీనికి తొమ్మిది ద్వారాలున్నాయి. అందులో ఢిల్లీ, ఆగ్రా, గ్వాలియర్. ధోల్‌పూర్ దర్వాజాలు ముఖ్యమైనవి. ఫతేపూర్ సిక్రీలో నౌబత్-ఖానా అనే సంగీత భవనం, టంకశాల, ఖజానా భవనాలు, దివాన్-ఇ-ఆమ్ అనే దర్బార్ గది, అక్బర్ నివాస భవనం, ముత్యాల మసీదు, సలీం చిష్తి సమాధి, పంచమహల్, జామామసీదు, బులంద్ దర్వాజా అనేవి కొన్ని కట్టడాలు. షేక్ సలీం చిష్తీ సమాధి ఎర్రని రాతి కప్పుతో, పాలరాతితో చెక్కబడ్డ జల్లెడ కిటికీలతో ఎంతో నాజూకుగా ఉంది. తన దక్కన్ దిగ్విజయాలకు చిహ్నంగా అక్బర్ 176 అడుగుల ఎత్తుగల బులంద్ దర్వాజాను నిర్మించాడు. ఇది ప్రపంచంలో పెద్ద దర్వాజాల్లో ఒకటి. సికింద్రాలో అక్బర్ తన సమాధికి తానే స్వయంగా నమూనా వేశాడు. ఇది క్రీ.శ. 1605 లో ఆరంభమై, జహాంగీర్‌చే పూర్తి చేయబడ్డది.

జహాంగీర్ వాస్తు నిర్మాణాల్లో ఎక్కువ మక్కువను చూప లేదు. వాస్తవానికి ఇతనికి చిత్రలేఖనం నందు ఆసక్తి అధికం. ఇతని కాలంలో ఎర్ర రాయి స్థానాన్ని పాల రాయి పొందింది. నూర్జహాన్ తన తండ్రికి గుర్తుగా, ఇత్‌మదుద్దౌలా సమాధిని కట్టించింది. ఇది పూర్తిగా పాల రాతితో నిర్మించబడి, రాళ్లు పొదిగిన అలంకరణతో కూడి ఉంది. లాహోర్‌కు సమీపంలో ఉన్న షహదర వద్ద గల జహాంగీర్ సమాధి సైతం, పాల రాతిలో కట్టబడింది.

BRAOU

మొగల్ వాస్తు కళ షాజహాన్ యుగంలో తారా స్థాయి నంటి, స్వర్ణ యుగాన్ని సృష్టించింది. ఇతని నిర్మాణాల్లో కనిపించే లక్షణాలు: నగిషీ పని, కట్టడానికి నాలుగు వైపులా ద్వారాలు, 5 లేక 9 దుక్కులు గల ఆర్చీ, సుందరమైన శిఖరాలు, చత్రీలు, సరైన ప్రమాణంలో గల పీఠ భాగం, అందమైన స్తంభ వరుసలు. ఇతడు పాల రాయిని అనేక విధాలుగా సుందరంగా ఉపయోగించాడు. ఎర్ర కోట లోని దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్ లు ఇతని నిర్మాణాలు. దివాన్-ఇ-ఖాస్ చాల అందమైన కట్టడం. దాని ఒక గోడపై చక్రవర్తి ఈ విధంగా రాయించాడు: "భూమిపై స్వర్గమనేది ఎక్కడైనా ఉంటే, అది ఇదే, అది ఇదే, అది ఇదే". ఇతని నిర్మాణాలన్నీ ఒక ఎత్తు, తాజ్‌మహల్ మరొక ఎత్తు. మిక్కిలిగా ప్రేమించిన తన భార్య ముంతాజ్ బేగం జ్ఞాపకార్థం, షాజహాన్ ఈ దేదీప్యమాన కట్టడాన్ని నిర్మించాడు. ఇది ప్రపంచ అద్భుతాల్లో ఒకటిగా పరిగణించబడ్డది. దీని నిర్మాణానికి 22 ఏండ్లు పట్టింది. దీనికైన వ్యయం మూడు కోట్లు. ఎర్ర కోట లోని షాజహాన్ నిర్మించిన జామా మసీద్ ప్రపంచం లోని పెద్ద మసీదుల్లో ఒకటి. దీని నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఖర్చైంది. ఆగ్రా కోట లోపలి మోతీ మసీద్ నిర్మాణానికి 3 లక్షల రూపాయలు, 4 ఏండ్లు పట్టింది. కోహినూర్ వజ్రంతో పొదగబడ్డ నెమలి సింహాసనం, షాజహాన్ సామ్రాజ్య వైభవాన్ని ఇంకా ఇనుమడింపజేసింది. అది బంగారం, విలువైన రాళ్లతో పొదగబడ్డది.

ఔరంగజేబ్ సంకుచిత మత వైఖరి, అన్ని కళలతోపాటు వాస్తు కట్టడాలను కూడా, నిరుత్సాహపర్చింది. ఇతడు మసీద్‌లను నిర్మించాడు. క్రీ.శ. 1675లో ఔరంగాబాద్ నందు తన భార్య రబియా-ఉర్-దురానీ చిహ్నంగా తాజ్‌మహల్‌ను అనుకరిస్తూ, ఒక నాసి రకపు సమాధిని నిర్మించాడు. దీన్ని 'దక్కన్ తాజ్‌మహల్' అంటారు.

22.4.4 : హిందూ వాస్తువు

హిందువుల నిర్మాణాల్లో దేవాలయాలు, రాజ భవనాలు, కోటలు ప్రాముఖ్యత వహించాయి. కళింగ రీతిలో లింగరాజ దేవాలయం క్రీ.శ. 1000-1100 మధ్యన, కోణార్క్ సూర్య దేవాలయం, క్రీ.శ. 1238-1264 మధ్యన నిర్మితమైనాయి. ఆంధ్ర దేశంలో కాకతీయులు అనేక దేవాలయాలను నిర్మించారు. ముఖ్యంగా వరంగల్ వద్ద స్వయంభూ ఆలయం, హనుమకొండలో వేయి స్తంభాల గుడి, పాలంపేట, నాగులపాడు, పానగల్లు, పిల్లలమర్రి, మాచెర్ల, త్రిపురాంతకాల వద్ద వీరి దేవాలయాలు నిర్మించబడ్డాయి. వీరి ఆలయ ద్వారం అతి రమ్యంగా ఉంటుంది. అయితే, గర్భాలయంపై పెరిగిన శిఖరాలే తప్ప, ప్రత్యేక గోపురాలు వీరి ఆలయాల్లో లేవు. చోళుల, పాండ్యుల కాలంలో తమిళ రీతి పరాకాష్ఠ నొందింది. వీరు ఉన్నత గోపురాలను, మండపాలను, ప్రాకారాలను ఎక్కువగా నిర్మించారు. తంజావూరు లోని చోళులచే నిర్మితమైన బృహదీశ్వరాలయం, తమిళ రీతికి దేదీప్యమానమైన దృష్టాంతం. విజయనగర కాలంలో హిందూ వాస్తువు బహుముఖంగా వృద్ధి నొందింది. వీరి దేవాలయాల్లో ఎత్తైన గోపురాలు, అలంకృతమైన కళ్యాణ మండపాలు, విజయనగర ఆలయాల్లో ఆలయ అధిష్ఠానం కన్నా, ప్రాకార అధిష్ఠానంకు ఎక్కువ ప్రాముఖ్యతుంది. విజయనగర రాజుల తర్వాత పాలించిన మదురై నాయకులు, వాస్తు కళలను ఆదరించారు. అధిక ఎత్తు గల గోపురాలను, దేవాలయాలకు సమీపంలో పుష్కరిణిలను వీరు ఏర్పర్చారు. శ్రీరంగం లోని రంగనాథాలయానికి ఏడు ప్రాకారాలను నిర్మించారు. కొండవీడు, బెల్లంకొండ, వినుకొండ, ఓరుగల్లు, చంద్రగిరి, గోల్కొండ కోటలు, దక్షిణ భారతదేశ మతేతర వాస్తువుల్లో చెప్పుకోదగ్గవి.

BRAOU

22.4.5 : ప్రాంతీయ ఇస్లామిక్ వాస్తు రీతులు

మధ్యయుగ భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో స్థానిక శైలులు ఉద్భవించాయి. ఈ ప్రాంతీయ వాస్తు రీతులు కేంద్రం లోని ముఖ్యమైన శైలికి భిన్నంగా ఉన్నప్పటికీ, వీటిలోని కొన్ని భవనాలు అతిశయించిన అందంతో, నిర్దిష్టమైన, మూలమైన గుణాలను ప్రదర్శిస్తున్నాయి.

22.4.5.1 : పంజాబ్ శైలి

తొలి ప్రాంతీయ శైలులు మొదట పంజాబ్ లోనే ఉద్భవించాయి. ప్రప్రథమంగా ముల్తాన్, లాహోర్ నగరాల్లో ముస్లిం కట్టడాలు నిర్మించబడ్డాయి. లాహోర్ కట్టడాలు ఘజనీ రీతిలో, ముల్తాన్ కట్టడాలు అరబ్, పర్షియన్ రీతుల్లో నిర్మించబడ్డాయని, పెర్సీ బ్రౌన్ తెలిపాడు. ముల్తాన్ లోని తొలి కట్టడాల్లో రెండు మసీదులు పేర్కొదగ్గవి. ఒకటి మొహమ్మద్ బీన్ కాసిం కట్టించింది. రెండోది దేవాలయ శిథిలాలపైన కర్మాథియన్లు నిర్మించింది. ఆ కాలానికి సంబంధించిన ఐదుగురు ముస్లిం సిద్ధ పురుషుల సమాధులు కూడా ఇక్కడ కట్టబడ్డాయి. అందులో షా-రుక్-ని-ఆలం సమాధి ఖ్యాతిగాంచింది.

22.4.5.2 : కాశ్మీర్ శైలి

ఈ ప్రాంతంలో కట్టిన ఇస్లామిక్ కట్టడాలు ఎక్కువగా కొయ్యతో నిర్మితమైనాయి. సుల్తాన్ జైనులబ్దిన్ రాజ్య కాలంలో, శ్రీనగర్‌లో నిర్మితమైన 'మందని' సమాధి, దానితో చేర్చబడ్డ మసీద్ హిందూ, మహ్మదీయ సంప్రదాయాల సమ్మిళితం. సికిందర్‌షాజామి మసీద్‌ను ఇటుక రాయి, కొయ్యలతో నిర్మించాడు.

22.4.5.3 : బెంగాల్ శైలి

బెంగాల్ లోని వాస్తువు, హిందూ, ముస్లిం సంప్రదాయాల కలయికతో ఏర్పడ్డ మిశ్రమ శైలి. కురచ స్తంభాలపై గల సూదైన కమానులతోపాటు, హిందువుల నుండి గ్రహించిన వక్రరేఖావృతమైన చూరు (cornice), వారి సాంకేతిక డిజైన్‌లగు పద్మం, ఇత్యాదివి ఇందులో ప్రస్ఫుటమౌతాయి. బెంగాల్ లోని ముస్లిం కట్టడాలకు గౌర్ (లగ్నౌతి), త్రివేణి, పాండువా ప్రదేశాలు, ముఖ్య కేంద్రాలు. ఎనిమిదో శతాబ్దంలో డెమాస్కస్‌లో నిర్మించబడ్డ పెద్ద మసీద్‌ను పోలిన అదినా మసీద్‌ను, క్రీ.శ. 1307లో సికిందర్‌షా నిర్మించాడు. పాండ్వా లోని జలాలుద్దీన్ మొహమ్మద్‌షా సమాధి, గౌర్ యందలి దఖిల్ దర్వాజా, ఇత్యాదివి ఇతర ప్రసిద్ధ కట్టడాలు. ఛోటా సోనా మసీద్, బడా సోనా మసీద్, క్వదమ్ రసూల్ మసీద్‌లు, బెంగాల్ శైలికి చెందిన ఇతర కట్టడాలు.

22.4.5.4 : జౌన్‌పూర్ రీతి

పదిహేనో శతాబ్దంతో జౌన్‌పూర్‌లో హిందూ, ముస్లిం రీతుల కలయికతో, ఒక నూతన శైలి ఆరంభమైంది. బలమైన ఏటవాలుగా నుండు గోడలతో, చతురస్రాకారపు స్తంభాలతో, గ్యాలరీలతో, ప్రార్థనా మందిరాలతో, ఈ వాస్తువు అలరారింది. ఇందు అలంకార మధికం. సుల్తాన్ హుస్సేన్ షాహి పోషణలో జామి మసీద్, అతి పెద్దదిగా నిర్మించబడ్డది. లాల్‌దర్వాజా మసీద్, ఖలీస్ ముఖలీస్ మసీద్, ఈ రీతిలో నిర్మితమైన ఇతర కట్టడాలు. జౌన్‌పూర్ మసీద్ లన్నింటికీ, ముస్లిం లక్షణమగు మీనార్లు లేవు, గ్యాలరీలు మాత్రమే ఉన్నాయి. ఫూరెర్ (Fuhrer), బర్జెస్ పండితు లిరువురూ జౌన్‌పూర్ రీతిని బహు ప్రశంసించారు. సర్ జాన్ మార్షల్ ఈ రీతి లోని అధికంగా ఉన్న అలంకారాన్ని, కొనియాడాడు.

22.4.5.5 : గుజరాత్ శైలి

ప్రాంతీయ శైలు లన్నింటి లోకీ, గుజరాత్ రీతి అత్యంత ప్రముఖమైంది. వాస్తు నిర్మాణం ఎడల అధిక ఆసక్తి గల గుజరాతీ రాజుల పోషణలో, ఈ శైలి వృద్ధి చెందింది. గుజరాత్ శైలి లక్షణాల్లో ప్రముఖంగా పేర్కొదగ్గవి, అందమైన కొయ్య పని, దీర్ఘ అలంకరణ, సున్నితమైన అల్లిక పనితనం. గుజరాత్ లోని తొలి కట్టడాల్లో, షేక్‌ఫరీద్ సమాధి, పరాన్ లోని జామి మసీద్, కాంబే లోని జామి మసీద్ చెప్పుకోదగ్గవి. పదిహేనో శతాబ్దపు ప్రథమార్ధంలో అహ్మదాబాద్ నగరాన్ని అహ్మద్‌షా నిర్మించి, దాన్ని అనేక అందమైన కట్టడాలతో తీర్చిదిద్దాడు. క్రీ.శ. 1423లో ఆ నగరంలో కట్టిన జామి మసీద్ గుజరాత్ లోని మసీద్ లన్నింటి లోకి అగ్రగణ్యమైంది. ఇది విశాలమైన చతురస్రంపై నిర్మించబడి, నాలుగు ప్రక్కలా ధ్యాన మందిరాల తోనూ, 260 స్తంభాలు గల పెద్ద హాల్ తోనూ, గ్యాలరీల తోనూ కూడి, నగిషీ జిగిని పొందింది. జామి మసీద్ లోని అహ్మద్‌షా సమాధి పేర్కొదగ్గది. తీన్ దర్వాజా, చంపానీర్ లోని మసీద్, ఇతర ప్రసిద్ధ కట్టడాలు.

BRAOU

22.4.5.6 : మాళ్వా శైలి

ముస్లిం పాలకులు మాళ్వా రాజధానైన మాండులో, అనేక కట్టడాలను నిర్మించారు. వీరు ఢిల్లీ శైలినే అవలంబించినా, తమ ప్రత్యేక లక్షణాలను కట్టడాల్లో ప్రతిబింబింప జేశారు. మాండు యందలి ప్రాచీన కట్టడాలగు కమల్‌మాలా మసీద్, దిలావర్ ఖాన్ మసీద్, ధారా యందలి లత్ మసీద్, హిందూ దేవాలయాల అవశేషాలచే నిర్మితమైనాయి. మాండు లోని తర్వాతి కట్టడాల్లో; పూర్తి ముస్లిం రీతియే కనిపిస్తుంది. జామి మసీద్, హిందోళ మహల్, జహాజ్ మహల్, హుస్సేన్‌షా సమాధి, అషర్ఫిమహల్, బాజ్ బహదూర్-రూప్‌మతిల రాజప్రాసాదం, ఇత్యాదివి ప్రకాశమానమైన మాండు వాస్తువుకు ఉదాహరణలు. హిందోళ మహల్, లేదా ఊగే భవనం (swinging mahal), ఒక ఆశ్చర్యకరమైన కట్టడం. దీని అధిక మందమైన గోడలు, 77 డిగ్రీల కోణం వద్ద ఏటవాలుగా ఉండి, ఊగుచున్నట్లు కనిపించడంవల్ల, దీనికి ఊగే భవన మనే పేరు వచ్చింది. పై కప్పులతో కూడిన మండపాలు, అందమైన తటాకాలు గల జహాజ్ మహల్ ఇంకొక ప్రముఖ కట్టడం.

22.4.5.7 : దక్కన్ శైలి

దక్షిణ భారతదేశంలో బహ్మనీ సుల్తాన్‌లు మత, మతేతర నిర్మాణాలను గావించారు. తుగ్లక్ రాజధానిని ఢిల్లీ నుండి దౌలతాబాద్‌కు మార్చినప్పటి నుండి, ముస్లిం ప్రభావం ఎక్కువగుటచే, దక్షిణ దేశ మందు వాస్తు రీత్యా, మార్పులొచ్చాయి. ప్రాథమిక దశలో, గుల్బర్గా, బీదర్ మొదలైన ప్రదేశాలందు బహ్మనీ సుల్తాన్‌లు, మసీద్‌లు, దర్గాలు, ఈద్గాలు, మదరసాల నిర్మాణాన్ని కావించారు. ఇవి పర్షియన్, ఇరాన్ దేశాల నుండి వచ్చిన పనివారిచే నిర్మింపబడ్డట్లు, బర్జస్, బ్రౌన్ వ్రాతలబట్టి తెలుస్తోంది. ఈ రీతి యందు హిందూ, పర్షియన్, టర్కీ వాస్తువులు కలిశాయి. గుల్బర్గా లోని జామీ మసీద్, బీదర్ లోని మహమ్మద్ గవాన్ మదరసా మొదలగునవి, ప్రాథమిక కట్టడాలు. స్తంభాలపై నిర్మింపబడ్డ 'ఆర్చీలు', కట్టడాల పైకప్పున గుండ్రంగ ఉండు 'గుంబజ్‌లు', కట్టడాలకు పార్శ్వాలందు తాళ్ల వృక్షాలవలె పైకి పోవుమీనార్లు ఇత్యాదివి ఇస్లాం వాస్తువును సూచిస్తాయి.

గవాన్ బీదర్ నందు నిర్మించిన మదరసా అద్భుతమైంది. ఇది పర్షియన్ ఫక్కీలో నిర్మించబడ్డది. దీని ముఖ భాగం రంగుల పెంకులతో, కొరాన్ వాక్యాలతో అలంకృతమై ఉంది. గాలి, వెలుతురు బాగా వచ్చే ఉపన్యాస గదులతో, గ్రంథాలయంతో, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కావాల్సిన వసతి సౌకర్యాలతో, మసీద్‌తో, ఇది ఒప్పారుతూంది.

బహమనీ రాజ్య పతనానంతరం వెలసిన ఐదు స్వతంత్ర రాజ్యాల్లో, ప్రాంతీయ లక్షణాలతో నూతన రీతులు వాడుక లోకి వచ్చాయి. మొహమ్మద్ ఆదిల్‌షా కట్టించిన విశ్రాంతి మందిరం, గోల్ గుంబజ్ వాసికెక్కింది. గోల్కొండ కుతుబ్‌షాహీల శైలికి, చక్కని దృష్టాంతం చార్‌మీనార్.

22.4.6 : శిల్పం

మధ్య యుగంలో శిల్ప కళ పెరుగుదల, దక్షిణ భారత ప్రాంతాన కనిపిస్తుందేకానీ, ఉత్తర భారతదేశంలో కానరాదు. దీని కారణం, ముస్లిం ధర్మశాస్త్రం ప్రకారం, మానవ ప్రతిమలు గానీ, దేవ ప్రతిమలనుగానీ, చేయడం నేరం. కనక, ఢిల్లీ సుల్తాన్‌ల పాలనలో శిల్పం అభివృద్ధి చెంద లేదు. అయితే, చాల శతాబ్దాలు స్వేచ్ఛను అనుభవించిన దక్షిణ రాజ్యాలైన కాకతీయ, హోయసాల, పాండ్య, విజయనగర రాజన్యులు, ఈ కళను ఆదరించి, పెంపొందించారు.

BRAOU

అక్బర్ కాలం నుండి శిల్ప కళ రాజాదరణను పొందింది. ఏనుగుల, సింహాల బొమ్మలను అలంకారం కోసం, ఇతడు చెక్కించాడు. చిత్తోర్ యుద్ధ రంగంలో వీరులైన జైమల్, పట్టాల వీరత్వానికి అక్బర్ సంతసించి, వారి విగ్రహాలను చేయించి, ఆగ్రా కోట వద్ద నిలిపాడు. జహంగీర్ సైతం ఉదయపూర్ రాజులగు రాణా అమర్ సింగ్, అతని కుమారుడు కరణ్ విగ్రహాలను, ఆగ్రా కోటలో పెట్టించాడు. మొగల్ చక్రవర్తులు దంతంతో బొమ్మలను చేయడాన్ని ప్రోత్సహించారు. ఆగ్రా, ఫతేపూర్ సిక్రి, జయపూర్‌లు, ఈ కళకు కేంద్రాలు.

22.4.7 : చిత్రలేఖనం

భారతదేశంలో ప్రాచీన కాలైన చిత్రలేఖనం, మధ్య యుగంలో వివిధ రూపాల్లో అభివృద్ధి చెందింది. హిందూ దేవాలయ గోడలపై వేసిన పురాణేతిహాస చిత్రాలు, గ్రంథాల్లో భావ వ్యక్తీకరణకై రచించిన చిత్రాలు, మొగల్‌లు ప్రోత్సహించిన స్వీయ చిత్ర రచనలు, ప్రముఖమైనవి. కాగితం అన్ని ప్రాంతాల్లో వాడుక లోకి రావడం, ఈ కళ వ్యాప్తికి దోహదపడ్డది. గ్రంథాలకు చిత్రాలు చేర్చబడ్డాయి. పన్నెండో శతాబ్దంలో విరచితమైన 'గీతగోవిందం'కు చిత్రాలు చేర్చబడ్డాయి. పదిహేనో శతాబ్దికి చెందిన అమీర్‌ఖుస్రూ కావ్యమైన 'ఖంస' కు చిత్రాలు జరపర్చబడ్డాయి. పదహారో శతాబ్దంలో మాండు నందు పర్షియన్ శరణార్థి హాజి మహమూద్, పర్షియన్ కళాఖండాలను సృష్టించాడు. ఢిల్లీ సుల్తాన్‌ల యుగంలో చిత్రకళ అభివృద్ధి చెంద లేదు. గోడలపై, కుండలపై, కొయ్య వస్తువులపై, జండాలపై, బిద్రి వస్తువులపై, దుస్తులపైగల చిత్రాలను, సమకాలీన గ్రంథాలు పేర్కొంటున్నాయి.

అక్బర్ కాలంలో చిత్రకళ ఒక క్రొత్త మలుపు తొక్కింది. ఇతనికి చిత్రలేఖనమంటే గాఢమైన అభిరుచి. అక్బర్ హిందూ చిత్రకళాకారులను పర్షియన్ సాంకేతిక నైపుణ్యాన్ని అభ్యసించి, పర్షియన్ చిత్రకళా విధానాన్ని అనుకరింపమని ప్రోత్సహించాడు. తత్ఫలితంగా, ఇండో-పర్షియన్ చిత్రకళా సంప్రదాయ మొకటి ఏర్పడింది. ఇతని దర్బార్‌లో అనేక మంది భారతీయ, విదేశీయ చిత్రలేఖకులు వర్ధిల్లారు. అక్బర్ పోషణలో ఆగ్రాలో ఒక చిత్రశాల నెలకొంది. అబ్దుస్ సమద్ మేటైన చిత్రకారుడు. అక్బర్ ఆధ్వర్యంలో ఇతడు సరిక్రొత్త పద్ధతులను కనిపెట్టాడు. ఇండో- పర్షియన్, లేదా మొగల్ సంప్రదాయానికితడు పునాదుల నేర్పర్చాడు. ఇతడు అక్బర్ చిత్రాలను వేసేవాడు. దశ్వంత్, ముకుంద, ఫరూక్, మధు, జగన్‌లు, అక్బర్ ఆస్థానం లోని పంద మందికి పైగా ఉన్న చిత్రకారుల్లో, ప్రముఖులు. 'చెంఘీజ్ నామా', 'జాఫర్‌నామా', 'రామ్‌నామా', 'నలదమయంతి', ఇత్యాదివి అక్బర్ కాలపు ప్రసిద్ధ చిత్రాలు. ఇతని కాలంలో, బాబర్ స్వీయ చరిత్రకు బొమ్మలు జతపర్చబడ్డాయి. అక్బర్ కాలంలో పర్షియన్ ప్రభావమైన ముదురు రంగుల నేయడ మధికంగా ఉండేది.

జహంగీర్‌కు చిత్రలేఖన మంటే ప్రగాఢమైన అభిమానం. స్వయంగా అతడు ఈ కళ యందు ప్రవీణుడు. ఇతని కాలంలో ఈ కళ పరాకాష్ఠ నందుకొని, వాస్తవమైన భారతీయ కళగా రూపొందింది. జహంగీర్ చిత్ర శాలను ఏర్పర్చాడు. ఇతని ఆస్థానంలో అబుల్ హసన్, ఉస్తాద్, మన్సూర్, మనోహర్, గోవర్ధన్ మొదలగువారు, ప్రముఖ చిత్రకారులు. జహంగీర్ తండ్రి వలె, తానూ స్వీయ చిత్రాల నేయించుకొన్నాడు. ఇతని ఆస్థానం లోని చిత్రకారులు చక్కని రంగులతో, జీవ కళ ఉట్టిపడుతూ, ప్రకృతిని మైమరపించే ఉన్నత చిత్రాలను, వేశారు. జహంగీర్ తర్వాత చిత్రలేఖనం క్రమంగా క్షీణించసాగింది. షాజహాన్ చిత్రకళను ఆదరించినప్పటికీ, వాస్తు నిర్మాణం అతని ప్రధాన ఆసక్తి. ఔరంగజేబ్ అనాదరణ కారణంగా, చిత్రలేఖనం నశించిపోయింది.

BRAOU

దక్కన్ లోని కాకతీయ, విజయనగర, బహమనీ, కుతుబ్‌షాహీ కాలాల నాటి చిత్రకళావశేషాలు లభ్యమౌతున్నాయి. **'క్రీడాభిరామం'** అనే గ్రంథం, ఓరుగల్లులో వేశ్యావాటికల అనుబంధంగా చిత్రశాలలుండేవని తెలుపుతోంది. ప్రతాపరుద్రుని ఇష్ట సఖి యగు మాచల్దేవి గృహంలో చిత్రశాల ఉన్నట్లు, అందు శివ లీలలు, గోపికాకృష్ణులు, తారాచంద్రుల చిత్రాలున్నట్లు, ఈ గ్రంథం పేర్కొంటుంది. విజయనగర చిత్రలేఖనం ఎక్కువగా దేవాలయ మండప పైకప్పుపై కనిపిస్తుంది. లేపాక్షి ఆలయంలో గోడలపై వీరి చిత్రాలున్నాయి. 18వ శతాబ్దాంతానికి మొగల్ పద్ధతి అంతరించి, జైపూర్‌లో రాజ్‌పుత్, కాంగ్రాలో కాశ్మీర్, దక్షిణంలో దక్కన్ చిత్ర కళా రీతులు ఏర్పడ్డాయి.

22.4.8 : సంగీతం

మధ్య యుగ భారతదేశంలో సంగీతం సైతం వర్ధిల్లింది. అంతవరకు దేశీయతను ప్రతిబింబించిన సంగీతం, ముస్లింల రాకతో పర్షియన్ రాగాలను ఆలపించ సాగింది. సూఫీ భక్తులు భారతదేశానికి సంగీతాన్ని తెచ్చారు. తొలి ముస్లిం రాజులు పూర్తిగా సంప్రదాయబద్ధులవడం వల్ల, సంగీతం ఎడల అయిష్టతను చూపారు. ఇల్‌టుట్‌మిష్ ఆస్థానంలో మొట్టమొదట పాడటానికి అనుమతి పొందిన గాయకుడు, ఢిల్లీ ఖాజి, సూఫీ నాయకుడైన హమీదుద్దీన్. ఇల్‌టుట్‌మిష్ కుమారుడైన ఫిరోజ్‌షా పరిపాలనా కాలంలో, సంస్కృతంలో సంగీతంపై గొప్ప సంక్షేప గ్రంథమైన **'సంగీత రత్నాకరం'** సంకలనం చేయబడ్డది. బాల్బన్ సంగీత పోషకుడని, పర్షియన్, భారతీయ రాగాలతో తానే స్వయంగా నూతన రాగాలను కూర్చాడని తెలుస్తోంది. రాజకుమారుడు బుగ్రాఖాన్, సంగీత విద్వాంసులు, నాట్యకారులు, నటులు కలిసిన కళాకారుల సంస్థను స్థాపించాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ సంగీతం పట్ల అధిక ఆసక్తిని కనపర్చి, దాన్ని పోషించాడు. పర్షియన్, అరబిక్, హిందూ సంగీత పద్ధతులన్నీ, కలిసి, క్రొత్త రాగాలకు దారితీశాయి. చంగీ, ఘతూహా, నాసిర్‌ఖాన్, బహ్‌రోజ్, అమీర్‌ఖుస్రూ, అల్లావుద్దీన్ ఆస్థానాన్ని అలంకరించిన సంగీత విద్వాంసులు. పర్షియన్, భారతీయ సంగీత మిశ్రమంతో, నూతన రాగాలగు సజాగరి, ఇమాన్, ఉషాషాగ్, జిల్ఫ్ మొదలైన వాటిని, అమీర్‌ఖుస్రూ ప్రవేశ పెట్టాడు. ఖవాలీ సంగీతాన్ని, సితార్ వాయిద్యాన్ని, ఇతడే ప్రవేశపెట్టాడు. జలాలుద్దీన్ సంగీతంతోపాటు, వాద్య సంగీతాన్ని కూడా ఆదరించాడు. ఘియాజుద్దీన్ తుగ్లక్ సంగీతాన్ని నిషేధించినా, మహమ్మద్‌బిన్ తుగ్లక్ దీన్ని తొలగించి, ఆదరించాడు. ఫిరోజ్‌షా తుగ్లక్ గాయకులను, కళాకారులను సత్కరించాడు. భక్తి ఉద్యమకారులు సంగీతం ద్వారా ప్రజలను రంజింపజేసి, సామరస్యాన్ని బోధించారు. రామానందుడు, నామదేవుడు, మీరాబాయ్, సూర్‌దాస్, తులసీదాస్, చైతన్య, చండీదాస్‌ల గీతాలు, ప్రజాదరణను పొందాయి.

బాబర్‌కు సంగీతంలో గల పరిజ్ఞానం పేర్కొదగ్గది. అక్బర్ సంగీత కళలో ప్రవీణుడు. అతని ఆస్థానంలో **36** మంది గాయకులున్నట్లు, అబుల్‌ఫజల్ పేర్కొన్నాడు. అందులో తాన్‌సేన్, బాబా రామ్‌దాస్, సూర్‌దాస్‌లు, అగ్రగణ్యులు. తాన్‌సేన్ హిందూస్థానీ సంగీతానికి, ప్రాణం వంటివాడేకాక, దానికి అపారమైన సేవ చేశాడు. 'తాన్' అనే స్వరకల్పన విధానాన్ని ఇతడు ప్రవేశపెట్టాడు. ఎన్నో స్వరాలను, రాగాలను కనిపెట్టాడు. జహంగీర్, షాజహాన్‌లు సంగీతాన్ని ఆదరించడం వల్ల, అది వృద్ధి నొందింది. షాజహాన్ స్వయంగా మధుర గాయకుడు. దివాన్-ఇ- ఖాస్‌లో ప్రతి రోజు సాయంత్రం సంగీత గోష్ఠి జరిగేది. ఇతని ఆస్థానంలో ప్రసిద్ధికెక్కిన జగన్నాధ్, రామదాస్, సుఖసేన్, సూర్‌సేన్, లాల్‌ఖాన్ (తాన్‌సేన్ అల్లుడు), సంగీత విద్వాంసులుండేవారు. జగన్నాథ పండితునికి షాజహాన్ తులాపురుషోత్సవం చేయించాడని జనశ్రుతి. ఔరంగజేబ్ సంగీతాన్ని ద్వేషించి, దాని స్వరం కానీ, ప్రతిధ్వని కాని, వినపడకుండా పాతిపెట్టమన్నాడు.

BRAOU

వీణ, స్వరమండల్, రబాబ్, సితార, తంబూర, వేణువు, కర్నా, సుర్నా, తబల, డోలక్ మొదలైనవి, ఆనాటి వాయిద్యాలు.

దక్షిణ భారతదేశంలో కూడా, సంగీతం ఆదరణను పొందింది. రాజాస్థానాలు, దేవాలయాలు ఈ కళకు కేంద్రాలు. 15వ శతాబ్దంలో తిరుపతి వెంకటేశ్వరుని భక్తుడగు తాళ్లపాక అన్నమాచార్యుడు, ఆ దేవునిపై 32,000 సంకీర్తనలను రచించాడు. నారాయణ తీర్థులు తరంగాలను గానం చేశాడు. క్షేత్రయ్య పదాలను రాశాడు. పురందరదాస్ కన్నడంలో అనేక కీర్తనలను గానం చేశాడు. పదిహేడో శతాబ్దంలో రామదాస్ రామ భక్తి కీర్తనలను ఆలపించాడు. ఈ విధంగా, సంకీర్తనలు, తరంగాలు, పదాలు, కీర్తనలు, విశేష జనాదరణను పొందాయి.

22.4.9 : నృత్యం

మధ్యయుగ భారతదేశంలో ఇతర కళలతోపాటు, నృత్యం కూడా వృద్ధి పొందింది. రాజపుత్ర యుగాన అవతరించిన ప్రాంతీయత కొనసాగి, వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకత కల్గిన నృత్యాలు వెలిశాయి. సూఫీ భక్తులు దైవ సంకీర్తనతోపాటు, నాట్యం చేసేవారు. కథక్ నృత్య రీతి భారతదేశానికి మహమ్మదీయ దేశాల నుండి తీసుకురాబడ్డది. ఇదే, హిందూ నృత్యానికి ముస్లిం లొనర్చిన సేవ. బీహార్‌లో ప్రణయ నృత్యం, చంద్ర నృత్యం, రాజాదరణను పొందాయి. అట్లాగే, గుజరాత్‌లో గర్భ నృత్యం, ఉత్తర ప్రదేశ్‌లో రాస నృత్యం అవతరించాయి. మొగలాయీల కాలంలో కథక్ శైలి, రాజ పోషణను అందుకొంది. పదిహేను నుండి పద్దెనిమిదవ శతాబ్దాల మధ్య, మణిపురి నృత్యం ప్రసిద్ధి నొందింది. దక్షిణ భారతదేశంలో కూడా, నాట్యకళ అభివృద్ధి చెందింది.

21.4.10 : లేఖన కళ (calligraphy)

మహమ్మదీయ రాజ్యాల్లో లేఖన కళ బహు ప్రాధాన్యత వహించింది. దీన్ని ముస్లింలు భారతదేశానికి తీసుకువచ్చారు. మొగలాయి చక్రవర్తులు చక్కని దస్తూరి ఉన్నవారికి బహుమతులిచ్చారు. లేఖన కళను అభివృద్ధిపర్చారు. అక్బర్ తన గ్రంథాలయం కోసం, అనేక అమూల్యమైన పుస్తకాలను రాయించడానికై, అనేక మంది వ్రాతగాళ్లను నియమించాడు. జహంగీర్ ఉత్తమమైన వ్రాత పుస్తకాల తయారీ కోసం, అనేక మంది వ్రాతగాళ్లను పనిలో పెట్టాడు. షాజహాన్ కూడా లేఖన కళను ఆదరించాడు. ఔరంగజేబ్ సొగసైన దస్తూరిని రాయడంలో, అత్యంత ప్రతిభ కలవాడు.

22.4.11 : తోటలు

మొగల్ చక్రవర్తులు తోటల పెంపకాన్ని ఒక కళగా ప్రోత్సహించారు. పర్షియా, టర్కీస్తాన్‌ల లోని, తోటల నమూనాలనే ఇక్కడ నాటించారు. రేఖా గణిత నమూనాల్లో వీటిని పెంచటమేగాక, అందు కొలనులు, ఫౌంటెన్‌లు, చిన్న జలపాతాలు అమర్చబడ్డాయి. ఈ రకమైన తోటలను సమాధుల వద్ద పెంచి, వాటిని ఆకర్షణీయ ప్రాంతాలుగా రూపొందించారు. మొట్టమొదటి తోటను బాబర్ ఆగ్రా వద్ద నాటించాడు. దీని పేరు నూరిఆఫ్షాన్. అక్బర్ ఆగ్రా కోటలో, ఫతేపూర్ సిక్రి లోనూ, తోటలను నాటించాడు. తన సమాధి వద్ద వేయించిన సికింద్రా లోని తోట, కడు సుప్రసిద్ధమైంది. జహంగీర్ కాలంలో పెక్కు తోటలు వేయించబడ్డాయి. శ్రీనగర్ యందలి షాలిమార్ తోటలు, ఆగ్రా లోని ఇతిమదుద్దౌలా సమాధి వద్ద, షాదరా యందలి తన సమాధి వద్ద గల తోటలు,

BRAOU

ప్రసిద్ధినొందాయి. షాజహాన్ వేయించిన తోటల్లో, ఆగ్రా కోట యందలి అంగురిబాగ్, తాజ్‌మహల్ వద్ద నున్న తోటలు, లాహోర్ లోని షాలిమార్ తోటలు, ఢిల్లీ తోటలు ఖ్యాతి గాంచాయి.

22.5 : సంగ్రహంగా

1. ముస్లింల రాకతో, హిందూ సమాజం లోని కుల వ్యవస్థ, బాల్య వివాహాలు, దుస్తులు, ఆహారం, సాంఘిక సభ్యతల్లో మార్పులొచ్చాయి. పర్దా, జౌహార్, బానిస పద్ధతులు ప్రవేశ పెట్టబడ్డాయి.

2. ఇస్లాం ప్రభావం వల్ల సాహిత్య రంగంలో ప్రశంసనీయమైన పురోభివృద్ధి సాధించబడ్డది. హిందూ, ముస్లింల సమన్వయానికి ఉర్దూ భాష చక్కని తార్కాణం. పారశీక, హిందీ భాషల మిశ్రమం, ఉర్దూ. అమీర్‌ఖుస్రూ గొప్ప ఉర్దూ కవి. భక్తి ఉద్యమం వల్ల, పెక్కు సాహిత్య గ్రంథాలు వెలువడ్డాయి. దేశీయ భాషల్లో అద్వితీయమైన అభివృద్ధి జరిగింది.

3. ఇస్లాం మతం భారతదేశపు వాస్తు కళలను కూడా ఎంతో ప్రభావితమొనర్చింది. మహమ్మదీయ హిందూ లక్షణాలతో సమ్మిళితమైన ఇండో-ఇస్లామిక్ వాస్తువు ఆవిర్భవించింది. దీనికి, ఢిల్లీ ముఖ్య కేంద్రం. ఇతర ప్రాంతాల్లో ప్రాంతీయ వాస్తు కళా రీతులు వెలిశాయి. మొగల్‌ల కాలంలో, ఇండో-పర్షియన్ చిత్రకళా సంప్రదాయ మొకటి ఏర్పడింది. పర్షియన్, భారతీయ సంగీతాల మిశ్రమంతో, సంప్రదాయ మొకటి ఏర్పడింది. హిందూస్థానీ సంగీతం అభివృద్ధి చెందింది. కథక్ నృత్యాన్ని మహమ్మదీయులు భారత దేశానికి తీసుకువచ్చారు. లేఖన కళ కూడా ప్రోత్సహించబడ్డది. తోటల పెంపకం ఒక కళగా ప్రోత్సహించబడి, పర్షియా, టర్కీస్థాన్‌ల లోని తోటల నమూనాల్లో, ఇక్కడ తోటలు నాటబడ్డాయి.

22.6 : పరీక్ష నమూనా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావాన్ని పరిశీలించండి.

2. భారతదేశ మధ్య యుగ భాషా, సారస్వతాలపై ఇస్లాం ప్రభావాన్ని విశ్లేషించండి.

3. మధ్య యుగ భారతదేశ వాస్తు కళల అభివృద్ధికై ఇస్లాం ఎలా, ఎంత వరకు దోహదమైంది?

II. క్రింది లఘు వ్యాఖ్యలను రాయండి.

1. హైందవ సాంఘిక ఆచారాలపై ఇస్లాం కనపర్చిన ప్రభావమెట్టిది?

2. ఇస్లాం ప్రభావ కారణంగా ప్రాదేశిక భాషలు ఏవిధంగా అభివృద్ధి చెందాయో తెలపండి?

3. మధ్య యుగ భారతదేశ సంగీత, నృత్య కళలు ఇస్లాం ప్రభావ కారణంగా ఎలా మార్పు చెందాయి?

BRAOU

22.7 : ఉపయుక్త గ్రంథాలు

Basham, A.L. (Ed) : **A Cultural History of India**

Chopra P.N, Puri B.N., & Das, M.N. : **A Social, Cultural and Economic History of India, Vol. II., Medieval India.**

Luniya, B.N. : **Evolution of Indian Culture** (From the Earliest Times to the Present day).

Majumdar R.C. (Ed) : **The Delhi Sultanate, Vol. VI,** Bharatiya Vidya Bhavan Series;

" : **The Mughal Empire, Vol. VII,** Bharatiya Vidya Bhavan Series.

Srivastava, A.L. : **Medieval Indian Culture**

Tarachand : **Influence of Islam on Indian Culture**

డా. పి. రామలక్ష్మి : భారత సామాజిక ఆర్థిక చరిత్ర (క్రీ.శ. 1000-1707) తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్.

ఆచార్య సరోజిని రేగాని : భారతీయ వారసత్వం, సంస్కృతి, తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్.

BRAOU

రచయిత్రి : శ్రీమతి ఆర్. వరలక్ష్మి

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

పాఠ్యప్రణాళిక

గ్రూప్ 'ఏ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700-1707)

ఖండం - I : తొలి మధ్య యుగంలో సామాజిక, ఆర్థిక మార్పులు
(క్రీ.శ. 700-1707)

భాగం - 1 : భూదానాలు:వ్యావసాయిక వ్యవస్థా నిర్మాణంపై వాటి ప్రభావం

భాగం - 2 : సామాజిక చలనం:నూతన సమూహాల ఆవిర్భావం, వర్గీకరణ, కులాల పెరుగుదల, అస్పృశ్య కులాల బహిష్కరణ

భాగం - 3 : తొలి మధ్య యుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు

భాగం - 4 : భారతదేశ సముద్ర వ్యాపారం: దేశీయ, విదేశీయ వ్యాపారం

భాగం - 5 : వ్యాపార సంఘాల పాత్ర, స్థితి: విదేశీ రచనల్లో తూర్పు, పశ్చిమ రేవు పట్టణాల జన జీవనం

ఖండం - II : క్రీ.శ. 1200-1500 మధ్యలో ఇండియా:
ఐక్యతా సర్దుబాటు ప్రక్రియ

భాగం - 6 : తురుష్కుల-ఆఫ్ఘన్‌ల రాక: పరదేశీయుల, మతం మార్చుకొన్నవారి సామాజిక విలీనం, ముస్లిం కులీనస్వామ్య ఆవిర్భావం

భాగం - 7 : కుటుంబం, వివాహం, స్త్రీల స్థానం

భాగం - 8 : భక్తి ఉద్యమకారుల బోధనలు: ప్రభావం

భాగం - 9 : సూఫీ ఉద్యమం

ఖండం - III : ఉత్తర భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు
(క్రీ.శ. 1200-1526)

భాగం - 10 : వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థ : జీవన పరిస్థితులు, గ్రామీణ జీవన ప్రమాణ స్థాయి

BRAOU

భాగం - 11 : పరిశ్రమలు: పట్టణ ఆర్థిక వ్యవస్థాభివృద్ధి, వాణిజ్యం

ఖండం - IV : మధ్యయుగ దక్కన్, దక్షిణ భారతదేశం: సమాజం, ఆర్థిక వ్యవస్థ (క్రీ.శ. 1200-1707)

భాగం - 12 : మార్మిక, మతాలు: ప్రజల మనస్సులపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకుల ప్రభావం

భాగం - 13 : వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధింపు, వసూలు పద్ధతులు

భాగం - 14 : వ్యావసాయేతర ఉత్పత్తి, అంతర్దేశీయ వ్యాపారం

భాగం - 15 : ప్రభుత్వ ఆదాయం, వ్యయం: నీటి పారుదల వ్యవస్థాభివృద్ధిలో విజయనగర ప్రభుత్వ పాత్ర

భాగం - 16 : సముద్ర న్యాపారం: వస్తు, వాణిజ్య వ్యవస్థ

ఖండం - V : మొగల్‌లు: సమాజం, ఆర్థిక వ్యవస్థ

భాగం - 17 : మొగల్‌ల కాలంలో కులీనుల హోదా, పాత్ర

భాగం - 18 : మొగల్ రాజ్యం, ఆర్థిక వ్యవస్థ: వ్యావసాయిక సంబంధాలు, ఆదాయ విధానం

భాగం - 19 : మొగల్‌ల నాటి వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం

భాగం - 20 : మొగల్ ఇండియాలో నగరీకరణ: పట్టణాలు, మహా నగరాల సామాజికార్థిక వ్యవస్థ

భాగం - 21 : అంతర్దేశీయ, విదేశీయ వ్యాపారం: ఇండియాతో ఐరోపేయ వ్యాపార స్వభావం, విస్తృతి, వస్తు వ్యవస్థ

భాగం - 22 : హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావం: సాహిత్యం, కళ, వాస్తు కళ

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

మాదిరి పరీక్షా పత్రం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర (క్రీ.శ. 700-1707)

సమయం : 3 గంటలు మార్కులు 100

భాగం - ఎ

4 x 15= 60

I. క్రింది ప్రశ్నల్లో ఏ నాల్గింటికైనా వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్య యుగ వైతాంగ పరిస్థితిని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. తొలి మధ్య యుగంలో కులాల పెరుగుదల ఏ విధంగా జరిగిందో చర్చించండి.
3. క్రీ.శ. 1200-1500 మధ్య కాలంలో ముస్లిం కులీనస్వామ్యం వివిధ రంగాల్లో నిర్వహించిన పాత్రను పరిశీలించండి.
4. ఢిల్లీ సల్తనత్ యుగంలో వ్యవసాయాధారేతర పరిశ్రమలు సాధించిన అభివృద్ధిని పరిశీలించండి.
5. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రజల మనస్సులపై భాగవత, నాథ, మహానుభావ మత బోధకు లెట్టి ప్రభావాన్ని వేశారు?
6. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో సాధించబడ్డ వ్యవసాయేతర ఉత్పత్తులు, సాంకేతిక ప్రగతిని సమీక్షించండి.
7. మొగల్ సామాజిక, పాలనా వ్యవస్థలో కులీనుల హోదా, పాత్రను విశ్లేషించండి.
8. మొగల్ యుగంలో విదేశీ వర్తకం సాగిన తీరు, స్వభావం, ప్రగతిని పరిశీలించండి.

భాగం - బి

5 x 8 = 40

II. క్రింది ప్రశ్నల్లో ఏ ఐదింటికైనా లఘు వ్యాఖ్యలను రాయండి.

9. భూదానాలు పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణ కెలా దారితీశాయి?
10. తొలి మధ్య యుగపు పన్నుల విధానాన్ని వివరించండి.

BRAOU

11. దేశీయ వ్యాపారంలో వర్తక శ్రేణుల పాత్రను సమీక్షించండి.

12. మధ్య యుగ వైశ్య కుటుంబాల గూర్చి తెలపండి.

13. సూఫీ మార్మిక వాదులను గూర్చిన విశేషాలను వేర్కొనండి.

14. మొగల్ యుగంలో కౌలుదార్ల స్థితిని పరిశీలించండి.

15. మొగల్ ఆర్థిక వ్యవస్థలో వర్తక శ్రేణి లెట్టి పాత్రను నిర్వహించాయి?

16. మొగల్ కులీనుల్లోని జమీందారీ వర్గం నిర్వహించిన పాత్ర, విధు లెట్టివి?

17. మొగల్‌ల కాలంలో ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను వేర్కొనండి.

18. హైందవ సాంఘిక ఆచారాలపై ఇస్లాం మతం కనబర్చిన ప్రభావమెట్టిది?

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700-1707)

అభ్యాసం - 1

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరు వైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. తొలి మధ్యయుగ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను సమీక్షించండి.

2. సమకాలీన సమాజంపై భక్తి ఉద్యమ ప్రభావాన్ని విశ్లేషించండి.

భాగం - బి

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. దక్షిణ భారతదేశ సముద్ర వ్యాపారంలో ప్రభుత్వ పాత్ర, ప్రభావాన్ని పరిశీలించండి.

2. మధ్య యుగ స్త్రీల ఆర్థిక హోదాను తెల్పండి.

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700-1707)

అభ్యాసం - 2

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరు వైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.

1. దక్కన్, దక్షిణ భారతదేశంలో మధ్య యుగంలో నెలకొన్న వ్యావసాయిక సంబంధాలు, భూమి శిస్తు విధానాలను సమీక్షించండి.

2. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో ప్రజల మనస్సులపై మార్మిక, భక్తి మత బోధకుల ప్రభావాన్ని పరిశీలించండి.

భాగం - బి

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. మధ్య యుగ దక్కన్, దక్షిణ భారతదేశంలో అంతర్దేశీయ వ్యాపార స్వభావాన్ని వివరించండి.

2. సీటిపారుదల విధానాభివృద్ధిలో విజయనగర రాజ్య పాత్రను తెల్పండి.

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

చరిత్రలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

రెండో సంవత్సరం

గ్రూప్ 'ఎ' : కోర్స్-2 : భారతదేశ సామాజికార్థిక చరిత్ర
(క్రీ.శ. 700-1707)

అభ్యాసం - 3

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరు వైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - ఎ

I. **క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి.**

1. మొగల్‌ల కాలం నాటి వ్యవసాయోత్పత్తిని విశ్లేషించండి.
2. మొగల్ యుగంలో హైందవ సమాజంపై ఇస్లాం ప్రభావాన్ని సమీక్షించండి.

భాగం - బి

II. **క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. మొగల్‌ల నాటి వ్యవసాయ రంగంలో జమీందార్ల పాత్రను పరిగణించండి.
2. మొగల్‌ల కాలంలోని శిల్ప, చిత్ర కళల అభివృద్ధిని పరిశీలించండి.

BRAOU

BRAOU

BRAOU